
రామాయణం

# వాల్మీకి రామాయణము-యుద్ధ కాండ-2 వ భాగము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

## సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి



గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

## శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

## అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

## వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

# భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామాయ నమః

శ్రీమద్వాల్మీకిమహర్షి ప్రణీత

శ్రీమద్రామాయణము

# యుద్ధకాండము

## రెండవ సంపుటము

ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు రచించిన
బాలానందినీ వ్యాఖ్యతో కూడినది.

ప్రచురణ :

ఆర్ష విజ్ఞాన ట్రస్టు

హైదరాబాదు

1995

# అభివందనం

లోకకళ్యాణంకోసం ఆర్ష విజ్ఞాన ట్రస్టు ప్రారంభించిన శ్రీమద్రామాయణ ప్రచురణ మహాయజ్ఞం పూర్తయింది. యుద్ధకాండ రెండవభాగం ఇప్పుడు మీచేతుల్లో ఉంది. శ్రీరామపట్టాభిషేకంతో యుద్ధకాండ సమాప్తం. ఈ మహాగ్రంథం మొత్తం ఎనిమిది సంపుటాలుగా వెలువడింది. ఆయోధ్య, యుద్ధకాండలను విస్తృతివల్ల రెండేసి సంపుటాలుగా వెలువరించవలసి వచ్చింది. బాల, అరణ్య, కిష్కింధ, సుందరకాండలు ఒక్కొకటి ఒక్కొక సంపుటి.

రామాయణ ప్రచురణ పూర్తయింది గనుక ఇక ఉత్తర రామాయణ ముద్రణ కూడా చేపట్టాలని ఆర్షవిజ్ఞాన ట్రస్టు సంకల్పించింది. దైవానుగ్రహంవల్ల ఈ కార్యక్రమంకూడా త్వరలోనే విజయవంత మవుతుందని విశ్వాసం.

రామాయణం అంటే నిజానికి వాల్మీకికృతమైన రామాయణమే ఐనా లోకంలో లెక్కలేనన్ని రామాయణాలు ఉన్నాయి. పరంపరానుగతంగా మనకు రామాయణాలు అందడంలో అనేకానేకపాఠాంతరాలు వెలసాయి. పండితులు ఉద్దేశపూర్వకంగా చేసిన మార్పులు, చేర్పులు కొన్నికాగా, లేఖకులు చేసిన పొరపాట్లు మరికొన్ని. మూలగ్రంథంలో ఉండటానికి అవకాశం లేని శ్లోకాలు ఇప్పుడు చాలా పాఠాలలో కనిపిస్తున్నాయి. ఉదాహరణకు రామాయణంలో "బౌద్ధ" ప్రస్తావనకు ఆస్కారం లేదు. ఐనా కొన్ని రామాయణాలలో అలాంటివి ఉన్నాయి. కథను రసవత్తరం చేయడానికో, పామరజనులను రంజింపజేయడానికో ప్రక్షిప్తం చేసిన కొన్ని ఘటనలు జనాదరణ పొంది స్థిరపడ్డాయి. ఉదాహరణకు "ఉడతాభక్తి" కథ. ఇది మూలంలో లేదు. "లక్ష్మణరేఖ"ను ఎవరు ఎప్పుడు సృష్టించారో గాని అది జనసామాన్యంలో దృఢంగా నాటుకుపోయింది. ఒకానొక రామాయణంలో రావణుడు దశకంఠుడు కాదు, సహస్రకంఠుడు ! అలా ఎన్నో పాఠాంతరాలు ఏర్పడ్డాయి. ఇకముందు మరెన్ని రామాయణాలు వస్తాయో ఊహించలేము. ఎన్ని రామాయణాలు వస్తేనేమి, దేని ప్రత్యేకత దానిది. దేని ఘనత దానిది. మూలంలో బలం ఏనాటికీ తగ్గేది కాదు.

ఇప్పటివరకు వెలువడిన రామాయణవివరాలను సేకరించి ఈ గ్రంథం చివర అనుబంధంగా ప్రచురించాము. ఈ జాబితా సమగ్రం కాదు. మా దృష్టికి రాని మరెన్నో పాఠాలు వివిధభాషలలో ఉండవచ్చు.

ఆర్ష విజ్ఞాన ట్రస్టు ప్రచురించిన రామాయణం ప్రత్యేకత అర్థతాత్పర్యాలతో ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడుగారు సమకూర్చిన బాలానందినీ వ్యాఖ్య. పుల్లెలవారు మహాపండితుడు, కవీకూడా. ఈ సంపుటిలో ఆయన రచించిన శ్లోకాలు అనుబంధంగా ఉన్నాయి.

ఈ యుద్ధకాండం రెండవ సంపుటిలో శ్రీరామపట్టాభిషేకం చిత్రపటం ఒక ఆకర్షణ. మద్రాసు లాజర్నల్ ప్రెస్సువారి సౌజన్యంతో ఈ పటాన్ని ముద్రించాము.

ఇంతకుముందు వెలువడిన సంపుటాలలో గ్రంథప్రచురణకు సాయపడిన వదాన్యుల పేర్లను ప్రచురించాము. ఇప్పుడీ యుద్ధకాండ ద్వితీయ భాగం ముద్రణకు ఈ ట్రస్టు సభ్యులూ, సనాతనధర్మ ప్రచారానికి శక్తికొలదీ కృషిచేస్తున్న పారిశ్రామిక ప్రముఖులూ అయిన శ్రీపల్లెంపాటి వెంకటేశ్వర్లుగారు వనరులు అందించారు. శ్రీమద్రామాయణ ప్రచురణ మహాక్రతువు విజయవంతం కావడానికి తోడ్పడిన అందరికీ కృతజ్ఞతాపూర్వక వందనాలు.

పాత్తూరి వెంకటేశ్వరరావు.

శ్రీ:

# ప్రమోదం

ఊహించడానికి కూడా శక్యంకాని అత్యద్భుతమైన ప్రభావం గల ఒక మహాశక్తి ఉంది దానికే 'మాయ' అని పేరు. ఆ మాయను తన చెప్పుచేతలలో ఉంచుకొని జగత్సృష్టి - స్థితి - సంహారాదులను నడుపుతున్నవాడు పరమేశ్వరుడు. పరమాత్మ, పరబ్రహ్మ, విష్ణువు, శివుడు, ఇంద్రుడు, వరుణుడు, వాయువు మొదలైన ఎన్ని పేర్లు పెట్టినా అవన్నీ ఈ పరమేశ్వరునికే. ఆ మాయాశక్తికి పూర్తిగా లొంగిపోయి ఈ జగత్తులోని ఒక పరమాణువు వలె అయిపోయినవాడు జీవుడు. మాయను పూర్తిగా తన వశంలో ఉంచుకున్న శ్రీమహావిష్ణువు కూడా, అప్పుడప్పుడు, తాను కూడా మాయకు లొంగిపోయినట్లు నటిస్తూ, సామాన్యమానవుడుగా ప్రవర్తిస్తూ, మానవులతో కలసి మెలసి తిరుగుతుంటాడు. అలాంటి మాయామానుషావతారమే శ్రీరామావతారం. ప్రతి మనిషీ కూడ నియమబద్ధమైన జీవితాన్ని గడుపుతూ ధర్మమార్గములో సంచరిస్తూంటే కొంతకాలానికి, కొన్ని జన్మల తరవాతనైనా, అతనిలో గూఢంగా ఉన్న అలౌకికశక్తులు ఆవిష్కృతము తొతాయనీ, అతడు మాయాతీతు డవుతాడనీ ఆచరణపూర్వకంగా బోధించడమే ఈ అవతారాల ప్రధానోద్దేశ్యం.

మాయామానుషవిగ్రహుడైన శ్రీరాముని చరిత్రను వర్ణించే అతిపవిత్రమైన, మహాకావ్యం అతిసుందరమైన, ఉత్తమగ్రంథం వాల్మీకివిరచిత శ్రీమద్రామాయణం. ఇలాంటి పవిత్రగ్రంథాలను సరిగా అర్థం చేసుకొంటూ శ్రద్ధాభక్తులతో ఆమూలాగ్రంగా చదివేవారిలో, వారికి తెలియకుండగానే, మంచి మానసిక పరివృత్తి కలిగి ధార్మికప్రవృత్తి అలవడుతుంది అనడంలో సందేహం లేదు. శ్రీమద్రామాయణం అంతా అతిసులభమైన భాషలో, మనోహరమైన శైలిలో రచింపబడింది. అయితే సంస్కృతభాషతో అంతగా పరిచయం లేని తెలుగువారు కూడా దీనిలో ఉన్న సౌందర్యాన్ని ఆస్వాదించాలంటే తెలుగులో టీకాతాత్పర్యాలు అవసరం అవుతాయనే అభిప్రాయంతో ఈ "బాలానందిని" రచింపబడింది. టీకాతాత్పర్యాలు మనస్సులో చదువుకున్నా శ్లోకాలు మాత్రం పైకి చదువుతూ ఈ గ్రంథం ఒకసారి పూర్తిచేసినవారికి రెండవ పర్యాయం చదివేటప్పుడు వ్యాఖ్యానాపేక్ష ఉండదు.

మా నాన్నగారు, శ్రీ పుల్లెల సత్యనారాయణశాస్త్రిగారు, అద్వైత తత్త్వం మీద అచంచలవిశ్వాసం గల గొప్ప రామభక్తులు. బ్రాహ్మముహూర్తంలో

మేల్కొని అజపాజపానికి ముందు తదంగంగా తాము రచించిన-

"నైదేహీవివృతం దివ్యం సచ్చిత్సుఖరసం చ యత్,
నైదేహీవిచితం ధ్యేయం తాపత్రయం హరం చ యత్,
నైదేహీసంయుతం ధర్మం ధర్మ్యసంసిద్ధిదం చ యత్,
జ్ఞానధ్యానాధ్వరాఖ్యం తద్రామాఖ్యం మన్మహే మహాః,
ప్రమాతా చ ప్రమాణం చ ప్రమేయం చ ప్రమేతి హ,
యదేకం భాతి తత్సర్వం రామాఖ్యం మన్మహే మహాః"
"శరీరోపహితో హంసస్సమాత్మా రామ ఏవ యత్,
అతో హంసో హంస ఇతి శ్వాససాధ్యో జపః స్మృతః".

అ వేదానినీ, శ్రీమద్భాగవతంలోని వేదస్తుతి మొదలైనవీ మననం చేసుకొంటుండేవారు. వారి శ్లోకపఠనం నిద్రపోతున్నవారికి మేల్కొలుపుగా ఉండేది. వారిది శ్రీరామాద్వైతం. కనీసం వందసార్లైనా సుందరకాండ సంపూర్ణరామాయణాల పారాయణం, 50-60 పర్యాయాలైనా రామాయణప్రవచనం చేసి ఉంటారు. వారు ప్రవచనంలో ప్రతి శ్లోకమూ చదివి దాని అర్థం చెప్పుతూ ఉండేవారు. గంటల కొలది ఏవో మూడు నాలుగు శ్లోకాలు తీసికొని ఏవేవో అర్థాలు అల్లుకుపోతూ చేసే ప్రవచనం కాదు వారిది. పద్నాలుగు సంవత్సరాల వయస్సు నిండడానికి ముందే నేను రామాయణప్రవచనాలు మూడు నాలుగుసార్లు విన్నాను, దానితో మూలమూలలలోని కథాంశాలు కూడా మనస్సుకు బాగా పట్టిపోయాయి. ఈ విధంగా చిన్నవాటినుంచీ రామాయణం మీద ఆదరం పెరగడం చేత దీనికి వ్యాఖ్య వ్రాసి ప్రచారం చేయ్యాలనే కోరిక ఉటూండేది. అయితే అది చాలా కాలం వరకు కార్యోన్ముఖం కాలేదు. విస్మృతప్రాయం కూడా అయిపోయింది.

ఆంధ్రప్రదేశ ఉన్నతన్యాయాలయంలో న్యాయమూర్తులుగా ఉండి, పదవీవిరమణానంతరం, ప్రస్తుతం, నిరంతరశ్రీరామస్మరణతో, వివిధ ధార్మిక కార్యనిర్వహణాలతో, ఆధ్యాత్మికచింతనముతో పవిత్రజీవితం గడుపుతూన్న శ్రీ పమిడిఘంటం కోదండరామయ్యగారికి 1985-86 ప్రాంతంలో, రామాయణానికి తెలుగులో వ్యాఖ్య వ్రాయించి ప్రచురించాలి అనే సత్సంకల్పం కలిగింది. వీరి పూర్వీకులు భద్రాచలరాముని కైంకర్యంకోసం వందలకొలది యకరాల భూమిని ఏమర్చించి "అంబాపత్రం' అనే పత్రం స్థాపించారు. శ్రీ కోదండరామయ్యగారి నిరంతరప్రయత్నాల ఫలితంగా అది నేటికి కూడా చక్కగా నడుస్తూన్నది. ఈ విధంగా అణువణువునా శ్రీరామనామసంపర్గ పావితశరీరులైన వీరికి ఇలాంటి సత్సంకల్పం కలగడంలో ఆశ్చర్యం లేదు. దీనికి తోడు వీరి అభిలాషకి శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య గారి ప్రోత్సాహనం లభించింది. శ్రీ వెంకటశేషయ్యగారు గొప్ప రామభక్తులు. అనేకవిధాల ప్రయత్నించి, ధనం సేకరించి, కొన్ని

సంవత్సరాలపాటు భద్రాచలంలోనే ఉండి భద్రాచలదేవాలయోద్ధరణతో పాటు కల్యాణమంటప, ధ్యానమంటపాది నిర్మాణకార్యకాలాపాలు కూడా చేపట్టి ఆ కార్యాలన్నీ విజయవంతంగా సాధించిన పుణ్యాత్ములు. కార్యాగారవాసమే కాని కారాగారవాసం చేయని అపర "రామదాసు". బహుశా శ్రీ దివాకర్ల వెంకటావధాని గారి సలహామీద అయి ఉంటుంది - శ్రీ కోదండరామయ్యగారు వ్యాఖ్యానం వ్రాసే పని నాకు అప్పచెప్పారు. రామాయణం ఏడు కాండలకూ నిర్విఘ్నంగా వ్యాఖ్యానం వ్రాయకలగడం, ఇది శ్రీ కోదండరామయ్యగారు స్థాపించిన ఆర్షవిజ్ఞానట్రస్టు ద్వారా ముద్రితమై నిపుణవిద్వన్మణియైన శ్రీచలమచర్ల శేషాచార్యులుగారి పర్యవేక్షణలో పది సంపుటాలలో చక్కగా రూపుదిద్దు కోవడం నా కీనాడు ఎంతో ప్రమోదం కలిగిస్తున్నాయి. దీనికి మా నాన్నగారి ఆశీర్వాదబలం శ్రీకోదండరామయ్యగారి సత్సంకల్పబలం ఈ రెండే ప్రధానకారణాలని నా దృఢవిశ్వాసం.

రామాయణానికి తెలుగులో ప్రతిపదార్థతాత్పర్యాలు వ్రాయడం అనేది పాండిత్యానికి "పరాకాష్ఠ" ఏమీ కాదు. మొత్తం గ్రంథమే సులభమైన భాషలో రచించబడింది. ఎక్కడైనా సందేహం కలుగుతే సంప్రదించడానికి ప్రాచీనవ్యాఖ్యానా లున్నాయి. నిఘంటువు లున్నాయి. వ్యాకరణం ఉంది. ప్రాచీన వ్యాఖ్యాతలు వ్రాసిన వాటిలోను, ఆధునిక వ్యాఖ్యా విమర్శాదులలోనూ కూడా ఏది యుక్తమో, ఏది అకాండతాండవమో, ఏది ఆకాశముష్టిప్రహరణమో, తెలుసుకోవడానికి తగిన, భగవంతుడిచ్చిన, వివేచనాశక్తి ఉంది. మరేమనగా చాలాకాలం పట్టే పని నిర్విఘ్నంగా కొనసాగిపోయింది కదా అని మాత్రమే మా ప్రమోదం. ఈ వ్యాఖ్యానం రామాయణరసాన్ని ఆస్వాదించడానికి ఏ కొద్దిమందికి సహాయపడినా మా ప్రమోదం శతగుణం, సహస్రగుణం అవుతుంది. ఏమైనా అంతా శ్రీరామసంకల్పాధీనం. "తేన వినా తృణమపి న చలతి".

"బలం విష్ణోః ప్రవర్ధతామ్"

యువకార్తిక నాగ చతుర్థీ.
27.10.1995

పుల్లెల శ్రీరామచంద్రుడు

# విషయసూచిక


| సర్గసంఖ్య | విషయము | పుట |
|---|---|---|
| 69. | రావణుని పుత్రులు, బంధువులు యుద్ధానికై వెడలుట. అంగదుడు నరాంతకుని చంపుట. | 1 |
| 70. | హనుమంతుడు దేవాంతక త్రిశిరస్సులను, నీలుడు మహోదరున్ని, ఋషభుడు మహాపార్శ్వున్ని చంపుట. | 31 |
| 71. | అతికాయుడు ఘోరయుద్ధము చేయుట. లక్ష్మణుడు వానిని సంహరించుట. | 52 |
| 72. | రావణుడు చింతాక్రాంతుడై 'సావధానచిత్తులై నగరమును రక్షింపుడు' అని రాక్షసులను ఆదేశించుట. | 88 |
| 73. | ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమును ప్రయోగించి రామలక్ష్మణులను వానరసైన్యమును మూర్ఛ చెందించుట. | 94 |
| 74. | జాంబవంతుని ఆదేశమును అనుసరించి హిమాలయమునుండి దివ్యౌషధులున్న పర్వతమును తీసికొని వచ్చుట. వాటి వాసన తగలగానే రామలక్ష్మణులు, సమస్తవానరులు స్వాస్థ్యము చెందుట. | 119 |
| 75. | వానరులు లంకను కాల్చుట. రాక్షసులకు వానరులకు మధ్య ఘోరయుద్ధము జరుగుట. | 145 |
| 76. | అంగదుడు కంపన - ప్రజంఘులను, ద్వివిదుడు శోణితాక్షుని, మైందుడు యూపాక్షుని, సుగ్రీవుడు కుంభుని చంపుట. | 166 |
| 77. | హనుమంతుడు నికుంభున్ని చంపుట. | 193 |
| 78. | రావణుని ఆజ్ఞచేత మకరాక్షుడు యుద్ధానికై బయల్వెడలుట. | 201 |
| 79. | రాముడు మకరాక్షున్ని చంపుట. | 208 |
| 80. | రావణుడు పంపగా ఇంద్రజిత్తు ఘోరయుద్ధము చేయుట. వానిని చంపే విషయమున రామలక్ష్మణులు మాటలాడుకొనుట. | 221 |
| 81. | ఇంద్రజిత్తు మాయాసీతను వధించుట. | 234 |

82. హనుమంతుని నాయకత్వములో వానరులు రాక్షసులతో యుద్ధము చేయుట. హనుమంతుడు రామునివద్దకు వెళ్లుట. ఇంద్రజిత్తు నికుంభిలకు వెళ్లి యజ్ఞము చేయుట. 245

83. సీతావధవృత్తాంతము విని రాముడు మూర్ఛపోవుట. లక్ష్మణుడు రాముణ్ణి ఓదార్చుచు పౌరుషమును చూపుటకు ఉద్యమించుట. 254

84. ఇదంతయు ఇంద్రజిత్తు మాయ అని, సీత జీవించియే ఉన్నదనీ విభీషణుడు రామునితో చెప్పి లక్ష్మణుణ్ణి నికుంభిలకు పంపు మని ప్రార్థించుట. 271

85. విభీషణుడు ప్రార్థించిన ప్రకారము రాముడు ఇంద్రజిత్తును చంపుటకై లక్ష్మణుని పంపుట. లక్ష్మణుడు నికుంభిల దగ్గరకు వెళ్లుట. 279

86. వానరులకు, రాక్షసులకు మధ్య యుద్ధము జరుగుట. హనుమంతుడు రాక్షస సైన్యమును సంహరించుట. ఇంద్రజిత్తు హనుమంతుణ్ణి యుద్ధానికి పిలచుట. లక్ష్మణుడు ఇంద్రజిత్తును చూచుట. 290

87. ఇంద్రజిద్విభీషణులు పరస్పరము కోపముతో మాటలాడుకొనుట. 301

88. లక్ష్మణేంద్రజిత్తులు ఘోరముగా యుద్ధము చేయుట. 311

89. విభీషణుడు రాక్షసులను వధించుచు వానరనాయకులను ప్రోత్స హించుట. ఇంద్రజిత్తు సారథిని లక్ష్మణుడు చంపివేయుట. వానరులు రథాశ్వములను చంపివేయుట. 335

90. ఇంద్రజిల్లక్ష్మణులు ఘోరముగా పోరాడుట; లక్ష్మణుడు ఇంద్ర జిత్తును వధించుట. 350

91. లక్ష్మణవిభీషణాదులు రామునివద్దకు వచ్చి ఇంద్రజిద్వధ వృత్తాం తము తెలుపుట, రాముడు సంతోషించి లక్ష్మణుని కౌగిలించుకొనుట, సుషేణుడు లక్ష్మణాదులకు చికిత్స చేయుట. 378

92. రావణుడు శోకించుట, సుపార్శ్వుడు ఓదార్చుటచే అతడు సీతను చంపుటనుండి విరమించుట. 387

93. రాముడు రాక్షససేనను సంహరించుట. 407

94. రాక్షసస్త్రీలు విలపించుట. 419

95. రావణుడు తన అమాత్యుల నందరినీ పిలిపించి తన యుద్ధో త్సాహమును ప్రకటించుట, వారందరూ యుద్ధరంగమును చేరి పరాక్రమమును చూపుట. 431

96. సుగ్రీవుడు రాక్షససేనను సంహరించి విరూపాక్షుణ్ణి వధించుట. 445

97. సుగ్రీవుడు మహోదరుని వధించుట. 456

98. అంగదుడు మహాపార్శ్వుణ్ణి చంపుట. 468

99. రామరావణుల యుద్ధము. 476

100. రామరావణుల యుద్ధము. రావణుడు శక్త్యాయుధము ప్రయోగించగా లక్ష్మణుడు మూర్ఛపోవుట. రావణుడు యుద్ధమునుండి పారిపోవుట. 491

101. రాముడు విలపించుట, హనుమంతుడు తీసికొనివచ్చిన ఓషధిని సుషేణుడు ఇవ్వగా లక్ష్మణుడు మూర్ఛనుండి తేరుకొనుట. 509

102. ఇంద్రుడు పంపిన రథము నెక్కి రాముడు రావణునితో యుద్ధము చేయుట. 527

103. రాముడు అధిక్షేపించుట. యుద్ధములో అలసిపోయిన రావణుని ఆతని సారథి యుద్ధరంగమునుండి దూరముగా తీసికొనిపోవుట. 548

104. రావణుడు సారథిని నిందించుట, సారథి రావణునకు తగు కారణము చెప్పి వచ్చిచెప్పి రథమును మరల యుద్ధభూమికి తీసికొని వెళ్ళుట. 558

105. అగస్త్యుడు వచ్చి యుద్ధములో జయము సంపాదించుటకు ఆదిత్యహృదయస్తోత్రమును పఠింపుమని రామునకు ఉపదే శించుట. 567

106. రావణుని రథమును చూచి రాముడు మాతలికి తగు విధముగా చెప్పుట, రావణుని పరాజయమును రాముని విజయమును సూచించు శకునములు కనబడుట. 579

107. రామరావణులు భయంకరముగ పోరాడుట. 590

108. రాముడు రావణుని సంహరించుట. 609

109. విభీషణుడు విలపించుట, రాముడు ఆతనిని ఊరడించి రావ ణునకు అంత్యసంస్కారము చేయుమని ఆతనిని ఆదేశించుట. 620

110. రావణుని స్త్రీలు విలపించుట. 629

111. మండోదరి విలపించుట, విభీషణుడు రావణునకు అంత్యసం స్కారములు చేయుట. 637

| | | |
|---|---|---|
| 112. | విభీషణుని రాజ్యాభిషేకము. రాముడు హనుమంతుని ద్వారా సీతకు సందేశము పంపుట. | 673 |
| 113. | హనుమంతుడు సీతతో మాటలాడి తిరిగివచ్చి రామునకు ఆమె సందేశము తెలుపుట. | 681 |
| 114. | రాముని ఆజ్ఞచేత విభీషణుడు సీతను రామునివద్దకు రప్పించుట, సీత రాముణ్ణి చూచుట. | 698 |
| 115. | సీత చరిత్రను శంకించిన రాముడు "నీ వెక్కడికైన వెళ్ళవచ్చును" అని ఆమెను ఆదేశించుట. | 709 |
| 116. | సీత అధిక్షేపపూర్వకముగా రామునకు సమాధానము చెప్పి తన పాతివ్రత్యమును పరీక్షించుటకు అగ్నిలో ప్రవేశించుట. | 717 |
| 117. | రాముని వద్దకు దేవతలు వచ్చుట. బ్రహ్మదేవుడు నీవు మహావిష్ణు వని రామునకు చెప్పి రాముని స్తుతించుట. | 728 |
| 118. | అగ్నిదేవుడు ప్రత్యక్షమై సీత పవిత్రురా లని చెప్పి రామునకు సమర్పించుట. రాముడు సంతోషపూర్వకముగా ఆమెను స్వీకరించుట. | 738 |
| 119. | మహాదేవుని ఆజ్ఞచే రామలక్ష్మణులు విమానము నెక్కి వచ్చిన దశరథునకు నమస్కరించుట. దశరథుడు పుత్రులకు, సీతకు చెప్పవలసిన మాటలు చెప్పి ఇంద్రలోకమునకు వెళ్లిపోవుట. | 745 |
| 120. | రాముడు కోరగా ఇంద్రుడు మరణించిన వానరులను జీవింప జేయుట. దేవతలు స్వర్గమునకు వెళ్ళిపోవుట. వానరసేన విశ్రమించుట. | 757 |
| 121. | రాముడు అయోధ్యకు వెళ్ళుటకు ఉద్యుక్తు డగుట. రాముని ఆజ్ఞచేత విభీషణుడు పుష్పకమును తీసికొనివచ్చుట. | 765 |
| 122. | రాముని ఆజ్ఞచేత విభీషణుడు వానరులను బాగుగా సత్కరించుట. రాముడు విభీషణుణ్ణి వానరులను కూడా తీసికొని పుష్పకముపై అయోధ్యకు బయలుదేరుట. | 774 |
| 123. | అయోధ్యకు వెళ్ళుచు రాముడు సీతకు మార్గమధ్యమునందు ఉన్న ఆ యా స్థానములను చూపుట. | 783 |
| 124. | రాముడు భరద్వాజమహర్షి ఆశ్రమములో దిగి ఆయన దర్శనము చేయుట. | 800 |

125. హనుమంతుడు గుహునకు, భరతునకు రాముని రాకను గూర్చి చెప్పుట. భరతుడు సంతోషించి హనుమంతునకు బహుమతి ఇచ్చుటకు నిశ్చయించుట. 807

126. హనుమంతుడు సీతారామలక్ష్మణుల వనవాససమయమునందు జరిగిన వృత్తాంతములు చెప్పుట. 821

127. రాముని సత్కారము కొఱకై అయోధ్యలో ఏర్పాట్లు. రామునకు ఎదురు వెళ్ళుటకై పౌరులందరూ నందిగ్రామములో ఉన్న భరతునివద్దకు చేరుట. రాముడు నందిగ్రామము చేరుట. భరతాదులతో రాముడు కలియుట. పుష్పకవిమానమును కుబేరునివద్దకు పంపివేయుట. 837

128. భరతుడు రామునకు రాజ్యమును తిరిగి అప్పగించుట. రాముడు అయోధ్యలో ప్రవేశించుట. రాముడు రాజ్యాభిషిక్తుడగుట. వానరులను వెనుకకు పంపుట. శ్రీమద్రామాయణ గ్రంథమాహాత్మ్యము. 855

వ్యాఖ్యాయాః రచయితుః వంశాదేః పరిచయః. 892

మన దేశంలో వివిధభాషల్లో వెలువడిన కొన్ని రామాయణాలు 900

ధర్మాత్మా సత్యసన్ధశ్చ రామో దాశరథిర్యది,
పౌరుషే చాప్రతిద్వన్ద్వః శరైనం జహి రావణిమ్.

*సర్గ. 90 ;శ్లో. 71; పుట. 369*

శ్రీః

ఓం స్వస్తి శ్రీ గణేశాయ నమః

# అథ యుద్ధకాణ్డే ఏకోనసప్తతితమః సర్గః

*[రావణుని పుత్రులు బంధువులు యుద్ధానికై వెడలుట. అంగదుడు నరాంతకుని చంపుట.]*

మూ. ఏవం విలపమానస్య రావణస్య దురాత్మనః,
శ్రుత్వా శోకాభిభూతస్య త్రిశిరా వాక్యమబ్రవీత్. 1

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, విలపమానస్య=విలపించుచున్న, దురాత్మనః=దుర్బుద్ధియైన, శోకాభిభూతస్య= శోకముచేత తిరస్కరింపబడిన, రావణస్య=రావణునియొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, త్రిశిరాః= త్రిశిరస్సు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఈ విధముగా దుఃఖావేశముతో విలపించుచున్న దురాత్ముడైన రావణుని మాటలు విని త్రిశిరస్సు ఇట్లు పలికెను. 1

మూ. ఏవమేవ మహావీర్యో హతో నస్తాతమధ్యమః,
న తు సత్పురుషా రాజన్ విలపన్తి యథా భవాన్. 2

ప్ర. అ. నః=మాయొక్క, తాతమధ్యమః=తండ్రుల (అన్నదమ్ముల)లో మధ్యముడైన, మహావీర్యః=గొప్ప పరాక్రమము గల కుంభకర్ణుడు, హతః=చంపబడినాడు. ఏవమేవ=ఇది నిజమే. తు=కాని, రాజన్=రాజా !భవాన్ యథా=నీవంటి, సత్పురుషాః=సత్పురుషులు, న విలపన్తి=విలపించరు.

తా. రాజా ! గొప్ప పరాక్రమము గల మా తండ్రుల అన్నదమ్ములలో మధ్యముడైన కుంభకర్ణుడు చంపబడినా డను మాట నిజమే. కాని, నీవంటి సత్పురుషులు విలపించరు. 2

మూ. నూనం త్రిభువనస్యాపి పర్యాప్తస్త్వమసి ప్రభో,
స కస్మాత్పాకృత ఇవ శోచస్యాత్మానమీదృశమ్. 3

ప్ర. అ. ప్రభో=ఓ ! ప్రభూ ! త్వమ్=నీవు, త్రిభువనస్యాపి=మూడు లోకములకు కూడ, పర్యాప్తః=సరిపడినవాడవు, అసి=అయి ఉన్నావు. సః=అట్టి

నీవు, ఈదృశమ్=ఇట్టి, ఆత్మానమ్=తనను గూర్చి, ప్రాకృతః ఇవ=సామాన్యుడు వలె, కస్మాత్=ఎందువలన, శోచసి=దుఃఖించుచున్నావు ?

తా. ప్రభూ ! నీవు మూడు లోకాలూ కూడ జయించుటకు సరిపోయినవాడవు. అట్టి నీవు, నిన్ను గూర్చి సామాన్యుడు వలె ఎందుకు దుఃఖించుచున్నావు ? 3

మూ. బ్రహ్మదత్తాస్తి తే శక్తిః కవచం పాయకో ధనుః,
సహాస్రఖరసంయుక్తో రథో మేఘసమస్వనః. 4

ప్ర. అ. తే=నీకు, బ్రహ్మదత్తా=బ్రహ్మచేత ఇవ్వబడిన, శక్తిః=శక్తి, అస్తి=ఉన్నది. కవచమ్=కవచమూ, సాయకః=బాణమూ, ధనుః=ధనస్సూ, సహా స్రఖర సంయుక్తః=వేయి గాడిదలచేత కట్టబడిన, మేఘసమస్వనః=మేఘముతో సమానమైన ధ్వని గల, రథః=రథము, ఉన్నవి.

తా. నీకు బ్రహ్మ ఇచ్చిన శక్తి కవచము, బాణము, ధనస్సు, వేయి గాడిదలు కట్టిన, మేఘధ్వనివంటి ధ్వని గల రథము ఉన్నవి. 4

మూ. త్వయాసకృద్ధి శస్త్రేణ విశస్తా దేవదానవాః,
స సర్వాయుధసంపన్నో రాఘవం శాస్తుమర్హసి. 5

ప్ర. అ. త్వయా=నీచేత, అసకృత్=అనేక పర్యాయములు, శస్త్రేణ=ఆయు ధముచేత, దేవదానవాః=దేవతలు, దానవులు, విశస్తాః హి=నశింపచేయబడినారు కదా ! సః=అట్టి నీవు, సర్వాయుధసంపన్నః=సర్వాయుధములతో కూడినవాడవై, రాఘవమ్=రామున్ని, శాస్తుమ్=శిక్షించుటకు, అర్హసి=తగియున్నావు.

తా. నీవు అనేక పర్యాయములు ఆయుధముచేత దేవదానవులను ఓడించినావు కదా ? నీవు ఇప్పుడు కూడ సర్వాయుధములు ధరించి రామున్ని శిక్షించుము. 5

మూ. కామం తిష్ఠ మహారాజ నిర్గమిష్యామ్యహం రణే,
ఉద్ధరిష్యామి తే శత్రూన్ గరుడః పన్నగానివ. 6

ప్ర. అ. మహారాజ=మహారాజా ! తిష్ఠ కామమ్=నీవు అట్లే ఉండుము. అహమ్=నేను, నిర్గమిష్యామి=బయలుదేరెదను. గరుడః=గరుత్మంతుడు, పన్నగా నివ=సర్పములను వలె, రణే=యుద్ధమునందు, తే శత్రూన్=నీ శత్రువులను, ఉద్ధరిష్యామి=పెకలించివేసెదను.

తా. మహారాజా ! నీవు అట్లే ఉండుము. నేను బయలుదేరి వెళ్ళి, గరుత్మంతుడు సర్పములను వలె, నీ శత్రువులను, యుద్ధమునందు

పెకలించివేసెదను. 6

మూ. శమ్బరో దేవరాజేన నరకో విష్ణునా యథా,
తథాద్య శయితా రామో మయా యుధి నిపాతితః. 7

ప్ర. అ. శమ్బరః=శంబరుడు, దేవరాజేన=దేవేంద్రునిచేత, నరకః=నరకుడు, విష్ణునా=విష్ణువుచేత, యథా=ఎట్లో, తథా=అట్లే, మయా=నాచేత, అద్య=నేడు, యుధి=యుద్ధమునందు, నిపాతితః=పడగొట్టబడినవాడై, రామః=రాముడు, శయితా=శయనించగలడు.

తా. దేవేంద్రునిచేత శంబరాసురుడు వలె, విష్ణువుచేత నరకుడు వలె, నాచేత నేడు యుద్ధమునందు పడగొట్టబడినవాడై రాముడు శయనించగలడు.

వి. ఈ నరకుడు కృష్ణునిచేత చంపబడిన భూదేవి కుమారుడైన నరకాసురుడు కాడు. సింహికయందు విప్రచిత్తివలన జనించిన వాతాపి మొదలైన అన్నదమ్ములలో ఒకడు అని గోవిందరాజులు. 7

మూ. శ్రుత్వా త్రిశిరసో వాక్యం రావణో రాక్షసాధిపః,
పునర్జాతమివాత్మానం మన్యతే కాలచోదితః. 8

ప్ర. అ. రాక్షసాధిపః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, త్రిశిరసః=త్రిశిరస్సుయొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, కాలచోదితః=కాలముచేత ప్రేరేపింపబడినవాడై, ఆత్మానమ్=తనను, పునః=మరల, జాతమ్ ఇవ=పుట్టినవానినిగా, మన్యతే=తలచెను.

తా. రాక్షసరాజైన రావణునకు త్రిశిరస్సు మాటలు వినగానే కాల ప్రభావముచే తాను మళ్ళీ పుట్టినాడన్నంత ధైర్యము వచ్చెను. 8

మూ. శ్రుత్వా త్రిశిరసో వాక్యం దేవాన్తకనరాన్తకౌ,
అతికాయశ్చ తేజస్వీ బభూవుర్యుద్ధహర్షితాః. 9

ప్ర. అ. త్రిశిరసః=త్రిశిరస్సుయొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, దేవాన్తకనరాన్తకౌ=దేవాంతక నరాంతకులు, తేజస్వీ=తేజఃశాలియైన, అతికాయశ్చ=అతికాయుడు, యుద్ధహర్షితాః= యుద్ధముకొరకై ఉత్సాహము కలవారు; బభూవుః=అయిరి.

తా. త్రిశిరస్సు మాటలు వినగానే దేవాంతకనరాంతకులకు, తేజశ్శాలియైన అతికాయునకు యుద్ధమునకై ఉత్సాహము కలిగెను. 9

మూ. తతోఽహమహమిత్యేవ గర్జన్తో నైర్ఋతర్షభాః,
రావణస్య సుతా వీరాః శక్రతుల్యపరాక్రమాః. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రావణస్య=రావణునియొక్క, సుతాః=కుమారులు, వీరాః=వీరులు, శక్రతుల్యపరాక్రమాః=దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గలవారు అయిన, నైర్ఋతర్షభాః=రాక్షసశ్రేష్ఠులు, అహమ్ అహమ్ ఇత్యేవ=నేను నేను అని, గర్జన్తః=గర్జించుచున్నవారై (యుద్ధోత్సాహము కలవారైరి.)

తా. అటు పిమ్మట దేవేంద్రునితో సమానమైన పరాక్రమముగల రావణుని కుమారులు, వీరు లగు రాక్షసశ్రేష్ఠులు నేను నేనని గర్జించుచు యుద్ధోత్సాహము కలవారైరి. 10

మూ. అన్తరిక్షగతాః సర్వే సర్వే మాయావిశారదాః,
సర్వే త్రిదశదర్పఘ్నాః సర్వే సమరదుర్మదాః. 11

ప్ర. అ. సర్వే=అందరూ, అన్తరిక్షగతాః=ఆకాశమునందు నిలవగలవారు, సర్వే=అందరూ, మాయావిశారదాః=మాయలలో నేర్పరులు. సర్వే=అందరూ, త్రిదశదర్పఘ్నాః=దేవతల గర్వము తొలగించినవారు, సర్వే=అందరూ, సమరదుర్మదాః=యుద్ధమునందు చెడ్డ మదము గలవారు.

తా. ఆ రాక్షసు లందరూ ఆకాశములో సంచరించగలవారు. అందరూ మాయలో నేర్పు గలవారు. అందరూ దేవతల గర్వము అడచినవారు. అందరూ యుద్ధములో చెడ్డ మదము గలవారు. 11

మూ. సర్వే సుబలసంపన్నాః సర్వే విస్తీర్ణకీర్తయః,
సర్వే సమరమాపాద్య న శ్రూయన్తే స్మ నిర్జితాః, 12
దేవైరపి సగన్ధర్వైః సకింనరమహోరగైః.

ప్ర. అ. సర్వే=అందరూ, సుబలసంపన్నాః=మంచి బలముతో కూడినవారు, సర్వే=అందరూ, విస్తీర్ణకీర్తయః=విస్తృతమైన కీర్తి గలవారు, సర్వే=అందరూ, సమరమ్=యుద్ధమును, ఆపాద్య=పొంది, సగన్ధర్వైః=గంధర్వులతో కూడిన, సకింనర మహోరగైః=కింనరులతోను, మహోరగులతోనుకూడిన, దేవైరపి=దేవతలచేత కూడ, నిర్జితాః=జయించబడినవారుగా, న శ్రూయన్తే స్మ=వినబడనివారే.

తా. వాళ్లు అందరూ గొప్ప బలము కలవారు. అందరూ విస్తృతమైన కీర్తి గలవారు. అందరూ యుద్ధములోనికి వెళ్లి దేవ-గంధర్వ-కింనర-మహోరగులచేతకూడ ఓడింపబడినట్లు ఎన్నడూ చెప్పబడనివారే. 12

మూ. సర్వేఽస్త్రవిదుషో వీరాః సర్వే యుద్ధవిశారదాః, 13
సర్వే ప్రవరవిజ్ఞానాః సర్వే లబ్ధవరాస్తథా.

ప్ర. అ. సర్వే=అందరూ, అస్త్రవిదుషః=అస్త్రములు ఎరిగిన, వీరాః=వీరులు; సర్వే=అందరూ, యుద్ధవిశారదాః=యుద్ధమునందు నేర్పు గలవారు; సర్వే=అందరూ, ప్రవరవిజ్ఞానాః=గొప్ప విజ్ఞానము గలవారు; తథా=మరియు, సర్వే=అందరూ, లబ్ధవరాః=పొందబడిన వరములు గలవారు.

తా. ఆ రాక్షసులందరూ అస్త్రములు తెలిసిన వీరులే. అందరూ యుద్ధములో నేర్పు గలవారే. అందరూ శ్రేష్ఠమైన విజ్ఞానము గలవారే. అందరూ వరములు పొందినవారే. 13

మూ. స తైస్తథా భాస్కరతుల్యదర్శనైః
సుతైర్వృతః శత్రుబలశ్రియార్దనైః,
రరాజ రాజా మఘువాన్యథామరై
ర్వృతో మహాదానవదర్పనాశనైః. 14

ప్ర. అ. భాస్కరతుల్యదర్శనైః=సూర్యునితో సమానమైన దర్శనము గల, శత్రుబలశ్రియార్దనైః=శత్రువుల బలమును, ఐశ్వర్యమును పీడించు, తైః=ఆ, సుతైః=కుమారులతో, తథా=ఆ విధముగా, వృతః=కూడుకొనియున్న, సః రాజా=ఆ రాజు, మహాదానవదర్పనాశనైః=గొప్ప దానవుల దర్పమును నశింపచేయు, అమరైః=దేవతలతో, వృతః=కూడిన, మఘువా యథా=దేవేంద్రుడు వలె, రరాజ=ప్రకాశించెను.

తా. సూర్యునివలె కనిపించుచున్న, శత్రుబలైశ్వర్యవినాశకులైన ఆ కుమారులతో ఆ విధముగా కూడి యున్న రావణుడు మహాదానవుల దర్పమును నశింపచేయు దేవతలతో కూడిన దేవేంద్రుడు వలె ప్రకాశించెను. 14

మూ. స పుత్రాన్ సంపరిష్వజ్య భూషయిత్వా చ భూషణైః,
ఆశీర్భిశ్చ ప్రశస్తాభిః ప్రేషయామాస వై రణే. 15

ప్ర. అ. సః=అతడు, పుత్రాన్=పుత్రులను, సంపరిష్వజ్య=కౌగలించుకొని, భూషణైః=అలంకారములచేత, భూషయిత్వా చ=అలంకరించి, ప్రశస్తాభిః=ప్రశస్తములైన, ఆశీర్భిః=ఆశీర్వాదములతో, రణే=యుద్ధమునందు, ప్రేషయామాస=పంపెను.

తా. రావణుడు పుత్రులను కౌగలించుకొని, అలంకారములతో అలంకరించి, ప్రశస్తములైన ఆశీర్వాదములు చేసి యుద్ధమునకు పంపెను. 15

మూ. యుద్ధోన్మత్తం చ మత్తం చ భ్రాతరౌ చాపి రావణః,
రక్షణార్థం కుమారాణాం ప్రేషయామాస సంయుగే. 16

ప్ర. అ. రావణః=రావణుడు, కుమారాణామ్=కుమారులయొక్క, రక్షణా

ర్థమ్=రక్షణముకొరకు, భ్రాతరౌ=సోదరులైన, యుద్ధోన్మత్తం చ=యుద్ధోన్మత్తుని, మత్తం చ అపి=మత్తునీకూడ (మహోదర- మహాపార్శ్వ లను నామాంతరములు గల వీరిద్దరు రావణుని సోదరులు), సంయుగే=యుద్ధమునందు, ప్రేషయామాస=పంపెను.

తా. రావణుడు కుమారుల రక్షణముకొరకు తన సోదరులైన యుద్ధోన్మత్త-మత్తులను కూడ యుద్ధానికి పంపెను. 16

మూ. తే2ఽభివాద్య మహాత్మానం రావణం లోకరావణమ్,
కృత్వా ప్రదక్షిణం చైవ మహాకాయాః ప్రతస్థిరే. 17

ప్ర. అ. మహాకాయాః=పెద్ద శరీరములు గల, తే=వారు, మహాత్మానమ్=మహాత్ముడైన, లోకరావణమ్=లోకములను ఏడ్పించిన, రావణమ్=రావణుని, అభివాద్య=నమస్కరించి, ప్రదక్షిణమ్=ప్రదక్షిణము, కృత్వా చైవ=చేసి,ప్రతస్థిరే=ప్రయాణమైరి.

తా. పెద్ద దేహములు గల ఆ రాక్షసులు మహాత్ముడైన, లోకములను ఏడ్పించిన రావణునకు ప్రదక్షిణనమస్కారములు చేసి బయలుదేరిరి. 17

మూ. సర్వౌషధీభిర్గన్ధైశ్చ సమాలభ్య మహాబలాః,
నిర్జగ్ముర్నైర్ఋతశ్రేష్ఠా షడేతే యుద్ధకాంక్షిణః. 18

ప్ర. అ. ఏతే=ఈ, మహాబలాః=గొప్ప బలము గల, షట్=ఆరుగురు, నైర్ఋతశ్రేష్ఠాః=రాక్షసశ్రేష్ఠులు, సర్వౌషధీభిః=సమస్తమైన ఓషధులచేత, గన్ధైః చ=సుగంధద్రవ్యములచేత, సమాలభ్య=శరీరములు పూసికొని, యుద్ధకాంక్షిణః=యుద్ధమును కోరుచున్నవారై, నిర్జగ్ముః=బయల్వెడలిరి.

తా. గొప్ప బలము గల ఆ ఆరుగురు రాక్షసశ్రేష్ఠులు శరీరములకు సమస్త ఓషధులను, సుగంధద్రవ్యములను పూసికొని, యుద్ధానికి బయలుదేరిరి.

మూ. త్రిశిరాశ్చాతికాయశ్చ దేవాన్తకనరాన్తకౌ,
మహోదరమహాపార్శ్వౌ నిర్జగ్ముః కాలచోదితాః. 19

ప్ర. అ. త్రిశిరాశ్చ=త్రిశిరస్సు, అతికాయశ్చ=అతికాయుడు, దేవాన్తక నరాన్తకౌ=దేవాంతకనరాంతకులు, మహోదరమహాపార్శ్వౌ=మహోదరమహా పార్శ్వులు, కాలచోదితాః=కాలముచేత ప్రేరేపింపబడినవారై, నిర్జగ్ముః=బయలుదేరిరి.

తా. త్రిశిరస్సు, అతికాయుడు, దేవాంతకనరాంతకులు, మహోదరమహాపార్శ్వులు కాలముచేత ప్రేరేపింపబడినవారై బయలుదేరిరి. 19

మూ. తతః సుదర్శనం నాగం నీలజీమూతసంనిభమ్,
ఐరావతకులే జాతమారురోహ మహోదరః. 20

ప్ర. అ. తతః=అటు పిమ్మట, మహోదరః=మహోదరుడు, నీలజీమూతసంని భమ్=నల్లని మేఘముతో సమానమైన, ఐరావతకులే జాతమ్=ఐరావతవంశమునందు పుట్టిన, సుదర్శనమ్=సుదర్శన మను, నాగమ్=ఏనుగును, ఆరురోహ=ఎక్కెను.

తా. పిమ్మట మహోదరుడు ఐరావతకులమునందు పుట్టిన, నల్లని మేఘము వలె ఉన్న సుదర్శన మను ఏనుగును ఎక్కెను. 20

మూ. సర్వాయుధసమాయుక్తస్తూణీభిశ్చాప్యలంకృతః,
రరాజ గజమాస్థాయ సవితేవాస్తమూర్ధని. 21

ప్ర. అ. సర్వాయుధసమాయుక్తః=సమస్తములైన ఆయుధములతో కూడిన, తూణీభిశ్చాపి=అంబులపాదులతో కూడ, అలంకృతః=అలంకరించబ డిన ఆ మహోదరుడు, గజమ్=ఏనుగును, ఆస్థాయ=అధిష్ఠించి, అస్తమూర్ధని= అస్తాద్రిశిఖరమునందు, సవితేవ=సూర్యుడు వలె, రరాజ=ప్రకాశించెను.

తా. అన్ని ఆయుధములను ధరించి, అంబుల పొదులచేత అలంకరించబడిన ఆ మహోదరుడు ఆ ఏనుగును ఎక్కి అస్తాద్రిశిఖరమునందు సూర్యుడు వలె ప్రకాశించెను. 21

మూ. హయోత్తమసమాయుక్తం సర్వాయుధసమాకులమ్,
ఆరురోహ రథశ్రేష్ఠం త్రిశిరా రావణాత్మజః. 22

ప్ర. అ. రావణాత్మజః=రావణుని కుమారుడైన, త్రిశిరాః=త్రిశిరస్సు, హయోత్తమసమాయుక్తమ్=ఉత్తమములైన గుఱ్ఱములచేత కట్టబడిన, సర్వాయుధ సమాకులమ్=అన్ని ఆయుధములతో వ్యాకులమైన, రథశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. రావణుని కుమారుడైన త్రిశిరస్సు మంచి గుఱ్ఱములు కట్టిన అన్ని ఆయుధములతో నిండిన శ్రేష్ఠమైన రథమును అధిష్ఠించెను. 22

మూ. త్రిశిరా రథమాస్థాయ విరరాజ ధనుర్ధరః,
సవిద్యుదుల్కాః సజ్వాలః సేన్ద్రచాప ఇవామ్బుదః. 23

ప్ర. అ. ధనుర్ధరః=ధనస్సును ధరించిన, త్రిశిరాః=త్రిశిరస్సు, రథమ్=రథ మును, ఆస్థాయ=అధిష్ఠించి, సవిద్యుదుల్కాః=మెరుపులతోను అగ్నిపిండములతోను కూడిన, సజ్వాలః=జ్వాలలతో కూడిన, సేన్ద్రచాపః= ఇంద్రధనస్సుతో కూడిన, అమ్బుదః ఇవ=మేఘము వలె, విరరాజ=ప్రకాశించెను.

తా. ధనుర్ధరుడై రథమును ఎక్కి ఉన్న త్రిశిరస్సు, మెరుపులతోను, అగ్నిగుండములతోను, జ్వాలలతోను, ఇంద్రధనస్సుతోను కూడిన మేఘమువలె ప్రకాశించెను. 23

మూ. త్రిభిః కిరీటైస్త్రిశిరాః శుశుభే స రథోత్తమే,
హిమవానివ శైలేన్ద్రస్త్రిభిః కాఞ్చనపర్వతైః. 24

ప్ర. అ. సః=ఆ, త్రిశిరాః=త్రిశిరస్సు, రథోత్తమే=ఆ శ్రేష్ఠమైన రథమునందు, త్రిభిః=మూడు, కిరీటైః=కిరీటములతో, త్రిభిః=మూడు, కాఞ్చనపర్వతైః=బంగారు పర్వతములచేత, శైలేంద్రః=పర్వతరాజైన, హిమవానివ=హిమవంతుడు వలె, శుశుభే=ప్రకాశించెను.

తా. ఆ శ్రేష్ఠమైన రథమునందు త్రిశిరస్సు మూడు కిరీటములతో, మూడు బంగారుపర్వతములతో హిమవత్పర్వతము వలె ప్రకాశించెను. 24

మూ. అతికాయోఽతితేజస్వీ రాక్షసేన్ద్రసుతస్తదా,
ఆరురోహ రథశ్రేష్ఠం శ్రేష్ఠః సర్వధనుష్మతామ్. 25

ప్ర. అ. తదా=అప్పుడు, అతితేజస్వీ=గొప్ప తేజస్సు కలవాడు, రాక్షసేన్ద్రసుతః=రావణుని కుమారుడు, సర్వధనుష్మతామ్=అందరు ధనుర్ధారులలో, శ్రేష్ఠః=శ్రేష్ఠుడూ అయిన, అతికాయః=అతికాయుడు, రథశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. అప్పుడు తేజఃశాలి, రావణుని పుత్రుడు, ధనుర్ధారులందరిలోను శ్రేష్ఠుడూ అయిన అతికాయుడు శ్రేష్ఠమైన రథమును ఎక్కెను. 25

మూ. సుచక్రాక్షం సుసంయుక్తం స్వనుకర్షం సుకూబరమ్,
తూణీబాణాసనైర్దీప్తం ప్రాసాసిపరిఘాకులమ్. 26

ప్ర. అ. సుచక్రాక్షమ్=మంచి చక్రములు, ఇరుసూ కలది, సుసంయుక్తమ్=బాగుగా కట్టబడినది, స్వనుకర్షమ్=మంచి అనుకర్షము (ఇరుసు పై ఉన్న కట్టె) గలది, సుకూబరమ్=మంచికాడి కట్టే కట్టె కలది, తూణీబాణాసనైః=అంబులపొదులతోను, ధనుస్సులతోను, దీప్తమ్=ప్రకాశించుచున్నది, ప్రాసాసిపరిఘాకులమ్=ప్రాసలతోను, ఖడ్గములతోను, పరిఘులతోను కూడినదీ (అయిన రథము నెక్కెను.)

తా. అతికాయు డెక్కిన రథము చక్రములు, ఇరుసు, ఇరుసుపైన ఉండు కట్టె, కాడి కట్టే పొడుగు కట్టె చక్కగా ఉండెను. మంచి గుట్టములు కట్టబడెను. అది అంబులపొదులతోను, ధనుస్సులతోను, ప్రాసలతోను, ఖడ్గములతోను, పరిఘులతోను నిండి ఉండెను. 26

మూ. స కాఞ్చనవిచిత్రేణ కిరీటేన విరాజతా,
భూషణైశ్చ బభౌ మేరుః ప్రభాభిరివ భాసయన్. 27

ప్ర. అ. సః=అతడు, కాఞ్చనవిచిత్రేణ=బంగారముచేత విచిత్రమైన, విరాజతా=ప్రకాశించుచున్న, కిరీటేన=కిరీటముతోను, భూషణైశ్చ=అలంకారముల తోను, ప్రభాభిః=కాంతులచేత, భాసయన్=ప్రకాశింపచేయుచున్న, మేరుః ఇవ=మేరు పర్వతము వలె, బభౌ=ప్రకాశించెను.

తా. అతడు బంగారముచేత విచిత్రవర్ణము గల, ప్రకాశించు చున్న కిరీటముతోను, అలంకారములతోను, కాంతులచేత ప్రకాశింపచేయుచున్న మేరుపర్వతము వలె ప్రకాశించెను. 27

మూ. స రరాజ రథే తస్మిన్ రాజసూనుర్మహాబలః,
వృతో నైర్ఋతశార్దూలైర్వజ్రపాణిరివామరైః. 28

ప్ర. అ. నైర్ఋతశార్దూలైః=రాక్షసశ్రేష్ఠులతో, వృతః=కూడిన, మహాబలః= గొప్ప బలము గల, సః రాజసూనుః=ఆ రాజకుమారుడు, తస్మిన్ రథే=ఆ రథమునందు, అమరైః=దేవతలతో కూడిన, వజ్రపాణిః ఇవ=దేవేంద్రుడు వలె, రరాజ=ప్రకాశించెను.

తా. రాక్షసశ్రేష్ఠులతో కూడిన మహాబలశాలియైన ఆ రాజకుమారుడు ఆ రథమునందు, దేవతలతో కూడిన దేవేంద్రుడు వలె ప్రకాశించెను. 28

మూ. హయముచ్చైఃశ్రవఃప్రఖ్యం శ్వేతం కనకభూషణమ్,
మనోజవం మహాకాయమారురోహ నరాన్తకః. 29

ప్ర. అ. నరాన్తకః=నరాంతకుడు, ఉచ్చైఃశ్రవఃప్రఖ్యమ్=ఉచ్చైఃశ్రవస్సుతో సమానము, శ్వేతమ్=తెల్లనిది, కనకభూషణమ్=బంగారు అలంకారములు గలది, మనోజవమ్=మనస్సువంటి వేగము గలది, మహాకాయమ్=గొప్ప దేహము కలది అయిన, హయమ్=గుఱ్ఱమును, ఆరురోహ=ఎక్కెను.

తా. నరాంతకుడు బంగారు అలంకారములు గల మనస్సువంటి వేగము గల, ఉన్నతమైన, ఉచ్చైఃశ్రవము వంటి శ్వేతాశ్వమును ఎక్కెను. 29

మూ. గృహీత్వా ప్రాసముల్కాభం విరరాజ నరాన్తకః,
శక్తిమాదాయ తేజస్వీ గుహః శిఖిగతో యథా. 30

ప్ర. అ. నరాన్తకః=నరాంతకుడు, ఉల్కాభమ్=ఉల్క (ఆకాశము నుండి అప్పుడప్పుడు నేలమీద రాలే అగ్నిపిండము) వంటి కాంతి గల, ప్రాసమ్=ప్రాసను, గృహీత్వా=గ్రహించి, తేజస్వీ=తేజస్సుగల, శిఖిగతః=నెమలిమీద

మున్న, గుహుఁ=కుమారస్వామి, శక్తిమ్=శక్తిని, ఆదాయ యథా=గ్రహించి వలె, విరరాజ=ప్రకాశించెను.

తా. ఉల్కవంటి ప్రాసను ధరించి ఉన్న నరాంతకుడు శక్తిని గ్రహించి నెమలిపై కూర్చున్న తేజఃశాలియైన కుమారస్వామి వలె ప్రకాశించెను. 30

మూ. దేవాన్తకఃసమాదాయ పరిఘం హేమభూషితమ్,
పరిగృహ్య గిరిం దోర్భ్యాం వపుర్విష్ణోర్విడమ్బయన్. 31

ప్ర. అ. దేవాన్తకఃదేవాంతకుడు, హేమభూషితమ్=బంగారముచేత అలంకరించబడిన, పరిఘమ్=పరిఘను, సమాదాయ=గ్రహించి, దోర్భ్యామ్=బాహువులచేత, గిరిమ్=మందరపర్వతమును, పరిగృహ్య=గ్రహించి ఉన్న, విష్ణోఃవిష్ణువు యొక్క, వపుఃశరీరమును, విడమ్బయన్=అనుకరించుచు (వెళ్లెను.)

తా. దేవాంతకుడు బంగారముచేత అలంకరించబడిన పరిఘను గ్రహించి, సముద్రమథనసమయమునందు బాహువులచేత మందరపర్వతమును ధరించిన విష్ణువు శరీరమును అనుకరించుచు బయలుదేరి వెళ్లెను. 31

మూ. మహాపార్శ్వో మహాతేజా గదామాదాయ వీర్యవాన్,
విరరాజ గదాపాణిఃకుబేర ఇవ సంయుగే. 32

ప్ర. అ. మహాతేజాఃమహాతేజస్వీ, వీర్యవాన్=పరాక్రమవంతుడూ, గదాపాణిఃగదాధారియు అయిన, మహాపార్శ్వఃమహాపార్శ్వుడు, గదామ్ ఆదాయ=గదను పట్టుకొని, సంయుగే=యుద్ధమున, కుబేరఃఇవ= కుబేరుడు వలె, విరరాజ=ప్రకాశించెను.

తా. మహాతేజశ్శాలీ, పరాక్రమవంతుడు, గదాధరుడూ అయిన మహాపార్శ్వుడు గద చేత ధరించి యుద్ధంలో కుబేరుని వలె ప్రకాశించెను.

మూ. తే ప్రతస్థుర్మహాత్మానోఽమరావత్యాఃసురా ఇవ,
తాన్ గజైశ్చ తురఙ్గైశ్చ రథైశ్చామ్బుదనిఃస్వనైఃఽ, 33
అనూత్పేతుర్మహాత్మానో రాక్షసాఃప్రవరాయుధాఃఽ.

ప్ర. అ. మహాత్మానఃమహాత్ములైన, తే=వారు, అమరావత్యాఃఅమరావతినుండి, సురాఃఇవ=దేవతలు వలె, ప్రతస్థుఃప్రయాణమైరి. మహాత్మానఃమహాత్ములైన, ప్రవరాయుధాఃశ్రేష్ఠమైన ఆయుధములు గల, రాక్షసాఃరాక్షసులు, గజైశ్చ=ఏనుగులతోను, తురఙ్గైశ్చ=గుఱ్ఱములతోను, అమ్బుదనిఃస్వనైఃమేఘమువంటి ధ్వని గల, రథైశ్చ=రథములతోను, తాన్=వారిని, అనూత్పేతుఃఅనుసరించి శీఘ్రముగా వెళ్ళిరి.

తా. ఆ మహాత్ములు, అమరావతినుండి దేవతల వలె బయలుదేరి వెళ్లిరి. మహాత్ములైన రాక్షసులు ఏనుగులను, గుఱ్ఱములను, మేఘమువంటి ధ్వని గల రథములను ఎక్కి వారి వెనుక శీఘ్రముగా వెళ్ళిరి. 33

మూ. తే విరేజుర్మహాత్మానః కుమారాః సూర్యవర్చసః, 34
కిరీటినః శ్రియా జుష్టా గ్రహా దీప్తా ఇవామ్బరే.

ప్ర. అ. సూర్యవర్చసః=సూర్యునివంటి కాంతి గలవారు, కిరీటినః=కిరీటములు గలవారు, శ్రియా=శోభతో, జుష్టాః=కూడినవారూ అయిన, మహాత్మానః=మహాత్ములైన, తే=ఆ, కుమారాః=కుమారులు, అమ్బరే=ఆకాశమునందు, దీప్తాః=ప్రజ్వలించుచున్న, గ్రహాః ఇవ=గ్రహములు వలె, విరేజుః=ప్రకాశించిరి.

తా. సూర్యుని వంటి కాంతి గల, కిరీటధారులు, శోభాసంపన్నులు, మహాత్ములు అయిన ఆ రాజకుమారులు ఆకాశమునందు ప్రకాశించుచున్న గ్రహముల వలె ప్రకాశించిరి. 34

మూ. ప్రగృహీతా బభౌ తేషాం వస్త్రాణామావలిః శివా, 35
శరదభ్రప్రతీకాశా హంసావలిరివామ్బరే.

ప్ర. అ. తేషామ్=వారియొక్క, వస్త్రాణామ్=వస్త్రములయొక్క, ప్రగృహీతా=ధరింపబడిన, శివా=మంగళకరమైన, శరదభ్రప్రతీకాశా=శరత్కాలమేఘములతో సమానమైన, ఆవలిః=పంక్తి, అమ్బరే=ఆకాశమునందు, హంసావలిః ఇవ=హంసల పంక్తి వలె, బభౌ=ప్రకాశించెను.

తా. వారు ధరించిన, శరత్కాలమేఘములతో సమానమైన, మంగలప్రదమైన వస్త్రపంక్తి ఆకాశమునందు హంసల పంక్తివలె ప్రకాశించెను. 35

మూ. మరణం వాపి నిశ్చిత్య శత్రూణాం వా పరాజయమ్, 36
ఇతి కృత్వా మతిం వీరా నిర్జగ్ముః సంయుగార్థినః.

ప్ర. అ. మరణం వాపి=మరణమును గాని, శత్రూణామ్=శత్రువులయొక్క, పరాజయం వాపి=పరాజయమును గాని, నిశ్చిత్య=నిశ్చయించి (వెళ్ళిరి.) వీరాః=ఆ వీరులు, ఇతి=ఇట్లు, మతిమ్=బుద్ధిని, కృత్వా=చేసి, సంయుగార్థినః=యుద్ధమును కోరుచున్నవారై, నిర్జగ్ముః=బయలుదేరిరి.

తా. మనము మరణించనైనా మరణించవలె లేదా శత్రువులను జయించనైనా జయించవలె అని నిశ్చయించుకుని ఆ వీరులు యుద్ధమును కోరుచు బయలుదేరిరి. 36

మూ. జగర్జుశ్చ ప్రణేదుశ్చ చిక్షిపుశ్చాపి సాయకాన్, 37
జగృహుశ్చ మహాత్మానో నిర్యాతా యుద్ధదుర్మదాః.

ప్ర. అ. నిర్యాతాః=బయల్వెడలిన, మహాత్మానః=మహాత్ములైన ఆ రాక్షసులు యుద్ధదుర్మదాః=యుద్ధమునిమిత్తమై దుష్టమదము కలవారై, జగర్జుశ్చ=గర్జించిరి ప్రణేదుశ్చ=ధ్వని చేసిరి. సాయకాన్=బాణములను, చిక్షిపుశ్చ=ప్రయోగించిరి జగృహుః చ=గ్రహించిరి.

తా. బయల్వెడలిన ఆ మహాత్ములైన రాక్షసులు యుద్ధము నిమిత్తము చెడ్డ మదము గలవారై గర్జించిరి. ధ్వని చేసిరి. బాణాలను గ్రహించిరి, వాటిని ప్రయోగించిరి. 37

మూ. క్ష్వేడితాస్ఫోటితానాం వై పంచచాలేవ మేదినీ, 38
రక్షసాం సింహనాదైశ్చ సంస్ఫోటితమివామ్బరమ్.

ప్ర. అ. క్ష్వేడితాస్ఫోటితానామ్= వివిధనాదములయొక్క, జబ్బలు చరచుటయొక్క (ధ్వనిచేత), మేదినీ=భూమి, సంచచాలేవ=చలించినట్లుండెను. రక్షసామ్=రాక్షసులయొక్క, సింహనాదైః=సింహనాదములచేత, అమ్బరమ్=ఆకాశము, సంస్ఫోటితమ్ ఇవ=బ్రద్దలైనట్లు అయినది.

తా. ఆ రాక్షసుల అరపులచేతను, జబ్బలు చరుచుటచేతను భూమి అదరిపోయినట్లు అయినది. వాళ్ళ సింహనాదములచేత ఆకాశము బ్రద్దలైనట్లు అయిపోయినది. 38

మూ. తేఽభినిష్క్రిమ్య ముదితా రాక్షసేన్ద్రా మహాబలాః, 39
దదృశుర్వానరానీకం సముద్యతశిలాయుధమ్.

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలము గల, తే=ఆ, రాక్షసేన్ద్రాః=రాక్షసనాయకులు, అభినిష్క్రిమ్య=బయల్వెడలి, సముద్యతశిలాయుధమ్=ఎత్తబడిన శిలలను ఆయుధములు గల, వానరానీకమ్=వానరసైన్యమును, దదృశుః=చూచిరి.

తా. గొప్ప బలము గల ఆ రాక్షసనాయకులు బయల్వెడలి వచ్చి ల లను ఆయుధముల నెత్తి యుద్ధమునకు సిద్ధముగా ఉన్న వానరసైన్యమును చూచిరి. 39

మూ. హరయోఽపి మహాత్మానో దదృశూ రాక్షసం బలమ్, 40
హస్త్యశ్వరథసంబాధం కిఙ్కిణీశతనాదితమ్,
నీలజీమూతసంకాశం సముద్యతమహాయుధమ్. 41
దీప్తానలరవిప్రఖ్యైర్నిర్మలైః పర్వతో వృతమ్,

ప్ర. అ. మహాత్మానః=మహాత్ములైన, హరయోఽపి=వానరులుకూడ, హస్త్యశ్వరథసంబాధమ్=ఏనుగులతోను, గుఱ్ఱములతోను, రథములతోను ఇరుకుగా ఉన్న, కిఙ్కిణీశతనాదితమ్=వందలకొలది మువ్వలచేత ధ్వనింపచేయబడిన, నీలజీమూతసంకాశమ్=నల్లని మేఘముతో సమానమైన, సముద్యతమహాయుధమ్=ఎత్తబడిన గొప్ప ఆయుధములు గల, సర్వతః=అంతటా, దీప్తానలరవిప్రఖ్యైః=ప్రజ్వలించే అగ్నిసూర్యులవలె ఉన్న, నైర్ఋతైః=రాక్షసులతో, వృతమ్=చుట్టువారుకొన్న, రాక్షసమ్=రాక్షససంబంధమైన, బలమ్=సైన్యమును, దదృశుః=చూచిరి.

తా. మహాత్ములైన వానరులు కూడ నల్లమేఘముల వలె ఉన్న ఆ రాక్షససైన్యమును చూచిరి. ఆ సైన్యము ఏనుగులతోను, గుఱ్ఱములతోను, రథములతోను కిక్కిరిసి ఉండెను. వందలకొలది గజ్జెలు మ్రోగుచుండెను. గొప్ప ఆయుధములు ఎత్తి వచ్చుచుండెను. 40, 41

మూ. తద్దృష్ట్వా బలమాయాతం లబ్ధలక్ష్యాः ప్లవంగమాः, 42
సముద్యతమహాశైలాः సంప్రణేదుర్ముహుర్ముహుः,
అమృష్యమాణా రక్షాంసి ప్రతినర్దన్త వానరాः. 43

ప్ర. అ. ఆయాతమ్=వచ్చిన, తత్=ఆ, బలమ్=సైన్యమును, దృష్ట్వా=చూచి, ప్లవంగమాః=వానరులు, లబ్ధలక్ష్యాః=పొందబడిన లక్ష్యము గలవారై, సముద్యతమహాశైలాః=ఎత్తబడిన మహాపర్వతములు కలవారై, ముహుర్ముహుః=మాటిమాటికి, సంప్రణేదుః=ధ్వని చేసిరి. వానరాః=వానరులు, రక్షాంసి=రాక్షసులను, అమృష్యమాణాః=సహించనివారై, ప్రతినర్దన్త=వారికి ఎదురుగా అరచిరి.

తా. వానరులు, వచ్చిన ఆ సైన్యమును చూచి, తాము యుద్ధము చేయుటకు లక్ష్యముగా రాక్షసులు లభించుటచేత పర్వతములను ఎత్తి మాటిమాటికి అరచిరి. ఆ రాక్షసులను చూడగానే కోపముతో ఈ విధముగా వారికి ఎదురుగా నిలచి అరచిరి. 42, 43

మూ. తతः సముత్కృష్టరవం నిశమ్య
రక్షోగణా వానరయూథపానామ్,
అమృష్యమాణాः పరహర్షముగ్ర
మహాబలాः భీమతరం వినేదుः. 44

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ఉగ్రమహాబలాः=భయంకరమైన గొప్ప బలము గల, రక్షోగణాः=రాక్షసగణములు, వానరయూథపానామ్=వానరసేనానాయకుల యొక్క, సముత్కృష్టరవమ్=అధికమైనధ్వనిని, నిశమ్య=విని, పరహర్షమ్=గొప్ప సంతోషమును, అమృష్యమాణాः=సహించనివారై, భీమతరమ్=ఎక్కువభయంకరముగా, వినేదుः=ధ్వనిచేసిరి.

తా. పిమ్మట, భయంకరమైన మహాబలము గల రాక్షసులు వానర నాయకుల అధికమైన ధ్వనిని విని, శత్రువుల ఆ సంతోషమును సహించనివారై ఎక్కువ భయంకరముగా అరచిరి. 44

మూ. తే రాక్షసబలం ఘోరం ప్రవిశ్య హరియూథపాః,
విచేరురుద్యతైః శైలైర్నగాః శిఖరిణో యథా. 45

ప్ర. అ. తే=ఆ, హరియూథపాః=వానరసేనానాయకులు, ఘోరమ్=భయంకరమైన, రాక్షసబలమ్=రాక్షససైన్యమును, ప్రవిశ్య=ప్రవేశించి, ఉద్యతైః=ఎత్తబడిన, శైలైః=పర్వతములతో, శిఖరిణః=శిఖరములు గల, నగాః యథా=పర్వతములు వలె, విచేరుః=సంచరించిరి.

తా. ఆ వానరసేనానాయకులు భయంకరమైన రాక్షససేనలో ప్రవేశించి, పైకి ఎత్తబడిన పర్వతములతో, శిఖరములతో కూడిన పర్వతముల వలె సంచరించిరి. 45

మూ. కేచిదాకాశమావిశ్య కేచిదుర్వ్యాం ప్లవంగమాః,
రక్షఃసైన్యేషు సంక్రుద్ధాః చేరుర్ద్రుమశిలాయుధాః. 46

ప్ర. అ. కేచిత్=కొందరు, ప్లవంగమాః=వానరులు, ఆకాశమ్=ఆకాశమును, ఆవిశ్య=ప్రవేశించి, కేచిత్=కొందరు, ఉర్వ్యామ్=భూమియందు, సంక్రుద్ధాః=కోపించినవారై, ద్రుమశిలాయుధాః=వృక్షములు శిలలు ఆయుధములుగా కలవారై, రక్షఃసైన్యేషు=రాక్షససైన్యములయందు, చేరుః=సంచరించిరి.

తా. కోపించిన వానరులలో కొందరు ఆకాశములో ప్రవేశించి, కొందరు భూమిమీదనే ఉండి, వృక్షములను, శిలలను ఆయుధములుగా గ్రహించి రాక్షససైన్యములలో సంచరించిరి. 46

మూ. ద్రుమాంశ్చ విపులస్కన్ధాన్ గృహ్య వానరపుంగవాః,
తద్యుద్ధమభవద్ఘోరం రక్షోవానరసంకులమ్. 47

ప్ర. అ. వానరపుంగవాః=వానరశ్రేష్ఠులు, విపులస్కన్ధాన్=విశాలమైన స్కంధములు గల, ద్రుమాన్ చ=వృక్షములను, గృహ్య=గ్రహించి (సంచరించిరి). తత్=ఆ, రక్షోవానరసంకులమ్=రాక్షసులతోను వానరులతోను సంకులమైన, యుద్ధమ్=యుద్ధము, ఘోరమ్=భయంకరముగా, అభవత్=ఉండెను.

తా. వానరశ్రేష్ఠులు విశాలములైన స్కంధములు గల వృక్షములతో యుద్ధము చేసిరి. రాక్షసులతోను వానరులతోను వ్యాకులమైన ఆ యుద్ధము చాల భయంకరముగా ఉండెను. 47

మూ. తే పాదపశిలాశైలైశ్చక్రుర్వృష్టిమనూపమామ్,
బాణౌఘైర్వార్యమాణాశ్చ హరయో భీమవిక్రమాః. 48

ప్ర. అ. బాణౌఘైః=బాణసముదాయములచేత, వార్యమాణాః=నివారించబడుచున్న, భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, తే=ఆ, హరయః=వానరులు, పాదపశిలాశైలైః=వృక్షములతోను, శిలలతోను, పర్వతముల తోను, అనూపమామ్=సాటిలేని, వృష్టిమ్=వర్షమును, చక్రుః=చేసిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల ఆ వానరులు బాణసముదాయములచేత నివారింపబడుచున్నను సాటిలేని వృక్షశిలాశైలవర్షము కురిపించిరి. 48

మూ. సింహనాదాన్వినేదుశ్చ రణే రాక్షసవానరాః,
శిలాభిశ్చూర్ణయామాసుర్యాతుధానాన్ ప్లవంగమాః. 49

ప్ర. అ. రణే=యుద్ధమునందు, రాక్షసవానరాః=రాక్షసులు వానరులు, సింహనాదాన్=సింహగర్జనలను, వినేదుః=ధ్వనిచేసిరి. ప్లవంగమాః=వానరులు, యాతుధానాన్=రాక్షసులను, శిలాభిః=శిలలచేత, చూర్ణయామాసుః=చూర్ణముచేసిరి.

తా. ఆ యుద్ధమునందు వానరులు రాక్షసులు కూడ సింహనాదములు చేసిరి. వానరులు శిలలతో రాక్షసులను చూర్ణము చేసిరి. 49

మూ. నిజఘ్నుః సంయుగే క్రుద్ధాః కవచాభరణావృతాన్,
కేచిద్రథగతాన్వీరాన్ గజవాజిగతానపి. 50

ప్ర. అ. క్రుద్ధాః=కోపించిన వానరులు, సంయుగే=యుద్ధమునందు, కవచాభరణావృతాన్=కవచములతోను, ఆభరణములతోను కూడిన రాక్షసులను, నిజఘ్నుః=చంపిరి. కేచిత్=కొందరు, రథగతాన్=రథములయందున్న, వీరాన్=వీరులను, గజవాజిగతానపి=ఏనుగులమీద, గుఱ్ఱములమీద ఉన్నవారినీ కూడ (చంపిరి).

తా. కోపించిన వానరులు యుద్ధములో కవచములను, ఆభరణములను ధరించిన రాక్షసులను చంపిరి. కొందరు రథాలలో ఉన్నవారిని, గజములమీద ఉన్నవారిని, గుఱ్ఱములమీద ఉన్నవారిని చంపిరి. 50

మూ. నిర్జఘ్నుః సహసా వీరాన్యాతుధానాన్ ప్లవంగమాః,
శైలశృఙ్గాన్వితాఙ్గాస్తే ముష్టిభిర్వాన్తలోచనాః, 51
చేలుః పేతుశ్చ నేదుశ్చ తత్ర రాక్షసపుంగవాః.

ప్ర. అ. ప్లవంగమాఃవానరులు, వీరాన్=వీరులైన, యాతుధానాన్=రాక్షసులను, సహసా=శీఘ్రముగా, నిర్జఘ్నుఃకొట్టిరి. తత్ర=అక్కడ, తే=ఆ, రాక్షసపుంగవాఃరాక్షసశ్రేష్ఠులు, శైలశృఙ్గాన్వితాఙ్గాఃపర్వతశిఖరములతో కూడిన దేహములు కలవారై, ముష్టిభిఃగుద్దులచేత, వాన్తలోచనాఃపైకి తెప్పించబడిన కళ్ళుగలవారై, చేలుఃకదలిపోయిరి. పేతుశ్చపడిపోయిరి. నేదుశ్చఅరచిరి.

తా. వానరులు శీఘ్రముగా వీరులైన రాక్షసులను కొట్టిరి. ఆ రాక్షసవీరులు పర్వతశిఖరములు మీదపడుటచేతను, వానరుల పిడికిళ్ళదెబ్బలకు కళ్లు పైకి వచ్చివేయుటచేతను, కంపించిపోయిరి. క్రింద పడిపోయిరి. అరచిరి.

మూ. రాక్షసాశ్చ శరైస్తీక్ష్ణైర్బిభిదుఃకపికుఞ్జరాన్, 52
శూలముద్గరఖడ్గైశ్చ జఘ్నుఃప్రాసైశ్చ శక్తిభిః.

ప్ర. అ. రాక్షసాశ్చరాక్షసులు కూడ, తీక్ష్ణైఃవాడియైన, శరైఃబాణములచేత, కపికుఞ్జరాన్=వానరశ్రేష్ఠులను, బిభిదుఃభేదించిరి. శూలముద్గరఖడ్గైశ్చశూల-ముద్గర-ఖడ్గములచేతను, శక్తిభిఃశక్తులచేతను, ప్రాసైశ్చప్రాసలచేతనే, జఘ్నుఃకొట్టిరి.

తా. రాక్షసులు కూడ వాడియైన బాణాలతో వానరుల దేహములు చీల్చివేసిరి. శూలములతోను, ముద్గరములతోను, ఖడ్గములతోను, ప్రాసలతోను, శక్తులతోను కొట్టిరి. 52

మూ. అన్యోన్యం పాతయామాసుఃపరస్పరజయైషిణఃా, 53
రిపుశోణితదిగ్ధాఙ్గాస్తత్ర వానరరాక్షసాఃా.

ప్ర. అ. తత్ర=అక్కడ, రిపుశోణితదిగ్ధాఙ్గాఃశత్రువుల రక్తముచేత పూయబడిన శరీరములు గల, వానరరాక్షసాఃవానరులు రాక్షసులు, పరస్పర జయైషిణఃపరస్పరముయొక్క జయమును కోరుచున్నవారై, అన్యోన్యమ్=పరస్పరము, పాతయామాసుఃపడద్రోసికొనిరి.

తా. అక్కడ శత్రువుల రక్తముచేత పూయబడిన శరీరములు గల వానర - రాక్షసులు పరస్పరము జయము కోరుచు ఒకరినొకరు క్రింద పడద్రోసికొనిరి. 53

మూ. తతఃశైలైశ్చ ఖడ్గైశ్చ విసృష్టైర్హరిరాక్షసైఃా, 54
ముహూర్తేనావృతా భూమిరభవచ్ఛోణితోక్షితా.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, హరిరాక్షసైఃవానరులచేత రాక్షసుల చేత, విసృష్టైఃవిడవబడిన, శైలైశ్చ=పర్వతములచేతను, ఖడ్గైశ్చ=ఖడ్గములచేతను,

ముహూర్తేన=ముహూర్తకాలములో, ఆవృతా=కప్పబడిన, భూమిః=భూమి, శోణితోక్షితా=రక్తముచేత తడపబడినది, అభవత్=ఆయెను.

తా. పిమ్మట ముహూర్తకాలములో ఆ రణభూమి వానరులు రాక్షసులు ప్రయోగించిన శైలములచేత ఖడ్గములచేత వ్యాప్తమైన రక్తముచేత తడపబడెను. 54

మూ. వికీర్ణైః పర్వతాకారై రక్తోభిరభిమర్దితైః, 55
ఆసీద్వసుమతీ పూర్ణా తదా యుద్ధమదాన్వితైః.

ప్ర. అ. తదా=అప్పుడు, వసుమతీ=భూమి, వికీర్ణైః=చిమ్మివేయబడిన, పర్వతాకారైః=పర్వతములవంటి ఆకారములు గల, అభిమర్దితైః=మర్దించబడిన, యుద్ధమదాన్వితైః=యుద్ధమదముతో కూడిన, రక్తోభిః=రాక్షసులతో, పూర్ణా=నిండినది, ఆసీత్=ఆయెను.

తా. అప్పుడు భూమి అంతా ఇటూ అటూ పడవేయబడిన, పర్వతమువంటి ఆకారములు గల, యుద్ధమదము గల, మరణించిన రాక్షసులతో నిండి ఉండెను. 55

మూ. ఆక్షిప్తాః క్షిప్యమాణాశ్చ భగ్నశూలాశ్చ వానరైః, 56
పునరజ్ఞైస్తదా చక్రురాసన్నా యుద్ధమద్భుతమ్.

ప్ర. అ. వానరైః=వానరులచేత, భగ్నశూలాః=విరగగొట్టబడిన శూలములు కలవారై, ఆక్షిప్తాః=క్రిందికి పడద్రోయబడినవారు, క్షిప్యమాణాశ్చ=పడద్రోయబడుచున్నవారు అయిన రాక్షసులు, తదా=అప్పుడు, ఆసన్నాః=సమీపించినవారై, తదా=అప్పుడు, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, యుద్ధమ్=యుద్ధమును, అజ్ఞైః=అవయవములతో, చక్రుః=చేసిరి.

తా. అప్పుడు వానరులచే శూలములు విరుగగొట్టి క్రిందికి పడగొట్టబడిన, పడగొట్టబడుచున్న రాక్షసులు వాళ్ళను సమీపించి కరచరణాద్యవయవములతో మరల అద్భుతమైన యుద్ధము చేసిరి. 56

మూ. వానరాన్వానరైరేవ జఘ్నుస్తే నైర్ఋతర్షభాః, 57
రాక్షసాన్రాక్షసైరేవ జఘ్నుస్తే వానరా అపి.

ప్ర. అ. తే=ఆ, నైర్ఋతర్షభాః=రాక్షసశ్రేష్ఠులు, వానరాన్=వానరులను, వానరైరేవ=వానరులచేతనే, జఘ్నుఃకొట్టిరి. వానరాః అపి=వానరులు కూడ, రాక్షసాన్=రాక్షసులను, రాక్షసైరేవ=రాక్షసులచేతనే, జఘ్నుఃకొట్టిరి.

తా. ఆ రాక్షసశ్రేష్ఠులు వానరులను వానరులతో డీకొట్టించి చంపిరి. వానరులు కూడ రాక్షసులను రాక్షసులచేత డీకొట్టించి చంపిరి. 57

మూ. ఆక్షిప్య చ శిలాః శైలాన్ జఘ్నుస్తే రాక్షసాస్తదా, 58
తేషాం చాచ్ఛిద్య శస్త్రాణి జఘ్నూ రక్షాంసి వానరాః.

ప్ర. అ. తదా=అప్పుడు, తే రాక్షసాః=ఆ రాక్షసులు, శిలాః=శిలలను, శైలాన్=పర్వతములను, ఆక్షిప్య=లాగికొని, జఘ్నుఃకొట్టిరి. వానరాః చ=వానరులు కూడ, తేషామ్=వాళ్ళయొక్క, శస్త్రాణి=ఆయుధములను, ఆచ్ఛిద్య=లాగికొని, రక్షాంసి=రాక్షసులను, జఘ్నుఃకొట్టిరి.

తా. అప్పుడు రాక్షసులు వానరులనుండి శిలలను, శైలములను లాగికొని వాళ్ళను చంపిరి. వానరులు కూడ రాక్షసుల ఆయుధములను లాగికొని వాళ్ళను కొట్టిరి. 58

మూ. నిర్జఘ్నుః శైలశృఙ్గైశ్చ బిభిదుశ్చ పరస్పరమ్, 59
సింహనాదాన్వినేదుశ్చ రణే రాక్షసవానరాః.

ప్ర. అ. రణే=యుద్ధమునందు, వానరరాక్షసాః=వానరులు రాక్షసులు, శైలశృఙ్గైఃపర్వతశిఖరములచేత, పరస్పరమ్=పరస్పరము, బిభిదుఃభేదించుకొనిరి. సింహనాదైఃసింహనాదములతో, వినేదుశ్చ=ధ్వనిచేసిరి.

తా. ఆ వానరులు, రాక్షసులు యుద్ధమునందు పర్వతశిఖరములతో ఒకరి దేహములను ఒకరు బ్రద్దలు కొట్టుకొనిరి. సింహనాదములు చేసిరి. 59

మూ. ఛిన్నవర్మతనుత్రాణా రాక్షసా వానరైర్హతాః, 60
రుధిరం ప్రస్రుతాస్తత్ర రససారమివ ద్రుమాః.

ప్ర. అ. వానరైఃవానరులచేత, హతాఃకొట్టబడిన, రాక్షసాఃరాక్షసులు, ఛిన్నవర్మతనుత్రాణాఃఛేదించబడిన కవచములు కలవారై, ద్రుమాఃవృక్షములు, రససారమ్=జిగురును వలె, తత్ర=ఆ ప్రదేశమునందు, రుధిరమ్=రక్తమును, ప్రస్రుతాఃస్రవించిరి.

తా. వానరులచేత కొట్టబడిన రాక్షసుల కవచములు బ్రద్దలైపోవుటచే వాళ్ళ శరీరములనుండి, చెట్లనుండి జిగురు కారినట్లు రక్తము కారెను. 60

మూ. రథేన చ రథం చాపి వారణేనాపి వారణమ్, 61
హయేన చ హయం కేచిన్నిర్జఘ్నుర్వానరా రణే.

ప్ర. అ. రణే=యుద్ధమునందు, కేచిత్=కొందరు, వానరాఃవానరులు, రథేన=రథముచేత, రథమ్=రథమును, వారణేనాపి=ఏనుగుచేత, వారణమ్=ఏనుగును, హయేన=గుఱ్ఱముచేత, హయమ్=గుఱ్ఱమును, నిర్జఘ్నుఃకొట్టిరి.

తా. ఆ యుద్ధములో కొందరు వానరులు రథముచేత రథమునూ, ఏనుగుచేత ఏనుగును, గుఱ్ఱముచేత గుఱ్ఱమును డీకొట్టించి చంపిరి. 61

మూ. క్షురప్రైరర్ధచన్ద్రైశ్చ భల్లైశ్చ నిశితైఃశరైః, 62
రాక్షసా వానరేన్ద్రాణాం బిభిదుఃపాదపాన్ శిలాఃశ్చ.

ప్ర. అ. రాక్షసాఃరాక్షసులు, క్షురప్రైఃక్షురప్రబాణములచేతను, అర్ధచన్ద్రైఃచ=అర్ధచంద్రబాణములచేతను, భల్లైశ్చ=భల్లబాణములచేతను, నిశితైఃవాడియైన, శరైఃబాణములచేతను, వానరేన్ద్రాణామ్=వానరనాయకులయొక్క, పాదపాన్=వృక్షములను, శిలాఃశిలలను, బిభిదుఃబ్రద్దలుకొట్టిరి.

తా. రాక్షసులు క్షురప్ర - అర్ధచంద్ర - భల్లబాణములచేత, వాడియైన ఇతరబాణములచేత వానరులు ప్రయోగించిన వృక్షములను, శిలలను ఖండించిరి. 62

మూ. వికీర్ణా పర్వతైస్తైశ్చ ద్రుమైశ్చిన్నైశ్చ సంయుగే, 63
హతైశ్చ కపిరక్షోభిర్దుర్గమా వసుధాభవత్.

ప్ర. అ. సంయుగే=యుద్ధమునందు, తైఃఆ, పర్వతైఃపర్వతములతోను, చిన్నైఃఛేదించబడిన, ద్రుమైఃవృక్షములతోను, హతైఃచంపబడిన, కపిరక్షోభిఃచ=వానర - రాక్షసులతోను, వికీర్ణా=వ్యాప్తమై, వసుధా=భూమి, దుర్గమా=నడవ శక్యము కానిది, అభవత్=ఆయెను.

తా. యుద్ధమునందు ఆ పర్వతములతోను, ఛేదించబడిన వృక్షములతోను, చంపబడిన వానర - రాక్షసులతోను వ్యాప్తమైన భూమి నడచుటకు శక్యము కాకుండ ఉండెను. 63

మూ. తే వానరా గర్వితహృష్టచేష్టాఃసంగ్రామమాసాద్య భయం విముచ్య,
యుద్ధం స్మ సర్వే సహ రాక్షసైస్తైర్నానాయుధైశ్చక్రురదీనసత్త్వాఃశ్చ. 64

ప్ర. అ. తే వానరాఃఆ వానరులు, సంగ్రామమ్=యుద్ధమును, ఆసాద్య=పొంది, గర్వితహృష్టచేష్టాఃగర్వించిన, సంతోషముతో కూడిన చేష్టలు కలవారై, భయమ్=భయమును, విముచ్య=విడచి, సర్వే=అందరూ, అదీన సత్త్వాఃదీనములు కాని మనస్సులు కలవారై, నానాయుధైఃఅనేకవిధములైన ఆయుధములు గల, రాక్షసైఃసహ=రాక్షసులతో కూడ, యుద్ధమ్=యుద్ధమును, చక్రుఃస్మ=చేసిరి.

తా. ఆ వానరులందరూ దైన్యము లేని మనస్సులతో గర్వించి, సంతోషముతో కూడిన చేష్టలు చేయుచు యుద్ధరంగములో భయమును విడచి, అనేకవిధములైన ఆయుధములు గల రాక్షసులతో యుద్ధము చేసిరి. 64

మూ. తస్మిన్ ప్రవృత్తే తుములే విమర్దే
ప్రహృష్యమాణేషు వలీముఖేషు,
నిపాత్యమానేషు చ రాక్షసేషు
మహర్షయో దేవగణా వినేదుః. 65

ప్ర. అ. ప్రవృత్తే=ప్రారంభమైన, తస్మిన్=ఆ, తుములే=వ్యాకులమైన, విమర్దే=యుద్ధమునందు, వలీముఖేషు=వానరులు, ప్రహృష్యమాణేషు=సంతోషించుచుండగా, రాక్షసేషు=రాక్షసులు, నిపాత్యమానేషు=పడగొట్టబడుచుండగా, మహర్షయః=మహర్షులు, దేవగణాః=దేవతాగణములు, వినేదుః=ధ్వనిచేసిరి.

తా. ఆ వ్యాకులమైన యుద్ధమునందు వానరులు సంతోషించుచుండుటను, రాక్షసులు నేలపై కూలుటను చూచి మహర్షులు, దేవతాగణములు సంతోషముతో ధ్వనులు చేసిరి. 65

మూ. తతో హయం మారుతతుల్యవేగ
మారుహ్య శక్తిం నిశితాం ప్రగృహ్య,
నరాన్తకో వానరసైన్యముగ్రం
మహార్ణవం మీన ఇవావివేశ. 66

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నరాన్తకః=నరాంతకుడు, మారుతతుల్యవేగమ్=వాయువుతో సమానమైన వేగము గల, హయమ్=గుఱ్ఱమును, ఆరుహ్య=ఎక్కి, నిశితామ్=వాడియైన, శక్తిమ్=శక్తిని, ప్రగృహ్య=గ్రహించి, మీనః=మీనము, మహార్ణవమ్ ఇవ=మహాసముద్రమును వలె, ఉగ్రమ్=భయంకరమైన, వానరసైన్యమ్=వానరసైన్యమును, ఆవివేశ=ప్రవేశించెను.

తా. ఇంతలో నరాంతకుడు వాయువుతో సమానమైన వేగము గల గుఱ్ఱము నెక్కి వాడియైన శక్తిని గ్రహించి, భయంకరమైన ఆ వానరసైన్యములో, మీనము సముద్రములో ప్రవేశించినట్లు ప్రవేశించెను. 66

మూ. స వానరాన్ సప్తశతాని వీరః
ప్రాసేన దీప్తేన వివిర్బిభేద,
ఏకః క్షణేనేన్ద్రరిపుర్మహాత్మా
జఘాన సైన్యం హరిపుఙ్గవానామ్. 67

ప్ర. అ. వీరుఁ=వీరుడు, మహాత్మా=మహాత్ముడూ అయిన, సుఁ=ఆ నరాంతకుడు, ఏకుఁ=ఒక్కడే, దీప్తేన=ప్రకాశించుచున్న, ప్రాసేన=ప్రాసతో, క్షణేన=ఒక్క క్షణముచేత, సప్తశతాని=ఏడు వందల, వానరాన్=వానరులను, నిర్బిభేద=భేదించెను. ఇన్ద్రారిపుఁ=ఇంద్రశత్రువైన అతడు, హరిపుఙ్గవానామ్=వానరశ్రేష్ఠులయొక్క, సైన్యమ్=సైన్యమును, జఘాన=చంపెను.

తా. వీరుడు, మహాత్ముడు, ఇంద్రుని శత్రువూ అయిన ఆ నరాంతకుడు ఒక్కడే క్షణకాలములో, ప్రకాశించుచున్న ప్రాసతో ఏడువందలమంది వానరులను పొడిచి చంపి, వానరశ్రేష్ఠుల సైన్యమును సంహరించెను. 67

మూ. దదృశుశ్చ మహాత్మానం హయపృష్ఠప్రతిష్ఠితమ్,
చరన్తం హరిసైన్యేషు విద్యాధరమహర్షయఃఁ. 68

ప్ర. అ. విద్యాధరమహర్షయఃఁ=విద్యాధరులు మహర్షులు, హయపృష్ఠప్రతిష్ఠితమ్=గుఱ్ఱము వీపుమీద కూర్చున్న, హరిసైన్యేషు=వానరసైన్యములయందు, చరన్తమ్=సంచరించుచున్న, మహాత్మానమ్=మహాత్ముడైన నరాంతకుణ్ణి, దదృశుఁ=చూచిరి.

తా. మహాత్ముడైన ఆ నరాంతకుడు గుఱ్ఱముమీద కూర్చుండి వానరసైన్యములలో తిరుగుచుండగా విద్యాధరులు, మహర్షులు చూచిరి. 68

మూ. స తస్య దదృశే మార్గో మాంసశోణితకర్దమఃఁ,
పతితైఃఁ పర్వతాకారైర్వానరైరభిసంవృతఃఁ. 69

ప్ర. అ. మాంసశోణితకర్దమఃఁ=మాంసము, రక్తము అను బురదగల, పతితైఃఁ=పడి ఉన్న, పర్వతాకారైఃఁ=పర్వతమువంటి ఆకారము గల, వానరైఃఁ=వానరులచేత, అభిసంవృతఃఁ=కప్పబడిన, తస్య=వానియొక్క, సుఁ మార్గఃఁ=ఆ మార్గము, దదృశే=చూడబడెను.

తా. ఆతడు సంచరించిన మార్గము మాంసము రక్తము అను బురదతోను, నేలపై పడిన పర్వతము వంటి ఆకారము గల వానరులతోను నిండి ఉండెను. 69

మూ. యావద్విక్రమితుం బుద్ధిం చక్రుఃఁ ప్లవగపుంగవాఃఁ,
తావదేతానతిక్రమ్య నిర్బిభేద నరాన్తకఃఁ. 70

ప్ర. అ. ప్లవగపుంగవాఃఁ=వానరశ్రేష్ఠులు, విక్రమితుమ్=పరాక్రమించుటకు, యావత్=ఎంతలో, బుద్ధిమ్=బుద్ధిని, చక్రుఃఁ=చేసిరో, తావదేవ=అంతలోనే, ఏతాన్=వీళ్ళను, అతిక్రమ్య=అతిక్రమించి, నరాన్తకఃఁ=నరాంతకుడు, నిర్బిభేద=భేదించెను.

తా. తమ పరాక్రమము చూపవలె నని వానరులు అనుకొనే లోపుగానే నరాంతకుడు వాళ్ళను అతిక్రమించి చీల్చివేయుచుండెను. 70

మూ. దదాహ హరిసైన్యాని వనానీవ విభావసుః,
యావదుత్పాటయామాసుర్వృక్షాన్ శైలాన్వనౌకసః, 71
తావత్ప్రాసహతాః పేతుర్వజ్రకృత్తా ఇవాచలాః.

ప్ర. అ. విభావసుః=అగ్ని, వనానీవ=వనములను వలె, హరిసైన్యాని=వానర సైన్యములను, దదాహ=కాల్చివేసెను. వనౌకసః=వానరులు, వృక్షాన్=వృక్షములను, శైలాన్=పర్వతములను, యావత్=ఎంతలో, ఉత్పాటయామాసుః=పెకలించిరో, తావత్=అంతలోనే, ప్రాసహతాః=ప్రాసచేత కొట్టబడినవారై, వజ్రకృత్తాః=వజ్రముచేత ఛేదించబడిన, అచలాః ఇవ=పర్వతములు వలె, పేతుః=పడిరి.

తా. అతడు, అగ్ని వనములను కాల్చినట్లు వానరసైన్యములను ధ్వంసము చేసెను. వానరులు వృక్షాలను, పర్వతాలను పెకలించే లోపుగానే ప్రాసచేత కొట్టబడినవారై, వజ్రముచేత ఛేదించబడిన పర్వతముల వలె పడిపోయిరి.

మూ. జ్వలన్తం ప్రాసముద్యమ్య సంగ్రామాన్తే నరాన్తకః, 72
దిక్షు సర్వాసు బలవాన్ విచచార నరాన్తకః,
ప్రమృద్నన్ సర్వతో యుద్ధే ప్రావృట్కాలే యథానిలః. 73

ప్ర. అ. నరాన్తకః=నరులను నశింపచేయు, బలవాన్=బలవంతుడైన, నరాన్తకః=నరాంతకుడు, సంగ్రామాన్తే=యుద్ధమధ్యమునందు, జ్వలన్తమ్=ప్రజ్వలించుచున్న, ప్రాసమ్=ప్రాసను, ఉద్యమ్య=ఎత్తి, యుద్ధే=యుద్ధరంగమునందు, అనిలః=వాయువు, ప్రావృట్కాలే ఇవ=వర్షకాలమునందు వలె, సర్వతః=అంతటా, ప్రమృద్నన్=మర్దించుచు, సర్వాసు=సమస్తమైన, దిక్షు=దిక్కులయందు, విచచార=సంచరించెను.

తా. నరులను సంహరించువాడు, బలవంతుడు అయిన నరాంతకుడు, ఆ యుద్ధరంగమునందు ప్రాసను ఎత్తి వర్షాకాలవాయువువలె అన్ని వైపులా మర్దించుచు అన్ని దిక్కులయందు సంచరించెను. 72, 73

మూ. న శేకుర్భాషితుం వీరా న స్థాతుం స్పన్దితుం కుతః,
ఉత్పతన్తం స్థితం యాన్తం పర్యన్వీక్ష్య వీర్యవాన్. 74

ప్ర. అ. వీరాః=వీరులైన వానరులు, భాషితుమ్=మాటలాడుటకు, న శేకుః=సమర్థులు కాలేదు. స్థాతుమ్=నిలబడుటకు, న=సమర్థులు కాలేదు; స్పన్దితుమ్=కదలుటకు, కుతః=ఎట్లు? వీర్యవాన్=పరాక్రమవంతుడైన ఆ నరాంతకుడు, ఉత్పతన్తమ్=ఎగురుచున్నవానిని, స్థితమ్=నిలచినవానిని,

యాన్తమ్=నడుచుచున్నవానిని, సర్వాన్=అందరినీ, వివ్యాధ=కొట్టెను.

తా. వీరులైన వానరులు మాటలాడుటకు కాని, నిలచుటకు కాని సమర్థులు కాలేదు. కదలుట మాట చెప్పవలెనా? పరాక్రమవంతుడైన ఆ నరాంతకుడు ఎగురుచున్నవానిని, నిలచినవానిని, వెళ్ళుచున్నవానినీ అందరినీ కూడ కొట్టెను. 74

మూ. ఏకేనావన్తకల్పేన ప్రాసేనాదిత్యతేజసా,
భగ్నాని హరిసైన్యాని నిపేతుర్ధరణీతలే. 75

ప్ర. అ. అనన్తకల్పేన=అసంఖ్యాకులతో సమానుడైన, ఏకేన=ఒక్క నరాంతకునిచేత, ఆదిత్యతేజసా=సూర్యునివంటి తేజస్సుగల, ప్రాసేన=ప్రాసచేత, హరిసైన్యాని=వానరసైన్యములు, భగ్నాని=కొట్టబడినవై, ధరణీతలే=నేలమీద, నిపేతుః=పడినవి.

తా. ఒక్క నరాంతకుడే ఎంతోమంది రాక్షసుల వలె సూర్యుని వంటి తేజస్సు గల ప్రాసతో చంపివేయగా వానరసైన్యములు నేలమీద పడిపోయినవి. 75

మూ. వజ్రనిష్పేషసదృశం ప్రాసస్యాభినిపాతనమ్,
న శేకుర్వానరాః సోఢుం తే వినేదుర్మహాస్వనమ్. 76

ప్ర. అ. తే=ఆ, వానరాః=వానరులు, వజ్రనిష్పేషసదృశమ్=వజ్రముచేత నలిపివేయుటతో సమానమైన, ప్రాసస్య=ప్రాసయొక్క, అభినిపాతనమ్=పడుటను, సోఢుమ్=సహించుటకు, న శేకుః=సమర్థులు కాలేదు. మహాస్వనమ్=గొప్ప ధ్వని కలుగునట్లుగా, వినేదుః=అరచిరి.

తా. ఆ వానరులు వజ్రాయుధము దెబ్బ వంటి ఆ ప్రాస ప్రహారమును సహించజాలక బిగ్గరగా అరచిరి. 76

మూ. పతతాం హరివీరాణాం రూపాణి ప్రచకాశిరే,
వజ్రభిన్నాగ్రకూటానాం శైలానాం పతతామివ. 77

ప్ర. అ. పతతామ్=పడుచున్న, హరివీరాణామ్=వానరులయొక్క, రూపాణి=రూపములు, వజ్రభిన్నాగ్రకూటానామ్=వజ్రముచేత భేదించబడిన శిఖరాగ్రములు గల, పతతామ్=పడుచున్న, శైలానామ్ ఇవ= పర్వతముల రూపములు వలె, ప్రచకాశిరే=ప్రకాశించినవి.

తా. క్రింద పడిపోవుచున్న వానరుల రూపములు వజ్రాయుధముచేత శిఖరాగ్రములను భేదించగా పడిపోవుచున్న పర్వతముల వలె ప్రకాశించినవి. 77

మూ. యే తు పూర్వం మహాత్మానః కుమ్భకర్ణేన పాతితాః,
తే స్వస్థా వానరశ్రేష్ఠాః సుగ్రీవముపతస్థిరే. 78

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, యే=ఏ, మహాత్మానః=మహాత్ములైన వానరులు, కుమ్భకర్ణేన=కుంభకర్ణునిచేత, పాతితాః=పడగొట్టబడిరో, తే=ఆ, వానరశ్రేష్ఠాః=వానరశ్రేష్ఠులు, స్వస్థాః=స్వస్థులై, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ఉపతస్థిరే=చేరిరి.

తా. పూర్వము కుంభకర్ణునిచేత పడగొట్టబడిన మహాత్ములైన వానరశ్రేష్ఠులు కోల్కొని రక్షణార్థమై సుగ్రీవుని దగ్గరకు వెళ్ళిరి. 78

మూ. ప్రేక్షమాణః స సుగ్రీవో దదృశే హరివాహినీమ్,
నరాన్తకభయత్రస్తాం విద్రవన్తీమితస్తతః. 79

ప్ర. అ. ప్రేక్షమాణః=చూచుచున్న, సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, నరాన్తక భయత్రస్తామ్=నరాంతకునివలన భయముచేత పీడింపబడిన, ఇతస్తతః=ఇటునటు, విద్రవన్తీమ్=భయపడుచున్న, హరివాహినీమ్=వానరసేనను, దదృశే=చూచెను.

తా. పరిశీలించి చూచిన సుగ్రీవునకు నరాంతకునినుండి భయముచే ఇటు నటు పారిపోవుచున్న వానరసైన్యము కనబడెను. 79

మూ. విద్రుతాం వాహినీం దృష్ట్వా స దదర్శ నరాన్తకమ్,
గృహీతప్రాసమాయాన్తం హయపృష్ఠప్రతిష్ఠితమ్. 80

ప్ర. అ. సః=అతడు, విద్రుతామ్=పరిగెత్తిపోవుచున్న, వాహినీమ్=సేనను, దృష్ట్వా=చూచి, గృహీతప్రాసమ్=గ్రహించబడిన ప్రాస గల, హయపృష్ఠప్రతిష్ఠితమ్=గుఱ్ఱము వీపుమీద కూర్చున్న, ఆయాన్తమ్=వచ్చుచున్న, నరాన్తకమ్=నరాంతకుణ్ణి, దదర్శ=చూచెను.

తా. పారిపోవుచున్న సైన్యమును చూచుచున్న ఆ సుగ్రీవునకు ప్రాస ధరించి గుఱ్ఱమునెక్కి వచ్చుచున్న నరాంతకుడు కనబడెను. 80

మూ. దృష్ట్వోవాచ మహాతేజాః సుగ్రీవో వానరాధిపః,
కుమారమఙ్గదం వీరం శక్రతుల్యపరాక్రమమ్. 81

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, వానరాధిపః=వానరప్రభువైన, సుగ్రీవః=సుగ్రీవుడు, దృష్ట్వా=చూచి, వీరమ్=వీరుడు, శక్రతుల్యపరాక్రమమ్=దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గలవాడు అయిన, కుమారమ్=కుమారుడైన, అఙ్గదమ్=అంగదుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. గొప్ప తేజస్సు గల వానరరాజైన సుగ్రీవుడు చూచి, దేవేంద్రునివంటి పరాక్రమము గల వీరుడైన అంగదునితో ఇట్లు పలికెను. 81

మూ. గచ్ఛేనం రాక్షసం వీరం యోఽసౌ తురగమాస్థితః,
భక్షయన్తం పరబలం క్షిప్రం ప్రాణైర్వియోజయ. 82

ప్ర. అ. గచ్ఛ=వెళ్ళుము; యః అసౌ=ఏ ఇతడు, తురగమ్=గుఱ్ఱమును, ఆస్థితః=అధిష్ఠించి ఉన్నాడో, పరబలమ్=శత్రుసైన్యమును, భక్షయన్తమ్=భక్షించుచున్న, ఏనమ్=ఈ, వీరమ్=వీరుడైన, రాక్షసమ్=రాక్షసుణ్ణి, క్షిప్రమ్=శీఘ్రముగా, ప్రాణైఃప్రాణములతో, వియోజయ=విముక్తుణ్ణి చేయుము.

తా. నీవు వెళ్ళుము; గుఱ్ఱము నెక్కి శత్రుసైన్యమును నశింపచేయుచున్న వీరుడైన ఈ రాక్షసుని వెంటనే చంపివేయుము. 82

మూ. స భర్తుర్వచనం శ్రుత్వా నిష్పపాతాఙ్గదస్తదా,
అనీకాన్మేఘసంకాశాదంశుమానివ వీర్యవాన్. 83

ప్ర. అ. తదా=అప్పుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సః అఙ్గదఃఆ అంగదుడు, భర్తుఃప్రభువుయొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, మేఘసంకాశాత్=మేఘమువంటి, అనీకాత్=సైన్యమునుండి, అంశుమానివ=సూర్యుడు వలె, నిష్పపాత=శీఘ్రముగా ఎగిరి వచ్చెను.

తా. పరాక్రమవంతుడైన అంగదుడు ప్రభువైన సుగ్రీవుని మాటలు విని మేఘమువంటి సైన్యమునుండి సూర్యుడు వలె శీఘ్రముగా ఎగిరి వచ్చెను.

మూ. శైలసంఘాతసంకాశో హరీణామున్తమోఽఙ్గదః,
రరాజాఙ్గదసంనద్ధః సధాతురివ పర్వతః. 84

ప్ర. అ. శైలసంఘాతసంకాశఃశిలల సముదాయముతో సమానుడు, హరీణామ్=వానరులలో, ఉత్తమఃఉత్తముడు, అఙ్గదసంనద్ధఃకట్టబడిన బాహు పురులుగలవాడు అయిన, అఙ్గదఃఅంగదుడు, సధాతుఃధాతువులతోకూడిన, పర్వతఃఇవపర్వతము వలె, రరాజప్రకాశించెను.

తా. శిలల సముదాయము వలె ఉన్న వానరశ్రేష్ఠుడైన అంగదుడు బాహుపురులను ధరించి, ధాతువులతో కూడిన పర్వతము వలె ఉండెను. 84

మూ. నిరాయుధో మహాతేజాఃకేవలం నఖదంష్ట్రవాన్,
నరాన్తకమభిక్రమ్య వాలిపుత్రోఽబ్రవీద్వచః. 85

ప్ర. అ. నిరాయుధఃఆయుధములు లేనివాడు, మహాతేజాఃగొప్ప తేజస్సు గలవాడు, కేవలమ్=కేవలము, నఖదంష్ట్రవాన్=గోళ్ళు, కోరలూ మాత్రమే కలవాడు అయిన, వాలిపుత్రఃఅంగదుడు, నరాన్తకమ్=నరాంతకుని, అభిక్రమ్యసమీపించి, వచఃవచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ఏ ఆయుధములూ లేక కేవలము గోళ్ళూ, కోరలూ మాత్రమే ఆయుధములుగా ఉన్న గొప్ప తేజస్సు గల అంగదుడు నరాంతకుని వద్దకు వెళ్ళి ఇట్లు పలికెను. 85

మూ. తిష్ఠ కిం ప్రాకృతైరేభిర్హరిభిస్త్వం కరిష్యసి,
అస్మిన్ వజ్రసమస్పర్శం ప్రాసం క్షిప మమోరసి. 86

ప్ర. అ. తిష్ఠ=నిలువుము. ఏభిః=ఈ, ప్రాకృతైః=సామాన్యులైన, హరిభిః=వానరులంతో, త్వమ్=నీవు, కిమ్=ఏమి, కరిష్యసి=చేయగలవు? మమ=నాయొక్క, అస్మిన్=ఈ, ఉరసి=వక్షఃస్థలముమీద, వజ్రసమస్పర్శమ్=వజ్రముతో సమానమైన స్పర్శ గల, ప్రాసమ్=ప్రాసను, క్షిప=విసురుము.

తా. ఆగుము. సామాన్యులైన ఈ వానరులతో నీవేమి చేసెదవు? వజ్రమువంటి స్పర్శ గల నీ ప్రాసను ఈ నా వక్షస్థలము మీదకు విసరుము.

మూ. అఙ్గదస్య వచః శ్రుత్వా ప్రచుక్రోధ నరాన్తకః,
సందశ్య దశనైరోష్ఠం నిఃశ్వస్య చ భుజఙ్గవత్,
అభిగమ్యాఙ్గదం క్రుద్ధో వాలిపుత్రం నరాన్తకః.
స ప్రాసమావిధ్య తదాఙ్గదాయ
సముజ్జ్వలన్తం సహసోత్ససర్జ,
స వాలిపుత్రోరసి వజ్రకల్పే
బభూవ భగ్నో న్యపతచ్చ భూమౌ. 87 88

ప్ర. అ. నరాన్తకః=నరాంతకుడు, అఙ్గదస్య=అంగదునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, ప్రచుక్రోధ=కోపించెను. సః నరాన్తకః=ఆ నరాంతకుడు, క్రుద్ధః=కోపించినవాడై, దశనైః=దంతములచేత, ఓష్ఠమ్=పెదవిని, సందశ్య=కరచి, భుజఙ్గవత్=సర్పము వలె, నిఃశ్వస్య చ=నిట్టూర్చి, వాలిపుత్రమ్=వాలిపుత్రుడైన, అఙ్గదమ్=అంగదుణ్ణి, అభిగమ్య=సమీపించి, సముజ్జ్వలన్తమ్=ప్రకాశించుచున్న, ప్రాసమ్=ప్రాసను, సమావిధ్య= గట్టిగా పట్టి, తదా=అప్పుడు, అఙ్గదాయ=అంగదునకు, సహసా=శీఘ్రముగా, ఉత్ససర్జ=విడచెను. సః=ఆ ప్రాసము, వజ్రకల్పే=వజ్రముతో సమానమైన, వాలిపుత్రోరసి=అంగదుని వక్షఃస్థలము మీద, భగ్నః బభూవ=విరిగిపోయినది; భూమౌ=నేలమీద, న్యపతచ్చ=పడిపోయెను.

తా. అంగదుని మాటలు వినగానే నరాంతకునకు చాల కోపము వచ్చెను. ఆ నరాంతకుడు కోపించి పెదవులు కరచి, సర్పము వలె నిట్టూర్చుచు అంగదుని సమీపించి, ప్రకాశించుచున్న ఆ ప్రాసను గట్టిగా పట్టి, దానిని అంగదుని మీదికి విసరెను. అది వజ్రమువంటి అంగదుని వక్షఃస్థలముమీద

పడి ముక్కలై, నేలమీద పడిపోయెను. 87, 88

మూ. తం ప్రాసమాలోక్య తదా విభగ్నం
సుపర్ణకృత్తోరగవీర్యకల్పమ్,
తలం సముద్యమ్య స వాలిపుత్ర
స్తురంగమస్యాభిజఘాన మూర్ధ్ని. 89

ప్ర. అ. సః వాలిపుత్రః=ఆ అంగదుడు, తదా=అప్పుడు, విభగ్నమ్=భగ్నమైన, సుపర్ణకృత్తోరగవీర్యకల్పమ్=గరుత్మంతునిచేత ఛేదించబడిన సర్పముయొక్క పరాక్రమమువంటి పరాక్రమము గల, ప్రాసమ్=ఆ ప్రాసను, ఆలోక్య=చూచి, తలమ్=అరచేతిని, ఉద్యమ్య=ఎత్తి, తురంగమస్య=గుఱ్ఱముయొక్క, మూర్ధ్ని=శిరస్సుపై, అభిజఘాన=కొట్టెను.

తా. అంగదుడు అప్పుడు గరుత్మంతునిచేత ఛేదించబడిన సర్పము వలె పరాక్రమము (బలము) నిష్ఫలముకాగా విరిగిపోయిన ప్రాసను చూచి, అరచేయి బాగా చాచి, గుఱ్ఱము తలమీద కొట్టెను. 89

మూ. నిభగ్నపాదః స్ఫుటితాక్షితారో
నిష్క్రాన్తజిహ్వో2 చలసంనికాశః,
స తస్య వాజీ నిపపాత భూమౌ
తలప్రహారేణ విశీర్ణమూర్ధా. 90

ప్ర. అ. తస్య=ఆతనియొక్క, అచలసంనికాశః=పర్వతమువంటి, సః వాజీ=ఆ గుఱ్ఱము, తలప్రహారేణ=అరచేతిదెబ్బచేత, విశీర్ణమూర్ధా=బ్రద్దలైన శిరస్సుగలదై, నిభగ్నపాదః=విరిగిన పాదములుగలదై, స్ఫుటితాక్షితారః=పేలిపోయిన కళ్ళానల్లగుడ్లూ కలదై, నిష్క్రాన్తజిహ్వాః=పైకి వచ్చిన నాలుకగలదై, భూమౌ=నేలమీద, నిపపాత=పడెను.

తా. నరాంతకుని ఆ పర్వతము వంటి గుఱ్ఱము అరచేతిదెబ్బచేత తల పగిలి, పాదములు విరిగి, కళ్ళు, కంటి గ్రుడ్లు బ్రద్దలై, నాలుక పైకి వచ్చి క్రింద పడిపోయెను. 90

మూ. నరాన్తకః క్రోధవశం జగామ
హతం తురంగం పతితం సమీక్ష్య,
స ముష్టిముద్యమ్య మహాప్రభావో
జఘాన శీర్షే యుధి వాలిపుత్రమ్. 91

ప్ర. అ. హతమ్=చంపబడిన, పతితమ్=పడిపోయిన, తురగమ్-

గుట్టమును, సమీక్ష్య=చూచి, నరాన్తకః=నరాంతకుడు, క్రోధవశమ్=క్రోధమునకు వశమును, జగామ=పొందెను. మహాప్రభావః=గొప్ప ప్రభావము గల, సః=అతడు, ముష్టిమ్=పిడికిలిని, ఉద్యమ్య=ఎత్తి, యుధి=యుద్ధములో, వాలిపుత్రమ్=అంగదుణ్ణి, శీర్షే=శిరస్సుపై, జఘాన=కొట్టెను.

తా. గుట్టము చచ్చి నేలమీద పడిపోవుట చూచి నరాంతకుడు క్రోధావిష్టుడయ్యెను. గొప్ప ప్రభావము గల అతడు పిడికిలి ఎత్తి యుద్ధములో ఆ అంగదుని తలమీద కొట్టెను. 91

మూ. అథాఙ్గదో ముష్టివిశీర్ణమూర్ధా
సుస్రావ తీవ్రం రుధిరం భృశోష్ణమ్,
ముహుర్విజజ్వాల ముమోహ చాపి
సంజ్ఞాం సమాసాద్య విసిష్మియే చ. 92

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ముష్టివిశీర్ణమూర్ధా=పిడికిలిచేత బ్రద్దలు కొట్టబడిన శిరస్సు కలవాడై, అఙ్గదః=అంగదుడు, భృశోష్ణమ్=చాల వేడియైన, రుధిరమ్=రక్తమును, తీవ్రమ్=అధికముగా, సుస్రావ=స్రవించెను. ముహుః=మాటిమాటికి, విజజ్వాల=ప్రజ్వలించెను. ముమోహ చాపి=మోహము చెందెను. సంజ్ఞామ్=సంజ్ఞను, సమాసాద్య=పొంది, విసిష్మియే చ=ఆశ్చర్యపడెను.

తా. పిడికిలి దెబ్బకు బ్రద్దలైన శిరస్సు గలవాడై అంగదుడు చాల వేడియైన రక్తమును అధికముగా స్రవించెను. మాటిమాటికి మండిపడెను. మోహము చెంది, మరల స్పృహ వచ్చిన పిమ్మట ఆశ్చర్యపడెను. 92

మూ. అథాఙ్గదో మృత్యుసమానవేగం
సంవర్త్య ముష్టిం గిరిశృఙ్గకల్పమ్,
నిపాతయామాస తదా మహాత్మా
నరాన్తకస్యోపరి వాలిపుత్రః. 93

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాత్మా=మహాత్ముడైన, వాలిపుత్రః=వాలి కుమారుడైన, అఙ్గదః=అంగదుడు, తదా=అప్పుడు, మృత్యుసమానవేగమ్=మృత్యువుతో సమానమైన వేగము గల, గిరిశృఙ్గకల్పమ్=పర్వతశిఖరముతో సమానమైన, ముష్టిమ్=పిడికిలిని, సంవర్త్య=త్రిప్పి, నరాన్తకస్య=నరాంతకునియొక్క, ఉపరి=పైన, నిపాతయామాస=పడవేసెను.

తా. పిమ్మట, మహాత్ముడు, వాలిపుత్రుడు అయిన అంగదుడు మృత్యువుతో సమానమైన వేగము గల, పర్వతశిఖరమువంటి పిడికిలిని బిగించి నరాంతకుని వక్షఃస్థలముమీద పడవేసెను.

మూ. స ముష్టినిర్భిన్ననిమగ్నవక్షా
జ్వాలా వమన్ శోణితదిగ్ధగాత్రః,
నరాన్తకో భూమితలే పపాత
యథా2 చలో వజ్రనిపాతభగ్నః. 94

ప్ర. అ. సః నరాన్తకః=ఆ నరాంతకుడు, ముష్టినిర్భిన్ననిమగ్న వక్షాః=పిడికిలిచేత అణగిపోయిన వక్షఃస్థలము గలవాడై, జ్వాలాః=జ్వాలలను, వమన్=కక్కుచు, శోణితదిగ్ధగాత్రః=రక్తముచేత పూయబడిన శరీరము గలవాడై, వజ్రనిపాతభగ్నః=వజ్రము పడుటచేత విరిగిన, అచలః యథా=పర్వతము వలె, పపాత=పడెను.

తా. ఆ నరాంతకుడు పిడికిలి దెబ్బకు బ్రద్దలై అణగిపోయిన వక్షఃస్థలము కలవాడై, జ్వాలలను కక్కుచు, రక్తముచేత పూయబడిన శరీరముతో, వజ్రపాతముచేత విరిగిన పర్వతము వలె నేలమీద పడెను. 94

మూ. తదాన్తరిక్షే త్రిదశోత్తమానాం
వనౌకసాం చైవ మహాన్ ప్రణాదః,
బభూవ తస్మిన్నిహతే2గ్రవీర్యే
నరాన్తకే వాలిసుతేన సంఖ్యే. 95

ప్ర. అ. అగ్రవీర్యే=శ్రేష్ఠమైన పరాక్రమము గల, తస్మిన్=ఆ, నరాన్తకే=నరాంతకుడు, సంఖ్యే=యుద్ధమునందు, వాలిసుతేన=అంగదునిచేత, నిహతే=చంపబడినవాడగుచుండగా, తదా=అప్పుడు, అన్తరిక్షే=ఆకాశమునందు, త్రిదశోత్తమానామ్=దేవతాశ్రేష్ఠులయొక్క, వనౌకసాం చైవ=వానరులయొక్క, మహాన్=గొప్ప, ప్రణాదః=ధ్వని, బభూవ=ఆయెను.

తా. శ్రేష్ఠమైన పరాక్రమము గల నరాంతకుణ్ణి యుద్ధములో అంగదుడు చంపివేయగానే ఆకాశమునందు దేవతాముఖ్యులు, వానరులూ కూడ గొప్ప ధ్వని చేసిరి. 95

మూ. అథాబ్రవీద్ రామమనఃప్రహర్షణం
సుదుష్కరం తం కృతవాన్హి విక్రమమ్,
విసిష్మియే సో2ప్యథ భీమకర్మా
పునశ్చ యుద్ధే స బభూవ హర్షితః. 96

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాండే ఏకోనసప్తతితమః సర్గః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రామమనఃప్రహర్షణమ్=రాముని మనస్సుకు

ఆనందము కలిగించు, సుదుష్కరమ్=మిక్కిలి చేయ శక్యముకాని, తమ్=ఆ, విక్రమమ్=పరాక్రమమును, కృతవాన్=చేసెను. సః=ఆ, అఙ్గదః=అంగదుడు, విసిష్మియే=ఆశ్చర్యపడెను. అథ=అటుపిమ్మట, భీమకర్మా=భయంకరమైన పని గల, సః అపి=అతడు కూడ, పునశ్చ=మరల, యుద్ధే=యుద్ధమునందు, హర్షితః=ఉత్సాహవంతుడు, బభూవ=ఆయెను.

తా. రామునకు సంతోషము కలిగించు, చేయుటకు చాల కష్టమైన అట్టి పరాక్రమమును చూపిన అంగదుడు తన పనికి తానే ఆశ్చర్యపడెను. భయంకరమైన కర్మలు చేయు ఆతడు మరల యుద్ధమునందు ఉత్సాహమును చూపెను. 96

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో అరవైతొమ్మిదవ సర్గ సమాప్తము.

# అథ సప్తతితమః సర్గః

*[హనుమంతుడు దేవాంతకత్రిశిరస్సులను, నీలుడు మహోదరుణ్ణి, ఋషభుడు మహాపార్శ్వుణ్ణి చంపుట.]*

మూ. నరాన్తకం హతం దృష్ట్వా చుక్రుశుర్నైర్ఋతర్షభాః,
దేవాన్తకస్త్రిమూర్ధా చ పౌలస్త్యశ్చ మహోదరః. 1

ప్ర. అ. నరాన్తకమ్=నరాంతకుణ్ణి, హతమ్=చంపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, నైర్ఋతర్షభాః=రాక్షసశ్రేష్ఠులైన, దేవాన్తకః=దేవాంతకుడు, త్రిమూర్ధా చ=త్రిశిరస్సు, పౌలస్త్యః=పులస్త్యుని కుమారుడైన, మహోదరః చ=మహోదరుడు, చుక్రుశుః=ఏడ్చిరి.

తా. నరాంతకుడు మరణించుట చూచి రాక్షసశ్రేష్ఠులైన దేవాంతకుడు, త్రిశిరస్సు, పులస్త్యుని కుమారుడైన మహోదరుడు ఏడ్చిరి. 1

మూ. ఆరూఢో మేఘసంకాశం వారణేన్ద్రం మహోదరః,
వాలిపుత్రం మహావీర్యమభిదుద్రావ వేగవాన్. 2

ప్ర. అ. మహోదరః=మహోదరుడు, మేఘసంకాశమ్=మేఘముతో సమానమైన, వారణేన్ద్రమ్=గజేంద్రమును, ఆరూఢః=ఎక్కినవాడై, వేగవాన్=వేగవంతుడై, మహావీర్యమ్=గొప్ప వీర్యము గల, వాలిపుత్రమ్=అంగదుని గూర్చి, అభిదుద్రావ=ఎదురుగా పరుగెత్తెను.

తా. మహోదరుడు మేఘము వలె ఉన్న పెద్ద ఏనుగును ఎక్కి, మహావేగముతో గొప్ప పరాక్రమము గల అంగదుని మీదికి వెళ్లెను. 2

మూ. భ్రాతృవ్యసనసంతప్తస్తదా దేవాన్తకో బలీ,
ఆదాయ పరిఘం ఘోరమఙ్గదం సమభిద్రవత్. 3

ప్ర. అ. తదా=అప్పుడు, భ్రాతృవ్యసనసంతప్తః=సోదరుని గూర్చిన దుఃఖముచేత తపింపచేయబడిన, బలీ=బలవంతుడైన, దేవాన్తకః=దేవాంతకుడు, ఘోరమ్=భయంకరమైన, పరిఘమ్=పరిఘను, ఆదాయ=గ్రహించి, అఙ్గదమ్=అంగదుని గూర్చి, సమభిద్రవత్=పరుగెత్తెను.

తా. అపుడు సోదరుని మరణమువలన దుఃఖించుచున్న బలవంతుడైన దేవాంతకుడు భయంకరమైన పరిఘతో అంగదునిమీదికి వెళ్లెను. 3

మూ. రథమాదిత్యసంకాశం యుక్తం పరమవాజిభిః,
ఆస్థాయ త్రిశిరా వీరో వాలిపుత్రమథాభ్యగాత్. 4

ప్ర. అ. అథ=అటు పిమ్మట, వీరః=వీరుడైన, త్రిశిరాః=త్రిశిరస్సు, పరమవాజిభిః=శ్రేష్ఠమైన గుఱ్ఱములతో, యుక్తమ్=కూర్చబడిన, ఆదిత్యసంకాశమ్=సూర్యునితో సమానమైన, రథమ్=రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, వాలిపుత్రమ్=అంగదుని గూర్చి, అభ్యగాత్=ఎదురుగా వెళ్లెను.

తా. పిమ్మట వీరుడైన త్రిశిరస్సు ఉత్తమములైన గుఱ్ఱములు కట్టిన, సూర్యునితో సమానమైన రథము నెక్కి అంగదునిమీదకు వెళ్ళెను. 4

మూ. స త్రిభిర్దేవదర్పఘ్నై రాక్షసేన్ద్రైరభిద్రుతః,
వృక్షముత్పాటయామాస మహావిటపమఙ్గదః. 5

ప్ర. అ. దేవదర్పఘ్నైః=దేవతల దర్పమును నశింపచేసిన, త్రిభిః=ముగ్గురు, రాక్షసేన్ద్రైః=రాక్షసనాయకులచేత, అభిద్రుతః=పరుగెత్తి వచ్చి ఎదిరింపబడిన, సః=ఆ, అఙ్గదః=అంగదుడు, మహావిటపమ్=పెద్ద కొమ్మలు గల, వృక్షమ్=వృక్షమును, ఉత్పాటయామాస=పెకలించెను.

తా. దేవతల దర్పమును అణచిన ఆ ముగ్గురు రాక్షసనాయకులు తన మీదకి వచ్చుచుండుట చూచి అంగదుడు పెద్ద కొమ్మలున్న ఒక వృక్షమును పెకలించెను. 5

మూ. దేవాన్తకాయ తం వీరశ్చిక్షేప సహసాఙ్గదః,
మహావృక్షం మహాశాఖం శక్రో దీప్తామివాశనిమ్. 6

ప్ర. అ. వీరః=వీరుడైన, అఙ్గదః=అంగదుడు, మహాశాఖమ్=గొప్ప కొమ్మలు గల, తమ్=ఆ, మహావృక్షమ్=గొప్ప వృక్షమును, శక్రః=దేవేంద్రుడు, దీప్తామ్=ప్రజ్వలించుచున్న, అశనిమ్ ఇవ=పిడుగును వలె, సహసా=వెంటనే, దేవాన్తకాయ=దేవాంతకునకు, చిక్షేప=విసిరెను.

తా. వీరుడైన అంగదుడు, వెంటనే పెద్ద కొమ్మ లున్న మహావృక్షమును, దేవేంద్రుడు మండుచున్న పిడుగును విసిరినట్లు, ఆ దేవాంతకునిమీదికి పడవేసెను. 6

మూ. త్రిశిరాస్తం ప్రచిచ్ఛేద శరైరాశీవిషోపమైః,
స వృక్షం కృత్తమాలోక్య ఉత్పపాత తదాఙ్గదః. 7

ప్ర. అ. త్రిశిరాఃత్రిశిరస్సు, ఆశీవిషోపమైఃసర్పముల వంటి, శరైఃబాణములచేత, తమ్=ఆ వృక్షమును, ప్రచిచ్ఛేద=ఛేదించెను. తదా=అప్పుడు, కృత్తమ్=ఛేదించబడిన, వృక్షమ్=వృక్షమును, ఆలోక్య=చూచి, సఃఅఙ్గదఃఆ అంగదుడు, ఉత్పపాత=పైకి ఎగిరెను.

తా. త్రిశిరస్సు సర్పములవంటి బాణాలతో ఆ వృక్షమును ఛేదించెను. అప్పుడు ఆ అంగదుడు వృక్షము ఛేదింపబడి నట్లు చూచి పైకి ఎగిరెను. 7

మూ. స వవర్ష తతో వృక్షాన్ శిలాశ్చ కపికుఞ్జరఃః,
తాన్ ప్రచిచ్ఛేద సంక్రుద్ధస్త్రిశిరా నిశితైఃశరైఃః. 8

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, సఃఆ, కపికుఞ్జరఃవానరశ్రేష్ఠుడు, వృక్షాన్=వృక్షములను, శిలాశ్చ=శిలలను, వవర్ష=వర్షించెను. సంక్రుద్ధఃకోపించిన, త్రిశిరాఃత్రిశిరస్సు, నిశితైఃవాడియైన, శరైఃబాణములతో, తాన్=వాటిని, ప్రచిచ్ఛేద=ఛేదించెను.

తా. పిమ్మట ఆ అంగదుడు వృక్షములను, శిలలను వర్షించెను. త్రిశిరస్సు కోపముతో వాడియైన బాణాలచేత వాటిని ఖండించెను. 8

మూ. పరిఘాగ్రేణ తాన్ వృక్షాన్ బభఞ్జ స మహోదరఃః,
త్రిశిరాశ్చాఙ్గదం వీరమభిదుద్రావ సాయకైఃః. 9

ప్ర. అ. సఃమహోదరఃఆ మహోదరుడు, పరిఘాగ్రేణ=పరిఘాగ్రముచేత, తాన్=ఆ, వృక్షాన్=వృక్షములను, బభఞ్జ=విరిచివేసెను. త్రిశిరాఃచ=త్రిశిరస్సుకూడ, సాయకైఃబాణములతో, వీరమ్=వీరుడైన, అఙ్గదమ్=అంగదుణ్ణి, అభిదుద్రావ=ఎదిరించుచు శీఘ్రముగా వెళ్ళెను.

తా. ఆ వృక్షములను మహోదరుడు పరిఘచేత విరగగొట్టెను. త్రిశిరస్సు బాణాలు ప్రయోగించుచు శీఘ్రముగా ఆ వీరుడైన అంగదుని మీదకు వెళ్ళెను. 9

మూ. గజేన సమభిద్రుత్య వాలిపుత్రం మహోదరఃః,
జఘానోరసి సంక్రుద్ధస్తోమరైర్వజ్రసంనిభైఃః. 10

ప్ర. అ. మహోదరఃమహోదరుడు, గజేన=ఏనుగుతో, వాలిపుత్రమ్=అంగదుని గూర్చి, సమభిద్రుత్య=శీఘ్రముగా వెళ్ళి, సంక్రుద్ధఃకోపించినవాడై, వజ్రసంనిభైఃవజ్రముతో సమానములైన, తోమరైఃతోమరములతో, ఉరసి=వక్షఃస్థలమునందు, జఘాన=కొట్టెను.

తా. మహోదరుడు ఏనుగునెక్కి అంగదుని మీదికి వెళ్ళి కోపముతో

వజ్రమువంటి తోమరములతో ఆతని వక్షఃస్థలముమీద కొట్టెను. 11

మూ. దేవాన్తకశ్చ సంక్రుద్ధః పరిఘేణ తదాఙ్గదమ్,
ఉపగమ్యాభిహత్యాశు వ్యపచక్రామ వేగవాన్. 11

ప్ర. అ. తదా=అప్పుడు, వేగవాన్=వేగము గల, దేవాన్తకః చ=దేవాంతకుడు, సంక్రుద్ధః=కోపించినవాడై, అఙ్గదమ్=అంగదుణ్ణి, ఉపగమ్య=సమీపించి, ఆశు=శీఘ్రముగా, పరిఘేణ=పరిఘచేత, అభిహత్య=కొట్టి, వ్యపచక్రామ=దూరముగా వెళ్లెను.

తా. అప్పుడు వేగవంతుడైన దేవాంతకుడు కోపించి, అంగదుని దగ్గరకు వచ్చి, వానిని వెంటనే పరిఘతో కొట్టి దూరముగా వెళ్లెను. 11

మూ. స త్రిభిర్నైర్ఋతశ్రేష్ఠైర్యుగపత్సమభిద్రుతః,
న వివ్యథే మహాతేజా వాలిపుత్రః ప్రతాపవాన్. 12

ప్ర. అ. త్రిభిః=ముగ్గురు, నైర్ఋతశ్రేష్ఠైః=రాక్షసశ్రేష్ఠులచేత, యుగపత్=ఒక్కమారుగా, అభిద్రుతః=ఎదుర్కొనబడిన, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, సః=ఆ, వాలిపుత్రః=వాలికుమారుడు, న వివ్యథే=వ్యథ చెందలేదు.

తా. ముగ్గురు రాక్షసవీరులు ఒక్కమారు ఎదిరించినను మహాతేజఃశాలి, ప్రతాపవంతుడు అయిన అంగదుడు ఏ మాత్రము జంకలేదు. 12

మూ. స వేగవాన్ మహావేగం కృత్వా పరమదుర్జయః,
తలేన సమభిద్రుత్య జఘానాస్య మహాగజమ్. 13

ప్ర. అ. వేగవాన్=వేగము గల, పరమదుర్జయః=మిక్కిలి జయింప శక్యము కాని, సః=అతడు, మహావేగమ్=గొప్ప వేగమును, కృత్వా=చేసి, సమభిద్రుత్య=శీఘ్రముగా ఎదురుగా వెళ్లి, అస్య=వీనియొక్క, మహాగజమ్=మహాగజమును, తలేన=అరచేతితో, జఘాన=కొట్టెను.

తా. వేగవంతుడు, జయింప శక్యముకానివాడు అయిన అంగదుడు మహావేగముతో ఎదురుగా వెళ్లి దేవాంతకుని ఏనుగును అరచేతితో కొట్టెను.

మూ. తస్య తేన ప్రహారేణ వాగరాజస్య పంయుగే,
పేతతుర్నయనే తస్య విననాశ స కుఞ్జరః. 14

ప్ర. అ. తస్య=ఆతనియొక్క, తేన=ఆ, ప్రహారేణ=దెబ్బచేత, సంయుగే=యుద్ధమువందు, తస్య నాగరాజస్య=ఆ గజరాజుయొక్క, నయనే=నేత్రములు,

పేతతుః=పడిపోయినవి. సః=ఆ, కుఞ్జరః=ఏనుగ, విననాశ=మరణించెను.

తా. యుద్ధమునందు ఆతని దెబ్బచేత ఆ గజరాజు నేత్రములు పడిపోయి మరణించెను. 14

మూ. విషాణం చాస్య నిష్కృష్య వాలిపుత్రో మహాబలః,
దేవాన్తకమభిద్రుత్య తాడయామాస సంయుగే. 15

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, వాలిపుత్రః=అంగదుడు, సంయుగే=యుద్ధమునందు, అస్య=ఈ ఏనుగుయొక్క, విషాణమ్=దంతమును, నిష్కృష్య=లాగి, దేవాన్తకమ్=దేవాంతకుని గూర్చి, అభిద్రుత్య=శీఘ్రముగా పరుగెత్తి వెళ్లి, తాడయామాస=కొట్టెను.

తా. గొప్ప బలము గల అంగదుడు, యుద్ధములో, ఆ ఏనుగదంతమును ఊడబెరికి, శీఘ్రముగా ఆ దేవాంతకుని మీదికి వెళ్లి ఆతనిని కొట్టెను. 15

మూ. స విహ్వలస్తు తేజస్వీ వాతోద్ధూత ఇవ ద్రుమః,
లాక్షారససవర్ణం చ సుస్రావ రుధిరం మహత్. 16

ప్ర. అ. తేజస్వీ=తేజస్సు గల, సః=ఆ దేవాంతకుడు, వాతోద్ధూతః=గాలిచేత కదల్చబడిన, ద్రుమః ఇవ=వృక్షము వలె, విహ్వలః=వ్యాకులుడై, లాక్షారససవర్ణమ్=లత్తుకతో సమానమైన రంగు గల, మహత్=గొప్ప, రుధిరమ్=రక్తమును, సుస్రావ=స్రవించెను.

తా. తేజఃశాలియైన ఆ దేవాంతకుడు గాలికి కదల్చబడిన వృక్షము వలె వ్యాకులుడై లత్తుకరసముతో సమానమైన రంగు గల అధికమైన రక్తమును కార్చెను. 16

మూ. అథాశ్వస్య మహాతేజాః కృచ్ఛ్రాద్దేవాన్తకో బలీ,
ఆవిధ్య పరిఘం వేగాదాజఘాన తదాఙ్గదమ్. 17

ప్ర. అ. అథ=అటుపిమ్మట, బలీ=బలవంతుడైన, మహాతేజాః=గొప్ప తేజస్సుగల, దేవాన్తకః=దేవాంతకుడు, కృచ్ఛ్రాత్=కష్టమువలన, ఆశ్వస్య=తెప్పిరిల్లి, తదా=అప్పుడు, వేగాత్=వేగమువలన, పరిఘమ్=పరిఘను, ఆవిధ్య=గట్టిగా పట్టి, అఙ్గదమ్=అంగదుణ్ణి, ఆజఘాన=కొట్టెను.

తా. పిమ్మట మహాతేజఃశాలి, బలవంతుడూ అయిన దేవాంతకుడు అతికష్టమువీద తెప్పిరిల్లి, పరిఘను గట్టిగా పట్టి అంగదుణ్ణి వేగముగా కొట్టెను. 17

మూ. పరిఘాభిహతశ్చాపి వానరేన్ద్రాత్మజస్తదా,
జానుభ్యాం పతితో భూమౌ పునరేవోత్పపాత హ. 18

ప్ర. అ. తదా=అప్పుడు, పరిఘాభిహతః=పరిఘచేత కొట్టబడిన, వానరేన్ద్రాత్మజః=వాలిపుత్రుడు, భూమౌ=నేలమీద, జానుభ్యామ్=మోకాళ్లతో, పతితః=పడినవాడై, పునరేవ=మరల, ఉత్పపాత హ=పైకి ఎగిరెను.

తా. అప్పుడు పరిఘ దెబ్బ తిన్న అంగదుడు మోకాళ్ల మీద, నేలపై బోర్లపడి మరల పైకి లేచెను. 18

మూ. తముత్పతన్తం త్రిశిరాస్త్రిభిర్బాణైరజిహ్మగైః,
ఘోరైర్హరిపతేః పుత్రం లలాటేఽభిజఘాన హ. 19

ప్ర. అ. త్రిశిరాః=త్రిశిరస్సు, ఉత్పతన్తమ్=పైకి లేచుచున్న, హరిపతేః పుత్రమ్=వాలికుమారుడైన, తమ్=ఆ అంగదుని, ఘోరైః=భయంకరములైన, అజిహ్మగైః=ఋజువుగా వెళ్ళు, బాణైః=బాణములచేత, లలాటే=లలాటమునందు, అభిజఘాన హ=కొట్టెను.

తా. అంగదుడు పైకి ఎగురుచుండగా త్రిశిరస్సు వంకర లేకుండా వెళ్ళు, భయంకరములైన మూడు బాణములతో ఆతని లలాటముమీద కొట్టెను.

మూ. తతోఽఙ్గదం పరిక్షిప్తం త్రిభిర్నైర్ఋతపుఙ్గవైః,
హనూమానథ విజ్ఞాయ నీలశ్చాపి ప్రతస్థతుః. 20

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హనూమాన్=హనుమంతుడు, నీలశ్చాపి=నీలుడు, త్రిభిః=ముగ్గురు, నైర్ఋతపుఙ్గవైః=రాక్షసశ్రేష్ఠులచేత, అఙ్గదమ్=అంగదుణ్ణి, పరిక్షిప్తమ్=చుట్టబడినవానినిగా, విజ్ఞాయ=తెలిసికొని, అథ=అటుపిమ్మట, ప్రతస్థతుః=బయలుదేరిరి.

తా. ముగ్గురు రాక్షసవీరులు అంగదుణ్ణి చుట్టుముట్టుట చూచి హనుమంతుడు, నీలుడు అక్కడికి వెళ్ళిరి. 20

మూ. తతశ్చిక్షేప శైలాగ్రం నీలస్త్రిశిరసే తదా,
తద్రావణసుతో ధీమాన్బిభేద నిశితైః శరైః. 21

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నీలః=నీలుడు, తదా=అప్పుడు, త్రిశిరసే=త్రిశిరస్సునకు, శైలాగ్రమ్=పర్వతశిఖరమును, చిక్షేప=విసరెను. ధీమాన్=బుద్ధిమంతుడైన, రావణసుతః=రావణుని కుమారుడైన త్రిశిరస్సు, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, తత్=దానిని, బిభేద=బ్రద్దలుకొట్టెను.

తా. అప్పుడు నీలుడు పర్వతశిఖరమును త్రిశిరస్సుపై విసిరివేయగా

ఆతడు దానిని బాణాలతో బ్రద్దలు కొట్టెను. 21

మూ. తద్బాణశతనిర్భిన్నం విదారితశిలాతలమ్,
సవిస్ఫులింగం సజ్వాలం నిపపాత గిరేః శిరః. 22

ప్ర. అ. బాణశతనిర్భిన్నమ్=అనేకబాణములచేత బ్రద్దలు కొట్టబడిన, తత్=ఆ, గిరేః శిరః=పర్వతముయొక్క శిఖరము, విదారితశిలాతలమ్=చీల్చివేయబడిన రాళ్ళుకలదై, సవిస్ఫులిఙ్గమ్=అగ్నికణములతో కూడినదై, సజ్వాలమ్=జ్వాలలతో కూడినదై, నిపపాత=పడెను.

తా. అనేక బాణములచేత బ్రద్దలు కొట్టబడిన ఆ పర్వతశిఖరము, శిలలన్నియు ముక్కలైపోగా, అగ్నికణములతోను, అగ్నిజ్వాలలతోను కూడినదై క్రింద పడెను. 22

మూ. స విజృమ్భితమాలోక్య హర్షాద్దేవాన్తకో బలీ,
పరిఘేణాభిదుద్రావ మారుతాత్మజమాహవే. 23

ప్ర. అ. బలీ=బలవంతుడైన, సః=ఆ, దేవాన్తకః=దేవాంతకుడు, ఆహవే=యుద్ధమునందు, హర్షాత్=సంతోషమువలన, విజృమ్భితమ్=విజృంభించిన, మారుతాత్మజమ్=హనుమంతుని, ఆలోక్య=చూచి, పరిఘేణ=పరిఘుతో, అభిదుద్రావ=ఎదురుగా పరుగెత్తెను.

తా. బలవంతుడైన దేవాంతకుడు యుద్ధమునందు ఉత్సాహముతో విజృంభించిన హనుమంతుణ్ణి చూచి, పరిఘు చేత ధరించి ఆతనిమీదికి వేగముగా పరుగెత్తెను. 23

మూ. తమాపతన్తముత్పత్య హనుమాన్ కపికుఞ్జరః,
ఆజఘాన తదా మూర్ధ్ని వజ్రకల్పేన ముష్టినా. 23

ప్ర. అ. తదా=అప్పుడు, కపికుఞ్జరః=వానరశ్రేష్ఠుడైన, హనుమాన్=హనుమంతుడు, ఉత్పత్య=ఎగిరి, ఆపతన్తమ్=తన మీదికి వచ్చుచున్న, తమ్=వానిని, వజ్రకల్పేన=వజ్రముతో సమానమైన, ముష్టినా=పిడికిలితో, మూర్ధ్ని=శిరస్సుమీద, ఆజఘాన=కొట్టెను.

తా. అప్పుడు వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు పైకి ఎగిరి, తనమీదకు శీఘ్రముగా వచ్చుచున్న ఆ దేవాంతకుణ్ణి, వజ్రమువంటి పిడికిలితో నెత్తిమీద కొట్టెను. 24

మూ. శిరసి ప్రాహరద్వీరస్తదా వాయుసుతో బలీ,
నాదేనాకమ్పయన్నైవ రాక్షసాన్ స మహాకపిః. 25

ప్ర. అ. తదా=అప్పుడు, వీరః=వీరుడు, బలీ=బలవంతుడు అయిన, వాయుసుతః=హనుమంతుడు, శిరసి= శిరస్సునందు, ప్రాహరత్=కొట్టెను. సః=ఆ, మహాకపిః=మహావానరుడు, నాదేన=ధ్వనిచేత, రాక్షసాన్=రాక్షసులను, అకమ్పయచ్చైవ=కంపింపచేసెను.

తా. అప్పుడు వానరులలో గొప్పవాడు, వీరుడు, బలశాలీ అయిన ఆ హనుమంతుడు వానిని తలమీద కొట్టి, ధ్వనిచేత రాక్షసులను కంపింప చేసెను.

మూ. స ముష్టినిష్పిష్టవిభిన్నమూర్ధా
నిర్యాన్తదన్తాక్షివిలమ్బిజిహ్వః,
దేవాన్తకో రాక్షసరాజసూను
ర్గతాసురుర్వ్యాం సహసా పపాత. 26

ప్ర. అ. ముష్టినిష్పిష్టవిభిన్నమూర్ధా=పిడికిలిచేత నలగగొట్టబడిన బ్రద్దలై పోయిన శిరస్సు గల, నిర్యాన్తదన్తాక్షివిలమ్బిజిహ్వాః=పైకి కక్కబడిన దంతములు గలవాడు, వ్రేలాడుచున్న నాలుక గలవాడు అయిన, రాక్షసరాజసూనుః=రావణుని కుమారుడైన, సః=ఆ, దేవాన్తకః=దేవాంతకుడు, గతాసుః=పోయిన ప్రాణములు గలవాడై, సహసా=వెంటనే, ఉర్వ్యామ్=నేలమీద, పపాత=పడిపోయెను.

తా. రాక్షసరాజైన రావణుని కుమారుడైన ఆ దేవాంతకుని తల హనుమంతుని పిడికిలి దెబ్బకు నలిగి ముక్కలైపోయెను. దంతాలు, కళ్ళు బయటపడిపోయెను. నాలుక వ్రేలాడుచుండెను. ఈ విధముగా ఆతడు ప్రాణాలు విడచి వెంటనే నేలమీద పడెను. 26

మూ. తస్మిన్ హతే రాక్షసయోధముఖ్యే
మహాబలే సంయతి దేవశత్రౌ,
క్రుద్ధస్త్రిమూర్ధా విశితాగ్రముగ్రం
ववర्ष నీలోరసి బాణవర్షమ్. 27

ప్ర. అ. రాక్షసయోధముఖ్యే=రాక్షసయోధులలో ముఖ్యుడు, దేవశత్రౌ=దేవతల శత్రువు, మహాబలే=గొప్ప బలము గలవాడు అయిన, తస్మిన్=ఆతడు, సంయతి=యుద్ధమునందు, హతే=చంపబడినవాడగుచుండగా, క్రుద్ధః=కోపించిన, త్రిమూర్ధా=త్రిశిరస్సు, నీలోరసి=నీలుని వక్షఃస్థలమునందు, ఉగ్రమ్=భయంకరమైన, బాణవర్షమ్=బాణవర్షమును, ववర्ष=వర్షించెను.

తా. రాక్షసయోధులలో ప్రధానుడు, గొప్ప బలము గలవాడు, దేవతల శత్రువూ అయిన ఆ దేవాంతకుడు యుద్ధమునందు మరణించిన పిమ్మట

త్రిశిరస్సు నీలుని వక్షఃస్థలముమీద వాడియైన అగ్రభాగము గల, భయంకరమైన బాణవర్షము కురిపించెను. 27

మూ. మహోదరస్తు సంక్రుద్ధః కుఞ్జరం పర్వతోపమమ్,
భూయః సమధిరుహ్యాశు మన్దరం రశ్మిమానివ. 28
తతో బాణమయం వర్షం నీలస్యోపర్యపాతయత్,
గిరౌ వర్షం తడిచ్చక్రం స గర్జన్నివ తోయదః. 29

ప్ర. అ. సః=ఆ, మహోదరస్తు=మహోదరుడైతే, సంక్రుద్ధః=కోపించినవాడై, రశ్మిమాన్=సూర్యుడు, మన్దరమ్ ఇవ=మందరపర్వతమును వలె, పర్వతోపమమ్=పర్వతముతో సమానమైన, కుఞ్జరమ్=ఏనుగును, భూయః=మరల, సమధిరుహ్య=ఎక్కి, ఆశు=శీఘ్రముగా, తతః=అటుపిమ్మట, నీలస్య=నీలునియొక్క, ఉపరి=పైన, గర్జన్=గర్జించుచున్న, తోయదః=మేఘము, తడిచ్చక్రమ్=మెరుపుల చక్రముతో కూడిన, వర్షమ్=వర్షమును, గిరౌ ఇవ=పర్వతముమీద వలె, బాణమయమ్=బాణవికారమైన, వర్షమ్=వర్షమును, అపాతయత్=పడవేసెను.

తా. పిమ్మట, కోపించిన మహోదరుడు, సూర్యుడు మందరపర్వతమును ఎక్కినట్లు, పర్వతము వంటి ఏనుగును మరల ఎక్కి, గర్జించుచున్న మేఘము మెరుపులతో కూడిన వర్షమును పర్వతముమీద కురిపించినట్లు బాణముల వర్షమును నీలుని మీద వర్షించెను. 28, 29

మూ. తతః శరౌఘైరభివృష్యమాణో
విభిన్నగాత్రః కపిసైన్యపాలః,
నీలో బభూవాథ విసృష్టగాత్రో
విష్టమ్భితస్తేన మహాబలేన. 30

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శరౌఘైః=బాణసముదాయములచేత, అభివృష్యమాణః=వర్షించబడుచున్న, కపిసైన్యపాలః=వానరసేనాపతియైన, నీలః=నీలుడు, విభిన్నగాత్రః=బ్రద్దలుకొట్టబడిన శరీరము గలవాడు, బభూవ=ఆయెను. అథ=అటుపిమ్మట, విసృష్టగాత్రః=శిథిలములైన అవయవములు గలవాడై, మహాబలేన=గొప్ప బలము గల, తేన=ఆతనిచేత, విష్టమ్భితః=స్తంభింపచేయబడెను.

తా. అప్పుడు బాణసముదాయముల వర్షముచేత వానరసేనాపతియైన నీలుని శరీరము బ్రద్దలైపోయి ఆతని అవయవములు శిథిలములయ్యెను. ఈ విధముగా ఆతనిని, మహాబలవంతుడైన మహోదరుడు కదలకుండా చేసెను.

మూ. తతస్తు నీలః ప్రతిలబ్ధసంజ్ఞః
శైలం సముత్పాట్య సవృక్షఖణ్డమ్,

తతః సముత్పత్య మహోగ్రవేగో
మహోదరం తేన జఘాన మూర్ధ్ని. 31

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నీలః తు=నీలుడు, ప్రతిలబ్ధసంజ్ఞః=పొందబడిన సంజ్ఞకలవాడై, సవృక్షఖణ్డమ్=వృక్షముల సముదాయముతో కూడిన, శైలమ్=పర్వతమును, సముత్పాట్య=పెకలించి, తతః=అటుపిమ్మట, మహోగ్రవేగః=చాల ఉగ్రమైన వేగముగలవాడై, సముత్పత్య=పైకి ఎగిరి, తేన=దానిచేత, మహోదరమ్=మహోదరుణ్ణి, మూర్ధ్ని=శిరస్సుమీద, జఘాన=కొట్టెను.

తా. పిమ్మట నీలుడు సంజ్ఞ పొంది, వృక్షసముదాయముతో కూడిన పర్వతమును పెకలించి, చాల ఉగ్రమైన వేగముతో పైకి ఎగిరి, ఆ పర్వతముతో మహోదరుని తల మీద కొట్టెను. 31

మూ. తతః స శైలాభినిపాతభగ్నో
మహోదరస్తేన మహాద్విపేన,
విపోథితో భూమితలే గతాసుః
పపాత వజ్రాభిహతో యథాద్రిః. 32

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శైలనిపాతభగ్నః=పర్వతము పడుటచేత విరగగొట్టబడిన, సః మహోదరః=ఆ మహోదరుడు, తేన=ఆ, మహాద్విపేన=గొప్ప ఏనుగచేతకూడ, విపోథితః=నలగకొట్టబడినవాడై, గతాసుః=పోయిన ప్రాణములు కలవాడై, వజ్రాభిహతః=వజ్రముచేత కొట్టబడిన, అద్రిః యథా=పర్వతము వలె, భూమితలే=నేలమీద, పపాత=పడెను.

తా. పర్వతము మీద పడుటచేత విరిగిపోయిన ఆ మహోదరుడు ఆ మహాగజముచేతకూడ నలిగిపోయి, ప్రాణములు విడచి, వజ్రముచేత కొట్టబడిన పర్వతమువలె నేలమీద పడిపోయెను. 32

మూ. పితృవ్యం నిహతం దృష్ట్వా త్రిశిరాశ్చాపమాదదే,
హనూమన్తం చ సంక్రుద్ధో వివ్యాధ నిశితైః శరైః. 33

ప్ర. అ. త్రిశిరాః=త్రిశిరస్సు, పితృవ్యమ్=పినతండ్రిని, నిహతమ్=చంపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, సంక్రుద్ధః=కోపించినవాడై, చాపమ్=ధనస్సును, ఆదదే=గ్రహించెను. హనూమన్తమ్=హనుమంతుని, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. త్రిశిరస్సు తన పినతండ్రియైన మహోదరుడు మరణించుట చూచి, చాల కోపించి, ధనస్సు ధరించి, హనుమంతుణ్ణి వాడియైన బాణాలతో కొట్టెను. 33

మూ. స వాయుసూనుః కుపితశ్చిక్షేప శిఖరం గిరేః,
త్రిశిరాస్తచ్ఛరైస్తీక్ష్ణైర్బిభేద బహుధా బలీ. 34

ప్ర. అ. సః=ఆ, వాయుసూనుః=హనుమంతుడు, కుపితః=కోపించినవాడై గిరేః=పర్వతముయొక్క, శిఖరమ్=శిఖరమును, చిక్షేప=విసరెను. బలీ=బలవంతుడైన, త్రిశిరాః=త్రిశిరస్సు, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, శరైః=బాణములచేత, బహుధా=అనేకవిధములుగా, బిభేద=బ్రద్దలు కొట్టెను.

తా. హనుమంతుడు కోపించి పర్వతశిఖరమును మీద పడవేయగా బలవంతుడైన త్రిశిరస్సు దానిని వాడియైన బాణాలతో ముక్కలు చేసెను. 34

మూ. తద్వ్యర్థం శిఖరం దృష్ట్వా ద్రుమవర్షం తదా కపిః,
విససర్జ రణే తస్మిన్ రావణస్య సుతం ప్రతి. 35

ప్ర. అ. తదా=అప్పుడు, కపిః=హనుమంతుడు, తత్=ఆ, శిఖరమ్=శిఖరమును, వ్యర్థమ్=వ్యర్థమైనదానినిగా, దృష్ట్వా=చూచి, తస్మిన్ రణే=ఆ యుద్ధమునందు, రావణస్య=రావణునియొక్క, సుతం ప్రతి=కుమారుని గూర్చి, ద్రుమవర్షమ్=వృక్షముల వర్షమును, విససర్జ=విడచెను.

తా. అప్పుడు ఆ హనుమంతుడు ఆ శిఖరము వ్యర్థమైపోవుట చూచి, ఆ యుద్ధరంగమునందు త్రిశిరస్సుపై వృక్షవర్షమును కురిపించెను. 35

మూ. తమాపతన్తమాకాశే ద్రుమవర్షం ప్రతాపవాన్,
త్రిశిరా నిశితైర్బాణైశ్చిచ్ఛేద చ ననాద చ. 36

ప్ర. అ. ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, త్రిశిరాః=త్రిశిరస్సు, ఆపతన్తమ్=వచ్చిపడుచున్న, తమ్=ఆ, ద్రుమవర్షమ్=వృక్షముల వర్షమును, నిశితైః=వాడియైన, బాణైః=బాణములచేత, ఆకాశే=ఆకాశమునందు, చిచ్ఛేద=ఛేదించెను. ననాద చ=ధ్వనిచేసెను కూడ.

తా. ప్రతాపవంతుడైన త్రిశిరస్సు వచ్చి పడుచున్న ఆ వృక్షముల వర్షమును వాడియైన బాణాలతో ఆకాశమునందే ఖండించి బిగ్గరగా అరచెను.

మూ. హనూమాంస్తు సముత్పత్య హయం త్రిశిరసస్తదా,
విదదార నఖైః క్రుద్ధో నాగేన్ద్రం మృగరాడివ. 37

ప్ర. అ. తదా=అప్పుడు, హనూమాన్ తు=హనుమంతుడైతే, క్రుద్ధః=కోపించినవాడై, సముత్పత్య=పైకి ఎగిరి, త్రిశిరసః=త్రిశిరస్సుయొక్క, హయమ్=గుఱ్ఱమును, మృగరాట్=సింహము, నాగేన్ద్రమ్ ఇవ=గజేంద్రమును వలె, నఖైః=గోళ్ళచేత, విదదార=చీల్చివేసెను.

తా. అప్పుడు హనుమంతుడు కోపించి త్రిశిరస్సు గుఱ్ఱమును, సింహము ఏనుగును చీల్చివేసినట్లు గోళ్ళతో చీల్చివేసెను. 37

మూ. అథ శక్తిం సమాసాద్య కాలరాత్రిమివాన్తకః,
చిక్షేపానిలపుత్రాయ త్రిశిరా రావణాత్మజః. 38

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రావణాత్మజః=రావణుని కుమారుడైన, త్రిశిరాః=త్రిశిరస్సు, అన్తకః=యముడు, కాలరాత్రిమ్ ఇవ=కాలరాత్రిని వలె, శక్తిమ్=శక్తిని, సమాసాద్య=గ్రహించి, అనిలపుత్రాయ=హనుమంతునకు, చిక్షేప=విసిరెను.

తా. పిమ్మట రావణుని పుత్రుడైన త్రిశిరస్సు, యముడు కాళరాత్రిని స్వీకరించినట్లు శక్తిని గ్రహించి దానిని హనుమంతునిమీద ప్రయోగించెను. 38

మూ. దివః క్షిప్తామివోల్కాం తాం శక్తిం క్షిప్తామసంగతామ్,
గృహీత్వా హరిశార్దూలో బభఞ్జ చ ననాద చ. 39

ప్ర. అ. హరిశ్రేష్ఠః=ఆ వానరశ్రేష్ఠుడు, దివః=ఆకాశమునుండి, క్షిప్తామ్=విసరబడిన, ఉల్కామివ=ఉల్కవలె ఉన్న, తాం శక్తిమ్=ఆ శక్తిని, అసంగతామ్=తగలకుండగానే, గృహీత్వా=గ్రహించి, బభఞ్జ చ=విరిచివేసెను. ననాద చ=ధ్వని చేసెను కూడ.

తా. హనుమంతుడు ఆకాశమునుండి విసిరినట్లు వచ్చి పడుచున్న అగ్నిపిండము వలె ఉన్న ఆ శక్తి తనమీద పడకుండగానే పట్టుకుని విరిచివేసి గర్జించెను. 39

మూ. తాం దృష్ట్వా ఘోరసంకాశాం శక్తిం భగ్నాం హనూమతా,
ప్రహృష్టా వానరగణా వివేదుర్జలదా యథా. 40

ప్ర. అ. ఘోరసంకాశామ్=భయంకరమైన రూపము గల, తాం శక్తిమ్=ఆ శక్తిని, హనూమతా=హనుమంతునిచేత, భగ్నామ్=విరవబడినదానినిగా, దృష్ట్వా=చూచి, ప్రహృష్టాః=సంతోషించినవై, వానరగణాః=వానరుల గణములు, జలదాః యథా=మేఘములు వలె, వివేదుః=ధ్వనిచేసినవి.

తా. భయంకరమైన ఆ శక్తిని హనుమంతుడు విరిచివేయుట చూచి వానరులు సంతోషించి మేఘముల వలె గర్జించిరి. 40

మూ. తతః ఖడ్గం సముద్యమ్య త్రిశిరా రాక్షసోత్తమః,
విచఖాన తదా ఖడ్గం వానరేన్ద్రాయ వక్షసి. 41

ప్ర. అ. రాక్షసోత్తమః=రాక్షసులలో ఉత్తముడైన, త్రిశిరాః=త్రిశిరస్సు, తతః=అటుపిమ్మట, ఖడ్గమ్=ఖడ్గమును, సముద్యమ్య=ఎత్తి, తదా=అప్పుడు, ఖడ్గమ్=ఆ ఖడ్గమును, వానరేన్ద్రస్య=హనుమంతునియొక్క, వక్షసి=వక్షఃస్థలము నందు, నిచఖాన=పాతెను.

తా. పిమ్మట రాక్షసశ్రేష్ఠుడైన త్రిశిరస్సు ఖడ్గమును ఎత్తి దానిని హనుమంతుని వక్షఃస్థలముమీద లోతుగా గ్రుచ్చెను. 41

మూ. ఖడ్గప్రహారాభిహతో హనుమాన్ మారుతాత్మజః,
ఆజఘాన త్రిమూర్ధానం తలేనోరసి వీర్యవాన్. 42

ప్ర. అ. ఖడ్గప్రహారాభిహతః=ఖడ్గముయొక్క ప్రహారముచేత కొట్టబడిన, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, తలేన=అరచేతితో, త్రిమూర్ధానమ్=త్రిశిరస్సును, ఉరసి=వక్షఃస్థలముమీద, ఆజఘాన=కొట్టెను.

తా. ఖడ్గప్రహారమును తిన్న పరాక్రమశాలి, వాయుపుత్రుడు అయిన హనుమంతుడు ఆ త్రిశిరస్సు వక్షఃస్థలముమీద అరచేతితో కొట్టెను. 42

మూ. స తలాభిహతస్తేన ప్రస్తహస్తాయుధో భువి,
నిపపాత మహాతేజాస్త్రిశిరాస్త్యక్తచేతనః. 43

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సః త్రిశిరాః=ఆ త్రిశిరస్సు, తేన=హనుమంతునిచేత, తలాభిహతః=అరచేతితో కొట్టబడినవాడై, ప్రస్తహస్తాయుధః=జారిపోయిన హస్తమునందలి ఆయుధము గలవాడై, త్యక్తచేతనః=ఎడవబడిన సంజ్ఞ కలవాడై, భువి=నేలమీద, నిపపాత=పడెను.

తా. గొప్ప తేజస్సు గల త్రిశిరస్సు హనుమంతుని అరచేతి దెబ్బ తగులుటచేత స్పృహ తప్పి, చేతిలోని ఆయుధమును జారవిడచి నేలమీద పడిపోయెను. 43

మూ. స తస్య పతతః ఖడ్గం తమాచ్ఛిద్య మహాకపిః,
ననాద గిరిసంకాశస్త్రాసయన్ సర్వరాక్షసాన్. 44

ప్ర. అ. గిరిసంకాశః=పర్వతముతో సమానుడైన, సః=ఆ, మహాకపిః=వానరశ్రేష్ఠుడు, పతతః=పడుచున్న, తస్య=వానియొక్క, తం ఖడ్గమ్=ఆ ఖడ్గమును, ఆచ్ఛిద్య=లాగికొని, సర్వరాక్షసాన్=అందరు రాక్షసులను, త్రాసయన్=భయపెట్టుచు, ననాద=ధ్వనిచేసెను.

తా. పర్వతమువంటి వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు క్రింద

పడిపోవుచున్న ఆతని ఖడ్గమును తీసికొని ఆ రాక్షసుల నందరిని భయపెట్టుచు గర్జించెను. 44

మూ. అమృష్యమాణస్తం ఘోషముత్పపాత నిశాచరః,
ఉత్పత్య చ హనూమన్తం తాడయామాస ముష్టినా. 45

ప్ర. అ. నిశాచరః=ఆ రాక్షసుడు, తం ఘోషమ్=ఆ ధ్వనిని, అమృష్యమాణః=సహించనివాడై, ఉత్పపాత=పైకి ఎగిరెను. ఉత్పత్య=ఎగిరి, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, ముష్టినా=పిడికిలిచేత, తాడయామాస=కొట్టెను.

తా. ఆ రాక్షసుడు ఆ ధ్వనిని సహించక పై కెగిరి, హనుమంతుణ్ణి పిడికిలిచే కొట్టెను. 45

మూ. తేన ముష్టిప్రహారేణ సంచుకోప మహాకపిః,
కుపితశ్చ నిజగ్రాహ కిరీటే రాక్షసర్షభమ్. 46

ప్ర. అ. మహాకపిః=గొప్ప వానరుడైన హనుమంతుడు, తేన=ఆ, ముష్టిప్రహారేణ=పిడికిలి దెబ్బచేత, సంచుకోప=కోపించెను. కుపితః చ=కోపించినవాడై, రాక్షసర్షభమ్=ఆ రాక్షసశ్రేష్ఠుణ్ణి, కిరీటే=కిరీటమునందు, నిజగ్రాహ=పట్టుకొనెను.

తా. వానరులలో గొప్పవాడైన హనుమంతుడు ఆ పిడికిలి దెబ్బకు చాల కోపించి రాక్షసశ్రేష్ఠుడైన త్రిశిరస్సును, కిరీటమునందు గ్రహించెను. 46

మూ. స తస్య శీర్షాణ్యసినా శితేన
కిరీటజుష్టాని సకుణ్డలాని,
క్రుద్ధః ప్రచిచ్ఛేద సుతోఽనిలస్య
త్వష్టుః సుతస్యేవ శిరాంసి శక్రః. 47

ప్ర. అ. క్రుద్ధః=కోపించిన, సః=ఆ, అనిలస్య సుతః=వాయుపుత్రుడు, తస్య=వానియొక్క, కిరీటజుష్టాని=కిరీటములతో కూడిన, సకుణ్డలాని=కుండలములతో కూడిన, శీర్షాణి=శిరస్సులను, శక్రః=దేవేంద్రుడు, త్వష్టుః=త్వష్టయొక్క, సుతస్య=కుమారుడైన విశ్వరూపునియొక్క, శిరాంసి ఇవ=శిరస్సులను వలె, శితేన=వాడియైన, అసినా=కత్తిచేత, ప్రచిచ్ఛేద=ఛేదించెను.

తా. హనుమంతుడు కోపించి కిరీటములతోను, కుండలములతోను కూడిన ఆతని శిరస్సులను, దేవేంద్రుడు త్వష్ట కుమారుడైన విశ్వరూపుని శిరస్సులను ఖండించినట్లు వాడియైన కత్తితో ఖండించెను. 47

మూ. తాన్యాయతాక్షాణ్యగసంనిభాని
ప్రదీప్తవైశ్వానరలోచనాని,
పేతుః శిరాంసీన్ద్రరిపోః పృథివ్యాం
జ్యోతీంషి ముక్తాని యథార్కమార్గాత్. 48

ప్ర. అ. ఆయతాక్షాణి=దీర్ఘములైన ఇంద్రియములు కలవి, అగ సంనిభాని=పర్వతములతో సమానములు, ప్రదీప్తవైశ్వానరలోచనాని=మండుచున్న అగ్నివంటి నేత్రములు గలవి అయిన, ఇన్ద్రరిపోఃఇంద్రశత్రువైన త్రిశిరస్సు యొక్క, తాని శిరాంసి=ఆ శిరస్సులు, అర్కమార్గాత్=సూర్యుని మార్గమునుండి, ముక్తాని=విడువబడిన, జ్యోతీంషి యథా=నక్షత్రముల వలె, పృథివ్యామ్=నేలమీద, పేతుఃపడినవి.

తా. విశాలములైన ఇంద్రియములు, ప్రజ్వలించుచున్న అగ్నులవంటి నేత్రములు గల, పర్వతములతో సమానములైన ఆ త్రిశిరస్సు తలలు, ఆకాశమార్గమునుండి జారవిడచిన నక్షత్రముల వలె నేలమీద పడినవి. 48

మూ. తస్మిన్ హతే దేవరిపౌ త్రిశీర్షే
హనూమతా శక్రపరాక్రమేణ,
నేదుః ప్లవంగాః ప్రచచాల భూమీ
రక్షాంస్యథో దుద్రువిరే సమన్తాత్. 49

ప్ర. అ. దేవరిపౌ=దేవతల శత్రువైన, తస్మిన్=ఆ, త్రిశీర్షే=త్రిశిరస్సు, శక్రపరాక్రమేణ=ఇంద్రునివంటి పరాక్రమము గల, హనూమతా=హనుమంతుని చేత, హతే=చంపబడినవాడగుచుండగా, ప్లవంగాఃవానరులు, నేదుఃధ్వనిచేసిరి. భూమిఃభూమి, ప్రచచాల=చలించెను. అథో=అటుపిమ్మట, రక్షాంసి=రాక్షసులు, సమన్తాత్=అంతటను, దుద్రువిరే=పారిపోయిరి.

తా. దేవేంద్రుని వంటి పరాక్రమము గల హనుమంతుడు దేవతాశత్రువైన ఆ త్రిశిరస్సును చంపగానే వానరులు ఆనందముతో ధ్వనిచేసిరి. భూమి చలించెను. రాక్షసులు నాలుగు మూలలకూ పారిపోయిరి. 49

మూ. హతం త్రిశిరసం దృష్ట్వా మహోదరమథాపి చ,
హతౌ ప్రేక్ష్య దురాధర్షౌ దేవాన్తకనరాన్తకౌ, 50
చుకోప పరమామర్షీ మత్తో రాక్షసపుంగవః.

ప్ర. అ. త్రిశిరసమ్=త్రిశిరస్సును, హతమ్=చంపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, అథాపి చ=మరియు, మహోదరమ్=మహోదరుణ్ణి చంపబడినవానినిగా చూచి, దురాధర్షౌ=ఎదిరింప శక్యముకాని, దేవాన్తకనరాన్తకౌ=దేవాంతకనరాంతకు

లను, హతౌ=చంపబడినవారినిగా, ప్రేక్ష్య=చూచి, పరమామర్షీ=అధికమైన కోపము గల, రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుడైన, మత్తః=మత్తుడు, చుకోప=కోపించెను.

తా. త్రిశిరస్సును, మహోదరునీ, ఎదిరింప శక్యముకాని దేవాంతక నరాంతకులనూ వానరవీరు లట్లు చంపివేయుట చూచి, అధికమైన కోపముగల రాక్షసశ్రేష్ఠుడైన మత్తుడు (మహాపార్శ్వుడు) కోపావిష్టు డయ్యెను. 50

మూ. జగ్రాహార్చిష్మతీం చాపి గదాం సర్వాయసీం తదా, 51
హేమపట్టపరిక్షిప్తాం మాంసశోణితఫేనిలామ్,
విరాజమానాం విపులాం శత్రుశోణితతర్పితామ్. 52
తేజసా సంప్రదీప్తాగ్రాం రక్తమాల్యవిభూషితామ్,
ఐరావతమహాపద్మసార్వభౌమభయావహామ్. 53

ప్ర. అ. తదా=అప్పుడు, అర్చిష్మతీమ్=జ్వాలలు కలది, సర్వాయసీమ్=పూర్తిగా ఇనుముచేత నిర్మించబడినది, హేమపరిక్షిప్తామ్=బంగారు పట్టీలచేత చుట్టబడినది, మాంసశోణితఫేనిలామ్=మాంసరక్తముల నురుగుతో నిండినది, విరాజమానామ్=ప్రకాశించుచున్నది, విపులామ్=పెద్దది, శత్రుశోణితతర్పితామ్=శత్రువుల రక్తముచేత తృప్తి చెందింపబడినది, తేజసా=తేజస్సుతో, సంప్రదీప్తాగ్రామ్=ప్ర జ్వలించుచున్న అగ్రభాగము గలది, రక్తమాల్యవిభూషితామ్=ఎఱ్ఱని మాలికలచేత అలంకరింపబడినది, ఐరావతమహాపద్మసార్వభౌమభయావహామ్=ఐరావత - మహా పద్మ - సార్వభౌమము లను దిగ్గజములకు భయము కలిగించినది అయిన, గదామ్=గదను, జగ్రాహ=గ్రహించెను.

తా. అప్పు డతడు పూర్తిగా ఇనుముతో చేసిన, బంగారు పట్టీలు వేసిన గదను ధరించెను. ఆ గద మీద మాంసరక్తముల నురుగు కప్పి ఉండెను. ప్రకాశించుచున్న చాల పెద్దదైన దానికి శత్రువుల రక్తముచేత అనేకపర్యాయములు తృప్తి కలిగింపబడెను. దాని అగ్రభాగము తేజస్సుతో మండుచుండెను. ఎఱ్ఱని పుష్పమాలలచేత అలంకరించబడెను. అది పూర్వము ఐరావతము, మహాపద్మము, (పుండరీకము) సార్వభౌమము అను దిగ్గజములకు కూడ దిగులు కలిగించెను. 51-53

మూ. గదామాదాయ సంక్రుద్ధో మత్తో రాక్షసపుంగవః,
హరీన్ సమభిదుద్రావ యుగాన్తాగ్నిరివ జ్వలన్. 54

ప్ర. అ. సంక్రుద్ధః=కోపించిన, రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుడైన, మత్తః=మత్తుడు, గదామ్=గదను, ఆదాయ=గ్రహించి, జ్వలన్=మండుచున్న, యుగాన్తాగ్ని రివ=ప్రలయకాలాగ్ని వలె, హరీన్=వానరులను గూర్చి, సమభిదుద్రావ=పరుగెత్తెను.

తా. రాక్షసశ్రేష్ఠుడైన ఆ మత్తుడు కోపించి, గదను ధరించి, ప్రజ్వలించుచున్న ప్రలయకాలాగ్నివలె వానరులమీదికి వేగముగా వెళ్లెను. 54

మూ. అథర్షభః సముత్పత్య వానరో రావణానుజమ్,
మత్తానీకముపాగమ్య తస్థౌ తస్యాగ్రతో బలీ. 55

ప్ర. అ. అథ=అటుపిమ్మట, బలీ=బలవంతుడైన, ఋషభః=ఋషభుడు అను, వానరః=వానరుడు, ఉత్పత్య=పైకి ఎగిరి, రావణానుజమ్=రావణుని తమ్ముడైన, మత్తానీకమ్=మత్తానీకుణ్ణి, ఉపాగమ్య=సమీపించి, తస్య=వానియొక్క, అగ్రతః=ఎదుట, తస్థౌ=నిలచెను.

తా. అప్పుడు, ఋషభు డను వానరనాయకుడు ఎగిరి వచ్చి రావణుని తమ్ముడైన ఆ మత్తానీకుని (మహాపార్శ్వుని) ఎదుట నిలచెను. 55

మూ. తం పురస్తాత్ స్థితం దృష్ట్వా వానరం పర్వతోపమమ్,
ఆజఘానోరసి క్రుద్ధో గదయా వజ్రకల్పయా. 56

ప్ర. అ. పురస్తాత్=ఎదుట, స్థితమ్=నిలచిన, పర్వతోపమమ్=పర్వతముతో సమానుడైన, వానరమ్=ఋషభుణ్ణి, దృష్ట్వా=చూచి, క్రుద్ధః=కోపించినవాడై, వజ్రకల్పయా=వజ్రముతో సమానమైన, గదయా=గదచేత, ఉరసి=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. అతడు తన ఎదుట నిలచిన పర్వతము వంటి ఆ ఋషభుణ్ణి చూచి, కోపించి, వజ్రముతో సమానమైన గదతో ఆతని వక్షఃస్థలముమీద కొట్టెను. 56

మూ. స తయాభిహతస్తేన గదయా వానరర్షభః,
భిన్నవక్షాః సమాధూతః సుస్రావ రుధిరం బహు. 57

ప్ర. అ. తేన=వానిచేత, తయా=ఆ, గదయా=గదచేత, అభిహతః=కొట్టబడిన, సః=ఆ, వానరర్షభః=వానరశ్రేష్ఠుడు, భిన్నవక్షాః=బ్రద్దలుకొట్టబడిన వక్షఃస్థలము గలవాడై, సమాధూతః=చలింపచేయబడినవాడై, బహు=అధికముగా, రుధిరమ్=రక్తమును, సుస్రావ=స్రవించెను.

తా. ఆతడు ఆ గదతో కొట్టగా వానరశ్రేష్ఠుడైన ఋషభుని వక్షఃస్థలము బ్రద్దలయ్యెను. అపు డాతడు చలించిపోయి అధికముగా రక్తమును స్రవించెను.

మూ. స సంప్రాప్య చిరాత్సంజ్ఞామృషభో వానరేశ్వరః,
క్రుద్ధో విస్ఫురమాణౌష్ఠో మహాపార్శ్వముదైక్షత. 58

ప్ర. అ. వానరేశ్వరః=వానరనాయకుడైన, సః ఋషభః=ఆ ఋషభుడు, చిరాత్=చాలసమయమునకు, సంజ్ఞామ్=సంజ్ఞను, ప్రాప్య=పొంది, క్రుద్ధః=కోపించినవాడై, విస్ఫురమాణౌష్ఠః=అదరుచున్న పెదవులు గలవాడై, మహాపార్శ్వమ్=మహాపార్శ్వుణ్ణి, ఉదైక్షత=చూచెను.

తా. వానరనాయకుడైన ఆ ఋషభుడు చాల సేపటికి స్పృహ పొంది, కోపముతో పెదవులు అదరగా, మహాపార్శ్వుణ్ణి చూచెను. 58

మూ. స వేగవాన్ వేగవదభ్యుపేత్య
తం రాక్షసం వానరవీరముఖ్యః,
సంవర్త్య ముష్టిం సహసా జఘాన
బాహ్వాన్తరే శైలనికాశరూపః. 59

ప్ర. అ. వేగవాన్=వేగముగలవాడు, శైలనికాశరూపః=శైలముతో సమానమైన రూపము గలవాడు అయిన, సః=ఆ, వానరవీరముఖ్యః=వానరవీరులలో ముఖ్యుడైన ఋషభుడు, వేగవత్=వేగముగా, అభ్యుపేత్య=సమీపించి, ముష్టిమ్=పిడికిలిని, సంవర్త్య=బిగించి, తం రాక్షసమ్=ఆ రాక్షసుణ్ణి, బాహ్వాన్తరే=బాహువుల మధ్యయందు, సహసా=వెంటనే, జఘాన=కొట్టెను.

తా. పర్వతము వంటి ఆకారము గల, వానరవీరులలో ముఖ్యుడైన, ఆ వేగవంతుడైన ఋషభుడు వేగముతో ఆ రాక్షసుని సమీపించి, పిడికిలి బిగించి, వాని వక్షఃస్థలముమీద కొట్టెను. 59

మూ. స కృత్తమూలః సహసైవ వృక్షః
క్షితౌ పపాత క్షతజోక్షితాఙ్గః,
తాం చాస్య ఘోరాం యమదణ్డకల్పాం
గదాం ప్రగృహ్యాశు తదా ననాద. 60

ప్ర. అ. సః=అతడు, కృత్తమూలః=ఛేదించబడిన మొదలు గల, వృక్షః ఇవ=వృక్షము వలె, క్షతజోక్షితాఙ్గః=రక్తముచేత తడపబడిన శరీరము గలవాడై, సహసా=వెంటనే, క్షితౌ=నేలమీద, పపాత=పడెను. తదా=అప్పుడు, అస్య=వీనియొక్క, ఘోరామ్=భయంకరమైన, యమదణ్డకల్పామ్=యమదండముతో సమానమైన, తాం గదామ్=ఆ గదను, ఆశు=శీఘ్రముగా, ప్రగృహ్య=గ్రహించి, ననాద=ధ్వనిచేసెను.

తా. మహాపార్శ్వుడు రక్తముతో తడిసిన దేహము గలవాడై, మొదలు నరికిన చెట్టు వలె వెంటనే నేలమీద పడి మూర్ఛిల్లెను. ఋషభుడు యమదండమువంటి భయంకరమైన ఆ గదను వెంటనే తీసికొని

గర్జించెను.

మూ. ముహూర్తమాసీత్స గతాసుకల్పః
ప్రత్యాగతాత్మా సహసా సురారిః,
ఉత్పత్య సంధ్యాభ్రసమానవర్ణ
స్తం వారిరాజాత్మజమాజఘాన. 61

ప్ర. అ. సః=అతడు, ముహూర్తమ్=ముహూర్తకాలము, గతాసుకల్పః=మరణించినవాడు వలె, ఆసీత్=ఆయెను. సహసా=వెంటనే, సంధ్యాభ్రసమానవర్ణః=సంధ్యాకాలమేఘముతో సమానమైన వర్ణము గల, సురారిః=ఆ రాక్షసుడు, ప్రత్యాగతాత్మా=తిరిగి వచ్చిన సంజ్ఞ కలవాడై, ఉత్పత్య=పైకి లేచి, తమ్=ఆ, వారిరాజాత్మజమ్=వరుణుని కుమారుడైన ఋషభుణ్ణి, ఆజఘాన=కొట్టెను.

తా. ఆ ఋషభుడు ముహూర్తకాలము మరణించి నట్లు పడి ఉండెను. దేవతాశత్రువు, సంధ్యాకాలమునందలి మేఘముతో సమానమైన వర్ణము గలవాడు అయిన ఆతడు వెంటనే స్పృహ రాగా లేచి ఆ ఋషభుణ్ణి కొట్టెను. 61

మూ. స మూర్ఛితో భూమితలే పపాత
ముహూర్తముత్పత్య పునః ససంజ్ఞః,
తామేవ తస్యాద్రివరాద్రికల్పాం
గదాం సమావిధ్య జఘాన సంఖ్యే. 62

ప్ర. అ. సః=ఆ ఋషభుడు, మూర్ఛితః=మూర్ఛచెందినవాడై, ముహూర్తమ్=ముహూర్తకాలము, భూమితలే=నేలమీద, పపాత=పడెను. ససంజ్ఞః=సంజ్ఞతో కూడినవాడై, పునః=మరల, ఉత్పత్య=పైకి ఎగిరి, తస్య=వానియొక్క, అద్రివరాద్రికల్పామ్=మహాపర్వతశిఖరమువలె ఉన్న, తామ్=ఆ, గదామేవ=గదనే, సమావిధ్య=గట్టిగా పట్టి, సంఖ్యే=యుద్ధమునందు, జఘాన=కొట్టెను.

తా. ఋషభుడు మూర్ఛ చెంది క్షణకాలము పాటు నేలమీద పడెను. మరల సంజ్ఞ వచ్చిన పిమ్మట పైకి లేచి మహాపర్వతశిఖరమువంటి ఆ గదనే గ్రహించి ఆతనిని యుద్ధమునందు కొట్టెను. 62

మూ. సా తస్య రౌద్రా సముపేత్య దేహం
రౌద్రస్య దేవాధ్వరవిప్రశత్రోః,
బిభేద వక్షః క్షతజం చ భూరి
సుస్రావ ధాత్వమ్బు ఇవాద్రిరాజః. 63

ప్ర. అ. రౌద్రా=భయంకరమైన, సా=ఆ గద, రౌద్రస్య=భయంకరుడు, దేవాధ్వరవిప్రశత్రోః=దేవతల, యజ్ఞముల, బ్రాహ్మణుల శత్రువూ అయిన, తస్య=ఆ

మహాపార్శ్వనియొక్క, దేహమ్=దేహమును, సముపేత్య=చేరి, వక్షఃస్థలమును, బిభేద=భేదించెను. అద్రిరాజఃపర్వతరాజు, ధాత్వమ్బుఃగైరికాదిధాతువులతో కూడిన జలమును వలె (ఆ రాక్షసుడు), భూరి=అధికమైన, క్షతజమ్=రక్తమును, సుస్రావ=స్రవించెను.

తా. భయంకరమైన ఆ గద, భయంకరుడు దేవ-యజ్ఞ-బ్రాహ్మణుల శత్రువూ అయిన ఆ మహాపార్శ్వని దేహమును సమీపించి అతని వక్షఃస్థలమును బ్రద్దలు కొట్టెను. అప్పుడు అతడు పర్వతము గైరికాదిధాతువుల ద్రవమును కార్చినట్లు, అధికముగా, రక్తమును కార్చెను.

మూ. అభిదుద్రావ వేగేన గదాం తస్య మహాత్మనః,
తాం గృహీత్వా గదాం భీమామావిధ్య చ పునః పునః, 64
మత్తానీకం మహాత్మా స జఘాన రణమూర్ధని.

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, సఃఋషభుడు, మహాత్మనఃమహాత్ముడైన, తస్య=ఆ మహాపార్శ్వనియొక్క, గదామ్=గదనుగూర్చి, అభిదుద్రావ=శీఘ్రముగా వెళ్లెను. భీమామ్=భయంకరమైన, తాం గదామ్=ఆ గదను, గృహీత్వా=గ్రహించి, పునఃపునఃమాటిమాటికి, ఆవిధ్య=నేలపైకొట్టి, రణమూర్ధని=యుద్ధాగ్రమునందు, మత్తానీకమ్=మత్తానీకుని (మహాపార్శ్వని) జఘాన=కొట్టెను.

తా. మహాత్ముడైన ఆ ఋషభుడు ఆతని గద పడిన వైపు శీఘ్రముగా పరుగెత్తి వెళ్లి, భయంకరమైన ఆ గదను గ్రహించి, మాటిమాటికి దానిని నేలపై కొట్టి ఊపుచు, దానితో ఆ మహాపార్శ్వుణ్ణి కొట్టెను. 64

మూ. స స్వయా గదయా భగ్నో విదీర్ణదశనేక్షణః, 65
నిపపాత తదా మత్తో వజ్రాహత ఇవాచలః.

ప్ర. అ. స్వయా=తన సంబంధమైన, గదయా=గదచేత, భగ్నఃకొట్టబడిన, సఃఆ, మత్తఃమత్తుడు (మహాపార్శ్వుడు), విశీర్ణదశనేక్షణఃబ్రద్దలైన దంతములు నేత్రములు కలవాడై, తదా=అప్పుడు, వజ్రాహతఃవజ్రముచేత కొట్టబడిన, అచలఃఇవ=పర్వతము వలె, నిపపాత=పడెను.

తా. తన గదచేతనే కొట్టబడి బ్రద్దలైన దంతములు, నేత్రములు గల ఆ మహాపార్శ్వుడు వజ్రముచేత కొట్టబడిన పర్వతము వలె పడిపోయెను. 65

మూ. విదీర్ణవదనే భూమౌ గతపత్త్వే గతాయుషి, 66
పతితే రాక్షసే తస్మిన్ విద్రుతం రాక్షసం బలమ్.

ప్ర. అ. గతసత్త్వే=పోయిన బలము గల, గతాయుషి=పోయిన ఆయుర్దాయము గల, విదీర్ణనయనే=బ్రద్దలైన నేత్రములు గల, తస్మిన్ రాక్షసే=ఆ రాక్షసుడు, భూమౌ=భూమియందు, పతితే=పడినవా డగుచుండగా, రాక్షసమ్=రాక్షసుల సంబంధమైన, బలమ్=సేన, విద్రుతమ్=పారిపోయినది.

తా. ఆ రాక్షసుడు నేత్రములు బ్రద్దలైపోయి, బలము ఉడిగి ఆయుర్దాయము చెల్లి నేలమీద పడిపోయినవెంటనే ఆ రాక్షససైన్యము పారిపోయెను. 66

మూ. తస్మిన్ హతే భ్రాతరి రావణస్య
తన్నైర్ఋతానాం బలమర్ణవాభమ్,
త్యక్తాయుధం కేవలజీవితార్థం
దుద్రావ భిన్నార్ణవసంనికాశమ్. 67

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే సప్తతితమః సర్గః.

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, భ్రాతరి=సోదరుడైన, తస్మిన్=అతడు, హతే=చంపబడినవాడగుచుండగా, నైర్ఋతానామ్=రాక్షసులయొక్క, అర్ణవాభమ్=సముద్రముతో సమానమైన, తత్ బలమ్=ఆ సేన, త్యక్తాయుధమ్=విడువబడిన ఆయుధములు గలదై, భిన్నార్ణవసంనికాశమ్=గట్టు తెగిన సముద్రము వలె, కేవలజీవితార్థమ్=కేవలమూ ప్రాణాలకొరకు, దుద్రావ=పరుగెత్తెను.

తా. రావణుని సోదరుడైన మహాపార్శ్వుడు మరణించగానే సముద్రము వలె విశాలమైన ఆ రాక్షససైన్యము, ఆయుధములను విడచి, కేవలము ప్రాణాలను రక్షించుకొనుటకై, గట్టు తెగిన సముద్రము వలె పారిపోయెను. 67

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బదవ సర్గ సమాప్తము.

# అథ ఏకసప్తతితమః సర్గః

*[అతికాయుడు ఘోరయుద్ధము చేయుట; లక్ష్మణుడు వానిని సంహరించుట.]*

మూ. స్వబలం వ్యథితం దృష్ట్వా తుములం రోమహర్షణమ్,
భ్రాతౄంశ్చ నిహతాన్ దృష్ట్వా శక్రతుల్యపరాక్రమాన్. 1
పితృవ్యౌ చాపి సందృశ్య సమరే సంనిపాతితౌ,
యుద్ధోన్మత్తం చ మత్తం చ భ్రాతరౌ రాక్షసోత్తమౌ. 2
చుకోప చ మహాతేజా బ్రహ్మాదత్తవరో యుధి,
అతికాయో2ద్రిసంకాశో దేవదానవదర్పహా. 3

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు కలవాడు, బ్రహ్మాదత్తవరః=బ్రహ్మచేత ఇవ్వబడిన వరములు కలవాడు, అద్రిసంకాశః=పర్వతముతో సమానుడు, యుధి=యుద్ధమునందు, దేవదానవదర్పహా=దేవతలయొక్క దానవులయొక్క దర్పమును తొలగించినవాడు అయిన, అతికాయః=అతికాయుడు, తుములమ్=వ్యాకులధ్వని చేయునది, రోమహర్షణమ్=రోమాంచమును కలిగించునది అయిన, స్వబలమ్=తన సైన్యమును, వ్యథితమ్=బాధింపబడినదానినిగా, దృష్ట్వా=చూచి, శక్రతుల్యపరాక్రమాన్=ఇంద్రునితో సమానమైన పరాక్రమము గల, భ్రాతౄన్ చ=సోదరులను కూడ, నిహతాన్=చంపబడినవారినిగా, దృష్ట్వా=చూచి, పితృవ్యౌ=తన పినతండ్రులు, రాక్షసోత్తమౌ=రాక్షసశ్రేష్ఠులు, భ్రాతరౌ=సోదరులూ అయిన, యుద్ధోన్మత్తం చ=యుద్ధోన్మత్తుణ్ణీ, మత్తం చ=మత్తుణ్ణీ, సమరే=యుద్ధమునందు, సంనిపాతితౌ=పడగొట్టబడినవారినిగా, సందృశ్య=చూచి, చుకోప చ=కోపించెను.

తా. గొప్ప తేజస్సు కలవాడు, బ్రహ్మనుండి వరములను పొందినవాడు, పర్వతమువంటి దేహము గలవాడు, యుద్ధములో దేవదానవుల దర్పమును తొలగించినవాడు అయిన అతికాయుడు, తుముల (వ్యాకులమైన) ధ్వని చేయుచు రోమాంచమును కలిగించు తన సైన్యము వ్యథ చెందుటను, ఇంద్రుని వంటి పరాక్రమము గల తన సోదరులు మరణించుటను చూచి, తన పినతండ్రులు, రాక్షసశ్రేష్ఠులు, సోదరులు అయిన యుద్ధోన్మత్త-మత్తులు (మహోదర మహాపార్శ్వులు)కూడ మరణించి నట్లు చూచి చాల కోపించెను. 1-3

మూ. స భాస్కరసహస్రస్య సంఘాతమివ భాస్వరమ్,
రథమారుహ్య శక్రారిరభిదుద్రావ వానరాన్. 4

ప్ర. అ. శక్రారిః=ఇంద్రుని శత్రువైన, సః=ఆ అతికాయుడు, భాస్కరసహస్రస్య=వేయి సూర్యులయొక్క, సంఘాతమివ=సముదాయము వలె, భాస్వరమ్=ప్రకాశించుచున్న, రథమ్=రథమును, ఆరుహ్య=ఎక్కి, వానరాన్=వానరులను గూర్చి, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. ఇంద్రుని శత్రువైన ఆ అతికాయుడు వేయిమంది సూర్యుల సముదాయము వలె ప్రకాశించుచున్న రథమును ఎక్కి వానరులమీదికి శీఘ్రముగా వెళ్లెను. 4

మూ. స విస్ఫార్య తదా చాపం కిరీటీ మృష్టకుండలః,
నామ సంశ్రావయామాస ననాద చ మహాస్వనమ్. 5

ప్ర. అ. కిరీటీ=కిరీటము గలవాడు, మృష్టకుండలః=బాగా తుడవబడిన కుండలములు గలవాడు అయిన, సః=అతడు, తదా=అప్పుడు, చాపమ్=ధనస్సును, విస్ఫార్య=చరచి, నామ=తన పేరును, సంశ్రావయామాస=వినిపించెను, మహాస్వనమ్=గొప్ప ధ్వని కలుగునట్లుగా, ననాద చ=ధ్వనిచేసెను కూడ.

తా. కిరీటమును, మెరయుచున్న కుండలములను ధరించి ఉన్న అతడు ధనస్సును చరచి, తన పేరు వినిపించి, బిగ్గరగా అరచెను. 5

మూ. తేన సింహప్రణాదేన నామవిశ్రావణేన చ,
జ్యాశబ్దేన చ భీమేన త్రాసయామాస వానరాన్. 6

ప్ర. అ. తేన=ఆ, సింహప్రణాదేన=సింహనాదముచేతను, నామవిశ్రావణేన చ=పేరు వినిపించుటతేతను, భీమేన= భయంకరమైన, జ్యాశబ్దేన చ=నారిధ్వని చేతను, వానరాన్=వానరులను, త్రాసయామాస=భయపెట్టెను.

తా. అతడు సింహనాదముచేత, తన పేరు వినిపించుటచేత, భయంకరమైన టంకారధ్వనిచేత వానరులకు భయము కలిగించెను. 6

మూ. తే దృష్ట్వా దేహమాహాత్మ్యం కుమ్భకర్ణోఽయముత్థితః,
భయార్తా వానరాః సర్వే సంశ్రయన్తే పరస్పరమ్. 7

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే వానరాః=ఆ వానరులు, దేహ మాహాత్మ్యమ్=దేహముయొక్క పెద్దతనమును, దృష్ట్వా=చూచి, అయమ్=ఈ, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ఉత్థితః=లేచినాడు (అని తలచి), భయార్తాః=భయముచేత పీడితులై, పరస్పరమ్=పరస్పరము, సంశ్రయన్తే=ఆశ్రయించుచుండిరి.

తా. ఆ వానరు లందరు ఆతని పెద్ద దేహమును చూడగానే కుంభకర్ణుడు మరల లేచినా డని తలచి, భయాక్రాంతులై ఒకరి నొకరు ఆశ్రయించిరి. 7

మూ. తే తస్య రూపమాలోక్య యథా విష్ణోస్త్రివిక్రమే,
భయాద్వానరయోధాస్తే విద్రవన్తి తతస్తతః. 8

ప్ర. అ. తే=ఆ, తే=ప్రసిద్ధులైన, వానరయోధాః=వానరయోధులు, త్రివిక్రమే=త్రివిక్రమావతారమునందు, విష్ణోః యథా=విష్ణువుయొక్క వలె, తస్య=వానియొక్క, రూపమ్=రూపమును, ఆలోక్య=చూచి, భయాత్=భయమువలన, తతస్తతః=ఆ యా దిక్కులవైపు, విద్రవన్తి=పారిపోయిరి.

తా. త్రివిక్రమావతారసమయమునందు విష్ణువు రూపము వలె ఉన్న ఆతని రూపము చూచి ఆ వానరయోధులు భయపడి ఆ యా దిక్కులకు పరుగెత్తిరి. 8

మూ. తేఽతికాయం సమాసాద్య వానరా మూఢచేతసః,
శరణ్యం శరణం జగ్ముర్లక్ష్మణాగ్రజమాహవే. 9

ప్ర. అ. తే వానరాఃఆ వానరులు, అతికాయమ్=అతికాయుణ్ణి, సమాసాద్య=పొంది, మూఢచేతసఃమూఢమైన మనస్సులు కలవారై, ఆహవే=యుద్ధమునందు, శరణ్యమ్=రక్షకుడైన, లక్ష్మణాగ్రజమ్=రాముణ్ణి, శరణం జగ్ముఃశరణు పొందిరి.

తా. అతికాయుడు దగ్గరకు రాగానే ఆ వానరులు ఏమి చేయవలెనో తోచక, యుద్ధములో, శరణాగతరక్షకుడైన రాముణ్ణి శరణు జొచ్చిరి. 9

మూ. తతోఽతికాయం కాకుత్స్థో రథస్థం పర్వతోపమమ్,
దదర్శ ధన్వినం దూరాద్గర్జన్తం కాలమేఘవత్. 10

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, కాకుత్స్థఃరాముడు, రథస్థమ్=రథమునందున్నవాడు, పర్వతోపమమ్= పర్వతముతో సమానుడు, ధన్వినమ్=ధనుర్ధరుడు, కాలమేఘవత్=నల్లని మేఘమువలె, గర్జన్తమ్= గర్జించుచున్నవాడు అయిన, అతికాయమ్=అతికాయుణ్ణి, దూరాత్=దూరమునుండి, దదర్శ=చూచెను.

తా. అప్పుడు, ధనుర్ధరుడై రథముమీద ఉన్న పర్వతము వంటి దేహము గల, కాలమేఘము వలె గర్జించుచున్న ఆ అతికాయుణ్ణి రాముడు దూరమునుండి చూచెను. 10

మూ. స తం దృష్ట్వా మహాకాయం రాఘవస్తు సువిస్మితః,
వానరాన్ సాన్త్వయిత్వా చ విభీషణమువాచ హ. 11

ప్ర. అ. సః=ఆ, రాఘవస్తు=రాముడైతే, మహాకాయమ్=పెద్ద శరీరము గల, తమ్=ఆ అతికాయుణ్ణి, దృష్ట్వా=చూచి, సువిస్మితః=బాగా ఆశ్చర్యపడినవాడై, వానరాన్=వానరులను, సాన్త్వయిత్వా చ=ఓదార్చి, విభీషణమ్= విభీషణుణ్ణి గూర్చి, ఉవాచ హ=పలికెను.

తా. రాముడు పెద్ద దేహము గల ఆ అతికాయుణ్ణి చూచి, చాల ఆశ్చర్యపడుచు, వానరులకు ధైర్యము చెప్పి, విభీషణునితో ఇట్లు పలికెను. 11

మూ. కో2 సౌ పర్వతసంకాశో ధనుష్మాన్ హరిలోచనః,
యుక్తే హయసహస్రేణ విశాలే స్యన్దనే స్థితః. 12

ప్ర. అ. పర్వతసంకాశః=పర్వతముతో సమానమైనవాడూ, ధనుష్మాన్=ధనుస్సు కలవాడూ, హరిలోచనః=పచ్చని నేత్రములు కలవాడూ, హయసహస్రేణ=గుఱ్ఱములయొక్క సహస్రములచేత, యుక్తే=కట్టబడిన, విశాలే=విశాలమైన, స్యన్దనే=రథమునందు, స్థితః=ఉన్నవాడూ ఐన, అసౌ=ఇతడు, కః=ఎవడు?

తా. ధనుస్సు ధరించి, వెయ్యి గుఱ్ఱములు కట్టిన విశాలమైన రథమునందు ఉన్న, పచ్చని కళ్లు, పర్వతము వంటి దేహము గల ఇతడు ఎవడు? 12

మూ. య ఏష నిశితైః శూలైః సుతీక్ష్ణైః ప్రాసతోమరైః,
అర్చిష్మద్భిర్వృతో భాతి భూతైరివ మహేశ్వరః. 13

ప్ర. అ.యః=ఏ, ఏషః=ఇతడు, అర్చిష్మద్భిః=కాంతి గల, నిశితైః=వాడియైన, శూలైః=శూలములతోనూ, సుతీక్ష్ణైః=చాల తీక్ష్ణములైన, ప్రాసతోమరైః=ప్రాసలతోనూ, తోమరములతోనూ, వృతః=కూడినవాడై, భూతైః= భూతనులతో కూడిన, మహేశ్వరః ఇవ=మహేశ్వరుడు వలె, భాతి=ప్రకాశించుచున్నాడు.

తా. ఇతడు తన చుట్టూ ఉన్న కాంతిగల వాడియైన శూలముల తోనూ, చాల వాడియైన ప్రాసలతోనూ, తోమరములతోనూ, చుట్టూ భూతములు ఉన్న మహేశ్వరుని వలె ప్రకాశించుచున్నాడు. 13

మూ. కాలజిహ్వాప్రకాశాభిర్య ఏషో2భివిరాజతే,
ఆవృతో రథశక్తీభిర్విద్యుద్భిరివ తోయదః. 14

ప్ర. అ. యః=ఏ, ఏషః=ఇతడు, కాలజిహ్వాప్రకాశాభిః=మృత్యుదేవత

జిహ్వావంటి ప్రకాశ గల, రథశక్తీభిః= రథమునందలి శక్తులతో, ఆవృతః=కూడినవాడై, విద్యుద్భిః=మెరుపులతో కూడిన, తోయదః ఇవ=మేఘము వలె, అభివిరాజతే=ప్రకాశించుచున్నాడో.

తా. రథమునందు మృత్యుదేవత జిహ్వాల వంటి ప్రకాశ గల శక్తులు ఇతని చుట్టూ ఉండుటచే ఇతడు చుట్టూ మెరుపులు ఉన్న మేఘము వలె ప్రకాశించుచున్నాడు. 14

మూ. ధనూంషి చాస్య సజ్జాని హేమపృష్ఠాని సర్వశః,
శోభయన్తి రథశ్రేష్ఠం శక్రచాపమివామ్బరమ్. 15

ప్ర. అ.సజ్జాని=సిద్ధము చేయబడిన, హేమపృష్ఠాని=బంగారు పైభాగములు గల, ధనూంషి చ=ధనుస్సులు కూడ, అస్య=వీనియొక్క, రథశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన రథమును, శక్రచాపమ్=ఇంద్రధనుస్సు, అమ్బరమ్ ఇవ=ఆకాశమును వలె, సర్వశః=అన్ని వైపులా, శోభయన్తి=ప్రకాశింపజేయుచున్నవి.

తా. సిద్ధముగా ఉంచబడిన, బంగారము పూసిన పై భాగములు గల ధనుస్సులు ఇతని శ్రేష్ఠమైన రథమును, ఇంద్రధనుస్సు ఆకాశమును వలె అన్ని వైపుల ప్రకాశింపజేయుచున్నవి. 15

మూ. య ఏష రక్షశ్శార్దూలో రణభూమిం విరాజయన్,
అభ్యేతి రథినాం శ్రేష్ఠో రథేనాదిత్యవర్చసా. 16
ధ్వజశృఙ్గప్రతిష్ఠేన రాహుణాభివిరాజతే
సూర్యరశ్మిప్రభైర్బాణైర్దిశో దశ విరాజయన్. 17

ప్ర. అ. యః=ఏ, రక్షశ్శార్దూలః=రాక్షసశ్రేష్ఠుడూ, రథినామ్=రథికులలో, శ్రేష్ఠః=శ్రేష్ఠుడూ ఐన, ఏషః=ఇతడు, రణభూమిమ్=యుద్ధభూమిని, విరాజయన్=ప్రకాశింపచేయుచూ, ఆదిత్యవర్చసా=సూర్యునివంటి కాంతి గల, రథేన=రథముతో, అభ్యేతి=వచ్చుచున్నాడో, సూర్యరశ్మిప్రభైః=సూర్యుని కిరణాముల వంటి కాంతులు గల, బాణైః=బాణములచేత, దశ=పది, దిశః=దిక్కులను, విరాజయన్=ప్రకాశింపచేయుచూ, ధ్వజశృఙ్గప్రతిష్ఠేన=ధ్వజాగ్రమునందు ఉంచబడిన, రాహుణా=రాహువుచేత, అభివిరాజతే=ప్రకాశించుచున్నాడో.

తా. రథికులలో శ్రేష్ఠుడైన ఈ రాక్షసవీరుడు యుద్ధభూమిని ప్రకాశింపచేయుచూ, సూర్యునివంటి కాంతి గల రథముపై వచ్చుచున్నాడు. రాహుచిహ్నమును ధ్వజాగ్రమునందు నిలిపిన ఇతడు సూర్యకిరణములవంటి కాంతులు గల బాణములతో పది దిక్కులను ప్రకాశింపచేయుచున్నాడు. 17

మూ. త్రినతం మేఘసంనాదం హేమపృష్ఠమలంకృతమ్,
శతక్రతుధనుఃప్రఖ్యం ధనుశ్చాస్య విరాజతే. 18

ప్ర. అ. అస్య=వీనియొక్క, త్రినతమ్=మూడు వంపులు గలదీ, మేఘసంనాదమ్=మేఘమువంటి ధ్వని గలదీ, హేమపృష్ఠమ్=బంగారు పైభాగము కలదీ, అలంకృతమ్=అలంకరింపబడినదీ ఐన, ధనుఃధనుస్సు, శతక్రతుధనుఃప్రఖ్యమ్=ఇంద్రుని ధనుస్సుతో సమానమై, విరాజతే=ప్రకాశించుచున్నది.

తా. ఈతని బంగారు పైభాగము గల అలంకరింపబడిన, మేఘము వలె ధ్వని చేయుచున్న, మూడు వంపులున్న ధనుస్సు ఇంద్రధనుస్సు వలె ప్రకాశించుచున్నది. 18

మూ. సధ్వజః సపతాకశ్చ సానుకర్షో మహారథః,
చతుస్సాదిసమాయుక్తో మేఘస్తనితనిఃస్వనః. 19

ప్ర. అ. సధ్వజఃధ్వజముతో కూడినదీ, సపతాకశ్చ=పతాకలతో కూడినదీ, సానుకర్షఃక్రింది దూలముతో కూడినదీ, మేఘస్తనితనిఃస్వనఃమేఘముల ఉరుమువంటి ధ్వని గలదీ ఐన, మహారథఃగొప్ప రథము, చతుస్సాదిసమాయుక్తఃనలుగురు సారథులతో కూడినది.

తా. ధ్వజముతోనూ, పతాకలతోనూ అలంకరింపబడి, మంచి క్రింది దూలము గల, ఉరుముల వంటి ధ్వని గల ఈతని పెద్ద రథమునందు నలుగురు సారథు లున్నారు. 19

మూ. వింశతిర్దశ చాష్టౌ చ తూణ్యోఽస్య రథమాస్థితాః,
కార్ముకాణి చ భీమాని జ్యాశ్చ కాంచనపింగళాః. 20

ప్ర. అ. వింశతిఃఇరవై, దశ చ=పది, అష్టౌ చ=ఎనిమిది, తూణ్యఃఅంబులపొదులు, భీమాని=భయంకరమైన, కార్ముకాణి చ=ధనుస్సులూ, కాఞ్చనపిఙ్గళాఃబంగారము వలె పచ్చగా నున్న, జ్యాశ్చ=నారులు, అస్య=ఇతనియొక్క, రథమ్=రథమును, ఆస్థితాఃఅధిష్ఠించి ఉన్నవి.

తా. ఈతని రథమునందు ఇరవై, పది, ఎనిమిది అంబులపొదులూ, భయంకరములైన ధనుస్సులూ, బంగారు రంగు గల నారులూ ఉన్నవి. 20

మూ. ద్వౌ చ ఖడ్గౌ రథగతౌ ప్రదీప్తౌ పార్శ్వశోభితౌ,
చతుర్హస్తత్సరుచితౌ వ్యక్తహస్తదశాయతౌ. 21

ప్ర. అ. ప్రదీప్తౌ=ప్రకాశించుచున్నవీ, పార్శ్వశోభితౌ=పార్శ్వములందు శోభించుచున్నవీ, చతుర్హస్తత్సరుచితౌ=నాలుగు హస్తముల పొడవైన పిడితో

బిగించబడినవీ, వ్యక్తహస్తదశాయతౌ=స్పష్టముగా పది హస్తముల పొడవు గలవీ ఐన, ద్వౌ=రెండు, ఖడ్గౌ చ=ఖడ్గములు కూడా, రథగతౌ=రథమునందున్నవి.

తా. ఈతని రథముమీద పార్శ్వములందు ప్రకాశించుచున్న రెండు ఖడ్గములు తళతళలాడుచున్నవి. పూర్తిగా పది హస్తముల పొడవు గల ఈ ఖడ్గములు నాలుగు హస్తముల పొడవున్న పిడులచేత బిగించబడినవి. 21

మూ. రక్తకణ్ఠగుణో ధీరో మహాపర్వతసన్నిభః,
కాలః కాలమహావక్త్రో మేఘుస్థ ఇవ భాస్కరః. 22

ప్ర. అ. రక్తకణ్ఠగుణః= ఎఱని కంఠమునందలి త్రాడు గలవాడూ, ధీరః=ధీరుడు, మహాపర్వతసన్నిభః=పెద్ద పర్వతముతో సమానుడూ, కాలః=నల్లని వాడూ, కాలమహావక్త్రః=యమునివంటి పెద్దముఖము కలవాడూ ఐన ఇతడు, మేఘుస్థః=మేఘము పై నున్న, భాస్కరః ఇవ=సూర్యుడు వలె ఉన్నాడు.

తా. మెడలో ఎఱని త్రాడు ధరించి, పెద్ద పర్వతము వలె ఉన్న నల్లని దేహము గల యముని వంటి విశాలమైన ముఖము గల ఈ ధీరుడు మేఘము మీద నున్న సూర్యుడు వలె ఉన్నాడు. 22

మూ. కాఞ్చనాఙ్గదనద్ధాభ్యాం భుజాభ్యామేష శోభతే,
శృఙ్గాభ్యామివ తుఙ్గాభ్యాం హిమవాన్ పర్వతోత్తమః. 23

ప్ర. అ. కాఞ్చనాఙ్గదనద్ధాభ్యామ్=బంగారు బాహుపురులచేత కట్టబడిన, భుజాభ్యామ్=భుజములతో, ఏషః=ఇతడు, తుఙ్గాభ్యామ్=ఎత్తైన, శృఙ్గాభ్యామ్=శిఖరములతో, పర్వతోత్తమః=పర్వతములలో ఉత్తమమయిన, హిమవాన్ ఇవ=హిమవత్పర్వతము వలె, శోభతే=ప్రకాశించుచున్నాడు.

తా. బంగారు బాహుపురులు కట్టిన భుజములతో ఇతడు పర్వతరాజైన హిమవంతుడు ఉన్నతమైన శిఖరములతో శోభించుచున్నట్లు శోభించుచున్నాడు.

మూ. కుణ్డలాభ్యాముభాభ్యాం చ భాతి వక్త్రం సుభీషణమ్,
పునర్వస్వన్తరగతః పరిపూర్ణో నిశాకరః. 24

ప్ర. అ. సుభీషణమ్=చాల భయంకరమైన, వక్త్రమ్=ముఖము, ఉభాభ్యామ్=రెండు, కుణ్డలాభ్యామ్= కుండలములతో, పునర్వస్వన్తరగతః=పునర్వసునక్షత్రముల మధ్య నున్న, పరిపూర్ణః=పరిపూర్ణుడైన, నిశాకరః= చంద్రుడు వలె, భాతి=ప్రకాశించుచున్నది.

తా. ఈతని భయంకరమైన ముఖము రెండు కుండలములతో పునర్వసు నక్షత్రముల మధ్య నున్న పూర్ణచంద్రబింబమువలె ప్రకాశించుచున్నది. 24

మూ. ఆచక్ష్వ మే మహాబాహో త్వమేనం రాక్షసోత్తమమ్,
యం దృష్ట్వా వానరాస్సర్వే భయార్తా విద్రుతా దిశః. 25

ప్ర. అ. మహాబాహో!=గొప్ప బాహువులు కలవాడా!, యమ్=ఎవనిని, దృష్ట్వా=చూచి, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, భయార్తాః=భయముచేత పీడితులై, దిశః=దిక్కులను గూర్చి, విద్రుతాః=పారిపోయినారో, ఏనమ్=ఈ, రాక్షసోత్తమమ్=రాక్షసశ్రేష్ఠుని గూర్చి, త్వమ్=నీవు, మే=నాకు, ఆచక్ష్వ=చెప్పుము.

తా. గొప్ప బాహువులు కలవాడా! ఈ రాక్షసోత్తముడు ఎవడో నాకు చెప్పుము. ఇతన్ని చూచి వానరులందరూ భయపీడితులై దిక్కులు పట్టి పారిపోవుచున్నారు. 25

మూ. స పృష్టో రాజపుత్రేణ రామేణామితతేజసా,
ఆచచక్షే మహాతేజా రాఘవాయ విభీషణః. 26

ప్ర. అ. రాజపుత్రేణ=రాజపుత్రుడైన, అమితతేజసా=అపరిమితమైన తేజస్సు కల, రామేణ=రామునిచేత, పృష్టః= అడగబడిన, సః=ఆ, మహా తేజాః=గొప్ప తేజస్సు కల, విభీషణః=విభీషణుడు, రాఘవాయ=రామునకు, ఆచచక్షే=చెప్పెను.

తా. అపరిమితమైన తేజస్సు కల రాజకుమారుడైన రాముడు ఇట్లు ప్రశ్నించగా, గొప్ప తేజస్సు గల ఆ విభీషణుడు ఆతనికి ఇట్లు చెప్పెను. 26

మూ. దశగ్రీవో మహాతేజా రాజా వైశ్రవణానుజః,
భీమకర్మా మహోత్సాహః రావణో రాక్షసేశ్వరః. 27

ప్ర. అ. దశగ్రీవః=పది కంఠములు కలవాడూ, మహాతేజాః=గొప్ప తేజస్సు కలవాడూ, రాజా=రాజూ, వైశ్రవణానుజః=కుబేరుని తమ్ముడూ, భీమ కర్మా=భయంకరమైన పనులు కలవాడూ, మహోత్సాహః=గొప్ప ఉత్సాహము కలవాడూ ఐన, రావణః=రావణుడు, రాక్షసేశ్వరః=రాక్షసులకు ప్రభువు.

తా. పది కంఠములూ, గొప్ప తేజస్సూ గల రాజైన రావణుడు కుబేరుని తమ్ముడు. మహోత్సాహము గల అతడు చేయు పనులు భయంకరముగా ఉండును. అతడు రాక్షసుల ప్రభువు కదా! 27

మూ. తస్యాసీద్వీర్యవాన్ పుత్రో రావణప్రతిమో రణే,
వృద్ధసేవీ శ్రుతిధరః సర్వాస్త్రవిదుషాం వరః. 28

ప్ర. అ. తస్య=అతనికి, వీర్యవాన్=పరాక్రమవంతుడూ, రణే=యుద్ధ మునందు, రావణప్రతిమః=రావణునితో సమానుడూ, వృద్ధసేవీ=పెద్దలను

సేవించేవాడూ, శ్రుతిధరః=శ్రుతిని ధరించినవాడూ, సర్వాస్త్రవిదుషామ్=అన్ని అస్త్రములనూ ఎరిగిన వారిలో, వరః=శ్రేష్ఠుడూ ఐన, పుత్రః=పుత్రుడు, ఆసీత్=ఉండెను.

తా. ఆ రావణునకు పరాక్రమవంతుడైన ఒక కుమారుడున్నాడు. ఆతడు యుద్ధములో రావణునితో సమానుడు. పెద్దలను సేవించువాడు. వినిన విషయములను (లేదా వేదములను) ధరించువాడు. అస్త్రవేత్త. లందరిలోనూ శ్రేష్ఠుడు. 28

మూ. అశ్వపృష్ఠే నాగపృష్ఠే ఖడ్గే ధనుషి కర్షణే,
భేదే సాన్త్వే చ దానే చ నయే మన్త్రే చ సమ్మతః. 29

ప్ర. అ. అశ్వపృష్ఠే=గుఱ్ఱముపైనా, నాగపృష్ఠే=ఏనుగుపైనా, ఖడ్గే=ఖడ్గమునందూ, సాన్త్వే చ= సామమునందూ, దానే చ=దానమునందూ, నయే=నీతియందూ, మన్త్రే చ=ఆలోచనయందూ, సమ్మతః= గౌరవించబడినవాడు.

తా. అతడు గుఱ్ఱములను, ఏనుగులను ఎక్కుటయందూ, ఖడ్గమును, ధనుస్సును ఉపయోగించుటయందూ, సైన్యమును నడుపుటయందూ, సామ, దాన, భేదోపాయములందూ, నీతియందూ, ఆలోచనయందూ, సమర్థుడుగా గౌరవింపబడినవాడు. 29

మూ. యస్య బాహుం సమాశ్రిత్య లఙ్కా భవతి నిర్భయా,
తనయం ధాన్యమాలిన్యా అతికాయమిమం విదుః. 30

ప్ర. అ. యస్య=ఎవనియొక్క, బాహుమ్=బాహువును, సమాశ్రిత్య= ఆశ్రయించి, లఙ్కా=లంక, నిర్భయా= భయములేనిది, భవతి=అగుచున్నదో, ఇమమ్=వీనిని, ధాన్యమాలిన్యాః=ధాన్యమాలినియొక్క, తనయమ్=కుమారుడైన, అతికాయమ్=అతికాయుణ్ణిగా, విదుః=తెలుసుకొనుచున్నారు.

తా. ఇతడు ధాన్యమాలిని పుత్రుడైన అతికాయుడు. ఈతని బాహువును ఆశ్రయించుకొని లంక నిర్భయముగా నున్నది. 30

మూ. ఏతేనారాధితో బ్రహ్మా తపసా భావితాత్మనా,
అస్త్రాణి చాప్యవాప్తాని రిపవశ్చ పరాజితాః. 31

ప్ర. అ. తపసా=తపస్సుచేత, భావితాత్మనా=పవిత్రముచేయబడిన మనస్సు కల, ఏతేన=ఈతనిచేత, బ్రహ్మా=బ్రహ్మ, ఆరాధితః=పూజింపబడినాడు. అస్త్రాణి చ=అస్త్రములు కూడా, అవాప్తాని=పొందబడినని. రిపవశ్చ= శత్రువులు కూడా, పరాజితాః=ఓడింపబడిరి.

తా. తపస్సుచేత మనస్సును పవిత్రము చేసికొనిన ఇతడు బ్రహ్మను సంతోషింపజేసి అస్త్రములను పొంది, శత్రువులను ఓడించినాడు. 31

మూ. సురాసురైరవధ్యత్వం దత్తమస్మై స్వయంభువా,
ఏతచ్చ కవచం దివ్యం రథశ్చ రవిభాస్వరః. 32

ప్ర. అ. స్వయంభువా=బ్రహ్మదేవునిచేత, అస్మై=ఇతనికి, సురాసురైః=సురులచేత, అసురులచేత, అవధ్యత్వమ్= చంపబడకపోవుట, దత్తమ్=ఇవ్వబడినది. ఏతత్=ఈ, దివ్యమ్=దివ్యమైన, కవచం చ=కవచమూ, రవిభాస్వరః=సూర్యుడు వలె ప్రకాశించుచున్న, రథశ్చ=రథమూ (ఇవ్వబడినది).

తా. బ్రహ్మదేవుడు ఇతనికి సురాసురుల చేతులలో చావు లేకపోవుటనూ, దివ్యమైన ఈ కవచమునూ, సూర్యుడు వలె ప్రకాశించుచున్న ఈ రథమునూ ఇచ్చెను. 32

మూ. ఏతేన శతశో దేవా దానవాశ్చ పరాజితాః,
రక్షితాని చ రక్షాంసి యక్షాశ్చాపి నిషూదితాః. 33

ప్ర. అ. ఏతేన=ఇతనిచేత, శతశః=వందలకొలది పర్యాయములు, దేవాః=దేవతలూ, దానవాశ్చ=దానవులూ, పరాజితాః=ఓడింపబడిరి. యక్షాశ్చాపి=యక్షులు కూడా, నిషూదితాః=నశింపజేయబడినారు. రక్షాంసి=రాక్షసులు, రక్షితాని=రక్షింపబడినారు.

తా. ఇతడు అనేకపర్యాయములు దేవతలనూ, దానవులనూ ఓడించి, యక్షులను నశింపజేసి రాక్షసులను రక్షించినాడు. 33

మూ. వజ్రం విష్టంభితం యేన బాణైరిన్ద్రస్య ధీమతః,
పాశః సలిలరాజస్య యుద్ధే ప్రతిహతస్తథా.
ఏషోఽతికాయో బలవాన్ రాక్షసానామథర్షభః,
స రావణసుతో ధీమాన్ దేవదానవదర్పహా. 34, 35

ప్ర. అ. యేన=ఎవనిచేత, యుద్ధే=యుద్ధమునందు, బాణైః=బాణములచేత, ధీమతః=బుద్ధిమంతుడైన, ఇన్ద్రస్య= ఇంద్రునియొక్క, వజ్రమ్=వజ్రాయుధము, విష్టంభితమ్=స్తంభింపజేయబడినదో, తథా=మరియు, సలిలరాజస్య= వరుణునియొక్క, పాశః=పాశము, ప్రతిహతః=కొట్టివేయబడినదో, ఏషః=అట్టి ఇతడు, అతికాయః=అతికాయుడూ, బలవాన్=బలవంతుడూ, అథ=మరియు, రాక్షసానామ్=రాక్షసులలో, ఋషభః=శ్రేష్ఠుడూ ఐన, సః=అట్టి, ధీమాన్= బుద్ధిమంతుడైన, రావణసుతః=రావణకుమారుడు, దేవదానవదర్పహా=దేవతలయొక్క, దానవులయొక్క గర్వమును తొలగించినవాడు.

తా. యుద్ధములో బాణములచేత బుద్ధిమంతుడైన ఇంద్రుని వజ్రాయుధమును కదలకుండ చేసిన ఇతడు అతికాయుడు. వరుణుని పాశమును కూడా వ్యర్థమగునట్లు చేసినాడు. బలవంతుడూ, రాక్షసులలో శ్రేష్ఠుడూ, బుద్ధిమంతుడూ ఐన ఈ రావణపుత్రుడు దేవదానవుల దర్పమును అణచినాడు. 34, 35

మూ. తదస్మిన్ క్రియతాం యత్నః క్షిప్రం పురుషపుంగవ,
పురా వానరసైన్యాని క్షయం నయతి సాయకైః. 36

ప్ర. అ. పురుషపుంగవ=పురుషశ్రేష్ఠుడవైన ఓ రామా! తత్=ఆ కారణమువలన, అస్మిన్=వీని విషయమై, క్షిప్రమ్=శీఘ్రముగా, యత్నః=ప్రయత్నము, క్రియతామ్=చేయబడుగాక. వానరసైన్యాని=వానరసైన్యములను, సాయకైః=బాణములచేత, క్షయం=క్షయమును, పురా నయతి=పొందించగలడు.

తా. పురుషోత్తముడవైన రామా! అందువలన ఈతని విషయమున శీఘ్రముగా ప్రయత్నమును చేయుము. అట్లు కాకపోయినచో ఇతడు బాణములచేత వానరసైన్యములను నశింపచేయగలడు. 36

మూ. తతోఽతికాయో బలవాన్ ప్రవిశ్య హరివాహినీమ్,
విస్ఫారయామాస ధనుర్ననాద చ పునః పునః. 37

ప్ర. అ. తతః=అటుపిమ్మట, బలవాన్=బలముగల, అతికాయః=అతికాయుడు, హరివాహినీమ్=వానరసేనను, ప్రవిశ్య=ప్రవేశించి, ధనుః=ధనస్సును, విస్ఫారయామాస=చరచెను. పునః పునః=మాటిమాటికి, ననాద చ=ధ్వనిచేసెను కూడ.

తా. పిమ్మట బలశాలియైన అతికాయుడు వానరసైన్యములో ప్రవేశించి ధనస్సు చరచుచు మాటిమాటికి అరచెను. 37

మూ. తం భీమవపుషం దృష్ట్వా రథస్థం రథినాం వరమ్,
అభ్యపేతుర్మహాత్మానః ప్రధానా యే వనౌకసః. 38

ప్ర. అ. రథస్థమ్=రథమునందున్న, రథినామ్=రథికులలో, వరమ్=శ్రేష్ఠుడైన, భీమవపుషమ్=భయంకరమైన శరీరము గల, తమ్=ఆతనిని, దృష్ట్వా=చూచి, ప్రధానాః=ప్రధానులైన, మహాత్మానః=మహాత్ములైన, యే=ఏ, వనౌకసః=వానరులు గలరో వారు, అభ్యపేతుః=ఎదురుగా వెళ్లిరి.

తా. భయంకరమైన దేహము గల, రథము నధిష్ఠించి ఉన్న, రథికులలో శ్రేష్ఠుడైన ఆతనిని చూచి ప్రధానులైన మహాత్ములైన వానరులు ఎదిరించిరి. 38

మూ. కుముదో ద్వివిదో మైన్దో నీలః శరభ ఏవ చ,
పాదపైర్గిరిశృఙ్గైశ్చ యుగపత్సమభిద్రవన్. 39

ప్ర. అ. కుముదః=కుముదుడు, ద్వివిదః=ద్వివిదుడు, మైన్దః=మైందుడు, నీలః=నీలుడు, శరభః ఏవ చ= శరభుడు, పాదపైః=వృక్షములతోను, గిరిశృఙ్గైః చ=పర్వతశిఖరములతోను, యుగపత్=ఒక్కమాటుగా, సమభిద్రవన్= పరుగెత్తి వెళ్లిరి.

తా. కుముదుడు, ద్వివిదుడు, మైందుడు, నీలుడు, శరభుడు వృక్షములను, పర్వతశిఖరములను గ్రహించి ఒక్క మారుగా ఆతనిని ఎదిరించుటకై శీఘ్రముగా వెళ్లిరి. 39

మూ. తేషాం వృక్షాంశ్చ శైలాంశ్చ శరైః కనకభూషణైః,
అతికాయో మహాతేజాశ్చిచ్ఛేదాస్త్రవిదాం వరః. 40

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, అస్త్రవిదామ్=అస్త్రవేత్తలలో, వరః=శ్రేష్ఠుడైన, అతికాయః= అతికాయుడు, కనకభూషణైః=బంగారము అలంకారముగా గల, శరైః=బాణములచేత, తేషామ్=వాళ్లయొక్క, వృక్షాన్ చ=వృక్షములను, శైలాన్ చ=పర్వతములను, చిచ్ఛేద=ఛేదించెను.

తా. గొప్ప తేజస్సు కలవాడు, అస్త్రములు తెలిసినవారిలో శ్రేష్ఠుడూ అయిన అతికాయుడు వాళ్లు ప్రయోగించిన వృక్షములను, పర్వతశిఖరములను బంగారముచేత అలంకరించబడిన బాణాలతో నరికివేసెను. 40

మూ. తాంశ్చైవ సర్వాన్ స హరీన్ శరైః సర్వాయసైర్బలీ,
వివ్యాధాభిముఖాన్ సంఖ్యే భీమకాయో విశారదః. 41

ప్ర. అ. బలీ=బలవంతుడైన, భీమకాయః=భయంకరమైన శరీరముగల, విశారదః=నేర్పుగల, సః=అతడు, సంఖ్యే= యుద్ధమునందు, అభిముఖాన్=తనకు ఎదురుగా ఉన్న, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, హరీన్=వానరులను, సర్వాయసైః=పూర్తిగా ఇనుముతో చేయబడిన, శరైః=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. బలవంతుడు, పెద్ద దేహము గలవాడు, నేర్పుగలవాడు అయిన ఆ అతికాయుడు యుద్ధమునందు తన ఎదుట ఉన్న ఆ వానరులను అందరినీ పూర్తిగా ఇనుముతో చేసిన బాణాలతో కొట్టెను. 41

మూ. తేఽర్దితా బాణవర్షేణ భిన్నగాత్రాః పరాజితాః,
న శేకురతికాయస్య ప్రతికర్తుం మహాహవే. 42

ప్ర. అ. మహాహవే=మహాయుద్ధమునందు, అతికాయస్య=అతికాయు

నియొక్క, బాణవర్షేణ=బాణవర్షముచేత, అర్దితాః=పీడించబడిన, భిన్నగాత్రాః=బ్రద్దలుకొట్టబడిన శరీరములు గల, తే=వాళ్లు, పరాజితాః=ఓడింపబడినవారై, ప్రతికర్తుమ్=ప్రతిక్రియ చేయుటకు, న శేకుఃసమర్థులు కాలేదు.

తా. ఆ మహాయుద్ధమునందు అతికాయుని బాణవర్షముచేత పీడితులై, శరీరములు బ్రద్దలైపోగా ఓడిపోయిన ఆ వానరులు ఏమీ చేయజాలక పోయిరి.

మూ. తత్సైన్యం హరివీరాణాం త్రాసయామాస రాక్షసః,
మృగయూథమివ క్రుద్ధో హరిర్యౌవనదర్పితః. 43

ప్ర. అ. యౌవనదర్పితఃయౌవనముచేత గర్వించిన, రాక్షసఃరాక్షసుడు, క్రుద్ధఃకోపించిన, హరిఃసింహము, మృగయూథమివలేళ్ల గుంపునువలె, హరివీరాణామ్=వానరవీరులయొక్క, తత్=ఆ, సైన్యమ్=సైన్యమును, త్రాసయామాస=భయపెట్టెను.

తా. యౌవనముచేత గర్వించి ఉన్న ఆ రాక్షసుడు, కోపించిన సింహము లేళ్ల గుంపును వలె ఆ వానరవీరులయొక్క సైన్యమును భయపెట్టెను. 43

మూ. స రాక్షసేన్ద్రో హరియూథమధ్యే
నాయుధ్యమానం నిజఘాన కంచిత్,
ఉత్పత్య రామం సధనుఃకలాపీ
స గర్వితం వాక్యమిదం బభాషే. 44

ప్ర. అ. సఃఆ, రాక్షసేన్ద్రఃరాక్షసనాయకుడు, హరియూథమధ్యేవానరుల యూథము మధ్యయందు, అయుధ్యమానమ్=యుద్ధముచేయనివానిని, కంచిత్=ఎవనినీ, న నిజఘాన=కొట్టలేదు. సధనుఃకలాపీ=ధనస్సుతోను అంబులపొదితోను కూడిన, సఃఅతడు, ఉత్పత్య=శీఘ్రముగా వెళ్లి, రామమ్=రాముణ్ణిగూర్చి, గర్వితమ్= గర్వముతో కూడిన, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యమును, బభాషే=పలికెను.

తా. ఆ రాక్షసవీరుడు వానరసైన్యములో యుద్ధము చేయని వానిని ఎవ్వనిని కొట్టలేదు. ధనస్సు, అంబులపొది ధరించి ఉన్న అతడు శీఘ్రముగా రాముని సమీపమునకు వెళ్లి గర్వమును ప్రకటించు మాటలు ఇట్లు పలికెను.

మూ. రథే స్థితోఽహం శరచాపపాణి
ర్న ప్రాకృతం కంచన యోధయామి,
యస్యాస్తి శక్తిర్వ్యవసాయయుక్తో
దదాతు మే శీఘ్రమిహాద్య యుద్ధమ్. 45

ప్ర. అ. అహమ్=నేను, శరచాపపాణిః=బాణములు ధనస్సు హస్తము నందు కలవాడనై, రథే=రథమునందు, స్థితః=ఉన్నాను. ప్రాకృతమ్=సామాన్యుణ్ణి, కంచన=ఎవణ్ణీ, న యోధయామి=యుద్ధము చేయించను. యస్య= ఎవనికి, శక్తిః=శక్తి, అస్తి=ఉన్నదో, వ్యవసాయయుక్తః=ప్రయత్నముతో కూడిన అట్టి వాడు, అద్య=ఇప్పుడు, ఇహ= ఇక్కడ, శీఘ్రమ్=శీఘ్రముగా, మే=నాకు, యుద్ధమ్=యుద్ధమును, దదాతు=ఇచ్చుగాక.

తా. "నేను ధనుర్బాణములను ధరించి ఈ రథముమీద ఉన్నాను. సామాన్యునితో ఎవ్వనితోనూ యుద్ధము చేయను ఎవనికైన శక్తీ, ఉత్సాహమూ ఉన్నచో అతడు శీఘ్రముగా ఇప్పుడే ఇక్కడికి వచ్చి నాతో యుద్ధము చేయవచ్చును."

మూ. తత్తస్య వాక్యం బ్రువతో నిశమ్య
చుకోప సౌమిత్రిరమిత్రహన్తా,
అమృష్యమాణశ్చ సముత్పపాత
జగ్రాహ చాపం చ తతః స్మయిత్వా. 46

ప్ర. అ. బ్రువతః=అట్లు పలుకుచున్న, తస్య=వానియొక్క, తత్ వాక్యమ్=ఆ వాక్యమును, నిశమ్య=విని, అమిత్రహన్తా=శత్రువులకు సంహారకుడైన, సౌమిత్రిః=లక్ష్మణుడు, చుకోప=కోపించెను. తతః=అటుపిమ్మట, స్మయిత్వా=చిరునవ్వు నవ్వి, అమృష్యమాణః=సహించనివాడై, సముత్పపాత=శీఘ్రముగా లేచెను. చాపమ్=ధనస్సును, జగ్రాహ=గ్రహించెను.

తా. శత్రుసంహారకుడైన లక్ష్మణునకు ఆతని మాటలు వినగానే కోపము కలిగెను. ఆతడు ఆ మాటలు సహించక శీఘ్రముగా ముందుకు వచ్చి, చిరునవ్వు నవ్వి ధనస్సును గ్రహించెను. 46

మూ. క్రుద్ధః సౌమిత్రిరుత్పత్య తూణాదాక్షిప్య సాయకమ్,
పురస్తాదతికాయస్య విచకర్ష మహద్ధనుః. 47

ప్ర. అ. క్రుద్ధః=కోపించిన, సౌమిత్రిః=లక్ష్మణుడు, ఉత్పత్య=శీఘ్రముగా వచ్చి, తూణాత్=అంబులపొదినుండి, సాయకమ్=బాణమును, ఆక్షిప్య=లాగి, అతికాయస్య=అతికాయునియొక్క, పురస్తాత్=ఎదుట, మహత్=గొప్ప, ధనుః=ధనస్సును, చకర్ష=లాగెను. 47

తా. కోపించిన ఆ లక్ష్మణుడు శీఘ్రముగా ముందుకు వచ్చి, అంబుల పొదినుండి బాణమును పైకి తీసి, అతికాయుని ఎదుట తన గొప్ప ధనస్సును చరచెను. 47

మూ. పూరయన్ స మహీం సర్వామాకాశం సాగరం దిశః,
జ్యాశబ్దో లక్ష్మణస్యోగ్రస్త్రాసయన్ రజనీచరాన్. 48

ప్ర. అ. లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, సః=ఆ, జ్యాశబ్దః=టంకారధ్వని, సర్వామ్=సమస్తమైన, మహీమ్= భూమిని, ఆకాశమ్=ఆకాశమును, సాగరమ్=సముద్రమును, దిశః=దిక్కులను, పూరయన్=నింపుచు, రజనీచరాన్= రాక్షసులను, త్రాసయన్=భయపెట్టుచు, ఉగ్రః=ఉగ్రముగా (ఉండెను).

తా. లక్ష్మణుడు చేసిన ఆ టంకారధ్వని భూమినంతను, ఆకాశమును, సముద్రమును, దిక్కులను నింపుచు, భయంకరమై రాక్షసులకు భయము కలిగించెను. 48

మూ. సౌమిత్రేశ్చాపనిర్ఘోషం శ్రుత్వా ప్రతిభయం తదా,
విసిష్మియే మహాతేజా రాక్షసేన్ద్రాత్మజో బలీ. 49

ప్ర. అ. తదా=అప్పుడు, బలీ=బలవంతుడైన, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రాక్షసేన్ద్రాత్మజః=అతికాయుడు, ప్రతిభయమ్=భయంకరమైన, సౌమిత్రేః=లక్ష్మణునియొక్క, చాపనిర్ఘోషమ్=ధనస్సుయొక్క ధ్వనిని, శ్రుత్వా=విని, విసిష్మియే=ఆశ్చర్యపడెను.

తా. గొప్ప తేజస్సూ, బలమూ గల అతికాయుడు లక్ష్మణుడు చేసిన భయంకరమైన ధనుష్టంకారమును విని ఆశ్చర్యము చెందెను. 49

మూ. తదాతికాయః కుపితో దృష్ట్వా లక్ష్మణముత్థితమ్,
ఆదాయ నిశితం బాణమిదం వచనమబ్రవీత్. 50

ప్ర. అ. తదా=అప్పుడు, ఉత్థితమ్=లేచిన (యుద్ధానికై నిలచిన), లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, దృష్ట్వా=చూచి, అతికాయః=అతికాయుడు, కుపితః=కోపించినవాడై, నిశితమ్=వాడియైన, బాణమ్=బాణమును, ఆదాయ=గ్రహించి, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. యుద్ధానికై తన ఎదుట నిలచిన లక్ష్మణుని చూచి, అతికాయుడు; కోపించి వాడియైన బాణమును తీసి ఇట్లు పలికెను. 50

మూ. బాలస్త్వమసి సౌమిత్రే విక్రమేష్వవిచక్షణః,
గచ్ఛ కిం కాలసంకాశం మాం యోధయతుమిచ్ఛసి. 51

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! త్వమ్=నీవు, విక్రమేషు=పరాక్రమములయందు, అవిచక్షణః=నేర్పు లేనివాడవు, అసి=అయి ఉన్నావు. బాలః=చిన్నవాడవు. గచ్ఛ=వెళ్లుము. కాలసంకాశమ్=యమునితో సమానుడనైన,

మామ్= నన్ను, యోధయితుమ్=యుద్ధముచేయించుటకు, కిమ్=ఎందువలన, ఇచ్ఛసి=కోరుచున్నావు?

తా. లక్ష్మణా! నీవు చిన్నవాడవు; పరాక్రమములయందు నేర్పు లేనివాడవు; యమునివంటి నాతో యుద్ధము ఎందుకు చేసెదవు? వెళ్లుము.

మూ. న హి మద్బాహుసృష్టానాం బాణానాం హిమవానపి,
సోఢుముత్సహతే వేగమన్తరిక్షమథో మహీ. 52

ప్ర. అ. మద్బాహుసృష్టానామ్=నా బాహువులచేత విడవబడిన, బాణానామ్=బాణములయొక్క, వేగమ్= వేగమును, హిమవానపి=హిమవత్పర్వతము కూడ, సోఢుమ్=సహించుటకు, న ఉత్సహతే హి=సమర్థము కాదు కదా. అన్తరిక్షమ్=ఆకాశము, అథో=మరియు, మహీ=భూమీ (సమర్థములు కావు).

తా. నా చేతులతో విడచిన బాణముల వేగమును హిమవత్పర్వతము గాని, ఆకాశము గాని, భూమి గాని సహింపజాలవు కదా? 52

మూ. సుఖప్రసుప్తం కాలాగ్నిం విబోధయితుమిచ్ఛసి,
న్యస్య చాపం నివర్తస్వ మా ప్రాణాన్ జహి మద్గతః. 53

ప్ర. అ. సుఖప్రసుప్తమ్=సుఖముగా నిద్రించుచున్న, కాలాగ్నిమ్=ప్రళయకాలాగ్నిని, విబోధయితుమ్= లేపుటకు, ఇచ్ఛసి=కోరుచున్నావు. చాపమ్=ధనస్సును, న్యస్య=ఉంచి, నివర్తస్వ=వెనుకకు మరలుము. మద్గతః= నన్ను చేరినవాడవై, ప్రాణాన్=ప్రాణములను, మా జహి=చంపకుము.

తా. సుఖముగా అణగి ఉన్న ప్రలయకాలాగ్నిని రగుల్కొలుపవలె నని కోరుచున్నావు. ధనస్సును అక్కడ విడచి వెనుకకు వెళ్లుము. నన్ను ఎదిరించి ప్రాణాలు కోల్పోకుము. 53

మూ. అథవా త్వం ప్రతిస్తబ్ధో న నివర్తితుమిచ్ఛసి,
తిష్ఠ ప్రాణాన్ పరిత్యజ్య గమిష్యసి యమక్షయమ్ . 54

ప్ర. అ. అథవా=అట్లు కాక, త్వమ్=నీవు, ప్రతిస్తబ్ధః=మొండిపట్టు కలవాడవై, నివర్తితుమ్=మరలుటకు, న ఇచ్ఛసి=ఇచ్ఛయించకపోయినచో, తిష్ఠ=నిలువుము. ప్రాణాన్=ప్రాణములను, పరిత్యజ్య=విడచి, యమక్షయమ్= యముని గృహమును గూర్చి, గమిష్యసి=వెళ్లగలవు.

తా. అట్లు కాక మొండితనము వహించి వెనుకకు వెళ్లుటకు ఇష్టపడనిచో నిలబడుము. ప్రాణాలు విడచి యమలోకమునకు వెళ్లగలవు. 54

మూ. పశ్య మే నిశితాన్ బాణాన్ రిపుదర్పనిషూదనాన్,
ఈశ్వరాయుధసంకాశాంస్తప్తకాఞ్చనభూషణాన్. 55

ప్ర. అ. మే=నాయొక్క, రిపుదర్పనిషూదనాన్=శత్రువుల గర్వమును తొలగించు, ఈశ్వరాయుధసంకాశాన్=ఈశ్వరుని ఆయుధములతో సమానము లైన, తప్తకాఞ్చనభూషణాన్=పరిశుద్ధమైన బంగారము అలంకారముగా గల, నిశితాన్=వాడియైన, బాణాన్=బాణములను, పశ్య=చూడుము.

తా. శత్రువుల గర్వమును అణచేవీ, పరమేశ్వరుని ఆయుధములతో సమానములూ, శుద్ధమైన బంగారముచేత అలంకరింపబడినవీ అయిన వాడియైన నా బాణములను చూడుము. 55

మూ. ఏష తే సర్పసంకాశో బాణః పాస్యతి శోణితమ్,
మృగరాజ ఇవ క్రుద్ధో నాగరాజస్య శోణితమ్, 56
ఇత్యేవముక్త్వా సంక్రుద్ధః శరం ధనుషి సందధే.

ప్ర. అ. సర్పసంకాశః=సర్పముతో సమానమైన, ఏషః బాణః=ఈ బాణము, క్రుద్ధః=కోపించిన, మృగరాజః=సింహము, నాగరాజస్య=గజరాజము యొక్క, శోణితమ్=ఇవ=రక్తమును వలె, తే=నీయొక్క, శోణితమ్= రక్తమును, పాస్యతి=త్రాగగలదు. ఇత్యేవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, సంక్రుద్ధః=కోపించినవాడై, శరమ్=బాణమును, ధనుషి=ధనస్సునందు, సందధే=సంధించెను.

తా. సర్పమువంటి ఈ బాణము, కోపించిన సింహము ఏనుగు రక్తమును త్రాగి నట్లు నీ రక్తమును త్రాగగలదు. ఇట్లు పలికి కోపావిష్టుడై ధనస్సుపై బాణము సంధించెను. 56

మూ. శ్రుత్వాతికాయస్య వచః పరోషం
సగర్వితం సంయతి రాజపుత్రః,
స సంచుకోపాతిబలో మనస్వీ
ఉవాచ వాక్యం చ తతో బృహచ్ఛ్రీః. 57

ప్ర. అ.రాజపుత్రః=లక్ష్మణుడు, సంయతి=యుద్ధమునందు, అతికాయస్య=అతికాయునియొక్క, సరోషమ్=రోషముతో కూడిన, సగర్వితమ్=గర్వముతో కూడిన, వచః=వాక్యమును, శ్రుత్వా=విని, సంచుకోప=కోపించెను. అతిబలః=గొప్ప బలము గలవాడు, మనస్వీ=ఉత్తమమైన మనస్సు కలవాడు, బృహచ్ఛ్రీః=గొప్ప శోభ కలవాడూ అయిన, సః=ఆ లక్ష్మణుడు, తతః=అటు పిమ్మట, వాక్యమ్=వాక్యమును, ఉవాచ చ=పలికెను కూడ.

తా. యుద్ధరంగములో రోషముతోను, గర్వముతోను నిండిన అతికాయుని

మాటలు విని లక్ష్మణుడు కోపించెను. గొప్ప బలము, ఉత్తమమైన మనస్సు, అధికమైన శోభా గల ఆ లక్ష్మణుడు ఇట్లు పలికెను. 57

మూ. న వాక్యమాత్రేణ భవాన్ ప్రధానో
న కత్థనాత్సత్పురుషా భవన్తి,
మయి స్థితే ధన్విని బాణపాణౌ
నిదర్శయస్వాత్మబలం దురాత్మన్. 58

ప్ర. అ. దురాత్మన్=ఓ! దురాత్ముడా! భవాన్=నీవు, వాక్యమాత్రేణ= కేవలము మాటలచేత, ప్రధానః= ప్రధానుడవు, న=కావు. కత్థనాత్=బడాయి చెప్పుకొనుట వలన, సత్పురుషాః=సత్పురుషులు, న భవన్తి=కారు. ధన్వినీ= ధనుర్ధరుడనైన, బాణపాణౌ=బాణము హస్తమునందు గల, స్థితే=నిలచి ఉన్న, మయి=నాయందు, ఆత్మబలమ్= నీ బలమును, నిదర్శయస్వ=చూపుము.

తా. ఓ! దురాత్ముడా! మాటలు చెప్పినంతమాత్రమున నీవు గొప్పవాడవు కాజాలవు. బడాయి చెప్పుకొనినంతమాత్రాన ఎవరూ ఉత్తమపురుషులు కారు. ఇదిగో ధనుర్బాణములు ధరించి నిలచి ఉన్నాను; నామీద నీ బలము చూపుము.

మూ. కర్మణా సూచయాత్మానం న వికత్థితుమర్హసి,
పౌరుషేణ తు యో యుక్తః స తు శూర ఇతి స్మృతః. 59

ప్ర. అ. కర్మణా=పనిచేత, ఆత్మానమ్=తనను, సూచయ=తెలుపుము. వికత్థితుమ్=బడాయి చెప్పుటకు, న అర్హసి= తగవు. యః=ఎవడు, పౌరుషేణ= పౌరుషముతో, యుక్తః=కూడినవాడో, సః=అతడే, శూరః ఇతి=శూరుడు అని, స్మృతః=చెప్పబడినాడు.

తా. పని చేసి నీ గొప్పతనమును చూపించుము. బడాయి చెప్పుకొనకుము. పౌరుష మున్నవానినే శూరు డని అందురు. 59

మూ. సర్వాయుధసమాయుక్తో ధన్వీ త్వం రథమాస్థితః,
శరైర్వా యది వాప్యస్త్రైర్దర్శయస్వ పరాక్రమమ్. 60

ప్ర. అ. త్వమ్=నీవు, ధన్వీ=ధనస్సు కలవాడవై, సర్వాయుధస మాయుక్తః=సమస్తమైన ఆయుధములతో కూడినవాడవై, రథమ్=రథమును, ఆస్థితః=అధిష్ఠించి ఉన్నావు. శరైః వా=బాణములచేత గాని, యది వాపి=లేక, అస్త్రైః=అస్త్రములచేత గాని, పరాక్రమమ్=పరాక్రమమును, దర్శయస్వ=చూపుము.

తా. నీవు ధనుర్ధరుడవై అన్ని ఆయుధములతో రథముమీద ఉన్నావు. బాణాల చేత గాని, అస్త్రాలచేత గాని పరాక్రమమును చూపుము. 60

మూ. తతః శిరస్తే నిశితైః పాతయిష్యామ్యహం శరైః,
మారుతః కాలసంపక్వం వృన్తాత్తాలఫలం యథా. 61

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అహమ్=నేను, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, తే శిరః=నీ శిరస్సును, మారుతః=గాలి, కాలసంపక్వమ్=కాలముచేత పక్వమైన, తాలఫలమ్=తాటిపండును, వృన్తాత్ యథా=తొడిమినుండి వలె, పాతయిష్యామి=పడగొట్టెదను.

తా. అటుపిమ్మట నేను, వాడియైన బాణాలతో, గాలి తగిన కాలమునందు పక్వమైన తాటిపండును తొడిమినుండి పడ గొట్టినట్లు నీ తల పడగొట్టెదను. 61

మూ. అద్య తే మామకా బాణాస్తప్తకాఞ్చనభూషణాః,
పాస్యన్తి రుధిరం గాత్రాద్బాణశల్యాన్తరోత్థితమ్. 62

ప్ర. అ. అద్య=ఇప్పుడు, తప్తకాఞ్చనభూషణాః=పరిశుద్ధమైన బంగారము అలంకారముగా గల, మామకాః= నా సంబంధమైన, బాణాః=బాణములు, తే గాత్రాత్=నీ శరీరమునుండి, బాణశల్యాన్తరోత్థితమ్=బాణముల ములుకుల మధ్యనుండి బయల్వెడలిన, రుధిరమ్=రక్తమును, పాస్యన్తి=త్రాగగలవు.

తా. ఇప్పుడు, శుద్ధమైన బంగారము అలంకారముగా గల నా బాణములు నీ శరీరమునుండి, బాణముల ములుకుల మధ్యనుండి పైకి వచ్చుచున్న రక్తమును త్రాగగలవు. 62

మూ. బాలోఽయమితి విజ్ఞాయ న చావజ్ఞాతుమర్హసి,
బాలో వా యది వా వృద్ధో మృత్యుం జానీహి సంయుగే. 63
బాలేన విష్ణునా లోకాస్త్రయః క్రాన్తాస్త్రివిక్రమైః.

ప్ర. అ. అయమ్=ఇతడు, బాలః=బాలుడు, ఇతి=అని, విజ్ఞాయ=తలచి, అవజ్ఞాతుమ్=అనాదరము చేయుటకు, న చ అర్హసి=తగవు. బాలో వా=బాలుడనైనా, వృద్ధో వా=వృద్ధుడనైనా, సంయుగే=యుద్ధమునందు, మృత్యుమ్=మృత్యువునుగా, జానీహి=తెలిసికొనుము. బాలేన=బాలుడైన, విష్ణునా=విష్ణువుచేత, త్రివిక్రమైః= మూడు అడుగులచేత, త్రయః=మూడు, లోకాః=లోకములు, క్రాన్తాః=ఆక్రమించబడినవి.

తా. ఇతడు చిన్నవాడే కదా అని నన్ను తేలికగా చూడకుము. నేను బాలుడనైనా, వృద్ధుడనైనా యుద్ధములో నీ పాలిటి మృత్యుదేవతను. బాలుడైనా విష్ణువు మూడు అడుగులచేత మూడులోకాలను ఆక్రమించినాడు కదా. 63

మూ. లక్ష్మణస్య వచః శ్రుత్వా హేతుమత్పరమార్థవత్, 64
అతికాయః ప్రచుక్రోధ బాణం చోత్తమమాదదే.

ప్ర. అ. లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, హేతుమత్=హేతువులు కలది, పరమార్థవత్=ఉత్తమమైన అర్థము కలది అయిన, వచః=వచనమును, శ్రుత్వా=విని, అతికాయః=అతికాయుడు, ప్రచుక్రోధ=చాల కోపించెను. ఉత్తమమ్= ఉత్తమమైన, బాణమ్=బాణమును, ఆదదే చ=గ్రహించెను.

తా. హేతుబద్ధమూ, ఉత్తమమైన అర్థము కలదీ అయిన లక్ష్మణుని మాట విని అతికాయుడు చాల కోపించి ఉత్తమమైన బాణమును గ్రహించెను.

మూ. తతో విద్యాధరా భూతా దేవా దైత్యా మహర్షయః, 65
గుహ్యకాశ్చ మహాత్మానస్తద్యుద్ధం దదృశుస్తదా.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విద్యాధరాః=విద్యాధరులు, భూతాః=భూతములు, దేవాః=దేవతలు, దైత్యాః=దైత్యులు, మహర్షయః=మహర్షులు, మహాత్మానః=మహాత్ములైన, గుహ్యకాః చ=యక్షులు, తదా=అప్పుడు, తత్= ఆ, యుద్ధమ్=యుద్ధమును, దదృశుః=చూచిరి.

తా. అప్పుడు మహాత్ములైన విద్యాధరులు, భూతములు, దేవతలు, దైత్యులు, మహర్షులు, యక్షులు వచ్చి ఆ యుద్ధమును చూచిరి. 65

మూ. తతోఽతికాయః కుపితశ్చాపమారోప్య సాయకమ్, 66
లక్ష్మణాయ ప్రచిక్షేప సంక్షిపన్నివ చామ్బరమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అతికాయః=అతికాయుడు, కుపితః=కోపించినవాడై, సాయకమ్=బాణమును, చాపమ్=ధనస్సును, ఆరోప్య=ఆరోపింపచేసి, అమ్బరమ్=ఆకాశమును, సంక్షిపన్ ఇవ=కుదించుచున్నాడా అన్నట్లు (శీఘ్రముగా), లక్ష్మణాయ=లక్ష్మణునకు, ప్రచిక్షేప=విసిరెను.

తా. పిమ్మట అతికాయుడు కోపముతో బాణమును ధనస్సుమీద సంధించి, ఆకాశమును (దూరమును) కుదించుచున్నాడా అన్నట్లు (వేగముగా) దానిని లక్ష్మణుని మీదికి ప్రయోగించెను. 66

మూ. తమాపతన్తం నిశితం శరమాశీవిషోపమమ్, 67
అర్ధచన్ద్రేణ చిచ్ఛేద లక్ష్మణః పరవీరహా.

ప్ర. అ. పరవీరహా=శత్రువీరులను సంహరించు, లక్ష్మణః=లక్ష్మణుడు, ఆపతన్తమ్=వచ్చి మీద పడుచున్న, ఆశీవిషోపమమ్=సర్పముతో సమానమైన, నిశి

తమ్=వాడియైన, తం శరమ్=ఆ బాణమును, అర్ధచన్ద్రేణ= అర్ధచన్ద్రిబాణముచేత, చిచ్ఛేద=ఛేదించెను.

తా. శత్రువీరసంహారకుడైన లక్ష్మణుడు వచ్చి మీద పడుచున్న, సర్పము వలె ఉన్న, ఆ వాడియైన బాణమును అర్ధచంద్రబాణముచేత ఛేదించెను. 67

మూ. తం నికృత్తం శరం దృష్ట్వా కృత్తభోగమివోరగమ్, 68
అతికాయో భృశం క్రుద్ధః పఞ్చ బాణాన్ సమాదధే.

ప్ర. అ. అతికాయః=అతికాయుడు, కృత్తభోగమ్=ఛేదించబడిన శరీరము గల, ఉరగమ్ ఇవ=సర్పమువలె ఉన్న, నికృత్తమ్=ఛేదించబడిన, తం శరమ్=ఆ బాణమును, దృష్ట్వా=చూచి, భృశమ్=మిక్కిలి, క్రుద్ధః= కోపించినవాడై, పఞ్చ=ఐదు, బాణాన్=బాణములను, సమాదధే=సంధించెను.

తా. ఆ విధముగా ఖండింపబడిన, దేహము తెగిన సర్పము వలె పడిపోయిన ఆ బాణమును చూచి అతికాయుడు చాల కోపించి ఐదు బాణములు సంధించెను. 68

మూ. తాన్ శరాన్ సంప్రచిక్షేప లక్ష్మణాయ నిశాచరః, 69
తావప్రాప్తాన్ శితైర్బాణైశ్చిచ్ఛేద భరతానుజః.

ప్ర. అ. నిశాచరః=ఆ రాక్షసుడు, తాన్ శరాన్=ఆ బాణములను, లక్ష్మణాయ=లక్ష్మణునికొరకు, సంప్రచిక్షేప=విసిరెను. భరతానుజః=లక్ష్మణుడు, తాన్=వాటిని, అప్రాప్తాన్=తనను చేరనివాటినే, శితైః=వాడియైన, బాణైః=బాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను.

తా. ఆ రాక్షసుడు ఆ బాణములను లక్ష్మణుని మీద ప్రయోగించెను. లక్ష్మణుడు ఆ బాణములు తనమీదకు రాక పూర్వమే వాటిని వాడియైన బాణాలచేత భేదించెను. 69

మూ. స తాన్ ఛిత్త్వా శితై ర్బాణై ర్లక్ష్మణః పరవీరహా, 70
ఆదదే విశితం బాణం జ్వలన్తమివ తేజసా.

ప్ర. అ. పరవీరహా=శత్రువీరులను సంహరించిన, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, తాన్=ఆ బాణములను, శితైః= వాడియైన, బాణైః=బాణములచేత, ఛిత్త్వా=ఛేదించి, తేజసా=తేజస్సుతో, జ్వలన్తమివ=మండుచున్నదా అన్నట్లున్న, విశితమ్=వాడియైన, బాణమ్=బాణమును, ఆదదే=గ్రహించెను.

తా. శత్రువీరులను సంహరించు లక్ష్మణుడు వాడియైన బాణాలచేత ఆ బాణాలను ఛేదించి, తేజస్సుతో మండుచున్నదా అన్నట్లున్న వాడియైన

బాణమును గ్రహించెను. 70

మూ. తమాదాయ ధనుఃశ్రేష్ఠే యోజయామాస లక్ష్మణః, 71
విచకర్ష చ వేగేన విససర్జ చ సాయకమ్.

ప్ర. అ. లక్ష్మణఃలక్ష్మణుడు,తం సాయకమ్=ఆ బాణమును,ఆదాయ=గ్రహించి, ధనుఃశ్రేష్ఠే=శ్రేష్ఠమైన ధనస్సునందు, యోజయామాస=కూర్చెను. వేగేన=వేగముతో, విచకర్ష చ=లాగెను. విససర్జ చ=విడచెను.

తా. లక్ష్మణుడు ఆ బాణమును గ్రహించి, శ్రేష్ఠమైన ధనస్సుమీద సంధించి, వేగముగా లాగి, విడచెను. 71

మూ. పూర్ణాయతవిసృష్టేన శరేణ నతపర్వణా, 72
లలాటే రాక్షసశ్రేష్ఠమాజఘాన స వీర్యవాన్.

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సఃలక్ష్మణుడు, పూర్ణాయతవిసృష్టేన=పూర్తిగా లాగి విడువబడిన, నతపర్వణా=వంగిన కణుపులు గల, శరేణ=బాణముచేత, రాక్షసశ్రేష్ఠమ్=ఆ రాక్షసశ్రేష్ఠుణ్ణి, లలాటే= లలాటమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. పరాక్రమవంతుడైన ఆ లక్ష్మణుడు పూర్తిగా లాగిన, వంగిన కణుపులు గల బాణముతో ఆ రాక్షసశ్రేష్ఠుని లలాటముమీద కొట్టెను. 72

మూ. స లలాటే శరో మగ్నస్తస్య భీమస్య రక్షసః, 73
దదృశే శోణితేనాక్తః పన్నగేన్ద్రో ఇవాచలే.

ప్ర. అ. భీమస్య=భయంకరుడైన, తస్య రక్షసఃఆ రాక్షసునియొక్క, లలాటే=లలాటమునందు, మగ్నఃదిగిన, శోణితేన=రక్తముచేత, అక్తఃతడపబడిన, సఃఆ, శరఃబాణము, అచలే=పర్వతమునందు, పన్నగేన్ద్రోఃఇవ=మహాసర్పము వలె, దదృశే=చూడబడెను.

తా. భయంకరుడైన ఆ రాక్షసుని లలాటముమీద లోతుగా దిగిపోయిన బాణము రక్తముతో తడిసి, పర్వతముమీద ఉన్న సర్పరాజు వలె కనబడెను. 73

మూ. రాక్షసఃప్రచకమ్పేఽథ లక్ష్మణేషుప్రపీడితః, 74
రుద్రబాణహతం ఘోరం యథా త్రిపురగోపురమ్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, లక్ష్మణేషుప్రపీడితఃలక్ష్మణుని బాణముచేత పీడింపబడిన, రాక్షసఃరాక్షసుడు, రుద్రబాణహతమ్=రుద్రుని బాణముచేత కొట్టబడిన, ఘోరమ్=భయంకరమైన, త్రిపురగోపురం యథా=త్రిపురాసురుని

పట్టణముయొక్క గోపురము వలె, ప్రచకమ్పే=కంపించెను.

తా. అప్పుడు లక్ష్మణుని బాణముచేత పీడింపబడిన రాక్షసుడు రుద్రుని బాణముచేత కొట్టబడిన త్రిపురనగరగోపురము వలె కంపించెను. 74

మూ. చిన్తయామాస చాశ్వస్య విమృశ్య చ మహాబలః, 75
సాధు బాణనిపాతేన శ్లాఘనీయోఽసి మే రిపుః.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల అతడు, ఆశ్వస్య=నిలద్రొక్కుకొని, విమృశ్య=విమర్శించి, చిన్తయామాస=ఆలోచించెను. సాధు=బాగు! బాణనిపాతేన=బాణము పడుటచేత, మే=నాకు, శ్లాఘనీయః=శ్లాఘించబడిన, రిపుః=శత్రువుగా, అసి=అయి ఉన్నావు.

తా. మహాబలశాలియైన ఆ రాక్షసుడు నిలద్రొక్కుకొని, తానేమి చేయవలెనో విమర్శించుకొని ఇట్లు ఆలోచించి పలికెను. బాగు బాగు! బాణమును ఇట్లు ప్రయోగించిన నీవు నాకు శ్లాఘించదగిన శత్రువుగా ఉన్నావు.

మూ. విధాయైవం విదార్యాస్యం వినమ్య చ మహాభుజౌ, 76
స రథోపస్థమాస్థాయ రథేన ప్రచచార హ.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, విధాయ=పలికి, ఆస్యమ్=ముఖమును, విదార్య=తెరచి, మహాభుజౌ=గొప్పవైన భుజములను, వినమ్య చ=వంచి, సః=అతడు, రథోపస్థమ్=రథముయొక్క పై భాగమును, ఆస్థాయ=అధిష్ఠించి, రథేన=రథముచేత, ప్రచచార హ=సంచరించెను.

తా. అతికాయుడు ఇట్లు పలికి, ముఖము తెరచి, బాహువులు వంచి, రథము పైభాగమును పట్టుకొని నిలచి, రథముచేత ఇటు అటు సంచరించెను.

మూ. ఏకం త్రీన్ పఞ్చ సప్తేతి పాయకాన్ రాక్షసర్షభః, 77
ఆదదే సందధే చాపి విచకర్షోత్ససర్జ చ.

ప్ర. అ. రాక్షసర్షభః=రాక్షసశ్రేష్ఠుడు, ఏకమ్=ఒకదానిని, త్రీన్=మూడింటిని, పఞ్చ=ఐదింటిని, సప్తేతి= ఏడింటిని, అని, సాయకాన్=బాణములను, ఆదదే=గ్రహించెను. సందధే చాపి=సంధించెను. విచకర్ష=లాగెను. ఉత్ససర్జ చ=విడచెను.

తా. ఆ రాక్షసశ్రేష్ఠుడు ఒకటి, మూడు, ఐదు, ఏడు ఈ విధముగా బాణములను పైకి తీసి, సంధించి, లాగి, విడచెను. 77

మూ. తే బాణాః కాలసంకాశా రాక్షసేన్ద్రధనుశ్చ్యుతాః, 78
హేమపుఙ్ఖా రవిప్రఖ్యాశ్చక్రుర్దీప్తమివామ్బరమ్.

ప్ర. అ. రాక్షసేన్ద్రధనుశ్చ్యుతాఃఆ రాక్షసనాయకుని ధనస్సునుండి బయలుదేరిన, కాలసంకాశాఃమృత్యుదేవతతో సమానములు, హేమపుఙ్ఖాఃబంగారు పొన్నులు గల, రవిప్రఖ్యాఃసూర్యుని వంటి కాంతి గలవి అయిన, తేఆ బాణములు, అమ్బరమ్ఆకాశమును, దీప్తమ్ ఇవమండుచున్నదానిని వలె, చక్రుఃచేసినవి.

తా. ఆ రాక్షసవీరుని ధనస్సునుండి బయల్వెడలిన, బంగారు పొన్నులు గల, మృత్యుదేవతతో సమానములైన, సూర్యునివంటి కాంతి గల ఆ బాణములు ఆకాశమును మండుచున్నట్లు చేసినవి. 78

మూ. తతస్తాన్ రాక్షసోత్సృష్టాన్ శరౌఘాన్ రాఘవానుజః, 79
అసంభ్రాన్తం ప్రచిచ్ఛేద నిశితైర్బహుభిఃశరైఃఽ.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, రాఘవానుజఃలక్ష్మణుడు, రాక్షసోత్సృష్టాన్రాక్షసునిచేత విడువబడిన, తాన్= ఆ, శరౌఘాన్బాణముల సముదాయములను, అసంభ్రాన్తఃకంగారుపడనివాడై, నిశితైఃవాడియైన, బహుభిఃఅనేకమైన, శరైఃబాణములచేత, ప్రచిచ్ఛేదఛేదించెను.

తా. ఆ రాక్షసుడు ప్రయోగించిన బాణసముదాయములను లక్ష్మణుడు ఏ మాత్రము కంగారుపడక అనేకబాణములచేత ఛేదించెను. 79

మూ. తాన్ శరాన్ యుధి సంప్రేక్ష్య నికృత్తాన్ రావణాత్మజఃఽ, 80
చుకోప త్రిదశేంద్రారిర్జగ్రాహ నిశితం శరమ్.

ప్ర. అ. త్రిదశేన్ద్రారిఃఇంద్రుని శత్రువైన, రావణాత్మజఃఅతికాయుడు, యుధియుద్ధమునందు, నికృత్తాన్ఛేదించబడిన, తాన్ శరాన్ఆ బాణములను, సంప్రేక్ష్యచూచి, చుపోపకోపించెను. నిశితమ్వాడియైన, శరమ్బాణమును, జగ్రాహగ్రహించెను.

తా. ఇంద్రుని శత్రువైన అతికాయుడు ఆ బాణములన్నీ యుద్ధములో ఛేదించబడుట చూచి, కోపించి, ఒక వాడియైన బాణము తీసెను. 80

మూ. స సంధాయ మహాతేజాస్తం బాణం సహసోత్సృజత్, 81
తేన సౌమిత్రిమాయాన్తమాజఘాన స్తనాన్తరే.

ప్ర. అ. మహాతేజాఃగొప్ప తేజస్సు గల, సఃఅతడు, తమ్ఆ, బాణమ్బాణమును, సంధాయసంధించి, సహసావెంటనే, ఉత్సృజత్విడ

చెము. తేవ=దావిచేత, ఆయాన్తమ్=వచ్చుచున్న, సౌమిత్రిమ్=లక్ష్మణుణ్ణి, స్తనాన్తరే=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. గొప్ప తేజస్సు గల అతడు ఆ బాణమును సంధించి, వెంటనే ప్రయోగించి, తన ఎదుటనున్న లక్ష్మణుని వక్షఃస్థలము మీద కొట్టెను. 81

మూ. అతికాయేన సౌమిత్రిస్తాడితో యుధి వక్షసి, 82
సుస్రావ రుధిరం తీవ్రం మదం మత్త ఇవ ద్విపః.

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, అతికాయేన=అతికాయునిచేత, వక్షసి=వక్షఃస్థలమునందు, తాడితః= కొట్టబడిన, సౌమిత్రిః=లక్ష్మణుడు, మత్తః=మదించిన, ద్విపః=ఏనుగు, మదమ్ ఇవ=మదమును వలె, తీవ్రమ్= తీవ్రముగా, రుధిరమ్=రక్తమును, సుస్రావ=స్రవించెను.

తా. యుద్ధమునందు అతికాయుడు తన వక్షస్థలముమీద బాణముచేత కొట్టగా లక్ష్మణుని శరీరమునుండి, మదించిన గజమునుండి మదోదకమువలె, అధికముగా రక్తము స్రవించెను. 82

మూ. స చకార తదాత్మానం విశల్యం సహసా విభుః, 83
జగ్రాహ చ శరం తీక్ష్ణమస్త్రేణాపి సమాదధే.

ప్ర. అ. విభుః=ప్రభువైన, సః=ఆ లక్ష్మణుడు, తదా=అప్పుడు, ఆత్మానమ్=తనను, సహసా=వెంటనే, విశల్యమ్= శల్యము లేనివానినిగా, చకార=చేసెను. తీక్ష్ణమ్=తీక్ష్ణమైన, శరమ్=బాణమును, జగ్రాహ=గ్రహించెను. అస్త్రేణ=అస్త్రముతో, సందధే చ=సంధించెను కూడ.

తా. అప్పుడు సమర్థుడైన ఆ లక్ష్మణుడు వెంటనే తన శరీరమునుండి ఆ బాణమును తొలగించుకొని, వాడియైన బాణము తీసి దానిపై అస్త్రము సంధించెను. 83

మూ. ఆగ్నేయేన తదాస్త్రేణ యోజయామాస సాయకమ్, 84
స జజ్వాల తదా బాణో ధనుశ్చాస్య మహాత్మనః.

ప్ర. అ. తదా=అప్పుడు, ఆగ్నేయేన అస్త్రేణ=ఆగ్నేయాస్త్రముతో, సాయకమ్=బాణమును, యోజయామాస=కూర్చెను. మహాత్మనః=మహాత్ముడైన, అస్య=ఈ లక్ష్మణునియొక్క, బాణః=బాణము, ధనుశ్చ=ధనుస్సుకూడ ప్రజ్వలించెను.

తా. అప్పుడు ఆగ్నేయాస్త్రమును బాణముమీద సంధించగా మహాత్ముడైన లక్ష్మణుని ఆ బాణము, ధనస్సూ కూడ ప్రజ్వలించెను. 84

మూ. అతికాయో2తితేజస్వీ సౌరమస్త్రం సమాదదే, 85
తేన బాణం భుజంగాభం హేమపుఙ్ఖమయోజయత్.

ప్ర. అ. అతితేజస్వీ=గొప్ప తేజస్సుగల, అతికాయఃఅతికాయుడు, సౌరమ్ అస్త్రమ్=సౌరాస్త్రమును, సమాదదే=గ్రహించెను. భుజంగాభమ్=సర్పమువంటి కాంతి గల, హేమపుఙ్ఖమ్=బంగారు పొన్నుగల, తం బాణమ్=ఆ బాణమును, తేన=ఆ అస్త్రముతో,. అయోజయత్=కూర్చెను.

తా. గొప్ప తేజస్సు గల అతికాయుడు సౌరాస్త్రమును గ్రహించి, దానిని సర్పమువలె ఉన్న, బంగారు పొన్ను గల బాణముమీద సంధించెను. 85

మూ. తదస్త్రం జ్వలితం ఘోరం లక్ష్మణః శరమాహితమ్, 86
అతికాయాయ చిక్షేప కాలదణ్డమివాన్తకః.

ప్ర. అ. లక్ష్మణఃలక్ష్మణుడు, జ్వలితమ్=ప్రజ్వలించుచున్న, ఘోరమ్=ఘోర మైన, తత్=ఆ, అస్త్రమ్=అస్త్రమును, ఆహితమ్=సంధించబడిన, శరమ్=బాణమును, అన్తకఃయముడు, కాలదణ్డమివ=యమదండమును వలె, అతికాయాయ=అతికా యునకు, చిక్షేప=విసిరెను.

తా. లక్ష్మణుడు ప్రజ్వలించుచున్న భయంకరమైన ఆ అస్త్రమును సంధించిన ఆ బాణమును, యముడు యమదండమును ప్రయోగించినట్లు అతికాయునిమీద ప్రయోగించెను. 86

మూ. ఆగ్నేయాస్త్రాభిసంయుక్తం దృష్ట్వా బాణం నిశాచరః, 87
ఉత్ససర్జ తదా బాణం రౌద్రం సూర్యాస్త్రయోజితమ్.

ప్ర. అ. నిశాచరఃరాక్షసుడు, ఆగ్నేయాస్త్రాభిసంయుక్తమ్=ఆగ్నేయా స్త్రముతో కూడిన, బాణమ్= బాణమును, దృష్ట్వా=చూచి, తదా=అప్పుడు, సూర్యాస్త్రయోజితమ్=సూర్యాస్త్రముతో కూర్చబడిన, రౌద్రమ్= భయంకరమైన, బాణమ్=బాణమును, ఉత్ససర్జ=విడచెను.

తా. ఆగ్నేయాస్త్రముతో కూడిన ఆ బాణమును చూచి అతికాయుడు సూర్యాస్త్రముతో కూర్చబడిన భయంకరమైన బాణమును ప్రయోగించెను. 87

మూ. తావుభావప్యరే బాణావన్యోన్యమభిజఘ్నతుఃు, 88
తేజసా సంప్రదీప్తాగ్రౌ క్రుద్ధా వివ భుజంగమౌ.

ప్ర. అ. తేజసా=తేజస్సుచేత, సంప్రదీప్తాగ్రౌ=ప్రజ్వలించుచున్న అగ్రభా గములు గల, తౌ=ఆ, ఉభౌ=రెండు, బాణౌ=బాణములు, క్రుద్ధౌ=కోపించిన,

భుజంగమౌ ఇవ=సర్పములు వలె, అన్యోన్యమ్=పరస్పరమును, అమ్బరే=ఆకాశము నందు, అభిజఘ్నతుఃకొట్టుకొనినవి.

తా. తేజస్సుతో ప్రజ్వలించుచున్న అగ్రభాగములు గల ఆ రెండు బాణములు, కోపించిన సర్పములు వలె ఆకాశమునందు ఒకదాని నొకటి కొట్టుకొనినవి. 88

మూ. తావన్యోన్యం వినిర్దహ్య పేతతుః పృథివీతలే, 89
నిరర్చిషౌ భస్మకృతౌ న భ్రాజేతే శరోత్తమౌ,
తావుభౌ దీప్యమానౌ స్మ న భ్రాజేతే మహీతలే. 90

ప్ర. అ. తౌ=అవి, అన్యోన్యమ్=పరస్పరము, వినిర్దహ్య=కాల్చివేసి, పృథివీతలే=నేలమీద, పేతతుఃపడిపోయినవి. నిరర్చిషౌ=జ్వాల లేనివి, భస్మకృతౌ= భస్మము చేయబడినవి అయిన, శరోత్తమౌ=ఆ ఉత్తమములైన బాణములు, న భ్రాజేతే= ప్రకాశించలేదు. దీప్యమానౌ=మండిపోవుచున్న, తౌ=ఆ, ఉభౌ=రెండు బాణములు, మహీతలే=నేలమీద, న భ్రాజేతే= ప్రకాశించలేదు.

తా. ఆ బాణములు ఒకదాని నొకటి కాల్చివేసి నేలమీద పడిపోయినవి. భస్మమై, కాంతివిహీనములై పోయిన ఆ శ్రేష్ఠములైన బాణములు ప్రకాశహీనములు లయ్యెను. మండిపోవుచున్న ఆ బాణములు రెండూ నేలమీద పడి ప్రకాశము లేకుండా అయినవి. 89, 90

మూ. తతోఽతికాయః సంక్రుద్ధస్త్వాష్ట్రమైషీకమున్సృజత్,
తతశ్చిచ్ఛేద సౌమిత్రిరస్త్రమైన్ద్ర్యేణ వీర్యవాన్. 91

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, అతికాయఃఅతికాయుడు, సంక్రుద్ధఃకోపించినవాడై, త్వాష్ట్రమ్=త్వష్ట దేవతగా గల, ఐషీకమ్=ఐషీకబాణమును, ఉత్సృజత్=విడచెను. తతఃఅటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సౌమిత్రిఃలక్ష్మణుడు, ఐన్ద్ర్యేణ=ఐంద్రాస్త్రముచేత, అస్త్రమ్=ఆ అస్త్రమును, చిచ్ఛేద=ఛేదించెను.

తా. పిమ్మట అతికాయుడు కోపించి త్వాష్ట్రాస్త్రము సంధించిన ఒక ఐషీకబాణమును ప్రయోగించగా, పరాక్రమవంతుడైన లక్ష్మణుడు ఐంద్రాస్త్రములో ఆ త్వాష్ట్రాస్త్రమును ఛేదించెను. 91

మూ. ఐషీకం విహతం దృష్ట్వా కుమారో రావణాత్మజః,
యామ్యేనాస్త్రేణ సంక్రుద్ధో యోజయామాస సాయకమ్. 92

ప్ర. అ. కుమారఃకుమారుడైన, రావణాత్మజఃఅతికాయుడు, ఐషీకమ్=

ఐషీకమును, నిహతమ్=కొట్టబడిన దానినిగా, దృష్ట్వా=చూచి, సంక్రుద్ధః=కోపించినవాడై, సాయకమ్=బాణమును, యామ్యేన=యమదేవతాకమైన, అస్త్రేణ=అస్త్రముతో, యోజయామాస=కూర్చెను.

తా. ఆ ఐషీకాస్త్రము భగ్నమగుట చూచి, యువకుడైన ఆ అతికాయుడు చాల కోపించి బాణమునందు యామ్యాస్త్రమును కూర్చెను.92

మూ. తతస్తదస్త్రం చిక్షేప లక్ష్మణాయ నిశాచరః,
వాయవ్యేన తదస్త్రేణ నిజఘాన స లక్ష్మణః. 93

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నిశాచరః=రాక్షసుడు, తత్=ఆ, అస్త్రమ్=అస్త్రమును, లక్ష్మణాయ=లక్ష్మణునకు, చిక్షేప=విసిరెను. సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, తత్ =దానిని, వాయవ్యేన అస్త్రేణ=వాయవ్యాస్త్రముచేత, నిజఘాన=కొట్టెను.

తా. పిమ్మట అతికాయుడు ఆ అస్త్రమును లక్ష్మణునిమీద ప్రయోగించెను. లక్ష్మణుడు దానిని వాయవ్యాస్త్రముతో కొట్టివేసెను. 93

మూ. అథైనం శరధారాభిర్ధారాభిరివ తోయదః,
అభ్యవర్షత సంక్రుద్ధో లక్ష్మణో రావణాత్మజమ్. 94

ప్ర. అ. అథ=అటుపిమ్మట, లక్ష్మణః=లక్ష్మణుడు, సంక్రుద్ధః=కోపించినవాడై, ఏనమ్=ఈ, రావణాత్మజమ్= అతికాయుణ్ణి, తోయదః=మేఘము, ధారాభిః ఇవ=జలధారలచేత వలె, శరధారాభిః=బాణధారలచేత, అభ్యవర్షత=వర్షించెను.

తా. పిమ్మట కోపించిన లక్ష్మణుడు ఆ అతికాయుని మీద మేఘము జలధారలు కురిపించినట్లు బాణధారలు కురిపించెను. 94

మూ. తేఽతికాయం సమాసాద్య కవచే వజ్రభూషితే,
భగ్నాగ్రశల్యాః సహసా పేతుర్బాణా మహీతలే. 95

ప్ర. అ. తే బాణాః=ఆ బాణములు, అతికాయమ్=అతికాయుణ్ణి, సమాసాద్య=పొంది, వజ్రభూషితే=వజ్రములచేత అలంకరించబడిన, కవచే=కవచమునందు, భగ్నాగ్రశల్యాః=విరిగిపోయిన చివరి ములుకులు గలవై, సహసా=వెంటనే, మహీతలే=నేలమీద, పేతుః=పడిపోయినవి.

తా. ఆ బాణములు అతికాయుణ్ణి సమీపించి ఆతని వజ్రాలంకృతమైన కవచముమీద పడి, చివరనున్న ములుకులు విరిగిపోగా నేలమీద పడిపోయినవి.

మూ. తాన్ మోఘానభిసంప్రేక్ష్య లక్ష్మణః పరవీరహా,
అభ్యవర్షత బాణానాం సహస్రేణ మహాయశాః. 96

ప్ర. అ. పరవీరహా=శత్రువీరులను సంహరించువాడు, మహాయశాః=గొప్ప కీర్తిగలవాడు అయిన, లక్ష్మణః=లక్ష్మణుడు, తాన్=వాటిని, మోఘాన్=వ్యర్థమైన వాటినిగా, అభిసంప్రేక్ష్య=చూచి, బాణానామ్=బాణములయొక్క, సహ్రాసేణ=సహ్రాసముచేత, అభ్యవర్షత=వర్షించెను.

తా. శత్రువీరసంహారకుడు, మహాకీర్తిశాలీ అయిన లక్ష్మణుడు ఆ బాణములు వ్యర్థమైపోవుట చూచి మరల వెయ్యి బాణములు వర్షించెను. 96

మూ. స వృష్యమాణో బాణౌఘైరతికాయో మహాబలః,
అవధ్యకవచః సంఖ్యే రాక్షసో నైవ వివ్యథే. 97

ప్ర. అ. బాణౌఘైః=బాణసముదాయములచేత, వృష్యమాణః=వర్షింపబడుచున్న, మహాబలః=గొప్ప బలము గల, అవధ్యకవచః=ఛేదింప శక్యముకాని కవచముగల, సః=ఆ, రాక్షసః=రాక్షసుడైన, అతికాయః=అతికాయుడు, సంఖ్యే=యుద్ధమునందు, న వివ్యథే=వ్యథ చెందలేదు.

తా. మహాబలశాలియైన ఆ రాక్షసుడైన అతికాయుడు బాణముల సముదాయము తన మీద వర్షముగా పడుచున్నను ఆతని కవచము ఛేదించశక్యముకాని దగుటచే వ్యథ చెందలేదు. 97

మూ. శరం చాశీవిషాకారం లక్ష్మణాయ వ్యపాసృజత్,
స తేన విద్ధః సౌమిత్రిర్మర్మదేశే శరేణ హ, 98
ముహూర్తమాత్రం నిఃసంజ్ఞో హ్యభవ చ్ఛత్రుతాపనః.

ప్ర. అ. ఆశీవిషాకారమ్=సర్పమువంటి ఆకారము గల, శరమ్=బాణమును, లక్ష్మణాయ=లక్ష్మణునకు, వ్యపాసృజత్=విడచెను. మర్మదేశే=మర్మప్రదేశమువందు, తేన శరేణ=ఆ బాణముచేత, విద్ధః=కొట్టబడిన, శత్రుతాపనః=శత్రువులను పీడించు, సః సౌమిత్రిః=ఆ లక్ష్మణుడు, ముహూర్తమాత్రమ్=ముహూర్తకాలము మాత్రము, నిఃసంజ్ఞః=సంజ్ఞ లేనివాడు, అభవత్=ఆయెను.

తా. అతడు లక్ష్మణునిపై సర్పము వంటి ఒక బాణమును ప్రయోగించెను. శత్రుపీడకుడైన లక్ష్మణుడు ఆ బాణము మర్మప్రదేశమునందు తగులుటచేత ముహూర్తకాలము పాటు సంజ్ఞ కోల్పోయెను. 98

మూ. తతః సంజ్ఞామువాలభ్య చతుర్భిః సాయకోత్తమైః, 99
నిజఘాన హయాన్ సంఖ్యే సారథిం చ మహాబలః,
ధ్వజస్యోన్మథనం కృత్వా శరవర్షై రరిందమః. 100

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలః=గొప్పబలముగల, అరిం

దమః=శత్రుసంహారకుడైన లక్ష్మణుడు, సంజ్ఞామ్=సంజ్ఞను, ఉపాలభ్య=పొంది, శరవర్షః=శరవర్షములచేత, ధ్వజస్య=ధ్వజముయొక్క, ఉన్మథనమ్= ఛేదనమును, కృత్వా=చేసి, చతుర్భిః=నాలుగు, సాయకోత్తమైః=శ్రేష్ఠములైన బాణములచేత, సంఖ్యే=యుద్ధమునందు, సారథిమ్=సారథిని, హయాన్=గుఱ్ఱములను, నిజఘాన=చంపెను.

తా. మహాబలశాలీ, శత్రుసంహారకుడూ అయిన ఆ లక్ష్మణుడు కొంతసేపటికి సంజ్ఞ పొంది, బాణములు వర్షించి, ధ్వజమును పడగొట్టి, నాలుగు బాణములచేత గుఱ్ఱములను, సారథిని చంపివేసెను. 99, 100

మూ. అసంభ్రాన్తః స సౌమిత్రిస్తాన్ శరానభిలక్షితాన్,
ముమోచ లక్ష్మణో బాణాన్ వధార్థం తస్య రక్షసః. 101

ప్ర. అ. సౌమిత్రిః=సుమిత్రాపుత్రుడైన, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, అసంభ్రాన్తః=కంగారుపడనివాడై, అభిలక్షితాన్=సరిగా గుర్తు చూడబడిన, తాన్ శరాన్=ఆ బాణములను, తస్య రక్షసః=ఆ రాక్షసునియొక్క, వధార్థమ్=వధకొరకు, ముమోచ=విడచెను.

తా. సుమిత్రాపుత్రుడైన ఆ లక్ష్మణుడు ఏ మాత్రము కంగారుపడక, సరిగా గుర్తు చూచి, ఆ బాణములను ఆ రాక్షసుని చంపుటకై ప్రయోగించెను. (96-99 శ్లోకాలు కొన్ని ప్రతులలో లేవు.) 101

మూ. న శశాక రుజం కర్తుం యుధి తస్య నరోత్తమః,
అథైనమభ్యుపాగమ్య వాయుర్వాక్యమువాచ హ. 102

ప్ర. అ. నరోత్తమః=నరులలో ఉత్తముడైన లక్ష్మణుడు, యుధి=యుద్ధమునందు, తస్య వానికి, రుజమ్=బాధను, కర్తుమ్=చేయుటకు, న శశాక=సమర్థుడు కాలేదు. అథ=అటుపిమ్మట, వాయుః=వాయువు, ఏనమ్=ఇతనిని, ఉపాగమ్య=సమీపించి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. లక్ష్మణుడు యుద్ధమునందు ఆ అతికాయునకు ఏమాత్రము బాధ కలిగించజాలకపోయెను. అప్పుడు వాయుదేవుడు ఆతని వద్దకు వచ్చి ఇట్లు చెప్పెను. 102

మూ. బ్రహ్మదత్తవరో హ్యేష అవధ్యకవచావృతః,
బ్రాహ్మేణాస్త్రేణ భిన్ధ్నేన మేష వధ్యో హి వాన్యథా, 103
అవధ్య ఏష హ్యన్యేషామస్త్రాణాం కవచీ బలీ.

ప్ర. అ. బ్రహ్మదత్తవరః=బ్రహ్మచేత ఇవ్వబడిన వరముగల, ఏషః=ఇతడు,

అవధ్యకవచావృతః= ఛేదింపశక్యము కాని కవచముచేత కప్పబడినవాడు. ఏనమ్= వీనిని, బ్రాహ్మేణ అస్త్రేణ=బ్రహ్మాస్త్రముచేత, భిన్ధి=భేదించుము. ఏషః=ఇతడు, అన్యథా=మరియొక విధముగా, వధ్యః=చంప శక్యమైనవాడు, న=కాడు. కవచీ=కవచముగల, బలీ=బలవంతుడైన, ఏషః=ఇతడు, అన్యేషామ్=ఇతరములైన, అస్త్రాణామ్=అస్త్రములకు, అవధ్యః=చంపశక్యము కానివాడు.

తా. ఇతడు బ్రహ్మవలన వరములు పొందినవాడు. ఛేదింప శక్యము కాని కవచముచేత కప్పబడి ఉన్నాడు. వీనిని బ్రహ్మాస్త్రముచేత ఛేదించుము. మరొక విధముగా ఇతనిని చంపుటకు శక్యము కాదు. కవచమును ధరించిన బలశాలియైన ఇతనిని ఇతరఅస్త్రములచే చంప శక్యము కాదు. 103

మూ. తతస్తు వాయోర్వచనం విశమ్య
సౌమిత్రిరిన్ద్రప్రతిమానవీర్యః,
సమాదధే బాణమథోగ్రవేగం
తద్బ్రాహ్మమస్త్రం సహసా నియుజ్య. 104

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ఇన్ద్రప్రతిమానవీర్యః=ఇంద్రునితో సమానమైన పరాక్రమము గల, సౌమిత్రిః=లక్ష్మణుడు, వాయోః=వాయువుయొక్క, వచనమ్=వచనమును, నిశమ్య=విని, అథ=పిమ్మట, తత్=ఆ, బ్రాహ్మమ్ అస్త్రమ్= బ్రహ్మాస్త్రమును, సహసా=శీఘ్రముగా, నియుజ్య=కూర్చి, ఉగ్రవేగమ్=ఉగ్రమైన వేగము గల, బాణమ్=బాణమును, సమాదధే=సంధించెను.

తా. పిమ్మట ఇంద్రుని వంటి పరాక్రమము గల లక్ష్మణుడు వాయువు మాటలు విని, వెంటనే ఆ బ్రహ్మాస్త్రమును కూర్చి భయంకరమైన వేగము గల బాణమును సంధించెను. 104

మూ. తస్మిన్ వరాస్త్రే తు నియుజ్యమానే
సౌమిత్రిణా బాణవరే శితాగ్రే,
దిశశ్చ చన్ద్రార్కమహాగ్రహాశ్చ
నభశ్చ తత్రాస రరాప చోర్వీ. 105

ప్ర. అ. సౌమిత్రిణా=లక్ష్మణునిచేత, శితాగ్రే=వాడియైన అగ్రభాగము గల, బాణవరే=శ్రేష్ఠమైన బాణమునందు, తస్మిన్= ఆ, వరాస్త్రే=శ్రేష్ఠమైన అస్త్రము, నియుజ్యమానే=కూర్చబడుచుండగా, దిశః చ =దిక్కులు, చన్ద్రార్కమహాగ్రహాశ్చ=చంద్రసూర్యగ్రహములు, నభశ్చ=ఆకాశము, తత్రాస=భయపడెను. ఉర్వీ చ=భూమి కూడ, రరాప=ధ్వనిచేసెను.

తా. లక్ష్మణుడు వాడియైన అగ్రభాగము గల ఆ శ్రేష్ఠమైన

బాణముమీద శ్రేష్ఠమైన ఆ బ్రహ్మాస్త్రమును కూర్చుచున్నప్పుడు దిక్కులు, చంద్రుడు, సూర్యుడు, మహాగ్రహములు, ఆకాశము భయపడినవి. భూమి ధ్వని చేసినది. 105

మూ. తం బ్రహ్మణోఽస్త్రేణ నియుజ్య చాపే
శరం సపుఙ్ఖం యమదూతకల్పమ్,
సౌమిత్రిరిన్ద్రారిసుతస్య తస్య
ససర్జ బాణం యుధి వజ్రకల్పమ్. 106

ప్ర. అ. సౌమిత్రిః=లక్ష్మణుడు, సపుఙ్ఖమ్=పొన్నుతో కూడిన, యమదూతకల్పమ్=యమదూతతో సమానమైన, తం శరమ్=ఆ బాణమును, చాపే=ధనస్సునందు, బ్రహ్మణాఃఅస్త్రేణ=బ్రహ్మాస్త్రముతో, నియుజ్య=కూర్చి, వజ్రకల్పమ్=వజ్రాయుధము వంటి, బాణమ్=బాణమును, తస్య=ఆ, ఇన్ద్రారిసుతస్య=రావణుని కుమారునకు, ససర్జ=విడచెను.

తా. లక్ష్మణుడు గట్టి పొన్ను గల, యమదూతవంటి ఆ బాణమును బ్రహ్మాస్త్రముతో ధనస్సుపై కూర్చి, వజ్రాయుధమువంటి ఆ బాణమును అతికాయునిపై ప్రయోగించెను. 106

మూ. తం లక్ష్మణోత్సృష్టవివృద్ధవేగం
సమాపతన్తం శ్వసనోగ్రవేగమ్,
సుపర్ణవజ్రోత్తమచిత్రపుఙ్ఖం
తదాతికాయః సమరే దదర్శ. 107

ప్ర. అ. తదా=అప్పుడు, లక్ష్మణోత్సృష్టవివృద్ధవేగమ్=లక్ష్మణునిచేత ప్రయోగింపబడినది, వృద్ధిపొందిన వేగము గలది అయిన, శ్వసనోగ్రవేగమ్=వాయువు వలె ఉగ్రమైన వేగము గల, సుపర్ణవజ్రోత్తమచిత్రపుఙ్ఖమ్=మంచి రెక్కలు గలది, ఉత్తమమైన వజ్రములచేత విచిత్రమైన పొన్నుగలది అయిన, సమాపతన్తమ్=వచ్చుచున్న, తమ్= ఆ బాణమును, అతికాయఃఅతికాయుడు, సమరే=యుద్ధమునందు, దదర్శ=చూచెను.

తా. లక్ష్మణుడు ప్రయోగించిన ఆ బాణము వృద్ధి పొందిన వేగముతో, వాయువేగముతో వచ్చుచుండెను. దాని పొన్నుకు మంచి రెక్కలు కట్టబడి యుండెను. అ (పొన్ను) ఉత్తమమైన వజ్రములచేత చిత్రవర్ణమై ఉండెను. అట్టి బాణమును అతికాయుడు చూచెను. 107

మూ. తం ప్రేక్షమాణః సహసాతికాయో
జఘాన బాణైర్నిశితైరనేకైః,

స పాయకస్తస్య సుపర్ణవేగ
స్తథాతివేగేన జగామ పార్శ్వమ్. 108

ప్ర. అ. అతికాయః=అతికాయుడు, తమ్=ఆ బాణమును, ప్రేక్ష మాణః=చూచుచు, సహసా=వెంటనే, అనేకైః= అనేకములైన, నిశితైః=వాడియైన, బాణైః=బాణములచేత, జఘాన=కొట్టెను. సుపర్ణవేగః=గరుత్మంతునివంటి వేగము గల, తస్య=లక్ష్మణునియొక్క, సః సాయకః=ఆ బాణము, తథా=అట్లు, అతివేగేన=చాల వేగముతో, పార్శ్వమ్=ఆతని సమీపమును, జగామ=పొందెను.

తా. అతికాయుడు ఆ బాణమును చూచి అనేకములైన వాడియైన బాణములతో వెంటనే దానిని కొట్టెను. గరుత్మంతునివంటి వేగముగల ఆ బాణము గొప్ప వేగముతో ఆతని దగ్గరకు వెళ్లెను. 108

మూ. తమాగతం ప్రేక్ష్య తదాతికాయో బాణం ప్రదీప్తాన్తకకాలకల్పమ్,
జఘాన శక్త్యబ్ధిగదాకుఠారైః శూలైః శరైశ్చాప్యవిపన్నచేష్టః. 109

ప్ర. అ. తదా=అప్పుడు, అతికాయః=అతికాయుడు, ప్రదీప్తాన్తకకాలకల్పమ్=ప్రజ్వలించుచున్న, యమునితోను మృత్యుదేవతతోను సమానమైన, ఆగతమ్=వచ్చిన, తం బాణమ్=ఆ బాణమును, ప్రేక్ష్య=చూచి, అవిపన్నచేష్టః=చెడని చేష్టలు కల వాడై, శక్త్యృష్టిగదాకుఠారైః=శక్తితోను, ఋష్టితోను, గదతోను, గొడ్డలితోను, శూలైః=శూలములతోను, శరైశ్చాపి=బాణములతోను, జఘాన=కొట్టెను.

తా. అతికాయుడు తనమీదకు వచ్చిన, ప్రజ్వలించుచున్న, యమునితోను, మృత్యుదేవతతోను సమానమైన ఆ బాణమును చూచి, చేష్టలలో ఏమాత్రము కంగారు లేనివాడై, దానిని శక్తితోను, ఋష్టితోను, గదతోను, కుఠారముతోను, శూలములతోను, బాణాలతోను కొట్టెను. 109

మూ. తాన్యాయుధాన్యద్భుతవిగ్రహాణి
మోఘాని కృత్వా స శరోఽగ్నిదీప్తః,
ప్రగృహ్య తస్యైవ కిరీటజుష్టం
తదాతికాయస్య శిరో జహార. 110

ప్ర. అ. తదా=అప్పుడు, అగ్నిదీప్తః=అగ్నివలె మండుచున్న, సః శరః=ఆ బాణము, అద్భుతవిగ్రహాణి= అద్భుతమైన ఆకారము గల, తాని=ఆ, ఆయుధాని=ఆయుధములను, మోఘాని=వ్యర్థమైనవాటినిగా, కృత్వా= చేసి, తస్య=ఆ, అతికాయస్య=అతికాయునియొక్క, కిరీటజుష్టమ్=కిరీటముతో కూడిన, శిరః=శిరస్సును, ప్రగృహ్య= గ్రహించి, జహార=హరించెను.

తా. అగ్నివలె మండుచున్న ఆ బాణము ఆశ్చర్యకరమైన రూపము

గల ఆ ఆయుధముల నన్నింటినీ వ్యర్థములుగా చేసి ఆ అతికాయుని కిరీటాలంకృతమైన శిరస్సును గ్రహించి హరించెను. 110

మూ. తచ్ఛిరః సశిరస్త్రాణం లక్ష్మణేషుప్రమర్దితమ్,
పపాత సహసా భూమౌ శృఙ్గం హిమవతో యథా. 111

ప్ర. అ. లక్ష్మణేషుప్రమర్దితమ్=లక్ష్మణుని బాణముచేత మర్దింపబడిన, సశిరస్త్రాణమ్=కిరీటముతో కూడిన, తత్=ఆ, శిరః=శిరస్సు, హిమవతః=హిమవత్పర్వతముయొక్క, శృఙ్గం యథా=శిఖరమువలె, సహసా=వెంటనే, భూమౌ=నేలమీద, పపాత=పడెను.

తా. కిరీటముతో, శిరస్సును రక్షించు కవచముతో, కూడిన ఆ శిరస్సు లక్ష్మణుని బాణముచేత ఛేదింపబడినదై హిమవత్పర్వతశిఖరమువలె వెంటనే నేలమీద పడిపోయెను. 111

మూ. తం భూమౌ పతితం దృష్ట్వా విక్షిప్తామ్బరభూషణమ్,
బభూవుర్వ్యథితాః సర్వే హతశేషా నిశాచరాః. 112

ప్ర. అ. హతశేషాః=చంపబడగా మిగిలిన, సర్వే=సమస్తమైన, నిశాచరాః=రాక్షసులు, భూమౌ=నేలమీద, పతితమ్=పడిన, విక్షిప్తామ్బరభూషణమ్=విసిరివేయబడిన వస్త్రములు అలంకారములు గల, తమ్=ఆతనిని, దృష్ట్వా=చూచి, వ్యథితాః=వ్యథచెందినవారు, బభూవుః=అయిరి.

తా. వస్త్రములు, అలంకారములు దూరదూరముగా పడిపోగా నేలమీద వ్రాలిన ఆ అతికాయుణ్ణి చూచి చావగా మిగిలిన రాక్షసులందరూ వ్యథ చెందిరి.

మూ. తే విషణ్ణముఖా దీనాః ప్రహారజనితశ్రమాః,
వినేదురుచ్చైర్బహవః సహసా విస్వరైః స్వరైః. 113

ప్ర. అ. ప్రహారజనితశ్రమాః=యుద్ధముచేత పుట్టింపబడిన శ్రమ గల, విషణ్ణముఖాః=దిగులుచెందిన ముఖములు గల, దీనాః=దీనులైన, బహవః=అనేకులైన, తే=వాళ్ళు, సహసా=వెంటనే, విస్వరైః=విపరీతమైన స్వరములు గల, స్వరైః=స్వరములతో, ఉచ్చైః=గట్టిగా, వినేదుః=ధ్వని చేసిరి.

తా. యుద్ధమునందు అలిసిపోయి దిగులు చెందిన ముఖములతో దీనులైన ఆ రాక్షసులు చాలమంది వెంటనే విపరీతస్వరముతో కూడిన ధ్వనులు చేసిరి. 113

మూ. తతస్తత్పరితో యాతా నిరపేక్షా నిశాచరాః,
పురీమభిముఖా భీతా ద్రవన్తో నాయకే హతే. 114

ప్ర. అ. నాయకే=నాయకుడు, హతే=చంపబడివాడగుచుండగా, తతః=అటుపిమ్మట, నిశాచరాః=రాక్షసులు, భీతాః=భయపడినవారై, నిరపేక్షాః=యుద్ధమునందు ఆసక్తి లేనివారై, పురీమ్=పట్టణమును గూర్చి, అభిముఖాః=అభిముఖులై, ద్రవన్తః=పారిపోవుచున్నవారై, తత్పరితః=ఆ నగరము నలువైపులా, యాతాః=వెళ్ళిరి.

తా. తమ నాయకుడు మరణించగానే ఆ రాక్షసులు భయపడి, యుద్ధమునందు కోరిక లేనివారై, నగరమునకు అభిముఖముగా ఆ నగరము నలువైపులా పరుగెత్తుచు వెళ్ళిరి. 114

మూ. ప్రహర్షయుక్తా బహవస్తు వానరాః
ప్రఫుల్లపద్మప్రతిమాననాస్తదా,
అపూజయన్ లక్ష్మణ మిష్టభాగినం
హతే రిపౌ భీమబలే దురాసదే. 115

ప్ర. అ. భీమబలే=భయంకరమైన బలము గల, దురాసదే=ఎదిరింప శక్యము కాని, రిపౌ=శత్రువు, హతే= చంపబడినవాడగుచుండగా, తదా=అప్పుడు, బహవః=అనేకులైన, వానరాః=వానరులు, ప్రహర్షయుక్తాః= సంతోషముతో కూడినవారై, ప్రఫుల్లపద్మప్రతిమాననాః=వికసించిన పద్మములతో సమానములైన ముఖములు గలవారై, ఇష్టభాగినమ్=ఇష్టమును పొందిన, లక్ష్మణమ్=లక్ష్మణుని, అపూజయన్=పూజించిరి.

తా. భయంకరమైన బలము గల, ఎదిరింప శక్యముకాని శత్రువును చంపిన పిమ్మట వానరులందరు సంతోషించుచు, వికసించిన పద్మములవంటి ముఖములతో, కోరిన జయమును పంపాదించిన లక్ష్మణుణ్ణి పూజించిరి. 115

మూ. అతిబల మతికాయమభ్రకల్పం
యుధి వినిపాత్య స లక్ష్మణః ప్రహృష్టః,
త్వరితమథ తదా స రామపార్శ్వం
కపినివహైశ్చ సుపూజితో జగామ. 116

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకసప్తతితమః సర్గః.

ప్ర. అ. సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, తదా=అప్పుడు, అతిబలమ్=గొప్ప బలము గల, అభ్రకల్పమ్=మేఘముతో సమానుడైన, అతికాయమ్=అతికాయుణ్ణి, యుధి=యుద్ధమునందు, వినిపాత్య=పడగొట్టి, ప్రహృష్టః=సంతోషించినవాడై, కపినివహైః=వానరసముదాయములచేత, సుపూజితః=పూజింపబడినవాడై, అథ=అటుపిమ్మట, త్వరితమ్=శీఘ్రముగా, రామపార్శ్వమ్=రాముని సమీపమును, జగామ=పొందెను.

తా. అప్పుడు లక్ష్మణుడు గొప్ప బలము గల, మేఘము వంటి అతికాయుణ్ణి యుద్ధములో సంహరించి, సంతోషించుచు, వానరులందరు పూజించుచుండగా, శీఘ్రంగా రామునివద్దకు వెళ్లెను. 116

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బది ఒకటవ సర్గ సమాప్తము.

# అథ ద్విసప్తతితమః సర్గః

*[ రావణుడు చింతాక్రాంతుడై, "సావధానచిత్తులై నగరమును రక్షింపుడు" అని రాక్షసులను ఆదేశించుట.]*

మూ. అతికాయం హతం శ్రుత్వా లక్ష్మణేన మహాత్మనా,
ఉద్వేగమగమద్రాజా వచనం చేదమబ్రవీత్. 1

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, అతికాయమ్=అతికాయుణ్ణి, హతమ్= చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, రాజా=రాజు, ఉద్వేగమ్=భయమును, అగమత్=పొందెను. ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్ చ=ప పలికెను కూడ.

తా. మహాత్ముడైన లక్ష్మణుని చేతిలో అతికాయుడు మరణించినట్లు విని రావణుడు భయము చెంది ఇట్లు పలికెను. 1

మూ. ధూమ్రాక్షః పరమామర్షీ సర్వశస్త్రభృతాం వరః,
అకమ్పనః ప్రహస్తశ్చ కుమ్భకర్ణస్తథైవ చ. 2
ఏతే మహాబలా వీరా రాక్షసా యుద్ధకాఙ్క్షిణః,
జేతారః పరసైన్యానాం పరైర్నిత్యాపరాజితాః. 3
ససైన్యాస్తే హతా వీరా రామేణాక్లిష్టకర్మణా,
రాక్షసాః సుమహాకాయా నానాశస్త్రవిశారదాః. 4
అన్యే చ బహవః శూరా మహాత్మానో నిపాతితాః.

ప్ర. అ. అక్లిష్టకర్మణా=శ్రమలేని పని గల, రామేణ=రామునిచేత, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, పరమామర్షీ=గొప్ప కోపము గల, సర్వశస్త్రభృతామ్=అందరు శస్త్రధారులలోను, వరః=శ్రేష్ఠుడైన, అకమ్పనః=అకంపనుడు, ప్రహస్తశ్చ=ప్రహస్తుడు, తథైవ చ=మరియు, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, మహాబలాః=గొప్ప బలము గల, వీరాః=వీరులైన, రాక్షసాః=రాక్షసులు, యుద్ధకాంక్షిణః=యుద్ధమును కోరువారు, పరసైన్యానామ్=శత్రుసైన్యములకు, జేతారః=జయించువారు, పరైః=పరులచేత, నిత్యాపరాజితాః= ఎన్నడూ పరాజయింపబడని, ససైన్యాః=సైన్యములతో కూడిన, తే వీరాః=ఆ వీరులు, హతాః=చంపబడినారు. సుమహాకాయాః=చాలపెద్ద శరీరములు గల, నానాశస్త్రవిశారదాః =అనేకవిధములైన, ఆయుధముల యందు

నేర్పుగల, మహాత్మానఃమహాత్ములైన, అన్యే=ఇతరులైన, బహవఃచాలమంది, శూరాఃశూరులు, వినిపాతితాఃపడగొట్టబడినారు.

తా. శ్రమపడకుండా కార్యములు చేయు రామునిచేత ధూమ్రాక్షుడు, చాల కోపము గలవాడు, ఆయుధధారులందరిలోను శ్రేష్ఠుడు అయిన అకంపనుడు, ప్రహస్తుడు, కుంభకర్ణుడు చంపబడినారు. వీళ్ళందరూ మహాబలవంతులైన వీరులైన రాక్షసులు; యుద్ధమునందు ఆసక్తిగలవారు; పరసైన్యమును జయించినవారు; ఎన్నడూ పరులచేత జయింపబడనివారు; వీళ్ళు సైన్యములతో సహా చంపబడినారు. పెద్ద శరీరములు కలవారు, అనేకవిధములైన ఆయుధములయందు ప్రవీణులు, శూరులు అయిన మహాత్ములైన ఇతరరాక్షసులు కూడ చంపబడినారు. 2-4

మూ. ప్రఖ్యాతబలవీర్యేణ పుత్రేణేన్ద్రజితా మమ, 5
తౌ భ్రాతరౌ తదా బద్ధౌ ఘోరైర్దత్తవరైఃశరైఃం.

ప్ర. అ. ప్రఖ్యాతబలవీర్యేణ=ప్రసిద్ధమైన బలపరాక్రమములు గల, మమ పుత్రేణ=నా పుత్రుడైన, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, తదా=ఆనాడు, ఘోరైఃభయంకరములైన, దత్తవరైఃఇవ్వబడిన వరములు గల, శరైఃబాణములచేత, తౌ=ఆ, భ్రాతరౌ=సోదరులు, బద్ధౌ=కట్టబడిరి.

తా. ప్రసిద్ధమైన బలపరాక్రమములు గల నా కుమారుడైన ఇంద్రజిత్తు, ఆనాడు, సోదరులైన ఆ రామలక్ష్మణులను వరముచేత పొందబడిన భయంకరములైన బాణాలతో బంధించినాడు. 5

మూ. యన్న శక్యం సురైఃసర్వైరసురైర్వా మహాబలైఃం. 6
మోక్తుం తద్ బన్ధనం ఘోరం యక్షగన్ధర్వపన్నగైఃం,
తన్న జానే ప్రభావైర్వా మాయయా మోహనేన వా. 7
శరబన్ధాద్విముక్తౌ తౌ భ్రాతరౌ రామలక్ష్మణౌం.

ప్ర. అ. యత్=ఏది, సర్వైఃసమస్తమైన, సురైఃసురులచేతగాని, మహాబలైఃగొప్ప బలముగల, అసురైర్వా=అసురులచేత కాని, యక్షగన్ధర్వపన్నగైఃయక్షులచేతను, గంధర్వులచేతను, పన్నగులచేతను గాని, మోక్తుమ్=విడిపించుటకు, న శక్యమ్=శక్యము కాదో, తత్=ఆ, బన్ధనమ్=బంధనము, ఘోరమ్=భయంకరమైనది. శరబన్ధాత్=అట్టి శరబంధమునుండి, భ్రాతరౌ=సోదరులైన, తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, ప్రభావైఃవా=ప్రభావములచేతనో, మాయయా=మాయచేతనో, మోహనేన వా=మోహింపచేయుటచేతనో, విముక్తౌ=విడిపింపబడినారు. తత్=దానిని, న జానే=ఎరుగను.

తా. భయంకరమైన ఆ శరబంధమును అందరు దేవతలు గాని, గొప్ప బలము గల అసురులు గాని, యక్షగంధర్వపన్నగులు గాని విడిపింపజాలరు. అట్ట ఆ శరబంధమునుండి సోదరులైన రామలక్ష్మణులు ప్రభావముచేత విడిపించు కొన్నారో, మాయచేత విడిపించుకొన్నారో, మోహింపచేసి విడిపించుకున్నారో నాకు తెలియుటలేదు. 6, 7

మూ. యే యోధా నిర్గతాః శూరా రాక్షసా మమ శాసనాత్, 8
తే సర్వే నిహతా యుద్ధే వానరైః సుమహాబలైః.

ప్ర. అ. మమ=నాయొక్క, శాసనాత్=ఆజ్ఞవలన, యే=ఏ, శూరాః=శూరులైన, యోధాః=యోధులైన, రాక్షసాః=రాక్షసులు, నిర్గతాః=బయలుదేరి వెళ్ళినారో, తే సర్వే=వాళ్ళందరూ, యుద్ధే=యుద్ధమునందు, సుమహాబలైః=చాల గొప్ప బలము గల, వానరైః=వానరులచేత, నిహతాః=చంపబడినారు.

తా. నా ఆజ్ఞ ప్రకారము యుద్ధానికి వెళ్లిన శూరులైన రాక్షసయోధులందరినీ గొప్ప బలము గల వానరులు చంపివేసినారు. 8

మూ. తం న పశ్యామ్యహం యుద్ధే యోఽద్య రామం సలక్ష్మణమ్, 9
వాశయేత్సబలం వీరం ససుగ్రీవవిభీషణమ్.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, యుద్ధే=యుద్ధమునందు, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, సబలమ్=సైన్యముతో కూడిన, ససుగ్రీవ విభీషణమ్=సుగ్రీవవిభీషణులతో కూడిన, వీరమ్=వీరుడైన, రామమ్=రాముణ్ణి, నాశయేత్=నశింపచేయునో, తమ్=అట్టివానిని, అహమ్=నేను, న పశ్యామి=చూడను.

తా. ఇప్పుడు యుద్ధములో రామలక్ష్మణులను, వారి సైన్యమును, సుగ్రీవవిభీషణులను చంపగలిగినవాడు ఎవ్వడూ నాకు కనబడుటలేదు. 9

మూ. అహో సుబలవాన్ రామో మహదస్త్రబలం చ వై, 10
యస్య విక్రమమాసాద్య రాక్షసా నిధనం గతాః.

ప్ర. అ. యస్య=ఏ రామునియొక్క, విక్రమమ్=పరాక్రమమును, ఆసాద్య=పొంది, రాక్షసాః= రాక్షసులు, నిధనమ్=మరణమును, గతాః=పొందినారో, రామః=అట్టి రాముడు, సుబలవాన్=గొప్ప బలముగలవాడు. అస్త్రబలం చ =ఆతని అస్త్రబలము కూడ, మహత్ వై=గొప్పది కదా. అహో=ఎంత ఆశ్చర్యము!

తా రాముని పరాక్రమముచేత రాక్షసులు నశించినారు. అహో! రాముడు ఎంత బలశాలి ! ఆతని అస్త్రబలము ఎంత గొప్పది ! 10

మూ. అప్రమత్తైశ్చ సర్వత్ర గుల్మై రక్ష్యా పురీ త్వియమ్, 11
అశోకవనికా చైవ యత్ర సీతాభిరక్ష్యతే.

ప్ర. అ. ఇయమ్=ఈ, పురీ=పట్టణము, యత్ర=ఎక్కడ, సీతా=సీత, అభిరక్ష్యతే=రక్షింపబడుచున్నదో, అట్టి, అశోకవనికా చైవ=అశోకవనము, గుల్మైః=సైన్యములచేత (ఒకప్రదేశమునందున్న కొంతమంది సైనికుల సముదాయము గుల్మము) అప్రమత్తైః=ఏమరిపాటు లేనివారుగా ఉండి, సర్వత్ర=అంతటను, రక్ష్యా తు= రక్షించదగినది.

తా. గుల్మములలోని సైనికులందరు ఈ లంకానగరమును, సీత రక్షింపబడుచున్న అశోకవనమును అంతటా కూడ ఏమరిపాటు లేకుండ రక్షించుచుండవలెను. 11

మూ. నిష్క్రిమో వా ప్రవేశో వా జ్ఞాతవ్యః సర్వదైవ నః, 12
యత్ర యత్ర భవేద్గుల్మస్తత్ర తత్ర పునః పునః.

ప్ర. అ. యత్ర యత్ర=ఎక్కడెక్కడ, గుల్మః=గుల్మము, భవేత్=ఉండునో, తత్ర తత్ర=అక్కడక్కడ, పునః పునః=మాటిమాటికి, సర్వదైవ=ఎల్లపుడూ, నిష్క్రిమో వా=జనులు బైటకు వెళ్ళుట గాని, ప్రవేశో వా=లోనికి ప్రవేశించుట గాని, నః=మనకు, జ్ఞాతవ్యః=తెలియదగినది.

తా. గుల్మములు ఎక్కడెక్కడ ఉన్నవో అక్కడ ఎవరు పురమునుండి బైటకు వెళ్ళుచున్నారో, లోనికి ప్రవేశించుచున్నారో మనకు అన్నివేళలా పూర్తిగా తెలియవలెను. 12

మూ. సర్వతశ్చాపి తిష్ఠధ్వం స్వైః స్వైః పరివృతా బలైః, 13
ద్రష్టవ్యం చ పదం తేషాం వానరాణాం నిశాచరాః.

ప్ర. అ. నిశాచరాః=రాక్షసులారా, స్వైః స్వైః=తమ తమ, బలైః=సైన్య ములతో, పరివృతాః=కూడినవారై, సర్వతః=అన్ని వైపులా, తిష్ఠధ్వమ్=ఉండండి. తేషామ్=ఆ, వానరాణామ్=వానరులయొక్క, పదమ్=సంచారము (సంకల్పము), ద్రష్టవ్యం చ=చూడదగినది.

తా. ఓ ! రాక్షసులారా ! మీరు మీ సైన్యములతో అన్నివైపులా నిలచి ఉండి వానరుల సంచారమును ఆలోచనను కనిపెట్టుచు ఉండవలెను. 13

మూ. ప్రదోషే వార్ధరాత్రే వా ప్రత్యూషే వాపి సర్వశః, 14
నావజ్ఞా తత్ర కర్తవ్యా వానరేషు కదాచన,
ద్విషతాం బలముద్యుక్తమాపతత్కం స్థితం తథా. 15

ప్ర. అ. ప్రదోషే వా=సాయంకాలమునందు గాని, అర్ధరాత్రే వా=అర్ధరాత్రమునందు గాని, ప్రత్యూషే వా=ప్రాతఃకాలమునందు గాని, సర్వశః=అన్నివేళలా, కదాచన=ఎన్నడూ, తత్ర వానరేషు=ఆ వానరుల విషయమున, అవజ్ఞా=అనాదరము, న కర్తవ్యా=చేయదగినదికాదు. ద్విషతామ్=శత్రువులయొక్క, బలమ్=సైన్యము, ఉద్యుక్తమ్=ఉద్యమించుచున్నదా, ఆపతత్=వచ్చుచున్నదా, తథా=మరియు, స్థితమ్=నిలచి ఉన్నదా (చూచుచుండవలెను.)

తా. సాయంకాలమునందుగాని, అర్ధరాత్రమునందు గాని, ప్రాతఃకాలమునందు గాని అన్నివేళలా అప్రమత్తులై ఉండవలెను. వానరుల విషయమున ఎన్నడూ అనాదరము చూపకూడదు. శత్రువుల సైన్యము యుద్ధానికి ఉద్యమించుచున్నదో, దండెత్తి వచ్చుచున్నదో, నిలచి ఉన్నదో చూచుచుండవలెను.

మూ. తతస్తే రాక్షసాః సర్వే శ్రుత్వా లఙ్కాధిపస్య తత్,
వచనం సర్వమాతిష్ఠన్ యథావత్తు మహాబలాః. 16

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలాః=గొప్ప బలము గల, సర్వే=సమస్తమైన, తే రాక్షసాః=ఆ రాక్షసులు, లఙ్కాధిపస్య=రావణునియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, సర్వమ్=దాని నంతను, ఆతిష్ఠన్=చేసిరి.

తా. మహాబలశాలులైన ఆ రాక్షసులందరూ రావణుని మాటలు విని ఆతని ఆజ్ఞ ప్రకారము చేసిరి. 16

మూ. స తాన్ సర్వాన్ హి సందిశ్య రావణో రాక్షసాధిపః,
మన్యుశల్యం వహన్ దీనః ప్రవివేశ స్వమాలయమ్. 17

ప్ర. అ. సః=ఆ, రాక్షసాధిపః=రాక్షసప్రభువైన, రావణః=రావణుడు, తాన్=వాళ్ళను, సర్వాన్=అందరినీ, సందిశ్య=ఆజ్ఞాపించి, మన్యుశల్యమ్=దుఃఖశల్యమును, వహన్=ధరించుచు, దీనః=దీనుడై, స్వమ్=తనదైన, ఆలయమ్=గృహమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. రాక్షసరాజైన రావణుడు ఆ రాక్షసులను ఆ విధముగా ఆజ్ఞాపించి, దుఃఖమనే శల్యముతో బాధపడుచు, దీనుడై తన గృహములో ప్రవేశించెను. 17

మూ. తతః స సందీపితకోపపాన్నా
ర్నిశాచరాణామధిపో మహాబలః,
తదేవ పుత్రవ్యసనం విచిన్తయన్
ముహుర్ముహుశ్చైవ తదా వ్యనిఃశ్వసత్. 18

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ద్విపప్తతితమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలః=గొప్ప బలము గల, నిశాచరాణామ్=రాక్షసులయొక్క, అధిపః=ప్రభువు, సందీపితకోపవహ్నిః=ప్రజ్వలింపచేయబడిన, కోపాగ్ని కలవాడై, తత్=ఆ, పుత్రవ్యసనమ్ ఏవ= పుత్రవ్యసనమునే, విచిన్తయన్=ఆలోచించుచు, తదా=అప్పుడు, ముహుః ముహుఃమాటిమాటికి, వ్యనిఃశ్వసత్=నిట్టూర్చెను.

తా. అప్పుడు మహాబలశాలియైన రావణుడు కోపాగ్నితో మండిపడుచు, ఆ పుత్రవ్యసనమును గూర్చియే ఆలోచించుచు మాటిమాటికి నిట్టూర్చెను. 18

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బదిరెండవ సర్గ సమాప్తము.

# అథ త్రిసప్తతితమః సర్గః

[ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమును ప్రయోగించి రామలక్ష్మణులను వానరసైన్యమును మూర్ఛ చెందించుట.]

మూ. తతో హతాన్ రాక్షసపుఙ్గవాంస్తాన్
దేవాన్తకాదిత్రిశిరోతికాయాన్,
రక్షోగణాస్తత్ర హతావశిష్టా
స్తే రావణాయ త్వరితాః శశంసుః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తత్ర=అక్కడ, హతావశిష్టాః=చంపబడగా మిగిలిన, తే=ఆ, రక్షోగణాః= రాక్షసగణములు, త్వరితాః=తొందరపడుచున్నవై, రాక్షసపుంగవాన్=రాక్షసశ్రేష్ఠులైన, తాన్=ఆ, దేవాన్తకాదిత్రిశిరోతికాయాన్=దేవాంతకుడు మొదలైనవారిని, త్రిశిరస్సును, అతికాయుణ్ణి, హతాన్=చంపబడిన వారినిగా, రావణాయ=రావణునకు, శశంసుః=చెప్పినవి.

తా. అప్పుడు చావగా మిగిలిన రాక్షసు లందరూ తొందరగా వెళ్లి దేవాంతకుడు, త్రిశిరస్సు, అతికాయుడు మొదలైన రాక్షసవీరు లందరూ మరణించినట్లుగా రావణునకు తెలిపిరి. 1

మూ. తతో హతాంస్తాన్ సహసా విశమ్య
రాజా మహాబాష్పపరిప్లుతాక్షః,
పుత్రక్షయం భ్రాతృవధం చ ఘోరం
విచిన్త్య రాజా విపులం ప్రదధ్యౌ. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాజా=ఐశ్వర్యాదులతో ప్రకాశించుచున్న, రాజా=రాక్షసరాజు, తాన్=వాళ్లను, హతాన్=చంపబడినవాళ్లనుగా, సహసా=హఠాత్తుగా, విశమ్య=విని, మహాబాష్పపరిప్లుతాక్షః=అధికమైన కన్నీటితో నిండిన నేత్రములు గలవాడై, ఘోరమ్=ఘోరమైన, పుత్రక్షయమ్=పుత్రుల క్షయమును, భ్రాతృవధం చ=సోదరుల వధను, విచిన్త్య=ఆలోచించి, విపులమ్=అధికముగా, ప్రదధ్యౌ=ధ్యానము చేసెను.

తా. ఐశ్వర్యాదులతో ప్రకాశించుచున్న రావణుడు వాళ్ల మరణమును గూర్చి విని, అధికముగా కన్నీరు కార్చుచు, ఘోరమైన ఆ పుత్రవినాశమును, సోదరుల

మరణమును గూర్చి ఆలోచించుచు చాలసేపు మౌనముగా ఉండిపోయెను.

మూ. తతస్తు రాజానముదీక్ష్య దీనం
శోకార్ణవే సంపరిపుప్లువానమ్,
రథర్షభో రాక్షసరాజసూను
స్తమిన్ద్రజిద్వాక్యమిదం బభాషే. 3

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దీనమ్=దీనుడు, శోకార్ణవే=శోకసముద్రమునందు, సంపరిపుప్లువానమ్= తేలుచున్నవాడు అయిన, రాజానమ్=రాజును, ఉదీక్ష్య=చూచి, రథర్షభః=రథికులలో శ్రేష్ఠుడు, రాక్షసరాజసూనుః= రాక్షసరాజు పుత్రుడు అయిన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, తమ్=ఆతనిని గూర్చి, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, బభాషే= పలికెను.

తా. దీనుడై శోకసముద్రములో తేలుచున్న రావణుని జూచి, రథికులలో శ్రేష్ఠుడు, ఆతని కుమారుడు అయిన ఇంద్రజిత్తు ఇట్లు పలికెను. 3

మూ. న తాత మోహం పరిగన్తుమర్హసే
యత్రేన్ద్రజిజ్జీవతి నైర్ఋతేశ,
నేన్ద్రారిబాణాభిహతో హి కశ్చిత్
ప్రాణాన్ సమర్థః సమరేఽభిపాతుమ్. 4

ప్ర. అ. నైర్ఋతేశ=రాక్షసరాజువైన, తాత=తండ్రీ! యత్ర=ఏ సమయమునందు, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, జీవతి=జీవించి ఉన్నాడో, అప్పుడు, మోహమ్=మోహమును, పరిగన్తుమ్=పొందుటకు, న అర్హసే=తగవు. సమరే= యుద్ధమునందు, ఇన్ద్రారిబాణాభిహతః=ఇంద్రజిత్తు బాణములచేత కొట్టబడిన, కశ్చిత్=ఎవ్వడూ, ప్రాణాన్=ప్రాణములను, అభిపాతుమ్=రక్షించుకొనుటకు, న సమర్థః హి=సమర్థుడు కాడు కదా?

తా. రాక్షసప్రభువైన ఓ! తండ్రీ! ఈ ఇంద్రజిత్తు జీవించి ఉండగా నీవు ఇట్లు దుఃఖించుట తగదు. యుద్ధములో ఇంద్రజిత్తు బాణముల దెబ్బ తిన్నవాడెవ్వడూ ప్రాణాలను రక్షించుకొనజాలడు. 4

మూ. పశ్యాద్య రామం సహ లక్ష్మణేన
మద్బాణనిర్భిన్నవికీర్ణదేహమ్,
గతాయుషం భూమితలే శయానం
శితైః శరైరాచితసర్వగాత్రమ్. 5

ప్ర. అ. అద్య=ఈనాడు, మద్బాణనిర్భిన్నవికీర్ణదేహమ్=నా బాణములచేత

బ్రద్దలుకొట్టబడిన శిథిలమైన దేహము గల, గతాయుషమ్=పోయిన ఆయుర్దాయము గల, భూమితలే=నేలమీద, శయానమ్=శయనించుచున్న, శితైఃశరైఃవాడియైన బాణములచేత, ఆచితసర్వగాత్రమ్=వ్యాప్తమైన సమస్తావయవములు గల, లక్ష్మణేన సహ= లక్ష్మణునితో కూడిన, రామమ్=రాముణ్ణి, పశ్య=చూడుము.

తా. ఈనాడు రామలక్ష్మణుల శరీరములను బాణములచేత భేదించి ఇటు అటు పడవేసెదను. వాళ్ల అవయవము లన్నీ వాడియైన బాణములచే గ్రుచ్చబడి ఉండును. ఈ విధముగా వాళ్ళిద్దరూ ఆయుస్సు కోల్పోయి నేలమీద శయనించి ఉండగా చూడగలవు. 5

మూ. ఇమాం ప్రతిజ్ఞాం శృణు శక్రశత్రోః
సునిశ్చితాం పౌరుషదైవయుక్తామ్,
అద్యైవ రామం సహ లక్ష్మణేన
పంతర్పయిష్యామి శరైరమోఘైఃశరైరమోఘైఃశరైరమోఘైఃశ

విష్ణుపరాక్రమమును చూచినట్లు ఇప్పుడే చూడగలరు. 7

మూ. స ఏవముక్త్వా త్రిదశేన్ద్రశత్రు
రాపృచ్ఛ్య రాజానమదీనసత్త్వః,
సమారురోహానిలతుల్యవేగం
రథం ఖరశ్రేష్ఠసమాధియుక్తమ్. 8

ప్ర. అ. సః ఆ, త్రిదశేన్ద్రశత్రుః=ఇంద్రజిత్తు, అదీనసత్త్వః=దీనము కాని మనస్సు కలవాడై, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, రాజానమ్=రాజును, ఆపృచ్ఛ్య=అడిగి, అనిలతుల్యవేగమ్=అగ్నితో సమానమైన వేగము గల, ఖర శ్రేష్ఠసమాధియుక్తమ్=శ్రేష్ఠములైన ఖరములచేత కట్టబడిన, రథమ్=రథమును, సమారురోహ=ఎక్కెను.

తా. ఆ ఇంద్రజిత్తు ఇట్లు పలికి, ఉత్సాహముతో కూడిన మనస్సుకలవాడై, రాక్షసరాజు అనుమతి గ్రహించి వాయువుతో సమానమైన వేగము గల, శ్రేష్ఠములైన గాడిదలు కట్టిన రథమును ఎక్కెను. 8

మూ. సమాస్థాయ మహాతేజా రథం హరిరథోపమమ్,
జగామ సహసా తత్ర యత్ర యుద్ధమరిందమః. 9

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, అరిందమః=శత్రుపీడకుడైన ఆ ఇంద్రజిత్తు, హరిరథోపమమ్= సూర్యుని రథముతో సమానమైన, రథమ్=రథమును, సమాస్థాయ=అధిష్ఠించి, యత్ర=ఎక్కడ, యుద్ధమ్= యుద్ధము జరుగుచుండెనో, తత్ర=అక్కడికి, సహసా=వెంటనే, జగామ=వెళ్లెను.

తా. గొప్ప తేజస్సు కలవాడు, శత్రుసంహారకుడు అయిన ఆ ఇంద్రజిత్తు సూర్యరథమువంటి రథము నెక్కి వెంటనే యుద్ధము జరుగుచున్న ప్రదేశమునకు వెళ్లెను. 9

మూ. తం ప్రస్థితం మహాత్మానమనుజగ్ముర్మహాబలాః,
సంహర్షమాణా బహవో ధనుఃప్రవరపాణయః. 10
గజస్కన్ధగతాః కేచిత్కేచిత్పరమవాజిభిః,
వ్యాఘ్రవృశ్చికమార్జారఖరోష్ట్రైశ్చ భుజంగమైః, 11
వరాహైః శ్వాపదైః సింహైర్గజ్జద్భిశ్చ పర్వతోపమైః,
కాకహంసమయూరైశ్చ రాక్షసా భీమవిక్రమాః. 12
ప్రాసముద్గరనిస్త్రింశపరశ్వధగదాధరాః,
భుశుణ్డిముద్గరాయష్టిశతఘ్నీపరిఘాయుధాః. 13

ప్ర. అ. మహాబలాఃగొప్ప బలము గలవారు, భీమవిక్రమాఃభయంకర మైన పరాక్రమము గలవారు అయిన, బహవఃచాలమంది, రాక్షసాఃరాక్షసులు, సంహర్షమాణాఃసంతోషించుచు, ధనుఃప్రవరపాణయఃశ్రేష్ఠములైన ధనస్సులు హస్తములందు కలవారై, ప్రాసముద్గరనిస్త్రింశపరశ్వథగదాధరాఃప్రాసలను, ముద్గ రములను, ఖడ్గములను, గండ్రగొడ్డళ్లను, గదలను ధరించినవారై, భుశుణ్డిముద్గరా యష్టిశతఘ్నిపరిఘాయుధాఃభుశుండులు, ముద్గరములు, యష్టులు, శతఘ్నులు, పరిఘలు ఆయుధములుగా గలవారై, ప్రస్థితమ్ప్రయాణమైన, మహాత్మానమ్మహాత్ముడైన, తమ్ఆతనిని, అనుజగ్ముఃఅనుసరించిరి. కేచిత్కొందరు, గజస్కన్ధగతాఃఏనుగుల మూపులను ఎక్కినవారై, కేచిత్కొందరు, పరమవా జిభిఃశ్రేష్ఠములైన అశ్వములతోను పర్వతోపమైఃపర్వతములతో సమానములైన, వ్యాఘ్రఋక్షశ్శికమార్జారఖరోష్ట్రైఃపెద్ద పులులతోను, తోడేళ్లతోను, పిల్లులతోను, గాడిద లతోను, ఒంటెలతోను, భుజంగమైఃసర్పములతోను, సింహైఃసింహములతోను, జమ్బుకైఃనక్కలతోను, వెళ్లిరి.

తా యుద్ధమునకై ప్రయాణమై వెళ్లుచున్న ఆ ఇంద్రజిత్తు వెనుక మహాబలశాలులు, భయంకరమైన పరాక్రమము గలవారు అయిన అనేకరాక్షసులు ఉత్సాహముతో వెళ్లిరి. వారు శ్రేష్ఠములైన ధనస్సులను, ప్రాస- ముద్గర-ఖడ్గములను, గండ్రగొడ్డళ్లను, గదలను, భుశుండి-ముద్గర-యష్టి-శతఘ్ని-పరిఘలను ధరించిరి. వారిలో కొందరు ఏనుగులపై ఎక్కి, కొందరు గుఱ్ఱముల నెక్కి వెళ్లిరి. కొందరు వ్యాఘ్రములను, పర్వతాకారములైన తోళ్లను, పిల్లులను, గాడిదలను, ఒంటెలను, సర్పములను, అడవిపందులను, క్రూరమృగములను, సింహములను, నక్కలను ఎక్కి వెళ్లిరి. 10-13

మూ. స శఙ్ఖనినదైః పూర్ణైర్భేరీణాం చాపి నిఃస్వనైః,
జగామ త్రిదశేన్ద్రారిరాజిం వేగేన వీర్యవాన్. 14

ప్ర. అ. వీర్యవాన్పరాక్రమవంతుడైన, సఃఆ, త్రిదశేన్ద్రారిఃఇంద్ర జిత్తు, పూర్ణైఃపూర్ణములైన, శఙ్ఖనినదైఃశంఖధ్వనులతోను, భేరీణామ్భేరీలయొక్క, నిఃస్వనైఃధ్వనులతోను, ఆజిమ్యుద్ధమును గూర్చి, వేగేనవేగముతో, జగామవెళ్లెను.

తా. పరాక్రమవంతుడైన ఆ ఇంద్రజిత్తు గంభీరమైన శంఖధ్వనులతోను, భేరీలధ్వనులతోను వేగముగా యుద్ధమునకు వెళ్లెను. 14

మూ. స శఙ్ఖశశివర్ణేన ఛత్రేణ రిపుసూదనః,
రరాజ ప్రతిపూర్ణేన నభశ్చన్ద్రేమసా యథా. 15

ప్ర. అ. రిపుసూదనః=శత్రువులను పీడించు, సః=అతడు, శఙ్ఖశశివర్ణేన=శంఖమువంటి చంద్రునివంటి కాంతి గల, ఛత్రేణ=ఛత్రముతో, ప్రతిపూర్ణేన=పూర్ణుడైన, చన్ద్రిమసా=చంద్రునితో, నభః యథా=ఆకాశము వలె, రరాజ= ప్రకాశించెను.

తా. శత్రుసంహారకు డైన ఆతడు శంఖము వలె చంద్రుడువలె ఉన్న ఛత్రముతో, పూర్ణచంద్రునితో ఆకాశమువలె ప్రకాశించెను. 15

మూ. అవీజ్యత తతో వీరో హైమైర్హేమవిభూషణైః,
చారుచామరముఖ్యైశ్చ ముఖ్యైః సర్వధనుష్మతామ్. 16

ప్ర. అ. తతః=అటు పిమ్మట, హేమవిభూషణైః=బంగారుఅలంకారములు గల, సర్వధనుష్మతామ్= సకలధనుర్ధారులలో, ముఖ్యైః=ముఖ్యుడైన, వీరః=వీరుడైన ఇంద్రజిత్తు, హైమైః=బంగారువికారమైన, చారుచామరముఖ్యైః=సుందరమైన శ్రేష్ఠమైన చామరములచేత, అవీజ్యత=వీచబడెను.

తా. అప్పుడు సకలధనుర్ధారులలో శ్రేష్ఠుడైన బంగారు అలంకారములు ధరించిన ఆ వీరుడైన ఇంద్రజిత్తును అందమైన బంగారపు చామరములతో వీచిరి.

మూ. స తు దృష్ట్వా వినిర్యాన్తం బలేన మహతా వృతమ్,
రాక్షసాధిపతిః శ్రీమాన్ రావణః పుత్రమబ్రవీత్. 17

ప్ర. అ. రాక్షసాధిపతిః=రాక్షసుల ప్రభువు, శ్రీమాన్=శ్రీమంతుడు అయిన, సః=ఆ, రావణః=రావణుడు, మహతా=గొప్పదైన, బలేన=సేనతో, వృతమ్=కూడిన, వినిర్యాన్తమ్=బయలుదేరుచున్న, తం పుత్రమ్=ఆ పుత్రుణ్ణి, దృష్ట్వా=చూచి, అబ్రవీత్=పలికెను.

తా. రాక్షసరాజైన శ్రీమంతుడైన ఆ రావణుడు గొప్ప సైన్యముతో బయలుదేరుచున్న ఆ కుమారుణ్ణి చూచి ఇట్లు పలికెను. 17

మూ. త్వమప్రతిరథః పుత్ర త్వయా వై వాసవో జితః,
కింపునర్మానుషం ధృష్యం నిహనిష్యసి రాఘవమ్. 18
తథోక్తో రాక్షసేన్ద్రేణ ప్రత్యగృహ్ణన్మహాశిషః.

ప్ర. అ. పుత్ర=పుత్రుడా! త్వమ్=నీవు, అప్రతిరథః=ప్రతిరథుడు (ఎదిరించు రథికుడు) లేనివాడవు. త్వయా=నీచేత, వాసవః=దేవేంద్రుడు, జితః=జయింపబడినాడు. మానుషమ్=మనుష్యుడు, ధృష్యమ్=ఎదిరింపశక్యమైనవాడూ ఆయిన, రాఘవమ్=రాముణ్ణి, నిహనిష్యసి=చంపగలవు; కిం పునః=ఈ విషయము చెప్పవలెనా? రాక్షసేన్ద్రేణ=రాక్షసరాజుచేత, తథా=అట్లు, ఉక్తః=పలకబడిన ఆతడు,

మహాశిషఃగొప్ప ఆశీర్వాదములను, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించెను.

తా. "కుమారా! నిన్ను ఎదిరించగల రథికుడు లేడు; నీవు దేవేంద్రుణ్ణి జయించినవాడవు. మానవుడు, ఎదిరింప శక్యమైనవాడూ అయిన రాముణ్ణి జయించగల వని వేరే చెప్పవలెనా!" ఇంద్రజిత్తు ఇట్లనుచున్న రాక్షసరాజు మాటలు విని అతని గొప్ప ఆశీర్వాదములను గ్రహించెను. 18

మూ. తతస్తిన్ద్రజితా లఙ్కా సూర్యప్రతిమతేజసా, 19
రరాజాప్రతివీర్యేణ ద్యౌరివార్కేణ భాస్వతా.

ప్ర. అ. తతఃఅటు పిమ్మట, సూర్యప్రతిమతేజసాసూర్యునితో సమానమైన తేజస్సు గల, అప్రతివీర్యేణఎదిరించగల పరాక్రమము లేని, ఇన్ద్రజితాఇంద్రజిత్తుతో, లఙ్కాలంక, భాస్వతాప్రకాశించుచున్న, అర్కేణసూర్యునితో, ద్యౌఃఇవఆకాశము వలె, రరాజప్రకాశించెను.

తా. అప్పుడు సూర్యుని వంటి తేజస్సు గల, ఎదిరించగల పరాక్రమవంతులు లేని ఆ ఇంద్రజిత్తుతో లంకాపట్టణము, ప్రకాశించుచున్న సూర్యునితో ఆకాశము వలె ప్రకాశించెను. 19

మూ. స సంప్రాప్య మహాతేజా యుద్ధభూమిమరిన్దమఃఁ, 20
స్థాపయామాస రక్షాంసి రథం ప్రతి సమన్తతఃఁ.

ప్ర. అ. మహాతేజాఃగొప్ప తేజస్సు గల, అరిన్దమఃశత్రువినాశకుడైన, సఃఅతడు, యుద్ధభూమిమ్= యుద్ధభూమిని, సంప్రాప్యపొంది, రక్షాంసిరాక్షసులను, రథం ప్రతి సమన్తతఃరథముచుట్టూ, స్థాపయామాస= నిలిపెను.

తా. గొప్ప తేజస్సు గలవాడు, శత్రువినాశకుడు అయిన ఆతడు యుద్ధభూమిని చేరి రాక్షసులను తన రథము చుట్టూ నిలబెట్టెను.

వి. "యుద్ధభూమిమ్ "అనుదానికి" యుద్ధములో జయము సంపాదించుటకై హోమము చేయు భూమిని అనగా నికుంభిల అను ప్రదేశమును అని వ్యాఖ్యాతలు అర్థము వ్రాసినారు. కాని "యుద్ధభూమిమ్" కి బదులు "యజ్ఞభూమిమ్" అనే పాఠం ఉన్నచో బాగుండును. ప్రాచ్యప్రతిలో-

"రథేనాశ్వయుజా వీరఃఁ శీఘ్రం గత్వా నికుమ్భిలామ్,
స సంప్రాప్య మహాతేజా యజ్ఞభూమిమరిన్దమఃఁ"
అని స్పష్టార్థమైన పాఠం ఉన్నది. 20

మూ. తతస్తు హుతభోక్తారం హుతభుక్సదృశప్రభః, 21
జుహువే రాక్షసశ్రేష్ఠో విధివన్మన్త్రిసత్తమైః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హుతభుక్సదృశప్రభః=అగ్నితో సమానమైన కాంతి గల, రాక్షసశ్రేష్ఠః=ఆ రాక్షసశ్రేష్ఠుడు, మన్త్రిసత్తమైః=శ్రేష్ఠములైన మంత్రములతో, హుతభోక్తారమ్=అగ్నిని, విధివత్=యథాశాస్త్రముగా, జుహువే=హోమము చేసెను.

తా. పిమ్మట అగ్నితో సమానమైన కాంతి గల ఆ రాక్షసశ్రేష్ఠుడు శ్రేష్ఠములైన మంత్రములు పఠించుచు అగ్నిలో యథాశాస్త్రముగా హోమము చేసెను. 21

మూ. స హవిర్లాజసంస్కారై ర్మాల్యగన్ధపురస్కృతైః, 22
జుహువే పావకం తత్ర రాక్షసేన్ద్రిః ప్రతాపవాన్.

ప్ర. అ. ప్రతాపవాన్=ప్రతాపము గల, సః=ఆ, రాక్షసేన్ద్రిః=రాక్షసనాయకుడు, మాల్యగన్ధపురస్కృతైః=పుష్పమాలలతోను, సుగంధద్రవ్యములతోను కూడిన, హవిర్లాజసంస్కారైః=సంస్కరింపబడిన హవిస్సులతోను లాజలతోను, తత్ర=అక్కడ, పావకమ్=అగ్నిని, జుహువే=హోమము చేసెను.

తా. ప్రతాపవంతుడైన ఆ రాక్షసనాయకుడు సంస్కరించిన హవిస్సును, పేలాలను, పుష్పమాలలను, సుగంధద్రవ్యములను అగ్నిలో హోమము చేసెను.

మూ. శస్త్రాణి శరపత్రాణి సమిధోఽథ విభీతకాః, 23
లోహితాని చ వాసాంసి స్రువం కార్ష్ణాయసం తథా.

ప్ర. అ. శస్త్రాణి=ఆయుధములు, శరపత్రాణి=రెల్లుగడ్డిపోచలు (బర్హిస్సుగా ఉపయోగించెను.) అథ=పిమ్మట, విభీతకాః=విభీతకవృక్షసంబంధమైన,సమిధః=సమిధలను, లోహితాని=ఎఱ్ఱనైన, వాసాంసి చ=వస్త్రములను, తథా=మరియు, కార్ష్ణాయసమ్=ఇనుము వికారమైన, స్రువమ్=స్రువమును ఉపయోగించెను.

తా. (అప్పుడు అతడు అభిచారక్రియలో విధింపబడిన సామగ్రిని ఉపయోగించెను.) ఆయుధములను, రెల్లుగడ్డిని బర్హిస్సుగాను, విభీతకవృక్షము కట్టి లను సమిధలను, ఇనుప స్రువమును ఉపయోగించెను. ఎఱ్ఱని వస్త్రములు ధరించెను. 23

మూ. స తత్రాగ్నిం సమాస్తీర్య శరపత్రైః సతోమరైః, 24
ఛాగస్య కృష్ణవర్ణస్య గలం జగ్రాహ జీవతః.

ప్ర. అ. సః=అతడు, తత్ర=అక్కడ, సతోమరైః=తోమరములతో

కూడిన, శరపత్రైః=రెల్లుగడ్డిపరకలచేత, అగ్నిమ్=అగ్నిని (అగ్నిచుట్టూ), సమాస్తీర్య=పరిచి, కృష్ణవర్ణస్య=నల్లటి రంగుగల, జీవతః=జీవించియున్న, ఛాగస్య=మేకయొక్క, గలమ్=కంఠమును, జగ్రాహ=గ్రహించెను.

తా. అతడు అక్కడ అగ్నిచుట్టూ రెల్లుగడ్డి, తోమరములూ పరిచి జీవించియున్న నల్లని మేక కంఠమును గ్రహించెను. 24

మూ. సకృదేవ సమిద్ధస్య విధూమస్య మహార్చిషః, 25
బభూవుస్తాని లిఙ్గాని విజయం యాన్యదర్శయన్.

ప్ర. అ. సకృదేవ=ఒక్కమారుగా, సమిద్ధస్య=ప్రజ్వలించిన, విధూమస్య=ధూమములేని, మహార్చిషః=పెద్ద జ్వాల గల అగ్నియొక్క, యాని=ఏవి, విజయమ్=విజయమును, అదర్శయన్=చూపినవో, తాని=ఆ, లిఙ్గాని=చిహ్నములు, బభూవుః=ఏర్పడినవి.

తా. ఒకే మారు భగ్గుమని మండిన ధూమము లేని పెద్ద జ్వాల గల అగ్నియందు విజయసూచకములైన చిహ్నములు కనపడినవి. 25

మూ. ప్రదక్షిణావర్తశిఖస్తప్తకాఞ్చనసన్నిభః,
హవిస్తత్ ప్రతిజగ్రాహ పావకః స్వయముత్థితః. 26

ప్ర. అ. తప్తకాఞ్చనసన్నిభః=కరిగించిన బంగారముతో సమానమైన, పావకః=అగ్ని, స్వయమ్=స్వయముగా, ఉత్థితః=పైకి లేచినదై, ప్రదక్షిణావర్తశిఖః=ప్రదక్షిణముగా తిరుగుచున్న జ్వాలలు కలదై, తత్=ఆ, హవిః=హవిస్సును, ప్రతిజగ్రాహ=స్వీకరించెను.

తా. కరిగించిన బంగారము వంటి కాంతి గల అగ్ని స్వయముగా పైకి లేచి ప్రదక్షిణముగా తిరుగుచున్న జ్వాలలు కలదై ఆ హవిస్సును స్వీకరించెను.

మూ. సోఽస్త్రమాహారయామాస బ్రాహ్మమస్త్రవిశారదః, 27
ధనుశ్చాత్మరథం చైవ సర్వం తత్రాభ్యమన్త్రయత్.

ప్ర. అ. అస్త్రవిశారదః=అస్త్రములయందు నేర్పు కల, సః=అతడు, బ్రాహ్మమ్ అస్త్రమ్= బ్రహ్మాస్త్రమును, ఆహారయామాస=రప్పించెను. తత్ర=అక్కడ, ధనుశ్చ=ధనుస్సును, ఆత్మరథం చైవ=తన రథమును, సర్వమ్=అంతనూ, అభ్యమన్త్రయత్=అభిమంత్రించెను.

తా. అస్త్రములయందు నేర్పుగల అతడు బ్రహ్మాస్త్రము ఆవాహనము చేసి అక్కడ ధనుస్సునూ, తన రథమునూ అన్నింటినీ కూడ దానితో అభిమంత్రించెను. 27

మూ. తస్మిన్నాహూయమానేఽస్త్రే హూయమానే చ పావకే,
పార్థ్యగ్రహేన్దునక్షత్రం వితత్రాస నభస్తలమ్. 28

ప్ర. అ. తస్మిన్=ఆ, అస్త్రే=అస్త్రము, ఆహూయమానే=ఆహ్వానింపబడుచుండగా, పావకే=అగ్ని, హూయమానే చ=హోమము చేయబడుచుండగా, పార్థ్యగ్రహేన్దునక్షత్రమ్=సూర్య-గ్రహ-చంద్ర-నక్షత్రములతో కూడిన, నభస్తలమ్=ఆకాశము, వితత్రాస=చలించెను.

తా. అతడు అగ్నిలో హోమము చేసి బ్రహ్మాస్త్రమును ఆహ్వానించుచున్నప్పుడు సూర్య-గ్రహ-చంద్ర- నక్షత్రములతో కూడిన ఆకాశము చలించెను. 28

మూ. స పావకం పావకదీప్తతేజా
హుత్వా మహేన్ద్రప్రతిమప్రభావః,
స చాపబాణాసిరథాశ్వసూతః
ఖేఽన్తర్దధేత్మాన మచిన్త్యవీర్యః. 29

ప్ర. అ. పావకదీప్తతేజాః=అగ్నివలె ప్రకాశించుచున్న తేజస్సు కలవాడూ, మహేన్ద్రప్రతిమప్రభావః=మహేంద్రునితో సమానమైన ప్రభావంకలవాడూ, అచిన్త్యవీర్యః=ఊహింప శక్యము కాని పరాక్రమము కలవాడూ ఐన, సః=అతడు, సచాపబాణాసిరథాశ్వసూతః=ధనుస్సూ, బాణములూ, ఖడ్గములూ, రథమూ, అశ్వములూ, సారథీ వీటితో కూడినవాడై, ఖే=ఆకాశమునందు, ఆత్మానమ్=తనను, అన్తర్దధే=అంతర్ధానము చేసెను.

తా. అగ్నివలె ప్రకాశించుచున్న తేజస్సూ, మహేంద్రునితో సమానమైన ప్రభావమూ, ఊహించ శక్యము కాని పరాక్రమమూ కల ఆ ఇంద్రజిత్తు అగ్నిలో హోమము చేసి ధనుర్బాణ-ఖడ్గ-రథ-అశ్వ-సారథులతో సహా ఆకాశములో అంతర్ధానము చెందెను. 29

మూ. తతో హయరథాకీర్ణం పతాకాధ్వజశోభితమ్,
నిర్యయౌ రాక్షసబలం నర్దమానం యుయుత్సయా. 30

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హయరథాకీర్ణమ్=గుఱ్ఱములతోనూ, రథములతోనూ వ్యాప్తమైన, పతాకాధ్వజశోభితమ్=పతాకలచేత, ధ్వజములచేత శోభింపచేయబడిన, రాక్షసబలమ్=రాక్షససేన, యుయుత్సయా= యుద్ధము చేయుటకు కోరికతో, నర్దమానమ్=ధ్వనిచేయుచూ, నిర్యయౌ=బయలుదేరెను.

తా. పిమ్మట గుఱ్ఱములతోనూ, రథములతోనూ నిండి, పతాకలచేత, ధ్వజములచేత శోభింపచేయబడిన రాక్షససైన్యము యుద్ధము చేయవలె నను

కోరికతో గర్జించుచూ బయలుదేరెను. 30

మూ. తే శరైర్బహుభిశ్చిత్రైస్తీక్ష్ణవేగైరలఙ్కృతైః,
తోమరైరఙ్కుశైశ్చాపి వానరాన్ జఘ్నురాహవే. 31

ప్ర. అ. తే=ఆ రాక్షసులు, ఆహవే=యుద్ధమునందు, చిత్రైః=చిత్రములూ, తీక్ష్ణవేగైః=తీక్ష్ణమైన వేగము కలవీ, అలంకృతైః=అలంకరించబడినవీ అయిన, బహుభిః=అనేకములైన, శరైః=బాణములచేత, తోమరైః=తోమరములచేత, అఙ్కుశైశ్చాపి=అంకుశములచేత, వానరాన్=వానరులను, జఘ్నుః=చంపిరి.

తా. యుద్ధములో ఆ రాక్షసులు వివిధ ఆకారములూ తీవ్రమైన వేగమూ కల అలంకరింపబడిన అనేకమైన బాణములతోనూ, తోమరములతోనూ, అంకుశములతోనూ వానరులను చంపిరి. 31

మూ. రావణిస్తు సుసంక్రుద్ధస్తాన్నిరీక్ష్య నిశాచరాన్,
హృష్టా భవన్తో యుధ్యన్తు వానరాణాం జిఘాంసయా. 32

ప్ర. అ. సుసంక్రుద్ధః=మిక్కిలి కోపించిన, రావణిః తు=ఆ రావణకుమారుడైతే, తాన్=ఆ, నిశాచరాన్=రాక్షసులను, నిరీక్ష్య=చూచి, భవన్తః=మీరు, హృష్టాః=సంతోషించుచున్నవారై, వానరాణామ్=వానరులయొక్క, జిఘాంసయా=చంపుటయందు కోరికతో, యుధ్యన్తు=యుద్ధము చేయుదురుగాక. (అని పలికెను.)

తా. చాలా కోపముతో నున్న ఇంద్రజిత్తు ఆ రాక్షసులను చూచి, "మీరందరూ వానరులను చంపుటకై ఉత్సాహవంతులై యుద్ధము చేయుడు" అని పలికెను. 32

మూ. తతస్తే రాక్షసాః సర్వే గర్జన్తో జయకాఙ్క్షిణః,
అభ్యవర్షంస్తతో ఘోరం వానరాన్ శరవృష్టిభిః. 33

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, తే రాక్షసాః=ఆ రాక్షసులు, గర్జన్తః =గర్జించుచూ, జయకాఙ్క్షిణః=జయమును కోరుతూ, తతః=అటుపిమ్మట, శరవృష్టిభిః=బాణముల వర్షములచేత, ఘోరమ్=ఘోరముగా, వానరాన్=వానరులను, అభ్యవర్షన్=వర్షించిరి.

తా. పిమ్మట ఆ రాక్షసులందరూ జయమును కోరుచూ, గర్జించుచూ ఆ వానరులమీద భయంకరముగా బాణవర్షములు వర్షించిరి. 33

మూ. స తు వాలీకనారాచైర్గదాభిర్ముపలైరపి,
రక్షోభిః సంవృతః సంఖ్యే వానరాన్ విచకర్త హ. 34

ప్ర. అ. స తు=ఆ ఇంద్రజిత్తైతే, సంఖ్యే=యుద్ధమునందు, రక్షోభిఃరాక్ష సులతో, సంవృతఃకూడినవాడై, నాలీకనారాచైఃనాలీక-నారాచబాణములచేతనూ, గదాభిఃగదలచేతనూ, ముసలైరపిరోకళ్ళచేతనూ, వానరాన్ = వానరులను, విచకర్త హఖండించెను.

తా. ఆ యుద్ధములో రాక్షసులతో కూడిన ఇంద్రజిత్తు నాలీక-నారాచ బాణములచేతనూ, గదలచేతనూ, ముసలములచేతనూ వానరులను ఖండించెను.

మూ. తే వధ్యమానాఃసమరే వానరాఃపాదపాయుధాఃఅభ్యవర్షన్త సహసా రావణిం శైలపాదపై

కల్గించుచూ ఒక్కొక్క బాణముచేత తొమ్మండుగురూ, ఐదుగురూ, ఏడుగురూ చొప్పున వానరులను బ్రద్దలు కొట్టెను. 37

మూ. స శరైః సూర్యసంకాశైః శాతకుమ్భవిభూషణైః,
వానరాన్ సమరే వీరః ప్రమమాథ సుదుర్జయః. 38

ప్ర. అ. సుదుర్జయః=మిక్కిలి జయించుటకు శక్యము కాని, సః వీరః=ఆ వీరుడు, సమరే= యుద్ధమునందు, సూర్యసంకాశైః=సూర్యునితో సమానమైన, శాతకుమ్భవిభూషణైః=బంగారు అలంకారములు గల, శరైః=బాణములచేత, వానరాన్=వానరులను, ప్రమమాథ=మథించెను.

తా. జయింప శక్యము కాని ఆ వీరుడు బంగారముచేత అలంకరింపబడిన సూర్యునితో సమానమైన బాణములచేత యుద్ధమునందు వానరులను మథించెను. 38

మూ. తే భిన్నగాత్రాః సమరే వానరాః శరపీడితాః,
పేతుర్మథితసంకల్పాః సురైరివ మహాసురాః. 39

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, శరపీడితాః=బాణములచేత పీడింపబడిన, తే వానరాః=ఆ వానరులు, భిన్నగాత్రాః=భేదింపబడిన శరీరములు కలవారై, సురైః=దేవతలచేత, మహాసురాః ఇవ=గొప్ప అసురులు వలె, మథితసంకల్పాః=మథింపబడిన సంకల్పము కలవారై, పేతుః=పడిపోయిరి.

తా. యుద్ధమునందు శరములచేత పీడింపబడి బ్రద్దలైన శరీరములు గల ఆ వానరులు దేవతలచేత అసురులు వలె చెడగొట్టబడిన సంకల్పము కలవారై పడిపోయిరి. 39

మూ. తే తపన్తమివాదిత్యం ఘోరైర్బాణగభస్తిభిః,
అభ్యధావన్త సంక్రుద్ధాః సంయుగే వానరర్షభాః. 40

ప్ర. అ. తే=ఆ, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, సంయుగే=యుద్ధమువందు, ఘోరైః=ఘోరములైన, బాణగభస్తిభిః=బాణములనే కిరణములతో, తపన్తమ్=తపింపచేయుచున్న, ఆదిత్యమ్ ఇవ=సూర్యుడువలె ఉన్న ఆతనిని గూర్చి, సంక్రుద్ధాః=కోపించినవారై, అభ్యధావన్త=పరుగెత్తిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు యుద్ధములో బాణము లనే కిరణములతో సూర్యుడు వలె తపింపచేయుచున్న ఆ ఇంద్రజిత్తుమీదికి కోపముతో శీఘ్రముగా వెళ్ళిరి. 40

మూ. తతస్తు వానరాః సర్వే భిన్నదేహా విచేతసః,
వ్యథితా విద్రవన్తి స్మ రుధిరేణ సముక్షితాః. 41

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, భిన్నదేహాః=బ్రద్దలు కొట్టబడిన దేహములు కలవారై, విచేతసః=సంజ్ఞ లేనివారై, వ్యథితాః=వ్యథ చెందినవారై, రుధిరేణ=రక్తముచేత, సముక్షితాః=తడపబడినవారై, విద్రవన్తి స్మ=పారిపోయిరి.

తా. అప్పుడు వానరులందరూ బ్రద్దలు కొట్టబడిన దేహాలతో స్పృహతప్పి, వ్యథ చెంది, రక్తముతో తడిసినవారై పారిపోయిరి. 41

మూ. రామస్యార్థే పరాక్రమ్య వానరాస్త్యక్తజీవితాః,
నర్దన్తస్తే2నివృత్తాస్తు సమరే సశిలాయుధాః. 42

ప్ర. అ. తే వానరాః=ఆ వానరులు, సమరే=యుద్ధమునందు, సశిలాయుధాః=శిలలు ఆయుధములుగా కలవారై, నర్దన్తః=ధ్వనిచేయుచు, అనివృత్తాః=వెనుకకు మరలనివారై, రామస్య అర్థే=రాముని నిమిత్తమై, పరాక్రమ్య=పరాక్రమించి, త్యక్తజీవితాః=విడువబడిన జీవితము కలవారైరి.

తా. కొందరు వానరులు, శిలలు ఆయుధములుగా ధరించి, యుద్ధములో గర్జించుచు, వెనుకకు మరలక రామునికొరకై పరాక్రమమును చూపి ప్రాణములు విడచిరి. 42

మూ. తే ద్రుమైః పర్వతాగ్రైశ్చ శిలాభిశ్చ ప్లవంగమాః,
అభ్యవర్షన్త సమరే రావణిం సమవస్థితాః. 43

ప్ర. అ. తే ప్లవంగమాః=ఆ వానరులు, సమరే=యుద్ధమునందు, సమవస్థితాః=నిలచినవారై, రావణిమ్=ఇంద్రజిత్తును, ద్రుమైః=వృక్షములచేత, పర్వతాగ్రైశ్చ=పర్వతశిఖరములచేత, శిలాభిశ్చ=శిలలచేత, అభ్యవర్షన్త=వర్షించిరి.

తా. ఆ వానరులు యుద్ధములో నిలచి ఇంద్రజిత్తుమీద వృక్షములు, పర్వతశిఖరములు, శిలలు కురిపించిరి. 43

మూ. తం ద్రుమాణాం శిలానాం చ వర్షం ప్రాణహరం మహత్,
వ్యపోహత మహాతేజా రావణిః సమితింజయః. 44

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సమితింజయః=యుద్ధములను జయించు, రావణిః=ఇంద్రజిత్తు, ద్రుమాణామ్==వృక్షములయొక్క, శిలానాం చ=శిలలయొక్క, ప్రాణహరమ్=ప్రాణములను హరించు, మహత్= గొప్పదైన,

తం వర్షమ్=ఆ వర్షమును, వ్యపోహత=తొలగించెను.

తా. గొప్ప తేజస్సు గలవాడు, యుద్ధములో జయించువాడు అయిన ఇంద్రజిత్తు ప్రాణములను హరించు గొప్పదైన ఆ వృక్షముల శిలల వర్షమును తొలగించెను. 44

మూ. తతః పావకసంకాశైః శరైరాశీవిషోపమైః,
వానరాణామనీకాని బిభేద సమరే ప్రభుః. 45

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ప్రభుః=సమర్థుడైన ఆ ఇంద్రజిత్తు, సమరే=యుద్ధమునందు, పావకసంకాశైః =అగ్నితో సమానములైన, ఆశీవిషోపమైః= సర్పములతో సమానములైన, శరైః=బాణములచేత, వానరాణామ్= వానరులయొక్క, అనీకాని=సైన్యములను, బిభేద=భేదించెను.

తా. పిమ్మట సమర్థుడైన ఆ ఇంద్రజిత్తు సర్పములతో సమానములైన, అగ్నివంటి బాణములచేత, యుద్ధములో వానరుల సైన్యములను భేదించెను. 45

మూ. అష్టాదశశరైస్తీక్ష్ణైః స విద్ధ్వా గన్ధమాదనమ్,
వివ్యాధ నవభిశ్చైవ నలం దూరాదవస్థితమ్. 46

ప్ర. అ. సః=అతడు, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, అష్టాదశశరైః=పద్దెనిమిది బాణములచేత, గన్ధమాదనమ్=గంధమాదనుని, విద్ధ్వా=కొట్టి, దూరాత్=దూరముగా, అవస్థితమ్=ఉన్న, నలమ్=నలుణ్ణి, నవభిః=తొమ్మిది బాణములతో, వివ్యాధ=కొట్టెను.

తా. అతడు వాడియైన పద్దెనిమిది బాణములచేత గంధమాదనుణ్ణి కొట్టి, దూరముగా ఉన్న నలుణ్ణి తొమ్మిది బాణాలతో కొట్టెను. 46

మూ. పఞ్చభిస్తు మహావీర్యో మైన్దం మర్మవిదారణైః,
పఞ్చభిర్విశిఖైశ్చైవ గజం వివ్యాధ సంయుగే. 47

ప్ర. అ. మహావీర్యః=గొప్ప పరాక్రమము గల అతడు, మర్మవిదారణైః= మర్మస్థానములను చీల్చివేయు, పఞ్చభిః=ఏడు బాణములచేత, మైన్దమ్=మైందుణ్ణి, పఞ్చభిః=ఐదు, విశిఖైః=బాణములచేత, గజం చైవ=గజుణ్ణి, సంయుగే=యుద్ధమునందు, వివ్యాధ=కొట్టెను.

తా. మహాపరాక్రమశాలియైన ఆ ఇంద్రజిత్తు, యుద్ధములో మర్మస్థానములను చీల్చివేయు ఏడు బాణాలచేత మైందుణ్ణి, ఐదు బాణాలచేత గజుణ్ణి కొట్టెను. 47

మూ. జాంబవన్తం తు దశభిర్నీలం త్రింశద్భిరేవ చ,
సుగ్రీవమృషభం చైవ సోఽఙ్గదం ద్వివిదం తథా, 48
ఘోరైర్దత్తవరైస్తీక్ష్ణైర్నిష్ప్రాణానకరోత్తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, సః=అతడు, జాంబవన్తమ్=జాంబవంతుణ్ణి, దశభిః=పదింటిచేతను, నీలమ్=నీలుణ్ణి, త్రింశద్భిరేవ చ=ముప్పై బాణాలచేతను, కొట్టెను. సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ఋషభం చైవ=ఋషభుణ్ణి, అఙ్గదమ్=అంగదుణ్ణి, తథా=మరియు, ద్వివిదమ్=ద్వివిదుణ్ణి, దత్తవరైః=ఇవ్వబడిన వరములుగల, ఘోరైః=భయంకరములైన, తీక్ష్ణైః=తీక్ష్ణములైన బాణములచేత, నిష్ప్రాణాన్=ప్రాణములు లేనివారినిగా, అకరోత్=చేసెను.

తా. అప్పుడు ఇంద్రజిత్తు జాంబవంతుణ్ణి పది బాణాలచేత, నీలుణ్ణి ముప్పై బాణాలచేత కొట్టెను. భయంకరములు, తీక్ష్ణములు అయిన, వరముచే పొందబడిన బాణాలచేత సుగ్రీవుణ్ణి, ఋషభుణ్ణి, అంగదుణ్ణి ప్రాణసంచారము లేనివారినిగా చేసెను. 48

మూ. అన్యానపి తదా ముఖ్యాన్వానరాన్ బహుభిః శరైః, 49
అర్దయామాస సంక్రుద్ధః కాలాగ్నిరివ మూర్ఛితః.

ప్ర. అ.సంక్రుద్ధః= కోపించిన ఆ ఇంద్రజిత్తు, మూర్ఛితః= విజృంభించిన, కాలాగ్నిరివ=ప్రలయకాలాగ్ని వలె, బహుభిః=అనేకమైన, శరైః= బాణములచేత, తదా=అప్పుడు, ముఖ్యాన్=ప్రధానులైన, అన్యాన్=ఇతరులైన, వానరానపి=వానరులను కూడ, అర్దయామాస=పీడించెను.

తా. ఆ ఇంద్రజిత్తు కోపించి, విజృంభించిన ప్రళయాగ్నివలె అనేక బాణములచేత ఇతరులైన వానరముఖ్యులను కూడ పీడించెను. 49

మూ. స శరైః సూర్యసంకాశైః సుముక్తైః శీఘ్రగామిభిః, 50
వానరాణామనీకాని నిర్మమన్థ మహారణే.

ప్ర. అ.సః= అతడు, సూర్యసంకాశైః=సూర్యునితో సమానములైన, సుముక్తైః=బాగా విడవబడిన, శీఘ్రగామిభిః=శీఘ్రముగా వెళ్లు, శరైః=బాణములచేత, మహారణే=ఆ మహాయుద్ధమునందు, వానరాణామ్=వానరులయొక్క, అనీకాని=సైన్యములను, నిర్మమన్థ=మథించెను.

తా. అతడు బాగుగా ప్రయోగింపబడి శీఘ్రముగా వెళ్లు, సూర్యునివంటి బాణాలతో, ఆ మహాయుద్ధమునందు, వానరసైన్యములను మథించివేసెను.50

మూ. ఆకులాం వానరీం సేనాం శరజాలేన పీడితామ్, 51
హృష్టః స పరయా ప్రీత్యా దదర్శ క్షతజోక్షితామ్.

ప్ర. అ.హృష్టః= సంతోషించిన, సః= అతడు, శరజాలేన=బాణసముదాయముచేత, పీడితామ్=పీడింపబడిన, క్షతజోక్షితామ్=రక్తముచేత తడపబడిన, ఆకులామ్=వ్యాకులమైన, వానరీమ్=వానరులసంబంధమైన, సేనామ్=సేనను, పరయా=గొప్ప, ప్రీత్యా=సంతోషముతో, దదర్శ=చూచెను.

తా. బాణసముదాయముచేత పీడింపబడి, రక్తముతో తడిసిన వ్యాకులమైన ఆ వానరసేనను ఉత్సాహవంతుడైన ఆ ఇంద్రజిత్తు గొప్ప సంతోషముతో చూచెను. 51

మూ. పునరేవ మహాతేజా రాక్షసేన్ద్రాత్మజో బలీ, 52
సంసృజ్య బాణవర్షం చ శస్త్రవర్షం చ దారుణమ్,
మమర్ద వానరానీకం పరితస్తిన్ద్రజిద్బలీ. 53

ప్ర. అ.మహాతేజాః=గొప్ప తేజస్సుగల, బలీ=బలవంతుడైన, రాక్షసేన్ద్రాత్మజః=రావణుని కుమారుడు, పునరేవ=మరల, దారుణమ్=భయంకరమైన, బాణవర్షం చ= బాణవర్షమును, శస్త్రవర్షం చ=ఆయుధముల వర్షమును, సంసృజ్య=సృష్టించి (పీడించెను). బలీ=బలవంతుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, పరితః=అన్నివైపులా, వానరానీకమ్=వానరసైన్యమును, మమర్ద=మర్దించెను.

తా. గొప్ప తేజస్సు, బలము గల రావణుని కుమారుడైన ఇంద్రజిత్తు, మరల, భయంకరమైన బాణవర్షము, ఆయుధముల వర్షమును వర్షించి అన్నివైపులా ఆ వానరసైన్యమును మర్దించెను. 52,53

మూ. స్వసైన్యముత్సృజ్య సమేత్య తూర్ణం
మహాహవే వానరవాహినీషు,
అదృశ్యమానః శరజాలముగ్రం
ववర్ష నీలామ్బుధరో యథామ్బు. 54

ప్ర. అ.స్వసైన్యమ్=తనసైన్యమును, ఉత్సృజ్య=విడచి, తూర్ణమ్=శీఘ్రముగా, మహాహవే=ఆ మహాయుద్ధమునందు, సమేత్య=వానరులను సమీపించి, అదృశ్యమానః=చూడబడనివాడై, వానరవాహినీషు=వానరసైన్యములయందు, ఉగ్రమ్=ఉగ్రమైన, శరజాలమ్=బాణసముదాయమును, నీలామ్బుధరః=నల్లనిమేఘము, అమ్బు యథా=ఉదకమును వలె, ववర्ष=వర్షించెను.

తా. అతడు తన సైన్యమును విడచి వెళ్లి, ఆ మహాయుద్ధము నందు, ఇతరుల కెవ్వరికీ కనబడనివాడై, వానరసైన్యముల మీద భయంకరమైన బాణసముదాయమును, నల్లని మేఘము ఉదకమును వర్షించినట్లు వర్షించెను.

మూ. తే శక్రజిద్బాణవిశీర్ణదేహా
మాయాహతా విస్వరమున్నదన్తుః,
రణే నిపేతుర్హరయో2ద్రికల్పా
యథేన్ద్రవజ్రాభిహతా నగేన్ద్రాః. 55

ప్ర. అ.రణే=యుద్ధమునందు, శక్రజిద్బాణవిశీర్ణదేహాః=ఇంద్రజిత్తు బాణములచేత శిథిలము చేయబడిన దేహములు గల, మాయాహతాః=మాయచేత కొట్టబడిన, అద్రికల్పాః=పర్వతములతో సమానులైన, తే=ఆ, హరయః=వానరులు, విస్వరమ్=వికృతస్వరములు కలుగునట్లుగా, ఉన్నదన్తుః=అరచుచు, ఇన్ద్రవజ్రాభిహతాః= ఇంద్రుని వజ్రాయుధముచేత కొట్టబడిన, నగేన్ద్రాః యథా=పర్వతములు వలె, నిపేతుః=పడిరి.

తా. ఆ యుద్ధములో పర్వతములవంటి వానరులు మాయాప్రయోగముచేత ఇంద్రజిత్తు ప్రయోగించిన బాణములచేత శిథిలమైన దేహములతో వికృతముగా అరచుచు, ఇంద్రుని వజ్రాయుధముచేత కొట్టబడిన పర్వతము వలె నేలపై పడిపోయిరి. 55

మూ. తే కేవలం సందదృశుః సితాగ్రాన్
బాణాన్ రణే వానరవాహినీషు,
మాయావిగూఢం చ సురేన్ద్రశత్రుం
న చాత్ర తం రాక్షసమప్యపశ్యన్. 56

ప్ర. అ. రణే=యుద్ధమునందు, తే=వారు, వానరవాహినీషు=వానరుల సైన్యములయందు, కేవలమ్=కేవలము, సితాగ్రాన్=వాడియైన అగ్రభాగములు గల, బాణాన్=బాణములను, సందదృశుః=చూచిరి. అత్ర=ఇక్కడ, మాయావిగూఢమ్=మాయచేత అంతర్హితుడైన, సురేన్ద్రశత్రుమ్=ఇంద్రుని శత్రువైన, తం రాక్షసమ్ అపి=ఆ రాక్షసుణ్ణి మాత్రము, న అపశ్యన్=చూడలేదు.

తా. ఆ యుద్ధములో ఆ వానరులకు తమ సైన్యముమీద పడుచున్న వాడియైన అగ్రభాగములు గల బాణములు మాత్రమే కనబడెను. మాయాప్రభావముచేత దాగి ఉన్న ఆ ఇంద్రజిత్తు మాత్రము కనబడలేదు. 56

మూ. తతః స రక్షోధిపతిర్మహాత్మా
సర్వా దిశో బాణశతైః శితాగ్రైః,
ప్రచ్ఛాదయామాస రవిప్రకాశై
ర్విదారయామాస చ వానరేన్ద్రాన్. 57

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రక్షోధిపతిః=రాక్షసనాయకుడైన, మహాత్మా=మహాత్ముడైన, సః=ఆ ఇంద్రజిత్తు, శితాగ్రైః=వాడియైన అగ్రభాగములు గల, రవిప్రకాశైః=సూర్యునివంటి ప్రకాశగల, బాణశతైః=బాణముల శతములచేత, సర్వాః=సమస్తమైన, దిశః=దిక్కులను, ప్రచ్ఛాదయామాస=కప్పివేసెను. వానరేన్ద్రాన్=వానరనాయకులను, విదారయామాస చ=చీల్చివేసెను కూడ.

తా. పిమ్మట మహాత్ముడైన ఆ ఇంద్రజిత్తు వాడియైన అగ్రభాగములు గల సూర్యునివంటి కాంతి గల వందలకొలది బాణములచేత అన్ని దిక్కులను కప్పివేసి వానరులను చీల్చివేసెను. 57

మూ. స శూలనిస్త్రింశపరశ్వధాని
వ్యావిద్ధదీప్తానలసప్రభాణి,
సవిస్ఫులిఙ్గోజ్జ్వలపావకాని
వవర్ష తీవ్రం ప్లవగేన్ద్రసైన్యే. 58

ప్ర. అ. సః=అతడు, వ్యావిద్ధదీప్తానిలసప్రభాణి=వృద్ధి పొందిన ప్రజ్వలించుచున్న అగ్నితో సమానమైన కాంతి గల, సవిస్ఫులిఙ్గోజ్జ్వలపావకాని=అగ్నికణములతో కూడిన ప్రకాశించుచున్న అగ్ని గల, శూలనిస్త్రింశపరశ్వధాని= శూలములను, ఖడ్గములను గండ్రగొడ్డళ్ళను, తీవ్రమ్=తీవ్రముగా, ప్లవగేన్ద్రసైన్యే=వానరసైన్యమునందు, వవర్ష=వర్షించెను.

తా. ఇంద్రజిత్తు వృద్ధి చెంది మండుచున్న అగ్నితో సమానమైన కాంతి గల, అగ్నికణములతో కూడిన ప్రకాశించుచున్న అగ్ని గల శూలములను, ఖడ్గములను, గండ్రగొడ్డళ్ళను ఆ వానరసైన్యముమీద తీవ్రముగా వర్షించెను. 58

మూ. తతో జ్వలనసంకాశైః శరైర్వానరయూథపాః,
తాడితాః శక్రజిద్బాణైః ప్రఫుల్లా ఇవ కింశుకాః. 59

ప్ర. అ. తతః=అటుపిమ్మట, జ్వలనసంకాశైః=అగ్నితో సమానములైన, శరైః=వాడియైన, శక్రజిద్బాణైః= ఇంద్రజిత్తుయొక్క బాణములచేత, తాడితాః=కొట్టబడిన, వానరయూథపాః=వానరసేనానాయకులు, ప్రఫుల్లాః= వికసించిన, కింశుకాః ఇవ=కింశుకవృక్షముల వలె ఉండిరి.

తా. అగ్నితో సమానములైన వాడియైన ఇంద్రజిత్తు బాణములచేత కొట్టబడిన ఆ వానరనాయకులు రక్తము స్రవించుటచే వికసించిన మోదుగచెట్లు వలె ఉండిరి. 59

మూ. తే౭న్యోన్యమభిసర్పన్తో నినదన్తశ్చ విస్వరమ్,
రాక్షసేన్ద్రాభిస్రనిర్భిన్నా నిపేతుర్వానరర్షభాః. 60

ప్ర. అ. రాక్షసేన్ద్రాభినిర్భిన్నాఃఆ రాక్షసనాయకునిచేత చీల్చివేయబడిన, తే=ఆ, వానరర్షభాఃవానరశ్రేష్ఠులు, అన్యోన్యమ్=పరస్పరము, అభిసర్పన్తఃసమీపించుచు, విస్వరమ్=వికృతస్వరము కలుగునట్లుగా, నినదన్తశ్చ= ధ్వనిచేయుచు, నిపేతుఃపడిపోయిరి.

తా. ఇంద్రజిత్తు అస్త్రములచేత చీల్చివేయబడిన ఆ వానరవీరులు ఒకరి దగ్గరకు ఒకరు చేరుచు, వికృతస్వరములతో అరచుచు, నేలపై ఒరిగిరి. 60

మూ. ఉదీక్షమాణా గగనం కేచిన్నేత్రేషు తాడితాఃఃః

నమ్=గంధమాదనుణ్ణి, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, సుషేణం చ=సుషేణుణ్ణి, వేగదర్శినమేవ చ=వేగదర్శిని, మైన్దం చ=మైందుణ్ణి, ద్వివిదమ్=ద్వివిదుణ్ణి, నీలమ్=నీలుణ్ణి, గవాక్షమ్=గవాక్షుణ్ణి, విద్యుద్దంష్ట్రమ్=విద్యుద్దంష్ట్రు డను, వానరం చ=వానరుణ్ణి, సూర్యాననమ్= సూర్యాననుణ్ణి, జ్యోతిముఖమ్=జ్యోతిముఖుణ్ణి, తథా=మరియు, దధిముఖమ్=దధిముఖు డను, హరిమ్=వానరుణ్ణి, పావకాక్షమ్=పావకాక్షుణ్ణి, నలం చైవ=నలుణ్ణి, కుముదమ్=కుముదు డను, వానరం చైవ=వానరుణ్ణి, సర్వాన్= సమస్తమైన, తాన్=ఆ, హరిశార్దూలాన్=వానరశ్రేష్ఠులను, మన్త్రిపం హితైఃమంత్రముతో కూర్చబడిన, ప్రాసైఃప్రాసలచేత, శూలైఃశూలములచేత, శితైఃవాడియైన, బాణైఃబాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. రాక్షసులలో ఉత్తముడైన ఆ ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రము అభిమంత్రించిన ప్రాసలచేత, శూలములచేత, వాడియైన బాణాలచేత హనుమత్-సుగ్రీవ-అంగద-గంధమాదనులను, జాంబవంతుని, సుషేణ-వేగదర్శులను, మైంద- ద్వివిద-నీల-గవాక్ష-గవయ-కేసరి-హరిలోమ-విద్యుద్దంష్ట్రులను, సూర్యానన-జ్యోతిముఖ-దధిముఖులను, పావకాక్ష-నల-కుముదు లను ఆ వానరనాయకులందరినీ కొట్టెను. 62-65

మూ. స వై గదాభిర్హరియూథముఖ్యా
న్నిర్భిద్య బాణైస్తపనీయవర్ణైఃసలక్ష్మణం రామం శరవృష్టిజాలైఃవవర్ష భాస్కరరశ్మికల్పైఃభాస్కరరశ్మికల్పైః. 66

ప్ర. అ. సఃఅతడు, గదాభిఃగదలచేతను, తపనీయవర్ణైఃబంగారువర్ణము గల, బాణైఃబాణములచేతను, హరియూథముఖ్యాన్=వానరసైన్యప్రముఖులను, నిర్భిద్య=భేదించి, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రామమ్=రాముణ్ణి, భాస్కరరశ్మికల్పైఃసూర్యకిరణములతో సమానములైన, శరవృష్టిజాలైఃబాణవర్షసముదాయములచేత, వవర్ష=వర్షించెను.

తా. ఆ ఇంద్రజిత్తు వానరసేనాప్రముఖులను గదలచేత, బంగారువర్ణము గల బాణములచేత భేదించి, రామలక్ష్మణులపై సూర్యకిరణములతో సమానములైన బాణవర్షములను వర్షించెను. 66

మూ. స బాణవర్షైరభివృష్యమాణో
ధారానిపాతావివ తానచిన్త్య,

సమీక్షమాణః పరమాద్భుతశ్రీ
రామస్తతో లక్ష్మణమిత్యువాచ. 67

ప్ర. అ. పరమాద్భుతశ్రీఃచాల ఆశ్చర్యకరమైన శోభ గల, సః రామఃఆ రాముడు, బాణవర్షిఃబాణవర్షములచేత, అభివృష్యమాణఃవర్షింపబడుచు, తాన్=వాటిని, ధారానిపాతానివజలధారాపాతములను వలె, అచిన్త్య=లెక్కచేయక, సమీక్షమాణఃఅంతటా చూచుచు, తతఃఅటుపిమ్మట, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఇతి=ఇట్లు, ఉవాచ=పలికెను.

తా. చాల ఆశ్చర్యకరమైన శోభగల ఆ రాముడు బాణవర్షము వర్షింపబడుచున్నను దానిని జలధారావర్షమును వలె లెక్కచేయక, నలుమూలలా చూచుచు లక్ష్మణునితో ఇట్లు పలికెను. 67

మూ. అసౌ పునర్లక్ష్మణ రాక్షసేన్ద్రో
మహాస్త్రమాసాద్య సురేన్ద్రిశత్రుః,
నిపాతయిత్వా హరిసైన్యమస్మాన్
శితైః శరైరర్దయతి ప్రసక్తమ్. 68

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! రాక్షసేన్ద్రిఃరాక్షసనాయకుడైన, అసౌ=ఈ, సురేన్ద్రిశత్రుఃఇంద్రజిత్తు, మహాస్త్రమ్=గొప్ప అస్త్రమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, హరిసైన్యమ్=శత్రుసైన్యమును, నిపాతయిత్వా=పడగొట్టి, అస్మాన్=మనలను, శితైఃవాడియైన, శరైఃబాణములచేత, ప్రసక్తమ్=ఎడతెరిపి లేకుండగా, అర్దయతి=పీడించుచున్నాడు.

తా. లక్ష్మణా ! రాక్షసనాయకుడైన ఈ ఇంద్రజిత్తు మహాస్త్రబలముచేత వానరసైన్యమును పడగొట్టి వాడియైన బాణాలతో, ఎడతెరిపి లేకుండా, మనలను బాధించుచున్నాడు. 68

మూ. స్వయంభువా దత్తవరో మహాత్మా
సమాహితో2న్తర్హితభీమకాయః,
కథం ను శక్యో యుధి నష్టదేహో
విహన్తుమద్యేన్ద్రిజిదుద్యతాస్త్రైః. 69

ప్ర. అ. స్వయంభువా=బ్రహ్మదేవునిచేత, దత్తవరఃఇవ్వబడిన వరము గలవాడు, మహాత్మా=మహాత్ముడు, సమాహితఃసావధానచిత్తుడు, అన్తర్హితభీమకాయఃదాగి యున్న భయంకరమైన శరీరము గలవాడు, యుధి=యుద్ధమునందు, నష్టదేహఃకనబడని దేహము గలవాడు, ఉద్యతాస్త్రైఃఎత్తబడిన అస్త్రములు

గలవాడు అయిన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, అద్య=ఇప్పుడు, నిహన్తుమ్=చంపుటకు, కథమ్=ఎట్లు, శక్యఃశక్యమైనవాడో కదా !

తా. మహాత్ముడైన ఈ ఇంద్రజిత్తు బ్రహ్మనుండి వరమును పొంది యున్నాడు. సావధానచిత్తుడై తన భయంకరమైన శరీరమును కనబడకుండ చేసికొని ఉన్నాడు. యుద్ధములో కనబడకుండా ఉండి అస్త్రములను ప్రయోగించుచున్న ఇతనిని ఇప్పుడు ఎట్లు చంపవలెనో కదా ! 69

మూ. మన్యే స్వయంభూర్భగవానచిన్త్యో
యస్యైతదస్త్రం ప్రభవశ్చ యోఽస్య,
బాణావపాతం త్వమిహాద్య ధీమ
న్మయా సహావ్యగ్రమనాఃసహస్వ. 70

ప్ర. అ. ఏతత్=ఈ, అస్త్రమ్=అస్త్రము, యస్య=ఎవనిదో, యఃఎవడు, అస్య=దీనికి, ప్రభవఃమూలకారణమో, అట్టి, భగవాన్=పూజ్యుడైన, స్వయంభూఃబ్రహ్మదేవుడు, అచిన్త్యఃఊహింప శక్యముకానివాడు అని, మన్యే=తలంచుచున్నాను. ధీమన్=ఓ ! బుద్ధిమంతుడా ! త్వమ్=నీవు, ఇహ=ఇక్కడ, అద్య=ఇప్పుడు, అవ్యగ్రమనాఃకలత చెదని మనస్సు కలవాడవై, బాణావపాతమ్=బాణముల పాతమును, మయా సహ=నాతో కూడ, సహస్వ=సహించుము.

తా. ఈ అస్త్రమునకు అధిదేవత, ఈ అస్త్రమునకు మూలకారణమూ అయిన పూజ్యుడైన బ్రహ్మదేవుని ప్రభావము ఊహింప శక్యముకానిది అని అనుకొనుచున్నాను. ఓ ! ధీమంతుడా ! నాతోపాటు నీవుకూడ ఇప్పుడు ఇక్కడ ఈ బాణపాతమును కలత చెందని మనస్సుతో సహించుము. 70

మూ. ప్రచ్ఛాదయత్యేష హి రాక్షసేన్ద్రః
పర్వాధికఃపాయకవృష్టిజాలైఃసర్వాధికఃపాయకవృష్టిజాలైఃసర్వాధికఃపాయకవృష్టిజాలైఃస

బాణవర్షసముదాయములచేత కప్పివేయుగాక. ప్రధానులైన శూరులందరూ పడిపోవుటచేత ఈ వానరసైన్యమంతా శోభావిహీనముగా ఉన్నది. 71

మూ. ఆవాం తు దృష్ట్వా పతితౌ విసంజ్ఞౌ
నివృత్తయుద్ధౌ గతహర్షరోషౌ,
ధ్రువం ప్రవేక్ష్యత్యమరారివాస
మసౌ సమాసాద్య రణాగ్ర్యలక్ష్మ్మ్. 72

ప్ర. అ. అసౌ=ఇతడు, నివృత్తయుద్ధౌ=నివర్తించిన యుద్ధము గల, గతహర్షరోషౌ=పోయిన సంతోషకోపములు గల, విసంజ్ఞౌ=సంజ్ఞ లేకుండగా, పతితౌ=పడిపోయిన, ఆవామ్=మనల నిద్దరినీ, దృష్ట్వా=చూచి, రణాగ్ర్యల క్ష్మ్మ్=యుద్ధప్రారంభమునకు సంబంధించిన విజయలక్ష్మ్మిని, సమాసాద్య=పొంది, ధ్రువమ్=తప్పక, అమరారివాసమ్=రాక్షసనివాసమును, ప్రవేక్ష్యతి=ప్రవేశించగలడు.

తా. మన మిద్దరము యుద్ధమునుండి విరమించి, సంతోషము కాని, రోషము కాని చూపకుండగా, సంజ్ఞ కోల్పోయి క్రింద పడిపోవుట చూచి, ఇతడు యుద్ధప్రారంభమున లభించిన ఈ విజయలక్ష్మ్మిని పొంది తప్పక లంకలోనికి వెళ్ళిపోవును. (మనమిప్పుడు సంజ్ఞ కోల్పోయి పడి ఉన్నట్లు పడి ఉందాము. తరువాత చూచుకొనవచ్చును అని భావము). 72

మూ. తతస్తు తావిన్ద్రజితో ఽస్త్రజాలై
ర్బభూవతుస్తత్ర తదా విశస్తౌ,
స చాపి తౌ తత్ర విషాదయిత్వా
ననాద హర్షాద్యుధి రాక్షసేన్ద్రిః. 73

ప్ర. అ. తతః=అటు పిమ్మట, తౌ=వారిద్దరూ, ఇన్ద్రిజితః=ఇంద్రజిత్తు యొక్క, అస్త్రజాలైః=అస్త్రముల సముదాయములచేత, తత్ర=అక్కడ, తదా=అప్పుడు, విశస్తౌ=కొట్టబడినవారు, బభూవతుః=అయిరి. సః=ఆ, రాక్షసేన్ద్రిశ్చాపి=రాక్ష సనాయకుడు కూడ, తత్ర=అక్కడ, తౌ=వారిద్దరినీ, విషాదయిత్వా=పీడించి, యుధి=యుద్ధమునందు, హర్షాత్=సంతోషమువలన, ననాద=ధ్వనిచేసెను.

తా. పిమ్మట ఆ రామలక్ష్మణులు అక్కడ, ఇంద్రజిత్తు ప్రయోగించిన అస్త్రముల సముదాయములచేత హింసింపబడిరి. ఇంద్రజిత్తు కూడ వారి నా విధముగా హింసించి సంతోషముతో ధ్వనిచేసెను. 73

మూ. తతస్తదా వానరసైన్యమేవం
రామం చ సంఖ్యే సహ లక్ష్మణేన,
విషాదయిత్వా సహసా వివేశ
పురీం దశగ్రీవభుజాభిగుప్తామ్. 74
సంస్తూయమానః స తు యాతుధానైః
పిత్రే చ సర్వం హృషితోఽభ్యువాచ. 75

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాండే త్రిసప్తతితమః పర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సః=ఆ ఇంద్రజిత్తు, తదా=అప్పుడు, వానరసైన్యమ్=వానరసైన్యమును, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, రామం చ=రాముణ్ణి, సంఖ్యే=యుద్ధమునందు, ఏవమ్=ఈ విధముగా, విషాదయిత్వా=నశింపచేసి, యాతుధానైః=రాక్షసులచేత, సంస్తూయమానః=స్తుతించబడుతూన్నవాడై, దశగ్రీవభుజాభిగుప్తామ్=రావణుని భుజములచేత రక్షింపబడిన, పురీమ్=పురమును, సహసా=వెంటనే, వివేశ=ప్రవేశించెను. హృషితః=సంతోషించుచున్నవాడై, సర్వమ్=అంతనూ, పిత్రే=తండ్రికి, అభ్యువాచ=చెప్పెను.

తా. అప్పు డా ఇంద్రజిత్తు యుద్ధమునందు వానరసైన్యములను నశింపచేసి, రామలక్ష్మణులను పడగొట్టి, రాక్షసులచేత స్తుతింపబడుచు వెంటనే రావణుని భుజములచేత పాలింపబడుచున్న లంకానగరము చేరి సంతోషముతో తండ్రికి జరిగినదంతా తెలిపెను.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బదిమూడవ సర్గ సమాప్తము.

# అథ చతుఃసప్తతితమః సర్గః

*[జాంబవంతుని ఆదేశమును అనుసరించి హనుమంతుడు హిమాలయము నుండి దివ్యౌషధు లున్న పర్వతమును తీసికొనివచ్చుట; వాటి వాసన తగలగానే రామలక్ష్మణులు సమస్తవానరులు స్వాస్థ్యము చెందుట.]*

మూ. తయోస్తదా సాదితయో రణాగ్రే
ముమోహ సైన్యం హరియూథపానామ్,
సుగ్రీవనీలాఙ్గదజామ్బవన్తో
న చాపి కించి త్ప్రతిపేదిరే తే. 1

ప్ర. అ. రణాగ్రే=యుద్ధమునందు, తదా=అప్పుడు, తయోఃఆ రామలక్ష్మణులు, సాదితయోఃపీడింపబడినవా రగుచుండగా, హరియూథపానామ్=వానరసేనానాయకులయొక్క, సైన్యమ్=సైన్యము, ముమోహ= మోహము చెందెను. తే=ఆ, సుగ్రీవనీలాఙ్గదజామ్బవన్తో2_పి=సుగ్రీవ-నీల-అంగద-జాంబవంతులు కూడ, కించిత్= ఏమీ, న ప్రతిపేదిరే=తెలియజాలకుండిరి.

తా. యుద్ధరంగమునందు ఆ రామలక్ష్మణు లిద్దరూ పీడింపబడిరి. వానరసేనానాయకుల సైన్యము కూడ మూర్ఛ చెందెను. ఆ సుగ్రీవ-నీల-అంగద-జాంబవంతులకు ఏమి చేయవలెనో తెలియలేదు. 1

మూ. తతో విషణ్ణం సమవేక్ష్య సర్వం
విభీషణో బుద్ధిమతాం వరిష్ఠః,
ఉవాచ శాఖామృగరాజవీరా
నాశ్వాసయన్నప్రతిమైర్వచోభిః. 2

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, బుద్ధిమతామ్=బుద్ధిమంతులలో, వరిష్ఠఃశ్రేష్ఠుడైన, విభీషణఃవిభీషణుడు, విషణ్ణమ్=దిగులుచెందిన, సర్వమ్=సమస్తమైన సైన్యమును, సమవేక్ష్య=చూచి, అప్రతిమైఃసాటిలేని, వచోభిఃవాక్యములతో, శాఖామృగరాజవీరాన్=వానరాధిపుడైన సుగ్రీవుని వీరులను, ఆశ్వాసయన్=ఓదార్చుచు, ఉవాచ=పలికెను.

తా. పిదప బుద్ధిమంతులలో శ్రేష్ఠుడైన విభీషణుడు దిగులు చెంది ఉన్న సైన్యము నంతనూ చూచి వానరరాజైన సుగ్రీవుని సైన్యములోని వీరులను

మంచిమాటలతో ఓదార్చుచు ఇట్లు పలికెను. 2

మూ. మా భైష్ట నాస్త్యత్ర విషాదకాలో
యదార్యపుత్రౌ హ్యవశౌ విషణ్ణౌ,
స్వయంభువో వాక్యమథోద్వహన్తౌ
యత్సాదితావిన్ద్రజితా స్త్రజాలైః. 3

ప్ర. అ. ఆర్యపుత్రౌ=పూజ్యుడైన దశరథుని కుమారులు, స్వయంభువః=బ్రహ్మదేవునియొక్క, వాక్యమ్=వాక్యమును, ఉద్వహన్తౌ=మన్నించుచున్నవారై, అథ=అటుపిమ్మట, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, అస్త్రజాలైః=అస్త్రసముదాయములచేత, యత్=ఏ కారణమువలన, సాదితౌ=పీడింపబడినారో, యత్=ఏ కారణమువలన, అవశౌ=తమకు తాము వశులుకానివారై, విషణ్ణౌ=విషాదముచెంది ఉన్నారో, అందువలన, మా భైష్ట=భయపడకుడు; అత్ర=ఇక్కడ, విషాదకాలః=దుఃఖమునకు కాలము, నాస్తి=లేదు.

తా. రామలక్ష్మణు లిద్దరూ బ్రహ్మదేవుని వాక్యమును మన్నించుచు ఇంద్రజిత్తు బాణములచేత పీడింపబడినవారై , వశము తప్పి మూర్ఛిల్లినారు. అందువలన మీరు భయపడకుడు. ఇది దిగులు చెందవలసిన సమయము కాదు. 3

మూ. తస్మై తు దత్తం పరమాస్త్రమేత
త్స్వయంభువా బ్రాహ్మమమోఘవీర్యమ్,
తన్మానయన్తౌ యుధి రాజపుత్రౌ
నిపాతితౌ కోఽత్ర విషాదకాలః. 4

ప్ర. అ. తస్మై=ఇంద్రజిత్తునకు, ఏతత్=ఈ, అమోఘవీర్యమ్=వ్యర్థము కాని శక్తి గల, బ్రాహ్మం పరమాస్త్రమ్=బ్రహ్మదేవతాకమైన గొప్ప అస్త్రము, స్వయంభువా=బ్రహ్మదేవునిచేత, దత్తమ్=ఇవ్వబడినది. తత్= దానిని, మానయన్తౌ=గౌరవించుచు, రాజపుత్రౌ=రాజపుత్రులు, యుధి=యుద్ధమునందు, నిపాతితౌ= పడగొట్టబడినారు. అత్ర=ఇక్కడ, విషాదకాలః=దుఃఖమునకు కాలము, కః=ఏది?

తా. వ్యర్థము కాని శక్తి గల ఈ గొప్పదైన బ్రహ్మాస్త్రమును బ్రహ్మదేవుడు ఇంద్రజిత్తుకు ఇచ్చి యున్నాడు. దానిని మన్నించి రామలక్ష్మణులు యుద్ధములో మూర్ఛ చెంది ఉన్నారు. ఇక్కడ దుఃఖించవలసిన పని ఏమున్నది?

మూ. బ్రాహ్మమస్త్రం తతో ధీమాన్మానయిత్వా తు మారుతిః,
విభీషణవచః శ్రుత్వా హనూమానిదమబ్రవీత్. 5

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ధీమాన్=బుద్ధిమంతుడు, మారుతిః=వాయుదేవుని పుత్రుడు అయిన, హనూమాన్=హనుమంతుడు, బ్రాహ్మమ్ అస్త్రమ్=బ్రహ్మాస్త్రమును, మానయిత్వా=గౌరవించి, విభీషణవచః=విభీషణుని వాక్యమును, శ్రుత్వా=విని, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. అప్పుడు బుద్ధిశాలి, వాయుపుత్రుడూ అయిన హనుమంతుడు బ్రహ్మాస్త్రమును గౌరవించుటకై కొంచెము సేపు బంధములో ఉండి, దానిని విడిపించుకొని, విభీషణుని మాటలు విని ఇట్లు పలికెను. 5

మూ. అస్మిన్నస్త్రహతే సైన్యే వానరాణాం తరస్వినామ్,
యో యో ధారయతే ప్రాణాం స్తం తమాశ్వాసయామహే. 6

ప్ర. అ. అస్త్రహతే=అస్త్రముచేత కొట్టబడిన, తరస్వినామ్=వేగవంతులైన, వానరాణామ్=వానరులయొక్క, అస్మిన్=ఈ, సైన్యే=సైన్యమునందు, యః యః=ఎవడెవడు, ప్రాణాన్=ప్రాణములను, ధారయతే=ధరించి ఉన్నాడో, తం తమ్=ఆ యా వానరుని, ఆశ్వాసయామహే=ఓదార్చెదము.

తా. బలశాలులైన వానరుల ఈ సైన్యము బ్రహ్మాస్త్రముచేత కొట్టబడి ఉన్నది. ఇపుడు వీరిలో ఎవ రెవరు ప్రాణాలతో ఉన్నారో వాళ్ళ నందరినీ ఓదార్చెదము. 6

మూ. తావుభౌ యుగపద్వీరౌ హనూమద్రాక్షసోత్తమౌ,
ఉల్కాహస్తౌ తదా రాత్రౌ రణశీర్షే విచేరతుః. 7

ప్ర. అ. వీరౌ=వీరులైన, తౌ=ఆ, ఉభౌ=ఇద్దరు, హనూమద్రాక్షసోత్తమౌ=హనూమద్విభీషణులు, తదా=అప్పుడు, రాత్రౌ=రాత్రియందు, ఉల్కాహస్తౌ=కొరవులు హస్తములందు కలవారై, రణశీర్షే=రణరంగమునందు, విచేరతుః=సంచరించిరి.

తా. వీరులైన ఆ హనుమద్విభీషణు లిద్దరూ, అప్పుడు, ఆ రాత్రివేళ, కాగడాలు చేత ధరించి యుద్ధభూమిలో సంచరించిరి. 7

మూ. భిన్నలాఙ్గూలహస్తోరుపాదాఙ్గులిశిరోధరైః,
స్రవద్భిః క్షతజం గాత్రైః ప్రస్రవద్భిః సమన్తతః. 8
పతితైః పర్వతాకారైర్వానరైరభిసంవృతామ్,
శస్త్రైశ్చ పతితైర్దీప్తైర్దదృశాతే వసుంధరామ్. 9

ప్ర. అ. భిన్నలాఙ్గూలహస్తోరుపాదాఙ్గులిశిరోధరైః=బ్రద్దలుకొట్టబడిన

తోకలు, చేతులు, తొడలు, పాదములు, వ్రేళ్ళు, శిరస్సులూ గల, గాత్రైః=అవయవములచేత, క్షతజమ్=రక్తమును, స్రవద్భిఃస్రవించుచున్న, ప్రస్రవద్భిఃమూత్రించుచున్న, పమన్తతఃఅంతటా, పతితైఃపడియున్న, పర్వతాకారైఃపర్వతమువంటి ఆకారము గల, వానరైఃవానరులచేత, అభిసంవృతామ్=కప్పబడియున్న, పతితైఃపడిన, దీప్తైఃప్రకాశించుచున్న, శస్త్రైశ్చ=శస్త్రములచేత కూడ కప్పబడిన, వసుంధరామ్=భూమిని, దదృశాతే=చూచిరి.

తా. వానరుల తోకలు, చేతులు, తొడలు, పాదాలు, వ్రేళ్ళు, శిరస్సులు తెగి పడి యుండెను. అవయవములనుండి రక్తము కారుచుండెను. కొందరు మూత్రము విడచుచుండిరి. ఆ విధముగ అంతటా పడియున్న, పర్వతములవంటి ఆకారములు గల వానరులచేత ఆ భూమి అంతా కప్పబడియుండెను. అక్కడ ప్రకాశించుచున్న అవేకములైన ఆయుధములు కూడ పడియుండెను. అట్టి యుద్ధభూమిని ఆ హనుమద్విభీషణులు చూచిరి. 8,9

మూ. సుగ్రీవమఙ్గదం నీలం శరభం గన్ధమాదనమ్,
గవాక్షం చ సుషేణం చ వేగదర్శినమేవ చ. 10
మైన్దం నలం జ్యోతిముఖం ద్వివిదం చాపి వానరమ్,
విభీషణో హనూమాంశ్చ దదృశాతే హతాన్ రణే. 11

ప్ర. అ. విభీషణఃవిభీషణుడు, హనూమాన్ చ=హనుమంతుడు, రణేయుద్ధమునందు, హతాన్=కొట్టబడిన, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, అఙ్గదమ్=అంగదుణ్ణి, నీలమ్=నీలుణ్ణి, శరభమ్=శరభుణ్ణి, గన్ధమాదనమ్=గంధమాదనుణ్ణి, గవాక్షమ్=గవాక్షుణ్ణి, సుషేణం చ=సుషేణుణ్ణి, వేగదర్శినమేవ చ=వేగదర్శిని, మైన్దమ్=మైందుణ్ణి, నలమ్=నలుణ్ణి, జ్యోతిముఖమ్=జ్యోతిముఖుణ్ణి, ద్వివిదమ్=ద్వివిదు డను, వానరం చాపి=వానరుణ్ణి, దదృశాతే=చూచిరి.

తా. విభీషణహనుమంతులు యుద్ధభూమిలో కొట్టబడి యున్న సుగ్రీవ-అంగద-నీల-శరభ-గంధమాదన- గవాక్షులను, సుషేణ-వేగదర్శులను, మైంద-నల-జ్యోతిముఖ-ద్వివిదులను చూచిరి. 10,11

మూ. పఞ్చషష్టిర్హతాః కోట్యో వానరాణాం తరస్వినామ్,
అహ్నాః పఞ్చమశేషేణ వల్లభేన స్వయంభువః. 12

ప్ర. అ. స్వయంభువఃబ్రహ్మదేవునికి, వల్లభేన=ఇష్టుడైన ఇంద్రజిత్తుచేత (లేదా ఇష్టమైన బ్రహ్మాస్త్రముచేత), అహ్నాఃపగటిభాగముయొక్క, పఞ్చమశేషేణ=చివరి ఐదవభాగముచేత, తరస్వినామ్=వేగవంతులైన, వానరాణామ్=వానరులయొక్క, పఞ్చషష్టిఃఅరవైఏడు, కోట్యఃకోట్లు, హతాఃకొట్టబడిరి.

తా. బ్రహ్మనుండి వరమును పొందిన ఆ ఇంద్రజిత్తు పగటి చివరి ఐదవభాగములో వేగవంతులైన అరవైఏడుకోట్ల వానరులను కొట్టెను. 12

వి. పగటి భాగమునందు ప్రాతఃకాలము, సంగవము, మధ్యాహ్నము, అపరాహ్ణము, సాయాహ్నము అను ఐదు విభాగము లుండును. ఒక్కొక్కదానికి ఆరు ఘడియలు (రెండు గంటల 24 నిముషములు). ఆ సాయాహ్నమునందు ఈ బ్రహ్మాస్త్రప్రయోగము జరిగె నని అర్థము.

మూ. సాగరౌఘనిభం భీమం దృష్ట్వా బాణార్దితం బలమ్,
మార్గతే జామ్బవన్తం చ హనూమాన్ సవిభీషణః. 13

ప్ర. అ. సవిభీషణః=విభీషణునితో కూడిన, హనూమాన్=హనుమంతుడు, సాగరౌఘనిభమ్=సముద్రజలసంఘాతముతో సమానమైన, బాణార్దితమ్=బాణముల చేత పీడింపబడిన, బలమ్=సైన్యమును, దృష్ట్వా=చూచి, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, మార్గతే=వెదకుచున్నాడు.

తా. విభీషణునితో కూడిన హనుమంతుడు బాణములచేత పీడింపబడియున్న, సముద్రజలసంఘాతము వంటి ఆ వానరసైన్యమును చూచుచు, జాంబవంతునికొరకె వెదకెను. 13

మూ. స్వభావజరయా యుక్తం వృద్ధం శరశతైశ్చితమ్,
ప్రజాపతిసుతం వీరం శామ్యన్తమివ పావకమ్, 14
దృష్ట్వా సమభిసంక్రమ్య పౌలస్త్యో వాక్యమబ్రవీత్.

ప్ర. అ. పౌలస్త్యః=విభీషణుడు, స్వభావజరయా=సహజముగా వచ్చిన ముసలితనముతో, యుక్తమ్=కూడినవాడు, వృద్ధమ్=వృద్ధుడు, శరశతైః=వందలకొలది బాణములచేత, చితమ్=వ్యాపింపబడినవాడు, శామ్యన్తమ్=శాంతించుచున్న, పావకమ్ ఇవ=అగ్నివలె ఉన్నవాడు, వీరమ్=వీరుడూ అయిన, ప్రజాపతిసుతమ్=బ్రహ్మదేవుని పుత్రుడైన జాంబవంతుణ్ణి, దృష్ట్వా=చూచి, సమభిసంక్రమ్య=సమీపించి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. వయోవృద్ధుడైన ఆ బ్రహ్మపుత్రుడైన జాంబవంతుడు వార్ధక్యముచేత సహజముగానే దుర్బలుడుగా ఉండెను. ఆ వీరుడు వందలకొలది బాణములు గ్రుచ్చుకొనుటచే శాంతించుచున్న అగ్నివలె ఉండెను. అట్టి జాంబవంతుడు కనబడగానే విభీషణుడు ఆతనివద్దకు వెళ్లి ఇట్లు పలికెను. 14

మూ. కచ్చిదార్య శరైస్తీక్ష్ణైర్న ప్రాణా ధ్వంసితాస్తవ. 15
విభీషణవచః శ్రుత్వా జామ్బవాన్ఋక్షపుంగవః,

కృచ్ఛ్రాదభ్యుద్గిరన్వాక్యమిదం వచనమబ్రవీత్. 16

ప్ర. అ. ఆర్య=పూజ్యుడా ! తీక్ష్ణైఃతీక్ష్ణములైన, శరైఃబాణములచేత, తవ=నీయొక్క, ప్రాణాఃప్రాణములు, న ధ్వంసితాఃకచ్చిత్=నశింపచేయబడలేదు కదా! ఋక్షపుంగవఃభల్లూకములలో శ్రేష్ఠుడైన, జామ్బవాన్=జాంబవంతుడు, విభీషణవచఃవిభీషణుని వచనమును, శ్రుత్వా=విని, కృచ్ఛ్రాత్=కష్టమువలన, వాక్యమ్=వాక్యమును, అభ్యుద్గిరన్=ఉచ్చరించుచు, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. "ఆర్యా ! వాడియైన బాణములచేత నీ ప్రాణములు నశింపచేయబడలేదు కదా !" భల్లూకములలో శ్రేష్ఠుడైన జాంబవంతుడు విభీషణుని మాటలు విని, మాటలు అతికష్టముమీద ఉచ్చరించుచు ఇట్లు పలికెను.

మూ. నైర్ఋతేన్ద్రి మహావీర్య స్వరేణ త్వాభిలక్షయే,
విద్ధగాత్రఃశితైర్బాణైర్న త్వాం పశ్యామి చక్షుషా. 17

ప్ర. అ. మహావీర్య=గొప్ప పరాక్రమముగల, నైర్ఋతేన్ద్రి=రాక్షసనాయకా! స్వరేణ=స్వరముచేత, త్వా=నిన్ను, అభిలక్షయే=గుర్తించుచున్నాను. శితైఃవాడియైన, బాణైఃబాణములచేత, విద్ధగాత్రఃకొట్టబడిన అవయవములు గల నేను, త్వామ్=నిన్ను, చక్షుషా=నేత్రముతో, న పశ్యామి=చూచుటలేదు.

తా. గొప్ప పరాక్రమము గల ఓ విభీషణా ! నిన్ను నీ కంఠస్వరము చేత గుర్తు పట్టుచున్నాను. నా శరీరము వాడియైన బాణములచేత కొట్టబడి యుండుటచేత నిన్ను కంటితో చూడలేకున్నాను. 17

మూ. అఞ్జనా సుప్రజా యేన మాతరిశ్వా చ సువ్రత,
హనుమాన్ వానరశ్రేష్ఠఃప్రాణాన్ ధారయతే క్వచిత్. 18

ప్ర. అ. సువ్రత=మంచి నియమములు కలవాడా ! యేన=ఎవనిచేత, అఞ్జనా=అంజన, సుప్రజాఃమంచి సంతానము గలదో, మాతరిశ్వా చ=వాయుదేవుడు కూడ మంచి సంతానము గలవాడో, అట్టి, వానరశ్రేష్ఠఃవానరులలో శ్రేష్ఠుడైన, హనుమాన్=హనుమంతుడు, క్వచిత్=ఎక్కడనైనా, ప్రాణాన్=ప్రాణములను, ధారయతే=ధరించి ఉన్నాడా ?

తా. ఉత్తమ నియమవంతుడవైన ఓ విభీషణా ! అంజనావాయుదేవుల ఉత్తమపుత్రుడైన, వానరశ్రేష్ఠుడు, హనుమంతుడు ఏ మూలనైనా ప్రాణాలతో ఉన్నాడా ? 18

మూ. శ్రుత్వా జామ్బవతో వాక్యమువాచేదం విభీషణః,
ఆర్యపుత్రావతిక్రమ్య కస్మాత్పృచ్ఛసి మారుతిమ్. 19

ప్ర. అ. జామ్బవతః=జాంబవంతునియొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, విభీషణః=విభీషణుడు, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను. ఆర్యపుత్రౌ=పూజ్యుడైన దశరథుని కుమారులను, అతిక్రమ్య= దాటి (విడచి), మారుతిమ్=హనుమంతుణ్ణి గూర్చి, కస్మాత్=ఎందువలన, పృచ్ఛసి=అడుగుచున్నావు?

తా. జాంబవంతుని మాటలు విని విభీషణు డిట్లు పలికెను. రామలక్ష్మణుల విషయ మడుగకుండగా హనుమంతుణ్ణి గూర్చి అడుగుచున్నా వేమి? 19

మూ. నైవ రాజని సుగ్రీవే నాఙ్గదే నాపి రాఘవే,
ఆర్య సందర్శితః స్నేహో యథా వాయుసుతే పరః. 20

ప్ర. అ. ఆర్య=పూజ్యుడా ! వాయుసుతే=హనుమంతునియందు, యథా=ఎట్లు, పరః=అధికమైన, స్నేహః= స్నేహము, సందర్శితః=చూపబడినదో, అట్లు, రాజని=రాజైన, సుగ్రీవే=సుగ్రీవునియందు, నైవ=చూపబడలేదు; అఙ్గదే=అంగదునియందు, న=చూపబడలేదు; రాఘవేఽపి=రామునియందు కూడ, న=చూపబడలేదు.

తా. ఓ ! పూజ్యుడా ! నీవు హనుమంతుని విషయమునందు ఎంత అధికమైన స్నేహమును చూపుచున్నావో అంత స్నేహమును రాజైన సుగ్రీవుని విషయమునందు గాని, అంగదుని విషయమునందుగాని, రాముని విషయమునందు గాని చూపుట లేదు ! 20

మూ. విభీషణవచః శ్రుత్వా జామ్బవాన్వాక్యమబ్రవీత్,
శృణు నైర్ఋతశార్దూల యస్మాత్ పృచ్ఛామి మారుతిమ్. 21

ప్ర. అ. జామ్బవాన్=జాంబవంతుడు, విభీషణవచః=విభీషణుని వచనమును, శ్రుత్వా=విని, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. నైర్ఋతశార్దూల=రాక్షస శ్రేష్ఠుడా ! మారుతిమ్=హనుమంతుణ్ణి గూర్చి, యస్మాత్=ఎందువలన, పృచ్ఛామి=అడుగుచున్నానో, శృణు=వినుము.

తా. విభీషణుని మాటలు విని జాంబవంతు డిట్లు పలికెను. "విభీషణా! నేను హనుమంతునిగూర్చియే ఎందుకు అడుగుచున్నానో వినుము"

మూ. అస్మిన్ జీవతి వీరే తు హతమప్యహతం బలమ్,
హనూమత్యుజ్జితప్రాణే జీవన్తోఽపి మృతా వయమ్.

ప్ర. అ. అస్మిన్ వీరే=ఈ వీరుడు, జీవతి=జీవించి యుండగా, హతమపి=చంపబడిన దైనను, బలమ్=సేన, అహతమ్=చంపబడలేదు. హనూమతి=హనుమంతుడు, ఉజ్జితప్రాణే=విడువబడిన ప్రాణములు గలవా డగుచుండగా, వయమ్=మనము, జీవన్తః అపి=జీవించి ఉన్నను, మృతాఃమరణించినవారమే.

తా. వీరుడైన ఈ హనుమంతుడు జీవించి ఉన్నట్లయితే సైన్యము చంపబడినను చంపబడనట్లే. ఇతడు మరణించినచో మన మందరము జీవించి ఉన్నను మరణించినట్లే. 22

మూ. ధరతే మారుతిస్తాత మారుతప్రతిమో యది,
వైశ్వానరసమో వీర్యే జీవితాశా తతో భవేత్. 23

ప్ర. అ. తాత=తండ్రీ ! మారుతప్రతిమఃవాయువుతో సమానుడు, వీర్యే=పరాక్రమమునందు, వైశ్వానరసమఃఅగ్నితో సమానుడు అయిన, మారుతిఃహనుమంతుడు, ధరతే యది=జీవించి ఉన్నట్లయితే, తతఃఅప్పుడు, జీవితాశా=జీవితమునందు ఆశ, భవేత్=ఉండును.

తా. నాయనా ! వాయువుతో సమానుడు, పరాక్రమమునందు అగ్నితుల్యుడు అయిన హనుమంతుడు జీవించి ఉన్నట్లయితే మనకు జీవితమును గూర్చి ఆశ ఉండును. 23

మూ. తతో వృద్ధముపాగమ్య వినయాదభ్యవాదయత్,
గృహ్య జామ్బవతః పాదౌ హనూమాన్మారుతాత్మజః. 24

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, మారుతాత్మజఃవాయుకుమారుడైన, హనూమాన్=హనుమంతుడు, వృద్ధమ్=వృద్ధుడైన ఆతనిని, ఉపాగమ్య=సమీపించి, వినయాత్=వినయమువలన, జామ్బవతఃజాంబవంతునియొక్క, పాదౌ=పాదములను, గృహ్య=గ్రహించి, అభ్యవాదయత్=నమస్కరించెను.

తా. పిమ్మట వాయుపుత్రుడైన హనుమంతుడు వృద్ధుడైన జాంబవంతుని సమీపించి వినయపూర్వకముగా ఆతని పాదములకు నమస్కరించెను. 24

మూ. శ్రుత్వా హనుమతో వాక్యం తదా వివ్యథితేన్ద్రియః,
పునర్జాతమివాత్మానం మన్యతే ప్లవగోత్తమః. 25

ప్ర. అ. తదా=అప్పుడు, వివ్యథితేన్ద్రియఃవ్యథ చెందిన ఇంద్రియములు గల, ప్లవగోత్తమఃవానరశ్రేష్ఠుడైన జాంబవంతుడు, హనుమతఃహనుమంతుని యొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, ఆత్మానమ్=తనను, పునఃమరల, జాతమివపుట్టినవానివి వలె, మన్యతే=తలచెను.

తా. అప్పుడు వ్యాకులత చెందిన ఇంద్రియములు గల ఆ జాంబవంతుడు హనుమంతుని మాట వినబడగానే మళ్ళీ జన్మ ఎత్తినట్లు భావించెను. 25

మూ. తతో ఽబ్రవీన్మహాతేజా హనూమన్తం స జామ్బవాన్,
ఆగచ్ఛ హరిశార్దూల వానరాంస్త్రాతుమర్హసి. 26

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సః=ఆ, జామ్బవాన్=జాంబవంతుడు, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, అబ్రవీత్=పలికెను. హరిశార్దూల=వానరశ్రేష్ఠుడా ! ఆగచ్ఛ=రమ్ము. వానరాన్=వానరులను, త్రాతుమ్=రక్షించుటకు, అర్హసి=తగి యున్నావు.

తా. అప్పుడు గొప్ప తేజస్సు గల ఆ జాంబవంతుడు హనుమంతునితో ఇట్లు పలికెను. ఓ ! వానరశ్రేష్ఠుడా ! రమ్ము; వానరులను రక్షించుము. 26

మూ. నాన్యో విక్రమపర్యాప్తస్త్వమేషాం పరమః సఖా,
త్వత్పరాక్రమకాలో ఽయం నాన్యం పశ్యామి కం చన. 27

ప్ర. అ. త్వమ్=నీవే, ఏషామ్=వీళ్ళకు, విక్రమపర్యాప్తః=పరాక్రమముచేత చాలిన, పరమః=గొప్పవాడైన, సఖా=స్నేహితుడవు. అన్యః=ఇతరు డెవడూ, న=లేడు. అయమ్=ఇది, త్వత్పరాక్రమకాలః=నీ పరాక్రమమునకు కాలము; అన్యమ్=మరి యొకనిని, కం చన=ఎవనినీ, న పశ్యామి=చూడను.

తా. ఈ వానరులకు నీవే పరాక్రమముచేత తగిన స్నేహితుడవు; మరెవ్వరూ లేరు. ఇది నీ పరాక్రమము చూపుటకు తగిన కాలము. ఇతరులెవ్వరూ నాకు కనబడుటలేదు. 27

మూ. ఋక్షవానరవీరాణామనీకాని ప్రహర్షయ,
విశల్యౌ కురు చాప్యేతౌ సాదితౌ రామలక్ష్మణౌ. 28

ప్ర. అ. ఋక్షవానరవీరాణామ్=భల్లూక-వానరవీరులయొక్క, అనీకాని=సైన్యములను, ప్రహర్షయ= సంతోషపెట్టుము. సాదితౌ=పీడింపబడిన, ఏతౌ=ఈ, రామలక్ష్మణౌ చ=రామలక్ష్మణులను కూడ, విశల్యౌ=శల్యము లేనివారినిగా, కురు=చేయుము.

తా. ఈ భల్లూక-వానరవీరుల సైన్యములకు సంతోషము కలిగించుము. పీడితులై ఉన్న ఈ రామలక్ష్మణుల శల్యములను కూడ తొలగింపుము. 28

మూ. గత్వా పరమమధ్వానముపర్యుపరి సాగరమ్,
హిమవన్తం నగశ్రేష్ఠం హనూమన్ గన్తుమర్హసి. 29

ప్ర. అ. హనూమన్=హనుమంతుడా ! సాగరమ్ ఉపర్యుపరి=సముద్రము పైపైన, పరమమ్=గొప్పదైన, అధ్వానమ్=మార్గమును, గత్వా=వెళ్ళి, నగశ్రేష్ఠమ్=పర్వతశ్రేష్ఠమైన, హిమవన్తమ్=హిమవత్పర్వతమును గూర్చి, గన్తుమ్=వెళ్లుటకు, అర్హసి=తగియున్నావు.

తా. ఓ ! హనుమంతుడా ! సముద్రము పైన దీర్ఘమైన మార్గమునందు ప్రయాణము చేసి నీవు పర్వతములలో శ్రేష్ఠమైన హిమవత్పర్వతమునకు వెళ్ళవలెను. 29

మూ. తతః కాఞ్చనమత్యుగ్రమృషభం పర్వతోత్తమమ్,
కైలాసశిఖరం చాత్ర ద్రక్ష్యస్యరినిషూదన. 30

ప్ర. అ. అరినిషూదన=శత్రుసంహారకుడా ! తతః=అటు పిమ్మట, కాఞ్చనమ్=బంగారము వికారము, అత్యుగ్రమ్=చాల భయంకరమూ అయిన, పర్వతోత్తమమ్=పర్వతశ్రేష్ఠమైన, ఋషభమ్=ఋషభపర్వతమును, కైలాసశిఖరం చ=కైలాసశిఖరమును, ద్రక్ష్యసి=చూడగలవు.

తా. ఓ ! శత్రుసంహారకుడా ! పిమ్మట చాల భయంకరము, సువర్ణమయమూ అయిన ఋషభ మను పర్వతశ్రేష్ఠము, కైలాసశిఖరము నీకు అక్కడ కనబడును. 30

మూ. తయోః శిఖరయోర్మధ్యే ప్రదీప్తమతులప్రభమ్,
సర్వౌషధియుతం వీర ద్రక్ష్యస్యౌషధిపర్వతమ్. 31

ప్ర. అ. వీర=వీరుడా ! తయోః=ఆ, శిఖరయోః=శిఖరములయొక్క, మధ్యే=మధ్యయందు, ప్రదీప్తమ్= ప్రకాశించుచున్న, అతులప్రభమ్=సాటిలేని కాంతి గల, సర్వౌషధియుతమ్=సమస్త ఓషధులతో కూడిన, ఓషధిపర్వతమ్=ఓషధిపర్వతమును, ద్రక్ష్యసి=చూడగలవు.

తా. ఆ రెండు శిఖరముల మధ్య నీకు, ప్రజ్వలించుచున్న, సాటిలేని కాంతి గల, సమస్తమైన ఓషధులతో నిండిన ఓషధిపర్వతము కనబడును. 31

మూ. తస్య వానరశార్దూల చత్వారో మూర్ధ్ని సంభవాః,
ద్రక్ష్యస్యౌషధయో దీప్తా దీపయన్తీర్దిశో దశ. 32

ప్ర. అ. వానరశార్దూల=వానరశ్రేష్ఠుడా ! తస్య=ఆ పర్వతము యొక్క, మూర్ధ్ని=శిరస్సునందు, సంభవాః=పుట్టిన, దీప్తాః=ప్రజ్వలించుచున్న, చత్వారః=నాలుగు, ఓషధయః=ఓషధులు, ఉన్నవి. దశ=పది, దిశః=దిక్కులను, దీపయన్తీః=ప్రజ్వలింపజేయుచున్న వాటిని, ద్రక్ష్యసి=చూడగలవు.

తా. ఓ ! వానరశ్రేష్ఠుడా ! దాని శిరస్సుపై మొలచిన నాలుగు ప్రకాశించుచున్న ఓషధులు ఉండును. పది దిక్కులను ప్రకాశింపచేయుచుండు ఆ ఓషధులను చూడగలవు. 32

మూ. మృతసంజీవనీం చైవ విశల్యకరణీమపి,
సువర్ణకరణీం చైవ సంధానీం చ మహౌషధిమ్. 33

ప్ర.అ. మృతసంజీవనీం చైవ=మృతసంజీవనిని (మరణించినవారిని బ్రతికించేది), విశల్యకరణీమ్ అపి=విశల్యకరణిని (శరీరములో ఉన్న ములుకులను తొలగించునది), సువర్ణకరణీం చైవ=సువర్ణకరణిని (దేహమునకు మంచి రంగు కలిగించేది), సంధానీం చ=సంధాని అను (విరిగిన శరీరభాగములను అతికించేది,) మహౌషధిమ్=మహౌషధిని (చూడగలవు).

తా. నీ కక్కడ మృతసంజీవని, విశల్యకరణి, సువర్ణకరణి, సంధానకరణి అను మహౌషధులు కనబడగలవు. 33

మూ. తాః సర్వా హనుమన్ గృహ్య క్షిప్రమాగన్తు మర్హసి,
ఆశ్వాసయ హరీన్ ప్రాణైర్యోజ్య గన్ధవహాత్మజ ! 34

ప్ర. అ. హనుమన్=హనుమంతుడా ! తాః=వాటిని, సర్వాః=అన్నింటిని, గృహ్య=గ్రహించి, క్షిప్రమ్= శీఘ్రముగా, ఆగన్తుమ్=వచ్చుటకు, అర్హసి=తగి ఉన్నావు. గన్ధవహాత్మజ=వాయునందనా ! హరీన్= వానరులను, ప్రాణైఃప్రాణములతో, యోజ్య=కూర్చి, ఆశ్వాసయ=ఓదార్చుము.

తా. హనుమంతుడా ! ఆ ఓషధులను అన్నింటినీ శీఘ్రముగా తీసికొనిరమ్ము. ఓ ! వాయుకుమారా ! వానరులందరికీ ప్రాణములు పోసి ఓదార్చుము. 34

మూ. శ్రుత్వా జామ్బవతో వాక్యం హనూమాన్ మారుతాత్మజః,
ఆపూర్యత బలోద్ధర్షైర్వాయువేగైరివార్ణవః. 35

ప్ర. అ. మారుతాత్మజఃవాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, జామ్బవతఃజాంబవంతునియొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, అర్ణవఃసముద్రము, వాయువేగైఃఇవ= వాయువుయొక్క వేగములచేత వలె, బలోద్ధర్షైఃబలముయొక్క ఉత్కర్షలచేత, ఆపూర్యత=నింపబడెను.

తా. వాయుకుమారుడైన హనుమంతుడు జాంబవంతుని మాటలు విని సముద్రము వాయువేగముచేత నింపబడినట్లు అధికమైన బలముచేత పూరింపబడెను. 35

మూ. స పర్వతతటాగ్రస్థః పీడయన్ పర్వతోత్తమమ్,
హనూమాన్ దృశ్యతే వీరో ద్వితీయ ఇవ పర్వతః. 36

ప్ర. అ. పర్వతతటాగ్రస్థః=పర్వతము చివర నిలచిన, పర్వతోత్తమమ్=ఆ ఉత్తమమైన పర్వతమును, పీడయన్=పీడించుచున్న, వీరః=వీరుడైన, సః హనూమాన్=ఆ హనుమంతుడు, ద్వితీయః=రెండవ, పర్వతః ఇవ=పర్వతము వలె, దృశ్యతే=కనబడుచుండెను.

తా. పర్వతము చివర నిలచి, దానిని పీడించుచున్న వీరుడైన హనుమంతుడు రెండవ పర్వతము వలె కనబడుచుండెను. 36

మూ. హరిపాదవినిర్భగ్నో నిషసాద స పర్వతః,
న శశాక తదాత్మానం వోఢుం భృశనిపీడితః. 37

ప్ర. అ. హరిపాదవినిర్భగ్నః=హనుమంతుని పాదములచేత వంచబడిన, సః పర్వతః=ఆ పర్వతము, భృశపీడితః=మిక్కిలి పీడింపబడినదై, తదా=అప్పుడు, ఆత్మానమ్=తనను, వోఢుమ్=వహించుటకు, న శశాక=సమర్థము కాలేదు; నిషసాద=కూరుకొనిపోయెను.

తా. హనుమంతుని పాదములచే అణగద్రొక్కబడిన ఆ పర్వతము మిక్కిలి పీడింపబడినదై నిలద్రొక్కుకొనజాలక క్రిందికి అణగిపోయెను. 37

మూ. తస్య పేతుర్నగా భూమౌ హరివేగాచ్చ జజ్వలుః,
శృఙ్గాణి చ వ్యశీర్యన్త పీడితస్య హనూమతా. 38

ప్ర. అ. హనూమతా=హనుమంతునిచేత, పీడితస్య=పీడింపబడిన, తస్య=ఆ పర్వతముయొక్క, నగాః= వృక్షములు, హరివేగాత్=హనుమంతుని వేగముచలన, భూమౌ=భూమియందు, పేతుః=పడినవి. జజ్వలుః చ= మండిపోయినవి. శృఙ్గాణి చ=శిఖరములు కూడ, వ్యశీర్యన్త=విరిగిపోయినవి.

తా. హనుమంతుడు పీడించుటచే ఆ పర్వతమునుండి వృక్షములు, హనుమంతుని వేగముచలన నేలపై పడి మండిపోయినవి. శిఖరములు విరిగిపోయినవి. 38

మూ. తస్మిన్ సంపీడ్యమానే తు భగ్నద్రుమశిలాతలే,
న శేకుర్వానరాః స్థాతుం ఘూర్ణమానే వగోత్తమే. 39

ప్ర. అ. సంపీడ్యమానే=పీడింపబడుచున్న, భగ్నద్రుమశిలాతలే=విరిగిన వృక్షములు శిలలు గల, తస్మిన్ వగోత్తమే=ఆ పర్వతశ్రేష్ఠము, ఘూర్ణమానే=

తిరిగిపోవుచున్న దగుచుండగా, వానరాఃవానరులు, స్థాతుమ్= నిలచుటకు, న శేకుఃసమర్థులు కాలేదు.

తా. ఆ విధముగా పీడింపబడి, చెట్లు, రాళ్లు విరిగిపడిపోయిన ఆ శ్రేష్ఠమైన పర్వతము తిరిగిపోవుచుండగా వానరులు నిలబడజాలకపోయిరి. 39

మూ. సా ఘూర్ణితమహాద్వారా ప్రభగ్నగృహగోపురా,
లఙ్కా త్రాసాకులా రాత్రౌ ప్రనృత్తేవాభవత్తదా. 40

ప్ర. అ. తదా=అప్పుడు, ఘూర్ణితమహాద్వారా=తిరిగిపోవునట్లు చేయ బడిన ప్రధానద్వారములు గలది, ప్రభగ్నగృహగోపురా=విరిగిపోయిన గృహములు గోపురములు గలది, త్రాసాకులా=భయముచేత ఆకులము అయిన, లఙ్కా=లంక, రాత్రౌ=రాత్రియందు, ప్రనృత్తేవ=నృత్యము చేయుచున్నదివలె, అభవత్=ఆయెను.

తా. అప్పుడు, ఆ రాత్రి లంకలో పెద్ద ద్వారము లన్నీ తిరిగిపోయెను, గృహములు, గోపురములు విరిగిపోయెను. భయముచేత ఆకులమై ఆ నగరము నృత్యము చేయుచున్నదా అన్నట్లు ఉండెను. 40

మూ. పృథివీధరసంకాశో నిపీడ్య పృథివీధరమ్,
పృథివీం క్షోభయామాస సార్ణవాం మారుతాత్మజఃం. 41

ప్ర. అ. పృథివీధరసంకాశఃపర్వతముతో సమానుడైన, మారుతాత్మజఃహనుమంతుడు, పృథివీధరమ్=పర్వతమును, నిపీడ్య=పీడించి, సార్ణవామ్=సముద్రముతో కూడిన, పృథివీమ్=భూమిని, క్షోభయామాస=క్షోభింపచేసెను.

తా. పర్వతము వంటి హనుమంతుడు పర్వతమును పీడించి, సముద్రముతో కూడిన భూమిని కూడ క్షోభింపచేసెను. 41

మూ. ఆరురోహ తదా తస్మాద్ధరిర్మలయపర్వతమ్,
మేరుమన్దరసంకాశం నానాప్రస్రవణాకులమ్. 42
నానాద్రుమలతాకీర్ణం వికాసికమలోత్పతమ్,
సేవితం దేవగన్ధర్వైఃషష్టియోజనముచ్ఛ్రితమ్. 43
విద్యాధరైర్మునిగణైరప్సరోభిర్నిషేవితమ్,
నానామృగగణాకీర్ణం బహుకన్దరశోభితమ్. 44
సర్వానాకులయంస్తత్ర యక్షగన్ధర్వకిన్నరాన్,
హనుమాన్ మేఘసంకాశో ववृధే మారుతాత్మజఃం. 45

ప్ర. అ. తదా=అప్పుడు, హరిఃహనుమంతుడు, తస్మాత్=ఆ

పర్వతమునుండి, మేరుమన్దరసంకాశమ్=మేరుమందరపర్వతములతో సమానము, నానాప్రస్రవణాకులమ్=అనేకములైన సెలయేళ్ళతో వ్యాకులము, నానాద్రుమలతాకీర్ణమ్=అనేకవిధములైన వృక్షములతోను, లతలతోను వ్యాప్తము, వికాసికమలోత్పలమ్=వికసించుచున్న కమలములు నల్లకలవలు గలది, దేవగన్ధర్వైఃదేవతలచేతను గంధర్వులచేతను, సేవితమ్=సేవించబడినది, షష్టియోజనమ్=అరువదియోజనములు, ఉచ్ఛ్రితమ్=ఉన్నతము, విద్యాధరైఃవిద్యాధరులచేత, మునిగణైఃమునుల సముదాయములచేతను, అప్సరోభిఃఅప్సరఃస్త్రీలచేతను, నిషేవితమ్=సేవించబడినది, నానామృగగణాకీర్ణమ్=అనేకవిధములైన మృగముల సముదాయములచేత వ్యాప్తము, బహుకన్దరశోభితమ్=అనేక గుహలచేత ప్రకాశింపచేయబడినది అయిన, మలయపర్వతమ్=మలయపర్వతమును, ఆరురోహ=ఎక్కెను. మారుతాత్మజఃవాయుపుత్రుడైన, హనూమాన్=హనుమంతుడు, తత్ర=అక్కడ, సర్వాన్=సమస్తమైన, యక్షగన్ధర్వకిన్నరాన్=యక్షులను గంధర్వులను కిన్నరులను, ఆకులయన్=వ్యాకులమగునట్లు చేయుచు, మేఘసంకాశఃమేఘముతో సమానుడై, ववृधेవృద్ధి పొందెను.

తా. హనుమంతుడు ఆ త్రికూటపర్వతమునుండి మేరు-మందర పర్వతములతో సమానమైన మలయపర్వతముపైకి ఎక్కెను. ఆ పర్వతము అనేకజలపాతములతో వ్యాకులమై అనేకవిధములైన వృక్షములతోను, లతలతోను వ్యాప్తమై ఉండెను. వికసించుచున్న పద్మములతోను, కలువలతోను నిండియుండెను. అరవై యోజనముల ఎత్తైన ఆ పర్వతముమీద దేవతలు, గంధర్వులు, విద్యాధరులు, మునులు, అప్సరసలు నివసించుచుందురు. అనేకమైన గుహలతో ప్రకాశించుచున్న ఆ పర్వతము అనేకవిధములైన మృగముల గుంపులతో నిండియుండెను. వాయుకుమారుడైన హనుమంతుడు అక్కడ ఉన్న యక్ష-గంధర్వ-కిన్నరులకు భయము పుట్టించుచు మేఘము వలె శరీరమును పెంచెను.

వి. ఈ నాలుగు శ్లోకాలు (42-45) కొన్ని ప్రతులలో లేవు. లేకుండుటయే సమంజసము. లంకలో ఉన్న హనుమంతుడు సముద్రము దాటుటకు ముందే దక్షిణతీరమునందున్న మలయమును ఎక్కుట అసంభావ్యము కదా! ఇక్కడ బయలుదేరి మలయపర్వతముమీద ఆగి మరల హిమాలయంవైపు వెళ్ళినట్లు చెప్పుట పనితొందరలో ఉన్న హనుమంతుని మహాబలానికి అనుచితము.

మూ. పద్భ్యాం తు శైలమావిధ్య బడబాముఖవన్ముఖమ్,
వివృత్యోగ్రం నవాదోచ్చైస్త్రాసయన్ రజనీచరాన్. 46

ప్ర. అ. శైలమ్=పర్వతమును, పద్భ్యామ్=పాదములచేత, ఆవిధ్య=కొట్టి, బడబాముఖవత్=బడబ (సముద్రములో నివసించుచు అగ్నిజ్వాలలను కక్కుచు ఆడగుఱ్ఱము) ముఖమువంటి, ఉగ్రమ్=భయంకరమైన, ముఖమ్=ముఖ

మును, వివృత్య=తెరచి, రజనీచరాన్=రాక్షసులను, త్రాసయన్=భయపెట్టుచు, ఉచ్చైఃగట్టిగా, ననాద=ధ్వనిచేసెను.

తా. పాదాలతో పర్వతమును గట్టిగా నొక్కి పట్టి, బడబాముఖము వంటి భయంకరమైన ముఖమును తెరచి, రాక్షసులను భయపెట్టుచు బిగ్గరగా గర్జించెను. 46

మూ. తస్య నానద్యమానస్య శ్రుత్వా నినదముత్తమమ్,
లఙ్కాస్థా రాక్షసవ్యాఘ్రా న శేకుః స్పన్దితుం క్వచిత్. 47

ప్ర. అ. నానద్యమానస్య=అధికముగా ధ్వనిచేయుచున్న, తస్య=వానియొక్క, ఉత్తమమ్=గొప్పదైన, నినదమ్=ధ్వనిని, శ్రుత్వా=విని, లఙ్కాస్థాఃలంకలో ఉన్న, రాక్షసవ్యాఘ్రాఃరాక్షసశ్రేష్ఠులు, క్వచిత్=ఎక్కడా కూడ, స్పన్దితుమ్=కదలుటకు, న శేకుఃసమర్థులు కాలేదు.

తా. బిగ్గరగా గర్జించుచున్న ఆతని ధ్వనిని విని లంకలో ఉన్న రాక్షసవీరులు ఎక్కడా కూడ కదలలేకపోయిరి. 47

మూ. నమస్కృత్వా సముద్రాయ మారుతిర్భీమవిక్రమః,
రాఘవార్థే పరం కర్మ సమీహత పరంతపః. 48

ప్ర. అ. భీమవిక్రమఃభయంకరమైన పరాక్రమముగల, పరంతపఃశత్రుసంహారకుడైన, మారుతిఃహనుమంతుడు, సముద్రాయసముద్రమునకు, నమస్కృత్వా=నమస్కరించి, రాఘవార్థే=రాముని నిమిత్తమై, పరమ్=శ్రేష్ఠమైన, కర్మ=కర్మను, సమీహత=అభిలషించెను.

తా. భయంకరమైన పరాక్రమము గల, శత్రుసంహారకుడైన హనుమంతుడు సముద్రమునకు నమస్కరించి, రామునికొరకై గొప్ప పనిచేయుటకు ఇచ్చయించెను. 48

మూ. స పుచ్ఛముద్యమ్య భుజఙ్గకల్పం
వినమ్య పృష్ఠం శ్రవణే నికుచ్య,
వివృత్య వక్త్రం బడబాముఖాభ
మాపుప్లవే వ్యోమ్ని సచణ్డవేగఃం. 49

ప్ర. అ. సఃహనుమంతుడు, భుజఙ్గకల్పమ్=సర్పముతో సమానమైన, పుచ్ఛమ్=తోకను, ఉద్యమ్య=ఎత్తి, పృష్ఠమ్=వీపును, వినమ్య=వంచి, శ్రవణే=చెవులను, నికుచ్య=వంచి, బడబాముఖాభమ్=బడబాముఖమువంటి కాంతి గల, వక్త్రమ్=ముఖమును, వివృత్య=తెరచి, సచణ్డవేగఃతీవ్రమైన వేగముతో కూడినవాడై,

వ్యోమ్ని=ఆకాశమునందు, ఆపుప్లువే=ఎగిరెను.

తా. హనుమంతుడు మహాసర్పము వలె ఉన్న తోకను పైకెత్తి, నడుము వంచి, చెవులు మణుచుకొని బడబాముఖము వంటి ముఖమును తెరచి, తీవ్రమైన వేగముతో ఆకాశమునందు ఎగిరెను. 49

మూ. సవృక్షఖణ్డాంస్తరసా జహార
శైలాన్ శిలాః ప్రాకృతవానరాంశ్చ,
బాహూరువేగోద్ధతసంప్రణున్నా
స్తే క్షీణవేగాః సలిలే నిపేతుః. 50

ప్ర. అ.సః=అతడు, తరసా=వేగముచేత, వృక్షఖణ్డాన్=వృక్షముల సముదాయములను, శైలాన్=పర్వతములను, శిలాః=శిలలను, ప్రాకృతవానరాంశ్చ=సామాన్యులైన వానరులను, జహార=హరించెను. బాహూరువేగోద్ధతసంప్రణున్నాః=బాహువులనుండి ఊరువులనుండి బయలుదేరిన వేగముచేత ఎగురగొట్టబడిన, తే=అవి, క్షీణవేగాః=క్షీణమైన వేగము గలవై, సలిలే=జలమునందు, నిపేతుః=పడినవి.

తా. ఆ హనుమంతుడు తన వేగముచేత వృక్షముల సముదాయములను, శైలములను, శిలలను, సామాన్యవానరులను లాగికొనిపోయెను. బాహువులనుండి, తొడలనుండి బయలుదేరిన వేగముచేత ఎగురగొట్టబడిన ఆ వృక్షాదులు వేగము తగ్గగా నీటిలో పడిపోయినవి. 50

మూ. స తౌ ప్రసార్యోరగభోగకల్పౌ
భుజౌ భుజంగారివికాశవీర్యః,
జగామ శైలం నగరాజమగ్ర్యం
దిశః ప్రకర్షన్నివ వాయుసూనుః. 51

ప్ర. అ. భుజంగారినికాశవీర్యః=గరుత్మంతునితో సమానమైన పరాక్రమము గల, సః వాయుసూనుః=ఆ హనుమంతుడు, ఉరగభోగకల్పౌ=సర్పశరీరములతో సమానములైన, భుజౌ=భుజములను, ప్రసార్య=చాపి, దిశః=దిక్కులను, ప్రకర్షన్నివ=లాగుచున్నాడా అన్నట్లు, అగ్ర్యమ్=శ్రేష్ఠమైన, శైలమ్=పర్వతమైన, నగరాజమ్=హిమవత్పర్వతమును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. గరుత్మంతుని వంటి పరాక్రమము గల ఆ హనుమంతుడు సర్పశరీరముల వంటి బాహువులను చాపి, దిక్కులను లాగుచున్నాడా అన్నట్లు ఎగిరి వెళ్ళి పర్వతములలో శ్రేష్ఠమైన హిమవత్పర్వతమునకు వెళ్లెను. 51

మూ. స సాగరం ఘూర్ణితవీచిమాలం
తథామ్బసా భ్రామితసర్వసత్త్వమ్,
సమీక్షమాణః సహసా జగామ
చక్రం యథా విష్ణుకరాగ్రముక్తమ్. 52

ప్ర. అ. సః=అతడు, ఘూర్ణితవీచిమాలమ్=త్రిప్పబడిన తరంగపంక్తి గల, తథా=మరియు, అమ్బసా=జలముచేత, భ్రామితసర్వసత్త్వమ్=త్రిప్పబడిన సకల జంతువులూ గల, సాగరమ్=సముద్రమును, సమీక్షమాణః=చూచుచు, సహసా=శీఘ్రముగా, విష్ణుకరాగ్రముక్తమ్=విష్ణువుయొక్క హస్తాగ్రముచేత విడవబడిన, చక్రం యథా=చక్రమువలె, జగామ=వెళ్ళెను.

తా. హనుమంతుడు తిరుగుచున్న తరంగపంక్తులతో నిండిన ఉదకముచేత అన్ని జంతువులను త్రిప్పివేయుచున్న సముద్రమును చూచుచు విష్ణుహస్తాగ్రముచేత విడువబడిన చక్రమువలె శీఘ్రముగా వెళ్లెను. 52

మూ. స పర్వతాన్ పక్షిగణాన్ సరాంసి
నదీస్తటాకాని పురోత్తమాని,
స్ఫీతాన్ జనాంస్తానపి సంప్రవీక్ష్య
జగామ వేగాత్పితృతుల్యవేగః. 53

ప్ర. అ. పితృతుల్యవేగః=తండ్రితో సమానమైన వేగము గల, సః=అతడు, పర్వతాన్=పర్వతములను, పక్షిగణాన్=పక్షిసముదాయములను, సరాంసి=సరస్సులను, నదీః=నదులను, తటాకాని=చెరువులను, పురోత్తమాని=శ్రేష్ఠములైన పట్టణములను, తాన్=ఆ, స్ఫీతాన్=అధికమైన, జనాన్ అపి=జనులను, సంప్రవీక్ష్య=చూచి, వేగాత్=వేగమువలన, జగామ=వెళ్లెను.

తా. తండ్రితో సమానమైన పరాక్రమము గల ఆ హనుమంతుడు పర్వతములను, పక్షుల సముదాయములను, సరస్సులను, పెద్ద చెరువులను, నదులను, చెరువులను, శ్రేష్ఠములైన పురములను, జనసముదాయములను చూచుచు, వేగముగా వెళ్ళెను. 53

మూ. ఆదిత్యపథమాశ్రిత్య జగామ స గతశ్రమః,
హనుమాంస్త్వరితో వీరః పితుస్తుల్యపరాక్రమః. 54

ప్ర. అ. పితుః=తండ్రికి, తుల్యపరాక్రమః=సమానమైన పరాక్రమము గల, వీరః=వీరుడైన, సః హనుమాన్= ఆ హనుమంతుడు, గతశ్రమః=పోయిన శ్రమగలవాడై, త్వరితః=తొందర పడుచున్నవాడై, ఆదిత్యపథమ్=సూర్యుని మార్గమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, జగామ=వెళ్లెను.

తా. తండ్రితో సమానమైన పరాక్రమము గల వీరుడైన ఆ హనుమంతుడు ఏ మాత్రము శ్రమ ఎరుగనివాడై సూర్యమార్గమును అనుసరించి శీఘ్రముగా వెళ్లెను. 54

మూ. జవేన మహతా యుక్తో మారుతిర్మారుతో యథా,
జగామ హరిశార్దూలో దిశః శబ్దేన నాదయన్. 55

ప్ర. అ. హరిశార్దూలః=వానరశ్రేష్ఠుడైన, మారుతిః=హనుమంతుడు, మారుతో యథా=వాయువు వలె, మహతా=గొప్ప, జవేన=వేగముతో, యుక్తః=కూడినవాడై, శబ్దేన=శబ్దముచేత, దిశః=దిక్కులను, నాదయన్= ధ్వనింపచేయుచు, జగామ=వెళ్లెను.

తా. వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు, వాయుదేవుడువలె, మహావేగముతో, దిక్కులను ధ్వనిచేత ప్రతిధ్వనింపచేయుచు వెళ్లెను. 55

మూ. స్మరన్ జామ్బవతో వాక్యం మారుతిర్భీమవిక్రమః,
దదర్శ సహసా చాపి హిమవన్తం మహాకపిః. 56

ప్ర. అ. భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గల, మహాకపిః=గొప్ప వానరుడైన, మారుతిః=హనుమంతుడు, జామ్బవతః=జాంబవంతునియొక్క, వాక్యమ్=వాక్యమును, స్మరన్=స్మరించుచు, సహసా చాపి=శీఘ్రముగా, హిమవన్తమ్=హిమవత్పర్వతమును, దదర్శ=చూచెను.

తా. భయంకరమైన పరాక్రమము గల వానరులలో గొప్పవాడైన ఆ హనుమంతుడు జాంబవంతుని మాటలు స్మరించుచు శీఘ్రముగా వెళ్లి హిమవత్పర్వతమును చూచెను. 56

మూ. నానాప్రస్రవణోపేతం బహుకందరనిర్ఝరమ్,
శ్వేతాభ్రచయసంకాశైః శిఖరైశ్చారుదర్శనైః, 57
శోభితం వివిధైర్వృక్షైరగమత్పర్వతోత్తమమ్.

ప్ర. అ. నానాప్రస్రవణోపేతమ్=అనేకవిధములైన జలపాతములతో కూడినది, బహుకందరనిర్ఝరమ్=అనేకములైన గుహలూ, జలప్రవాహములూ కలది, శ్వేతాభ్రచయసంకాశైః=తెల్లని మేఘముల సముదాయములతో సమానములైన, చారుదర్శనైః=అందమైన దర్శనము గల, శిఖరైః=శిఖరములచేత, వివిధైః=అనేకవిధములైన, వృక్షైః= వృక్షములచేత, శోభితమ్=ప్రకాశింపచేయబడిన, పర్వతోత్తమమ్=పర్వతములలో ఉత్తమమైన హిమవత్పర్వతమును గూర్చి, అగమత్=వెళ్లెను.

తా. ఆ పర్వతోత్తమమైన హిమవత్పర్వతమునందు అనేకవిధములైన

జలపాతములు, గుహలు, జలప్రవాహములు ఉండెను. అది తెల్లని మేఘాల గుంపుల వంటి, చూచుటకు అందముగా ఉన్న శిఖరములతో ప్రకాశించుచుండెను.

మూ. స తం సమాసాద్య మహానగేన్ద్రం
అతిప్రవృద్ధోత్తమ హేమశృఙ్గమ్,
దదర్శ పుణ్యాని మహాశ్రమాణి
సురర్షిసంఘోత్తమ సేవితాని. 58

ప్ర. అ. సః=అతడు, అతిప్రవృద్ధోత్తమ హేమశృఙ్గమ్=మిక్కిలి పెరిగిన ఉత్తమములైన బంగారు శిఖరములు గల, తం మహానగేన్ద్రమ్=ఆ గొప్ప పర్వతమును, సమాసాద్య=పొంది, సురర్షిసంఘోత్తమ సేవితాని= ఉత్తమములైన సురసంఘములచేత, ఋషిసంఘములచేత సేవింపబడిన, పుణ్యాని=పవిత్రములైన, మహాశ్రమాణి= గొప్ప ఆశ్రమములను, దదర్శ=చూచెను.

తా. హనుమంతుడు చాల పెద్దవైన ఉత్తమములైన బంగారు శిఖరములు గల ఆ మహాపర్వతమును సమీపించి అక్కడ ఉత్తమములైన దేవతా సంఘములు, ఋషిసంఘములు నివసించు పవిత్రములైన గొప్ప ఆశ్రమములను చూచెను. 58

మూ. స బ్రహ్మకోశం రజతాలయం చ
శక్రాలయం రుద్రశరప్రమోక్షమ్,
హయాననం బ్రహ్మశిరశ్చ దీప్తం
దదర్శ వైవస్వతకింకరాంశ్చ. 59

ప్ర. అ. సః=అతడు, బ్రహ్మకోశమ్=బ్రహ్మదేవుని గృహమును, రజతాలయం చ=కైలాసమును, శక్రాలయమ్=దేవేంద్రుని స్థానమును, రుద్రశరప్రమోక్షమ్=రుద్రుని శరములు విడవబడు స్థానమును, హయాననమ్=హయగ్రీవుని పూజించుస్థానమును, దీప్తమ్=ప్రకాశించుచున్న, బ్రహ్మశిరః చ= బ్రహ్మదేవుని శిరస్సు పడిన స్థానమును, వైవస్వతకింకరాంశ్చ=సూర్యుని కింకరులను, దదర్శ=చూచెను.

తా. హనుమంతుడు అక్కడ బ్రహ్మదేవుని గృహమును, కైలాసమును, ఇంద్రుని గృహమును, రుద్రుడు విలాసార్థమై బాణములు విడచు స్థలమును, హయగ్రీవుని ఆరాధించు స్థానమును, ప్రకాశయుక్తమైన, రుద్రుడు బ్రహ్మదేవుని శిరస్సు ఖండించి పడగొట్టిన స్థానమును, సూర్యుని కింకరులను చూచెను. 59

మూ. వజ్రాలయం వైశ్రవణాలయం చ
సూర్యప్రభం సూర్యనిబన్ధనం చ,

బ్రహ్మాసనం శంకరకార్ముకం చ
దదర్శ నాభిం చ వసుంధరాయాః. 60

ప్ర. అ. వజ్రాలయమ్=వజ్రస్థానమును, సూర్యప్రభమ్=సూర్యునివంటి కాంతి గల, వైశ్రవణాలయం చ=కుబేరుని స్థానమును, సూర్యనిబన్ధనం చ=సూర్య నిబంధనమును, బ్రహ్మాసనమ్=బ్రహ్మ కూర్చుండు స్థానమును, శంకరకార్ముకం చ=ఈశ్వరుని ధనస్సు ఉండు స్థానమును, వసుంధరాయాఃభూమియొక్క, నాభిం చ=నాభిని (పాతాలద్వారమును), దదర్శ=చూచెను.

తా. హనుమంతుడు బ్రహ్మదేవుడు ఇంద్రునకు వజ్రాయుధ మిచ్చిన స్థానమును, సూర్యుని వంటి కాంతి కల కుబేరుని గృహమును, ఛాయాదేవికి ప్రీతి కలిగించుటకు విశ్వకర్మ సూర్యుని కాంతి తగ్గించుటకై శాణముపై ఎక్కించుటకు సూర్యుణ్ణి బంధించిన స్థానమును, బ్రహ్మ కూర్చుండు స్థానమును, శంకరుని ధనస్సు ఉండు స్థానమును, పాతాళప్రవేశద్వారమును చూచెను. 60

మూ. కైలాసముగ్రం హిమవచ్ఛిలాం చ
తథర్షభం కాఞ్చనశైలమగ్ర్యమ్,
ప్రదీప్తసర్వౌషధిసంప్రదీప్తం
దదర్శ సర్వౌషధిపర్వతేన్ద్రమ్. 61

ప్ర. అ. ఉగ్రమ్=ఉగ్రమైన, కైలాసమ్=కైలాసపర్వతమును, హిమవచ్ఛిలాం చ=హిమవచ్ఛిల అను శిలను, తథా=మరియు, ఋషభమ్=ఋషభపర్వతమును, అగ్ర్యమ్=శ్రేష్ఠమైన, కాఞ్చనశైలమ్=మేరుపర్వతమును, ప్రదీప్తసర్వౌషధిసంప్రదీప్తమ్=ప్రజ్వలించుచున్న అన్ని ఓషధులచేత ప్రకాశింపచేయబడిన, సర్వౌషధిపర్వతేన్ద్రమ్=సమస్తమైన ఓషధులు ఉండు పర్వతశ్రేష్ఠమును, దదర్శ=చూచెను.

తా. హనుమంతుడు భయంకరమైన కైలాసపర్వతమును, హిమవచ్ఛిలను, ఋషభపర్వతమును, శ్రేష్ఠమైన మేరుపర్వతమును, ప్రజ్వలించుచున్న సమస్త ఓషధులచేత ప్రకాశింపచేయబడిన ఓషధిపర్వతమును చూచెను. 61

మూ. స తం సమీక్ష్యానలరాశిదీప్తం
విసిష్మియే వాసవదూతసూనుః,
అప్లుత్య తం చౌషధిపర్వతేన్ద్రం
తత్రౌషధీనాం విచయం చకార. 62

ప్ర. అ. సఃఆ, వాసవదూతసూనుఃఇంద్రుని దూతయైన వాయువు పుత్రుడైన హనుమంతుడు (ఇంద్రుని ఆజ్ఞ ప్రకారము వాయువు మేఘములను ప్రేరేపించునుగాన ఆతని దూత అని చెప్పబడినాడు.) అనలరాశిదీప్తమ్=అగ్ని

రాశి వలె ప్రకాశించుచున్న, తమ్=ఆ పర్వతమును, సమీక్ష్య=చూచి, విసిష్మియే=ఆశ్చర్యపడెను. తమ్ ఓషధిపర్వతేన్ద్రిమ్=శ్రేష్ఠమైన ఆ ఓషధీపర్వతమును, ఆప్లుత్య=దుమికి, తత్ర=అక్కడ, ఓషధీనామ్=ఓషధులయొక్క, విచయమ్=అన్వేషణమును, చకార=చేసెను.

తా. హనుమంతుడు అగ్ని రాశివలె ప్రజ్వలించుచున్న ఆ ఓషధి పర్వతమును చూచి ఆశ్చర్యపడి, దానిమీదకు దిగి అక్కడ ఓషధులను వెదకెను.

మూ. స యోజనసహస్రాణి సమతీత్య మహాకపిః,
దివ్యౌషధిధరం శైలం వ్యచరన్మారుతాత్మజః. 63

ప్ర. అ. మహాకపిః=గొప్ప వానరుడైన, సః మారుతాత్మజః=ఆ హనుమంతుడు, యోజనసహస్రాణి=యోజనముల సహస్రములను, సమతీత్య=దాటి, దివ్యౌషధిధరమ్=దివ్యములైన ఓషధులను ధరించు, శైలమ్=పర్వతమును, వ్యచరత్=సంచరించెను.

తా. వానరశ్రేష్ఠుడైన ఆ హనుమంతుడు వేలకొలది యోజనములు దాటి వెళ్ళి, దివ్యములైన ఓషధు లున్న ఆ పర్వతముమీద వెదకెను. 63

మూ. మహౌషధ్యస్తతః సర్వాస్తస్మిన్ పర్వతసత్తమే,
విజ్ఞాయార్థినమాయాన్తం తతో జగ్ముర దర్శనమ్. 64

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తస్మిన్=ఆ, పర్వతసత్తమే=పర్వతశ్రేష్ఠమునందు, సర్వాః=సమస్తమైన, మహౌషధ్యః=గొప్ప ఓషధులు, అర్థినమ్=తమను కోరుచున్నవానిని, ఆయాన్తమ్=వచ్చుచున్నవానినిగా, విజ్ఞాయ=తెలిసికొని, తతః=అటుపిమ్మట, అదర్శనమ్=కనబడకపోవుటను, జగ్ముః=పొందినవి.

తా. ఆ పర్వతశ్రేష్ఠముపైన ఉన్న మహౌషధు లన్నీ తమకొరకై ఎవరో వచ్చుచున్నాడని తెలిసికొని, అప్పుడు, అదృశ్యములు అయిపోయినవి. 64

మూ. స తా మహాత్మా హనుమానపశ్యం
శ్చుకోప రోషాచ్చ భృశం ననాద,
అమృష్యమాణోఽగ్నిసమానచక్షు
ర్మహీధరేన్ద్రిం తమువాచ వాక్యమ్. 65

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, సః హనుమాన్=ఆ హనుమంతుడు, తాః=వాటిని, అపశ్యన్=చూడనివాడై, చుకోప=కోపించెను. కోపాత్=కోపమువలన, భృశమ్=మిక్కిలి, ననాద చ=ధ్వని చేసెను కూడ. అగ్నిసమానచక్షుఃన అగ్నితో సమానమైన నేత్రములు గల అతడు, అమృష్యమాణఃన సహించనివాడై, తమ్=ఆ,

మహీధరేన్ద్రమ్= పర్వతమును గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. మహాత్ముడైన హనుమంతునకు ఆ ఓషధులు కనబడకపోవుటతోడనే కోపము వచ్చెను. అతడు కోపముతో గట్టిగా అరచెను. ఆతడు సహించనివాడై, అగ్నివలె ఎఱ్ఱగా ఉన్న నేత్రములతో ఆ పర్వతముతో ఇట్లు పలికెను. 65

మూ. కిమేతదేవం సువినిశ్చితం తే
యద్రాఘవేనాపి కృతానుకమ్ప్య,
పశ్యాద్య మద్బాహుబలాభిభూతో
విక్షీర్ణమాత్మానమథో నగేన్ద్ర. 66

ప్ర. అ. నగేన్ద్ర=పర్వతమా ! రాఘవే=రాముని విషయమున, కృతానుకమ్ప్యః=చేయబడిన జాలిగలవాడవు, న అసి ఇతి యత్=కావు అనునది ఏది గలదో, ఏతత్=ఇది, ఏవమ్=ఇట్లు, తే=నీకు, సువినిశ్చితం కిమ్=బాగా నిశ్చితమేనా ! అథో=అట్లయితే, అద్య=ఇప్పుడు, మద్బాహుబలాభిభూతమ్=నా బాహువుల బలముచేత తిరస్కరించబడినవాడవై, ఆత్మానమ్= తనను, విక్షీర్ణమ్=హింసింపబడినవానినిగా, పశ్య=చూడుము.

తా. ఓ ! పర్వతమా ! రాముని విషయమున జాలి చూపకుండుటయే నీ నిశ్చయ మని అర్థ మగుచున్నది. సరే ! ఇప్పుడు నా బాహుబలముచేత తిరస్కరింపబడినవాడవై, హింసింపబడనున్నావు. చూచుకొనుము ! 66

మూ. స తస్య శృఙ్గం సనగం సనాగం
సకాఞ్చనం ధాతుసహాప్రజుష్టమ్,
విక్షీర్ణకూటం జ్వలితాగ్రసానుం
ప్రగృహ్య వేగాత్సహసోత్పపాత. 67

ప్ర. అ. సః=అతడు, తస్య=ఆ పర్వతముయొక్క, సనగమ్=వృక్షములతో కూడిన, సనాగమ్= గజములతో కూడిన, సకాఞ్చనమ్=బంగారముతో కూడిన, ధాతుసహాప్రజుష్టమ్=ధాతువుల సహాప్రములతో కూడిన, విక్షీర్ణకూటమ్=విరిగిన అగ్ర భాగములు గల, జ్వలితాగ్రసానుమ్=మండుచున్న చరియల చివరిభాగములు గల, శృఙ్గమ్=శిఖరమును, ప్రగృహ్య=గ్రహించి, సహసా=వెంటనే, వేగాత్=వేగమువలన, ఉత్పపాత=ఎగిరెను.

తా. హనుమంతుడు, చెట్లతోను, ఏనుగులతోను, బంగారముతోను, వేలకొలది ధాతువులతోను నిండి యున్న, విడిపోయిన అగ్రములు గల, ప్రజ్వలించు చరియలు గల ఆ పర్వతమును గ్రహించి వెంటనే వేగముగా పైకి ఎగిరెను.

మూ. స తం సముత్పాట్య ఖముత్పపాత
విత్రాస్య లోకాన్ ససురాసురేన్ద్రాన్,
సంస్తూయమానః ఖచరైరనేకై
ర్జగామ వేగాద్గరుడోగ్రవేగః. 68

ప్ర. అ. సః=అతడు, తమ్=దానిని, సముత్పాట్య=పెకలించి, ససురాసురేన్ద్రాన్=సురాసుర నాయకులతో కూడిన, లోకాన్=లోకములను, విత్రాస్య=భయపెట్టి, ఖమ్=ఆకాశమును గూర్చి, ఉత్పపాత=ఎగిరెను. అనేకైఃఅనేకులైన, ఖచరైఃఆకాశమునందు సంచరించేవారిచేత, సంస్తూయమానఃస్తుతింపబడుచు, గరుడోగ్రవేగఃగరుత్మంతుని వంటి భయంకరమైన వేగము గలవాడై, వేగాత్=వేగమువలన, జగామ=వెళ్లెను.

తా. హనుమంతుడు ఆ పర్వతశిఖరమును పెకలించి, సురనాయకులతో, అసురనాయకులతో సహా లోకములను భయపెట్టి, అనేకులైన ఆకాశసంచారి భూతములచేత స్తుతింపబడుచు, గరుత్మంతునివంటి భయంకరమైన వేగము గలవాడై వేగముగా వెళ్లెను. 68

మూ. స భాస్కరాధ్వానమనుప్రపన్న
స్తం భాస్కరాభం శిఖరం ప్రగృహ్య,
బభౌ తదా భాస్కరసంనికాశో
రవేఃసమీపే ప్రతిభాస్కరాభః. 69

ప్ర. అ. భాస్కరసంనికాశఃసూర్యునివంటి, సఃఅతడు, భాస్కరాభమ్=సూర్యునివంటి కాంతి గల, తం శిఖరమ్= ఆ శిఖరమును, ప్రగృహ్య=గ్రహించి, భాస్కరాధ్వానమ్=సూర్యుని మార్గమును, అనుప్రపన్నఃపొందినవాడై, తదా=అప్పుడు, రవేఃసూర్యునియొక్క, సమీపేసమీపమునందు, ప్రతిభాస్కరాభఃరెండవ సూర్యుని వంటి కాంతి గలవాడై, బభౌ=ప్రకాశించెను.

తా. సూర్యునివంటి కాంతి గల ఆ శిఖరమును గ్రహించి సూర్యమార్గములో (ఆకాశములో) ఎగురుచున్న సూర్యునివంటి కాంతి గల ఆ హనుమంతుడు, సూర్యుని దగ్గర రెండవ సూర్యుడు (సూర్యప్రతిబింబము) వలె ప్రకాశించెను. 69

మూ. స తేన శైలేన భృశం రరాజ
శైలోపమో గన్ధవహాత్మజస్తు,
సహస్రధారేణ సపావకేన
చక్రేణ ఖే విష్ణురివార్చితేన. 70

ప్ర. అ. శైలోపమః=పర్వతముతో సమానుడైన, సః=ఆ, గన్ధవహాత్మజః=హనుమంతుడు, తేన శైలేన=ఆ పర్వతముతో, ఖే=ఆకాశమునందు, అర్పితేన=ప్రయోగించబడిన, సహస్రధారేణ=వేయి అంచులు గల, సపావకేన=అగ్నితో కూడిన, చక్రేణ=చక్రముతో, విష్ణురివ=విష్ణువు వలె, భృశమ్=మిక్కిలి, రరాజ=ప్రకాశించెను.

తా. పర్వతమువంటి ఆ హనుమంతుడు ఆ పర్వతముతో, ఆకాశమునందు ప్రయోగించిన, వేయి అంచులు గల, అగ్నితో కూడిన చక్రముతో విష్ణువు వలె మిక్కిలి ప్రకాశించెను. 70

మూ. తం వానరాః ప్రేక్ష్య తదా వినేదుః
ప తావపి ప్రేక్ష్య ముదా ననాద,
తేషాం సముత్కృష్టరవం నిశమ్య
లఙ్కాలయా భీమతరం వినేదుః. 71

ప్ర. అ. తదా=అప్పుడు, వానరాః=వానరులు, తమ్=ఆతనిని, ప్రేక్ష్య=చూచి, వినేదుః=ధ్వనిచేసిరి. పః అపి=అతడు కూడ, తాన్=వాళ్ళను, ప్రేక్ష్య=చూచి, ముదా=సంతోషముతో, ననాద=ధ్వని చేసెను. తేషామ్=వాళ్ళయొక్క, సముత్కృష్టరవమ్=చాల అధికమైన ధ్వనిని, నిశమ్య=విని, లఙ్కాలయాః=లంకలో నివసించువారు, భీమతరమ్= చాల భయంకరముగా, వినేదుః=ధ్వనిచేసిరి.

తా. అప్పుడు వానరులు హనుమంతుణ్ణి చూచి ధ్వనిచేసిరి. హనుమంతుడు కూడ వాళ్ళను చూడగానే ధ్వని చేసెను. వాళ్ళు చేసిన ఆ అత్యధికమైన ధ్వనిని విని లంకలో ఉన్న వాళ్ళందరూ చాల భయంకరముగా అరచిరి. 71

మూ. తతో మహాత్మా నిపపాత తస్మిన్
శైలోత్తమే వానరసైన్యమధ్యే,
హార్యుత్తమేభ్యః శిరసాభివాద్య
విభీషణం తత్ర చ పస్పృశే సః. 72

ప్ర. అ. తతః=అటు పిమ్మట, మహాత్మా=మహాత్ముడైన హనుమంతుడు, తస్మిన్=ఆ, శైలోత్తమే=ఉత్తమమైన పర్వతమునందు, వానరసైన్యమధ్యే=వానరసైన్యమధ్యమునందు, నిపపాత=దిగెను. సః=అతడు, హార్యుత్తమేభ్యః=వానరశ్రేష్ఠులకు, శిరసా=శిరస్సుచేత, అభివాద్య=నమస్కరించి, తత్ర=అక్కడ, విభీషణమ్=విభీషణుణ్ణి, పస్పృశే చ=కౌగలించుకొనెను.

తా. పిమ్మట మహాత్ముడైన ఆ హనుమంతుడు ఆ ఉత్తమమైన

పర్వతముమీద వానర సైన్యమధ్యమునందు దిగి అక్కడ ఉన్న పెద్దలైన వానరులకు శిరస్సు వంచి నమస్కారము చేసి విభీషణుణ్ణి కౌగలించుకొనెను.

మూ. తావప్యుభౌ మానుషరాజపుత్రౌ
తం గన్ధమాఘ్రాయ మహౌషధీనామ్,
బభూవతుస్తత్ర తదా విశల్యా
వుత్తస్థురన్యే చ హరిప్రవీరాః. 73

ప్ర. అ. తౌ=ఆ, మానుషరాజపుత్రౌ=దశరథపుత్రులు, ఉభౌ=ఇరువురు, మహౌషధీనామ్=గొప్ప ఓషధులయొక్క, తం గన్ధమ్=ఆ వాసనను, ఆఘ్రాయ=వాసనచూచి, తదా=అప్పుడు, విశల్యౌ=శల్యములు లేనివారు, బభూవతుః=అయిరి. అన్యే=ఇతరులైన, హరిప్రవీరాశ్చ=వానరవీరులు కూడ, ఉత్తస్థుః=లేచిరి.

తా. అప్పుడు మహౌషధుల వాసనను ఆఘ్రాణించగానే రామలక్ష్మణు లిద్దరి శల్యములూ తొలగిపోయినవి. ఇతరులైన వానరనాయకులు కూడ లేచిరి.

మూ. సర్వే విశల్యా విరుజాః క్షణేన
హరిప్రవీరాశ్చ హతా శ్చ యే స్యుఃి,
గన్ధేన తాసాం ప్రవరౌషధీనాం
సుప్తా నిశాన్తేష్వివ సంప్రబుద్ధాః. 74

ప్ర. అ. సర్వే=సమస్తమైన, యే=ఏ, హరిప్రవీరాః=వానరవీరులు, హతాః=చంపబడినవారై, స్యుఃి=ఉండిరో, వారు, తాసామ్=ఆ, ప్రవరౌషధీనామ్=శ్రేష్ఠమైన ఓషధులయొక్క, గన్ధేన=గంధముచేత, క్షణేన=క్షణముచేత, విశల్యాఃి=పోయిన శల్యముల గలవారై, విరుజాఃి=పోయిన బాధకలవారై, సుప్తాఃి=నిద్రపోయినవారు, నిశాన్తేష్వివ=తెల్లవారుజామునందు వలె, సంప్రబుద్ధాఃి=లేచినారు.

తా. మరణించిన వానరు లందరూ కూడ శ్రేష్ఠములైన ఆ ఓషధుల వాసన తగలగానే క్షణకాలములో, నిద్రించినవారు తెల్లవారుజామున మేల్కొన్నట్లు లేచిరి. 75

మూ. యదాప్రభృతి లఙ్కాయాం యుధ్యన్తే హరిరాక్షసాఃి,
తదాప్రభృతి మానార్థమాజ్ఞయా రావణస్య చ. 76
యే హన్యన్తే రణే తత్ర రాక్షసాఃి కపికుఞ్జరైఃి,
హతా హతాస్తు క్షిప్యన్తే సర్వ ఏవ తు సాగరే. 77

ప్ర. అ. యదాప్రభృతి=ఏనాడు మొదలుకొని, లఙ్కాయామ్=లంకయందు, హరిరాక్షసాఃి=వానరులు రాక్షసులు, యుధ్యన్తే=యుద్ధము చేయుచున్నారో,

తదాప్రభృతి=ఆనాడు మొదలు, మానార్థమ్=గౌరవముకొరకును, రావణస్య=రావణునియొక్క, ఆజ్ఞయా=ఆజ్ఞచేతను, తత్ర రణే=ఆ యుద్ధమునందు, యే=ఏ, రాక్షసాః=రాక్షసులు, కపికుఞ్జరైః=శ్రేష్ఠులైన వానరులచేత, హన్యన్తే=చంపబడుచున్నారో, సర్వే ఏవ తు=వాళ్లందరూ, హతాః హతాఃచంపబడగా, సాగరే=సముద్రమునందు, క్షిప్యన్తే=పడవేయబడుచున్నారు.

తా. లంకలో వానరరాక్షసుల మధ్య యుద్ధము ప్రారంభ మైనదిమొదలు, రాక్షసులు చావలేదు అని గొప్పలు చెప్పుకొనుటకూ, రావణుని ఆజ్ఞప్రకారమూ కూడ, ఆ యుద్ధములో వానరులచే చంపబడిన రాక్షసుల నందరినీ, చచ్చినవాళ్లను చచ్చిన వెంటనే, సముద్రములో పడవేయుచుండెడివారు.

వి. ఈ ఓషధుల వాసన తగిలిన వెంటనే చచ్చిన వానరు లందరూ లేచినట్లు చచ్చిన రాక్షసు లందరూ కూడ లేచి ఉందురు కదా అను ప్రశ్నకు సమాధానంగా ఈ శ్లోకాలను ఎవరో చేర్చినట్లు కనబడుచున్నది. అంత మహావానరసైన్యమధ్యనుండి రాక్షసులను ఏరి సముద్రములో పడవేయుట అసంభావ్యము. ఆ రోజున ఇంద్రజిత్తు చేతిలో చచ్చిన వానరు లందరూ లేచినారనో, ఆ మహౌషధులు ఎవరికొరకై తీసికొని రాబడునో వారు మాత్రమే జీవించారు; ఇది వాటి మహాత్మ్యము అనో సమాధానం చెప్పుకొనవచ్చును కదా? పై రెండు శ్లోకాలు ప్రాచ్యప్రతిలో లేవు. 76, 77.

మూ. తతో హరిర్గన్ధవహాత్మజస్తు
తమోషధీశైలముదగ్రవేగః,
వినాయ వేగాద్dhimవన్తమేవ
పునశ్చ రామేణ సమాజగామ. 78

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే చతుఃసప్తతితమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ఉదగ్రవేగః=తీవ్రమైన వేగముగల, గన్ధవహాత్మజః=వాయుపుత్రుడైన, హరిః= వానరుడు, తమ్=ఆ, ఓషధీశైలమ్=ఓషధిపర్వతమును, వేగాత్=వేగమువలన, హిమవన్తమేవ=హిమవత్పర్వతమునే, వినాయ=పొందించెను. పునశ్చ=మరల, రామేణ=రామునితో, సమాజగామ=కలిసెను.

తా. పిమ్మట తీవ్రమైన వేగము గల వాయుపుత్రుడైన హనుమంతుడు ఆ ఓషధీపర్వతమును హిమాలయపర్వతమువద్దకు తీసికొనిపోయి అక్కడ చేర్చి మరల రాముని పన్నిధిని నిలచెను. 78

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో డెబ్బదినాల్గవ సర్గ సమాప్తము.

# అథ పఞ్చసప్తతితమః సర్గః

[వానరులు లంకను కాల్చుట; రాక్షసులకు వానరులకు మధ్య ఘోరయుద్ధము జరుగుట]

మూ. తతోఽబ్రవీన్మహాతేజాః సుగ్రీవో వానరేశ్వరః,
అర్థ్యం విజ్ఞాపయంశ్చాపి హనూమన్తమిదం వచః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వానరేశ్వరః=వానరరాజైన, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సుగ్రీవః=సుగ్రీవుడు, విజ్ఞాపయన్ చ అపి=విషయమును తెలుపుచు, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, అర్థ్యమ్=అర్థయుక్తమైన, ఇదమ్=ఈ, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట మహాతేజఃశాలియైన వానరరాజైన సుగ్రీవుడు, చేయవలసిన విషయమును తెలుపుచు హనుమంతునితో అర్థయుక్తమైన వచనమును ఇట్లు పలికెను. 1

మూ. యతో హతః కుమ్భకర్ణః కుమారాశ్చ నిషూదితాః,
నేదానీముపనిర్హారం రావణో దాతుమర్హతి. 2
వా వా

ప్ర. అ. యతః=ఎందువలన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, హతః=చంపబడినాడో, కుమారాశ్చ=కుమారులు కూడ, నిషూదితాః=సంహరించబడినారో, అందువలన, రావణః=రావణుడు, ఇదానీమ్=ఇప్పుడు, ఉపనిర్హారమ్=యుద్ధభోజనమును, దాతుమ్=ఇచ్చుటకు, న అర్హతి=తగడు.

తా. కుంభకర్ణుడు, నలుగురు పుత్రులు చంపబడినారు గాన, ఇప్పుడు రావణుడు నగరమునుండి బైటకు వచ్చి మనకు యుద్ధభోజనమును ఇవ్వజాలడు.

మూ. యే యే మహాబలాః సన్తి లఘువశ్చ ప్లవంగమాః,
లఙ్కామభిపతన్త్వాశు గృహ్యాల్కాః ప్లవగర్షభాః, 3
హరయో హరిసంకాశాః ప్రదగ్ధుం రావణాలయమ్.

ప్ర. అ. మహాబలాః=గొప్పబలము గలవారు, లఘువశ్చ=శీఘ్రముగా పనిచేయువారు, ప్లవగర్షభాః=వానరులలో శ్రేష్ఠులూ అయిన, యే యే=ఏ యే, ప్లవంగమాః=వానరులు, సన్తి=ఉన్నారో, హరిసంకాశాః=సింహములతో సమా

నులైన, హరయః=ఆ వానరులు, ఉల్కాఃఅగ్నిజ్వాలలను, గృహ్య=గ్రహించి, రావణాలయమ్=రావణుని నివాసమును, ప్రదగ్ధుమ్=కాల్చుటకు, అశు=శీఘ్రముగా, లఙ్కామ్=లంకను గూర్చి, అభిపతన్తు=వెళ్లెదరుగాక.

తా. గొప్ప బలము గల వానరశ్రేష్ఠులైన, సింహములతో సమానులైన వానరు లందరూ ఉల్కలను చేతపట్టు కొని రావణుని నివాసమును కాల్చివేయుటకై లంకలోనికి శీఘ్రముగా వెళ్లెదరుగాక. 3

మూ. తతోఽస్తం గత ఆదిత్యే రౌద్రే తస్మిన్నిశాముఖే, 4
లఙ్కామభిముఖాః పోల్కా జగ్ముస్తే ప్లవగర్షభాః.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, ఆదిత్యే=సూర్యుడు, అస్తంగతే=అస్తమించిన వాడగుచుండగా, రౌద్రే=భయంకరమైన, తస్మిన్=ఆ, నిశాముఖే=సాయంసమయ మునందు, తే=ఆ, ప్లవగర్షభాఃవానరశ్రేష్ఠులు, సోల్కాఃఉల్కలతో కూడినవారై, లఙ్కామ్ అభిముఖాఃలంకాభిముఖులై, జగ్ముఃవెళ్లిరి.

తా. పిమ్మట సూర్యాస్తమయానంతరము, భయంకరమైన ఆ సాయం కాలసమయమునందు వానరశ్రేష్ఠులు అగ్నిజ్వాలలను పట్టుకొని లంక వైపు వెళ్లిరి. 4

మూ. ఉల్కాహస్తైర్హరిగణైః సర్వతః సమభిద్రుతాః, 5
ఆరక్షస్థా విరూపాక్షాః సహసా విప్రదుద్రువుః.

ప్ర. అ. ఉల్కాహస్తైఃఉల్కలు హస్తములందు గల, హరిగణైఃవానరసము దాయములచేత, సర్వతఃఅన్ని వైపులా, సమభిద్రుతాఃచుట్టూ ఆక్రమింపబడిన, ఆరక్షస్థాఃరక్షణస్థానములలో ఉన్న, విరూపాక్షాఃవికృతములైన నేత్రములు గల రాక్షసులు, సహసావెంటనే, విప్రదుద్రువుఃపారిపోయిరి.

తా. వానరులు ఉల్కలు చేతులలో గ్రహించి నలువైపులనుండి ఆక్రమించగా, రక్షణస్థానములలో ఉన్న వికృతనేత్రములు గల రాక్షసులు వెంటనే పారిపోయిరి. 5

మూ. గోపురాట్టప్రతోలీషు చర్యాసు వివిధాసు చ, 6
ప్రాపాదేషు చ సంహృష్టాః సస్పృజుస్తే హుతాశనమ్.

ప్ర. అ. సంహృష్టాఃసంతోషించిన, తేఆ వానరులు, గోపురాట్టప్ర తోలీషుపురద్వారములయందు, ప్రాకారముమీద ఉన్న రక్షణగృహములయందు, వీధులయందు, వివిధాసుఅనేకవిధములైన, చర్యాసు= సందులయందు, ప్రాసాదేషు చప్రాసాదములయందు, హుతాశనమ్=అగ్నిని, సస్పృజుఃవిడచిరి.

తా. ఆ వానరులు సంతోషించుచు పురద్వారములయందు, ప్రాకారములపైన ఉండు రక్షాగృహములయందు, వీథులయందు, అనేకములైన సందులలోను అగ్నిని విడచిరి. 6

మూ. తేషాం గృహసహస్రాణి దదాహ హుతభుక్తదా, 7
ప్రాసాదాః పర్వతాకారాః పతన్తి ధరణీతలే.

ప్ర. అ. తదా=అప్పుడు, హుతభుక్=అగ్ని, తేషామ్=ఆ రాక్షసుల యొక్క, గృహసహస్రాణి= గృహములయొక్క సహస్రములను, దదాహ=కాల్చెను. పర్వతాకారాః=పర్వతములవంటి ఆకారములు గల, ప్రాసాదాః=ప్రాసాదములు, ధరణీతలే=నేలమీద, పతన్తి=పడిపోయినవి.

తా. అప్పుడు అగ్ని ఆ రాక్షసుల వేలకొలది గృహములను కాల్చివేసెను. పర్వతములవంటి ప్రాసాదములు నేలపై కూలిపోయెను. 7

మూ. అగురుర్దహ్యతే తత్ర పరం చైవ సుచన్దనమ్, 8
మౌక్తికా మణయః స్నిగ్ధా వజ్రం చాపి ప్రవాలకమ్.

ప్ర. అ. తత్ర=అక్కడ, అగురుః=అగురువు, దహ్యతే=కాల్చివేయబడెను. పరమ్=శ్రేష్ఠమైన, సుచన్దనమ్=మంచి చందనము, స్నిగ్ధాః=నున్నగా ఉన్న, మౌక్తికాః=ముత్యములు, మణయః=మణులు, వజ్రం చాపి=వజ్రము, ప్రవాలకమ్=పొగడము కాల్చి వేయబడెను.

తా. అక్కడ అగురువు, శ్రేష్ఠమైన చందనము, నున్నని ముత్యములు, మణులు, వజ్రములు, పొగడములు కాల్చివేయబడెను. 8

మూ. క్షౌమం చ దహ్యతే తత్ర కౌశేయం చాపి శోభనమ్, 9
ఆవికం వివిధం చౌర్ణం కాఞ్చనం భాణ్డమాయుధమ్.

ప్ర. అ. తత్ర=అక్కడ, క్షౌమమ్=తెల్లని పట్టువస్త్రము, దహ్యతే=కాల్చివేయబడినది. శోభనమ్=అందమైన, కౌశేయం చ=పట్టువస్త్రము, ఆవికమ్=గొఱ్ఱెల ఉన్నితో నిర్మించిన వస్త్రము, వివిధమ్=అనేకవిధములైన, ఔర్ణం చ=ఇతరజంతువుల ఉన్నితో తయారు చేసిన వస్త్రము, కాఞ్చనమ్=బంగారము వికారమైన, భాణ్డమ్=అలంకారము, ఆయుధమ్=ఆయుధము, కాల్చివేయబడెను.

తా. అక్కడ తెల్లని పట్టువస్త్రములు, పట్టుపురుగునుండి తీసిన పట్టుతో నేసిన అందమైన వస్త్రములు, గొఱ్ఱె ఉన్నితో నేసిన వస్త్రములు, ఇతరమృగముల రోమములతో నేసిన వస్త్రములు, బంగారు అలంకారములు, ఆయుధములు కాల్చివేయబడెను. 9

మూ. నానావికృతసంస్థానం వాజిభాణ్డపరిచ్ఛదమ్, 10
గజగ్రైవేయకక్ష్యాశ్చ రథభాణ్డాశ్చ సంస్కృతాః.

ప్ర. అ. నానావికృతసంస్థానమ్=అనేకవిధములైన వికారములతో కూడిన ఆకారములు గల, వాజిభాణ్డపరిచ్ఛదమ్=గుఱ్ఱముల అలంకారములు, ఇతరసామగ్రులు, గజగ్రైవేయకక్ష్యాశ్చ=ఏనుగుల కంఠాభరణములు, నడుముకు కట్టు బంధనములు, సంస్కృతాః=సంస్కరించబడిన, రథభాణ్డాశ్చ=రథముల అలంకారములు, కాల్చివేయబడినవి.

తా. అనేక ఆకారములలో ఉండు గుఱ్ఱముల అలంకారములు ఇతరసామగ్రి, ఏనుగుల కంఠాభరణములు, నడుముకు కట్టు బంధనములు, శుభ్రముగా ఉంచబడిన రథాలంకారములు కాల్చివేయబడినవి. 10

మూ. తనుత్రాణి చ యోధానాం హస్త్యశ్వానాం చ చర్మ చ, 11
ఖడ్గా ధనూంషి జ్యాబాణాస్తోమరాఙ్కుశశక్తయః.

ప్ర. అ. యోధానామ్=యోధులయొక్క, హస్త్యశ్వానాం చ=ఏనుగులయొక్క అశ్వములయొక్క, తనుత్రాణి=కవచములు, చర్మ చ=డాలు, ఖడ్గాః=ఖడ్గములు, ధనూంషి=ధనస్సులు, జ్యాః=నారులు, బాణాః=బాణములు, తోమరాఙ్కుశశక్తయః=తోమరములు, అంకుశములు, శక్తులు, (కాల్చబడినవి).

తా. యోధుల కవచములు గజాశ్వముల కవచములు, డాళ్లు, ఖడ్గములు, ధనస్సులు, అల్లెత్రాళ్లు, బాణాలు, తోమరములు, అంకుశములు, శక్తులు దహింపబడినవి. 11

మూ. రోమజం వాలజం చర్మ వ్యాఘ్రజం చాణ్డజం బహు. 12
ముక్తామణివిచిత్రాంశ్చ ప్రాసాదాంశ్చ సమన్తతః,
వివిధానస్త్రసంఘాతానగ్నిర్దహతి తత్ర వై. 13

ప్ర. అ. అగ్నిః=అగ్ని, సమన్తతః=అంతటా, రోమజమ్=రోమములతో నిర్మించిన వస్త్రములను, వాలజమ్= తోకలనుండి జన్మించిన చామరాదులను, వ్యాఘ్రజమ్=వ్యాఘ్రమువలన పుట్టిన, చర్మ=చర్మను, బహు=అధికమైన, అణ్డజమ్=పక్షిసముదాయమును, ముక్తామణివిచిత్రాన్=ముత్యములతోను మణులతోను విచిత్రములైన, ప్రాసాదాన్ చ=ప్రాసాదములను, వివిధాన్=అనేకవిధములైన, అస్త్రసంఘాతాన్=అస్త్రసముదాయములను, తత్ర= అక్కడ, దహతి వై=కాల్చివేసెను.

తా. అక్కడ అగ్ని ఉన్ని వస్త్రములను, చామరాదులను, వ్యాఘ్రచర్మలను, అనేకపక్షులను, ముత్యములతోను, మణులతోను విచిత్రములైన ప్రాసాదములను, అనేక విధములైన అస్త్రసముదాయములను అంతటా కాల్చివేసెను. 12, 13.

మూ. నానావిధాన్ గృహాంశ్చిత్రాన్ దదాహ హుతభుక్తదా,
ఆవాసాన్ రాక్షసానాం చ సర్వేషాం గృహగృధ్నునామ్. 14
హేమచిత్రతనుత్రాణాం స్రగ్భాణ్డామ్బరధారిణామ్,
సీధుపానచలాక్షాణాం మదవిహ్వలగామినామ్, 15
కాన్తాలమ్బితవస్త్రాణాం శత్రుసంజాతమన్యునామ్.
గదాశూలాసిహస్తానాం ఖాదతాం పిబతామపి, 16
శయనేషు మహార్హేషు ప్రసుప్తానాం ప్రియైః సహ,
త్రస్తానాం గచ్ఛతాం తూర్ణం పుత్రానాదాయ సర్వతః. 17
తేషాం శతసహస్రాణి తదా లఙ్కానివాసినామ్,
అదహత్పావకస్తత్ర జజ్వాల చ పునః పునః. 18

ప్ర. అ. తదా=అప్పుడు, హుతభుక్=అగ్ని, చిత్రాన్=చిత్రములైన, నానావిధాన్=అనేక విధములైన, గృహాన్=గృహములను, గృహగృధ్నునామ్=గృహములయందు అత్యాసక్తి గల, సర్వేషామ్=సమస్తమైన, రాక్షసానామ్=రాక్షసులయొక్క, ఆవాసాన్=గృహములను, దదాహ=కాల్చివేసెను. తత్ర=అక్కడ, పావకః=అగ్ని, హేమచిత్రతనుత్రాణామ్=బంగారముచేత చిత్రములైన కవచములు గలవారు, స్రగ్భాణ్డామ్బరధారిణామ్=పుష్పమాలలను, అలంకారములను, మంచి వస్త్రములను ధరించినవారు, సీధుపానచలాక్షాణామ్=మద్యపానముచేత చంచలమైన నేత్రములు గలవారు, మదవిహ్వలగామినామ్=మదముచేత వ్యాకులముగా నడచుచున్నవారు, శత్రుసంజాతమన్యూనామ్=శత్రువులయందు పుట్టిన కోపము గలవారు, గదాశూలాసిహస్తానామ్=గదలు, శూలములు ఖడ్గములు హస్తములందు గలవారు, ఖాదతామ్=తినుచున్నవారు, పిబతామపి=త్రాగుచున్నవారు, ప్రియైః సహ=ప్రియమైన దారల (భార్యల)తోకూడ, మహార్హేషు=గొప్ప మూల్యము గల, శయనేషు=శయనములయందు, ప్రసుప్తానామ్=నిద్రించుచున్నవారు, త్రస్తానామ్=భయపడినవారు, పుత్రాన్=పుత్రులను, ఆదాయ=తీసికొని, సర్వతః=అన్ని వైపులా, తూర్ణమ్=శీఘ్రముగా, గచ్ఛతామ్=వెళ్లుచున్నవారు అయిన, తేషామ్=ఆ, లఙ్కానివాసినామ్=లంకలో నివసించు రాక్షసులయొక్క, శతసహస్రాణి=శతములను, సహస్రములను, అదహత్=కాల్చివేసెను. పునః పునః=మాటిమాటికి, జజ్వాల చ=మండెను.

తా. అప్పుడు, అగ్ని, విచిత్రములైన, అనేకవిధములైన గృహములను, గృహమునందు అత్యాసక్తి గల అందరి రాక్షసుల నివాసములను కాల్చివేసెను. అక్కడ అగ్ని లంకలో నివసించు వందలకొలది, వేలకొలది రాక్షసులను కాల్చివేయుచు ఇంకను అధికముగా మండెను. ఆ రాక్షసులలో కొందరు బంగారముచేత విచిత్రములైన కవచములను ధరించిరి. కొందరు మాలలు,

అలంకారములు, మంచి వస్త్రములు ధరించిరి. కొందరు మద్యపానముచేత చంచలమైన కళ్లతో మదముచేత తూలుచు నడచుచుండిరి. కొందరు కాంతల వస్త్రములను లాగుచుండిరి. కొందరు శత్రువులమీద కోపముతో గదా-శూల-ఖడ్గములు హస్తములతో ధరించి ఉండిరి. కొందరు తినుచూ త్రాగుచూ ఉండిరి. కొందరు ప్రియురాళ్లతో కూడ అమూల్యములైన శయనముల మీద శయనించి ఉండిరి. కొంతమంది భయపడి పుత్రభార్యాదులను వెంటబెట్టుకొని పారిపోవుచుండిరి. 14-18

మూ. పారవన్తి మహార్హాణి గమ్భీరగుణవన్తి చ,
హేమచన్ద్రార్ధచన్ద్రాణి చన్ద్రశాలోత్తమాని చ. 19
తత్ర చిత్రగవాక్షాణి సాధిష్ఠానాని సర్వశః,
మణివిద్రుమచిత్రాణి స్పృశన్తీవ దివాకరమ్. 20
క్రౌఞ్చబర్హిణవీణానాం భూషణానాం చ నిఃస్వనైః,
నాదితాన్యచలాభాని వేశ్మాన్యగ్నిర్దదాహ హ. 21

ప్ర. అ. తత్ర=అక్కడ, అగ్నిః=అగ్ని, పారవన్తి=ధనము గలవి, మహార్హాణి=చాల విలువగలవి, గమ్భీరగుణవన్తి చ=గంభీరములు, మంచి సౌందర్యాదిగుణములు గలవి, హేమచన్ద్రార్ధచన్ద్రాణి=బంగారముతో నిర్మించిన చంద్రాకారము, అర్ధచంద్రాకారము గలవి, చన్ద్రశాలోత్తమాని చ=పైన నిర్మించిన గృహములచే (అంతస్తులచే) ఉత్తమములు, చిత్రగవాక్షాణి=చిత్రములైన కిటికీలు కలవి, పర్వశః=అంతటా, సాధిష్ఠానాని=శయనాసనాదులతో కూడినవి, మణివిద్రుమచిత్రాణి=మణులచేత, పగడముల చేత చిత్రములు, దివాకరమ్=సూర్యుణ్ణి, స్పృశన్తీవ=స్పృశించుచున్నట్లున్నవి. క్రౌఞ్చబర్హిణవీణానామ్=క్రౌంచపక్షులయొక్క, నెమళ్లయొక్క, వీణలయొక్క, భూషణానాం చ=అలంకారములయొక్క, నిస్వనైః=ధ్వనులచేత, నాదితాని=ధ్వనింపచేయబడినవి, అచలాభాని=పర్వతములవంటి శోభ కలవి అయిన, వేశ్మాని=గృహములను, దదాహ హ=కాల్చెను.

తా. అక్కడ అగ్ని సూర్యుణ్ణి స్పృశించుచున్నవా అన్నట్లు ఉన్న పర్వతములవంటి, ధనసమృద్ధములైన గృహములను దహించివేసెను. చాల అందమైన ఆ గృహములు ఎన్నో వాకిళ్లతో చాల గంభీరములుగా ఉండెను. బంగారముతో కొన్ని పూర్ణచంద్రాకారములోను, కొన్ని అర్ధచంద్రాకారములోను నిర్మింపబడెను. అందమైన పై అంతస్తులు గల ఆ గృహములు అన్ని వైపులా విచిత్రములైన కిటికీలు అమర్చబడెను. మణులతోను, పగడములతోను విచిత్రములైన ఆ గృహములు శయనములతో ఆసనములతో నిండియుండెను. క్రౌంచపక్షుల కూతలతోను, నెమ్మళ్ళ కేకాధ్వనులతోను, వీణావాదనములతోను,

అలంకారముల ధ్వనులతోను అవి ప్రతిధ్వనించుచుండెను. 19-21

మూ. జ్వలనేన పరీతాని తోరణాని చకాశిరే,
విద్యుద్భిరివ నద్ధాని మేఘజాలాని ఘర్మగే. 22

ప్ర. అ. జ్వలనేన=అగ్నిచేత, పరీతాని=చుట్టబడిన, తోరణాని=తోరణములు, ఘర్మగే=వర్షర్తుప్రారంభమునందు, విద్యుద్భిః=మెరపులతో, నద్ధాని=కూడిన, మేఘజాలానీవ=మేఘపంక్తుల వలె, చకాశిరే=ప్రకాశించినవి.

తా. అగ్ని చుట్టుముట్టిన ముఖద్వారములు, వర్షాకాలప్రారంభమునందు మెరుపులతో వ్యాప్తములైన మేఘసముదాయములు వలె ఉండెను. 22

మూ. జ్వలనేన పరీతాని గృహాణి ప్రచకాశిరే,
దావాగ్నిదీప్తాని యథా శిఖరాణి మహాగిరేః. 23

ప్ర. అ. జ్వలనేన=అగ్నిచేత, పరీతాని=చుట్టబడిన, గృహాణి=గృహములు, మహాగిరేః=మహాపర్వతముయొక్క, దావాగ్నిదీప్తాని=దావాగ్నిచేత ప్రజ్వలింపచేయబడిన, శిఖరాణి యథా=శిఖరముల వలె, ప్రచకాశిరే=ప్రకాశించినవి.

తా. చుట్టూ అగ్ని ఉన్న భవనములు దావాగ్నిచేత ప్రజ్వలించుచున్న మహాపర్వతశిఖరముల వలె ప్రకాశించినవి. 23

మూ. విమానేషు ప్రసుప్తాశ్చ దహ్యమానా వరాఙ్గనాః,
త్యక్తాభరణసర్వాఙ్గా హా హేత్యుచ్చైర్విచుక్రుశుః. 24

ప్ర. అ. విమానేషు=విమానములయందు, ప్రసుప్తాః=నిద్రించుచున్న, దహ్యమానాః=కాల్చివేయబడుచున్న, వరాఙ్గనాః=ఉత్తమస్త్రీలు, త్యక్తాభరణసర్వాఙ్గాః=విడువబడిన ఆభరణములు గల సమస్త అవయవములు గలవారై, హా హా ఇతి=హా హా అని, ఉచ్చైః=బిగ్గరగా, విచుక్రుశుః=అరచిరి.

తా. విమానాలలో (గృహాలలో) నిద్రించుచున్న ఉత్తమస్త్రీలు సమస్త అవయవములందున్న అలంకారములు జారిపోవుచుండగా అయ్యో! అయ్యో! అని బిగ్గరగా ఏడ్చిరి. 24

మూ. తత్ర చాగ్నిపరీతాని నిపేతుర్భవనాన్యపి,
వజ్రివజ్రహతానీవ శిఖరాణి మహాగిరేః. 25

ప్ర. అ. తత్ర=అక్కడ, అగ్నిపరీతాని=అగ్నిచేత చుట్టబడిన, భవనాన్యపి=భవనములు కూడ, వజ్రివజ్రహతాని=ఇంద్రుని వజ్రాయుధముచేత కొట్టబడిన, మహాగిరేః=గొప్ప పర్వతముయొక్క, శిఖరాణీవ=శిఖరములు వలె, నిపేతుః=పడి

పోయినవి.

తా. అక్కడ అగ్నిచేత వ్యాప్తములైన భవనములు ఇంద్రుని వజ్రాయుధ ముచేత ఛేదించబడిన మహాపర్వతశిఖరముల వలె పడిపోయినవి.

మూ. తాని నిర్దహ్యమానాని దూరతః ప్రచకాశిరే,
హిమవచ్ఛిఖరాణీవ దహ్యమానాని సర్వశః. 26

ప్ర. అ. నిర్దహ్యమానాని=కాల్చబడుచున్న, తాని=ఆ గృహములు, సర్వశః=అన్ని వైపులా, దహ్యమానాని=కాల్చివేయబడుచున్న, హిమవచ్ఛిఖరాణీవ=హిమవత్పర్వతశిఖరముల వలె, దూరతః=దూరమునుండి, ప్రచకాశిరే=ప్రకాశించినవి.

తా. అన్ని వైపులా కాల్చివేయబడుచున్న ఆ గృహములు, దూరమునుండి, దహింపబడుచున్న హిమవత్పర్వతశిఖరముల వలె ప్రకాశించినవి. 26

మూ. హర్మ్యాగ్రైర్దహ్యమానైశ్చ జ్వాలాప్రజ్వలితైరపి,
రాత్రౌ సా దృశ్యతే లఙ్కా పుష్పితైరివ కింశుకైః. 27

ప్ర. అ. దహ్యమానైః=కాల్చివేయబడుచున్న, జ్వాలాప్రజ్వలితైః=జ్వాలలతో మండుచున్న, హర్మ్యాగ్రైః=మేడల పై భాగములతో, సా=ఆ, లఙ్కా=లంక, రాత్రౌ=రాత్రియందు, పుష్పితైః=పుష్పించిన, కింశుకైః ఇవ= కింశుకవృక్షములతో వలె, దృశ్యతే=కనబడుచుండెను.

తా. కాలిపోవుచు, అగ్నిజ్వాలలతో నిండిన మేడల అగ్రభాగములతో రాత్రియందు ఆ లంక, పుష్పించిన మోదుగచెట్లతో నిండినట్లు ఉండెను. 27

మూ. హస్త్యధ్యక్షైరజైర్ముక్తైర్ముక్తైశ్చ తురగైరపి,
బభూవ లఙ్కా లోకాన్తే భ్రాన్తగ్రాహ ఇవార్ణవః. 28

ప్ర. అ. లఙ్కా=లంక, హస్త్యధ్యక్షైః=గజాధ్యక్షులచేత, ముక్తైశ=విడువబడిన, గజైః=గజములతోను, ముక్తైః= విడువబడిన, తురగైరపి=గుఱ్ఱములతోను, లోకాన్తే=ప్రళయకాలమునందు, భ్రాన్తగ్రాహాః=తిరుగుచున్న మొసళ్లు గల, అర్ణవః ఇవ=సముద్రము వలె, బభూవ=ఉండెను.

తా. ఏనుగులు, గుఱ్ఱములు కాలిపోకుండా పారిపోవుటకై వాటిని గజాధ్యక్షులు, అశ్వాధ్యక్షులు బంధనములనుండి విడిచివేయగా ఆ లంకానగరము ప్రలయకాలమునందు ఇటూ అటూ కొట్టుకొనుచున్న జలజంతువులు గల సముద్రమువలె ఉండెను. 28

మూ. అశ్వం ముక్తం గజో దృష్ట్వా క్వచిద్భీతోఽపసర్పతి,
భీతో భీతం గజం దృష్ట్వా క్వచిదశ్వో నివర్తతే. 29

ప్ర. అ. క్వచిత్=ఒకచోట, ముక్తమ్=విడవబడిన, అశ్వమ్=గుఱ్ఱమును, దృష్ట్వా=చూచి, గజఃఏనుగు, భీతఃభయపడినదై, అపసర్పతి=దూరముగా తొలగిపోవుచున్నది. క్వచిత్=ఒకచోట, భీతమ్=భయపడిన, గజమ్=ఏనుగను, దృష్ట్వా=చూచి, అశ్వఃగుఱ్ఱము, భీతఃభయపడినదై, నివర్తతే=వెనుకకు తిరిగి పారిపోవుచున్నది.

తా. ఒకచోట, బంధనమునుండి విడిచిపెట్టబడిన గుఱ్ఱమును చూచి భయపడి, ఏనుగ పారిపోవుచున్నది. మరొకచోట భయపడిన ఏనుగను చూచి గుఱ్ఱము భయపడి వెనుకకు పారిపోవుచున్నది. 29

మూ. లఙ్కాయాం దహ్యమానాయాం శుశుభే చ మహోదధిః,
ఛాయాసంసక్తసలిలో లోహితోద ఇవార్ణవః. 30

ప్ర. అ. లఙ్కాయామ్=లంక, దహ్యమానాయామ్=కాల్చివేయబడుచుండగా, ఛాయాసంసక్తసలిలఃఅగ్నికాంతితో కలిసిన ఉదకము గల, మహోదధిఃమహాసముద్రము, లోహితోదఃఎఱ్ఱని ఉదకము గల, మహార్ణవఃఇవమహాసముద్రము వలె, శుశుభేప్రకాశించెను.

తా. లంక దహించబడుచున్నప్పుడు ఆ మంటల కాంతి నీటిలో ప్రతిబింబించుటచేత మహాసముద్రము ఎఱ్ఱని ఉదకము గల సముద్రము వలె ప్రకాశించెను. 30

మూ. సా బభూవ ముహూర్తేన హరిభిర్దీపితా పురీ,
లోకస్యాస్య క్షయే ఘోరే ప్రదీప్తేవ వసుంధరా. 31

ప్ర. అ. ముహూర్తేన=ముహూర్తకాలముచేత, హరిభిఃవానరులచేత, దీపితాదహించబడిన, సా పురీఆ పట్టణము, అస్యఈ, లోకస్యలోకము యొక్క, ఘోరేభయంకరమైన, క్షయేనాశమునందు, ప్రదీప్తా= మండుచున్న, వసుంధరా ఇవభూమి వలె, బభూవఆయెను.

తా. వానరులచేత కాల్చివేయబడిన ఆ లంక, ముహూర్తకాలములో, ప్రపంచము నశించు మహాప్రలయసమమునందు మండి పోవుచున్న భూమి వలె అయిపోయెను. 31

మూ. నారీజనస్య ధూమేన వ్యాప్తస్యోచ్చైర్వినేదుషః,
స్వనో జ్వలనతప్తస్య శుశ్రువే శతయోజనమ్. 32

ప్ర. అ. ధూమేన=ధూమముచేత, వ్యాప్తస్య=కప్పబడిన, జ్వలనతప్తస్య=అగ్నిచేత కాల్చబడిన, ఉచ్చైఃబిగ్గరగా, వినేదుషఃధ్వనిచేసిన, నారీజనస్య=స్త్రీజ

నముయొక్క, స్వనః=ధ్వని, శతయోజనమ్=నూరు యోజనములు, శుశ్రువే=వినబడెను.

తా. ధూమముచేత కప్పివేయబడి అగ్నికి కాలిపోవుచున్న స్త్రీలు చేసిన ఆర్తధ్వని నూరు యోజనముల దూరము వినబడెను. 32

మూ. ప్రదగ్ధకాయానపరాన్ రాక్షసాన్నిర్గతాన్ బహిః,
పహసా హ్యుత్పతన్తి స్మ హరయోఽథ యుయుత్సవః. 33

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ప్రదగ్ధకాయాన్=కాల్చబడిన శరీరములు గల, బహిః=వెలుపలకు, నిర్గతాన్=బయలుదేరి పారిపోవుచున్న, అపరాన్=ఇతరులైన, రాక్షసాన్=రాక్షసులను గూర్చి, హరయః=వానరులు, యుయుత్సవః=యుద్ధము చేయదలచినవారై, సహసా=వెంటనే, ఉత్పతన్తి స్మ=ఎగిరిరి.

తా. శరీరములు కాలిపోయి బైటకు పారిపోవుచున్న కొందరు రాక్షసులను వానరులు యుద్ధము చేయుటకై ఎదుర్కొనుచుండిరి. 33

మూ. ఉద్ఘుష్టం వానరాణాం చ రాక్షసానాం చ నిఃస్వనః,
దిశో దశ సముద్రం చ పృథివీం చ వ్యనాదయత్. 34

ప్ర. అ. వానరాణామ్=వానరులయొక్క, ఉద్ఘుష్టం చ=అరపు, రాక్షసానామ్=రాక్షసులయొక్క, నిఃస్వసః చ=ధ్వనీ, దశ=పది, దిశః=దిక్కులను, సముద్రం చ=సముద్రమును, పృథివీం చ=భూమినీ, వ్యనాదయత్=ధ్వనింపచేసెను.

తా. వానరుల అరపులు, రాక్షసులు చేయు ధ్వనీ పదిదిక్కులను, సముద్రమును, భూమినీ ప్రతిధ్వనింపచేసినవి. 34

మూ. విశల్యౌ చ మహాత్మానౌ తావుభౌ రామలక్ష్మణౌ,
అసంభ్రాన్తౌ జగృహతుస్తౌ ఉభే ధనుషీ వరే. 35

ప్ర. అ. మహాత్మానౌ=మహాత్ములైన, తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, ఉభౌ=ఇద్దరూ, విశల్యౌ=పోయిన శల్యములు గలవారై, అసంభ్రాన్తౌ=తొందరపాటు లేనివారై, వరే=శ్రేష్ఠములైన, తౌ=ఆ, ఉభే=రెండు, ధనుషీ=ధనస్సులను, జగృహతుః=గ్రహించిరి.

తా. మహాత్ములైన ఆ రామలక్ష్మణు లిద్దరూ శల్యములు తొలగిపోయిన పిమ్మట ఏ మాత్రము కంగారుపడక శ్రేష్ఠములైన ఆ ధనస్సులను ధరించిరి.

మూ. తతో విస్ఫారయామాస రామశ్చ ధనురుత్తమమ్,
బభూవ తుములః శబ్దో రాక్షసానాం భయావహః. 36

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః చ=రాముడు, ఉత్తమమ్=ఉత్తమమైన, ధనుః=ధనస్సును, విస్ఫారయామాస=చరచెను. రాక్షసానామ్=రాక్షసులకు, భయావహాః=భయము కలిగించు, తుములః=వ్యాకులమైన, శబ్దః=శబ్దము, బభూవ=ఆయెను.

తా. పిమ్మట రాముడు రాక్షసులకు భయము కలిగించు వ్యాకులమైన ధ్వనిని చేయుచు ఉత్తమమైన ధనస్సును చరచెను. 36

మూ. అశోభత తదా రామో ధనుర్విస్ఫారయన్ మహత్,
భగవానివ సంక్రుద్ధో భవో వేదమయం ధనుః. 37

ప్ర. అ. తదా=అప్పుడు, మహత్=గొప్పదైన, ధనుః=ధనస్సును, విస్ఫారయన్=చరచుచున్న, రామః= రాముడు, వేదమయమ్=వేదరూపమైన (వేదోక్తలక్షణములు గల), ధనుః=ధనస్సును చరచుచున్న, సంక్రుద్ధః=కోపించిన, భగవాన్=భగవంతుడైన, భవః ఇవ=శివుడు వలె, అశోభత=ప్రకాశించెను.

తా. అప్పుడు గొప్పదైన ఆ ధనస్సును చదచుచున్న రాముడు వేదోక్తలక్షణములు గల ధనస్సును చరుచుచున్న కోపించిన రుద్రుడు వలె ఉండెను 37

మూ. ఉద్ఘుష్టం వానరాణాం చ రాక్షసానాం చ నిఃస్వనమ్,
జ్యాశబ్దస్తావుభౌ శబ్దావతి రామస్య శుశ్రువే. 38

ప్ర. అ. రామస్య=రామునియొక్క, జ్యాశబ్దః=నారియొక్కధ్వని, వానరాణామ్=వానరుల యొక్క, ఉద్ఘుష్టమ్=ధ్వనిని, రాక్షసానామ్=రాక్షసులయొక్క, నిఃస్వనం చ=ధ్వనినీ, తౌ=ఆ, ఉభౌ=రెండింటినీ, అతిశుశ్రువే= అతిక్రమించి వినబడెను.

తా. రాముడు చేయుచున్న ధనుష్టంకారధ్వని వానరుల సింహనాదములను, రాక్షసులు చేయు ధ్వనులను మించి వినబడెను. 38

మూ. వానరోద్ఘుష్టశబ్దశ్చ రాక్షసానాం చ నిఃస్వనః,
జ్యాశబ్దశ్చాపి రామస్య త్రయం వ్యాప దిశో దశ. 39

ప్ర. అ. వానరోద్ఘుష్టఘోషః చ=వానరులు చేయు అరపుల ఘోషము, రాక్షసానామ్=రాక్షసులయొక్క, నిఃస్వనః చ=ధ్వనీ, రామస్య=రామునియొక్క, జ్యాశబ్దశ్చాపి=నారి యొక్క ధ్వని, త్రయమ్=ఈ త్రయము, దశ= పది, దిశః=దిక్కులను, వ్యాప=వ్యాపించెను.

తా. వానరులు చేయు మహాధ్వని, రాక్షసుల ధ్వని, రాముని టంకారధ్వని

ఈ మూడు ధ్వనులూ పది దిక్కులలో వ్యాపించినవి. 39

మూ. తస్య కార్ముకనిర్ముక్తైః శరైస్తత్పురగోపురమ్,
కైలాపశృఙ్గప్రతిమం విశీర్ణమపతద్భువి. 40

ప్ర. అ. కైలాపశృఙ్గప్రతిమమ్=కైలాసశిఖరముతో సమానమైన, తత్పురగోపురమ్=ఆ పట్టణముయొక్క గోపురము, తస్య=ఆ రామునియొక్క, కార్ముక నిర్ముక్తైః=ధనస్సునుండి విడవబడిన, శరైః=బాణములచేత, విశీర్ణమ్=ముక్కలై, భువి=నేలమీద, అపతత్=పడినది.

తా. కైలాసపర్వతశిఖరము వంటి ఆ లంకానగరగోపురము రాముని ధనస్సునుండి వెలువడిన బాణాలకు ముక్కముక్కలై నేలమీద పడిపోయెను.

మూ. తతో రామశరాన్ దృష్ట్వా విమానేషు గృహేషు చ,
సంనాహో రాక్షసేన్ద్రాణాం తుములః సమపద్యత. 41

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విమానేషు=ఎత్తైన భవనములయందు, గృహేషు చ=గృహములయందు, రామశరాన్=రాముని బాణములను, దృష్ట్వా=చూచి, రాక్షసేన్ద్రాణామ్=రాక్షసనాయకులయొక్క, సంనాహః= యుద్ధసంనాహము, తుములః=వ్యాకులముగా, సమపద్యత=ఆయెను.

తా. రాముని బాణాలు వచ్చి విమానాలలోను, గృహాలలోను పడుచుండుట చూడగానే రాక్షసుల యుద్ధసంనాహ మంతా వ్యాకులమై పోయెను. 41

మూ. తేషాం సంవహ్యమానానాం సింహనాదం చ కుర్వతామ్,
శర్వరీ రాక్షసేన్ద్రాణాం రౌద్రీవ సమపద్యత. 42

ప్ర. అ. సంగహ్యమానానామ్=సంనాహము చేయుచున్న, సింహనాదమ్=సింహనాదమును, కుర్వతామ్= చేయుచున్న, తేషామ్=ఆ, రాక్షసేన్ద్రాణామ్=రాక్షసనాయకులకు, శర్వరీ=ఆ రాత్రి, రౌద్రీవ=ప్రలయరాత్రి వలె, సమపద్యత=ఆయెను.

తా. యుద్ధసంనాహము చేయుచు, సింహనాదములు చేయుచున్న ఆ రాక్షసనాయకులకు ఆ రాత్రి ప్రలయకాలరాత్రి వలె ఉండెను. 42

మూ. ఆదిష్టా వానరేన్ద్రేణ సుగ్రీవేణ మహాత్మనా,
ఆసన్నం ద్వారమాసాద్య యుధ్యధ్వం చ ప్లవంగమాః. 43
యశ్చ వో వితథం కుర్యాత్తత్ర తత్రాప్యుపస్థితః,
స హన్తవ్యోఽభిసంప్లుత్య రాజశాసనదూషకః. 44

ప్ర. అ. తే=ఆ, వానరేన్ద్రాఃవానరనాయకులు, మహాత్మనా=మహాత్ముడైన, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, ఆదిష్టాఃఆజ్ఞాపింపబడిరి. ప్లవంగమాఃవానరులారా! ఆసన్నమ్=దగ్గరనున్న, ద్వారమ్=ద్వారమును, ఆసాద్య= పొంది, యుధ్యధ్వమ్=యుద్ధముచేయుడు. వఃమీలో, యఃఎవడు, తత్ర తత్ర=ఆ యా ప్రదేశములయందు, ఉపస్థితఃఅపి=ఉన్నవాడైనను, వితథమ్=వ్యర్థమునుగా, కుర్యాత్=చేయునో, రాజశాసనదూషకఃరాజాజ్ఞను దూషించిన, సఃఅతడు, అభిసంప్లుత్య=ఎగిరి, హన్తవ్యఃచంపదగినవాడు.

తా. అప్పుడు వానరప్రభువైన సుగ్రీవుడు వానరనాయకులను ఇట్లు ఆజ్ఞాపించెను:- "వానరులారా! మీకు దగ్గర నున్న ద్వారము వద్దకు వెళ్లి అక్కడ యుద్ధము చేయుడు. ఆ యా స్థానాలలో ఉండి కూడ యుద్ధము చేయక, రాజాజ్ఞ మన్నింపనివానిని వెంటనే మీద పడి చంపి వేయవలెను." 43, 44

మూ. తేషు వానరముఖ్యేషు దీప్తోల్కోజ్జ్వలపాణిషు,
స్థితేషు ద్వారమాశ్రిత్య రావణం క్రోధ ఆవిశత్. 45

ప్ర. అ. దీప్తోల్కోజ్జ్వలపాణిషు=మండుచున్న కాగడాలతో ప్రకాశించుచున్న హస్తములు గల, తేషు=ఆ, వానరముఖ్యేషు=వానరశ్రేష్ఠులు, ద్వారమ్=ద్వారమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, స్థితేషు=నిలబడి ఉండగా, రావణమ్=రావణుణ్ణి, క్రోధఃక్రోధము, ఆవిశత్=ఆవేశించెను.

తా. మండుచున్న కాగడాలను చేతులలో ధరించి ద్వారమువద్ద ఉన్న ఆ వానరులను చూడగానే రావణునకు క్రోధావేశము కలిగెను. 45

మూ. తస్య జృమ్భితవిక్షేపాద్వ్యామిశ్రా వై దిశో దశ,
రూపవానివ రుద్రస్య మన్యుర్గాత్రేష్వదృశ్యత. 46

ప్ర. అ. తస్య=వానియొక్క, జృమ్భితవిక్షేపాత్=ఒళ్లు విరుచుకొనుటవలన కలిగిన కదలికవలన, దశ=పది, దిశఃదిక్కులు, వ్యామిశ్రాఃవైవ్యాప్తమైనవి. గాత్రేషు=ఆతని అవయవములయందు, రుద్రస్య=రుద్రునియొక్క, రూపవాన్=రూపముగల, మన్యుఃకోపము, అదృశ్యత ఇవ=కనబడిన ట్లుండెను.

తా. ఆతడు ఒడలు విరుచుకొనగానే పది దిక్కులూ వ్యాకులములయ్యెను. ఆతని అవయములలో రుద్రుని కోపము ఆవేశించి నట్లు ఉండెను.

మూ. స కుమ్భం చ నికుమ్భం చ కుమ్భకర్ణాత్మజావుభౌ,
ప్రేషయామాస సంక్రుద్ధో రాక్షసైర్బహుభిఃసహ. 47

ప్ర. అ.సంక్రుద్ధఃకోపించిన, సఃఅతడు, కుమ్భం చ=కుంభుడూ,

నికుమ్భం చ=నికుంభుడూ అను, కుమ్భకర్ణాత్మజౌ=కుంభకర్ణుని కుమారులను, ఉభౌ=ఇద్దరినీ, బహుభిః=అనేకులైన, రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, ప్రేషయామాస=పంపెను.

తా. మిక్కిలి కోపించిన ఆ రావణుడు కుంభుడు, నికుంభుడూ అను కుంభకర్ణపుత్రుల నిద్దరినీ, చాలమంది రాక్షసులతో కూడ పంపెను. 47

మూ. యూపాక్షః శోణితాక్షశ్చ ప్రజఙ్ఘః కమ్పనస్తథా,
నిర్యయుః కౌమ్భకర్ణిభ్యాం సహ రావణశాసనాత్. 48

ప్ర. అ. యూపాక్షః=యూపాక్షుడు, శోణితాక్షశ్చ=శోణితాక్షుడు, ప్రజఙ్ఘుః=ప్రజంఘుడు, తథా=మరియు, కమ్పనః=కంపనుడు, రావణశాసనాత్=రావణుని ఆజ్ఞవలన, కౌమ్భకర్ణిభ్యాం సహ=కుంభకర్ణుని పుత్రులతో కూడ, నిర్యయుః=బయలుదేరిరి.

తా. రావణుని ఆజ్ఞచేత యూపాక్షుడు, శోణితాక్షుడు, ప్రజంఘుడు, కంపనుడు కూడ కుంభకర్ణుని పుత్రులతో కలిసి బయలుదేరిరి. 48

మూ. శశాస చైవ తాన్ సర్వాన్ రాక్షసాన్ స మహాబలాన్,
రాక్షసా గచ్ఛతాద్యైవ సింహనాదం చ నాదయన్. 49

ప్ర. అ. సః=అతడు, మహాబలాన్=గొప్ప బలముగల, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, రాక్షసాన్=రాక్షసులను, శశాస చ=శాసించెను కూడ. రాక్షసాః=రాక్షసులారా! సింహనాదమ్=సింహనాదమును, నాదయన్=చేయుచు, అద్యైవ= అప్పుడే, గచ్ఛత=వెళ్లుడు.

తా. అతడు మహాబలవంతులైన ఆ రాక్షసుల నందరినీ - "రాక్షసులారా సింహనాదములు చేయుచు ఇప్పుడే బయలుదేరి వెళ్లుడు" అని ఆజ్ఞాపించెను.

మూ. తతస్తు చోదితాస్తేన రాక్షసా జ్వలితాయుధాః,
లఙ్కాయా నిర్యయుర్వీరాః ప్రణదన్తః పునః పునః. 50

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తేన=ఆతనిచేత, చోదితాః=ప్రేరేపించబడిన, జ్వలితాయుధాః=ప్రజ్వలించుచున్న ఆయుధములు గల, వీరాః=వీరులైన, రాక్షసాః=రాక్షసులు, పునః పునః=మాటిమాటికి, ప్రణదన్తః= ధ్వనిచేయుచున్నవారై, లఙ్కాయాః=లంకనుండి, నిర్యయుః=బయల్వెడలిరి.

తా. పిమ్మట, రావణునిచేత ప్రేరేపింపబడిన వీరులైన రాక్షసులు ప్రకాశించుచున్న ఆయుధములు ధరించి, మాటిమాటికి గర్జించుచు బయలుదేరిరి.

మూ. రక్షసాం భూషణస్థాభిర్భాభిః స్వాభిశ్చ సర్వశః,
చక్రుస్తే సప్రభం వ్యోమ హరయశ్చాగ్నిభిః సహ. 51

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులయొక్క, భూషణస్థాభిః=అలంకారములయందున్న, భాభిః=కాంతులచేతను, స్వాభిశ్చ= తమ సహజకాంతులచేతను, తే=ఆ రాక్షసులు, అగ్నిభిః సహ=అగ్నులతో ఉన్న, హరయః చ=వానరులూ, వ్యోమ= ఆకాశమును, సప్రభమ్=కాంతితో కూడినదానినిగా, చక్రుః=చేసిరి.

తా. తమ అలంకారముల కాంతులచేత, తమ సహజకాంతులచేత, రాక్షసులూ, అగ్నులతో కూడిన వానరులూ ఆకాశమును, రెండు సైన్యముల మధ్యనున్న అవకాశమును, ప్రకాశముకలదానిని చేసిరి. 51

మూ. తత్ర తారాధిపస్యాభా తారాణాం భా తథైవ చ,
తయోరాభరణాభా చ జ్వలితా ద్యామభాసయత్. 52

ప్ర. అ. తత్ర=అక్కడ, తారాధిపస్య=చంద్రునియొక్క, ఆభా=కాంతి, తథైవ చ=మరియు, తారాణామ్= నక్షత్రములయొక్క, భా=కాంతీ, తయోః=ఆ రెండు సైన్యములయొక్క, ఆభరాణాభా చ=ఆభరణముల కాంతి, జ్వలితా= ప్రజ్వలించుచున్నదై, ద్యామ్=ఆకాశమును, అభాసయత్=ప్రకాశింపచేసెను.

తా. అక్కడ చంద్రుని కాంతి, నక్షత్రముల కాంతి, రెండు సైన్యముల అలంకారముల కాంతి ప్రజ్వలించుచు ఆకాశమును ప్రకాశింపచేసెను. 52

మూ. చన్ద్రాభా భూషణాభా చ గ్రహాణాం జ్వలితా చ భా,
హరిరాక్షససైన్యాని భ్రాజయామాస సర్వతః. 53

ప్ర. అ. చన్ద్రాభా=చంద్రుని కాంతి, భూషణాభా చ=భూషణముల కాంతి, జ్వలితా=ప్రజ్వలించుచున్న, గ్రహాణామ్=గ్రహములయొక్క, భా చ=కాంతీ, సర్వతః=అన్ని వైపులా, హరిరాక్షససైన్యాని=వానరరాక్షససైన్యములను, భ్రాజయామాస=ప్రకాశింపచేసెను.

తా. చంద్రుని కాంతి, భూషణముల కాంతి, ప్రజ్వలించుచున్న గ్రహముల కాంతి వానరరాక్షస సైన్యములను అన్ని వైపులా ప్రకాశింపచేసెను. 53

మూ. తత్ర చార్ధప్రదీప్తానాం గృహాణాం సాగరః పునః,
భాభిః సంసక్తసలిలశ్చలోర్మిః శుశుభేఽధికమ్. 54

ప్ర. అ. తత్ర=అక్కడ, చలోర్మిః=చంచలములైన తరంగములు గల, సాగరః పునః=సముద్రమైతే, అర్ధప్రదీప్తానామ్=సగము మండిపోయిన, గృహాణామ్=గృహముల యొక్క, భాభిః=కాంతులతో, సంసక్తసలిలః= కలిసిన ఉదకము

గలదై, అధికమ్=అధికముగా, శుశుభే=ప్రకాశించెను.

తా. అక్కడ సగము కాలిపోయిన ఇండ్ల కాంతులతో కలిసిన జలముతో కదలుచున్న తరంగములు గల సముద్రము అధికముగా ప్రకాశించెను. 54

మూ. పతాకాధ్వజసంయుక్తముత్తమాసిపరశ్వధమ్,
భీమాశ్వరథమాతఙ్గం నానాపత్తిసమాకులమ్. 55
దీప్తశూలగదాఖడ్గప్రాసతోమరకార్ముకమ్,
తద్రాక్షసం బలం భీమం ఘోరవిక్రమపౌరుషమ్. 56
దదృశే జ్వలితప్రాసం కిఙ్కిణీశతనాదితమ్,
హేమజాలాచితభుజం వ్యావేష్టితపరశ్వధమ్. 57
వ్యాఘూర్ణితమహాశస్త్రం బాణసంయుక్తకార్ముకమ్,
గన్ధమాల్యమధూత్సేకసంమోదితమహానిలమ్. 58

ప్ర. అ. పతాకాధ్వజసంయుక్తమ్=పతాకలతోను ధ్వజములతోను కూడినది, ఉత్తమాసిపరశ్వధమ్= ఉత్తమములైన ఖడ్గములు గండ్రగొడ్డళ్లు కలది, భీమాశ్వరథమాతఙ్గమ్=భయంకరములైన గుఱ్ఱములు, ఏనుగులు కలది, నానాపత్తి సమాకులమ్=అనేకులైన కాలిబంట్లతో వ్యాకులము, దీప్తశూలగదాఖడ్గప్రాసతోమరకార్ముకమ్=ప్రకాశించుచున్న శూలములు, గదలు, ఖడ్గములు, ప్రాసలు, తోమరములు, ధనస్సులు కలది, ఘోర విక్రమపౌరుషమ్=ఘోరమైన పరాక్రమము పౌరుషము గలదీ, జ్వలితప్రాసమ్=ప్రజ్వలించుచున్న ప్రాసలు గలది, కిఙ్కిణీశతనాదితమ్=వందలకొలది గంటలచే ధ్వనింపచేయబడినది, హేమజాలాచితభుజమ్=బంగారు అలంకారముల సముదాయముతో కూడిన భుజములు కలది, వ్యావేష్టితపరశ్వధమ్= త్రిప్పబడిన గండ్రగొడ్డళ్లు కలది, వ్యాఘూర్ణితమహాశస్త్రమ్=త్రిప్పబడిన గొప్ప ఆయుధములు కలది, బాణసంయుక్తకార్ముకమ్=బాణములతో కూడిన ధనస్సులు గలది, గన్ధమాల్యమధూత్సేకసంమోదితమహానిలమ్= గంధములచేత పుష్పమాలలచేత, అధికమైన మద్యములచేత, సువాసన గలదిగా చేయబడిన వాయువు గలది అయిన, తత్= ఆ, రాక్షసబలమ్=రాక్షస సైన్యము, భీమమ్=భయంకరముగా, దదృశే=చూడబడెను.

తా. ఆ రాక్షస సైన్యము పతాకలతోను, ధ్వజములతోను అలంకృతమై భయంకరములైన అశ్వములతోను, రథములతోను, ఏనుగులతోను, అనేకవిధముల పదాతిదళముతోను వ్యాకులముగా నుండెను. ఉత్తమములైన చిన్న ఖడ్గములు, గండ్రగొడ్డళ్లు, శూలములు, గదలు, పెద్ద ఖడ్గములు, ప్రాసలు, తోమరములు, ధనస్సులు ప్రకాశించుచుండెను. భయంకరమైన పరాక్రమము, పౌరుషము గల రాక్షసులతో నిండి యుండెను. ప్రాసలు ప్రజ్వలించుచుండెను. వందలకొలది చిరు గంటల ధ్వని వినబడుచుండెను. రాక్షసులు తమ భుజములను బంగారు

అలంకారముల సముదాయములతో అలంకరించుకొని యుండిరి. ఆ సైన్యమునందు వాయువు సుగంధద్రవ్యముల గంధముతోను, పుష్పమాలల సువాసనతోను, అధికమైన మద్యగంధములోను నిండి యుండెను. కొందరు రాక్షసులు గండ్రగొడ్డళ్లు త్రిప్పచుండిరి. కొందరు మహాశస్త్రములను కదల్చుచుండిరి. కొందరు ధనస్సులపై బాణములు సంధించుచుండిరి. ఈ విధముగ ఆ రాక్షస సైన్యము చాల భయంకరముగ కనబడెను. 55-58

మూ. ఘోరం శూరజనాకీర్ణం మహామ్బుధరనిఃస్వనమ్,
తద్దృష్ట్వా బలమాయాతం రాక్షసానాం దురాసదమ్, 59
సంచచాల ప్లవంగానాం బలముచ్చైర్ననాద చ.

ప్ర. అ. ఘోరమ్=భయంకరము, శూరజనాకీర్ణమ్=శూరులైన జనులతో వ్యాప్తము, మహామ్బుధరనిఃస్వనమ్=గొప్ప మేఘము వంటి ధ్వని గలది, దురాసదమ్=ఎదిరింప శక్యము కానిదీ అయిన, ఆయాతమ్=వచ్చిన, తత్=ఆ, రాక్షసానాం బలమ్=రాక్షసుల సైన్యమును, దృష్ట్వా=చూచి, ప్లవంగానామ్=వానరులయొక్క, బలమ్= సైన్యము, సంచచాల=చలించెను. ఉచ్చైఃబిగ్గరగా, ననాద చ=ధ్వని చేసెను కూడ.

తా. భయంకరము, శూరులతో నిండినది, మహామేఘము వలె ధ్వనిచేయుచున్నది, ఎదిరింప శక్యము కానిదీ అయిన ఆ రాక్షస సైన్యము వచ్చుట చూచి వానర సైన్యము చలించెను. బిగ్గరగా ధ్వని చేసెను. 59

మూ. జవేనాప్లుత్య చ పునస్తద్బలం రక్షసాం మహత్, 60
అభ్యయాత్ప్రత్యరిబలం పతంగా ఇవ పావకమ్.

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులయొక్క, మహత్=గొప్పదైన, తత్ బలం పునఃఆ సైన్యమైతే, జవేన=వేగముచేత, ఆప్లుత్య=దుమికి, పతంగాఃమిడతలు, పావకమ్=ఇవ=అగ్నిని గూర్చి వలె, ప్రత్యరిబలమ్=శత్రుబలమునకు ఎదురుగా, ప్రత్యయాత్=వెళ్లెను.

తా. గొప్పదైన ఆ రాక్షస సేన శీఘ్రముగా దుముకుచు మిడతలు అగ్నివైపు వెళ్లినట్లు శత్రు సైన్యమువైపు వెళ్లెను. 60

మూ. తేషాం భుజపరామర్శవ్యామృష్టపరిఘాశని, 61
రాక్షసానాం బలం శ్రేష్ఠం భూయః పరమశోభత.

ప్ర. అ.తేషాం రాక్షసానామ్=ఆ రాక్షసులయొక్క, భుజపరామర్శవ్యామృష్టపరిఘాశని=భుజముల స్పర్శచేత ప్రకాశింపచేయబడిన పరిఘులు, వజ్రములు గల, శ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన, బలమ్=సైన్యము భూయఃమరల, పరమ్= అధికముగా,

అశోభత=శోభించెను.

తా. భుజముల స్పర్శచే శుభ్రముగా చేయబడి ప్రకాశించుచున్న పరిఘలు, వజ్రాయుధములూ గల ఆ రాక్షస సైన్యము ఇంకను ఎక్కువగా ప్రకాశించెను.

మూ. తత్రోన్మత్తా ఇవోత్పేతుర్హరయోఽథ యుయుత్సవః, 62
తరుశైలైరభిఘ్నన్తో ముష్టిభిశ్చ నిశాచరాన్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, తత్ర=అక్కడ, యుయుత్సవః=యుద్ధము చేయగోరుచున్న, హరయః=వానరులు, నిశాచరాన్=రాక్షసులను, తరుశైలైః=వృక్షములచేత పర్వతములచేత, ముష్టిభిః చ=పిడికిళ్లచేత, అభిఘ్నన్తః= కొట్టుచున్నవారై, ఉన్మత్తాః ఇవ=ఉన్మత్తులు వలె, ఉత్పేతుః=పైకి ఎగిరిరి.

తా. అప్పుడు యుద్ధము చేయగోరుచున్న ఆ వానరులు ఉన్మత్తులు వలె ఎగిరి, రాక్షసులను వృక్షములతోను, పర్వతములతోను, పిడికిళ్లతోను కొట్టిరి.62

మూ. తథైవాపతతాం తేషాం హరీణాం నిశితైః శరైః, 63
శిరాంసి సహసా జఘ్నూ రాక్షసా భీమవిక్రమాః.

ప్ర. అ. తథైవ=అట్లే, భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, రాక్షసాః=రాక్షసులు, ఆపతతామ్= వచ్చి పడుచున్న, తేషాం హరీణామ్=ఆ వానరులయొక్క, శిరాంసి=శిరస్సులను, సహసా=వెంటనే, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, జఘ్నుః=హరించిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల రాక్షసులు కూడ వచ్చుచున్న ఆ వానరుల శిరస్సులను వాడియైన బాణాలచేత వెంటనే ఖండించిరి. 63

మూ. దశైర్హతకర్ణాశ్చ ముష్టిభిర్భిన్నమస్తకాః, 64
శిలాప్రహారభగ్నాఙ్గా విచేరుస్తత్ర రాక్షసాః.

ప్ర. అ. తత్ర=అక్కడ, రాక్షసాః=రాక్షసులు, దశనైః=దంతములచేత, హతకర్ణాః=కొరికివేయబడిన చెవులు గలవారై, ముష్టిభిః=పిడికిళ్లచేత, భిన్నమస్తకాః=బ్రద్దలుకొట్టబడిన శిరస్సులు కలవారై, శిలాప్రహారభగ్నాఙ్గాః= శిలల దెబ్బలచేత విరగగొట్టబడిన శరీరములు గలవారై, విచేరుః=సంచరించిరి.

తా. అక్కడ సంచరించుచున్న కొందరు రాక్షసుల చెవులను వానరులు దంతాలతో కొరికివేసిరి. కొందరి శిరస్సులను పిడికిళ్ళతో పగులగొట్టిరి. కొందరి శరీరములను రాళ్ళదెబ్బలతో పగులగొట్టిరి. 64

మూ. తథైవాప్యపరే తేషాం కపీనామసిభిః శితైః, 65
ప్రవరానభితో జఘ్నుర్ఘోరరూపా నిశాచరాః.

ప్ర. అ. తథైవ=అట్లే, ఘోరరూపాః=భయంకరములైన రూపములుగల, అపరే=మరికొందరు, నిశాచరాః=రాక్షసులు, శితైః= వాడియైన, అసిభిః=ఖడ్గముల చేత, తేషామ్=ఆ, కపీనామ్=వానరులలో, ప్రవరాన్=శ్రేష్ఠులను, అభితః=అంతటా, జఘ్నుః=కొట్టిరి.

తా. అట్లే ఘోరములైన రూపములు గల కొందరు రాక్షసులు ఆ యుద్ధరంగమునందు అంతటా, ఆ వానరులలో ప్రధానులైన వారిని వాడియైన ఖడ్గాలతో కొట్టిరి. 65

మూ. ఘ్నన్తమన్యం జఘ్నానాన్యః పాతయన్తమపాతయత్, 66
గర్హమాణం జగర్హాన్యో దశన్తమపరోఽదశత్.

ప్ర. అ. ఘ్నన్తమ్=చంపుచున్న, అన్యమ్=ఒకనిని, అన్యః=మరియొకడు, జఘ్నాన=చంపెను. పాతయన్తమ్= పడవేయుచున్నవానిని, అపాతయత్=పడద్రోసెను. గర్హమాణమ్=నిందించుచున్నవానిని, అన్యః=మరియొకడు, జగర్హ=నిందించెను. దశన్తమ్=కొరుకుచున్నవానిని, అపరః=మరియొకడు, అదశత్=కొరికెను.

తా. ఒకడు ఒకనిని చంపుచుండగా మరియొకడు వానిని చంపెను. పడద్రోయుచున్న వానిని మరొకడు పడద్రోసెను. నిందించుచున్నవానిని మరొకడు నిందించెను. కరచుచున్నవానిని మరొకడు కరచెను. 66

మూ. దేహీత్యన్యో దదాత్యన్యో దదామీత్యపరః పునః, 67
కిం క్లేశయసి తిష్ఠేతి తత్రాన్యోన్యం బభాషిరే.

ప్ర. అ. తత్ర=అక్కడ అన్యః=ఒకడు, దేహీతి=దెబ్బను ఇమ్ము అని, అన్యః=మరియొకడు, దదాతి= ఇచ్చుచున్నాడు అనీ, అపరః పునః=మరియొకడు, దదామీతి=ఇచ్చుచున్నాను అనీ, కిం క్లేశయసి=నిన్ను నీవు ఎందుకు శ్రమపెట్టుకొనెదవు అని, తిష్ఠ ఇతి=నిలువుము అని, అన్యోన్యమ్=పరస్పరము, బభాషిరే=మాటలాడు కొనిరి.

తా. 'కొట్టుము' అని ఒకడు, 'ఇదిగో కొట్టుచున్నాను' అని మరొకడు 'కొట్టుచున్నాడు' అని ఒకడూ, 'ఎందుకు శ్రమపడెదవు'అని ఒకడు, 'నిలువుము' అని మరొకడు ఈవిధముగా అక్కడ ఆ యోధులు ఒకరితో ఒకరు అనుకొనుచు యుద్ధము చేసిరి. 67

మూ. విప్రలమ్బిత శస్త్రం చ విముక్తకవచాయుధమ్, 68
సముద్యతమహాప్రాసం యష్టిశూలాసిసంకులమ్,
ప్రావర్తత మహా రౌద్రం యుద్ధం వానరరక్షసామ్. 69

ప్ర. అ. వానరరక్షసామ్=వానరులయొక్క రాక్షసులయొక్క, మహారౌద్రమ్=చాల భయంకరమైన, యుద్ధమ్= యుద్ధము, విప్రలమ్భితశస్త్రమ్=వ్యర్థముచేయబడిన ఆయుధములు కలదిగాను, విముక్తకవచాయుధమ్= విడవబడిన కవచమ్ములు ఆయుధములు గలదిగాను, సముద్యతమహాప్రాసమ్=ఎత్తబడిన పెద్ద ప్రాసలు గలదిగాను, యష్టిశూలాసిసంకులమ్=యష్టులతోను, శూలములతోను, ఖడ్గములతోను వ్యాకులముగాను, ప్రావర్తత=జరిగెను.

తా. ఆ వానరులకు రాక్షసులకు మధ్య జరిగిన చాల భయంకరమైన ఆ యుద్ధములో గురి తప్పనట్లు చేయుటచేత శస్త్రములు వ్యర్థముగా చేయబడినవి. కవచములు ఊడిపోయినవి. ఆయుధములు జారిపోయినవి. పెద్ద ప్రాసలు ఎత్తబడినవి. యష్టులు, శూలములు, ఖడ్గములు అధికముగా ప్రయోగింపబడినవి. 68, 69

మూ. వానరాన్ దశ పంచేతి రాక్షసా జఘ్నురాహవే,
రాక్షసాన్ దశ పంచేతి వానరాశ్చాభ్యపాతయన్. 70

ప్ర. అ. ఆహవే=యుద్ధమునందు, రాక్షసాఃరాక్షసులు, దశ=పదిమందిని, పంచ=ఏడుగురిని, ఇతి=ఈ విధముగా, వానరాన్=వానరులను, జఘ్నుఃచంపిరి. వానరాశ్చ=వానరులుకూడ, రాక్షసాన్=రాక్షసులను, దశ=పదిమందిని, పంచ=ఏడుగురిని, ఇతి=ఈవిధముగా, అభ్యపాతయన్=పడగొట్టిరి.

తా. ఆ యుద్ధమునందు రాక్షసులు వానరులను పదిమందిచొప్పున, ఏడుగురేసి చొప్పున చంపగా వానరులు కూడ రాక్షసులను పదిమందిచొప్పున ఏడుగురేసి చొప్పున పడగొట్టిరి. 70

మూ. విప్రపన్నకేశవసనం విముక్తకవచధ్వజమ్,
బలం రాక్షసమాలమ్బ్య వానరాః పర్యవారయన్. 71

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాండే పఞ్చసప్తతితమః సర్గఃః.

ప్ర. అ. వానరాఃవానరులు, విప్రపన్నకేశవసనమ్=జారిపోయిన కేశములు, వస్త్రములు గల, విముక్తకవచధ్వజమ్=విడువబడిన కవచములు ధ్వజములు గల, రాక్షసమ్=రాక్షససంబంధమైన, బలమ్=సైన్యమును, ఆలమ్బ్య=పట్టుకొని, పర్యవారయన్=చుట్టుముట్టిరి.

తా. వానరులు కేశములు వస్త్రములు ఊడిపోవుచున్న, కవచములు,

ధ్వజములు పడిపోవుచున్న ఆ రాక్షస సైన్యమును పట్టి చుట్టుముట్టిరి. 71

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బదియైదవ సర్గ సమాప్తము.

# అథ షట్సప్తతితమః సర్గః

*[అంగదుడు కంపన-ప్రజంఘులను, ద్వివిదుడు శోణితాక్షుని, మైందుడు యూపాక్షుని, సుగ్రీవుడు కుంభుని చంపుట.]*

మూ. ప్రవృత్తే సంకులే తస్మిన్ ఘోరే వీరజనక్షయే,
అఙ్గదః కమ్పనం వీరమాససాద రణోత్సుకః. 1

ప్ర. అ. ఘోరే=భయంకరము, వీరజనక్షయే=వీరజనుల నాశము కలిగించునది అయిన, తస్మిన్=ఆ, సంకులే= యుద్ధము, ప్రవృత్తే=ప్రారంభమైన దగుచుండగా, అఙ్గదః=అంగదుడు, రణోత్సుకః=రణమునందు ఆసక్తి కలవాడై, వీరమ్=వీరుడైన, కమ్పనమ్=కంపనుణ్ణి, ఆససాద=సమీపించెను.

తా. వీరజనులు నశించే భయంకరమైన యుద్ధము ప్రారంభ మయిన వెంటనే అంగదుడు వీరుడైన కంపనునితో యుద్ధమునకై తలపడెను.

మూ. ఆహూయ సోఽఙ్గదం కోపాత్తాడయామాస వేగితః,
గదయా కమ్పనః పూర్వం స చచాల భృశాహతః. 2

ప్ర. అ. సః కమ్పనః=ఆ కంపనుడు, అఙ్గదమ్=అంగదుని, ఆహూయ=పిలచి, పూర్వమ్=ముందుగా, గదయా=గదతో, వేగితః=వేగము గలవాడై, కోపాత్=కోపము వలన, తాడయామాస=కొట్టెను. భృశాహతః=బాగా కొట్టబడిన, సః=అంగదుడు, చచాల=చలించెను.

తా. కంపనుడు అంగదుణ్ణి యుద్ధానికి పిలిచి, కోపముతో ఆతనిని ముందుగా, వేగముగా, గదతో కొట్టెను. అంగదుడు గట్టి దెబ్బ తగిలి కదలిపోయెను. 2

మూ. స సంజ్ఞాం ప్రాప్య తేజస్వీ చిక్షేప శిఖరం గిరేః,
అర్దితశ్చ ప్రహారేణ కమ్పనః పతితో భువి. 3

ప్ర. అ. తేజస్వీ=తేజఃశాలియైన, సః=అంగదుడు, సంజ్ఞామ్=సంజ్ఞను, ప్రాప్య=పొంది, గిరేః=పర్వతమునొక్క, శిఖరమ్=శిఖరమును, చిక్షేప=విసరెను. కమ్పనః=కంపనుడు, ప్రహారేణ=దెబ్బచేత, అర్దితః=పీడింపబడినవాడై, భువి=నేలమీద, పతితః=పడెను.

తా. తేజఃశాలియైన అంగదుడు సంజ్ఞ పొంది వానిపై పర్వత శిఖరమును విసరెను. ఆ దెబ్బచేత పీడింపబడి కంపనుడు నేలపై కూలెను. 3

మూ. తతస్తు కమ్పనం దృష్ట్వా శోణితాక్షో హతం రణే,
రథేనాభ్యపతత్ క్షిప్రం తత్రాఙ్గదమభీతవత్. 4

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శోణితాక్షఃశోణితాక్షుడు, రణే=యుద్ధమునందు, హతమ్=చంపబడిన, కమ్పనమ్= కంపనుణ్ణి, దృష్ట్వా=చూచి, తత్ర=అక్కడ, అభీతవత్=భయము లేకుండగా, రథేన=రథముచేత, అఙ్గదమ్=అంగదుణ్ణి, క్షిప్రమ్=శీఘ్రముగా, అభ్యపతత్=సమీపించెను.

తా. కంపనుడు యుద్ధములో చంపబడుట చూచి శోణితాక్షుడు రథమెక్కి భయములేనివాడై, శీఘ్రముగా అంగదునిమీదికి వెళ్లెను. 4

మూ. సోఽఙ్గదం నిశితైర్బాణైస్తదా వివ్యాధ వేగితః,
శరీరదారణైస్తీక్ష్ణైః కాలాగ్నిసమవిగ్రహైః. 5
క్షురక్షురప్రనారాచైర్వత్సదన్తైః శిలీముఖైః,
కర్ణిశల్యవిపాఠైశ్చ బహుభిర్నిశితైః శరైః. 6

ప్ర. అ. సఃఅతడు, తదా=అప్పుడు, వేగితఃవేగము పొందినవాడై, శరీరదారణైఃశరీరమును చీల్చు, తీక్ష్ణైఃతీక్ష్ణములైన, కాలాగ్నిసమవిగ్రహైఃకాలాగ్ని వంటి ఆకారము గల, నిశితైఃవాడియైన, బాణైఃబాణములచేత, అఙ్గదమ్=అంగదుణ్ణి, వివ్యాధ=కొట్టెను. క్షురక్షురప్రనారాచైఃమంగలికత్తి ఆకారము గలవి, అర్ధచంద్రాకారము గలవి, ముళ్ళు గలవి అయిన బాణములచేతను, వత్సదన్తైఃలేగదూడ దంతముల వంటి అగ్రభాగములు గల బాణములచేతను, శిలీముఖైఃగ్రద్దరెక్క ఆకారము గల బాణములచేతను, కర్ణిశల్యవిపాఠైఃచరెండు ప్రక్కల చెవులున్న బాణములచేతను, అర్ధనారాచములచేతను, కరవీరపత్రము అగ్రమువంటి అగ్రము గల బాణములచేతను, నిశితైఃవాడియైన, బహుభిఃఅనేకములైన, శరైఃబాణములచేతను (కొట్టెను.)

తా. అప్పు డతడు వేగము చూపుచు శరీరమును చీల్చివేయు వాడియైన, కాలాగ్ని వంటి ఆకారము గల బాణముల చేత అంగదుణ్ణి కొట్టెను. క్షురములు, క్షురప్రములు, నారాచములు, వత్సదంతములు, శిలీముఖములు, కర్ణులు, శల్యములు, విపాఠములు అను బాణములను, వాడియైన అనేక ఇతర బాణములను ప్రయోగించి ఆతనిని కొట్టెను. 5, 6

మూ. అఙ్గదః ప్రతివిద్ధాఙ్గో వాలిపుత్రః ప్రతాపవాన్,
ధనురుగ్రం రథం బాణాన్ మమర్ద తరసా బలీ. 7

ప్ర. అ. ప్రతివిద్ధాఙ్గః=కొట్టబడిన శరీరము గల, వాలిపుత్రః=వాలిపుత్రుడైన, ప్రతాపవాన్= ప్రతాపవంతుడైన, బలీ=బలముగల, అఙ్గదః=అంగదుడు, ఉగ్రమ్= భయంకరమైన, ధనుః=ధనస్సును, రథమ్=రథమును, బాణాన్=బాణములను, తరసా=బలముచేత, మమర్ద=మర్దించెను.

తా. వాలిపుత్రుడు, ప్రతాపవంతుడు, బలవంతుడు అయిన అంగదుడు ఆ విధముగా శరీరమునం దంతటా దెబ్బలు తగలగా వాని భయంకరమైన ధనస్సును, రథమును, బాణాలను బలముచేత నశింపచేసెను. 7

మూ. శోణితాక్షస్తతః క్షిప్రమసిచర్మ సమాదదే,
ఉత్పపాత తదా క్రుద్ధో వేగవానవిచారయన్. 8

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శోణితాక్షః=శోణితాక్షుడు, క్షిప్రమ్=శీఘ్రముగా, అసిచర్మ=కత్తి, డాలూ, సమాదదే=గ్రహించెను. తదా=అప్పుడు, క్రుద్ధః=కోపించినవాడై, వేగవాన్=వేగవంతుడై, అవిచారయన్=ఆలోచించనివాడై, ఉత్పపాత=ఎగిరెను.

తా. పిమ్మట శోణితాక్షుడు కోపించి, మరేమీ ఆలోచించిక శీఘ్రముగా కత్తి, డాలూ, తీసికొని, వేగముగా పైకి ఎగిరెను. 8

మూ. తం క్షిప్రతరమాప్లుత్య పరామృశ్యాఙ్గదో బలీ,
కరేణ తస్య తం ఖడ్గం సమాచ్ఛిద్య ననాద చ. 9

ప్ర. అ. బలీ=బలము గల, అఙ్గదః=అంగదుడు, క్షిప్రతరమ్=ఇంకనూ వేగముగా, ఆప్లుత్య= పైకి ఎగిరి, తమ్=వానిని, పరామృశ్య=పట్టుకొని, కరేణ= చేతితో, తస్య=వానియొక్క, ఖడ్గమ్=ఖడ్గమును, ఆచ్ఛిద్య= లాగికొని, ననాద చ=ధ్వనిచేసెను.

తా. బలశాలియైన అంగదుడు అంతకంటె వేగముగా పైకి ఎగిరి, వానిని పట్టుకొని తన చేతితో ఆతని ఖడ్గమును లాగికొని సింహనాదము చేసెను. 9

మూ. తస్యాంసఫలకే ఖడ్గం నిచఖాన తతోఽఙ్గదః,
యజ్ఞోపవీతవచ్చైనం చిచ్ఛేద కపికుఞ్జరః. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అఙ్గదః=అంగదుడు, తస్య=వానియొక్క, అంసఫలకే=ఫలకమువంటి బుజమునందు, ఖడ్గమ్=ఖడ్గమును, నిచఖాన=పాతెను. కపికుఞ్జరః=ఆ వానరశ్రేష్ఠుడు, ఏనమ్=వీనిని, యజ్ఞోపవీతవత్= యజ్ఞోపవీతము వలె, చిచ్ఛేద=ఛేదించెను.

తా. పిమ్మట వానరశ్రేష్ఠుడైన అంగదుడు ఆ రాక్షసుని ఫలకము వంటి బుజము మీద ఖడ్గమును లోతుగా నాటి జందెము పెట్టున ఆతనిని నరికివేసెను. 10

మూ. తం ప్రగృహ్య మహాఖడ్గం వినద్య చ పునఃపునః,
వాలిపుత్రోఽభిదుద్రావ రణశీర్షం పరానరీన్. 11

ప్ర. అ. వాలిపుత్రః=అంగదుడు, తం మహాఖడ్గమ్=ఆ పెద్ద ఖడ్గమును, ప్రగృహ్య=గ్రహించి, పునఃపునఃమాటిమాటికి, వినద్య చ=ధ్వనిచేసి, పరాన్=ఇతరులైన, అరీన్=శత్రువులను గూర్చి, రణశీర్షమ్=యుద్ధాగ్రప్రదేశమును గూర్చి, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. అంగదుడు ఆ ఖడ్గమును తీసికొని, మాటిమాటికి గర్జించుచు ఆ యుద్ధరంగమునందు మిగిలిన శత్రువులున్న వైపు శీఘ్రముగా వెళ్లెను. 11

మూ. ప్రజఙ్ఘసహితో వీరో యూపాక్షస్తు తతో బలీ,
రథేనాభియయౌ క్రుద్ధో వాలిపుత్రం మహాబలమ్. 12

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, వీరఃవీరుడు, బలీబలశాలీ అయిన, యూపాక్షస్తుయూపాక్షుడైతే, ప్రజఙ్ఘసహితఃప్రజంఘునితో కూడినవాడై, క్రుద్ధఃకోపగించినవాడై, మహాబలమ్గొప్ప బలము గల, వాలిపుత్రమ్అంగదుని గూర్చి, రథేనరథముచేత, అభియయౌఎదురుగా వెళ్లెను.

తా. పిమ్మట వీరుడూ బలవంతుడూ అయిన యూపాక్షుడు కోపించి, ప్రజంఘునితో కలిసి రథము మీద, మహాబలశాలియైన అంగదుని ఎదిరించుటకై వెళ్లెను. 12

మూ. ఆయసీం తు గదాం గృహ్య స వీరః కనకాఙ్గదః,
శోణితాక్షఃసమాశ్వస్య తమేవానుపపాత హ. 13

ప్ర. అ. వీరఃవీరుడు, కనకాఙ్గదఃబంగారు బాహుపురులు గలవాడు అయిన, సఃఆ, శోణితాఃశోణితాక్షుడు, సమాశ్వస్యతెప్పిరిల్లి, ఆయసీమ్ఇనుపదైన, గదామ్గదను, గృహ్యగ్రహించి, ,తమేవఆ అంగదుని గూర్చియే, అనుపపాత హశీఘ్రముగా వెళ్ళెను.

తా. బంగారు బాహుపురులను ధరించిన వీరుడైన ఆ శోణితాక్షుడు మూర్ఛనుండి తేరికొని, ఇనుపగద గ్రహించి ఆ అంగదునిమీదకే శీఘ్రముగా వెళ్లెను. 13

మూ. ప్రజఙ్ఘస్తు మహావీరో యూపాక్షసహితో బలీ,
గదయాభియయౌ క్రుద్ధో వాలిపుత్రం మహాబలమ్. 14

ప్ర. అ. బలీ=బలముగల, మహావీరః=గొప్ప వీరుడైన, ప్రజఙ్ఘః తు=ప్రజంఘుడైతే, యూపాక్షసహితః=యూపాక్షునితో కూడినవాడై, క్రుద్ధః=కోపించినవాడై, మహాబలమ్=గొప్ప బలము గల, వాలిపుత్రమ్=అంగదుణ్ణి గూర్చి, గదయా=గదతో, అభియయౌ=వెళ్లెను.

తా. మహావీరుడు, బలవంతుడు అయిన ప్రజంఘుడు కోపించి, గద ధరించి, గొప్ప బలము గల, అంగదునిమీదికి వెళ్లెను. 14

మూ. తయోర్మధ్యే కపిశ్రేష్ఠః శోణితాక్షప్రజఙ్ఘయోః,
విశాఖయోర్మధ్యగతః పూర్ణచన్ద్రో ఇవాబభౌ. 15

ప్ర. అ. తయోః=ఆ, శోణితాక్షప్రజఙ్ఘయోః=శోణితాక్షప్రజంఘులయొక్క, మధ్యే=మధ్యయందు, కపిశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడైన అంగదుడు, విశాఖయోః=విశాఖా నక్షత్రములయొక్క, మధ్యగతః=మధ్యయందున్న, పూర్ణచన్ద్రోః ఇవ=పూర్ణచంద్రుడు వలె, ఆబభౌ=ప్రకాశించెను. (విశాఖానక్షత్రము రెండు చుక్కల నక్షత్రము)

తా. ఆ శోణితాక్ష-ప్రజంఘుల మధ్య నున్న ఆ అంగదుడు విశాఖానక్షత్రముల మధ్య ఉన్న పూర్ణచంద్రుడు వలె ప్రకాశించెను. 15

మూ. అఙ్గదం పరిరక్షన్తౌ మైన్దో ద్వివిద ఏవ చ,
తస్య తస్థతురభ్యాశే పరస్పరదిదృక్షయా. 16

ప్ర. అ. మైన్దః=మైందుడు, ద్వివిదః ఏవ చ=ద్వివిదుడు, అఙ్గదమ్=అంగదుణ్ణి, పరిరక్షన్తౌ=రక్షించుచున్నవారై, పరస్పరదిదృక్షయా=పరస్పరము (తమకు తగిన శత్రువును) చూడవలెనను కోరికతో, తస్య=అంగదునియొక్క, అభ్యాశే=సమీపమునందు, తస్థతుః=నిలచిరి.

తా. మైందద్వివిదులు అంగదుని రక్షించుచు, ఆతని దగ్గరనే ఉండి తమకు యుద్ధానికి తగిన వానికొరకు చూచుచుండిరి. 16

మూ. అభిపేతుర్మహాకాయాః ప్రతియత్తా మహాబలాః,
రాక్షసా వానరాన్ రోషాదసిబాణగదాధరాః. 17

ప్ర. అ. మహాకాయాః=పెద్ద శరీరములు గల, మహాబలాః=గొప్ప బలము గల, రాక్షసాః=రాక్షసులు, ప్రతియత్తాః=సన్నద్ధులై, అసిబాణగదాధరాః=ఖడ్గములను బాణములను గదలను ధరించినవారై, రోషాత్=కోపమువలన, వానరాన్=వానరులను గూర్చి, అభిపేతుః=శీఘ్రముగా వెళ్లిరి.

తా. పెద్ద శరీరములు, గొప్ప బలము గల రాక్షసులు ఖడ్గములను, బాణములను, గదలను ధరించి, సన్నద్ధులై కోపముతో వానరులను ఎదిరించిరి.

మూ. త్రయాణాం వానరేన్ద్రాణాం త్రిభీ రాక్షసపుంగవైః,
సంసక్తానాం మహద్యుద్ధమభవద్రోమహర్షణమ్. 18

ప్ర. అ. త్రిభిః=ముగ్గురు, రాక్షసపుంగవైః=రాక్షసశ్రేష్ఠులతో, సంసక్తానామ్=తలబడిన, త్రయాణామ్= ముగ్గురు, వానరేన్ద్రాణామ్=వానరనాయకులకు, రోమహర్షణమ్=రోమాంచమును కలిగించు, మహత్=గొప్ప, యుద్ధమ్=యుద్ధము, అభవత్=ఆయెను.

తా. ఆ ముగ్గురు రాక్షసవీరులతో తలబడిన ఆ ముగ్గురు వానరవీరులకు రోమాంచమును కలిగించు భయంకరమైన యుద్ధము జరిగెను. 18

మూ. తే తు వృక్షాన్ సమాదాయ సంప్రచిక్షిపురాహవే,
ఖడ్గేన ప్రతిచిక్షేప తాన్ ప్రజఙ్ఘో మహాబలః. 19

ప్ర. అ. ఆహవే=యుద్ధమునందు, తే=ఆ వానరులు, వృక్షాన్=వృక్షము లను, సమాదాయ=గ్రహించి, సంప్రచిక్షిపుః=విసిరిరి. మహాబలః=గొప్ప బలము గల, ప్రజఙ్ఘుః=ప్రజంఘుడు, ఖడ్గేన=ఖడ్గముచేత, తాన్=వాటిని, ప్రతిచిక్షేప=తెగగొట్టెను.

తా. యుద్ధములో ఆ వానరులు వృక్షములను గ్రహించి వాటిని విసరగా మహాబలవంతుడైన ప్రజంఘుడు వాటిని ఖడ్గముచేత ఛేదించెను. 19

మూ. రథానశ్వాన్ ద్రుమాన్ శైలాన్ ప్రతిచిక్షిపురాహవే,
శరౌఘైః ప్రతిచిచ్ఛేద తాన్యూపాక్షో మహాబలః. 20

ప్ర. అ. ఆహవే=యుద్ధమునందు, రథాన్=రథములను గూర్చి, అశ్వాన్=అశ్వములను గూర్చి, ద్రుమాన్= వృక్షములను, శైలాన్=పర్వతములను, ప్రతిచిక్షిపుః=విసిరిరి. మహాబలః=గొప్ప బలము గల, యూపాక్షః=యూపాక్షుడు, తాన్=వాటిని, శరౌఘైః=బాణసముదాయములచేత, చిచ్ఛేద=ఛేదించెను.

తా. యుద్ధములో ఆ వానరులు రథములమీదికి గుఱ్ఱములమీదికి వృక్షములను, పర్వతములను విసరగా మహాబలశాలియైన యూపాక్షుడు వాటిని బాణసముదాయములచేత ఛేదించెను. 20

మూ. స్పృష్టాన్ ద్విదమైన్ద్రాభ్యాం ద్రుమానుత్పాట్య వీర్యవాన్,
బభఞ్జ గదయా మధ్యే శోణితాక్షః ప్రతాపవాన్. 21

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడు, ప్రతాపవాన్=ప్రతాపవం

తుడు అయిన, శోణితాక్షఃశోణితాక్షుడు, ద్వివిదమైన్దాభ్యామ్=ద్వివిదమైందులచేత, ఉత్పాట్య=పెకలించి, సృష్టాన్=విడువబడిన, ద్రుమాన్=వృక్షములను, గదయా=గదచేత, మధ్యే=మధ్యయందు, బభఞ్జ=విరచెను.

తా. ద్వివిదమైందులు పెకలించి విడచిన వృక్షములను పరాక్రమవంతుడు, ప్రతాపవంతుడూ అయిన శోణితాక్షుడు గదచేత మధ్యయందే విరచివేసెను. 21

మూ. ఉద్యమ్య విపులం ఖడ్గం పరమర్మవిదారణమ్,
ప్రజఙ్ఘో వాలిపుత్రాయ అభిదుద్రావ వేగితఃః. 22

ప్ర. అ. ప్రజఙ్ఘఃప్రజంఘుడు, పరమర్మవిదారణమ్=శత్రువుల మర్మస్థానములను చీల్చివేయు, విపులమ్= పెద్దదైన, ఖడ్గమ్=ఖడ్గమును, ఉద్యమ్య=ఎత్తి, వేగితఃవేగవంతుడై, వాలిపుత్రాయ=అంగదునికొరకు, అభిదుద్రావ=ఎదురుగా పరుగెత్తెను.

తా. ప్రజంఘుడు శత్రువుల మర్మస్థానములను చీల్చివేసే పెద్ద ఖడ్గమును ఎత్తి అంగదునిమీదకు వేగముగా వెళ్లెను. 22

మూ. తమభ్యాశగతం దృష్ట్వా వానరేన్ద్రో మహాబలఃః,
ఆజఘానాశ్వకర్ణేన ద్రుమేణాతిబలస్తదా. 23

ప్ర. అ. తదా=అప్పుడు, మహాబలఃగొప్ప బలము గల, అతిబలఃఅందరినీ మించిన బలము గల, వానరేన్ద్రఃవానరనాయకుడు, అభ్యాశగతమ్=దగ్గరగా వచ్చిన, తమ్=వానిని, దృష్ట్వా=చూచి, అశ్వకర్ణేన=అశ్వకర్ణ మను, ద్రుమేణ=వృక్షముచేత, ఆజఘాన=కొట్టెను.

తా. అప్పుడు అందరినీ మించిన బలము గల ఆ అంగదుడు దగ్గరగా వచ్చిన ఆ ప్రజంఘుణ్ణి మద్దిచెట్టుతో కొట్టెను. 23

మూ. బాహుం చాస్య సనిస్త్రింశమాజఘాన స ముష్టినా,
వాలిపుత్రస్య ఘాతేన స పపాత క్షితావసిఃః. 24

ప్ర. అ. సఃఅతడు, అస్య=వీనియొక్క, సనిస్త్రింశమ్=ఖడ్గముతో కూడిన, బాహుమ్=బాహువును, ముష్టినా=పిడికిలిచేత, ఆజఘాన=కొట్టెను. వాలిపుత్రస్య=అంగదునియొక్క, ఘాతేన=దెబ్బచేత, సఃఅసిఃఆ ఖడ్గము, క్షితౌ=నేలమీద, పపాత=పడెను.

తా. అంగదుడు కత్తి పట్టిన ప్రజంఘుని చేతిని పిడికిలితో కొట్టగా ఆ దెబ్బకు ఖడ్గము నేలమీద పడెను. 24

మూ. తం దృష్ట్వా పతితం భూమౌ ఖడ్గం ముసలసంనిభమ్,
ముష్టిం సంవర్తయామాస వజ్రకల్పం మహాబలః. 25

ప్ర. అ. భూమౌ=నేలమీద, పతితమ్=పడిన, ముసలసంనిభమ్=ముసల ముతో సమానమైన, తం ఖడ్గమ్=ఆ ఖడ్గమును, దృష్ట్వా=చూచి, మహాబలః=గొప్ప బలము గల ప్రజంఘుడు, వజ్రకల్పమ్= వజ్రమువంటి, ముష్టిమ్=పిడికిలిని, సంవర్తయామాస=బిగించెను.

తా. ముసలము వంటి ఆ ఖడ్గము నేలమీద పడిపోవుట చూచి గొప్ప బలము గల ఆ ప్రజంఘుడు వజ్రాయుధము వంటి పిడికిలిని బిగించెను.

మూ. స లలాటే మహావీర్యమఙ్గదం వానరర్షభమ్,
ఆజఘాన మహాతేజాః స ముహూర్తం చచాల హ. 26

ప్ర. అ. మహాతేజాఃగొప్ప తేజస్సు గల, సఃఅతడు, మహావీర్యమ్=గొప్ప పరాక్రమము గల, వానరర్షభమ్=వానరశ్రేష్ఠుడైన, అఙ్గదమ్=అంగదుణ్ణి, లలాటే=లలాటమునందు, ఆజఘాన=కొట్టెను. సఃఅతడు, ముహూర్తమ్=ముహూర్తకాలమును, చచాల హ=చలించెను.

తా. మహాతేజస్సు గల ఆ ప్రజంఘుడు, గొప్ప పరాక్రమము గల వానరశ్రేష్ఠుడైన ఆ అంగదుని లలాటముమీద కొట్టగా అతడు క్షణకాలము చలించిపోయెను.

మూ. స సంజ్ఞాం ప్రాప్య తేజస్వీ వాలిపుత్రః ప్రతాపవాన్,
ప్రజఙ్ఘస్య శిరః కాయాత్పాతయామాస ముష్టినా. 27

ప్ర. అ. తేజస్వీ=తేజస్సు గల, ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, సఃఆ, వాలిపుత్రఃఅంగదుడు, సంజ్ఞామ్=సంజ్ఞను, ప్రాప్య=పొంది, ముష్టినా=పిడికిలి చేత, ప్రజఙ్ఘస్య=ప్రజంఘునియొక్క, శిరఃశిరస్సును, కాయాత్=శరీరమునుండి, పాతయామాస=పడగొట్టెను.

తా. తేజఃశాలీ, ప్రతాపవంతుడూ అయిన ఆ అంగదుడు సంజ్ఞ పొంది పిడికిలితో కొట్టి ప్రజంఘుని తలను దేహమునుండి క్రిందికి పడగొట్టెను.

మూ. స యూపాక్షోఽశ్రుపూర్ణాక్షః పితృవ్యే నిహతే రణే,
అవరుహ్య రథాన్ క్షిప్రం క్షీణేషుః ఖడ్గమాదదే. 28

ప్ర. అ. రణే=యుద్ధమునందు, పితృవ్యే=పినతండ్రి, నిహతే=చంపబడినవాడగుచుండగా, సఃఆ, యూపాక్షఃయూపాక్షుడు, అశ్రుపూర్ణాక్షఃకన్నీళ్ళతో నిండిన నేత్రములు కలవాడై, క్షీణేషుఃక్షీణించిన బాణములు కలవాడై, క్షిప్రమ్=శీఘ్రముగా,

రథాత్=రథమునుండి, అవరుహ్య=దిగి, ఖడ్గమ్=ఖడ్గమును, ఆదదే=గ్రహించెను.

తా. యుద్ధములో పినతండ్రి మరణించుటచే కండ్లలో కన్నీళ్ళు నిండిన యూపాక్షుడు బాణములు అయిపోవుటచే ఖడ్గమును గ్రహించి వెంటనే రథమునుండి దిగెను. 28

మూ. తమాపతన్తం సంప్రేక్ష్య యూపాక్షం ద్వివిదస్త్వరన్,
ఆజఘానోరసి క్రుద్ధో జగ్రాహ చ బలాద్బలీ. 29

ప్ర. అ. ద్వివిదః=ద్వివిదుడు, త్వరన్=తొందరపడుచు, ఆపతన్తమ్=శీఘ్రముగా వచ్చుచున్న, తం యూపాక్షమ్= ఆ యూపాక్షుణ్ణి, సంప్రేక్ష్య=చూచి, క్రుద్ధః=కోపించినవాడై, ఉరసి=వక్షఃస్థలముమీద, ఆజఘాన=కొట్టెను. బలీ=బలవంతుడైన అతడు, బలాత్=బలమువలన, జగ్రాహ=గ్రహించెను.

తా. మీదికి పరుగెత్తి వచ్చుచున్న ఆ యూపాక్షుణ్ణి చూచి బలవంతుడైన ద్వివిదుడు తొందరపడుచు వానిని వక్షఃస్థలముమీద కొట్టి కోపముతో ఆతనిని బలాత్కారముగా పట్టుకొనెను. 29

మూ. గృహీతం భ్రాతరం దృష్ట్వా శోణితాక్షో మహాబలమ్,
ఆజఘాన మహాతేజా వక్షసి ద్వివిదం తతః. 30

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, శోణితాక్షఃశోణితాక్షుడు, మహాబలమ్=గొప్ప బలము గల, భ్రాతరమ్=సోదరుణ్ణి, గృహీతమ్=గ్రహింపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, ద్వివిదమ్=ద్వివిదుణ్ణి, వక్షసి=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. మహాబలవంతుడైన తన సోదరుణ్ణి ద్వివిదుడు పట్టుకొనుట చూచి మహాతేజఃశాలియైన శోణితాక్షుడు ఆ ద్వివిదుణ్ణి వక్షఃస్థలముమీద కొట్టెను. 30

మూ. స తతోఽభిహతస్తేన చచాల చ మహాబలః,
ఉద్యతాం చ పునస్తస్య జహార ద్వివిదో గదామ్. 31

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తేన=వానిచేత, అభిహతఃకొట్టబడిన, మహాబలఃగొప్ప బలము గల, సఃద్వివిదుడు, చచాల=చలించెను. పునఃమరల, ఉద్యతామ్=ఎత్తబడిన, తస్య=వానియొక్క, గదామ్=గదను, జహార=హరించెను.

తా. ఆ శోణితాక్షుడు ఆ విధముగా కొట్టగా మహాబలవంతుడైన ఆ ద్వివిదుడు తూలిపోయెను. మరల ఆతడు గదను ఎత్తగా దానిని లాగికొనెను.

మూ. ఏతస్మిన్నన్తరే మైన్దో ద్వివిదాభ్యాశమాగమత్,
యూపాక్షం తాడమామాస తలేనోరసి వీర్యవాన్. 32

ప్ర. అ. ఏతస్మిన్ అన్తరే=ఈ మధ్యకాలములో, మైన్దః=మైందుడు, ద్వివిదాభ్యాశమ్=ద్వివిదుని సమీపమును గూర్చి, ఆగమత్=వచ్చెను. వీర్యవాన్=పరాక్రమవంతుడైన అతడు, తలేన=అరచేతితో, యూపాక్షమ్=యూపాక్ష్ణి, ఉరసి=వక్షఃస్థలమునుందు, తాడయామాస=కొట్టెను.

తా. ఇంతలో పరాక్రమశాలియైన మైందుడు ద్వివిదుని దగ్గరకు వచ్చి అరచేతితో యూపాక్ష్ణి వక్షఃస్థలమునీద కొట్టెను. 32

మూ. తౌ శోణితాక్షయూపాక్షౌ ప్లవంగాభ్యాం తరస్వినౌ,
చక్రతుః సమరే తీవ్రమాకర్షోత్పాటనం భృశమ్. 33

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, తౌ=ఆ, తరస్వినౌ=వేగము గల, శోణితాక్షయూపాక్షౌ=శోణితాక్షయూపాక్ష్ణులు, ప్లవంగాభ్యామ్=వానరులతో, భృశమ్=మిక్కిలి, తీవ్రమ్=తీవ్రమైన, ఆకర్షోత్పాటనమ్=లాగుటను, చీల్చుటను, చక్రతుః=చేసిరి.

తా. వేగవంతులైన ఆ శోణితాక్షయూపాక్షులు యుద్ధమునందు ఆ మైందద్వివిదులతో చాల తీవ్రమైన లాగుటను చీల్చుటను చేసిరి. 33

మూ. ద్వివిదః శోణితాక్షం తు విదదార నఖైర్ముఖే,
నిష్పిపేష చ వీర్యేణ క్షితావావిధ్య వీర్యవాన్. 34

ప్ర. అ.వీర్యవాన్=పరాక్రమము గల, ద్వివిదః=ద్వివిదుడు, నఖైః=గోళ్ళతో, శోణితాక్షమ్=శోణితాక్ష్ణి, ముఖే=ముఖమునందు, విదదార=చీల్చెను. వీర్యేణ=పరాక్రమముచేత, క్షితౌ=నేలమీద, ఆవిధ్య=పడవేసి,నిష్పిపేష చ=నలగగొట్టెను.

తా. పరాక్రమవంతుడైన ద్వివిదుడు శోణితాక్షుని ముఖమును గోళ్ళతో చీల్చి ఆతనిని నేలమీద పడేసి నలగగొట్టెను. 34

మూ. యూపాక్షమభిసంక్రుద్ధో మైన్దో వానరపుంగవః,
పీడయామాస బాహుభ్యాం పపాత స హతః క్షితౌ. 35

ప్ర. అ. వానరపుంగవః=వానరశ్రేష్ఠుడైన, మైన్దః=మైందుడు, అభిసంక్రుద్ధః=కోపించినవాడై, యూపాక్షమ్= యూపాక్ష్ణి, బాహుభ్యామ్=బాహువులచేత, పీడయామాస=పీడించెను. సః=అతడు, హతః=చంపబడినవాడై, క్షితౌ=నేలమీద, పపాత=పడెను.

తా. వానరశ్రేష్ఠుడైన మైందుడు కోపముతో యూపాక్షుణ్ణి బాహువులతో పట్టి గట్టిగా నొక్కివేయగా అతడు చచ్చి నేలమీద పడిపోయెను. 35

మూ. హతప్రవీరా వ్యథితా రాక్షసేన్ద్రచమూస్తదా,
జగామాభిముఖీ సా తు కుమ్భకర్ణాత్మజో యతః. 36

ప్ర. అ. తదా=అప్పుడు, హతప్రవీరా=చంపబడిన మహావీరులు గల, సా=ఆ, రాక్షసేన్ద్రచమూఃరావణుని సేన, వ్యథితా=వ్యథ చెందినదై, కుమ్భకర్ణాత్మజఃకుంభకర్ణుని కుమారుడు, యతఃఏ వైపున ఉన్నాడో ఆ వైపునకు, అభిముఖీ=అభిముఖమైనదై, జగామ=వెళ్లెను.

తా. అప్పుడు మహావీరులు చచ్చి నేలమీద పడిపోవుటచే వ్యథ చెందిన రాక్షససేన కుంభకర్ణుని కుమారుడు, కుంభు డున్న వైపు వెళ్లెను. 36

మూ. ఆపతన్తీం చ వేగేన కుమ్భస్తాం సాన్త్వయచ్చమూమ్,
అథోత్కృష్టం మహావీర్యోర్లబ్ధలక్షైః ప్లవంగమైః. 37
నిపాతితమహావీరాం దృష్ట్వా రక్షశ్చమూం తదా,
కుమ్భః ప్రచక్రే తేజస్వీ రణే కర్మ సుదుష్కరమ్. 38

ప్ర. అ. కుమ్భఃకుంభుడు, వేగేన=వేగముతో, ఆపతన్తీమ్=వచ్చుచున్న, తాం చమూమ్=ఆ సేనను, సాన్త్వయత్=ఓదార్చెను. అథ=అటు పిమ్మట, తేజస్వీ=తేజస్సు గల, కుమ్భఃకుంభుడు, మహావీర్యైఃగొప్ప పరాక్రమము గల, లబ్ధలక్షైఃపొందబడిన లక్ష్యము గల, ప్లవంగమైఃవానరులచేత, నిపాతితమహావీరామ్=పడగొట్టబడిన మహావీరులు గల, రక్షశ్చమూమ్=రాక్షససేనను, దృష్ట్వా=చూచి, తదా=అప్పుడు, రణే=యుద్ధమునందు, సుదుష్కరమ్=చేయుటకు శక్యము కాని, ఉత్కృష్టమ్=గొప్ప, కర్మ=పనిని, చక్రే=చేసెను.

తా. కుంభుడు తన వైపు శీఘ్రముగా వచ్చుచున్న ఆ సైన్యమునకు ధైర్యము చెప్పెను. పిమ్మట తేజఃశాలియైన కుంభుడు వానరులచేత చంపబడిన మహావీరులు గల ఆ రాక్షససైన్యమును చూచి యుద్ధమునందు ఇతరు లెవ్వరూ చేయజాలని గొప్ప పని చేసెను. 37, 38

మూ. స ధనుర్ధన్వినాం శ్రేష్ఠః ప్రగృహ్య సుసమాహితః,
ముమోచాశీవిషప్రఖ్యాన్ శరాన్ దేహవిదారణాన్. 39

ప్ర. అ. ధన్వినామ్=ధనుర్ధరులలో, శ్రేష్ఠఃశ్రేష్ఠుడైన, సఃఅతడు, ధనుఃధనస్సును, ప్రగృహ్య= గ్రహించి, సుసమాహితఃచాల సావధానచిత్తుడై, ఆశీవిషప్రఖ్యాన్=సర్పముల వంటి, దేహవిదారణాన్=దేహములను చీల్చివేయు,

శరాన్=బాణములను, ముమోచ=విడచెను.

తా. ధనుర్ధరులలో శ్రేష్ఠుడైన ఆ కుంభుడు ధనస్సు గ్రహించి, చాల సావధానచిత్తుడై దేహములను చీల్చివేయు, సర్పముల వంటి బాణములను విడచెను. 39

మూ. తస్య తచ్ఛుశుభే భూయః సశరం ధనురుత్తమమ్,
విద్యుద్వైరావతార్చిష్మద్ద్వితీయేన్ద్రధనుర్యథా. 40

ప్ర. అ. సశరమ్=శరముతో కూడిన, ఉత్తమమ్=ఉత్తమమైన, తస్య=అ తనియొక్క, తత్=ఆ, ధనుః=ధనస్సు, విద్యుద్వైరావతార్చిష్మత్=మెరుపుయొక్క, ఋజువైన ఇంద్రధనుస్సుయొక్క (ఋజువైన ఇంద్రధనుస్సుకు ఐరావత మని పేరు) కాంతి గల, ద్వితీయేన్ద్రధనుః యథా=రెండవ ఇంద్రధనుస్సు వలె, భూయః=అధికముగా, శుశుభే=ప్రకాశించెను.

తా. బాణము సంధించిన ఆతని ఉత్తమమైన ధనస్సు, మెరుపు కాంతితోను, వక్రము కాని ధనస్సు కాంతితోను కూడిన రెండవ ఇంద్రధనస్సు వలె ప్రకాశించెను. 40

మూ. ఆకర్ణకృష్ట ముక్తేన జఘాన ద్వివిదం తదా,
తేన హాటకపుఙ్ఖేన పత్రిణా పత్రవాససా. 41

ప్ర. అ. తదా=అప్పుడు, ఆకర్ణకృష్టముక్తేన=చెవివరకు లాగబడి విడవబడిన, హాటకపుఙ్ఖేన=బంగారు పొన్ను గల, పత్రవాససా=పత్రములు వస్త్రముగా గల, తేన=ఆ, పత్రిణా=బాణముచేత, ద్వివిదమ్=ద్వివిదుణ్ణి, జఘాన=కొట్టెను.

తా. అప్పుడు ఆతడు బంగారు పొన్ను గల, రెక్కలు కట్టిన బాణమును చెవివరకు లాగి విడచి ద్వివిదుణ్ణి కొట్టెను. 41

మూ. సహసాభిహతస్తేన విప్రముక్తపదః స్ఫురన్,
నిపపాత త్రికూటాభో విహ్వాలన్ ప్లవగోత్తమః. 42

ప్ర. అ. తేన=ఆ బాణముచేత, సహసా=హటాత్తుగా, అభిహతః=కొట్టబడిన, త్రికూటాభః=త్రికూటపర్వతమువంటి కాంతి గల, ప్లవగోత్తమః=ఆ వానరశ్రేష్ఠుడు, విహ్వాలన్=వ్యాకులుడు అగుచు, విప్రముక్తపదః=విడవబడిన పాదన్యాసములు కలవాడై, స్ఫురన్=కదలుచు, నిపపాత=పడిపోయెను.

తా. హటాత్తుగా ఆ బాణము దెబ్బ తినిన ఆ వానరశ్రేష్ఠుడు అడుగులు తడబడగా కదలిపోయి, వ్యాకులుడై త్రికూటపర్వతము వలె పడిపోయెను. 42

మూ. మైన్దస్తు భ్రాతరం తత్ర భగ్నం దృష్ట్వా మహాహవే,
అభిదుద్రావ వేగేన ప్రగృహ్య విపులాం శిలామ్. 43

ప్ర. అ. మైన్దః తు=మైందుడైతే, తత్ర=అక్కడ, మహాహవే=మహా యుద్ధమునందు, భగ్నమ్=పరాజితుడైన, భ్రాతరమ్=సోదరుణ్ణి, దృష్ట్వా=చూచి, విపులామ్=పెద్దదైన, శిలామ్=శిలను, ప్రగృహ్య=గ్రహించి, వేగేన= వేగముతో, అభిదుద్రావ=రాక్షసునకు ఎదురుగా వెళ్ళెను.

తా. ఆ మహాయుద్ధమునందు పడిపోయిన తన సోదరుణ్ణి చూచి మైందుడు పెద్ద శిలను తీసికొని వేగముగా ఆ రాక్షసుని ఎదిరించుటకై వెళ్లెను. 43

మూ. తాం శిలాం తు ప్రచిక్షేప రాక్షసాయ మహాబలః,
బిభేద తాం శిలాం కుమ్భః ప్రసన్నైః పఞ్చభిః శరైః. 44

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల మైందుడు, తామ్=ఆ, శిలామ్=శిలను, రాక్షసాయ=రాక్షసునికొరకు, ప్రచిక్షేప=విసరెను. కుమ్భః=కుంభుడు, ప్రసన్నైః=ప్రకాశించుచున్న, పఞ్చభిః=ఐదు, శరైః=బాణములచేత, తాం శిలామ్=ఆ శిలను, బిభేద=బ్రద్దలు కొట్టెను.

తా. గొప్ప బలము గల ఆ మైందుడు ఆ శిలను రాక్షసునిపై ప్రయోగించగా ఆతడు దానిని మెరయుచున్న ఐదు బాణాలచేత ముక్కలు చేసెను. 44

మూ. సంధాయ చాన్యం సుముఖం శరమాశీవిషోపమమ్,
ఆజఘాన మహాతేజా వక్షసి ద్వివిదాగ్రజమ్. 45

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల ఆ కుంభుడు, సుముఖమ్=మంచి అగ్రభాగము గల, ఆశీవిషోపమమ్=సర్పముతో సమానమైన, అన్యమ్=మరియొక, శరమ్=బాణమును, సంధాయ=సంధించి, ద్వివిదాగ్రజమ్=ద్వివిదుని అన్నగారైన ఆ మైందుణ్ణి, వక్షసి=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. మహాతేజఃశాలియైన కుంభుడు మంచి అగ్రభాగము గల సర్పము వంటి మరియొక బాణమును సంధించి మైందుని వక్షఃస్థలముమీద కొట్టెను.

మూ. స తు తేన ప్రహారేణ మైన్దో వానరయూథపః,
మర్మణ్యభిహతస్తేన పపాత భువి మూర్ఛితః. 46

ప్ర. అ. వానరయూథపః=వానరసేనానాయకుడైన, సః మైన్దః=ఆ మైందుడు, తేన=ఆ, ప్రహారేణ=దెబ్బచేత, తేన=ఆ కుంభునిచేత, మర్మణి=మ

ర్మస్థానమునందు, అభిహతః=కొట్టబడినవాడై, మూర్ఛితః=మూర్ఛితుడై, భువి=నేలమీద, పపాత=పడెను.

తా. కుంభుని బాణము దెబ్బ మర్మస్థానమునందు తగులుటచేత వానరసేనానాయకుడైన ఆ మైందుడు మూర్ఛ చెంది నేలమీద పడిపోయెను.

మూ. అఙ్గదో మాతులౌ దృష్ట్వా మథితౌ తు మహాబలౌ,
అభిదుద్రావ వేగేన కుమ్భముద్యతకార్ముకమ్. 47

ప్ర. అ. అఙ్గదః=అంగదుడు, మథితౌ=పీడింపబడిన, మహాబలౌ=గొప్ప బల ముగల, మాతులౌ=మేనమామలను, దృష్ట్వా=చూచి, ఉద్యతకార్ముకమ్=ఎత్తబడిన ధనస్సు గల, కుమ్భమ్=కుంభుణ్ణి గూర్చి, వేగేన=వేగముతో, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. మహాబలశాలులైన తన మేనమామ లిద్దరూ పడిపోవుట చూచి అంగదుడు ధనస్సు పట్టి ఉన్న కుంభుని ఎదిరించుటకై శీఘ్రముగా వెళ్లెను. 47

మూ. తమాపతన్తం వివ్యాధ కుమ్భః పఞ్చభిరాయసైః,
త్రిభిశ్చాన్యైః శితైర్బాణైర్మాతఙ్గమివ తోమరైః. 48

ప్ర. అ. కుమ్భఃకుంభుడు, ఆపతన్తమ్=శీఘ్రముగా వచ్చుచున్న, తమ్=ఆ అంగదుణ్ణి, పఞ్చభిఃఐదు, ఆయసైఃఇనుప బాణములచేతను, శితైఃవాడియైన, అన్యైఃఇతరములైన, త్రిభిఃబాణైఃమూడు బాణములచేతను, తోమరైఃతోమరములచేత, మాతఙ్గమివఏనుగును వలె, వివ్యాధకొట్టెను.

తా. కుంభుడు ఐదు ఇనుప బాణాలతోను, వాడియైన మరి మూడు బాణాలతోను, తనమీదికి వచ్చి పడుచున్న ఆ అంగదుణ్ణి ఏనుగును తోమరములతో కొట్టినట్లు కొట్టెను. 48

మూ. సోఽఙ్గదం బహుభిర్బాణైః కుమ్భో వివ్యాధ వీర్యవాన్,
అకుణ్ఠధారైర్నిశితైస్తీక్ష్ణైః కనకభూషణైః. 49

ప్ర. అ. సఃఆ, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, కుమ్భఃకుంభుడు, అకుణ్ఠధారైఃమొనబోని అంచులుగల, నిశితైఃవాడియైన, తీక్ష్ణైఃబాధకలిగించు (ఇనుపవైన), బహుభిఃఅనేకమైన, కనకభూషణైఃబంగారు అలంకారములు గల, బాణైఃబాణములచేత, అఙ్గదమ్=అంగదుణ్ణి, వివ్యాధకొట్టెను.

తా. పరాక్రమవంతుడైన ఆ కుంభుడు, మొరబోని అంచులు గల, వాడియైన, బంగారు అలంకారములు గల అనేకమైన ఇనుప బాణములచేత అంగదుణ్ణి కొట్టెను. 49

మూ. అఙ్గదః ప్రతివిష్టాఙ్గో వాలిపుత్రో న కమ్పతే,
శిలాపాదపవర్షాణి తస్య మూర్ధ్ని ననర్ష హ. 50

ప్ర. అ. ప్రతివిష్టాఙ్గః=కొట్టబడిన శరీరము గల, వాలిపుత్రః=వాలికు మారుడైన, అఙ్గదః=అంగదుడు, న కమ్పతే=చలించలేదు. తస్య=వానియొక్క, మూర్ధ్ని=శిరస్సుమీద, శిలాపాదపవర్షాణి=రాళ్ళయొక్క, వృక్షములయొక్క వర్ష ములను, ననర్ష హ=వర్షించెను.

తా. ఆ విధముగా శరీరమునందు కొట్టబడిన వాలిపుత్రుడైన అంగదుడు ఏమాత్రము చలించక ఆ కుంభుని శిరస్సుమీద శిలలను, వృక్షములను వర్షించెను. 50

మూ. స ప్రచిచ్ఛేద తాన్ సర్వాన్ బిభేద చ పునః శిలాః,
కుమ్భకర్ణాత్మజః శ్రీమాన్ వాలిపుత్రసమీరితాన్. 51

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, కుమ్భకర్ణాత్మజః=కుంభకర్ణుని కుమారు డైన, సః=ఆ కుంభుడు, వాలిపుత్రసమీరితాన్=అంగదునిచేత విసరబడిన, తాన్=ఆ, సర్వాన్=అన్ని వృక్షములను, ప్రచిచ్ఛేద=ఛేదించెను. శిలాః పునః=శిలలను అయితే, బిభేద చ=బ్రద్దలు కొట్టెను.

తా. శ్రీమంతుడైన ఆ కుంభుడు అంగదుడు ప్రయోగించిన వృక్షములను, ఛేదించి శిలలను బ్రద్దలు కొట్టెను. 51

మూ. ఆపతన్తం చ సంప్రేక్ష్య కుమ్భో వానరయూథపమ్,
భ్రువోర్వివ్యాధ బాణాభ్యాముల్కాభ్యామివ కుఞ్జరమ్. 52

ప్ర. అ. కుమ్భః=ఆ కుంభుడు, ఆపతన్తమ్=వచ్చి మీద పడుచున్న, వానరయూథపమ్=వానరసేనానాయకుడైన అంగదుణ్ణి, సంప్రేక్ష్య=చూచి, ఉల్కా భ్యామ్=కొరవులచేత, కుఞ్జరమ్ ఇవ=ఏనుగును వలె, బాణాభ్యామ్=బాణములచేత, భ్రువోః=కనుబొమ్మలమీద, వివ్యాధ=కొట్టెను.

తా. కుంభుడు తన మీదకు వచ్చుచున్న అంగదుణ్ణి చూచి కొరవులతో ఏనుగును కొట్టినట్లు రెండు బాణములతో ఆతని కనుబొమ్మలమీద కొట్టెను.

మూ. తస్య సుస్రావ రుధిరం పిహితే చాస్య లోచనే,
అఙ్గదః పాణినా నేత్రే పిధాయ రుధిరోక్షితే, 53
పాలమాసన్నమేకేన పరిజగ్రాహ పాణినా.

ప్ర. అ. తస్య=అంగదునియొక్క, రుధిరమ్=రక్తము, సుస్రావ=స్రవించెను. అస్య=వీనియొక్క, లోచనే=నేత్రములు, పిహితే చ=రక్తముచేత కప్పబడిపోయెను.

అజ్గదః=అంగదుడు, రుధిరోక్షితే=రక్తముచేత తడపబడిన, నేత్రే=నేత్రములను, పాణినా=ఒక హస్తముచేత, పిధాయ=కప్పి, ఏకేన=ఒక, పాణినా=హస్తముచేత, ఆసన్నమ్=సమీపమునందున్న, సాలమ్=సాలవృక్షమును, పరిజగ్రాహ=గ్రహించెను.

తా. రక్తము కారుటచేత అంగదుని కళ్ళు కప్పబడిపోయెను. అతడు ఒక చేతితో రక్తముచేత తడిసిన నేత్రములు మూసికొని, మరియొక చేతితో దగ్గరనే ఉన్న సాలవృక్షమును పట్టుకొనెను. 53

మూ. సంపీడ్యోరసి సస్కన్ధమ్ కరేణాభినివేశ్య చ, 54
కిఞ్చిదభ్యవనమ్యైనమున్మమాథ మహారణే.

ప్ర. అ. సస్కన్ధమ్=మానుతో కూడిన ఆ వృక్షమును, ఉరసి=వక్షఃస్థల మునందు, సంపీడ్య=గట్టిగా పట్టి, కరేణ=హస్తముచేత, అభినివేశ్య చ=పట్టుకొని, కిఞ్చిత్=కొంచెము, అభ్యవనమ్య=వంగి, మహారణే=ఆ మహాయుద్ధమునందు, ఏనమ్=దీనిని, ఉన్మమాథ=పెకిలించెను.

తా. ఆ మహాయుద్ధమునందు అంగదుడు మ్రానుతో కూడిన ఆ వృక్షమును వక్షఃస్థలము మీద అదిమిపట్టి, చేతిలోనికి తీసికొని, కొంచెము వంగి దానిని నేలనుండి పెకలించెను. 54

మూ. తమిన్ద్రికేతుప్రతిమం వృక్షం మన్దరసన్నిభమ్, 55
సముత్సృజత వేగేన మిషతాం సర్వరక్షసామ్.

ప్ర. అ. సర్వరక్షసామ్=సమస్తరాక్షసులు, మిషతామ్=చూచుచుండగా, ఇన్ద్రికేతుప్రతిమమ్=ఇంద్రధ్వజముతో సమానమైన, మన్దరసన్నిభమ్=మన్దరప ర్వతముతో సమానమైన, తం వృక్షమ్=ఆ వృక్షమును, వేగేన=వేగముతో, సముత్సృజత=విడచెను.

తా. ఆ రాక్షసులందరూ చూచుచుండగా అంగదుడు ఇంద్రకేతువుతో సమానమైన మందరపర్వతము వంటి వృక్షమును, కుంభునిపై విసరెను. 55

మూ. స చిచ్ఛేద శితైర్బాణైః సప్తభిః కాయభేదనైః, 55
అజ్గదో వివ్యధేఽభీక్ష్ణం స పపాత ముమోహ చ.

ప్ర. అ. సః=ఆ కుంభుడు, కాయభేదనైః=శరీరమును భేదించు, శితైః= వాడియైన, సప్తభిః=ఏడు, బాణైః=బాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను. సః=ఆ, అజ్గదః=అంగదుడు, అభీక్ష్ణమ్=మిక్కిలి, వివ్యధే=వ్యథచెందెను. పపాత=పడిపో యెను. ముమోహ చ=మోహము కూడ చెందెను.

తా. కుంభుడు ఆ వృక్షమును శరీరమును బ్రద్దలు కొట్టు వాడియైన

ఏడు బాణములచేత నరికివేసెను. (చాలకాలమునుండి యుద్ధము చేయుటచే) అంగదుడు మిక్కిలి అలసిపోయి మూర్ఛిల్లి పడిపోయెను. 56

మూ. అఙ్గదం పతితం దృష్ట్వా సీదన్తమివ సాగరమ్, 57
దురాసదం హరిశ్రేష్ఠాः రాఘవాయ న్యవేదయన్.

ప్ర. అ. పతితమ్=పడిపోయిన, సీదన్తమ్=నశించుచున్న, సాగరమ్ ఇవ=సముద్రము వలె ఉన్న, దురాసదమ్=ఎదిరింప శక్యము కాని, అఙ్గదమ్=అంగదుణ్ణి, దృష్ట్వా=చూచి, హరిశ్రేష్ఠాः=వానరశ్రేష్ఠులు, రాఘవాయ=రామునికొరకు, న్యవేదయన్=తెలిపిరి.

తా. ఎదిరింప శక్యము కాని అంగదుడు ఆ విధముగా పడి క్షీణించిన సముద్రమువలె ఉండగా వానరనాయకులు చూచి రామునకు తెలిపిరి. 57

మూ. రామస్తు వ్యథితం శ్రుత్వా వాలిపుత్రం మహాహవే, 58
వ్యాదిదేశ హరిశ్రేష్ఠాన్ జామ్బవత్ప్రముఖాంస్తతః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, మహాహవే=ఆ మహాయుద్ధమునందు, వాలిపుత్రమ్=అంగదుణ్ణి, వ్యథితమ్=వ్యథచెందినవానినిగా, శ్రుత్వా=విని, జామ్బవత్ప్రముఖాన్=జాంబవంతుడు మొదలైన, హరిశ్రేష్ఠాన్=వానరశ్రేష్ఠులను, వ్యాదిదేశ=ఆజ్ఞాపించెను.

తా. రాముడు ఆ మహాయుద్ధములో అంగదుడు మూర్ఛిల్లినట్లు విని జాంబవంతుడు మొదలైన వానరశ్రేష్ఠులను ఆజ్ఞాపించెను. 58

మూ. తే తు వానరశార్దూలాः శ్రుత్వా రామస్య శాసనమ్, 59
అభిపేతుः సుసంక్రుద్ధాः కుమ్భముద్యతకార్ముకమ్.

ప్ర. అ. తే=ఆ, వానరశార్దూలాः=వానరశ్రేష్ఠులు, రామస్య=రామునియొక్క, శాసనమ్=ఆజ్ఞను, శ్రుత్వా=విని, సుసంక్రుద్ధాः=చాల కోపించినవారై, ఉద్యతకార్ముకమ్=ఎత్తబడిన ధనుస్సు కల, కుమ్భమ్= కుంభుని గూర్చి, అభిపేతుः=శీఘ్రముగా వెళ్ళిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు రాముని ఆజ్ఞ విని కోపావిష్టులై ధనుస్సు ధరించి యున్న కుంభుని గూర్చి శీఘ్రముగా వెళ్లిరి. 59

మూ. తతో ద్రుమశిలాహస్తాः కోపసంరక్తలోచనాः, 60
రిరక్షిషన్తోఽభ్యపతన్నఙ్గదం వానరర్షభాः.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వానరర్షభాः=వానరశ్రేష్ఠులు, ద్రుమశిలా

హస్తాఃవృక్షములు శిలలు హస్తములందు కలవారై, కోపసంరక్తలోచనాఃకోప ముచేత ఎర్రనైన నేత్రములు కలవారై, అఙ్గదమ్=అంగదుణ్ణి, రిరక్షిషన్తఃరక్షింప గోరుచున్నవారై, అభ్యపతన్=శీఘ్రముగా వెళ్ళిరి.

తా. అప్పుడు వానరశ్రేష్ఠులు అంగదుణ్ణి రక్షించుటకై వృక్షములూ శిలలూ చేతులలో ధరించి కోపముచేత ఎర్రబడిన నేత్రములతో శీఘ్రముగా వెళ్ళిరి. 60

మూ. జామ్బవాంశ్చ సుషేణశ్చ వేగదర్శీ చ వానరఃr, 61
కుమ్భకర్ణాత్మజం వీరం క్రుద్ధాఃr సమభిదుద్రువుఃr.

ప్ర. అ. జామ్బవాంశ్చ=జాంబవంతుడూ, సుషేణశ్చ=సుషేణుడూ, వానరఃr=వానరుడైన, వేగదర్శీ చ=వేగదర్శి, క్రుద్ధాఃr=కోపించినవారై, వీరమ్=వీరుడైన, కుమ్భకర్ణాత్మజమ్=కుంభకర్ణుని కుమారుని గూర్చి, సమభిదుద్రువుఃr=శీఘ్రముగా వెళ్ళిరి.

తా. జాంబవంతుడూ, సుషేణుడూ, వేగదర్శీ కోపించినవారై వీరుడైన ఆ కుంభుని ఎదిరించుటకై శీఘ్రముగా వెళ్ళిరి. 61

మూ. సమీక్ష్యాపతతస్తాంస్తు వానరేన్ద్రాన్ మహాబలాన్, 62
ఆవవార శరౌఘేణ నగేనేవ జలాశయమ్.

ప్ర. అ. ఆపతతఃr=వచ్చుచున్న, మహాబలాన్=గొప్ప బలము గల, తాన్=ఆ, వానరేన్ద్రాన్=వానరనాయకులను, వీక్ష్య=చూచి, జలాశయమ్=చెరువును, నగేనేవ=వృక్షముచేత వలె, శరౌఘేణ=బాణసముదాయముచేత, ఆవవార=కప్పివేసెను.

తా. గొప్ప బలము గల ఆ వానరనాయకులు తనమీదికి వచ్చుచుండగా చూచి, కుంభుడు వారిని చెరువును వృక్షములచేత కప్పినట్లు బాణసముదాయముచేత కప్పివేసెను. 62

మూ. తస్య బాణపథం ప్రాప్య న శేకురతివర్తితుమ్, 63
వానరేన్ద్రా మహాత్మానో వేలామివ మహోదధిఃr.

ప్ర. అ. మహాత్మానఃr=మహాత్ములైన, వానరేంద్రాఃr=వానరశ్రేష్ఠులు, తస్య=వానియొక్క, బాణపథమ్=బాణమార్గమును, ప్రాప్య=పొంది, మహోదధిఃr=మహాసముద్రము, వేలామ్ ఇవ=తీరమును వలె, అతివర్తితుమ్=దాటుటకు, న శేకుఃr=సమర్థులు కాలేదు.

తా. మహాత్ములైన ఆ వానరనాయకులు ఆ కుంభుని బాణముల

మార్గమును పొంది, మహాసముద్రము తీరమును వలె దానిని దాటజాలకపోయిరి.

మూ. తాంస్తు దృష్ట్వా హరిగణాన్ శరవృష్టిభిరర్దితాన్, 64
అజ్గదం పృష్ఠతః కృత్వా భ్రాతృజం ప్లవగేశ్వరః.
అభిదుద్రావ సుగ్రీవః కుమ్భకర్ణాత్మజం రణే, 65
శైలసానుచరం నాగం వేగవానివ కేసరీ.

ప్ర. అ. శరవృష్టిభి=బాణవర్షములచేత, అర్దితాన్=పీడింపబడిన, తాన్=ఆ, హరిగణాన్=వానరసముదాయములను, దృష్ట్వా=చూచి, ప్లవగేశ్వరః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, భ్రాతృజమ్=సోదరుని కుమారుడైన, అజ్గదమ్=అంగదుణ్ణి, పృష్ఠతః కృత్వా=వెనుక వైపు ఉంచి, రణే=యుద్ధమునందు, వేగవాన్=వేగము కల, కేసరీ=సింహము, శైలసానుచరమ్=పర్వతము చరియ పైన సంచరించు చున్న, నాగమివ=ఏనుగును గూర్చి వలె, కుమ్భకర్ణాత్మజమ్=కుంభుణ్ణిగూర్చి, అభిదుద్రావ=శీఘ్రముగా వెళ్లెను.

తా. వానరరాజైన సుగ్రీవుడు బాణవర్షములచేత ఆ వానరులందరూ పీడింపబడుటను చూచి తన సోదరుని కుమారుడైన అంగదుణ్ణి వెనుక ఉంచి సింహము పర్వతము చరియమీద సంచరించుచున్న ఏనుగమీదకు వేగముగా వెళ్ళినట్లు యుద్ధమునందు ఆ కుంభుని మీదకు వెళ్ళెను. 64, 65

మూ. ఉత్పాట్య చ మహావృక్షానశ్వకర్ణాదికాన్ బహూన్, 66
అన్యాంశ్చ వివిధాన్ వృక్షాంశ్చిక్షేప స మహాకపిః.

ప్ర. అ. సః=ఆ, మహాకపిః=వానరరాజు, అశ్వకర్ణాదికాన్=మద్దిచెట్టు మొదలైన, బహూన్=అనేకమైన, మహావృక్షాన్=మహావృక్షములను, ఉత్పాట్య=పెకలించి, వివిధాన్=అనేకవిధములైన, అన్యాన్=ఇతరములైన, వృక్షాన్ చ= వృక్షములనూ, చిక్షేప=విసరెను.

తా. సుగ్రీవుడు మద్దిచెట్టు మొదలైన అనేకమైన మహావృక్షములనూ, ఇంకా అనేకవిధములైన వృక్షములనూ పెకలించి కుంభునిమీదకు విసరెను.

మూ. తాం ఛాదయన్తమాకాశం వృక్షవృష్టిం దురాసదామ్, 67
కుమ్భకర్ణాత్మజః శ్రీమాంశ్చిచ్ఛేద నిశితైః శరైః.

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, కుమ్భకర్ణాత్మజః=కుంభుడు, ఆకాశమ్=ఆకాశమును, ఛాదయన్తీమ్= కప్పుచున్న, దురాసదామ్=ఎదిరింప శక్యము కాని, తామ్=ఆ, వృక్షవృష్టిమ్=వృక్షవర్షమును, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను.

తా. ఆకాశమును కప్పుచున్న ఎదిరింపశక్యము కాని ఆ వృక్షవర్షమును శ్రీమంతుడైన కుంభుడు వాడియైన బాణములచేత ఛేదించెను. 67

మూ. అభిలక్ష్యేణ తీవ్రేణ కుమ్భేన నిశితైఃశరైఃనిర్భిద్యమానాస్తే రేజుర్యథా ఘోరశతఘ్నయఃనిర్భిద్యమానాస్తే రేజుర్యథా ఘోరశతఘ్నయః. 68

ప్ర. అ. అభిలక్ష్యేణ=మంచి లక్ష్యము కల, తీవ్రేణ=భయంకరుడయిన, కుమ్భేన=కుంభునిచేత, నిశితైఃశరైఃనిశితైఃశరైఃనిశితైఃశరైఃన

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శీఘ్రమ్=శీఘ్రముగా, అవప్లుత్య=ఎగిరి, సుదుష్కరమ్=చేయుటకు శక్యము కాని, కర్మ=ఆ పనిని, కృత్వా=చేసి, కుపితః=కోపించినవాడై, భగ్నశృఙ్గమ్=విరిగిపోయిన దంతము గల, ద్విపమ్ ఇవ=ఏనుగు వలె ఉన్న, కుమ్భమ్=కుంభుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. సుగ్రీవుడు ఆ విధముగా ఎగిరి, చేయుటకు శక్యము కాని ఆ పనిని శీఘ్రముగా చేసి, దంతములు విరిగిన ఏనుగువలె ఉన్న ఆ కుంభునితో కోపావిష్టుడై ఇట్లు పలికెను. 71

మూ. నికుమ్భాగ్రజ వీర్యం తే బాణవేగవదద్భుతమ్, 72
సంవతిశ్చ ప్రభావశ్చ తవ వా రావణస్య వా.

ప్ర. అ. నికుమ్భాగ్రజ=నికుంభుని అన్నవైన ఓ కుంభుడా ! తే=నీయొక్క, వీర్యమ్=పరాక్రమము, బాణవేగవత్=బాణవేగము వలె, అద్భుతమ్=ఆశ్చర్యకరమై నది. సంవతిశ్చ=రాక్షసుల విషయమున వినయము, ప్రభావశ్చ=ప్రభావమూ, తవ వా=నీకైన ఉన్నది. రావణస్య వా=రావణునికైనా ఉన్నది.

తా. ఓ కుంభుడా ! నీ పరాక్రమమూ బాణవేగమూ కూడ చాల ఆశ్చర్యకరమైనవి. రాక్షసపక్షపాతమునందూ, ప్రభావమునందూ నీవూ, రావణుడూ కూడ సమానులు. 72

మూ. ప్రహ్లాదబలివృత్రఘ్నకుబేరవరుణోపమ, 73
ఏకస్త్వమనుజాతోఽసి పితరం బలవత్తరమ్.

ప్ర. అ. ప్రహ్లాదబలివృత్రఘ్నకుబేరవరుణోపమ=ప్రహ్లాదునితోనూ, బలి తోనూ, దేవేంద్రునితోనూ, కుబేరునితోనూ, వరుణునితోనూ సమానమైనవాడా ! త్వమ్=నీవు, ఏకః=ఒక్కడవే, బలవత్తరమ్=చాల బలవంతుడైన, పితరమ్=తండ్రిని, అనుజాతః=అనుసరించి పుట్టినవాడవు, అసి=అయిఉన్నావు.

తా. ప్రహ్లాద-బలి-ఇంద్ర-కుబేర-వరుణులతో సమానుడవైన ఓ ! కుంభుడా ! నీవొక్కడవే మహాబలవంతుడైన నీ తండ్రిని పోలి పుట్టినావు. 73

మూ. త్వామేవైకం మహాబాహుం శూలహస్తమరిన్దమమ్, 74
త్రిదశా నాతివర్తన్తే జితేన్ద్రియమివాధయః.
విక్రమస్వ మహాబుద్ధే కర్మాణి మమ పశ్య చ. 75

ప్ర. అ. మహాబాహుమ్=గొప్ప బాహువులు కల, శూలహస్తమ్=శూలము హస్తమునందు కల, అరిన్దమమ్=శత్రుసంహారకుడవైన, త్వామ్=నిన్ను, ఏక మేవ=ఒక్కనినే, త్రిదశాః=దేవతలు, జితేన్ద్రియమ్=జయింపబడిన ఇంద్రియములు

కలవానిని, ఆధయఃఇవ=మనోవ్యథలు వలె, నాతివర్తన్తే=అతిక్రమింపజాలరు. మహాబుద్ధే=గొప్ప బుద్ధికలవాడా, విక్రమస్వ=పరాక్రమించుము. మమ=నాయొక్క, కర్మాణి చ=పనులను కూడ, పశ్య=చూడుము.

తా. శూలము హస్తమునందు ధరించి శత్రుసంహారము చేయు మహాబాహువైన నిన్నొక్కనినే జితేంద్రియుణ్ణి మనోవ్యథలు బాధింప జాలనట్లు దేవతలు బాధింపజాలరు. ఓ ! గొప్పబుద్ధి కలవాడా ! నీ పరాక్రమము చూపుము. నేను చేయు పనులను కూడా చూడుము. 74, 75

మూ. వరదానాత్పితృవ్యస్తే సహతే దేవదానవాన్,
కుమ్భకర్ణస్తు వీర్యేణ సహతే చ సురాసురాన్. 76

ప్ర. అ. తే=నీయొక్క, పితృవ్యఃపెదతండ్రియైన రావణుడు, వరదానాత్=వరదానమువలన, దేవదానవాన్=దేవతలనూ, దానవులనూ, సహతే=సహించుచున్నాడు. కుమ్భకర్ణస్తు=కుంభకర్ణుడైతే, వీర్యేణ=పరాక్రమముచేత, సురాసురాన్=సురులను, అసురులను, సహతే=సహించుచున్నాడు.

తా. నీ పెదతండ్రియైన రావణుడు వరమును పొంది యుండుటచేత దేవదానవులను ఎదిరించ గల్గుచున్నాడు. కాని నీ తండ్రి కుంభకర్ణుడైతే సహజమైన పరాక్రమముచేతనే సురాసురులను ఎదిరించగల్గినాడు. 76

మూ. ధనుష్యిన్ద్రజితస్తుల్యఃప్రతాపే రావణస్య చ,
త్వమద్య రక్షసాం లోకే శ్రేష్ఠోఽసి బలవీర్యతః. 77

ప్ర. అ. ధనుషి=ధనుస్సునందు, ఇన్ద్రజితఃఇంద్రజిత్తుకూ, ప్రతాపే=ప్రతాపమునందు, రావణస్య చ= రావణునకూ, తుల్యఃసమానుడవైన, త్వమ్=నీవు, అద్య=ఇప్పుడు, రక్షసామ్=రాక్షసులయొక్క, లోకే= సముదాయమునందు, బలవీర్యతఃబలపరాక్రమములచేత, శ్రేష్ఠఃశ్రేష్ఠుడవుగా, అసి=అయివున్నావు.

తా. నీవు ధనుర్యుద్ధమునందు ఇంద్రజిత్తుతోనూ, ప్రతాపమునందు రావణునితోనూ సమానుడవు. అందుచేత నీవు ఇప్పుడు రాక్షసు లందరిలోనూ బలపరాక్రమములచేత శ్రేష్ఠుడవు. 77

మూ. మహావిమర్దం సమరే మయా సహ తవాద్భుతమ్,
అద్య భూతాని పశ్యన్తు శక్రశమ్బరయోరివ. 78

ప్ర. అ. అద్య=ఇప్పుడు, సమరే=యుద్ధమునందు, మయా సహ=నాతో కూడ, తవ=నీయొక్క, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, మహావిమర్దమ్=గొప్ప సంఘర్షమును, శక్రశమ్బరయోరివ=ఇంద్రశంబరాసురుల సంఘర్షమును వలె,

భూతాని=భూతములు, పశ్యన్తు=చూచెదరుగాక.

తా. ఇప్పుడు యుద్ధరంగములో నాతో నీకు జరుగబోవు గొప్ప సంఘర్షమును ఇంద్రునకూ శంబరాసురునకూ మధ్య జరిగిన సంఘర్షమును వలె సకలప్రాణులూ చూచుగాక. 78

మూ. కృతమప్రతిమం కర్మ దర్శితం చాస్త్రకౌశలమ్,
పాతితా హరివీరాశ్చ త్వయైతే భీమవిక్రమాః. 79

ప్ర. అ. త్వయా=నీచేత, అప్రతిమమ్=సాటిలేని, కర్మ=పని, కృతమ్=చేయ బడినది. అస్త్రకౌశలం చ=అస్త్రములయందు నేర్పుకూడా, దర్శితమ్=చూపబడినది. భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము కల, ఏతే=ఈ, హరివీరాశ్చ= వానర వీరులు కూడ, పాతితాః=పడగొట్టబడినాడు.

తా. నీవు సాటిలేని పని చేసినావు. అస్త్రనైపుణ్యము చూపినావు. భయంకరమైన పరాక్రమము కల వానరవీరులను పడగొట్టినావు. 79

మూ. ఉపాలమ్భభయా చ్చైవ నాపి వీర మయా హతః,
కృతకర్మపరిశ్రాన్తో విశ్రాన్తః పశ్య మే బలమ్. 80

ప్ర. అ. వీర=ఓ వీరుడా ! కృతకర్మపరిశ్రాన్తః=చేయబడిన యుద్ధకర్మ కల వాడవై అలసి ఉన్న నీవు, మయా=నాచేత, ఉపాలమ్భభయాత్=నిందవలన భయము వలన, హతః=చంపబడినవాడవు, న అసి=కావు. విశ్రాన్తః=విశ్రమించినవాడవై, మే=నాయొక్క, బలమ్=బలమును, పశ్య=చూడుము.

తా. నీవు యుద్ధము చేసి అలసి ఉండుటచేత జనులు నిందింతురేమో అని భయపడి నేను నిన్ను చంపలేదు. కొంచెము సేపు విశ్రాంతి తీసికొనిన పిమ్మట నా బలము ఎట్టిదో చూడుము. 80

మూ. తేన సుగ్రీవవాక్యేన పావమానేన మానితః,
అగ్నేరాజ్యహుతస్యేవ తేజస్తస్యాభ్యవర్ధత. 81

ప్ర. అ. పావమానేన=అవమానముతో కూడిన, తేన=ఆ, సుగ్రీవవాక్యేన= సుగ్రీవుని వాక్యముచేత, మానితః=గౌరవించబడెను. ఆజ్యహుతస్య=ఆజ్యముచేత హోమము చేయబడిన, అగ్నేః ఇవ=అగ్నియొక్క వలె, తస్య=ఆతనియొక్క, తేజః=తేజస్సు, అభ్యవర్ధత=పెరిగెను.

తా. కుంభు డీ విధముగా అవమానముతో కూడిన సుగ్రీవ వాక్యముచేత గౌరవింపబడెను. అప్పుడు అతని తేజస్సు, ఆజ్యముచేత హోమము చేసిన అగ్ని తేజస్సు వలె వృద్ధి పొందెను. 81

మూ. తతః కుమ్భస్తు సుగ్రీవం బాహుభ్యాం జగృహే తదా,
గజావివావీతమదౌ నిఃశ్వసన్తౌ ముహుర్ముహుః. 82
అన్యోన్యగాత్రగ్రథితౌ ఘుర్షన్తావితరేతరమ్,
సధూమాం ముఖతో జ్వాలాం విసృజన్తౌ పరిశ్రమాత్. 83

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కుమ్భఃకుంభుడు, బాహుభ్యామ్=బాహువులచేత, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, జగృహే=పట్టుకొనెను. తదా=అప్పుడు, అవీతమదౌ=తొలగని మదముగల, గజావివ=ఏనుగులు వలె, ముహుర్ముహుఃమాటి మాటికి, నిఃశ్వసన్తౌ=నిట్టూర్చుచు, అన్యోన్యగాత్రగ్రథితౌ=పరస్పరము మెలిపెట్టబడిన దేహములు గలవారై, ఇతరేతరమ్=పరస్పరము, ఘుర్షన్తౌ=ఒరయుచు, పరిశ్రమాత్=అలసటవలన, ముఖతఃముఖములనుండి, సధూమామ్=ధూమముతో కూడిన, జ్వాలామ్=జ్వాలను, విసృజన్తౌ=విడచుచు (యుద్ధము చేసిరి.)

తా. పిమ్మట కుంభుడు సుగ్రీవుణ్ణి బాహువులతో అదిమి పట్టెను. అప్పుడు ఆ ఇద్దరూ వృద్ధి పొందిన మదము గల ఏనుగులు వలె మాటిమాటికి నిట్టూర్చుచు, ఒకరి దేహమునకు ఒకరు మెలివేయుచు, పరస్పరము ఒరయుచు, అలసటవలన ముఖములనుండి ధూమముతో కూడిన జ్వాలను విడచుచు యుద్ధము చేసిరి. 82, 83

మూ. తయోఃపాదాభిఘాతాచ్చ నిమగ్నా చాభవన్మహీ,
వ్యాఘూర్ణితతరఙ్గశ్చ చుక్షుభే వరుణాలయః. 84

ప్ర. అ. తయోఃవాళ్ళయొక్క, పాదాభిఘాతాత్=పాదముల రాపిడివలన, మహీ=భూమి, నిమగ్నా=దిగిపోయినది, అభవత్=ఆయెను. వరుణాలయఃసముద్రము, వ్యాఘూర్ణితతరఙ్గఃత్రిప్పివేయబడిన తరంగములు గలదై, చుక్షుభే=క్షోభ చెందెను.

తా. వాళ్ళ పాదాల రాపిడికి నేల అణిగిపోయెను. తరంగములు తిరిగిపోగా సముద్రము క్షోభ చెందెను. 84

మూ. తతః కుమ్భం సముత్క్షిప్య సుగ్రీవో లవణామ్భసి,
పాతయామాస వేగేన దర్శయన్నుదధేస్తలమ్. 85

ప్ర. అ.తతఃఅటుపిమ్మట, సుగ్రీవఃసుగ్రీవుడు, కుమ్భమ్=కుంభుణ్ణి, సముత్క్షిప్య=పైకి ఎత్తి, ఉదధేఃసముద్రముయొక్క, తలమ్=అడుగును, దర్శయన్=చూపుచు, వేగేన=వేగముతో, లవణామ్భసి=లవణసముద్రమునందు, పాతయామాస=పడవేసెను.

తా. పిమ్మట సుగ్రీవుడు కుంభుణ్ణి పైకి ఎత్తి, సముద్రము

అడుగువరకు వెళ్ళిపోవునట్లు వేగముగా లవణసముద్రములో పడవేసెను. 85

మూ. తతః కుమ్భనిపాతేన జలరాశిః సముత్థితః,
విన్ధ్యమన్దరసంకాశో విససర్ప సమన్తతః. 86

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కుమ్భనిపాతేన=కుంభునియొక్క పడుటచేత, సముత్థితః=పైకి లేచిన, జలరాశిః=సముద్రము, విన్ధ్యమన్దరసంకాశః=వింధ్యమంద రపర్వతములతో సమానమై, సమన్తతః= అన్ని వైపులా, విససర్ప=వ్యాపించెను.

తా. అప్పుడు కుంభుడు పడుటచేత సముద్రము వింధ్యమందరపర్వతము లంత ఎత్తు లేచి అన్ని వైపులా వ్యాపించెను. 86

మూ. తతః కుమ్భః సముత్పత్య సుగ్రీవమభిపత్య చ,
ఆజఘానోరసి క్రుద్ధో వజ్రకల్పేన ముష్టినా. 87

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కుమ్భః=కుంభుడు, సముత్పత్య=పైకి ఎగిరి, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, అభిపత్య చ=సమీపించి, క్రుద్ధః=కోపించినవాడై, వజ్రకల్పేన=వజ్రమువంటి, ముష్టినా=పిడికిలిచేత, ఉరసి=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. పిమ్మట కుంభుడు పైకి లేచి, సుగ్రీవుణ్ణి సమీపించి, కోపముతో, వజ్రమువంటి పిడికిలితో ఆతని వక్షఃస్థలముమీద కొట్టెను. 87

మూ. తస్య వర్మ చ పుస్ఫోట సంజజ్ఞే చాపి శోణితమ్,
స చ ముష్టిర్మహావేగః ప్రతిజఘ్నేఽస్థిమణ్డలే. 88

ప్ర. అ. తస్య=వానియొక్క, వర్మ చ=కవచము కూడ, పుస్ఫోట=బ్రద్దలయ్యెను. శోణితం చాపి=రక్తము కూడ, సంజజ్ఞే=కలిగెను. (స్రవించెను.) మహావేగః=గొప్ప వేగము గల, సః ముష్టిః=ఆ పిడికిలి, అస్థిమణ్డలే= అస్థిమండలమునందు, ప్రతిజఘ్నే=ప్రతిహతమయ్యెను. (ఎదురుదెబ్బ కొట్టబడెను.)

తా. ఆ సుగ్రీవుని కవచము బ్రద్దలైపోయెను. రక్తము స్రవించెను. మహావేగము గల ఆ పిడికిలి సుగ్రీవుని అస్థిపంజరమునందు ఎదురుదెబ్బ తగిలి వ్యర్థ మయ్యెను. 88

మూ. తదా వేగేన తత్రాసీత్తేజః ప్రజ్వలితం మహత్,
వజ్రనిష్పేషసంజాతా జ్వాలా మేరోర్యథా గిరేః. 89

ప్ర. అ. తదా=అప్పుడు, తత్ర=అక్కడ, వేగేన=వేగముచేత, మహత్=గొప్పదైన, తేజః=తేజస్సు, మేరోః గిరేః= మేరుపర్వతమునొక్క, వజ్రనిష్పేషసంజాతా=

వజ్రహతముచేత పుట్టిన, జ్వాలా యథా=జ్వాల వలె, ప్రజ్వలితమ్=ప్రజ్వలించినది.

తా. అప్పుడు ఆ దెబ్బకొట్టిన వేగముచేత, మేరుపర్వతమును వజ్రాయుధముతో కొట్టగా బయలుదేరిన అగ్నిజ్వాల వలె, గొప్ప తేజస్సు ప్రజ్వలించెను. 89

మూ. స తత్రాభిహతస్తేన సుగ్రీవో వానరర్షభః,
ముష్టిం సంవర్తయామాస వజ్రకల్పం మహాబలః. 90

ప్ర. అ.తత్ర=అక్కడ, తేన=వానిచేత, అభిహతః=కొట్టబడిన, మహాబలః= గొప్ప బలము గల, వానరర్షభః= వానరశ్రేష్ఠుడైన, సః=ఆ, సుగ్రీవః=సుగ్రీవుడు, వజ్రకల్పమ్=వజ్రాయుధమువంటి, ముష్టిమ్=పిడికిలిని, సంవర్తయామాస=బిగించెను.

తా. అక్కడ కుంభుడు ఆ విధముగా కొట్టగా, మహాబలవంతుడు, వానరశ్రేష్ఠుడూ అయిన సుగ్రీవుడు వజ్రాయుధమువంటి పిడికిలి బిగించెను.

మూ. అర్చిఃసహస్రవికచరవిమణ్డలవర్చసమ్,
స ముష్టిం పాతయామాస కుమ్భస్యోరసి వీర్యవాన్. 91

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సః=అతడు, అర్చిఃసహస్రవిక చరవిమణ్డలవర్చసమ్= వేయి కిరణములతో వికసించిన సూర్యమండలమువంటి కాంతిగల, ముష్టిమ్=పిడికిలిని, కుమ్భస్య=కుంభునియొక్క, ఉరసి=వక్షఃస్థలము నందు, పాతయామాస=పడవేసెను.

తా. పరాక్రమవంతుడైన అతడు వేయి కిరణములతో వికసించిన సూర్యమండలమువంటి కాంతి గల పిడికిలిని కుంభుని వక్షఃస్థలముమీద పడవేసెను. 91

మూ. స తు తేన ప్రహారేణ విహ్వలో భృశపీడితః,
నిపపాత తదా కుమ్భో గతార్చిరివ పావకః. 92

ప్ర. అ. సః కుమ్భః=ఆ కుంభుడు, తేన=ఆ, ప్రహారేణ=దెబ్బచేత, భృశపీడితః=మిక్కిలి పీడించబడినవాడై, విహ్వలః=వ్యాకులుడై, తదా=అప్పుడు, గతార్చిఃపోయిన జ్వాల గల, పావకః ఇవ=అగ్ని వలె, నిపపాత=పడిపోయెను.

తా. ఆ కుంభుడు ఆ దెబ్బకు చాల వ్యాకులత చెంది, మిక్కిలి పీడింపబడినవాడై, జ్వాల శాంతించిన అగ్నివలె నేలమీద పడిపోయెను. 92

మూ. ముష్టినాభిహతస్తేన నిపపాతాశు రాక్షసః,
లోహితాఙ్గ ఇవాకాశాద్దీప్తరశ్మిర్యదృచ్ఛయా. 93

ప్ర. అ. తేన=ఆ సుగ్రీవునిచేత, ముష్టినా=పిడికిలిచేత, అభిహతః=కొట్టబడిన, రాక్షసః=రాక్షసుడు, దీప్తరశ్మిః=ప్రకాశించుచున్న కిరణములు గల, లోహితాఙ్గః=కుజుడు, యదృచ్ఛయా=దైవవశముచేత, ఆకాశాదివ=ఆకాశమునుండి వలె, ఆశు=శీఘ్రముగా, నిపపాత=పడెను.

తా. సుగ్రీవుడు అట్లు పిడికిలితో కొట్టగా ఆ రాక్షసుడు, ప్రకాశించుచున్న కిరణములు గల కుజుడు దైవవశముచేత ఆకాశమునుండి పడిపోయినట్లు నేలపై పడెను. 93

మూ. కుమ్భస్య పతతో రూపం భగ్నస్యోరసి ముష్టినా,
బభౌ రుద్రాభిపన్నస్య యథారూపం గవాం పతేః. 94

ప్ర. అ. ఉరసి=వక్షఃస్థలముమీద, ముష్టినా=పిడికిలిచేత, భగ్నస్య=బ్రద్దలు కొట్టబడిన, పతతః=పడుచున్న, కుమ్భస్య=కుంభునియొక్క, రూపమ్=రూపము, రుద్రాభిపన్నస్య=రుద్రునిచేత తిరస్కరింపబడిన, గవాంపతేః= సూర్యునియొక్క, రూపం యథా=రూపమువలె, బభౌ=ప్రకాశించెను.

తా. పిడికిలి దెబ్బకు వక్షఃస్థలము బ్రద్దలై క్రింద పడిపోవుచున్న కుంభుని రూపము రుద్రునిచేత కొట్టబడిన సూర్యుని రూపము వలె ప్రకాశించెను.

మూ. తస్మిన్ హతే భీమపరాక్రమేణ
ప్లవంగమానామృషభేణ యుద్ధే,
మహీ సశైలా సవనా చచాల
భయం చ రక్షాంస్యధికం వివేశ. 94

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాండే షట్సప్తతితమః పర్గః.

ప్ర. అ. భీమపరాక్రమేణ=భయంకరమైన పరాక్రమము గల, ప్లవంగమానామ్=వానరులలో, ఋషభేణ= శ్రేష్ఠుడైన సుగ్రీవునిచేత, యుద్ధే=యుద్ధమునందు, తస్మిన్=అతడు, హతే=చంపబడిన వాడగుచుండగా, సశైలా=శైలములతో కూడిన, సవనా=వనములతో కూడిన, మహీ=భూమి, చచాల=చలించెను. రక్షాంసి=రాక్షసులను, అధికమ్=అధికముగా, భయమ్=భయము, వివేశ=ప్రవేశించెను.

తా. భయంకరమైన పరాక్రమము గల, వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుడు యుద్ధమునందు ఆ కుంభుణ్ణి చంపగానే పర్వతములతోను, వనములతోను కూడిన భూమి అదిరిపోయెను. రాక్షసులను చాల భయము ఆవహించెను. 94

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్భైఆరవ సర్గ సమాప్తము.

# అథ సప్తసప్తతితమః సర్గః

*[హనుమంతుడు నికుంభుణ్ణి చంపుట.]*

మూ. నికుమ్భో భ్రాతరం దృష్ట్వా సుగ్రీవేణ నిపాతితమ్,
ప్రదహన్నివ కోపేన వానరేన్ద్రమువైక్షత. 1

ప్ర. అ. నికుమ్భుఃనికుంభుడు, భ్రాతరమ్=సోదరుణ్ణి, సుగ్రీవేణ=సుగ్రీవు నిచేత, నిపాతితమ్=పడగొట్టబడినవానినిగా, దృష్ట్వా=చూచి, కోపేన=కోపముచేత, ప్రదహన్నివ=కాల్చివేయుచున్నాడా అన్నట్లు, వానరేన్ద్రమ్=సుగ్రీవుణ్ణి, ఉవైక్షత=చూచెను.

తా. నికుంభుడు తన సోదరుణ్ణి సుగ్రీవుడు చంపుట చూచి, కోపముతో కాల్చివేయుచున్నాడా అన్నట్లు సుగ్రీవుణ్ణి చూచెను. 1

మూ. తతః ప్రగ్రామసంనద్ధం దత్తపఞ్చాఙ్గులం శుభమ్,
ఆదదే పరిఘం ధీరో మహేన్ద్రశిఖరోపమమ్. 2

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, ధీరఃధీరుడైన ఆ నికుంభుడు, ప్రగ్రామ సంనద్ధమ్=పుష్పమాలలచేత కట్టబడిన, దత్తపఞ్చాఙ్గులమ్=ఇవ్వబడిన ఐదు వ్రేళ్ళు గల, శుభమ్=మంగళప్రదమైన, మహేన్ద్రశిఖరోపమమ్ =మహేంద్రపర్వతశిఖరముతో సమానమైన, పరిఘమ్=పరిఘను, ఆదదే=గ్రహించెను.

తా. పిమ్మట ధీరుడైన ఆ నికుంభుడు మహేంద్రపర్వతశిఖరమువంటి పరిఘను గ్రహించెను. మంగళప్రదమైన ఆ పరిఘకు పుష్పమాలలు కట్టబడి యుండెను. చందనకుంకుమాదులతో ఐదు వ్రేళ్ళ ముద్ర లుంచబడెను. 2

మూ. హేమపట్టపరిక్షిప్తం వజ్రవిద్రుమభూషితమ్,
యమదణ్డోపమం భీమం రక్షసాం భయనాశనమ్. 3

ప్ర. అ. హేమపట్టపరిక్షిప్తమ్=బంగారు పట్టీలతో కూడినది, వజ్ర విద్రుమభూషితమ్=వజ్రములచేతను పొగడములచేతను అలంకరింపబడినది, యమదణ్డోపమమ్=యమదండముతో సమానము, భీమమ్=భయంకరము, రక్ష సామ్=రాక్షసులయొక్క, భయనాశనమ్=భయమును తొలగించేది అయిన పరిఘను గ్రహించెను.

తా. యమదండము వలె భయంకరమైన ఆ పరిఘ చుట్టూ బంగారు పట్టాలు బిగింపబడెను. వజ్రములతోను, పగడములతోను అలంకరింపబడెను. అది రాక్షసుల భయమును తొలగించునదిగా ఉండెను. 3

మూ. తమావిధ్య మహాతేజాః శక్రధ్వజసమౌజసమ్,
నినాద వివృత్తాస్యో నికుమ్భో భీమవిక్రమః. 4

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సుగల, భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గల, నికుమ్భుః= నికుంభుడు, శక్రధ్వజసమౌజసమ్=ఇంద్రధ్వజముతో సమానమైన తేజస్సు గల, తమ్=దానిని, ఆవిధ్య=గట్టిగా పట్టి, వివృత్తాస్యః=త్రిప్పబడిన (తెరవబడిన) ముఖము గలవాడై, నినాద=ధ్వనిచేసెను.

తా. గొప్ప తేజస్సు, భయంకరమైన పరాక్రమము గల ఆ నికుంభుడు ఇంద్రధ్వజము వలె ఉన్న పరిఘను గట్టిగా పట్టి, నోరు తెరచి బిగ్గరగా గర్జించెను.

మూ. ఉరోగతేన నిష్కేణ భుజైరజ్గదైరపి,
కుణ్డలాభ్యాం చ చిత్రాభ్యాం మాలయా చ స చిత్రయా. 5
నికుమ్భో భూషణైర్భాతి తేన స్మ పరిఘేణ చ,
యథేన్ద్రధనుషా మేఘుః స విద్యుత్స్తనయిత్నుమాన్. 6

ప్ర. అ. సః నికుమ్భుః=ఆ నికుంభుడు, ఉరోగతేన=వక్షఃస్థలమునందున్న, నిష్కేణ=పదకముతోను, భుజైఃభుజములందున్న, అజ్గదైఃఅపి=బాహుపురుల తోను, చిత్రాభ్యామ్=చిత్రములైన, కుణ్డలాభ్యామ్=కుండలములతోను, చిత్రయా=చిత్రమైన, మాలయా చ=మాలతోను, భూషణైఃభూషణములతోను, తేన=ఆ, పరిఘేణ చ=పరిఘతోను, సవిద్యుత్స్తనయిత్నుమాన్=మెరుపులతోను ఉరుము తోను కూడిన, ఇన్ద్రధనుషా=ఇంద్రధనస్సుతో కూడిన, మేఘుఃయథా=మేఘమువలె, భాతి స్మ=ప్రకాశించెను.

తా. వక్షఃస్థలమునందు పదకము, భుజములందు బాహుపురులు, చిత్రములైన కుండలములు, వివిధ వర్ణములు గల పుష్పమాలలు, ఇతరాలంకారములు ధరించిన ఆ నికుంభుడు ఇంద్రధనస్సుతోను మెరపులతోను ఉరుములతోను కూడిన మేఘము వలె ఉండెను. 5, 6

మూ. పరిఘాగ్రేణ పుస్ఫోట వాతగ్రన్థిర్మహాత్మనః,
ప్రజజ్వాల సఘోషశ్చ విధూమ ఇవ పావకః. 7

ప్ర. అ. మహాత్మనఃమహాత్ముడైన వానియొక్క, పరిఘాగ్రేణ=పరిఘ అగ్రభాగముచేత, వాతగ్రన్థిఃఆవహము, ప్రవహము మొదలైన ఏడు వాయు

వుల గ్రంథి, పుస్ఫోట=బ్రద్దలయ్యెను. సఘోషః=ఘోషముతో కూడినదై, విధూమః=ధూమములేని, పావకః ఇవ=అగ్ని వలె, ప్రజజ్వాల=ప్రజ్వలించెను.

తా. ఆతని పరిఘాగ్రముచేత ఏడు వాయువుల గ్రంథులు బ్రద్దలైపోయెను. ఘోషముతో కూడిన అతడు లేదా ఆ పరిఘు ధూమములేని అగ్నివలె ప్రజ్వలించెను. 7

మూ. నగర్యా విటపావత్యా గన్ధర్వభవనోత్తమైః,
సతారాగ్రహనక్షత్రం సచన్ద్రాం సమహాగ్రహామ్, 8
నికుమ్భపరిఘాఘూర్ణం భ్రమతీవ నభఃస్థలమ్.

ప్ర. అ. విటపావత్యా నగర్యా=అలకాపట్టణముతోను, గన్ధర్వభవనోత్తమైః=ఉత్తమములైన గంధర్వభవనములతోను కూడిన, సతారాగ్రహనక్షత్రమ్=అశ్విన్యాదితారలతోను, బుధాదిగ్రహాలతోను, ఇతరనక్షత్రములతోను కూడిన, సచన్ద్రామ్=చంద్రునితో కూడిన, సమహాగ్రహామ్=శుక్రాదిమహాగ్రహములతో కూడిన, నభఃస్థలమ్=ఆకాశము, నికుమ్భపరిఘాఘూర్ణమ్=నికుంభుని పరిఘముచేత, పరిఘమువలన పుట్టిన గాలిచేత, త్రిప్పబడినదై, భ్రమతీవ=తిరిగిపోవుచున్నట్లుండెను.

తా. నికుంభుని పరిఘు గాలికి అలకాపట్టణముతోను, ఉత్తమములైన గంధర్వనగరములతోను, తారాగ్రహనక్షత్రములతోను, చంద్రునితోను, మహాగ్రహములతోను సహా ఆకాశ మంతా తిరిగి పోవుచున్నట్లు ఉండెను. 8

మూ. దురాసదశ్చ సంజజ్ఞే పరిఘాభరణప్రభః, 9
క్రోధేన్ధనో నికుమ్భాగ్నిర్యుగాన్తాగ్నిరివోత్థితః.

ప్ర. అ. పరిఘాభరణప్రభః=పరిఘయొక్క ఆభరణములయొక్క కాంతి గలది, క్రోధేన్ధనః=క్రోధ మను కట్టెలు గలది అయిన, నికుమ్భాగ్నిః=నికుంభుడనే అగ్ని, ఉత్థితః=పైకిలేచిన, యుగాన్తాగ్నిః ఇవ=ప్రళయకాలాగ్ని వలె, దురాసదః=సమీపింప శక్యము కానిదిగా, సంజజ్ఞే=ఆయెను.

తా. పరిఘు కాంతి, ఆభరణముల కాంతి, క్రోధ మనే కట్టెలు గల నికుంభు డనే అగ్ని విజృంభించిన ప్రళయకాలాగ్ని ఎదిరింప శక్యము కానిది అయ్యెను. 9

మూ. రాక్షసా వానరాశ్చాపి న శేకుః స్పన్దితుం భయాత్, 10
హనుమాంస్తు వివృత్యోరస్తస్థౌ ప్రముఖతో బలీ.

ప్ర. అ. రాక్షసాః=రాక్షసులు, వానరాశ్చాపి=వానరులు కూడ, భయాత్=భయమువలన, స్పన్దితుమ్=కదలుటకు, న శేకుః=సమర్థులు కాకపోయిరి.

బలీ=బలవంతుడైన, హనుమాన్ తు=హనుమంతుడైతే, ఉరః=వక్షఃస్థలమును, వివృత్య=తెరచి, తస్థౌ=నిలచెను.

తా. రాక్షసులూ వానరులూ కూడ భయపడి కదలుటకు కూడ సమర్థులు కాలేదు. బలశాలియైన హనుమంతుడైతే, వక్షఃస్థలమును తెరచి నిలబడెను. 10

మూ. పరిఘోపమబాహుస్తు పరిఘం భాస్కరప్రభమ్, 11
బలీ బలవతస్తస్య పాతయామాస వక్షసి.

ప్ర. అ. పరిఘోపమబాహుః=పరిఘులతో సమానమైన బాహువులు గల, బలీ=బలవంతుడైన ఆ నికుంభుడు, భాస్కరప్రభమ్=సూర్యుని వంటి కాంతి గల, పరిఘమ్=పరిఘను, బలవతః=బలవంతుడైన, తస్య=ఆ హనుమంతునియొక్క, వక్షసి=వక్షఃస్థలమునందు, పాతయామాస=పడవేసెను.

తా. పరిఘుల వంటి బాహువులు గల బలశాలియైన ఆ నికుంభుడు సూర్యునివంటి కాంతి గల ఆ పరిఘను బలశాలియైన హనుమంతుని వక్షఃస్థలముమీద పడవేసెను. 11

మూ. స్థిరే తస్యోరసి వ్యూఢే పరిఘః శతధా కృతః, 12
వికీర్యమాణః సహసా ఉల్కాశతమివాంబరే.

ప్ర. అ. స్థిరే=స్థిరము, వ్యూఢే=విశాలము అయిన, తస్య ఉరసి=ఆ హనుమంతుని వక్షఃస్థలమునందు, పరిఘః=పరిఘ, శతధా=నూరు ముక్కలుగా, కృతః=చేయబడినదై, సహసా=వెంటనే, అంబరే=ఆకాశమునందు, ఉల్కాశతమివ=అనేక ఉల్కల వలె, వికీర్యమాణః=చిమ్మబడుచున్నది అయ్యెను.

తా. స్థిరము, విశాలము అయిన ఆతని వక్షఃస్థలము మీద పడిన ఆ పరిఘ ముక్కముక్కలై, ఆకాశమునందు అనేక ఉల్కల వలె చిమ్మబడిపోయెను.

మూ. స తు తేన ప్రహారేణ విచచాల మహాకపిః, 13
పరిఘేణ సమాధూతో యథా భూమిచలేఽచలః.

ప్ర. అ. పరిఘేణ=పరిఘచేత, సమాధూతః=కదల్చబడిన, సః మహాకపిః=ఆ హనుమంతుడు, తేన=ఆ, ప్రహారేణ=దెబ్బచేత, భూమిచలే=భూమి చలించినప్పుడు, అచలః యథా=పర్వతము వలె, విచచాల=చలించెను.

తా. ఆ పరిఘచేత కొట్టబడిన హనుమంతుడు ఆ దెబ్బకు భూమి కంపించినప్పుడు పర్వతము చలించినట్లు చలించెను. 13

మూ. స తథాభిహతస్తేన హనుమాన్ ప్లవగోత్తమః, 14
ముష్టిం సంవర్తయామాస బలేనాతిమహాబలః.

ప్ర. అ. తేన=వానిచేత, తథా=అట్లు, అభిహతః=కొట్టబడిన, సః=ఆ, ప్లవగోత్తమః=వానరశ్రేష్ఠుడైన, అతిమహాబలః=గొప్ప బలము గల, హనుమాన్=హనుమంతుడు, బలేన=బలముతో, ముష్టిమ్=పిడికిలిని, సంవర్తయామాస=బిగించెను.

తా. వానిచేత ఆ విధముగా కొట్టబడిన వానరశ్రేష్ఠుడు, మహాబలశాలీ అయిన హనుమంతుడు పిడికిలిని బిగించెను. 14

మూ. తముద్యమ్య మహాతేజా నికుమ్భోరసి వీర్యవాన్, 15
అభిచిక్షేప వేగేన వేగవాన్ వాయువిక్రమః.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, వేగవాన్=వేగవంతుడైన, వాయువిక్రమః=వాయువువంటి పరాక్రమము గల హనుమంతుడు, తమ్=ఆ పిడికిలిని, ఉద్యమ్య=ఎత్తి, వేగేన=వేగముతో, నికుమ్భోరసి=నికుంభుని వక్షఃస్థలము మీద, అభిచిక్షేప=పడవేసెను.

తా. గొప్పతేజస్సు, బలము, వేగము, వాయువుతో సమానమైన పరాక్రమము గల హనుమంతుడు ఆ పిడికిలి ఎత్తి వేగముగా నికుంభుని వక్షఃస్థలముమీద పడవేసెను. 15

మూ. తత్ర పుస్ఫోట వర్మాస్య ప్రసుస్రావ చ శోణితమ్,
ముష్టినా తేన సంజజ్ఞే మేఘే విద్యుదివోత్థితా. 16

ప్ర. అ. తేన=ఆ, ముష్టినా=పిడికిలిచేత, తత్ర=అక్కడ, అస్య=వీని యొక్క, వర్మ=కవచము, పుస్ఫోట=బ్రద్దలయ్యెను. శోణితం చ=రక్తము కూడ, ప్రసుస్రావ=స్రవించెను. మేఘే=మేఘమునందు, విద్యుత్=మెరుపు, ఉత్థితా ఇవ=లేచినది వలె, సంజజ్ఞే=ఆయెను.

తా. ఆ పిడికిలి దెబ్బచేత అక్కడ ఆ నికుంభుని కవచము బ్రద్దలైపోయెను. రక్తము స్రవించెను. ఆ రక్తస్రావము మేఘమునందు మెరుపు పుట్టినట్లుండెను.

మూ. స తు తేన ప్రహారేణ నికుమ్భో విచచాల హ,
స్వస్థశ్చాపి నిజగ్రాహ హనూమన్తం మహాబలమ్. 17

ప్ర. అ. తేన=ఆ, ప్రహారేణ=దెబ్బచేత, సః=ఆ, నికుమ్భః=నికుంభుడు, విచచాల హ=చలించెను. స్వస్థశ్చాపి= స్వస్థుడై, మహాబలమ్=గొప్ప బలము గల,

హనూమన్తమ్=హనుమంతుణ్ణి, నిజగ్రాహ=పట్టుకొనెను.

తా. ఆ దెబ్బకు నికుంభుడు చలించిపోయెను. కొంత సేపటికి స్వస్థుడై మహాబలశాలియైన హనుమంతుణ్ణి పట్టుకొనెను. 17

మూ. చుక్రుశుశ్చ తదా సంఖ్యే భీమం లజ్కానివాసినః,
నికుమ్భోద్యతం దృష్ట్వా హనూమన్తం మహాబలమ్. 18

ప్ర. అ. తదా=అప్పుడు, సంఖ్యే=యుద్ధమునందు, నికుమ్భేన=నికుంభుని చేత, ఉద్యతమ్=ఎత్తబడిన, మహాబలమ్=గొప్ప బలము గల, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, దృష్ట్వా=చూచి, లజ్కానివాసినః=రాక్షసులు, భీమమ్=భయంకరముగా, చుక్రుశుః=అరచిరి.

తా. అప్పుడు యుద్ధమునందు మహాబలశాలియైన హనుమంతుణ్ణి నికుంభుడు పట్టి ఎత్తుటను చూచి రాక్షసులు ఆనందముతో భయంకరముగా అరచిరి. 18

మూ. స తథా హ్రియమాణోఽపి హనుమాంస్తేన రక్షసా,
ఆజఘానానిలసుతో వజ్రకల్పేన ముష్టినా. 19

ప్ర. అ. తేన రక్షసా=ఆ రాక్షసునిచేత, తథా=అట్లు, హ్రియమాణః అపి=హరింపబడుచున్నవాడైనను, అనిలసుతః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, వజ్రకల్పేన=వజ్రముతో సమానమైన, ముష్టినా=పిడికిలితో, ఆజఘాన=కొట్టెను.

తా. ఆ రాక్షసుడు ఆ విధముగా తనను పైకెత్తి తీసికొనిపోవుచున్నను వాయుపుత్రుడైన హనుమంతుడు ఆతనిని వజ్రము వంటి పిడికిలితో కొట్టెను.

మూ. ఆత్మానం మోక్షయిత్వాథ క్షితావభ్యవపద్యత,
హనూమానున్మమాథాశు నికుమ్భం మారుతాత్మజః. 20

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనూమాన్=హనుమంతుడు, ఆత్మానమ్=తనను, మోక్షయిత్వా=విడిపించుకొని, అథ=పిమ్మట, క్షితౌ=భూమియందు, అభ్యపద్యత=పొందెను. ఆశు=శీఘ్రముగా, నికుమ్భమ్=నికుంభుణ్ణి, ఉన్మమాథ=పీడించెను.

తా. వాయుపుత్రుడైన హనుమంతుడు తనను ఆ నికుంభుని పట్టునుండి విడిపించుకొని, నేలమీద దిగి, వానిని పీడించెను. 20

మూ. నిక్షిప్య పరమాయత్తో నికుమ్భం నిష్పిపేష చ,
ఉత్పత్య చాస్య వేగేన పపాతోరసి వేగవాన్. 21

ప్ర. అ.పరమాయత్తః=మిక్కిలి సావధానుడై, నికుమ్భమ్=నికుంభుణ్ణి, నిక్షిప్య=నేలమీద పడవేసి, నిష్పిపేష చ=నలిపివేసెను. వేగేన=వేగముతో, ఉత్పత్య=పైకి ఎగిరి, వేగవాన్=వేగవంతుడై, అస్య=వీనియొక్క, ఉరసి= వక్షఃస్థలము పైన, పపాత=పడెను.

తా. ప్రయత్నపూర్వకముగా ఆ నికుంభుణ్ణి క్రిందికి పడద్రోసి వానిని నలిపివేసెను. పిదప వేగవంతుడైన ఆ హనుమంతుడు పైకి ఎగిరి వేగముగా ఆతని వక్షఃస్థలముమీద పడెను. 21

మూ. పరిగృహ్య చ బాహుభ్యాం పరివృత్య శిరోధరామ్,
ఉత్పాటయామాస శిరో భైరవం నదతో మహత్. 22

ప్ర. అ. బాహుభ్యామ్=బాహువులచే, శిరోధరామ్=కంఠమును, పరిగృహ్య=గ్రహించి, పరివృత్య=మెలికలు తిప్పి, భైరవమ్=భయంకరముగా, నదతః=అరచుచున్న వానియొక్క, మహత్=పెద్దదైన, శిరః=శిరస్సును, ఉత్పాటయామాస=పెకలించెను.

తా. వాని కంఠమును రెండు చేతులతో పట్టి మెలిత్రిప్పి, ఆతడు భయంకరముగా అరచుచుండగా వాని పెద్ద శిరస్సును ఊడలాగెను. 22

మూ. అథ నినదతి సాదితే నికుమ్భే
పవనసుతేన రణే బభూవ యుద్ధమ్,
దశరథసుతరాక్షసేన్ద్రిసూన్వో
ర్భృశతరమాగతరోషయోః సుభీమమ్. 23

ప్ర. అ. అథ=అటు పిమ్మట, నినదతి=అరచుచున్న, నికుమ్భే=నికుంభుడు, రణే=యుద్ధమునందు, పవనసుతేన=హనుమంతునిచేత, సాదితే=చంపబడినవాడగుచుండగా, భృశతరమ్=చాల అధికముగా, ఆగతరోషయోః= పొందబడిన కోపముగల, దశరథసుతరాక్షసేన్ద్రిసూన్వోః=రామునకు ఖరుని పుత్రుడైన మకరాక్షునకు, సుభీమమ్=చాల భయంకరమైన, యుద్ధమ్=యుద్ధము, బభూవ=ఆయెను.

తా. బిగ్గరగా అరచుచున్న ఆ నికుంభుణ్ణి హనుమంతుడు చంపివేసిన పిమ్మట మిక్కిలి కోపావిష్టులైన రామమకరాక్షులకు చాల భయంకరమైన యుద్ధము జరిగెను. 23

మూ. వ్యపేతే తు జీవే నికుమ్భస్య హృష్టా
వినేదుః ప్లవంగా దిశః సస్వనుశ్చ,
చచాలేవ చోర్వీ పపాతేవ సా ద్యౌ
ర్బలం రాక్షసానాం భయం చావివేశ. 24

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాండే పప్తపప్తతితమః పర్గః.

ప్ర. అ. నికుమ్భస్య=నికుంభునియొక్క, జీవే=జీవుడు, వ్యపేతే=దూరముగా పోయినవా డగుచుండగా, ప్లవంగాః=వానరులు, హృష్టాః=సంతోషించినవారై, వినేదుః=ధ్వనిచేసిరి. దిశః=దిక్కులు, సస్వనుః చ=మారుమ్రోగినవి. ఉర్వీ=భూమి, చచాలేవ=కదలిపోయినట్లు అయినది. సా=ఆ, ద్యౌః=ఆకాశము, పపాతేవ=పడిపోయినది. రాక్షసానామ్=రాక్షసులయొక్క, బలమ్=సేనను, భయమ్=భయము, ఆవివేశ చ=ఆవేశించెను.

తా. నికుంభుని ప్రాణాలు పోయిన వెంటనే వానరులు సంతోషించుచు దిక్కులు మారుమ్రోగునట్లు గర్జించిరి. భూమి చలించినట్లయ్యెను. ఆకాశము క్రింద పడిపోయినట్లయ్యెను. రాక్షససైన్యమును భయము ఆవహించెను.

వి. రాబోవు సర్గలోని వృత్తాంతాన్ని వెనుకటి సర్గ చివర సూచించడం ఉంటుంది. కాని డెబ్భైతొమ్మిదోసర్గలో వర్ణించబోయే రామమకరాక్షయుద్ధాన్ని ఈ సర్గ చివర సూచించడం సంభావ్యం కాదు. ప్రాచ్యప్రతిలో 23వ శ్లోకం పాఠం మరొక విధంగా ఉన్నది.

"అథ నదతి నిపాతితే నికుమ్భే పవనసుతేన తదా రణస్య మధ్యే,
దశరథసుతవాహినీ సమగ్రా పరమముగాత్సకలా తదా ప్రహర్షమ్"

నికుంభుణ్ణి హనుమంతుడు చంపివేయగానే రాముని సేన చాలా సంతోషించిందని దీని అర్థం. భుజంగప్రయాతవృత్తంలో రామాయణంలో ప్రప్రథమంగా కనబడే ఇరవైనాల్గవ శ్లోకం కూడా ఎవరో వేరొకడు ఉత్సాహాతిశయంతో చేర్చినట్లు కనబడుతుంది. "జీవుడు తొలగిపోవడం" వంటి మాటలు వాల్మీకి ఉపయోగించడు. భావం కూడా అంతంతమాత్రంగానే ఉంది. ఈ శ్లోకం ప్రాచ్యప్రతిలో లేదు. 24

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బదియేడవ సర్గ సమాప్తము.

# అథ అష్టసప్తతితమః సర్గః

*[రావణుని ఆజ్ఞచేత మకరాక్షుడు యుద్ధానికై బయల్వెడలుట.]*

మూ. నికుమ్భం నిహతం శ్రుత్వా కుమ్భం చ వినిపాతితమ్,
రావణః పరమామర్షీ ప్రజజ్వాలానలో యథా. 1

ప్ర. అ. నికుమ్భమ్=నికుంభుణ్ణి, నిహతమ్=చంపబడినవానినిగా, కుమ్భం చ=కుంభుణ్ణి కూడ, వినిపాతితమ్=పడగొట్టబడినవానినిగా, శ్రుత్వా=విని, రావణః=రావణుడు, పరమామర్షీ=చాల కోపము గలవాడై, అనలో యథా=అగ్నివలె, ప్రజజ్వాల=మండిపడెను.

తా. నికుంభుడు, కుంభుడు చంపబడినా రని విని రావణుడు చాల కోపముతో అగ్నివలె మండిపడెను. 1

మూ. నైర్ఋతః క్రోధశోకాభ్యాం ద్వాభ్యాం తు పరిమూర్ఛితః,
ఖరపుత్రం విశాలాక్షం మకరాక్షమచోదయత్. 2

ప్ర. అ. నైర్ఋతః=రావణుడు, క్రోధశోకాభ్యామ్=కోపముతోను శోకముతోను, ద్వాభ్యామ్=రెండింటితోను, పరిమూర్ఛితః=ఆవహించబడినవాడై, విశాలాక్షమ్=విశాలములైన నేత్రములు గల, ఖరపుత్రమ్=ఖరుని పుత్రుడైన, మకరాక్షమ్=మకరాక్షుణ్ణి, అచోదయత్=ప్రేరేపించెను.

తా. రావణుడు క్రోధశోకములు రెండింటితో నిండినవాడై విశాలములైన నేత్రములుగల, ఖరపుత్రుడైన మకరాక్షుణ్ణి ప్రేరేపించెను. 2

మూ. గచ్ఛ పుత్ర మయాజ్ఞప్తో బలేనాభిసమన్వితః,
రాఘవం లక్ష్మణం చైవ జహి తౌ సవనౌకసౌ. 3

ప్ర. అ. పుత్ర=పుత్రుడా ! మయా=నాచేత, ఆజ్ఞప్తః=ఆజ్ఞాపింపబడినావు. బలేన=సేనతో, అభిసమన్వితః=కూడినవాడవై, గచ్ఛ=వెళ్లుము. సవనౌకసౌ=వానరులతో కూడిన, తౌ=ఆ, రాఘవమ్=రాముణ్ణి, లక్ష్మణం చైవ=లక్ష్మణుణ్ణి, జహి=చంపుము.

తా. పుత్రా ! నేను ఆజ్ఞాపించుచున్నాను. నీవు సైన్యమును

తీసికొని వెళ్ళుము. ఆ రామలక్ష్మణులను, వానరులను చంపుము. 3

మూ. రావణస్య వచః శ్రుత్వా శూరమానీ ఖరాత్మజః,
బాఢమిత్యబ్రవీద్ధృష్టో మకరాక్షో నిశాచరమ్. 4

ప్ర. అ. శూరమానీ=శూరుడ ననుఅభిమానము గల, ఖరాత్మజః=ఖరుని పుత్రుడైన, మకరాక్షః=మకరాక్షుడు, రావణస్య=రావణునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, హృష్టః=సంతోషించినవాడై, నిశాచరమ్= రావణుని గూర్చి, బాఢమ్ ఇతి= 'తప్పక' అని, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప శూరుడను అను అహంకారము గల, ఖరుని పుత్రుడైన ఆ మకరాక్షుడు రావణుని మాటలు విని, సంతోషించుచు, 'తప్పక అట్లు చేసెదను' అని పలికెను. 4

మూ. సోఽభివాద్య దశగ్రీవం కృత్వా చాపి ప్రదక్షిణమ్,
నిర్జగామ గృహాచ్ఛుభ్రాద్రావణస్యాజ్ఞయా బలీ. 5

ప్ర. అ. బలీ=బలము గల, సః=అతడు, దశగ్రీవమ్=రావణుణ్ణి, అభివాద్య=నమస్కరించి, ప్రదక్షిణం కృత్వా చాపి=ప్రదక్షిణము కూడ చేసి, రావణస్య=రావణునియొక్క, ఆజ్ఞయా=ఆజ్ఞచేత, శుభ్రాత్=శుభ్రమైన, గృహాత్=గృహమునుండి, నిర్జగామ=బయలుదేరెను.

తా. బలశాలియైన ఆ మకరాక్షుడు రావణునకు ప్రదక్షిణపూర్వకముగా అభివాదనము చేసి, రావణాజ్ఞచేత శుభ్రమైన ఇంటినుండి బయలుదేరెను. 5

మూ. సమీపస్థం బలాధ్యక్షం ఖరపుత్రోఽబ్రవీద్వచః,
రథమానీయతాం తూర్ణం సైన్యం త్వానీయతాం త్వరాత్. 6

ప్ర. అ. ఖరపుత్రః=ఖరుని పుత్రుడు, సమీపస్థమ్=సమీపమునందున్న, బలాధ్యక్షమ్=సేనాధ్యక్షుని గూర్చి, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను. తూర్ణమ్=శీఘ్రముగా, రథమ్=రథము, ఆనీయతామ్=తీసికొని రాబడుగాక. సైన్యమ్=సైన్యము, త్వరాత్=తొందరగా, ఆనీయతామ్=తీసికొనిరాబడుగాక.

తా. మకరాక్షుడు దగ్గరనున్న సేనానాయకునితో ఇట్లు పలికెను. - "నా రథమును, సైన్యమును తొందరగా రప్పించుము". 6

మూ. తస్య తద్వచనం శ్రుత్వా బలాధ్యక్షో నిశాచరః,
స్యన్దనం చ బలం చైవ సమీపం ప్రత్యపాదయత్. 7

ప్ర. అ. తస్య=వానియొక్క, తత్ వచనమ్= ఆ వచనమును, శ్రుత్వా=విని, బలాధ్యక్షః=సేనాధ్యక్షుడైన, నిశాచరః=రాక్షసుడు, స్యన్దనం చ=రథమును, బలం చైవ=సైన్యమును, సమీపమ్=సమీపమును, ప్రత్యపాదయత్=పొందించెను.

తా. ఆతని మాట విని సేనానాయకుడైన రాక్షసుడు రథమును, సైన్యమును ఆతని సమీపమునకు తీసికొని వచ్చెను. 7

మూ. ప్రదక్షిణం రథం కృత్వా సమాహూయ నిశాచరః,
సూతం సంచోదయామాస శీఘ్రం వై రథ మావహ. 8

ప్ర. అ. నిశాచరః=మకరాక్షుడు, రథమ్=రథమును, ప్రదక్షిణం కృత్వా=ప్రదక్షిణముచేసి, సూతమ్=సారథిని, సమాహూయ=పిలచి, రథమ్=రథమును, శీఘ్రమ్=శీఘ్రముగా, ఆవహ=తోలుము అని, సంచోదయామాస=ప్రేరేపించెను.

తా. మకరాక్షుడు రథమునకు ప్రదక్షిణము చేసి ఎక్కి సారథిని సంబోధించి "రథమును శీఘ్రముగా నడుపుము" అని ఆజ్ఞాపించెను. 8

మూ. అథ తాన్ రాక్షసాన్ సర్వాన్ మకరాక్షో2బ్రవీదిదమ్,
యూయం సర్వే ప్రయుధ్యధ్వం పురస్తాన్మమ రాక్షసాః. 9

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మకరాక్షః=మకరాక్షుడు, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, రాక్షసాన్=రాక్షసులను గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను. రాక్షసాః=రాక్షసులారా ! యూయమ్=మీరు, సర్వే=అందరు, మమ=నాయొక్క, పురస్తాత్=ఎదుట, ప్రయుధ్యధ్వమ్=యుద్ధము చెయ్యండి.

తా. పిమ్మట మకరాక్షుడు ఆ రాక్షసులందరితో ఇట్లు పలికెను. "రాక్షసులారా ! మీరందరు నా సమక్షమున యుద్ధము చేయుడు". 9

మూ. అహం రాక్షసరాజేన రావణేన మహాత్మనా,
ఆజ్ఞప్తః సమరే హన్తుం తావుభౌ రామలక్ష్మణౌ. 10

ప్ర. అ. అహమ్=నేను, రాక్షసరాజేన=రాక్షసరాజైన, మహాత్మనా=మహాత్ముడైన, రావణేన=రావణునిచేత, సమరే=యుద్ధమునందు, తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, ఉభౌ=ఇద్దరినీ, హన్తుమ్=చంపుటకు, ఆజ్ఞప్తః=ఆజ్ఞాపించబడితిని.

తా. యుద్ధమునందు ఆ రామలక్ష్మణులను ఇద్దరినీ చంపవలె నని రాక్షసరాజు, మహాత్ముడు అయిన రావణుడు నాకు ఆజ్ఞ ఇచ్చినాడు. 10

మూ. అద్య రామం వధిష్యామి లక్ష్మణం చ నిశాచరాః,
శాఖామృగం చ సుగ్రీవం వానరాంశ్చ శరోత్తమైః. 11

ప్ర. అ. నిశాచరాః=రాక్షసులారా ! అద్య=నేడు, రామమ్=రాముణ్ణి, లక్ష్మణం చ=లక్ష్మణుణ్ణి, శాఖామృగమ్=వానరుడైన, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణి, వానరాన్ చ=వానరులను, శరోత్తమైః=శ్రేష్ఠములైన బాణములచేత, వధిష్యామి= చంపగలను.

తా. రాక్షసులారా ! నేడు రామలక్ష్మణులను, సుగ్రీవుణ్ణి, ఇతర వానరులను శ్రేష్ఠములైన బాణాలచేత చంపివేయగలను. 11

మూ. అద్య శూలనిపాతైశ్చ వానరాణాం మహాచమూమ్,
ప్రదహిష్యామి సంప్రాప్తాం శుష్కేన్ధనమివానలః. 12

ప్ర. అ. అద్య=ఇప్పుడు, సంప్రాప్తామ్=వచ్చి ఉన్న, వానరాణామ్=వానరులయొక్క, మహాచమూమ్= మహాసేనను, అనలః=అగ్ని, శుష్కేన్ధనమివ=ఎండిన కట్టెను వలె, శూలనిపాతైః=శూలపాతములచేత, ప్రదహిష్యామి= కాల్చగలను.

తా. ఇప్పుడు ఇక్కడికి వచ్చిన వానరసైన్యమును, అగ్ని ఎండిన కట్టెలను దహించినట్లు శూలపాతములచేత కాల్చివేయగలను. 12

మూ. మకరాక్షస్య తచ్ఛ్రుత్వా వచనం తే నిశాచరాః,
సర్వే నానాయుధోపేతా బలవన్తః సమాహితాః. 13

ప్ర. అ. మకరాక్షస్య=మకరాక్షునియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, బలవన్తః=బలవంతులైన, తే=ఆ, నిశాచరాః=రాక్షసులు, సర్వే=అందరూ, నానాయుధోపేతాః=అనేకవిధములైన ఆయుధములతో కూడినవారై, సమాహితాః=సావధానచిత్తు లైరి.

తా. మకరాక్షుని మాటలు విని ఆ బలశాలులైన రాక్షసులందరూ అనేకవిధములైన ఆయుధములు ధరించి సావధానచిత్తులై ఉండిరి. 13

మూ. తే కామరూపిణః క్రూరా దంష్ట్రిణః పిఙ్గలేక్షణాః,
మాతఙ్గా ఇవ నర్దన్తో ధ్వస్తకేశా భయావహాః. 14
పరివార్య మహాకాయా మహాకాయం ఖరాత్మజమ్,
అభిజఘ్నుస్తతో హృష్టాశ్చాలయన్తో నభస్తలమ్. 15

ప్ర. అ. కామరూపిణః=స్వేచ్ఛారూపము గలవారు, క్రూరాః=క్రూరులు, దంష్ట్రిణః=కోరలు గలవారు, పిఙ్గలేక్షణాః=పచ్చని కళ్లు గలవారు, ధ్వస్తకేశాః=

ఊడిపోయిన కేశములు గలవారు, భయావహాఃభయము కలిగించువారు, మహాకాయాఃపెద్ద దేహములు గలవారు అయిన, తేరాక్షసులు, తతఃఅటు పిమ్మట, మాతఙ్గాఃఇవఏనుగులువలె, నర్దన్తఃఅరచుచు, మహాకాయమ్పెద్ద శరీరముగల, ఖరాత్మజమ్మకరాక్షుణ్ణి, పరివార్యచుట్టి నిలబడి, హృష్టాఃసంతోషించినవారై, నభస్తలమ్ఆకాశమును, చాలయన్తఃకదల్చుచు, అభిజఘ్నుఃవాద్యములను కొట్టిరి (మ్రోగించిరి.)

తా. క్రూరులైన ఆ రాక్షసులు కోరలతోను, పచ్చని కళ్ళతోను, ఊడిపోయిన జుట్టు ముడులతోను భయంకరులుగా ఉండిరి. స్వేచ్ఛానుసారము రూపము ధరించ గలిగిన పెద్ద శరీరములు గల ఆ రాక్షసులు, పెద్ద శరీరము గల ఆ మకరాక్షుని చుట్టూ చేరి సంతోషముతో ఆకాశము చలించిపోవునట్లు వాద్యములు మ్రోగించిరి. 14-15

మూ. శఙ్ఖభేరీసహస్రాణామాహతానాం సమన్తతఃఁ,
క్ష్వేలితాస్ఫోటితానాం చ తత్ర శబ్దో మహానభూత్. 16

ప్ర. అ. తత్రఅక్కడ, ఆహతానామ్కొట్టబడిన, శఙ్ఖభేరీసహస్రాణామ్శంఖములయొక్క, భేరులయొక్క సహస్రములయొక్క, క్ష్వేలితాస్ఫోటితానాం చసింహనాదములయొక్క జబ్బలు చరచుటయొక్క, మహాన్గొప్ప, శబ్దఃశబ్దము, సమన్తతఃఅంతటా, అభూత్ఆయెను.

తా. అక్కడ మ్రోగించిన వేలకొలది శంఖముల, భేరులధ్వని, సింహనాదముల ధ్వని, జబ్బలు చరిచిన ధ్వని అంతటా చాల అధికముగా వ్యాపించెను. 16

మూ. ప్రభ్రష్టోఽథ కరాత్తస్య ప్రతోదఃసారథేస్తదా,
పపాత సహసా దైవాద్ధ్వజస్తస్య తు రక్షసఃఁ. 17

ప్ర. అ. అథఅటు పిమ్మట, తదాఅప్పుడు, తస్యఆ, సారథేఃసారథియొక్క, కరాత్హస్తమునుండి, ప్రతోదఃకొరడా, ప్రభ్రష్టఃజారిపోయినది. తస్య రక్షసఃఆ రాక్షసునియొక్క, ధ్వజఃధ్వజము, సహసావెంటనే, దైవాత్దైవమువలన, పపాతపడిపోయెను.

తా. అప్పుడు ఆ సారథి చేతినుండి కొరడా జారిపోయెను. దైవవశముచేత ఆ రాక్షసుని ధ్వజము హటాత్తుగా క్రింద పడిపోయెను. 17

మూ. తస్య తే రథసంయుక్తా హయా విక్రమవర్జితాఃఁ,
చరణైరాకులైర్గత్వా దీనాఃసాస్రముఖా యయుఃఁ. 18

ప్ర. అ. తస్య=వానియొక్క, రథసంయుక్తాః=రథమునకు కట్టబడిన, తే=ఆ, హయాః=గుఱ్ఱములు, విక్రమవర్జితాః=శక్తిహీనములై, ఆకులైః=వ్యాకులమైన, చరణైః=పాదాలతో, గత్వా=నడచి, దీనాః=దీనములై, సాస్రముఖాః=కన్నీళ్ళతో కూడిన ముఖములు గలవై, యయుః=వెళ్ళినవి.

తా. ఆతని రథానికి కట్టిన గుఱ్ఱములు నడిచే శక్తి లేక తొట్రుపడుచున్న పాదాలతో నడచుచు, కన్నీళ్ళు కార్చుచు దీనములై వెళ్ళినవి. 18

మూ. ప్రవాతి పవనస్తస్మిన్ సపాంసుః ఖరదారుణః,
నిర్యాణే తస్య రౌద్రస్య మకరాక్షస్య దుర్మతేః. 19

ప్ర. అ. రౌద్రస్య=భయంకరుడు, దుర్మతేః=చెడ్డ బుద్ధిగలవాడు అయిన, తస్య మకరాక్షస్య=ఆ మకరాక్షునియొక్క, తస్మిన్ నిర్యాణే=ఆ ప్రయాణసమయమునందు, సపాంసుః=పరాగముతో కూడిన, ఖరదారుణః=తీవ్రము దారుణము అయిన, పవనః=వాయువు, ప్రవాతి=అధికముగా వీచెను.

తా. భయంకరుడు, దుర్బుద్ధి అయిన ఆ మకరాక్షుడు బయలుదేరు సమయమునందు పరాగముతో నిండి తీవ్రముగాను భయంకరముగాను ఉన్న గాలి వీచెను. 19

మూ. తాని దృష్ట్వా నిమిత్తాని రాక్షసా వీర్యవత్తమాః,
అచిన్త్య నిర్గతాః సర్వే యత్ర తౌ రామలక్ష్మణౌ. 20

ప్ర. అ. వీర్యవత్తమాః=అధికమైన పరాక్రమము గల, రాక్షసాః=రాక్షసులు, సర్వే=అందరు, తాని=ఆ, నిమిత్తాని=శకునములను, దృష్ట్వా=చూచి, అచిన్త్య=లెక్కచేయక, తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, యత్ర=ఎక్కడ ఉన్నారో అక్కడికి, నిర్గతాః=బయలుదేరిరి.

తా. గొప్ప పరాక్రమము గల ఆ రాక్షసు లందరూ ఆ శకునములను చూచి కూడ లెక్క చేయక ఆ రామలక్ష్మణులున్న ప్రదేశమునకు వెళ్ళిరి. 20

మూ. ఘనగజమహిషాజ్గతుల్యవర్ణాః
సమరముఖేష్వపకృద్గదా సిభిన్నాః,
అహమహమితి యుద్ధకౌశలాస్తే
రజనిచరాః పరిబభ్రమున్నదన్తః. 21

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాండే అష్టసప్తతితమః సర్గః.

ప్ర. అ. ఘనగజమహిషాజ్గతుల్యవర్ణాఃమేఘములతోను, ఏనుగుల శరీరములతోనూ, దున్నపోతుల శరీరములతోను సమానమైన రంగు గల, సమరముఖేషు=యుద్ధాగ్రములందు, అసకృత్=అనేకపర్యాయములు, గదాసిభిన్నాఃగదలచేతను, కత్తులచేతను భేదించబడిన, యుద్ధకౌశలాఃయుద్ధమునందు నేర్పుగల, తే రజనిచరాఃఆ రాక్షసులు, నదన్తఃధ్వని చేయుచున్నవారై, అహమ్ అహమ్ ఇతి=నేను నేను అని, పరిబభ్రమురితిరిగిరి.

తా. యుద్ధములో నేర్పు గల ఆ రాక్షసుల శరీరవర్ణము మేఘవర్ణము వలె, గజమహిషముల శరీరవర్ణము వలె ఉండెను. వాళ్ళ శరీరములు అనేక పర్యాయములు యుద్ధములలో గదలచేతను, ఖడ్గములచేతను భేదించబడెను. అట్టి రాక్షసులు నేను ముందు, నేను ముందు' అనుచు యుద్ధభూమిలో తిరిగిరి.21

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బది ఎనిమిదవ సర్గ సమాప్తము.

# అథ నవసప్తతితమః సర్గః

*[రాముడు మకరాక్షుణ్ణి చంపుట.]*

మూ. విగ్రతం మకరాక్షం తే దృష్ట్వా వానరపుంగవాః,
ఆప్లుత్య పహసా సర్వే యోద్ధుకామా వ్యవస్థితాః.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరపుంగవాః=వానరశ్రేష్ఠులు విగ్రతమ్=బయలువెడలిన, మకరాక్షమ్=మకరాక్షుణ్ణి, దృష్ట్వా=చూచి, ఆప్లుత్య=ఎగిరి యోద్ధుకామాః=యుద్ధము చేయుటకు కోరిక గలవారై, అవస్థితాః=ఉండిరి.

తా. ఆ వానరశ్రేష్ఠ లందరూ బయలుదేరి వచ్చిన మకరాక్షుణ్ణి చూచి, యుద్ధము చేయవలె ననుకోరికతో ఎగిరి వచ్చి నిలచి ఉండిరి. 1

మూ. తతః ప్రవృత్తం సుమహత్తద్యుద్ధం రోమహర్షణమ్,
విశాచరైః ప్లవంగానాం దేవానాం దానవైరివ. 2

ప్ర. అ. తతః=అటు పిమ్మట, ప్లవంగానామ్=వానరులకు, నిశాచరైః=రాక్షసులతో, దేవానామ్=దేవతలకు, దానవైరివ=దానవులతో వలె, తత్=ఆ, సుమహత్=చాల గొప్పదైన, లోమహర్షణమ్=రోమాంచజనకమైన, యుద్ధమ్=యుద్ధము, ప్రవృత్తమ్=జరిగినది.

తా. పిమ్మట వానరులకు రాక్షసులతో, దేవతలకు దానవులతో జరిగినట్లు రోమాంచమును కలిగించు చాల గొప్ప యుద్ధము జరిగెను. 2

మూ. వృక్షశూలనిపాతైశ్చ గదాపరిఘపాతనైః,
అన్యోన్యం మర్దయన్తి స్మ తదా కపినిశాచరాః. 3

ప్ర. అ. తదా=అప్పుడు, కపినిశాచరాః=వానరులు, రాక్షసులు, వృక్షశూలనిపాతైః చ=వృక్షములను శూలములను విసరుటచేతను, గదాపరిఘపాతనైః=గదలను పరిఘలను పడవేయుటచేతను, అన్యోన్యమ్=పరస్పరము, మర్దయన్తి స్మ=మర్దించిరి.

తా. అప్పుడు వానరులు, రాక్షసులూ కూడ వృక్షములను శూలములను విసరుచు, గదలను పరిఘలను ప్రయోగించుచు ఒకరి నొకరు మర్దించిరి. 3

మూ. శక్తిఖడ్గగదాకుంతైస్తోమరైశ్చ నిశాచరాః,
పట్టిశైర్భిన్దిపాలైశ్చ బాణపాతైః సమన్తతః. 4
పాశముద్గరదణ్డైశ్చ నిర్ఘాతైశ్చాపరైస్తథా,
కదనం కపిసింహానాం చక్రుస్తే రజనీచరాః. 5

ప్ర. అ. రజనీచరాః=రాత్రియందు సంచరించు, తే నిశాచరాః=ఆ రాక్షసులు, శక్తిఖడ్గగదాకుంతైః=శక్తులచేత, ఖడ్గములచేత, గదలచేత, కుంతములచేత, తోమరైశ్చ=తోమరములచేత, పట్టిశైః=పట్టిశములచేత, భిన్దిపాలైశ్చ=భిందిపాలముల చేత, బాణపాతైః=బాణములను వేయుటచేత, పాశముద్గరదణ్డైః చ=పాశములచేత ముద్గరములచేత దండములచేత, నిర్ఘాతైః=ప్రేలుడుధ్వనులు చేయు యంత్రము లచేత, తథా=మరియు, అన్యైశ్చ=ఇతర ఆయుధములచేత, సమన్తతః=అంతటా, కపిసింహానామ్=వానరశ్రేష్ఠులయొక్క, కదనమ్=హింసను, చక్రుః=చేసిరి.

తా. రాత్రులందు సంచరించు ఆ రాక్షసులు శక్తి-ఖడ్గ-గదా-కుం తములను, తోమరములను, పట్టిశములను, భిందిపాలములను, బాణములను పాశ-ముద్గర-దండములను, ప్రేలుడు ధ్వనులను పుట్టించు యంత్రములను, ఇతర ఆయుధములను ప్రయోగించి వానరశ్రేష్ఠులను అంతటా హింసించిరి. 4,5

మూ. బాణౌఘైరర్దితాశ్చాపి ఖరపుత్రేణ వానరాః,
సంభ్రాన్తమనసః సర్వే దుద్రువుర్భయపీడితాః 6

ప్ర. అ. ఖరపుత్రేణ=మకరాక్షునిచేత, బాణౌఘైః=బాణసముదాయ ములచేత, అర్దితాః=పీడించబడిన, సర్వే= సమస్తమైన, వానరాః=వానరులు, సంభ్రాన్తమనసః=భ్రాంతి చెందిన మనస్సులు గలవారై, భయపీడితాః= భయము చేత పీడించబడినవారై, దుద్రువుః=పారిపోయిరి.

తా. ఆ మకరాక్షుడు బాణసముదాయములను ప్రయోగించి పీడింపగా ఆ వానరు లందరు భ్రాంతి చెందిన మనస్సులతో, భయపీడితులై పారిపోయిరి.

మూ. తాన్ దృష్ట్వా రాక్షసాః సర్వే ద్రవమాణాన్ వనౌకసః,
నేదుస్తే సింహవద్దృప్తా రాక్షసా జితకాశినః. 7

ప్ర. అ. సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, తాన్=ఆ, ద్రవమా ణాన్=పారిపోవుచున్న, వనౌకసః=వానరులను, దృష్ట్వా=చూచి, నేదుః=ధ్వనిచేసిరి. తే=ఆ, రాక్షసాః=రాక్షసులు, సింహవత్=సింహములవలె, దృప్తాః=గర్వించినవారై, జితకాశినః=జయముచేత ప్రకాశించుచున్నవారు అయిరి.

తా. పారిపోవుచున్న ఆ వానరులను చూచి సింహముల వలె గర్వించిన ఆ రాక్షసులు జయముతో ప్రకాశించుచు ధ్వనులు చేసిరి. 7

మూ. విద్రవత్సు తదా తేషు వానరేషు సమన్తతః,
రామస్తాన్వారమాయాస శరవర్షేణ రాక్షసాన్. 8

ప్ర. అ. తదా=అప్పుడు, తేషు=ఆ, వానరేషు=వానరులు, సమన్తతః=అంతటా, విద్రవత్సు=పారిపోవుచుండగా, రామః=రాముడు, శరవర్షేణ=బాణవర్షముచేత, తాన్=ఆ, రాక్షసాన్=రాక్షసులను, వారయామాస=వారించెను.

తా. అప్పుడు ఆ వానరులు నలుమూలలకు పారిపోవుచుండగా రాముడు బాణవర్షము కురిపించి రాక్షసులను ముందుకు రాకుండ అడ్డగించెను. 8

మూ. వారితాన్ రాక్షసాన్ దృష్ట్వా మకరాక్షో నిశాచరః,
కోపానలసమావిష్టో వచనం చేదమబ్రవీత్. 9

ప్ర. అ. వారితాన్=అడ్డగింపబడిన, రాక్షసాన్=రాక్షసులను, దృష్ట్వా=చూచి, నిశాచరః=రాక్షసుడైన, మకరాక్షః= మకరాక్షుడు, కోపానలసమావిష్టః=కోపాగ్నితో కూడినవాడై, ఇదమ్=ఈ, వచనం చ=వచనమును కూడ, అబ్రవీత్=పలికెను.

తా. రాము డా విధముగ రాక్షసులను అడ్డుకొనుట చూచి మకరాక్షుడు కోపముతో మండిపడుచు ఇట్లు పలికెను. 9

మూ. తిష్ఠ రామ మయా సార్ధం ద్వన్ద్వయుద్ధం భవిష్యతి,
త్యాజయిష్యామి తే ప్రాణాన్ ధనుర్ముక్తైః శితైః శరైః. 10

ప్ర. అ. రామ=రామా! తిష్ఠ=నిలబడుము. మయా సార్ధమ్=నాతో కూడ, ద్వన్ద్వయుద్ధమ్=ద్వన్ద్వయుద్ధము, భవిష్యతి= కాగలదు. ధనుర్ముక్తైః=ధనస్సుచేత విడవబడిన, శితైః=వాడియైన, శరైః=బాణములచేత, తే=నీయొక్క, ప్రాణాన్=ప్రాణములను, త్యాజయిష్యామి=విడిపింపచేసెదను.

తా. రామా! నిలబడుము. మనకిద్దరికీ మధ్య ద్వంద్వయుద్ధము జరుగగలదు. ధనస్సునుండి విడువబడిన బాణములచేత నీ ప్రాణాలను తొలగింపజేయగలను. 10

మూ. యత్తదా దణ్డకారణ్యే పితరం హతవాన్మమ,
తదగ్రతః స్వకర్మస్థం దృష్ట్వా రోషోఽభివర్ధతే. 11

ప్ర. అ. తదా=అప్పుడు, దణ్డకారణ్యే=దండకారణ్యమునందు, మమ=నా

యొక్క, పితరమ్=తండ్రిని, యత్=ఏ కారణమువలన, హతవాన్=చంపినావో, తత్=ఆ కారణమువలన, స్వకర్మస్థమ్=తన (రాక్షససంహార మను) పనియం దున్న నిన్ను, అగ్రతః=ఎదుట, దృష్ట్వా=చూచి, రోషః=కోపము, అభివర్ధతే=వృద్ధి పొందుచున్నది.

తా. నీవు ఆనాడు దండకారణ్యములో నా తండ్రిని చంపినావు. అందుచే అట్టి రాక్షససంహారకర్మ చేయుటకై నిలచియున్న నిన్ను ఎదుట చూడగానే నా కోపము ఎక్కువగుచున్నది.

వి. "స్వకర్మస్థమ్" అను దానికి "తన పనిలో అనగా క్షాత్రధర్మమునందు ఉన్నవాడవు" అని, లేదా "నా తండ్రి ఎట్లు నీకు వధ్యుడైనాడో అట్లే నీవు నాకు వధ్యుడవుగా ఉన్నవాడవు" అని లేదా (సు+అకర్మస్థమ్=)చాల చెడ్డ పనిచేసిన వాడవు అని వ్యాఖ్యాతలు అర్థముచెప్పినారు. కాని--"అనాగసం స్వకర్మస్థం స్మృత్వా కోపో2 తివర్ధతే" అను ప్రాచ్యపాఠములో అర్థము స్పష్టముగా ఉన్నది. "ఏ అపరాధమూ లేని, తన పని తాను చేసుకొనుచున్న నా తండ్రిని చంపుట స్మరించగానే కోపము పెరిగిపోవుచున్నది" అని ఆ పాఠములో భావము. 11

మూ. దహ్యన్తే భృశమఙ్గాని దురాత్మన్మమ రాఘవ,
యన్మయా సి న దృష్టస్త్వం తస్మిన్ కాలే మహావనే. 12

ప్ర. అ. దురాత్మన్=దుష్టబుద్ధిగలవాడా! రాఘవ=రామా! తస్మిన్ కాలే=ఆ కాలమునందు, త్వమ్=నీవు, మయా=నాచేత, మహావనే=మహావనము నందు, యత్=ఏ కారణమువలన, న దృష్టః అసి=చూడబడలేదో, అందువలన, మమ=నాయొక్క, అఙ్గాని=అవయవములు, భృశమ్=మిక్కిలి, దహ్యన్తే=కాల్చివేయ బడుచున్నవి.

తా. దురాత్ముడవైన రామా! ఆ కాలమునందు నీవు ఆ మహావనమునందు నా కంటబడలేదే అని నా అవయవములు మండిపోవుచున్నవి. 12

మూ. దిష్ట్యాసి దర్మనం రామ మమ త్వం ప్రాప్తవానిహ,
కాంక్షితో2 సి క్షుధార్తస్య సింహస్యేవేతరో మృగః. 13

ప్ర. అ. రామ=రామా! దిష్ట్యా=దైవవశముచేత, త్వమ్=నీవు, ఇహ=ఇక్కడ, మమ=నా యొక్క, దర్శనమ్=దృష్టిని, ప్రాప్తవాన్=పొందినావు. క్షుధార్తస్య=ఆకలిచేత పీడింపబడిన, సింహస్య=సింహమునకు, ఇతరః=ఇతరమైన, మృగః ఇవ=మృగము వలె, కాంక్షితః=కోరబడినవాడవు, అసి=అయి ఉన్నావు.

తా. రామా! దైవవశముచేత నీవు ఇక్కడ నాకంట బడినావు.

ఆకలిగొన్న సింహము మృగమును వెదకుచున్నట్లు నేను వెదకుచుంటిని. 13

మూ. అద్య మద్బాణవేగేన ప్రేతరాడ్విషయం గతః,
యే త్వయా నిహతాః శూరాః సహ తైశ్చ వసిష్యసి. 14

ప్ర. అ. అద్య=ఇప్పుడు, మద్బాణవేగేన=నా బాణముల వేగముచేత, ప్రేతరాడ్విషయమ్=యమలోకమును గూర్చి, గతః=వెళ్లినవాడవై, త్వయా=నీచేత, యే=ఏ, శూరాః=శూరులు, నిహతాః=చంపబడిరో, తైః సహ=వాళ్లతో కూడ, వసిష్యసి చ=నివసించగలవు.

తా. ఇపుడు నా బాణాల వేగముచేత యమలోకమునకు వెళ్లి పూర్వము నీవు చంపిన శూరులతో కూడ అక్కడ నివసించగలవు. 14

మూ. బహునాత్ర కిముక్తేన శృణు రామ వచో మమ,
పశ్యన్తు సకలా లోకాస్త్వాం మాం చైవ రణాజిరే. 15

ప్ర. అ. రామ=రామా! అత్ర=ఈ విషయమునందు, బహునా=అధికమైన, ఉక్తేన=చెప్పుటచేత, కిమ్=ఏమి ప్రయోజనము? మమ=నాయొక్క, వచః=వచనమును, శృణు=వినుము. సకలాః=సమస్తమైన, లోకాః=లోకములు, రణాజిరే=యుద్ధభూమియందు, త్వామ్=నిన్ను, మాం చైవ=నన్నూ, పశ్యన్తు=చూచెదరుగాక

తా. రామా! ఈ విషయమునందు చాలా చెప్పి ఏమి ప్రయోజనము? నా మాట వినుము. సమస్తలోకములూ కూడ యుద్ధభూమియందు నిన్ను నన్నూ చూచెదరు గాక. 15

మూ. అస్త్రైర్వా గదయా వాపి బాహుభ్యాం వా రణాజిరే,
అభ్యస్తం యేన వా రామ వర్తతాం తేన వా మృధమ్. 16

ప్ర. అ. రామ=రామా! అస్త్రైర్వా=అస్త్రములచేతనైనా, గదయా వాపి=గదచేతనైనా, యేన=దేనిచేత, అభ్యస్తమ్=అభ్యసించబడినదో, తేన వా=దానిచేతనైనా, రణాజిరే=యుద్ధభూమియందు, మృధమ్=యుద్ధము, వర్తతామ్=ప్రవర్తించుగాక.

తా. రామా! మన మిద్దరమూ యుద్ధరంగములో అస్త్రములచేత గాని, బాహువులచేత గాని, లేదా నీవు దేనితో అభ్యసించినావో దానిచేత గాని యుద్ధము చేసెదము. 16

మూ. మకరాక్షవచః శ్రుత్వా రామో దశరథాత్మజః,
అబ్రవీత్ప్రిహసన్ వాక్యముత్తరోత్తరవాదినమ్. 17

ప్ర. అ. దశరథాత్మజః=దశరథుని పుత్రుడైన, రామః=రాముడు, మకరాక్షవచః=మకరాక్షుని వచనమును, శ్రుత్వా=విని, ప్రహసన్=నవ్వుచు, ఉత్తరోత్తరవాదినమ్=ముందు ముందు మాటలాడుచునే ఉన్న వానిని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. దశరథనందనుడైన రాముడు మకరాక్షుని మాటలు విని, ఇంకా ఏమేమో మాటలాడుచున్న వానితో, నవ్వుతూ, ఇట్లనెను. 17

మూ. కత్థసే కిం వృథా రక్షో బహూన్యసదృశాని తే,
న రణే శక్యతే జేతుం వినా యుద్ధేన వాగ్బలాత్. 18

ప్ర. అ. రక్షః=రాక్షసుడా! అసదృశాని=తగని, బహూని=అనేకవాక్యములను, వృథా=వ్యర్థముగా, కిం కత్థసే=ఎందుకు గొప్పగా చెప్పుచున్నావు. యుద్ధేన వినా=యుద్ధములేకుండగా, వాగ్బలాత్=మాటల బలమువలన, రణే=యుద్ధమునందు, జేతుమ్=జయించుటకు, తే=నీకు, న శక్యమ్=శక్యము కాదు.

తా. రాక్షసుడా! శూరులకు తగని మాటలు పలుకుచు ఎందుకు వ్యర్థముగా బడాయి చెప్పుకొనెదవు? యుద్ధరంగమునందు యుద్ధము చేయకుండగా నీవు మాటల బలముచేత జయించజాలవు. 18

మూ. చతుర్దశ సహస్రాణి రక్షసాం త్వత్పితా చ యః,
త్రిశిరా దూషణశ్చాపి దణ్డకే నిహతా మయా. 19

ప్ర. అ. దణ్డకే=దండకారణ్యమునందు, మయా=నాచేత, రక్షసామ్=రాక్షసులయొక్క, సహస్రాణి= సహస్రములు, చతుర్దశ=పదునాలుగు, యః=ఎవడు, త్వత్పితా=నీ తండ్రియో అతడు, త్రిశిరాః=త్రిశిరస్సు, దూషణశ్చాపి=దూషణుడు, నిహతాః=చంపబడినారు.

తా. నేను దండకారణ్యములో పదునాలుగువేలమంది రాక్షసులను, నీ తండ్రిని, త్రిశిరస్సును, దూషణుణ్ణి చంపి ఉన్నాను. 19

మూ. స్వాశితాశ్చాపి మాంసేన గృధ్రగోమాయువాయసాః,
భవిష్యన్త్యద్య వై పాప తీక్ష్ణతుణ్డనఖాఙ్కురాః. 20

ప్ర. అ.పాప=పాపాత్ముడా! అద్య=ఇప్పుడు, తీక్ష్ణతుణ్డనఖాఙ్కురాః=వాడియైన ముక్కులు, గోళ్లు గల, గృధ్రగోమాయువాయసాః=గ్రద్దలు, నక్కలు, కాకులు, మాంసేన=మాంసముచేత, స్వాశితాః=బాగా భుజింపచేయబడినవి, భవిష్యన్తి=కాగలవు.

తా. పాపాత్ముడా! ఇప్పుడు వాడియైన ముక్కులు, గోళ్లు గల గ్రద్దలు,

నక్కలు, కాకులు బాగా మాంసమును తినగలవు. 20

మూ. రాఘవేణైవముక్తస్తు మకరాక్షో మహాబలః,
బాణౌఘానముచత్తస్మై రాఘవాయ రణాజిరే. 21

ప్ర. అ. రాఘవేణ=రామునిచే, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహా బలః=గొప్పబలము గల, మకరాక్షః=మకరాక్షుడు, రణాజిరే=యుద్ధభూమియందు, రాఘవాయ=రామునికొరకు, బాణౌఘమ్=బాణసమూహమును, అముచత్=విడచెను.

తా. గొప్ప బలము గల మకరాక్షుడు రాముని మాటలు విని, యుద్ధభూమియందు ఆ రామునిపై బాణసముదాయమును విడచెను. 21

మూ. తాన్ శరాన్ శరవర్షేణ రామశ్చిచ్ఛేద నైకధా,
నిపేతుర్భువి తే ఛిన్నా రుక్మపుఙ్ఖాః సహస్రశః. 22

ప్ర. అ. రామః=రాముడు, తాన్=ఆ, శరాన్=బాణములను, శరవర్షేణ=బా ణవర్షముచేత, నైకధా=అనేకవిధములుగా, చిచ్ఛేద=ఛేదించెను. రుక్మపుఙ్ఖాః=బంగారు పొన్నులు గల, తే=అవి, ఛిన్నాః=ఛేదింపబడినవై, సహస్రశః=వేలకొలది, భువి=నే లమీద, నిపేతుః=పడినవి.

తా. రాముడు ఆ బాణములను బాణవర్షముచేత అనేకవిధములుగా ఛేదించెను. బంగారు పొన్నులు గల ఆ బాణములు ఛేదించబడినవై వేల కొలది ముక్కలుగా అయి నేలమీద పడినవి. 22

మూ. తద్యుద్ధమభవత్తత్ర సమేత్యాన్యోన్యమోజసా,
ఖరరాక్షసపుత్రస్య సూనోర్దశరథస్య చ. 23

ప్ర. అ. తత్ర=అక్కడ, అన్యోన్యమ్=పరస్పరము, సమేత్య=కలసి, ఖరరాక్ష సపుత్రస్య=ఖరుని పుత్రునకు, దశరథస్య=దశరథునియొక్క, సూనోః చ=పుత్రునకు, ఓజసా=బలముతో, తత్=ఆ, యుద్ధమ్=యుద్ధము, అభవత్=ఆయెను.

తా. అక్కడ ఒండొరులను ఎదిరించిన రామమకరాక్షుల మధ్య గొప్ప బలప్రయోగముతో యుద్ధము జరిగెను. 23

మూ. జీమూతయోరివాకాశే శబ్దో జ్యాతలయోస్తదా,
ధనుర్ముక్తః స్వనోత్కృష్టః శ్రూయతే చ రణాజిరే. 24

ప్ర. అ. తదా=అప్పుడు, రణాజిరే=యుద్ధభూమియందు, ధను ర్ముక్తః=ధనస్సుచేత విడవబడిన, జ్యాతలయోః=నారియొక్క అరచేతియొక్క, స్వనోత్కృష్టః=ధ్వనిచేత అధికమైన, శబ్దః=శబ్దము, ఆకాశే=ఆకాశమునందు,

జీమూతయోరివ=మేఘముల శబ్దమువలె, శ్రూయతే చ=వినబడెను.

తా. అప్పుడు ఆ యుద్ధభూమియందు ధనస్సునుండి బయలుదేరిన, అరచేతితో నారిని ఒరయుటచే కలిగిన అత్యధికమైన శబ్దము ఆకాశమునందు రెండు మేఘముల శబ్దము వలె వినబడెను. 24

మూ. దేవదానవగన్ధర్వాః కింనరాశ్చ మహోరగాః,
అన్తరిక్షగతాః సర్వే ద్రష్టుకామాస్తదద్భుతమ్. 25

ప్ర. అ. అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, తత్=ఆ యుద్ధమును, ద్రష్టు కామాః=చూచుటకు కోరిక గలవారై, సర్వే=సమస్తమైన, దేవదానవగన్ధర్వాః=దేవతలు, దానవులు, గంధర్వులు, కింనరాశ్చ=కింనరులు, మహోరగాః=మహోరగులు, అన్తరిక్షగతాః=ఆకాశమును చేరిరి.

తా. ఆశ్చర్యకరమైన ఆ యుద్ధమును చూడవలె ననుకోరికతో దేవతలు, దానవులు, గంధర్వులు, కింనరులు, మహోరగులు అందరూ ఆకాశమును చేరిరి.

మూ. విద్ధమన్యోన్యగాత్రేషు ద్విగుణం వర్ధతే బలమ్,
కృతప్రతికృతాన్యోన్యం కురుతాం తౌ రణాజిరే. 26

ప్ర. అ. అన్యోన్యగాత్రేషు=ఒండొరుల అవయవములమీద, విద్ధమ్=కొట్టుట, బలమ్=బలము, ద్విగుణమ్=రెండు రెట్లు, వర్ధతే=వృద్ధిపొందెను. తౌ=వారిద్దరూ, రణాజిరే=యుద్ధభూమియందు, కృతప్రతికృతాన్యోన్యమ్=పరస్పరము చేసినదానికి ప్రతిక్రియ చేయునట్లుగా, కురుతామ్=(యుద్ధము) చేసిరి.

తా. ఒకరి అవయవములమీద ఒకరు కొట్టుట, బలమూ కూడ రెట్టింపు పెరిగెను. వారిద్దరూ యుద్ధభూమియందు ఒకరు చేసిన దానికి మరొకరు ప్రతిక్రియ చేయుచు యుద్ధము చేసిరి. 26

మూ. రామముక్తాంస్తు బాణౌఘాన్ రాక్షసస్త్వచ్ఛినద్రణే,
రక్షోముక్తాంస్తు రామో వై నైకధా ప్రాచ్ఛినచ్ఛరైః. 27

ప్ర. అ. రణే=యుద్ధమునందు, రామముక్తాన్=రామునిచేత విడువబడిన, బాణౌఘాన్=బాణసముదాయములను, రాక్షసః=రాక్షసుడు, అచ్ఛినత్=ఛేదించెను. రామః=రాముడు, రక్షోముక్తాన్=రాక్షసునిచేత విడువబడిన బాణములను, శరైః=బాణములచేత, నైకధా=అనేకవిధములుగా, ప్రాచ్ఛినత్=ఛేదించెను.

తా. ఆ యుద్ధములో రాముడు ప్రయోగించిన బాణములను ఆ రాక్షసుడు ఛేదించెను. రాక్షసుడు ప్రయోగించిన బాణాలను రాముడు బాణాలతో ముక్కముక్కలుగా ఛేదించెను. 27

మూ. బాణౌఘవితతాః సర్వా దిశశ్చ ప్రదిశస్తథా,
సంఛన్నా వసుధా చైవ సమన్తాన్న ప్రకాశతే. 28

ప్ర. అ. సర్వాః=సమస్తమైన, దిశశ్చ=దిక్కులు, తథా=మరియు, ప్రదిశః చ=విదిక్కులు, బాణౌఘవితతాః=బాణసముదాయముచేత వ్యాప్తమైనవి. సమన్తాత్=అంతటా, వసుధా చైవ=భూమి కూడ, సంఛన్నా=కప్పబడినదై, న ప్రకాశతే=ప్రకాశించలేదు.

తా. సమస్తమైన దిక్కులు, విదిక్కులు కూడ బాణసముదాయములచేత వ్యాప్తములైనవి. భూమి కూడ అంతటా కప్పబడినదై ప్రకాశించలేదు. 28

మూ. తతః క్రుద్ధో మహాబాహుర్ధనుశ్చిచ్ఛేద సంయుగే,
అష్టాభిరథ నారాచైః సూతం వివ్యాధ రాఘవః. 29

ప్ర. అ.తతః=అటుపిమ్మట, సంయుగే=యుద్ధమునందు, క్రుద్ధః=కోపించిన, మహాబాహుః=గొప్ప బాహువులు గల, రాఘవః=రాముడు, ధనుః=ధనస్సును, చిచ్ఛేద=ఛేదించెను. అథ=అటుపిమ్మట, అష్టాభిః=ఎనిమిది, నారాచైః=నారాచబాణములచేత, సూతమ్=సారథిని, వివ్యాధ=కొట్టెను.

తా. పిమ్మట మహాబాహువైన రాముడు యుద్ధమునందు కోపించి ఆ రాక్షసుని ధనస్సును ఛేదించి పిమ్మట ఎనిమిది నారాచబాణాలచేత సారథిని కొట్టెను. 29

మూ. భిత్త్వా రథం శరై రామో హత్వా అశ్వానపాతయత్,
విరథో వసుధాస్థః స మకరాక్షో నిశాచరః. 30

ప్ర. అ. రామః=రాముడు, శరైః=బాణములచేత, రథమ్=రథమును, భిత్త్వా=బ్రద్దలుకొట్టి, అశ్వాన్=గుఱ్ఱములను, హత్వా=చంపి, అపాతయత్=పడగొట్టెను. నిశాచరః=రాక్షసుడైన, సః మకరాక్షః=ఆ మకరాక్షుడు, విరథః=రథము లేనివాడై, వసుధాస్థః=నేలమీద నిలచెను.

తా. రాముడు బాణాలచేత రథమును బ్రద్దలుకొట్టి, గుఱ్ఱములను చంపి నేలమీద పడవేసెను. ఆ మకరాక్షుడు రథము లేనివాడై నేలమీద నిలచెను.

మూ. తత్తిష్ఠద్వసుధాం రక్షః శూలం జగ్రాహ పాణినా,
త్రాసనం సర్వభూతానాం యుగాన్తాగ్నిసమప్రభమ్. 31

ప్ర. అ. వసుధామ్=నేలను (నేలమీద), తిష్ఠత్=నిలచిన, తత్=ఆ, రక్షః=రాక్షసుడు, సర్వభూతానామ్= సకలప్రాణులకు, త్రాసనమ్=భయము కలిగించు, యుగాన్తాగ్నిసమప్రభమ్=ప్రలయకాలాగ్నితో సమానమైన కాంతి గల,

శూలమ్=శూలమును, పాణినా=హస్తముచేత, జగ్రాహ=గ్రహించెను.

తా. నేలమీద నిలచిన ఆ రాక్షసుడు సకలప్రాణులకు భయము కలిగించు, ప్రలయకాలాగ్నితో సమానమైన కాంతి గల శూలమును చేతితో గ్రహించెను. 31

మూ. దురవాపం మహచ్ఛూలం రుద్రదత్తం భయంకరమ్,
జాజ్వల్యమానమాకాశే సంహారాస్త్రమివాపరమ్. 32
యం దృష్ట్వా దేవతాః సర్వా భయార్తా విద్రుతా దిశః.

ప్ర. అ. యమ్=దేనిని, దృష్ట్వా=చూచి, సర్వాః=సమస్తమైన, దేవతాః=దేవతలు, భయార్తాః=భయపీడితులై, దిశః=దిక్కులనుగూర్చి, విద్రుతాః=పారిపోయిరో, అట్టి, దురవాపమ్=పొందుటకు శక్యము కానిది, రుద్రదత్తమ్=రుద్రునిచేత ఇవ్వబడినది, భయంకరమ్=భయంకరము, ఆకాశే=ఆకాశమునందు, జాజ్వల్యమానమ్=మిక్కిలి ప్రకాశించునది, అపరమ్=మరియొక, సంహారాస్త్రమ్ ఇవ=సంహారాస్త్రము వలె ఉన్న, మహత్=గొప్పదైన, శూలమ్=శూలమును, (గ్రహించెను).

తా. పొందశక్యము గాని ఆ గొప్ప శూలమును రుద్రుడు ఆతనికిచ్చి ఉండెను. ఆకాశమునందు మిక్కిలి ప్రకాశించుచున్న భయంకరమైన ఆ శూలము జగత్తును సంహరించే మరొక క్రొత్త అస్త్రము వలె ఉండెను. దానిని చూచి దేవతలందరూ భయపీడితులై, పూర్వము, దిక్కులు పట్టి పారిపోయిరి.

మూ. విభ్రామ్య చ మహచ్ఛూలం ప్రజ్వలన్తం నిశాచరః, 33
స క్రోధాత్ప్రాహిణోత్తస్మై రాఘవాయ మహాత్మనే.

ప్ర. అ. సః నిశాచరః=ఆ రాక్షసుడు, ప్రజ్వలన్తమ్=మండుచున్న, మహత్=గొప్పదైన, శూలమ్=శూలమును, విభ్రామ్య చ=త్రిప్పి, క్రోధాత్=కోపమువలన, మహాత్మనే=మహాత్ముడైన, తస్మై=ఆ, రాఘవాయ=రామునికొరకు, ప్రాహిణోత్=పంపెను.

తా. ఆ రాక్షసుడు మండుచున్న ఆ గొప్ప శూలమును త్రిప్పి, కోపముతో, మహాత్ముడైన ఆ రాముని మీదకు ప్రయోగించెను. 33

మూ. తమాపతన్తం జ్వలితం ఖరపుత్రకరాచ్చ్యుతమ్, 34
బాణైశ్చతుర్భిరాకాశే శూలం చిచ్ఛేద రాఘవః.

ప్ర. అ. రాఘవః=రాముడు, జ్వలితమ్=మండుచున్నది, ఖరపుత్రకరాత్=మకరాక్షుని చేతినుండి, చ్యుతమ్=విడవబడినది, అయిన, ఆపతన్తమ్=వచ్చి మీద పడుచున్న, తం శూలమ్=ఆ శూలమును, చతుర్భిః=నాలుగు, బాణైః=బాణములచేత,

ఆకాశే=ఆకాశమునందు, చిచ్ఛేద=ఛేదించెను.

తా. రాముడు ప్రహస్తునిచేత ప్రయోగింపబడి మీదకు వచ్చుచున్న ఆ మండుచున్న శూలమును నాలుగు బాణాలచేత ఆకాశమునందే ఛేదించివేసెను.

మూ. స భిన్నో నైకధా శూలో దివ్యహాటకమణ్డితః, 35
వ్యశీర్యత మహోల్కేవ రామబాణార్దితో భువి.

ప్ర. అ. రామబాణార్దితః=రాముని బాణములచేత కొట్టబడి, నైకధా=అనేక విధములుగా, భిన్నః=విరిగిపోయిన, దివ్యహాటకమణ్డితః=సుందరమైన బంగారముచేత అలంకరించబడిన, సః శూలః=ఆ శూలము, మహోల్కేవ=గొప్ప ఉల్కవలె, భువి=నేలమీద, వ్యశీర్యత=ముక్కలైపోయెను.

తా. రాముని బాణములచేత కొట్టబడిన, ముక్కముక్కలైపోయిన, దివ్యమైన, బంగారముచేత అలంకరింపబడిన ఆ శూలము పెద్ద ఉల్కవలె (ఆకాశమునుంచి పడు అగ్నిపిండము వలె) నేలమీద విడి విడిగా పడిపోయెను.

మూ. తచ్ఛూలం నిహతం దృష్ట్వా రామేణాక్లిష్టకర్మణా, 36
సాధు సాధ్వితి భూతాని వ్యాహరన్తి నభోగతాః.

ప్ర. అ. అక్లిష్టకర్మణా=క్లేశములేని పనులు గల, రామేణ=రామునిచేత, నిహతమ్=కొట్టబడిన, తత్=ఆ, శూలమ్=శూలమును, దృష్ట్వా=చూచి, భూతాని=సకలప్రాణులు, నభోగతాః=దేవతలు, సాధు సాధు ఇతి=బాగు బాగు అని, వ్యాహరన్తి=పలికినవి.

తా. శ్రమపడకుండా పనులు చేయు రాముడు ఆ శూలమును ఛేదించుట చూచి సకలప్రాణులు, దేవతలు "బాగు బాగు" అని పలికిరి. 36

మూ. తం దృష్ట్వా నిహతం శూలం మకరాక్షో నిశాచరః, 37
ముష్టిముద్యమ్య కాకుత్స్థం తిష్ఠ తిష్ఠేతి చాబ్రవీత్.

ప్ర. అ. నిశాచరః=రాక్షసుడైన, మకరాక్షః=మకరాక్షుడు, తమ్=ఆ, శూలమ్=శూలమును, నిహతమ్=కొట్టబడినదానినిగా, దృష్ట్వా=చూచి, ముష్టిమ్=పిడికిలిని, ఉద్యమ్య=ఎత్తి, తిష్ఠ తిష్ఠ=నిలువుము, నిలువుము, ఇతి=అని, కాకుత్స్థమ్=రాముణ్ణి గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. ఆ శూలము ఛేదించబడినట్లు చూచి మకరాక్షుడు పిడికిలి ఎత్తి "నిలువుము, నిలువుము" అని అనుచు రామునిమీదికి వచ్చెను. 37

మూ. స తం దృష్ట్వాపతన్తం తు ప్రహస్య రఘునన్దనః, 38
పావకాస్త్రం తతో రామః సందధే తు శరాసనే.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రఘునన్దనః=రఘువంశీయులకు ఆనందము చేయు, సః రామః=ఆ రాముడు, ఆపతన్తమ్=వచ్చుచున్న, తమ్=వానిని, దృష్ట్వా=చూచి, ప్రహస్య=నవ్వి, పావకాస్త్రమ్=ఆగ్నేయాస్త్రమును, శరాసనే=ధనస్సుమీద, సందధే=సంధించెను.

తా. రఘువంశమునకు ఆనందకరుడైన ఆ రాముడు మీదికి వచ్చుచున్న వానిని చూచి నవ్వుచు ధనస్సుమీద ఆగ్నేయాస్త్రమును సంధించెను. 38

మూ. తేనాస్త్రేణ హతం రక్షః కాకుత్థ్సేన తదా రణే , 39
సచ్ఛిన్నహృదయం తత్ర పపాత చ మమార చ.

ప్ర. అ. తదా=అప్పుడు, కాకుత్థ్సేన=రామునిచేత, తేన=ఆ, అస్త్రేణ=అస్త్రముచేత, హతమ్=కొట్టబడిన, రక్షః=రాక్షసుడు, భిన్నహృదయం సత్=ఛేదించబడిన హృదయము గలవాడై, తత్ర=అక్కడ, రణే=యుద్ధభూమియందు, పపాత=పడెను, మమార చ=మరణించెను.

తా. అప్పుడు రాముడు ఆ అస్త్రమును ప్రయోగించగా ఆ రాక్షసుడు, హృదయము తెగిపోయి, మరణించి పడిపోయెను. 39

మూ. దృష్ట్వా తే రాక్షసాః సర్వే మకరాక్షస్య పాతనమ్, 40
లఙ్కామేవ ప్రధావన్త రామబాణభయార్దితాః.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే రాక్షసాః=ఆ రాక్షసులు, మకరాక్షస్య=మకరాక్షునియొక్క, పాతనమ్=పడగొట్టుటను, దృష్ట్వా=చూచి, రామబాణ భయార్దితాః=రాముని బాణములవలన కలిగిన భయముచేత పీడింపబడినవారై, లఙ్కామేవ=లంకను గూర్చియే, ప్రధావన్త=పరుగెత్తిరి.

తా. మకరాక్షుడు పడగొట్టబడుట చూచి రాక్షసులందరు రాముని బాణములకు భయపడి లంకలోనికి పారిపోయిరి. 40

మూ. దశరథనృపసూనుబాణవేగై
రజనిచరం నిహతం ఖరాత్మజం తమ్,
ప్రదదృశురథ దేవతాః ప్రహృష్టా
గిరిమివ వజ్రహతం యథా వికీర్ణమ్. 41

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాణ్డే నవపఞ్చతితమః పర్గః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, దశరథనృపసూనుబాణవేగైః=రాముని బాణముల వేగములచేత, నిహతమ్=చంపబడిన, ఖరాత్మజమ్=ఖరునిపుత్రుడైన, తమ్=ఆ,

రజనిచరమ్=రాక్షసుణ్ణి, దేవతాఃదేవతలు, ప్రహృష్టాఃసంతోషించినవారై, వజ్రహతమ్=వజ్రముచేత కొట్టబడిన, విక్షీర్ణమ్=చిమ్మివేయబడిన, గిరిమివ=పర్వతమును వలె, ప్రదదృశుఃచూచిరి.

తా. అప్పుడు రామబాణవేగముచేత చంపబడిన ఆ మకరాక్షుడు వజ్రముచేత కొట్టబడిన పర్వతము పడియున్నట్లు పడి ఉండుట చూచి దేవతలు సంతోషించిరి. 41

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో డెబ్బదితొమ్మిదవ సర్గ సమాప్తము.

# అథ అశీతితమః సర్గః

[రావణుడు పంపగా ఇంద్రజిత్తు ఘోరయుద్ధము చేయుట. వానిని చంపేవిషయమున రామలక్ష్మణులు మాటలాడుకొనుట.]

మూ. మకరాక్షం హతం శ్రుత్వా రావణః సమితింజయః,
రోషేణ మహతావిష్టో దన్తాన్ కటకటాయ్య చ. 1
కోపితశ్చ తదా తత్ర కిం కార్యమితి చిన్తయన్,
ఆదిదేశాథ సంక్రుద్ధో రణాయేన్ద్రజితం సుతమ్. 2

ప్ర. అ. సమితింజయః=యుద్ధమును జయించు, రావణః=రావణుడు, మకరాక్షమ్=మకరాక్షున్ని, హతమ్=చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, మహతా=గొప్పదైన, రోషేణ=కోపముతో, ఆవిష్టః=కూడినవాడై, దన్తాన్=దంతములను, కటకటాయ్య చ=కటకటా కొరికి, కుపితశ్చ=కోపించినవాడై, తదా=అప్పుడు, తత్ర=అక్కడ, కిమ్=ఏమి, కార్యమ్=చేయతగినది, ఇతి=అని, చిన్తయన్=ఆలోచించుచూ, అథ=పిమ్మట, సంక్రుద్ధః=మిక్కిలి కోపించినవాడై, సుతమ్=కుమారుడైన, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును, రణాయ=యుద్ధముకొరకు, ఆదిదేశ=ఆజ్ఞాపించెను.

తా. యుద్ధములను జయించు రావణుడు మకరాక్షుడు చంపబడినట్లు విని కోపావేశముతో దంతములను కటకటలాడించుచూ అప్పుడు అక్కడ ఏమి చేయవలెను అని ఆలోచించుచు చాలా కోపించినవాడై కుమారుడైన ఇంద్రజిత్తును యుద్ధమునకు వెళ్లు మని ఆజ్ఞాపించెను. 1, 2

మూ. జహి వీర మహావీర్యౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
అదృశ్యో దృశ్యమానో వా సర్వథా త్వం బలాధికః. 3

ప్ర. అ. వీర=ఓ వీరుడా!, అదృశ్యః=కనబడనివాడవైగాని, దృశ్యమానో వా=కనబడుచున్నవాడవై గాని, మహావీర్యౌ=గొప్ప పరాక్రమము గల, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, జహి=చంపుము. సర్వథా=అన్నివిధముల, త్వమ్=నీవు, బలాధికః=బలముచేత గొప్పవాడవు.

తా. ఓ! వీరుడా! నీవు కనబడుచూ గాని, కనబడకుండా గాని మహాపరాక్రమవంతులైన సోదరులైన రామలక్ష్మణులను చంపుము. నీవు అన్ని విధముల బలముచే గొప్పవాడవు. 3

మూ. త్వమప్రతిమకర్మాణమిన్ద్రిం జయసి సంయుగే,
కిం పునర్మానుషా దృష్ట్వా న వధిష్యసి సంయుగే. 4

ప్ర. అ. త్వమ్=నీవు, సంయుగే=యుద్ధమునందు, అప్రతిమకర్మాణమ్=సాటిలేని పనిగల, ఇన్ద్రిమ్=ఇంద్రుణ్ణి, జయసి=జయించుచున్నావు. సంయుగే=యుద్ధమునందు, మానుషా=మనుష్యులను, దృష్ట్వా=చూచి, కిం పునః న వధిష్యసి=వధింపజాలవా?

తా. నీవు యుద్ధములో సాటి లేని పనులు చేయు ఇంద్రుణ్ణి జయించుచున్నావు. అట్టి నీవు యుద్ధములో ఆ మానవు లిద్దరినీ చూచి వధింపజాలవా? 4

మూ. తథోక్తో రాక్షసేన్ద్రేణ ప్రతిగృహ్య పితుర్వచః,
యజ్ఞభూమౌ స విధివత్ పావకం జుహావేన్ద్రజిత్. 5

ప్ర. అ. రాక్షసేన్ద్రేణ=రావణునిచేత, తథా=అట్లు, ఉక్తః=పలుకబడిన, సః=ఆ, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, పితుః=తండ్రియొక్క, వచః=వచనమును, ప్రతిగృహ్య=స్వీకరించి, యజ్ఞభూమౌ=యజ్ఞభూమియందు, విధివత్=యథాశాస్త్రముగా, పావకమ్=అగ్నిని, జుహావ=హోమముచేసెను.

తా. ఆ ఇంద్రజిత్తు రావణుని మాటలు విని తండ్రియైన ఆతని వచనమును స్వీకరించి, యజ్ఞభూమియందు యథాశాస్త్రముగా అగ్నిలో హోమము చేసెను. 5

మూ. జుహ్వతశ్చాపి తత్రాగ్నిం రక్తోష్ణీషధరాః స్త్రియః,
ఆజగ్ముస్తత్ర సమ్భ్రాన్తా రాక్షస్యో యత్ర రావణిః. 6

ప్ర. అ. తత్ర=అక్కడ, అగ్నిమ్=అగ్నిని, జుహ్వతః చ అపి=అతడు హోమము చేయుచుండగా, రక్తోష్ణీషధరాః=ఎఱని తలపాగలను ధరించిన, రాక్షస్యః స్త్రియః=రాక్షసస్త్రీలు, రావణిః=ఇంద్రజిత్తు, యత్ర=ఎక్కడ ఉన్నాడో, తత్ర=అచటికి, సమ్భ్రాన్తాః=తొందరపడుచున్నవారై, ఆజగ్ముః=వచ్చిరి.

తా. ఇంద్రజిత్తు హోమముచేయ సంకల్పించగానే రాక్షసస్త్రీలు తొందర పడుచూ (ఋత్విక్కులకొరకై) ఎఱని తలపాగలను తీసికొని ఆతడున్న చోటికి వచ్చిరి. 6

మూ. శస్త్రాణి శరపత్రాణి సమిధోఽథ విభీతకాః,
లోహితాని చ వాసాంసి స్రువం కార్ష్ణాయసం తథా. 7

ప్ర. అ. శరపత్రాణి=రెల్లు గడ్డి ఆకులు, శస్త్రాణి=వేదికదగ్గర పరిచేవిగాను,

విభీతకాః=విభీతకవృక్షకాష్ఠములు, సమిధః=సమిధలుగాను, అథ=మరియు, లోహితాని=ఎఱ్ఱని, వాసాంసి=వస్త్రములు, తథా=మరియు, కార్ష్ణాయసమ్=ఇనుము వికారమైన, స్రువమ్=స్రువము (ఆయెను).

తా. ఆ హోమమునందు రెల్లుగడ్డి పరకలు వేదికచుట్టూ పరిచే తృణములుగానూ, విభీతకదారుఖండములు సమిధలుగానూ ఉపయోగింపబడెను. (ఋత్విక్కులకు) ఎఱ్ఱని వస్త్రములూ, ఇనుపస్రువమూ ఉపయోగింపబడెను. 7

మూ. సర్వతోఽగ్నిం సమాస్తీర్య శరపత్రైః సతోమరైః,
ఛాగస్య పర్వకృష్టస్య గలం జగ్రాహ జీవతః. 8

ప్ర. అ. అగ్నిం సర్వతః=అగ్నికి అన్ని వైపుల, సతోమరైః=తోమరములతో కూడిన, శరపత్రైః=రెల్లుగడ్డిపరకలచేత, సమాస్తీర్య=పరచి, జీవతః=జీవించియున్న, పర్వకృష్టస్య=పూర్తిగా నల్లనైన, ఛాగస్య=మేకయొక్క, గలమ్=కంఠమును, జగ్రాహ=గ్రహించెను.

తా. అగ్ని చుట్టూ రెల్లుగడ్డి, తోరములూ పరచి ప్రాణాలతో ఉన్న పూర్తిగా నల్లనైన మేక కంఠము పట్టి దానిని బలి ఇచ్చెను. 8

మూ. సకృద్ధోమసమిద్ధస్య విధూమస్య మహార్చిషః,
బభూవుస్తాని లిఙ్గాని విజయం దర్శయన్తి చ. 9

ప్ర. అ. సకృత్=ఒకమారు, హోమసమిద్ధస్య=హోమముచేత వృద్ధిపొందింపబడిన, విధూమస్య=ధూమము లేని, మహార్చిషః=గొప్ప జ్వాలగల (అగ్నియొక్క), విజయమ్=విజయమును, దర్శయన్తి=చూపించు, తాని=ఆ లిఙ్గాని=చిహ్నములు, బభూవుః=ఐనవి.

తా. ఒక్కమారు హోమము చేయుటచే వృద్ధిపొంది అగ్ని ధూమము లేక గొప్ప జ్వాలతో ప్రజ్వలించుచుండగా, విజయసూచకములైన కొన్ని చిహ్నములు కనబడినవి. 9

మూ. ప్రదక్షిణావర్తశిఖస్తప్తహాటకసన్నిభః,
హవిస్తత్ప్రతిజగ్రాహ పావకః స్వయముత్థితః. 10

ప్ర. అ. ప్రదక్షిణావర్తశిఖః=ప్రదక్షిణముగా తిరుగుచున్న జ్వాలలుగల, తప్తహాటకసన్నిభః=కరిగించిన బంగారముతో సమానమైన, పావకః=అగ్ని, స్వయమ్=స్వయముగా, ఉత్థితః=పైకి లేచినవై, తత్=ఆ, హవిః=హవిస్సును, ప్రతిజగ్రాహ=స్వీకరించెను.

తా. ప్రదక్షిణముగా సుడులు తిరుగుచున్న జ్వాలలతో, కరిగించిన

బంగారము వంటి రంగు గల అగ్ని స్వయముగా పైకి లేచి ఆ హవిస్సును స్వీకరించెను. 10

మూ. హుత్వాగ్నిం తర్పయిత్వాథ దేవదానవరాక్షసాన్,
ఆరురోహ రథశ్రేష్ఠమన్తర్ధానగతం శుభమ్. 11

ప్ర. అ. అగ్నిమ్=అగ్నిని, హుత్వా=హోమముచేసి, అథ=పిమ్మట, దేవదానవరాక్షసాన్=దేవతలనూ, దానవులనూ, రాక్షసులనూ, తర్పయిత్వా=తృప్తిపొందించి, అన్తర్ధానగతమ్=అంతర్ధానము పొందిన, శుభమ్=సుందరమైన, రథశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. అగ్నిలో హోమము చేసి, (అభిచారక్రియకు సంబంధించిన) దేవదానవరాక్షసులకు తృప్తి కలిగించి, ఇతరులకు కనబడని, అందమైన, శ్రేష్ఠమైన రథమును ఎక్కెను. 11

మూ. స వాజిభిశ్చతుర్భిస్తు బాణైస్తు నిశితైర్యుతః,
ఆరోపితమహాచాపః శుశుభే స్యన్దనోత్తమః. 12

ప్ర. అ. చతుర్భిః=నాలుగు, వాజిభిః=గుర్రములతోనూ, నిశితైః=వాడియైన, బాణైః=బాణములతోనూ, యుతః=కూడిన, ఆరోపితమహాచాపః=ఎక్కించబడిన గొప్ప ధనుస్సులు గల, సః=ఆ, స్యన్దనోత్తమః=ఉత్తమమైన రథము, శుశుభే=ప్రకాశించెను.

తా. ప్రకాశించుచున్న ఉత్తమమైన ఆ రథమును నాలుగు గుర్రములు లాగుచుండెను. వాడియైన బాణములు గొప్ప ధనుస్సులూ దానిపై ఎక్కించబడెను.

మూ. జాజ్వల్యమానో వపుషా తపనీయపరిచ్ఛదః,
మృగైశ్చన్ద్రార్ధచన్ద్రైశ్చ స రథః సమలంకృతః. 13

ప్ర. అ. వపుషా=దేహముతో, జాజ్వల్యమానః=ఎక్కువగా ప్రకాశించుచున్న, తపనీయపరిచ్ఛదః=బంగారు ఆవరణములు గల, సః=ఆ, రథః=రథము, మృగైః=మృగములచేతను, చన్ద్రార్ధచన్ద్రైశ్చ=చంద్రాకారములు, అర్ధచంద్రాకారములూ ఐన రచనలచేతనూ, సమలంకృతః=అలంకరింపబడినది.

తా. బంగారపు ఆచ్ఛాదన కలిగి, మిక్కిలి ప్రకాశించుచున్న ఆ రథము మృగములచేతనూ, చంద్రాకార- అర్ధచంద్రాకారరచనలచేతనూ అలంకరింపబడెను.

మూ. జామ్బూనదమహాకమ్బుర్దీప్తపావకసన్నిభః,
బభూవేన్ద్రజితః కేతుర్వైదూర్యసమలంకృతః. 14

ప్ర. అ. జామ్బూనదమహాకమ్బుః=బంగారము వికారమైన పెద్ద వలయము

కలదీ, దీప్తపావకసన్నిభః=మండుచున్న అగ్నితో సమానమూ ఐన, ఇన్ద్రజితః=ఇంద్రజిత్తు యొక్క, కేతుః=ధ్వజము, వైడూర్యసమలంకృతః=వైడూర్యమణులచేత అలంకరింపబడినదై, బభూవ=ఉండెను.

తా. మండుచున్న అగ్నితో సమానమైన ఇంద్రజిత్తు రథముపై నున్న ధ్వజము పెద్ద బంగారపు వలయముచేత, వైడూర్యమణులచేత అలంకరింపబడి ఉండెను. 14

మూ. తేన చాదిత్యకల్పేన బ్రహ్మాస్త్రేణ చ పాలితః,
స బభూవ దురాధర్షో రావణిః సుమహాబలః. 15

ప్ర. అ. ఆదిత్యకల్పేన=సూర్యునితో సమానమైన, తేన బ్రహ్మాస్త్రేణ=ఆ బ్రహ్మాస్త్రముచేత, పాలితః=రక్షింపబడిన, సుమహాబలః=చాల గొప్ప బలము గల, సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, దురాధర్షః=ఎదిరింప శక్యము కానివాడుగా, బభూవ=ఆయెను.

తా. సూర్యుని వంటి ఆ బ్రహ్మాస్త్రముచే రక్షింపబడుచున్న మహాబలశాలియైన ఆ ఇంద్రజిత్తు ఎదిరింప శక్యము కానివాడు ఆయెను. 15

మూ. సోఽభినిర్యాయ నగరాదిన్ద్రజిత్సమితిఞ్జయః,
హుత్వాగ్నిం రాక్షసైర్మన్త్రైరన్తర్ధానగతోఽబ్రవీత్. 16

ప్ర. అ. సమితిఞ్జయః=యుద్ధమును జయించు, సః ఇన్ద్రజిత్=ఆ ఇంద్రజిత్తు, రాక్షసైః=రాక్షసదేవతాకములైన, మన్త్రైః=మంత్రములచేత, అగ్నిమ్=అగ్నిని, హుత్వా=హోమముచేసి, నగరాత్=నగరమునుండి, అభినిర్యాయ=బయలుదేరి, అన్తర్ధానగతః=అంతర్ధానము చెందినవాడై, అబ్రవీత్=పలికెను.

తా. యుద్ధములలో జయించు ఆ ఇంద్రజిత్తు రాక్షసదేవతాకములైన (లేదా రాక్షసులకు మాత్రమే తెలిసిన) మంత్రములచేత అగ్నిలో హోమము చేసి అంతర్ధానము చెంది నగరమునుండి బయలుదేరి ఇట్లు పలికెను. 16

మూ. అద్య హత్వా రణే యౌ తౌ మిథ్యాప్రవ్రజితౌ వనే,
జయం పిత్రే ప్రదాస్యామి రావణాయ రణార్జితమ్. 17

ప్ర. అ. యౌ=ఏ రామలక్ష్మణులు, వనే=వనమునందు, మిథ్యాప్రవ్రజితౌ=అపత్యముగా వనవాసము చేయుచున్నారో, తౌ=వారిని, రణే=యుద్ధమునందు, అద్య=నేడు, హత్వా=చంపి, పిత్రే=తండ్రియైన, రావణాయ=రావణునికొరకు, రణార్జితమ్=యుద్ధమునందు సంపాదించబడిన, జయమ్=జయమును, ప్రదాస్యామి=ఇచ్చెదను.

తా. అసత్యముగా వనవాసము చేయుచున్న ఆ రామలక్ష్మణులను నేడు యుద్ధమునందు చంపి నా తండ్రియైన రావణునకు యుద్ధమునందు సంపాదించిన జయమును ఇచ్చెదను. 17

మూ. అద్య నిర్వానరాముర్వీం హత్వా రామం చ లక్ష్మణమ్,
కరిష్యే పరమాం ప్రీతిమిత్యుక్త్వాన్తరధీయత. 18

ప్ర. అ. అద్య=నేడు, ఉర్వీమ్=భూమిని, నిర్వానరాం=వానరులు లేనిదానినిగా చేసి, రామమ్=రాముణ్ణీ, లక్ష్మణం చ=లక్ష్మణుణ్ణీ, హత్వా=చంపి, పరమామ్=గొప్పదైన, ప్రీతిమ్=సంతోషమును, కరిష్యే=చేయగలను. ఇతి=అని, ఉక్త్వా=పలికి, అన్తరధీయత=అంతర్ధానము చెందెను.

తా. నేడు భూమిమీద వానరులు లేకుండగా చేసి, రామలక్ష్మణులను చంపి గొప్ప సంతోషమును కలిగించెదను. ఇట్లు పలికి అతడు అంతర్ధానము చెందెను. 18

మూ. ఆపపాతాథ సంక్రుద్ధో దశగ్రీవేణ చోదితః,
తీక్ష్ణకార్ముకనారాచైస్తీక్ష్ణస్త్విన్ద్రారిపూ రణే. 19

ప్ర. అ. తీక్ష్ణకార్ముకనారాచైః=తీక్ష్ణములైన ధనుస్సులచేత, నారాచబాణములచేత, రణే=యుద్ధమునందు, తీక్ష్ణః=తీక్ష్ణుడయిన, ఇన్ద్రారిపుః=ఇంద్రజిత్తు, దశగ్రీవేణ=రావణునిచేత, చోదితః=ప్రేరేపింపబడినవాడై, అథ= అటుపిమ్మట, సంక్రుద్ధః=కోపించినవాడై, పపాత=శీఘ్రముగా వచ్చెను.

తా. వాడియైన ధనుస్సులచేత, నారాచబాణములచేత యుద్ధములో భయంకరుడైన ఇంద్రజిత్తు రావణుడు ప్రేరేపించగా కోపముతో శీఘ్రముగా వచ్చెను. 19

మూ. స దదర్శ మహావీర్యౌ నాగౌ త్రిశిరసావివ,
సృజన్తావిషుజాలాని వీరౌ వానరమధ్యగౌ. 20

ప్ర. అ. సః=అతడు, మహావీర్యౌ=గొప్ప పరాక్రమముకలవారూ, త్రిశిరసౌ=మూడు తలలు గల, నాగౌ ఇవ=సర్పముల వలె ఉన్నవారు, ఇషుజాలాని=బాణముల సముదాయములను, సృజన్తౌ=విడుచుచున్నవారూ, వానరమధ్యగౌ=వానరుల మధ్యయం దున్నవారూ ఐన, వీరౌ=ఇద్దరు వీరులను, దదర్శ=చూచెను.

తా. ఆ ఇంద్రజిత్తు బాణములను వర్షించుచున్న ఇద్దరు వీరులను చూచెను. గొప్ప పరాక్రమము గల ఆ ఇద్దరూ వానరుల మధ్య మూడు తలల సర్పముల వలె ఉండిరి. 20

మూ. ఇమౌ తావితి సంచిన్త్య సజ్యం కృత్వా చ కార్ముకమ్,
సన్తతానేషుధారాభిః పర్జన్య ఇవ వృష్టిమాన్. 21

ప్ర. అ. ఇమౌ=వీరిద్దరూ, తౌ=ఆ రామలక్ష్మణులు, ఇతి=అని, సంచిన్త్య=ఆలోచించి, కార్ముకమ్=ధనుస్సును, సజ్యమ్=నారితో కూడినదానినిగా, కృత్వా=చేసి, వృష్టిమాన్=వర్షము గల, పర్జన్యః ఇవ=మేఘము వలె, ఇషుధారాభిః=బాణధారలచేత్ సన్తతాన=కప్పివేసెను.

తా. వీళ్లే ఆ రామలక్ష్మణులు అని గుర్తించి ధనుస్సునకు నారి బిగించి వర్షించుచున్న మేఘము వలె వారిని బాణధారలతో కప్పివేసెను. 21

మూ. స తు వైహాయసం ప్రాప్య సరథో రామలక్ష్మణౌ,
అచక్షుర్విషయే తిష్ఠన్వివ్యాధ నిశితైః శరైః. 22

ప్ర. అ. సరథః=రథముతో కూడిన, సః=అతడు, వైహాయసమ్=ఆకాశమును, ప్రాప్య=పొంది, అచక్షుర్విషయే=నేత్రములకు గోచరము కాకుండగా, తిష్ఠన్=ఉన్నవాడై, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, వివ్యాధ=కొట్టెను.

తా. రథము నెక్కిన ఆ ఇంద్రజిత్తు ఆకాశములో ఉండి ఎవ్వరికిని కనబడనివాడై వాడియైన బాణములతో రామలక్ష్మణులను కొట్టెను. 22

మూ. తౌ తస్య శరవేగేన పరీతౌ రామలక్ష్మణౌ,
ధనుషీ సశరే కృత్వా దివ్యమస్త్రం ప్రచక్రతుః. 23

ప్ర. అ. తస్య=వానియొక్క, శరవేగేన=బాణవేగముచేత, పరీతౌ=వ్యాపించబడిన, తౌ రామలక్ష్మణౌ=ఆ రామలక్ష్మణులు, ధనుషీ=ధనుస్సులను, సశరే=బాణములతో కూడినవాటినిగా, కృత్వా=చేసి, దివ్యమ్=దివ్యమైన, అస్త్రమ్=అస్త్రమును, ప్రచక్రతుః=ప్రయోగించిరి.

తా. ఆ ఇంద్రజిత్తు ప్రయోగించిన బాణముల వేగముచేత పీడింపబడిన రామలక్ష్మణులు ధనుస్సులపై బాణములు సంధించి దివ్యాస్త్రములను ప్రయోగించిరి. 23

మూ. ప్రచ్ఛాదయన్తౌ గగనం శరజాలైర్మహాబలౌ,
తమస్త్రైః సూర్యసంకాశైర్నివ పస్పర్శతుః శరైః. 24

ప్ర. అ. మహాబలౌ=గొప్ప బలము గల ఆ రామలక్ష్మణులు, శరజాలైః=బాణముల సముదాయముల చేత, గగనమ్=ఆకాశమును, ప్రచ్ఛాదయన్తౌ=కప్పుచున్నవారై, సూర్యసంకాశైః=సూర్యునితో సమానమైన, అస్త్రైః=అస్త్రములచేతనూ,

శరైః=బాణములచేతనూ, తమ్=వానిని, న పస్పర్శతుః=స్పృశించలేదు.

తా. గొప్ప బలము గల ఆ రామలక్ష్మణులు బాణసముదాయముచేత ఆకాశమును కప్పివేయుచున్ననూ, సూర్యునితో సమానమైన అస్త్రములచేత గానీ, బాణముల చేత గానీ ఆతనిని స్పృశింపజాలకపోయిరి. 24

మూ. స హి ధూమాన్ధకారం చ చక్రే ప్రచ్ఛాదయన్నభః,
దిశశ్చాన్తర్దధే శ్రీమాన్నీహారతమసా వృతాః. 25

ప్ర. అ. సః=అతడు, నభః=ఆకాశమును, ప్రచ్ఛాదయన్=కప్పివేయుచూ, ధూమాన్ధకారమ్=పొగచీకటిని, చక్రే=చేసెను. శ్రీమాన్=శ్రీమంతుడైన ఆతడు, నీహారతమసా=పొగమంచువంటి చీకటితో, వృతాః=కూడిన, దిశశ్చ=దిక్కులను, అన్తర్దధే=కప్పివేసెను.

తా. శ్రీమంతుడైన ఆ ఇంద్రజిత్తు పొగచీకటి కల్పించి, ఆకాశమును కప్పివేసెను. దిక్కులను కూడా పొగమంచువంటి చీకటితో కనబడకుండా చేసెను. 25

మూ. నైవ జ్యాతలనిర్ఘోషో న చ నేమిఖురస్వనః,
శుశ్రువే చరతస్తస్య న చ రూపం ప్రకాశతే. 26

ప్ర. అ. తస్య=అతడు, చరతః=సంచరించుచుండగా, జ్యాతలనిర్ఘోషః=నారియొక్క ధ్వని, నైవ శుశ్రువే=వినబడలేదు. నేమిఖురస్వనః చ=చక్రాన్తములయొక్క, డెక్కల యొక్క ధ్వనికూడ, న చ=వినబడలేదు. రూపం చ =రూపము కూడా, న ప్రకాశతే=ప్రకాశించలేదు.

తా. ఆ ఇంద్రజిత్తు సంచరించుచుండగా ధనుష్టంకారధ్వని గాని, చక్రాన్తముల ధ్వని గాని, డెక్కల చప్పుడుగాని వినబడలేదు. ఆతని రూపము కనబడలేదు. 26

మూ. ఘనాన్ధకారే తిమిరే శిలావర్షమివాద్భుతమ్,
స వవర్ష మహాబాహుర్నారాచశరవృష్టిభిః. 27

ప్ర. అ. మహాబాహుః=గొప్ప బాహువులు గల, సః=అతడు, ఘనాన్ధకారే=దట్టమైన, కనులు కనిపించకుండా చేయు, తిమిరే=చీకటియందు, నారాచశరవృష్టిభిః=నారాచబాణముల వర్షముల చేత, అద్భుతమ్= ఆశ్చర్యకరమైన, శిలావర్షమివ=శిలావర్షమును వలె, వవర్ష=వర్షించెను.

తా. గొప్ప బాహువులు గల ఆ ఇంద్రజిత్తు కండ్లు కనిపించని దట్టమైన చీకటిలో నారాచబాణముల వర్షమును ఆశ్చర్యకరమైన శిలావర్షమును

వలె వర్షించెను. 27

మూ. స రామం సూర్యసంకాశైః శరైర్దత్తవరైర్భృశమ్,
వివ్యాధ సమరే క్రుద్ధః సర్వగాత్రేషు రావణిః. 28

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, క్రుద్ధః=కోపించిన, సః=ఆ, రావణిః=ఇంద్రజిత్తు, దత్తవరైః=ఇవ్వబడిన వరము గల, సూర్యసంకాశైః=సూర్యునితో సమానమైన, శరైః=బాణములచేత, రామమ్=రాముణ్ణి, సర్వగాత్రేషు=అన్ని అవయవములయందు, భృశమ్=మిక్కిలి, వివ్యాధ=కొట్టెను.

తా. కోపించిన ఆ ఇంద్రజిత్తు యుద్ధములో వరము పొందిన సూర్యునివలె ప్రకాశించుచున్న బాణములతో రాముణ్ణి అన్ని అవయవములయందు అధికముగా కొట్టెను. 28

మూ. తౌ హన్యమానౌ నారాచైర్ధారాభిరివ పర్వతౌ,
హేమపుజ్ఖాన్నరవ్యాఘ్రౌ తిగ్మాన్ముముచతుః శరాన్. 29

ప్ర. అ. ధారాభిః=వర్షధారలచేత, పర్వతౌ ఇవ=పర్వతములు వలె, నారాచైః=నారాచబాణములచేత, హన్యమానౌ=కొట్టబడుచున్న, నరవ్యాఘ్రౌ=నరులలో శ్రేష్ఠులైన, తౌ=ఆ రామలక్ష్మణులు, హేమపుజ్ఖాన్=బంగారు పొన్నులు గల, తిగ్మాన్=వాడియైన, శరాన్=బాణములను, ముముచతుః=విడచిరి.

తా. జలధారలచేత పర్వతముల వలె నారాచబాణములచేత కొట్టబడుచున్న నరశ్రేష్ఠులైన ఆ రామలక్ష్మణులు బంగారు పొన్నులు గల వాడియైన బాణములను ప్రయోగించిరి. 29

మూ. అన్తరిక్షే సమాసాద్య రావణిం కఙ్కపత్రిణః,
నికృత్య పతగా భూమౌ పేతుస్తే శోణితోక్షితాః. 30

ప్ర. అ. కఙ్కపత్రిణః=గ్రద్దల రెక్కలు గల, తే=ఆ, పతగాః=బాణములు, అన్తరిక్షే=ఆకాశమునందు, రావణిమ్=ఇంద్రజిత్తును, సమాసాద్య=పొంది, నికృత్య=ఖండించి, శోణితోక్షితాః=రక్తముచేత పూయబడినవై, భూమౌ=భూమియందు, పేతుః=పడినవి.

తా. గ్రద్ద రెక్కలు కట్టిన ఆ బాణములు ఆకాశమునందు ఇంద్రజిత్తును చేరి, వాని శరీరమును ఛేదించి, రక్తముతో తడిసి, నేలమీద పడినవి. 30

మూ. అతిమాత్రం శరౌఘేణ దీప్యమానౌ నరోత్తమౌ,
తానిషూన్ పతతో భల్లైరనేకైర్వ్యచకర్తతుః. 31

ప్ర. అ. శరౌఘేణ=బాణసముదాయముచేత, అతిమాత్రమ్=మిక్కిలి, దీప్య

మానౌ=ప్రకాశించుచున్న, నరోత్తమౌ=ఆ నరశ్రేష్ఠులు, పతతః=తమమీద పడుచున్న, తాన్ ఇషూన్=ఆ బాణములను, అనేకైఃశ=అనేకములైన, భల్లైఃశ=భల్లబాణములచేత, విచకర్తతుఃశ=ఛేదించిరి.

తా. ఇంద్రజిత్తు ప్రయోగించిన బాణముల సముదాయముచేత మిక్కిలి ప్రకాశించుచున్న ఆ రామలక్ష్మణులు తమపై పడుచున్న ఆ బాణములను అనేక భల్లబాణములచేత ఛేదించిరి. 31

మూ. యతో హి దదృశాతే తౌ శరాన్ నిపతితాన్ శితాన్,
తతస్తు తౌ దాశరథీ సస్పృజాతేఽస్త్రముత్తమమ్. 32

ప్ర. అ. తౌ=వారు, యతఃశ=ఎటువైపునుండి, నిపతితాన్=పడిన, శితాన్=వాడియైన, శరాన్=బాణములను, దదృశాతే=చూచిరో, తతఃశ=అటువైపున, తౌ దాశరథీ=ఆ రామలక్ష్మణులు, ఉత్తమమ్=ఉత్తమమైన, అస్త్రమ్=అస్త్రమును, సస్పృజాతే=విడిచిరి.

తా. ఆ రామలక్ష్మణులు వాడియైన బాణములు ఎటువైపునుండి వచ్చుచున్నట్లు కనబడెనో అటు ఉత్తమాస్త్రములను ప్రయోగించుచుండిరి. 32

మూ. రావణిస్తు దిశఃశ సర్వా రథేనాతిరథోఽపతత్,
వివ్యాధ తౌ దాశరథీ లఘ్వస్త్రో నిశితైఃశ శరైఃశ. 33

ప్ర. అ. అతిరథఃశ=అతిరథుడైన, రావణిస్తు=ఇంద్రజిత్తైతే, రథేనశ=రథముచేత, సర్వాఃశ=సమస్తమైన, దిశఃశ=దిక్కులనుగూర్చి, అపతత్=శీఘ్రముగా వెళ్లెను. లఘ్వస్త్రఃశ=లఘువైన అస్త్రము గల (అస్త్రప్రయోగమునందు చురుకుదనము గల) అతడు, తౌ దాశరథీ=ఆ రామలక్ష్మణులను, నిశితైఃశ=వాడియైన, శరైఃశ=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. అతిరథుడైన ఇంద్రజిత్తు రథముచేత అన్ని దిక్కులలోనూ శీఘ్రముగా సంచరించుచు, అస్త్రలాఘవమును చూపుచూ, వాడియైన బాణములతో ఆ రామలక్ష్మణులను కొట్టెను. 33

మూ. తేనాతివిద్ధౌ తౌ వీరౌ రుక్మపుంఖైఃశ సుసంహతైఃశ,
బభూవతుర్దాశరథీ పుష్పితావివ కింశుకౌ. 34

ప్ర. అ. సుసంహతైఃశ=బాగా కలిసిన, ఎడతెరిపి లేని, రుక్మపుఙ్ఖైఃశ=బంగారు పొన్నులు గల బాణములచేత, తేన=వానిచేత, అతివిద్ధౌ=అధికముగా కొట్టబడిన, వీరౌ=వీరులైన, తౌ దాశరథీ=ఆ రామలక్ష్మణులు, పుష్పితౌ=పుష్పించిన, కింశుకౌ ఇవ=కింశుకవృక్షములు వలె, బభూవతుఃశ=అయిరి.

తా. వీరులైన ఆ రామలక్ష్మణులు బంగారు పొన్నులు గల బాణములతో ఇంద్రజిత్తు ఎడతెరిపిలేకుండా కొట్టుటచే పుష్పించిన కింశుకవృక్షములు వలె అయిరి. 34

మూ. నాస్య వేగగతిం కశ్చిన్న చ రూపం ధనుఃశరాన్,
న చాన్యద్విదితం కించిత్ సూర్యస్యేవాభ్రసంప్లవే. 35

ప్ర. అ. అభ్రసంప్లవే=మేఘముల అత్యధికప్రవాహమునందు, సూర్యస్యేవ=సూర్యునియొక్క వలె, అస్య=వీనియొక్క, వేగగతిమ్=వేగగమనమును, కశ్చిత్=ఎవ్వడూ, న=తెలుసుకొనలేదు; రూపమ్=రూపమునూ, ధనుఃషు=ధనుస్సునూ, శరాన్=బాణములనూ, న=తెలుసుకొనలేదు. అన్యత్=మరియొకటి, కించిత్=ఏదియు, న విదితమ్=తెలియబడలేదు.

తా. మేఘములు దట్టముగా కప్పినపుడు సూర్యుని గమనాదులను వలె ఆతని వేగగమనమును గాని, రూపమును గాని, ధనుస్సును గాని, బాణములను గాని, ఇతరమైన దేనినీ గాని ఎవ్వరునూ తెలిసికొనజాలకపోయిరి. 35

మూ. తేన విద్ధాశ్చ హరయో నిహతాశ్చ గతాసవః,
బభూవుః శతశస్తత్ర పతితా ధరణీతలే. 36

ప్ర. అ. తేన=వానిచేత, విద్ధాఃకొట్టబడిన, హరయఃవానరులు, నిహతాఃచంపబడిరి. గతాసవఃపోయిన ప్రాణములు కలవారై, శతశఃవందలకొలదీ, తత్ర=అక్కడ, ధరణీతలే=భూమిమీద, పతితాఃపడినవారు, బభూవుఃఅయిరి.

తా. వానిచే కొట్టబడిన వానరులు చంపబడిరి. ప్రాణములు గోల్పోయి ఆ వానరులు వందలకొలదీ నేలమీద పడిపోయిరి. 36

మూ. లక్ష్మణస్తు తతః క్రుద్ధో భ్రాతరం వాక్యమబ్రవీత్,
బ్రాహ్మమస్త్రం ప్రయోక్ష్యామి వధార్థం సర్వరక్షసామ్. 37

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, లక్ష్మణస్తులక్ష్మణుడైతే, క్రుద్ధఃకోపించినవాడై, భ్రాతరమ్=సోదరునిగూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. సర్వరక్షసామ్=సర్వరాక్షసులయొక్క, వధార్థమ్=వధకొరకు, బ్రాహ్మమ్ అస్త్రమ్=బ్రహ్మాస్త్రమును, ప్రయోక్ష్యామి=ప్రయోగించెదను.

తా. అప్పుడు లక్ష్మణుడు కోపించి "సర్వరాక్షసులనూ సంహరించుటకై బ్రహ్మాస్త్రమును ప్రయోగించెదను" అని సోదరునితో పలికెను. 37

మూ. తమువాచ తతో రామో లక్ష్మణం శుభలక్షణమ్,
నైకస్య హేతో రక్షాంసి పృథివ్యాం హన్తుమర్హసి. 38

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, రామఃరాముడు, శుభలక్షణమ్=మం

గళకరములైన లక్షణములు కల, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుణ్ణి గూర్చి, ఉవాచ=పలికెను. ఏకస్య హేతోఃఒక్కనికొరకై, పృథివ్యామ్=భూమియందున్న, రక్షాంసి=రాక్షసులను, హన్తుమ్=చంపుటకు, న అర్హసి=తగవు.

తా. అప్పుడు రాముడు శుభలక్షణములు గల లక్ష్మణునితో ఇట్లు పలికెను. ఒక్క రాక్షసుని మూలాన లోకములో నున్న రాక్షసుల నందరినీ నీవు చంపకూడదు. 38

మూ. అయుధ్యమానం ప్రచ్ఛన్నం ప్రాఞ్జలిం శరణాగతమ్,
పలాయమానం మత్తం వా న హన్తుం త్వమిహార్హసి. 39

ప్ర. అ. ఇహ=ఇక్కడ, త్వమ్=నీవు, అయుధ్యమానమ్=యుద్ధముచేయని వానినిగాని, ప్రచ్ఛన్నమ్=దాగి ఉన్నవానిని గానీ, ప్రాఞ్జలిమ్=కట్టబడిన దోసిలిని కలవానిని గానీ, శరణాగతమ్=శరణుపొందిన వానినిగాని, పలాయమానమ్=పారిపోవుచున్న వానిని గాని, మత్తం వా=మదించిన వాఫిని గాని, హన్తుమ్=చంపుటకు, న అర్హసి=తగవు.

తా. నీవు యుద్ధము చేయనివానిని గాని, దాగి ఉన్నవానిని గాని, నమస్కరించుచున్నవానిని గాని, శరణజొచ్చినవానిని గాని, పారిపోవుచున్న వానిని గాని, మదముతో ఉన్నవానిని గాని చంపకూడదు. 39

మూ. తస్యైవ తు వధే యత్నం కరిష్యావో మహాభుజ,
ఆదేక్ష్యావో మహావేగా నస్త్రానాశీవిషోపమాన్. 40

ప్ర. అ.మహాభుజ=గొప్ప భుజములు కలవాడా, తస్యైవ=ఆ ఇంద్రజిత్తు యొక్కయే, వధే=వధయందు, యత్నమ్=ప్రయత్నమును, కరిష్యావఃచేసెదము. మహావేగాన్=గొప్ప వేగము గల, ఆశీవిషోపమాన్=సర్పములతో సమానములైన, అస్త్రాన్=అస్త్రములను, ఆదేక్ష్యావఃఉపయోగించెదము.

తా. గొప్ప భుజములు గల ఓ ! లక్ష్మణా ! మనము ఈ ఇంద్రజిత్తునే చంపుటకు ప్రయత్నించెదము. సర్పములవంటి మహావేగము గల అస్త్రములను ప్రయోగించెదము. 40

మూ. తమేనం మాయినం క్షుద్రమన్తర్హితరథం బలాత్,
రాక్షసం నిహనిష్యన్తి దృష్ట్వా వానరయూథపాఃం. 41

ప్ర. అ. మాయినమ్=మాయగలవాడూ, క్షుద్రమ్=నీచుడూ, అన్తర్హితరథమ్=అంతర్ధానము చెందిన రథము గలవాడూ అయిన, తమ్=అట్టి, ఏనమ్=ఈ, రాక్షసమ్=రాక్షసుణ్ణి, దృష్ట్వా=చూచి, వానరయూథపాఃవానరసేనానాయకులు, బలాత్=బలాత్కారముగా, నిహనిష్యన్తి=చంపివేయగలరు.

తా. మాయావీ, నీచుడూ, కనబడని రథము కలవాడూ ఐన ఈ

రాక్షసుడు కనబడినట్లైతే వానరనాయకులే బలముచేత వానిని చంపివేయగలరు.

మూ. యద్యేష భూమిం విశతే దివం వా
రసాతలం వాపి నభస్తలం వా,
ఏవం నిగూఢోఽపి మమాస్త్రదగ్ధః
పతిష్యతే భూమితలే గతాసుః. 42

ప్ర. అ. ఏషః=ఇతడు, భూమిమ్=భూమిని, విశతే యది=ప్రవేశించినా, దివం వా=స్వర్గమునైనా, రసాతలం వాపి=పాతాళమునైనా, నభస్తలం వా=ఆకాశమునైనా ప్రవేశించినా, ఏవమ్=ఈ విధముగా, నిగూఢోఽపి=దాగి ఉన్నవాడైననూ, మమ=నాయొక్క, అస్త్రదగ్ధః=అస్త్రముచేత కాల్చబడినవాడై, గతాసుః=పోయిన ప్రాణములు కలవాడై, భూమితలే=నేలమీద, పతిష్యతే=పడగలడు.

తా. ఇతడు భూమిలో ప్రవేశించినా, స్వర్గలోకమునకు వెళ్లినా, పాతాళములో ప్రవేశించినా, ఆకాశములోనికి ఎగిరిపోయినా, ఏ విధముగా దాగి ఉన్నా కూడా నా అస్త్రముచేత కాల్చబడినవాడై ప్రాణములు విడచి నేలమీద పడగలడు. 42

మూ. ఇత్యేవముక్త్వా వచనం మహార్థం
రఘుప్రవీరః ప్లవగర్షభైర్వృతః,
వధాయ రౌద్రస్య నృశంసకర్మణ
స్తదా మహాత్మా త్వరితం నిరీక్షతే. 43

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాణ్డే అశీతితమః సర్గః.

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, రఘుప్రవీరః=రాముడు, ఇత్యేవమ్=ఇట్లు, మహార్థమ్=గొప్ప అర్థము గల, వచనమ్=వచనమును, ఉక్త్వా=పలికి, ప్లవగర్షభైః=వానరశ్రేష్ఠులతో, వృతః=కూడినవాడై, తదా=అప్పుడు, రౌద్రస్య=భయంకరుడైన, నృశంసకర్మణః=క్రూరమైన కర్మగల ఆ ఇంద్రజిత్తుయొక్క, వధాయ=వధకొరకు, త్వరితమ్=శీఘ్రముగా, నిరీక్షతే=చూచుచుండెను.

తా. మహాత్ముడైన ఆ రాముడు ఈ విధముగా గొప్ప అర్థము గల వాక్యము పలికి, భయంకరుడూ, క్రూరకర్మలు చేయువాడూ అయిన ఈ ఇంద్రజిత్తును శీఘ్రముగా చంపుటకై వానరనాయకులతో కలిసి ఉపాయమును ఆలోచించుచుండెను. 43

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదవ సర్గ సమాప్తము.

# అథ ఏకాశీతితమః సర్గః

[ఇంద్రజిత్తు మాయాసీతను వధించుట.]

మూ. విజ్ఞాయ తు మనస్తస్య రాఘవస్య మహాత్మనః,
స నివృత్యాహవాత్తస్మాత్ ప్రవివేశ పురం తతః. 1

ప్ర. అ. సః=ఇంద్రజిత్తు, మహాత్మనః=మహాత్ముడైన, తస్య రాఘవస్య=ఆ రామునియొక్క, మనః= మనస్సును, విజ్ఞాయ=తెలిసికొని, తస్మాత్=ఆ, ఆహవాత్=యుద్ధమునుండి, నివృత్య=మరలి, తతః=అటుపిమ్మట, పురమ్=పట్టణమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. ఇంద్రజిత్తు మహాత్ముడైన రాముని అభిప్రాయమును గ్రహించి ఆ యుద్ధమునుండి మరలి పట్టణములో ప్రవేశించెను. 1

మూ. సోఽనుస్మృత్య వధం తేషాం రాక్షసానాం తరస్వినామ్,
క్రోధతామ్రేక్షణః శూరో నిర్జగామాథ రావణిః. 2

ప్ర. అ. అథ=అటుపిమ్మట, శూరః=శూరుడైన, సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, తరస్వినామ్=వేగవంతులైన, తేషాం రాక్షసానామ్=ఆ రాక్షసులయొక్క, వధమ్=వధను, అనుస్మృత్య=స్మరించి, క్రోధతామ్రేక్షణః=క్రోధముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, నిర్జగామ=బయలుదేరి వెళ్లెను.

తా: శూరుడైన ఆ ఇంద్రజిత్తు మహాబలవంతులైన కుంభకర్ణాదుల వధను స్మరించుచు క్రోధముతో ఎఱ్ఱనైన నేత్రములతో బయల్వెడలెను. 2

మూ. స పశ్చిమేన ద్వారేణ నిర్యయౌ రాక్షసైర్వృతః,
ఇన్ద్రజిత్సుమహావీర్యః పౌలస్త్యో దేవకణ్టకః. 3

ప్ర. అ. సుమహావీర్యః=చాల గొప్ప పరాక్రమము గల, దేవకణ్టకః=దేవతలకు ముల్లువంటివాడైన, పౌలస్త్యః=పులస్త్యుని వంశమునందు పుట్టిన, సః ఇన్ద్రజిత్=ఆ ఇంద్రజిత్తు, రాక్షసైః=రాక్షసులతో, వృతః=కూడినవాడై, పశ్చిమేన ద్వారేణ=పశ్చిమద్వారముచేత, నిర్యయౌ=బయల్వెడలెను.

తా. గొప్ప పరాక్రమము గల, దేవతాశత్రువైన, పులస్త్యవంశసంజాతుడైన ఆ ఇంద్రజిత్తు రాక్షసులతో కూడి పశ్చిమద్వారమునుండి బయల్వెడలెను. 3

మూ. ఇన్ద్రజిత్తు తతో దృష్ట్వా భ్రాతరౌ రామలక్ష్మణౌ,
రణాయాభ్యుద్యతౌ వీరౌ మాయాం ప్రాదుష్కరోత్తదా. 4

ప్ర. అ. ఇన్ద్రజిత్ తు=ఇంద్రజిత్తు, తతః=అటుపిమ్మట, వీరౌ=వీరులైన, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, రణాయ=యుద్ధముకొరకు, అభ్యుద్యతౌ=సన్నద్ధులనుగా, దృష్ట్వా=తెలిసికొని, తదా=అప్పుడు, మాయామ్=మాయను, ప్రాదుష్కరోత్=ఆవిర్భవింపచేసెను.

తా. పిమ్మట ఇంద్రజిత్తు వీరులైన సోదరులు ఆ రామలక్ష్మణు లిద్దరూ యుద్ధము చేయుటకు సంనద్ధులై ఉన్నా రని తెలిసికొని అప్పుడు మాయను ప్రయోగించెను. 4

మూ. ఇన్ద్రజిత్తు రథే స్థాప్య సీతాం మాయామయీం తదా,
బలేన మహతావృత్య తస్యా వధమరోచయత్. 5

ప్ర. అ. ఇన్ద్రజిత్ తు=ఇంద్రజిత్తు, తదా=అప్పుడు, మాయామయీమ్=మాయారూపముగల, సీతామ్=సీతను, రథే=రథమునందు, స్థాప్య=ఉంచి, మహతా=గొప్పదైన, బలేన=సైన్యముతో, ఆవృత్య=కప్పి, తస్యాః=ఆమెయొక్క, వధమ్=వధను, అరోచయత్=ఇష్టపడెను.

తా. అప్పుడు ఇంద్రజిత్తు మాయాసీతను రథముమీద ఉంచుకొని, గొప్ప సైన్యమును చుట్టూ నిలిపి ఆమెను చంపవలె నని నిశ్చయించుకొనెను.

మూ. మోహనార్థం తు సర్వేషాం బుద్ధిం కృత్వా సుదుర్మతిః,
హన్తుం సీతాం వ్యవసితో వానరాభిముఖో యయౌ. 6

ప్ర. అ. సుదుర్మతిః=చాలా చెడ్డబుద్ధి గల అతడు, సర్వేషామ్=అందరియొక్క, మోహనార్థమ్=మోహపెట్టుటకొరకు, బుద్ధిమ్=బుద్ధిని, కృత్వా=చేసి, సీతామ్=సీతను, హన్తుమ్=చంపుటకు, వ్యవసితః=నిశ్చయించినవాడై, వానరాభిముఖః=వానరులకు అభిముఖుడై, యయౌ=వెళ్లెను.

తా. దుర్బుద్ధి గల ఆ ఇంద్రజిత్తు అందరినీ మోసము చేయవలె ననుకోరికతో సీతను చంపుటకు నిశ్చయించుకొని వానరు లున్న వైపు వెళ్లెను. 6

మూ. తం దృష్ట్వా త్వభినిర్యాన్తం సర్వే తే కాననౌకసః,
ఉత్పేతురభిసంక్రుద్ధాః శిలాహస్తా యుయుత్సవః. 7

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే=ఆ, కాననౌకసః=వానరులు, అభినిర్యాన్తమ్=బయలుదేరి వచ్చుచున్న, తమ్=వానిని, దృష్ట్వా=చూచి, అభిసంక్రుద్ధాః=కోపించినవారై, శిలాహస్తాః=శిలలు హస్తములందు గలవారై, యుయుత్సవః=యుద్ధము

చేయుటకు ఇచ్ఛకలవాఁడై, ఉత్పేతుఃఎగిరిరి.

తా. బయలుదేరి వచ్చుచున్న ఆతనిని చూచి వానరు లందరూ యుద్ధము చేయుటకు శిలలను హస్తములందు ధరించి కోపముతో పైకి ఎగిరిరి.

మూ. హనూమాన్ పురతస్తేషాం జగామ కపికుఞ్జరః,
ప్రగృహ్య సుమహచ్ఛృఙ్గం పర్వతస్య దురాసదమ్. 8

ప్ర. అ. కపికుఞ్జరఃవానరశ్రేష్ఠుడైన, హనూమాన్=హనుమంతుడు, పర్వతస్య =పర్వతముయొక్క, సుదురాసదమ్=మిక్కిలి ఎదిరింప శక్యముకాని, సుమహత్=చాల గొప్పదైన, శృఙ్గమ్=శిఖరమును, ప్రగృహ్య=గ్రహించి, తేషామ్=వాళ్లయొక్క, పురతఃఎదుట, జగామవెళ్లెను.

తా. వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు ఎదిరింప శక్యము కాని, చాల పెద్దదైన పర్వతశిఖరమును గ్రహించి ఆ వానరుల ముందు వెళ్లెను. 8

మూ. స దదర్శ హతానన్దాం సీతామిన్ద్రజితో రథే,
ఏకవేణీధరాం దీనాముపవాసకృశాననామ్, 9
పరిక్లిష్టైకవసనామమృజాం రాఘవప్రియామ్,
రజోమలాభ్యామాలిప్తైఃసర్వగాత్రైర్వరస్త్రియమ్. 10

ప్ర. అ. సఃఆ హనుమంతుడు, ఇన్ద్రజితఃఇంద్రజిత్తుయొక్క, రథేరథమునందు, హతానన్దామ్=తొలగిన ఆనందముగలది, ఏకవేణీధరామ్=ఒక జటను ధరించినది, దీనామ్=దీనురాలు, ఉపవాసకృశాననామ్=ఉపవాసములచేత కృశించిన ముఖము గలది, పరిక్లిష్టైకవసనామ్=నలిగిన ఒక వస్త్రము గలది, అమృజామ్=శరీరసంస్కారము లేనిది, రజోమలాభ్యామ్=పరాగముచేతను, మురికిచేతను, ఆలిప్తైఃపూయబడిన, సర్వగాత్రైఃసకలావయవములతో కూడినది, వరస్త్రియమ్=శ్రేష్ఠమైనస్త్రీ అయిన, రాఘవప్రియామ్=రాముని భార్య యైన, సీతామ్=సీతను, దదర్శ=చూచెను.

తా. హనుమంతుడు ఆ ఇంద్రజిత్తు రథమునందు రాముని భార్య, స్త్రీలలో ఉత్తమురాలు అయిన సీతను చూచెను. ఆనందము నశించిన ఆమె ఒకే జడను ధరించెను. ఉపవాసములచేత ఎండిపోయిన ముఖముతో దీనురాలైన ఆమె నలిగి పోయిన ఒక వస్త్రము ధరించెను. ఆమె అవయవము లన్నీ స్నానాదిసంస్కారములు లేక పరాగముచేతను, మురికిచేతను కప్పబడి ఉండెను. 9, 10

మూ. తాం నిరీక్ష్య ముహూర్తం తు మైథిలీమధ్యవస్య చ,
బభూవాచిరదృష్టా హి తేన సా జనకాత్మజా. 11

ప్ర. అ. ముహూర్తమ్=ముహూర్తకాలమును, తామ్=ఆమెను, నిరీక్ష్య=చూచి, మైథిలీమ్=సీతనుగా, అధ్యవస్య చ=నిశ్చయించి, (విషణ్ణః=దిగులు చెందినవాడు) బభూవ=ఆయెను. తేన=ఆతనిచేత, సా=ఆ, జనకాత్మజా=సీత, అచిరదృష్టా హి=కొంచెము కాలము క్రితమే చూడబడినది కదా?

తా. ఆమెను ముహూర్తకాలము చూడగానే హనుమంతుడు ఆమె సీత అని గుర్తుపట్టి విషాదము చెందెను. ఆతడు ఆమెను కొంచెము కాలము క్రితమే చూచి ఉండెను కదా? 11

మూ. అబ్రవీత్తాం తు శోకార్తాం నిరానన్దాం తపస్వినీమ్,
దృష్ట్వా రథస్థితాం దీనాం రాక్షసేన్ద్రసుతశ్రితామ్, 12
కం సమర్థితమస్యేతి చిన్తయన్స మహాకపిః,
సహ తైర్వానరశ్రేష్ఠైరభ్యధావత రావణిమ్. 13

ప్ర. అ. సః మహాకపిః=ఆ హనుమంతుడు, శోకార్తామ్=శోకముచేత పీడింపబడిన, నిరానన్దామ్=ఆనందము లేని, తపస్వినీమ్=దీనురాలైన, రాక్షసేన్ద్రసుతశ్రితామ్=ఇంద్రజిత్తు ప్రక్కన ఉన్న, తామ్=ఆమెను, దృష్ట్వా=చూచి, అస్య=వీనికి, కిమ్=ఏమి, సమర్థితమ్=చేయ నిశ్చయింపబడినది, ఇతి=అని, అబ్రవీత్=పలికెను. చిన్తయన్=ఈ విధముగా ఆలోచించుచు, తైః=ఆ, వానరశ్రేష్ఠైః సహ=వానరశ్రేష్ఠులతో కూడ, రావణిమ్=ఇంద్రజిత్తును గూర్చి, అభ్యధావత=ఎదురుగా పరుగెత్తెను.

తా. ఆ సీత ఆనందము లేనిదై రథము మీద ఆ ఇంద్రజిత్తు పార్శ్వమునందు చాల దయనీయమైన స్థితిలో ఉండెను. దీనురాలైన ఆమెను చూచి, హనుమంతుడు "ఇతడిప్పుడు ఏమి చేయదలచినాడో !" అని ఆలోచించుచు, ఆ వానరశ్రేష్ఠులకు కూడ తెలిపి వారితో కలిసి శీఘ్రముగా ఆ ఇంద్రజిత్తు ఉన్న వైపు వెళ్లెను. 12, 13

మూ. తద్వానరబలం దృష్ట్వా రావణిః క్రోధమూర్ఛితః,
కృత్వా వికోశం నిస్త్రింశం మూర్ధ్ని సీతామకర్షయత్. 14

ప్ర. అ. రావణిః=ఇంద్రజిత్తు, తత్=ఆ, వానరబలమ్=వానరసైన్యమును, దృష్ట్వా=చూచి, క్రోధమూర్ఛితః=క్రోధముచేత వ్యాప్తుడై, నిస్త్రింశమ్=ఖడ్గమును, వికోశమ్=ఒర లేని దానినిగా, కృత్వా=చేసి, సీతామ్=సీతను, మూర్ధ్ని=శిరస్సునందు, అకర్షయత్=లాగెను.

తా. ఇంద్రజిత్తు ఆ వానరసైన్యమును చూచి క్రోధావేశముతో కత్తిని ఒరనుండి తీసి సీతను తల పట్టి లాగెను. 14

మూ. తాం స్త్రియం పశ్యతాం తేషాం తాడయామాస రాక్షసః,
క్రోశన్తీం రామ రామేతి మాయయా యోజితాం రథే. 15

ప్ర. అ. రాక్షసః=రాక్షసుడు, తేషామ్=ఆ వానరులు, పశ్యతామ్=చూచు చుండగా, మాయయా=మాయచేత, రథే=రథమునందు, యోజితామ్=కూర్చబడిన, రామ రామేతి="రామా! రామా!" అని, క్రోశన్తీమ్=ఏడ్చుచున్న, తాం స్త్రియమ్=ఆ స్త్రీని, తాడయామాస=కొట్టెను.

తా. ఆ రాక్షసుడు ఆ వానరులందరూ చూచుచుండగా, మాయచేత రథమునందు సృష్టించబడిన, "రామా! రామా!" అని ఏడ్చుచున్న ఆ స్త్రీని కొట్టెను. 15

మూ. గృహీతమూర్ధజాం దృష్ట్వా హనుమాన్ దైన్యమాగతః,
దుఃఖజం వారి నేత్రాభ్యాముత్సృజన్మారుతాత్మజః. 16

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, గృహీతమూర్ధజామ్=గ్రహింపబడిన జుట్టు గల ఆమెను, దృష్ట్వా=చూచి, దైన్యమ్ ఆగతః=దైన్యము పొందినవాడై, నేత్రాభ్యామ్=నేత్రములనుండి, దుఃఖజమ్=దుఃఖ మువలన కలిగిన, వారి=నీటిని, ఉత్సృజత్=విడచెను.

తా. వాయుపుత్రుడైన హనుమంతుడు సీత జుట్టు ఇంద్రజిత్తు పట్టుకొనుట చూచి, దీనుడై దుఃఖముతో కన్నీళ్లు కార్చెను. 16

మూ. తాం దృష్ట్వా చారుసర్వాఙ్గీం రామస్య మహిషీం ప్రియామ్,
అబ్రవీత్పరుషం వాక్యం క్రోధాద్రక్షోధిపాత్మజమ్. 17

ప్ర. అ. చారుసర్వాఙ్గీమ్=సుందరమైన సకలావయవములు గలది, రామస్య=రామునియొక్క, ప్రియామ్=ప్రియురాలైన, మహిషీమ్=భార్యా అయిన, తామ్=ఆమెను, దృష్ట్వా=చూచి, క్రోధాత్=కోపమువలన, రక్షోధిపాత్మజమ్=ఇంద్ర జిత్తును గూర్చి, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. రాముని ప్రియభార్యయైన, అందమైన సకలావయములు గల ఆ సీతను చూచి హనుమంతుడు కోపము చెంది ఆ ఇంద్రజిత్తుతో పరుషముగా ఇట్లు పలికెను. 17

మూ. దురాత్మన్నాత్మనాశాయ కేశపక్షే పరామృశః,
బ్రహ్మర్షీణాం కులే జాతో రాక్షసీం యోనిమాశ్రితః. 18

ప్ర. అ. దురాత్మన్=ఓ! దురాత్ముడా! బ్రహ్మర్షీణామ్=బ్రహ్మర్షుల యొక్క, కులే=కులమునందు, జాతః=పుట్టినవాడవు, రాక్షసీమ్=రాక్షససంబంధమైన, యోనిమ్=జన్మను, ఆశ్రితః=ఆశ్రయించినవాడవు అయిన నీవు, ఆత్మనాశాయ=నీ నాశముకొరకే, కేశపక్షే=కేశపాశమునందు, పరామృశః=స్పృశించితివి.

తా. ఓ! దురాత్ముడా! బ్రహ్మర్షుల కులమందు పుట్టి రాక్షసజన్మ పొందిన నీవు నీ వినాశముకొరకే ఈమె కేశపాశమును స్పృశించితివి. 18

మూ. ధిక్త్వాం పాపసమాచారం యస్య తే మతిరీదృశీ,
నృశంసానార్య దుర్వృత్త క్షుద్ర పాపపరాక్రమ,
అనార్యస్యేదృశం కర్మ ఘృణా తే నాస్తి నిర్ఘృణ. 19

ప్ర. అ. యస్య=ఏ, తే=నీయొక్క, మతిః=బుద్ధి, ఈదృశీ=ఇట్టిదో, పాపసమాచారమ్=పాపకర్మగల, త్వామ్=అట్టి నిన్ను గూర్చి, ధిక్=నింద అగుగాక. నృశంస=క్రూరుడా! అనార్య=చెడ్డవాడా! దుర్వృత్త=చెడు నడవడిక గలవాడా! క్షుద్ర=నీచుడా! పాపపరాక్రమ=చెడ్డ పరాక్రమము గలవాడా! నిర్ఘృణ=జాలి లేనివాడా! అనార్యస్య=చెడ్డవాడవైన, తే=నీయొక్క, కర్మ=పని, ఈదృశమ్=ఇట్టిది! ఘృణా=జాలి, నాస్తి=లేదా?

తా. క్రూరుడా! అనార్యుడా! చెడ్డ నడవడిక గలవాడా! నీచుడా! పాపమైన పరాక్రమము గలవాడా! జాలి లేనివాడా! పాపప్రవృత్తి గల నీవు, ఛీ! ఎంత చెడ్డపని చేసితివి! అనార్యుడ వైన నీవు ఇట్టి పని చేసితివి కదా! నీకు జాలి లేదా? 19

మూ. చ్యుతా గృహాచ్చ రాజ్యాచ్చ రామహస్తాచ్చ మైథిలీ, 20
కిం తవైషాపరాద్ధా హి యదేనాం హంసి నిర్దయ.

ప్ర. అ. మైథిలీ=సీత, గృహాచ్చ=గృహమునుండి, రాజ్యాచ్చ=రాజ్యమునుండి, రామహస్తాచ్చ=రాముని హస్తమునుండి, చ్యుతా=జారిపోయినది. నిర్దయ=దయలేనివాడా! ఏనామ్=ఈమెను, హంసి యత్=కొట్టుచున్నావే! ఏషా=ఈమె, తవ=నీకు, కిమ్ అపరాద్ధా హి=ఏమి అపరాధము చేసినది?

తా. ఓ! దయావిహీనుడా! ఈ సీత గృహమునుండి, రాజ్యమునుండి, రాముని నుండి దూరమైపోయినది. ఈమెను కొట్టుచున్నావే; ఈమె నీకు ఏమి అపరాధము చేసినది? 20

మూ. సీతాం హత్వా తు న చిరం జీవిష్యసి కథంచన, 21
వధార్హ కర్మణా తేన మమ హస్తగతో హ్యసి.

ప్ర. అ. సీతామ్=సీతను, హత్వా=చంపి, కథంచన=ఏ విధముగాను కూడ, చిరమ్=చిరకాలము, న జీవిష్యసి=జీవించవు. వధార్హ=వధకు తగినవాడా! తేన=ఆ, కర్మణా=పనిచేత, మమ=నాయొక్క, హస్తగతః=చేతిని పొందినవాడవు, అసి హి=అయినావు కదా.

తా. సీతను చంపిన పిమ్మట నీవింక చాల కాలము జీవించవు. వధకు తగినవాడా! అట్టిపని చేయుటచేతనే నీవు నాచేత చిక్కినావు. 21

మూ. యే చ స్త్రీఘాతినాం లోకా లోకవధ్యేషు కుత్సితాః, 22
ఇహ జీవితముత్సృజ్య ప్రేత్య తాన్ ప్రతిలప్స్యసే.

ప్ర. అ. లోకవధ్య=లోకులచేత చంపదగినవాడా! ఇహ=ఇప్పుడు, జీవితమ్=ప్రాణమును, ఉత్సృజ్య=విడచి, ప్రేత్య=పరలోకమునకు వెళ్లి, ఏషు=ఈ లోకములయందు, స్త్రీఘాతినామ్=స్త్రీలను చంపిన వాళ్లకు, యే=ఏ, కుత్సితాః=నింద్యములైన, లోకాః=లోకము లున్నవో, తాన్=వాటిని, ప్రతిలప్స్యసే=పొందగలవు.

తా. లోకులచేత చంపదగినవాడా! నీ విపుడు ప్రాణాలు విడచి, పరలోకమునకు వెళ్లి, పద్నాలుగు లోకములలో ఏవి నింద్యములో, స్త్రీని చంపినవారికి ఏ లోకములు లభించునో వాటికి వెళ్లగలవు. 22

మూ. ఇతి బ్రువాణో హనుమాన్ సాయుధైర్హరిభిర్వృతః, 23
అభ్యధావత్సుసంక్రుద్ధో రాక్షసేన్ద్రసుతం ప్రతి.

ప్ర. అ. హనుమాన్=హనుమంతుడు, ఇతి=ఇట్లు, బ్రువాణః=పలుకుచు,, సాయుధైః=ఆయుధములతో కూడిన, హరిభిః=వానరులతో, వృతః=కూడినవాడై, సుసంక్రుద్ధః=చాల కోపించినవాడై, రాక్షసేన్ద్రసుతం ప్రతి=ఇంద్రజిత్తును గూర్చి, అభ్యధావత్=పరుగెత్తెను.

తా. హనుమంతుడు ఇట్లు పలుకుచు, ఆయుధములు ధరించిన వానరులతో కూడినవాడై చాల కోపముతో ఇంద్రజిత్తు మీదికి శీఘ్రముగా వెళ్లెను. 23

మూ. ఆపతన్తం మహావీర్యం తదనీకం వనౌకసామ్, 24
రక్షసాం భీమకోపానామనీకం తు న్యవారయత్.

ప్ర. అ. ఆపతన్తమ్=వచ్చి మీద పడుచున్న, మహావీర్యమ్=గొప్ప పరాక్రమము గల, వనౌకసామ్=వానరులయొక్క, తత్ అనీకమ్=ఆ సేనను, భీమకోపానామ్=

భయంకరమైన కోపము గల, రక్షసామ్=రాక్షసులయొక్క, అనీకమ్=సైన్యము, న్యవారయత్=నివారించెను.

తా. వానరుల గొప్ప పరాక్రమము గల ఆ సైన్యమును భయంకరమైన కోపముగల రాక్షసుల సైన్యము నివారించెను. 24

మూ. స తాం బాణసహస్రేణ విక్షోభ్య హరివాహినీమ్, 25
హనూమన్తం హరిశ్రేష్ఠమిన్ద్రజిత్ ప్రత్యువాచ హ.

ప్ర. అ. సః=ఆ, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, తాం హరివాహినీమ్=ఆ వానరసైన్యమును, బాణసహస్రేణ=బాణముల సహస్రముచేత, విక్షోభ్య=బాధించి, హరిశ్రేష్ఠమ్=వానరశ్రేష్ఠుడైన, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, ప్రత్యువాచ హ=పలికెను.

తా. ఆ ఇంద్రజిత్తు ఆ వానరసైన్యమును అనేకబాణములచేత క్షోభింపచేసి వానరశ్రేష్ఠుడైన హనుమంతునకు ఇట్లు బదులు చెప్పెను. 25

మూ. సుగ్రీవస్త్వం చ రామశ్చ యన్నిమిత్తమిహాగతాః, 26
తాం వధిష్యామి వైదేహీమద్యైవ తవ పశ్యతః.

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, త్వం చ=నీవు, రామశ్చ=రాముడు, యన్నిమిత్తమ్=ఏ సీతకొరకు, ఇహ=ఇక్కడికి, ఆగతాః=వచ్చినారో, తామ్=అట్టి, వైదేహీమ్=సీతను, తవ=నీవు, పశ్యతః=చూచుచుండగానే, అద్యైవ=ఇప్పుడే, వధిష్యామి=చంపెదను.

తా. ఏ సీతకోసమై నీవు, సుగ్రీవుడు, రాముడు ఇక్కడికి వచ్చినారో ఆ సీతను ఇప్పుడు నీవు చూచుచుండగానే చంపెదను. 26

మూ. ఇమాం హత్వా తతో రామం లక్ష్మణం త్వాం చ వానర, 27
సుగ్రీవం చ వధిష్యామి తం చానార్యం విభీషణమ్.

ప్ర. అ. వానర=వానరుడా! ఇమామ్=ఈమెను, హత్వా=చంపి, తతః=అటుపిమ్మట, రామమ్=రాముణ్ణి, లక్ష్మణం చ=లక్ష్మణుణ్ణి, త్వాం చ=నిన్ను, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణి, అనార్యమ్=చెడ్డవాడైన, తం విభీషణం చ=ఆ విభీషణుణ్ణి, వధిష్యామి=చంపగలను.

తా. ఓ! వానరుడా! ఈమెను చంపిన పిమ్మట రాముణ్ణి, లక్ష్మణుణ్ణి, నిన్ను, సుగ్రీవుణ్ణి, చెడ్డవాడైన ఆ విభీషణుణ్ణి చంపగలను. 27

మూ. న హన్తవ్యాః స్త్రియశ్చేతి యద్ బ్రవీషి ప్లవంగమ, 28
పీడాకరమమిత్రాణాం యత్ స్యాత్కర్తవ్యమేవ తత్.

ప్ర. అ. ప్లవంగమ=వానరుడా! స్త్రియః=స్త్రీలు, న హన్తవ్యాః ఇతి=చంపదగనివారు అని, యత్=ఏది, బ్రవీషి=పలుకుచున్నావో (దానికి ఉత్తరము వినుము). యత్=ఏది, అమిత్రాణామ్=శత్రువులకు, పీడాకరమ్=పీడ కలిగించునది, స్యాత్=అగునో, తత్=అది, కర్తవ్యమేవ=చేయదగినదే.

తా. వానరుడా! "స్త్రీలను చంపకూడదు" అని నీవన్నదానికి సమాధానము వినుము. శత్రువులకు పీడ కలిగించే పని తప్పక చేయవలసినదే.

మూ. తమేవముక్త్వా రుదతీం సీతాం మాయామయీం చ తామ్, 29
శితధారేణ ఖడ్గేన నిజఘానేన్ద్రజిత్స్వయమ్.

ప్ర. అ. ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, తమ్=వానినిగూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, రుదతీమ్=ఏడ్చుచున్న, మాయామయీమ్=మాయావికారమైన, తాం సీతామ్=ఆ సీతను, స్వయమ్=స్వయముగా, శితధారేణ=వాడియైన అంచు గల, ఖడ్గేన=ఖడ్గముచేత, నిజఘాన=కొట్టెను.

తా. ఇంద్రజిత్తు ఇట్లు పలికి మాయానిర్మితయైన ఏడ్చుచున్న ఆ సీతను, వాడియైన అంచు గల ఖడ్గముచేత స్వయముగా కొట్టెను (చంపెను). 29

మూ. యజ్ఞోపవీతమార్గేణ ఛిన్నా తేన తపస్వినీ, 30
సా పృథివ్యాం పృథుశ్రోణీ పపాత ప్రియదర్శనా.

ప్ర. అ. తేన=వానిచేత, యజ్ఞోపవీతమార్గేణ=యజ్ఞోపవీతమార్గముచేత, ఛిన్నా=ఛేదించబడిన, తపస్వినీ=దీనురాలు, పృథుశ్రోణీ=విశాలమైన కటిప్రదేశము గలది, ప్రియదర్శనా=ప్రియమైన దర్శనము గలదీ అయిన, సా=ఆమె, పృథివ్యామ్=నేలమీద, పపాత=పడెను.

తా. దీనురాలు, విశాలమైన కటిప్రదేశము గలది, చూచువారికి ఆనందము కలిగించునది అయిన ఆ సీత, ఆత డా విధముగా జందెము పెట్టున చీల్చివేయగా నేలమీద పడిపోయెను. 30

మూ. తామిన్ద్రజిత్ స్త్రియం హత్వా హనూమన్తమువాచ హ, 31
మయా రామస్య పశ్యేమాం ప్రియాం శస్త్రనిషూదితామ్,
ఏషా విశస్తా వైదేహీ నిష్ఫలో వః పరిశ్రమః. 32

ప్ర. అ. ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, తామ్=ఆ, స్త్రియమ్=స్త్రీని, హత్వా=చంపి, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, ఉవాచ హ=పలికెను. మయా=నాచేత, శస్త్రనిషూదితామ్=ఆయుధముచేత చంపబడిన, ఇమామ్=ఈ, రామస్య ప్రియామ్=రాముని భార్యను, పశ్య=చూడుము. ఏషా=ఈ, వైదేహీ=సీత, విశస్తా=చంపబడినది. వః=మీయొక్క, పరిశ్రమః=పరిశ్రమ, నిష్ఫలః=వ్యర్థమైనది.

తా. ఆమెను చంపిన పిమ్మట ఇంద్రజిత్తు హనుమంతునితో ఇట్లు పలికెను. "రాముని భార్యను నేను శస్త్రముతో చంపివేసినాను; చూడుము. ఈ సీత మరణించినది; మీ శ్రమ అంతా వ్యర్థమైపోయినది!" 31, 32

మూ. తతః ఖడ్గేన మహతా హత్వా తామిన్ద్రజిత్ స్వయమ్,
హృష్టః స రథమాస్థాయ ననాద చ మహాస్వనమ్. 33

ప్ర. అ. సః ఇన్ద్రజిత్=ఆ ఇంద్రజిత్తు, మహతా=పెద్దదైన, ఖడ్గేన=ఖడ్గముచేత, స్వయమ్=స్వయముగా, తామ్=ఆమెను, హత్వా=చంపి, తతః=పిమ్మట, హృష్టః=సంతోషించినవాడై, రథమ్=రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, మహాస్వనమ్=గొప్ప ధ్వని కలుగునట్లుగా, ననాద చ=ధ్వని చేసెను.

తా. ఆ ఇంద్రజిత్తు గొప్ప ఖడ్గముచేత స్వయముగా ఆమెను చంపిన పిమ్మట సంతోషించుచు, రథముపై కూర్చుండి బిగ్గరగా అరచెను. 33

మూ. వానరాః శుశ్రువుః శబ్దమదూరే ప్రత్యవస్థితాః,
వ్యాదితాస్యస్య నదతస్తద్దుర్గం సంశ్రితస్య తు. 34

ప్ర. అ. వ్యాదితాస్యస్య=బాగా తెరవబడిన ముఖము గల, తత్=ఆ, దుర్గమ్=సైన్యదుర్గమును, సంశ్రితస్య=ఆశ్రయించి ఉన్న, నదతః=అరచుచున్న వానియొక్క, శబ్దమ్=శబ్దమును, అదూరే=సమీపమునందు, ప్రత్యవస్థితాః=నిలచి ఉన్న, వానరాః=వానరులు, శుశ్రువుః=వినిరి.

తా. రాక్షస సైన్యమధ్యమునందు ఉండి బాగా నోరు తెరచి అరచుచున్న ఆ ఇంద్రజిత్తు చేయు శబ్దమును చుట్టు ప్రక్కల ఉన్న వానరులు వినిరి. 34

మూ. తథా తు సీతాం వినిహత్య దుర్మతిః
ప్రహృష్టచేతాః స బభూవ రావణిః,
తం హృష్టరూపం సముదీక్ష్య వానరా
విషణ్ణరూపాః సహసాభిదుద్రువుః. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకాశీతితమః సర్గః.

ప్ర. అ. దుర్మతిః=దుష్టబుద్ధి గల, సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, సీతామ్=సీతను, తథా=అట్లు, వినిహత్య=చంపి, ప్రహృష్టచేతాః=సంతోషించిన చిత్తము గలవాడు, బభూవ=ఆయెను. వానరాః=వానరులు, హృష్టరూపమ్=చాల సంతోషించిన, తమ్=వానిని, సముదీక్ష్య=చూచి, విషణ్ణరూపాః=చాలా దిగులుచెందినవారై, సహసా=వెంటనే, అభిదుద్రువుః=పారిపోయిరి.

తా. దుర్బుద్ధియైన ఆ ఇంద్రజిత్తు సీతను ఆ విధముగా చంపి సంతోషించెను. చాలా సంతోషించుచున్న ఆతనిని చూచి వానరులు మిక్కిలి విషాదము చెంది వెంటనే పారిపోయిరి. 35

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబది ఒకటవ సర్గ సమాప్తము.

# అథ ద్వ్యశీతితమః సర్గః

[హనుమంతుని నాయకత్వములో వానరులు రాక్షసులతో యుద్ధము చేయుట. హనుమంతుడు రామునివద్దకు వెళ్లుట. ఇంద్రజిత్తు నికుంభిలకు వెళ్లి యజ్ఞము చేయుట]

మూ. శ్రుత్వా తు భీమనిర్హ్రాదం శక్రాశనిసమస్వనమ్,
వీక్షమాణా దిశః సర్వా దుద్రువుర్వానరా భృశమ్. 1

ప్ర. అ. శక్రాశనిసమస్వనమ్=దేవేంద్రుని వజ్రము వంటి ధ్వని గల, భీమనిర్హ్రాదమ్=భయంకరమైన అరపును, శ్రుత్వా=విని, వానరాః=వానరులు, వీక్షమాణాః=చూచుచున్నవారై, సర్వాః=సమస్తమైన, దిశః=దిక్కులను గూర్చి, భృశమ్=మిక్కిలి, దుద్రువుః=పారిపోయిరి.

తా. దేవేంద్రుని వజ్రాయుధముధ్వని వంటి ధ్వని గల భయంకరమైన ఆ అరపు విని వానరులు ఇటు అటు చూచుచు అన్ని దిక్కులకు పారిపోయిరి.

మూ. తానువాచ తతః సర్వాన్ హనుమాన్ మారుతాత్మజః,
విషణ్ణవదనాన్ దీనాంస్త్రస్తాన్విద్రవతః పృథక్. 2

ప్ర. అ. తతః=అటు పిమ్మట, మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, విషణ్ణవదనాన్=దిగులు చెందిన ముఖములు గల, దీనాన్=దీనులైన, త్రస్తాన్=భయపడిన, పృథక్=వేరువేరుగా, విద్రవతః=పారిపోవుచున్న, తాన్=ఆ, సర్వాన్=అందరినీ గూర్చి, ఉవాచ=పలికెను.

తా. ఆ వానరు లందరూ భయపడి, దీనులై, వాడిపోయిన ముఖాలతో వేరువేరుగా పారిపోవుచుండగా వాయుపుత్రుడైన హనుమంతు డిట్లు పలికెను.

మూ. కస్మాద్విషణ్ణవదనా విద్రవధ్వం ప్లవంగమాః,
త్యక్తయుద్ధసముత్సాహాః శూరత్వం క్వ ను వో గతమ్. 3

ప్ర. అ. ప్లవంగమాః=వానరులారా! త్యక్తయుద్ధసముత్సాహాః=విడవబడిన యుద్ధోత్సాహము గలవారై, విషణ్ణవదనాః=దిగులు చెందిన ముఖములు గల వారై, కస్మాత్=ఎందువలన, విద్రవధ్వమ్=పారిపోవుచున్నారు? వః=మీయొక్క, శూరత్వమ్=శూరత్వము, క్వ=ఎక్కడికి, గతమ్=వెళ్లినది?

తా. ఓ! వానరులారా! యుద్ధోత్సాహము విడచి దిగులు చెందిన ముఖాలతో ఎందుకు పారిపోవుచున్నారు? మీ శూరత్వము ఎక్కడికి పోయినది?

మూ. పృష్ఠతోఽనువ్రజధ్వం మామగ్రతో యాన్తమాహవే,
శూరైరభిజనోపేతైరయుక్తం హి నివర్తితుమ్. 4

ప్ర. అ. ఆహవే=యుద్ధమునందు, అగ్రతః=ఎదుట, యాన్తమ్=వెళ్లుచున్న, మామ్=నన్ను, పృష్ఠతః=వెనుక, అనువ్రజధ్వమ్=అనుసరించి రండి. అభిజనోపేతైః=ఉత్తమవంశము గల, శూరైః=శూరులచేత, నివర్తితుమ్=వెనుకకు మరలుటకు, అయుక్తం హి=యుక్తము కాదు కదా?

తా. యుద్ధములో ముందు ఉన్న నా వెనుకనే మీరు రండు. ఉత్తమవంశసంజాతులైన శూరులు వెనుకకు మరలిపోగూడదు కదా? 4

మూ. ఏవముక్తాః సుసంక్రుద్ధా వాయుపుత్రేణ ధీమతా,
శైలశృఙ్గాన్ ద్రుమాంశ్చైవ జగృహుర్హృష్టమానసాః. 5

ప్ర. అ. ధీమతా=బుద్ధిమంతుడైన, వాయుపుత్రేణ=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తాః=పలకబడిన, హృష్టమానసాః=సంతోషించిన మనస్సులు గల ఆ వానరులు, సుసంక్రుద్ధాః=చాలా కోపించినవారై, శైలశృఙ్గాన్=పర్వతశిఖరములను, ద్రుమాన్ చైవ=వృక్షములను, జగృహుః=గ్రహించిరి.

తా. ఆ వానరులు హనుమంతుని మాటలు విని మనస్సులలో ఉత్సాహము చెంది కోపముతో పర్వతశిఖరములను, వృక్షములను గ్రహించిరి.

మూ. అభిపేతుశ్చ గర్జన్తో రాక్షసాన్ వానరర్షభాః,
పరివార్య హనూమన్తమన్వయుశ్చ మహాహవే. 6

ప్ర. అ. వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, గర్జన్తః=గర్జించుచున్నవారై, రాక్షసాన్=రాక్షసులను గూర్చి, అభిపేతుః=ఎదురుగా వెళ్లిరి. మహాహవే=మహాయుద్ధమునందు, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, పరివార్య=చుట్టి, అన్వయుః=అనుసరించిరి.

తా. వానరశ్రేష్ఠులు గర్జించుచు రాక్షసులమీదికి శీఘ్రముగా వెళ్లిరి. ఆ మహాయుద్ధమునందు హనుమంతుని చుట్టూ చేరి ఆతని వెనుకనే వెళ్లిరి. 6

మూ. స తైర్వానరముఖ్యైస్తు హనుమాన్సర్వతో వృతః,
హుతాశన ఇవార్చిష్మాన్దహచ్ఛత్రువాహినీమ్. 7

ప్ర. అ. సః=ఆ, హనుమాన్=హనుమంతుడు, తైః=ఆ, వానరముఖ్యైః=వానరశ్రేష్ఠులతో, సర్వతః=అంతటా, వృతః=కూడినవాడై, అర్చిష్మాన్=జ్వాలలు గల,

హుతాశనః ఇవ=అగ్ని వలె, శత్రువాహినీమ్=శత్రుసైన్యమును, అదహత్=కాల్చివేసెను.

తా. ఆ వానరనాయకులందరు అన్ని వైపులా తనను అనుసరించి రాగా, హనుమంతుడు జ్వాలలతో గూడిన అగ్ని వలె శత్రుసైన్యమును దహించివేసెను.

మూ. స రాక్షసానాం కదనం చకార సుమహాకపిః,
వృతో వానరసైన్యేన కాలాన్తకయమోపమః. 8

ప్ర. అ. వానరసైన్యేన=వానరసైన్యముతో, వృతః=కూడిన, సః మహాకపిః=ఆ హనుమంతుడు, కాలాన్తకయమోపమః=ప్రలయకాలమునందు సంహరించు యమునితో సమానుడై, రాక్షసానామ్=రాక్షసులయొక్క, కదనమ్=నాశమును, చక్రే=చేసెను.

తా. వానరసైన్యముతో కూడిన ఆ హనుమంతుడు ప్రలయకాలమునందు సంహారము చేయు యముడు వలె రాక్షససంహారము చేసెను. 8

మూ. స తు శోకేన చావిష్టః కోపేన చ మహాకపిః,
హనూమాన్ రావణిరథే మహతీం పాతయచ్ఛిలామ్. 9

ప్ర. అ. మహతా=గొప్పదైన, శోకేన=శోకముతోను, కోపేన చ=కోపముతోను, ఆవిష్టః=కూడిన, మహాకపిః=మహావానరుడైన, సః హనూమాన్=ఆ హనుమంతుడు, రావణిరథే=ఇంద్రజిత్తు రథముమీద, మహతీమ్=పెద్దదైన, శిలామ్=శిలను, పాతయత్=పడవేసెను.

తా. గొప్ప శోకముతోను, రోషావేశముతోను ఉన్న వానరనాయకుడైన ఆ హనుమంతుడు ఇంద్రజిత్తు రథముమీద పెద్ద శిలను పడవేసెను. 9

మూ. తామాపతన్తీం దృష్ట్వైవ రథః సారథినా తదా,
విధేయాశ్వసమాయుక్తో విదూరమపవాహితః. 10

ప్ర. అ. తదా=అప్పుడు, ఆపతన్తీమ్=మీదపడుచున్న, తామ్=ఆ శిలను, దృష్ట్వైవ=చూడగానే, విధేయాశ్వసమాయుక్తః=విధేయములైన అశ్వములతో కూడిన, రథః=రథము, సారథినా=సారథిచేత, విదూరమ్=చాల దూరముగా, అపవాహితః=తొలగింపబడినది.

తా. మీద పడుచున్న ఆ శిలను చూడగానే సారథి, చెప్పినట్లు చేయు గుఱ్ఱములు కట్టిన రథమును దూరముగా తప్పించివేసెను. 10

మూ. తమిన్ద్రజితమప్రాప్య రథస్థం సహసారథిమ్,
వివేశ ధరణీం భిత్త్వా సా శిలా వ్యర్థముద్యతా. 11

ప్ర. అ. వ్యర్థమ్=వ్యర్థముగా, ఉద్యతా=ప్రయోగింపబడిన, సా శిలా=ఆ శిల, రథస్థమ్=రథమునందున్న, సహసారథిమ్=సారథితో కూడిన, తమ్ ఇన్ద్రజితమ్=ఆ ఇంద్రజిత్తును, అప్రాప్య=చేరకుండగానే, ధరణీమ్=భూమిని, భిత్త్వా=భేదించుకొని, వివేశ=ప్రవేశించెను.

తా. వ్యర్థముగా ప్రయోగించబడిన ఆ శిల సారథితో రథమునందున్న ఇంద్రజిత్తును చేరకుండగనే నేలను బ్రద్దలు కొట్టుకొని క్రిందికి దిగిపోయెను.

మూ. పతితాయాం శిలాయాం తు వ్యథితా రక్షసాం చమూ:,
నిపతన్త్యా చ శిలయా రాక్షసా మథితా భృశమ్. 12

ప్ర. అ. శిలాయామ్=శిల, పతితాయామ్=పడినదగుచుండగా, రక్షసామ్=రాక్షసులయొక్క, చమూ:=సేన, వ్యథితా=వ్యథ చెందినది. నిపతన్త్యా=క్రింద పడుచున్న, శిలయా=శిలచేత, రాక్షసా:=రాక్షసులు, భృశమ్=మిక్కిలి, మథితా:=నలగగొట్టబడిరి.

తా. శిల క్రింద పడి రాక్షసులు నలిగిపోయిరి. ఈ విధముగా శిల పడుటచే రాక్షససేన వ్యథ చెందెను. 12

మూ. తమభ్యధావన్ శతశో నదన్తః కాననౌకసః,
తే ద్రుమాంశ్చ మహాకాయా గిరిశృఙ్గాణి చోద్యతా:. 13

ప్ర. అ. మహాకాయా:=పెద్ద శరీరములు గల, తే కాననౌకసః=ఆ వానరులు, శతశ:=వందలకొలది, ద్రుమాంశ్చ=వృక్షములను, గిరిశృఙ్గాణి చ=పర్వతశిఖరములను, ఉద్యతా:=ఎత్తినవారై, నదన్త:=గర్జించుచున్నవారై, తమ్=ఆ ఇంద్రజిత్తును గూర్చి, అభ్యధావన్=పరుగెత్తిరి.

తా. పెద్ద దేహములు గల వందలకొలది ఆ వానరులు వృక్షములను, పర్వతశిఖరములను గ్రహించి, గర్జించుచు ఆ ఇంద్రజిత్తు మీదికి వెళ్లిరి. 13

మూ. క్షిపన్తీన్ద్రజితం సంఖ్యే వానరా భీమవిక్రమా:,
వృక్షశైలమహావర్షం విసృజన్తః ప్లవఙ్గమా:, 14
శత్రూణాం కదనం చక్రుర్నదుశ్చ వివిధైః స్వనైః.

ప్ర. అ. భీమవిక్రమా:=భయంకరమైన పరాక్రమము గల, వానరా:=వానరులు, సంఖ్యే=యుద్ధమునందు, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును గూర్చి, క్షిపన్తి=వృక్షములను శిఖరములను విసిరిరి. ప్లవంగమా:=వానరులు, వృక్షశైలమహావర్షమ్=వృక్షములయొక్క శైలములయొక్క గొప్ప వర్షమును, విసృజన్త:=విడచుచు, శత్రూణామ్=శత్రువులయొక్క, కదనమ్=నాశమును, చక్రు:=చేసిరి. వివిధైః=అనే

కవిధములైన, స్వనైఃధ్వనులతో, నేదుశ్చ=అరచిరి.

తా. భయంకర మైన పరాక్రమము గల వానరులు యుద్ధమునందు వృక్షములను, శిఖరములను ఇంద్రజిత్తు పై విసరిరి. ఆ వానరులు గొప్ప వృక్షవర్షమును, శిలావర్షమును కురిపించుచు శత్రువులను చంపిరి. అనేకవిధములైన స్వరములతో గర్జించిరి. 14

మూ. వానరై స్తైర్మహాభీమైర్ఘోరరూపా నిశాచరాః, 15
వీర్యాదభిహతా వృక్షైర్వ్యచేష్టన్త రణక్షితౌ.

ప్ర. అ. ఘోరరూపాఃభయంకరములైన రూపములు గల, నిశాచరాఃరాక్షసులు, మహాభీమైఃచాల భయంకరులైన, తైఃవానరైఃఆ వానరులచేత, వీర్యాత్=పరాక్రమమువలనను, వృక్షైఃవృక్షములచేత, అభిహతాఃకొట్టబడినవారై, రణక్షితౌ=యుద్ధభూమియందు, వ్యచేష్టన్త=(పడి) కొట్టుకొనిరి.

తా. భయంకరములైన రూపములు గల రాక్షసులు చాల భయంకరులైన వానరులచేత బలపూర్వకముగా వృక్షములచేత కొట్టబడినవారై, యుద్ధభూమి మీద పడి కొట్టుకొనిరి. 15

మూ. స సైన్యమభివీక్ష్యాథ వానరార్దితమిన్ద్రజిత్, 16
ప్రగృహీతాయుధః క్రుద్ధః పరానభిముఖో యయౌ.

ప్ర. అ. సఃఇన్ద్రజిత్=ఆ ఇంద్రజిత్తు, వానరార్దితమ్=వానరులచేత పీడింపబడిన, సైన్యమ్=సైన్యమును, అభివీక్ష్య=చూచి, అథ=అటుపిమ్మట, ప్రగృహీతాయుధఃగ్రహింపబడిన ఆయుధములు గలవాడై, క్రుద్ధఃకోపించినవాడై, పరాన్=శత్రువులను గూర్చి, అభిముఖఃఅభిముఖుడై, యయౌ=వెళ్లెను.

తా. ఆ ఇంద్రజిత్తు తన సైన్యమును వానరులు పీడించుట చూచి, కోపించినవాడై ఆయుధములు ధరించి శత్రువులకు అభిముఖుడై వెళ్లెను. 16

మూ. స శరౌఘానవసృజన్ స్వసైన్యేనాభిసంవృతః, 17
జఘాన కపిశార్దూలాన్సుబహూన్ దృఢవిక్రమః.

ప్ర. అ. దృఢవిక్రమఃదృఢమైన పరాక్రమము గల, సఃఅతడు, స్వసైన్యేనతన సైన్యముతో, అభిసంవృతఃకూడినవాడై, శరౌఘాన్=బాణసముదాయములను, అవసృజన్=విడచుచు, సుబహూన్=చాలమంది, కపిశార్దూలాన్=వానరశ్రేష్ఠులను, జఘాన=చంపెను.

తా. దృఢమైన పరాక్రమము గల ఆ ఇంద్రజిత్తు తన సైన్యముతో కలిసి బాణములను విడచుచు చాలమంది వానరశ్రేష్ఠులను చంపివేసెను. 17

మూ. శూలైరశనిభిః ఖడ్గైః పట్టిశైః కూటముద్గరైః, 18
తే చాప్యనుచరాస్తస్య వానరాన్ జఘ్నురాహవే.

ప్ర. అ. ఆహవే=యుద్ధమునందు, తస్య=వానియొక్క, తే=ఆ, అనుచరాః అపి=అనుచరులు కూడ, శూలైః=శూలములచేత, అశనిభిః=వజ్రముల చేత, ఖడ్గైః=ఖడ్గములచేత, పట్టిశైః=పట్టిశములచేత, కూటముద్గరైః=కూటములచేత, ముద్గరములచేత, వానరాన్=వానరులను, జఘ్నుః=చంపిరి.

తా. ఇంద్రజిత్తు సైనికులు కూడ, యుద్ధమునందు, వానరులను శూల - వజ్ర - ఖడ్గ - పట్టిశ - కూట - ముద్గములచేత చంపిరి. 18

మూ. సుస్కన్ధవిటపైః శాలైః శిలాభిశ్చ మహాబలః, 19
హనూమాన్ కదనం చక్రే రక్షసాం భీమకర్మణామ్.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, హనూమాన్=హనుమంతుడు, సుస్కన్ధవిటపైః=మంచి స్కంధములు కొమ్మలూ గల, శాలైః=వృక్షములచేత, శిలాభిశ్చ=శిలలచేత, భీమకర్మణామ్=భయంకరమైన కర్మ గల, రక్షసామ్=రాక్షసులయొక్క, కదనమ్=సంహారమును, చక్రే=చేసెను.

తా. మహాబలశాలియైన హనుమంతుడు మంచి స్కంధములు కొమ్మలూ ఉన్న చెట్లచేతను, శిలల చేతను భయంకరమైన కర్మ గల రాక్షసులను చంపెను.

మూ. స నివార్య పరానీకమబ్రవీత్తాన్ వనౌకసః, 20
హనూమాన్ సంనివర్తధ్వం న నః సాధ్యమిదం బలమ్.

ప్ర. అ. సః హనుమాన్=ఆ హనుమంతుడు, పరానీకమ్=శత్రుసైన్యమును, నివార్య=నివారింపజేసి, తాన్ వనౌకసః=ఆ వానరులను గూర్చి, అబ్రవీత్=పలికెను. సంనివర్తధ్వమ్=వెనుకకు మరలండి. ఇదమ్=ఈ, బలమ్=సైన్యము, నః=మనకు, సాధ్యమ్=సాధింప (ఓడింప) దగినది, న=కాదు.

తా. ఆ హనుమంతుడు శత్రుసైన్యమును వెనుకకు పోవునట్లు చేసి వానరులతో ఇట్లు పలికెను. "వెనుకకు మరలుడు; మనము ఈ రాక్షస సైన్యమును ఓడించి ప్రయోజన మేమీ లేదు. 20

మూ. త్యక్త్వా ప్రాణాన్విచేష్టన్తో రామప్రియచికీర్షవః, 21
యన్నిమిత్తం హి యుధ్యామో హతా సా జనకాత్మజా.

ప్ర. అ. రామప్రియచికీర్షవః=రామునకు ప్రియము చేయ దలచినవారమై, ప్రాణాన్=ప్రాణములను, త్యక్త్వా=విడచి, విచేష్టన్తః=పనిచేయుచున్నవారమై,

యన్నిమిత్తమ్=ఏ సీతకొరకు, యుధ్యామహ=యుద్ధము చేయుచున్నామో, సా జనకాత్మజా=ఆ సీత, హతా=చంపబడినది.

తా. రామునకు ప్రియము చేయవలె నను కోరికతో ప్రాణాలకు తెగించి పని చేయుచు ఏ సీతకోసమై యుద్ధము చేయుచున్నామో ఆ సీత చంపబడినది. 21

మూ. ఇమమర్థం హి విజ్ఞాప్య రామం సుగ్రీవమేవ చ, 22
తౌ యత్ప్రతివిధాస్యేతే తత్కరిష్యామహే వయమ్.

ప్ర. అ. ఇమమ్=ఈ, అర్థమ్=విషయమును, రామమ్=రాముణ్ణి గూర్చి, సుగ్రీవమేవ చ=సుగ్రీవుణ్ణి గూర్చి, విజ్ఞాప్య=తెలిపి, తౌ=వారిద్దరూ, యత్=ఏది, ప్రతివిధాస్యేతే=ప్రతిక్రియగా చేయగలరో, తత్=దానిని, వయమ్=మనము, కరిష్యామహే=చేసెదము.

తా. ఈ విషయము రామునకు, సుగ్రీవునకు తెలిపి వారు ఏ ప్రతిక్రియ చేయుదురో దానిని మనము చేసెదము". 22

మూ. ఇత్యుక్త్వా వానరశ్రేష్ఠో వారయన్ సర్వవానరాన్, 23
శనైః శనైరసంత్రస్తః సబలః సంన్యవర్తత.

ప్ర. అ. వానరశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడు, సర్వవానరాన్=అందరు వానరులను, వారయన్=నివారించుచు, ఇతి= ఇట్లు, ఉక్త్వా=పలికి, అసంత్రస్తః=భయపడనివాడై, సబలః=సైన్యముతో కూడినవాడై, శనైః శనైః=మెల్లమెల్లగా, సంన్యవర్తత=మరలెను.

తా. వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు ఆ వానరు లందరితో ఇట్లు పలికి, యుద్ధమునుండి వారించి, సైన్యసమేతుడై, భయము చెందక, మెల్లమెల్లగా వెనుకకు మరలెను. 23

మూ. తతః ప్రేక్ష్య హనూమన్తం వ్రజన్తం. యత్ర రాఘవః, 24
స హోతుకామో దుష్టాత్మా గతశ్చైత్యం నికుమ్భిలామ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దుష్టాత్మా=దుష్టబుద్ధి గల, సః=ఆ ఇంద్రజిత్తు, రాఘవః=రాముడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడికి, వ్రజన్తమ్=వెళ్లుచున్న, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, ప్రేక్ష్య=చూచి, హోతుకామః=హోమము చేయు కోరిక గలవాడై, నికుమ్భిలామ్=నికుంభిల అను, చైత్యమ్=దేవాలయమును గూర్చి, గతః=వెళ్ళినాడు.

తా. హనుమంతుడు రాముడున్న వైపు వెళ్లుచున్నట్లు చూచి దుర్బుద్ధియైన ఇంద్రజిత్తు హోమము చేయుటకు నికుంభిల అను దేవాలయమునకు వెళ్లెను.

మూ. నికుమ్భిలామధిష్ఠాయ పావకం జుహావేన్ద్రజిత్, 25
యజ్ఞభూమ్యాం తతో గత్వా పావకస్తేన రక్షసా,
హూయమానః ప్రజజ్వాల మాంసశోణితభుక్తదా. 26

ప్ర. అ. ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, నికుమ్భిలామ్=నికుంభిలను, అధిష్ఠాయ=అధిష్ఠించి, పావకమ్=అగ్నిని, జుహావ=హోమముచేసెను. తతః=అటుపిమ్మట, యజ్ఞభూమ్యామ్=యజ్ఞభూమియందు, గత్వా=వెళ్లి, తేన రక్షసా= ఆ రాక్షసుని చేత, హూయమానః=హోమముచేయబడుచున్న, పావకః=అగ్ని, తదా=అప్పుడు, మాంసశోణితభుక్=మాంసమును శోణితమును తినుచు, ప్రజజ్వాల=ప్రజ్వలించెను.

తా. ఇంద్రజిత్తు నికుంభిలలో కూర్చొని అగ్నిలో హోమము చేసెను. యజ్ఞభూమికి వెళ్లిన ఆ రాక్షసుడు హోమము చేయుచుండగా, అగ్ని మాంసమును, రక్తమును కబళించుచు ప్రజ్వలించెను. 25, 26

మూ. సోఽర్చిఃపినద్ధో దదృశే హోమశోణితతర్పితః,
సంధ్యాగత ఇవాదిత్యః సుతీవ్రోఽగ్నిః సముత్థితః. 27

ప్ర. అ. అర్చిఃపినద్ధః=జ్వాలలచేత కట్టబడిన, హోమశోణితతర్పితః=రక్త హోమముచేత తృప్తి పొందింపబడిన, సముత్థితః=పైకి లేచిన, సుతీవ్రః=చాల తీవ్రమైన, అగ్నిః=అగ్ని, సంధ్యాగతః=సంధ్యయందున్న, ఆదిత్యః ఇవ= సూర్యుడు వలె, దదృశే=కనబడెను.

తా. రక్తహోమముచేత తృప్తి పొందింపబడి పైకి లేచిన, జ్వాలలు ముడిపడి ఉన్న చాల తీవ్రమైన అగ్ని సంధ్యాసమయమునందలి సూర్యుడు వలె కనబడెను. 27

మూ. అథేన్ద్రజిద్రాక్షసభూతయే తు
జుహావ హవ్యం విధినా విధానవిత్,
దృష్ట్వా వ్యతిష్ఠన్త చ రాక్షసాస్తే
మహాసమూహేషు సమానయజ్ఞాః. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ద్వ్యశీతితమః పర్గః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, విధానవిత్=విధానమును ఎరిగిన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, రాక్షసభూతయే=రాక్షసుల అభివృద్ధికొరకు, విధినా=శాస్త్రవిధిచేత,

హవ్యమ్=హవ్యమును, జుహోవ=హోమముచేసెను. నయానయజ్ఞాః=నీతిని అపనీతిని ఎరిగిన, తే రాక్షసాః=ఆ రాక్షసులు, దృష్ట్వా=చూచి, మహాసమూహేషు=పెద్ద గుంపులయందు, వ్యతిష్ఠన్త=నిలచిరి. 28

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదిరెండవ సర్గ సమాప్తము.

# అథ త్ర్యశీతితమః సర్గః

[సీతావధవృత్తాంతము విని రాముడు మూర్ఛపోవుట. లక్ష్మణుడు రామున్ని ఓదార్చుచు పౌరుషమును చూపుటకు ఉద్యమించుట]

మూ. రాఘవశ్చాపి విపులం తం రాక్షసవనౌకసామ్,
శ్రుత్వా సంగ్రామనిర్ఘోషం జామ్బవన్తమువాచ హ. 1

ప్ర. అ. రాఘవశ్చాపి=రాముడు, రాక్షసవనౌకసామ్=రాక్షసులయొక్క, వానరులయొక్క, తమ్=ఆ, విపులమ్= అధికమైన, సంగ్రామనిర్ఘోషమ్=యుద్ధధ్వనిని, శ్రుత్వా=విని, జామ్బవన్తమ్=జాంబవంతుని గూర్చి, ఉవాచ హ=పలికెను.

తా. రాముడు రాక్షసవానరుల ఆ అధికమైన యుద్ధధ్వనిని విని జాంబవంతునితో ఇట్లు పలికెను. 1

మూ. సౌమ్య నూనం హనుమతా కృతం కర్మ సుదుష్కరమ్,
శ్రూయతే చ యథా భీమః సుమహానాయుధస్వనః. 2

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా! సుమహాన్=చాల గొప్పదైన, భీమః=భయంకరమైన, ఆయుధస్వనః= ఆయుధముల ధ్వని, యథా=ఎట్లు, శ్రూయతే=వినబడుచున్నదో, దానిని పట్టి, హనుమతా=హనుమంతునిచేత, సుదుష్కరమ్=చాల చేయ శక్యముకాని, కర్మ=పని, కృతమ్=చేయబడినది. నూనమ్=నిశ్చయము.

తా. సౌమ్యుడా! భయంకరమైన గొప్ప ఆయుధధ్వని వినబడుచున్నది; దీనిని బట్టి హనుమంతుడు చేయ శక్యము కాని పని ఏదో చేసి ఉండును, సందేహము లేదు. 2

మూ. తద్గచ్ఛ కురు సాహాయ్యం స్వబలేనాభిసంవృతః,
క్షిప్రమృక్షపతే తస్య కపిశ్రేష్ఠస్య యుధ్యతః. 3

ప్ర. అ. ఋక్షపతే=భల్లూకరాజా! తత్=ఆ కారణమువలన, స్వబలేన=నీ సేనతో, అభిసంవృతః=కూడినవాడవై, గచ్ఛ=వెళ్లుము. యుధ్యతః=యుద్ధము చేయుచున్న, తస్య=ఆ, కపిశ్రేష్ఠస్య=హనుమంతునకు, క్షిప్రమ్=శీఘ్రముగా, సాహాయ్యమ్=సాహాయ్యమును, కురు=చేయుము.

తా. భల్లూకరాజా! అందువలన నీవు నీ సైన్యముతో కలసి వెళ్లి యుద్ధము చేయుచున్న హనుమంతునకు శీఘ్రముగా సాహాయ్యము చేయుము.

మూ. ఋక్షరాజస్తథేత్యుక్త్వా స్వేనానీకేన సంవృతః,
ఆగచ్ఛత్పశ్చిమద్వారం హనూమాన్యత్ర వానరః. 4

ప్ర. అ. ఋక్షరాజః=భల్లూకరాజు, తథేతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, స్వేన=తన సంబంధమైన, అనీకేన= సైన్యముతో, సంవృతః=కూడినవాడై, వానరః=వానరుడైన, హనూమాన్=హనుమంతుడు, యత్ర=ఎక్కడ ఉండునో అట్టి, పశ్చిమద్వారమ్=పశ్చిమద్వారమును గూర్చి, ఆగచ్ఛత్=వచ్చెను.

తా. జాంబవంతుడు "అట్లే చేసెదను" అని పలికి తన సైన్యముతో కూడినవాడై, హనుమంతు డున్న పశ్చిమద్వారము వైపు వెళ్లెను. 4

మూ. అథాయాన్తం హనూమన్తం దదర్శర్క్షపతిస్తదా,
వానరైః కృతసంగ్రామైః శ్వసద్భిరభిసంవృతమ్. 5

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ఋక్షపతిః=జాంబవంతుడు, కృతసంగ్రామైః=చేయబడిన యుద్ధము గల, శ్వసద్భిః=నిట్టూర్చుచున్న, వానరైః=వానరులతో, అభిసంవృతమ్=కూడిన, ఆయాన్తమ్=వచ్చుచున్న, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, దదర్శ=చూచెను.

తా. పిమ్మట జాంబవంతుడు, యుద్ధము చేసి నిట్టూర్చుచున్న వానరులతో కలిసి వచ్చుచున్న హనుమంతుణ్ణి చూచెను. 5

మూ. దృష్ట్వా పథి హనూమాంశ్చ తదృక్షబలముద్యతమ్,
నీలమేఘనిభం భీమం సంనివార్య న్యవర్తత. 6

ప్ర. అ. హనూమాన్ చ=హనుమంతుడు, ఉద్యతమ్=యుద్ధమునకై ఉద్యుక్తమైన, నీలమేఘనిభమ్=నల్లని మేఘముతో సమానమైన, భీమమ్=భయంకరమైన, తత్=ఆ, ఋక్షబలమ్=భల్లూకముల సైన్యమును, పథి= మార్గమునందు, దృష్ట్వా=చూచి, సంనివార్య=మరల్చి, న్యవర్తత=మరలెను.

తా. యుద్ధానికై బయలుదేరి వచ్చుచున్న భయంకరమైన నీలమేఘముల వంటి ఆ భల్లూకసైన్యమును హనుమంతుడు మార్గమధ్యమునందు చూచి, దానిని వెనుకకు మరల్చి తాను మరలి వచ్చెను. 6

మూ. స తేన సహ సైన్యేన సంనికర్షం మహాయశాః,
శీఘ్రమాగమ్య రామాయ దుఃఖితో వాక్యమబ్రవీత్ 7

ప్ర. అ. మహాయశాః=గొప్ప కీర్తి గల, సః=ఆ హనుమంతుడు, తేన సైన్యేన సహ=ఆ సైన్యముతో కూడ, శీఘ్రమ్=శీఘ్రముగా, సంనికర్షమ్=సమీప

మును, ఆగమ్య=పొంది, దుఃఖితః=దుఃఖించుచున్నవాడై, రామాయ=రామునకు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప కీర్తి గల ఆ హనుమంతుడు సైన్యముతో కూడ శీఘ్రముగా రాముని దగ్గరకు చేరి దుఃఖించుచు ఆతనితో ఇట్లనెను. 7

మూ. సమరే యుధ్యమానానామస్మాకం ప్రేక్షతాం పురః,
జఘాన రుదతీం సీతామింద్రజిద్రావణాత్మజః. 8

ప్ర. అ. రావణాత్మజః=రావణుని కుమారుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, సమరే=యుద్ధమునందు, యుధ్యమానానామ్=యుద్ధముచేయుచున్న, ప్రేక్షతామ్=చూచుచున్న, అస్మాకమ్=మాయొక్క, పురః=ఎదుట, రుదతీమ్=ఏడ్చుచున్న, సీతామ్=సీతను, జఘాన=చంపివేసెను.

తా. యుద్ధరంగములో యుద్ధము చేయుచున్న మేమందరము చూచుచుండగనే మా ఎదుట, రావణుని పుత్రుడైన ఇంద్రజిత్తు, ఏడ్చుచున్న సీతను చంపినాడు. 8

మూ. ఉద్భ్రాన్తచిత్తస్తాం దృష్ట్వా విషణ్ణోఽహమరిందమ,
తదహం భవతో వృతం విజ్ఞాపయితుమాగతః. 9

ప్ర. అ. అరిందమ=శత్రుసంహారకుడా! తామ్=ఆమెను, దృష్ట్వా=చూచి, అహమ్=నేను, ఉద్భ్రాన్తచిత్తః= కలగిపోయిన మనస్సు కలవాడనై, విషణ్ణః=దిగులుచెందితిని. తత్=ఆ, వృత్తమ్=వృత్తాంతమును, భవతః=నీకు, విజ్ఞాపయితుమ్=తెలుపుటకు, అహమ్=నేను, ఆగతః=వచ్చినాను.

తా. ఓ! శత్రుసంహారకుడా! ఆ సీతను చూడగానే నా మనస్సు చెదిరిపోయి, నేను దిగులు చెందితిని. నీ కీ విషయమును తెలుపుటకు వచ్చినాను. 9

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రాఘవః శోకమూర్ఛితః,
నిపపాత తదా భూమౌ ఛిన్నమూల ఇవ ద్రుమః. 10

ప్ర. అ. తదా=అప్పుడు, తస్య=హనుమంతునియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, రాఘవః=రాముడు, శోకమూర్ఛితః=శోకావిష్టుడై, ఛిన్న మూలః=నరకబడిన మొదలు గల, ద్రుమః ఇవ=చెట్టు వలె, భూమౌ=నేలమీద, నిపపాత=పడెను.

తా. అప్పుడు రాముడు హనుమంతుని మాటలు విని శోకాక్రాంతుడై మొదలు నరికిన చెట్టు వలె నేలమీద పడిపోయెను. 10

మూ. తం భూమౌ దేవసంకాశం పతితం దృశ్య రాఘవమ్,
అభిపేతుః సముత్పత్య సర్వతః కపిసత్తమాః. 11

ప్ర. అ. భూమౌ=నేలమీద, పతితమ్=పడిన, దేవసంకాశమ్=దేవతా పురుషునితో సమానుడైన, తం రాఘవమ్= ఆ రాముణ్ణి, దృశ్య=చూచి, కపిసత్తమాః=వానరశ్రేష్ఠులు, సముత్పత్య=ఎగిరి, సర్వతః=నలువైపులా, అభిపేతుః=సమీపించిరి.

తా. దేవపురుషునితో సమానుడైన రాముడు నేలమీద పడిపోవుట చూచి వానరశ్రేష్ఠ లందరూ అన్ని వైపులనుండి ఎగిరి వచ్చి ఆ రాముణ్ణి సమీపించిరి. 11

మూ. ఆసిఞ్చన్ సలిలైశ్చైనం పద్మోత్పలసుగన్ధిభిః,
ప్రదహన్తమనాసాద్యం సహసాగ్నిమివోద్యతమ్. 12

ప్ర. అ. సహసా=హటాత్తుగా, ఉద్యతమ్=పైకి లేచిన, ప్రదహన్తమ్=కాల్చుచున్న, అగ్నిమివ=అగ్నివలె, అనాసాద్యమ్=సమీపింప శక్యము కాని, ఏనమ్=ఈ రాముణ్ణి, పద్మోత్పలసుగన్ధిభిః=పద్మముల, కలువల సువాసనలు గల, సలిలైః=ఉదకములతో, ఆసిఞ్చన్=తడిపిరి.

తా. హటాత్తుగా పైకి లేచిన దహించివేయుచున్న అగ్ని వలె సమీపింప శక్యము కాని ఆ రామునిపై పద్మముల, కలువల సువాసనలతో నిండిన ఉదకము చల్లిరి. 12

మూ. తం లక్ష్మణోఽథ బాహుభ్యాం పరిష్వజ్య సుదుఃఖితః,
ఉవాచ రామమస్వస్థం వాక్యం హేత్వర్థసంయుతమ్. 13

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సుదుఃఖితః=చాల దుఃఖితుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, అస్వస్థమ్=అస్వస్థుడైన, తం రామమ్=ఆ రాముణ్ణి, బాహుభ్యామ్=బాహువులచేత, పరిష్వజ్య=కౌగలించుకొని, హేత్వర్థసంయుతమ్=తగు హేతువులతోను మంచి అర్థముతోను కూడిన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట దుఃఖించుచున్న లక్ష్మణుడు అస్వస్థుడుగా ఉన్న రాముణ్ణి బాహువులతో కౌగిలించుకొని మంచి హేతువులతోను, అర్థముతోను కూడిన వాక్యము పలికెను. 13

మూ. శుభే వర్త్మని తిష్ఠన్తం త్వామార్య విజితేన్ద్రియమ్,
అనర్థేభ్యో న శక్నోతి త్రాతుం ధర్మో నిరర్థకః. 14

ప్ర. అ. ఆర్య=పూజ్యుడా! శుభే=శుభమైన, వర్త్మని=మార్గమునందు,

తిష్ఠన్తమ్=ఉంటూన్న, విజితేన్ద్రియమ్=జయించబడిన ఇంద్రియములు గల, త్వామ్= నిన్ను, ధర్మఃధర్మము, అనర్థేభ్యఃఅనర్థములనుండి, త్రాతుమ్=రక్షించుటకు, న శక్నోతి=సమర్థము కాదు;. నిరర్థకఃవ్యర్థమైనది.

తా. ఆర్యా !ఉత్తమమార్గమునందున్న జితేంద్రియుడవైన నిన్ను ధర్మము ఆపదనుండి రక్షింపజాలకున్నది. అందుచే ఈ ధర్మము నిష్ప్రయోజనము. 14

మూ. భూతానాం స్థావరాణాం చ జఙ్గమానాం చ దర్శనమ్,
యథాస్తి న తథా ధర్మ స్తేన నాస్తీతి మే మతిః. 15

ప్ర. అ. స్థావరాణామ్=స్థావరములు, జఙ్గమానాం చ=జంగమములు అయిన, భూతానామ్= భూతములయొక్క, దర్శనమ్=దర్శనము, యథా=ఎట్లు, అస్తి=ఉన్నదో, తథా=అట్లు, న=ధర్మాధర్మముల దర్శనము లేదు. తేన=ఆ కారణముచేత, ధర్మఃధర్మము, నాస్తీతి=లేదు అని, మే=నాయొక్క, మతిఃబుద్ధి.

తా. స్థావరములు జంగమములు అయిన ప్రాణులు కనబడినట్లు ధర్మాధర్మము లనేవి కనబడుట లేదు. అందుచేత ధర్మ మనేది లేదని నా అభిప్రాయము. 15

మూ. యథైవ స్థావరం వ్యక్తం జఙ్గమం చ తథావిధమ్,
నాయమర్థస్తథాయుక్తస్త్వద్విధో న విపద్యతే. 16

ప్ర. అ. స్థావరమ్=స్థావరము, యథైవ=ఏవిధంగా, వ్యక్తమ్=స్పష్టముగా కనబడుచున్నదో, జఙ్గమం చ= జంగమము కూడ, తథావిధమ్=ఆ విధముగా ఉన్నదో, తథా=ఆవిధముగా, అయమ్=ఈ, అర్థఃధర్మాధర్మరూపపదార్థము, న యుక్తఃయుక్తము కాదు. త్వద్విధఃనీవంటివాడు, న విపద్యతే=ఆపద చెందడు.

తా. స్థావరములైన వృక్షశిలాదులు ఏ విధముగా ప్రత్యక్షముగా కనబడుచున్నవో, జంగమములైన నరమృగాదులు ఏ విధముగా ప్రత్యక్షముగా కనబడుచున్నవో ధర్మాధర్మము లను పదార్థములు ఆ విధముగా ప్రత్యక్షముగా కనబడుటలేదు. ఆట్లు కనబడినచో నీవంటివానికి ఆపదలు వచ్చి ఉండెడివి కావు.

మూ. యద్యధర్మో భవేద్భూతో రావణో నరకం వ్రజేత్,
భవాంశ్చ ధర్మసంయుక్తో నైవం వ్యసనమాప్నుయాత్. 17

ప్ర. అ. అధర్మఃఅధర్మము, భూతఃఉన్నది, భవేద్యది=అయినట్లయితే, రావణఃరావణుడు, నరకమ్= నరకమును, వ్రజేత్=పొందును. ధర్మసంయుక్తఃధర్మముతో కూడిన, భవాన్ చనీవు, ఏవమ్=ఇట్లు, వ్యసనమ్= దుఃఖమును, నాప్నుయాత్=పొందవు.

తా. అధర్మ మనేది ఉన్నట్లయితే రావణుడు నరకమును పొంది ఉండేవాడు. ధర్మమును అనుసరించు నీవు ఈ విధముగా కష్టములు పొందెడివాడవు కావు. 17

మూ. తస్య చ వ్యసనాభావాద్వ్యసనం చాగతే త్వయి,
ధర్మో భవత్యధర్మశ్చ పరస్పరవిరోధినౌ. 18

ప్ర. అ. ("ధర్మేణోపలభే2ధర్మమధర్మేణాపి ధర్మతామ్" అనే ప్రాచ్యపాఠంలో అన్వయము బాగా కుదురుతున్నది.) తస్య=ఆ రావణునకు, వ్యసనాభావాత్=ఆపద లేకపోవుటవలన, త్వయి=నీవు, వ్యసనమ్= వ్యసనమును, ఆగతే=పొందినవాడవగుచుండగా, ధర్మేణ=ధర్మముచేత, అధర్మమ్=అధర్మఫలమును, అధర్మేణ= అధర్మముచేత, ధర్మతామ్=ధర్మత్వమును (ధర్మఫలమును), ఉపలభే=పొందుచున్నాను (చూచుచున్నాను).

తా. ఆ రావణునికి ఆపదలు రాకపోవుటచేతను, నీకు ఆపదలు వచ్చుచుండుటచేతను అధర్మము ధర్మఫలమును (మంచిఫలమును), ధర్మము అధర్మఫలమును (చెడ్డఫలమును) ఇచ్చుచున్నట్లు నాకు తోచుచున్నది. 18

మూ. ధర్మేణోపలభేద్ధర్మమధర్మం చాప్యధర్మతః,
యద్యధర్మేణ యుజ్యేయుర్యేష్వధర్మః ప్రతిష్ఠితః. 19
న ధర్మేణ వియుజ్యేరన్నధర్మరుచయో జనాః,
ధర్మేణ చరతాం ధర్మం చైషాం ధర్మఫలం భవేత్. 20

ప్ర. అ. ధర్మేణ=ధర్మముచేత, ధర్మమ్=ధర్మఫలమును, ఉపలభేత్=పొందునా? అధర్మతః=అధర్మమువలన, అధర్మం చ=అధర్మఫలమును పొందునా? యేషు=ఎవరియందు, అధర్మః=అధర్మము, ప్రతిష్ఠితః=ఉన్నదో వాళ్లు, అధర్మేణ=అధర్మఫలముతో, యుజ్యేరన్ యది=సంబంధించినట్లయితే, అధర్మరుచయః=అధర్మమునందు రుచిగలవారై, జనాః=జనులు, ధర్మేణ=ధర్మముచేత, న వియుజ్యేరన్=వియుక్తులు కాకుండెడివారు. ధర్మేణ=ధర్మముచేత, ధర్మమ్= ధర్మమును, చరతామ్=ఆచరించుచున్న, ఏషామ్=ఈజనులకు, ధర్మఫలమ్=ధర్మఫలము, భవేత్=కలిగి ఉండెడిది.

తా. ధర్మముచేత ధర్మఫలమును పొందు నని, అధర్మముచేత అధర్మఫలమును పొందు నని నియమ మేది? అధర్మము చేయువారు అధర్మఫలమునే పొందే పక్షమున జనులు అధర్మమునందు ఆసక్తి చూపుచు ధర్మమును విడచి ఉండే వారు కారు. ధర్మమును ఆచరించువారికి ఆ ధర్మముచేత ధర్మఫలమే లభించి ఉండెడిది. 19, 20

మూ. యస్మాదర్థా వివర్ధన్తే యేష్వధర్మః ప్రతిష్ఠితః,
క్లిశ్యన్తే ధర్మశీలాశ్చ తస్మాదేతౌ నిరర్థకౌ. 21

ప్ర. అ. యేషు=ఎవరియందు, అధర్మః=అధర్మము, ప్రతిష్ఠితః=నిలచి యున్నదో వాళ్లయందు, యస్మాత్=ఏ కారణమువలన, అర్థాః=ధనములు (లాభ ములు) వివర్ధన్తే=వృద్ధిపొందుచున్నవో, ధర్మశీలాః చ=ధర్మస్వభావము గలవారు, క్లిశ్యన్తే చ=క్లేశము చెందుచున్నారో, తస్మాత్=ఆ కారణమువలన, ఏతౌ=ఇవి, నిరర్థకౌ=వ్యర్థములు.

తా. అధర్మమునే చేయువారి సంపదలు అభివృద్ధి చెందుచుండుటచేతను, ధర్మప్రవృత్తి గలవారు ఆపదలలో చిక్కుకొనుచుండుటచేతను ఈ ధర్మాధర్మాలు నిష్ఫలములు.

మూ. వధ్యన్తే పాపకర్మాణో యద్యధర్మేణ రాఘవ,
వధకర్మహతోఽధర్మః స హతః కం వధిష్యతి. 22

(ఈ ఘట్టంలోని పది పండ్రెండు శ్లోకాల అర్థం అస్పష్టంగా ఉన్నది. వ్యాఖ్యాతలు కూడ స్థితస్య గతిశ్చిన్తనీయా (ఉన్నదానిని ఏదోవిధంగా సరిపెట్టుకొని అర్థం చెప్పుకోవాలి) అన్న పద్ధతిలోనే వ్యాఖ్యానించి నట్లు కనబడుతుంది. "ధర్మంవల్ల సుఖం కలుగుతుంది, అధర్మంవల్ల పాపం కలుగుతుంది" అని చెప్పడమే కాని అది వాస్తవం కాదు. మనకు అనుభవంలో ఆ విధంగా లేదు కదా? అని లక్ష్మణుడు చెప్పదలచిన విషయము. ధర్మాధర్మాలనేవే లేవు అని ఆతని అభిప్రాయము. ఏ క్రియ అయినను మూడు క్షణములకంటె అధికకాలము ఉండదు అని నియమము. ధర్మమైనా అధర్మమైనా క్రియారూపమే - ఏదో ఒక పనియే-గాన ఆ పని జరిగిన నాల్గవక్షణములో అది నశించిపోవును. అట్లు నశించిపోయినది ఫలమును ఎట్లు ఇవ్వగలదు? అని ఈ శ్లోకములో లక్ష్మణుడు అనుచున్నా డని వ్యాఖ్యాతలు వ్రాసినారు.)

ప్ర. అ. రాఘవ=రామా! పాపకర్మాణః=పాపకర్మ చేసినవాళ్లు, అధర్మేణ=అధర్మముచేత, వధ్యన్తే యది= చంపబడినట్లయితే (చంపబడుదు రని చెప్పినట్లయితే అది కుదరదు). వధకర్మహతః=నాశ మను కర్మచేత నశింపచేయబడిన, సః అధర్మః=ఆ అధర్మము, హతః=(తానే) నశింపచేయబడినదై, కమ్=ఎవనిని, వధిష్యతి=వధించగలదు?

తా. అధర్మము పాపాత్ములను చంపివేయును అని చెప్పుచుందురు. అది కుదరదు. చేసిన నాల్గవ క్షణమున నశించిపోవు అధర్మమే నశించిపోయినప్పుడు ఇంక అది ఎవరిని చంపగలదు? ధర్మము విషయము కూడ ఇంతే. క్రియ అగుటచేత జరిగిన నాల్గవ క్షణమునందే ధర్మము నశించిపోవును. అట్లు నశించిన

ధర్మము మంచి ఫలితమును ఏమి ఇవ్వగలదు? అందుచేత ధర్మాధర్మములు అనునవియే లేవు అని లక్ష్మణుని అభిప్రాయము. ఇక్కడ ప్రాచ్యపాఠం బాగున్నది.

"బ(వ)ధ్యన్తే పుణ్యకర్మాణో యద్యధర్మేణ రాఘవ,
అధర్మేణ హతో ధర్మః స హతః కిం కరిష్యతి".

అని ఆ పాఠము. రామా! పుణ్యాత్ములు అధర్మముచేత వధింపబడినట్లయితే అధర్మముచేత ధర్మము చంపబడి నట్లయినది. ఆ విధముగ చంపబడిన (వ్యర్థము చేయబడిన) ధర్మము ఏమి చేయును? అట్టి ధర్మము నాచరించి ఏమి ప్రయోజనము అని అర్థము. 22

మూ. అథవా విహితేనాయం హన్యతే హన్తి వా పరమ్,
విధిరాలిప్యతే తేన న స పాపేన కర్మణా. 23

ప్ర. అ. అథవా=అట్లుకాక, విహితేన=విధిచేత అనగా కర్మఫలదాతయైన దేవునిచేత, అయమ్=ఇతడు, అనగా కర్త, హన్యతే=చంపబడినా, అపరమ్=ఇతరుణ్ణి, హన్తి వా=చంపినా, తేన=ఆ, పాపేన కర్మణా=పాపకర్మచేత, సః విధిః=ఆ దైవమే, లిప్యతే=లిప్తుడగును. సః=కర్త, న=లిప్తుడుకాడు.

తా. లేదా విధియే అనగా ధర్మాధర్మఫలముల నిచ్చు పరమేశ్వరుడే అధర్మకర్తను చంపినను లేదా ఇతడు ఇతరుణ్ణి చంపినను ఆ పాపకర్మవలన కలుగు దుష్ఫలము ఆ పరమేశ్వరునకే చెందును కాని కర్తకు రాదు. అనగా ధర్మమనగా సత్కర్మచేత సంతోషించు ఈశ్వరుడు. అధర్మమనగా అసత్కర్మచేత ప్రీతి లేని ఈశ్వరుడు అని అన్నను ఆ ఈశ్వరుడే చేయించినవా డగుటచే ధర్మమువలన కలుగు మంచి ఫలము, అధర్మమువలన కలుగు చెడ్డ ఫలమూ కూడ ప్రేరకుడైన ఈశ్వరునకే చెందవలెను కాని ప్రేరేపింపబడిన కర్తకు చెందకూడదు అని భావము. ఇది వ్యాఖ్యాతలు వ్రాసిన అర్థము. 'విహితేన' 'విధినా' పదములకు వీరు చెప్పిన అర్థము సంతృప్తికరముగా లేదు. అట్లే "అయమ్" అను పదము వెనుక శ్లోకములో ప్రకృతమైన ధర్మమును చెప్పవలెను కాని కర్తను కాదు. ప్రాచ్యపాఠము ఈ క్రింది విధముగా ఉన్నది.

"అథవా విహితేనాయం హన్యతే హన్తి చాపరమ్,
విధాతా లిప్యతే తేన యథా పాపేన కర్మణా."

స్వర్గాదిఫలములను ఉద్దేశించి కొన్ని కర్మలను విధించి నట్లే శత్రువినాశాదులను ఉద్దేశించి వేదములో కొన్ని శ్యేనయాగాదులు విధింపబడినవి. ఇంద్రజిత్తు చేసిన నికుంభిలాహోమము కూడ శాస్త్రవిహితమే. అయినను పరపీడాకరమగుటచేత ఇవి పాపకృత్యములుగా (అధర్మముగా) పరిగణింపబడు చున్నవి. ఈ అధర్మకార్యములు ధర్మాత్ములకు బాధ కలిగించుట ద్వారా

ధర్మమును పీడించుచున్నవి. అట్లే ధర్మము ప్రబలమై నపుడు ఈ అధర్మమును అణగద్రొక్కవచ్చును. కాని ఈ అణగద్రొక్కబడే అధర్మము కూడ వేదవిహితమే. అందుచేత వేదవిహితమైన ధర్మమును పీడించు అధర్మమువలన ఎట్లు పాపము వచ్చునో, అట్లే వేదవిహితమైన (శ్యేనయాగాది) అధర్మమును పీడించు ధర్మమువలన కూడ పాపము రావలెను కదా? ఈ దృష్టితో లక్ష్మణుడు అనుచున్న మాట విని.

ప్ర. అ. అథవా=లేదా, అయమ్=ఈ ధర్మము, విహితేన=వేదవిహితమైన శ్యేనయాగాద్యధర్మముచేత, హన్యతే= నశింపచేయబడినచో, అపరమ్=(తాను ప్రబలమై) ఆ అధర్మమును, హన్తి చ=నశింపజేసినను, తేన=అట్టి ధర్మముచేత, పాపేన కర్మణా యథా=పాపకర్మచేత వలెనే, విధాతా=కర్త, లిప్యతే=లిప్తు డగును అని అర్థము. 23

**మూ.** అదృష్టప్రతికారేణ స్పవ్యక్తేనాసతా సతా,
కథం శక్యం పరం ప్రాప్తుం ధర్మేణారివికర్షణ. 24

ప్ర. అ. అరివికర్షణ=శత్రుసంహారకుడవైన రామా! అదృష్టప్రతికా రేణ=చూడబడని ప్రతిక్రియ గలది, (చూడబడని లింగము గలది, అందుచేత అనుమానప్రమాణముచేత తెలియ శక్యము కానిది అని గోవిందరాజవ్యాఖ్య), స్పవ్యక్తేన=చాల అస్పష్టము, అసతా సతా=లేనిదీ అయిన, ధర్మేణ=ధర్మముచేత, పరమ్=శ్రేయస్సును, ప్రాప్తుమ్= పొందుటకు ("వధింపతగిన శత్రువులు మొదలైన వారి స్వరూపమును తెలుసుకొనుటకు" అని కొందరు వ్యాఖ్యాతలు), కథమ్=ఎట్లు, శక్యమ్=శక్యమైనది?

**తా.** శత్రుసంహారకుడవైన రామా! ధర్మమునకు ప్రతిఘాతము ఎట్లు జరుగునో తెలియదు. (ధర్మ మనునది ఇది అని చెప్పుటకు తగిన లింగము లేదు అని గోవిందరాజవ్యాఖ్యానుసారము అర్థము). ఇది కనబడనిది. అందుచేత లేనిదానివంటిదే. అట్టి ధర్మముచేత శ్రేయస్సును పొందుట ఎట్లు? (గో.రా) అట్టి ధర్మము శత్రువును ఎట్లు తెలిసికొనగలదు? వానిని ఎట్లు పీడింపగలదు? (అని మరొక వ్యాఖ్య)

ఇక్కడ ప్రాచ్యపాఠము ఇట్లున్నది-

"అదృష్టః ప్రతిసంహారో యది పాపస్య కర్మణః,
కథం శక్యం పరం ప్రాప్తుం ధర్మేణారినిషూదన."

"ఓ! శత్రుసంహారకుడా! పాపకర్మను ఎదుర్కొను ఉపాయము కనబడనిచో ధర్మము అధర్మమును ఎట్లు ఎదిరించి నశింపచేయగల్గును" అని దీని భావము.

మూ. యది సత్స్యాత్సతాం ముఖ్య నాసత్స్యాత్తవ కించన,
త్వయా యదీదృశం ప్రాప్తం తస్మాత్సన్నోపపద్యతే. 25

ప్ర. అ. సతామ్=సత్పురుషులలో, ముఖ్య=ముఖ్యుడా! సత్=ఉన్నది, స్యాత్ యది=అయినచో, తవ=నీకు, కించన=ఏదీ, అసత్=చెడుగు, న స్యాత్=అయి ఉండెడిది కాదు. త్వయా=నీచేత, యత్=ఏ కారణమువలన, ఈదృశమ్= ఇట్టి దుఃఖము, ప్రాప్తమ్=పొందబడినదో, తస్మాత్=ఆ కారణమువలన, సత్=ఉన్నది అనుట, న ఉపపద్యతే=కుదరదు.

తా. సత్పురుషులలో శ్రేష్ఠుడవైన రామా! ధర్మ మనేది నిజముగా ఉన్నచో నీకు ఏమీ చెడుగు జరిగి యుండ కూడదు. కాని నీకు ఇట్టి కష్టము సంప్రాప్తించినది. అందుచేత ధర్మ మనేది ఉన్న దని చెప్పుట కుదరదు. 25

మూ. అథవా దుర్బలః క్లీబో బలం ధర్మోఽనువర్తతే,
దుర్బలో హ్యాతమర్యాదో న సేవ్య ఇతి మే మతిః. 26

ప్ర. అ. అథవా=లేదా, ధర్మః=ధర్మము, దుర్బలః=దుర్బలమై, క్లీబః=పిరికిదై, బలమ్=బలమును, అనువర్తతే=అనుసరించినట్లయితే, దుర్బలః=దుర్బలము, హ్యాతమర్యాదః=హరించబడిన మర్యాద (కట్టుబాటు) కలది అయిన ఆ ధర్మము, న సేవ్యః ఇతి=సేవించతగినది కాదు అని, మే=నాయొక్క, మతిః=బుద్ధి.

తా. లేదా ధర్మము దుర్బలమై, పిరికిదై బలానికి లొంగిపోయినట్లయితే, అలాంటి దుర్బలమైన, మర్యాదను పాటించని ధర్మమును పరిత్యజించుటయే మంచి దని నా అభిప్రాయము. 26

మూ. బలస్య యది చేద్ధర్మో గుణభూతః పరాక్రమే,
ధర్మముత్సృజ్య వర్తస్వ యథా ధర్మే తథా బలే. 27

ప్ర. అ. పరాక్రమే=పరాక్రమమునందు (కార్యసాధనము విషయమున), ధర్మః=ధర్మము, బలస్య= బలమునకు, గుణభూతః యది చేత్=అప్రధానమైతే, ధర్మమ్=ధర్మమును, ఉత్సృజ్య=విడచి, ధర్మే=ధర్మమునందు, యథా=ఎట్లో, తథా=ఆ విధముగా, బలే=బలమునందు, వర్తస్వ=ఉండుము.

తా. కార్యసాధనము విషయమునందు ధర్మము అప్రధానమై బలానికి లొంగిపోయే పక్షమున నువ్వు ధర్మమును విడచి, ఇంతవరకు ధర్మమును ఆశ్రయించి నట్లు బలమును ఆశ్రయించుము. 27

మూ. అథ చేత్సత్యవచనం ధర్మః కిల పరంతప,
అనృతస్త్వయ్యకరుణః కిం న బద్ధస్త్వయా పితా. 28

ప్ర. అ. పరంతప=శత్రువులను పీడించువాడా! అథ=మరియు, సత్యవచనమ్=సత్యవచనము, ధర్మ్యః కిల చేత్= ధర్మమైనచో, అనృతః=అసత్యము పలికినవాడు, త్వయి=నీయందు, అకరుణః=జాలి లేనివాడు అయిన, పితా=తండ్రి, త్వయా=నీచేత, కిమ్=ఎందువలన, న బద్ధః=కట్టబడలేదు.

తా. ఓ! శత్రుసంహారకుడా! సత్యము పలుకుట ధర్మమైన పక్షమున, మొదట నీకు రాజ్యమిచ్చెద నని పలికి ఇవ్వక అసత్య మాడిన, నీమీద కరుణ లేని మన తండ్రిని నీవు ఎందుచేత బంధించలేదు? 28

మూ. యది ధర్మో భవేద్భూత అధర్మో వా పరంతప,
న స్మ హత్వా మునిం వజ్రీ కుర్యాదిజ్యాం శతక్రతుః. 29

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడా! ధర్మో వా=ధర్మముకాని, అధర్మో వా=అధర్మము కాని, భూతః= ఉన్నది, భవేద్యది=అయినచో, వజ్రీ= వజ్రమును ధరించిన, శతక్రతుః=దేవేంద్రుడు, మునిమ్=మునిని, హత్వా=చంపి, ఇజ్యామ్=యాగమును, న స్మ కుర్యాత్=చేసి ఉండెడివాడు కాదు.

తా. శత్రుసంహారకుడవైన రామా! వజ్రధారియైన ఇంద్రుడు విశ్వరూపు డనే మునిని చంపి యజ్ఞము చేసినాడు కదా! ధర్మమే కర్తవ్యమైనచో అతడు యజ్ఞము మాత్రమే చేసి ఉండేవాడు గాని మునిని చంపుట అను అధర్మమును చేసి ఉండెడివాడు కాడు. అధర్మమే కర్తవ్య మైనచో మునిసంహారము మాత్రమే చేసి ఉండేవాడు గాని యజ్ఞమును చేసి ఉండేవాడుకాడు. కాని రెండూ చేసినాడు. దీనిని బట్టి క్షత్రియులు కాలానుసారము రెండూ చేయుచుండవలె నని తేలినది. 29

మూ. అధర్మసంశ్రితో ధర్మో వినాశయతి రాఘవ,
సర్వమేతద్యథాకామం కాకుత్స్థ కురుతే నరః. 30

ప్ర. అ. రాఘవ=రామా! అధర్మసంశ్రితః=అధర్మముతోకూడిన, ధర్మః=ధర్మము (ధర్మాధర్మములు రెండూ అని అర్థము), వినాశయతి=నశింప చేయును. కాకుత్స్థ=రామా! నరః=మానవుడు, ఏతత్=దీనిని, సర్వమ్=అంతనూ, యథాకామమ్=తన ఇచ్ఛను అనుసరించి, కురుతే=చేయుచుండును.

తా. రామా! ధర్మమును ఆచరించినా, అధర్మమును ఆచరించినా వినాశము కలుగుచునే ఉన్నది. అందుచేతనే మానవుడు తన ఇచ్ఛను అనుసరించి ఈ రెండింటినీ ఆచరించుచుండును.

వి. ఇది గోవిందరాజవ్యాఖ్యానము. ఈ శ్లోకంలోను, పై శ్లోకంలోను అధర్మశబ్దానికి పౌరుషము అను అర్థమును గ్రహించి ఇతరవ్యాఖ్యాతలు

వ్యాఖ్యానించినారు. అధర్మశబ్దానికి ఆ అర్థము ఎట్లు వచ్చినదో తెలియదు. ఏమైనా రెండు వ్యాఖ్యానాలూ కూడ అక్షరానుగుణంగా లేవు. ఈ రెండు శ్లోకాలూ ప్రాచ్యపాఠంలో లేవు. 30

మూ. మమచేదం మతం తాత ధర్మ్యోఽయమితి రాఘవ,
ధర్మమూలం త్వయా ఛిన్నం రాజ్యముత్సృజతా తదా. 31

ప్ర. అ. తాత=జాలిపడవలసినస్థితిలో ఉన్నవాడా! (గోవిందరాజవ్యాఖ్య) రాఘవ=రామా! అయమ్=ఇది (ఇష్టానుసారము చేయుట) ధర్మ్యః ఇతి= ధర్మము అని, మమ చ=నాయొక్క కూడా, ఇదమ్=ఈ, మతమ్=మతము. తదా=అప్పుడు, రాజ్యమ్=రాజ్యమును, ఉత్సృజతా=విడచిన, త్వయా=నీచేత, ధర్మమూలమ్=ధర్మమునకు మూలమైనది, ఛిన్నమ్=తెగగొట్టబడినది.

తా. దయనీయస్థితిలో ఉన్న రామా! ఇష్టము ప్రకారము కాలమును పట్టి ధర్మాధర్మాలను అనుసరించుట యుక్త మనియే నా అభిప్రాయము కూడ. ఆ నాడు రాజ్యమును విడనాడి నీవు ధర్మమునకు మూలమైన అర్థమును ఛేదించివేసినావు!

ప్రాచ్యపాఠంలో ఈ శ్లోకము మరొక విధముగా ఉన్నది -

"అథ చైతన్మతం దానం ధర్మ్యోఽయమితి రాఘవ,
ధర్మమూలం హి సంభిన్నం రాజ్యముత్సృజతా త్వయా".

"అథచేత్సత్యవచనమ్" ఇత్యాదిశ్లోకంలో "సత్యవచనము ధర్మ మని నీవన్నచో నీవు అసత్యము పలికిన తండ్రిని ఎందుకు బంధించలేదు?" అని ప్రశ్నించి, ఇపుడు "దానము చేయుట ధర్మము" అను పక్షమును గూర్చి చెప్పుచున్నాడు. "దానము చేయుట ధర్మము అని నీ అభిప్రాయమైనచో ఆ విషయమునందు కూడ నీవు సరిగా ప్రవర్తించలేదు. అర్థ మున్ననే కదా దానము చేయునది? ఆ నాడు చేతికి వచ్చిన రాజ్యమును విడిచిపెట్టి దానరూపమైన ధర్మానికి అవసరమైన అర్థము లేకుండ చేసికొన్నావు కదా?" అని భావము. ఈ పాఠము బాగున్నది. 31

మూ. అర్థేభ్యో హి ప్రవృద్ధేభ్యః సంవృత్తేభ్యస్తతస్తతః,
క్రియాః సర్వాః ప్రవర్తన్తే పర్వతేభ్య ఇవాపగాః. 32

ప్ర. అ. తతస్తతః=ఆ యా ఉపాయములవలన, సంవృత్తేభ్యః=సిద్ధించిన, ప్రవృద్ధేభ్యః=వృద్ధిపొందిన, అర్థేభ్యః=ధనములవలననే, పర్వతేభ్యః=పర్వతములనుండి, ఆపగాః ఇవ=నదులు వలె, సర్వాః=సమస్తమైన, క్రియాః= పనులు, ప్రవర్తన్తే హి=ప్రవర్తించును కదా?

తా. ఆ యా ఉపాయములవలన లభించి క్రమముగా వృద్ధిపొందిన ధనము వలననే, పర్వతములనుండి నదులు ప్రవర్తించునట్లు అన్ని పనులూ సిద్ధించును కదా? 32

మూ. అర్థేన హి విముక్తస్య పురుషస్యాల్పచేతసః,
విచ్ఛిద్యన్తే క్రియాః సర్వా గ్రీష్మే కుసరితో యథా. 33

ప్ర. అ. అర్థేన=ధనముచేత, విముక్తస్య=విడవబడిన, అల్పచేతసః=అల్పమైన బుద్ధి గల, పురుషస్య=పురుషునియొక్క, సర్వాః క్రియాః=సమస్తమైన క్రియలు, గ్రీష్మే=గీష్మర్తువునందు, కుసరితో యథా=చిన్న నదులు వలె, విచ్ఛిద్యన్తే=విచ్ఛిన్నములైపోవును.

తా. ధనవిహీనుడైన అల్పబుద్ధి గల పురుషుని పను లన్నీ, గ్రీష్మర్తువులో చిన్న నదులు ఎండిపోయినట్లు భగ్నములై పోవును. 33

మూ. సోఽయమర్థం పరిత్యజ్య సుఖకామః సుఖైధితః,
పాపమారభతే కర్తుం తదా దోషః ప్రవర్తతే. 34

ప్ర. అ. సుఖైధితః=సుఖములతో పెంచబడిన, సః=అట్టి, అయమ్=ఇతడు, అర్థమ్=ధనమును, పరిత్యజ్య=విడచి, సుఖకామః=సుఖమునందు కోరిక గలవాడై, పాపమ్=పాపకృత్యమును, కర్తుమ్=చేయుటకు, ఆరభతే=ప్రారంభించును. తదా=అప్పుడు, దోషః=దోషము, ప్రవర్తతే=ప్రవర్తించును.

తా. సుఖములతో పెరిగిన అట్టి పురుషుడు ధనమును పరిత్యజించి, మరల సుఖములు పొందవలె ననుకోరికతో చౌర్యాది పాపకృత్యములు చేయును. అది అనేకదోషములకు దారి తీయును. 34

మూ. యస్యార్థాస్తస్య మిత్రాణి యస్యార్థాస్తస్య బాన్ధవాః,
యస్యార్థాః స పుమాన్ లోకే యస్యార్థాః స చ పణ్డితః. 35

ప్ర. అ. యస్య=ఎవనికి, అర్థాః=ధనము లున్నవో, తస్య=వానికే, మిత్రాణి=స్నేహితు లుందురు. యస్య= ఎవనికి, అర్థాః=ధనము లున్నవో, తస్య=వానికే, బాన్ధవాః=బంధువులుందురు. యస్య=ఎవనికి, అర్థాః= ధనములున్నవో, సః=అతడే, లోకే=లోకమునందు, పుమాన్=పురుషుడు. యస్య=ఎవనికి, అర్థాః=ధనము లున్నవో, సః=అతడు, పణ్డితః చ=పండితుడు కూడ అగును.

తా. ఎవనివద్ద ధనముండునో వానికే మిత్రు లుందురు. ఎవనివద్ద ధనముండునో వానిదగ్గరకే బంధువులు చేరుదురు. ఈ లోకములో ధనమున్నవాడే పురుషుడు; ధనమున్నవాడే పండితుడుగా పరిగణింపబడును. 35

మూ. యస్యార్థాః స చ విక్రాన్తో యస్యార్థాః స చ బుద్ధిమాన్,
యస్యార్థాః స మహాభాగో యస్యార్థాః స మహాగుణః. 36

ప్ర. అ. యస్య=ఎవనికి, అర్థాఃధనములుండునో, సః చ=అతడే, విక్రాన్తఃపరాక్రమవంతుడు; యస్య=ఎవనికి, అర్థాఃధనములుండునో, సః చ=అతడే, బుద్ధిమాన్=బుద్ధిమంతుడు; యస్య=ఎవనికి, అర్థాఃధనములుండునో, సఃఅతడే, మహాభాగఃమహాభాగ్యవంతుడు; యస్య=ఎవనికి, అర్థాఃధనములున్నవో, సఃఅతడే, మహాగుణఃగొప్ప గుణములు గలవాడు.

తా. ధనమున్నవాడే పరాక్రమవంతుడు. ధనమున్న వాడే బుద్ధిమంతుడు. ధనమున్నవాడే మహాభాగ్యశాలి. ధనమున్నవాడే గొప్ప గుణములు గలవాడు.

మూ. అర్థస్యైతే పరిత్యాగే దోషాః ప్రవ్యాహృతా మయా,
రాజ్యముత్సృజతా ధీర యేన బుద్ధిస్త్వయా కృతా. 37

ప్ర. అ. ధీర=ధీరుడా ! రాజ్యమ్=రాజ్యమును, ఉత్సృజతా=విడచిపెట్టుచున్న, త్వయా=నీచేత, యేన=ఏ కారణముచేత, బుద్ధిఃఅట్టి ఆలోచన, కృతా=చేయబడినదో, ఆ కారణముచేత, మయా=నాచేత, అర్థస్య=ధనము యొక్క, పరిత్యాగే=త్యాగము చేయుటయందు, ఏతేఈ, దోషాఃదోషములు, ప్రవ్యాహృతాఃచెప్పబడినవి.

తా. ఓ ! ధీరుడా ! నీవు రాజ్యమును విడువవలె ననుని ర్ణయము తీసికొని అట్లు చేసితివి. అందుచేతనే నేనిప్పుడు ధనమును విడచుటవలన కలుగు దోషములను చెప్పవలసి వచ్చినది.

వి. "రాజ్యముత్సృజతా వీర న తద్బుద్ధం తదా త్వయా" అను ప్రాచ్యపాఠము బాగున్నది. "ఆనాడు రాజ్యమును విడిచివేయునప్పుడు నీవు ఈ విషయములు గ్రహించలేదు"అని భావము. 37.

మూ. యస్యార్థా ధర్మకామార్థాస్తస్య సర్వం ప్రదక్షిణమ్,
అధనేనార్థకామేన నార్థఃశక్యో విచిన్వతా. 38

ప్ర. అ. యస్య=ఎవనికి, అర్థాఃధనములుండునో, తస్య=వానికి, ధర్మకామార్థాఃధర్మము, కామము, అర్థమూ కూడ లభించును. సర్వమ్=అంతయు, ప్రదక్షిణమ్=అనుకూలము. అర్థకామేన=ధనమునందు కోరిక గల, విచిన్వతా=ధనముకొరకై అన్వేషించుచున్న, అధనేన=ధనము లేనివానిచేత, అర్థఃధనము, నశక్యఃసంపాదింప శక్యము కాదు.

తా. ధనమున్నవానికే ధర్మము, కామము, అర్థము కూడ సిద్ధించును. వానికి అంతా అనుకూలముగా జరిగిపోవును. ధనము లేనివాడు ధనముకోసమై

ఎంత ప్రయత్నించినా అది లభించదు. అసలు కొంత ధనమున్నవాడే దానిని ఇంకా సంపాదించుకొనగలుగును. 38

మూ. హర్షః కామశ్చ దర్పశ్చ ధర్మః క్రోధః శమో దమః,
అర్థాదేతాని సర్వాణి ప్రవర్తన్తే నరాధిప. 39

ప్ర. అ. నరాధిప=రాజా! హర్షః=సంతోషము, కామశ్చ=కామము, దర్పశ్చ=దర్పము, ధర్మః=ధర్మము, క్రోధః=క్రోధము, శమః=శాంతి, దమః=ఇంద్రియనిగ్రహము, ఏతాని సర్వాణి=ఇవి అన్నీ, అర్థాత్=ధనమువలన, ప్రవర్తన్తే=శోభించును.

తా. రాజా ! ధనమున్నవానికి, హర్షము, కామము, దర్పము, ధర్మము, క్రోధము, శమము, ఇంద్రియనిగ్రహము మొదలైన గుణములలో ఏవి ఉన్నా కూడ శోభించును. 39

మూ. యేషాం నశ్యత్యయం లోకశ్చరతాం ధర్మచారిణామ్,
తేఽర్థాస్త్వయి న దృశ్యన్తే దుర్దినేషు యథా గ్రహాః. 40

ప్ర. అ. యేషామ్=ఏ అర్థములు, చరతామ్=ఉంటూండగా, ధర్మచారిణామ్=ధర్మమును మాత్రమే ఆచరించువారికి, అయం లోకః=ఈ లోకము, నశ్యతి=నశించునో, తే=అట్టి, అర్థాః=అర్థములు, దుర్దినేషు= దుర్దినములయందు, (మేఘములు కప్పిన దినమునందు) గ్రహాః యథా=గ్రహములు వలె, త్వయి=నీయందు, న దృశ్యన్తే=కనబడుట లేదు.

తా. ఏ ధనము లభించుచున్నను దానిని గ్రహించక ధర్మమే ఆచరించువారికి ఈ లోకముతో ఎట్టి ప్రయోజనమూ ఉండదో అట్టి ధనము, పూర్తిగా మేఘావృతమైన దివసమునందు గ్రహములు కనబడనట్లు నీయందు కనబడుటలేదు. 40

మూ. త్వయి ప్రవ్రజితే వీర గురోశ్చ వచనే స్థితే,
రక్షసాపహృతా భార్యా ప్రాణైః ప్రియతరా తవ. 41

ప్ర. అ. వీర=వీరుడా ! గురోః=తండ్రియొక్క, వచనే=వచనమునందు, స్థితే=ఉన్న, త్వయి=నీవు, ప్రవ్రజితే=ప్రవాసము చెందినవాడ వగుచుండగా, ప్రాణైః=ప్రాణములతో సమానముగా, ప్రియతరా=చాల ప్రియురాలైన, తవ భార్యా=నీ భార్య, రక్షసా=రాక్షసునిచేత, అపహృతా=అపహరింపబడినది.

తా. వీరుడా ! నీవు తండ్రి ఆజ్ఞను అనుసరించి వనమునకు వెళ్లుటచే, ప్రాణములకంటె ఎక్కువ ప్రియురాలైన నీ భార్యను రాక్షసుడు హరించినాడు. 41

మూ. తదద్య విపులం వీర దుఃఖమిన్ద్రజితా కృతమ్,
కర్మణా వ్యపనేష్యామి తస్మాదుత్తిష్ఠ రాఘవ. 42

ప్ర. అ. వీర=వీరుడా ! ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, కృతమ్=చేయబడిన, తత్=ఆ, విపులమ్=అధికమైన, దుఃఖమ్=దుఃఖమును, అద్య=ఇప్పుడు, కర్మణా=కర్మ చేత, వ్యపనేష్యామి=తొలగించగలను. రాఘవ=రామా ! తస్మాత్=ఆకారమువలన, ఉత్తిష్ఠ=లెమ్ము.

తా. ఓ ! వీరుడా ! ఇంద్రజిత్తు నీకు కలిగించిన ఆ అధికమైన దుఃఖమును ఇప్పుడు నా పరాక్రమముచేత తొలగించెదను. అందువలన, ఓ ! రామా ! లెమ్ము. 42

మూ. ఉత్తిష్ఠ నరశార్దూల దీర్ఘబాహో ధృతవ్రత,
కిమాత్మానం మహాత్మానం కృతాత్మానం న బుధ్యసే. 43

ప్ర. అ. నరశార్దూల=నరులలో శ్రేష్ఠుడా ! దీర్ఘబాహో=దీర్ఘములైన బాహువులు కలవాడా ! ధృతవ్రత=ధరింపబడిన నియమము గలవాడా ! ఉత్తిష్ఠ=లెమ్ము, మహాత్మానమ్=మహాత్ముడవు, కృతాత్మానమ్=సుశిక్షితమైన బుద్ధి గలవాడవు, అయిన, ఆత్మానమ్=నిన్ను గూర్చి, కిం న బుధ్యసే=ఎందుకు తెలుసుకొనకున్నావు?

తా. దీర్ఘములైన బాహువులు గలవాడా ! నియమములను పాటించువాడా ! నరశ్రేష్ఠుడా ! లెమ్ము. మహాత్ముడవు, సుశిక్షితమైన బుద్ధిగలవాడవు అయిన నిన్ను గూర్చి నీవే ఎందుకు తెలుసుకొనకున్నావు ?43

మూ. అయమనఘ తవోదితః ప్రియార్థం
జనకసుతానిధనం నిరీక్ష్య రుష్టః,
సరథగజహయాం సరాక్షసేన్ద్రాం
భృశమిషుభిర్వినిపాతయామి లఙ్కామ్. 44

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే త్ర్యశీతితమః సర్గః.

ప్ర. అ. అనఘ=దోషములు లేనివాడా ! జనకాసుతానిధనమ్=సీతయొక్క వినాశమును, నిరీక్ష్య=చూచి, రుష్టః=కోపించిన, అయమ్=ఈ నేను, తవ=నీయొక్క, ప్రియార్థమ్=ప్రియము కొరకు, ఉదితః=ఉద్యుక్తుడనై, సరథగజహయామ్=రథములతోను, ఏనుగులతోను, గుఱ్ఱములతోను కూడిన, సరాక్షసేన్ద్రామ్=రావణునితో కూడిన, లఙ్కామ్=లంకను, భృశమ్=మిక్కిలి,

ఇషుభిఃబాణములచేత, వినిపాతయామి=పడగొట్టెదను.

తా. ఎట్టి దోషములూ లేని రామా ! సీతామరణమును చూచుటచే కోపించిన నేను నీకు ప్రియము చేయుటకై ఉద్యుక్తుడనై రథములతో, ఏనుగులతో, గుఱ్ఱములతో, రావణునితో సహా లంకాపట్టణమును నా బాణములు ప్రయోగించి కూల్చివేసెదను. 44

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదిమూడవ సర్గ సమాప్తము.

# అథ చతురశీతితమః సర్గః

[ఇదంతయు ఇంద్రజిత్తు మాయ అని, సీత జీవించియే ఉన్న దనీ విభీషణుడు రామునితో చెప్పి లక్ష్మణుణ్ణి నికుంభిలకు పంపు మని ప్రార్థించుట.]

మూ. రామమాశ్వాసమానే తు లక్ష్మణే భ్రాతృవత్సరే,
నిక్షిప్య గుల్మాన్ స్వస్థానే తత్రాగచ్ఛద్విభీషణః. 1

ప్ర. అ. భ్రాతృవత్సలే=సోదరునియందు ప్రేమ గల, లక్ష్మణే=లక్ష్మణుడు, రామమ్=రాముణ్ణి, ఆశ్వాసమానే=ఓదార్చుచుండగా, విభీషణః=విభీషణుడు, గుల్మాన్=సేనాసమూహములను, స్వస్థానే=తమ స్థానమునందు, నిక్షిప్య=ఉంచి, తత్ర=అక్కడికి, ఆగచ్ఛత్=వచ్చెను. (45 గురు కాలిబంట్లు, 27 గుఱ్ఱాలు, 9 రథాలు, 9 ఏనుగులు ఉన్న సేనా విభాగానికి గుల్మ మని పేరు. వానరసేనకు అశ్వాదులు లేవు గాన ఇక్కడ గుల్మమనగా కొందరు వానరసైనికుల సముదాయ మని అర్థము.)

తా. సోదరునియందు ప్రేమగల లక్ష్మణుడు ఈ విధముగా రాముణ్ణి ఓదార్చుచుండగా విభీషణుడు సేనాసమూహములను ఆ యా స్థానములందు నిలిపి అచటికి వచ్చెను. 1

మూ. నానాప్రహరణైర్వీరైశ్చతుర్భిరభిసంవృతః,
నీలాఞ్జనచయాకారైర్మాతఙ్గైరివ యూథపైః. 2

ప్ర. అ. నానాప్రహరణైః=అనేక విధములైన ఆయుధములు గల, నీలాఞ్జనచయాకారైః=నల్లని కాటుకప్రోగులవంటి ఆకారములు గల, యూథపైః=గుంపుకు నాయకులైన, మాతఙ్గైః ఇవ=ఏనుగులు వలె ఉన్న, చతుర్భిః=నలుగురు, వీరైః=వీరులతో, అభిసంవృతః=కూడిన, సః=ఆ విభీషణుడు, శోకలాలసమ్=శోకముచేత వ్యాకులుడైన, మహాత్మానమ్=మహాత్ముడైన, రాఘవమ్=రాముణ్ణి, అభిగమ్య=సమీపించి, బాష్పపర్యాకులేక్షణాన్= కన్నీటితో వ్యాకులములైన నేత్రములు గల, వానరాంశ్చాపి=వానరులను కూడ, దదృశే=చూచెను.

తా. అనేకవిధములైన ఆయుధములు ధరించిన, నల్లని కాటుక ప్రోగుల వంటి ఆకారములు గల, గుంపుల నాయకులైన ఏనుగుల వలె ఉన్న నలుగురు వీరులతో కలిసి వచ్చిన ఆ విభీషణుడు, శోకాక్రాంతుడైన మహాత్ముడైన

రాముణ్ణి సమీపించి, కన్నీటితో నిండిన నేత్రములు గల వానరులను కూడ చూచెను. 2, 3

మూ. రాఘవం చ మహాత్మానమిక్ష్వాకుకులనన్దనమ్,
దదర్శ మోహమాపన్నం లక్ష్మణస్యాఙ్కమాశ్రితమ్. 4

ప్ర. అ. మహాత్మానమ్=మహాత్ముడు, ఇక్ష్వాకులనన్దనమ్=ఇక్ష్వాకువంశమునకు ఆనందకరుడు, మోహమ్= మోహమును, ఆపన్నమ్=పొందినవాడు, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, అఙ్కమ్=ఒడిని, ఆశ్రితమ్=ఆశ్రయించినవాడు అయిన, రాఘవం చ=రాముణ్ణి కూడ, దదర్శ=చూచెను.

తా. మూర్ఛ చెంది లక్ష్మణుని ఒడిలో పండుకొని యున్న, ఇక్ష్వాకువంశానందకరుడైన, మహాత్ముడైన రాముణ్ణి కూడ విభీషణుడు చూచెను.

మూ. వ్రీడితం శోకసంతప్తం దృష్ట్వా రామం విభీషణః,
అన్తర్దుఃఖేన దీనాత్మా కిమేతదితి సోఽబ్రవీత్. 5

ప్ర. అ. సః విభీషణః=ఆ విభీషణుడు, వ్రీడితమ్=సిగ్గుపడుచున్న, శోకసంతప్తమ్=శోకముచేత తపింపచేయబడిన, రామమ్=రాముణ్ణి, దృష్ట్వా=చూచి, అన్తః=లోపల, దుఃఖేన=దుఃఖముచేత, దీనాత్మా=దీనమైన మనస్సుగలవాడై, ఏతత్=ఇది, కిమ్=ఏమి, ఇతి=అని, అబ్రవీత్=పలికెను.

తా. సిగ్గుపడుచు, శోకపీడితుడై ఉన్న రాముణ్ణి చూచి, విభీషణుడు మనస్సులో దుఃఖముతో దీనుడై 'ఇది ఏమి?' అని ప్రశ్నించెను. 5

మూ. విభీషణముఖం దృష్ట్వా సుగ్రీవం తాంశ్చ వానరాన్,
లక్ష్మణోవాచ మన్దార్థమిదం బాష్పపరిప్లుతః. 6

ప్ర. అ. లక్ష్మణః=లక్ష్మణుడు, విభీషణముఖమ్=విభీషణుని ముఖమును, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, తాన్= ఆ, వానరాంశ్చ=వానరులను, దృష్ట్వా=చూచి, బాష్పపరిప్లుతః=కన్నీటితో నిండినవాడై, మన్దార్థమ్=మందమైన అర్థము గల, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. విభీషణుని ముఖమును, సుగ్రీవుణ్ణి, ఆ వానరులను చూచి లక్ష్మణుడు కన్నీరు కార్చుచు మందమైన అర్థము గల ఈ వాక్యమును పలికెను. 6

మూ. హతా ఇన్ద్రజితా సీతా ఇతి శ్రుత్వైవ రాఘవః,
హనూమద్వచనాత్సౌమ్య తతో మోహముపాగతః.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! రాఘవః=రాముడు, హనుమద్వచనాత్=హనుమంతుని వాక్యమువలన, సీతా=సీత, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, హతా=చంపబడినది, ఇతి=అని, శ్రుత్వైవ=వినగానే, తతః=అటుపిమ్మట, మోహమ్=మోహమును, ఉపాగతః=పొందినాడు.

తా. సౌమ్యుడా ! సీతను ఇంద్రజిత్తు చంపివేసినాడని హనుమంతుడు చెప్పగా వినిన వెంటనే రాముడు మూర్ఛ చెందినాడు. 7

మూ. కథయన్తం తు సౌమిత్రిం సంనివార్య విభీషణః,
పుష్కలార్థమిదం వాక్యం విసంజ్ఞం రామమబ్రవీత్. 8

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, కథయన్తమ్=ఇట్లు చెప్పుచున్న, సౌమిత్రిమ్=లక్ష్మణుణ్ణి, సంనివార్య= నివారించి, విసంజ్ఞమ్=సంజ్ఞ లేని, రామమ్=రాముణ్ణిగూర్చి, పుష్కలార్థమ్=మంచి అర్థము గల, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఈ విధముగా చెప్పుచున్న లక్ష్మణుణ్ణి మధ్యలోనే ఆపి విభీషణుడు, స్పృహ తప్పి ఉన్న రామునితో మంచి అర్థము గల వాక్యమును ఇట్లు పలికెను. 8

మూ. మనుజేన్ద్రార్తరూపేణ యదుక్తస్త్వం హనూమతా,
తదయుక్తమహం మన్యే పాగరస్యేవ శోషణమ్. 9

ప్ర. అ. మనుజేన్ద్ర=మహారాజా ! ఆర్తరూపేణ=మిక్కిలి దుఃఖితుడైన, హనూమతా=హనుమంతునిచేత, త్వమ్=నీవు, యత్=ఏ వాక్యమును, ఉక్తః=చెప్పబడినావో, తత్=దానిని, సాగరస్య=సముద్రముయొక్క, శోషణమ్ ఇవ=ఎండించుటను వలె, అయుక్తమ్=అయుక్తమైనదానినిగా, అహమ్=నేను, మన్యే=తలచెదను.

తా. మహారాజా ! మిక్కిలి దుఃఖించుచున్న హనుమంతుడు నీకు చెప్పినది, సముద్రము ఎండిపోయె నని చెప్పుట ఎట్లు అసంభావ్యమో అట్లు అసంభావ్య మని నేను తలచెదను. 9

మూ. అభిప్రాయం తు జానామి రావణస్య దురాత్మనః,
సీతాం ప్రతి మహాబాహో న చ ఘాతం కరిష్యతి. 10

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! సీతాం ప్రతి=సీతను గూర్చి, దురాత్మనః= దురాత్ముడైన, రావణస్య=రావణునియొక్క, అభిప్రాయమ్=అభిప్రాయమును, జానామి=ఎరుగుదును. ఘాతమ్= వధను, న కరిష్యతి=చెయ్యడు.

10

తా. ఓ ! మహాబాహూ ! సీత విషయములో దురాత్ముడైన రావణుని అభిప్రాయ మెట్టిదో నాకు తెలియును. ఆతడు ఆమెను చంపడు. 10

మూ. యాచ్యమానః సుబహుశో మయా హితచికీర్షణా,
వైదేహీముత్సృజస్వేతి న చ తత్కృతవాన్వచః. 11

ప్ర. అ. హితచికీర్షణా=హితము చేయదలచిన, మయా=నాచేత, వైదేహీమ్=సీతను, ఉత్సృజస్వ= విడిచిపెట్టుము, ఇతి=అని, సుబహుశః=చాల పర్యాయములు, యాచ్యమానః=కోరబడుచున్నను, తత్=ఆ, వచః= వచనమును, న కృతవాన్=చేయలేదు.

తా. సీతను విడిచిపెట్టుము అని నేను ఎన్నో పర్యాయములు, ఆతనికి హితము చేయవలె నను బుద్ధితో ప్రార్థించినను ఆ మాట చేయలేదు. 11

మూ. నైవ సామ్నా న దానేన న భేదేన కుతో యుధా,
సా ద్రష్టుమపి శక్యేత నైవ చాన్యేన కేన చిత్. 12

ప్ర. అ. సా=ఆమె, సామ్నా=సామముచేత, ద్రష్టుమ్ అపి=చూచుటకు కూడ, న శక్యేత=శక్యము కాదు. దానేన=దానముచేత, న=కాదు; భేదేన=భేదముచేత, న=కాదు, యుధా=యుద్ధముచేత, కుతః=ఎట్లు శక్యమగును? అన్యేన=మరియొక, కేనచిత్=ఏ ఉపాయముచేతనూ కూడ, నైవ=శక్యము కాదు.

తా. సామముచేత గాని, దానముచేత గాని, భేదముచేత గాని ఆమెను చూచుటకు ఎవ్వరికీ శక్యము కాదు. మరి ఇతర ఉపాయముచేత దేని చేతనూ కూడ శక్యము కాదు. యుద్ధముచేత శక్యము కాదని చెప్పవలెనా ?

మూ. వానరాన్మోహయిత్వా తు ప్రతియాతః స రాక్షసః,
మాయామయీం మహాబాహో తాం విద్ధి జనకాత్మజామ్. 13

ప్ర. అ. సః రాక్షసః=ఆ రాక్షసుడు, వానరాన్=వానరులను, మోహయిత్వా=మోహింపజేసి, ప్రతియాతః=తిరిగి వెళ్ళిపోయినాడు. మహాబాహో=ఓ ! మహాబాహూ ! తాం జనకాత్మజామ్=ఆ సీతను, మాయామయీమ్=మాయా వికారమైనదానినిగా, విద్ధి=తెలుసుకొనుము.

తా. ఆ ఇంద్రజిత్తు వానరులను మోహింపజేసి వెళ్లిపోయినాడు. ఓ ! మహాబాహూ ! ఆ సీత మాయాసీత అను విషయమును తెలిసికొనుము. 13

మూ. చైత్యం నికుమ్భలాం నామ ప్రాప్య హోమం కరిష్యతి.
హుతవానుపయాతో హి దేవైరపి సవాసవైః, 14
దురాధర్షో భవత్యేష సంగ్రామే రావణాత్మజః.

ప్ర. అ. ఏషఃఈ, రావణాత్మజఃఇంద్రజిత్తు, నికుమ్భిలాం నామనికుంభిల అను పేరు గల, చైత్యమ్= దేవాలయమును, ప్రాప్య=పొంది, హోమమ్=హోమమును, కరిష్యతి=చేయగలడు. హుతవాన్=హోమముచేసినవాడై, ఉపయాతఃవచ్చిన అతడు, సంగ్రామే=యుద్ధమునందు, సవాసవైఃదేవేంద్రునితో కూడిన, దేవైరపిదేవతలచేత కూడ, దురాధర్షఃఎదిరింప శక్యము కానివాడు, భవతిఅగును.

తా. ఈ ఇంద్రజిత్తు నికుంభిల యను దేవాలయమునకు వెళ్ళి హోమము చేయును. ఆ హోమము చేసి వచ్చినచో ఆతనిని దేవేంద్రునితో కూడిన దేవతలుకూడ యుద్ధములో ఓడింపజాలరు. 14

మూ. తేన మోహయతా నూనమేషా మాయా ప్రయోజితా, 15
విష్ణుమన్విచ్ఛతా తత్ర వానరాణాం పరాక్రమే.

ప్ర. అ. తత్రఅక్కడ, వానరాణామ్=వానరులయొక్క, పరాక్రమేపరాక్రమమునందు, విష్ణుమ్=విష్ణువును, అన్విచ్ఛతా=కోరుచున్న, మోహయతా=మోహింపచేయుచున్న, తేనవానిచేత, నూనమ్= నిశ్చయముగా, ఏషాఈ, మాయామాయ, ప్రయోజితాప్రయోగింపబడినది.

తా. వానరుల పరాక్రమప్రదర్శనమునకు విష్ణువు చేయవలె ననుతలంపుతో అతడు మోసము చేయుటకై ఈ మాయను ప్రయోగించినాడు; సత్యము. 15

మూ. ససైన్యాస్తత్ర గచ్ఛామో యావత్తన్న సమాప్యతే. 16
త్యజైనం నరశార్దూల మిథ్యాసంతాపమాగతమ్.
సీదతే హి బలం సర్వం దృష్ట్వా త్వాం శోకకర్శితమ్. 17

ప్ర. అ. తత్=ఆ హోమకర్మ, యావత్=ఎంతలో, న సమాప్యతే=సమాప్తి పొందింపబడదో, అంతలో, ససైన్యాఃసైన్యముతో కూడినవారమై, తత్ర=అక్కడికి, గచ్ఛామఃవెళ్లెదము. నరశార్దూల=నరశ్రేష్ఠుడా ! ఆగతమ్=వచ్చిన, ఏనమ్=ఈ, మిథ్యాసంతాపమ్=అసత్యమైన దుఃఖమును, త్యజవిడువుము. శోకకర్శితమ్=శోకముచేత పీడింపబడిన, త్వామ్=నిన్ను, దృష్ట్వా=చూచి, సర్వమ్=సమస్తమైన, బలమ్=సైన్యము, సీదతే హి=క్రుంగిపోవుచున్నది కదా ?

తా. ఆ హోమము పూర్తి అయే లోగా సైన్యముతో అక్కడికి వెళ్లెదము. నరులలో శ్రేష్ఠుడవైన రామా ! నీకు కలిగిన అసత్యమైన (కారణము లేని) ఈ దుఃఖమును విడువుము. శోకార్తుడవైన నిన్ను చూచి సైన్య మంతా దిగులుచెందుచున్నది. 16, 17

తా. ఆ రాక్షసశ్రేష్ఠుడైన ఇంద్రజిత్తు హోమకర్మను పూర్తిచేసినచో ఆతడు యుద్ధములో సురాసురులకు కూడ కనబడడు. ఆతడు ఆ కర్మ పూర్తిచేసి యుద్ధము చేయవలె నను కోరికతో వచ్చినచో దేవతలుకూడ గొప్ప ప్రాణసంశయములో పడుదురు. 23

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనభైనాల్గవ సర్గ సమాప్తము.

# అథ పఞ్చాశీతితమః సర్గః

*[విభీషణుడు ప్రార్థించిన ప్రకారము రాముడు ఇంద్రజిత్తును చంపుటకై లక్ష్మణుని పంపుట; లక్ష్మణుడు నికుంభిల దగ్గరకు వెళ్లుట.]*

మూ. తత్తస్య వచనం శ్రుత్వా రాఘవః శోకకర్శితః,
నోపధారయతే వ్యక్తం యదుక్తం తేన రక్షసా. 1

ప్ర. అ. శోకకర్శితః=శోకముచేత పీడితుడైన, రాఘవః=రాముడు, తస్య=వానియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, తేన రక్షసా=ఆ రాక్షసునిచేత, యత్=ఏది, ఉక్తమ్=పలకబడినదో, దానిని, వ్యక్తమ్=స్పష్టముగా, నోపధారయతే=గ్రహించలేదు.

తా. శోకపీడితుడైన రాముడు ఆ విభీషణుని మాటలు విన్నను ఆతడేమి చెప్పుచుండెనో స్పష్టముగా అర్థము చేసికొనజాలకపోయెను. 1

మూ. తతో ధైర్యమవష్టభ్య రామః పరపురంజయః,
విభీషణముపాసీనమువాచ కపిసంనిధౌ. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పరపురంజయః=శత్రుపురములను జయించు, రామః=రాముడు, ధైర్యమ్=ధైర్యమును, అవష్టభ్య=ఊతగా గొని, ఉపాసీనమ్=సమీపమునందు కూర్చున్న, విభీషణమ్=విభీషణుని గూర్చి, కపిసంనిధౌ=వానరసమీపమునందు, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట శత్రుపురములను జయించు రాముడు ధైర్యము తెచ్చుకొని, తన సమీపమునందు కూర్చుని ఉన్న విభీషణునితో వానరుల సమక్షమునందు ఇట్లు పలికెను. 2

మూ. నైర్ఋతాధిపతే వాక్యం యదుక్తం తే విభీషణ,
భూయస్తచ్ఛ్రోతుమిచ్ఛామి బ్రూహి యత్తే వివక్షితమ్. 3

ప్ర. అ. నైర్ఋతాధిపతే=రాక్షసప్రభువైన, విభీషణ=విభీషణుడా ! తే=నీయొక్క, యత్=ఏ, వాక్యమ్=వాక్యము, ఉక్తమ్=పలకబడినదో, తత్=దానిని, భూయః=మరల, శ్రోతుమ్=వినుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. తే=నీకు, యత్=ఏది, వివక్షితమ్=చెప్పుటకు అభిలషింపబడినదో, తత్=దానిని, భూయః=మరల,

శ్రోతుమ్=వినుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. రాక్షసాధిపతివైన విభీషణా ! నీవు చెప్పిన మాటలు మరల వినవలె నని కోరుచున్నాను. నీవు ఏమి చెప్పదలచుచున్నావో మరల చెప్పుము.

మూ. రాఘవస్య వచః శ్రుత్వా వాక్యం వాక్యవిశారదః,
యత్తత్పునరిదం వాక్యం బభాషేఽథ విభీషణః. 4

ప్ర. అ. "రాఘవస్య వచః శ్రుత్వా సుదీనవదుదాహృతమ్,
యత్నాత్పునరిదం వాక్యం బభాషే స విభీషణః.

అను ప్రాచ్యపాఠము బాగున్నది. 'వచః' "వాక్యమ్" అను రెండు పదాల సమన్వయం సరిగా కుదరదు. సః విభీషణః=ఆ విభీషణుడు, సుదీనవత్=చాల దైన్యముతో, ఉదాహృతమ్=పలకబడిన, రాఘవస్య=రామునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, పునః=మరల, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, యత్నాత్=ప్రయత్నమువలన, బభాషే=పలికెను.

తా. విభీషణుడు దైన్యముతో పలికిన రాముని మాటలు విని మరల ప్రయత్నపూర్వకముగా ఈ మాటలు పలికెను. 4

మూ. యథాజ్ఞప్తం మహాబాహో త్వయా గుల్మనివేశనమ్,
తత్తథానుష్ఠితం వీర త్వద్వాక్యసమనన్తరమ్. 5

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! వీర=వీరుడా! త్వయా=నీచేత, గుల్మనివేశనమ్=సేనాసముదాయముల నివేశనము, యథా=ఎట్లు, ఆజ్ఞప్తమ్=ఆజ్ఞాపించబడినదో, తత్=అది, త్వద్వాక్యసమనన్తరమ్=నీ వాక్యమునకు వెంటనే, తథా=ఆవిధముగా, అనుష్ఠితమ్=చేయబడినది.

తా. గొప్ప బాహువులు గల వీరుడా ! గుల్మములను సేనాభాగములను ఆ యా స్థానములందు నిలుపు మని నీవు ఆజ్ఞాపించితివి కదా ? నీవు చెప్పిన వెంటనే అది అంతయు అట్లు చేసితిని. 5

మూ. తాన్యనీకాని సర్వాణి విభక్తాని సమన్తతః,
విన్యస్తా యూథపాశ్చైవ యథాన్యాయం విభాగశః. 6

ప్ర. అ. తాని=ఆ, అనీకాని=సైన్యములు, సర్వాణి=అన్నీ, సమన్తతః=అంతటా, విభక్తాని=విభజించబడినవి. యూథపాశ్చైవ=ఆ యా సైన్యవిభాగముల నాయకులు కూడ, యథాన్యాయమ్=నియమానుసారముగా, విభాగశః=వేరు వేరుగా, విన్యస్తాః=ఉంచబడినారు.

తా. సైన్యవిభాగములను అన్నింటినీ అంతటా వేరువేరుగా నిలిపి

వాటి నాయకులను కూడ నియమానుసారము వేరు వేరుగా నిలిపినాను. 6

మూ. భూయస్తు మమ విజ్ఞాప్యం తచ్ఛ్రుణుష్వ మహాప్రభో,
త్వయ్యకారణసంతప్తే సంతప్తహృదయా వయమ్. 7

ప్ర. అ. మహాప్రభో=మహాప్రభూ ! భూయః=ఇంకనూ, మమ=నాకు (నాచే), విజ్ఞాప్యమ్=విజ్ఞాపన చేయవలసి ఉన్నది. తత్=దానిని, శృణుష్వ=వినుము. త్వయి=నీవు, అకారణసంతప్తే=కారణము లేకుండగా దుఃఖించుచుండగా, వయమ్=మేము, సంతప్తహృదయాః=బాధపడుచున్న హృదయములు కలవారము.

తా. మహాప్రభూ ! నేను మరొక విషయము విజ్ఞాపన చేయవలసి ఉన్నది. దానిని వినుము. నీవు నిష్కారణముగా దుఃఖించుచున్నావు. నీ దుఃఖమును చూచి మా మనస్సులు బాధపడుచున్నవి. 7

మూ. త్యజ రాజన్నిమం శోకం మిథ్యాసంతాపమాగతమ్,
తదియం త్యజ్యతాం చిన్తా శత్రుహర్షవివర్ధినీ. 8

ప్ర. అ. రాజన్=రాజా ! ఇమమ్=ఈ, శోకమ్=శోకమును, మిథ్యా=అసత్యమైన, ఆగతమ్=వచ్చిన, సంతాపమ్=దుఃఖమును, త్యజ=విడువుము. తత్=అందువలన, శత్రుహర్షవివర్ధినీ=శత్రువుల సంతోషమును వృద్ధిపొందించు, ఇయమ్=ఈ, చిన్తా=చింత, త్యజ్యతామ్=విడవబడుగాక.

తా. రాజా ! ఈ శోకమును, సత్యమైన కారణము లేని ఈ దుఃఖమును విడిచిపెట్టుము. శత్రువుల ఆనందమును వృద్ధి పొందించు ఈ చింతను విడువుము. 8

మూ. ఉద్యమః క్రియతాం వీర హర్షః సముపసేవ్యతామ్,
ప్రాప్తవ్యా యది తే సీతా హన్తవ్యాశ్చ నిశాచరాః. 9

ప్ర. అ. వీర=వీరుడా ! తే=నీకు, సీతా=సీత, ప్రాప్తవ్యా యది=పొందదగినదైతే, నిశాచరాః=రాక్షసులు, హన్తవ్యాశ్చ=చంపదగినవారైతే, ఉద్యమః=ప్రయత్నము, క్రియతామ్=చేయబడుగాక. హర్షః=సంతోషము, సముపసేవ్యతామ్=సేవింపబడుగాక.

తా. ఓ ! వీరుడా ! నీవు రాక్షసులను సంహరించవలె నన్నచో, సీతను పొందవలె నన్నచో పౌరుషము చూపవలెను. సంతోషముగా ఉండవలెను. 9

మూ. రఘునన్దన వక్ష్యామి శ్రూయతాం మే హితం వచః,
సాధ్వయం యాతు సౌమిత్రిర్బలేన మహతా వృతః. 10

నికుమ్భిలాయాం సంప్రాప్తం హన్తుం రావణిమాహవే,
ధనుర్మణ్డలనిర్ముక్తైరాశీవిషవిషోపమైఃశ. 11

ప్ర. అ. రఘునన్దన=రామా ! వక్ష్యామి=చెప్పెదను. మే=నాయొక్క, హితమ్=హితమైన, వచః=వచనము, శ్రూయతామ్=వినబడుగాక. అయమ్=ఈ, సౌమిత్రిః=లక్ష్మణుడు, మహతా=గొప్పదైన, బలేన=సైన్యముతో, వృతః=కూడిన వాడై, నికుమ్భిలాయామ్=నికుంభిలయందు, సంప్రాప్తమ్=చేరి ఉన్న, రావణిమ్=ఇంద్రజిత్తును, ఆహవే=యుద్ధమునందు, ధనుర్మణ్డలనిర్ముక్తైః=ధనస్సుయొక్క మండలమునుండి విడువబడిన, ఆశీవిషవిషోపమైఃశ=సర్పవిషముతో సమానములైన బాణములచేత, హన్తుమ్=చంపుటకు, సాధు=బాగుగా, యాతు=వెళ్ళుగాక.

తా. రామా ! నేను హితమైన వాక్యమును చెప్పెదను, వినుము. నికుంభిల చేరి ఉన్న ఇంద్రజిత్తును యుద్ధమునందు సర్పవిషము వంటి బాణములను మండలాకారమైన ధనస్సుచేత ప్రయోగించి చంపుటకై ఈ లక్ష్మణుడు పెద్ద సైన్యముతో కలిసి వెంటనే వెళ్ళవలెను. 10, 11

మూ. తేన వీరేణ తపసా వరదానాత్స్వయంభువఃశ,
అస్త్రం బ్రహ్మశిరః ప్రాప్తం కామగాశ్చ తురంగమాఃశ. 12

ప్ర. అ. వీరేణ=వీరుడైన, తేన=వానిచేత, తపసా=తపస్సుచేత, స్వయంభువః=బ్రహ్మదేవునియొక్క, వరదానాత్=వరదానమువలన, బ్రహ్మశిరః=బ్రహ్మశిరస్సు అను, అస్త్రమ్=అస్త్రము, ప్రాప్తమ్=పొందబడినది. కామగాఃశ=ఇచ్ఛానుసారము నడచు, తురంగమాఃశ=గుఱ్ఱములు (పొందబడినవి.)

తా. వీరుడైన ఆ ఇంద్రజిత్తు తపస్సు చేసి, బ్రహ్మ వరముల నిచ్చుటవలన బ్రహ్మశిరస్సు అను అస్త్రమును, ఇష్టానుసారము నడచు గుఱ్ఱములను సంపాదించినాడు. 12

మూ. స ఏష సహ సైన్యేన ప్రాప్తః కిల నికుమ్భిలామ్,
యద్యుత్తిష్ఠేత్కృతం కర్మ హతాన్సర్వాంశ్చ విద్ధి నఃశ. 13

ప్ర. అ. సఃశ ఏషఃశ=అట్టి ఈ ఇంద్రజిత్తు, సైన్యేన సహ=సైన్యముతో కూడ, నికుమ్భిలామ్=నికుంభిలను, ప్రాప్తఃశ కిల=చేరినాడట. కర్మ=ఆ హోమకర్మ, కృతమ్=చేయబడినట్లైతే, ఉత్తిష్ఠేద్యది=నికుంభిలనుండి లేచినట్లయితే, సర్వాన్=సమస్తమైన, నఃశ=మనలను, హతాన్=చంపబడినవాళ్ళనుగా, విద్ధి=తెలిసికొనుము.

తా. అట్టి ఈ ఇంద్రజిత్తు సైన్యముతో కూడి నికుంభిల చేరినాడట. అక్కడ ఆతడు హోమకర్మ పూర్తిచేసికొని లేచినచో మన మందరమూ మరణించినట్లే అని తెలిసికొనుము. 13

మూ. నికుమ్భిలామసంప్రాప్తమహుతాగ్నిం చ యో రిపుః,
త్వామాతాయినం హన్యాదిన్ద్రశత్రో స తే వధః. 14
వరో దత్తో మహాబాహో సర్వలోకేశ్వరేణ వై,
ఇత్యేవం విహితో రాజన్వధస్తస్యైష ధీమతః. 15

ప్ర. అ. ఇన్ద్రశత్రో=ఓ ! ఇంద్రజిత్తూ, యః=ఏ, రిపుః=శత్రువు, నికుమ్భిలామ్=నికుంభిలను, అసంప్రాప్తమ్=పొందని, అహుతాగ్నిం చ =హోమము చేయబడని అగ్ని గల, ఆతతాయినమ్=శస్త్రధారివైన, త్వామ్=నిన్ను, హన్యాత్=చంపునో, సః=అతడే, తే=నీకు, వధః=సంహారకుడు. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! సర్వలోకేశ్వరేణ=సర్వలోకములకు ప్రభువైన బ్రహ్మదేవునిచేత, ధీమతః=ధీమంతుడైన, తస్య=వానికి, ఇత్యేవమ్=ఇట్లు, వరః=వరము, దత్తః=ఇవ్వబడినది. ఏషః=ఈ, వధః=వధ, విహితః=విధించబడినది.

తా. "ఓ ! ఇంద్రజిత్తూ ! నీవు నికుంభిల చేరక ముందు గాని, చేరినను అగ్నిలో హోమము చేయుటకు ముందు గాని ఏ శత్రువు ఆయుధము ధరించిన నిన్ను వధించునో ఆతడే నీకు మారకుడు" అని బ్రహ్మదేవుడు బుద్ధిమంతుడైన ఈతనికి వరమును ఇచ్చినాడు. ఓ ! మహాబాహూ ! వీని వధోపాయము ఇదే.

మూ. వధాయేన్ద్రజితో రామ సందిశస్వ మహాబల,
హతే తస్మిన్ హతం విద్ధి రావణం ససుహృద్గణమ్. 16

ప్ర. అ. మహాబల=గొప్ప బలము గల, రామ=రామా ! ఇన్ద్రజితః=ఇంద్రజిత్తుయొక్క, వధాయ=వధకొరకు, సందిశస్వ=ఆజ్ఞాపించుము. తస్మిన్=ఆతడు, హతే=చంపబడినవాడగుచుండగా, ససుహృద్గణమ్=మిత్రగణముతో కూడిన, రావణం=రావణుని, హతమ్=చంపబడినవానినిగా, విద్ధి=తెలుసుకొనుము.

తా. మహాబలశాలియైన రామా ! ఇంద్రజిత్తును చంపుటకు ఆజ్ఞ ఇమ్ము. ఆతడు చంపబడిన పిమ్మట స్నేహితుల గణములతో కూడిన రావణుడు మరణించినట్లే అని గ్రహించుము. 16

మూ. విభీషణవచః శ్రుత్వా రామో వాక్యమథాబ్రవీత్,
జానామి తస్య రౌద్రస్య మాయాం సత్యపరాక్రమ. 17

ప్ర. అ. విభీషణవచః=విభీషణుని వచనమును, శ్రుత్వా=విని, అథ=అటుపిమ్మట, రామః=రాముడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. సత్యపరాక్రమ=సత్యమైన పరాక్రమము గలవాడా ! రౌద్రస్య=భయంకరుడైన, తస్య=వానియొక్క, మాయామ్=మాయను, జానామి=ఎరుగుదును.

తా. విభీషణుని మాటలు విని రాము డిట్లు పలికెను. "సత్యమైన పరాక్రమము గల ఓ ! విభీషణా ! భయంకరుడైన ఆ ఇంద్రజిత్తు మాయలను నేను ఎదుగుదును." 17

మూ. స హి బ్రహ్మాస్త్రవిత్ప్రాజ్ఞో మహామాయో మహాబలః,
కరోత్యసంజ్ఞాన్ సంగ్రామే దేవాన్సవరుణానపి. 18

ప్ర. అ. బ్రహ్మాస్త్రవిత్=బ్రహ్మాస్త్రము తెలిసినవాడు, ప్రాజ్ఞుఃబుద్ధిమంతుడు, మహామాయుఃగొప్ప మాయలు కలవాడు, మహాబలుఃగొప్ప బలము కలవాడు అయిన, సుఃఅతడు, సవరుణాన్=వరుణునితో కూడిన, దేవానపి=దేవతలను కూడ, సంగ్రామే=యుద్ధమునందు, అసంజ్ఞాన్=సంజ్ఞ లేనివాళ్ళనుగా, కరోతి=చేయును.

తా. ఆ ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రము తెలిసినవాడు. బుద్ధిమంతుడు. చాలా మాయలు గలవాడు. గొప్ప బలము గలవాడు. యుద్ధమునందు వరుణునితో కూడిన దేవతలను కూడ సంజ్ఞ లేనివాళ్ళనుగా చేయగలడు. 18

మూ. తస్యాన్తరిక్షే చరతః సరథస్య మహాయశః,
న గతిర్జ్ఞాయతే వీర సూర్యస్యేవాభ్రసంప్లవే. 19

ప్ర. అ. మహాయశుఃగొప్ప కీర్తిగలవాడా ! వీరుడా ! సరథస్య=రథముతో కూడిన, అన్తరిక్షే=ఆకాశమునందు, చరతుఃసంచరించుచున్న, తస్య=వానియొక్క, గతిుఃగమనము, అభ్రసంప్లవే=మేఘముల ఆవరణమునందు, సూర్యస్యేవ=సూర్యునియొక్క గమనము వలె, న జ్ఞాయతే=తెలియబడదు.

తా. గొప్ప కీర్తి గల ఓ !వీరుడా !ఆతడు రథమునెక్కి ఆకాశమునందు సంచరించుచుండగా, మేఘములు కప్పివేసి ఉన్నప్పుడు సూర్యుని గమనము ఎట్లు తెలియదో అట్లే ఆతని గమనము తెలియదు. 19

మూ. రాఘవస్తు రిపోర్జ్ఞాత్వా మాయావీర్యం దురాత్మనః,
లక్ష్మణం కీర్తిసంపన్నమిదం వచనమబ్రవీత్. 20

ప్ర. అ. రాఘవుఃరాముడు, దురాత్మనుఃదురాత్ముడైన, రిపోుఃశత్రువుయొక్క, మాయావీర్యమ్=మాయాబలమును, జ్ఞాత్వా=తెలిసికొని, కీర్తిసంపన్నమ్=కీర్తితో కూడిన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రాముడు దురాత్ముడైన శత్రువునకున్న మాయాబలమును తెలిసికొని కీర్తిమంతుడైన లక్ష్మణునితో ఇట్లు పలికెను. 20

మూ. యద్వానరేన్ద్రస్య బలం తేన సర్వేణ సంవృతః,
హనూమత్ప్రముఖైశ్చైవ యూథపైః సహ లక్ష్మణ. 21
జామ్బవేనార్క్షపతినా సహసైన్యేన సంవృతః,
జహి తం రాక్షససుతం మాయాబలసమన్వితమ్. 22

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! వానరేన్ద్రస్య=సుగ్రీవునియొక్క, యత్=ఏ, బలమ్=సైన్యమున్నదో, తేన=దానితో, సర్వేణ=అంతటితోను, సంవృతః=కూడినవాడవై, హనూమత్ప్రముఖైః=హనుమంతుడు మొదలైన, యూథపైశ్చైవ సహ=సేనానాయకులతో కూడిన వాడవై, సహసైన్యేన=సైన్యముతో కూడిన, ఋక్షపతినా=భల్లూకప్రభువైన, జామ్బవేన= జాంబవంతునితో, సంవృతః=కూడినవాడవై, మాయాబలసమన్వితమ్=మాయాబలముతో కూడిన, తమ్=ఆ, రాక్షససుతమ్=రాక్షసకుమారుణ్ణి, జహి=చంపుము.

తా. లక్ష్మణా ! సుగ్రీవుని అంత సైన్యముతోను, హనుమంతుడు మొదలైన సేనానాయకులతోను, సైన్యసమేతుడైన, భల్లూకప్రభువైన జాంబవంతునితోను కలిసి వెళ్లి మాయాబలము గల ఆ ఇంద్రజిత్తును సంహరించుము. 21, 22

మూ. అయం త్వాం సచివైః సార్ధం మహాత్మా రజనీచరః,
అభిజ్ఞస్తస్య మాయానాం పృష్ఠతోఽనుగమిష్యతి. 23

ప్ర. అ. తస్య=వానియొక్క, మాయానామ్=మాయలకు(ను), అభిజ్ఞః=ఎరిగినవాడైన, మహాత్మా=మహాత్ముడైన, అయం రజనీచరః=ఈ విభీషణుడు, సచివైః సార్ధమ్=మంత్రులతోకూడ, త్వామ్=నిన్ను, పృష్ఠతః=వెనుకనే, అనుగమిష్యతి=అనుసరించి వెళ్ళగలడు.

తా. ఇంద్రజిత్తు దగ్గర ఉన్న మాయలన్నీ తెలిసిన ఈ విభీషణుడు, ఆతని అనుచరులూ కూడ నీ వెనుకనే అక్కడికి వచ్చెదరు. 23

మూ. రాఘవస్య వచం శ్రుత్వా లక్ష్మణః సవిభీషణః,
జగ్రాహ కార్ముకశ్రేష్ఠమత్యద్భుతపరాక్రమః. 24

ప్ర. అ. సవిభీషణః=విభీషణునితో కూడిన, అత్యద్భుతపరాక్రమః=చాల ఆశ్చర్యకరమైన పరాక్రమము గల, లక్ష్మణః=లక్ష్మణుడు, రాఘవస్య=రాముని యొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, కార్ముకశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన ధనస్సును, జగ్రాహ=గ్రహించెను.

తా. రాముని మాటలు విని ఆశ్చర్యకరమైన పరాక్రమము గల విభీషణసహితుడెన లక్ష్మణుడు శ్రేష్ఠమైన ధనస్సును గ్రహించెను. 24

మూ. సంనద్ధః కవచీ ఖడ్గీ సశరో వామచాపభృత్,
రామపాదావుపస్పృశ్య హృష్టః సౌమిత్రిరబ్రవీత్. 25

ప్ర. అ. సంనద్ధః=యుద్ధసంనద్ధుడు (సామగ్రి గ్రహించి యుద్ధానికి సిద్ధముగా ఉన్నవాడు), కవచీ=కవచము కలవాడు, ఖడ్గీ=ఖడ్గము కలవాడు, సశరః=బాణములతో కూడినవాడు, వామచాపభృత్=ఎడమచేతియందు ధనస్సు ధరించినవాడు అయిన, సౌమిత్రిః=లక్ష్మణుడు, హృష్టః=సంతోషించినవాడై, రామపాదౌ=రాముని పాదములను, ఉపస్పృశ్య=స్పృశించి, అబ్రవీత్=పలికెను.

తా. లక్ష్మణుడు సంతోషించుచు యుద్ధసంనద్ధుడై, కవచము తొడుగుకొని, ఎడమచేతిలో ధనస్సు ధరించి, ఖడ్గము, బాణములు తీసికొని రామునకు పాదములు స్పృశించి నమస్కరించి ఇట్లు పలికెను. 25

మూ. అద్య మత్కార్ముకోన్ముక్తాః శరా నిర్భిద్య రావణిమ్,
లఙ్కామభిపతిష్యన్తి హంసాః పుష్కరిణీమివ. 26

ప్ర. అ. అద్య=నేడు, మత్కార్ముకోన్ముక్తాః=నా ధనస్సునుండి విడువబడిన, శరాః=బాణములు, రావణిమ్=ఇంద్రజిత్తును, నిర్భిద్య=భేదించి, హంసాః=హంసలు, పుష్కరిణీమివ=పద్మసరస్సును వలె, లఙ్కామ్=లంకను గూర్చి, అభిపతిష్యన్తి=వెళ్ళిపడగలవు.

తా. ఈనాడు నా ధనస్సునుండి విడువబడిన బాణములు ఇంద్రజిత్తును భేదించి, హంసలు పద్మసరస్సుకు వలె లంక వైపు వెళ్లగలవు. 26

మూ. అద్యైవ తస్య రౌద్రస్య శరీరం మామకాః శరాః,
విధమిష్యన్తి భిత్త్వా తం మహోచాపగుణచ్యుతాః. 27

ప్ర. అ. అద్యైవ=ఇప్పుడే, మహోచాపగుణచ్యుతాః=గొప్పదైన ధనస్సు యొక్క అల్లెత్రాడునుండి జారిన, మామకాః=నాసంబంధమైన, శరాః=బాణములు, రౌద్రస్య=క్రూరుడైన, తస్య=ఆతనియొక్క, శరీరమ్=శరీరమును, భిత్త్వా=ఛేదించి, తమ్=వానిని, విధమిష్యన్తి=ఎగురగొట్టివేయగలవు.

తా. గొప్ప ధనస్సు నారినుండి బయలుదేరిన నా బాణములు, ఇప్పుడే, క్రూరుడైన ఆ ఇంద్రజిత్తు శరీరమును బ్రద్దలుకొట్టి వానిని ఎగురగొట్టివేయగలవు.

మూ. ఏవముక్త్వా తు వచనం ద్యుతిమాన్ భ్రాతురగ్రతః,
స రావణివధాకాఙ్క్షీ లక్ష్మణస్త్వరితం యయౌ. 28

ప్ర. అ. ద్యుతిమాన్=కాంతి గల, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, భ్రాతుః=సోదరునియొక్క, అగ్రతః=ఎదుట, ఏవమ్=ఇట్లు, వచనమ్=వచనమును,

ఉక్త్వా=పలికి, రావణివధాకాఙ్క్షీ=ఇంద్రజిత్తు వధను కోరుచు, త్వరితమ్=శీఘ్రముగా, యయౌ=వెళ్లెను.

తా. తేజఃశాలియైన ఆ లక్ష్మణుడు అన్నగారి సమక్షమున ఇట్లు పలికి ఇంద్రజిత్తును చంపవలె ననుు నిశ్చయముతో శీఘ్రముగా వెళ్లెను. 28

మూ. సోఽభివాద్య గురోఃు పాదౌ కృత్వా చాపి ప్రదక్షిణమ్,
నికుమ్భిలామభియయౌ చైత్యం రావణిపాలితమ్. 29

ప్ర. అ. సఃు=ఆ లక్ష్మణుడు, గురోఃు=అన్నయొక్క, పాదౌ=పాదములను, అభివాద్య=నమస్కరించి, ప్రదక్షిణం చ=ప్రదక్షిణము కూడ, కృత్వా=చేసి, నికుమ్భిలామ్=నికుంభిల అను, రావణిపాలితామ్=ఇంద్రజిత్తుచేత పాలించబడిన, చైత్యమ్=దేవాలయమును గూర్చి, అభియయౌ=వెళ్లెను.

తా. ఆ లక్ష్మణుడు అన్నగారి పాదములకు నమస్కరించి, ప్రదక్షిణము చేసి, ఇంద్రజిత్తుచేత పాలించబడుచున్న నికుంభిల అను దేవాలయమువైపుకు వెళ్లెను. 29

మూ. విభీషణేన సహితో రాజపుత్రఃు ప్రతాపవాన్,
కృతస్వస్త్యయనో భ్రాత్రా లక్ష్మణస్త్వరితో యయౌ. 30

ప్ర. అ. రాజపుత్రఃు=రాజపుత్రుడు, ప్రతాపవాన్=ప్రతాపవంతుడు అయిన, లక్ష్మణఃు=లక్ష్మణుడు, భ్రాత్రా=సోదరునిచేత, కృతస్వస్త్యయనఃు=చేయబడిన స్వస్త్యయనము (ఆశీర్వచనాదికము) గలవాడై, విభీషణేన=విభీషణునితో, సహితఃు=కూడినవాడై, త్వరితఃు=తొందరపడుచున్నవాడై, యయౌ=వెళ్లెను.

తా. రాజపుత్రుడు, ప్రతాపవంతుడు అయిన లక్ష్మణుడు అన్నగారి ఆశీర్వాదమును పొంది, విభీషణసహితుడై శీఘ్రముగా వెళ్లెను. 30

మూ. వానరాణాం సహస్రైస్తు హనుమాన్ బహుభిర్వృతఃు,
విభీషణశ్చ సామాత్యో తదా లక్ష్మణమన్వగాత్. 31

ప్ర. అ. తదా=అప్పుడు, వానరాణామ్=వానరులయొక్క, బహుభిఃు=అనేకమైన, సహస్రైఃు=సహస్రములతో, వృతఃు=కూడిన, హనూమాన్=హనుమంతుడు, సామాత్యఃు=అనుచరులతో కూడిన, విభీషణశ్చ=విభీషణుడు, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, అన్వగాత్=అనుసరించెను.

తా. అప్పుడు ఎన్నో వేలమంది వానరులతో కూడిన హనుమంతుడు, తన అనుచరులతో కూడిన విభీషణుడు లక్ష్మణుని అనుసరించి వెళ్ళిరి. 31

మూ. మహతా హరిసైన్యేన సవేగమభిసంవృతః,
బుక్షరాజబలం చైవ దదర్శ పథి విష్ఠితమ్. 32

ప్ర. అ. మహతా=గొప్పదైన, హరిసైన్యేన=వానరసైన్యముచేత, సవేగమ్=వేగముతో కూడుకొన్నట్లుగా, అభిసంవృతః=చుట్టూ చేరబడిన, లక్ష్మణుడు, పథి=మార్గమునందు, విష్ఠితమ్=నిలచి ఉన్న, బుక్షరాజబలం చైవ=జాంబవంతుని సైన్యమును కూడ, దదర్శ=చూచెను.

తా. వేగముగా వచ్చి తన చుట్టూ చేరిన గొప్ప వానరసైన్యముతో కూడిన ఆ లక్ష్మణుడు జాంబవంతుని సైన్యము కూడ మార్గములో నిలచి యుండుట చూచెను. 32

మూ. స గత్వా దూరమధ్వానం సౌమిత్రిర్మిత్రనన్దనః,
రాక్షసేన్ద్రిబలం దూరాదపశ్యద్వ్యూహమాశ్రితమ్.

ప్ర. అ. మిత్రనన్దనః=మిత్రులకు ఆనందకరుడైన, సః సౌమిత్రిః=ఆ లక్ష్మణుడు, దూరమ్=దూరమైన, అధ్వానమ్=మార్గమును, గత్వా=వెళ్లి, దూరాత్=దూరమునుండి, వ్యూహమ్=వ్యూహమును, ఆశ్రితమ్=ఆశ్రయించి ఉన్న, రాక్షసేన్ద్రిబలమ్=రావణుని సైన్యమును, అపశ్యత్=చూచెను.

తా. మిత్రులకు ఆనందము కలిగించు లక్ష్మణుడు చాల దూరము వెళ్లి, వ్యూహముగా ఏర్పడియున్న రావణుని సైన్యమును దూరమునుండే చూచెను. 33

మూ. స తం ప్రాప్య ధనుష్పాణిర్మాయాయోగమరిందమః,
తస్థౌ బ్రహ్మవిధానేన విజేతుం రఘునన్దనః. 34

ప్ర. అ. అరిందమః=శత్రుసంహారకుడైన, సః రఘునందనః=ఆ లక్ష్మణుడు, ధనుష్పాణిః=ధనస్సు హస్తమునందు కలవాడై, ప్రాప్య=అక్కడికి చేరి, మాయాయోగమ్=మాయాసంబంధము గల, తమ్=ఆ ఇంద్రజిత్తును, బ్రహ్మవిధానేన=బ్రహ్మదేవుడు చెప్పిన విధానముచేత, విజేతుమ్=జయించుటకు, తస్థౌ=నిలచెను.

తా. శత్రుసంహారకుడైన ఆ లక్ష్మణుడు ధనుర్ధరుడై ఆ ప్రదేశమును చేరి, మాయాసంబంధము గల ఆ ఇంద్రజిత్తును బ్రహ్మదేవుడు చెప్పిన విధానము ప్రకారము హోమము జరుగుటకు పూర్వము చంపుటకై నిలచెను.

మూ. విభీషణేన సహితో రాజపుత్రః ప్రతాపవాన్,
అఙ్గదేన చ వీరేణ తథానిలసుతేన చ. 35

ప్ర. అ. . ప్రతాపవాన్=ప్రతాపముగల, రాజపుత్రః=లక్ష్మణుడు, విభీషణేన=విభీషణునితోను, వీరేణ=వీరుడైన, అఙ్గదేన=అంగదునితోను, తథా=మరియు, అనిలసుతేన చ=హనుమంతునితోను, సహితః=కూడినవాడై, (తస్థౌ=నిలచెను, వెనుకటి శ్లోకముతో అన్వయము).

తా. ప్రతాపవంతుడైన ఆ లక్ష్మణుడు విభీషణునితోను, వీరుడైన అంగదునితోను, హనుమంతునితోను కూడి నిలచెను. 35

మూ. వివిధమమలశస్త్రభాస్వరం త
ద్ధ్వజగహనం గహనం మహారథైశ్చ,
ప్రతిభయతమమప్రమేయవేగం
తిమిరమివ ద్విషతాం బలం వివేశ. 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే పఞ్చాశీతితమః పర్గః.

ప్ర. అ. వివిధమ్=అనేకవిధములైనది, అమలశస్త్రభాస్వరమ్=నిర్మలములైన శస్త్రములచేత ప్రకాశించుచున్నది, ధ్వజగహనమ్=ధ్వజములచేత ప్రవేశింప శక్యముకానిది, మహారథైశ్చ=గొప్పరథములచేత కూడ, గహనమ్=ప్రవేశించ శక్యముకానిది, ప్రతిభయతమమ్=చాల భయంకరము, అప్రమేయవేగమ్=ఊహింప శక్యముకాని వేగము గలది. తిమిరమివ=అంధకారము వలె ఉన్నదీ అయిన, ద్విషతామ్=శత్రువులయొక్క, బలమ్=సైన్యమును, వివేశ=ప్రవేశించెను.

తా. అక్కడ నున్న శత్రుసైన్యము అనేకవిధములుగా ఉండెను. నిర్మలములైన ఆయుధములతో మెరయుచుండెను. అనేక ధ్వజములతోను, రథములతోను నిండి ఉండుటచేత ప్రవేశించుటకు శక్యము కాకుండ ఉన్న ఆ సైన్యము సాటిలేని వేగముతో చాల భయంకరముగా ఉండెను. అట్టి, చీకటి వలె ఉన్న శత్రుసైన్యములోనికి లక్ష్మణుడు ప్రవేశించెను. 36

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదియైదవ సర్గ సమాప్తము.

# అథ షడశీతితమః సర్గః

[వానరులకు రాక్షసులకు మధ్య యుద్ధము జరుగుట. హనుమంతుడు రాక్షస సైన్యమును సంహరించుట. ఇంద్రజిత్తు హనుమంతుణ్ణి యుద్ధానికి పిలచుట. లక్ష్మణుడు ఇంద్రజిత్తును చూచుట.]

మూ. అథ తస్యామవస్థాయాం లక్ష్మణం రావణానుజః,
పరేషామహితం వాక్యమర్థసాధకమబ్రవీత్. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రావణానుజః=విభీషణుడు, తస్యామ్=ఆ, అవస్థాయామ్=పరిస్థితియందు, పరేషామ్=శత్రువులకు, అహితమ్=హితము కానిది, అర్థసాధకమ్=కార్యమును సాధించునది అయిన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట, విభీషణుడు అట్టి పరిస్థితియందు శత్రువులకు హితము కానిది, తమ కార్యమును సాధించునది అయిన వాక్యమును పలికెను. 1

మూ. యదేతద్రాక్షసానీకం మేఘశ్యామం విలోక్యతే,
ఏతదాయోధ్యతాం శీఘ్రం కపిభిశ్చ శిలాయుధైః. 2

ప్ర. అ. మేఘశ్యామమ్=మేఘముల వలె నల్లనైన, యత్=ఏ, ఏతత్=ఈ, రాక్షసానీకమ్=రాక్షస సైన్యము, విలోక్యతే=చూడబడుచున్నదో, ఏతత్=ఇది, శిలాయుధైః=శిలలు ఆయుధములుగా గల, కపిభిః=వానరులచేత, శీఘ్రమ్=శీఘ్రముగా, ఆయోధ్యతామ్=యుద్ధముచేయించబడుగాక.

తా. మేఘముల వలె నల్లనైన ఆ కనబడుచున్న రాక్షస సైన్యమును శిలలు ఆయుధములుగా ధరించిన వానరులు తమతో యుద్ధముచేయు నట్లు చేయవలెను. 2

మూ. అస్యానీకస్య మహతో భేదనే యత లక్ష్మణ,
రాక్షసేన్ద్రసుతోఽప్యత్ర భిన్నే దృశ్యో భవిష్యతి. 3

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! మహతః=గొప్పదైన, అస్య అనీకస్య=ఈ సేనయొక్క, భేదనే=భేదించుటయందు, యత=ప్రయత్నించుము. అత్ర=ఈ సైన్యము, భిన్నే=భేదింపబడిన దగుచుండగా, రాక్షసేన్ద్రసుతోఽపి=ఇంద్రజిత్తు కూడ, దృశ్యః భవిష్యతి=కనబడును.

తా. లక్ష్మణా! ఈ సైన్యమును భేదించుటకు ప్రయత్నించుము. ఈ సైన్యము చీల్చివేయబడినచో ఇంద్రజిత్తు కూడ కనబడును. 3

మూ. స త్వమిన్ద్రాశనిప్రఖ్యైః శరైరవకిరన్పరాన్,
అభిద్రవాశు యావద్వై నైతత్కర్మ సమాప్యతే. 4

ప్ర. అ. సః త్వమ్=అట్టి నీవు, ఇన్ద్రాశనిప్రఖ్యైః=ఇంద్రుని వజ్రాయుధముతో సమానములైన, శరైః=బాణములచేత, పరాన్=శత్రువులను, అవకిరన్=చిమ్ముచు, ఏతత్=ఈ, కర్మ=పని, యావత్=ఎంతలో, న సమాప్యతే=సమాప్తి పొందదో అంతలో, ఆశు =శీఘ్రముగా, అభిద్రవ వై=ముందుకు పరుగెత్తుము.

తా. ఈ హోమము పూర్తి అవకుండగనే నీవు ఇంద్రుని వజ్రాయుధముతో సమానములైన బాణాలు శత్రువులపై చిమ్ముచు శీఘ్రముగా ముందుకు నడువుము. 4

మూ. జహి వీర దురాత్మానం మాయాపరమధార్మికమ్,
రావణిం క్రూరకర్మాణం సర్వలోకభయావహమ్. 5

ప్ర. అ. వీర=వీరుడా! దురాత్మానమ్=దురాత్ముడు, మాయాపరమ్=మాయయందు ఆసక్తి గలవాడు; అధార్మికమ్=అధర్మము ఆచరించువాడు, క్రూరకర్మాణమ్=క్రూరమైన పనులు గలవాడు, సర్వలోకభయావహమ్=సకల లోకములకు భయము కలిగించువాడు అయిన, రావణిమ్=ఇంద్రజిత్తును, జహి=చంపుము.

తా. ఓ! వీరుడా! ఈ ఇంద్రజిత్తు దురాత్ముడు; మాయలు ప్రయోగించువాడు; అధర్మమును ఆచరించువాడు; క్రూరములైన పనులు చేయువాడు; అన్ని లోకములకు భయము కలిగించువాడు. అట్టి వీనిని చంపుము.

మూ. విభీషణవచః శ్రుత్వా లక్ష్మణః శుభలక్షణః,
ववర్ష శరవర్షాణి రాక్షసేన్ద్రసుతం ప్రతి. 6

ప్ర. అ. శుభలక్షణః=శుభములైన లక్షణములు గల, లక్ష్మణః=లక్ష్మణుడు, విభీషణవచః=విభీషణుని వచనమును, శ్రుత్వా=విని, రాక్షసేన్ద్రసుతం ప్రతి=ఇంద్రజిత్తును గూర్చి, శరవర్షాణి=బాణవర్షములను, ववర्ष=వర్షించెను.

తా. శుభలక్షణములు గల లక్ష్మణుడు విభీషణుని మాటలు విని ఇంద్రజిత్తును ఉద్దేశించి బాణవర్షములు వర్షించెను. 6

మూ. ఋక్షాః శాఖామృగాశ్చైవ ద్రుమప్రవరయోధినః,
అభ్యధావన్త సహితాస్తదనీకమవస్థితమ్. 7

ప్ర. అ. ద్రుమప్రవరయోధినః=శ్రేష్ఠములైన వృక్షములతో యుద్ధము చేయు, ఋక్షాః=భల్లూకములు, శాఖామృగాశ్చైవ=వానరములు, సహితాః=కలిసినవారై, అవస్థితమ్=నిలిచి ఉన్న, తత్ అనీకమ్=ఆ సైన్యమును, అభ్యధావన్త=ఎదురుగా పరుగెత్తిరి.

తా. మహావృక్షములతో యుద్ధము చేయు భల్లూకములు, వానరులు, ఒక్కుమ్మడిగా నిలచి యున్న ఆ రాక్షస సైన్యముమీదికి పరుగెత్తిరి. 7

మూ. రాక్షసాశ్చ శితైర్బాణైరసిభిః శక్తితోమరైః,
అభ్యవర్తన్త సమరే కపిసైన్యజిఘాంసవః. 8

ప్ర. అ. రాక్షసాః చ=రాక్షసులు కూడ, సమరే=యుద్ధమునందు, కపిసైన్యజిఘాంసవః=వానర సైన్యమును చంప కోరుచున్నవారై, శితైః=వాడియైన, బాణైః=బాణములతోను, అసిభిః=ఖడ్గములతోను, శక్తితోమరైః=శక్తులతోను, తోమరములతోను, అభ్యవర్తన్త=ఎదిరించిరి.

తా. రాక్షసులు కూడ వాడియైన బాణములు, ఖడ్గములు, శక్తులు, తోమరములు ధరించి, యుద్ధమునందు వానరులను చంపుటకై ఎదురుగా నిలచిరి.

మూ. స సంప్రహారస్తుములః సంజజ్ఞే కపిరక్షసామ్,
శబ్దేన మహతా లఙ్కాం నాదయన్వై సమన్తతః. 9

ప్ర. అ. కపిరక్షసామ్=వానరులకు రాక్షసులకు, మహతా=గొప్పదైన, శబ్దేన=శబ్దముచేత, లఙ్కామ్=లంకను, సమన్తతః=అంతటా, నాదయన్వై=ధ్వనింపచేయుచు, సః=ఆ, తుములః=వ్యాకులమైన, సంప్రహారః=యుద్ధము, సంజజ్ఞే=జరిగెను.

తా. వానరులకు రాక్షసులకు మధ్య వ్యాకులమైన యుద్ధము జరిగెను. అప్పుడు బయలుదేరిన గొప్ప శబ్దము లంకానగరమునందు అంతటా వ్యాపించెను. 9

మూ. శస్త్రైశ్చ వివిధాకారైః శితైర్బాణైశ్చ పాదపైః,
ఉద్యతైర్గిరిశృఙ్గైశ్చ ఘోరైరాకాశమావృతమ్. 10

ప్ర. అ. వివిధాకారైః=అనేక విధములైన ఆకారములు గల, శస్త్రైః=ఆయుధములచేతను, శితైః=వాడియైన, బాణైశ్చ=బాణములచేతను, పాదపైః=వృక్షములచేతను, ఉద్యతైః=ఎత్తబడిన, ఘోరైః=భయంకరములైన, గిరిశృఙ్గైశ్చ=పర్వతశి

ఖరములచేతను, ఆకాశమ్=ఆకాశము, ఆవృతమ్=కప్పబడినది.

తా. అనేకవిధములైన ఆకారములు గల ఆయుధములు, వాడియైన బాణాలు, వృక్షాలు, భయంకరములైన ఎగరవేయబడిన శిఖరములు ఆకాశమును కప్పివేసెను. 10

మూ. తే రాక్షసా వానరేషు వికృతాననబాహవః,
నివేశయన్తః శస్త్రాణి చక్రుస్తే సుమహద్భయమ్. 11

ప్ర. అ. వికృతాననబాహవః=వికృతములైన ముఖములు బాహువులు గల, తే రాక్షసాః=ఆ రాక్షసులు, వానరేషు=వానరులయందు, శస్త్రాణి=ఆయుధములను, నివేశయన్తః=పడవేయుచు, తే=వారు, సుమహత్=చాల అధికమైన, భయమ్=భయమును, చక్రుః=చేసిరి.

తా. వికృతములైన ముఖములు, బాహువులు గల ఆ రాక్షసులు వానరులపై ఆయుధములు ప్రయోగించి చాల భయము కలిగించిరి. 11

మూ. తథైవ సకలైర్వృక్షైర్గిరిశృఙ్గైశ్చ వానరాః,
అభిజఘ్నుశ్చ జఘ్నుశ్చ సమరే సర్వరాక్షసాన్. 12

ప్ర. అ. తథైవ=అట్లే, వానరాశ్చ=వానరులు కూడ, సకలైః=సమస్తములైన, వృక్షైః=వృక్షములచేతను, గిరిశృఙ్గైః చ=పర్వత శిఖరములచేతను, సమరే=యుద్ధమునందు, సర్వరాక్షసాన్=అందరు రాక్షసులను, అభిజఘ్నుః=కొట్టిరి; జఘ్నుః చ=చంపిరి.

తా. వానరులు కూడ యుద్ధమునందు వృక్షములను పర్వతశిఖరములను ప్రయోగించి ఆ రాక్షసుల నందరిని కొట్టి చంపిరి. 12

మూ. ఋక్షవానరముఖ్యైశ్చ మహాకాయైర్మహాబలైః,
రక్షసాం యుధ్యమానానాం మహద్భయమజాయత. 13

ప్ర. అ. మహాకాయైః=పెద్ద దేహములు గల, మహాబలైః=గొప్ప బలము గల, ఋక్షవానరముఖ్యైః=భల్లూకనాయకులతోను, వానరనాయకులతోను, యుధ్యమానానామ్=యుద్ధమే చేయుచున్న, రక్షసామ్=రాక్షసులకు, మహత్=గొప్ప, భయమ్=భయము, అజాయత=కలిగెను.

తా. పెద్ద దేహములు, గొప్ప బలము గల భల్లూకనాయకులతోను, వానరనాయకులతోను యుద్ధముచేయుచున్న రాక్షసులకు చాల భయము కలిగెను. 13

మూ. స్వమనీకం విషణ్ణం తు శ్రుత్వా శత్రుభిరర్దితమ్,
ఉదతిష్ఠత దుర్ధర్షః స కర్మణ్యననుష్ఠితే. 14

ప్ర. అ. దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, సః=ఇంద్రజిత్తు, శత్రుభిః=శత్రువులచేత, అర్దితమ్=పీడింపబడిన, స్వమ్=తనసంబంధమైన, అనీకమ్=సేనను, విషణ్ణమ్=దిగులుచెందినదానినిగా, శ్రుత్వా=విని, కర్మణి=హోమకర్మ, అననుష్ఠితే=చేయబడకుండగానే, ఉదతిష్ఠత=లేచెను.

తా. శత్రువులచేత పీడింపబడిన తన సైన్యము దిగులుచెంది ఉన్నదని విని, ఎదిరింప శక్యము కాని ఆ ఇంద్రజిత్తు హోమము చేయకుండగానే లేచిపోయెను. 14

మూ. వృక్షాన్తకారాన్నిర్గమ్య జాతక్రోధః స రావణిః,
ఆరురోహ రథం సజ్జం పూర్వయుక్తం సుసంయతమ్. 15

ప్ర. అ. జాతక్రోధః=పుట్టిన క్రోధము గల, సః=ఆ, రావణిః=ఇంద్రజిత్తు, వృక్షాన్తకారాత్=వృక్షముల చీకటినుండి, నిర్గమ్య=బైటకు వచ్చి, పూర్వయుక్తమ్=ముందుగానే గుఱ్ఱములు కట్టి ఉన్న, సుసంయతమ్=బాగుగా కూర్చబడిన, సజ్జమ్=సిద్ధమైన, రథమ్=రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. ఇంద్రజిత్తు కోపించి, వృక్షముల చీకటినుండి బైటకు వచ్చి, ముందుగానే గుఱ్ఱములు కట్టి ఉన్న బాగుగా కూర్చిన, సిద్ధముగా ఉన్న రథము నెక్కెను. 15

మూ. స భీమకార్ముకశరః కృష్ణాఞ్జనచయోపమః,
రక్తాస్యనయనో భీమో బభౌ మృత్యురివాన్తకః. 16

ప్ర. అ. భీమకార్ముకశరః=భయంకరములైన ధనుర్బాణములు గల, కృష్ణాఞ్జనచయోపమః=నల్లని కాటుక ప్రోగుతో సమానుడైన, రక్తాస్యనయనః=ఎఱ్ఱనైన ముఖము నేత్రములు గల, భీమః=భయంకరుడైన, సః=అతడు, అన్తకః=సంహరించు, మృత్యురివ=మృత్యుదేవత వలె, బభౌ=ప్రకాశించెను.

తా. నల్లని కాటుకప్రోగువలె ఉన్న ఆ ఇంద్రజిత్తు భయంకరములైన ధనుర్బాణములు ధరించి ఉండెను. ముఖము కళ్ళు ఎఱ్ఱబారెను. అతడు సంహారము చేయు మృత్యుదేవత వలె భయంకరుడుగా ఉండెను. 16

మూ. దృష్ట్వైవ తు రథస్థం తం పర్యవర్తత తద్బలమ్,
రక్షసాం భీమవేగానాం లక్ష్మణేన యుయుత్సతామ్. 17

ప్ర. అ. రథస్థమ్=రథముమీద నున్న, తమ్=ఆతనిని, దృష్ట్వైవ=చూ

డగానే, లక్ష్మణేన=లక్ష్మణునితో, యుయుత్సతామ్=యుద్ధము చేయదలచుచున్న, భీమవేగానామ్=భయంకరమైన వేగము గల, రక్షసామ్=రాక్షసులయొక్క, తత్ బలమ్=ఆ సైన్యము, పర్యవర్తత=వెనుకకు తిరిగెను.

తా. రథముపై ఉన్న ఆ ఇంద్రజిత్తును చూడగానే భయంకరమైన వేగము గల ఆ రాక్షస సైన్యము లక్ష్మణునితో యుద్ధము చేయుటకై వెనుకకు మరలెను. 17

మూ. తస్మిన్ కాలే తు హనూమానుద్యమ్య సుదురాసదమ్,
ధరణీధరసంకాశో మహావృక్షమరిందమః. 18
స రాక్షసానాం తత్సైన్యం కాలాగ్నిరివ నిర్దహన్,
చకార బహుభిర్వృక్షైర్నిఃసంజ్ఞం యుధి వానరః. 19

ప్ర. అ. తస్మిన్ కాలే=ఆ సమయమునందు, ధరణీధరసంకాశః=పర్వతముతో సమానుడు, అరిందమః=శత్రుసంహారకుడు అయిన, హనుమాన్=హనుమంతుడు, సుదురాసదమ్=పొందశక్యముకాని, మహావృక్షమ్=మహావృక్షమును, ఉద్యమ్య=ఎత్తి, రాక్షసానామ్=రాక్షసులయొక్క, తత్=ఆ, సైన్యమ్=సైన్యమును, కాలాగ్నిరివ=ప్రలయకాలాగ్నివలె, నిర్దహన్=దహించుచు, (యుద్ధముచేసెను). సః=ఆ, వానరః=వానరుడు, యుధి=యుద్ధమునందు, బహుభిః=అనేకమైన, వృక్షైః=వృక్షములచేత, నిఃసజ్ఞమ్=సంజ్ఞ లేనిదానినిగా, చకార=చేసెను.

తా. ఆ సమయమునందు పర్వతము వంటి శత్రుసంహారకుడైన హనుమంతుడు ఎదిరింప శక్యము కాని మహావృక్షమును ఎత్తి ప్రలయకాలాగ్ని వలె రాక్షస సైన్యమును నశింపచేసెను. అనేకవృక్షములను ప్రయోగించి ఆ హనుమంతుడు సైన్యమును సంజ్ఞ లేనిదానినిగా చేసెను. 18,19

మూ. విధ్వంసయన్తం తరసా దృష్ట్వైవ పవనాత్మజమ్,
రాక్షసానాం సహస్రాణి హనూమన్తమవాకిరన్. 20

ప్ర. అ. రాక్షసానామ్=రాక్షసులయొక్క సహస్రాణి=సహస్రములు, తరసా=బలముచేత, విధ్వంసయన్తమ్=నశింపచేయుచున్న, పవనాత్మజమ్=హనుమంతుణ్ణి, దృష్ట్వైవ=చూడగానే, అవాకిరన్=శూలాదులతో చిమ్మిరి.

తా. సైన్యమును నశింపచేయుచున్న హనుమంతుణ్ణి చూడగానే వేలకొలది రాక్షసులు ఆతనిపై ఆయుధములను ప్రయోగించిరి. 20

మూ. శితశూలధరాః శూలైరసిభిశ్చాసిపాణయః,
శక్తిహస్తాశ్చ శక్తీభిః పట్టిశైః పట్టిశాయుధాః. 21

పరిఘైశ్చ గదాభిశ్చ కుంతైశ్చ శుభదర్శనైః,
శతశశ్చ శతఘ్నీభిరాయసైరపి ముద్గరైః. 22
ఘోరైః పరశుభిశ్చైవ భిన్దిపాలైశ్చ రాక్షసాః,
ముష్టిభిర్వజ్రకల్పైశ్చ తలైరశనిసంనిభైః. 23
అభిజఘ్నుః సమాసాద్య సమన్తాత్ పర్వతోపమమ్,
తేషామపి చ సంక్రుద్ధశ్చకార కదనం మహత్. 24

ప్ర. అ. శితశూలధరాః=వాడియైన శూలములు ధరించినవాళ్ళు, శూలైఃశూలములచేతను, అసిపాణయఃఖడ్గములు హస్తములందు కలవారు, అసిభిః చ=ఖడ్గములచేతను, శక్తిహస్తాఃశక్తులు హస్తములందు కలవారు, శక్తీభిః చ=శక్తులచేతను, పట్టిశాయుధాఃపట్టిశములు ఆయుధములుగా గలవారు, పట్టిశైఃపట్టిశములచేతను, శుభదర్శనైఃశుభమైన దర్శనము గల, కుంతైఃచ=కుంతములచేతను, శతశఃవందలకొలది, శతఘ్నీభిఃశతఘ్నులచేతను, ఆయసైఃఇనుపవికారమైన, ముద్గరైరపి=ముద్గరములచేతను, ఘోరైఃఘోరములైన, పరశుభిశ్చైవ=గండ్రగొడ్డళ్ళచేతను, భిన్దిపాలైశ్చ=భిందిపాలములచేతను, వజ్రకల్పైఃవజ్రముతో సమానమైన, ముష్టిభిఃపిడికిళ్ళచేతను, అశనిసంనిభైఃపిడుగుల వంటి, తలైఃఅరచేతి దెబ్బలచేతను, పర్వతోపమమ్=పర్వతముతో సమానుడైన హనుమంతుణ్ణి, సమన్తాత్=అన్నివైపులా, సమాసాద్య=చేరి, అభిజఘ్నుఃకొట్టిరి. సంక్రుద్ధఃకోపించిన ఆ హనుమంతుడు, తేషామ్=ఆ రాక్షసులయొక్క, మహత్=గొప్పదైన, కదనమ్=నాశమును, చకార=చేసెను.

తా. వాడియైన శూలములు ధరించినవాళ్ళు శూలములతోను, ఖడ్గములు చేతులలో ఉన్నవాళ్ళు ఖడ్గాలతోను, శక్తులు చేతులలో ఉన్నవాళ్ళు శక్తులతోను, పట్టిశములు ఆయుధములుగా గలవాళ్ళు పట్టిశములతోను హనుమంతుణ్ణి కొట్టిరి. ఇతరరాక్షసులు కూడ పర్వతము వలె ఉన్న ఆ హనుమంతుని చుట్టూ చేరి పరిఘములతోను, గదలతోను, చూచుటకు అందముగా ఉన్న కుంతములతోను, వందలకొలది శతఘ్నులతోను, ఇనుప ముద్గరములతోను, ఘోరములైన గండ్రగొడ్డళ్ళతోను, భిందిపాలములతోను, వజ్రముల వంటి పిడికిళ్ళతోను, పిడుగులవంటి అరచేతి చరుపులతోను కొట్టిరి. హనుమంతుడు కూడ చాల కోపించి ఎందరో రాక్షసులను చంపివేసెను.

మూ. స దదర్శ కపిశ్రేష్ఠమచలోపమమిన్ద్రజిత్,
సూదమానమసంత్రస్తమమిత్రాన్ పవనాత్మజమ్. 25

ప్ర. అ. సఃఇన్ద్రజిత్=ఆ ఇంద్రజిత్తు, కపిశ్రేష్ఠమ్=వానరులలో శ్రేష్ఠుడు, అచలోపమమ్=పర్వతమువలె ఉన్నవాడు, అసంత్రస్తమ్=భయము

లేనివాడు, అమిత్రాన్=శత్రువులను, సూదమానమ్=చంపుచున్నవాడు అయిన, పవనాత్మజమ్=హనుమంతుణ్ణి, దదర్శ=చూచెను.

తా. పర్వతమువంటి ఆకారము గల వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు ఏమాత్రము భయ మనేది లేక శత్రువులను చంపివేయుచుండెను. అట్టి హనుమంతుణ్ణి ఇంద్రజిత్తు చూచెను. 25

మూ. స సారథిమువాచేదం యాహి యత్రైష వానరః,
క్షయమేవ హి నః కుర్యాద్రాక్షసానాముపేక్షితః. 26

ప్ర. అ. సః=అతడు, సారథిమ్=సారథిని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను. ఏషః=ఈ, వానరః=వానరుడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడికి, యాహి=వెళ్లుము. ఉపేక్షితః=ఉపేక్షించబడినవాడై, నః=మనయొక్క, రాక్షసానామ్=రాక్షసులయొక్క, క్షయమ్=క్షయమును, కుర్యాదేవ హి=తప్పక చేసివేయును కదా ?

తా. అతడు సారథితో ఇట్లు పలికెను- "ఆ వానరు డున్నచోటికి రథము తీసికొని వెళ్ళుము. ఇతనిని ఉపేక్షించినచో మన రాక్షసుల నందరినీ నశింపచేయును." 27

మూ. ఇత్యుక్తః సారథిస్తేన యయౌ యత్ర స మారుతిః,
వహన్ పరమదుర్ధర్షం స్థితమిన్ద్రజితం రథే. 27

ప్ర. అ. తేన=వానిచేత, ఇతి=ఇట్లు, ఉక్తః=పలకబడిన, సారథిః=సారథి, రథే=రథమునందు, స్థితమ్=ఉన్న, పరమదుర్ధర్షమ్=మిక్కిలి ఎదిరింప శక్యముకాని, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును, వహన్=తీసికొనిపోవుచు, మారుతిః=హనుమంతుడు, యత్ర=ఎక్కడ ఉండెనో అక్కడికి, యయౌ=వెళ్లెను.

తా. సారథి ఆ ఇంద్రజిత్తు మాటలు విని, ఏ మాత్రము ఎదిరింప శక్యము కాని ఆ ఇంద్రజిత్తును రథమునందు కూర్చుండబెట్టుకొని హనుమంతుడున్న చోటికి వెళ్లెను. 27

మూ. సోఽభ్యుపేత్య శరాన్ ఖడ్గాన్ పట్టిశాసిపరశ్వధాన్,
అభ్యవర్షత దుర్ధర్షః కపిమూర్ధని రాక్షసః. 28

ప్ర. అ. దుర్ధర్షః=ఎదిరింప శక్యముకాని, సః రాక్షసః=ఆ రాక్షసుడు, అభ్యుపేత్య=సమీపించి, కపిమూర్ధని=హనుమంతుని శిరస్సుపై, శరాన్=బాణములను, ఖడ్గాన్=ఖడ్గములను, పట్టిశాసిపరశ్వధాన్=పట్టిశములను, చిన్న కత్తులను, గండ్రగొడ్డళ్లను, అభ్యవర్షత=వర్షించెను.

తా. ఎదిరింప శక్యముకాని ఆ ఇంద్రజిత్తు హనుమంతునికి దగ్గరగా వెళ్ళి ఆతని శిరస్సుపై బాణములు, ఖడ్గములు, పట్టిశములు, చిన్న కత్తులు, గండ్రగొడ్డళ్లు కురిపించెను. 28

మూ. తాని శస్త్రాణి ఘోరాణి ప్రతిగృహ్య స మారుతిః,
రోషేణ మహతావిష్టో వాక్యం చేదమువాచ హ. 29

ప్ర. అ. సః మారుతిః=ఆ హనుమంతుడు, ఘోరాణి=భయంకరములైన, తాని శస్త్రాణి=ఆ ఆయుధములను, ప్రతిగృహ్య=స్వీకరించి, మహతా=గొప్ప, రోషేణ=రోషముతో, ఆవిష్టః=కూడినవాడై, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, ఉవాచ =పలికెను.

తా. హనుమంతుడు భయంకరములైన ఆ ఆయుధములన్నీ గ్రహించి గొప్ప కోపావేశముతో ఇట్లు పలికెను. 29

మూ. యుధ్యస్వ యది శూరోఽసి రావణాత్మజ దుర్మతే,
వాయుపుత్రం సమాసాద్య న జీవన్ ప్రతియాస్యసి. 30

ప్ర. అ. దుర్మతే=దుష్టబుద్ధి గల, రావణాత్మజ=రావణకుమారా !శూరః=శూరుడవు, అసి యది=అయినట్లయితే, యుధ్యస్వ=యుద్ధముచేయుము. వాయుపుత్రమ్=హనుమంతుణ్ణి, సమాసాద్య=పొంది, జీవన్=జీవించుచున్నవాడవై, న ప్రతియాస్యసి=తిరిగి వెళ్లవు.

తా. దుష్టబుద్ధివైన ఓ ! ఇంద్రజిత్తూ ! శూరుడవైతే యుద్ధము చేయుము. హనుమంతుని దగ్గరకు వచ్చిన తరువాత ఇంక ప్రాణాలతో వెనుకకు వెళ్లవు. 30

మూ. బాహుభ్యాం సంప్రయుధ్యస్వ యది మే ద్వన్ద్వమాహవే,
వేగం సహస్వ దుర్బుద్ధే తతస్త్వం రక్షసాం వరః. 31

ప్ర. అ. దుర్బుద్ధే=దుర్బుద్ధి కలవాడా ! మే=నాకు, ద్వన్ద్వమ్=ద్వంద్వ యుద్ధమును, (ప్రయచ్ఛసి) యది=(ఇచ్చి) నట్లయితే, బాహుభ్యామ్=బాహువులతో, సంప్రయుధ్యస్వ=యుద్ధముచేయుము. ఆహవే=యుద్ధమునందు, వేగమ్=నా వేగమును, సహస్వ=సహించుము. తతః=అటుపిమ్మట, త్వమ్=నీవు, రక్షసామ్=రాక్షసులలో, వరః=శ్రేష్ఠుడవు.

తా. ఓ ! దుర్బుద్ధీ ! నీవు నాతో ద్వంద్వయుద్ధము చేయకలిగినచో బాహుయుద్ధము చేసి నా వేగమును తట్టుకొనుము. అప్పుడు నీవు రాక్షసులలో శ్రేష్ఠుడవుగా పరిగణింపబడగలవు. 31

మూ. హనూమన్తం జిఘాంసన్తం సముద్యతశరాసనమ్,
రావణాత్మజమాచష్టే లక్ష్మణాయ విభీషణః. 32

ప్ర. అ. విభీషణఃవిభీషణుడు, సముద్యతశరాసనమ్=ఎత్తబడిన ధనస్సు గల, రావణాత్మజమ్=ఇంద్రజిత్తును, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, జిఘాంసన్తమ్=చంపదలచుచున్నవానినిగా, లక్ష్మణాయ=లక్ష్మణునకు, ఆచష్టే=చెప్పెను.

తా. అప్పుడు విభీషణుడు లక్ష్మణునితో - "ధనస్సు ఎత్తి వచ్చుచున్న ఈ ఇంద్రజిత్తు హనుమంతుణ్ణి చంపుటకు ఉద్యమించుచున్నాడు" అని లక్ష్మణునితో చెప్పెను. 32

మూ. యఃస వాసవనిర్జేతా రావణస్యాత్మసంభవఃసఏష రథమాస్థాయ హనూమన్తం జిఘాంసతి. 33

ప్ర. అ. వాసవనిర్జేతా=ఇంద్రుణ్ణి జయించిన, సఃప్రసిద్ధుడైన, యఃఏ, రావణస్య ఆత్మసంభవఃరావణపుత్రుడు కలడో, సఃఏషఃఆ ఇతడు, రథమ్=రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, జిఘాంసతి=చంపదలచుచున్నాడు.

తా. ఇంద్రుణ్ణి జయించిన ఈ ఇంద్రజిత్తు రథముపై ఎక్కి వచ్చి హనుమంతుణ్ణి చంపవలె నని చూచుచున్నాడు. 33

మూ. తమప్రతిమసంస్థానైఃశరైఃశత్రునివారణైఃజీవితాన్తకరైర్ఘోరైఃసౌమిత్రే రావణిం జహి. 34

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా ! అప్రతిమసంస్థానైఃసాటిలేని ఆకారము గల, శత్రునివారణైఃశత్రువులను నివారించు, జీవితాన్తకరైఃజీవితమును అంతముచేయు, ఘోరైఃఘోరములైన, శరైఃబాణములచేత, తమ్=ఆ, రావణిమ్=ఇంద్రజిత్తును, జహి=చంపుము.

తా. లక్ష్మణా ! సాటిలేని ఆకారము గలవి, శత్రువులను నివారించునవి, జీవితమును అంతమొందించునవి, ఘోరములు అయిన శరములచేత ఇంద్రజిత్తును చంపుము. 34

మూ. ఇత్యేవముక్తస్తు తదా మహాత్మా
విభీషణేనారివిభీషణేన,
దదర్శ తం పర్వతసంనికాశం
రథస్థితం భీమబలం దురాసదమ్. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే షడశీతితమః సర్గః.

ప్ర. అ. తదా=అప్పుడు, అరివిభీషణేన=శత్రువులకు భయంకరుడైన, విభీషణేన=విభీషణునిచేత, ఇత్యేవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహాత్మా=మహాత్ముడైన లక్ష్మణుడు, పర్వతసంనికాశమ్=పర్వతముతో సమానుడు, రథస్థితమ్=రథమునందున్నవాడు, భీమబలమ్=భయంకరమైన బలము గలవాడు, దురాసదమ్=సమీపింప శక్యము కానివాడు అయిన, తమ్=వానిని, దదర్శ=చూచెను.

తా. అప్పుడు శత్రుభయంకరుడైన విభీషణుని మాటలు విని మహాత్ముడైన లక్ష్మణుడు పర్వతముతో సమానుడు, రథమునందున్నవాడు, భయంకరమైన బలము గలవాడు, సమీపింప శక్యము కానివాడు అయిన ఇంద్రజిత్తును చూచెను. 35

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదిఆరవ సర్గ సమాప్తము.

# అథ సప్తాశీతితమః సర్గః

*[ఇంద్రజిద్విభీషణులు పరస్పరము కోపముతో మాటలాడుకొనుట.]*

మూ. ఏవముక్త్వా తు సౌమిత్రిం జాతహర్షో విభీషణః,
ధనుష్పాణిం తమాదాయ త్వరమాణో జగామ సః. 1

ప్ర. అ. సః విభీషణః=ఆ విభీషణుడు, సౌమిత్రిమ్=లక్ష్మణుని గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, జాతహర్షః=పుట్టిన సంతోషము గలవాడై, ధనుష్పాణిమ్=ధనస్సు హస్తమునందు గల, తమ్=ఆతనిని, ఆదాయ=తోడ్కొని, త్వరమాణః=తొందరపడుచు, జగామ=వెళ్లెను.

తా. విభీషణుడు లక్ష్మణునితో ఇట్లు పలికి, ధనస్సు ధరించి ఉన్న ఆతనిని తోడ్కొని, సంతోషించుచు తొందరపడుచు వెళ్లెను. 1

మూ. అవిదూరం తతో గత్వా ప్రవిశ్య తు మహద్వనమ్,
ఆదర్శయత తత్కర్మ లక్ష్మణాయ విభీషణః. 2

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, తతః=అక్కడినుండి, అవిదూరమ్=కొంచెము దూరము, గత్వా=వెళ్ళి, మహత్=గొప్ప, వనమ్=వనమును, ప్రవిశ్య=ప్రవేశించి, లక్ష్మణాయ=లక్ష్మణునకు, తత్=ఆ, కర్మ=పనిని, ఆదర్శయత=చూపెను.

తా. విభీషణుడు అక్కడినుండి కొంచెము దూరము వెళ్ళి పెద్ద వనములో ప్రవేశించి అక్కడ ఆ కర్మను (హోమమును) లక్ష్మణునకు చూపెను. 2

మూ. నీలజీమూతసంకాశం న్యగ్రోధం భీమదర్శనమ్,
తేజస్వీ రావణభ్రాతా లక్ష్మణాయ న్యవేదయత్. 3

ప్ర. అ. తేజస్వీ=తేజస్సు గల, రావణభ్రాతా=విభీషణుడు, లక్ష్మణాయ=లక్ష్మణునకు, నీలజీమూతసంకాశమ్=నల్లని మేఘముతో సమానమైన, భీమదర్శనమ్=భయంకరమైన దర్శనము గల, న్యగ్రోధమ్=మఱ్ఱిచెట్టును, లక్ష్మణాయ=లక్ష్మణునకు, న్యవేదయత్=చూపెను.

తా. తేజఃశాలియైన విభీషణుడు నల్లని మేఘము వలె ఉన్న చూచుటకు భయంకరమైన మఱ్ఱిచెట్టును లక్ష్మణునకు చూపెను. 3

మూ. ఇహోపహారం భూతానాం బలవాన్ రావణాత్మజః,
ఉపహృత్య తతః పశ్చాత్సంగ్రామమభివర్తతే. 4

ప్ర. అ. బలవాన్=బలవంతుడైన, రావణాత్మజః=ఇంద్రజిత్తు, ఇహ=ఇక్కడ, భూతానామ్=భూతములకు, ఉపహారమ్=బలిని, ఉపహృత్య=సమర్పించి, పశ్చాత్=పిమ్మట, సంగ్రామమ్=యుద్ధమును గూర్చి, అభివర్తతే=వెళ్లుచుండును.

తా. బలవంతుడైన ఇంద్రజిత్తు ఇక్కడనే భూతములకు బలి సమర్పించి పిమ్మట యుద్ధానికి బయలుదేరుచుండును. 4

మూ. అదృశ్యః సర్వభూతానాం తతో భవతి రాక్షసః,
నిహన్తి సమరే శత్రూన్ బధ్నాతి చ శరోత్తమైః. 5

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షసః=రాక్షసుడు, సర్వభూతానామ్=సకలప్రాణులకు, అదృశ్యః=కనబడనివాడు, భవతి=అగును. సమరే=యుద్ధమునందు, శత్రూన్=శత్రువులను, నిహన్తి=చంపును; శరోత్తమైః=శ్రేష్ఠములైన బాణములచేత, బధ్నాతి=బంధించును.

తా. అటుపిమ్మట ఈ రాక్షసుడు ఏ ప్రాణికీ కనబడడు. శత్రువులను యుద్ధములో సంహరించుచుండును; శ్రేష్ఠములైన బాణములచేత బంధించుచుండును. 5

మూ. తమప్రవిష్టం న్యగ్రోధం బలినం రావణాత్మజమ్,
విధ్వంసయ శరైర్దీప్తైః సరథం సాశ్వసారథిమ్. 6

ప్ర. అ. న్యగ్రోధమ్=మఱ్ఱిచెట్టును, అప్రవిష్టమ్=ప్రవేశించని, బలినమ్=బలవంతుడైన, సరథమ్=రథముతో కూడిన, సాశ్వసారథిమ్=అశ్వములతోను సారథితోను కూడిన, తమ్=ఆ, రావణాత్మజమ్=ఇంద్రజిత్తును, దీప్తైః=ప్రజ్వలించుచున్న, శరైః=బాణములచేత, విధ్వంసయ=నశింపచేయుము.

తా. బలవంతుడైన ఆ ఇంద్రజిత్తు మఱ్ఱిచెట్టును ప్రవేశించకుండగనే వానిని రథముతోను, అశ్వములతోను, సారథితోను సహా ప్రజ్వలించుచున్న శరములచేత చంపివేయుము. 6

మూ. తథేత్యుక్త్వా మహాతేజాః సౌమిత్రిర్మిత్రనన్దనః,
బభూవావస్థితస్తత్ర చిత్రం విస్ఫారయన్ ధనుః. 7

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సుగల, మిత్రనన్దనః=మిత్రులను ఆనందింపచేయు, సౌమిత్రిః=లక్ష్మణుడు, తథేతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, చిత్రమ్=చిత్రమైన, ధనుః=ధనుస్సును, విస్ఫారయన్=చరచుచు, తత్ర=అక్కడ,

అవస్థితః=నిలచినవాడై, బభూవ=ఉండెను.

తా. గొప్ప తేజస్సు గల, మిత్రులకు ఆనందము కలిగించు లక్ష్మణుడు అట్లే అని పలికి, చిత్రమైన ధనస్సును చరచుచు అక్కడ నిలచెను. 7

మూ. స రథేనాగ్నివర్ణేన బలవాన్ రావణాత్మజః,
ఇన్ద్రజిత్కవచీ ఖడ్గీ సధ్వజః ప్రత్యదృశ్యత. 8

ప్ర. అ. బలవాన్=బలవంతుడు, రావణాత్మజః=రావణుని కుమారుడు, కవచీ=కవచము గలవాడు, ఖడ్గీ=ఖడ్గము కలవాడు, సధ్వజః=ధ్వజముతో కూడినవాడు అయిన, సః=ఆ, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, అగ్నివర్ణేన=అగ్నివంటి వర్ణము గల, రథేన=రథముతో, ప్రత్యదృశ్యత=చూడబడెను.

తా. బలవంతుడు, రావణుని పుత్రుడు, కవచమును ఖడ్గమును ధరించినవాడు, ధ్వజముతో కూడినవాడు అయిన ఇంద్రజిత్తు అగ్నివంటి వర్ణము గల రథముమీద కనబడెను. 8

మూ. తమువాచ మహాతేజాః పౌలస్త్యమపరాజితమ్,
సమాహ్వయే త్వాం సమరే సమ్యగ్యుద్ధం ప్రయచ్ఛ మే. 9

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల లక్ష్మణుడు, అపరాజితమ్=పరాజితుడు కాని, తమ్=ఆ, పౌలస్త్యమ్=పులస్త్యవంశమునందు పుట్టిన ఇంద్రజిత్తును గూర్చి, ఉవాచ=పలికెను. త్వామ్=నిన్ను, సమరే=యుద్ధమునందు, సమాహ్వయే=పిలచుచున్నాను. సమ్యక్=బాగుగా, మే=నాకు, యుద్ధమ్=యుద్ధమును, ప్రయచ్ఛ=ఇమ్ము.

తా. గొప్ప తేజస్సు గల లక్ష్మణుడు ఎన్నడూ పరాజయ మెరుగని ఇంద్రజిత్తుతో - "నిన్ను యుద్ధానికి పిలచుచున్నాను, నాకు బాగుగా యుద్ధము ఇమ్ము" అని పలికెను. 9

మూ. ఏవముక్తో మహాతేజా మనస్వీ రావణాత్మజః,
అబ్రవీత్పరుషం వాక్యం తత్ర దృష్ట్వా విభీషణమ్. 10

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మనస్వీ=ఉత్తమమైన మనస్సుగల, రావణాత్మజః=ఇంద్రజిత్తు, తత్ర=అక్కడ, విభీషణమ్=విభీషణుని, దృష్ట్వా=చూచి, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. లక్ష్మణు డిట్లు పలుకగా, గొప్ప తేజస్సు, పౌరుషము గల ఇంద్రజిత్తు అక్కడ ఉన్న విభీషణుని చూచి పరుషమైన వాక్యము పలికెను.10

మూ. ఇహ త్వం జాతసంవృద్ధః సాక్షాద్భ్రాతా పితుర్మమ,
కథం ద్రుహ్యసి పుత్రస్య పిత్రృవ్యో మమ రాక్షస. 11

ప్ర. అ. రాక్షస=ఓ ! రాక్షసుడా ! త్వమ్=నీవు, ఇహ=ఇక్కడ, జాతసంవృద్ధః=పుట్టి పెరిగినావు. మమ=నాయొక్క, పితుః=తండ్రికి, సాక్షాత్=సాక్షాత్తు, భ్రాతా=సోదరుడవు. మమ=నాకు, పిత్రృవ్యః=పినతండ్రివి. పుత్రస్య=పుత్రునకు, కథమ్=ఎట్లు, ద్రుహ్యసి=ద్రోహము చేయుచున్నావు?

తా. ఓ ! రాక్షసుడా ! నీవు ఇక్కడ పుట్టి పెరిగినావు. నా తండ్రికి సాక్షాత్తు సోదరుడవు. నాకు పినతండ్రివి. అట్టి నీవు నీ పుత్రునకే ఎట్లు ద్రోహము చేయుచున్నావు?

మూ. న జ్ఞాతిత్వం న సౌహార్దం న జాతిస్తవ దుర్మతే,
ప్రమాణం న చ సౌదర్యం న ధర్మో ధర్మదూషణ. 12

ప్ర. అ. దుర్మతే=చెడ్డ బుద్ధి గలవాడా ! ధర్మదూషణ=ధర్మమును దూషించిన వాడా ! తవ=నీకు, జ్ఞాతిత్వమ్=జ్ఞాతిత్వము, న ప్రమాణమ్=ప్రమాణము కాదు. సౌహార్దమ్=స్నేహము, న=కాదు. జాతిః=జాతి, న=కాదు. సౌదర్యమ్=సోదరత్వము, న=కాదు. ధర్మః=ధర్మము, న=కాదు.

తా. ఓ ! దుర్మతీ ! ధర్మమును దూషించినవాడా ! నీవు జ్ఞాతులమను విషయమును గాని, స్నేహమును గాని, జాతిని గాని, సోదరత్వమును కాని, ధర్మమును కాని లెక్కచేయక ప్రవర్తించుచున్నావు. 12

మూ. శోచ్యస్త్వమసి దుర్బుద్ధే నిన్దనీయశ్చ సాధుభిః,
యస్త్వం స్వజనముత్సృజ్య పరభృత్యత్వమాగతః. 13

ప్ర. అ. దుర్బుద్ధే=చెడ్డ బుద్ధి గలవాడా ! త్వమ్=నీవు, శోచ్యః=జాలిపడదగిన వాడవుగాను, సాధుభిః=సత్పురుషులచేత, నిన్దనీయశ్చ=నిందింపదగినవాడవుగాను, అసి=అయివున్నావు, యః త్వమ్=ఏ నీవు, స్వజనమ్=స్వజనమును, ఉత్సృజ్య=విడచి, పరభృత్యత్వమ్=పరుల భృత్యత్వమును, ఆగతః=పొందినావో.

తా. ఓ ! దుర్బుద్ధీ ! స్వజనమును విడచి పరులకు భృత్యుడవైన నిన్ను చూచి జాలి పడవలెను ! సత్పురుషులు నిన్ను నిందింతురు. 13

మూ. నైతచ్చిథిలయా బుద్ధ్యా త్వం వేత్సి మహదన్తరమ్,
క్వ చ స్వజనసంవాసః క్వ చ నీచపరాశ్రయః. 14

ప్ర. అ. స్వజనసంవాసః=స్వజనులతో నివాసము, క్వ చ=ఎక్కడ, నీచపరాశ్రయః=నీచులైన పరుల ఆశ్రయము, క్వ చ=ఎక్కడ? ఏతత్=ఈ,

మహత్=గొప్పదైన, అన్తరమ్=భేదమును, త్వమ్=నీవు, శిథిలయా=శిథిలమైన, బుద్ధ్యా=బుద్ధితో, న వేత్సి=తెలిసికొనుటలేదు.

తా. నీ బుద్ధి అల్పమైనది. అందుచేతనే ఇంత గొప్ప తారతమ్యమును నీవు తెలిసికొనుటలేదు. స్వజనులతో కలిసి నివాసమెక్కడ, నీచులైన పరులను ఆశ్రయించుట ఎక్కడ ! 14

మూ. గుణవాన్వా పరజనః స్వజనో నిర్గుణోఽపి వా,
నిర్గుణః స్వజనః శ్రేయాన్ యః పరః పర ఏవ సః. 15

ప్ర. అ. పరజనః=శత్రుజనము, గుణవాన్వా=గుణములు కలదే కావచ్చును. స్వజనః=స్వజనము, నిర్గుణోపి వా=గుణములు లేనిది కావచ్చును. నిర్గుణః=గుణములు లేని, స్వజనః=స్వజనము, శ్రేయాన్=మంచిది. యః=ఎవడు, పరః=పరుడో, సః=అతడు, పర ఏవ హి=పరుడే కదా !

తా. శత్రువులు గుణవంతులే కావచ్చును, తనవాళ్ళు గుణరహితులే కావచ్చును. గుణములు లేకపోయినను స్వజనమే మేలు. పరుడు ఎప్పటికీ పరుడే కదా ? 15

మూ. యః స్వపక్షం పరిత్యజ్య పరపక్షం నిషేవతే,
స స్వపక్షే క్షయం ప్రాప్తే పశ్చాత్తైరేవ హన్యతే. 16

ప్ర. అ. యః=ఎవడు, స్వపక్షమ్=తన పక్షమును, పరిత్యజ్య=విడచి, పరపక్షమ్=పరుల పక్షమును, నిషేవతే=సేవించునో, సః=అతడు, స్వపక్షే=తన పక్షము, క్షయమ్=క్షయమును, ప్రాప్తే=పొందిన దగుచుండగా, పశ్చాత్=పిమ్మట, తైరేవ=వాళ్ళచేతనే, హన్యతే=చంపబడును.

తా. తన పక్షమును విడచి పరుల పక్షములో చేరినవానిని, వాని స్వపక్షమువారు నశించిన పిమ్మట ఆ పరపక్షమువారు చంపివేయుదురు. 16

మూ. నిరనుక్రోశతా చేయం యాదృశీ తే నిశాచర,
స్వజనేన త్వయా శక్యం పౌరుషం రావణానుజ. 17

ప్ర. అ. రావణానుజ=రావణుని తమ్ముడవైన, నిశాచర=రాక్షసుడా ! తే=నీయొక్క, ఇయమ్=ఈ, యాదృశీ=ఎట్టి, నిరనుక్రోశతా=జాలి లేకపోవుట అను నది కలదో, పౌరుషమ్=ఇట్టి పౌరుషము, స్వజనేన=బంధువైన, త్వయా=నీచేతనే, శక్యమ్=శక్యమైనది.

తా. రావణుని తమ్ముడవైన ఓ ! రాక్షసుడా ! నీవు లక్ష్మణుని ఇక్కడికి తీసికొని వచ్చుట అనే జాలిలేని పని చేసినావు. ఇట్టి పౌరుషము

జ్ఞాతివైన నీవే చేయగలవు !

మూ. ఇత్యుక్తో భ్రాతృపుత్రేణ ప్రత్యువాచ విభీషణః,
అజానన్నివ మచ్ఛీలం కిం రాక్షస వికత్థసే. 18

ప్ర. అ. భ్రాతృపుత్రేణ=సోదరుని కుమారునిచేత, ఇతి=ఇట్లు, ఉక్తః=పల కబడిన, విభీషణః=విభీషణుడు, ప్రత్యువాచ=తిరిగి పలికెను. రాక్షస=రాక్షసుడా ! మచ్ఛీలమ్=నా స్వభావమును, అజానన్నివ=ఎరుగని వాడవు వలె, కిమ్=ఎందుకు, వికత్థసే=గర్వము చూపుచున్నావు ?

తా. సోదరుని కుమారుడైన ఇంద్రజిత్తు పలికిన పలుకులు విని విభీషణుడు ఇట్లు పలికెను. ఓ !రాక్షసుడా ! నా స్వభావము ఎట్టిదో తెలియనివాడవు వలె ఎందుకు గర్వము చూపుచున్నావు? 18

మూ. రాక్షసేన్ద్రసుతాసాధో పారుష్యం త్యజ గౌరవాత్,
కులే యద్యప్యహం జాతో రక్షసాం క్రూరకర్మణామ్. 19
గుణో యః ప్రథమో నృణాం తన్మే శీలమరాక్షసమ్.

ప్ర. అ. అసాధో=చెడ్డవాడా ! రాక్షసేన్ద్రసుత=రావణకుమారా! గౌరవాత్=గౌరవమువలన, పారుష్యమ్=పరుషత్వమును, త్యజ=విడువుము. అహమ్=నేను, క్రూరకర్మణామ్=క్రూరమైన కర్మలుగల, రక్షసామ్=రాక్షసులయొక్క, కులే=కులము నందు, జాతః యద్యపి=పుట్టినవాడనైనను, నృణామ్=మానవులయొక్క, యః=ఏ, ప్రథమః=ఉత్తమమైన, గుణః=గుణము గలదో, తత్=అదే, మే=నాయొక్క, అరాక్షసమ్=రాక్షసులకు సంబంధించని, శీలమ్=శీలము.

తా. చెడ్డవాడవైన ఓ ! ఇంద్రజిత్తూ ! పినతండ్రి ననే గౌరవముచేతనైనా పరుషత్వమును విడిచిపెట్టుము. నేను క్రూరకర్మలు చేయు రాక్షసుల కులమునందు పుట్టినాను. అయినను మానవులకు ఏది ఉత్తమగుణమో అట్టి రాక్షసప్రకృతివిరుద్ధమైన శీలమే నా శీలము. 19

మూ. న రమే దారుణేనాహం న చాధర్మేణ వై రమే, 20
భ్రాత్రా విషమశీలోఽపి కథం భ్రాతా నిరస్యతే.

ప్ర. అ. అహమ్=నేను, దారుణేన=క్రూరకృత్యముచేత, న రమే=సంతోషించను. అధర్మేణ చ=అధర్మముచేత కూడ, న రమే వై=సంతోషించను. విషమశీలోఽపి=చెడ్డ స్వభావము కలవాడైనను, భ్రాతా=సోదరుడు, భ్రాత్రా=సోదరునిచేత, కథమ్=ఎట్లు, నిరస్యతే=విడువబడును?

తా. నాకు దారుణకృత్యములు ఇష్టములు కావు; అధర్మము

ఇష్టము కాదు. ఎంత విషమమైన స్వభావ మున్నను సోదరుణ్ణి సోదరుడు పరిత్యజించునా? (నీ తండ్రి అట్లు నన్ను విడచినాడు). 20

మూ. ధర్మాత్ప్రచ్యుతశీలం హి పురుషం పాపనిశ్చయమ్, 21
త్యక్త్వా సుఖమవాప్నోతి హస్తాదాశీవిషం యథా.

ప్ర. అ. ధర్మాత్=ధర్మమునుండి, ప్రచ్యుతశీలమ్=భ్రష్టమైన శీలము గల, పాపనిశ్చయమ్=పాపనిశ్చయము గల, పురుషమ్=పురుషుణ్ణి, హస్తాత్=చేతి నుండి, ఆశీవిషం యథా=సర్పమును వలె, త్యక్త్వా=విడచి, సుఖమ్=సుఖమును, అవాప్నోతి=పొందును.

తా. ధర్మభ్రష్టమైన శీలముతో పాపనిశ్చయము గల పురుషుణ్ణి, చేతిలో ఉన్న పామును విడిచిపెట్టినట్లు, విడచినవాడు సుఖము పొందును. 21

మూ. పరస్వహరణే యుక్తం పరదారాభిమర్శకమ్, 22
త్యాజ్యమాహుర్దురాత్మానం వేశ్మ ప్రజ్వలితం యథా.

ప్ర. అ. పరస్వహరణే=పరుల ధనమును హరించుటయందు, యుక్తమ్=ఆసక్తుడు, పరదారాభిమర్శకమ్=పరభార్యలను స్పృశించువాడు అయిన, దురాత్మానమ్=దురాత్ముణ్ణి, ప్రజ్వలితమ్=మండుచున్న, వేశ్మ యథా=గృహమును వలె, త్యాజ్యమ్=విడువదగినవానినిగా, ఆహుః=చెప్పుదురు.

తా. పరుల ధనమును హరించుటయందు ఆసక్తుడై, పరభార్యలను స్పృశించు దురాత్ముణ్ణి, మండిపోవుచున్న ఇంటిని వలె, విడిచివేయవలె నని పెద్దలు చెప్పుదురు. 22

మూ. పరస్వానాం చ హరణం పరదారాభిమర్శనమ్, 23
సుహృదామతిశఙ్కా చ త్రయో దోషాః క్షయావహాః.

ప్ర. అ. పరస్వానామ్=పరధనములయొక్క, హరణమ్=హరణము, పరదారాభిమర్శనమ్=పరభార్యాస్పర్శనము, సుహృదామ్=స్నేహితులయొక్క, అతి శఙ్కా చ=ఎక్కువ శంకించుట, త్రయః=మూడు, దోషాః=దోషములు, క్షయావహాః=క్షయము కలిగించును.

తా. పరధనమును హరించుట, పరభార్యలను స్పృశించుట, మంచి హృదయము గల వారిని ఎక్కువ శంకించుట ఈ మూడు దోషములు వినాశమును కలిగించును. 23

మూ. మహర్షీణాం వధో ఘోరః సర్వదేవైశ్చ విగ్రహః, 24
అభిమానశ్చ రోషశ్చ వైరిత్వం ప్రతికూలతా,

ఏతే దోషా మమ భ్రాతుర్జీవితైశ్వర్యనాశనాః, 25
గుణాన్ ప్రచ్ఛాదయామాసుః పర్వతానివ తోయదాః.

ప్ర. అ. మహర్షీణామ్=మహర్షులయొక్క, ఘోరః=ఘోరమైన, వధః=వధ, సర్వదేవైః=సకలదేవతలతో, విగ్రహః చ=విరోధము, అభిమానశ్చ=అహంకారము, రోషః చ=రోషము, వైరిత్వం చ=శత్రుత్వము, ప్రతికూలతా=ప్రతికూలత్వము అను, జీవితైశ్వర్యనాశనాః=జీవితమును ఐశ్వర్యమును నశింపచేయు, ఏతే=ఈ, దోషాః=దోషములు, మమ=నాయొక్క, భ్రాతుః=సోదరునియొక్క, గుణాన్=గుణములను, తోయదాః=మేఘములు, పర్వతానివ=పర్వతములను వలె, ప్రచ్ఛాదయామాసుః=కప్పివేసినవి.

తా. మహర్షులను క్రూరముగా చంపివేయుట, దేవతలందరితోను విరోధము, అహంకారము, రోషము, శత్రుత్వము, ప్రతికూలత్వము అను జీవితమును, ఐశ్వర్యమును నశింపచేయు ఈ దోషములు నా సోదరుని గుణాలను, మేఘములు పర్వతాలను కప్పివేసినట్లు కప్పివేసినవి. 24, 25

మూ. దోషైరేతైః పరిత్యక్తో మయా భ్రాతా పితా తవ, 26
నేయమస్తి పురీ లఙ్కా న చ త్వం న చ తే పితా.

ప్ర. అ. తవ=నీ యొక్క, పితా=తండ్రి ఐన, భ్రాతా=నా సోదరుడు, ఏతైః=ఈ, దోషైః=దోషములచేత, మయా=నాచేత, పరిత్యక్తః=విడవబడినాడు. ఇయమ్=ఈ, లఙ్కా పురీ=లంకాపట్టణము, న అస్తి=లేదు. త్వమ్ చ=నీవు కూడా, న=లేవు. తే=నీయొక్క, పితా చ=తండ్రి కూడా, న=లేడు.

తా. నీ తండ్రియైన నా సోదరుణ్ణి ఈ దోషము లుండుటచేత నేను విడిచిపెట్టితిని. ఇటుపైన ఈ లంకానగరముగాని, నీవు గాని, నీ తండ్రిగాని ఉండరు. 26

మూ. అతిమానశ్చ బాలశ్చ దుర్వినీతశ్చ రాక్షస,
బద్ధస్త్వం కాలపాశేన బ్రూహి మాం యద్యదిచ్ఛసి. 27

ప్ర. అ. రాక్షస=ఓ ! రాక్షసుడా ! అతిమానశ్చ=ఎక్కువ గర్వము కలవాడవు, బాలశ్చ=మూర్ఖుడవు, దుర్వినీతశ్చ=వినయము లేనివాడవు, కాలపాశేన=కాలపాశముచేత, బద్ధః=కట్టబడినవాడవూ ఐన, త్వమ్=నీవు, మామ్=నన్ను, యత్ యత్=ఏది, ఏది, ఇచ్ఛసి=కోరుచున్నావో అది, బ్రూహి=పలుకుము.

తా. ఓ ! రాక్షసుడా ! నీవు ఎక్కువ గర్వము కలవాడవు; మూర్ఖుడవు; వినయము లేనివాడవు. యమపాశముచేత బంధింపబడిన అట్టి నీవు వన్ను గూర్చి నీ ఇష్టము వచ్చినట్లు మాట్లాడవచ్చును. 27

మూ. అద్యేహ వ్యసనం ప్రాప్తం యన్మాం పరుషముక్తవాన్,
ప్రవేష్టుం న త్వయా శక్యం న్యగ్రోధం రాక్షసాధమ. 28

ప్ర. అ. రాక్షసాధమ=ఓ !రాక్షసాధముడా ! మామ్=నన్ను గూర్చి, యత్=ఏ కారణమువలన, పరుషమ్=పరుషవాక్యమును, ఉక్తవాన్=పలికినావో అందువలన, అద్య=ఇప్పుడు, ఇహ=ఇక్కడ, వ్యసనమ్=వ్యసనము, ప్రాప్తమ్=వచ్చినది. త్వయా=నీచేత, న్యగ్రోధమ్=మర్రిచెట్టును, ప్రవేష్టుమ్=ప్రవేశించుటకు, న శక్యమ్=శక్యముకాదు.

తా. ఓ ! రాక్షసాధమా ! నీవు నన్ను పరుషములాడినందుకు ఇప్పుడు ఇక్కడ నీకు ఆపద వచ్చినది. నీవు మర్రిచెట్టులో ప్రవేశించజాలవు.28

మూ. ధర్షయిత్వా చ కాకుత్థ్సం న శక్యం జీవితుం త్వయా,
యుధ్యస్వ నరదేవేన లక్ష్మణేన రణే సహ. 29
హతస్త్వం దేవతాకార్యం కరిష్యసి యమక్షయే.

ప్ర. అ. కాకుత్థ్సమ్=లక్ష్మణుణ్ణి,=ధర్షయిత్వా=ఎదిరించి, త్వయా=నీచేత, జీవితుమ్=జీవించుటకు, న శక్యమ్=శక్యము కాదు. రణే=రణమునందు, నరదేవేన=నరుల ప్రభువైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, యుధ్యస్వ=యుద్ధము చేయుము. త్వమ్=నీవు, హతః=చంపబడినవాడవై, యమక్షయే=యమలోకమునందు, దేవతాకార్యమ్=దేవతల కార్యమును, కరిష్యసి=చేయగలవు.

తా. లక్ష్మణుణ్ణి ఎదిరించి నీవు జీవించజాలవు. నరులలో శ్రేష్ఠుడైన లక్ష్మణునితో యుద్ధము చేయుము. నీవు చంపబడి యమలోకములో దేవతలు చెప్పిన పనులు చేయగలవు. 29

మూ. నిదర్శయిత్వాత్మబలం సముద్యతం
కురుష్వ సర్వాయుధసాయకవ్యయమ్,
న లక్ష్మణస్యైత్య హి బాణగోచరం
త్వ మద్య జీవన్ సబలో గమిష్యసి. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
ఆదికావ్యే యుద్ధకాణ్డే సప్తాశీతితమః సర్గః.

ప్ర. అ. సముద్యతమ్=వృద్ధిపొందిన, ఆత్మబలమ్=నీ బలమును, నిదర్శయిత్వా=చూపి, సర్వాయుధసాయకవ్యయమ్=సమస్తమైన ఆయుధములయొక్క బాణములయొక్క వ్యయమును, కురుష్వ=చేయుము. లక్ష్మణస్య=లక్ష్మణుని యొక్క, బాణగోచరమ్=బాణముల మార్గమును, ఏత్య=పొంది, సబలః=సైన్యముతో

కూడిన, త్వమ్=నీవు, అద్య=ఇప్పుడు, జీవన్=జీవించుచు, న గమిష్యసి హి=వెళ్ళవు కదా !

తా. అధికమైన నీ బలమును చూపి, సమస్త ఆయుధములనూ, బాణములనూ వ్యయము చేయుము. లక్ష్మణుని బాణముల బారిని పడి సేనా సహితుడవైన నీవు ప్రాణములతో తిరిగి వెళ్ళవు. 30

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదిఏడవ సర్గ సమాప్తము.

# అథ అష్టాశీతితమః సర్గః

[లక్ష్మణేంద్రజిత్తులు ఘోరముగా యుద్ధము చేయుట.]

మూ. విభీషణవచః శ్రుత్వా రావణిః క్రోధమూర్ఛితః,
అబ్రవీత్ పరుషం వాక్యం వేగేనాభ్యుత్పపాత చ. 1

ప్ర. అ. విభీషణవచః=విభీషణుని వచనమును, శ్రుత్వా=విని, రావణిః=ఇంద్రజిత్తు, క్రోధమూర్ఛితః= కోపముచేత ఆవేశింపబడినవాడై, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. వేగేన=వేగముతో, అభ్యుత్పపాత చ=ఎదురుగా వచ్చెను.

తా. ఇంద్రజిత్తు విభీషణుని మాటలు విని క్రోధావేశముతో ఆతనిని పరుషవాక్యములతో నిందించెను. వేగముగా ముందుకు వచ్చెను. 1

మూ. ఉద్యతాయుధనిస్త్రింశో రథే సుసమలంకృతే,
కాలాశ్వయుక్తే మహతి స్థితః కాలాన్తకోపమః. 2
మహాప్రమాణముద్యమ్య విపులం వేగవద్ధృఢమ్,
ధనుర్భీమం పరామృశ్య శరాంశ్చామిత్రశాతనాన్. 3

ప్ర. అ. ఉద్యతాయుధనిస్త్రింశః=ఎత్తబడిన ఆయుధములూ ఖడ్గములూ కలవాడై, సుసమలంకృతే=బాగుగా అలంకరింపబడిన, కాలాశ్వయుక్తే=నల్లని గుర్రములతో కూడిన, మహతి=గొప్పదైన, రథే=రథమునందు, స్థితః= ఉన్నవాడై, కాలాన్తకోపమః=ప్రళయకాలయమునితో సమానుడై, మహాప్రమాణమ్=పెద్ద ప్రమాణము గల, విపులమ్=విశాలమైన, వేగవత్=వేగము గల, భీమమ్=భయంకరమైన, ధనుః=ధనస్సును, ఉద్యమ్య=ఎత్తి, అమిత్రశాతనాన్=శత్రువులను పీడించు, శరాంశ్చ=బాణములను, పరామృశ్య=స్పృశించి (ఎదురుగా వచ్చెను అని మొదటి శ్లోకముతో అన్వయము)

తా. ప్రళయకాలమునందలి యమునితో సమానుడైన ఆ ఇంద్రజిత్తు నల్లని గుర్రములు కట్టిన, బాగుగా అలంకరించిన రథము మీద ఉండి, ఆయుధములనూ, ఖడ్గమునూ పైకి ఎత్తెను. పెద్దదీ, విశాలమైనదీ, వేగము కలదీ, దృఢమైనదీ, భయంకరమూ ఐన ధనస్సును సరిచేసికొనుచు, శత్రువులను పీడించు బాణములను గ్రహించెను. 2,3

మూ. తం దదర్శ మహేష్వాసో రథస్థః సమలంకృతః,
అలంకృతమమిత్రఘ్నో రాఘవస్యానుజం బలీ. 4

ప్ర. అ. మహేష్వాసః=గొప్ప ధనస్సు కలవాడూ, రథస్థః=రథమునందున్నవాడూ, సమలంకృతః=బాగుగా అలంకరింపబడినవాడూ, అమిత్రఘ్నుఃశత్రుసంహారకుడూ, బలీ=బలవంతుడూ ఐన ఇంద్రజిత్తు, అలంకృతమ్= అలంకరింపబడిన, తమ్=ఆ, రాఘవస్య=రామునియొక్క, అనుజమ్=తమ్ముని, దదర్శ=చూచెను.

తా. గొప్ప ధనస్సు ధరించి, రథముపై కూర్చున్న, బాగుగా అలంకరించుకొని ఉన్న శత్రుసంహారకుడూ, బలశాలీ అయిన ఇంద్రజిత్తు, అలంకరించబడిన (స్వాభావికశోభతో కూడిన) లక్ష్మణుని చూచెను. 4

మూ. హనుమత్ప్రృష్ఠమారూఢముదయస్థరవిప్రభమ్,
ఉవాచైనం సుసంరబ్ధః సౌమిత్రిం సవిభీషణమ్. 5
తాంశ్చ వానరశార్దూలాన్ పశ్యధ్వం మే పరాక్రమమ్.

ప్ర. అ. హనుమత్ప్రృష్ఠమ్=హనుమంతుని వీపును, ఆరూఢమ్=ఎక్కిన, ఉదయస్థరవిప్రభమ్= ఉదయాచలముపై ఉన్న సూర్యుని వంటి కాంతి గల, సవిభీషణమ్=విభీషణునితో కూడిన, ఏనం సౌమిత్రిమ్=ఈ లక్ష్మణుని గూర్చి, తాన్=ఆ, వానరశార్దూలాన్ చ=వానరశ్రేష్ఠులను గూర్చి, సుసంరబ్ధుఃమిక్కిలి తొందరపడుచున్నవాడై, ఉవాచ=పలికెను. మే=నాయొక్క, పరాక్రమమ్=పరాక్రమమును, పశ్యధ్వమ్=చూడండి.

తా. హనుమంతుని వీపుపై కూర్చున్న లక్ష్మణుడు ఉదయపర్వత ముమీద నున్న సూర్యుడు వలె ప్రకాశించుచుండెను. అట్టి లక్ష్మణునితోనూ, విభీషణునితోనూ, వానరనాయకులతోనూ ఇంద్రజిత్తు చాల తొందరపడుచు ఇట్లనెను. "ఇప్పుడు నా పరాక్రమమును చూడుడు." 5

మూ. అద్య మత్కార్ముకోత్సృష్టం శరవర్షం దురాసదమ్, 6
ముక్తం వర్షమివాకాశే ధారయిష్యథ సంయుగే.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, సంయుగే=యుద్ధమునందు, మత్కార్ముకోత్సృష్టమ్=నా ధనస్సునుండి విడవబడిన, దురాసదమ్=ఎదిరింప శక్యము కాని, ఆకాశే=ఆకాశమునందు, ముక్తమ్=విడవబడిన, వర్షమ్ ఇవ=వర్షమువలె ఉన్న, శరవర్షమ్=బాణవర్షమును, ధారయిష్యథ=ధరించగలరు.

తా. ఇప్పుడు ఆకాశమునుండి పడుచున్న జలధారావర్షము వలె యుద్ధమునందు నా ధనస్సునుండి వెలువడుచున్న ఎదిరింప శక్యము కాని బాణవర్షమును మీరు ధరించగలరు. (ఎదుర్కొనగలరు.) 6

మూ. అద్య వో మామకా బాణా మహాకార్ముకనిఃసృతాః, 7
విధమిష్యన్తి గాత్రాణి తూలరాశిమివానలః.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, మహాకార్ముకనిఃసృతాః=గొప్ప ధనస్సు నుండి బయలుదేరిన, మామకాః= నా సంబంధమైన, బాణాః=బాణములు, వః=మీయొక్క, గాత్రాణి=శరీరములను, అనలః=అగ్ని, తూలరాశిమివ= దూది కుప్పను వలె, విధమిష్యన్తి=కాల్చివేయగలవు.

తా. ఇప్పుడు నా గొప్ప ధనస్సునుండి బయలుదేరిన నా బాణములు మీ శరీరములను దూది కుప్పను అగ్ని కాల్చివేసినట్లు కాల్చివేయును. 7

మూ. తీక్ష్ణసాయకనిర్భిన్నాన్ శూలశక్త్యృష్టితోమరైః, 8
అద్య వో గమయిష్యామి సర్వానేన యమక్షయమ్.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, తీక్ష్ణసాయకనిర్భిన్నాన్=వాడియైన బాణములచేత బ్రద్దలుకొట్టబడిన, శూలశక్త్యృష్టితోమరైః=శూలములచేతా, శక్తులచేతా, ఋష్టుల చేతా, తోమరములచేతా బ్రద్దలుకొట్టబడిన, వః= మిమ్ములను, సర్వానేవ=అందరినీ, యమక్షయమ్=యమలోకమును, గమయిష్యామి=పొందించెదను.

తా. ఇప్పుడు మిమ్ముల నందరినీ వాడియైన బాణములచేతా, శూలముల చేతా, శక్తులచేతా, ఋష్టులచేతా, తోమరములచేతా చీల్చివేసి యమలోకమునకు పంపెదను. 8

మూ. సృజతః శరవర్షాణి క్షిప్రహస్తస్య సంయుగే, 9
జీమూతస్యేవ నదతః కః స్థాస్యతి మమాగ్రతః.

ప్ర. అ. క్షిప్రహస్తస్య=శీఘ్రమైన హస్తము కలవాడనూ, సంయుగే= యుద్ధమునందు, శరవర్షాణి= బాణవర్షములను, సృజతః=విడచుచున్న వాడనూ, జీమూతస్యేవ=మేఘము వలె, నదతః=ధ్వనిచేయుచున్నవాడనూ ఐన, మమ=నా యొక్క, అగ్రతః=ఎదుట, కః=ఎవడు, స్థాస్యతి=నిలబడగలడు.

తా. నేను మేఘము వలె గర్జించుచూ, రణరంగమునందు హస్తలాఘవముతో బాణవర్షములు వర్షించుచుండగా నా ఎదుట ఎవడు నిలబడగలడు? 9

మూ. రాత్రియుద్ధే తదా పూర్వం వజ్రాశనిసమైః శరైః, 10
శాయితౌ స్థో మయా భూమౌ విసంజ్ఞౌ సపురస్సరౌ.

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, తదా=ఆనాడు, రాత్రియుద్ధే=రాత్రియుద్ధము నందు, సపురస్సరౌ= పరివారముతో కూడిన మీరిద్దరూ, వజ్రాశనిసమైః=వజ్రముతోనూ

పిడుగుతోనూ సమానమైన, శరైఃబాణములచేత, విసంజ్ఞౌ=సంజ్ఞ లేనివారుగా, భూమౌ=భూమిమీద, శాయితౌ=శయనింపజేయబడినవారుగా, స్థఃఐతిరి.

తా. పూర్వము ఆనాడు రాత్రియుద్ధమునందు సుగ్రీవాదులతో కూడిన మీ ఇద్దరినీ వజ్రమువంటి, పిడుగువంటి బాణములచేత సంజ్ఞ లేనివారినిగా చేసి నేలపై పడగొట్టితిని. 10

మూ. స్మృతిర్న తేఽస్తి వా మన్యే వ్యక్తం యాతో యమక్షయమ్, 11
ఆశీవిషసమం క్రుద్ధం యన్మాం యోద్ధుముపస్థితః.

ప్ర. అ. తే=నీకు, స్మృతిఃస్మృతి, నాస్తి వా=లేదా? ఆశీవిషసమమ్=సర్పములతో సమానుడ నయిన, క్రుద్ధమ్=కోపించిన, మామ్=నన్ను, యోద్ధుమ్=యుద్ధముచేయుటకు, యత్=ఎందువలన, ఉపస్థితఃవచ్చినావో వ్యక్తమ్=స్పష్టముగా, యమక్షయమ్=యమలోకమును గూర్చి, యాతఃవెళ్ళినావు అని, మన్యే=తలచుచున్నాను.

తా. నీకు ఆ విషయము జ్ఞాపకము లేదా? కోపించి, సర్పము వలె ఉన్న నాతో యుద్ధము చేయుటకు వచ్చిన నీవు తప్పక యమలోకమునకు వెళ్ళినట్లే అని తలచుచున్నాను. 11

మూ. తచ్ఛ్రుత్వా రాక్షసేన్ద్రస్య గర్జితం రాఘవస్తదా, 12
అభీతవదనఃక్రుద్ధో రావణిం వాక్యమబ్రవీత్.

ప్ర. అ. తదా=అప్పుడు, రాఘవఃలక్ష్మణుడు, రాక్షసేన్ద్రస్య=ఇంద్రజిత్తు యొక్క, తత్=ఆ, గర్జితమ్= గర్జితమును, శ్రుత్వా=విని, అభీతవదనఃభయపడని ముఖము కలవాడై, క్రుద్ధఃకోపించినవాడై, రావణిమ్= ఇంద్రజిత్తును గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. అప్పుడు లక్ష్మణుడు ఆ ఇంద్రజిత్తు చేసిన గర్జనలు విని భయపడక, కోపించి ఆతనితో ఇట్లనెను. 12

మూ. ఉక్తశ్చ దుర్గమఃపారఃకార్యాణాం రాక్షస త్వయా, 13
కార్యాణాం కర్మణాం పారం యో గచ్ఛతి స బుద్ధిమాన్.

ప్ర. అ. రాక్షస=ఓ రాక్షసుడా ! త్వయా=నీచేత, కార్యాణామ్=కార్యములయొక్క, దుర్గమఃపొంద శక్యము కాని, పారఃఅంతము, ఉక్తశ్చ=చెప్పబడినది. యఃఎవడు,. కార్యాణామ్=చేయదగిన, కర్మణామ్= కర్మలయొక్క, పారమ్=పారమును, గచ్ఛతి=పొందునో, సఃఅతడే, బుద్ధిమాన్=బుద్ధిమంతుడు.

తా. ఓ ! రాక్షసుడా ! నీవు పొందజాలని కార్యముల అంతమును

గూర్చి మాటలు మాత్రము చెప్పచున్నావు. చేయవలసిన పనుల అంతమును పొందగలిగినవాడే బుద్ధిమంతుడు. 13

మూ. స త్వమర్థస్య హీనార్థో దురవాపస్య కేనచిత్, 14
వాచా వ్యాహృత్య జానీషే కృతార్థోఽస్మీతి దుర్మతే.

ప్ర. అ. దుర్మతే=ఓ ! దుర్బుద్ధీ ! హీనార్థః=చెడ్డ ప్రయోజనము గల (కార్యమును సాధించుటకు అసమర్థుడవైన), సః త్వమ్=అట్టి నీవు, కేన చిత్=ఎవరిచేతనూ కూడ, దురవాపస్య=పొంద శక్యము కాని, అర్థస్య=కార్యముయొక్క (సాధించుటను), వాచా=వాక్కులచేత, వ్యాహృత్య=పలికి, కృతార్థః అస్మి=కృతార్థుడను ఐనాను, ఇతి=అని, జానీషే=అనుకొనుచున్నావు.

తా. ఓ ! దుర్మతీ ! చెడు కార్యములు చేయు (కార్యాసమర్థుడవు ఐన) నీవు ఎవ్వరూ చేయజాలని విషయమును గూర్చి మాటలలో చెప్పి కృతార్థుడ నైతిని అని అనుకొనుచున్నావు. 14

మూ. అంతర్ధానగతేనాజౌ యస్త్వయా చరితస్తదా, 15
తస్కరాచరితో మార్గః నైష వీరనిషేవితః.

ప్ర. ఆ. తదా=అప్పుడు, ఆజౌ=యుద్ధమునందు, అంతర్ధానగతేన=అంతర్ధానము చెందిన, త్వయా=నీచేత, యః=ఏ మార్గము, చరితః=అనుసరించబడినదో, మార్గః=ఆ మార్గము, తస్కరాచరితః=దొంగలచేత అనుసరింపబడు మార్గము. ఏషః=ఇది, వీరనిషేవితః=వీరులచేత సేవింపబడినది, న=కాదు.

తా. ఆనాడు యుద్ధమునందు నీవు అంతర్ధానము చెంది అనుసరించిన మార్గము దొంగలు అనుసరించే మార్గము. అది వీరులు అనుసరించే మార్గము కాదు. 15

మూ. యథా బాణపథం ప్రాప్య స్థితోఽస్మి తవ రాక్షస, 16
దర్శయస్వాద్య తత్తేజో వాచా త్వం కిం వికత్థసే.

ప్ర. ఆ. రాక్షస=ఓ ! రాక్షసుడా ! తవ=నీయొక్క, బాణపథమ్=బాణమార్గమును, ప్రాప్య=పొంది, యథా=ఎట్లు (ఎందువలన), స్థితః అస్మి=నిలచి ఉన్నానో (అందువలన), తత్=ఆ, తేజః=తేజస్సును, అద్య=ఇప్పుడు, దర్శయస్వ=చూపుము. త్వమ్=నీవు, వాచా=వాక్కుచేత, కిమ్=ఎందుకు, వికత్థసే=బడాయి చెప్పుకొనుచున్నావు.

తా. ఓ ! రాక్షసుడా ! నేను నీ బాణమార్గములో నిలిచి ఉన్నాను కదా ! అందుచేత నీ తేజస్సు ఏదో ఇప్పుడు చూపుము. మాటలలో గొప్పలు

చెప్పుకొనుట ఎందుకు? 16

మూ. ఏవముక్తో ధనుర్భీమం పరామృశ్య మహాబలః, 17
ససర్జ నిశితాన్ బాణానింద్రజిత్ సమితింజ్జయః.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహాబలః=గొప్ప బలము గల, సమితింజ్జయః=యుద్ధమును జయించు, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, భీమమ్=భయంకరమైన, ధనుఃధనస్సును, పరామృశ్య=స్పృశించి, నిశితాన్= వాడియైన, శరాన్=బాణములను, ససర్జ=విడచెను.

తా. గొప్ప బలము గల, యుద్ధములలో జయించు ఇంద్రజిత్తు ఆ మాటలు విని, భయంకరమైన ధనస్సును గ్రహించి వాడియైన బాణములను ప్రయోగించెను. 17

మూ. తేన సృష్టా మహావేగాః శరాః సర్పవిషోపమాః, 18
సంప్రాప్య లక్ష్మణం పేతుః శ్వసన్త ఇవ పన్నగాః.

ప్ర. అ. తేన=వానిచేత, సృష్టాఃవిడువబడిన, మహావేగాఃగొప్ప వేగము గల, సర్పవిషోపమాఃసర్పవిషముతో సమానములైన, శరాఃబాణములు, లక్ష్మణమ్=లక్ష్మణుని, సంప్రాప్య=పొంది, శ్వసన్తఃనిట్టూర్చుచున్న, పన్నగాఃఇవ=సర్పములు వలె, పేతుఃపడినవి.

తా. ఇంద్రజిత్తు విడచిన గొప్ప వేగము గల సర్పవిషముతో సమానములైన బాణములు లక్ష్మణుని చేరి నిట్టూర్చుచున్న సర్పములు వలె పడినది. 18

మూ. శరైరతిమహావేగై ర్వేగవాన్ రావణాత్మజః, 19
సౌమిత్రిమిన్ద్రజిద్యుద్ధే వివ్యాధ శుభలక్షణమ్.

ప్ర. అ. వేగవాన్=వేగము గల, రావణాత్మజఃరావణుని పుత్రుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, యుద్ధే= యుద్ధమునందు, అతిమహావేగైఃచాల వేగము గల, శరైఃబాణములచేత, శుభలక్షణమ్=శుభలక్షణములు గల, సౌమిత్రిమ్=లక్ష్మణుని, వివ్యాధ=కొట్టెను.

తా. వేగము గల, రావణపుత్రుడైన ఆ ఇంద్రజిత్తు మహావేగము గల బాణములతో, శుభలక్షణములు గల లక్ష్మణుని యుద్ధమునందు కొట్టెను. 19

మూ. స శరైరతివిద్ధాఙ్గో రుధిరేణ సముక్షితః, 20
శుశుభే లక్ష్మణః శ్రీమాన్విధూమ ఇవ పావకః.

ప్ర. అ. శరైఃబాణములచేత, అతివిద్ధాఙ్గఃబాగా కొట్టబడిన శరీరము

గల, రుధిరేణ=రక్తముచేత, సముక్షితః=పూయబడిన, శ్రీమాన్=శ్రీమంతుడైన, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, విధూమః=ధూమము లేని, పావకః ఇవ=అగ్ని వలె, శుశుభే=ప్రకాశించెను.

తా. శరీరముపై చాల బాణముల దెబ్బలు తగిలి రక్తముతో నిండి యున్న శ్రీమంతుడైన ఆ లక్ష్మణుడు ధూమము లేని అగ్ని వలె ప్రకాశించెను.

మూ. ఇన్ద్రజిత్త్వాత్మనః కర్మ ప్రసమీక్ష్యాభిగమ్య చ, 21
వినద్య సుమహానాదమిదం వచనమబ్రవీత్.

ప్ర. అ. ఇన్ద్రజిత్తు=ఇంద్రజిత్తైతే, ఆత్మనః=తనయొక్క, కర్మ=కర్మను, ప్రసమీక్ష్య=చూచి, అభిగమ్య చ=ఎదురేరుగావెళ్ళి, సుమహానాదమ్=చాల గొప్ప ధ్వని కలుగునట్లుగా, వినద్య=ధ్వనిచేసి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ఇంద్రజిత్తు తాను చేసిన పని చూచుకొని ముందుకు ఎదురుగా వెళ్ళి బిగ్గరగా గర్జించుచు ఇట్లు పలికెను. 21

మూ. పత్రిణః శతధారాస్తే శరా మత్కార్ముకచ్యుతాః, 22
ఆదాస్యన్తేఽద్య సౌమిత్రే జీవితం జీవితాన్తకాః.

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా ! పత్రిణః=రెక్కలు గలవి, శతధారాః=అనేకములైన అంచులు గలవి, మత్కార్ముకచ్యుతాః=నా ధనస్సునుండి జారినవి, జీవితాన్తకరాః=ప్రాణములను అంత మొందించునవి అయిన, శరాః=బాణములు, అద్య=ఇప్పుడు, తే జీవితమ్=నీ జీవితమును, ఆదాస్యన్తే=గ్రహించగలవు.

తా. లక్ష్మణా ! రెక్కలు కట్టినవి, అనేకములైన అంచులు గలవి, జీవితమును అంతమొందించునవి అయిన బాణములు నీ ధనస్సునుండి బయల్వెడలి ఇప్పుడు నీ ప్రాణములను తీసివేయగలవు. 22

మూ. అద్య గోమాయుసంఘాశ్చ శ్యేనసంఘాశ్చ లక్ష్మణ,
గృధ్రాశ్చ నిపతన్తు త్వాం గతాసుం నిహతం మయా. 23

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణుడా ! అద్య=ఇప్పుడు, మయా=నాచేత, నిహతమ్=చంపబడిన, గతాసుమ్=పోయిన ప్రాణములు గల, త్వామ్=నిన్ను గూర్చి, గోమాయుసంఘాశ్చ=నక్కల సముదాయములు, శ్యేనసంఘాశ్చ=డేగల సముదాయములు, గృధ్రాశ్చ=గ్రద్దలు, నిపతన్తు=వచ్చి పడుగాక.

తా. లక్ష్మణా ! ఇప్పుడు నా చేత చంపబడి పడియున్న నీపై నక్కలు, డేగలు, గ్రద్దలు గుంపులుగా వచ్చి పడుగాక. 23

మూ. క్షత్రబన్ధుం సదానార్యం రామః పరమదుర్మతిః, 24
భక్తం భ్రాతరమద్యైవ త్వాం ద్రక్ష్యతి హతం మయా.

ప్ర. అ. పరమదుర్మతిః=చాల చెడ్డ బుద్ధి గల, రామః=రాముడు, క్షత్రబన్ధుమ్=నీచక్షత్రియుడవు, సదా= ఎల్లప్పుడు, అనార్యమ్=చెడ్డవాడవు, భక్తమ్=భక్తుడవు, భ్రాతరమ్=సోదరుడవు అయిన, అద్యైవ=ఇప్పుడే, నిహతమ్= చంపబడిన, త్వామ్=నిన్ను, ద్రక్ష్యతి=చూడగలడు.

తా. చాల దుష్టబుద్ధియైన రాముడు నీచక్షత్రియుడవు, ఎల్లప్పుడు చెడ్డవాడవు, భక్తుడవు, సోదరుడవు అయిన నిన్ను నేను ఇప్పుడే చంపివేయగా చూడగలడు. 24

మూ. విస్రస్తకవచం భూమౌ వ్యపవిద్ధశరాసనమ్, 25
హృతోత్తమాఙ్గం సౌమిత్రే త్వామద్య నిహతం మయా.

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా ! మయా=నాచేత, అద్య=ఇప్పుడు, నిహతమ్=చంపబడిన, విస్రస్తకవచమ్= జారిన కవచము గల వాడవు, భూమౌ=నేలమీద, వ్యపవిద్ధశరాసనమ్=పడవేయబడిన ధనస్సు గలవాడవు, హృతోత్తమాఙ్గమ్=హరించబడిన శిరస్సు గలవాడవు అయిన, త్వామ్=నిన్ను (రాముడు చూడగలడు.)

తా. లక్ష్మణా ! ఇప్పుడు నేను చంపివేయగా నీవు కవచము జారిపోయి, ధనస్సు క్రింద పడిపోయి, తల తెగి పడి ఉండెదవు. అట్టి నిన్ను రాముడు చూడగలడు. 25

మూ. ఇతి బ్రువాణం సంక్రుద్ధం పరుషం రావణాత్మజమ్, 26
హేతుమద్వాక్యమర్థజ్ఞో లక్ష్మణః ప్రత్యువాచ హ.

ప్ర. అ. ఇతి=ఇట్లు, పరుషమ్=పరుషముగా, బ్రువాణమ్=పలుకుచున్న, సంక్రుద్ధమ్=కోపించిన, రావణాత్మజమ్=ఇంద్రజిత్తును గూర్చి, అర్థజ్ఞః=అర్థమును ఎరిగిన, లక్ష్మణః=లక్ష్మణుడు, హేతుమత్=హేతువులతో కూడిన, వాక్యమ్= వాక్యమును, ప్రత్యువాచ హ=తిరిగి పలికెను.

తా. ఈ విధముగా పరుషముగా మాటలాడుచున్న, కోపావిష్టుడైన ఇంద్రజిత్తుతో అర్థము ఎరిగిన లక్ష్మణుడు హేతుసహితమైన వాక్యమును ఇట్లు పలికెను. 26

మూ. వాగ్బలం త్యజ దుర్బుద్ధే క్రూరకర్మాసి రాక్షస. 27
అథ కస్మాద్వదస్యేతత్సంపాదయ సుకర్మణా.

ప్ర. అ. దుర్బుద్ధే=చెడ్డ బుద్ధి గలవాడా ! వాగ్బలమ్=మాటలలో బలమును, త్యజ=విడువుము. రాక్షస= రాక్షసుడా ! క్రూరకర్మా=క్రూరములైన కర్మలు చేయువాడవు, అసి=అయి ఉన్నావు. అథ=ఇంక, ఏతత్=దీనిని, కస్మాత్=ఎందువలన, వదసి=పలుకుచున్నావు? సుకర్మణా=మంచి పనిచేత, సంపాదయ=సంపాదించుము.

తా. చెడ్డబుద్ధి గలవాడా ! మాటలలో బలము చూపుట మానుము. ఓ ! రాక్షసుడా ! నీవు క్రూరకర్మలు చేయువాడవు. ఇంక ఈ మాటలు మాటలాడెదవెందుకు? పని చేసి సాధించుము. 27

మూ. అకృత్వా కత్థసే కర్మ కిమర్థమిహ రాక్షస, 28
కురు తత్కర్మ యేనాహం శ్రద్దధ్యాం తవ కత్థనమ్.

ప్ర. అ. రాక్షస=రాక్షసుడా ! కర్మ=పనిని, అకృత్వా=చేయ కుండగా, కిమర్థమ్=ఎందుకు, ఇహ=ఇక్కడ, కత్థసే=గొప్పలు చెప్పుచున్నావు? యేన=దేనిచేత, అహమ్=నేను, తవ=నీయొక్క, కత్థనమ్=గొప్పలు చెప్పుటను, శ్రద్దధ్యామ్=నమ్ముదునో, తత్=ఆ, కర్మ=పనిని, కురు=చేయుము.

తా. రాక్షసుడా ! పనిలో చూపకుండగా ఎందుకు గొప్పలు చెప్పెదవు? నీ గొప్ప మాటలమీద నాకు నమ్మకము కలుగునట్లు పని చేసి చూపుము.

మూ. అనుక్త్వా పరుషం వాక్యం కించిదప్యనవక్షిపన్, 29
అవికత్థన్ వధిష్యామి త్వాం పశ్య పురుషాధమ.

ప్ర. అ. పురుషాధమ=పురుషులలో అధముడా ! పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, కించిదపి= కొంచెము కూడ, అనుక్త్వా=పలకక, అనవ క్షిపన్=నిందించనివాడనై, అవికత్థన్=గొప్పలు చెప్పకొననివాడనై, త్వామ్= నిన్ను వధిష్యామి=చంపెదను; పశ్య=చూడుము.

తా. పురుషులలో అధముడా ! నేను కొంచెము కూడ పరుషవాక్యము పలకక, ఏమీ నిందించక, బడాయి చెప్పకొనక నిన్ను చంపెదను; చూడుము.

మూ. ఇత్యుక్త్వా పఞ్చ నారాచానాకర్ణాపూరితాన్ శరాన్, 30
విజఘాన మహావేగాల్లక్ష్మణో రాక్షసోరసి.

ప్ర. అ. లక్ష్మణః=లక్ష్మణుడు, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, ఆ కర్ణాపూరితాన్=చెవివరకూ లాగబడిన, పఞ్చ=ఐదు, నారాచాన్=నారాచము లను, శరాన్=బాణములను, మహావేగాత్=గొప్ప వేగమువలన, రాక్షసోరసి=రాక్షసుని వక్షఃస్థలముమీద, విజఘాన=కొట్టెను.

తా. లక్ష్మణుడు ఇట్లు పలికి, ఐదు నారాచబాణములను చెవివరకు

లాగి గొప్ప వేగముతో ఇంద్రజిత్తు వక్షఃస్థలముమీద కొట్టెను. 30

మూ. సుపత్రవాజితా బాణా జ్వలితా ఇవ పన్నగాః, 31
నైర్ఋతోరస్యభాసన్త సవితూ రశ్మయో యథా.

ప్ర. అ. జ్వలితాఃప్రజ్వలించుచున్న, పన్నగాఃఇవ=సర్పములవలె ఉన్న, సుపత్రవాజితాఃమంచి రెక్కలచేత వేగము కలవిగా చేయబడిన, బాణాఃబాణములు, నైర్ఋతోరసి=రాక్షసుని వక్షఃస్థలమునందు, సవితుఃసూర్యునియొక్క, రశ్మయఃయథా=కిరణములు వలె, అభాసన్త=ప్రకాశించినవి.

తా. మంచి రెక్కలచేత వేగము గలవిగా చేయబడిన, ప్రజ్వలించుచున్న సర్పములవలె ఉన్న బాణములు ఆ రాక్షసుని వక్షఃస్థలముమీద, సూర్యుని కిరణములవలె ప్రకాశించినవి. 31

మూ. స శరైరాహతస్తేన సరోషో రావణాత్మజః, 32
సుప్రయుక్తైస్త్రిభిర్బాణైః ప్రతివివ్యాధ లక్ష్మణమ్.

ప్ర. అ. తేన=లక్ష్మణునిచేత, శరైఃబాణములచేత, ఆహతఃకొట్టబడిన, సఃఆ, రావణాత్మజఃఇంద్రజిత్తు, సరోషఃకోపముతో కూడినవాడై, సుప్రయుక్తైఃబాగుగా ప్రయోగింపబడిన, త్రిభిఃమూడు, బాణైఃబాణములచేత, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, ప్రతివివ్యాధఎదురుకొట్టెను.

తా. లక్ష్మణుడు బాణములచేత కొట్టగా కోపించిన ఇంద్రజిత్తు మూడు బాణములు బాగుగా ప్రయోగించి లక్ష్మణుని కొట్టెను. 32

మూ. స బభూవ మహాభీమో నరరాక్షససింహయోః, 33
విమర్దస్తుములో యుద్ధే పరస్పరజయైషిణోః.

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, పరస్పరజయైషిణోఃపరస్పరమూ జయమును కోరుచున్న, నరరాక్షససింహయోఃనరరాక్షసశ్రేష్ఠులకు, మహాభీమఃచాల భయంకరమైన, సఃఆ, విమర్దఃపోరాటము, తుములఃవ్యాకులముగా, బభూవఆయెను.

తా. యుద్ధమునందు ఒకరిపై ఒకరు జయము సంపాదింపవలెనని కోరుచున్న నరులలో శ్రేష్ఠుడైన లక్ష్మణునకూ, రాక్షసులలో శ్రేష్ఠుడైన ఇంద్రజిత్తుకూ మధ్య చాల భయంకరమూ, వ్యాకులమూ అయిన పోరాటము జరిగెను. 33

మూ. ఉభౌ హి బలసంపన్నావుభౌ విక్రమశాలినౌ, 34
ఉభౌ పరమదుర్జేయావతుల్యబలతేజసౌ.

ప్ర. అ. ఉభౌ=ఇద్దరూ, బలసంపన్నౌ=బలముతో కూడినవారు, ఉభౌ= ఇద్దరూ, విక్రమశాలినౌ=పరాక్రమముతో ప్రకాశించుచున్నవారు, ఉభౌ=ఇద్దరూ, పరమదుర్జేయౌ=మిక్కిలి జయింప శక్యము కానివారు, అతుల్యబలతేజసౌ= సాటిలేని బలమూ, తేజస్సూ కలవారు.

తా. ఇద్దరూ బలము కలవారే. ఇద్దరూ పరాక్రమముతో ప్రకాశించుచున్నవారే. ఇద్దరూ జయించుటకు చాల కష్టమైనవారే. ఇద్దరూ సాటిలేని బలమూ, తేజస్సూ కలవారే. 34

మూ. యుయుధాతే తదా వీరౌ గ్రహావివ నభోగతౌ, 35
బలవృత్రావివాభీతౌ యుధి తౌ దుష్ప్రిధర్షణౌ.

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, దుష్ప్రిధర్షణౌ=ఎదిరింప శక్యము కాని, తౌ వీరౌ=ఆ వీరు లిద్దరూ, తదా= అప్పుడు, నభోగతౌ=ఆకాశమునం దున్న, గ్రహావివ=రెండు గ్రహాములు వలె, బలవృత్రావివ=ఇంద్రవృత్రాసురుల వలె, అభీతౌ=భయపడనివారై, యుయుధాతే=యుద్ధముచేసిరి.

తా. యుద్ధమునందు ఎదిరింప శక్యముకాని ఆ వీరులిద్దరూ ఆకాశమునందు ఉన్న రెండు గ్రహముల వలె, ఇంద్రవృత్రాసురుల వలె, భయము లేనివారై యుద్ధము చేసిరి. 35

మూ. యుయుధాతే మహాత్మానౌ తదా కేసరిణావివ. 36
బహూనవస్సృజన్తౌ హి మార్గణౌఘానవస్థితౌ.
నరరాక్షసముఖ్యౌ తౌ ప్రహృష్టావభ్యయుధ్యతామ్. 37

ప్ర. అ. తదా=అప్పుడు, అవస్థితౌ=నిలబడియున్న, మహాత్మానౌ=ఆ మహాత్ములిద్దరూ, బహూన్=అనేకమైన, మార్గణౌఘాన్=బాణసముదాయములను, అవసృజన్తౌ=విడచుచున్నవారై, కేసరిణావివ=రెండు సింహాములు వలె, యుయు ధాతే=యుద్ధముచేసిరి. తౌ=ఆ, నరరాక్షసముఖ్యౌ=నరరాక్షసముఖ్యులు, ప్రహృష్టౌ= సంతోషించినవారై, అభ్యయుధ్యతామ్=యుద్ధము చేసిరి.

తా. అప్పుడు ఎదురెదురుగా నిలిచి ఉన్న ఆ మహాత్ములు అనేకమైన బాణములను విడచుచూ, సింహాములు వలె యుద్ధము చేసిరి. నరులలో ముఖ్యుడైన లక్ష్మణుడూ, రాక్షసులలో ముఖ్యుడైన ఇంద్రజిత్తూ ఉత్సాహవంతులై యుద్ధము చేసిరి. 36, 37

మూ. తతశ్శరాన్ దాశరథిః సంధాయామిత్రకర్షణః,
ససర్జ రాక్షసేన్ద్రాయ క్రుద్ధః సర్ప ఇవ శ్వసన్. 38

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అమిత్రకర్షణః=శత్రువులను ఈడ్చివేయు, దాశ

రథిః=లక్ష్మణుడు, శరాన్=బాణములను, సంధాయ=సంధించి, క్రుద్ధః=కోపించిన, సర్పః ఇవ=సర్పము వలె, శ్వసన్=బుసలుకొట్టుచు, రాక్షసేన్ద్రాయ=ఇంద్రజిత్తుకొరకు, ససర్జ=విడచెను.

తా. అప్పుడు శత్రుసంహారకుడైన లక్ష్మణుడు బాణములు సంధించి, పగ బట్టిన సర్పము వలె బుసలు కొట్టుచు, ఇంద్రజిత్తు పై ప్రయోగించెను. 38

మూ. తస్య జ్యాతలనిర్ఘోషం స శ్రుత్వా రాక్షసాధిపః,
వివర్ణవదనో భూత్వా లక్ష్మణం సముదైక్షత. 39

ప్ర. అ. సః=ఆ, రాక్షసాధిపః=రాక్షసనాయకుడు, తస్య=ఆతనియొక్క, జ్యాతలనిర్ఘోషమ్=నారియొక్క ధ్వనిని, శ్రుత్వా=విని, వివర్ణవదనః=రంగుమారిన ముఖము కలవాడుగా, భూత్వా=అయి, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, సముదైక్షత=చూచెను.

తా. ఇంద్రజిత్తు లక్ష్మణుని ధనుష్టంకారధ్వనిని విని, పాలిపోయిన ముఖముతో ఆ లక్ష్మణునివైపు చూచెను. 39

మూ. విషణ్ణవదనం దృష్ట్వా రాక్షసం రావణాత్మజమ్,
సౌమిత్రిం యుద్ధసంయుక్తం ప్రత్యువాచ విభీషణః. 40

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, విషణ్ణవదనమ్=దిగులు చెందిన ముఖము కల, రావణాత్మజమ్=రావణుని పుత్రుడైన, రాక్షసమ్=ఇంద్రజిత్తును, దృష్ట్వా=చూచి, యుద్ధసంయుక్తమ్=యుద్ధమునందు లగ్నచిత్తుడైన, సౌమిత్రిమ్=లక్ష్మణుని గూర్చి, ప్రత్యువాచ=పలికెను.

తా. విభీషణుడు దిగులు చెందిన ముఖముతో నున్న ఇంద్రజిత్తును చూచి యుద్ధాసక్తుడైన లక్ష్మణునితో ఇట్లు పలికెను. 40

మూ. నిమిత్తాన్యుపపశ్యామి యాన్యస్మిన్ రావణాత్మజే,
త్వర తేన మహాబాహో భగ్న ఏష న సంశయః. 41

ప్ర. అ. మహాబాహో=ఓ ! మహాబాహూ ! అస్మిన్=ఈ, రావణాత్మజే=ఇంద్రజిత్తునందు, యాని=ఏ, నిమిత్తాని=శకునములను, ఉపపశ్యామి=చూచుచున్నానో, తేన=దానిచేత, ఏషః=ఇతడు, భగ్నః=దుర్బలుడైనవాడు. సంశయః=సంశయము, న=లేదు. త్వర=తొందరపడుము.

తా. ఓ ! మహాబాహూ ! ఈ ఇంద్రజిత్తులో కనబడు లక్షణములను బట్టి ఇతడు దుర్బలుడై పోయినాడు; సంశయము లేదు. నీవు తొందరపడుము.

మూ. తతస్సంధాయ సౌమిత్రిః శరానాశీవిషోపమాన్,
ముమోచ నిశితాంస్తస్మిన్ సర్పానివ విషోల్బణాన్. 42

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సౌమిత్రిః=లక్ష్మణుడు, ఆశీవిషోపమాన్=సర్పములతో సమానములైన, నిశితాన్= వాడియైన, శరాన్=బాణములను, సంధాయ=సంధించి, విషోల్బణాన్=విషముచేత తీవ్రమయిన, సర్పానివ=సర్పములను వలె, తస్మిన్=వానియందు, ముమోచ=విడచెను.

తా. అప్పుడు లక్ష్మణుడు సర్పములవంటి వాడియైన బాణములను సంధించి విషముచేత తీవ్రములయిన సర్పములను వలె ఇంద్రజిత్తు పై ప్రయోగించెను. 42

మూ. శక్రాశనిసమస్పర్శైర్లక్ష్మణేనాహతః శరైః,
ముహూర్తమభవన్మూఢః సర్వసంక్షుభితేన్ద్రియః. 43

ప్ర. అ. లక్ష్మణేన=లక్ష్మణునిచేత, శక్రాశనిసమస్పర్శైః=ఇంద్రుని వజ్రముతో సమానమైన స్పర్శ గల, శరైః= బాణములచేత, ఆహతః=కొట్టబడిన ఇంద్రజిత్తు, సర్వసంక్షుభితేన్ద్రియః=క్షోభింపచేయబడిన సమస్తేంద్రియములు కలవాడై, ముహూర్తమ్=ముహూర్తకాలము, మూఢః=మూఢుడుగా, అభవత్=ఆయెను.

తా. లక్ష్మణుడు ఇంద్రుని వజ్రము వంటి బాణములతో కొట్టగా ఇంద్రజిత్తు ఇంద్రియములన్నీ క్షోభ చెందుటచే ముహూర్తకాలము స్పృహ తప్పి ఉండిపోయెను. 43

మూ. ఉపలభ్య ముహూర్తేన సంజ్ఞాం ప్రత్యాగతేన్ద్రియః,
దదర్శావస్థితం వీరమాజౌ దశరథాత్మజమ్. 44

ప్ర. అ. ముహూర్తేన=ముహూర్తకాలముచేత, సంజ్ఞామ్=సంజ్ఞను, ఉపలభ్య=పొంది, ప్రత్యాగతేన్ద్రియః=తిరిగి వచ్చిన ఇంద్రియములు గలవాడై, ఆజౌ=యుద్ధమునందు, అవస్థితమ్=నిలచి యున్న, వీరమ్=వీరుడైన, దశరథాత్మజమ్=లక్ష్మణుణ్ణి, దదర్శ=చూచెను.

తా. ముహూర్తకాలములో సంజ్ఞను పొంది, తిరిగి వచ్చిన ఇంద్రియములు గల ఆ ఇంద్రజిత్తు యుద్ధములో స్థిరముగా నిలిచి ఉన్న వీరుడైన లక్ష్మణుణ్ణి చూచెను. 44

మూ. సోఽభిచక్రామ సౌమిత్రిం రోషాత్సంరక్తలోచనః,
అబ్రవీచ్చైనమాసాద్య పునః స పరుషం వచః. 45

ప్ర. అ. సః=అతడు, రోషాత్=కోపమువలన, సంరక్తలోచనః=ఎఱ్ఱనైన

నేత్రములు కలవాడై, సౌమిత్రిమ్= లక్ష్మణుని గూర్చి, అభిచక్రామ=నడచెను. సః=అతడు, ఏనమ్=లక్ష్మణుణ్ణి, ఆసాద్య=సమీపించి, పరుషమ్=పరుషమైన, వచః=వచనమును, పునఃమరల, అబ్రవీత్ చ=పలికెను కూడ.

తా. రోషముచేత ఎఱ్ఱనైన నేత్రములతో అతడు లక్ష్మణుని వైపు వెళ్ళి ఆతనితో మరల పరుషవాక్యము పలికెను. 45

మూ. కిం న స్మరసి తద్యుద్ధే ప్రథమే యత్పరాక్రమమ్,
నిబద్ధస్త్వం సహ భ్రాత్రా యదా భువి విచేష్టసే. 46

ప్ర. అ. త్వమ్=నీవు, భ్రాత్రా సహ=సోదరునితో కూడ, నిబద్ధఃకట్టబడినవాడవై, యదా=ఎప్పుడు, భువి=నేలమీద, విచేష్టసే=దొరలితివో, ప్రథమే=మొదటిదైన, యుద్ధే=యుద్ధమునందు, తత్=ఆ, మత్పరాక్రమమ్=నా పరాక్రమమును, న స్మరసి కిమ్=స్మరించుటలేదా?

తా. మొదటి యుద్ధమునందు చూపిన నా పరాక్రమము నీకు జ్ఞాపకము లేదా? ఆనాడు నీ సోదరునితో పాటు బంధింపబడి నేలమీద దొర్లితివి ! 46

మూ. యువాం ఖలు మహాయుద్ధే శక్రానిసమైఃశరైఃశాయితౌ ప్రథమం భూమౌ విసంజ్ఞౌ సపురఃసరౌ. 47

ప్ర. అ. సపురఃసరౌ=పరివారముతో కూడిన, యువామ్=మీరిద్దరూ, ప్రథమమ్=ముందుగా, మహాయుద్ధే=మహాయుద్ధమునందు, శక్రాశనిసమైఃదేవేంద్రుని వజ్రముతో సమానములైన, శరైఃబాణములచేత, విసంజ్ఞౌ=సంజ్ఞ లేనివారుగా, భూమౌ=నేలమీద, శాయితౌ=పండుకొనచేయబడిరి.

తా. మొదట జరిగిన ఆ మహాయుద్ధములో పరివారసహితులైన మీ ఇద్దరినీ ఇంద్రుని వజ్రముతో సమానములైన బాణములచేత సంజ్ఞ లేకుండ చేసి నేలమీద పడగొట్టితిని కదా ? 47

మూ. స్మృతిర్వా నాస్తి తే మన్యే వ్యక్తం వా యమసాదనమ్,
గన్తుమిచ్ఛసి యన్మాం త్వమాధర్షయితుమిచ్ఛసి. 48

ప్ర. అ. త్వమ్=నీవు, మామ్=నన్ను, ఆధర్షయితుమ్=ఎదిరించుటకు, యత్=ఏకారణమువలన, ఇచ్ఛసి= కోరుచున్నావో, అందువలన, తే=నీకు, స్మృతిఃజ్ఞాపకము, నాస్తి వా=లేదా ? వ్యక్తమ్=స్పష్టముగా, యమసాదనమ్=యముని గృహమును గూర్చి, గన్తుమ్=వెళ్ళుటకు, ఇచ్ఛసి వా=కోరుచున్నావా అని, మన్యే=తలచుచున్నాను.

తా. నీవు నన్ను ఎదిరించవలె నని కోరుచున్నా వనగా నీకు ఆ విషయము జ్ఞాపకమైన లేకపోవలె, లేదా స్పష్టముగా యమలోకమునకు వెళ్ళవలె నని నీవు కోరుకొనుచుండవలె అని అనుకొనుచున్నాను. 48

మూ. యది తే ప్రథమే యుద్ధే న దృష్టో మత్పరాక్రమః,
అద్య త్వాం దర్శయిష్యామి తిష్ఠేదానీం వ్యవస్థితః. 49

ప్ర. అ. ప్రథమే=మొదటిదైన, యుద్ధే=యుద్ధమునందు, తే=నీకు, మత్పరాక్రమః=నాపరాక్రమము, న దృష్టః యది=చూడబడకపోయినచో, అద్య=ఇప్పుడు, త్వామ్=నిన్ను, దర్శయిష్యామి=చూచునట్లు చేసెదను; ఇదానీమ్=ఇప్పుడు, వ్యవస్థితః=సిద్ధమైనవాడవై, తిష్ఠ=ఉండుము.

తా. మొదటి యుద్ధములో నీవు నా పరాక్రమమును చూచి ఉండనిచో ఇప్పుడు నీకు చూపెదను. సిద్ధముగా నిలచి ఉండుము. 49

మూ. ఇత్యుక్త్వా సప్తభిర్బాణైరభివివ్యాధ లక్ష్మణమ్,
దశభిస్తు హనూమన్తం తీక్ష్ణధారైః శరోత్తమైః. 50

ప్ర. అ. ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, సప్తభిః=ఏడు, బాణైః=బాణములచేత, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, వివ్యాధ= కొట్టెను. తీక్ష్ణధారైః=తీక్ష్ణములైన అంచులు గల, దశభిః=పది, శరోత్తమైః=ఉత్తమములైన బాణములచేత, హనూమన్తమ్=హనుమంతుణ్ణి కొట్టెను.

తా. ఇట్లు పలికి ఏడు బాణములతో లక్ష్మణుణ్ణి కొట్టెను. వాడియైన అంచులు గల పది బాణాలచేత హనుమంతుణ్ణి కొట్టెను. 50

మూ. తతః శరశతేనైవ సుప్రయుక్తేన వీర్యవాన్,
క్రోధాద్ద్విగుణసంరబ్ధో నిర్బిభేద విభీషణమ్. 51

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమవంతుడైన ఇంద్రజిత్తు, క్రోధాత్=కోపమువలను, ద్విగుణసంరబ్ధః=రెట్టింపు తొందర గలవాడై, సుప్రయుక్తేన=బాగుగా ప్రయోగింపబడిన, శరశతేనైవ=శరముల శతముచేత, విభీషణమ్=విభీషణుణ్ణి, నిర్బిభేద=భేదించెను.

తా. పిమ్మట పరాక్రమవంతుడైన ఇంద్రజిత్తు కోపముతో రెట్టింపు తొందరపడుచు బాగుగా ప్రయోగించిన నూరు బాణాలతో విభీషణుణ్ణి కొట్టెను.

మూ. తద్దృష్ట్వేన్ద్రజితా కర్మ కృతం రామానుజస్తదా,
అచిన్తయిత్వా ప్రహసన్నైతత్కించిదితి బ్రువన్. 52

ముమోచ చ శరాన్ ఘోరాన్ సంగృహ్య నరపుంగవః,
అభీతవదనః క్రుద్ధో రావణిం లక్ష్మణో యుధి. 53

ప్ర. అ. తదా=అప్పుడు, రామానుజః=రాముని తమ్ముడు, నరపుంగవః= నరులలో శ్రేష్ఠుడూ అయిన, లక్ష్మణః=లక్ష్మణుడు, యుధి=యుద్ధమునందు, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, కృతమ్=చేయబడిన, తత్=ఆ, కర్మ=పనిని, దృష్ట్వా= చూచి, అచిన్తయిత్వా=లెక్కచేయక, ప్రహసన్=నవ్వుచు, కించిత్=ఏమీ కూడ, న=కాదు, ఇతి=అని, బ్రువన్= పలుకుచు, అభీతవదనః=భయపడని ముఖము కలవాడై, క్రుద్ధః=కోపించినవాడై, రావణిమ్=ఇంద్రజిత్తును గూర్చి, ఘోరాన్=భయంకరములైన, శరాన్=శరములను, సంగృహ్య=గ్రహించి, ముమోచ=విడచెను.

తా. అప్పుడు రాముని తమ్ముడు, నరశ్రేష్ఠుడు అయిన లక్ష్మణుడు యుద్ధములో ఇంద్రజిత్తు చేసిన ఆ పని చూచి, లెక్కచేయక, నవ్వుచు, "ఇది గొప్ప పని ఏమీ కాదు" అని పలుకుచు, భయముచెందనివాడై, క్రోధముతో, భయంకరములైన బాణములు తీసి ఆతనిపై ప్రయోగించెను. 52, 53

మూ. నైవం రణగతాః శూరాః ప్రహరన్తి నిశాచర,
లఘువశ్చాల్పవీర్యాశ్చ శరా హ్యేమే సుఖాస్తవ. 54

ప్ర. అ. నిశాచర=రాక్షసుడా ! రణగతాః=యుద్ధములో ఉన్న, శూరాః=శూరులు, ఏవమ్=ఇట్లు, న ప్రహరన్తి=కొట్టరు. తవ=నీయొక్క, ఇమే శరాః=ఈ బాణములు, లఘువశ్చ=తేలికగాను, అల్పవీర్యాశ్చ= అల్పమైన పరాక్రమము కలవిగాను, సుఖాః హి=సుఖకరముగాను ఉన్నవి కదా ?

తా. "ఓ ! రాక్షసుడా ! యుద్ధానికి వచ్చిన శూరులు ఈ విధముగా కొట్టరు. ఈ నీ బాణములు తేలికగాను, తక్కువ బలము కలవిగాను, సుఖకరములుగాను ఉన్నవి కదా. 54

మూ. నైవం శూరాస్తు యుధ్యన్తే సమరే జయకాంక్షిణః,
ఇత్యేవం తం బ్రువన్ ధన్వీ శరైరభివవర్ష హ. 55

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, జయకాంక్షిణః=జయమును కోరు, శూరాః=శూరులు, ఏవమ్=ఈ విధముగా, న యుధ్యన్తే=యుద్ధము చేయరు. ఇత్యేవమ్=ఇట్లు, తమ్=అతనిని గూర్చి, బ్రువన్=పలుకుచు, ధన్వీ= ధనుర్ధరుడైన లక్ష్మణుడు, శరైః=బాణములచేత, అభివవర్ష హ=వర్షించెను.

తా. యుద్ధములో జయము కావలె నని కోరుకొనే శూరులు ఈ విధముగా కొట్టరు." ధనుర్ధరుడైన లక్ష్మణుడు ఈ విధముగా పలుకుచు

ఆతనిపై బాణములు కురిపించెను. 55

మూ. తస్య బాణైః సువిధ్వస్తం కవచం కాఞ్చనం మహత్,
వ్యశీర్యత రథోపస్థే తారాజాలమివామ్బరాత్. 56

ప్ర. అ. తస్య=లక్ష్మణునియొక్క, బాణైః=బాణములచేత, సువిధ్వస్తమ్=ధ్వంసముచేయబడిన, కాఞ్చనమ్= బంగారు వికారమైన, మహత్=గొప్పదైన, కవచమ్=కవచము, అమ్బరాత్=ఆకాశమునుండి, తారాజాలమివ= నక్షత్రసముదాయము వలె, రథోపస్థే=రథముయొక్క మధ్యభాగమునందు, వ్యశీర్యత=జారిపడెను.

తా. లక్ష్మణుని బాణములచేత ముక్కలు చేయబడి బంగారము వికారమైన ఇంద్రజిత్తు కవచము, ఆకాశమునుండి నక్షత్రసముదాయము వలె, రథమధ్యమునందు పడిపోయెను. 56

మూ. విధూతవర్మా నారాచైర్బభూవ స కృతవ్రణః,
ఇన్ద్రజిత్సమరే వీరః ప్రత్యూషే భానుమానివ. 57

ప్ర. అ. నారాచైః=నారాచబాణములచేత, విధూతవర్మా=కొట్టివేయబడిన కవచము గల, కృతవ్రణః=చేయబడిన గాయము గల, వీరః=వీరుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, సమరే=యుద్ధమునందు, ప్రత్యూషే=ప్రాతఃకాలమునందు, భానుమానివ=సూర్యుడు వలె, బభూవ=ఉండెను.

తా. నారాచబాణములచేత కవచము బ్రద్దలైపోవుటచే గాయములు తగిలిన వీరుడైన ఇంద్రజిత్తు ప్రాతఃకాలమునందు సూర్యుడు వలె ఉండెను.

మూ. తతః శరసహస్రేణ సంక్రుద్ధో రావణాత్మజః,
బిభేద సమరే వీరో లక్ష్మణం భీమవిక్రమః. 58

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీరః=వీరుడైన, భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమముగల, రావణాత్మజః=ఇంద్రజిత్తు, సంక్రుద్ధః=కోపించినవాడై, సమరే=యుద్ధమునందు, లక్ష్మణమ్=లక్ష్మణుని, శరసహస్రేణ=బాణముల సహస్రముచేత, బిభేద=భేదించెను.

తా. అటుపిమ్మట భయంకరమైన పరాక్రమము గల వీరుడైన ఇంద్రజిత్తు కోపించినవాడై యుద్ధమునందు వేయి బాణములచేత లక్ష్మణుణ్ణి కొట్టెను. 58

మూ. వ్యశీర్యత మహద్దివ్యం కవచం లక్ష్మణస్య తు,
కృతప్రతికృతాన్యోన్యం బభూవతురభిద్రుతౌ. 59

ప్ర. అ. లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, మహత్=గొప్పదైన, దివ్యమ్=

దివ్యమైన, కవచమ్=కవచము, వ్యశీర్యత= భగ్నమైపోయెను. కృతప్రతికృతాన్యోన్యమ్=చేసినదానికి ప్రతిక్రియచేయు పరస్పరము కలుగునట్లుగా, అభిద్రుతౌ= మీదికి వచ్చువారుగా, బభూవతుఃఉండిరి.

తా. లక్ష్మణుని గొప్పదైన, దివ్యమైన కవచము బ్రద్దలై పోయెను. వాళ్ళిద్దరూ ఒకరు చేసినదానికి మరొకరు ప్రతిక్రియ చేయుచు, ఒకరి మీదికి ఒకరు వెళ్ళి పోరాడుచుండిరి. 59

మూ. అభీక్ష్ణం నిఃశ్వసన్తౌ తౌ యుధ్యేతాం తుములం యుధి,
శరసంకృత్తసర్వాఙ్గౌ సర్వతో రుధిరోక్షితౌ. 60

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, శరసంకృత్తసర్వాఙ్గౌ=బాణములచేత ఛేదించబడిన సమస్తదేహము గల, సర్వతఃఅంతటా, రుధిరోక్షితౌ=రక్తముచేత పూయబడిన, తౌ=వారిద్దరూ, అభీక్ష్ణమ్=మిక్కిలి, నిఃశ్వసన్తౌ= నిట్టూర్చుచున్నవారై, తుములమ్=వ్యాకులముగా, యుధ్యేతామ్=యుద్ధముచేసిరి.

తా. వారిద్దరూ మిక్కిలి నిట్టూర్చుచు యుద్ధము చేసిరి. ఆ తుముల యుద్ధములో వారి శరీరములు పూర్తిగా బాణముల దెబ్బలకు తూట్లు పడి అంతటా రక్తము చేత తడిసి ఉండెను. 60

మూ. సుదీర్ఘకాలం తౌ వీరావన్యోన్యం నిశితైఃశరైఃఃశరైఃఃశరైః

ఉష్ణమ్=వేడియైన, రుధిరమ్=రక్తమును, స్రృజన్తౌ=విడచుచు, జలమ్=జలమును విడచుచున్న, ప్రస్రవణావివ=సెలయేళ్ళ వలె (లేదా ప్రస్రవణపర్వతములవలె) ఉండిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల వారిద్దరు ఎవరికి వారు తాము జయించవలె నని ప్రయత్నించుచుండిరి. ఆ విధముగా బాణసముదాయములచేత వ్యాప్తులై, ఛేదించబడిన కవచములు, ధ్వజము గల వారిద్దరూ వేడియైన రక్తమును స్రవించుచు, జలమును స్రవించుచున్న ప్రస్రవణపర్వతములవలె (లేదా సెలయేళ్ల వలె) ఉండిరి. 62

మూ. శరవర్షం తతో ఘోరం ముఞ్చతోర్భీమనిఃస్వనమ్. 63
సాసారయోరివాకాశే నీలయోః కాలమేఘయోః,
తయోరథ మహాన్ కాలో వ్యతీయాద్యుధ్యమానయోః. 64
న చ తౌ యుద్ధవైముఖ్యం శ్రమం చాప్యుపజగ్మతుః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భీమనిఃస్వనమ్=భయంకరమైన ధ్వని గల, ఘోరమ్=ఘోరమైన, శరవర్షమ్=బాణవర్షమును, ముఞ్చతోః=విడచుచున్న, ఆకాశే=ఆకాశమునందు, సాసారయోః=ధారావర్షమును కురియుచున్న, నీలయోః=నల్లని, కాలమేఘయోరివ=ప్రలయకాల మేఘములువలె ఉన్న, యుధ్యమానయోః=యుద్ధము చేయుచున్న, తయోః=వారిద్దరికీ, అథ=పిమ్మట, మహాన్=గొప్ప, కాలః=కాలము, వ్యతీయాత్=గడచిపోయెను. తౌ=వారు, యుద్ధవైముఖ్యమ్=యుద్ధమునందు విముఖత్వమును గాని,శ్రమం చాపి=అలసటనుగాని, న ఉపజగ్మతుః=పొందలేదు.

తా. అప్పుడు భయంకరమైన ధ్వని గల ఘోరమైన బాణవర్షమును విడచుచు, ధారావర్షమును కురియుచున్న ఆకాశమునందున్న నల్లని ప్రలయ కాలమేఘములవలె ఉన్న వారు ఆ విధముగా యుద్ధము చేయుచుండగా చాల సమయము గడచిపోయెను. కాని వాళ్ళిద్దరూ కూడ యుద్ధమునందు వైముఖ్యమును గాని, అలసటను గాని పొందలేదు. 63, 64

మూ. అస్త్రాణ్యస్త్రవిదాం శ్రేష్ఠౌ దర్శయన్తౌ పునఃపునః, 65
శరానుచ్చావచాకారానన్తరిక్షే బబన్ధతుః.

ప్ర. అ. అస్త్రవిదామ్=అస్త్రవేత్తలలో, శ్రేష్ఠౌ=శ్రేష్ఠులైన వారిద్దరూ, పునఃపునఃమాటిమాటికి, అస్త్రాణి=అస్త్రములను, దర్శయన్తౌ=చూపుచున్నవారై, అన్తరిక్షే=ఆకాశమునందు, ఉచ్చావచాన్=అనేకభేదములు గల, శరాన్=బాణములను, బబన్ధతుఃకట్టిరి.

తా. అస్త్రవేత్తలలో శ్రేష్ఠులైన వారిద్దరూ మాటిమాటికి అస్త్రములను

ప్రయోగించుచు, ఆకాశముమీద అనేక ఆకారములు గల బాణములను పంజరము వలె అల్లిరి. 65

మూ. వ్యపేతదోషమస్యన్తౌ లఘు చిత్రం చ సుష్ఠు చ, 66
ఉభౌ తు తుములం ఘోరం చక్రతుర్నరరాక్షసౌ.

ప్ర. అ. నరరాక్షసౌ=ఆ నరరాక్షసులు, ఉభౌ=ఇద్దరూ, వ్యపేతదోషమ్=దోషములు లేకుండగా, లఘు= తేలికగాను, చిత్రం చ=చిత్రముగాను, సుష్ఠు చ=బాగుగాను, అస్యన్తౌ=(బాణములు) చిమ్ముచున్నవారై, తుములమ్=వ్యాకులముగాను, ఘోరమ్=ఘోరముగాను, చక్రతుః=యుద్ధము చేసిరి.

తా. ఆ లక్ష్మణేంద్రజిత్తు లిద్దరు పొరపాటు పడకుండగా, తేలికగా, చిత్రముగా, బాగుగా బాణములను ప్రయోగించుచు వ్యాకులముగాను, ఘోరముగాను యుద్ధము చేసిరి. 66

మూ. తయోః పృథక్ పృథగ్భీమః శుశ్రువే తుములః స్వనః, 67
స కమ్పం జనయామాస నిర్ఘాత ఇవ దారుణః.

ప్ర. అ. తయోః=వారిద్దరియొక్క, భీమః=భయంకరము, తుములః=వ్యాకులము అయిన, స్వనః=ధ్వని, పృథక్ పృథక్=వేరువేరుగా, శుశ్రువే=వినబడెను. సః=ఆ ధ్వని, దారుణః=భయంకరమైన, నిర్ఘాతః ఇవ=ఉరుము వలె, కమ్పమ్=కంపమును, జనయామాస=పుట్టించెను.

తా. ఆ ఇద్దరివల్ల జనించిన వ్యాకులమైన ధ్వని వేరు వేరుగా వినబడెను. అది దారుణమైన ఉరుము వలె కంపమును పుట్టించెను. 67

మూ. తయోః స భ్రాజతే శబ్దస్తథా సమరయత్తయోః, 68
సుఘోరయోర్నిఃస్వనతోర్గగనే మేఘయోరివ.

ప్ర. అ. తథా=ఆ విధముగా, సమరయత్తయోః=యుద్ధమునందు ఆసక్తులైన, తయోః=వారియొక్క, సః శబ్దః= ఆ శబ్దము, గగనే=ఆకాశమునందు, నిఃస్వనతోః=ధ్వనిచేయుచున్న, సుఘోరయోః=చాల ఘోరమైన, మేఘయోరివ=మేఘముల ధ్వని వలె, భ్రాజతే=ప్రకాశించెను.

తా. యుద్ధమునందు ఆసక్తులైన వారి ఇద్దని ధ్వని, ఆకాశమునందు ఉరుముచున్న, చాల భయంకరములైన మేఘముల ధ్వని వలె ఉండెను. 68

మూ. సువర్ణపుఙ్ఖైర్నారాచైర్బలవన్తౌ కృతవ్రణౌ, 69
ప్రసుస్రువాతే రుధిరం కీర్తిమన్తౌ జయే ధృతౌ.

ప్ర. అ. జయే=జయమునందు, ధృతౌ=నిశ్చయము కలవారు, కీర్తిమన్తౌ=కీ

ర్తిగలవారు, సువర్ణపుఙ్ఖైఃబంగారు పొన్నులు గల, నారాచైఃనారాచబాణములచేత, కృతవ్రణౌ=చేయబడిన గాయములు గలవారు, బలవన్తౌ= బలవంతులూ అయిన ఆ ఇద్దరూ, రుధిరమ్=రక్తమును, ప్రసుస్రువాతే=స్రవించిరి.

తా. కీర్తిమంతులు, జయము సంపాదింపవలె నను పట్టుదల గలవారు, మహాబలవంతులు అయిన వారిద్దరూ బంగారుపొన్నులు గల నారాచములచేత గాయములు ఏర్పడగా రక్తమును స్రవించిరి. 69

మూ. తే గాత్రయోర్నిపతితా రుక్మపుఙ్ఖాః శరా యుధి, 70
అస్పగ్ధిగ్ధా వినిష్పేతుర్వివిశుర్ధరణీతలమ్.

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, గాత్రయోఃదేహములమీద, పతితాఃపడిన, రుక్మపుఙ్ఖాఃబంగారు పొన్నులు గల, తే శరాఃఆ బాణములు, అస్పగ్ధిగ్ధాఃరక్తముచేత పూయబడినవై,వినిష్పేతుఃబైటకువచ్చినవి. ధరణీతలమ్= భూమిని, వివిశుఃప్రవేశించినవి.

తా. యుద్ధమునందు వారి దేహములమీద పడిన, బంగారు పొన్నులు గల ఆ బాణములు రక్తముచేత పూయబడినవై బైటకు వచ్చి నేలలో ప్రవేశించినవి. 70

మూ. అన్యే సునిశితైఃశస్త్రైరాకాశే సంజఘట్టిరే, 71
బభఞ్జుశ్చిచ్ఛిదుశ్చైవ తయోర్బాణాఃసహస్రశః.

ప్ర. అ. తయోఃవారియొక్క, అన్యే బాణాఃమరి కొన్ని బాణములు, సునిశితైఃచాలా వాడియైన, శస్త్రైఃఆయుధములతో, ఆకాశేఆకాశము నందు, సంజఘట్టిరేడీకొనెను. సహస్రశఃవేలకొలది, బభఞ్జుఃవిరిచివేసినవి, చిచ్ఛిదుశ్చఛేదించినవి.

తా. వారిద్దరు ప్రయోగించిన కొన్ని బాణములు ఆకాశమునందు వాడియైన ఆయుధములతో డీకొని వాటిని వేలకొలది ముక్కలుగా విరచివేసెను.

మూ. స బభూవ రణే ఘోరస్తయోర్బాణమయశ్చయఃః, 72
అగ్నిభ్యామివ దీప్తాభ్యాం సత్రే కుశమయశ్చయఃః.

ప్ర. అ. రణేయుద్ధమునందు, తయోఃవారియొక్క, ఘోరఃభయంకర మైన, బాణమయఃబాణవికారమైన, చయఃసముదాయము, సత్రేయజ్ఞమునందు, దీప్తాభ్యామ్=మండుచున్న, అగ్నిభ్యామ్=అగ్నులవలన, కుశమయఃదర్భలవికారమైన, చయఃఇవసముదాయమువలె, బభూవ=ఆయెను.

తా. యుద్ధమునందు ప్రోగుపడిన వారి బాణముల సముదాయము

యజ్ఞమునందు రెండు అగ్నులవలన ఏర్పడిన కుశసముదాయము వలె ఉండెను. (యజ్ఞములో అగ్నుల ప్రక్క దర్భలు ప్రోగులుగా పడి ఉన్నట్లు వారి బాణములు ప్రోగులుగా పడియుండె నని భావము). 72

మూ. తయోః కృతవ్రణౌ దేహౌ శుశుభాతే మహాత్మనోః 73
సుపుష్పావివ నిష్పత్రౌ వనే కింశుకశాల్మలీ.

ప్ర. అ. తయోః మహాత్మనోఃఆ మహాత్ములయొక్క, కృతవ్రణౌ=చేయబడిన గాయములు గల, దేహౌ=దేహములు, వనే=వనమునందు, సుపుష్పౌ=మంచి పుష్పములు గల, నిష్పత్రౌ=ఆకులు లేని, కింశుకశాల్మలీ ఇవ=కింశుక శాల్మలీవృక్షములవలె, శుశుభాతే=ప్రకాశించినవి.

తా. గాయములతో ఆ మహాత్ముల దేహములు బాగా పుష్పించి, ఆకులు లేని మోదుగచెట్టు, బూరుగచెట్టు వలె ప్రకాశించెను. 73

మూ. చక్రతుస్తుములం ఘోరం సంనిపాతం ముహుర్ముహుః, 74
ఇన్ద్రజిల్లక్ష్మణశ్చైవ పరస్పరజయైషిణౌ.

ప్ర. అ. ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, లక్ష్మణశ్చైవ=లక్ష్మణుడూ, పరస్పరజయైషిణౌ=ఒండొరుల జయమును కోరుచున్నవారై, ముహుర్ముహుఃమాటిమాటికి, తుములమ్=వ్యాకులమైన, ఘోరమ్=భయంకరమైన, సంనిపాతమ్=యుద్ధమును, చక్రతుఃచేసిరి.

తా. ఇంద్రజిత్తు, లక్ష్మణుడూ కూడ ఒకరినొకరు జయించవలె ననుకోరికతో మాటిమాటికి వ్యాకులమైన, భయంకరమైన యుద్ధము చేసిరి. 74

మూ. లక్ష్మణో రావణిం యుద్ధే రావణిశ్చాపి లక్ష్మణమ్, 75
అన్యోన్యం తావభిఘ్నన్తౌ న శ్రమం ప్రతిపద్యతామ్.

ప్ర. అ. యుద్ధేయుద్ధమునందు, లక్ష్మణఃలక్ష్మణుడు, రావణిమ్=ఇంద్రజిత్తును, రావణిశ్చాపి=ఇంద్రజిత్తు, లక్ష్మణం చాపి=లక్ష్మణునీ, తౌ=వారు, అన్యోన్యమ్=పరస్పరము, అభిఘ్నన్తౌ=కొట్టుచున్నవారై, శ్రమమ్=అలసటను, న ప్రతిపద్యతామ్=పొందలేదు.

తా. యుద్ధమునందు లక్ష్మణుడు ఇంద్రజిత్తును, ఇంద్రజిత్తు లక్ష్మణునీ, ఈ విధముగా ఇద్దరూ పరస్పరమూ కొట్టుకొనుచు, అలసట చెందలేదు. 75

మూ. బాణజాలైః శరీరస్థైరవగాఢైస్తరస్వినౌ, 76
శుశుభాతే మహావీర్యౌ ప్రరూఢావివ పర్వతౌ.

ప్ర. అ. మహావీర్యౌ=గొప్ప పరాక్రమము గల, తరస్వినౌ=వేగవంతులైన వారిద్దరూ, అవగాఢైఃలోతుగా దిగిన, శరీరస్థైఃశరీరములందున్న, బాణజాలైఃబాణసముదాయములచేత, ప్రరూఢౌ=మొక్కలు మొలిచిన, పర్వతౌ ఇవ=పర్వతములు వలె, శుశుభాతే=ప్రకాశించిరి.

తా. గొప్ప పరాక్రమము, వేగము గల ఆ లక్ష్మణేంద్రజిత్తులు దేహములలో లోతుగా దిగి నిలచి ఉన్న బాణములతో మొక్కలు మొలచిన పర్వతముల వలె ప్రకాశించిరి. 76

మూ. తతో రుధిరసిక్తాని సంవృతాని శరైర్భృశమ్, 77
బభ్రాజుః సర్వగాత్రాణి జ్వలన్త ఇవ పావకాః.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, రుధిరసిక్తాని=రక్తముచేత తడపబడినవి, శరైఃబాణములచేత, సంవృతాని= కప్పబడినవి అయిన, సర్వగాత్రాణి=అన్ని అవయవములు, జ్వలన్తఃమండుచున్న, పావకాఃఇవ=అగ్నులు వలె, భృశమ్=మిక్కిలి, బభ్రాజుఃప్రకాశించినవి.

తా. అప్పుడు రక్తముచేత తడిసి, బాణములచేత కప్పబడిన వారి అన్ని అవయవములు మండుచున్న అగ్నుల వలె ప్రకాశించినవి. 77

మూ. తయోరథ మహాన్ కాలో వ్యతీయాద్యుధ్యమానయోఃః, 78
న చ తౌ యుద్ధవైముఖ్యం శ్రమం చాప్యభిజగ్మతుఃః.

ప్ర. అ. తా. 64వ శ్లోకము చూడుడు. 78

మూ. అథ సమరపరిశ్రమం నిహన్తుం
సమరముఖేష్వజితస్య లక్ష్మణస్య,
ప్రియహితముపపాదయన్మహాత్మా
సమరముపేత్య విభీషణోఽవతస్థే. 79

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే అష్టాశీతితమఃసర్గఃః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాత్మా=మహాత్ముడైన, విభీషణఃవిభీషణుడు, సమరముఖేషు=యుద్ధాగ్రస్థానములయందు, అజితస్య=జయించబడని, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, సమరపరిశ్రమమ్=యుద్ధపరిశ్రమను, నిహన్తుమ్=తొలగించుటకు, ప్రియహితమ్=ప్రియమును, హితమును, ఉపపాదయన్=కల్పించుచు,

సమరమ్=యుద్ధమును, ఉపేత్య=పొంది, అవతస్థే=నిలచెను.

తా. అప్పుడు మహాత్ముడైన విభీషణుడు, యుద్ధరంగమునందు పరాజయము ఎరుగని లక్ష్మణుని యుద్ధపరిశ్రమను తొలగించుటకై, ఆతనికి ప్రియమును, హితమును చేకూర్చుచు, యుద్ధరంగమును చేరి ఉండెను. 79

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదిఎనిమిదవ సర్గ సమాప్తము.

# అథ ఏకోననవతితమః సర్గః

*[విభీషణుడు రాక్షసులను వధించుచు వానరనాయకులను ప్రోత్సహించుట ఇంద్రజిత్తు సారథిని లక్ష్మణుడు చంపివేయుట. వానరులు రథాశ్వములను చంపివేయుట.]*

మూ. యుధ్యమానౌ తతో దృష్ట్వా ప్రసక్తౌ నరరాక్షసౌ,
ప్రభిన్నావివ మాతఙ్గౌ పరస్పరజయైషిణౌ. 1
తయోర్యుద్ధం ద్రష్టుకామో వరచాపధరో బలీ,
శూరః స రావణభ్రాతా తస్థౌ సంగ్రామమూర్ధని. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వరచాపధరః=శ్రేష్ఠమైన ధనస్సును ధరించిన, బలీ=బలవంతుడూ, శూరః=శూరుడూ ఐన, సః రావణభ్రాతా=ఆ విభీషణుడు, ప్రసక్తౌ=ఏకాగ్రచిత్తులూ, యుధ్యమానౌ=యుద్ధముచేయుచున్నవారూ, ప్రభిన్నౌ=మదము స్రవించుచున్న, మాతఙ్గౌ ఇవ=ఏనుగుల వలె, పరస్పరజయైషిణౌ=పరస్పరమూ జయమును కోరుచున్న, నరరాక్షసౌ=ఆ నరరాక్షసులను, దృష్ట్వా=చూచి, తయోః=వారియొక్క, యుద్ధమ్=యుద్ధమును, ద్రష్టుకామః=చూడకోరిక గలవాడై, సంగ్రామమూర్ధని=యుద్ధరంగముయొక్క అగ్రభాగమునందు, తస్థౌ=నిలబడెను.

తా. ఏకాగ్రచిత్తులైన ఆ లక్ష్మణఇంద్రజిత్తులు మదించిన ఏనుగులు వలె ఒకరిపై ఒకరు జయమును కోరుచు యుద్ధము చేయుచుండగా చూచి శ్రేష్ఠమైన ధనస్సును ధరించిన బలవంతుడూ, శూరుడూ ఐన విభీషణుడు ఆ యుద్ధమును ఇంకనూ చూడవలెనను కోరికతో రణరంగాగ్రభాగమున నిలబడెను.

మూ. తతో విస్ఫారయామాస మహద్ధనురవస్థితః,
ఉత్ససర్జ చ తీక్ష్ణాగ్రాన్ రాక్షసేషు మహాశరాన్. 3

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అవస్థితః=నిలచినవాడై, మహత్=గొప్పదైన, ధనుః=ధనస్సును, విస్ఫారయామాస=చరచెను. రాక్షసేషు=రాక్షసులయందు, తీక్ష్ణాగ్రాన్=వాడియైన అగ్రభాగములు కల, మహాశరాన్=గొప్ప బాణములను, ఉత్ససర్జ చ=విడచెను కూడ.

తా. అతడట్లు నిలిచి గొప్ప ధనుస్సును చరచి, వాడియైన కొనలు

గల శ్రేష్ఠములైన బాణములను రాక్షసులపై ప్రయోగించెను. 3

మూ. తే శరాః శిఖిసంస్పర్శా నిపతన్తస్సమాహితాః,
రాక్షసాన్ దారయామాసుర్వజ్రా ఇవ మహాగిరీన్. 4

ప్ర. అ. సమాహితాః=కలసినవై, నిపతన్తః=పడుచున్న, శిఖిసంస్పర్శాః=అగ్నిస్పర్శ వంటి స్పర్శ గల, తే=శరాః=ఆ బాణములు, వజ్రాః=వజ్రములు, మహాగిరీన్ ఇవ=మహాపర్వతములను వలె, రాక్షసాన్=రాక్షసులను, దారయామాసుః=చీల్చివేసినవి.

తా. కలిసి పడుచున్న అగ్నిస్పర్శవంటి స్పర్శ గల ఆ బాణములు వజ్రములు మహాపర్వతములను చీల్చినట్లు రాక్షసులను చీల్చి వేసినవి. 4

మూ. విభీషణస్యానుచరాస్తేపి శూలాసిపట్టిశైః,
చిచ్ఛిదుః సమరే వీరాన్ రాక్షసాన్ రాక్షసోత్తమాః. 5

ప్ర. అ. విభీషణస్య=విభీషణునియొక్క, అనుచరాః=అనుచరులైన, తే=ఆ, రాక్షసోత్తమాః అపి=రాక్షసశ్రేష్ఠులు కూడా, సమరే=యుద్ధమునందు, వీరాన్=వీరులైన, రాక్షసాన్=రాక్షసులను, శూలాసిపట్టిశైః=శూలములచేత, ఖడ్గములచేత, పట్టిశములచేత, చిచ్ఛిదుః=ఛేదించిరి.

తా. విభీషణుని అనుచరులైన ఆ రాక్షసశ్రేష్ఠులు కూడా యుద్ధమునందు శూలములచేత, ఖడ్గములచేత, పట్టిశములచేత వీరులైన రాక్షసులను ఛేదించిరి.5

మూ. రాక్షసైస్తైః పరివృతః స తదా తు విభీషణః,
బభౌ మధ్యే ప్రధృష్టానామ్ కలభానామివ ద్విపః. 6

ప్ర. అ. తదా=అప్పుడు, తైః=ఆ, రాక్షసైః=రాక్షసులతో, పరివృతః=కూడిన, సః విభీషణః=ఆ విభీషణుడు, ప్రధృష్టానామ్=ధైర్యముతో నున్న, కలభానామ్=ఏనుగు గున్నలయొక్క, మధ్యే=మధ్యయందు, ద్విపః ఇవ=ఏనుగు వలె, బభౌ=ప్రకాశించెను.

తా. అప్పుడు తన అమాత్యులైన ఆ రాక్షసులతో కూడిన విభీషణుడు ధైర్యము గల ఏనుగు గున్నల మధ్య నున్న ఏనుగు వలె ప్రకాశించెను. 6

మూ. తతస్సంచోదమానో వై హరీన్ రక్షోవధప్రియాన్,
ఉవాచ వచనం కాలే కాలజ్ఞో రక్షసాం వరః. 7

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కాలజ్ఞః=తగిన కాలము నెరిగిన, రక్షసాం వరః=రాక్షసులలో శ్రేష్ఠుడైన విభీషణుడు, కాలే=ఆ సమయమునందు,

రక్షోవధప్రియాన్=రాక్షసులను చంపుట ప్రియముగా గల, హరీన్=వానరులను, సంచోదమానః=ప్రేరేపించుచూ, వచనమ్=వచనమును, ఉవాచ వై=పలికెను.

తా. అప్పుడు తగిన కాలము నెరిగిన రాక్షసశ్రేష్ఠుడైన విభీషణుడు అది తగిన సమయమని గుర్తించి రాక్షసులను చంపుట యందు ఆసక్తి కల ఆ వానరులను ప్రోత్సహించుచూ ఇట్లు పలికెను. 7

మూ. ఏకోఽయం రాక్షసేన్ద్రస్య పరాయణమవస్థితః,
ఏతచ్ఛేషం బలం తస్య కిం తిష్ఠత హరీశ్వరాః. 8

ప్ర. అ. హరీశ్వరాః=వానరనాయకులారా ! అయమ్=ఇతడు, ఏకః=ఒక్కడే, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, పరాయణమ్=గతిగా, అవస్థితః=ఉన్నాడు. తస్య=వానియొక్క, బలమ్=బలము, ఏతచ్ఛేషమ్=ఇతడే శేషముగా కలది. కిమ్=ఎందువలన, తిష్ఠత=నిలబడెదరు?

తా. ఓ ! వానరనాయకులారా ! ఇక రావణునకు ఇతడొక్కడే గతి. ఆతని బలములో మిగిలినది ఇతడే. ఎందుకు ఊరక నిలబడెదరు? 8

మూ. అస్మింశ్చ నిహతే పాపే రాక్షసే రణమూర్ధని,
రావణం వర్జయిత్వా తు శేషమస్య బలం హతమ్. 9

ప్ర. అ. రణమూర్ధని=రణాగ్రమునందు, పాపే=పాపాత్ముడైన, అస్మిన్=ఈ, రాక్షసే=రాక్షసుడు, నిహతే=చంపబడినవాడగుచుండగా, రావణమ్=రావణుణ్ణి, వర్జయిత్వా=విడచి, అస్య=వీనియొక్క, శేషమ్=మిగిలిన, బలమ్=సైన్యము, హతమ్=చంపబడినది.

తా. ఈ రణాగ్రమునందు పాపాత్ముడైన ఈ రాక్షసుణ్ణి చంపివేసినచో రావణుడు తప్ప మిగిలిన సైన్య మంతా చంపబడినట్లే. 9

మూ. ప్రహస్తో నిహతో వీరో నికుమ్భశ్చ మహాబలః,
కుమ్భకర్ణశ్చ కుమ్భశ్చ ధూమ్రాక్షశ్చ నిశాచరః. 10
జమ్బుమాలీ మహామాలీ తీక్ష్ణవేగోఽశనిప్రభః, 11
సుప్తఘ్నో యజ్ఞకోపశ్చ వజ్రదంష్ట్రశ్చ రాక్షసః.
సంహ్రాదీ వికటోఽరిఘ్నస్తపనో మంద ఏవ చ, 12
ప్రఘూసః ప్రఘుసశ్చైవ ప్రజఙ్ఘో జఙ్ఘ ఏవ చ.
అగ్నికేతుశ్చ దుర్ధర్షో రశ్మికేతుశ్చ వీర్యవాన్, 13
విద్యుజ్జిహ్వో ద్విజిహ్వశ్చ సూర్యశత్రుశ్చ రాక్షసః.

అకమ్పనః సుపార్శ్వశ్చ చక్రమాలీ చ రాక్షసః,
కమ్పనః సత్త్వవన్తౌ తౌ దేవాన్తకనరాన్తకౌ. 14

ప్ర. అ. ప్రహస్తః=ప్రహస్తుడు, నిహతః=చంపబడినాడు. వీరః=వీరుడైన, నికుమ్భశ్చ=నికుంభుడూ, మహాబలః=గొప్ప బలము కల, కుమ్భకర్ణశ్చ=కుంభకర్ణుడూ, కుమ్భశ్చ=కుంభుడూ, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడను, నిశాచరః=రాక్షసుడూ, జమ్బుమాలీ=జంబుమాలి, మహామాలీ=మహామాలి, తీక్ష్ణవేగః=తీక్ష్ణమైన వేగము గల, అశనిప్రభః=అశనిప్రభుడూ, సుప్తఘ్నః=సుప్తఘ్నుడు యజ్ఞకోపశ్చ=యజ్ఞకోపుడూ, వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడను రాక్షసః=రాక్షసుడూ, సంహ్రాదీ=సంహ్రాదీ, అరిఘ్నః=శత్రువులను సంహరించు, వికటః=వికటుడూ, తపనః=తపనుడూ, మన్దః ఏవ చ=మందుడూ, ప్రఘూసః=ప్రఘూసుడూ, ప్రఘుసశ్చైవ=ప్రఘుసుడూ, ప్రజఙ్ఘః=ప్రజంఘుడూ, జఙ్ఘః ఏవ చ=జంఘుడూ, దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, అగ్నికేతుశ్చ=అగ్నికేతువూ, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రశ్మికేతుశ్చ=రశ్మికేతువూ, విద్యుజ్జిహ్వః=విద్యుజ్జిహ్వుడూ, ద్విజిహ్వః=ద్విజిహ్వుడు, సూర్యశత్రుః=సూర్యశత్రువను, రాక్షసశ్చ=రాక్షసుడూ, అకమ్పనః=అకంపనుడూ, సుపార్శ్వశ్చ=సుపార్శ్వుడూ, చక్రమాలీ=చక్రమాలి అను, రాక్షసశ్చ=రాక్షసుడూ, కమ్పనః=కంపనుడూ, సత్త్వవన్తౌ=బలము గల, దేవాన్తకనరాన్తకౌ=దేవాంతక నరాంతకులూ (నిహతాః=చంపబడినారు.)

తా. ప్రహస్తుడూ, వీరుడైన నికుంభుడూ, మహాబలశాలియైన కుంభకర్ణుడూ, కుంభుడూ, ధూమ్రాక్షుడూ, జంబుమాలి, మహామాలి, తీవ్రమైన వేగము కల అశనిప్రభుడూ, సుప్తఘ్నుడూ, యజ్ఞకోపుడూ, వజ్రదంష్ట్రుడూ, సంహాది, శత్రుసంహారకుడైన వికటుడూ, తపనుడూ, మందుడూ, ప్రఘూస-ప్రఘుస-ప్రజంఘు-జంఘులూ, ఎదిరింప శక్యము కాని అగ్నికేతువూ, పరాక్రమవంతుడైన రశ్మికేతువూ, విద్యుజ్జిహ్వ-ద్విజిహ్వ-సూర్యశత్రు-అకంపన- సుపార్శ్వ-చక్రమాలి-కంపనులూ, బలశాలులైన దేవాంతక-నరాంతకులూ చంపబడినారు. 10-14

మూ. ఏతాన్నిహత్వాతిబలాన్ బహూన్ రాక్షససత్తమాన్,
బాహుభ్యాం సాగరం తీర్త్వా లఙ్ఘ్యతాం గోష్పదం లఘు. 15

ప్ర. అ. అతిబలాన్=మిక్కిలి బలము గల, ఏతాన్=ఈ, బహూన్=అనేకులైన, రాక్షససత్తమాన్=రాక్షసశ్రేష్ఠులను, నిహత్య=చంపి, బాహుభ్యామ్=బాహువులచేత, సాగరమ్=సముద్రమును, తీర్త్వా=దాటి,లఘు=చిన్నదైన, గోష్పదమ్=గోష్పదము (ఎద్దు అడుగు వేయగా ఏర్పడిన గుంట), లఙ్ఘ్యతామ్=దాటబడుగాక.

తా. మీరు గొప్ప బలము గల ఇంతమంది రాక్షసవీరులను చంపివేసినారు. బాహువులతో సముద్రము దాటినారు. ఇంక మిగిలిన ఈ

చిన్న గోష్పదమును దాటి వేయుడు. 15

మూ. ఏతావదేవ శేషం వో జేతవ్యమిహ వానరాః,
హతాస్సర్వే సమాగమ్య రాక్షసా బలదర్పితాః. 16

ప్ర. అ. వానరాః=వానరులారా ! వః=మీకు, ఇహ=ఇక్కడ, జేతవ్యమ్=జయించదగినది, ఏతావదేవ=ఇంతమాత్రమే, శేషమ్=మిగిలినది. బలదర్పితాః=బలముచేత గర్వించిన, సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, సమాగమ్య=వచ్చి, హతాః=చంపబడినారు.

తా. ఓ ! వానరులారా ! మీకు ఇక్కడ జయించవలసినది ఇంతమాత్రమే మిగిలినది. బలము చేత గర్వించి వచ్చిన రాక్షసుల నందరినీ చంపివేసినారు. 16

మూ. అయుక్తం నిధనం కర్తుం పుత్రస్య జనితుర్మమ,
ఘృణామపాస్య రామార్థే నిహన్యాం భ్రాతురాత్మజమ్. 17

ప్ర. అ. జనితుః=తండ్రినైన, మమ=నాకు, పుత్రస్య=పుత్రునియొక్క, నిధనమ్=వధను, కర్తుమ్=చేయుటకొరకు, అయుక్తమ్=యుక్తముకాదు. రామార్థే=రామునికొరకై, ఘృణామ్=జాలిని, అపాస్య=విడచి, భ్రాతుః=సోదరునియొక్క, ఆత్మజమ్=కుమారుణ్ణి, నిహన్యామ్=చంపెదను.

తా. తండ్రినైన నేను పుత్రుణ్ణి చంపుట యుక్తము కాదు. అయిననూ, జాలి విడచి రాముని నిమిత్తమై నా సోదరుని కుమారుణ్ణి చంపెదను. 17

మూ. హన్తుకామస్య మే బాష్పం చక్షుశ్చైవ నిరుధ్యతి,
తమేవైష మహాబాహుర్లక్ష్మణః శమయిష్యతి. 18
వానరా ఘ్నత సంభూయ భృత్యానస్య సమీపగాన్.

ప్ర. అ. హన్తుకామస్య=చంపుటకు ఇచ్ఛ గల, మే=నాయొక్క, చక్షుః=నేత్రమును, బాష్పమ్=కన్నీరు, నిరుధ్యతి=అడ్డుకొనుచున్నది. మహాబాహుః=గొప్ప బాహువులు గల, ఏషః=ఈ, లక్ష్మణః ఏవ=లక్ష్మణుడే, తమ్=వానిని, శమయిష్యతి=శాంతింపజేయగలడు. వానరాః=ఓ ! వానరులారా ! సంభూయ=కలిసి, అస్య=వీనియొక్క, సమీపగాన్=సమీపమునందున్న, భృత్యాన్=భృత్యులను, ఘ్నత=చంపుడు.

తా. నేను ఇతనిని చంపవలెనని అనుకొనుచున్నను, నా నేత్రమును కన్నీరు కప్పివేయుచున్నది. వీనిని మహాబాహువైన లక్ష్మణుడే శాంతింపచేయగలడు. వానరులారా ! మీరందరూ కలిసి ఈతని సమీపమునందున్న అనుచరులను

చంపివేయుడు. 18

మూ. ఇతి తేనాతియశసా రాక్షసేనాభిచోదితాః, 19
వానరేన్ద్రా జహృషిరే లాఙ్గూలాని చ వివ్యధుః.

ప్ర. అ. ఇతి=ఈ విధముగా, అతియశసా=గొప్ప కీర్తి కల, తేన=ఆ, రాక్షసేన=రాక్షసునిచేత, అభిచోదితాః=ప్రేరేపింపబడిన, వానరేన్ద్రాః=వానరనాయకులు, జహృషిరే=సంతోషించిరి. లాఙ్గూలాని=తోకలను, వివ్యధుః చ=గట్టిగా కదల్చిరి.

తా. గొప్ప కీర్తి కల ఆ విభీషణు డిట్లు ప్రేరేపించగా వానరులు సంతోషించుచూ తోకలు గట్టిగా విదిపిరి. 19

మూ. తతస్తు కపిశార్దూలాః క్ష్వేడన్తశ్చ పునః పునః, 20
ముముచుర్వివిధాన్ నాదాన్ మేఘాన్ దృష్ట్వేవ బర్హిణః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కపిశార్దూలాః=వానరశ్రేష్ఠులు, పునః పునః=మాటి మాటికి, క్ష్వేడన్తః=ధ్వనిచేయుచు, మేఘాన్=మేఘములను, దృష్ట్వా=చూచి, బర్హిణః ఇవ=నెమళ్ళు వలె, వివిధాన్=అనేకవిధములైన, నాదాన్=ధ్వనులను, ముముచుః=విడచిరి.

తా. పిమ్మట ఆ వానరశ్రేష్ఠులు మాటిమాటికి సింహనాదములు చేయుచు, మేఘములను చూచిన నెమళ్ళవలె అనేకవిధములైన ధ్వనులను చేసిరి. 20

మూ. జామ్బవానపి తైః సర్వైః సయూథ్యైరభిసంవృతః, 21
తే౽శ్మభిస్తాడయామాసుర్నఖైర్దన్తైశ్చ రాక్షసాన్.

ప్ర. అ. సర్వైః=సమస్తమైన, తైః=ఆ, సయూథ్యైః=సమానయూథమునకు చెందినవారితో, అభిసంవృతః=కూడిన, జామ్బవానపి=జాంబవంతుడూ, తే=ఆ వానరులూ, రాక్షసాన్=రాక్షసులను, అశ్మభిః=రాళ్లతోనూ, నఖైః=గోళ్లతోనూ, దన్తైశ్చ=దంతములతోనూ, తాడయామాసుః=కొట్టిరి.

తా. తన సైన్యమునకు చెందిన అందరితోనూ కూడిన జాంబవంతుడూ, ఆ వానరులూ రాక్షసులను శిలలతోనూ, గోళ్లతోనూ, దంతములతోనూ పీడించిరి.

మూ. నిఘ్నన్తమృక్షాధిపతిం రాక్షసాస్తే మహాబలాః, 22
పరివవ్రుర్భయం త్యక్త్వా తమనేకవిధాయుధాః.

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలముకల, తే రాక్షసాః=ఆ రాక్షసులు, అనేకవిధాయుధాః=అనేకవిధములైన ఆయుధములు కలవారై, నిఘ్నన్తమ్=తమను

కొట్టుచున్న, తం ఋక్షాధిపతిమ్=ఆ జాంబవంతుణ్ణి, భయమ్=భయమును, త్యక్త్వా=విడచి, పరివవ్రుఃచుట్టుముట్టిరి.

తా. గొప్ప బలము కల ఆ రాక్షసులు భయము విడచి, అనేక విధములైన ఆయుధములు ధరించి, తమను కొట్టుచున్న ఆ జాంబవంతుని చుట్టుముట్టిరి. 22

మూ. శరైః పరశుభిస్తీక్ష్ణైః పట్టిశైర్యష్టితోమరైః, 23
జాంబవన్తం మృధే జఘ్నుర్నిఘ్నన్తం రాక్షసీం చమూమ్.

ప్ర. అ. మృధే=యుద్ధమునందు, రాక్షసీమ్=రాక్షసుల సంబంధమైన, చమూమ్=సేనను, నిఘ్నన్తమ్=చంపుచున్న, జాంబవన్తమ్=జాంబవంతుణ్ణి, శరైఃబాణములచేత, తీక్ష్ణైఃతీక్ష్ణములయిన, పరశుభిఃగండ్రగొడ్డళ్లచేత, పట్టిశైఃపట్టిశములచేత, యష్టితోమరైఃకర్రలచేతా, తోమరములచేతా, జఘ్నుఃకొట్టిరి.

తా. యుద్ధమునందు రాక్షససేనను చంపుచున్న ఆ జాంబవంతుణ్ణి బాణములతోను, వాడియైన గండ్రగొడ్డళ్లతోను, పట్టిశములతోనూ, కర్రలతోనూ, తోమరములతోనూ కొట్టిరి. 23

మూ. స సంప్రహారస్తుములఃసంజజ్ఞే కపిరక్షసామ్, 24
దేవాసురాణాం క్రుద్ధానాం యథా భీమో మహాస్వనఃఃః

చక్రే=చేసెను.

తా. ధైర్యవంతుడైన ఆ హనుమంతుడు కూడా కోపించి, లక్ష్మణుణ్ణి తన వీపునుండి క్రిందకు దింపి, పర్వతమునుండి పెద్ద శిలను పెకలించి, వేలకొలది రాక్షసుల సంహారము చేసెను. 25, 26,

మూ. స దత్త్వా తుములం యుద్ధం పితృవ్యస్యేన్ద్రజిత్ బలీ,
లక్ష్మణం పరవీరఘ్నః పునరేవాభ్యధావత. 27

ప్ర. అ. బలీ=బలవంతుడు, పరవీరఘ్నః=శత్రువీరులను చంపువాడు అయిన, సః ఇన్ద్రజిత్=ఆ ఇంద్రజిత్తు, పితృవ్యస్య=పినతండ్రికి, తుములమ్=వ్యాకులమైన, యుద్ధమ్=యుద్ధమును, దత్త్వా=ఇచ్చి, పునరేవ=మరల, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, అభ్యధావత్=ఎదురుగా పరుగెత్తెను.

తా. బలవంతుడూ, శత్రువీరులను సంహరించువాడు అయిన ఇంద్రజిత్తు పినతండ్రితో వ్యాకులమైన యుద్ధముచేసి మరల లక్ష్మణుని మీదికి శీఘ్రముగా వెళ్లెను. 27

మూ. తౌ ప్రయుద్ధౌ తదా వీరౌ మృధే లక్ష్మణరాక్షసౌ,
శరౌఘానభివర్షన్తౌ జఘ్నతుస్తౌ పరస్పరమ్. 28

ప్ర. అ. మృధే=యుద్ధమునందు, ప్రయుద్ధౌ=అధికమైన యుద్ధము గల, తౌ=ఆ, వీరౌ=వీరులైన, లక్ష్మణరాక్షసౌ=లక్ష్మణరాక్షసులు, శరౌఘాన్=బాణసముదాయములను, అభివర్షన్తౌ=వర్షించుచున్నవారై, తౌ=వాళ్లు, పరస్పరమ్=పరస్పరమును, జఘ్నతుః=కొట్టిరి.

తా. యుద్ధమునందు తీవ్రముగా యుద్ధము చేయుచున్న వీరులైన ఆ లక్ష్మణేంద్రజిత్తులు బాణసముదాయములను వర్షించుచు పరస్పరము కొట్టుకొనిరి.

మూ. అభీక్ష్ణమన్తర్దధతుః శరజాలైర్మహాబలౌ,
చన్ద్రాదిత్యావివోష్ణాన్తే యథా మేఘైస్తరస్వినౌ. 29

ప్ర. అ. మహాబలౌ=గొప్ప బలము గల, తరస్వినౌ=వేగము గల లక్ష్మణేంద్రజిత్తులు, ఉష్ణాన్తే=గ్రీష్మర్తువు అంతమునందు, మేఘైఃమేఘములచేత, చన్ద్రాదిత్యావివ యథా=చంద్రసూర్యులు వలె, శరజాలైఃబాణసముదాయములచేత, అభీక్ష్ణమ్=అధికముగా, అన్తర్దధతుఃఅంతర్ధానము చెందిరి.

తా. మహాబలవంతులు, వేగవంతులూ అయిన ఆ లక్ష్మణేంద్రజిత్తులు గ్రీష్మాంతమునందు మేఘములచేత సూర్యచంద్రులు వలె, బాణసముదాయముచేత మిక్కిలి అంతర్ధానము చెందిరి. 29

మూ. న హ్యాదానం న సంధానం ధనుషో వా పరిగ్రహః,
న విప్రమోక్షో బాణానాం న వికర్షో న విగ్రహః. 30

మూ. న ముష్టిప్రతిసంధానం న లక్ష్యప్రతిపాదనమ్,
అదృశ్యత తయోస్తత్ర యుధ్యతోః పాణిలాఘవాత్. 31

ప్ర. అ. తత్ర=అక్కడ, యుధ్యతోఃయుద్ధము చేయుచున్న, తయోఃవారిద్దరియొక్క, పాణిలాఘవాత్=హస్తలాఘవమువలన, ధనుషఃధనస్సుయొక్క, పరిగ్రహఃగ్రహణము, న అదృశ్యత=చూడబడలేదు. బాణానామ్=బాణములయొక్క,ఆదానమ్=తీయుట, న హి=చూడబడలేదు. సంధానమ్=సంధించుట, న=చూడబడలేదు. విప్రమోక్షఃవిడుచుట, న=చూడబడలేదు. వికర్షఃలాగుట, న=చూడబడలేదు. విగ్రహఃబాణముల విభాగము, న=చూడబడలేదు. ముష్టిప్రతి సంధానమ్=పిడికిలి బిగించుట, న=చూడబడలేదు. లక్ష్యప్రతిపాదనమ్=లక్ష్యమును చేరుట, న=చూడబడలేదు.

తా. యుద్ధము చేయుచున్న వారిద్దరూ చూపుచున్న హస్తలాఘవమువలన ధనస్సును గ్రహించుట గాని, బాణములు తీయుట గాని, సంధించుట గాని, విడుచుట గాని, లాగుట కాని, ధనస్సు, నారి, బాణములు మొదలైనవాటి విభాగముగాని, పిడికిలి పట్టుటగాని, లక్ష్యమును చేరుట గాని కనబడలేదు.

మూ. చాపవేగప్రయుక్తైశ్చ బాణజాలైః సమన్తతః,
అన్తరిక్షేఽభిసంపన్నే న రూపాణి చకాశిరే. 32

ప్ర. అ. చాపవేగప్రయుక్తైఃధనస్సుయొక్క వేగముచేత ప్రయోగించబడిన, బాణజాలైఃబాణముల సముదాయములచేత, సమన్తతఃఅంతటా, అన్తరిక్షేఆకాశము, అభిసంపన్నేపొందబడిన దగుచుండగా, రూపాణిరూపములు, న చకాశిరేప్రకాశించలేదు.

తా. ధనుర్వేగముచేత ప్రయోగింపబడిన బాణసముదాయములు అన్ని వైపులా ఆకాశమును ఆక్రమించుటచే రూపములు ప్రకాశించలేదు. 32

మూ. లక్ష్మణో రావణిం ప్రాప్య రావణిశ్చాపి లక్ష్మణమ్,
అవ్యవస్థా భవత్యుగ్రా తాభ్యామన్యోన్యవిగ్రహే. 33

ప్ర. అ. లక్ష్మణఃలక్ష్మణుడు, రావణిమ్=ఇంద్రజిత్తును, ప్రాప్య=పొంది, రావణిశ్చాపి=ఇంద్రజిత్తు, లక్ష్మణమ్=లక్ష్మణుని, ప్రాప్య=పొంది, తాభ్యామ్=వారిచేత, అన్యోన్యవిగ్రహే=పరస్పరము విరోధము చేయబడగా, ఉగ్రా=భయంకరమైన, అవ్యవస్థాఅవ్యవస్థ, భవతిఅగుచుండెను.

తా. ఒకమారు లక్ష్మణుడు ఇంద్రజిత్తును ఆక్రమించి, మరొకమారు

ఇంద్రజిత్తు లక్ష్మణుణ్ణి ఆక్రమించి, ఈ విధముగా వారిద్దరూ యుద్ధము చేయుచుండగా జయపరాజయముల విషయమున భయంకరమైన అవ్యవస్థ ఏర్పడుచుండెను. 33

మూ. తాభ్యాముభాభ్యాం తరసా ప్రసృష్టైర్విశిఖైః శితైః,
నిరన్తరమివాకాశం బభూవ తమసా వృతమ్. 34

ప్ర. అ. తాభ్యామ్=ఆ, ఉభాభ్యామ్=ఇద్దరిచేత, తరసా=బలముచేత, ప్రసృష్టైః=విడవబడిన, శితైఃవాడియైన, విశిఖైఃబాణములచేత, నిరన్తరమివ=అవకాశములేనిదివలె ఉన్న, ఆకాశమ్=ఆకాశము, తమసా=చీకటిచేత, వృతమ్=కప్పబడినది, బభూవ=అయెను.

తా. వారిద్దరూ విడచిన వాడియైన బాణములచేత అవకాశము లేనిదిగా చేయబడిన ఆకాశము చీకటిచేత ఆవరింపబడెను. 34

మూ. తైః పతద్భిశ్చ బహుభిస్తయోఃశరశతైఃశితైఃశితైః,
దిశశ్చ ప్రదిశశ్చైవ బభూవుఃశరసంకులాఃశరసంకులాఃశరసంకులా

మూ. క్రవ్యాదా దారుణా వాగ్భిశ్చిక్షిపుర్భీమనిఃస్వనాన్, 37
న తదానీం వవౌ వాయుర్న చ జజ్వాల పావకః.

ప్ర. అ. దారుణాః=భయంకరములైన, క్రవ్యాదాః=మాంసభక్షకజంతువులు, వాగ్భిః=వాక్కులచేత, భీమనిఃస్వనాన్=భయంకరములైన ధ్వనులను, చిక్షిపుః=ప్రసరింపచేసినవి. తదానీమ్=అప్పుడు, వాయుః=వాయువు, న వవౌ=వీచలేదు. పావకః చ=అగ్ని కూడ, న జజ్వాల=మండలేదు.

తా. క్రూరములైన మాంసము తిను జంతువులు భయంకరముగా అరచినవి. అప్పుడు వాయువు వీచలేదు. అగ్ని మండలేదు. 37

మూ. స్వస్త్యస్తు లోకేభ్య ఇతి జజల్పుస్తే మహర్షయః, 38
సంపేతుశ్చాత్ర సంతప్తా గన్ధర్వాః సహ చారణైః.

ప్ర. అ. లోకేభ్యః=లోకములకొరకు, స్వస్తి=క్షేమము, అస్తు=అగుగాక, ఇతి=అని, తే=ఆ, మహర్షయః=మహర్షులు, జజల్పుః=పలికిరి. సంతప్తాః=భయపడినవారై, గన్ధర్వాః=గంధర్వులు, చారణైః సహ=చారణులతో కూడ, అత్ర=ఇచ్చట, సంపేతుః=వచ్చిరి.

తా. "లోకములకు క్షేమ మగు గాక" అని మహర్షులు పలికిరి. గంధర్వులు, చారణులు, ఏమగునో అని భయపడుచు చూచుటకై వచ్చి చేరిరి. 38

మూ. అథ రాక్షససింహస్య కృష్ణాన్ కనకభూషణాన్, 39
శరైశ్చతుర్భిః సౌమిత్రిర్వివ్యాధ చతురో హయాన్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సౌమిత్రిః=లక్ష్మణుడు, రాక్షససింహస్య=ఆ రాక్షసశ్రేష్ఠునియొక్క, కనకభూషణాన్=బంగారు అలంకారములు గల, కృష్ణాన్=నల్లని, చతురః=నాలుగు, హయాన్=గుఱ్ఱములను, చతుర్భిః=నాలుగు, శరైః=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. అప్పుడు లక్ష్మణుడు నాలుగు బాణములు ప్రయోగించి, ఆ రాక్షసశ్రేష్ఠుని, బంగారు అలంకారములు గల నల్లని నాలుగు గుఱ్ఱములను కొట్టెను. 39

మూ. తతోఽపరేణ భల్లేన పీతేన నిశితేన చ, 40
సంపూర్ణాయతముక్తేన సుపత్రేణ సువర్చసా.
మహేన్ద్రాశనికల్పేన సూతస్య విచరిష్యతః, 41
స తేన బాణాశనినా తలశబ్దానునాదినా.
లాఘవాద్రాఘవః శ్రీమాన్ శిరః కాయాదపాహరత్. 42

ప్ర. అ. తతః=అటు పిమ్మట, శ్రీమాన్=శ్రీమంతుడైన, సః రాఘవః=ఆ లక్ష్మణుడు, పీతేన=పచ్చగా ఉన్న, నిశితేన చ=వాడియైన, సంపూర్ణాయతముక్తేన=పూర్తిగా లాగబడి విడువబడిన, సుపత్రేణ=మంచి రెక్కలు గల, సువర్చసా=మంచి కాంతి గల, మహేన్ద్రాశనికల్పేన=మహేంద్రుని వజ్రాయుధముతో సమానమైన, తలశబ్దానునాదినా=అరచేతి శబ్దమును ప్రతిధ్వనించుచున్న, భల్లేన=భల్ల మను, తేన=ఆ, అపరేణ=మరియొక, బాణాశనినా= అశనివంటి బాణముచేత, విచరిష్యతః=సంచరించనున్న, సూతస్య=సారథియొక్క, శిరః=శిరస్సును, లాఘవాత్=లాఘవమువలన, కాయాత్=దేహమునుండి, అపాహరత్=పడగొట్టెను.

తా. పిమ్మట శ్రీమంతుడైన ఆ లక్ష్మణుడు తన హస్తలాఘవము చూపుచు, బంగారముతో పచ్చగా నున్న, వాడియైన, పూర్తిగా బాగా లాగబడిన, మంచి రెక్కలు గల, మంచి కాంతి గల, మహేంద్రుని వజ్రముతో సమానమైన, అరచేతి చప్పుడును అనుసరించి ధ్వనిచేయుచున్న మరియొక భల్ల మను పిడుగువంటి బాణమును ప్రయోగించి సంచరించబోవుచున్న సారథి శిరస్సును దేహమునుండి వేరుచేసెను. 40-42.

మూ. స యన్తరి మహాతేజా హతే మన్దోదరీసుతః,
స్వయం సారథ్యమకరోత్పునశ్చ ధనురస్పృశత్ 43

ప్ర. అ. యన్తరి=సారథి, హతే=చంపబడిన వాడగుచుండగా, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, సః మన్దోదరీసుతః=ఆ ఇంద్రజిత్తు, స్వయమ్=స్వయముగా, సారథ్యమ్=సారథ్యమును, అకరోత్=చేసెను. పునశ్చ=మరల, ధనుఃధనస్సును, అస్పృశత్=స్పృశించెను.

తా. సారథి చనిపోయిన పిమ్మట ఆ మహాతేజఃశాలియైన ఇంద్రజిత్తు స్వయముగానే సారథ్యము చేసికొనుచు ధనస్సును కూడ ఉపయోగించెను. 43

మూ. తదద్భుతమభూత్తత్ర సామర్థ్యం పశ్యతాం యుధి,
హయేషు వ్యగ్రహస్తం తం వివ్యాధ నిశితైః శరైః, 44
ధనుష్యథ పునర్వ్యగ్రే హయేషు ముముచే శరాన్.

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, తత్ర=అక్కడ, తత్=ఆ, సామర్థ్యమ్=సామర్థ్యమును, పశ్యతామ్=చూచుచున్నవారికి, తత్=అది, అద్భుతమ్=ఆశ్చర్యముగా, అభూత్=ఆయెను. హయేషు=గుఱ్ఱములయందు, వ్యగ్రహస్తమ్=పనిచేయుచున్న హస్తము గల, తమ్=వానిని, నిశితైఃవాడియైన, శరైఃబాణములచేత, వివ్యాధ=కొట్టెను. అథ=పిమ్మట, పునఃమరల, ధనుషి=ధనస్సునందు, వ్యగ్రే=పనిచేయుచుండగా, హయేషు=గుఱ్ఱములమీద, శరాన్=బాణములను, ముముచే=విడచెను.

తా. ఆ యుద్ధమునందు ఆతని సామర్థ్యమును చూచువారికి అది ఆశ్చర్యకరముగా ఉండెను. ఆతడు గుఱ్ఱములను తోలుటలో వ్యగ్రుడై ఉండగా లక్ష్మణుడు ఆతనిని వాడియైన బాణాలతో కొట్టెను. పిమ్మట అతడు ధనస్సును ఉపయోగించుటకు ప్రయత్నించుచుండగా గుఱ్ఱములమీద బాణములను విడచెను.

మూ. ఛిద్రేషు తేషు బాణౌఘైర్విచరన్తమభీతవత్, 45
అర్దయామాస సమరే సౌమిత్రిః శీఘ్రకృత్తమః.

ప్ర. అ. శీఘ్రకృత్తమః=మిక్కిలి శీఘ్రముగా చేయు, సౌమిత్రిః=లక్ష్మణుడు, సమరే=యుద్ధమునందు, అభీతవత్=భయములేకుండా, విచరన్తమ్=సంచరించుచున్న ఆతనిని, తేషు=ఆ, ఛిద్రేషు=అవకాశములయందు, బాణౌఘైః=బాణసముదాయములచేత, అర్దయామాస=పీడించెను.

తా. చాల శీఘ్రముగా పనులు చేయు లక్ష్మణుడు యుద్ధమునందు నిర్భయముగా సంచరించుచున్న ఆ ఇంద్రజిత్తును ఆ అవకాశములయందు బాణసముదాయములచేత కొట్టెను. 45

మూ. నిహతం సారథిం దృష్ట్వా సమరే రావణాత్మజః, 46
ప్రజహౌ సమరోద్ధర్షం విషణ్ణః స బభూవ హ.

ప్ర. అ. సః రావణాత్మజః=ఆ ఇంద్రజిత్తు, సమరే=యుద్ధమునందు, నిహతమ్=చంపబడిన, సారథిమ్=సారథిని, దృష్ట్వా=చూచి, సమరోద్ధర్షమ్=యుద్ధమునందు ఉత్సాహమును, ప్రజహౌ=విడచెను. విషణ్ణః=దిగులుచెందినవాడుగా, బభూవ=ఆయెను.

తా. యుద్ధములో సారథి మరణించుట చూడగానే ఇంద్రజిత్తు దిగులుచెంది, యుద్ధమునందు ఉత్సాహమును కోల్పోయెను. 46

మూ. విషణ్ణవదనం దృష్ట్వా రాక్షసం హరియూథపాః, 47
తతః పరమసంహృష్టా లక్ష్మణం చాభ్యపూజయన్.

ప్ర. అ. హరియూథపాః=వానరసేనానాయకులు, విషణ్ణవదనమ్=దిగులుచెందిన ముఖముగల, రాక్షసమ్=రాక్షసుణ్ణి, దృష్ట్వా=చూచి, తతః=అటుపిమ్మట, పరమసంహృష్టాః=మిక్కిలి సంతోషించినవారై, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, అభ్యపూజయన్=పూజించిరి.

తా. ఇంద్రజిత్తు ముఖము దిగులుచెందుట చూచి వానరనాయకులు చాల సంతోషించుచు లక్ష్మణుణ్ణి పూజించిరి. 47

మూ. తతః ప్రమాథీ రభసః శరభో గన్ధమాదనః, 48
అమృష్యమాణాశ్చత్వారశ్చక్రుర్వేగం హరీశ్వరాః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ప్రమాథీ=ప్రమాథి, రభసః=రభసుడు, శరభః=శరభుడు, గన్ధమాదనః=గంధమాదనుడు, చత్వారః=నలుగురు, హరీశ్వరాః=వానరనాయకులు, అమృష్యమాణాః=సహించనివారై, వేగమ్=వేగమును, చక్రుః=చేసిరి.

తా. పిమ్మట ప్రమాథి, రభసుడు, శరభుడు, గంధమాదనుడు అను నలుగురు వానరనాయకులు ఓర్పు లేనివారై వేగమును ప్రదర్శించిరి. 48

మూ. తే చాస్య హయముఖ్యేషు తూర్ణముత్పత్య వానరాః, 49
చతుర్షు సుమహావీర్యా నిపేతుర్భీమవిక్రమాః.

ప్ర. అ. సుమహావీర్యాః=గొప్ప బలము గల, భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, తే=ఆ, వానరాః=వానరులు, తూర్ణమ్=శీఘ్రముగా, ఉత్పత్య=ఎగిరి, అస్య=వీనియొక్క, హయముఖ్యేషు=శ్రేష్ఠములైన గుఱ్ఱములమీద, నిపేతుః=పడిరి.

తా. గొప్ప బలము, భయంకరమైన పరాక్రమము గల ఆ నలుగురు వానరులు శీఘ్రముగా ఎగిరి ఆతని అశ్వశ్రేష్ఠముల మీద వాలిరి. 49

మూ. తేషా మధిష్ఠితానాం తైర్వానరైః పర్వతోపమైః, 50
ముఖేభ్యో రుధిరం రక్తం హయానాం సమవర్తత.

ప్ర. అ. పర్వతోపమైః=పర్వతములతో సమానమైన, తైః వానరైః=ఆ వానరులచేత, అధిష్ఠితానామ్=ఎక్కబడిన, తేషాం హయానామ్=ఆ గుఱ్ఱములయొక్క, ముఖేభ్యః=ముఖములనుండి, రక్తమ్=ఎఱ్ఱనైన, రుధిరమ్=రక్తము, సమవర్తత=బయలుదేరెను.

తా. పర్వతములవంటి ఆ వానరులు మీది కెక్కి కూర్చుండగానే ఆ గుఱ్ఱముల నోళ్ళనుండి ఎఱ్ఱని రక్తము స్రవించెను. 50

మూ. తే హయా మథితా భగ్నా వ్యసవో ధరణీం గతాః, 51
తే నిహత్య హయాంస్తస్య ప్రమథ్య చ మహారథమ్.
పునరుత్పత్య వేగేన తస్థుర్రక్షణపార్శ్వతః. 52

ప్ర. అ. మథితాః=నలగగొట్టబడిన, తే హయాః=ఆ గుఱ్ఱములు, భగ్నాః=విరిగిపోయినవై, వ్యసవః=పోయిన ప్రాణములు గలవై, ధరణీమ్=భూమిని, గతాః=పొందినవి. తే=ఆ వానరులు, తస్య=వానియొక్క, హయాన్=గుఱ్ఱములను, నిహత్య=చంపి, మహారథమ్=గొప్ప రథమును, ప్రమథ్య చ=విరుగగొట్టి,

పునఃమరల, వేగేన=వేగముతో, ఉత్పత్య=ఎగిరి, లక్ష్మణపార్శ్వతఃలక్ష్మణుని పార్శ్వమునందు, తస్థుఃనిలచిరి.

తా. ఆ గుఱ్ఱములు నలిగిపోయి, విరిగిపోయి, ప్రాణములు కోల్పోయి నేలపై పడినవి. ఆ వానరులు గుఱ్ఱములను చంపి, మహారథమును కూడ విరుగగొట్టి మరల వేగముగా ఎగిరి వెళ్ళి లక్ష్మణుని పార్శ్వమునందు నిలచిరి.

మూ. స హతాశ్వాదవప్లుత్య రథాన్మథితసారథిః,
శరవర్షేణ సౌమిత్రిమభ్యధావత రావణిః. 53

ప్ర. అ. హతసారథిఃచంపబడిన సారథి గల, సఃరావణిఃఆ ఇంద్రజిత్తు, హతాశ్వాత్=చంపబడిన గుఱ్ఱములు గల, రథాత్=రథమునుండి, అవప్లుత్య=క్రిందికి దుమికి, శరవర్షేణ=బాణవర్షముతో, సౌమిత్రిమ్=లక్ష్మణుని, అభ్యధావత=ఎదురుగా శీఘ్రముగా వెళ్ళెను.

తా. సారథి మరణించిన ఇంద్రజిత్తు గుఱ్ఱములు కూడ చంపబడగానే ఆ రథమునుండి క్రిందికి దుమికి బాణములు వర్షించుచు లక్ష్మణునిమీదికి శీఘ్రముగా వెళ్ళెను. 53

మూ. తతో మహేన్ద్రప్రతిమఃస లక్ష్మణఃపదాతినం తం నిహతైర్హయోత్తమైఃసృజన్తమాజౌ నిశితాన్ శరోత్తమాన్భృశం తదా బాణగణైర్న్యవారయత్. 54

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకోననవతితమఃసర్గఃసమాప్తమ్.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, మహేన్ద్రప్రతిమఃమహేంద్రునితో సమానుడైన, సఃఆ, లక్ష్మణఃలక్ష్మణుడు, నిహతైఃచంపబడిన, హయోత్తమైఃఉత్తమాశ్వములచేత, పదాతినమ్కాలినడకచే వచ్చుచున్న, ఆజౌయుద్ధమునందు, నిశితాన్వాడియైన, శరోత్తమాన్శ్రేష్ఠమైన బాణములను, సృజన్తమ్విడచుచున్న, తమ్ఆతనిని, తదాఅప్పుడు, భృశమ్మిక్కిలి, బాణగణైఃబాణసముదాయములచేత, న్యవారయత్నివారించెను.

తా. పిమ్మట మహేంద్రునితో సమానుడైన ఆ లక్ష్మణుడు ఉత్తమాశ్వములు చంపబడుటచేత కాలినడకన వచ్చుచున్న, యుద్ధమునందు వాడియైన శరములను విడచుచున్న ఆ ఇంద్రజిత్తును, అప్పుడు, బాణముల సముదాయములచేత నివారించెను. 54

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఎనుబదితొమ్మిదవ సర్గ సమాప్తము.

# అథ నవతితమః సర్గః

*[ఇంద్రజిల్లక్ష్మణులు ఘోరముగా పోరాడుట; లక్ష్మణుడు ఇంద్రజిత్తును వధించుట]*

మూ. స హతాశ్వో మహాతేజా భూమౌ తిష్ఠన్ నిశాచరః,
ఇన్ద్రజిత్ పరమక్రుద్ధః సంప్రజజ్వాల తేజసా. 1

ప్ర. అ. హతాశ్వః=చంపబడిన అశ్వములు గల, మహాతేజాః=గొప్ప తేజస్సుగల, నిశాచరః=రాక్షసుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, భూమౌ=నేలమీద, తిష్ఠన్=నిలచి ఉన్నవాడై, పరమక్రుద్ధః=మిక్కిలి కోపించినవాడై, తేజసా=తేజస్సుతో, ప్రజజ్వాల=ప్రజ్వలించెను.

తా. అశ్వములు చంపబడుటచే నేలమీద నిలచి ఉన్న మహాతేజఃశాలియైన ఇంద్రజిత్తు మిక్కిలి కోపించి తేజస్సుతో ప్రకాశించెను. 1

మూ. తౌ ధన్వినౌ జిఘాంసన్తావన్యోన్యమిషుభిర్భృశమ్,
విజయేనాభినిష్క్రాన్తౌ వనే గజవృషావివ. 2

ప్ర. అ. ధన్వినౌ=ధనస్సులు కలవారు, ఇషుభిః=బాణములచేత, అన్యోన్యమ్=పరస్పరము, భృశమ్=మిక్కిలి, జిఘాంసన్తౌ=చంపవలె నని కోరుచున్నవారు అయిన, తౌ=వారిద్దరు, వనే=వనమునందు, విజయేన=విజయ మను నిమిత్త ముచేత, అభినిష్క్రాన్తౌ=బయటకు వచ్చిన, గజవృషౌ ఇవ=శ్రేష్ఠములైన గజముల వలె ఉండిరి.

తా. ధనుర్ధరులై బాణములచేత ఒకరి నొకరు చంపవలె నను తీవ్రమైన ఇచ్ఛ గల ఆ లక్ష్మణేంద్రజిత్తులు వనములో విజయము నిమిత్తము బైటకు వచ్చి పోరాడుచున్న గజశ్రేష్ఠముల వలె ఉండిరి. 2

మూ. నిబర్హయన్తశ్చాన్యోన్యం తే రాక్షసవనౌకసః,
భర్తారం న జహుర్యుద్ధే సంపతన్తస్తతస్తతః. 3

ప్ర. అ. తతస్తతః=ఆ యా వైపులనుండి, సంపతన్తః=వచ్చుచున్న, అన్యోన్యమ్=పరస్పరము, నిబర్హయన్తః=నశింపచేయుచున్న, తే=ఆ, రాక్షసవనౌకసః=రాక్షసులు, వానరులు, యుద్ధే=యుద్ధమునందు, భర్తారమ్=తమ ప్రభువును, న జహుః=విడవలేదు.

తా. ఆ యూ వైపులనుండి వచ్చుచు పరస్పరము చంపుకొనుచున్న వానరులు, రాక్షసులూ కూడ యుద్ధములో తమ ప్రభువును విడువలేదు. 3

మూ. తతస్తాన్ రాక్షసాన్ సర్వాన్ హర్షయన్ రావణాత్మజః,
స్తువానో హర్షమాణశ్చ ఇదం వచనమబ్రవీత్. 4

ప్ర. అ. తతః=అటు పిమ్మట, రావణాత్మజః=ఇంద్రజిత్తు, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన , రాక్షసాన్=రాక్షసులను, హర్షయన్=సంతోష పెట్టుచు, స్తువానః=స్తుతించుచు, హర్షమాణశ్చ=సంతోషించుచు, ఇదం వచనమ్=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట ఇంద్రజిత్తు ఆ రాక్షసులకు అందరికీ సంతోషము కలిగించుచు, వాళ్ళను చూచి సంతోషముతో ఇట్లు పలికెను. 4

మూ. తమసా బహులేనేమాః సంసక్తాః సర్వతో దిశః,
నేహ విజ్ఞాయతే స్వో వా పరో వా రాక్షసోత్తమాః. 5

ప్ర. అ. రాక్షసోత్తమాః=రాక్షసశ్రేష్ఠులారా! ఇమాః=ఈ, దిశః=దిక్కులు, సర్వతః=అంతటా, బహులేన=అధికమైన, తమసా=చీకటితో, సంసక్తాః=కూడినవి. ఇహ=ఇక్కడ, స్వో వా=తనవాడు గాని, పరో వా=పరుడు గాని, న విజ్ఞాయతే=తెలియబడుటలేదు.

తా. ఓ! రాక్షసోత్తములారా! ఈ దిక్కులలో అంతటా అధికమైన చీకటి ఆవరించి ఉన్నది. తమవారెవరో ఇతరు లెవరో తెలియుటలేదు. 5

మూ. ధృష్టం భవన్తో యుధ్యన్తు హరీణాం మోహనాయ వై,
అహం తు రథమాస్థాయ ఆగమిష్యామి సంయుగే. 6

ప్ర. అ. భవన్తః=మీరు, హరీణామ్=వానరులయొక్క, మోహనాయ=మోహముచేయుటకు, ధృష్టమ్=ధైర్యముగా, యుధ్యన్తు=యుద్ధము చేయుదురుగాక. అహం తు=నేనైతే, రథమ్=రథమును, ఆస్థాయ=ఎక్కి, సంయుగే=యుద్ధమునందు, ఆగమిష్యామి=రాగలను.

తా. మీరు వానరులను మోసగించుటకై ధైర్యముగా యుద్ధము చేయుచుండుడు. నేను రథము నెక్కి యుద్ధమునకు వచ్చెదను. 6

మూ. తథా భవన్తః కుర్వన్తు యథేమే హి వనౌకసః,
న యుధ్యేయుర్దురాత్మానః ప్రవిష్టే నగరం మయి. 7

ప్ర. అ. మయి=నేను, నగరమ్=నగరమును, ప్రవిష్టే=ప్రవేశించినవాడనగుచుండగా, ఇమే=ఈ, దురాత్మానః=దురాత్ములైన, వనౌకసః=వానరులు,

యథా=ఎట్లు, న యుధ్యేయుః=యుద్ధముచేయరో, భవన్తః=మీరు, తథా=అట్లు, కుర్వన్తు=చేయుదురు గాక.

తా. నేను నగరములో ప్రవేశించి నప్పుడు దురాత్ములైన ఈ వానరులు (నాతో) యుద్ధము చేయకుండా ఉండేటట్లు చేయుడు. 7

మూ. ఇత్యుక్త్వా రావణసుతో వఞ్చయిత్వా వనౌకసః,
ప్రవివేశ పురీం లఙ్కాం రథహేతోరమిత్రహా. 8

ప్ర. అ. అమిత్రహా=శత్రుసంహారకుడైన , రావణసుతః=ఇంద్రజిత్తు, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, వనౌకసః=వానరులను, వఞ్చయిత్వా=వంచించి, రథ హేతోః=రథముకొరకై, లఙ్కాం పురీమ్=లంకానగరమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. శత్రుసంహారకుడైన ఇంద్రజిత్తు ఇట్లు పలికి, వానరులను వంచించి, రథముకొరకై లంకాపురములో ప్రవేశించెను. 8

మూ. స రథం భూషయిత్వాథ రుచిరం హేమభూషితమ్,
ప్రాసాసిశరసంయుక్తం యుక్తం పరమవాజిభిః, 9
అధిష్ఠితం హయజ్ఞేన సూతేనాప్తోపదేశినా,
ఆరురోహ మహాతేజా రావణిః సమితింజయః. 10

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సుగల, సమితిం జయః=యుద్ధమును జయించు, సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, రుచిరమ్=సుందరము, హేమభూషితమ్=బంగారముచేత అలంకరించబడినది, ప్రాసాసిశరసంయుక్తమ్=ప్రాసపలతోను, ఖడ్గములతోను, బాణములతోను, కూడినది, పరమవాజిభిః=ఉత్తమములైన గుఱ్ఱములతో, యుక్తమ్=కూడినది, హయజ్ఞేన=గుఱ్ఱములను ఎరిగిన, ఆప్తోపదేశినా=హితముగ ఉపదేశించు, సూతేన=సారథిచేత, అధిష్ఠితమ్=అధిష్ఠింపబడినదీ అయిన, రథమ్=రథమును, భూషయిత్వా=అలంకరించి, ఆరురోహ=ఎక్కెను.

తా. గొప్ప తేజస్సు గల, యుద్ధమును జయించు ఇంద్రజిత్తు అందమైనది, బంగారముచేత అలంకరింపబడినది, ప్రాస-ఖడ్గ-బాణములతో కూడినది, ఉత్తమములైన గుఱ్ఱములు కట్టినది, గుఱ్ఱముల స్వభావము తెలిసినవాడు, హితమైన ఉపదేశము ఇచ్చువాడు అయిన సారథిచేత అధిష్ఠించబడినదీ అయిన రథమును అలంకరింపచేసి, దానిని ఎక్కెను. 9, 10

మూ. స రాక్షసగణైర్ముఖ్యైర్వృతో మన్దోదరీసుతః,
నిర్యయౌ నగరాద్వీరః కృతాత్మబలచోదితః. 11

ప్ర. అ. వీరః=వీరుడైన, సః మన్దోదరీసుతః=మందోదరి కుమారు

డైన ఆ ఇంద్రజిత్తు, ముఖ్యైఃముఖ్యములైన, రాక్షసగణైఃరాక్షసగణములతో, వృతఃకూడినవాడై, కృతాన్తబలచోదితఃదైవబలముచేత ప్రేరేపింపబడినవాడై, నగరాత్నగరమునుండి, నిర్యయౌబయలుదేరెను.

తా. వీరుడైన ఆ ఇంద్రజిత్తు ముఖ్యములైన రాక్షసగణములు వెంటరాగా, దైవప్రేరితుడై నగరమునుండి బయలుదేరెను. 11

మూ. పోఽభినిష్క్రిమ్య నగరాదిన్ద్రజిత్పరవీరహా,
అభ్యయాజ్జవనైరశ్వైర్లక్ష్మణం సవిభీషణమ్. 12

ప్ర. అ. పరవీరహాశత్రువీరులను సంహరించు, సఃఇన్ద్రజిత్ఆ ఇంద్రజిత్తు, నగరాత్నగరమునుండి, అభినిష్క్రిమ్యబయలుదేరి, జవనైఃవేగముగల, అశ్వైఃఅశ్వముల చేత, సవిభీషణమ్విభీషణునితో కూడిన, లక్ష్మణమ్లక్ష్మణుని గూర్చి, అభ్యయాత్ఎదురుగా వెళ్ళెను.

తా. శత్రువీరసంహారకుడైన ఆ ఇంద్రజిత్తు నగరమునుండి బయలుదేరి, వేగము గల అశ్వముల సహాయముతో లక్ష్మణ విభీషణులను ఎదిరించుటకై వెళ్ళెను. 12

మూ. తతో రథస్థమాలోక్య సౌమిత్రీ రావణాత్మజమ్,
వానరాశ్చ మహావీర్యా రాక్షసశ్చ విభీషణఃన 13
విస్మయం పరమం జగ్ముర్లాఘవాత్తస్య ధీమతఃన.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, రథస్థమ్రథమునందున్న, రావణాత్మజమ్ఇంద్రజిత్తును, ఆలోక్యచూచి, సౌమిత్రిఃలక్ష్మణుడు, మహావీర్యాఃగొప్ప పరాక్రమము గల, వానరాశ్చవానరులు, రాక్షసఃరాక్షసుడైన, విభీషణశ్చవిభీషణుడు, ధీమతఃబుద్ధిమంతుడైన, తస్యవానియొక్క, లాఘవాత్చురుకుదనమువలన, పరమమ్అధికమైన, విస్మయమ్ఆశ్చర్యమును, జగ్ముఃపొందిరి.

తా. అప్పుడు రథముమీద ఉన్న ఆ ఇంద్రజిత్తును చూచి లక్ష్మణుడు, గొప్ప పరాక్రమము గల వానరులు, విభీషణుడు బుద్ధిమంతుడైన ఆతని చురుకుదనమునకు చాల ఆశ్చర్యపడిరి. 13

మూ. రావణిశ్చాపి సంక్రుద్ధో రణే వానరయూథపాన్, 14
పాతయామాస బాణౌఘైఃశతశోఽథ సహస్రశఃన.

ప్ర. అ. రణేయుద్ధమునందు, సంక్రుద్ధఃకోపించిన, రావణిశ్చాపిఇంద్రజిత్తు కూడ, బాణౌఘైఃబాణసముదాయములచేత, శతశఃవందల కొలది, అథమరియు, సహస్రశఃవేలకొలది, వానరయూథపాన్వానరసేనానాయకులను,

పాతయామాస=పడగొట్టెను.

తా. ఇంద్రజిత్తు యుద్ధమునందు, కోపావేశములో బాణసముదాయము లను ప్రయోగించి వందలకొలది, వేలకొలది వానరులను పడగొట్టెను. 14

మూ. స మణ్డలీకృతధనూ రావణిః సమితింజయః, 15
హరీనభ్యహనత్క్రుద్ధః పరం లాఘవమాస్థితః.

ప్ర. అ. సమితింజయః=యుద్ధమును జయించు, సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, మణ్డలీకృతధనుఃమండాలాకారముగా చేయబడిన ధనస్సుకలవాడై, క్రుద్ధఃకోపించినవాడై, పరమ్=గొప్ప, లాఘవమ్=లాఘవమును, (చురుకుదన మును), ఆస్థితఃఅవలంబించినవాడై, హరీన్=వానరులను, అభ్యహనత్=చంపెను.

తా. యుద్ధమును జయించు ఆ ఇంద్రజిత్తు కోపముతో ధనస్సును మండలాకారముగా చేసి గొప్ప లాఘవముతో వానరులను చంపెను. 15

మూ. తే వధ్యమానా హరయో నారాచైర్భీమవిక్రమాః, 16
సౌమిత్రిం శరణం ప్రాప్తాః ప్రజాపతిమివ ప్రజాః.

ప్ర. అ. నారాచైఃనారాచబాణములచేత, వధ్యమానాఃచంపబడుచున్న, భీమవిక్రమాఃభయంకరమైన పరాక్రమము గల, తే హరయఃఆ వానరులు, ప్రజాఃప్రజలు, ప్రజాపతిమివబ్రహ్మదేవుని వలె, సౌమిత్రిమ్=లక్ష్మణుణ్ణి, శరణం ప్రాప్తాఃశరణుజొచ్చిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల ఆ వానరులు నారాచబాణము లచేత చంపివేయబడుచు, ప్రజలు బ్రహ్మదేవుని శరణుజొచ్చినట్లు లక్ష్మణుని శరణుజొచ్చిరి. 16

మూ. తతః సమరకోపేన జ్వలితో రఘునన్దనః, 17
చిచ్ఛేద కార్ముకం తస్య దర్శయన్ పాణిలాఘవమ్.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, రఘునన్దనఃలక్ష్మణుడు, సమరకోపేన=యుద్ధకోపముతో, జ్వలితఃమండిపడుచు, పాణిలాఘవమ్=హస్తలాఘవమును, దర్శయన్=చూపుచు,తస్య=వానియొక్క, కార్ముకమ్=ధనస్సును, చిచ్ఛేదఛేదించెను.

తా. అప్పుడు లక్ష్మణుడు యుద్ధమునందు కోపముతో మండిపడుచు, తన హస్తలాఘవమును చూపుచు ఆతని ధనస్సును ఛేదించెను. 17

మూ. సోఽన్యత్కార్ముకమాదాయ సజ్జం చక్రే త్వరన్నివ, 18
తదప్యస్య త్రిభిర్బాణైరక్ష్మణో నిరకృన్తత.

ప్ర. అ. సః=అతడు, అన్యత్=మరియొక, కార్ముకమ్=ధనస్సును, ఆదాయ=గ్రహించి, త్వరన్నివ=తొందరపడుచు, సజ్జమ్=సిద్ధమైనదానినిగా, చక్రే=చేసెను. లక్ష్మణః=లక్ష్మణుడు, అస్య=వీనియొక్క, తదపి=ఆ ధనస్సును కూడ, త్రిభిః బాణైఃమూడు బాణముల చేత, నిరకృన్తత=ఛేదించెను.

తా. ఆతడు తొందరపడుచు మరియొక ధనస్సు తీసుకొని దానిని సిద్ధము చేసెను. లక్ష్మణుడు మూడు బాణాలతో దానిని కూడ ఛేదించెను.

మూ. అథైనం ఛిన్నధన్వానమాశీవిషవిషోపమైఃౖ, 19
వివ్యాధోరసి సౌమిత్రీ రావణిం పఞ్చభిః శరైఃౖ.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సౌమిత్రిఃలక్ష్మణుడు, ఛిన్నధన్వానమ్=ఛేదించబడిన ధనస్సు గల, ఏనమ్=ఈ, రావణిమ్=ఇంద్రజిత్తును, ఆశీవిషవి షోపమైఃసర్పవిషముతో సమానములైన, పఞ్చభిఃఐదు, బాణైఃబాణములచేత, ఉరసి=వక్షఃస్థలమునందు, వివ్యాధ=కొట్టెను.

తా. ధనస్సును ఛేదించిన పిమ్మట లక్ష్మణుడు ఆ ఇంద్రజిత్తును సర్పవిషము వంటి ఐదు బాణాలతో వక్షఃస్థలమునందు కొట్టెను. 19

మూ. తే తస్య కాయం నిర్భిద్య మహాకార్ముకనిఃసృతాఃౖ, 20
నిపేతుర్ధరణీం బాణా రక్తా ఇవ మహోరగాఃౖ.

ప్ర. అ. మహాకార్ముకనిఃసృతాఃగొప్ప ధనస్సునుండి బయలుదేరిన, తేఆ, బాణాఃబాణములు, తస్యవానియొక్క, కాయమ్=శరీరమును, నిర్భిద్యభేదించి, రక్తాఃఎఱ్ఱని, మహోరగాఃఇవ=మహాసర్పములు వలె, ధరణీమ్=భూమిని గూర్చి, నిపేతుఃపడినవి.

తా. గొప్ప ధనస్సునుండి బయలుదేరిన ఆ బాణములు ఆతని శరీరమును భేదించి ఎఱ్ఱని మహాసర్పములు వలె నేలమీద పడినవి. 20

మూ. స చ్ఛిన్నధన్వా రుధిరం వమన్ వక్త్రేణ రావణిఃౖ, 21
జగ్రాహ కార్ముకశ్రేష్ఠం దృఢజ్యం బలవత్తరమ్.

ప్ర. అ. ఛిన్నధన్వాఛేదింపబడిన ధనస్సుగల, వక్త్రేణముఖముచేత, రుధిరమ్=రక్తమును, వమన్=కక్కుచున్న, సఃరావణిఃఆ ఇంద్రజిత్తు, దృఢ జ్యమ్=దృఢమైన నారి గల, బలవత్తరమ్=ఎక్కువ బలము గల, కార్ముక శ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన ధనస్సును, జగ్రాహ=గ్రహించెను.

తా. ధనస్సు ఛేదింపబడి, ముఖమునుండి రక్తము కక్కుచున్న ఆ ఇంద్రజిత్తు మంచి నారి గల, చాల దృఢమైన మరొక ధనస్సును గ్రహించెను.

మూ. స లక్ష్మణం సముద్దిశ్య పరం లాఘవమాశ్రితః, 22
వవర్ష శరవర్షాణి వర్షాణీవ పురన్దరః.

ప్ర. అ. సః=అతడు, పరమ్=అధికమైన, లాఘవమ్=లాఘవమును, ఆశ్రితః=ఆశ్రయించినవాడై, లక్ష్మణమ్=లక్ష్మణుని, ఉద్దిశ్య=ఉద్దేశించి, పురన్దరః=దేవేంద్రుడు,వర్షాణీవ=వర్షములను వలె, శరవర్షాణి=బాణవర్షములను, వవర్ష=వర్షించెను.

తా. ఆతడు చాల లాఘవము చూపుచు దేవేంద్రుడు వర్షము కురిపించినట్లు లక్ష్మణునిపై బాణవర్షములు కురిపించెను. 22

మూ. ముక్తమిన్ద్రజితా తత్తు శరవర్షమరిన్దమః, 23
అవారయదసంభ్రాన్తో లక్ష్మణః సుదురాసదమ్.

ప్ర. అ. అరిన్దమః=శత్రుసంహారకుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, ముక్తమ్=విడవబడిన, సుదురాసదమ్=మిక్కిలి ఎదిరింప శక్యముకాని, శరవర్షమ్=బాణవర్షమును, అసంభ్రాన్తః=కంగారుపడనివాడై, అవారయత్=నివారించెను.

తా. శత్రుసంహారకుడైన లక్ష్మణుడు ఏ మాత్రము కంగారు పడనివాడై, ఇంద్రజిత్తు ప్రయోగించిన, ఎదిరింప శక్యముకాని ఆ బాణవర్షమును నివారించెను.

మూ. సందర్శయామాస తదా రావణిం రఘునన్దనః, 24
అసంభ్రాన్తో మహాతేజాస్తదద్భుతమివాభవత్.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సుగల, రఘునన్దనః=లక్ష్మణుడు, అసంభ్రాన్తః=కంగారు చెందనివాడై, తదా=అప్పుడు, రావణిమ్=ఇంద్రజిత్తును (కు), సందర్శయామాస=(తన పరాక్రమమును) చూపెను. తత్=అది, అద్భుతమివ=ఆశ్చర్యకరముగా, అభూత్=ఉండెను.

తా. అప్పుడు గొప్ప తేజస్సు గల, లక్ష్మణుడు కంగారుపడక తన పరాక్రమమును ఇంద్రజిత్తుకు చూపెను. అది చాల ఆశ్చర్యకరముగా ఉండెను.

మూ. తతస్తాన్ రాక్షసాన్ సర్వాంస్త్రిభిరేకైక మాహవే, 25
అవిధ్యత్పరమక్రుద్ధః శీఘ్రాస్త్రం సంప్రదర్శయన్.
రాక్షసేన్ద్రిసుతం చాపి బాణౌఘైః సమతాడయత్. 26

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పరమక్రుద్ధః=చాల కోపించినవాడై, శీఘ్రాస్త్రమ్=శీఘ్రమైన అస్త్రమును, సంప్రదర్శయన్=చూపుచు, తాన్=ఆ, రాక్షసాన్=రాక్షసులను, సర్వాన్=అందరినీ, ఏకైకమ్=ఒక్కొక్కనిని, త్రిభిః=మూడు బాణములచేత, అవిధ్యత్=కొట్టెను. తమ్=ఆ, రాక్షసేన్ద్రిసుతం చాపి=ఇంద్రజిత్తును

కూడ, బాణౌఘైఃబాణముల సముదాయములచేత, సమతాడయత్=కొట్టెను.

తా. పిమ్మట చాల కోపించి, ఆయుధప్రయోగములో తన కున్న లాఘవమును చూపుచు, రాక్షసు లందరినీ మూడేసి బాణాలచేత కొట్టెను. ఇంద్రజిత్తును కూడ బాణసముదాయములచేత కొట్టెను. 25, 26

మూ. సోఽతివిద్ధో బలవతా శత్రుణా శత్రుఘాతినా,
అసక్తం ప్రేషయామాస లక్ష్మణాయ బహూన్ శరాన్. 27

ప్ర. అ. శత్రుఘాతినా=శత్రుసంహారకుడైన, బలవతా=బలవంతుడైన, శత్రుణా=శత్రువుచేత, అతివిద్ధఃమిక్కిలి కొట్టబడిన, సఃఇంద్రజిత్తు, లక్ష్మణాయ=లక్ష్మణునికొరకు, బహూన్=అనేకమైన, శరాన్=బాణములను, అసక్తమ్=ఆడ్డు లేకుండగా, ప్రేషయామాస=పంపెను.

తా. బలవంతుడు శత్రుసంహారకుడూ అయిన శత్రువైన లక్ష్మణునిచేత గట్టిగా కొట్టబడిన ఆ ఇంద్రజిత్తు ఆతనిపై వాడియైన అనేక బాణములను ప్రయోగించెను. 27

మూ. తానప్రాప్తాన్ శితైర్బాణైశ్చిచ్ఛేద పరవీరహా,
సారథేరస్య చ రణే రథినో రఘుసత్తమః, 28
శిరో జహార ధర్మాత్మా భల్లేనానతపర్వణా.

ప్ర. అ. పరవీరహా=శత్రువీరులను సంహరించు లక్ష్మణుడు, అప్రాప్తాన్=తనమీదకు రాని, తాన్=ఆ బాణములను, శితైఃవాడియైన, బాణైఃబాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, రఘుసత్తమఃలక్ష్మణుడు, రణే=యుద్ధమునందు, రథినఃరథికుడైన, అస్య=ఇంద్రజిత్తుయొక్క, సారథేఃసారథియొక్క, శిరఃశిరస్సును, ఆనతపర్వణా=వంగిన కణుపులుగల, భల్లేన=భల్లబాణముచేత, జహార=హరించెను.

తా. శత్రసంహారకుడు ధర్మాత్ముడు అయిన లక్ష్మణుడు ఆ బాణములు తన మీదికి రాకుండగనే వాడియైన బాణాలచేత ఛేదించి, వంగిన కణుపులు ఉన్న భల్లబాణముచేత, రథికుడైన ఆ ఇంద్రజిత్తు సారథి తలను ఖండించెను. 28

మూ. అసూతాస్తే హయాస్తత్ర రథమూహురవిక్లబాఃమండలాన్యభిధావన్తస్తదద్భుతమివాభవత్. 29

ప్ర. అ. తత్ర=అక్కడ, అసూతాఃసారథి లేని, తే=ఆ, హయాఃగుఱ్ఱములు, అవిక్లబాఃవ్యాకులములు కానివై, మండలాని=మండలములను, అభిధావన్తఃపరుగెత్తుచున్నవై, రథమ్=రథమును, ఊహుఃవహించినవి. తత్=

అది, అద్భుతమివ=ఆశ్చర్యకరముగా, అభవత్=ఉండెను.

తా. ఆ గుఱ్ఱములు సారథి లేక పోయినను, ఏ మాత్రము కంగారుపడక, మండలాకారముగా సంచరించుచు రథమును లాగినవి. అది అశ్చర్యకరముగా ఉండెను. 29

మూ. అమర్షవశమాపన్నః సౌమిత్రిర్దృఢవిక్రమః, 30
ప్రత్యవిధ్యద్దయాంస్తస్య శరైర్విత్రాసయన్ రణే.

ప్ర. అ. దృఢవిక్రమః=దృఢమైన పరాక్రమము గల, సౌమిత్రిః=లక్ష్మణుడు, రణే=యుద్ధమునందు, అమర్షవశమ్=క్రోధవశమును, ఆపన్నః=పొందినవాడై, తస్య=వానియొక్క, హయాన్=గుఱ్ఱములను, విత్రాసయన్=భయపెట్టుచు, శరైః=బాణములచేత, ప్రత్యవిధ్యత్=కొట్టెను.

తా. దృఢమైన పరాక్రమము గల లక్ష్మణుడు కోపము చెంది, ఆ యుద్ధమునందు ఇంద్రజిత్తు గుఱ్ఱములను భయపెట్టుటకై వాటిని బాణములతో కొట్టెను. 30

మూ. అమర్షమాణస్తత్కర్మ రావణస్య సుతో రణే, 31
వివ్యాధ దశభిర్బాణైః సౌమిత్రిం తమమర్షణమ్.

ప్ర. అ. రావణస్య=రావణుని యొక్క, సుతః=కుమారుడు, రణే=యుద్ధమునందు, తత్=ఆ, కర్మ=పనిని, అమర్షమాణః=సహించనివాడై, అమర్షణమ్=కోపముగల, తం సౌమిత్రిమ్=ఆ లక్ష్మణుణ్ణి, దశభిః=పది, బాణైః=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. ఇంద్రజిత్తు యుద్ధములో లక్ష్మణుడు చేసిన ఆ పని సహించక కోపముతో ఉన్న ఆతనిని పది బాణములతో కొట్టెను. 31

మూ. తే తస్య వజ్రప్రతిమాః శరాః సర్పవిషోపమాః, 32
విలయం జగ్మురాగత్య కవచం కాఞ్చనప్రభమ్.

ప్ర. అ. తస్య=వానియొక్క, వజ్రప్రతిమాః=వజ్రముతో సమానములైన, సర్పవిషోపమాః=సర్పవిషముతో సమానములైన, తే శరాః=ఆ బాణములు, కాఞ్చనప్రభమ్=బంగారు కాంతి గల, కవచమ్=కవచమును, ఆగత్య=పొంది, విలయమ్=వినాశమును, జగ్ముః=పొందినవి.

తా. ఇంద్రజిత్తు ప్రయోగించిన, వజ్రముతోను, సర్పవిషముతోను సమానములైన బాణములు బంగారు కాంతి గల కవచమును స్పృశించి విరిగి పడిపోయినవి. 32

మూ. అభేద్యకవచం మత్వా లక్ష్మణం రావణాత్మజః, 33
లలాటే లక్ష్మణం బాణైః సుపుఙ్ఖైస్త్రిభిరిన్ద్రజిత్,
అవిధ్యత్పరమక్రుద్ధః శీఘ్రమస్త్రం ప్రదర్శయన్. 34

ప్ర. అ. రావణాత్మజః=రావణుని కుమారుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, లక్ష్మణమ్=లక్ష్మణుని, అభేద్యకవచమ్=భేదింప శక్యముకాని కవచము గల వాని నిగా, మత్వా=తలచి, పరమక్రుద్ధః=మిక్కిలి కోపించినవాడై, అస్త్రమ్=అస్త్రమును, శీఘ్రమ్=శీఘ్రముగా, ప్రదర్శయన్=చూపుచు, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, సుపుఙ్ఖైః= మంచి పొన్నులు గల, త్రిభిః బాణైః=మూడు బాణములచేత, లలాటే=లలాటమునందు, అవిధ్యత్=కొట్టెను.

తా. రావణపుత్రుడైన ఇంద్రజిత్తు లక్ష్మణుని కవచము ఛేదింప శక్యముకానిది అని తెలిసికొని, చాల కోపించి, అస్త్రప్రయోగములో తన చురుకుతనమును చూపుచు, మంచి పొన్నులు ఉన్న మూడు బాణాలతో లక్ష్మణుని లలాటముమీద కొట్టెను. 33, 34

మూ. తైః పృషత్కైర్లలాటస్థైః శుశుభే రఘునన్దనః,
రణాగ్రే సమరశ్లాఘీ త్రిశృఙ్గ ఇవ పర్వతః. 35

ప్ర. అ. సమరశ్లాఘీ=యుద్ధమును శ్లాఘించు, రఘునన్దనః=లక్ష్మణుడు, లలాటస్థైః=లలాటమునందున్న, తైః=ఆ, పృషత్కైః=బాణములతో, సమరే=యుద్ధ మునందు, త్రిశృఙ్గః=మూడు శిఖరములు గల, పర్వతః ఇవ=పర్వతము వలె, శుశుభే=ప్రకాశించెను.

తా. యుద్ధప్రియుడైన లక్ష్మణుడు లలాటమునందు నాటుకొని ఉన్న ఆ బాణములతో మూడు శిఖరములున్న పర్వతము వలె యుద్ధరంగములో ప్రకాశించెను. 35

మూ. స తథాఽర్దితో బాణై రాక్షసేన తదా మృధే,
తమాశు ప్రతివివ్యాధ లక్ష్మణః పఞ్చభిః శరైః. 36
వికృష్యేన్ద్రజితో యుద్ధే వదనే శుభకుణ్డలే,

ప్ర. అ. తదా=అప్పుడు, మృధే=యుద్ధమునందు, రాక్షసేన=రాక్షసునిచేత, తథా=అట్లు, అర్దితః=పీడింపబడిన, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, ఆశు=శీఘ్రముగా, ఆకృష్య=ధనస్సును లాగి, యుద్ధే=యుద్ధమునందు, ఇన్ద్రజితః=ఇంద్రజిత్తుయొక్క, శుభకుణ్డలే=సుందరములైన కుండలములు గల, వదనే=ముఖమునందు, తమ్=వానిని, పఞ్చభిః= ఐదు, శరైః=బాణములచేత, ప్రతివివ్యాధ=తిరిగి కొట్టెను.

తా. అప్పుడు యుద్ధమునందు ఆ రాక్షసునిచేత ఆ విధముగా

బాణములచేత పీడింపబడిన లక్ష్మణుడు వెంటనే ధనస్సును లాగి ఐదు బాణములతో అందమైన కుండలములు గల ఆ ఇంద్రజిత్తు ముఖముమీద కొట్టెను. 36

మూ. లక్ష్మణేన్ద్రజితౌ వీరౌ మహాబలశరాసనౌ, 37
అన్యోన్యం జఘ్నతుర్బాణైర్విశిఖైర్భీమవిక్రమౌ.

ప్ర. అ. వీరౌ=వీరులు, మహాబలశరాసనౌ=గొప్ప బలము ధనస్సులూ కలవారూ, భీమవిక్రమౌ=భయంకరమైన, పరాక్రమము గలవారు అయిన, లక్ష్మణేన్ద్రజితౌ=లక్ష్మణేంద్రజిత్తులు, విశిఖైఃవిశిష్టములైన అగ్రభాగములు గల, బాణైఃబాణములచేత, అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నతుఃకొట్టిరి.

తా. వీరులు, గొప్ప బలము ధనస్సులూ కలవారూ, భయంకరమైన పరాక్రమము కలవారు అయి ఆ లక్ష్మణేంద్రజిత్తులు వాడియైన బాణాలతో ఒకరినొకరు కొట్టిరి. 37

మూ. తతఃశోణితదిగ్ధాఙ్గౌ లక్ష్మణేన్ద్రజితావుభౌ, 38
రణే తౌ రాజతుర్వీరౌ పుష్పితావివ కింశుకౌ.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, శోణితదిగ్ధాఙ్గౌ=రక్తముచేత పూయబడిన శరీరములు గల, తౌ=ఆ, లక్ష్మణేన్ద్రజితౌ=లక్ష్మణేంద్రజిత్తులు, ఉభౌ=ఇద్దరూ, రణే=యుద్ధమునందు, పుష్పితౌ=పుష్పించిన, కింశుకౌ ఇవ=కింశుకవృక్షములు వలె, రేజతుఃప్రకాశించిరి.

తా. అప్పుడు యుద్ధమునందు రక్తముచేత పూయబడిన శరీరములు గల ఆ లక్ష్మణేంద్రజిత్తులు ఇద్దరూ పుష్పించిన మోదుగచెట్ల వలె ఉండిరి. 38

మూ. తౌ పరస్పరమభ్యేత్య సర్వగాత్రేషు ధన్వినౌ, 39
ఘోరైర్వివ్యధతుర్బాణైఃకృతభావావుభౌ జయే.

ప్ర. అ. జయేజయమునందు, కృతభావౌ=చేయబడిన భావము గల, ధన్వినౌ=ధనుర్ధరులైన, తౌ=ఆ, ఉభౌ=ఇద్దరూ, పరస్పరమ్=పరస్పరమును, అభ్యేత్య=సమీపించి, ఘోరైఃఘోరములైన, బాణైఃబాణములచేత, సర్వగాత్రేషు=అన్ని అవయవములందు, వివ్యధతుఃకొట్టిరి.

తా. జయము సంపాదించవలె ననుని నిశ్చయముతో ధనుర్ధరులైన వారిద్దరూ ఒకరిని ఒకరు సమీపించి ఘోరములైన బాణములచేత అన్ని అవయవములందు కొట్టుకొనిరి. 39

మూ. తతః సమరకోపేన సంవృతో రావణాత్మజః, 40
విభీషణం త్రిభిర్బాణైర్వివ్యాధ వదనే శుభే.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సమరకోపేన=యుద్ధకోపముతో, సంవృతః=కూడిన, రావణాత్మజః=ఇంద్రజిత్తు, శుభే=శుభమైన, వదనే=ముఖమునందు, విభీషణమ్=విభీషణుణ్ణి, త్రిభిః=మూడు, బాణైః=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. అప్పుడు యుద్ధకోపముతో కూడిన ఇంద్రజిత్తు విభీషణుణ్ణి, మూడు బాణాలచేత మంగళకరమైన ముఖముమీద కొట్టెను. 40

మూ. అయోముఖైస్త్రిభిర్విద్ధ్వా రాక్షసేన్ద్రం విభీషణమ్, 41
ఏకైకేనాభివివ్యాధ తాన్సర్వాన్ హరియూథపాన్.

ప్ర. అ. రాక్షసేన్ద్రమ్=రాక్షసనాయకుడైన, విభీషణమ్=విభీషణుని, త్రిభిః=మూడు, అయోముఖైః=బాణములచేత, విద్ధ్వా=కొట్టి, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, హరియూథపాన్=వానర నాయకులను, ఏకైకేన=ఒక్కొక్క బాణముచేత, అభివివ్యాధ=కొట్టెను.

తా. రాక్షసనాయకుడైన విభీషణుణ్ణి మూడు బాణాలతో కొట్టి వానర నాయకులనందరినీ ఒక్కొక్క బాణముచేత కొట్టెను. 41

మూ. తస్మై దృఢతరం క్రుద్ధో జఘాన గదయా హయాన్, 42
విభీషణో మహాతేజా రావణేః స దురాత్మనః.

ప్ర. అ. మహాతేజాః==గొప్ప తేజస్సుగల, సః విభీషణః=ఆ విభీషణుడు, తస్మై=వానికొరకు, దృఢతరమ్=చాల అధికముగా, క్రుద్ధః=కోపించినవాడై, దురాత్మనః=దురాత్ముడైన, రావణేః=ఇంద్రజిత్తుయొక్క, హయాన్=గుఱ్ఱములను, గదయా=గదచేత, జఘాన=చంపివేసెను.

తా. గొప్ప తేజస్సు గల ఆ విభీషణుడు దురాత్ముడైన ఆ ఇంద్రజిత్తుమీద చాల కోపించి వాని గుఱ్ఱములను గదతో చంపివేసెను. 42

మూ. స హతాశ్వాత్సమాప్లుత్య రథాన్మథితసారథిః, 43
అథ శక్తిం మహాతేజాః పిత్ర్వాయ ముమోచ హ.

ప్ర. అ. మథితసారథిః=చంపబడిన సారథి గల, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సః=ఆ ఇంద్రజిత్తు, హతాశ్వాత్=చంపబడిన గుఱ్ఱములు గల, రథాత్=రథమునుండి, సమాప్లుత్య=దిగి, అథ=అటుపిమ్మట, పిత్ర్వాయ=పినతండ్రికొరకు, శక్తిమ్=శక్తిని, ముమోచ హ=విడచెను.

తా. ముందుగానే సారథి లేని మహాతేజఃశాలియైన ఇంద్రజిత్తు చంపబడిన గుఱ్ఱములు గల రథమునుండి క్రిందికి దుమికి పినతండ్రిపై శక్తిని ప్రయోగించెను.

మూ. తామాపతన్తీం సంప్రేక్ష్య సుమిత్రానన్దవర్ధనః, 44
చిచ్ఛేద నిశితై ర్బాణైర్దశధాపాతయద్భువి.

ప్ర. అ. సుమిత్రానన్దవర్ధనః=లక్ష్మణుడు, ఆపతన్తీమ్=వచ్చి పడుచున్న, తామ్=దానిని, సంప్రేక్ష్య=చూచి, నిశితైఃవాడియైన, బాణైఃబాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను. దశధా=పదిగా, భువి=నేలమీద, అపాతయత్=పడగొట్టెను.

తా. లక్ష్మణుడు వచ్చుచున్న ఆ శక్తిని చూచి వాడియైన బాణములచేత ఛేదించి పది ముక్కలుగా నేలమీద పడగొట్టెను. 44

మూ. తస్మై దృఢతనుఃక్రుద్ధో హతాశ్వాయ విభీషణః, 45
వజ్రస్పర్శసమాన్ పఞ్చ ససర్జోరసి పాయకాన్.

ప్ర. అ. దృఢతనుఃదృఢమైన శరీరము గల, విభీషణఃవిభీషణుడు, హతాశ్వాయ=చంపబడిన అశ్వములు గల, తస్మై=వానికి, క్రుద్ధఃకోపించిన వాడై, ఉరసి=వక్షఃస్థలమునందు, వజ్రస్పర్శసమాన్=వజ్రస్పర్శతో సమానములైన, పఞ్చ=ఐదు, సాయకాన్=బాణములను, ససర్జ=విడచెను.

తా. దృఢమైన శరీరము గల విభీషణుడు అశ్వములను కోల్పోయిన ఆ ఇంద్రజిత్తుపై కోపముతో, ఆతని వక్షఃస్థలముమీద వజ్రముతో సమానమైన స్పర్శగల ఐదు బాణములను విడచెను. 45

మూ. తే తస్య కాయం భిత్వా తు రుక్మపుఙ్ఖా నిమిత్తగాఃః, 46
బభూవుర్లోహితాదిగ్ధా రక్తా ఇవ మహోరగాఃః.

ప్ర. అ. నిమిత్తగాఃలక్ష్యము గూర్చి వెళ్ళు, రుక్మపుఙ్ఖాఃబంగారు పొన్నులు గల, తే=ఆ బాణములు, తస్య=వానియొక్క, కాయమ్=శరీరమును, భిత్వా తు=భేదించి, లోహితాదిగ్ధాఃరక్తముచేత పూయబడినవై, రక్తాఃఎఱ్ఱని, మహోరగాఃఇవ=మహాసర్పములు వలె, బభూవుఃఅయినవి.

తా. లక్ష్యమును గూర్చి వెళ్ళు, బంగారు పొన్నులు గల ఆ బాణములు వాని శరీరమును ఛేదించి రక్తముచేత పూయబడినవై ఎఱ్ఱని మహాసర్పముల వలె అయినవి. 46

మూ. స పితృవ్యస్య సంక్రుద్ధ ఇన్ద్రజిచ్ఛరమాదదే, 47
ఉత్తమం రక్షసాం మధ్యే యమదత్తం మహాబలమ్.

ప్ర. అ. సఃఇన్ద్రజిత్=ఆ ఇంద్రజిత్తు, పితృవ్యస్య=పినతండ్రికి,

సంక్రుద్ధః=కోపించినవాడై, రక్షసామ్=రాక్షసులయొక్క, మధ్యే=మధ్యయందు, యమదత్తమ్=యమునిచేత ఇవ్వబడిన, మహాబలమ్=గొప్ప బలము గల, ఉత్తమమ్=ఉత్తమమైన, శరమ్=బాణమును, ఆదదే=గ్రహించెను.

తా. ఇంద్రజిత్తు పినతండ్రిమీద కోపించి, రాక్షసుల మధ్యలో ఉండి, యముడిచ్చిన, గొప్ప బలము గల ఉత్తమమైన బాణమును గ్రహించెను. 47

మూ. తం సమీక్ష్య మహాతేజా మహేషుం తేన సంహితమ్, 48
లక్ష్మణోఽప్యాదదే బాణమన్యద్భీమపరాక్రమః.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, భీమపరాక్రమః=భయంకరమైన పరాక్రమము గల, లక్ష్మణోఽపి=లక్ష్మణుడు కూడ, తేన=వానిచేత, సంహితమ్=సంధింపబడిన, తమ్=ఆ, మహేషుమ్=మహాబాణమును, సమీక్ష్య=చూచి, అన్యత్=మరియొక, బాణమ్=బాణమును, ఆదదే=గ్రహించెను.

తా. గొప్ప తేజస్సు భయంకరమైన పరాక్రమము గల లక్ష్మణుడు ఆతడు సంధించిన మహాబాణమును చూచి మరొక బాణమును తీసెను.

మూ. కుబేరేణ స్వయం స్వప్నే యద్దత్తమమితాత్మనా, 49
దుర్జయం దుర్విషహ్యం చ సేన్ద్రైరపి సురాసురైః.

ప్ర. అ. యత్=ఏది, అమితాత్మనా=అమితమైన ప్రభావముగల, కుబేరేణ=కుబేరునిచేత, స్వయమ్=స్వయముగా, స్వప్నే=స్వప్నమునందు, దత్తమ్=ఇవ్వబడినదో, సేన్ద్రైఃఇంద్రునితో కూడిన, సురాసురైరపి=సురులచేతను అసురులచేతను కూడ, దుర్జయమ్=జయింప శక్యముకానిదో, దుర్విషహ్యం చ=సహించ శక్యము కూడ కాదో, (అట్టి బాణమును గ్రహించెను అని పూర్వశ్లోకముతో అన్వయము.)

తా. ఆ బాణమును కుబేరుడు స్వయముగా స్వప్నములో లక్ష్మణునకు ఇచ్చి ఉండెను. దీనిని ఇంద్రునితో కూడిన సురాసురులు కూడ జయించజాలరు, సహించజాలరు. 49

మూ. తయోస్తు ధనుషీ శ్రేష్ఠే బాహుభిః పరిఘోపమైః, 50
వికృష్యమాణే బలవత్ క్రౌఞ్చావివ చుకూజతుః.

ప్ర. అ. పరిఘోపమైఃపరిఘులవంటి, బాహుభిఃబాహువులచేత, బలవత్=బలముగా, వికృష్యమాణే=లాగబడుచున్న, తయోఃవారిద్దరియొక్క, శ్రేష్ఠే=శ్రేష్ఠములైన, ధనుషీ=ధనస్సులు, క్రౌఞ్చావివ=క్రౌంచ పక్షులు వలె, చుకూజతుఃధ్వనిచేసినవి.

తా. పరిఘులవంటి బాహువులచేత బలముగా లాగబడిన ఆ లక్ష్మణేంద్రజిత్తుల శ్రేష్ఠములైన ధనస్సులు క్రౌంచపక్షులవలె చప్పుడు చేసినవి. 50

మూ. తాభ్యాం తు ధనుషి శ్రేష్ఠే సంహితౌ సాయకోత్తమౌ, 51
వికృష్యమాణే వీరాభ్యాం భృశం జజ్వలతుః శ్రియా.

ప్ర. అ. తాభ్యాం వీరాభ్యామ్=ఆ వీరులచేత, శ్రేష్ఠే=శ్రేష్ఠమైన, ధనుషి=ధనస్సునందు, సంహితౌ=సంధించబడిన, వికృష్యమాణే=లాగబడుచున్న, సాయకోత్తమౌ=శ్రేష్ఠములైన బాణములు, భృశమ్=మిక్కిలి, శ్రియా=శోభతో, జజ్వలతుః=ప్రజ్వలించినవి.

తా. వీరులైన ఆ లక్ష్మణేంద్రజిత్తులు ధనస్సుమీద సంధించి లాగిన శ్రేష్ఠములైన ఆ బాణములు శోభతో ప్రజ్వరిల్లినవి. 51

మూ. తౌ భాసయన్తావాకాశం ధనుర్భ్యాం విశిఖౌ చ్యుతౌ, 52
ముఖేన ముఖమాహత్య సంనిపేతతురోజసా.

ప్ర. అ. ధనుర్భ్యామ్=ధనస్సు నుండి, చ్యుతౌ=జారిన, తౌ=ఆ, విశిఖౌ=బాణములు, ఆకాశమ్=ఆకాశమును, భాసయన్తౌ=ప్రకాశింపచేయుచున్నవై, ముఖేన=ముఖముచేత, ముఖమ్=ముఖమును, ఆహత్య=కొట్టి, ఓజసా=తేజస్సుతో, సంనిపేతతుః=సంఘర్షమును పొందినవి.

తా. ధనస్సులనుండి బైటకు వచ్చి ఆ బాణములు ఆకాశమును ప్రకాశింపజేయుచు ముఖముతో ముఖమును కొట్టి, కాంతిమంతములై సంఘర్షణ పొందినవి. 52

మూ. సంనిపాతస్తయోశ్చాసీచ్ఛరయోర్ఘోరరూపయోః, 53
సధూమవిస్ఫులిఙ్గశ్చ తజ్జోఽగ్నిర్దారుణోఽభవత్.

ప్ర. అ. ఘోరరూపయోః=భయంకరమైన ఆకారము గల, తయోః శరయోః=ఆ బాణములయొక్క, సంనిపాతః=సంఘర్షము, సధూమవిస్ఫులిఙ్గః=ధూమముతోను అగ్నికణములతోను కూడినదిగా, ఆసీత్=ఆయెను. తజ్జః=దానివలన పుట్టిన, అగ్నిః=అగ్ని, దారుణః=దారుణముగా, అభవత్=ఉండెను.

తా. భయంకరమైన రూపముగల ఆ బాణముల సంఘర్షమువలన ధూమము, అగ్నికణములు బయలుదేరెను. దాని వలన పుట్టిన అగ్ని భయంకరముగా ఉండెను. 53

మూ. తౌ మహాగ్రహసంకాశావన్యోన్యం సంనిపత్య చ, 54
సంగ్రామే శతధా యాతౌ మేదిన్యాం చైవ పేతతుః.

ప్ర. అ. సంగ్రామే=యుద్ధమునందు, మహాగ్రహసంకాశౌ=మహాగ్రహములవంటి, తౌ=ఆ బాణములు, అన్యోన్యమ్=పరస్పరము, సంనిపత్య=ఢీకొని,

శతధా=నూరు ముక్కలుగా, యాతౌ=అయినవై, మేదిన్యామ్=భూమిమీద, పేతతుః=పడినవి.

తా. మహాగ్రహాముల వలె ఉన్న ఆ బాణములు యుద్ధములో ఒకదానితో ఒకటి ఢీకొని నూరు ముక్కలై నేలమీద పడిపోయినవి. 54

మూ. శరౌ ప్రతిహతౌ దృష్ట్వా తావుభౌ రణమూర్ధని, 55
వ్రీడితౌ జాతరోషౌ చ లక్ష్మణేన్ద్రజితౌ తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, తౌ=ఆ, లక్ష్మణేన్ద్రజితౌ=లక్ష్మణేంద్రజిత్తులు, ఉభౌ=ఇద్దరూ, రణమూర్ధని=రణాగ్రమునందు, ప్రతిహతౌ=కొట్టబడిన, శరౌ=బాణములను, దృష్ట్వా=చూచి, వ్రీడితౌ=సిగ్గుపడిరి. జాతరోషౌ చ=పుట్టిన రోషము కలవారు అయిరి.

తా. అప్పుడు ఆ లక్ష్మణేంద్రజిత్తు లిద్దరూ రణాగ్రమునందు తమ బాణములు దెబ్బ తిని పడిపోవుట చూచి సిగ్గు చెందిరి. వారికి కోపావేశము కూడ కలిగెను. 55

మూ. స సంరబ్ధస్తు సౌమిత్రిరస్త్రం వారుణమాదదే, 56
రౌద్రం మహేన్ద్రజిద్యుద్ధే ఽప్యసృజద్యుద్ధవిష్ఠితః.

ప్ర. అ. సః సౌమిత్రిః=ఆ లక్ష్మణుడు, సంరబ్ధః=తొందరపడుచు, వారుణమ్=వారుణ మను, అస్త్రమ్=అస్త్రమును, ఆదదే=గ్రహించెను. యుద్ధే=ఆ యుద్ధమునందు, యుద్ధవిష్ఠితః=యుద్ధమునందు స్థిరుడైన, మహేన్ద్రజిదపి=ఇంద్రజిత్తుకూడ, రౌద్రమ్=రౌద్రాస్త్రమును, అసృజత్=సృజించెను.

తా. లక్ష్మణుడు తొందరపడుచు వారుణాస్త్రమును ప్రయోగించగా యుద్ధమునందు స్థిరుడైన ఇంద్రజిత్తుకూడ యుద్ధమునందు, రౌద్రాస్త్రమును ప్రయోగించెను. 56

మూ. తేన తద్విహతం శస్త్రం వారుణం పరమాద్భుతమ్, 57
తతః క్రుద్ధో మహాతేజా ఇన్ద్రజిత్సమితింజయః,
ఆగ్నేయం సందధే దీప్తం స లోకం సంక్షిపన్నివ. 58

ప్ర. అ. తేన=ఆ రౌద్రాస్త్రముచేత, పరమాద్భుతమ్=చాల ఆశ్చర్యకరమైన, తత్=ఆ, వారుణమ్ అస్త్రమ్=వారుణాస్త్రము, విహతమ్=కొట్టబడినది. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సమితింజయః=యుద్ధమును జయించు, సః=ఆ, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, లోకమ్=లోకమును, సంక్షిపన్నివ=నశింపచేయుచున్నవాడు వలె, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, ఆగ్నేయమ్=ఆగ్నేయాస్త్రమును, సందధే=సంధించెను.

తా. ఆ రౌద్రాస్త్రము చాల ఆశ్చర్యకరమైన వారుణాస్త్రమును కొట్టివేసెను. పిమ్మట గొప్ప తేజస్సు గల, యుద్ధమును జయించు ఇంద్రజిత్తు కోపించినవాడై లోకమునంతనూ నశింపచేయ నున్నాడా అన్నట్లు, ప్రజ్వలించుచున్న ఆగ్నేయాస్త్రమును ప్రయోగించెను. 57, 58

మూ. సౌరేణాస్త్రేణ తద్వీరో లక్ష్మణః పర్యవారయత్,
అస్త్రం నివారితం దృష్ట్వా రావణిః క్రోధమూర్ఛితః, 59
ఆదదే నిశితం బాణమాసురం శత్రుదారణమ్.

ప్ర. అ. వీరః=వీరుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, సౌరేణ అస్త్రేణ=సౌరాస్త్రముచేత, తత్=దానిని, పర్యవారయత్=నివారింపచేసెను. అస్త్రమ్=అస్త్రమును, నివారితమ్=నివారింపబడినదానినిగా, దృష్ట్వా=చూచి, రావణిః=ఇంద్రజిత్తు, క్రోధమూర్ఛితః=క్రోధావిష్టుడై, శత్రుదారణమ్=శత్రువులను చీల్చివేయు, నిశితమ్=వాడియైన, ఆసురం బాణమ్=ఆసురాస్త్రముతో కూడిన బాణమును, ఆదదే=గ్రహించెను.

తా. వీరుడైన లక్ష్మణుడు సూర్యాస్త్రముచేత ఆ ఆగ్నేయాస్త్రమును నివారించెను. ఆ అస్త్రము నివారింపబడుట చూచి ఇంద్రజిత్తు క్రోధావిష్టుడై శత్రువినాశకమైన వాడియైన ఆసురబాణమును సంధించెను. 59

మూ. తస్మాచ్చాపాద్వినిష్పేతుర్భాస్వరాః కూటముద్గరాః, 60
శూలాని చ భుశుండ్యశ్చ గదాః ఖడ్గాః పరశ్వధాః.

ప్ర. అ. తస్మాత్=ఆ, చాపాత్=ధనస్సునుండి, భాస్వరాః=ప్రకాశించుచున్న, కూటముద్గరాః=కూటములు ముద్గరములు, శూలాని చ=శూలములు, భుశుండ్యశ్చ=భుశుండులు, గదాః=గదలు, ఖడ్గాః=ఖడ్గములు, పరశ్వధాః=గండ్రగొడ్డళ్ళు, వినిష్పేతుః=బయలుదేరినవి.

తా. ఆ ధనస్సునుండి ప్రకాశించుచున్న కూటములు, ముద్గరములు, శూలములు, భుశుండులు, గదలు, ఖడ్గములు, గండ్రగొడ్డళ్లు బయలుదేరినవి. 60

మూ. తద్దృష్ట్వా లక్ష్మణః సంఖ్యే ఘోరమస్త్రం సుదారుణమ్, 61
అవార్యం సర్వభూతానాం సర్వశస్త్రవిదారణమ్,
మాహేశ్వరేణ ద్యుతిమాంస్తదస్త్రం ప్రత్యవారయత్. 62

ప్ర. అ. ద్యుతిమాన్=కాంతి గల, లక్ష్మణః=లక్ష్మణుడు, సంఖ్యే=యుద్ధమునందు, సుదారుణమ్=చాల దారుణము, సర్వభూతానామ్=సమస్తభూతములకు, అవార్యమ్=నివారింప శక్యము కానిది, సర్వశస్త్రవిదారణమ్=సకల శస్త్రములను చీల్చివేయునది అయిన, తత్=ఆ, ఘోరమ్=ఘోరమైన, అస్త్రమ్=అస్త్రమును,

దృష్ట్వా=చూచి, మాహేశ్వరేణ=మాహేశ్వరాస్త్రముచేత, తత్=ఆ, అస్త్రమ్=అస్త్రమును, ప్రత్యవారయత్=నివారించెను.

తా. కాంతిమంతుడైన లక్ష్మణుడు యుద్ధమునందు చాల భయంకరము, సకల భూతములచేత నివారింప శక్యముకానిది, సకల శస్త్రములను చీల్చి వేయునది అయిన ఆ ఘోరమైన ఆసురాస్త్రమును చూచి దానిని మాహేశ్వరాస్త్రముచేత నివారించెను. 61, 62

మూ. తయోః సమభవద్యుద్ధమద్భుతం రోమహర్షణమ్,
గగనస్థాని భూతాని లక్ష్మణం పర్యవారయన్. 63

ప్ర. అ. తయోః=వాళ్ళిద్దరికీ, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, రోమహర్షణమ్=రోమాంచము కలిగించు, యుద్ధమ్=యుద్ధము, సమభవత్=ఆయెను. గగనస్థాని=ఆకాశమునందున్న, భూతాని=భూతములు, లక్ష్మణమ్=లక్ష్మణుని, పర్యవారయన్=చుట్టి నిలచినవి.

తా. వాళ్ళిద్దరికీ ఆశ్చర్యకరమైన, రోమాంచమును కలిగించు యుద్ధము జరిగెను. ఆకాశమునందు సంచరించు భూతములు లక్ష్మణుని చుట్టూ నిలచెను.

మూ. భైరవాభిరుతే భీమే యుద్ధే వానరరక్షసామ్,
భూతైర్బహుభిరాకాశం విస్మితైరావృతం బభౌ. 64

ప్ర. అ. వానరరక్షసామ్=వానరరాక్షసులయొక్క, భైరవాభిరుతే=భయంకరమైన ధ్వని గల, భీమే=భయంకరమైన, యుద్ధే=యుద్ధమునందు, విస్మితైః=ఆశ్చర్యముచెందిన, బహుభిః=అనేకమైన, భూతైః=ప్రాణులచేత, ఆవృతమ్=ఆవరించబడిన, ఆకాశమ్=ఆకాశము, బభౌ=ప్రకాశించెను.

తా. భయంకరమైన ధ్వనితో నిండిన, భయంకరమైన ఆ వానరరాక్షసుల మధ్య జరుగుచున్న యుద్ధమునందు ఆశ్చర్యపడుచున్న ప్రాణులచేత ఆవరింపబడినదై ఆకాశము ప్రకాశించెను. 64

మూ. ఋషయః పితరో దేవా గన్ధర్వగరుడోరగాః,
శతక్రతుం పురస్కృత్య రరక్షుర్లక్ష్మణం రణే. 65

ప్ర. అ. ఋషయః=ఋషులు, పితరః=పితృదేవతలు, దేవాః=దేవతలు, గన్ధర్వగరుడోరగాః=గంధర్వులు, గరుడులు, ఉరగులు, శతక్రతుమ్=దేవేంద్రుణ్ణి, పురస్కృత్య=ముందు ఉంచుకొని, లక్ష్మణం=లక్ష్మణుణ్ణి, రణే=యుద్ధమునందు, రరక్షుః=రక్షించిరి.

తా. దేవేంద్రుణ్ణి ముందు ఉంచుకొని నిలచి ఉన్న ఋషులు,

పితృదేవతలు, దేవతలు, గంధర్వులు, గరుడులు, ఉరగులు, యుద్ధములో లక్ష్మణుణ్ణి రక్షించిరి. 65

మూ. అథాన్యం మార్గణశ్రేష్ఠం సందధే రాఘవానుజః,
హుతాశనసమస్పర్శం రావణాత్మజదారణమ్. 66

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రాఘవానుజః=లక్ష్మణుడు, హుతాశనసమస్పర్శమ్=అగ్నితో సమానమైన స్పర్శ గలది, రావణాత్మజదారణమ్=ఇంద్రజిత్తును చీల్చివేయునది అయిన, అన్యమ్=మరియొక, మార్గణశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన బాణమును, సందధే=సంధించెను.

తా. పిమ్మట లక్ష్మణుడు అగ్ని స్పర్శవంటి స్పర్శ గలది, ఇంద్రజిత్తును చీల్చి వేయునది అయిన మరియొక శ్రేష్ఠమైన బాణమును సంధించెను. 66

మూ. సుపత్రమనువృత్తాఙ్గం సుపర్వాణం సుసంస్థితమ్,
సువర్ణవికృతం వీరః శరీరాన్తకరం శరమ్. 67
దురావారం దుర్విషహం రాక్షసానాం భయావహమ్,
ఆశీవిషవిషప్రఖ్యం దేవసంఘైః సమర్చితమ్. 68

ప్ర. అ. వీరః=వీరుడైన లక్ష్మణుడు, సుపత్రమ్=మంచి రెక్కలు గలది, అనువృత్తాఙ్గమ్=అనువృత్తమైన (మొదట సన్నముగాను క్రమముగా లావుగాను ఉన్న) శరీరము గలది, సుపర్వాణమ్=మంచి కణుపులు గలది, సుసంస్థితమ్=బాగుగా ఉన్నది, సువర్ణవికృతమ్=బంగారము చేత అలంకరింపబడినది, శరీరాన్తకరమ్=శరీరమునకు అంతము చేయునది, దురావారమ్=నివారింప శక్యముకానిది, దుర్విషహమ్=సహింప శక్యము కానిది, రాక్షసానామ్= రాక్షసులకు, భయావహమ్=భయమును కలిగించునది, ఆశీవిషవిషప్రఖ్యమ్=సర్పవిషముతో సమానము, దేవసంఘైః= దేవతల సముదాయముచేత, సమర్చితమ్=పూజింపబడినది అయిన, శరమ్=బాణమును (సంధించెను).

తా. వీరుడైన లక్ష్మణుడు సంధించిన ఆ బాణము మంచి రెక్కలతో, అనువృత్తమైన ఆకారముతో, అందమైన కణుపులతో చక్కగా ఉండెను. బంగారము చేత అలంకరించబడెను. అది శత్రువులను చంపివేయు సమర్థము. నివారింప శక్యముకానిది. సహింప శక్యము కానిది. రాక్షసులకు భయము కలిగించునది. సర్పవిషముతో సమానమైన ఆ బాణము దేవతలచేత పూజింపబడినది. 67, 68

మూ. యేన శక్రో మహాతేజా దానవానజయత్ప్రభుః,
పురా దేవాసురే యుద్ధే వీర్యవాన్ హరివాహనః. 69

ప్ర. అ. పురా=పూర్వము, దేవాసురే యుద్ధే=దేవాసురుల యుద్ధమునందు, మహాతేజాఃగొప్ప తేజస్సుగల, ప్రభుఃప్రభువైన, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, హరివాహనఃఆకుపచ్చని గుఱ్ఱములు గల, శక్రఃదేవేంద్రుడు, యేన=దేనిచేత, దానవాన్=దానవులను, అజయత్=జయించెనో ఆ బాణమును సంధించెను.

తా. పూర్వము దేవాసురయుద్ధమునందు గొప్ప తేజస్సు గలవాడు, సమర్థుడు, పరాక్రమవంతుడు, ఆకుపచ్చని గుఱ్ఱములు గలవాడు అయిన దేవేంద్రుడు ఈ బాణముచేతనే దానవులను జయించెను. 69

మూ. తదైన్ద్రమస్త్రం సౌమిత్రిఃసంయుగేష్వపరాజితమ్,
శరశ్రేష్ఠం ధనుఃశ్రేష్ఠే వికర్షన్నిదమబ్రవీత్, 70
లక్ష్మవాన్ లక్ష్మణో వాక్యమర్థసాధకమాత్మనఃం.

ప్ర. అ. సౌమిత్రిఃసుమిత్రాపుత్రుడు, లక్ష్మవాన్=శోభ కలవాడు అయిన, లక్ష్మణఃలక్ష్మణుడు, సంయుగేషు=యుద్ధములందు, అపరాజితమ్=ఓడింపబడని, తత్=ఆ, ఐన్ద్రమ్=ఇంద్రుని సంబంధమైన, అస్త్రమ్=అస్త్రమును, శరశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన బాణమును, ధనుఃశ్రేష్ఠే=శ్రేష్ఠమైన ధనస్సునందు, వికర్షన్=లాగుచు, ఆత్మనఃతనయొక్క, అర్థసాధకమ్=కార్యమును సాధించు, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సుమిత్రాపుత్రుడు, సౌందర్యశోభితుడు అయిన లక్ష్మణుడు యుద్ధములలో ఎన్నడూ ఓటమి లేని ఐంద్రాస్త్రమును, శ్రేష్ఠమైన బాణమును శ్రేష్ఠమైన ధనస్సునందు సంధించి లాగుచు తన కార్యమును సాధించు ఈ వాక్యమును పలికెను. 70

మూ. ధర్మాత్మా సత్యసన్ధశ్చ రామో దాశరథిర్యది, 71
పౌరుషే చాప్రతిద్వన్ద్వఃశరైనం జహి రావణిమ్.

ప్ర. అ. దాశరథిఃదశరథకుమారుడైన, రామఃరాముడు, ధర్మాత్మా=ధర్మాత్ముడు, సత్యసన్ధశ్చ=సత్యసంధుడు, పౌరుషే=పౌరుషమునందు, అప్రతిద్వన్ద్వఃచ యది=ఎదిరించువాడు లేనివాడు అయితే, శర=ఓ ! బాణమా! ఏనమ్=ఈ, రావణిమ్=ఇంద్రజిత్తును, జహి=చంపుము.

తా. ఓ ! బాణమా! రాముడు ధర్మాత్ముడైతే, సత్యసంధుడైతే, పౌరుషములో ఎదిరించగలవాడు ఎవడూ లేనివాడైతే ఈ ఇంద్రజిత్తును చంపుము.

మూ. ఇత్యుక్త్వా బాణమాకర్ణం వికృష్య తమజిహ్మగమ్, 72
లక్ష్మణఃసమరే వీరఃససర్జేన్ద్రజితం ప్రతి.

ప్ర. అ. వీరః=వీరుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, సమరే=యుద్ధమునందు, అజిహ్మగమ్=వంకర లేకుండా పోవు, బాణమ్=బాణమును, ఆకర్ణమ్=చెవి వరకు, వికృష్య=లాగి, ఇన్ద్రజితం ప్రతి=ఇంద్రజిత్తును గూర్చి, ససర్జ=విడచెను.

తా. వీరుడైన లక్ష్మణుడు ఇట్లు పలికి వంకర లేకుండా (ఋజువుగా) వెళ్లు ఆ బాణమును చెవివరకు లాగి, యుద్ధమునందు, ఇంద్రజిత్తు పై ప్రయోగించెను.

మూ. ఐన్ద్రాస్త్రేణ సమాయుజ్య లక్ష్మణః పరవీరహా, 73
తచ్ఛిరః సశిరస్త్రాణం శ్రీమజ్జ్వలితకుణ్డలమ్,
ప్రమథ్యేన్ద్రజితః కాయాత్పాతయామాస భూతలే. 74

ప్ర. అ. పరవీరహా=శత్రువీరులను సంహరించు, లక్ష్మణః=లక్ష్మణుడు, ఐన్ద్రాస్త్రేణ=ఐంద్రాస్త్రముచేత, సమాయుజ్య=కూర్చి, సశిరస్త్రాణమ్=శిరఃకవచముతో కూడిన, శ్రీమత్=శోభాయుక్తమైన, జ్వలితకుణ్డలమ్=ప్రకాశించుచున్న కుండలములు గల, తత్=ఆ, శిరః=శిరస్సును, ప్రమథ్య=ఛేదించి, ఇన్ద్రజితః=ఇంద్రజిత్తుయొక్క, కాయాత్=శరీరమునుండి, భూతలే=నేలమీద, పాతయామాస=పడగొట్టెను.

తా. శత్రువీరసంహారకుడైన లక్ష్మణుడు ఐంద్రాస్త్రమును ప్రయోగించి, శిరఃకవచముతో కూడిన, శోభాయుక్తమైన, ప్రకాశించుచున్న కుండలములు గల శిరస్సును ఇంద్రజిత్తు శరీరమునుండి ఖండించి నేలమీద పడవేసెను.73, 74

మూ. తద్రాక్షసతనూజస్య భిన్నస్కన్ధం శిరో మహత్,
తపనీయనిభం భూమౌ దదృశే రుధిరోక్షితమ్. 75

ప్ర. అ. భిన్నస్కన్ధమ్=ఖండించబడిన మొండెము గల, రుధిరోక్షితమ్=రక్తముచేత తడపబడిన, రాక్షసతనూజస్య=ఇంద్రజిత్తుయొక్క, మహత్=పెద్దదైన, తత్ శిరః=ఆ శిరస్సు, తపనీయనిభమ్=బంగారముతో సమానమై, భూమౌ=నేలమీద, దదృశే=చూడబడెను.

తా. మూపునుండి వేరుచేయబడిన పెద్దదైన ఆ ఇంద్రజిత్తు శిరస్సు రక్తముచేత తడపబడినదై నేలమీద సువర్ణమయము వలె కనబడెను. 75

మూ. హతః స నిపపాతాథ ధరణ్యాం రావణాత్మజః,
కవచీ సశిరస్త్రాణో విప్రవిద్ధశరాసనః. 76

ప్ర. అ. అథ=అటుపిమ్మట, కవచీ=కవచముకలవాడు, సశిరస్త్రాణః=శిరఃకవచముతో కూడినవాడు, విప్రవిద్ధశరాసనః=దూరముగా విసిరివేయబడిన ధనస్సు కలవాడు అయిన, సః రావణాత్మజః=ఆ ఇంద్రజిత్తు, హతః=చంపబడినవాడై,

ధరణ్యామ్=నేలమీద, నిపపాత హ=పడిపోయెను.

తా. కవచమును, శిరోరక్షక మగు ఆచ్ఛాదనమును ధరించిన ఆ ఇంద్రజిత్తు చంపబడినవాడై, ధనస్సు దూరముగా పడిపోగా నేలపై కూలెను.76

మూ. చుక్రుశుస్తే తతః సర్వే వానరాః సవిభీషణాః,
హృష్యన్తో నిహతే తస్మిన్ దేవా వృత్రవధే యథా. 77

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సవిభీషణాః=విభీషణునితో కూడిన, తే=ఆ, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, తస్మిన్=అతడు, నిహతే=చంపబడినవాడ గుచుండగా, వృత్రవధే=వృత్రాసురునివధయందు, దేవాః యథా=దేవతలు వలె, హృష్యన్తః=సంతోషించుచు, చుక్రుశుః=అరచిరి.

తా. అప్పుడు ఆ వానరులందరు, విభీషణుడూ కూడ ఆతడు చంపబడుటచే, వృత్రాసురుడు చంపబడినప్పుడు దేవతల వలె సంతోషించుచు ఆనందముతో అరచిరి. 77

మూ. అథాన్తరిక్షే భూతానామృషీణాం చ మహాత్మనామ్,
జజ్ఞేఽథ జయసంనాదో గన్ధర్వాప్సరసామపి. 78

ప్ర. అ. అథ=అటుపిమ్మట, అన్తరిక్షే=ఆకాశమునందు, భూతానామ్=భూతములయొక్క, మహాత్మనామ్=మహాత్ములైన, ఋషీణాం చ=ఋషులయొక్క, అథ=మరియు, గన్ధర్వాప్సరసాం చ=గంధర్వులయొక్క అప్సరసలయొక్క, జయసంనాదః=జయధ్వని, జజ్ఞే=పుట్టెను.

తా. పిమ్మట ఆకాశముపై ఉన్న మహాత్ములైన ఋషులు, గంధర్వులు, అప్సరసలు ఇతరభూతములు జయధ్వానములను చేసిరి. 78

మూ. పతితం తమభిజ్ఞాయ రాక్షసీ సా మహాచమూః,
వధ్యమానా దిశో భేజే హరిభిర్జితకాశిభిః. 79

ప్ర. అ. రాక్షసీ=రాక్షససంబంధమైన, సా=ఆ, మహాచమూః=గొప్పసేన, జితకాశిభిః=జయముచేత ప్రకాశించుచున్న, హరిభిః=వానరులచేత, వధ్యమానా=కొట్టబడుచు, తమ్=ఆతనిని, పతితమ్=పడిపోయిన వానినిగా, అభిజ్ఞాయ=గుర్తించి, దిశః=దిక్కులను, భేజే=పొందెను.

తా. ఆతడు పడిపోవుట చూచి ఆ రాక్షససేన జయముతో ప్రకాశించుచున్న వానరులచేత కొట్టబడుచున్నదై దిక్కులకు పోయెను. 79

మూ. వానరైర్వధ్యమానాస్తే శస్త్రాణ్యుత్సృజ్య రాక్షసాః,
లఙ్కామభిముఖాః సస్రుర్భ్రష్టసంజ్ఞాః ప్రధావితాః. 80

ప్ర. అ. తే రాక్షసాః=ఆ రాక్షసులు, వానరైఃవానరులచేత, వధ్యమానాఃచంపబడుచున్నవారై, శస్త్రాణిఆయుధములను, ఉత్సృజ్యవిడచి, భ్రష్టసంజ్ఞాఃనశించిన సంజ్ఞ గలవారై, ప్రధావితాఃపరుగెత్తుచున్నవారై, లఙ్కామ్ అభిముఖాఃలంకను గూర్చి అభిముఖులై, సస్రుఃవెళ్ళిరి.

తా. ఆ వానరులు చంపివేయుచుండగా ఆ రాక్షసులు ఆయుధములు విడచి, సంజ్ఞ లేనివారై, పరుగెత్తుచు లంక వైపు వెళ్ళిపోయిరి. 80

మూ. దుద్రువుర్బహుధా భీతా రాక్షసాః శతశో దిశః,
త్యక్త్వా ప్రహరణాన్ సర్వే పట్టిశాసిపరశ్వధాన్. 81

ప్ర. అ. భీతాఃభయపడిన, సర్వే రాక్షసాఃరాక్షసులందరూ, ప్రహరణాన్=ఆయుధములను, పట్టిశాసిపరశ్వధాన్=పట్టిసములను, ఖడ్గములను, గండ్రగొడ్డళ్ళను, త్యక్త్వావిడచి, బహుధాఅనేకవిధములుగా, శతశఃవందలకొలది, దిశఃదిక్కులను గూర్చి, దుద్రువుఃపరుగెత్తిరి.

తా. భయపడిన ఆ రాక్షసులందరు వందలకొలది కలసి ఆయుధములను, పట్టిశములను, ఖడ్గములను, గండ్రగొడ్డళ్ళను విడచి దిక్కులు పట్టి పారిపోయిరి. 81

మూ. కేచిల్లఙ్కాం పరిత్రస్తాః ప్రవిష్టా వానరార్దితాః,
సముద్రే పతితాః కేచిత్ కేచిత్ పర్వతమాశ్రితాః. 82

ప్ర. అ. వానరార్దితాఃవానరులచేత పీడింపబడిన, కేచిత్=కొందరు, పరిత్రస్తాఃభయపడిన వారై, లఙ్కామ్=లంకను, ప్రవిష్టాఃప్రవేశించిరి. కేచిత్=కొందరు, సముద్రేసముద్రమునందు, పతితాఃపడిపోయిరి. కేచిత్=కొందరు, పర్వతమ్=పర్వతమును, ఆశ్రితాఃఆశ్రయించిరి.

తా. వానరులచేత పీడింపబడి కొందరు భయపడినవారై లంకలో ప్రవేశించిరి. క'ందరు సముద్రములో పడిపోయిరి. కొందరు పర్వతమును ఆశ్రయించిరి. 82

మూ. హతమిన్ద్రజితం దృష్ట్వా శయానం చ రణక్షితౌ,
రాక్షసానాం సహస్రేషు న కశ్చిత్ప్రత్యదృశ్యత. 83

ప్ర. అ. హతమ్=చంపబడిన, రణక్షితౌ=యుద్ధభూమియందు, శయానమ్=శయనించి ఉన్న, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును, దృష్ట్వా=చూచి, రాక్షసా

నామ్=రాక్షసులయొక్క, సహస్రేషు=సహస్రములలో, కశ్చిత్=ఒక్కడును, న ప్రత్యదృశ్యత=చూడబడలేదు.

తా. ఇంద్రజిత్తు చంపబడి యుద్ధభూమిలో పడి ఉండుట చూడగానే వేలకొలది రాక్షసులలో ఒక్కడు కూడ కనబడకుండపోయెను. 83

మూ. యథాస్తంగత ఆదిత్యే నావతిష్ఠన్తి రశ్మయః,
తథా తస్మిన్నిపతితే రాక్షసాస్తే గతా దిశః. 84

ప్ర. అ. ఆదిత్యే=సూర్యుడు, అస్తం గతే=అస్తమించగా, రశ్మయః=కిరణములు, యథా=ఎట్లు, నావతిష్ఠన్తి=ఉండవో, తథా=అట్లే, తస్మిన్=అతడు, నిపతితే=పడినవాడగుచుండగా, తే రాక్షసాః=ఆ రాక్షసులు, దిశః=దిక్కులను గూర్చి, గతాః=వెళ్లిరి.

తా. సూర్యుడు అస్తమించగానే కిరణాలు నిలవ నట్లు ఇంద్రజిత్తు మరణించగానే ఆ రాక్షసులు దిక్కులు పట్టి పోయిరి. 84

మూ. శాన్తరశ్మిరివాదిత్యో నిర్వాణ ఇవ పావకః,
బభూవ స మహాబాహుర్వ్యపాస్తగతజీవితః. 85

ప్ర. అ. వ్యపాస్తగతజీవితః=జారవిడవబడిన అవయవములతో కూడి పోయిన జీవితము గల, మహాబాహుః=గొప్ప బాహువులు గల, సః=అతడు, శాన్తరశ్మిః=శాంతించిన కిరణములు గల, ఆదిత్యః ఇవ=సూర్యుడు వలె, నిర్వాణః=ఆరిపోయిన, పావకః ఇవ=అగ్నివలె, బభూవ=ఆయెను.

తా. ప్రాణములు పోయి, అవయవములు జారవిడచి పడియున్న ఆ మహాబాహువైన ఇంద్రజిత్తు కిరణములు శాంతించిన సూర్యుడు వలె, ఆరిపోయిన అగ్నివలె ఉండెను. 85

మూ. ప్రశాన్తపీడాబహులో వినష్టారిః ప్రహర్షవాన్,
బభూవ లోకః పతితే రాక్షసేన్ద్రసుతే తదా. 86

ప్ర. అ. తదా=అప్పుడు, రాక్షసేన్ద్రసుతే=ఇంద్రజిత్తు, పతితే=పడిపోయినవాడగుచుండగా, లోకః=లోకము, వినష్టారిః=నశించిన శత్రువు కలదై, ప్రశాన్తపీడాబహులః=శాంతించిన అధికమైన పీడ గలదై, ప్రహర్షవాన్=సంతోషము గలది, బభూవ=ఆయెను.

తా. ఆ ఇంద్రజిత్తు మరణించగానే అప్పుడు లోక మంతా, శత్రువు నశించుటచే చాలవరకు పీడ తొలగిపోయి సంతోషించినది. 86

మూ. హర్షం చ శక్రో భగవాన్ సహ సర్వైర్మహర్షిభిః,
జగామ నిహతే తస్మిన్ రాక్షసే పాపకర్మణి. 87

ప్ర. అ. పాపకర్మణి=పాపకర్మలు గల, తస్మిన్ రాక్షసే=ఆ రాక్షసుడు, నిహతే=చంపబడిన వాడగుచుండగా, భగవాన్=భగవంతుడైన, శక్రః=దేవేంద్రుడు, సర్వైః=సమస్తమైన, మహర్షిభిః సహ=మహర్షులతో కూడ, హర్షమ్=సంతోషమును, జగామ=పొందెను.

తా. పాపాత్ముడైన ఆ రాక్షసుడు మరణించుటచే సకలమహర్షులు, భగవంతుడైన దేవేంద్రుడు సంతోషించిరి. 87

మూ. ఆకాశే చాపి దేవానాం శుశ్రువే దున్దుభిస్వనః,
నృత్యద్భిరప్సరోభిశ్చ గన్ధర్వైశ్చ మహాత్మభిః. 88

ప్ర. అ. ఆకాశే=ఆకాశమునందు, దేవానామ్=దేవతలయొక్క, దున్దుభిస్వనః=దుందుభిధ్వని, నృత్యద్భిః=నాట్యముచేయుచున్న, అప్సరోభిః=అప్సరఃస్త్రీల చేత, మహాత్మభిః=మహాత్ములైన, గన్ధర్వైశ్చ=గంధర్వులచేత చేయబడిన ధ్వని, శుశ్రువే=వినబడెను.

తా. ఆకాశమునందు దేవతల దుందుభిధ్వని, నాట్యముచేయుచున్న అప్సరసల నాట్యధ్వని, మహాత్ములైన గంధర్వుల గీతధ్వని వినబడెను. 88

మూ. ఎవర్షుః పుష్పవర్షాణి తదద్భుతమివాభవత్,
ప్రశశంసుర్హతే తస్మిన్ రాక్షసే క్రూరకర్మణి. 89

ప్ర. అ. క్రూరకర్మణి=క్రూరమైన కర్మగల, తస్మిన్ రాక్షసే=ఆ రాక్షసుడు, హతే=చంపబడినవాడగుచుండగా, పుష్పవర్షాణి=పుష్పవర్షములను, ఎవర్షుః=వర్షించిరి. ప్రశశంసుః=ప్రశంసించిరి. తత్=అది, అద్భుతమివ= ఆశ్చర్యకరముగా, అభవత్=ఆయెను.

తా. క్రూరమైన కర్మలు గల ఆ రాక్షసుడు చంపబడగానే దేవతలు స్తుతించుచు పుష్పవర్షములు కురిపించిరి. ఆది ఆశ్చర్యకరముగా ఉండెను. 89

మూ. శుద్ధా ఆపో నభశ్చైవ జహ్రుషుర్దేవదానవాః,
ఆజగ్ముః పతితే తస్మిన్ సర్వలోకభయావహే. 90

ప్ర. అ. సర్వలోకభయావహే=సకలలోకములకు భయము కలిగించు, తస్మిన్=అతడు, పతితే=పడిపోయినవాడగుచుండగా, ఆపః=ఉదకములు, నభశ్చైవ= ఆకాశము కూడ, శుద్ధాః=నిర్మలములైనవి. దేవదానవాః=దేవతలు దానవులు, జహ్రుషుః=సంతోషించిరి. ఆజగ్ముః=అక్కడికి వచ్చిరి.

తా. సకలలోకములకు భయమును కలిగించిన ఆ ఇంద్రజిత్తు పడిపోయిన వెంటనే ఉదకములు, ఆకాశము కూడ నిర్మలములయ్యెను. దేవతలు, దానవులు సంతోషించి అక్కడికి వచ్చిరి. 90

మూ. ఊచుశ్చ సహితాస్తుష్టా దేవగన్ధర్వదానవాః,
విజ్వరాః శాన్తకలుషా బ్రాహ్మణా విచరన్త్వితి. 91

ప్ర. అ. దేవగన్ధర్వదానవాః=దేవతలు, గంధర్వులు, దానవులు, తుష్టాః=సంతోషించినవారై, సహితాః=కలిసినవారై, బ్రాహ్మణాః=బ్రాహ్మణులు, శాన్తకలుషాః=శాంతించిన దుఃఖము కలవారై, విజ్వరాః=భయము లేనివారై, విచరన్తు=సంచరించెదరు గాక, ఇతి=అని, ఊచుశ్చ=పలికిరి కూడ.

తా. సంతోషించిన దేవగంధర్వదానవులు కలిసి "బ్రాహ్మణులు ఎట్టి భయము ఆపదలు లేనివారై సంచరించెదరుగాక" అని పలికిరి. 91

మూ. తతోఽభ్యనన్దన్ సంహృష్టాస్సమరే హరియూథపాః,
తమప్రతిబలం దృష్ట్వా హతం నైర్ఋతపుంగవమ్. 92

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సమరే=యుద్ధమునందు, హతమ్=చంపబడిన, అప్రతిబలమ్=ఎదిరించు బలము లేని, తమ్=ఆ, నైర్ఋతపుంగవమ్=రాక్షసశ్రేష్ఠుణ్ణి, దృష్ట్వా=చూచి, హరియూథపాః=వానరసేనానాయకులు, సంహృష్టాః=సంతోషించినవారై, అభ్యనన్దన్=అభినందించిరి.

తా. ఎదిరించు బలము లేని ఆ రాక్షసశ్రేష్ఠుడు యుద్ధములో చంపబడుట చూచి వానరసేనానాయకులు సంతోషించి లక్ష్మణుణ్ణి అభినందించిరి. 92

మూ. విభీషణో హనూమాంశ్చ జామ్బవాంశ్చర్క్షయూథపః,
విజయేనాభినన్దన్తస్తుష్టువుశ్చాపి లక్ష్మణమ్. 93

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, హనూమాంశ్చ=హనుమంతుడు, ఋక్ష యూథపః=భల్లూకసేనానాయకుడైన, జామ్బవాన్ చ=జాంబవంతుడు, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, విజయేన=విజయముచేత, అభినన్దన్తః=అభినందించుచున్నవారై, తుష్టువుః చ అపి=స్తుతించిరి కూడ.

తా. విభీషణుడు, హనుమంతుడు, భల్లూకప్రభువైన జాంబవంతుడు లక్ష్మణుణ్ణి జయము పొందినందుకు అభినందించుచు స్తుతించిరి. 93

మూ. క్ష్వేడన్తశ్చ ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవంగమాః,
లబ్ధలక్ష్యా రఘుసుతం పరివార్యోపతస్థిరే. 94

ప్ర. అ. లబ్ధలక్ష్యాః=పొందబడిన లక్ష్యము గల, ప్లవంగమాః=వానరులు,

క్ష్వేడన్తశ్చ=సింహనాదములు చేయుచు, ప్లవన్తశ్చ=గంతులువేయుచు, గర్జన్తశ్చ=గర్జించుచు, రఘుసుతమ్=లక్ష్మణుణ్ణి, పరవార్య=చుట్టి, ఉపతస్థిరే=సమీపించిరి.

తా. తమ లక్ష్యమును సాధించిన వానరులు సింహనాదములు చేయుచు, ఎగురుచు, గర్జించుచు లక్ష్మణుని చుట్టూ చేరి నిలచిరి. 94

మూ. లాంగూలాని ప్రవిధ్యన్తః స్ఫోటయన్తశ్చ వానరాః,
లక్ష్మణో జయతీత్యేవం వాక్యం విశ్రావయంస్తదా. 95

ప్ర. అ. తదా=అప్పుడు, వానరాః=వానరులు, లాంగూలాని=తోకలను, ప్రవిధ్యన్తః=ఎత్తికొట్టుచు, స్ఫోటయన్తః చ=జబ్బలు చరచుచు, లక్ష్మణః జయతి=లక్ష్మణుడు జయించుచున్నాడు, ఇత్యేవమ్=ఇట్లు, వాక్యమ్=వాక్యమును, విశ్రావయన్=వినిపించిరి.

తా. అప్పుడు వానరులు తోకలు గట్టిగా కదుపుచు, జబ్బలు చరచుచు "లక్ష్మణుడు జయించుచున్నాడు" అను వాక్యమును పలికిరి. 95

మూ. అన్యోన్యం చ సమాశ్లిష్య హరయో హృష్టమానసాః,
చక్రురుచ్చావచగుణా రాఘవాశ్రయసత్కథాః. 96

ప్ర. అ. హరయః=వానరులు, హృష్టమానసాః=సంతోషించిన మనస్సు గలవారై, అన్యోన్యమ్=పరస్పరము, సమాశ్లిష్య=కౌగిలించుకొని, ఉచ్చావచగుణాః=వివిధములైన గుణములు గల, రాఘవాశ్రయసత్కథాః=లక్ష్మణునకు సంబంధించిన ఉత్తమకథలను, చక్రుః=చేసిరి.

తా. వానరులు సంతోషించిన మనస్సు గలవారై పరస్పరము కౌగలించుకొని వివిధ గుణములు గల లక్ష్మణునకు సంబంధించిన ఉత్తమకథలను చెప్పుకొనిరి.

మూ. తదసుకరమథాభివీక్ష్య హృష్టాః
ప్రియసుహృదో యుధి లక్ష్మణస్య కర్మ,
పరమముపలభన్ మనఃప్రహర్షం
వినిహతమిన్ద్రారిపుం నిశమ్య దేవాః. 97

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే నవతితమః పర్గః.

ప్ర. అ. దేవాః=దేవతలు, ఇన్ద్రారిపుమ్=ఇంద్రజిత్తును, వినిహతమ్=చంపబడినవానినిగా, నిశమ్య=విని, అథ=అటుపిమ్మట, ప్రియసుహృదః=ప్రియమిత్రుడైన, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, తత్=ఆ, అసుకరమ్=చేయుటకు శక్యముకాని, కర్మ=కర్మను, యుధి=యుద్ధమునందు, అభివీక్ష్య=చూచి, హృష్టాః=సంతోషించినవారై,

పరమమ్=గొప్ప, మనఃప్రహర్షమ్=మనస్సుయొక్క ఆనందమును, ఉపలభన్=పొందిరి.

తా. దేవతలు ఇంద్రజిత్తు చంపబడినాడని విని, తమ ప్రియమిత్రుడైన లక్ష్మణుడు చేసిన, ఎవరూ యుద్ధములో చేయజాలని ఆ పనిని చూచి, మనస్సులో గొప్ప ఆనందమును పొందిరి. 97

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో తొంబదవసర్గ సమాప్తము.

# అథ ఏకనవతితమః సర్గః

*[లక్ష్మణవిభీషణాదులు రామునివద్దకు వచ్చి ఇంద్రజిద్వధవృత్తాంతము తెలుపుట, రాముడు సంతోషించి లక్ష్మణుని కౌగిలించుకొనుట, సుషేణుడు లక్ష్మణాదులకు చికిత్స చేయుట.]*

మూ. రుధిరక్లిన్నగాత్రస్తు లక్ష్మణః శుభలక్షణః,
బభూవ హృష్టస్తం హత్వా శక్రజేతారమాహవే. 1

ప్ర. అ. రుధిరక్లిన్నగాత్రః=రక్తముచేత తడిసిన శరీరము గల, శుభలక్షణాః=మంగళకరములైన లక్షణములు గల, లక్ష్మణః=లక్ష్మణుడు, ఆహవే=యుద్ధమునందు, తమ్=ఆ, శక్రజేతారమ్=ఇంద్రజిత్తును, హత్వా=చంపి, హృష్టః=సంతోషించినవాడుగా, బభూవ=ఆయెను.

తా. రక్తముచేత తడిసిన శరీరము గల శుభలక్షణవంతుడైన లక్ష్మణుడు యుద్ధమునందు ఆ ఇంద్రజిత్తును సంహరించి సంతోషము పొందెను. 1

మూ. తతః స జామ్బవన్తం చ హనూమన్తం చ వీర్యవాన్,
సంనిపత్య మహాతేజాస్తాంశ్చ సర్వాన్ వనౌకసః. 2
ఆజగామ తతః శీఘ్రం యత్ర సుగ్రీవరాఘవౌ,
విభీషణమవష్టభ్య హనూమన్తం చ లక్ష్మణః. 3

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, హనూమన్తంచ=హనుమంతుణ్ణి, సర్వాన్=సమస్తమైన, తాన్=ఆ, వనౌకసః చ=వానరులను, సంనిపత్య=నమస్కరించి, తతః=అచటినుండి, విభీషణమ్=విభీషణుణ్ణి, హనూమన్తం చ=హనుమంతుణ్ణి, అవష్టభ్య=ఆనుకొని, సుగ్రీవరాఘవౌ=సుగ్రీవరాములు, యత్ర=ఎక్కడ ఉన్నారో అక్కడికి, శీఘ్రమ్=శీఘ్రముగా, ఆజగామ=వచ్చెను.

తా. పరాక్రమవంతుడు, మహాతేజఃశాలీ అయిన లక్ష్మణుడు జాంబవంతునకు హనుమంతునకు ఆ వానరు లందరికి నమస్కరించి, విభీషణ - హనుమంతులమీద ఊతకై ఆనుకుని రామసుగ్రీవులున్న చోటికి వచ్చెను.

వి. "సంనివర్త్య మహాతేజాః సహ సర్వైః ప్లవంగమైః" అను ప్రాచ్యపాఠము బాగున్నది". "జాంబవదాదులను వేనుకకు మరల్చి" అని అర్థము.2, 3,

మూ. తతో రామమభిక్రమ్య సౌమిత్రిరభివాద్య చ,
తస్థౌ భ్రాతృసమీపస్థః శక్రస్యేన్ద్రానుజో యథా. 4

ప్ర. అ. తతః=అటు పిమ్మట, సౌమిత్రిః=లక్ష్మణుడు, రామమ్=రాముణ్ణి, అభిక్రమ్య=సమీపించి, అభివాద్య చ=నమస్కరించి, శక్రస్య=దేవేంద్రుని సమీపమునందు, అనుజో యథా=ఆతని తమ్ముడైన ఉపేంద్రుడు వలె, భ్రాతృసమీపస్థః=సోదరుని సమీపమునందున్నవాడై, తస్థౌ=నిలచెను.

తా. పిమ్మట లక్ష్మణుడు రాముణ్ణి సమీపించి అభివాదనము చేసి దేవేంద్రుని సమీపమునందు ఉపేంద్రుడు వలె ఆ సోదరుని సమీపమునందు నిలచెను. 4

మూ. నిష్టనన్నివ చాగత్య రాఘవాయ మహాత్మనే,
ఆచచక్షే తదా వీరో ఘోరమిన్ద్రజితో వధమ్. 5

ప్ర. అ. తదా=అప్పుడు, వీరః=వీరుడైన లక్ష్మణుడు, ఆగత్య=వచ్చి, మహాత్మనే=మహాత్ముడైన, రాఘవాయ=రామునకు, నిష్టనన్నివ=గొణుగుచున్నవాడు వలె, ఇన్ద్రజితః=ఇంద్రజిత్తుయొక్క, ఘోరమ్=ఘోరమైన, వధమ్=వధను గూర్చి, ఆచచక్షే=చెప్పెను.

తా. అప్పుడు వీరుడైన లక్ష్మణుడు మహాత్ముడైన రాముణ్ణి సమీపించి, అలసి ఉండుటచే అస్పష్టమైన వాక్కుతో గొణుగుచున్నట్లు ఆతనికి ఘోరమైన ఇంద్రజిత్సంహారమును గూర్చి చెప్పెను. 5

మూ. రావణేస్తు శిరశ్ఛిన్నం లక్ష్మణేన మహాత్మనా,
న్యవేదయత రామాయ తదా హృష్టో విభీషణః. 6

ప్ర. అ. తదా=అప్పుడు, విభీషణః=విభీషణుడు, హృష్టః=సంతోషించినవాడై, మహాత్మనా=మహాత్ముడైన, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, రావణేః=ఇంద్రజిత్తుయొక్క, శిరః=శిరస్సును, ఛిన్నమ్=ఛేదించబడినదానినిగా, రామాయ=రామునకు, న్యవేదయత=తెలిపెను.

తా. అప్పుడు విభీషణుడు సంతోషించుచు "మహాత్ముడైన లక్ష్మణునిచేత ఇంద్రజిత్తు శిరస్సు ఛేదించబడినది" అని రామునకు తెలిపెను.(లక్ష్మణుడు వినయముచేత అస్పష్టముగా చెప్పిన విషయమును విభీషణుడు స్పష్టముగా చెప్పెనని భావము.) 6

మూ. శ్రుత్వైవ తు మహావీర్యో లక్ష్మణేనేన్ద్రజిద్వధమ్,
ప్రహర్షమతులం లేభే వాక్యం చేదమువాచ హ. 7

ప్ర. అ. మహావీర్యః=గొప్ప పరాక్రమము గల రాముడు, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, ఇన్ద్రజిద్వధమ్=ఇంద్రజిత్తుయొక్క వధను, శ్రుత్వైవ తు=వినగానే, అతులమ్=సాటిలేని, ప్రహర్షమ్=సంతోషమును, లేభే=పొందెను. ఇదమ్=ఈ, వాక్యం చ=వాక్యమును కూడ, ఉవాచ హ=పలికెను.

తా. గొప్ప పరాక్రమము గల రాముడు, లక్ష్మణుడు ఇంద్రజిత్తును వధించి నట్లు విని చాలా సంతోషించెను. ఈ వాక్యమును కూడ పలికెను. 7

మూ. సాధు లక్ష్మణ తుష్టోఽస్మి కర్మ చాసుకరం కృతమ్,
రావణేర్హి వినాశేన జితమిత్యుపధారయ. 8

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! సాధు=బాగున్నది. తుష్టః=సంతోషించినవాడను, అస్మి=అయితిని. అసుకరమ్=సులభముగా చేయ శక్యము కాని, కర్మ=పని, కృతమ్=చేయబడినది. రావణేః=ఇంద్రజిత్తుయొక్క, వినాశేన=సంహారముచేత, జితమ్ ఇతి=జయము పొందబడినది అని, ఉపధారయ=నిర్ణయించుము.

తా. లక్ష్మణా! బాగున్నది; సంతోషించినాను. సులభముగా చేయ శక్యము కాని పని చేసినావు. ఇంద్రజిత్తు మరణించినాడు గాన ఇక మనకు జయము లభించిన దని నిశ్చయించుకొనుము. 8

మూ. స తం శిరస్యుపాఘ్రాయ లక్ష్మణం కీర్తివర్ధనమ్,
లజ్జమానం బలాత్స్నేహాదజ్కమారోప్య వీర్యవాన్, 9
ఉపవేశ్య తముత్సజ్గే పరిష్వజ్యావపీడితమ్,
భ్రాతరం లక్ష్మణం స్నిగ్ధం పునః పునరుదైక్షత. 10

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సః=ఆ రాముడు, కీర్తివర్ధనమ్=కీర్తిని వృద్ధి పొందించు, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుణ్ణి, శిరసి=శిరస్సుమీద, ఉపాఘ్రాయ=వాసనచూచి, లజ్జమానమ్=సిగ్గుపడుచున్న ఆతనిని, స్నేహాత్=స్నేహమువలన, బలాత్=బలాత్కారముగా, అజ్కమ్=తొడను, ఆరోప్య=అధిష్ఠింపజేసి, భ్రాతరమ్=సోదరుడైన, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుణ్ణి, ఉత్సజ్గే=ఒడిలో, ఉపవేశ్య=కూర్చుండబెట్టుకొని, అవపీడతమ్=పీడించునట్లుగా, పరిష్వజ్య=కౌగలించుకొని, స్నిగ్ధమ్=స్నేహపూర్వకముగా, పునః పునః=మాటిమాటికి, ఉదైక్షత=చూచెను.

తా. పరాక్రమవంతుడైన ఆ రాముడు కీర్తిని వృద్ధిపొందించు లక్ష్మణుణ్ణి శిరస్సుపై మూర్కొని, ఆతడు సిగ్గుపడుచున్నను స్నేహపూర్వకముగా బలాత్కారముగా, తన తొడపై కూర్చుండపెట్టుకొనెను. ఆ విధముగా సోదరుడైన లక్ష్మణుణ్ణి ఒడిలో కూర్చుండబెట్టుకొని, గాఢముగా కౌగలించుకొని, స్నేహపూర్వకముగా మాటిమాటికి ఆతనినే చూచెను. 9, 10.

మూ. శల్యసంపీడితం శస్తం నిఃశ్వసన్తం తు లక్ష్మణమ్,
రామస్తు దుఃఖసంతప్తం తం తు నిఃశ్వాసపీడితమ్, 11
మూర్ధ్ని చైనముపాఘ్రాయ భూయః సంస్పృశ్య చ త్వరన్,
ఉవాచ లక్ష్మణం వాక్యమాశ్వాస్య పురుషర్షభః. 12

ప్ర. అ. పురుషర్షభః=పురుషశ్రేష్ఠుడైన, రామః=రాముడు, శల్యసంపీడితమ్=శల్యములచేత పీడింపబడిన, శస్తమ్=శత్రువుచేత బాధింపబడిన, నిఃశ్వసన్తమ్=నిట్టూర్చుచున్న, లక్ష్మణమ్=మంచి లక్షణములు గల, దుఃఖసంతప్తమ్=బాధచేత పీడితుడైన, నిఃశ్వాసపీడితమ్=నిట్టూర్పులచే పీడించబడిన, తమ్=ఆ, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, మూర్ధ్ని=శిరస్సునందు, ఉపాఘ్రాయ=వాసనచూచి, ఏనమ్=ఇతనిని, భూయః=మరల, సంస్పృశ్య చ=స్పృశించి, ఆశ్వాస్య=ఊరడించి, త్వరన్=తొందరపడుచు, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. శత్రువుచే హింసింపబడిన ఆ లక్ష్మణుడు శల్యములచేత పీడింపబడి నిట్టూర్చుచుండెను. నొప్పులచేత బాధపడుచూ, తీవ్రముగా వగర్చుచుండెను. అట్టి ఆ లక్ష్మణుణ్ణి, పురుషశ్రేష్ఠుడైన రాముడు శిరస్సుపై మూర్కొని మాటిమాటికీ ఆతని శరీరమును తడవుచూ ఓదార్చి తొందరపడుచు ఇట్లు పలికెను. 11, 12

మూ. కృతం పరమకళ్యాణం కర్మ దుష్కరకర్మణా,
అద్య మన్యే హతే పుత్రే రావణం నిహతం యుధి. 13

ప్ర. అ. దుష్కరకర్మణా=చేయ శక్యముకాని కర్మ గల నీచేత, పరమకళ్యాణమ్=మిక్కిలి మంగళప్రదమైన, కర్మ=పని, కృతమ్=చేయబడినది. అద్య=ఇప్పుడు, పుత్రే=పుత్రుడు, హతే=చంపబడినవాడగుచుండగా, యుధి=యుద్ధమునందు, రావణమ్=రావణుణ్ణి, నిహతమ్=చంపబడినవానినిగా, మన్యే=తలచుచున్నారు.

తా. ఎవ్వరూ చేయజాలని పని చేయగలిగిన నీవు చాల మంగళకరమైన పని చేసినావు. ఇప్పుడు పుత్రుడు చంపబడుటచేత యుద్ధములో రావణుడు చంపబడినట్లే అని తలచుచున్నాను. 13

మూ. అద్యాహం విజయీ శత్రౌ హతే తస్మిన్ దురాత్మని,
రావణస్య నృశంసస్య దిష్ట్యా వీర త్వయా రణే, 14
ఛిన్నో హి దక్షిణో బాహుః స హి తస్య వ్యపాశ్రయః.
విభీషణహనూమద్భ్యం కృతం కర్మ మహద్రణే. 15

ప్ర. అ. దురాత్మని=దురాత్ముడైన, తస్మిన్=ఆ, శత్రౌ=శత్రువు, హతే=చంపబడినవాడగుచుండగా, అద్య=ఇప్పుడు, అహమ్=నేను, విజయీ=విజయవంతుడను.

వీర=ఓ! వీరుడా! రణే=యుద్ధమునందు, త్వయా=నీచేత, దిష్ట్యా=అదృష్టవశముచేత, నృశంసస్య=క్రూరుడైన, రావణస్య=రావణునియొక్క, దక్షిణః=కుడిదైన, బాహుః=బాహువు, ఛిన్నో హి=నరికివేయబడినదిగదా! సః=అతడు, తస్య=వానికి, వ్యపాశ్రయః హి=ఆశ్రయము కదా. రణే=యుద్ధమునందు, విభీషణహనూమద్భ్యామ్=విభీషణ, హనుమంతులచేత, మహత్=గొప్పదైన, కర్మ=పని, కృతమ్=చేయబడినది.

తా. దురాత్ముడైన ఆ శత్రువు ఈ నాడు చంపబడుటచే నేను విజయవంతుడను అయినాను. వీరుడవైన లక్ష్మణా! నీవు యుద్ధములో క్రూరుడైన రావణుని కుడి బాహువును అదృష్టవశముచే నరికివేసినావు. ఆ రావణునకు ఇంద్రజిత్తే ప్రధానమైన ఆశ్రయము కదా! విభీషణుడూ, హనుమంతుడూ కూడ యుద్ధములో గొప్ప పని చేసినారు. 14, 15,

మూ. అహోరాత్రైస్త్రిభిర్వీరః కథంచిద్వినిపాతితః,
నిరమిత్రః కృతోఽస్మ్యద్య నిర్యాస్యతి హి రావణః, 16
బలవ్యూహేన మహతా శ్రుత్వా పుత్త్రం నిపాతితమ్.

ప్ర. అ. వీరః=వీరుడైన ఇంద్రజిత్తు, త్రిభిః=మూడు, అహోరాత్రైః=అహోరాత్రములచేత, కథంచిత్=ఎట్లో, వినిపాతితః=పడగొట్టబడినాడు. అద్య=ఇప్పుడు, నిరమిత్రః=శత్రువులు లేనివాడనుగా, కృతః అస్మి=చేయబడితిని. రావణః=రావణుడు, పుత్రమ్=పుత్రుణ్ణి, నిపాతితమ్=పడగొట్టబడినవానినిగా, శ్రుత్వా=విని, మహతా=గొప్ప, బలవ్యూహేన=సేనావ్యూహముతో, నిర్యాస్యతి హి=బయలుదేరివచ్చును గదా?

తా. వీరుడైన ఆ ఇంద్రజిత్తును మూడు అహోరాత్రములు పోరాడి, ఎట్లో చంపివేసినావు. ఇప్పుడు నాకు శత్రువులు లేకుండా చేసినావు. ఎందుచేత ననగా కుమారుడు చంపబడినట్లు విని రావణుడు పెద్ద సైన్యముతో బయలుదేరి రాగలడు. 16

మూ. తం పుత్రవధసన్తప్తం నిర్యాన్తం రాక్షసాధిపమ్, 17
బలేనావృత్య మహతా నిహనిష్యామి దుర్జయమ్.

ప్ర. అ. పుత్రవధసన్తప్తమ్=పుత్రుని వధచేత దుఃఖితుడైన, నిర్యాన్తమ్=బయలుదేరి వచ్చుచున్న, దుర్జయమ్=జయింప శక్యముకాని, తం రాక్షసాధిపమ్=ఆ రావణుణ్ణి, మహతా=గొప్పదైన, బలేన=బలముచేత, ఆవృత్య=కప్పివేసి, నిహనిష్యామి=చంపెదను.

తా. పుత్రవధచేత పీడితుడై బయలుదేరి వచ్చుచున్న జయింపశక్యముకాని ఆ రావణుణ్ణి గొప్ప బలముచేత అడ్డగించి చంపివేసెదను. 17

మూ. త్వయా లక్ష్మణ నాథేన సీతా చ పృథివీ చ మే, 18
న దుష్ప్రాపా హతే తస్మిన్ శక్రజేతరి చాహవే.

ప్ర. అ. లక్ష్మణ=ఓ! లక్ష్మణా! నాథేన=రక్షకుడవైన, త్వయా=నీచేత, ఆహవే=యుద్ధమునందు, తస్మిన్=ఆ, శక్రజేతరి=ఇంద్రజిత్తు, హతే=చంపబడిన వాడగుచుండగా, మే=నాకు, సీతా చ=సీతయు, పృథివీ చ=ఈ భూమి, దుష్ప్రాపా=పొంద శక్యముగానిది, న=కాదు.

తా. లక్ష్మణా! నా సంరక్షకుడవైన నీవు యుద్ధములో ఆ ఇంద్రజిత్తును చంపివేసినావు. అందుచే నాకు సీత గాని, ఈ భూమండలము కాని పొంద శక్యముకానిది కాదు. 18

మూ. స తం భ్రాతరమాశ్వాస్య పరిష్వజ్య చ రాఘవః, 19
రామః సుషేణం ముదితః సమాభాష్యేదమబ్రవీత్.

ప్ర. అ. రాఘవః=రఘువంశ సంజాతుడైన, సః రామః=ఆ రాముడు, తం భ్రాతరమ్=ఆ సోదరుణ్ణి, ఆశ్వాస్య=ఓదార్చి, పరిష్వజ్య చ=కౌగిలించుకొని. ముదితః=సంతోషించుచున్నవాడై, సుషేణమ్=సుషేణుణ్ణి, సమాభాష్య=పిలచి, ఇదమ్=ఈ వాక్యమును, ఆబ్రవీత్=పలికెను.

తా. ఆ రాముడు లక్ష్మణుణ్ణి ఈ విధముగా ఓదార్చి, కౌగిలించుకొని, సంతోషించుచు, సుషేణుణ్ణి పిలిచి ఇట్లు పలికెను. 19

మూ. సశల్యోఽయం మహాప్రాజ్ఞః సౌమిత్రిర్మిత్రవత్సలః, 20
యథా భవతి సుస్వస్థస్తథా త్వం సముపాచర.

ప్ర. అ. మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధిమంతుడైన, మిత్రవత్సలః=మిత్రులయందు ప్రేమ గల, సశల్యః=శల్యములతో కూడిన, అయం సౌమిత్రిః=ఈ లక్ష్మణుడు, సుస్వస్థః=బాగా స్వస్థుడుగా, యథా=ఎట్లు, భవతి=అగునో, తథా=అట్లు, త్వమ్=నీవు, సముపాచర=ఉపచారము చేయుము.

తా. గొప్ప బుద్ధిమంతుడూ, మిత్రులయందు ప్రేమ కలవాడూ అయిన ఈ లక్ష్మణుడు శరీరమంతా శల్యములతో నిండి ఉన్నాడు. ఇతడు పూర్తిగా స్వస్థ డగునట్లు చికిత్స చేయుము. 20

మూ. విశల్యః క్రియతాం క్షిప్రం సౌమిత్రిః సవిభీషణః, 21
ఋక్షవానరసైన్యానాం శూరాణాం ద్రుమయోధినామ్,
యే చాప్యన్యేఽత్ర యుధ్యన్తి సశల్యా వ్రణినస్తథా, 22
తేఽపి సర్వే ప్రయత్నేన క్రియన్తాం సుఖినస్తథా.

ప్ర. అ. సవిభీషణుఁ=విభీషణునితో కూడిన, సౌమిత్రిఁ=లక్ష్మణుడు, క్షిప్రమ్=శీఘ్రముగా, విశల్యుఁ=శల్యములు లేనివాడుగా, క్రియతామ్=చేయబడుగాక. భుక్షవానర సైన్యానామ్=భల్లూక - వానర సైన్యములయొక్క, ద్రుమయోధినామ్=వృక్షములతో యుద్ధము చేయు, శూరాణామ్=శూరులలో, యే చ=ఏ, అన్యే=ఇతరులు, అత్ర=ఇక్కడ, యుధ్యన్తి=యుద్ధము చేసినారో, పశల్యాఁ=శల్యములతో కూడిన వారో, తథా=మరియు, వ్రణినఁ=వ్రణములు కలవారో, తే సర్వే ఽపి=వారందరూ కూడ, తథా=అట్లే, ప్రయత్నేన=ప్రయత్నముచేత, సుఖినఁ=సుఖవంతులుగా, క్రియన్తామ్=చేయబడుదురుగాక.

తా. వెంటనే లక్ష్మణునికీ విభీషణునికీ కూడ శల్యము లన్నీ తొలిగించుము. భల్లూక సైన్యములకూ, వానర సైన్యములకూ చెందిన, వృక్షములతో యుద్ధము చేయు శూరులలో ఎవరు యుద్ధము చేసినారో, శల్యములు గుచ్చుకొని ఉన్నారో, గాయపడి ఉన్నారో వారందరికీ కూడ ప్రయత్నపూర్వకముగా చికిత్స చేసి, వారిని సుఖవంతులను చేయుము. 21, 22

మూ. ఏవముక్తస్స రామేణ మహాత్మా హరియూథపఁ, 23
లక్ష్మణాయ దదౌ నస్తఁ సుషేణఁ పరమౌషధమ్.

ప్ర. అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తఁ=పలుకబడిన, మహాత్మా=మహాత్ముడైన, హరియూథపఁ=వానర సేనానాయకుడైన, సఁ సుషేణఁ=ఆ సుషేణుడు, లక్ష్మణాయ=లక్ష్మణుని కొరకు, నస్తఁ=నాసికనుండి, పరమౌషధమ్=గొప్ప ఔషధమును దదౌ=ఇచ్చెను.

తా. మహాత్ముడూ, వానర సేనానాయకుడూ ఐన ఆ సుషేణుడు రాముని ఆజ్ఞ ప్రకారము లక్ష్మణునకు నాసిక ద్వారా ఉత్తమమైన ఔషధమును ఇచ్చెను. 23

మూ. స తస్య గంధమాఘ్రాయ విశల్యఁ సమపద్యత, 24
తదా నిర్వేదనశ్చైవ సంరూఢవ్రణ ఏవ చ.

ప్ర. అ. సఁ=లక్ష్మణుడు, తదా=అప్పుడు, తస్య=ఆ ఔషధముయొక్క, గంధమ్=వాసనను, ఆఘ్రాయ= వాసనచూచి, విశల్యఁ=శల్యములు లేనివాడుగానూ, నిర్వేదనశ్చైవ=బాధ లేనివాడుగానూ, సంరూఢవ్రణ ఏవ చ= మానిపోయిన గాయములు కలవాడుగానూ, సమపద్యత=అయ్యెను.

తా. ఆ ఔషధమును వాసనచూడగానే లక్ష్మణుని శరీరములోని శల్యము లన్నీ తొలగిపోయెను. బాధ తగ్గెను. గాయములు మానిపోయెను. 24

మూ. విభీషణముఖానాం చ సుహృదాం రాఘవాజ్ఞయా, 25
సర్వవానరముఖ్యానాం చికిత్సామకరోత్తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, రాఘవాజ్ఞయా=రాముని ఆజ్ఞచేత, విభీషణముఖానామ్=విభీషణుడు మొదలైన, సుహృదామ్=స్నేహితులయొక్క, సర్వవానరముఖ్యానామ్=సమస్తవానరనాయకులయొక్క, చికిత్సామ్=చికిత్సను, అకరోత్=చేసెను.

తా. అప్పుడు రాముని ఆజ్ఞచేత అతడు విభీషణుడు మొదలైన స్నేహితులకూ, సమస్త వానరనాయకులకూ చికిత్స చేసెను. 25

మూ. తతః ప్రకృతిమాపన్నో హృతశల్యో గతక్లమః, 26
సౌమిత్రిర్ముముదే తత్ర క్షణేన విగతజ్వరః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సౌమిత్రిః=లక్ష్మణుడు, హృతశల్యః=హరింపబడిన శల్యములు గలవాడై, గతక్లమః=పోయిన అలసట కలవాడై, విగతజ్వరః=తొలగిన బాధ కలవాడై, క్షణేన=క్షణకాలముచేత, ప్రకృతిమ్=స్వాస్థ్యమును, ఆపన్నః=పొందినవాడై, తత్ర=అక్కడ, ముముదే=సంతోషించెను.

తా. పిమ్మట లక్ష్మణుడు శల్యములు తొలగిపోయి, అలసట తగ్గి, బాధ ఉపశమించుటచే క్షణకాలములో స్వాస్థ్యమును పొంది సంతోషముతో ఉండెను.

మూ. తదైవ రామః ప్లవగాధిపస్తథా
విభీషణశ్చర్క్షపతిశ్చ వీర్యవాన్,
అవేక్ష్య సౌమిత్రిమరోగముత్థితం
ముదా ససైన్యాః సుచిరం జహర్షిరే. 27

ప్ర. అ. తదైవ=అప్పుడు, రామః=రాముడు, తథా=మరియు, ప్లవగాధిపః=సుగ్రీవుడూ, విభీషణశ్చ=విభీషణుడూ, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, ఋక్షపతిశ్చ=జాంబవంతుడూ, ససైన్యాః=సైన్యములతో కూడినవారై, అరోగమ్=రోగము లేకుండగా, ఉత్థితమ్=లేచిన, సౌమిత్రిమ్=లక్ష్మణుణ్ణి, అవేక్ష్య=చూచి, సుచిరమ్=చాలా కాలము, జహర్షిరే=సంతోషించిరి.

తా. అప్పుడు రోగము లేకుండగా లేచిన లక్ష్మణుణ్ణి చూచి రాముడు, సుగ్రీవుడు, విభీషణుడు, పరాక్రమవంతుడైన జాంబవంతుడూ అందరు సైనికులూ కూడా చాలసేపు సంతోషించిరి. 27

మూ. అపూజయత్ కర్మ స లక్ష్మణస్య
సుదుష్కరం దాశరథిర్మహాత్మా,

బభూవ హృష్టో యుధి వానరేన్ద్రో
నిశమ్య తం శక్రజితం నిపాతితమ్. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకనవతితమః సర్గః.

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, సః దాశరథిః=ఆ రాముడు, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, సుదుష్కరమ్=చేయుటకు చాలకష్టమైన, కర్మ=పనిని, అపూజయత్=కొనియాడెను. వానరేన్ద్రిః=సుగ్రీవుడు, తం శక్రజితమ్=ఆ ఇంద్రజిత్తును, యుధి=యుద్ధమునందు, నిపాతితమ్=పడగొట్టబడినవానినిగా, నిశమ్య=విని, హృష్టిః=సంతోషించినవాడు, బభూవ=ఆయెను.

తా. రాముడు, లక్ష్మణుడు చేసిన ఆ చాల కష్టమైన పనిని కొనియాడెను. యుద్ధరంగములో ఇంద్రజిత్తు చంపబడినా డని విని సుగ్రీవుడు సంతోషించెను.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో తొంబదిఒకటవ సర్గ సమాప్తము.

# అథ ద్వినవతితమః సర్గః

*[రావణుడు శోకించుట, సుపార్శ్వుడు ఓదార్చుటచే అతడు సీతను చంపుటనుండి విరమించుట]*

మూ. తతః పౌలస్త్యసచివాః శ్రుత్వా చేన్ద్రజితో వధమ్,
ఆచచక్షురభిజ్ఞాయ దశగ్రీవాయ సత్వరాః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పౌలస్త్యసచివాః=రావణుని మంత్రులు, ఇన్ద్రజితః=ఇంద్రజిత్తుయొక్క, వధమ్=వధను, శ్రుత్వా=విని, సత్వరాః=తొందరతో కూడినవారై, అభిజ్ఞాయ=(ఆ విషయమును నిశ్చయపూర్వకముగా) తెలిసికొని, దశగ్రీవాయ=రావణునకు, ఆచచక్షుః=చెప్పిరి.

తా. పిమ్మట రావణుని మంత్రులు ఇంద్రజిత్తు వధను విని, ఆ విషయము ధ్రువీకరించుకొని, తొందరతో కూడినవారై రావణునకు తెలిపిరి.1

మూ. యుద్ధే హతో మహారాజ లక్ష్మణేన తవాత్మజః,
విభీషణసహాయేన మిషతాం నో మహాద్యుతిః. 2

ప్ర. అ. మహారాజ=మహారాజా! తవ=నీయొక్క, మహాద్యుతిః=గొప్ప కాంతి గల, ఆత్మజః=కుమారుడు, యుద్ధే=యుద్ధమునందు, నః=మేము, మిషతామ్=చూచుచుండగా, విభీషణసహాయేన=విభీషణుడు సహాయుడుగా గల, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, హతః=చంపబడినాడు.

తా. మహారాజా! విభీషణుని సాహాయ్యముతో లక్ష్మణుడు, యుద్ధములో మేమందరము చూచుచుండగనే మహాతేజఃశాలియైన నీ పుత్రుణ్ణి చంపివేసినాడు.

మూ. శూరః శూరేణ సంగమ్య సంయుగేష్వపరాజితః,
లక్ష్మణేన హతః శూరః పుత్రస్తే విబుధేన్ద్రజిత్. 3
గతః స పరమాన్ లోకాన్ శరైః సంతాప్య లక్ష్మణమ్.

ప్ర. అ. శూరః=శూరుడు, సంయుగేషు=యుద్ధములయందు, అపరాజితః=ఓడింపబడనివాడు,తే పుత్రః=నీ పుత్రుడు, విబుధేన్ద్రజిత్=దేవేంద్రుణ్ణి జయించిన, శూరః=ఆ శూరుడు, శూరేణ=శూరుడైన, లక్ష్మణేన=లక్ష్మణునితో, సంగమ్య=తలబడి, హతః=చంపబడినాడు. సః=అతడు, శరైః=బాణములచేత,

లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, సంతాప్య=పీడించి, పరమాన్ లోకాన్=ఉత్తమలోకములను గూర్చి, గతః=వెళ్లినాడు.

తా. యుద్ధములలో పరాజయము చెందనివాడు, దేవేంద్రుని జయించిన వాడు, అయిన శూరుడైన నీ పుత్రుడు శూరుడైన లక్ష్మణునితో యుద్ధమునకు తలబడి, బాణములచేత లక్ష్మణునికి పీడ కలిగించి ఉత్తమలోకములకు వెళ్లిపోయినాడు.3

మూ. స తం ప్రతిభయం శ్రుత్వా వధం పుత్రస్య దారుణమ్, 4
ఘోరమింద్రజితః సంఖ్యే కశ్మలం ప్రావిశన్మహత్.

ప్ర. అ. సః=అతడు, సంఖ్యే=యుద్ధమునందు, పుత్రస్య=పుత్రుడైన, ఇన్ద్రజితః=ఇంద్రజిత్తుయొక్క, ప్రతిభయమ్=భయంకరము, దారుణమ్=దారుణము, ఘోరమ్=ఘోరమూ అయిన, తం వధమ్=ఆ వధను, శ్రుత్వా=విని, మహత్=గొప్ప, కశ్మలమ్=మూర్ఛను, ప్రావిశత్=ప్రవేశించెను.

తా. యుద్ధములో తన పుత్రుడైన ఇంద్రజిత్తు చంపబడినా డను ఘోరము, దారుణము, భయంకరము అయిన ఆ వార్త విని అతడు దీర్ఘమైన మూర్ఛ పొందెను. 4

మూ. ఉపలభ్య చిరాత్సంజ్ఞాం రాజా రాక్షసపుంగవః, 5
పుత్రశోకాకులో దీనో విలలాపాకులేన్ద్రియః.

ప్ర. అ. రాజా=రాజైన, రాక్షసపుంగవః=రావణుడు, చిరాత్=చిరకాల మునకు, సంజ్ఞామ్=సంజ్ఞను, ఉపలభ్య=పొంది, పుత్రశోకాకులః=పుత్రశోకముతో వ్యాకులుడై, దీనః=దీనుడై, ఆకులేన్ద్రియః=వ్యాకులములైన ఇంద్రియములు గలవాడై, విలలాప=విలపించెను.

తా. రాక్షసరాజైన ఆ రావణునకు చాల సేపటికి సంజ్ఞ వచ్చెను. ఆతని ఇంద్రియములు పనిచేయకుండెను. అతడు పుత్రశోకముచేత వ్యాకులుడై విలపించెను. 5

మూ. హా రాక్షసచమూముఖ్య మమ వత్స మహాబల, 6
జిత్వేన్ద్రిం కథమద్య త్వం లక్ష్మణస్య వశం గతః.

ప్ర. అ. హా=అయ్యో! రాక్షసచమూముఖ్య=రాక్షస సేనలో ప్రధా నుడా! మమ వత్స=నా పుత్రుడా! మహాబల=గొప్ప బలము గలవాడా! ఇన్ద్రిమ్=ఇంద్రుణ్ణి, జిత్వా=జయించి, త్వమ్=నీవు, అద్య=ఇప్పుడు, కథమ్=ఎట్లు, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, వశం గతః=వశము పొందినావు?

తా. అయ్యో! రాక్షస సైన్యముఖ్యుడా! నా పుత్రుడా! మహాబలము

కలవాడా! ఇంద్రుణ్ణి కూడా జయించిన నీవు ఈనాడు లక్ష్మణునిచేతిలో ఎట్లు ఓడిపోయినావు? 6

మూ. నను త్వమిషుభిః క్రుద్ధో భిన్ద్యాః కాలాన్తకావపి, 7
మన్దరస్యాపి శృఙ్గాణి కిం పునర్లక్ష్మణం యుధి.

ప్ర. అ. క్రుద్ధః=కోపించిన, త్వమ్=నీవు, ఇషుభిః=బాణములచేత, కాలాన్తకౌ అపి=కాలుణ్ణి, యముణ్ణి కూడ, మన్దరస్య=మందరపర్వతముయొక్క, శృఙ్గాణ్యపి=శిఖరములను కూడ, భిన్ద్యాః ననుః=భేదింతువుకదా? యుధి=యుద్ధమునందు, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, కిం పునః=చెప్పనేల?

తా. కోపము వచ్చినచో నీవు బాణాలచేత కాలపురుషుణ్ణి, యముణ్ణి, మందరపర్వతశిఖరములనూ కూడ భేదించగలవాడవుకదా! యుద్ధములో లక్ష్మణుణ్ణి భేదించుటను గూర్చి చెప్పవలెనా. 7

మూ. అద్య వైవస్వతో రాజా భూయో బహుమతో మమ, 8
యేనాద్య త్వం మహాబాహో సంయుక్తః కాలధర్మణా.

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా, యేన=ఏ యమునిచేత, అద్య=నేడు, త్వమ్=నీవు, కాలధర్మణా=మరణముతో, సంయుక్తః=చేర్చబడినావో, అట్టి, వైవస్వతః=సూర్యుని పుత్రుడైన, రాజా=యమధర్మరాజు, మమ=నాకు, అద్య=ఇప్పుడు, భూయః=అధికముగా, బహుమతః=బహుమానపాత్రుడు.

తా. ఓ! మహాబాహూ! నీకు కూడ మరణము కల్పించిన ఆ యముడు చాల బలవంతు డని నా కిప్పుడు ఆతనిపై గౌరవము పెరుగుచున్నది. 8

మూ. ఏష పన్థాః సుయోధానాం సర్వామరగణేష్వపి, 9
యః కృతే హన్యతే భర్తుః స పుమాన్ స్వర్గమృచ్ఛతి.

ప్ర. అ. సర్వామరగణేష్వపి=సమస్తదేవతాగణములలో కూడ, సుయోధానామ్=గొప్ప వీరులకు, ఏషః=ఇది, పన్థాః=మార్గము. యః=ఎవడు, భర్తుః కృతే=ప్రభువు నిమిత్తమై, హన్యతే=చంపబడునో, సః పుమాన్=ఆ పురుషుడు, స్వర్గమ్=స్వర్గమును, ఋచ్ఛతి=పొందును.

తా. సమస్తదేవతలలో కూడ గొప్ప యోధులకు ఇదే మార్గము. ప్రభువుకొరకై ప్రాణములను విడచువాడు స్వర్గమును పొందును. 9

మూ. అద్య దేవగణాః సర్వే లోకపాలా మహర్షయః, 10
హతమిన్ద్రజితం దృష్ట్వా సుఖం స్వప్స్యన్తి నిర్భయాః.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును, హతమ్=చంపబడి నవానినిగా, దృష్ట్వా=చూచి, సర్వే=సమస్తమైన, దేవగణాఃదేవతల గణములు, లోకపాలాఃలోకపాలకులు, మహర్షయఃమహర్షులు, నిర్భయాఃభయములేనివారై, సుఖమ్=సుఖముగా, స్వప్స్యన్తి=నిద్రించగలరు.

తా. ఇంద్రజిత్తు మరణించుటను చూచి సమస్తదేవతాగణములు, లోకపాలకులు, మహర్షులు ఇటుపై ఏ భయమూ లేనివారై సుఖముగా నిద్రించగలరు. 10

మూ. అద్య లోకాస్త్రయఃకృత్స్నా పృథివీ చ సకాననా, 11
ఏకేనేన్ద్రజితా హీనా శూన్యేవ ప్రతిభాతి మే.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, ఏకేన=ఒక్క, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుతో, హీనా=శూన్యమైన, సకాననా=అడవులతో కూడిన, కృత్స్నా=సమస్తమైన, పృథివీ=భూమి, మే=నాకు, శూన్యేవ=శూన్యమైనదిగా, ప్రతిభాతి=కనబడుచున్నది. త్రయఃమూడు, లోకాఃలోకములు శూన్యములుగా కనబడుచున్నవి.

తా. ఈనాడు ఒక ఇంద్రజిత్తు లేకపోవుటచేత అడవులతో కూడిన ఈ సమస్త భూమి, మూడు లోకాలూ కూడ నాకు శూన్యములుగా కనబడుచున్నవి.

మూ. అద్య నైర్ఋతకన్యానాం శ్రోష్యామ్యన్తఃపురే రవమ్, 12
కరేణుసంఘస్య యథా నినాదం గిరిగహ్వరే.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, అన్తఃపురే=అంతఃపురమునందు, నైర్ఋతకన్యానామ్=రాక్షసకన్యలయొక్క, రవమ్=ధ్వనిని, గిరిగహ్వరే=పర్వతగుహలో, కరేణుసంఘస్య=ఆడ ఏనుగుల సముదాయముయొక్క, నినాదం యథా=ధ్వనిని వలె, శ్రోష్యామి=వినగలను.

తా. ఇప్పుడు, పర్వతగుహలో ఆడ ఏనుగుల ధ్వనిని వలె అంతఃపురములో రాక్షసయువతుల విలాపమును వినగలను. 12

మూ. యౌవరాజ్యం చ లఙ్కాం చ రక్షాంసి చ పరంతప, 13
మాతరం మాం చ భార్యాశ్చ క్వ గతోఽసి విహాయ నఃమ.

ప్ర. అ. పరంతప=శత్రువులను పీడించువాడా! యౌవరాజ్యం చ=యౌవరాజ్యమును, లఙ్కాం చ=లంకను, రక్షాంసి చ=రాక్షసులను, మాతరమ్=తల్లిని, మాం చ=నన్ను, భార్యాశ్చ=భార్యలను, నఃమమ్మలను, విహాయ=విడచి, క్వ=ఎక్కడికి, గతఃఅసి=వెళ్లినావు?

తా. ఓ! శత్రుసంహారకా! యౌవరాజ్యమును, లంకను, రాక్షసులను, తల్లిని, నన్ను, భార్యలను, మమ్ములనందరినీ విడచి ఎక్కడికి వెళ్లినావు? 13

మూ. మమ నామ త్వయా వీర గతస్య యమసాదనమ్, 14
ప్రేతకార్యాణి కార్యాణి విపరీతే హి వర్తసే.

ప్ర. అ. వీర=వీరుడా! యమసాదనమ్=యమలోకమును గూర్చి, గతస్య=వెళ్లిన, మమ=నాయొక్క, ప్రేతకార్యాణి నామ=ప్రేతకార్యములు, త్వయా=నీచేత, కార్యాణి=చేయదగినవి కదా! విపరీతే=విపరీతమార్గమునందు, వర్తసే హి=ఉంటున్నావు కదా!

తా. వీరుడా! నేను మరణించిన పిదప నా ప్రేతకార్యములు నీవు చేయవలెను కదా! నీవు అందుకు విరుద్ధముగా చేసినావు కదా ? 14

మూ. స త్వం జీవతి సుగ్రీవే లక్ష్మణేన చ రాఘవే, 15
మమ శల్యమనుద్ధృత్య క్వ గతోఽసి విహాయ నః.

ప్ర. అ. సః త్వమ్=అట్టి నీవు, సుగ్రీవే=సుగ్రీవుడు, జీవతి=జీవించి ఉండగా, లక్ష్మణేన=లక్ష్మణునితో, రాఘవే=రాముడు జీవించి ఉండగా, మమ=నాయొక్క, శల్యమ్=బాధను, అనుద్ధృత్య=ఉద్ధరించకుండగా, నః=మమ్ము, విహాయ=విడచి, క్వ=ఎక్కడికి, గతః అసి=వెళ్లినావు.

తా. సుగ్రీవుడు, రామలక్ష్మణులూ ఇంకా జీవించియే ఉండగా, నీవు నా బాధలను తొలగించకుండగానే మమ్ములను విడచి ఎక్కడికి వెళ్లినావు?15

మూ. ఏవమాదివిలాపార్తం రావణం రాక్షసాధిపమ్, 16
ఆవివేశ మహాన్ కోపః పుత్రవ్యసనసంభవః.

ప్ర. అ. ఏవమాదివిలాపార్తమ్=ఈ మొదలైన విలాపముచేత పీడితుడైన, రాక్షసాధిపమ్=రాక్షసరాజైన, రావణమ్=రావణుణ్ణి, పుత్రవ్యసన సంభవః=పుత్రవ్యసనమువలన కలిగిన, మహాన్=గొప్ప, కోపః=కోపము, ఆవివేశ=ఆవేశించెను.

తా. ఈ విధముగా ఆర్తుడై విలపించుచున్న రాక్షసరాజైన ఆ రావణుణ్ణి పుత్రవ్యసనముచేత చాల కోపము ఆవహించెను. 16

మూ. ప్రకృత్యా కోపనం హ్యేనం పుత్రస్య పునరాధయః, 17
దీప్తం సందీపయామాసుర్ఘర్మే ఽర్కమివ రశ్మయః

ప్ర. అ. ప్రకృత్యా=స్వభావముచేత, కోపనమ్=కోపముగల, ఏనమ్=ఇతనిని, పుత్రస్య=పుత్రునియొక్క, ఆధయః=మనోవ్యథలు, ఘర్మే=గ్రీష్మర్తువునందు,

దీప్తమ్=ప్రజ్వలించుచున్న, అర్కమ్=సూర్యుణ్ణి, రశ్మయః ఇవ=కిరణములువలె, పునఃఇంకను, సందీపయామాసుఃప్రజ్వలింపచేసినవి.

తా. సహజముగానే కోపస్వభావము గల ఆతనిని పుత్రశోకమువలన కలిగిన మనోవ్యథ-ప్రకాశించుచున్న సూర్యుణ్ణి గ్రీష్మమునందు కిరణములు వలె, ఇంకను అధికముగా మండిపడునట్లు చేసినది. 17

మూ. లలాటే భ్రుకుటీభిశ్చ సంగతాభిర్వ్యరోచత, 18
యుగాన్తే సహనక్రైస్తు మహోర్మిభిరివోదధిః.

ప్ర. అ. లలాటే=లలాటమునందు, సంగతాభిఃకలిసిన, భ్రుకుటీభిఃకను బొమ్మల విరుపులచేత, యుగాన్తే=ప్రలయకాలమునందు, సహనక్రైఃమొసళ్లతో కూడిన, మహోర్మిభిఃగొప్ప తరంగములతో, ఉదధిఃఇవ=సముద్రము వలె, వ్యరోచత=ప్రకాశించెను.

తా. లలాటమునందు కలిసిన భ్రుకుటులతో ఆతడు ప్రళయకాలమునందు మొసళ్లతో కూడిన తరంగములతో సముద్రమువలె ప్రకాశించెను. 18

మూ. కోపాద్విజృమ్భమాణస్య వక్త్రాద్వ్యక్తమివ జ్వలన్, 19
ఉత్పపాత సధూమాగ్నిర్వ్రత్రస్య వదనాదివ.

ప్ర. అ. కోపాత్=కోపమువలన, విజృమ్భమాణస్య=ఆవులించుచున్న ఆతనియొక్క, వక్త్రాత్=ముఖమునుండి, వ్యక్తమ్=స్పష్టముగా, జ్వలన్నివ=మండుచున్నది వలె, వ్రత్రస్య=వ్రత్రాసురునియొక్క, వదనాదివ=ముఖమునుండి వలె, సధూమాగ్నిఃధూమముతో కూడిన అగ్ని, ఉత్పపాత=పైకి లేచెను.

తా. ఆతడు కోపముతో ఆవులించగా ఆతని ముఖమునుండి, వ్రత్రాసురుని ముఖమునుండి వలె స్పష్టముగా మండుచు, ధూమముతో కూడిన అగ్ని బయలుదేరెను. 19

మూ. స పుత్రవధసంతప్తః శూరః క్రోధవశం గతః, 20
సమీక్ష్య రావణో బుద్ధ్యా వైదేహ్యా రోచయద్వధమ్.

ప్ర. అ. పుత్రవధసంతప్తఃపుత్రుని వధచేత దుఃఖితుడైన, శూరఃశూరుడైన, సఃరావణఃఆ రావణుడు, క్రోధవశమ్=కోపవశమును, గతఃపొందినవాడై, బుద్ధ్యా=బుద్ధిచేత, సమీక్ష్య=చూచి, వైదేహ్యాఃసీతయొక్క, వధమ్=వధను, రోచయత్=ఇష్టపడెను.

తా. పుత్రుని వధచేత దుఃఖితుడైన శూరుడైన ఆ రావణుడు క్రోధమునకు వశుడై బుద్ధితో ఆలోచించి సీతను వధించవలె నని నిర్ణయించుకొనెను. 20

మూ. తస్య ప్రకృత్యా రక్తే చ రక్తే క్రోధాగ్నినా పి చ, 21
రావణస్య మహాఘోరే దీప్తే నేత్రే బభూవతుః.

ప్ర. అ. తస్య రావణస్య=ఆ రావణునియొక్క, ప్రకృత్యా=స్వభావముచేత, రక్తే చ=ఎఱ్ఱనివీ, క్రోధాగ్నినా పి చ=క్రోధాగ్ని చేత కూడ, రక్తే=ఎఱ్ఱనివీ అయిన, మహాఘోరే=చాల భయంకరములైన, నేత్రే=నేత్రములు, దీప్తే=మండుచున్నవిగా, బభూవతుః=అయినవి.

తా. స్వభావముచేతనే ఎఱ్ఱగా నున్న, కోపాగ్నిచేత కూడ ఇంకనూ ఎఱ్ఱగా అయిన చాలా భయంకరములైన ఆతని నేత్రములు ప్రజ్వలించినవి.21

మూ. ఘోరం ప్రకృత్యా రూపం తత్తస్య క్రోధాగ్నిమూర్ఛితమ్, 22
బభూవ రూపం క్రుద్ధస్య రుద్రస్యేవ దురాసదమ్.

ప్ర. అ. ప్రకృత్యా=స్వభావముచేత, ఘోరమ్=భయంకరమైన, క్రోధాగ్ని మూర్ఛితమ్=క్రోధాగ్నిచేత వ్యాప్తమైన, తస్య=ఆతనియొక్క, తత్ రూపమ్=ఆ రూపము, క్రుద్ధస్య=కోపించిన, రుద్రస్య ఇవ=రుద్రునియొక్క రూపము వలె, దురాసదమ్=సమీపింప శక్యము కానిది, బభూవ=ఆయెను.

తా. సహజముగా భయంకరమై, క్రోధాగ్నితో నిండిన ఆతని శరీరము కోపించిన రుద్రుని శరీరము వలె సమీపింప శక్యముకాని దయ్యెను. 22

మూ. తస్య క్రుద్ధస్య నేత్రాభ్యాం ప్రాపతన్నశ్రుబిన్దవః, 23
దీపాభ్యామివ దీప్తాభ్యాం సార్చిషః స్నేహబిన్దవః.

ప్ర. అ. క్రుద్ధస్య=కోపించిన, తస్య=ఆతనియొక్క, నేత్రాభ్యామ్=నేత్రము లనుండి, దీప్తాభ్యామ్=మండుచున్న, దీపాభ్యామ్=దీపములనుండి, సార్చిషః=అగ్ని జ్వాలతో కూడిన, స్నేహబిన్దవః ఇవ=తైలబిందువులు వలె, అశ్రుబిన్దవః=కన్నీటి చుక్కలు, ప్రాపతన్=రాలినవి.

తా. మండుచున్న కాగడాలనుండి మంటతో కూడిన తైలబిందువులు రాలినట్లు కోపించిన ఆతని నేత్రములనుండి కన్నీటి చుక్కలు రాలినవి. 23

మూ. దన్తాన్విదశతస్తస్య శ్రూయతే దశనస్వనః, 24
యన్త్రస్యాకృష్యమాణస్య మహతో దానవైరివ.

ప్ర. అ. దన్తాన్=దంతములను, విదశతః=కొరుకుచున్న, తస్య=రావ ణునియొక్క, దశనస్వనః=దంతధ్వని, దానవైః=దానవులచేత, ఆకృష్యమాణస్య= లాగబడుచున్న, మహతః=గొప్పదైన, యన్త్రస్యేవ=యంత్రముయొక్క ధ్వనివలె, శ్రూయతే=వినబడినది.

తా. అతడు పండ్లు పటపటా కొరకగా ఆ ధ్వని దానవులు లాగుచున్న పెద్దయంత్రము ధ్వనివలె వినబడెను. 24

మూ. కాలాగ్నిరివ సంక్రుద్ధో యాం యాం దిశమవైక్షత, 25
తస్యాం తస్యాం భయత్రస్తా రాక్షసాః సంవిలిల్యిరే.

ప్ర. అ. కాలాగ్నిరివ=ప్రలయకాలాగ్ని వలె, సంక్రుద్ధః=కోపించినవాడై, యాం యామ్=ఏ యే, దిశమ్=దిక్కును, అవైక్షత=చూచెనో, తస్యాం తస్యామ్=ఆ యా దిక్కునందు, రాక్షసాః=రాక్షసులు, భయత్రస్తాః=భయముచేత వణకుచున్నవారై, సంవిలిల్యిరే=అణగిపోయిరి.

తా. అతడు ప్రళయకాలాగ్ని వలె కోపించి ఏ యే దిక్కు చూచెనో ఆ యా దిక్కునందున్న రాక్షసులు అణిగి మణిగి ఉండిపోయిరి. 25

మూ. తమన్తకమివ క్రుద్ధం చరాచరచిఖాదిషుమ్, 26
వీక్షమాణం దిశః సర్వా రాక్షసా నోపచక్రముః.

ప్ర. అ. చరాచరచిఖాదిషుమ్=జంగమస్థావరములను తినివేయదలచిన, క్రుద్ధమ్=కోపించిన, అన్తకమివ=యముడు వలె ఉన్న, సర్వాః=సమస్తమైన, దిశః=దిక్కులను, వీక్షమాణమ్=చూచుచున్న, తమ్=ఆతనిని, రాక్షసాః=రాక్షసులు, నోపచక్రముః=సమీపించలేదు.

తా. జంగమ స్థావరరూపమైన జగత్తును తినివేయ సంకల్పించిన కోపించిన మృత్యుదేవత వలె ఉన్న ఆ రావణుడు అన్ని దిక్కుల వైపు చూచుచుండగా అందరు రాక్షసులూ కూడ ఆతనిని సమీపించుటకు భయపడిరి.

మూ. తతః పరమసంక్రుద్ధో రావణో రాక్షసాధిపః, 27
అబ్రవీద్రక్షసాం మధ్యే సంస్తమ్భయిషురాహవే.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పరమసంక్రుద్ధః=మిక్కిలి కోపించిన, రాక్షసాధిపః=రాక్షసప్రభువైన, రావణః=రావణుడు, ఆహవే=యుద్ధమునందు, సంస్తం భయిషుః=నిలువదలచినవాడై, రక్షసామ్=రాక్షసులయొక్క, మధ్యే=మధ్యయందు, అబ్రవీత్=పలికెను.

తా. పిదప రాక్షసరాజైన రావణుడు భయపడియున్న ఆ రాక్షసులను మరల యుద్ధమునందు స్థిరముగా నిలుపవలె నను కోరికతో ఆ రాక్షసుల మధ్య ఇట్లు పలికెను. 27

మూ. మయా వర్షసహస్రాణి చరిత్వా పరమం తపః, 28
తేషు తేష్వవకాశేషు స్వయంభూః పరితోషితః.

ప్ర. అ. మయా=నాచేత, వర్షసహస్రాణి=వేలకొలది సంవత్సరములు, పరమమ్=గొప్ప, తపః=తపస్సును, చరిత్వా=చేసి, తేషు తేషు=ఆ యా, అవకాశేషు=తపః సమాప్తులయందు, స్వయంభూః=బ్రహ్మదేవుడు, పరితోషితః=సంతోషింపచేయబడినాడు.

తా. నేను వేలకొలది సంవత్సరములు తపస్సుచేసి ఒక్కొక్క తపస్సు ముగిసినప్ప డెల్ల బ్రహ్మదేవుణ్ణి సంతోష పెట్టితిని. 28

మూ. తస్యైవ తపసో వ్యుష్ట్యా ప్రసాదాచ్చ స్వయంభువః, 29
నాసురేభ్యో న దేవేభ్యో భయం మమ కదాచన.

ప్ర. అ. తస్య=ఆ, తపసః ఏవ=తపస్సుయొక్కయే, వ్యుష్ట్యా=ఫలోదయముచేతను, స్వయంభువః=బ్రహ్మదేవునియొక్క, ప్రసాదాచ్చ=అనుగ్రహమువలన, మమ=నాకు, కదాచన=ఎన్నడూ, అసురేభ్యః=రాక్షసులనుండి, భయమ్=భయము, న=లేదు. దేవేభ్యః=దేవతలనుండి, న=లేదు.

తా. ఆ తపస్సు ఫల మీయుటకు ఉపక్రమించుటచేతను, బ్రహ్మదేవుని అనుగ్రహముచేతను నాకు ఎన్నడూ అసురులనుండి గాని, దేవతలనుండి గాని, భయము లేదు. 29

మూ. కవచం బ్రహ్మదత్తం మే యదాదిత్యసమప్రభమ్, 30
దేవాసురవిమర్దేషు న భిన్నం వజ్రముష్టిభిః.

ప్ర. అ. మే=నాకు, బ్రహ్మదత్తమ్=బ్రహ్మచేత ఇవ్వబడిన, ఆదిత్యసమప్రభమ్=సూర్యునితో సమానమైన కాంతిగల, యత్=ఏ, కవచమ్=కవచ మున్నదో, అది, దేవాసురవిమర్దేషు=దేవతలతోను అసురులతోను జరిగిన యుద్ధములందు, వజ్రముష్టిభిః=వజ్రముచేత గాని, పిడికిళ్ల చేత గాని, న భిన్నమ్=బ్రద్దలుకొట్టబడలేదు.

తా. నాకు బ్రహ్మదేవు డిచ్చిన, సూర్యుని వంటి కాంతి గల కవచమును, దేవతలతోను అసురులతోను జరిగిన యుద్ధములలో వజ్రాయుధము గాని, పిడికిళ్లు గాని బ్రద్దలుకొట్టలేదు. 30

మూ. తేన మామద్య సంయుక్తం రథస్థమిహ సంయుగే, 31
ప్రతీయాత్కోఽద్య మామాజౌ సాక్షాదపి పురన్దరః.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, ఇహ=ఈ, సంయుగే=యుద్ధమునందు, తేన=ఆ కవచముతో, సంయుక్తమ్=కూడిన, రథస్థమ్=రథమునందున్న, మామ్=నన్ను, అద్య=ఇప్పుడు, కః=ఎవడు, ఆజౌ=యుద్ధమునందు, సాక్షాత్=సాక్షాత్తు, పురన్దరః అపి=దేవేంద్రుడైనను, ప్రతీయాత్=ఎదుర్కొనును?

తా. ఇప్పుడీ యుద్ధములో ఆ కవచము ధరించి రథముమీద ఉన్న నన్ను సాక్షాత్తు దేవేంద్రుడైనను ఎవడు ఎదిరించగలడు?

వి. రావణుని కోపావేశమును సూచించుటకై "మామ్" "మామ్" "అద్య" "అద్య" అని పునరుక్తి, "సంయుగే" "ఆజౌ" అను పర్యాయపదముల ప్రయోగము చేయబడినది. 31

మూ. యత్తదాతిప్రసన్నేన సశరం కార్ముకం మహత్, 32
దేవాసురవిమర్దేషు మమ దత్తం స్వయంభువా.
అద్య తూర్యశతైర్భీమం ధనురుత్థాప్యతాం మమ. 33
రామలక్ష్మణయోరేవ వధాయ పరమాహవే.

ప్ర. అ. దేవాసురవిమర్దేషు=దేవాసురుల యుద్ధములయందు, తదా=అప్పుడు, అతిప్రసన్నేన=మిక్కిలి సంతోషించిన, స్వయంభువా=బ్రహ్మదేవునిచేత, సశరమ్=బాణములతో కూడిన, మహత్=గొప్పదైన, యత్=ఏ, కార్ముకమ్=ధనస్సు, పరమాహవే=మహాయుద్ధమునందు, రామలక్ష్మణయోః=రామలక్ష్మణుల యొక్క, వధాయైవ=వధకొరకు, అద్య=ఇప్పుడు, తూర్యశతైః=అనేకమంగళవాద్యములతో, ఉత్థాప్యతామ్=పైకి తీయబడుగాక.

తా. పూర్వము దేవాసురయుద్ధములలో సంతోషించిన బ్రహ్మదేవుడు బాణసహితమైన గొప్ప ధనస్సును నాకిచ్చినాడు కదా; ఇప్పుడు భయంకరమైన ఆ ధనస్సును మహాయుద్ధములో రామలక్ష్మణులను చంపుటకై ఉపయోగించవలెను. దానిని మంగళవాద్యములతో పైకి తీయుడు. 32, 33

మూ. స పుత్రవధసంతప్తః క్రూరః క్రోధవశం గతః, 34
సమీక్ష్య రావణో బుద్ధ్యా సీతాం హన్తుం వ్యవస్యత.

ప్ర. అ. పుత్రవధసంతప్తః=పుత్రవధచేత దుఃఖితుడైన, క్రూరః=క్రూరుడైన, సః రావణః=ఆ రావణుడు, క్రోధవశమ్=క్రోధవశమును, గతః=పొందినవాడై, బుద్ధ్యా=బుద్ధిచేత, సమీక్ష్య=ఆలోచించి, సీతామ్=సీతను, హన్తుమ్=చంపుటకు, వ్యవస్యత=నిశ్చయించెను.

తా. పుత్రుని వధచేత దుఃఖితుడైన క్రూరుడైన ఆ రావణుడు క్రోధావిష్టుడై, బుద్ధితో ఆలోచించి సీతను చంపవలె నని నిశ్చయించుకొనెను. 34

మూ. ప్రత్యవేక్ష్య తు తామ్రాక్షః సుఘోరో ఘోరదర్శనః, 35
దీనో దీనప్పరాన్ సర్వాంస్తానువాచ నిశాచరాన్.

ప్ర. అ. తామ్రాక్షః=ఎఱ్ఱని కళ్ళుగల, సుఘోరః=చాల భయంకరు

డైన, ఘోరదర్శనః=భయంకరమైన దర్శనము గల, దీనః=దీనుడైన ఆ రావణుడు, దీనస్వరాన్=దీనమైన స్వరము గల, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, నిశాచరాన్=రాక్షసులను, ప్రత్యవేక్ష్య=కలియ జూచి, ఉవాచ=పలికెను.

తా. ఎఱ్ఱని కళ్లు గల, చాల భయంకరుడు, చూడ ఘోరముగా ఉన్నవాడు, దీనుడు ఆయిన ఆ రావణుడు దీనమైన కంఠస్వరము గల ఆ రాక్షసుల నందరినీ కలియచూచి ఇట్లు పలికెను. 35

మూ. మాయయా మమ వత్సేన వఞ్చనార్థం వనౌకసామ్, 36
కించిదేవ హతం తత్ర సీతేయమితి దర్శితమ్.

ప్ర. అ. మమ=నాయొక్క, వత్సేన=కుమారునిచేత, మాయయా=మాయచేత, వనౌకసామ్=వానరులయొక్క, వఞ్చనార్థమ్=వంచనము కొరకు, తత్ర=అక్కడ, కించిదేవ=ఏదో, హతమ్=చంపబడినది. ఇయమ్=ఇది, సీతా ఇతి=సీత అని, దర్శితమ్=చూపబడినది.

తా. నా కుమారుడు వానరులను వంచించుటకై మాయచే దేనినో చంపి ఇది సీత అని అక్కడ చూపినాడు. 36

మూ. తదిదం తథ్యమేవాహం కరిష్యే ప్రియమాత్మనః, 37
వైదేహీం నాశయిష్యామి క్షత్రబన్ధుమనువ్రతామ్.
ఇత్యేవముక్త్వా సచివాన్ ఖడ్గమాశు పరామృశత్. 38

ప్ర. అ. అహమ్=నేను, ఆత్మనః=నాకు, ప్రియమ్=ఇష్టమైన, తత్ ఇదమ్=అట్టి దీనిని, తథ్యమేవ=యథార్థమైనదానినిగా, కరిష్యే=చేసెదను. క్షత్ర బన్ధుమ్=దుష్టక్షత్రియుడైన రామున్ని, అనువ్రతామ్=అనుసరించిన వ్రతము గల, వైదేహీమ్=సీతను, నాశయిష్యామి=నశింపచేసెదను. సచివాన్=మంత్రులను గూర్చి, ఇత్యేవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, ఆశు=శీఘ్రముగా, ఖడ్గమ్=ఖడ్గమును, పరామృశత్=స్పృశించెను.

తా. "నా కిష్టమైన అట్టి ఈ పని నే నిపుడు చేసెదను. దుష్టక్షత్రియుడైన రామునిపై ప్రేమ గల సీతను చంపివేసెదను." ఇట్లు మంత్రులతో పలికి అతడు వెంటనే ఖడ్గము గ్రహించెను. 37, 38

మూ. ఉత్ప్లుత్య గుణసంపన్నం విమలామ్బరవర్చసమ్,
విష్పపాత స వేగేన సభార్యః సచివైర్వృతః. 39
రావణః పుత్రశోకేన భృశమాకులచేతనః.
సంక్రుద్ధః ఖడ్గమాదాయ సహసా యత్ర మైథిలీ. 40

*["సభార్యః" అనుదానికి బదులు "సభాయాఃఁ అను ప్రాచ్యపాఠము బాగున్నది.]*

ప్ర. అ. పుత్రశోకేన=పుత్రశోకముచేత, భృశమ్=మిక్కిలి, ఆకులచేతనః=వ్యాకులమైన మనస్సు గల, రావణఃఁ=రావణుడు, సంక్రుద్ధఃఁ=కోపించినవాడై, ఉత్ప్లుత్య=ఎగిరి, గుణసంపన్నమ్=గుణములతో కూడిన, విమలాంబరవర్చసమ్=నిర్మలమైన ఆకాశము వంటి కాంతి గల, ఖడ్గమ్=ఖడ్గమును,ఆదాయ=గ్రహించి, సచివైఃఁ=మంత్రులతో, వృతఃఁ=కూడినవాడై, మైథిలీ=సీత, యత్ర=ఎక్కడ ఉన్నదో అక్కడికి, సహసా=వెంటనే, వేగేన=వేగముతో, సభాయాఃఁ=సభనుండి, నిష్పపాత=బయలుదేరెను.

తా. పుత్రశోకముచేత చాల వ్యాకులమైన చిత్తముతో కోపావిష్టుడైన ఆ రావణుడు మంచి గుణములు గల, నిర్మలమైన ఆకాశము వంటి కాంతి గల ఖడ్గమును తీసికొని వెంటనే, సీత ఉన్న ప్రదేశమునకు, సభనుండి మహావేగముతో బయలుదేరెను. 39, 40

మూ. వ్రజన్తం రాక్షసం ప్రేక్ష్య సింహనాదం వినుక్రుశుఃఁ,
ఊచుశ్చాన్యోన్యమాలిఙ్గ్య సంక్రుద్ధం ప్రేక్ష్య రాక్షసమ్. 41

ప్ర. అ. వ్రజన్తమ్=వెళ్లుచున్న, రాక్షసమ్=రావణున్ణి, ప్రేక్ష్య=చూచి, సింహనాదమ్=సింహనాదము కలుగునట్లుగా వినుక్రుశుఃఁ=అరచిరి. సంక్రుద్ధమ్=కోపించిన, రాక్షసమ్=రాక్షసున్ణి, ప్రేక్ష్య=చూచి, అన్యోన్యమ్=పరస్పరము, ఆలిఙ్గ్య=కౌగిలించుకొని, ఊచుశ్చ=పలికిరి.

తా. వెళ్లుచున్న ఆతనిని చూచి ఆతని అనుచరులు సింహనాదము చేసి నట్లు అరచిరి. కోపించిన ఆతనిని చూచి పరస్పరము కౌగిలించుకొని ఇట్లు పలికిరి. 41

మూ. అద్యైనం తావుభౌ దృష్ట్వా భ్రాతరౌ ప్రవ్యథిష్యతఃఁ,
లోకపాలా హి చత్వారః క్రుద్ధేనానేన తర్జితాఃఁ. 42
బహవః శత్రవశ్చాన్యే సంయుగేష్వభిపాతితాఃఁ.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, ఏనమ్=ఈతనిని, దృష్ట్వా=చూచి, తౌ=ఆ, భ్రాతరౌ=సోదరులు, ఉభౌ=ఇద్దరూ, ప్రవ్యథిష్యతఃఁ=వ్యథ చెందగలరు. క్రుద్ధేన=కోపించిన, అనేన=వీనిచేత, చత్వారఃఁ=నలుగురు, లోకపాలాఃఁ=లోకపాలకులు, తర్జితాఃఁ హి=భయపెట్టబడినారు కదా. అన్యే=ఇతరులైన, బహవఃఁ=అనేకులు, శత్రవశ్చాపి=శత్రువులు కూడ, సంయుగేషు=యుద్ధములయందు, అభిపాతితాఃఁ=పడగొట్టబడినారు.

తా. ఇప్పుడు ఇతనిని చూడగానే సోదరులైన ఆ రామలక్ష్మణు లిద్దరూ

వ్యథ చెందగలరు. కోపించిన ఇతడు నలుగురు లోకపాలులను భయపెట్టినాడు కదా. యుద్ధములలో ఎంతోమంది ఇతర శత్రువులు కూడ వధింపబడినారు. 42

మూ. త్రిషు లోకేషు రత్నాని భుఙ్క్తే చాహృత్య రావణః, 43
విక్రమే చ బలే చైవ నాస్త్యస్య సదృశో భువి.

ప్ర. అ. రావణః=రావణుడు, త్రిషు=మూడు, లోకేషు=లోకములయందు, రత్నాని=శ్రేష్ఠవస్తువులను, ఆహృత్య=తీసికొని వచ్చి, భుఙ్క్తే చ=అనుభవించును. విక్రమే చ=పరాక్రమమునందును, బలే చైవ=బలమునందును, అస్య=ఈతనికి, సదృశః=సమానుడు, భువి=భూమియందు, నాస్తి=లేడు.

తా. ఈ రావణుడు మూడు లోకాలలో ఉన్న శ్రేష్ఠవస్తువులను తీసికొని వచ్చి అనుభవించుచున్నాడు. పరాక్రమములోను, బలములోను ఈతనిని పోలినవాడు ఈ భూమిలో లేడు. 43

మూ. తేషాం సంజల్పమానానామశోకవనికాం గతామ్, 44
అభిదుద్రావ వైదేహీం రావణః క్రోధమూర్ఛితః.

ప్ర. అ. తేషామ్=వాళ్ళు, సంజల్పమానానామ్=ఈ విధముగా మాటలాడుకొనుచుండగా, రావణః=రావణుడు, క్రోధమూర్ఛితః=క్రోధముచేత వ్యాపింపబడినవాడై, అశోకవనికామ్=అశోకవనమును, గతామ్=పొందిన, వైదేహీమ్=సీతను గూర్చి, అభిదుద్రావ=శీఘ్రముగా వెళ్లెను.

తా. ఆ రాక్షసు లిట్లు అనుకొనుచుండగా రావణుడు క్రోధావేశముతో ఆశోకవనములో ఉన్న సీత దగ్గరకు చాల తొందరగా వెళ్లెను. 44

మూ. వార్యమాణః సుసంక్రుద్ధః సుహృద్భిర్హితబుద్ధిభిః, 45
అభ్యధావత సంక్రుద్ధః ఖే గ్రహో రోహిణీమివ.

ప్ర. అ. సుసంక్రుద్ధః=చాల కోపించిన అతడు, హితబుద్ధిభిః=హిత బుద్ధి గల, సుహృద్భిః=స్నేహితులచేత, వార్యమాణః=నివారింపబడుచున్నను, సంక్రుద్ధః=కోపించిన, గ్రహః=గ్రహము, ఖే=ఆకాశమునందు, రోహిణీమివ=రోహిణీ నక్షత్రమును గూర్చి వలె, అభ్యధావత=శీఘ్రముగా వెళ్లెను.

తా. మిక్కిలి కోపించిన ఆ రావణుడు హితమును కోరు స్నేహితులు వారించుచున్నను, కోపించిన అంగారకగ్రహము ఆకాశమునందు రోహిణిని గూర్చి వెళ్లినట్లుగా శీఘ్రముగా వెళ్ళెను. 45

మూ. మైథిలీ రక్ష్యమాణా తు రాక్షసీభిరనిన్దితా, 46
దదర్శ రాక్షసం క్రుద్ధం నిస్త్రింశవరధారిణమ్.

ప్ర. అ. రాక్షసీభిః=రాక్షసస్త్రీలచేత, రక్ష్యమాణా=రక్షింపబడుచున్న, అనిన్దితా=నిందింపబడని, మైథిలీ తు=సీత యైతే, నిస్త్రింశవరధారిణమ్=ఉత్తమమైన ఖడ్గమును ధరించిన, క్రుద్ధమ్=కోపించిన, రాక్షసమ్=రాక్షసుణ్ణి, దదర్శ=చూచెను.

తా. రాక్షసస్త్రీలచేత రక్షింపబడుచున్న దోషశూన్యురాలైన సీత ఉత్తమమైన ఖడ్గమును ధరించి వచ్చుచున్న ఆ రాక్షసుణ్ణి చూచెను. 46

మూ. తం నిశామ్య సనిస్త్రింశం వ్యథితా జనకాత్మజా, 47
నివార్యమాణం బహుశః సుహృద్భిరనివర్తినమ్.

ప్ర. అ. సనిస్త్రింశమ్=ఖడ్గముతో కూడినవాడు, సుహృద్భిః=మిత్రులచేత, బహుశః=అనేక విధములుగా, నివార్యమాణమ్=నివారింపబడుచున్నను, అనివర్తినమ్=మరలనివాడు అయిన, తమ్=ఆతనిని, నిశామ్య=చూచి, జనకాత్మజా=సీత, వ్యథితా=వ్యథచెందినది.

తా. మిత్రులు అనేకవిధాల నివారించుచున్నను మరలక ఖడ్గము ధరించి వచ్చుచున్న ఆతనిని చూచి సీత వ్యథ చెందెను. 47

మూ. సీతా దుఃఖసమావిష్టా విలపన్తీదమబ్రవీత్, 48
యథాయం మామభిక్రుద్ధః సమభిద్రవతి స్వయమ్,
వధిష్యతి సనాథాం మామనాథామివ దుర్మతిః. 49

ప్ర. అ. సీతా=సీత, దుఃఖసమావిష్టా=దుఖముతో కూడినదై, విలపన్తీ=విలపించుచు, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను. దుర్మతిః=దుష్టబుద్ధియైన, అయమ్=ఇతడు, అభిక్రుద్ధః=కోపించినవాడై, యథా=ఎట్లు, మామ్=నన్ను గూర్చి, అభిద్రవతి=శీఘ్రముగా వచ్చుచున్నాడో, (దానిని పట్టి), సనాథామ్=నాథునితో కూడిన, మామ్=నన్ను, అనాథామివ=నాథుడు లేనిదానిని వలె, వధిష్యతి=చంపగలడు.

తా. సీత దుఃఖముతో విలపించుచు ఇట్లు అనుకొనెను.-"దుష్టబుద్ధియైన ఈ రావణుడు కోపముతో నావైపు వచ్చుచున్నాడు. దీనిని పట్టి సనాథురాలనైనను నన్ను అనాథురాలిని వలె చంపనున్నా డని తోచుచున్నది." 48,49

మూ. బహుశశ్చోదయామాస భర్తారం మామనువ్రతామ్,
భార్యా మమ భవస్వేతి ప్రత్యాఖ్యాతో ధ్రువం మయా, 50
సోఽయం మామనుపస్థానే వ్యక్తం నైరాశ్యమాగతః,
క్రోధమోహసమావిష్టో వ్యక్తం మాం హన్తుముద్యతః. 51

ప్ర. అ. భర్తారమ్=భర్తను, అనువ్రతామ్=అనుసరించిన వ్రతము గల, మామ్=నన్ను, మమ భార్యా=నా భార్యవుగా, భవస్వ=అగువు, ఇతి=అని,

బహుశః=అనేక పర్యాయములు, చోదయామాస=ప్రేరేపించెను. మయా=నాచేత, ధ్రువమ్=నిశ్చితముగా, ప్రత్యాఖ్యాతః=ప్రత్యాఖ్యానము చేయబడిన, సః అయమ్=అట్టి ఇతడు, అనుపస్థానే=(ఆతనిని) చేరకుండుటయందు (చేత), మామ్=నన్ను గూర్చి, వ్యక్తమ్=స్పష్టముగా, నైరాశ్యమ్=నిరాశత్వమును, ఆగతః=పొందినవాడై, క్రోధమోహసమావిష్టః=క్రోధమోహములతో కూడినవాడై, వ్యక్తమ్=నిశ్చయముగా, మామ్=నన్ను, హన్తుమ్=చంపుటకు, ఉద్యతః=ఉద్యమించినాడు.

తా. భర్తను అనుసరించుటయే నియమముగా పాటించుచున్న నన్ను ఇతడు "నా భార్యవు అగుము" అని అనేకపర్యాయములు ప్రార్థించినాడు. నేను దృఢముగా ప్రత్యాఖ్యానము చేసినాను. నేను ఆతనిని చేరకపోవుటచే నిరాశ చెంది కోపావిష్టుడై నన్ను చంపుటకై ఉద్యమించుచున్నాడు. నిశ్చయము.50,51

మూ. అథవా తౌ నరవ్యాఘ్రౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
మన్నిమిత్తమనార్యేణ సమరేఽద్య నిపాతితౌ. 52

ప్ర. అ. అథవా=లేదా, నరవ్యాఘ్రౌ=పురుషశ్రేష్ఠులైన, భ్రాతరౌ=సోదరులైన, తౌ రామలక్ష్మణౌ=ఆ రామలక్ష్మణులు, అనార్యేణ=చెడ్డవాడైన వీనిచేత, అద్య=ఇప్పుడు, మన్నిమిత్తమ్=నా నిమిత్తము, సమరే=యుద్ధమునందు, నిపాతితౌ=పడగొట్టబడిరి.

తా. లేదా నేడు యుద్ధములో ఇతడు నామూలాన నరశ్రేష్ఠులు, సోదరులు అయిన ఆ రామలక్ష్మణులను చంపివేసి ఉండును. 52

మూ. భైరవో హి మహాన్నాదో రాక్షసానాం శ్రుతో మయా,
బహూనామిహ హృష్టానాం తథా విక్రోశతాం ప్రియమ్. 53

ప్ర. అ. ఇహ=ఇక్కడ, హృష్టానామ్=సంతోషించినవారు, తథా=మరియు, ప్రియమ్=ప్రియమైన విషయమును గూర్చి, విక్రోశతామ్=అరచుచున్నవారు అయిన, బహూనామ్=అనేకులైన, రాక్షసానామ్=రాక్షసులయొక్క, భైరవః=భయంకరమైన, మహాన్=గొప్పదైన, నాదః=ధ్వని, మయా=నాచేత, శ్రుతః హి=వినబడినది కదా!

తా. ఎందుచేత ననగా చాలమంది రాక్షసులు సంతోషించి, తమకు జరిగిన ప్రియమును గూర్చి అరచుచు భయంకరముగా గొప్ప ధ్వని చేయగా నేను ఇక్కడ విన్నాను. 53

మూ. అహో ధిఙ్మన్నిమిత్తోఽయం వినాశో రాజపుత్రయోః,
అథవా పుత్రశోకేన అహత్వా రామలక్ష్మణౌ, 54
విధమిష్యతి మాం రౌద్రో రాక్షసః పాపనిశ్చయః.

ప్ర. అ. అహో=అయ్యో ! ధిక్=ఛీ ! రాజపుత్రయోః=రాజపుత్రులయొక్క, అయం వినాశః=ఈ వినాశము, మన్నిమిత్తః=నేను నిమిత్తముగా కలదికదా? అథవా=లేదా, పాపనిశ్చయః=పాపనిశ్చయము గల, రౌద్రః=భయంకరుడైన, రాక్షసః=ఈ రాక్షసుడు, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, అహత్వా=చంపకుండగా, పుత్రశోకేన=పుత్రశోకముచేత, మామ్=నన్ను, విధమిష్యతి=చంపగలడు.

తా. అయ్యో! ఆ రాజపుత్రులకు నావలన వినాశము కలిగినది కదా! ఛీ!లేదా, పాపనిశ్చయము కల క్రూరుడైన ఈ రాక్షసుడు రామలక్ష్మణులను వధింపక, పుత్రశోకముచేత నన్నే వధించుటకు వచ్చుచుండును. 54

మూ. హనూమతస్తు తద్వాక్యం న కృతం క్షుద్రయా మయా, 55
యద్యహం తస్య పృష్ఠేన తదాయాసమనిర్జితా,
నాద్యైవమనుశోచేయం భర్తురఙ్కగతా సతీ. 56

ప్ర. అ. క్షుద్రయా=అల్పబుద్ధి గల, మయా=నాచేత, హనూమతః=హనుమంతునియొక్క, తత్=ఆ, వాక్యమ్=వాక్యము, న కృతమ్=చేయబడలేదు. తదా=ఆనాడు, అహమ్=నేను, అనిర్జితా=జయింపబడకపోయినను, తస్య=వానియొక్క, పృష్ఠేన=వీపుచేత, అయాసం యది=వెళ్లి ఉన్నట్లయితే, భర్తుః=భర్తయొక్క, అఙ్కగతా సతీ=సమీపమునం దున్న దానినై, అద్య=ఈనాడు, ఏవమ్=ఇట్లు, న అనుశోచేయమ్=దుఃఖించెడిదానను కాను.

తా. అల్పబుద్ధినైన నేను హనుమంతుని మాట వినలేదు. రాముడు బలము చూపి నన్ను జయించుకొనకపోయినను నేను ఆనాడు హనుమంతుని వీపుమీద ఎక్కి వెళ్లి ఉన్నచో భర్త సమీపము చేరిన నేను నేడు ఈ విధముగా దుఃఖించేదానను కాను. 55,56

మూ. మన్యే తు హృదయం తస్యాః కౌసల్యాయాః ఫలిష్యతి,
ఏకపుత్రా యదా పుత్రం వినష్టం శ్రోష్యతే యుధి. 57

ప్ర. అ. ఏకపుత్రా=ఒకే పుత్రుడు గల ఆమె, యదా=ఎప్పుడు, పుత్రమ్=పుత్రుణ్ణి, యుధి=యుద్ధమునందు, వినష్టమ్=మరణించినవానినిగా, శ్రోష్యతే=వినగలదో అప్పుడు, తస్యాః=ఆ, కౌసల్యాయాః=కౌసల్యయొక్క, హృదయమ్=హృదయము, ఫలిష్యతి=బ్రద్దలైపోవును అని, మన్యే=తలచుచున్నాను.

తా. యుద్ధములో తన పుత్రుడు మరణించినా డని వినగానే ఒకే పుత్రుడు గల కౌసల్య గుండె బ్రద్దలైపోవు నని అనుకొనెదను. 57

మూ. సా హి జన్మ చ బాల్యం చ యౌవనం చ మహాత్మనః,
ధర్మకార్యాణి రూపం చ రుదతీ సంస్మరిష్యతి. 58

ప్ర. అ. సా=ఆమె, రుదతీ=ఏడ్చుచున్నదై, మహాత్మనః=మహాత్ముడైన రామునియొక్క, జన్మ చ=జన్మను, బాల్యం చ=బాల్యమును, యౌవనం చ=యౌవనమును, ధర్మకార్యాణి=ధర్మకృత్యములను, రూపం చ=రూపమును, సంస్మరిష్యతి=స్మరించగలదు.

తా. ఆమె ఏడ్చుచు మహాత్ముడైన రాముని జన్మ, బాల్యము, యౌవనము, ఆతడు చేసిన ధర్మకృత్యములు, రూపము - వీటిని గూర్చి స్మరించగలదు.58

మూ. నిరాశా నిహతే పుత్రే దత్త్వా శ్రాద్ధమచేతనా,
అగ్నిమావేక్ష్యతే నూనమాపో వాపి ప్రవేక్ష్యతి. 59

ప్ర. అ. పుత్రే=పుత్రుడు, నిహతే=చంపబడినవాడగుచుండగా, నిరాశా=ఆశ లేనిదై, అచేతనా=స్పృహ లేనిదై, శ్రాద్ధమ్=శ్రాద్ధమును, దత్త్వా=ఇచ్చి, నూనమ్=నిశ్చయముగా, అగ్నిమ్=అగ్నిని, ఆవేక్ష్యతే=ప్రవేశించగలదు, ఆపః=జలమును, ప్రవేక్ష్యతి వాపి=ప్రవేశించగలదు.

తా. పుత్రుడు మరణించుటచే నిరాశురాలై ఆమె శ్రాద్ధమును ఇచ్చి, స్మృతి తప్పినదై, అగ్నిలోనైనా ప్రవేశించును లేదా జలములో దుముకును.59

మూ. ధిగస్తు కుబ్జామసతీం మన్థరాం పాపనిశ్చయామ్,
యన్నిమిత్తమిమం శోకం కౌసల్యా ప్రతిపత్స్యతే. 60

ప్ర. అ. కౌసల్యా=కౌసల్య, యన్నిమిత్తమ్=ఎవతె నిమిత్తముగా గల, ఇమమ్=ఈ, శోకమ్=శోకమును, ప్రతిపత్స్యతే=పొందగలదో అట్టి, అసతీమ్=చెడ్డది, పాపనిశ్చయామ్=పాపనిశ్చయము గలది అయిన, కుబ్జామ్=గూనుదైన, మన్థరామ్=మంథరను గూర్చి, ధిక్=నింద, అస్తు=అగుగాక.

తా. గూనుది, పాపనిశ్చయము గలది అయిన మంథర ఛీ ! ఎంత చెడ్డది ! ఆమె మూలముననే కదా కౌసల్యకు ఇంత శోకము కలుగ నున్నది.60

మూ. ఇత్యేవం మైథిలీం దృష్ట్వా విలపన్తీం తపస్వినీమ్,
రోహిణీమివ చన్ద్రేణ వినా గ్రహవశం గతామ్. 61
ఏతస్మిన్నన్తరే తస్య అమాత్యః శీలవాన్ శుచిః,
సుపార్శ్వ నామ మేధావీ రావణం రక్షసాం వరమ్, 62
నివార్యమాణః సచివైరిదం వచనమబ్రవీత్.

ప్ర. అ. ఇత్యేవమ్=ఉట్లు, విలపన్తీమ్=విలపించుచున్న, తపస్వినీమ్=దీను రాలైన, చన్ద్రేణ వినా=చంద్రుడు లేకుండా, గ్రహవశమ్=అంగారకగ్రహమునకు వశమును, గతామ్=పొందిన, రోహిణీమివ=రోహిణి వలె ఉన్న, మైథిలీమ్=సీతను,

దృష్ట్వా=చూచి, ఏతస్మిన్=ఈ, అన్తరే=అవకాశమునందు, తస్య=రావణునియొక్క, అమాత్యః=మంత్రి, శీలవాన్=మంచి శీలము గలవాడు, శుచిః=శుద్ధుడు, మేధావీ=మేధ గలవాడు అయిన, సుపార్శ్వో నామ=సుపార్శ్వుడనువాడు, సచివైః=ఇతరమంత్రు లచే, నివార్యమాణః=నివారింపబడుచు, రక్షసామ్=రాక్షసులలో, వరమ్=శ్రేష్ఠుడైన, రావణమ్=రావణుని గూర్చి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ఈ విధముగా విలపించుచు దీనురాలైన ఆ సీత చంద్రుడు లేని సమయమునందు అంగారక గ్రహమునకు వశమైన రోహిణి వలె ఉండెను. ఇంతలో ఆ రావణుని అమాత్యుడు, మంచి శీలముగలవాడు, శుద్ధమైన నడవడిక గలవాడు, మేధావి అయిన సుపార్శ్వుడు అట్టి సీతను చూచి, ఏమీ మాటలాడవద్దని ఇతరులైన సచివులు నివారించుచున్నను, రాక్షసప్రభువైన రావణునితో ఇట్లు పలికెను. 61, 62

మూ. కథం నామ దశగ్రీవ సాక్షాద్వైశ్రవణానుజ, 63
హన్తుమిచ్ఛసి వైదేహీం క్రోధాద్ధర్మమపాస్య చ.

ప్ర. అ. సాక్షాత్=సాక్షాత్తు, వైశ్రవణానుజ=కుబేరుని తమ్ముడవైన, దశ గ్రీవ=ఓ! రావణా! క్రోధాత్=క్రోధమువలన, ధర్మమ్=ధర్మమును, అపాస్య=విడచి, వైదేహీమ్=సీతను, హన్తుమ్=చంపుటకు, కథమ్=ఎట్లు, ఇచ్ఛసి=కోరుచున్నావు.

తా. రావణా! నీవు సాక్షాత్తు కుబేరుని తమ్ముడవు. అట్టి నీవు క్రోధముచేత ధర్మమును విడచి సీతను చంపవలె నని ఎట్లు కోరుచున్నావు?

మూ. వేదవిద్వ్రతస్నాతః స్వకర్మనిరతస్తథా, 64
స్త్రియః కస్మాద్వధం వీర మన్యసే రాక్షసేశ్వర.

ప్ర. అ. వీర=వీరుడా!, రాక్షసేశ్వర=రాక్షసరాజా! వేదవిద్వ్రతస్నాతః=వే దవిద్యలను అభ్యసించుటకై గ్రహించిన బ్రహ్మచర్యవ్రతమును పూర్తిచేసికొన్నవాడవు, తథా=మరియు, స్వకర్మనిరతః=గృహస్థుల అగ్నిహోత్రాదికర్మలయందు ఆసక్తి గలవాడవు అయిన నీవు, కస్మాత్=ఏ కారణమువలన, స్త్రియః=స్త్రీయొక్క, వధమ్=వధను, మన్యసే=తలచుచున్నావు.?

తా. వీరుడవైన రాక్షసరాజా! వేదవిద్యాభ్యాసము నిమిత్తము గ్రహింపబడిన బ్రహ్మచర్యాశ్రమము ముగించుకొని అగ్నిహోత్రము మొదలైన గృహస్థధర్మములను శ్రద్ధగా ఆచరించుచున్న నీవు స్త్రీని చంపవలె నని ఎందుకు కోరుచున్నావు ?

మూ. మైథిలీం రూపసంపన్నాం ప్రత్యవేక్షస్వ పార్థివ, 65
తస్మిన్నేన సహాస్మాభిరాహవే క్రోధముత్సృజ.

ప్ర. అ. పార్థివ=రాజా!, రూపసంపన్నామ్=సౌందర్యవంతురాలైన, మైథిలీమ్=సీతను, ప్రత్యవేక్షస్వ=నిరీక్షించుము. అస్మాభిః సహ=మాతో కూడ కలిసి, ఆహవే=యుద్ధమునందు, క్రోధమ్=కోపమును, తస్మిన్నేన=ఆ రాముని యందే, ఉత్సృజ=విడువుము.

తా. రాజా! సౌందర్యవంతురాలైన సీతను ఏమీ చేయకుము. మాతో కలిసి నీ కోపమును యుద్ధములో ఆ రాముని పైననే చూపుము. 65

మూ. అభ్యుత్థానం త్వమద్యైవ కృష్ణపక్షచతుర్దశీమ్, 66
కృత్వా నిర్యాహ్యమావాస్యాం విజయాయ బలైర్వృతః.

ప్ర. అ. త్వమ్=నీవు, అద్యైవ=నేడే, కృష్ణపక్షచతుర్దశీమ్=కృష్ణపక్షచతుర్దశిని, అభ్యుత్థానమ్=యుద్ధసంనాహమును, కృత్వా=చేసి, బలైఃసేనలతో, వృతః=కూడినవాడవై, అమావాస్యామ్=అమావాస్యను, విజయాయ=విజయముకొరకు, నిర్యాహి=బయలుదేరుము.

తా. ఈనాడే కృష్ణపక్షచతుర్దశి. నేడు యుద్ధసన్నాహము ప్రారంభించి, సేనాసమేతుడవై రేపు అమావాస్యనాడు విజయముకొరకు బయలుదేరుము.66

మూ. శూరో ధీమాన్ రథీ ఖడ్గీ రథప్రవరమాస్థితః, 67
హత్వా దాశరథిం రామం భవాన్ ప్రాప్స్యసి మైథిలీమ్.

ప్ర. అ. శూరః=శూరుడవు, ధీమాన్=బుద్ధిమంతుడవు, రథీ=రథికుడవు, ఖడ్గీ=ఖడ్గధారివి అయిన, భవాన్=నీవు, రథప్రవరమ్=శ్రేష్ఠమైన రథమును, ఆస్థితః=అధిష్ఠించినవాడవై, దాశరథిమ్=దశరథకుమారుడైన, రామమ్=రాముణ్ణి, హత్వా=చంపి, మైథిలీమ్=సీతను, ప్రాప్స్యసి=పొందగలవు.

తా. శూరుడవు, బుద్ధిమంతుడవు, రథికుడవు, ఖడ్గధారివి అయిన నీవు శ్రేష్ఠమైన రథము నెక్కి వెళ్లి, దశరథపుత్రుడైన రాముణ్ణి చంపి సీతను పొందగలవు. 67

మూ. స తద్దురాత్మా సుహృదా నివేదితం
వచః సుధర్మ్యం ప్రతిగృహ్య రావణః,
గృహం జగామాథ తతశ్చ వీర్యవాన్
పునః సభాం చ ప్రయయౌ సుహృద్వృతః. 68

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ద్వినవతితమః సర్గః.

ప్ర. అ. దురాత్మా=దురాత్ముడైన, రావణః=రావణుడు, సుహృదా=స్నే

హితునిచేత, నివేదితమ్=తెలుపబడిన, సుధర్మ్యమ్=చాల ధర్మసంమతమైన, వచః=వచనమును, ప్రతిగృహ్య=స్వీకరించి, గృహమ్=గృహమును గూర్చి, జగామ=వెళ్లెను. అథ=అటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమవంతుడైన ఆతడు, సుహృద్వృతః=స్నేహితులతో కూడినవాడై, తతః=అక్కడినుండి, పునఃమరల, సభాం చ=సభను గూర్చి కూడ, ప్రయయౌ=వెళ్లెను.

తా. దురాత్ముడైన రావణుడు స్నేహితుడు చెప్పిన ధర్మసంమతములైన ఆ మాటలు అంగీకరించి ఇంటికి వెళ్లెను. పిమ్మట వీర్యవంతుడైన ఆ రావణుడు స్నేహితులతో కూడి అక్కడినుండి మరల సభకు వెళ్లెను. 68

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో తొంబదిరెండవ సర్గ సమాప్తము.

# అథ త్రినవతితమః సర్గః

*[రాముడు రాక్షస సేనను సంహరించుట.]*

మూ. స ప్రవిశ్య సభాం రాజా దీనః పరమదుఃఖితః,
నిషసాదాసనే ముఖ్యే సింహః క్రుద్ధ ఇవ శ్వసన్. 1

ప్ర. అ. దీనః=దీనుడు, పరమదుఃఖితః=మిక్కిలి దుఃఖితుడు అయిన, సః రాజా=ఆ రాజు, సభామ్=సభను, ప్రవిశ్య=ప్రవేశించి, క్రుద్ధః=కోపించిన, సింహః ఇవ=సింహము వలె, శ్వసన్=నిట్టూర్చుచు, ముఖ్యే=ముఖ్యమైన, ఆసనే=ఆసనమునందు, నిషసాద=కూర్చుండెను.

తా. చాల దుఃఖితుడై దీనుడై ఉన్న ఆ రాజు సభలో ప్రవేశించి, కోపించిన సింహము వలె నిట్టూర్చుచు సింహాసనముమీద కూర్చుండెను. 1

మూ. అబ్రవీచ్చ స తాన్ సర్వాన్ బలముఖ్యాన్ మహాబలః,
రావణః ప్రాఞ్జలిర్వాక్యం పుత్రవ్యసనకర్శితః. 2

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, పుత్రవ్యసనకర్శితః=పుత్రశోకముచేత కృశింపచేయబడిన, సః రావణః=ఆ రావణుడు, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి గలవాడై, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, బలముఖ్యాన్=సేనలో ముఖ్యులైనవారిని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీచ్చ=పలికెను.

తా. పుత్రశోకముచేత కృశింపచేయబడిన గొప్ప బలము గల ఆ రావణుడు సేనానాయకులతో, అంజలి ఘటించి ఇట్లు పలికెను. 2

మూ. సర్వే భవన్తః సర్వేణ హస్త్యశ్వేన సమావృతాః,
నిర్యాన్తు రథసంఘైశ్చ పాదాతైశ్చోపశోభితాః. 3

ప్ర. అ. సర్వే=సమస్తమైన, భవన్తః=మీరు, సర్వేణ=సమస్తమైన, హస్త్యశ్వేన=ఏనుగులతోను గుఱ్ఱములతోను, సమావృతాః=కూడినవారై, రథసంఘైశ్చ=రథసముదాయములచేతను, పాదాతైశ్చ=కాలిబంట్లతోను, ఉపశోభితాః=ప్రకాశింపచేయబడినవారై, నిర్యాన్తు=బయలుదేరి వెళ్లెదరుగాక.

తా. మీరందరూ సమస్తమైన గజసేనతోను, అశ్వసేనతోను కూడినవారై, రథముల సముదాయములచేత, కాలిబంట్లచేత ప్రకాశింపచేయబడినవారై బయలుదేరి

వెళ్లుడు. 3

మూ. ఏకం రామం పరిక్షిప్య సమరే హన్తుమర్హథ,
వర్షన్తః శరవర్షాణి ప్రావృట్‌కాల ఇవామ్బుదాః. 4

ప్ర. అ. ఏకమ్=ఒక్క, రామమ్=రాముణ్ణి, పరిక్షిప్య=చుట్టుముట్టి, సమరే=యుద్ధమునందు, ప్రావృట్కాలే=వర్షకాలమునందు, అమ్బుదాః ఇవ=మేఘములు వలె, శరవర్షాణి=బాణవర్షములను, వర్షన్తః=వర్షించుచున్నవారై, హన్తుమ్=చంపుటకు, అర్హథ=తగియున్నారు.

తా. యుద్ధములో మీరు ఒక్క రాముణ్ణి మాత్రమే చుట్టుముట్టి వర్షకాలములో మేఘములు వలె, బాణవర్షములను వర్షించుచు ఆతనిని చంపుడు.

మూ. అథవాహం శరైస్తీక్ష్ణైర్భిన్నగాత్రం మహాహవే,
భవద్భిః శ్వో నిహన్తాస్మి రామం లోకస్య పశ్యతః. 5

ప్ర. అ. అథవా=లేదా, అహమ్=నేను, మహాహవే=మహాయుద్ధమునందు, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, శరైః=బాణములచేత, భవద్భిః=మీచేత, భిన్నగాత్రమ్=బ్రద్దలు కొట్టబడిన శరీరముగల, రామమ్=రాముణ్ణి, లోకస్య=లోకము, పశ్యతః=చూచుచుండగా, శ్వః=రేపు, నిహన్తాస్మి=చంపగలను.

తా. మహాయుద్ధములో వాడియైన బాణాలచేత మీరు ఆతని శరీరమును బ్రద్దలుకొట్టిన పిమ్మట రేపు నేను అందరూ చూచుచుండగా ఆతనిని చంపివేసెదను. 5

మూ. ఇత్యేతద్వాక్యమాదాయ రాక్షసేన్ద్రస్య రాక్షసాః,
నిర్యయుస్తే రథైః శీఘ్రైర్నానాసైన్యైశ్చ సంయుతాః. 6

ప్ర. అ. తే=ఆ, రాక్షసాః=రాక్షసులు, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, ఇతి=ఇట్లు, ఏతత్=ఈ, వాక్యమ్=వాక్యమును, ఆదాయ=గ్రహించి, శీఘ్రైః=శీఘ్రములైన, రథైః=రథములతోను, నానాసైన్యైశ్చ=అనేకసేనలతోను, సంయుతాః=కూడినవారై, నిర్యయుః=బయలుదేరిరి.

తా. రాక్షసులు రావణుని ఈ మాటలు విని, శీఘ్రముగా నడచు రథములతోను, అనేక విధములైన సైన్యములతోను కలిసి బయలుదేరిరి. 6

మూ. పరిఘాన్ పట్టిశాంశ్చైవ శరఖడ్గపరశ్వధాన్,
శరీరాన్తకరాన్ సర్వే నిక్షిపుర్వానరాన్ ప్రతి,
వానరాశ్చ ద్రుమాన్ శైలాన్ రాక్షసాన్ ప్రతి చిక్షిపుః. 7

ప్ర. అ. సర్వే=వారందరూ, శరీరాన్తకరాన్=శరీరములను అంత మొందించు, పరిఘాన్=పరిఘలను, పట్టిశాంశ్చైవ=పట్టిశములను, శరఖడ్గపరశ్వధాన్=బాణములను, ఖడ్గములను, గండ్రగొడ్డళ్లను, వానరాన్ ప్రతి=వానరులను గూర్చి, చిక్షిపుః=విసరిరి. వానరాశ్చ=వానరులు కూడ, రాక్షసాన్ ప్రతి=రాక్షసులను గూర్చి, ద్రుమాన్= వృక్షములను, శైలాన్=పర్వతములను, చిక్షిపుః=విసరిరి.

తా. ఆ రాక్షసు లందరూ వానరులమీదికి శరీరములను అంత మొందించు పరిఘలను, పట్టిశములను, బాణములను, ఖడ్గములను, గండ్రగొడ్డళ్లను, విసరిరి. వానరులు కూడ రాక్షసులమీదికి వృక్షములను, పర్వతములను విసరిరి. 7

మూ. స సంగ్రామో మహాభీమః సూర్యస్యోదయనం ప్రతి, 8
రక్షసాం వానరాణాం చ తుములః సమపద్యత.

ప్ర. అ. సూర్యస్య=సూర్యునియొక్క, ఉదయనం ప్రతి=ఉదయమును ప్రారంభించి, రక్షసామ్=రాక్షసులయొక్క, వానరాణాం చ=వానరులయొక్క, మహాభీమః=చాల భయంకరమైన, సః సంగ్రామః=ఆ యుద్ధము, తుములః=చాల వ్యాకులముగా, సమపద్యత=జరిగెను.

తా. సూర్యోదయసమయము మొదలు రాక్షసులకు వానరులకు మధ్య భయంకరమైన, వ్యాకులమైన ఆ యుద్ధము జరిగెను. 8

మూ. తే గదాభిశ్చ చిత్రాభిః ప్రాసైః ఖడ్గైః పరశ్వధైః, 9
అన్యోన్యం సమరే జఘ్నుస్తదా వానరరాక్షసాః.

ప్ర. అ. తే=ఆ, వానరరాక్షసాః=వానరులు రాక్షసులు, తదా=అప్పుడు, చిత్రాభిః=చిత్రములైన, గదాభిః=గదలతోను, ప్రాసైః=ప్రాసలతోను, ఖడ్గైః=ఖడ్గములతోను, పరశ్వధైః=గండ్రగొడ్డళ్లతోను, సమరే=యుద్ధమునందు, అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నుః=కొట్టుకొనిరి.

తా. యుద్ధములో ఆ వానరులు, రాక్షసులూ కూడ పరస్పరము చిత్రములైన గదలతోను, ప్రాసలతోను, ఖడ్గములతోను, గండ్రగొడ్డళ్లతోను కొట్టుకొనిరి. 9

మూ. ఏవం ప్రవృత్తే సంగ్రామే హ్యద్భుతం సుమహద్రజః, 10
రక్షసాం వానరాణాం చ శాన్తం శోణితవిస్రవైః.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, సంగ్రామే=యుద్ధము, ప్రవృత్తే=ప్రారంభమైనదగుచుండగా, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, సుమహత్=చాల గొప్పదైన, రజః=పరాగము, రక్షసామ్=రాక్షసులయొక్క, వానరాణాం చ=వానరులయొక్క, శోణితవిస్రవైః=రక్తస్రావములచేత, శాన్తమ్=శాంతించినది.

తా. యుద్ధము ఈ విధముగా ప్రారంభము కాగా ఆశ్చర్యకరమైన చాల అధికమైన పరాగము వానరులయొక్క రాక్షసులయొక్క రక్తస్రావములచేత శాంతించినది. 10

మూ. మాతఙ్గరథకూలాశ్చ వాజిమత్స్యా ధ్వజద్రుమాః, 11
శరీరసంఘాటవహాః ప్రసస్రుః శోణితాపగాః.

ప్ర. అ. మాతఙ్గరథకూలాః చ=ఏనుగులు రథములు ఒడ్లుగా గలవి, వాజిమత్స్యాః=గుఱ్ఱములు మత్స్యములుగా గలవి, ధ్వజద్రుమాః=ధ్వజములు వృక్షములుగా గలవి, శరీరసంఘాటవహాః=శరీరము లను కట్టతెప్పలను వహించుచున్నవి అయిన, శోణితాపగాః=రక్తనదులు, ప్రసస్రుః=ప్రవించినవి.

తా. ఏనుగులు, రథములు ఒడ్లుగా గలవి, గుఱ్ఱములు మత్స్యములుగా గలవి, ధ్వజములే వృక్షములుగా గలవి అయిన రక్తనదులు ప్రవహించినవి. వాటిలో శరీరము లను తెప్పలు కొట్టుకొనిపోవుచుండెను. 11

మూ. తతస్తే వానరాః సర్వే శోణితౌఘపరిప్లుతాః, 12
ధ్వజవర్మరథానశ్వాన్నానాప్రహరణాని చ,
ఆప్లుత్యాప్లుత్య సమరే వానరేన్ద్రా బభఞ్జిరే. 13

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరాః=వానరులు, శోణితౌఘపరిప్లుతాః=రక్తసముదాయముచేత పూయబడిరి. సమరే=యుద్ధమునందు, వానరేన్ద్రాః=వానరనాయకులు, ధ్వజవర్మరథాన్=ధ్వజములను, కవచములను, రథములను, అశ్వాన్=గుఱ్ఱములను, నానాప్రహరణాని చ=అనేకములైన ఆయుధములను, ఆప్లుత్య ఆప్లుత్య=ఎగిరీఎగిరి, బభఞ్జిరే=విరిచిరి.

తా. అప్పుడు ఆ వానరు లందరు రక్తముతో తడిసి పోయిరి. వానరనాయకులు ఎగిరి ఎగిరి, ఆయుద్ధములో ధ్వజములను, కవచములను, రథములను, అశ్వములను, అనేకవిధములైన ఆయుధములను విరచిరి. 12, 13

మూ. కేశాన్ కర్ణలలాటం చ నాసికాశ్చ ప్లవంగమాః,
రక్షసాం దశనైస్తీక్ష్ణైర్నఖైశ్చాపి వ్యకర్తయన్. 14

ప్ర. అ. ప్లవంగమాః=వానరులు, తీక్ష్ణైః=వాడియైన, దశనైః=దంతములచేత, నఖైశ్చాపి=గోళ్లచేత, రక్షసామ్=రాక్షసులయొక్క, కేశాన్=కేశములను, కర్ణలలాటాంశ్చ=చెవులను లలాటములను, నాసికాశ్చాపి=ముక్కులను, వ్యకర్తయన్=ఛేదించిరి.

తా. వానరులు వాడియైన దంతాలతోను, గోళ్లతోను, రాక్షసుల

కేశములను, చెవులను, నుదుళ్లను, ముక్కులను ఖండించివేసిరి. 14

మూ. ఏకైకం రాక్షసం సంఖ్యే శతం వానరపుంగవాః,
అభ్యధావన్త ఫలినం వృక్షం శకునయో యథా. 15

ప్ర. అ. సంఖ్యే=యుద్ధమునందు, ఏకైకమ్=ఒక్కొక్క, రాక్షసమ్=రాక్షసుణ్ణి, శతమ్=నూరుగురు, వానరపుంగవాః=వానరశ్రేష్ఠులు, ఫలినమ్=ఫలములుగల, వృక్షమ్=వృక్షమును, శకునయో యథా=పక్షులు వలె, అభ్యధావన్త=ఎదురుగా పరుగెత్తి వెళ్లిరి.

తా. ఫలములతో నిండిన చెట్టుమీదికి పక్షులు వెళ్లినట్లు, ఆ యుద్ధములో ఒక్కొక్క రాక్షసునిమీదికి నూరుగురు చొప్పున వానరశ్రేష్ఠులు పరుగెత్తివెళ్లిరి.15

మూ. తదా గదాభిర్గుర్వీభిః ప్రాసైః ఖడ్గైః పరశ్వధైః,
నిర్జఘ్నుర్వానరాన్ ఘోరాన్ రాక్షసాః పర్వతోపమాః. 16

ప్ర. అ. తదా=అప్పుడు, పర్వతోపమాః=పర్వతములతో సమానులైన, రాక్షసాః=రాక్షసులు, గుర్వీభిః=పెద్దవైన, గదాభిః=గదలచేతను, ప్రాసైః=ప్రాసలచేతను, ఖడ్గైః=ఖడ్గములచేతను, పరశ్వధైః=గండ్రగొడ్డళ్ళచేతను, ఘోరాన్=భయంకరులైన, వానరాన్=వానరులను, నిర్జఘ్నుః=కొట్టిరి.

తా. అప్పుడు పర్వతముల వంటి ఆ రాక్షసులు భయంకరులైన వానరులను పెద్ద గదలతోను, ప్రాసలతోను, ఖడ్గములతోను, గండ్రగొడ్డళ్లతోను కొట్టిరి. 16

మూ. రాక్షసైర్వధ్యమానానాం వానరాణాం మహాచమూః,
శరణ్యం శరణం యాతా రామం దశరథాత్మజమ్. 17

ప్ర. అ. రాక్షసైః=రాక్షసులచేత, వధ్యమానానామ్=చంపబడుచున్న, వానరాణామ్=వానరులయొక్క, మహాచమూః=మహాసేన, శరణ్యమ్=శరణాగతరక్షకుడైన, దశరథాత్మజమ్=దశరథకుమారుడైన, రామమ్=రాముణ్ణి, శరణమ్=రక్షకునిగా, యాతా=పొందినది.

తా. రాక్షసులు చంపివేయుచుండగా వానరుల ఆ మహాసేన శరణాగతరక్షకుడైన రాముణ్ణి శరణుజొచ్చినది. 17

మూ. తతో రామో మహాతేజా ధనురాదాయ వీర్యవాన్,
ప్రవిశ్య రాక్షసం సైన్యం శరవర్షం ववర్ష హ. 18

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రామః=రాముడు, ధనుః=ధనస్సును, ఆదాయ=గ్ర

హించి, రాక్షసమ్=రాక్షసులసంబంధమైన, సైన్యమ్=సైన్యమును, ప్రవిశ్య=ప్రవేశించి, శరవర్షమ్=బాణవర్షమును, ననర్ష హ=వర్షించెను.

తా. పిమ్మట గొప్ప తేజస్సు పరాక్రమము గల రాముడు ధనస్సు గ్రహించి, రాక్షససైన్యములో ప్రవేశించి బాణవర్షమును కురిపించెను. 18

మూ. ప్రవిష్టం తు తదా రామం మేఘాః సూర్యమివామ్బరే,
నాధిజగ్ముర్మహాఘోరా నిర్దహన్తం శరాగ్నినా. 19

ప్ర. అ. తదా=అప్పుడు, ప్రవిష్టమ్=సైన్యములో ప్రవేశించిన, శరాగ్నినా=బాణాగ్నిచేత, నిర్దహన్తమ్=కాల్చివేయుచున్న, రామమ్=రాముణ్ణి, మహాఘోరాః=చాల భయంకరులైన ఆ రాక్షసులు, అమ్బరే=ఆకాశమునందు, మేఘాః=మేఘములు, సూర్యమివ=సూర్యుణ్ణి వలె, నాధిజగ్ముః=పొందలేదు.

తా. అప్పుడు సైన్యములో ప్రవేశించి బాణాగ్నిచేత కాల్చివేయుచున్న ఆ రాముణ్ణి, భయంకరులైన ఆ రాక్షసులు, ఆకాశమునందు మేఘములు సూర్యుణ్ణి సమీపించజాలనట్లు సమీపింపజాలకపోయిరి. 19

మూ. కృతాన్యేవ సుఘోరాణి రామేణ రజనీచరాః,
దదృశుస్తే న వై రామం కర్మాణ్యసుకరాణి తే. 20

ప్ర. అ. తే=ఆ, రజనీచరాః=రాక్షసులు, రణే=యుద్ధమునందు, రామేణ=రామునిచేత, కృతాని=చేయబడిన, సుఘోరాణి=చాల భయంకరములైన, అసుకరాణి=సులభముగా చేయ శక్యముకాని, రామస్య=రాముని యొక్క, కర్మాణ్యేవ=కర్మలను మాత్రమే, దదృశుః=చూచిరి.

తా. యుద్ధములో ఆ రాక్షసులు రాముడు చేసిన, ఇతరు లెవరూ చేయజాలని భయంకరములైన పనులను మాత్రమే చూడగల్గిరి. చేయబడుచున్నవాటిని మాత్రము చూడజాలకపోయిరి. 20

మూ. చాలయన్తం మహాసైన్యం విధమన్తం మహారథాన్,
దదృశుస్తే న వై రామం వాతం వనగతం యథా. 21

ప్ర. అ. తే=వాళ్లు, మహాసైన్యమ్=మహాసైన్యమును, చాలయన్తమ్=కదల్చివేయుచున్న, మహారథాన్=మహారథములను, విధమన్తమ్=ఎగురగొట్టివేయుచున్న, రామమ్=రాముణ్ణి, వనగతమ్=వనములో ఉన్న, వాతం యథా=వాయువును వలె, న దదృశుః=చూడలేదు.

తా. మహాసైన్యము నూపివేయుచు, మహారథములను ఎగురగొట్టివేయుచున్న ఆ రాముణ్ణి వనములో ఉన్న వాయువును వలె ఆ రాక్షసులు

చూడజాలకపోయిరి. 21

మూ. ఛిన్నం భిన్నం శరైర్ధగ్ధం ప్రభిన్నం శస్త్రపీడితమ్,
బలం రామేణ దదృశుర్న రామం శీఘ్రకారిణమ్. 22

ప్ర. అ. రామేణ=రామునిచేత, శరైఃబాణములచేత, ఛిన్నమ్=ఛేదించబడిన, భిన్నమ్=బ్రద్దలుకొట్టబడిన, శస్త్రపీడితమ్=ఆయుధములచేత పీడింపబడిన, బలమ్=సైన్యమును, దదృశుఃచూచిరి. శీఘ్రకారిణమ్=శీఘ్రముగా చేయు, రామమ్=రాముణ్ణి, న=చూడలేదు.

తా. ఆ రాముడు బాణములచేత ఛేదించి, బ్రద్దలుకొట్టి, కాల్చివేసి, ముక్కలుచేసి, ఆయుధములచేత పీడించిన సైన్యమును మాత్రమే వారు చూచుచుండిరి గాని శీఘ్రముగా పనులు చేయు రాముణ్ణి చూడజాలకపోయిరి.

మూ. ప్రహరన్తం శరీరేషు న తే పశ్యన్తి రాఘవమ్,
ఇన్ద్రియార్థేషు తిష్ఠన్తం భూతాత్మానమివ ప్రజాఃం. 23

ప్ర. అ. శరీరేషు=శరీరములయందు, ప్రహరన్తమ్=కొట్టుచున్న, రాఘవమ్=రాముణ్ణి, తే=వారు, ఇన్ద్రియార్థేషు=ఇంద్రియవిషములయందు, తిష్ఠన్తమ్=ఉంటూన్న, భూతాత్మానమ్=జీవాత్మను, ప్రజాఃఇవ=ప్రజలు వలె, న పశ్యన్తి=చూడలేదు.

తా. ఆ రాక్షసులు తమ శరీరములపై కొట్టుచున్న రాముణ్ణి, ప్రజలు (మానవులు) ఇంద్రియముల ద్వారా భోగ్యవస్తువులను అనుభవించుచున్న జీవాత్మను చూడజాలనట్లుగా చూడలేకపోయిరి. 23

మూ. ఏష హన్తి గజానీకమేష హన్తి మహారథాన్,
ఏష హన్తి శరైస్తీక్ష్ణైఃపదాతీన్వాజిభిఃసహ, 24
ఇతి తే రాక్షసాఃసర్వే రామస్య సదృశాన్ రణే,
అన్యోన్యం కుపితా జఘ్నుఃసాదృశ్యాద్రాఘవస్య తు. 25

ప్ర. అ. ఏషఃఇడిగో, గజానీకమ్=గజసేనను, హన్తి=చంపుచున్నాడు, ఏషఃఇడిగో, మహారథాన్=గొప్ప రథములను, హన్తి=ధ్వంసముచేయుచున్నాడు, ఏషఃఇడిగో, తీక్ష్ణైఃతీక్ష్ణములైన, శరైఃబాణాలచేత, వాజిభిఃసహ=అశ్వములతో కూడ, పదాతీన్=కాలిబంట్లను, హన్తి=చంపుచున్నాడు, ఇతి=ఇట్లు, సర్వే=సమస్తమైన, తే రాక్షసాఃఆ రాక్షసులు, రణే=యుద్ధమునందు, రామస్య=రామునకు, సదృశాన్=సమానులను, చూచుచు, కుపితాఃకోపించినవారై, రాఘవస్య=రాముని యొక్క, సాదృశ్యాత్=సాదృశ్యమువలన, అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నుఃకొట్టిరి.

తా. "ఇడిగో రాముడు, ఇక్కడ గజసేనలను చంపుచున్నాడు; ఇడిగో మహారథసైన్యములను చంపుచున్నాడు; ఇడిగో అశ్వసైన్యాలను, కాలిబంట్లను చంపుచున్నాడు" అని అనుచు రాక్షసులు భయభ్రాంతులై యుద్ధములో రాముని పోలిక ఉన్నవాళ్లనే చూచుచు, రాముని సాదృశ్య ముండుటచేత, అనగా తమ ఎదుట నున్నవాడు రాముడుగానే కనబడుటచేత, ఒకరి నొకరు, కోపముతో కొట్టుకొనిరి. 24, 25

మూ. న తే దదృశిరే రామం దహన్తమపి వాహినీమ్,
మోహితాః పరమాస్త్రేణ గాన్ధర్వేణ మహాత్మనా. 26

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన రామునిచేత, గాన్ధర్వేణ=గాంధర్వ మను, పరమాస్త్రేణ=పరమాస్త్రముచేత, మోహితాః=మోహింపచేయబడినవారై, తే=వారు, వాహినీమ్=సేనను, దహన్తమపి=కాల్చివేయుచున్నను, రామమ్=రాముణ్ణి, న దదృశిరే=చూడలేదు.

తా. మహాత్ముడైన రాముడు గాంధర్వాస్త్రముచేత మోహింపచేయుటచే ఆ రాక్షసులు ఒక మూల తమను కాల్చివేయుచున్నను ఆ రాముణ్ణి కనుగొనలేకపోయిరి. 26

మూ. తే తు రామసహస్రాణి రణే పశ్యన్తి రాక్షసాః,
పునః పశ్యన్తి కాకుత్స్థమేకమేవ మహాహవే. 27

ప్ర. అ. రణే=యుద్ధమునందు, తే రాక్షసాః=ఆ రాక్షసులు, రామ సహస్రాణి=రాములయొక్క సహస్రములను. పశ్యన్తి=చూచిరి. మహాహవే=ఆ మహాయుద్ధమునందు, పునః=మరల, ఏకమ్=ఒక్క, కాకుత్స్థమేవ=రాముణ్ణిమాత్రమే, పశ్యన్తి=చూచుచుండిరి.

తా. ఆ మహాయుద్ధములో ఆ రాక్షసులకు వేలకొలది రాములు కనబడుచుండిరి. మరు క్షణములో ఒకే రాముడు కనబడుచుండెను. 27

మూ. భ్రమన్తీం కాఞ్చనీం కోటిం కార్ముకస్య మహాత్మనః,
అలాతచక్రప్రతిమాం దదృశుస్తే న రాఘవమ్. 28

ప్ర. అ. తే=ఆ రాక్షసులు, మహాత్మనః=మహాత్ముడైన రామునియొక్క, కార్ముకస్య=ధనస్సుయొక్క, భ్రమన్తీమ్=తిరుగుచున్న, కాఞ్చనీమ్=బంగారు వికారమైన, అలాతచక్రప్రతిమామ్=కొరవియొక్క చక్రముతో సమానమైన, కోటిమ్=అగ్రభాగమును, దదృశుః=చూచిరి. రాఘవమ్=రాముణ్ణి, న=చూడలేదు.

తా. ఆ రాక్షసులకు మహాత్ముడైన రాముని ధనస్సుయొక్క, అలాతచక్రము

వంటి తిరుగుచున్న బంగారు అగ్రభాగమే కనబడుచుండెను గాని రాముడు కనబడుటలేదు. (చివర నిప్ప ఉన్న కర్రను వేగముగా గుండ్రముగా త్రిప్పినప్పుడు ఎదురుగా నిలచి చూచువారికి అది గుండ్రని అగ్నివలె కనబడును. అలాత చక్ర మనగా అదే). 28

మూ. శరీరనాభి సత్త్వార్చిః శరారం నేమికార్ముకమ్,
జ్యాఘోషతలనిర్ఘోషం తేజోబుద్ధిగుణప్రభమ్, 29
దివ్యాస్త్రగుణపర్యన్తం నిఘ్నన్తం యుధి రాక్షసాన్,
దదృశూ రామచక్రం తత్కాలచక్రమివ ప్రజాః. 30

ప్ర. అ. ప్రజాఃప్రజలు, శరీరనాభి=శరీర మను నాభి (మధ్యప్రదేశము) గలది, సత్త్వార్చిఃబల మను జ్వాలలు గలది, శరారమ్=బాణములను ఆకులు గలది, నేమికార్ముకమ్=చక్రాంతముగా ఉన్న ధనస్సు గలది, జ్యాఘోషతలనిర్ఘోషమ్=నారిధ్వని, తల (చేతికి నారిదెబ్బ తగలకుండగా కట్టుకొనిన చర్మము), ధ్వని గలది, తేజోబుద్ధిగుణప్రభమ్=తేజస్సు బుద్ధిగుణము అను కాంతి గలది, దివ్యాస్త్రగుణపర్యన్తమ్=దివ్యములైన అస్త్రముల గుణములు ప్రాంతములందు గలది అయిన, యుధి=యుద్ధమునందు, రాక్షసాన్=రాక్షసులను, నిఘ్నన్తమ్=చంపుచున్న, కాలచక్రమివ=కాలచక్రము వలె ఉన్న, రామచక్రమ్=రాము డనే చక్రమును, దదృశుఃచూచిరి.

తా. యుద్ధమునందు మృత్యుచక్రము వలె రాక్షసులను చంపుచున్న రాము డనే చక్రమును ప్రజలు చూచిరి. ఆ రామచక్రమునకు రాముని శరీరమే మధ్యభాగము. ధనస్సును గట్టిగా లాగుటచే అది రాముని నడుము చుట్టూ తిరిగి మండలముగా ఏర్పడగా దాని మధ్యనున్న రాముని దేహము చక్రనాభి (మధ్యభాగము) వలె ఉండెను. ఆతని బలమే జ్వాలలు. శరములే దాని ఆకులు. ధనస్సు చక్రాంతము. నారివలన, తలమువలన కలిగిన ధ్వనియే దాని ఘోషము. తేజస్సు, బుద్ధి అనునవే దాని కాంతి. దివ్యములైన అస్త్రముల గుణములు దాని చివరి భాగములు. అట్టి రామచక్రము ఆ సైన్యమునందు అంతటా తిరిగి రాక్షసులను కాల్చివేసె నని భావము. 29, 30

మూ. అనీకం దశసాహస్రం రథానాం వాతరంహసామ్,
అష్టాదశ సహస్రాణి కుఞ్జరాణాం తరస్వినామ్, 31
చతుర్దశ సహస్రాణి సారోహాణాం చ వాజినామ్,
పూర్ణే శతసహస్రే ద్వే రాక్షసానాం పదాతినామ్, 32
దివసస్యాష్టభాగేన శరైరగ్నిశిఖోపమైఃః,
హతాన్యేకేన రామేణ రక్షసాం కామరూపిణామ్. 33

ప్ర. అ. కామరూపిణామ్=స్వేచ్ఛానుసారము రూపములు ధరించు, రక్షసామ్=రాక్షసులకు సంబంధించిన, వాతరంహసామ్=వాయువేగము గల, రథానామ్=రథములయొక్క, దశసాహస్రమ్=పదివేల, అనీకమ్=సైన్యము, తరస్వినామ్=బలము గల, కుఞ్జరాణామ్=ఏనుగులయొక్క, అష్టాదశ=పదునెనిమిది, సహస్రాణి=వేలు, సారోహాణామ్=రౌతులతో కూడిన, వాజినామ్=గుఱ్ఱములయొక్క, చతుర్దశ=పదునాలుగు, సహస్రాణి=వేలు, పదాతినామ్=కాలిబంటులైన, రాక్షసానామ్=రాక్షసులయొక్క, పూర్ణే=పరిపూర్ణమైన, ద్వే=రెండు, శతసహస్రే=శతముల సహస్రములు, ఏకేన=ఒక్క, రామేణ=రామునిచేత, దివసస్య=దినముయొక్క, అష్ట భాగేన=ఎనిమిదవ భాగముచేత, అగ్నిశిఖోపమైః=అగ్నిజ్వాలలతో సమానములైన, శరైః=బాణములచేత, హతాని=చంపబడినవి.

తా. ఒక్క రాముడు ఒక జాము (మూడు గంటలు) కాలములో, ఇష్టానుసారము రూపములు ధరించగలిగిన రాక్షసులకు సంబంధించిన వాయువేగము గల పది వేల రథాలను, మంచి బలము గల పద్దెనిమిది వేల ఏనుగులను, రౌతులతో సహా పద్నాలుగు వేల గుఱ్ఱములను రెండు లక్షలమంది కాలిబంట్లను అగ్నిశిఖల వంటి బాణములచేత సంహరించెను 31-33

మూ. తే హతాశ్వా హతరథాః శాన్తా విమథితధ్వజాః,
అభిపేతుః పురీం లఙ్కాం హతశేషా నిశాచరాః. 34

ప్ర. అ. హతాశ్వాః=చంపబడిన అశ్వములు గలవారు, హతరథాః=నశింపచేయబడిన రథములు గలవారు, శాన్తాః=శాంతించినవారు, విమథితధ్వజాః=విరుగగొట్టబడిన ధ్వజములు గలవారు అయిన, హతశేషాః=చంపగామిగిలిన, తే నిశాచరాః=ఆ రాక్షసులు, లఙ్కాం పురీమ్=లంకానగరమును గూర్చి, అభిపేతుః=శీఘ్రముగా పరుగెత్తిరి.

తా. గుఱ్ఱములు చంపబడినవి. రథములు ధ్వస్తమైనవి. ధ్వజములు విరుగగొట్టబడినవి. ఇంక చంపగా మిగిలిన రాక్షసులు లంకానగరము వైపు పరుగెత్తిరి. 34

మూ. హతైర్గజపదాత్యశ్వైస్తద్బభూవ రణాజిరమ్,
ఆక్రీడభూమిః క్రుద్ధస్య రుద్రస్యేవ మహాత్మనః. 35

ప్ర. అ. హతైః=చంపబడిన, గజపదాత్యశ్వైః=గజములతోను, కాలిబంట్లతోను, అశ్వములతోను, తత్=ఆ, రణాజిరమ్=యుద్ధభూమి, క్రుద్ధస్య=కోపించిన, మహాత్మనః=మహాత్ముడైన, రుద్రస్య=రుద్రునియొక్క, ఆక్రీడభూమిః ఇవ=విహారస్థానము వలె, బభూవ=ఆయెను.

తా. చంపబడిన ఏనుగులతోను, కాలిబంట్లతోను, గుఱ్ఱములతోను, వ్యాప్తమై ఆ రణభూమి కోపించిన మహాత్ముడైన రుద్రుడు విహరించిన ప్రదేశము వలె ఆయెను. 35

మూ. తతో దేవాః సగన్ధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః,
సాధు సాధ్వితి రామస్య తత్కర్మ సమపూజయన్. 36

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సగన్ధర్వాః=గంధర్వులతో కూడిన, దేవాః=దేవతలు, సిద్ధాశ్చ=సిద్ధులు, పరమర్షయః=మహర్షులు, రామస్య=రాముని యొక్క, తత్ కర్మ=ఆ పనిని, సాధు సాధు ఇతి=బాగు బాగు అని, సమపూజయన్=కొనియాడిరి.

తా. అప్పుడు దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు రాముడు చేసిన ఆ పనిని "బాగు బాగు" అని కొనియాడిరి. 36

మూ. అబ్రవీచ్చ తదా రామః సుగ్రీవం ప్రత్యనన్తరమ్,
విభీషణం చ ధర్మాత్మా హనూమన్తం చ వానరమ్, 37
జామ్బవన్తం హరిశ్రేష్ఠం మైన్దం ద్వివిదమేవ చ,
ఏతదస్త్రబలం దివ్యం మమ వా త్ర్యమ్బకస్య వా. 38

ప్ర. అ. తదా=అప్పుడు, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, రామః=రాముడు, ప్రత్యనన్తరమ్=సమీపమునందున్న, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, విభీషణం చ=విభీషణుణ్ణి, వానరమ్=వానరుడైన, హనూమన్తం చ=హనుమంతుణ్ణి, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, హరిశ్రేష్ఠమ్=వానరశ్రేష్ఠుడైన మైన్దమ్=మైందుణ్ణి, ద్వివిదమేవ చ=ద్వివిదుణ్ణి గూర్చి, అబ్రవీచ్చ=పలికెను కూడ. ఏతత్=ఈ, దివ్యమ్=దివ్యమైన, అస్త్రబలమ్=అస్త్రప్రయోగబలము, మమ వా=నాకైన ఉన్నది, త్ర్యమ్బకస్య వా=ఈశ్వరునికైన ఉన్నది.

తా. అప్పుడు మహాత్ముడైన రాముడు దగ్గరనే ఉన్న సుగ్రీవునితోను, విభీషణునితోను, హనుమంతునితోను, జాంబవంతునితోను, వానరశ్రేష్ఠులైన మైంద ద్వివిదులతోను ఇట్లు పలికెను."ఇట్టి దివ్యమైన అస్త్ర ప్రయోగశక్తి నాకూ, ఈశ్వరునికి మాత్రమే ఉన్నది." 37, 38

మూ. నిహత్య తాం రాక్షసరాజవాహినీం
రామస్తదా శక్రసమో మహాత్మా,
అస్త్రేషు శస్త్రేషు జితక్లమశ్చ
పంస్తూయతే దేవగణైః ప్రహృష్టైః. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే త్రినవతితమః పర్గః.

ప్ర. అ. శక్రసమః=ఇంద్రునితో సమానుడు, మహాత్మా=మహాత్ముడు, అస్త్రేషు=అస్త్రములయందు, శస్త్రేషు=ఆయుధములయందు, జితక్లమః చ=జయించబడిన అలసట గల, రామః=రాముడు, తదా=అప్పుడు, తామ్=ఆ, రాక్షసరాజవాహినీమ్=రావణుని సైన్యమును, నిహత్య=చంపి, ప్రహృష్టైః=సంతోషించిన, దేవగణైః=దేవతలసముదాయములచేత, సంస్తూయతే=స్తుతింపబడెను.

తా. ఇంద్రునితో సమానుడు, మహాత్ముడు, అస్త్రములందు గాని, శస్త్రములందు గాని అలసట లేనివాడు అయిన, రావణ సైన్యమును చంపివేసిన ఆ రాముణ్ణి దేవతాగణము లన్నీ సంతోషముతో స్తుతించెను. 39

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో తొంబదిమూడవ సర్గ సమాప్తము.

# అథ చతుర్నవతితమః సర్గః

[రాక్షసస్త్రీలు విలపించుట.]

మూ. తాని నాగసహస్రాణి సారోహాణి చ వాజినామ్,
రథానాం త్వగ్నివర్ణానాం సధ్వజానాం సహస్రశః, 1
రాక్షసానాం సహస్రాణి గదాపరిఘయోధినామ్,
కాఞ్చనధ్వజచిత్రాణాం శూరాణాం కామరూపిణామ్, 2
నిహతాని శరైర్దీప్తైస్తప్తకాఞ్చనభూషణైః,
రావణేన ప్రయుక్తాని రామేణాక్లిష్టకర్మణా. 3

ప్ర. అ. రావణేన=రావణునిచేత, ప్రయుక్తాని=పంపబడిన, సారోహాణి=ఎక్కిన యోధులతో కూడిన, తాని=ఆ, నాగసహస్రాణి=వేలకొలది ఏనుగులు, వాజినామ్=గుఱ్ఱములయొక్క సహస్రములు, అగ్నివర్ణానామ్=అగ్నివంటి వర్ణము గల, సధ్వజానామ్=ధ్వజములతో కూడిన, సహస్రశః=వేలకొలది, రథానామ్=రథములయొక్క (సముదాయములు), గదాపరిఘయోధినామ్=గదలతోను పరిఘలతోను యుద్ధము చేయు, కాఞ్చనధ్వజచిత్రాణామ్=బంగారు ధ్వజములచేత చిత్రవర్ణము గల, శూరాణామ్=శూరులైన, కామరూపిణామ్=స్వేచ్ఛారూపము గల, రాక్షసానామ్=రాక్షసులయొక్క, సహస్రాణి=సహస్రములు, అక్లిష్టకర్మణా=శ్రమపడకుండపనిచేయు, రామేణ=రామునిచేత, దీప్తైః=ప్రకాశించుచున్న, తప్తకాఞ్చనభూషణైః=శుద్ధమైన బంగారము అలంకారముగా గల, శరైః=బాణములచేత, హతాని=చంపబడినవి.

తా. అలసటచెందకుండా పనులు చేయు రాముడు రావణుడు పంపిన వేల కొలది ఏనుగులను, వేలకొలది గుఱ్ఱములను, ఆ ఏనుగుల మీద గుఱ్ఱాల మీదా ఉన్న యోధులను, ధ్వజములు గల, అగ్నితుల్యమైన వర్ణములు గల, వేలకొలది రథములను, గదలతోను, పరిఘలతోను యుద్ధము చేయువారు, బంగారు ధ్వజములచేత చిత్రవర్ణము గలవారు, శూరులు, స్వేచ్ఛానుసారము రూపములు ధరించగలవారు అయిన వేలకొలది రాక్షసులను శుద్ధమైన బంగారముచే అలంకరించబడిన, ప్రజ్వలించుచున్న బాణాలచేత సంహరించెను.1-3

మూ. దృష్ట్వా శ్రుత్వా చ సంభ్రాన్తా హతశేషా నిశాచరాః,
రాక్షసీశ్చ సమాగమ్య దీనాశ్చిన్తాపరిప్లుతాః, 4

విధవా హతపుత్రాశ్చ క్రోశన్త్యో హతబాన్ధవాః,
రాక్షస్యః సహ సంగమ్య దుఃఖార్తాః పర్యదేవయన్. 5

ప్ర. అ. హతశేషాః=చంపబడగా మిగిలిన, నిశాచరాః=రాక్షసులు, దృష్ట్వా=చూచి, శ్రుత్వా చ=విని, సంభ్రాన్తాః=భయపడినవారై, దీనాః=దీనులై, చిన్తాపరిప్లుతాః=దుఃఖముతో నిండిన వారై, రాక్షసీః=రాక్షస స్త్రీలను, సమాగమ్య=పొంది, పర్యదేవయన్=ఏడ్చిరి. విధవాః=పోయిన భర్తలు గలవారు, హతపుత్రాశ్చ=చంపబడిన పుత్రులు గలవారు, హతబాన్ధవాః చ=చంపబడిన బంధువులు గలవారు అయిన, రాక్షస్యః=రాక్షసస్త్రీలు, సహ సంగమ్య=కూడా కలసి, దుఃఖార్తాః=దుఃఖముచేత పీడింపబడిన వారై, (ఏడ్చిరి).

తా. చంపగా మిగిలిన రాక్షసులు రాక్షసవధను చూచి, విని, భయపడినవారై, తమ భార్యాదులను చేరి దీనులై, చింతాక్రాంతులై ఏడ్చిరి. భర్తలు మరణించినవారు, పుత్రులు పోయిన వారు, బంధువులను కోల్పోయిన వారు అయిన రాక్షసస్త్రీలు అందరూ ఒకచోట కలసి దుఃఖార్తలై విలపించిరి.4, 5

మూ. కథం శూర్పణఖా వృద్ధా కరాలా నిర్ణతోదరీ,
ఆససాద వనే రామం కన్దర్పసమరూపిణమ్. 6

ప్ర. అ. వృద్ధా=ముసలిది, కరాలా=వికృతురాలు, నిర్ణతోదరీ=వంగిన ఉదరము గలది అయిన, శూర్పణఖా=శూర్పణఖ, కన్దర్పసమరూపిణమ్=మన్మథునితో సమానమైన రూపము గల, రామమ్=రాముణ్ణి, వనే=వనమునందు, కథమ్=ఎట్లు, ఆససాద=పొందెను?

తా. వికృతమైన రూపము, లోతైన పొట్ట గల ఆ ముసలి శూర్పణఖ మన్మథునితో సమానమైన రూపము గల రాముని దగ్గరకు వనములో ఎట్లు వెళ్ళినదో ! 6

మూ. సుకుమారం మహాసత్త్వం సర్వభూతహితే రతమ్,
తం దృష్ట్వా లోకనిన్ద్యా సా హీనరూపా ప్రకామితా. 7

ప్ర. అ. లోకనిన్ద్యా=లోకముచేత నిందింపదగిన , హీనరూపా=చెడ్డ ఆకారము గల, సా=ఆమె, సుకుమారమ్=సుకుమారుడు, మహాసత్త్వమ్=గొప్ప బలము గలవాడు, సర్వభూతహితే=సమస్తప్రాణుల హితమునందు, రతమ్=ఆసక్తుడైన, తమ్=ఆ రాముణ్ణి, దృష్ట్వా=చూచి, (కథమ్=ఎట్లు), ప్రకామితా=కామము కలదైనది?

తా. అందరిచేత నిందింపదగిన, కురూపిణియైన ఆ శూర్పణఖ

సుకుమారుడు, మహాబలశాలి, సకలప్రాణులహితమునందు ఆసక్తి కలవాడు అయిన ఆ రామున్ని చూచి ఎట్లు కామవంతురాలైనది! 7

మూ. కథం సర్వగుణైర్హీనా గుణవన్తం మహౌజసమ్,
సుముఖం దుర్ముఖీ రామం కామయామాస రాక్షసీ. 8

ప్ర. అ. సర్వగుణైఃఅన్నిసద్గుణములతోను, హీనా=హీనురాలు, దుర్ముఖీ=చెడ్డ ముఖము గలది అయిన, రాక్షసీ=ఆ రాక్షసి, గుణవన్తమ్=మంచి గుణములు గల, సుముఖమ్=అందమైన ముఖము గల, రామమ్=రామున్ని, కథమ్=ఎట్లు, కామయామాస=కోరెను.

తా. ఏ మంచిగుణాలూ లేని చెడ్డ ముఖము గల ఆ రాక్షసి సద్గుణవంతుడు, గొప్ప తేజస్సు గలవాడు, అందమైన ముఖము గలవాడు అయిన రామున్ని ఎట్లు కోరినదో కదా! 8

మూ. జనస్యాస్యాల్పభాగ్యత్వాద్వలినీ శ్వేతమూర్ధజా,
అకార్యమపహాస్యం చ సర్వలోకవిగర్హితమ్, 9
రాక్షసానాం వినాశాయ దూషణస్య ఖరస్య చ,
చకారాప్రతిరూపా సా రాఘవస్య ప్రధర్షణమ్. 10

ప్ర. అ. వలినీ=ముడతలు గలది, శ్వేతమూర్ధజా=తెల్లని జుట్టు గలది, అప్రతిరూపా=తగని రూపము గలదీ అయిన ఆమె, అస్య జనస్య=ఈ జనముయొక్క, అల్పభాగ్యత్వాత్=అల్పమైన భాగ్యము కలిగి ఉండుటవలన, రాక్షసానామ్=రాక్షసులయొక్క, దూషణస్య=దూషణునియొక్క, ఖరస్య చ=ఖరునియొక్క, వినాశాయ=నాశము కొరకు, అకార్యమ్=చేయకూడనిది, అపహాస్యమ్=పరిహసింపదగినది, సర్వలోకవిగర్హితమ్=సమస్తలోకములచేత నింద్యము అయిన, రాఘవస్య=రామునియొక్క, ప్రధర్షణమ్=ఎదిరించుటను, చకార=చేసెను.

తా. ఒడలు నిండా ముడతలతో, తెల్లని జుట్టుతో చెడ్డ ఆకారము గల ఆ శూర్పణఖ మన అందరి దురదృష్టముచేతనూ, రాక్షసులు, ఖరదూషణులు మరణించుటకూ ఆ విధముగా చేయకూడని, హాస్యాస్పదమైన, సర్వలోకనింద్యమైన రామధర్షణము చేసినది. 9, 10

మూ. తన్నిమిత్తమిదం వైరం రావణేన కృతం మహత్,
వధాయ సీతా సానీతా దశగ్రీవేణ రక్షసా. 11

ప్ర. అ. తన్నిమిత్తమ్=ఆమెనిమిత్తము, రావణేన=రావణునిచేత, మహత్=గొప్పదైన, ఇదం వైరమ్=ఈ వైరము, కృతమ్=చేయబడినది. రక్షసా=రాక్షసుడైన,

దశగ్రీవేణ=రావణునిచేత, సా సీతా=ఆ సీత, వధాయ=వధకొరకే, ఆనీతా=తీసి క్కొనిరాబడినది.

తా. రావణుడు ఆ శూర్పణఖమూలాన ఇంత గొప్ప వైరము పెట్టుకొన్నాడు. అతడు తన చావుకొరకే సీతను తెచ్చినాడు. 11

మూ. న చ సీతాం దశగ్రీవః ప్రాప్నోతి జనకాత్మజామ్,
బద్ధం బలవతా వైరమక్షయం రాఘవేణ చ. 12

ప్ర. అ. దశగ్రీవః=రావణుడు, జనకాత్మజామ్=జనకుని కుమార్తెయైన, సీతామ్=సీతను, న చ ప్రాప్నోతి=పొందడు. బలవతా=బలవంతుడైన, రాఘవేణ=రామునితో, అక్షయమ్=అనంతమైన, వైరమ్=వైరము, బద్ధమ్=కట్టబడినది.

తా. రావణుడు జనకాత్మజయైన సీతను పొందజాలడు కాని బలవంతుడైన రామునితో అంతము లేని వైరము పెట్టుకొన్నాడు. 12

మూ. వైదేహీం ప్రార్థయానం తం విరాధం ప్రేక్ష్య రాక్షసమ్,
హతమేకేన రామేణ పర్యాప్తం తన్నిదర్శనమ్. 13

ప్ర. అ. వైదేహీమ్=సీతను, ప్రార్థయానమ్=కోరుచున్నవాడు, ఏకేన=ఒక్క, రామేణ=రామునిచేత, హతమ్=చంపబడివవాడూ అయిన, రాక్షసమ్=రాక్షసుడైన, విరాధమ్=విరాధుణ్ణి, ప్రేక్ష్య=చూచి, తత్=ఆ, నిదర్శనమ్=నిదర్శనము, పర్యాప్తమ్=చాలును.

తా. సీతను కోరుటచే ఒక్క రామునిచేత చంపబడిన విరాధుణ్ణి చూచినచో ఆ నిదర్శనము చాలదా? 13

మూ. చతుర్దశ సహస్రాణి రక్షసాం భీమకర్మణామ్,
నిహతాని జనస్థానే శరైరగ్నిశిఖోపమైః. 14

ప్ర. అ. జనస్థానే=జనస్థానమునందు, భీమకర్మణామ్=భయంకరమైన కర్మ గల, రక్షసామ్=రాక్షసులయొక్క, చతుర్దశ=పదునాలుగు, సహస్రాణి=సహస్రములు, అగ్నిశిఖోపమైః=అగ్ని జ్వాలలతో సమానములైన, శరైః=బాణములచేత, నిహతాని=చంపబడినవి.

తా. జనస్థానములో రాముడు అగ్నిజ్వాలల వంటి బాణాలతో, భయంకరమైన పనులుచేయు పదునాలుగు వేలమంది రాక్షసులను చంపివేసినాడు. 14

మూ. ఖరశ్చ నిహతః సంఖ్యే దూషణస్త్రిశిరాస్తథా,
శరైరాదిత్యసంకాశైః పర్యాప్తం తన్నిదర్శనమ్. 15

ప్ర. అ. సంఖ్యే=యుద్ధమునందు, ఆదిత్యసంకాశైఃసూర్యునితో సమాన ములైన, శరైఃబాణములచేత, ఖరశ్చ=ఖరుడు, నిహతఃచంపబడినాడు. దూషణఃదూషణుడు, తథా=మరియు, త్రిశిరాఃత్రిశిరస్సు చంపబడినారు. తత్=అది, పర్యాప్తమ్=సరిపోయిన, నిదర్శనమ్=నిదర్శనము.

తా. యుద్ధములో ఖరుడు, దూషణుడు త్రిశిరస్సు, సూర్యునివంటి బాణాలచేత చంపబడినారు. ఆ నిదర్శనమే చాలును. 15

మూ. హతో యోజనబాహుశ్చ కబన్ధో రుధిరాశనః,
క్రోధాన్నాదం నదన్ సోఽథ పర్యాప్తం తన్నిదర్శనమ్. 16

ప్ర. అ. అథ=మరియు, క్రోధాత్=కోపమువలన, నాదం నదన్=ధ్వనిచేయుచున్న, యోజనబాహుఃయోజనము పొడవైన బాహువులు గల, రుధిరాశనఃరక్తము ఆహారముగా గల, సఃఆ, కబన్ధఃకబంధుడు, హతఃచంప బడినాడు. తత్=అది, పర్యాప్తమ్=చాలినంత, నిదర్శనమ్=నిదర్శనము.

తా. యోజనప్రమాణములైన బాహువులు గలవాడు, రక్తము ఆహారముగా గలవాడు అయిన, క్రోధముతో అరచుచున్న కబంధుడు చంపబడినాడు. ఈ నిదర్శనము చాలును. 16

మూ. జఘాన బలినం రామః సహస్రనయనాత్మజమ్,
వాలినం మేఘసంకాశం పర్యాప్తం తన్నిదర్శనమ్. 17

ప్ర. అ. రామఃరాముడు, బలినమ్=బలవంతుడు, సహస్రనయనాత్మజమ్=ఇంద్రుని పుత్రుడు, మేఘసంకాశమ్=మేఘముతో సమానుడూ అయిన, వాలినమ్=వాలిని, జఘాన=చంపినాడు. తత్=అది, పర్యాప్తమ్=చాలిన, నిదర్శనమ్=నిదర్శనము.

తా. మహాబలశాలీ, ఇంద్రుని కుమారుడూ, మేఘమువంటి పెద్ద శరీరము గలవాడు అయిన వాలిని రాముడు చంపినాడు. ఆ నిదర్శనమే చాలును. 17

మూ. ఋష్యమూకే వసంశ్చైవ దీనో భగ్నమనోరథః,
సుగ్రీవః ప్రాపితో రాజ్యం పర్యాప్తం తన్నిదర్శనమ్. 18

ప్ర. అ. ఋష్యమూకేఋష్యమూక పర్వతమునందు, వసన్=నివసించుచున్న, దీనఃదీనుడు, భగ్నమనోరథఃభగ్నములైన కోరికలు కలవాడు

అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, రాజ్యమ్=రాజ్యమును, ప్రాపితః=పొందించబడినాడు. తత్=అది, పర్యాప్తమ్=చాలిన, నిదర్శనమ్=నిదర్శనము.

తా. మనోరథములు భగ్నము కాగా దీనుడై ఋష్యమూకపర్వతముమీద నివసించుచున్న సుగ్రీవునకు రాజ్యము ఇవ్వబడినది. ఈ నిదర్శనము చాలును.

మూ. ధర్మార్థసహితం వాక్యం సర్వేషాం రక్షసాం హితమ్,
యుక్తం విభీషణేనోక్తం మోహాత్తస్య న రోచతే. 19

ప్ర. అ. ధర్మార్థసహితమ్=ధర్మార్థములతో కూడినది, సర్వేషామ్=సమస్తమైన, రక్షసామ్=రాక్షసులకు, హితమ్=హితము, యుక్తమ్=తగినదీ అయిన, విభీషణేన=విభీషణునిచేత, ఉక్తమ్=పలకబడిన, వాక్యమ్=వాక్యము, మోహాత్=అజ్ఞానమువలన, తస్య=ఆతనికి, న రోచతే=ఇష్టమగుటలేదు.

తా. విభీషణుడు చెప్పిన మాట ధర్మార్థసహితము. రాక్షసు లందరికీ హితము. కాని అజ్ఞానముచేత రావణుడు దానిని వినుటలేదు. 19

మూ. విభీషణవచః కుర్యాద్యది స్మ ధనదానుజః,
శ్మశానభూతా దుఃఖార్తా నేయం లఙ్కా భవిష్యతి. 20

ప్ర. అ. ధనదానుజః=రావణుడు, విభీషణవచః=విభీషణుని వచనమును, కుర్యాత్ స్మ యది=చేసినట్లయితే, ఇయమ్=ఈ, లఙ్కా=లంక, శ్మశానభూతా=శ్మశానమై, దుఃఖార్తా=దుఃఖపీడితమైనది, న భవిష్యతి=కాదు.

తా. రావణుడు విభీషణుడు చెప్పిన మాట విన్నచో ఈ లంక దుఃఖపీడితమై, శ్మశానమువలె అయి ఉండెడిది కాదు. 20

మూ. కుమ్భకర్ణం హతం శ్రుత్వా రాఘవేణ మహాబలమ్,
అతికాయం చ దుర్మర్షం లక్ష్మణేన హతం తదా, 21
ప్రియం చేన్ద్రజితం పుత్రం రావణో నావబుధ్యతే.

ప్ర. అ. తదా=అప్పుడు, మహాబలమ్=గొప్ప బలము గల, కుమ్భకర్ణమ్=కుమ్భకర్ణుణ్ణి, రాఘవేణ=రామునిచేత, హతమ్=చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, దుర్మర్షమ్=ఎదిరింప శక్యముకాని, అతికాయమ్=అతికాయుణ్ణి, ప్రియం పుత్రమ్=ప్రియపుత్రుడైన, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, హతమ్=చంపబడినవానినిగా, (శ్రుత్వా=విని), రావణః=రావణుడు, నావబుధ్యతే=తెలిసికొనుటలేదు.

తా. గొప్ప బలముగల కుంభకర్ణుణ్ణి రాముడు చంపివేసినట్లు, ఎదిరింప శక్యముకాని అతికాయుణ్ణి, ప్రియపుత్రుడైన ఇంద్రజిత్తునూ లక్ష్మణుడు

చంపివేసినట్లూ విని కూడ రావణుడు తెలిసికొనజాలకున్నాడు. 21

మూ. మమ పుత్రో మమ భ్రాతా మమ భర్తా రణే హతః; 22
ఇత్యేష శ్రూయతే శబ్దో రాక్షసీనాం కులే కులే.

ప్ర. అ. మమ=నాయొక్క, పుత్రఃపుత్రుడు, రణే=యుద్ధమునందు, హతఃచంపబడినాడు. మమ=నాయొక్క, భ్రాతా=సోదరుడు (చంపబడినాడు). మమ=నాయొక్క, భర్తా=భర్త, (చంపబడినాడు), ఇతి=ఇట్లు, ఏషఃఈ, రాక్షసీనామ్=రాక్షసస్త్రీలయొక్క, శబ్దఃధ్వని, కులే కులే=ప్రతిగృహమునందు, శ్రూయతే=వినబడెను.

తా. యుద్ధములో నా పుత్రుడు చనిపోయినాడు; నా సోదరుడు చనిపోయినాడు; నా భర్త చనిపోయినాడు అని అనుచు రాక్షసస్త్రీల ఏడ్పు ప్రతి ఇంటిలోనూ వినబడుచుండెను. 22

మూ. రథాశ్చాశ్వాశ్చ నాగాశ్చ హతాః శతసహస్రశః, 23
రణే రామేణ శూరేణ హతాశ్చాపి పదాతయః.

ప్ర. అ. శూరేణ=శూరుడైన, రామేణ=రామునిచేత, రణే=యుద్ధమునందు, రథాశ్చ=రథములు, అశ్వాశ్చ=గుఱ్ఱములు, నాగాశ్చ=ఏనుగులు, శతసహస్రశఃవంద లకొలది వేలకొలది, హతాఃచంపబడినవి. పదాతయశ్చాపి=కాలిబంటులు కూడ, హతాఃచంపబడిరి.

తా. శూరుడైన రాముడు యుద్ధములో వందలకొలది, వేలకొలది, రథాలను (రథికులను), గుఱ్ఱములను, ఏనుగులను చంపినాడు. కాలిబంటులను కూడ చంపినాడు. 23

మూ. రుద్రో వా యది వా విష్ణుర్మహేన్ద్రో వా శతక్రతుః, 24
హన్తి నో రామరూపేణ యది వా స్వయమన్తకః.

ప్ర. అ. రుద్రో వా=రుద్రుడో, యది వా=లేక, విష్ణుఃవిష్ణువో, శతక్రతుఃనూరు యజ్ఞములు చేసిన, మహేన్ద్రో వా=మహేంద్రుడో, యది వా=లేక, స్వయమ్=స్వయముగా, అన్తకఃయముడో, రామరూపేణ=రాముని రూపముచేత, నఃమనలను, హన్తి=చంపుచున్నాడు.

తా. రుద్రుడో, విష్ణువో, నూరు యజ్ఞములు చేసిన దేవేంద్రుడో, లేదా సాక్షాత్తు యముడో రాముని రూపముతో వచ్చి మనలను చంపుచున్నాడు. 24

మూ. హతప్రవీరా రామేణ నిరాశా జీవితే వయమ్, 25
అపశ్యన్త్యో భయస్యాన్తమనాథా విలపామహే.

ప్ర. అ. రామేణ=రామునిచేత, హతప్రవీరాః=చంపబడిన వీరులు గల, వయమ్=మనము, జీవితే=జీవితమునందు, నిరాశాః=ఆశ లేనివాళ్లమై, భయస్య=భయమునకు, అన్తమ్=అంతమును, అపశ్యన్త్యః=చూడనివారమై, అనాథాః=అనాథలమై, విలపామ హే=విలపించుచున్నాము.

తా. రాముడు మహావీరుల నందరిని చంపివేయుటచేత మనము జీవితమునందు ఆశ లేని వాళ్లమై, భయమునకు అంతము కానక, అనాథలమై విలపించుచున్నాము. 25

మూ. రామహస్తాద్దశగ్రీవః శూరో దత్తమహావరః, 26
ఇదం భయం మహాఘోరం సముత్పన్నం న బుధ్యతే.

ప్ర. అ. శూరః=శూరుడు, దత్తమహావరః=ఇవ్వబడిన గొప్ప వరములు కలవాడు అయిన, దశగ్రీవః=రావణుడు, రామహస్తాత్=రాముని హస్తము నుండి, సముత్పన్నమ్=పుట్టిన, ఇదమ్=ఈ, మహాఘోరమ్=చాల ఘోరమైన, భయమ్=భయమును, న బుధ్యతే=తెలిసికొనుటలేదు.

తా. బ్రహ్మదేవునివలన గొప్ప వరములు పొందిన శూరుడైన రావణుడు రామునివలన కలిగిన చాల ఘోరమైన ఈ భయమును తెలిసికొనుటలేదు.26

మూ. తం న దేవా న గన్ధర్వా న పిశాచా న రాక్షసాః, 27
ఉపసృష్టం పరిత్రాతుం శక్తా రామేణ సంయుగే.

ప్ర. అ. రామేణ=రామునిచేత, సంయుగే=యుద్ధమునందు, ఉపసృష్టమ్=సమీపించబడిన, తమ్=ఆ రావణుణ్ణి, త్రాతుమ్=రక్షించుటకు, దేవాః=దేవతలు, న శక్తాః=సమర్థులు కారు, గన్ధర్వాః=గంధర్వులు, న=కారు, పిశాచాః=పిశాచులు, న=కారు, రాక్షసాః=రాక్షసులు, న=కారు.

తా. రామునితో యుద్ధానికి తలబడిన ఆ రావణుణ్ణి దేవతలు గాని, గంధర్వులు గాని, పిశాచులు గాని, రాక్షసులు గాని రక్షింపజాలరు. 27

మూ. ఉత్పాతాశ్చాపి దృశ్యన్తే రావణస్య రణే రణే, 28
కథయన్తి హి రామేణ రావణస్య నిబర్హణమ్.

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, రణే రణే=ప్రతియుద్ధమునందు, ఉత్పాతాశ్చాపి=దుఃశకునములు కూడ, దృశ్యన్తే=చూడబడుచున్నవి. రామేణ=రాముని చేత, రావణస్య=రావణునియొక్క, నిబర్హణమ్=వధను, కథయన్తి హి=చెప్పుచున్నవి కదా?

తా. రావణునికి ఆ యా వీరులు యుద్ధానికి బయలుదేరినపుడు ఆ

ప్రతియుద్ధమునందూ అపశకునములు కనబడుచున్నవి. అవి రాముడు రావణుణ్ణి వధించగల డని చెప్పుచున్నవి కదా? 28

మూ. పితామహేన ప్రీతేన దేవదానవరాక్షసైః, 29
రావణస్యాభయం దత్తం మనుష్యేభ్యో న యాచితమ్.

ప్ర. అ. ప్రీతేన=సంతోషించిన, పితామహేన=బ్రహ్మదేవునిచేత, రావణస్య=రావణునకు, దేవదానవరాక్షసైః=దేవదానవరాక్షసులచేత, (నుండి), అభయమ్=అభయము, దత్తమ్=ఇవ్వబడినది. మనుష్యేభ్యః=మనుష్యులనుండి, న యాచితమ్=యాచింపబడలేదు.

తా. తపస్సుకు సంతోషించిన బ్రహ్మదేవుడు రావణునకు దేవదానవరాక్షసులనుండి అభయము ఇచ్చినాడు. కాని ఇతడు మనుష్యులనుండి అభయమును కోరలేదు. 29

మూ. తదిదం మానుషం మన్యే ప్రాప్తం నిఃసంశయం భయమ్, 30
జీవితాన్తకరం ఘోరం రక్షసాం రావణస్య చ.

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులకు, రావణస్య చ=రావణునకు, జీవితాన్తకరమ్=జీవితాంతమును చేసేది, ఘోరమ్=భయంకరము అయిన, మానుషమ్=మనుష్య సంబంధమైన, తత్ ఇదమ్=అట్టి, ఈ, భయమ్=భయము, ప్రాప్తమ్=ప్రాప్తించినది అని, మన్యే=తలచెదను (ము). నిఃసంశయమ్=సంశయములేదు.

తా. రాక్షసులకు రావణునకూ కూడ ప్రాణాంతకమైన ఆ మనుష్యునివలన కలిగే భయమే ఇప్పుడు వచ్చినది. సందేహము లేదు. 30

మూ. పీడ్యమానాస్తు బలినా వరదానేన రక్షసా, 31
దీప్తైస్తపోభిర్విబుధాః పితామహమపూజయన్.

ప్ర. అ. వరదానేన=వరదానముచేత, బలినా=బలవంతుడైన, రక్షసా=రావణునిచేత, పీడ్యమానాః=పీడింపబడుచున్న, విబుధాః=దేవతలు, దీప్తైః=ప్రకాశించుచున్న, తపోభిః=తపస్సులచేత, పితామహమ్=బ్రహ్మదేవుణ్ణి, అపూజయన్=పూజించిరి.

తా. వరములు పొందుటచేత అధికబలవంతుడైన రావణుడు పీడించగా దేవతలు అధికములైన తపస్సులచేత బ్రహ్మదేవుణ్ణి సంతోషపెట్టిరి. 31

మూ. దేవతానాం హితార్థాయ మహాత్మా వై పితామహః, 32
ఉవాచ దేవతాః సర్వా ఇదం తుష్టో మహద్వచః.

ప్ర. అ. తుష్టః=సంతోషించిన, మహాత్మా=మహాత్ముడైన, పితామహః=బ్రహ్మదేవుడు, దేవతానామ్=దేవతలయొక్క, హితార్థాయ=హితముకొరకు, సర్వాః=సమస్తమైన, దేవతాః=దేవతలను గూర్చి, ఇదమ్=ఈ, మహత్=గొప్ప, వచః=వచనమును, ఉవాచ=పలికెను.

తా. మహాత్ముడైన బ్రహ్మదేవుడు సంతోషించి దేవతల హితముకొరకై వారందరితో ఈ విధముగా ఉత్తమమైన వాక్యము పలికెను. 32

మూ. అద్యప్రభృతి లోకాంస్త్రీన్ సర్వే దానవరాక్షసాః, 33
భయేన ప్రావృతా నిత్యం విచరిష్యన్తి శాశ్వతమ్.

ప్ర. అ. అద్య ప్రభృతి=నేడు మొదల్కొని, సర్వే=సమస్తమైన, దానవరాక్షసాః=దానవులు, రాక్షసులూ, నిత్యమ్=ఎల్లపుడూ, భయేన=భయముతో, ప్రావృతాః=కూడినవారై, శాశ్వతమ్=శాశ్వతముగా, త్రీన్=మూడు, లోకాన్=లోకములను, విచరిష్యన్తి=సంచరించగలరు.

తా. నేడు మొదలు సమస్తమైన దానవులూ, రాక్షసులూ కూడ ఎల్లపుడూ భయపడుచు, మూడు లోకములలో సర్వదా తిరుగుచు ఉందురు.33

మూ. దైవతైస్తు సమాగమ్య సర్వైశ్చేన్ద్రిపురోగమైః, 34
వృషధ్వజస్త్రిపురహా మహాదేవః ప్రసాదితః.

ప్ర. అ. ఇన్ద్రిపురోగమైః=ఇంద్రుడు మొదలైన, సర్వైః=సమస్తమైన, దైవతైః=దేవతలచేత, సమాగమ్య=కలిసి, వృషధ్వజః=వృషభము ధ్వజమునందుగల, త్రిపురహా=మూడు పురములను సంహరించిన, మహాదేవః=పరమేశ్వరుడు, ప్రసాదితః=అనుగ్రహింపచేసికొనబడినాడు.

తా. ఇంద్రుడు మొదలైన దేవత లందరూ కలసి వృషభధ్వజుడు, త్రిపుర సంహారకుడు అయిన పరమేశ్వరుణ్ణి అనుగ్రహింపచేసికొనినారు. 34

మూ. ప్రసన్నస్తు మహాదేవో దేవానేతద్వచోఽబ్రవీత్, 35
ఉత్పత్స్యతి హితార్థం వో నారీ రక్షఃక్షయావహా.

ప్ర. అ. ప్రసన్నః=ప్రసన్నుడైన, మహాదేవః=మహాదేవుడు, దేవాన్=దేవతలను గూర్చి, ఏతత్=ఈ, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను, వః=మీయొక్క, హితార్థమ్=హితముకొరకు, రక్షఃక్షయావహా=రాక్షసుల క్షయమును కలిగించు, నారీ=స్త్రీ, ఉత్పత్స్యతి=పుట్టగలదు.

తా. ఈశ్వరుడు ప్రసన్నుడై దేవతలతో ఇట్లు పలికెను. "మీ హితముకొరకై, రాక్షసుల వినాశమునకు హేతువైన ఒక స్త్రీ (సీత) పుట్టగలదు." 35

మూ. ఏషా దేవైః ప్రయుక్తా తు క్షుద్యథా దానవాన్ పురా, 36
భక్షయిష్యతి నః సీతా రాక్షసఘ్నీ సరావణాన్.

ప్ర. అ. పురా=పూర్వము, క్షుత్=ఆకలి, దానవాన్ యథా=దానవులను వలె, దేవైఃదేవతలచేత, ప్రయుక్తా=ప్రయోగింపబడిన, రాక్షసఘ్నీ=రాక్షసవినాశకురాలైన, ఏషా సీతా=ఈ సీత, సరావణాన్=రావణునితో కూడిన, నఃమనలను, భక్షయిష్యతి=భక్షించగలదు.

తా. దేవతలు ప్రయోగించిన రాక్షససంహారకురాలైన ఈ సీత, పూర్వము ఆకలి దానవులను భక్షించివేసినట్లు రావణునితో సహా మనల నందరినీ భక్షించివేయగలదు. 36

మూ. రావణస్యాపనీతేన దుర్వినీతస్య దుర్మతేః, 37
అయం నిష్టానకో ఘోరః శోకేన సమభిప్లుతః.

ప్ర. అ. దుర్వినీతస్య=చెడ్డవాడు, దుర్మతేఃచెడ్డబుద్ధిగలవాడు అయిన, రావణస్య=రావణునియొక్క, అపనీతేన=చెడ్డనీతిచేత, శోకేన=శోకముతో, సమభిప్లుతఃనిండిన, ఘోరఃభయంకరమైన, అయమ్=ఈ, నిష్టానకఃవినాశము (ప్రాప్తించినది).

తా. వినయము లేనివాడు, దుర్మతీ అయిన రావణుని చెడు నడవడికకు ఫలితముగా శోకమును కలిగించు ఈ ఘోరమైన వినాశము ప్రాప్తించినది. 37

మూ. తం న పశ్యామహే లోకే యో నః శరణదో భవేత్, 38
రాఘవేణోపసృష్టానాం కాలేనేవ యుగక్షయే.

ప్ర. అ. యుగక్షయే=ప్రళయకాలమునందు, కాలేన=మృత్యువుచేత, ఉపసృష్టానామ్ ఇవ=సమీపించబడినవారికి వలె, రాఘవేణ=రామునిచేత, ఉపసృష్టానామ్=ఆక్రమించబడిన, నఃమనకు, లోకే=ఈ లోకమునందు, యఃఎవడు, శరణదఃరక్షణము ఇచ్చువాడు, భవేత్=అగునో, తమ్=అట్టివానిని, న పశ్యామహేచూడము.

తా. ప్రళయకాలమునందు మృత్యువు వలె రాముడు మనలను ఆక్రమించి ఉన్నాడు. ఇప్పుడు మన కీ లోకములో రక్షణము ఇచ్చువా డెవడూ కనబడుటలేదు.

మూ. నాస్తి నః శరణం కశ్చిద్భయే మహతి తిష్ఠతామ్, 39
దావాగ్నివేష్టితానాం హి కరేణూనాం యథా వనే.

ప్ర. అ. వనేవనమునందు, దావాగ్నివేష్టితానామ్=దావాగ్నిచేత చుట్టబడిన, కరేణూనాం యథా=ఆడ ఏనుగులకు వలె, మహతి=గొప్ప, భయే=భయము

నందు, తిష్ఠతామ్=ఉంటూన్న, నః=మనకు, శరణమ్=రక్షకుడు, కశ్చిత్=ఎవడూ, నాస్తి=లేడు.

తా. అరణ్యములో దావాగ్ని చుట్టుముట్టిన ఆడ ఏనుగులకు వలె, గొప్ప ఆపదలో ఉన్న మనకు రక్షణము ఇచ్చువాడు ఎవడూ లేడు. 39

మూ. ప్రాప్తకాలం కృతం తేన పౌలస్త్యేన మహాత్మనా, 40
యత ఏవం భయం దృష్టం తమేవ శరణం గతః.

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, తేన పౌలస్త్యేన=ఆ విభీషణునిచేత, ప్రాప్తకాలమ్=కాలమునకు తగిన పని, కృతమ్=చేయబడినది, యతః=ఎవనివలన, ఏవమ్=ఇట్లు, భయమ్=భయము, దృష్టమ్=చూడబడినదో, తమేవ=వానినే, శరణం గతః=శరణుజొచ్చినాడు.

తా. మహాత్ముడైన విభీషణుడు ఎవనివలన ఇట్టి భయము కలిగినదో ఆతనినే శరణుజొచ్చి సమయానుకూలముగా ప్రవర్తించినాడు. 40

మూ. ఇతీవ సర్వా రజనీచరస్త్రియః
పరస్పరం సంపరిరభ్య బాహుభిః,
విషేదురార్తా తిభయాభిపీడితా
వినేదురుచ్చైశ్చ తదా సుదారుణమ్. 41

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే చతుర్నవతితమః పర్గః.

ప్ర. అ. తదా=అప్పుడు, సర్వాః=సమస్తమైన, రజనీచరస్త్రియః=రాక్షసస్త్రీలు, పరస్పరమ్=పరస్పరమును, బాహుభిః=బాహువులచేత, సంపరిరభ్య=కౌగిలించుకొని, ఆర్తాః=దుఃఖితలై, అతిభయాభిపీడితాః=మిక్కిలి భయముచేత పీడింపబడినవారై, ఇతీవ=ఈ విధముగా, విషేదుః=దిగులుచెందిరి. సుదారుణమ్=చాల దారుణముగా, ఉచ్చైః=గట్టిగా, వినేదుశ్చ=ఏడ్చిరి.

తా. అప్పుడు రాక్షసస్త్రీలు అందరూ పరస్పరము బాహువులతో కౌగలించుకొని, దుఃఖితలై, మిక్కిలి భయముచేత పీడింపబడినవారై ఈ విధముగా దిగులు చెంది బిగ్గరగా ఏడ్చిరి. 41

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో తొంబదినాల్గవ సర్గ సమాప్తము.

# అథ పఞ్చనవతితమః సర్గః

[రావణుడు తన అమాత్యుల నందరినీ పిలిపించి తన యుద్ధోత్సాహమును ప్రకటించుట, వారందరూ యుద్ధరంగమును చేరి పరాక్రమమును చూపుట.]

మూ. ఆర్తానాం రాక్షసీనాం తు లఙ్కాయాం వై కులే కులే,
రావణః కరుణం శబ్దం శుశ్రావ పరిదేవితమ్. 1

ప్ర. అ. రావణః=రావణుడు, లఙ్కాయామ్=లంకయందు, కులే కులే=ప్రతిగృహమునందు, ఆర్తానామ్=దుఃఖితలైన, రాక్షసీనామ్=రాక్షసస్త్రీలయొక్క, కరుణమ్=దీనమైన, శబ్దమ్=శబ్దమును, పరిదేవితమ్=ఏడ్పును, శుశ్రావ=వినెను.

తా. రావణుడు లంకలోని ప్రతిగృహములోను దుఃఖించుచున్న రాక్షసస్త్రీల దీనమైన శబ్దమును, ఏడ్పును వినెను. 1

మూ. స తు దీర్ఘం వినిఃశ్వస్య ముహూర్తం ధ్యానమాస్థితః,
బభూవ పరమక్రుద్ధో రావణో భీమదర్శనః. 2

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, దీర్ఘమ్=దీర్ఘముగా, వినిఃశ్వస్య=నిట్టూర్చి, ముహూర్తమ్= ముహూర్త కాలము, ధ్యానమ్=ధ్యానమును, ఆస్థితః=అవలంబించినవాడై, పరమక్రుద్ధః=మిక్కిలి కోపించి, భీమదర్శనః=భయంకరమైన దర్శనము కలవాడు, బభూవ=ఆయెను.

తా. ఆ రావణుడు క్షణకాలము ఆలోచించి, దీర్ఘముగా నిట్టూర్పు విడిచి, చాల కోపావిష్టుడై చూచువారికి భయము కలిగించుచుండెను. 2

మూ. సందశ్య దశనైరోష్ఠం క్రోధసంరక్తలోచనః,
రాక్షసైరపి దుర్ధర్షః కాలాగ్నిరివ మూర్ఛితః. 3

ప్ర. అ. దశనైః=దంతములచేత, ఓష్ఠమ్=పెదవిని, సందశ్య=కఱచి, క్రోధసంరక్తలోచనః=కోపముచేత ఎఱ్ఱబడిన నేత్రములు కలవాడై, మూర్ఛితః=విజృంభించిన, కాలాగ్నిరివ=ప్రలయ కాలాగ్నివలె, రాక్షసైరపి=రాక్షసులచేత గూడ, దుర్ధర్షః=చూచుటకు శక్యముకానివాడుగా ఉండెను.

తా. ఆతడు దంతాలతో పెదవులు కొరుకుచుండెను. ఆతని నేత్రములు క్రోధముచేత ఎఱ్ఱబడెను. విజృంభించిన ప్రలయకాలాగ్నివలె రాక్షసులకు కూడ చూడ శక్యము కానివాడై ఉండెను. 3

మూ. ఉవాచ చ సమీపస్థాన్ రాక్షసాన్ రాక్షసేశ్వరః,
క్రోధావ్యక్తకథస్తత్ర నిర్దహన్నివ చక్షుషా. 4
మహోదరం మహాపార్శ్వం విరూపాక్షం చ రాక్షసమ్,
శీఘ్రం వదత సైన్యాని నిర్యాతేతి మమాజ్ఞయా. 5

ప్ర. అ. క్రోధావ్యక్తకథః=క్రోధముచేత అస్పష్టమైన మాటలు గల, రాక్షసేశ్వరః=రావణుడు, చక్షుషా=నేత్రముచేత, నిర్దహన్నివ=కాల్చివేయుచున్నవాడు వలె, తత్ర=అక్కడ, సమీపస్థాన్=సమీపమునందున్న, మహోదరమ్=మహోదరుణ్ణి, మహాపార్శ్వమ్=మహాపార్శ్వుణ్ణి, రాక్షసమ్=రాక్షసుడైన, విరూపాక్షమ్=విరూపాక్షుణ్ణి, సమీపస్థాన్=సమీపమునందున్న, రాక్షసాన్=రాక్షసులను గూర్చి, ఉవాచ=పలికెను. మమ=నాయొక్క, ఆజ్ఞయా=ఆజ్ఞచేత, శీఘ్రమ్=శీఘ్రముగా, నిర్యాత=బయలుదేరండి, ఇతి=అని, సైన్యాని=సైన్యములను గూర్చి, వదత=చెప్పండి.

తా. కోపముచేత మాటలు తడబడుచున్న ఆ రావణుడు నేత్రముతో కాల్చివేయుచున్నాడా అన్నట్లు చూచుచు, సమీపమునందున్న మహోదర మహాపార్శ్వ-విరూపాక్షులతో "వెంటనే బయలుదేరవలెను అని నా ఆజ్ఞగా సైన్యములతో చెప్పుడు" అని పలికెను. 4,5

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రాక్షసాస్తే భయార్దితాః,
చోదయామాసురవ్యగ్రాన్ రాక్షసాంస్తాన్నృపాజ్ఞయా. 6

ప్ర. అ. తే రాక్షసాః=ఆ రాక్షసులు, తస్య=వానియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, భయార్దితాః=భయపీడితులై, అవ్యగ్రాన్=తొందరపాటులేని, తాన్=ఆ, రాక్షసాన్=రాక్షసులను, నృపాజ్ఞయా=రాజాజ్ఞచేత, చోదయామాసుః=ప్రేరేపించిరి.

తా. ఆ రాక్షసులు రావణుని మాటలు విని భయపడుచు, రాజాజ్ఞానుసారము, సావధానచిత్తులైన ఆ రాక్షసులను ప్రేరేపించిరి. 6

మూ. తే తు సర్వే తథేత్యుక్త్వా రాక్షసా భీమదర్శనాః,
కృతస్వస్త్యయనాః సర్వే తే రణాభిముఖా యయుః. 7

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే=ఆ, భీమదర్శనాః=భయంకరమైన దర్శనము గల, రాక్షసాః=రాక్షసులు, తథేతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, కృత స్వస్త్యయనాః=చేయబడిన స్వస్త్యయనము కలవారై, తే=వారు, సర్వే=అందరూ, రణాభిముఖాః=యుద్ధాభిముఖులై, యయుః=వెళ్ళిరి.

తా. చూచుటకు భయంకరులుగా ఉండు ఆ రాక్షసులందరూ "అట్లే

వెళ్లెదము" అని పలికి స్వస్త్యయనము చేసికొని యుద్ధాభిముఖులై వెళ్ళిరి. 7

మూ. ప్రతిపూజ్య యథాన్యాయం రావణం తే మహారథాః,
తస్థుః ప్రాఞ్జలయః సర్వే భర్తుర్విజయకాఙ్క్షిణః. 8

ప్ర. అ. మహారథాఃమహారథులైన, సర్వేసమస్తమైన, తేఆ రాక్షసులు, యథాన్యాయమ్న్యాయానుసారముగా, రావణమ్రావణుని, ప్రతిపూజ్యపూజించి, ప్రాఞ్జలయఃకట్టబడిన దోసిళ్ళు కలవారై, భర్తుఃప్రభువుయొక్క, విజయకాఙ్క్షిణఃవిజయమును కోరుచున్నవారై, తస్థుఃనిలచిరి.

తా. మహారథులైన ఆ రాక్షసులందరూ న్యాయానుసారము రావణుని పూజించి, ప్రభువునకు విజయమును కోరుచు, దోసిళ్ళు కట్టి నిలచిరి. 8

మూ. తతోవాచ ప్రహస్యైతాన్ రావణః క్రోధమూర్ఛితః,
మహోదరమహాపార్శ్వౌ విరూపాక్షం చ రాక్షసమ్. 9

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, రావణఃరావణుడు, క్రోధమూర్ఛితఃకోపముతో నిండినవాడై, ప్రహస్యనవ్వి, ఏతాన్ఈ రాక్షసులను గూర్చి, మహోదరమహాపార్శ్వౌమహోదరమహాపార్శ్వులను గూర్చి, రాక్షసమ్రాక్షసుడైన, విరూపాక్షంచవిరూపాక్షుణ్ణి గూర్చి, ఉవాచపలికెను.

తా. పిమ్మట క్రోధముతో నిండిన రావణుడు నవ్వుచు ఆ రాక్షసులతోను, మహోదరమహాపార్శ్వవిరూపాక్షులతోను ఇట్లు పలికెను.

వెనుక మరణించిన మహోదరమహాపార్శ్వులు రావణుని సోదరులు. వీరిద్దరూ మంత్రులు అని వ్యాఖ్యాతలు. వ్రాసినారు. 9

మూ. అద్య బాణైర్ధనుర్ముక్తైర్యుగాన్తాదిత్యసంనిభైః,
రాఘవం లక్ష్మణం చైవ నేష్యామి యమసాదనమ్. 10

ప్ర. అ. అద్యనేడు, ధనుర్ముక్తైఃధనస్సునుండి విడువబడిన, యుగాన్తాదిత్యసంనిభైఃప్రళయ కాలసూర్యునితో సమానమైన, బాణైఃబాణములచేత, రాఘవమ్రాముణ్ణి, లక్ష్మణం చైవలక్ష్మణుణ్ణి, యమసాదనమ్యమలోకమును, నేష్యామిపంపెదను.

తా. నేడు ధనస్సునుండి విడచిన, ప్రళయకాలసూర్యునితో సమానములైన బాణాలతో రామలక్ష్మణులను యమలోకమునకు పంపెదను. 10

మూ. ఖరస్య కుమ్భకర్ణస్య ప్రహస్తేన్ద్రజితోస్తథా,
కరిష్యామి ప్రతీకారమద్య శత్రువధాదహమ్. 11

ప్ర. అ. అద్య=ఇప్పుడు, శత్రువధాత్=శత్రువులను చంపుటవలన, అహమ్=నేను, ఖరస్య=ఖరునకు, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునకు, తథా=మరియు, ప్రహస్తేన్ద్రజితోఃప్రహస్తునకు ఇంద్రజిత్తుకు, ప్రతీకారమ్=ప్రతిక్రియను, కరిష్యామి=చేయగలను.

తా. ఇప్పుడు శత్రువులను చంపి నేను ఖరుడు, కుంభకర్ణుడు, ప్రహస్తుడు, ఇంద్రజిత్తు చంపబడినందుకు ప్రతిక్రియ చేసెదను. 11

మూ. నైవాన్తరిక్షం న దిశో న చ ద్యౌర్నాపి సాగరాః,
ప్రకాశత్వం గమిష్యన్తి మద్బాణజలదావృతాః. 12

ప్ర. అ. మద్బాణజలదావృతాఃనా బాణము లనే మేఘములచేత కప్పబడిన, అన్తరిక్షమ్=ఆకాశము, ప్రకాశత్వమ్=స్పష్టత్వమును, న (గమిష్యతి)=పొందదు. దిశఃదిక్కులు, న=పొందవు, ద్యౌఃఆకాశముపైనున్న లోకము, న=పొందదు, సాగరాఃఅపి=సముద్రములు కూడ, న గమిష్యన్తి=పొందవు.

తా. నా బాణము లనే మేఘములు కప్పివేయుటచేత ఆకాశము కాని, దిక్కులు కాని, ద్యులోకము కాని, సాగరములు గాని స్పష్టముగా కనిపించవు. 12

మూ. అద్య వానరముఖ్యానాం తాని యూథాని భాగశః,
ధనుషా శరజాలేన వధిష్యామి పతత్రిణా. 13

ప్ర. అ. అద్య=ఇప్పుడు, ధనుషా=ధనస్సుచేతను, పతత్త్రిణా=రెక్కలు గల, శరజాలేన=బాణసముదాయముచేతను, వానరముఖ్యానామ్=వానరులలో ప్రధానులైన వారియొక్క, యూథాని=గుంపులను, భాగశఃవేరువేరుగా, వధిష్యామి=చంపగలను.

తా. ఇప్పుడు ధనస్సుచేత, రెక్కలు గల బాణములచేత వేరువేరుగా ఉన్న వానరనాయకుల గుంపులను చంపివేసెదను. 13

మూ. అద్య వానరసైన్యాని రథేన పవనౌజసా,
ధనుఃసముద్రాదుద్భూతైర్మథిష్యామి శరోర్మిభిః. 14

ప్ర. అ. పవనౌజసా=వాయువువంటి తేజస్సు గల (వేగము గల), రథేన=రథముచేత, ధనుఃసముద్రాత్=ధనస్సు అనే సముద్రమునుండి, ఉద్భూతైఃపుట్టిన, శరోర్మిభిఃబాణము లనే తరంగములచేత, వానరసైన్యాని=వానరసైన్యములను, మథిష్యామి=మథించెదను.

తా. వాయువేగము గల రథము నెక్కి, ధనస్సు అనే సముద్రమునుండి పుట్టిన బాణతరంగాలచేత ఈనాడు వానరసైన్యములను నశింపచేసెదను. 14

మూ. వ్యాకోశపద్మవక్త్రాణి పద్మకేసరవర్చసామ్,
అద్య యూథతటాకాని గజవత్ప్రమథామ్యహమ్. 15

ప్ర. అ. అద్య=నేడు, వ్యాకోశపద్మవక్త్రాణి=వికసించిన పద్మముల వంటి ముఖములు గల, పద్మకేసరవర్చసామ్=పద్మకేసరములవంటి కాంతి గల వానరులయొక్క, యూథతటాకాని=గుంపు లనే చెరువులను, అహమ్=నేను, గజవత్=ఏనుగు వలె, ప్రమథామి=మథించివేసెదను.

తా. ఇప్పుడు పద్మముల కింజల్కముల వంటి కాంతి గల వానరులయొక్క వికసించిన పద్మముల వంటి ముఖములు గల, గుంపు లనే చెరువులను నేను ఏనుగువలె కలిచివేసెదను. 15

మూ. పశరైరద్య వదనైః సంఖ్యే వానరయూథపాః,
మణ్డయిష్యన్తి వసుధాం సనాలైరివ పఙ్కజైః. 16

ప్ర. అ. అద్య=నేడు, సంఖ్యే=యుద్ధమునందు, వానరయూథపాః=వానరనాయకులు, పశరైః=బాణములతో కూడిన, వదనైః=ముఖములచేత, సనాలైః=కాడలతో కూడిన, పఙ్కజైరివ=పద్మముల చేతవలె, వసుధామ్=భూమిని, మణ్డయిష్యన్తి=అలంకరించగలరు.

తా. నేడు యుద్ధములో వానరసేనానాయకులు బాణములతో కూడిన ముఖాలను, కాడలతో ఉన్న పద్మాలను వలె పరచి భూమిని అలంకరించగలరు.

మూ. అద్య యూథప్రచణ్డానాం హరీణాం ద్రుమయోధినామ్,
ముక్తేనైకేషుణా యుద్ధే భేత్స్యామి చ శతం శతమ్. 17

ప్ర. అ. అద్య=నేడు, యుద్ధే=యుద్ధమునందు, ముక్తేన=విడవబడిన, ఏకేషుణా=ఒక బాణముచేత, యూథప్రచణ్డానామ్=గుంపులతో చాల తీవ్రముగా ఉన్న, ద్రుమయోధినామ్=వృక్షములతో యుద్ధము చేయు, హరీణామ్=వానరులయొక్క, శతం శతమ్=వందేసిమందిని, భేత్స్యామి=భేదించెదను.

తా. నేడు యుద్ధమునందు ఒక్కొక్క బాణముతో, గుంపులతో తీవ్రముగా ఉన్న, వృక్షాలతో యుద్ధము చేయు వానరులను వందేసి మందివి బ్రద్దలుకొట్టెదను. 17

మూ. హతో భ్రాతా చ యేషాం వై యేషాం చ తవయో హతః,
వధేనాద్య రిపోస్తేషాం కరోమ్యశ్రుప్రమార్జనమ్. 18

ప్ర. అ. అద్య=నేడు, రిపోః=శత్రువుయొక్క, వధేన=వధచేత, యేషాం=ఎవరియొక్క, భ్రాతా=సోదరుడు, హతః=చంపబడినాడో, యేషామ్=ఎవరియొక్క,

తనయః=కుమారుడు, హతః=చంపబడినాడో, తేషామ్=వాళ్లయొక్క, అశ్రుప్రమార్జనమ్=కన్నీళ్లు తుడుచుటను, కరోమి=చేసెదను.

తా. నేడు శత్రువును చంపి, సోదరులను కుమారులను కోల్పోయిన రాక్షసుల కన్నీళ్లు తుడిచెదను. 18

మూ. అద్య మద్బాణనిర్భిన్నైః ప్రస్తీర్ణైర్గతచేతనైః,
కరోమి వానరైర్యుద్ధే యత్నావేక్ష్యతలాం మహీమ్. 19

ప్ర. అ. అద్య=నేడు, యుద్ధే=యుద్ధమునందు, మద్బాణనిర్భిన్నైః=నా బాణములచేత బ్రద్దలుకొట్టబడిన, గతచేతనైః=పోయిన ప్రాణములు గల, ప్రస్తీర్ణైః=పరచబడిన, వానరైః=వానరులతో, మహీమ్=భూమిని, యత్నావేక్ష్యతలామ్=ప్రయత్నముచేత చూడదగిన పైభాగము గలదానినిగా, కరోమి=చేయుచున్నాను.

తా. నేడు యుద్ధములో వానరులను నా బాణములచేత చీల్చివేసి, చంపి, వారి దేహములను పరచుటచేత భూమి పై భాగము కనబడకుండ చేసెదను. 19

మూ. అద్య కాకాశ్చ గృధ్రాశ్చ యే చ మాంసాశినోఽపరే,
సర్వాంస్తాంస్తర్పయిష్యామి శత్రుమాంసైః శరాహతైః. 20

ప్ర. అ. అద్య=నేడు, కాకాశ్చ=కాకులు, గృధ్రాశ్చ=గ్రద్దలూ, మాంసాశినః=మాంసమును తిను, యే=ఏ, అపరే=ఇతరప్రాణులు, గలవో, తాన్=వాటిని, సర్వాన్=అన్నింటినీ, శరాహతైః=బాణములచేత చంపబడిన, శత్రుమాంసైః=శత్రువుల మాంసములచేత, తర్పయిష్యామి=తృప్తిపొందించెదను.

తా. నా బాణములచేత చంపబడిన శత్రువుల మాంసములచేత ఈనాడు కాకులకు, గ్రద్దలకు, మాంసమును తిను ఇతర జంతువులకు తృప్తి కలిగించెదను.

మూ. కల్ప్యతాం మే రథః శీఘ్రం క్షిప్రమానీయతాం ధనుః,
అనుప్రయాన్తు మాం యుద్ధే యేఽత్ర శిష్టా నిశాచరాః. 21

ప్ర. అ. మే=నాయొక్క, రథః=రథము, శీఘ్రమ్=శీఘ్రముగా, కల్ప్యతామ్=ఏర్పరుపబడుగాక. ధనుః=ధనస్సు, క్షిప్రమ్=శీఘ్రముగా, ఆనీయతామ్=తీసుకొనిరాబడుగాక. అత్ర=ఇక్కడ, శిష్టాః=మిగిలిన, యే=ఏ, నిశాచరాః=రాక్షసులు గలరో వారు, యుద్ధే=యుద్ధమున, మామ్=నన్ను,అనుప్రయాన్తు=అనుసరించి వెళ్లెదరు గాక.

తా. శీఘ్రముగా నా రథము ఏర్పాటు చేయుడు. వెంటవే నా ధనస్సు తీసికొని రండు. మిగిలిన రాక్షసు లందరూ నాతో యుద్ధానికి బయలుదేరుడు.

మూ. తస్య తద్వచనం శ్రుత్వా మహాపార్శ్వోఽబ్రవీద్వచః,
బలాధ్యక్షాన్ స్థితాంస్తత్ర బలం సంత్వర్యతామితి. 22

ప్ర. అ. తస్య=రావణునియొక్క, తత్ వచనమ్=ఆ వాక్యమును, శ్రుత్వా=విని, మహాపార్శ్వః=మహాపార్శ్వుడు, తత్ర=అక్కడ, స్థితాన్=ఉన్న, బలాధ్యక్షాన్=సేనాధ్యక్షులను గూర్చి, బలమ్=సేన, సంత్వర్యతామ్ ఇతి=తొందర చేయబడుగాక అని, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రావణుని మాటలు విని మహాపార్శ్వుడు అక్కడ ఉన్న సేనా నాయకులతో- "సైన్యమును శీఘ్రముగా సిద్ధముచేయుడు" అని పలికెను. 22

మూ. బలాధ్యక్షాస్తు సంరబ్ధా రాక్షసాంస్తాన్ గృహే గృహే,
చోదయన్తః పరియయుర్లఙ్కాం లఘుపరాక్రమాః. 23

ప్ర. అ. లఘుపరాక్రమాః=శీఘ్రమైన పరాక్రమము గల, బలాధ్యక్షాస్తు=సేనా నాయకులైతే, సంరబ్ధాః=తొందరపడుచున్నవారై, గృహే గృహే=ప్రతిగృహమునందు, తాన్=ఆ, రాక్షసాన్=రాక్షసులను, చోదయన్తః=ప్రేరేపించుచు, లఙ్కామ్=లంకను, పరియయుః=చుట్టి వెళ్లిరి (సంచరించిరి ).

తా. శీఘ్రపరాక్రమవంతులైన సేనానాయకులు తొందరపడుచు, ప్రతి ఇంటికీ వెళ్లి రాక్షసులను యుద్ధానికి ప్రేరేపించుచు లంకాపట్టణ మంతా తిరిగిరి.

మూ. తతో ముహూర్తాన్నిష్పేతూ రాక్షసా భీమదర్శనాః,
నదన్తో భీమవదనా నానాప్రహరణైర్భృజైః. 24
అసిభిః పట్టిశైః శూలైర్గదాభిర్ముసలైర్హలైః,
శక్తిభిస్తీక్ష్ణధారాభిర్మహద్భిః కూటముద్గరైః. 25
యష్టిభిర్వివిధైశ్చక్రైర్నిశితైశ్చ పరశ్వధైః,
భిన్దిపాలైః శతఘ్నీభిరన్యైశ్చాపి వరాయుధైః. 26

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భీమదర్శనాః=భయంకరమైన దర్శనము గల, భీమవదనాః=భయంకరమైన ముఖములు గల, రాక్షసాః=రాక్షసులు, నదన్తః=ధ్వనిచేయుచు, అసిభిః=ఖడ్గములతోను, పట్టిశైః=పట్టిశములతోను, శూలైః=శూలములతోను, గదాభిః=గదలతోను, ముసలైః=ముసలములతోను, హలైః=నాగళ్లతోను, తీక్ష్ణధారాభిః=వాడియైన అంచులు గల, శక్తిభిః=శక్తులతోను, మహద్భిః=పెద్దవైన, కూటముద్గరైః=కూటములతోను, ముద్గరములతోను, యష్టిభిః=కట్టలతోను, వివిధైః=అనేకవిధములైన, చక్రైః=చక్రములతోను, నిశితైః=వాడియైన, పరశ్వధైః=గండ్రగొడ్డళ్లతోను, భిన్దిపాలైః=భిందిపాలములతోను, శతఘ్నీభిః=శతఘ్నులతోను,

అన్యైఃశ=ఇతరములైన, వరాయుధైఃశ్రేష్ఠములైన ఆయుధములతోను, నానాప్రహరణైఃశ=అనేక విధములైన ఆయుధములతోను కూడిన, భుజైఃశ=భుజములతో, ముహూర్తాత్ =ముహూర్తకాలములో, నిష్పేతుఃశ=బయలుదేరిరి.

తా. పిమ్మట చూచుటకు భయంకరులుగా ఉన్న, భయంకరములైన ముఖములు గల రాక్షసులు, గర్జించుచు, కత్తులు, పట్టిశములు, శూలములు, గదలు, ముసలములు, నాగళ్లు, వాడియైన అంచులు గల శక్తులు, పెద్ద కూటములు, ముద్గరములు, కట్టలు, అనేక విధములైన చక్రములు, వాడియైన గండ్రగొడ్డళ్ళు, భిందిపాలములు, శతఘ్నులు, మొదలైన అనేక విధములైన శ్రేష్ఠములైన ఆయుధములు హస్తములతో ధరించి ముహూర్తకాలములో బయలుదేరిరి. 24-26

మూ. అథానయద్ బలాధ్యక్షః సత్వరో రావణాజ్ఞయా,
ఆరురోహ తదా భీమో దీప్యమానం స్వతేజసా,
ద్రుతం సూతసమాయుక్తం యుక్తాష్టతురగం రథమ్. 27

ప్ర. అ. అథ=అటుపిమ్మట, బలాధ్యక్షఃశ=సేనానాయకుడు, రావణాజ్ఞయాశ=రావణుని ఆజ్ఞచేత, సత్వరఃశ=తొందరతో కూడినవాడై, ద్రుతమ్=శీఘ్రముగా నడుచునది, సూతసమాయుక్తమ్=సారథితో కూడినది, యుక్తాష్టతురగమ్=కట్టబడిన ఎనిమిది గుఱ్ఱములు గలది అయిన, రథమ్=రథమును, ఆనయత్=తీసికొనివచ్చెను. తదా=అప్పుడు, భీమఃశ=భయంకరుడైన రావణుడు, స్వతేజసాశ=తన తేజస్సు చేత, దీప్యమానమ్=ప్రకాశించుచున్న ఆ రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. పిమ్మట సేనానాయకుడు తొందరపడుచు రావణాజ్ఞ ప్రకారము సారథితో కూడిన ఎనిమిది గుఱ్ఱములు కట్టిన, శీఘ్రముగా నడచు రథమును తెచ్చెను. అప్పుడు భయంకరుడైన రావణుడు తన తేజస్సుతో ప్రకాశించుచున్న ఆ రథమును ఎక్కెను. 27

మూ. తతః ప్రయాతః సహసా రాక్షసైర్బహుభిర్వృతః, 28
రావణః సత్త్వగామ్భీర్యాద్దారయన్నివ మేదినీమ్.

ప్ర. అ. తతఃశ=అటుపిమ్మట, రావణఃశ=రావణుడు, బహుభిఃశ=అనేకులైన, రాక్షసైఃశ=రాక్షసులతో, వృతఃశ=కూడినవాడై, సత్త్వగామ్భీర్యాత్=బలాధిక్యమువలన, మేదినీమ్=భూమిని, దారయన్నివ=చీల్చుచున్నవాడు వలె, సహసాశ=శీఘ్రముగా, ప్రయాతఃశ=బయలుదేరినాడు.

తా. పిమ్మట రావణుడు చాలమంది రాక్షసులతో కూడి బలాధిక్యముచేత భూమిని చీల్చివేయుచున్నాడా అన్నట్లు వెంటనే బయలుదేరెను. 28

మూ. తతశ్చాసీన్మహానాదస్తూర్యాణాం చ తతస్తతః, 29
మృదఙ్గైః పటహైః శఙ్ఖైః కలహైః సహ రక్షసామ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మృదఙ్గైఃమృదంగములతోను, పటహైఃపటహములతోను, శఙ్ఖైఃశంఖములతోను, రక్షసామ్=రాక్షసులయొక్క, కలహైఃసహ=కలహములతోను కూడ, తతస్తతఃఅక్కడక్కడినుండి,తూర్యాణామ్=తూర్యములయొక్క, మహాన్=గొప్ప, నాదఃధ్వని, ఆసీత్=ఆయెను.

తా. పిమ్మట మృదంగ-పటహ-శంఖధ్వనులతోను, రాక్షసుల కల కలములతోను కలిసిన గొప్ప వాద్యధ్వని ఆ యా ప్రాంతములనుండి బయలుదేరెను. 29

మూ. ఆగతో రక్షసాం రాజా ఛత్రచామరసంయుతః, 30
సీతాపహారీ దుర్వృత్తో బ్రహ్మఘ్నో దేవకణ్టకః.
యోద్ధుం రఘువరేణేతి శుశ్రువే కలహధ్వనిః. 31

ప్ర. అ. ఛత్రచామరసంయుతఃఛత్రచామరములతో కూడినవాడు, సీతాపహారీసీతను అపహరించినవాడు, దుర్వృత్తఃచెడ్డనడవడిక కలవాడు, బ్రహ్మఘ్నఃబ్రాహ్మణులను చంపినవాడు, దేవకణ్టకఃదేవతలకు శత్రువు అయిన, రాక్షసానాం రాజారాక్షసరాజు, రఘువరేణరామునితో, యోద్ధుమ్యుద్ధముచేయుటకు, ఆగతఃవచ్చివాడు, ఇతిఅని, కలహధ్వనిఃకోలాహలధ్వని, శుశ్రువేవినబడెను.

తా. సీతను అపహరించినవాడు, చెడ్డ చరిత్ర కలవాడు, బ్రాహ్మణులను చంపినవాడు, దేవతల శత్రువూ అయిన రావణుడు, ఛత్రచామరములు ధరించి రామునితో యుద్ధముచేయుటకు వచ్చినాడు అని కోలాహలధ్వని వినబడెను.

మూ. తేన నాదేన మహతా పృథివీ సమకమ్పత,
తం శబ్దం సహసా శ్రుత్వా వానరా దుద్రువుర్భయాత్. 32

ప్ర. అ. మహతాగొప్పదైన, తేన నాదేనఆ ధ్వనిచేత, పృథివీభూమి, సమకమ్పతకంపించెను. వానరాఃవానరులు, తం శబ్దమ్ఆ శబ్దమును, సహసాహటాత్తుగా, శ్రుత్వావిని, భయాత్భయమువలన, దుద్రువుఃపారిపోయిరి.

తా. ఆ పెద్ద ధ్వనికి భూమి కదిలిపోయెను. వానరులు హటాత్తుగా ఆ శబ్దము వినగానే భయపడి పారిపోయిరి. 32

మూ. రావణస్తు మహాబాహుః సచివైః పరివారితః,
ఆజగామ మహాతేజా జయాయ విజయం ప్రతి. 33

ప్ర. అ. మహాబాహుః=గొప్ప బాహువులు గల, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, రావణస్తు=రావణుడైతే, సచివైఃమంత్రులతో, పరివారితఃకూడినవాడై, విజయం ప్రతి=విజయమును గూర్చి, జయాయ=జయమునకు (యుద్ధరంగమునకు), ఆజగామ=వచ్చెను.

తా. గొప్ప బాహువులు గల, మహాతేజఃశాలియైన రావణుడు, మంత్రులతో కూడినవాడై విజయమును ఉద్దేశించి, జయమునకు (జయస్థానమైన యుద్ధమునకు) వచ్చెను. 33

మూ. రావణేనాభ్యనుజ్ఞాతౌ మహాపార్శ్వమహోదరౌ,
విరూపాక్షశ్చ దుర్ధర్షో రథానారురుహుస్తదా. 34

ప్ర. అ. రావణేన=రావణునిచేత, అభ్యనుజ్ఞాతౌ=అనుజ్ఞ ఇవ్వబడిన, మహాపార్శ్వమహోదరౌ=మహాపార్శ్వమహోదరులు, దుర్ధర్షఃఎదిరింప శక్యముకాని, విరూపాక్షశ్చ=విరూపాక్షుడు, తదా=అప్పుడు, రథాన్=రథములను, ఆరురుహుఃఎక్కిరి.

తా. అప్పుడు రావణుని అనుజ్ఞచేత మహాపార్శ్వమహోదరులు, ఎదిరింప శక్యముకాని విరూపాక్షుడు రథములను ఎక్కిరి. 34

మూ. తే తు హృష్టా వినర్దన్తో భిన్దన్త ఇవ మేదినీమ్,
నాదం ఘోరం విముఞ్చన్తో నిర్యయుర్జయకాఙ్క్షిణః. 35

ప్ర. అ. తేఆ రాక్షసులు, హృష్టాఃసంతోషించినవారై, వినర్దన్తఃఅరచుచున్నవారై, మేదినీమ్=భూమిని, భిన్దన్తఃఇవ=బ్రద్దలుకొట్టుచున్నవారి వలె, ఘోరమ్=భయంకరమైన, నాదమ్=ధ్వనిని, విముఞ్చన్తఃవిడుచుచు, జయకాఙ్క్షిణఃజయమును కోరుచున్నవారై, నిర్యయుఃబయలుదేరిరి.

తా. ఆ రాక్షసులు ఉత్సాహముతో ధ్వని చేయుచు, భూమిని బ్రద్దలుకొట్టుచున్నారా అన్నట్లు భయంకరముగా అరచుచు, జయాభిలాషతో బయలుదేరిరి. 35

మూ. తతో యుద్ధాయ తేజస్వీ రక్షోగణబలైర్వృతః,
నిర్యయావుద్యతధనుః కాలాన్తకయమోపమః. 36

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, తేజస్వీతేజఃశాలి, రక్షోగణబలైఃరాక్షసగణముల సైన్యములతో కూడినవాడు, కాలాన్తకయమోపమఃప్రలయకాలమునందు జగత్తును నశింప చేయు యమునితో సమానుడు అయిన రావణుడు, ఉద్యతధనుఃఎత్తబడిన ధనస్సు కలవాడై, యుద్ధాయయుద్ధముకొరకు, నిర్యయౌబయలుదేరెను.

తా. అప్పుడు తేజఃశాలి ప్రలయకాలమునందలి యమునితో సమానుడు అయిన రావణుడు రాక్షస సైన్యములతో కూడి, ధనస్సును సిద్ధముగా ఉంచుకొని బయలుదేరెను. 36

మూ. తతః ప్రజవితాశ్వేన రథేన స మహారథః,
ద్వారేణ నిర్యయౌ తేన యత్ర తౌ రామలక్ష్మణౌ. 37

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహారథః=మహారథుడైన, సః=ఆ రావణుడు, ప్రజవితాశ్వేన=వేగము కలవిగా చేయబడిన గుఱ్ఱములు గల, రథేన=రథముచేత, తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, యత్ర=ఎక్కడ ఉన్నారో, తేన=ఆ, ద్వారేణ=ద్వారముచేత, నిర్యయౌ=బయల్వెడలెను.

తా. పిమ్మట మహారథుడైన ఆ రావణుడు రథమునెక్కి తొందరగా గుఱ్ఱములు తోలించి, రామలక్ష్మణు ఉన్న ద్వారమునుండి బయలుదేరెను. 37

మూ. తతో నష్టప్రభః సూర్యో దిశశ్చ తిమిరావృతాః,
ద్విజాశ్చ నేదుర్ఘోరాశ్చ సంచచాల చ మేదినీ. 38

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సూర్యః=సూర్యుడు, నష్టప్రభః=నష్టమైన కాంతి కలవాడైనాడు. దిశశ్చ=దిక్కులు కూడ, తిమిరావృతాః=చీకటిచేత కప్పబడినవి, ఘోరాః=భయంకరములైన, ద్విజాశ్చ=పక్షులు, నేదుః=అరచినవి, మేదినీ చ=భూమి కూడ, సంచచాల=చలించెను.

తా. అప్పుడు సూర్యుని కాంతి తగ్గెను. దిక్కులు చీకటిచేత ఆవరించబడెను. భయంకరములైన పక్షులు అరచెను. భూమి అదిరెను. 38

మూ. వవర్ష రుధిరం దేవశ్చస్ఖలుశ్చ తురంగమాః,
ధ్వజాగ్రే న్యపతద్గృధ్రో వినేదుశ్చాశివాః శివాః. 39

ప్ర. అ. దేవః=పర్జన్యుడు (మేఘము), రుధిరమ్=రక్తమును, వవర్ష=వర్షించెను. తురంగమాః=గుఱ్ఱములు, చస్ఖలుశ్చ=తొట్రుబడినవి. ధ్వజాగ్రే=ధ్వజము చివర, గృధ్రః=గ్రద్ద, న్యపతత్=వాలెను, అశివాః=అమంగళకరమైన, శివాశ్చ=నక్కలు కూడ, వినేదుః=అరచినవి.

తా. మేఘము రక్తమును కురిసెను. గుఱ్ఱములు తొట్రుపడినవి. ధ్వజము చివర గ్రద్ద వ్రాలెను. అమంగళకరములైన నక్కలు కూసినవి. 39

మూ. నయనం చాస్ఫురద్వామం వామో బాహురకమ్పత,
వివర్ణవదనశ్చాసీ త్కించిదభ్రశ్యత స్వనః. 40

ప్ర. అ. వామమ్=ఎడమదైన, నయనం చ=నేత్రము, అస్ఫురత్=అదిరెను.

వామః=ఎడమదైన, బాహుః=బాహువు, అకమ్పత=కదలెను, వివర్ణవదనః చ=రంగు మారిన ముఖము కలవాడుగా కూడ, ఆసీత్=ఆయెను, కించిత్=కొంచెము, స్వనః=ధ్వని, అభ్రశ్యత=తగ్గిపోయెను.

తా. ఆతని ఎడమ కన్ను అదిరెను. ఎడమ చెయ్యి కదలెను. ముఖము పాలిపోయెను. కంఠస్వరము కొంచెము తగ్గెను. 40

మూ. తతో నిష్పతతో యుద్ధే దశగ్రీవస్య రక్షసః,
రణే నిధనశంసీని రూపాణ్యేతాని జజ్ఞిరే. 41

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రక్షసః=రాక్షసుడైన, దశగ్రీవస్య=రావణుడు, యుద్ధే=యుద్ధమునందు, నిష్పతతః=బయలుదేరి వచ్చుచుండగా, రణే=యుద్ధమునందు,నిధనశంసీని=మరణమును సూచించు, ఏతాని=ఈ, రూపాణి=రూపములు, జజ్ఞిరే=పుట్టినవి.

తా. రావణుడు యుద్ధానికై బయలుదేరి వెళ్ళుచున్న సమయమునందు ఆతనికి యుద్ధమునందు వినాశమును సూచించు ఈ శకునములు కనబడెను.

మూ. అన్తరిక్షాత్పపాతోల్కా నిర్ఘాతసమనిఃస్వనా,
వినేదురశివా గృధ్రా వాయసైరభిమిశ్రితాః. 42

ప్ర. అ. అన్తరిక్షాత్=ఆకాశమునుండి, నిర్ఘాతసమనిఃస్వనా=పిడుగుతో సమానమైన ధ్వని గల, ఉల్కా=ఉల్క, పపాత=పడెను. వాయసైః=కాకులతో, అభిమిశ్రితాః=కలిసిన, అశివాః=అమంగళకరమైన, గృధ్రాః=గ్రద్దలు, వినేదుః=ధ్వని చేసినవి.

తా. ఆకాశమునుండి పిడుగు వంటి ధ్వని గల ఉల్క పడెను. అమంగళకరములైన గ్రద్దలు కాకులతో కలిసి అరచినవి. 42

మూ. ఏతానచిన్తయన్ ఘోరానుత్పాతాన్ సమవస్థితాన్,
నిర్యయౌ రావణో మోహాద్వధార్థం కాలచోదితః. 43

ప్ర. అ. రావణః=రావణుడు, కాలచోదితః=కాలముచేత ప్రేరేపింపబడినవాడై, ఘోరాన్=భయంకరములైన, సమవస్థితాన్=వచ్చిన, ఏతాన్=ఆ, ఉత్పాతాన్=దుఃశకునములను, అచిన్తయన్=లెక్కచేయనివాడై, మోహాత్=అజ్ఞానమువలన, వధార్థమ్=వధకొరకు, నిర్యయౌ=బయలుదేరెను.

తా. రావణుడు కనబడుచున్న ఆ అపశకునములను మోహముచేత లెక్కచేయక, కాలముచేత ప్రేరితుడై చావుకొరకే బయలుదేరి వెళ్లెను. 43

మూ. తేషాం తు రథఘోషేణ రాక్షసానాం మహాత్మనామ్,
వానరాణామపి చమూర్యుద్ధాయైవాభ్యవర్తత. 44

ప్ర. అ. మహాత్మనామ్=మహాత్ములైన, తేషాం రాక్షసానామ్=ఆ రాక్షసులయొక్క, రథఘోషేణ=రథధ్వనిచేత, వానరాణామ్=వానరులయొక్క, చమూఃఅపి=సేన కూడ, యుద్ధాయైవ=యుద్ధముకొరకు, అభ్యవర్తత=సిద్ధమాయెను.

తా. మహాత్ములైన ఆ రాక్షసుల రథధ్వని వినగానే ఆ సేన కూడ యుద్ధానికే సంనద్ధమాయెను. 44

మూ. తేషాం తు తుములం యుద్ధం బభూవ కపిరక్షసామ్,
అన్యోన్యమాహ్వయానానాం క్రుద్ధానాం జయమిచ్ఛతామ్. 45

ప్ర. అ. అన్యోన్యమ్=పరస్పరము, ఆహ్వయానానామ్=పిలుచుచున్న, క్రుద్ధానామ్=కోపించిన, జయమ్=జయమును, ఇచ్ఛతామ్=కోరుచున్న, తేషామ్=ఆ, కపిరక్షసామ్=వానరులకు రాక్షసులకు, తుములమ్=వ్యాకులమైన, యుద్ధమ్=యుద్ధము, బభూవ=ఆయెను.

తా. కోపముతో ఒకరి నొకరు పిలుచుకొనుచున్న, జయాభిలాషులైన ఆ వానరరాక్షసుల మధ్య తుములమైన యుద్ధము జరిగెను. 45

మూ. తతః క్రుద్ధో దశగ్రీవః శరైః కాఞ్చనభూషణైః,
వానరాణామనీకేషు చకార కదనం మహత్. 46

ప్ర. అ. తతః=అటుపిమ్మట, క్రుద్ధః=కోపించిన, దశగ్రీవః=రావణుడు, కాఞ్చనభూషణైః=బంగారు అలంకారములుగల, శరైః=బాణములచేత, వానరాణామ్=వానరులయొక్క, అనీకేషు=సేనలయందు, మహత్=గొప్ప, కదనమ్=యుద్ధమును (సంహారమును), చకార=చేసెను.

తా. పిమ్మట కోపించిన రావణుడు బంగారు అలంకారములు గల బాణాలను ప్రయోగించి, వానరసైన్యముల అత్యధికమైన హింస చేసెను. 46

మూ. నికృత్తశిరసః కేచిద్రావణేన వలీముఖాః,
కేచిద్విచ్ఛిన్నహృదయాః కేచిచ్ఛ్రోత్రవివర్జితాః. 47

ప్ర. అ. కేచిత్=కొందరు, వలీముఖాః=వానరులు, రావణేన=రావణునిచేత, నికృత్తశిరసః=ఛేదించబడిన శిరస్సులు కలవారు. కేచిత్=కొందరు, విభిన్నహృదయాః=భేదింపబడిన హృదయములు గలవారు. కేచిత్=కొందరు, శ్రోత్రవివర్జితాః=చెవులతో శూన్యులు.

తా. రావణుడు బాణములచేత కొందరి శిరస్సులు ఛేదించెను. కొందరి

హృదయములు బ్రద్దలుకొట్టెను. కొందరి చెవులు తెగగొట్టెను. 47

మూ. నిరుచ్ఛ్వాసా హతాః కేచిత్కేచిత్పార్శ్వేషు దారితాః,
కేచిద్విభిన్నశిరసః కేచిచ్చక్షుర్వినాకృతాః. 48

ప్ర. అ. కేచిత్=కొందరు, నిరుచ్ఛ్వాసాఃఉచ్ఛ్వాసము లేనివారుగా, హతాఃచంపబడిరి. కేచిత్=కొందరు, పార్శ్వేషు=పార్శ్వములయందు, దారితాఃచీల్చబడిరి. కేచిత్=కొందరు, విభిన్నశిరసఃబ్రద్దలుకొట్టబడిన శిరస్సులు గలవారు, కేచిత్=కొందరు, చక్షుర్వినాకృతాఃనేత్రములు లేకుండా, కృతాఃచేయబడినారు.

తా. ఆ రావణుడు కొందరు వానరులను ఉచ్ఛ్వాసము లేకుండా చంపివేసెను. కొందరిని పార్శ్వములయందు చీల్చివేసెను. కొందరి శిరస్సులు బ్రద్దలు కొట్టెను. కొందరిని నేత్రహీనులను చేసెను. 48

మూ. దశాననః క్రోధవివృత్తనేత్రో యతోయతో ఽభ్యేతి రథేన సంఖ్యే,
తతస్తతస్తస్య శరప్రవేగం సోఢుం న శేకుర్హరియూథపాస్తే. 49

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే పఞ్చనవతితమః సర్గఃః.

ప్ర. అ. దశాననఃరావణుడు, క్రోధవివృత్తనేత్రఃక్రోధముచేత తిరుగుచున్న నేత్రములు కలవాడై, సంఖ్యే=యుద్ధమునందు, యతఃయతఃఏ యే వైపునకు, అభ్యేతి=వచ్చుచుండునో, తతస్తతఃఆ యా వైపులందు, తే=ఆ, హరియూథపాఃవానరసేనా నాయకులు, శరప్రవేగమ్=బాణవేగమును, సోఢుమ్=సహించుటకు, న శేకుఃసమర్థులు కాలేదు.

తా. రావణుడు క్రోధముచేత తిరిగిపోవుచున్న నేత్రములతో యుద్ధములో రథముమీద ఏ యే వైపులకు వెళ్ళెనో ఆ యా వైపులందున్న వానరసేనా నాయకులు వాని ముందు నిలువజాలక పోయిరి. 49

" బాలానందిని " అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో తొంబదియైదవ సర్గ సమాప్తము.

# అథ షణ్ణవతితమః సర్గః

*[సుగ్రీవుడు రాక్షససేనను సంహరించి విరూపాక్షుణ్ణి వధించుట.]*

మూ. తథా తైః కృత్తగాత్రైస్తు దశగ్రీవేణ మార్గణైః,
బభూవ వసుధా తత్ర ప్రకీర్ణా హరిభిస్తదా. 1

ప్ర. అ. దశగ్రీవేణ=రావణునిచేత, తథా=ఆ విధముగా, మార్గణైః=బాణములచేత, తదా=అప్పుడు, కృత్తగాత్రైః=ఛేదించబడిన అవయవములు గల, తైః=ఆ, హరిభిః=వానరులచేత, తత్ర=అక్కడ, వసుధా=భూమి, ప్రకీర్ణా=వ్యాప్తము, బభూవ=ఆయెను.

తా. రావణుడు ఆ విధముగా బాణములచేత అప్పుడు అవయవములు ఛేదించిన ఆ వానరులచేత అక్కడ భూమి కప్పివేయబడెను. 1

మూ. రావణస్యాప్రసహ్యం తం శరసంపాతమేకతః,
న శేకుః సహితుం దీప్తం పతఙ్గా జ్వలనం యథా. 2

ప్ర. అ. ఏకతః=ఒక్క, రావణస్య=రావణునియొక్క, అప్రసహ్యమ్=సహింప శక్యముకాని, తమ్=ఆ, శరసంపాతమ్=బాణపాతమును, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, జ్వలనమ్=అగ్నిని, పతఙ్గాః యథా=మిడతలు వలె, (ఆ వానరులు), సహితుమ్=సహించుటకు, న శేకుః=సమర్థులు కాలేదు.

తా. ఆ వానరులు ఒక రావణునినుండి వచ్చుచున్న సహింప శక్యము కాని ఆ బాణపాతమును, అగ్నిని మిడతలు వలె, సహింపజాలకపోయిరి. 2

మూ. తేఽర్దితా నిశితైర్బాణైః క్రోశన్తో విప్రదుద్రువుః,
పావకార్చిఃసమావిష్టా దహ్యమానా యథా గజాః. 3

ప్ర. అ. నిశితైః=వాడియైన, బాణైః=బాణములచేత, అర్దితాః=పీడింపబడిన, తే=ఆ వానరులు, పావకార్చిఃసమావిష్టాః=అగ్నిజ్వాలలచేత చుట్టుముట్టబడిన, దహ్యమానాః=కాల్చివేయబడుచున్న, గజాః యథా=ఏనుగులు వలె, క్రోశన్తః=అరచుచు, విప్రదుద్రువుః=పారిపోయిరి.

తా. వాడియైన బాణాలచేత పీడింపబడుచున్న ఆ వానరులు, అగ్నిజ్వాలలచే చుట్టుముట్టి దహింపబడుచున్న ఏనుగులు వలె అరచుచు పారిపోయిరి.

మూ. ప్లవంగానామనీకాని మహాభ్రాణీవ మారుతః,
సంయయౌ సమరే తస్మిన్ విధమన్ రావణః శరైః. 4

ప్ర. అ. తస్మిన్=ఆ, సమరే=యుద్ధమునందు, రావణః=రావణుడు, శరైః=బాణములచేత, మహాభ్రాణి=మహామేఘములను, మారుతః ఇవ=వాయువు వలె, ప్లవంగమానామ్=వానరులయొక్క, అనీకాని=సైన్యములను, విధమన్=ఎగుర గొట్టుచు, సంయయౌ=వెళ్లెను.

తా. ఆ యుద్ధమునందు రావణుడు బాణములచేత వానరుల సైన్యములను వాయువు మహామేఘములను వలె ఎగురగొట్టుచు వెళ్లెను. 4

మూ. కదనం తరసా కృత్వా రాక్షసేన్ద్రో వనౌకసామ్,
ఆసపాద తతో యుద్ధే త్వరితం రాఘవం రణే. 5

ప్ర. అ. రాక్షసేన్ద్రః=రావణుడు, యుద్ధే=యుద్ధమునందు, వనౌకసామ్=వానరులయొక్క, కదనమ్=సంహారమును, తరసా=బలముచేత, కృత్వా=చేసి, తతః=అటుపిమ్మట, రణే=యుద్ధమునందు, త్వరితమ్=శీఘ్రముగా, రాఘవమ్=రాముణ్ణి, ఆససాద=పొందెను.

తా. రావణుడు యుద్ధమునందు బలముచేత వానరులను సంహరించి పిమ్మట రణరంగమునందు శీఘ్రముగా రాముని వైపు వెళ్లెను. 5

మూ. సుగ్రీవస్తాన్ కపీన్ దృష్ట్వా భగ్నాన్ విద్రావితాన్ రణే,
గుల్మే సుషేణం నిక్షిప్య చక్రే యుద్ధే ద్రుతం మనః. 6

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, రణే=యుద్ధమునందు, భగ్నాన్=ఓడింపబడిన, విద్రావితాన్=పారిపోవునట్లు చేయబడిన, తాన్ కపీన్=ఆ వానరులను, దృష్ట్వా=చూచి, సుషేణమ్=సుషేణుణ్ణి, గుల్మే=గుల్మమునందు, నిక్షిప్య=ఉంచి, ద్రుతమ్=శీఘ్రముగా, మనః=మనస్సును, యుద్ధే=యుద్ధమునందు, చక్రే=చేసెను.

తా. యుద్ధములో పరాజితులై పారిపోవుచున్న ఆ వానరులను చూచి సుగ్రీవుడు తానున్న గుల్మమును (సేనా విభాగమును) రక్షించుటకై సుషేణుణ్ణి అక్కడ నిలిపి శీఘ్రముగా యుద్ధము చేయుటకు నిర్ణయించుకొనెను. 6

మూ. ఆత్మనః సదృశం వీరం స తం నిక్షిప్య వానరమ్,
సుగ్రీవో ఽభిముఖం శత్రుం ప్రతస్థే పాదపాయుధః. 7

ప్ర. అ. సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, ఆత్మనః=తనకు, సదృశమ్=స

మానుడైన, వీరమ్=వీరుడైన, తం వానరమ్=ఆ సుషేణుణ్ణి, నిక్షిప్య=ఉంచి, పాదపాయుధః=వృక్షము ఆయుధముగా గలవాడై, శత్రుమ్ అభిముఖమ్=శత్రువుకు అభిముఖముగా, ప్రతస్థే=ప్రయాణమాయెను.

తా. ఆ సుగ్రీవుడు తనతో సమానుడైన ఆ సుషేణుణ్ణి అక్కడ నిలిపి, వృక్షమును ఆయుధముగా ధరించి శత్రువులకు ఎదురుగా బయలుదేరెను. 7

మూ. పార్శ్వతః పృష్ఠతశ్చాస్య సర్వే వానరయూథపాః,
అనుజగ్ముర్మహాశైలాన్ వివిధాంశ్చ వనస్పతీన్. 8

ప్ర. అ. సర్వే=సమస్తమైన, వానరయూథపాః=వానరనాయకులు, అస్య=వీనియొక్క, పార్శ్వతః=పార్శ్వమునందు, పృష్ఠతశ్చ=వెనుక భాగమునందును, మహాశైలాన్=మహాపర్వతములను, వివిధాన్=అనేకవిధములైన, వనస్పతీంశ్చ=వృక్షములను, గ్రహించి, అనుజగ్ముః=అనుసరించి వెళ్లిరి.

తా. ఆ వానరనాయకు లందరూ కూడ పెద్ద పర్వతములను, అనేక విధములైన వృక్షములను ధరించి ఆ సుగ్రీవుని ప్రక్కలయందును, వెనుక భాగమునందును అనుసరించి వెళ్లిరి. 8

మూ. ననర్ద యుధి సుగ్రీవః స్వరేణ మహతా మహాన్,
పోథయన్వివిధాంశ్చాన్యాన్మమన్థోత్తమరాక్షసాన్. 9

ప్ర. అ. మహాన్=గొప్పవాడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, యుధి=యుద్ధమునందు, మహతా=పెద్దదైన, స్వరేణ=స్వరముతో, ననర్ద=ధ్వనిచేసెను. వివిధాన్=అనేకవిధములైన, అన్యాన్=ఇతరులను, పోథయన్=కుమ్మచు, ఉత్తమరాక్షసాన్=ఉత్తములైన రాక్షసులను, మమన్థ=మథించెను.

తా. పెద్ద దేహము గల సుగ్రీవుడు పెద్ద స్వరముతో, యుద్ధమునందు గర్జించుచు అనేకరాక్షసులను కుమ్మివేయుచు, రాక్షస శ్రేష్ఠులను మథించివేసెను.

మూ. మమర్ద చ మహాకాయో రాక్షసాన్వానరేశ్వరః,
యుగాన్తసమయే వాయుః ప్రవృద్ధానగమానివ. 10

ప్ర. అ. మహాకాయః=పెద్ద శరీరము గల, వానరేశ్వరః=సుగ్రీవుడు, యుగాన్తసమయే=ప్రళయకాలమునందు, వాయుః=వాయువు, ప్రవృద్ధాన్=పెరిగిన, అగమానివ=వృక్షములను వలె, రాక్షసాన్=రాక్షసులను, మమర్ద చ=మర్దించెను.

తా. పెద్ద శరీరము గల సుగ్రీవుడు ప్రళయకాలమునందు వాయువు పెరిగిన చెట్లను పడగొట్టినట్లు రాక్షసులను పడగొట్టెను. 10

మూ. రాక్షసానామనీకేషు శైలవర్షం ववర्ష హ,
అశ్మవర్షం యథా మేఘః పక్షిసంఘేషు కాననే. 11

ప్ర. అ. మేఘుఃమేఘము, కాననేఅరణ్యమునందు, పక్షిసంఘేషుపక్షుల సముదాయములయందు, అశ్మవర్షం యథావడగళ్ల వర్షము వలె, రాక్షసానామ్రాక్ష సులయొక్క, అనీకేషుసైన్యముమీద, శైలవర్షమ్శిలావర్షమును, ववర्षవర్షించెను.

తా. మేఘము అరణ్యములో ఉన్న పక్షులమీద వడగళ్లు కురిపించినట్లు రాక్షస సైన్యములపై శిలావర్షమును కురిపించెను. 11

మూ. కపిరాజవిముక్తైస్తైఃశైలవర్షైస్తు రాక్షసాఃశ,
వికీర్ణశిరసఃపేతుర్వికీర్ణా ఇవ పర్వతాఃశ. 12

ప్ర. అ.రాక్షసాఃరాక్షసులు, కపిరాజవిముక్తైఃసుగ్రీవుని చేత విడువబ డిన, తైఃఆ, శైలవర్షైఃశిలావర్షములచేత, వికీర్ణశిరసఃచిమ్మివేయబడిన శిరస్సులు గలవారై, వికీర్ణాఃఇటు నటు పడగొట్టబడిన, పర్వతాఃశ ఇవపర్వతములు వలె, పేతుఃపడిపోయిరి.

తా. సుగ్రీవుడు చేసిన ఆ శిలావర్షముచేత రాక్షసులు తలలు ఊడిపోయి ఇటు అటు చిమ్మివేసిన పర్వతముల వలె పడిపోయిరి. 12

మూ. అథ సంక్షీయమాణేషు రాక్షసేషు సమన్తతఃశ,
సుగ్రీవేణ ప్రభగ్నేషు నదత్సు చ పతత్సు చ. 13
విరూపాక్షఃస్వకం నామ ధన్వీ విశ్రావ్య రాక్షసఃశ,
రథాదాప్లుత్య దుర్ధర్షో గజస్కన్ధమువారుహత్. 14

ప్ర. అ. అథఅటుపిమ్మట, సుగ్రీవేణసుగ్రీవుని చేత, ప్రభగ్నేషుఓ డింపబడిన, రాక్షసేషురాక్షసులు, సమన్తతఃఅన్నివైపులా, సంక్షీయమాణేషుతగ్గిపోవుచుండగా, నదత్సునరచుచుండగా, పతత్సు చపడిపోవుచుండగా, ధన్వీధనుర్ధరుడు, దుర్ధర్షఃఎదిరింప శక్యముకానివాడు అయిన, రాక్షసఃరాక్ష సుడైన, విరూపాక్షఃవిరూపాక్షుడు, స్వమ్తన సంబంధమైన, నామపేరు, విశ్రావ్యవినిపించి, రథాత్రథమునుండి, ఆప్లుత్యదిగి, గజస్కన్ధమ్ఏనుగు మూపును, ఉపారుహత్ఎక్కెను.

తా. సుగ్రీవునిచేత ఓడింపబడి అరచుచు నేలపై పడిపోవుచున్న రాక్షసులు అన్ని వైపులా తగ్గిపోవుచుండగా, ఎదిరింప శక్యముకాని విరూపాక్షుడు ధనస్సు ధరించి, తన పేరు చెప్పుచు, రథమునుండి క్రిందికి దుమికి ఏనుగమూపుపై ఎక్కెను. 13,14

మూ. స తం ద్వీపమథారుహ్య విరూపాక్షో మహాబలః,
ననర్ద భీమనిర్హ్రాదం వానరానభ్యధావత. 15

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, సః విరూపాక్షః=ఆ విరూపాక్షుడు, తం ద్వీపమ్=ఆ ఏనుగును, ఆరుహ్య=ఎక్కి, అథ=అటుపిమ్మట, భీమనిర్హ్రాదమ్=భయంకరమైన ధ్వని కలుగునట్లుగా, ననర్ద=ధ్వనిచేసెను, వానరాన్=వానరులను గూర్చి, అభ్యధావత=పరుగెత్తెను.

తా. గొప్ప బలము గల విరూపాక్షుడు ఏనుగను ఎక్కి భయంకరముగా ధ్వని చేయుచు వానరులమీదికి శీఘ్రముగా వెళ్లెను. 15

మూ. సుగ్రీవే చ శరాన్ ఘోరాన్ విససర్జ చమూముఖే,
స్థాపయామాస చోద్విగ్నాన్ రాక్షసాన్ సంప్రహర్షయన్. 16

ప్ర.అ. చమూముఖే=సేనాముఖమునందు, సుగ్రీవే=సుగ్రీవునిమీద, ఘోరాన్=భయంకరములైన, శరాన్=బాణములను, విససర్జ=విడచెను. ఉద్విగ్నాన్=దిగులుచెందిన, రాక్షసాన్=రాక్షసులను, సంప్రహర్షయన్=సంతోషపెట్టుచు, స్థాపయామాస=నిలిపెను.

తా. విరూపాక్షుడు సేనాగ్రమునందుండి సుగ్రీవునిమీద భయంకరములైన బాణాలను ప్రయోగించెను. దిగులు చెందిన రాక్షసులకు ఉత్సాహము కల్పించి వాళ్లు నిలద్రొక్కుకొనునట్లు చేసెను. 16

మూ. సోఽతివిద్ధః శితైర్బాణైః కపీన్ద్రస్తేన రక్షసా,
చుక్రోశ చ మహాక్రోధో వధే చాస్య మనో దధే. 17

ప్ర. అ.తేన=ఆ, రక్షసా=రాక్షసునిచేత, శితైః=వాడియైన, బాణైః=బాణములచేత, అతివిద్ధః=మిక్కిలి కొట్టబడిన, సః కపీన్ద్రః=ఆ వానరరాజు, చుక్రోశ=అరచెను. మహాక్రోధః=చాల కోపము కలవాడై, అస్య=వీనియొక్క, వధే=వధయందు, మనః=మనస్సును, దధే=ఉంచెను.

తా. ఆ రాక్షసుడు వాడియైన బాణములతోఎక్కువ కొట్టగా సుగ్రీవుడు అరచెను. చాల కోపించి ఆతనిని చంపవలె నని నిశ్చయించుకొనెను. 17

మూ. తతః పాదపముద్ధృత్య శూరః సంప్రధనో హరిః,
అభిపత్య జఘానాస్య ప్రముఖే తం మహాగజమ్. 18

ప్ర. అ.తతః=అటుపిమ్మట, సంప్రధనః=కొట్టేవాడైన, శూరః=శూరుడైన, హరిః=సుగ్రీవుడు, పాదపమ్=వృక్షమును, ఉద్ధృత్య=ఎత్తి, అస్య=వీనియొక్క,

తమ్=ఆ, మహాగజమ్=మహాగజమును, అభిపత్య=సమీపించి, ప్రముఖే=ముఖము నందు, జఘాన=కొట్టెను.

తా. పిమ్మట, శూరుడు కొట్టుటలో సమర్థుడూ అయిన ఆ సుగ్రీవుడు చెట్టును ఎత్తి ఎగిరి వెళ్లి, వాని మహాగజమును ముఖమునందు కొట్టెను. 18

మూ. స తు ప్రహారాభిహతః సుగ్రీవేణ మహాగజః,
అపాసర్పద్ధనుర్మాత్రం నిషసాద ననాద చ. 19

ప్ర. అ. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, ప్రహారాభిహతః=దెబ్బచేత కొట్టబడిన, సః=ఆ, మహాగజః=పెద్ద ఏనుగు, ధనుర్మాత్రమ్=ధనస్సు అంత దూరము,అపాసర్పత్=తూలెను. నిషసాద=కూర్చుండిపోయెను. ననాద చ=ధ్వనిచేసెను కూడా.

తా. సుగ్రీవుని చేతిలో దెబ్బ తిన్న ఆ మహాగజము ధనస్సంత దూరము (రెండు గజములు దూరము) తూలి క్రిందపడి అరచెను. 19

మూ. గజాత్తు మథితాత్తూర్ణమపక్రమ్య స వీర్యవాన్,
రాక్షసోఽభిముఖః శత్రుం ప్రత్యుద్గమ్య తతః కపిమ్, 20
ఆర్షభం చర్మ ఖడ్గం చ ప్రగృహ్య లఘువిక్రమః,
భర్త్సయన్నివ సుగ్రీవమాససాద వ్యవస్థితమ్. 21

ప్ర. అ.తతః=అటుపిమ్మట, సః=ఆ, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రాక్షసః=రాక్షసుడు, మథితాత్=చంపబడిన, గజాత్=గజమునుండి, తూర్ణమ్=శీఘ్రముగా, అపక్రమ్య=తొలగి, అభిముఖః=అభిముఖుడై, శత్రుమ్=శత్రువైన, కపిమ్=సుగ్రీవుని, ప్రత్యుద్గమ్య=ఎదురుగా వెళ్లి, ఆర్షభమ్=వృషభసంబంధమైన, చర్మ=చర్మను, ఖడ్గం చ = ఖడ్గమును, ప్రగృహ్య=గ్రహించి, లఘువిక్రమః=శీఘ్రపరాక్రమము గలవాడై, వ్యవస్థితమ్=నిలచి ఉన్న, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, భర్త్సయన్నివ=భయపెట్టుచున్నవాడు వలె, ఆససాద=సమీపించెను.

తా. పరాక్రమవంతుడైన ఆ రాక్షసుడు చంపబడిన ఆ ఏనుగునుండి దిగి, అభిముఖుడై, శత్రువైన ఆ సుగ్రీవునకు ఎదురుగా వెళ్లి ఎద్దు చర్మతో చేసిన డాలును ఖడ్గమును గ్రహించి, చురుకుగా పరాక్రమము చూపుచు, నిలచి ఉన్న సుగ్రీవుణ్ణి భయపెట్టుచున్నాడా అన్నట్లు ఆతని మీదికి వెళ్లెను. 20, 21

మూ. స హి తస్యాభిసంక్రుద్ధః ప్రగృహ్య విపులాం శిలామ్,
విరూపాక్షస్య చిక్షేప సుగ్రీవో జలదోపమామ్. 22

ప్ర. అ.సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, తస్య=వానికి, అభిసంక్రుద్ధః=కోపించి

నవాడై, విపులామ్=విశాలమైన, జలదోపమామ్=మేఘము వంటి, శిలామ్=శిలను, ప్రగృహ్య=గ్రహించి, విరూపాక్షస్య=విరూపాక్షునకు, చిక్షేప=విసిరెను.

తా. సుగ్రీవుడు ఆ విరూపాక్షునిపై కోపించి, మేఘమువంటి విశాలమైన శిలను గ్రహించి ఆతనిమీదికి విసిరెను. 22

మూ. స తాం శిలామాపతన్తీం దృష్ట్వా రాక్షసపుంగవః,
అపక్రమ్య సువిక్రాన్తః ఖడ్గేన ప్రాహరత్తదా. 23

ప్ర. అ.తదా=అప్పుడు, సువిక్రాన్తః=మంచి పరాక్రమము గల, సః రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుడు, ఆపతన్తీమ్=వచ్చుచున్న, తాం శిలామ్=ఆ శిలను, దృష్ట్వా=చూచి, అపక్రమ్య=ప్రక్కకు తొలగి, ఖడ్గేన=ఖడ్గముచేత, ప్రాహరత్=కొట్టెను.

తా. అప్పుడు, మంచి పరాక్రమము గల ఆ రాక్షసశ్రేష్ఠుడు మీదికి వచ్చుచున్న ఆ శిలను చూచి, ప్రక్కకు తొలగి, ఖడ్గముతో వానిని కొట్టెను. 23

మూ. తేన ఖడ్గప్రహారేణ బలినా రక్షసా హతః,
ముహూర్తమభవద్భూమౌ విసంజ్ఞ ఇవ వానరః. 24

ప్ర. అ.బలినా=బలవంతుడైన, తేన=ఆ, రక్షసా=రాక్షసునిచేత, ఖడ్గ ప్రహారేణ=ఖడ్గముయొక్క దెబ్బచేత, హతః=కొట్టబడిన, వానరః=సుగ్రీవుడు, ముహూర్తమ్=ముహూర్తకాలము, భూమౌ=భూమియందు, విసంజ్ఞః ఇవ=సంజ్ఞ లేనివాడు వలె, అభవత్=ఆయెను.

తా. బళవంతుడైన ఆ రాక్షసుడు ఖడ్గప్రహారము చేయగా సుగ్రీవుడు ముహూర్తకాలము పాటు, భూమి మీద సంజ్ఞ లేనివాడు వలె ఆయెను. 24

మూ. సహసా స తదోత్పత్య రాక్షసస్య మహాహవే,
ముష్టిం సంవర్త్య వేగేన పాతయామాస వక్షసి. 25

ప్ర. అ. సః=అతడు, తదా=అప్పుడు, మహాహవే=మహాయుద్ధమునందు, సహసా=హటాత్తుగా, ఉత్పత్య=ఎగిరి, ముష్టిమ్=పిడికిలిని, సంవర్త్య=బిగించి, వేగేన=వేగముతో, రాక్షసస్య=ఆ రాక్షసునియొక్క, వక్షసి=వక్షఃస్థలమునందు, పాతమాయాస=పడవేసెను.

తా. అప్పు డా సుగ్రీవుడు హటాత్తుగా, ఆ మహాయుద్ధమునందు పైకి ఎగిరి, పిడికిలి బిగించి వేగముగా ఆ రాక్షసుని వక్షఃస్థలముమీద కొట్టెను. 25

మూ. ముష్టిప్రహారాభిహతో విరూపాక్షో నిశాచరః,
తేన ఖడ్గేన సంక్రుద్ధః సుగ్రీవస్య చమూముఖే, 26

కవచం పాతయామాస పద్భ్యామభిహతోఽపతత్.

ప్ర. అ. ముష్టిప్రహారాభిహతః=పిడికిలి దెబ్బచేత కొట్టబడిన, నిశాచరః=రాక్షసుడైన, విరూపాక్షః=విరూపాక్షుడు, సంక్రుద్ధః=కోపించినవాడై, తేన ఖడ్గేన=ఆ ఖడ్గముచేత, చమూముఖే=సేనాముఖమునందు, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, కవచమ్=కవచమును, పాతయామాస=పడగొట్టెను. అభిహతః=కొట్టబడిన సుగ్రీవుడు, పద్భ్యామ్=పాదములచేత, అపతత్=పడెను.

తా. ఆ పిడికిలి దెబ్బ తిని కోపించిన,విరూపాక్షుడు సేనాగ్రభాగమునందు ఆ ఖడ్గముతో కొట్టి సుగ్రీవుని కవచమును పడగొట్టెను. ఆ దెబ్బ తిన్న సుగ్రీవుడు పాదాలు తొట్రుపడి పడిపోయెను. 26

మూ. స సముత్థాయ పతితః కపిస్తస్య వ్యసర్జయత్, 27
తలప్రహారమశనేః సమానం భీమనిఃస్వనమ్.

ప్ర. అ. పతితః=పడిపోయిన, సః కపిః=ఆ సుగ్రీవుడు, సముత్థాయ=లేచి, అశనేః=పిడుగుకు, సమానమ్=సమానమైన, తలప్రహారమ్=అరిచేతి దెబ్బను, భీమనిఃస్వనమ్=భయంకరమైన ధ్వని కలుగునట్లుగా, తస్య=వానికి, వ్యసర్జయత్=విడచెను(ఇచ్చెను).

తా. సుగ్రీవుడు క్రింద పడి లేచి భయంకరధ్వని చేయుచు, పిడుగువంటి అరిచేతి దెబ్బను ఆతనిని ఉద్దేశించి ప్రయోగించెను. 27

మూ. తలప్రహారం తద్రక్షః సుగ్రీవేణ సముద్యతమ్, 28
నైపుణ్యాన్మోచయిత్వైనం ముష్టినోరస్యతాడయత్.

ప్ర. అ. తత్=ఆ, రక్షః=రాక్షసుడు, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత,సముద్యతమ్=ఎత్తబడిన, తలప్రహారమ్=అరిచేతదెబ్బను, నైపుణ్యాత్=నేర్పువలన, మోచయిత్వా=విడిపించుకొని, ఏనమ్=ఈతనిని, ముష్టినా=పిడికిలిచేత, ఉరసి=వక్షఃస్థలమునందు, అతాడయత్=కొట్టెను.

తా. ఆ రాక్షసుడు సుగ్రీవుడు వేసిన ఆ అరిచేత దెబ్బను నేర్పుతో తప్పించుకొని ఆతని వక్షఃస్థలముమీద పిడికిలితో కొట్టెను. 28

మూ. తతస్తు సంక్రుద్ధతరః సుగ్రీవో వానరేశ్వరః, 29
మోక్షితం చాత్మనో దృష్ట్వా ప్రహారం తేన రక్షసా.

ప్ర. అ.తతః=అటుపిమ్మట, వానరేశ్వరః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, ఆత్మనః=తనయొక్క, ప్రహారమ్=దెబ్బను, తేన రక్షసా=ఆ రాక్షసునిచేత, మోక్షితమ్=విడిపించుకొనబడినదానినిగా, దృష్ట్వా=చూచి, సంక్రుద్ధతరః=మిక్కిలి

కోపించినవాడాయెను.

తా. అప్పుడు వానరరాజైన సుగ్రీవుడు తన దెబ్బను ఆ రాక్షసుడు తప్పించుకొనుట చూచి చాల కోపించెను. 29

మూ. స దదర్శాన్తరం తస్య విరూపాక్షస్య వానరః, 30
తతోఽన్యత్పాతయత్ క్రోధాచ్ఛఙ్ఖదేశే మహాతలమ్.

ప్ర. అ.సః వానరః=ఆ వానరుడు, తస్య విరూపాక్షస్య=ఆ విరూపాక్షునియొక్క, అన్తరమ్=అవకాశమును, దదర్శ=చూచెను. తతః=అటుపిమ్మట, క్రోధాత్=కోపమువలన, అన్యత్=మరియొక, మహాతలమ్=గొప్ప అరిచేతి దెబ్బను, శఙ్ఖదేశే=కణతయందు, పాతయత్=పడవేసెను.

తా. సుగ్రీవుడు, ఆ విరూపాక్షుడు కొంచెము అసావధానముగా ఉన్న అవకాశము చూచి ఆతని కణతమీద మరొక పెద్ద అరిచేతిదెబ్బ కొట్టెను. 30

మూ. మహేన్ద్రాశనికల్పేన తలేనాభిహతః క్షితౌ, 31
పపాత రుధిరక్లిన్నః శోణితం హి సముద్గిరన్.
స్రోతోభ్యస్తు విరూపాక్షో జలం ప్రస్రవణాదివ. 32

ప్ర. అ.మహేన్ద్రాశనికల్పేన=మహేంద్రుని వజ్రాయుధముతో సమానమైన, తలేన=అరచేతిచేత, అభిహతః=కొట్టబడిన, విరూపాక్షః=విరూపాక్షుడు, ప్రస్రవణాత్=జలపాతస్థానమునుండి, జలమివ=జలమును వలె, స్రోతోభ్యః=నాసికాదిరంధ్రములనుండి, బహు=అధికమైన, శోణితమ్=రక్తమును, సముద్గిరన్=కార్చుచు, రుధిరక్లిన్నః=రక్తముచేత తడిసినవాడై, క్షితౌ=నేలమీద, పపాత=పడెను.

తా. విరూపాక్షుడు మహేంద్రుని వజ్రాయుధము వంటి ఆ అరచేతి దెబ్బ తిని, జలపాతమార్గమునుండి జలమును వలె, నాసికాదిరంధ్రములనుండి రక్తము కార్చుచు, రక్తముచేత తడిసి నేలపై పడెను. 31, 32

మూ. వివృత్తనయనం క్రోధాత్సఫేనం రుధిరాప్లుతమ్,
దదృశుస్తే విరూపాక్షం విరూపాక్షతరం కృతమ్. 33

ప్ర. అ. తే=వారు, క్రోధాత్=కోపమువలన, వివృత్తనయనమ్=త్రిప్పబడిన నేత్రములు కలవాడు, సఫేనమ్=నురుగుతో కూడిన వాడు, రుధిరాప్లుతమ్=రక్తముతో నిండినవాడు, అయిన, విరూపాక్షతరమ్=ఎక్కువ వికృతములైన నేత్రములు కలవాడుగా, కృతమ్=చేయబడిన, విరూపాక్షమ్=విరూపాక్షుణ్ణి, దదృశుః=చూచిరి.

తా. అక్కడ ఉన్న వాళ్లందరూ, కోపముచేత తిరిగిపోయిన నేత్రములతో నురుగు కక్కుచు, రక్తములో మునిగి, ఎక్కువ వికృతములైన నేత్రములు

కలవాడుగా అయిన ఆ విరూపాక్షుణ్ణి చూచిరి. 33

మూ. స్ఫురన్తం పరివర్తన్తం పార్శ్వేన రుధిరోక్షితమ్,
కరుణం చ వినర్దన్తం దదృశుః కపయో రిపుమ్. 34

ప్ర. అ. కపయః=వానరులు, స్ఫురన్తమ్=కొట్టుకొనుచున్నవాడు, పార్శ్వేన=పార్శ్వముచేత, పరివర్తన్తమ్=దొర్లుచున్నవాడును, రుధిరోక్షితమ్=రక్తముచేత తడపబడినవాడు, కరుణమ్=జాలిగా, వినర్దన్తమ్=అరచుచున్నవాడు అయిన, రిపుమ్=శత్రువును, దదృశుః=చూచిరి.

తా. ఆ విరూపాక్షుడు కాళ్లూ చేతులూ కొట్టుకొనుచు ప్రక్కలకు ఒత్తిగిలుచు, జాలి గొల్పునట్లు అరచుచు రక్తముతో తడిసి ఉండెను. అట్టివానిని వానరులు చూచిరి. 34

మూ. తథా తు తౌ సంయతి సంప్రయుక్తౌ
తరస్వినౌ వానరరాక్షసానామ్,
బలార్ణవౌ సస్వనతుశ్చ భీమౌ
మహార్ణవౌ ద్యావివ భిన్నసేతూ. 35

ప్ర. అ. తథా=ఆ విధముగా, సంయతి=యుద్ధమునందు, సంప్రయుక్తౌ=కలిసిన, తరస్వినౌ=వేగముగల, భీమౌ=భయంకరములైన, వానరరాక్షసానామ్=వానరరాక్షసులయొక్క, బలార్ణవౌ=సముద్రమువంటి సేనలు, భిన్నసేతూ=భేదించబడిన సేతువులు గల, ద్యౌ=రెండు, మహార్ణవౌ ఇవ=మహాసముద్రములు వలె, సస్వనతుశ్చ=ధ్వని చేసినవి.

తా. బలము గలవి, భయంకరములూ అయిన ఆ వానరరాక్షస సేనాసముద్రములు యుద్ధములో ఆ విధముగా కలిసి, సేతువును తెగగొట్టిన రెండు మహాసముద్రముల వలె ధ్వని చేసినవి. 35

మూ. వినాశితం ప్రేక్ష్య విరూపనేత్రం
మహాబలం తం హరిపార్థివేన,
బలం సమేతం కపిరాక్షసానా
ముద్వృత్తగఙ్గాప్రతిమం బభూవ. 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే షణ్ణవతితమః పర్గః.

ప్ర. అ. హరిపార్థివేన=సుగ్రీవునిచేత, వినాశితమ్=చంపబడిన, తమ్=ఆ, మహాబలమ్=గొప్ప బలము గల, విరూపనేత్రమ్=విరూపాక్షుణ్ణి, ప్రేక్ష్య=చూచి,

సమేతమ్=కలిసి ఉన్న, కపిరాక్షసానామ్=వానరరాక్షసులయొక్క, బలమ్=సైన్యము, ఉద్వృత్తగఙ్గాప్రతిమమ్=విజృంభించిన గంగతో సమానము, బభూవ=ఆయెను.

తా. మహాబలుడైన ఆ విరూపాక్షుడు సుగ్రీవునిచేత చంపబడుట చూచిన ఆ వానరరాక్షస సైన్యము విజృంభించి ప్రవహించుచున్న గంగానది వలె ఉండెను.

"బాలానందిని " అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో తొంబదిఆరవ సర్గ సమాప్తము.

# అథ సప్తనవతితమః సర్గః

*[సుగ్రీవుడు మహోదరుని వధించుట.]*

మూ. హన్యమానే బలే తూర్ణమన్యోన్యం తే మహామృధే,
సరసీవ మహాఘర్మే సూపక్షీణే బభూవతుః. 1

ప్ర. అ. మహామృధే=ఆ మహాయుద్ధమునందు, అన్యోన్యమ్=పరస్పరము, హన్యమానే=చంపబడుచున్న,తే బలే=ఆ సైన్యములు, మహాఘర్మే=గొప్ప గ్రీష్మమునందు, సరసీవ=సరస్సులు వలె, తూర్ణమ్=శీఘ్రముగా, సూపక్షీణే=బాగాక్షీణించినవిగా, బభూవతుఃఅయినవి.

తా. ఆ మహాయుద్ధమునందు ఆ సైన్యములు రెండూ పరస్పరము చంపుకొనుచు, తీవ్రగ్రీష్మమునందు రెండు సరస్సులు వలె శీఘ్రముగా, బాగా క్షీణించిపోయినవి. 1

మూ. స్వబలస్య తు ఘాతేన విరూపాక్షవధేన చ,
బభూవ ద్విగుణం క్రుద్ధో రావణో రాక్షసాధిపః. 2

ప్ర. అ. రాక్షసాధిపఃరాక్షసప్రభువైన, రావణఃరావణుడు, స్వబలస్య=తన సైన్యముయొక్క, ఘాతేన=చంపుటచేతను, విరూపాక్షవధేన చ=విరూపాక్షుని వధచేతను, ద్విగుణమ్=రెండు రెట్లు, క్రుద్ధఃకోపించినవాడు, బభూవ=ఆయెను.

తా. రాక్షసప్రభువైన రావణుడు తన సైన్యము చంపబడుటచేతను, విరూపాక్షుని వధచేతను, రెట్టింపు కోపమును పొందెను. 2

మూ. ప్రక్షీణం స్వబలం దృష్ట్వా వధ్యమానం వలీముఖైః,
బభూవాస్య వ్యథా యుద్ధే దృష్ట్వా దైవవిపర్యయమ్. 3

ప్ర. అ.యుద్ధే=యుద్ధమునందు, వలీముఖైఃవానరులచేత, వధ్యమానమ్=చంపబడుచున్న, ప్రక్షీణమ్=క్షీణించిన, స్వబలమ్=తన సైన్యమును, దృష్ట్వా=చూచి, దైవవిపర్యయమ్=దైవవైపరీత్యమును, దృష్ట్వా=చూచి, అస్య=వీనికి, వ్యథా=వ్యథ, బభూవ=ఆయెను.

తా. యుద్ధములో వానరులచేత చంపబడి క్షీణించిన తన సైన్యమును, దైవవైపరీత్యమును చూచి రావణునకు వ్యథ కలిగెను. 3

మూ. ఉవాచ చ సమీపస్థం మహోదరమరిందమమ్,
అస్మిన్ కాలే మహాబాహో జయాశా త్వయి మే స్థితా. 4

ప్ర. అ. సమీపస్థమ్=సమీపమునందున్న, అరిందమమ్=శత్రుసంహారకుడైన, మహోదరమ్=మహోదరుని గూర్చి, ఉవాచ=పలికెను. మహాబాహో=ఓ ! మహాబాహూ ! అస్మిన్=ఈ, కాలే=కాలమునందు, మే=నాయొక్క, జయాశా=జయమును గూర్చిన ఆశ, త్వయి=నీయందు, స్థితా=ఉన్నది.

తా. దగ్గరనే ఉన్న, శత్రుసంహారకుడైన మహోదరునితో ఇట్లు పలికెను. " ఓ ! మహాబాహూ ! ఇప్పుడు నా జయాశ అంతా నీమీద ఉన్నది. " 4

మూ. జహి శత్రుచమూం వీర దర్శయాద్య పరాక్రమమ్,
భర్తృపిణ్డస్య కాలోఽయం నిర్వేష్టుం సాధు యుధ్యతామ్. 5

ప్ర. అ. వీర=వీరుడా, శత్రుచమూమ్=శత్రుసేనను, జహి=చంపుము. అద్య=ఇప్పుడు, పరాక్రమమ్=పరాక్రమమును, దర్శయ=చూపుము. అయమ్=ఇది, భర్తృపిణ్డస్య=ప్రభువుయొక్క అన్నమునకు, నిర్వేష్టుమ్=ఋణము తీర్చుకొనుటకు, కాలః=సమయము. సాధు=బాగుగా, యుధ్యతామ్=యుద్ధము చేయబడుగాక.

తా. వీరుడా ! శత్రుసైన్యమును చంపుము. ఇప్పుడు నీ పరాక్రమమును చూపుము. ఇది ప్రభువు పెట్టిన అన్నానికి ఋణము తీర్చుకొను సమయము. బాగుగా యుద్ధము చేయుము. 5

మూ. ఏవముక్తస్తథేత్యుక్త్వా రాక్షసేన్ద్రో మహోదరః,
ప్రవివేశారిసేనాం తాం పతఙ్గ ఇవ పావకమ్. 6

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, రాక్షసేన్ద్రః=రాక్షసనాయకుడైన, మహోదరః=మహోదరుడు, తథా ఇతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, పతఙ్గః=మిడత, పావకమ్ ఇవ=అగ్నిని వలె, తామ్ అరిసేనామ్=ఆ శత్రుసేనను, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. రావణుని మాటలు విని రాక్షసనాయకుడైన మహోదరుడు " అట్లే చేసెదను " అని పలికి, మిడత అగ్నిలో ప్రవేశించినట్లు ఆ శత్రుసైన్యములో ప్రవేశించెను. 6

మూ. తతః స కదనం చక్రే వానరాణాం మహాబలః,
భర్తృవాక్యేన తేజస్వీ స్వేన వీర్యేణ చోదితః. 7

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలః=గొప్ప బలము గల, తేజస్వీ=తేజఃశాలి అయిన, సః=అతడు, భర్తృవాక్యేన=ప్రభువు మాటచేతను,

స్వేన=తనసంబంధమైన, వీర్యేణ=పరాక్రమముచేతను, చోదితః=ప్రేరేపించబడిన వాడై, వానరాణామ్=వానరులయొక్క, కదనమ్=సంహారమును, చక్రే=చేసెను.

తా. పిమ్మట మహాబలశాలీ,తేజోవంతుడూ అయిన అతడు ప్రభువు మాటలచేతను, తన పరాక్రమముచేతను ప్రేరితుడై వానరసంహారము చేసెను.

మూ. వానరాశ్చ మహాసత్త్వాః ప్రగృహ్య విపులాః శిలాః,
ప్రవిశ్యారిబలం భీమం జఘ్నుస్తే సర్వరాక్షసాన్. 8

ప్ర. అ. మహాసత్త్వాః=గొప్ప బలము గల, తే=ఆ, వానరాశ్చ=వానరులు కూడ, విపులాః=పెద్దవైన, శిలాః=శిలలను, పరిగృహ్య=గ్రహించి, భీమమ్=భయంకరమైన,అరిబలమ్=శత్రుసైన్యమును, ప్రవిశ్య=ప్రవేశించి, సర్వరాక్షసాన్=సకలరాక్షసులను, జఘ్నుః=చంపిరి.

తా. గొప్ప బలము గల వానరులు కూడ విశాలములైన శిలలు ధరించి, భయంకరమైన శత్రుసైన్యములో ప్రవేశించి ఆ రాక్షసుల నందరినీ చంపిరి. 8

మూ. మహోదరః సుసంక్రుద్ధః శరైః కాఞ్చనభూషణైః,
చిచ్ఛేద పాణిపాదోరు వానరాణాం మహాహవే. 9

ప్ర. అ. మహాహవే=మహాయుద్ధమునందు, సుసంక్రుద్ధః=చాల కోపించిన, మహోదరః=మహోదరుడు, కాఞ్చనభూషణైః=బంగారు అలంకారములు గల, శరైః=బాణాలచేత, వానరాణామ్=వానరులయొక్క, పాణిపాదోరు=చేతులను, పాదాలను,తొడలను, చిచ్ఛేద=ఛేదించెను.

తా. ఆ మహాయుద్ధములో మహోదరుడు కోపించి బంగారు అలంకారములు గల బాణాలచేత వానరుల చేతులు, పాదాలు, తొడలు ఛేదించెను. 9

మూ. తతస్తే వానరాః సర్వే రాక్షసైరర్దితా భృశమ్,
దిశో దశ ద్రుతాః కేచిత్కేచిత్సుగ్రీవమాశ్రితాః. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, తే వానరాః=ఆ వానరులు, రాక్షసైః=రాక్షసులచేత, భృశమ్=మిక్కిలి, అర్దితాః=పీడింపబడినవారై, కేచిత్=కొందరు, దశ=పది, దిశః=దిక్కులను గూర్చి, ద్రుతాః=పారిపోయిరి. కేచిత్=కొందరు, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ఆశ్రితాః=ఆశ్రయించినారు.

తా. అప్పుడు రాక్షసులచేత మిక్కిలి పీడింపబడిన వానరులలో కొందరు పది దిక్కులకు పారిపోయిరి. మరికొందరు సుగ్రీవుణ్ణి ఆశ్రయించిరి. 10

మూ. ప్రభగ్నం సమరే దృష్ట్వా వానరాణాం మహాబలమ్,
అభిదుద్రావ సుగ్రీవో మహోదరమనన్తరమ్. 11

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, ప్రభగ్నమ్=పరాజితమైన, వానరాణామ్=వానరులయొక్క, మహాబలమ్=మహాసైన్యమును, దృష్ట్వా=చూచి, సుగ్రీవః=సుగ్రీవుడు, అనన్తరమ్=దగ్గర ఉన్న, మహోదరమ్=మహోదరుణ్ణి గూర్చి, అభిదుద్రావ=ఎదురుగా పరుగెత్తెను.

తా. సుగ్రీవుడు యుద్ధమునందు ఓడిపోయిన వానరమహాసైన్యమును చూచి దగ్గర నున్న మహోదరునిమీదికి శీఘ్రముగా వెళ్ళెను. 11

మూ. ప్రగృహ్య విపులాం ఘోరాం మహీధరసమాం శిలామ్,
చిక్షేప చ మహాతేజాస్తద్వధాయ హరీశ్వరః. 12

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, హరీశ్వరః=సుగ్రీవుడు, మహీధరసమామ్=పర్వతముతో సమానమైన, ఘోరామ్=ఘోరమైన, విపులామ్=విశాలమైన, శిలామ్=శిలను, ప్రగృహ్య=గ్రహించి, తద్వధాయ=వాని వధకొరకు, చిక్షేప=విసిరెను.

తా. గొప్ప తేజస్సు గల సుగ్రీవుడు విశాలము, భయంకరము, పర్వతసమానము అయిన శిలను గ్రహించి ఆ రాక్షసుణ్ణి చంపుటకై విసరెను.

మూ. తామాపతన్తీం సహసా శిలాం దృష్ట్వా మహోదరః,
అసంభ్రాన్తస్తతో బాణైర్నిర్బిభేద దురాసదామ్. 13

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహోదరః=మహోదరుడు, సహసా=హఠాత్తుగా, ఆపతన్తీమ్=వచ్చిపడుచున్న, దురాసదామ్=ఎదిరింప శక్యముకాని, తాం శిలామ్=ఆ శిలను, దృష్ట్వా=చూచి, అసంభ్రాన్తః=భయపడనివాడై, బాణైః=బాణములచేత, నిర్బిభేద=భేదించెను.

తా. పిమ్మట మహోదరుడు హఠాత్తుగా వచ్చి మీదపడుచున్న ఎదిరింప శక్యము కాని ఆ శిలను చూచి, భయపడక, బాణాలతో భేదించెను. 13

మూ. రక్షసా తేన బాణౌఘైర్నిక్రుత్తా సా సహస్రధా,
నిపపాత తదా భూమౌ గృధ్రచక్రమివాకులమ్. 14

ప్ర. అ. తదా=అప్పుడు, తేన రక్షసా=ఆ రాక్షసునిచేత, సహస్రధా=వేయి ముక్కలుగా, నిక్రుత్తా=ఛేదించబడిన, సా=ఆ శిల, ఆకులమ్=వ్యాకులమైన, గృధ్రచక్రమివ=గ్రద్దల సముదాయము వలె, భూమౌ=నేలమీద, నిపపాత=పడెను.

తా. ఆ రాక్షసునిచేత వేయి ముక్కలుగా ఛేదింపబడిన ఆ శిల

వ్యాకులమైన గ్రద్దల గుంపువలె నేలపై పడెను. 14

మూ. తాం తు భిన్నాం శిలాం దృష్ట్వా సుగ్రీవః క్రోధమూర్ఛితః,
సాలముత్పాట్య చిక్షేప తం చ చిచ్ఛేద చైకధా. 15

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, భిన్నామ్=బ్రద్దలుకొట్టబడిన, తాం శిలామ్=ఆ శిలను, దృష్ట్వా=చూచి, క్రోధమూర్ఛితః=క్రోధముతో నిండినవాడై, సాలమ్=సాలవృక్షమును, ఉత్పాట్య=పెరికి, చిక్షేప=విసరెను. సః=అతడు, తమ్=దానిని, చైకధా=అనేకవిధములుగా, చిచ్ఛేద=ఛేదించెను.

తా. ఆ శిలను బ్రద్దలు కొట్టినట్లు చూచిన సుగ్రీవుడు క్రోధావిష్టుడై సాలవృక్షమును పెరికి ప్రయోగించగా మహోదరుడు దానిని చాల ముక్కలుగా ఖండించెను. 15

మూ. శరైశ్చ విదదారైనం శూరః పరబలార్దనః,
స దదర్శ తతః క్రుద్ధః పరిఘం పతితం భువి. 16

ప్ర. అ. శూరః=శూరుడు, పరబలార్దనః=శత్రుసేనలను పీడించువాడు అయిన మహోదరుడు, ఏనమ్=సుగ్రీవుణ్ణి, శరైః=బాణాలచేత, విదదార=చీల్చెను. తతః=అటుపిమ్మట, సః=సుగ్రీవుడు, క్రుద్ధః=కోపించినవాడై, భువి=నేలమీద, పతితమ్=పడిన, పరిఘమ్=పరిఘను, దదర్శ=చూచెను.

తా. శత్రుసేనాసంహారకుడైన ఆ మహోదరుడు బాణాలతో ఆ సుగ్రీవుణ్ణి చీల్చివేసెను. అప్పుడు కోపించిన సుగ్రీవుడు క్రింద పడి ఉన్న ఒక పరిఘను చూచెను. 16

మూ. ఆవిధ్య తు స తం దీప్తం పరిఘం తస్య దర్శయన్,
పరిఘేణోగ్రవేగేన జఘానాస్య హయోత్తమాన్. 17

ప్ర. అ. సః=సుగ్రీవుడు, దీప్తమ్=ప్రకాశించుచున్న, తం పరిఘమ్=ఆ పరిఘను, ఆవిధ్య=నేలకువేసి కొట్టి, తస్య=వానికి, దర్శయన్=చూపుచు, ఉగ్రవేగేన=ఉగ్రమైన వేగము గల, పరిఘేణ=పరిఘచేత, అస్య=వీనియొక్క, హయోత్తమాన్=శ్రేష్ఠములైన గుఱ్ఱములను, జఘాన=చంపెను.

తా. సుగ్రీవుడు ప్రకాశించుచున్న ఆ పరిఘను నేలపై వేసి కొట్టుచు, ఆ రాక్షసునికి చూపి వాని గుఱ్ఱములను దానితో చంపివేసెను. 17

మూ. తస్మాద్ధతహయాద్వీరః పోఽవప్లుత్య మహారథాత్,
గదాం జగ్రాహ సంక్రుద్ధో రాక్షసోఽథ మహోదరః. 18

ప్ర. అ. అథ=అటుపిమ్మట, వీరః=వీరుడైన, రాక్షసః=రాక్షసుడైన,

**సః**=ఆ, మహోదరః=మహోదరుడు, హతహయాత్=చంపబడిన గుఱ్ఱములు గల, **తస్మాత్**= ఆ, మహారథాత్=గొప్ప రథమునుండి, అవప్లుత్య=క్రిందికి దుమికి, **క్రుద్ధః**=కోపించినవాడై, గదామ్=గదను, జగ్రాహ=గ్రహించెను.

**తా.** వీరుడైన మహోదరుడు గుఱ్ఱములు చంపబడిన ఆ మహారథమునుండి క్రిందికి దుమికి కోపముతో గదను గ్రహించెను. 18

**మూ.** గదాపరిఘహస్తౌ తౌ యుధి వీరౌ సమీయతుః,
నర్దన్తౌ గోవృషప్రఖ్యౌ ఘనావివ సవిద్యుతౌ. 19

**ప్ర. అ.** గదాపరిఘహస్తౌ=గద పరిఘ హస్తములందు గల, వీరౌ=వీరులైన, గోవృషప్రఖ్యౌ=వృషభములతో సమానులైన, తౌ=వారిద్దరూ, సవిద్యుతౌ=మెరుపులతో కూడిన, ఘనావివ=రెండు మేఘముల వలె, నర్దన్తౌ=ధ్వనిచేయుచున్నవారై, యుధి=యుద్ధమునందు, సమీయతుః=తలబడిరి.

**తా.** వృషభముల వలె ఉన్న వీరులైన వారిద్దరూ గర్జించుచు, గదను పరిఘను హస్తములలో ధరించి, మెరుపులతో కూడిన మేఘములు వలె యుద్ధానికి తలబడిరి. 19

**మూ.** తతః క్రుద్ధో గదాం తస్య చిక్షేప రజనీచరః,
జ్వలన్తీం భాస్కరాభాసాం సుగ్రీవాయ మహోదరః. 20

**ప్ర. అ.** తతః=అటుపిమ్మట, తస్య=సుగ్రీవునకు, క్రుద్ధః=కోపించిన, **రజనీచరః**=రాక్షసుడైన, మహోదరః=మహోదరుడు, జ్వలన్తీమ్=ప్రజ్వలించుచున్న, **భాస్కరాభాసామ్**=సూర్యునివంటి కాంతి గల, గదామ్=గదను, సుగ్రీవాయ=సుగ్రీవునకు, చిక్షేప=విసిరెను.

**తా.** పిమ్మట మహోదరుడు సుగ్రీవునిపై కోపించి, ప్రజ్వలించుచున్న, సూర్యునివంటి కాంతి గల ఆ గదను ఆతనిపైకి విసిరెను. 20

**మూ.** గదాం తాం సుమహాఘోరామాపతన్తీం మహాబలః,
సుగ్రీవో రోషతామ్రాక్షః సముద్యమ్య మహాహవే, 21
ఆజఘాన గదాం తస్య పరిఘేణ హరీశ్వరః,
పపాత స గదోద్భిన్నః పరిఘస్తస్య భూతలే. 22

**ప్ర. అ.** మహాహవే=మహాయుద్ధమునందు, ఆపతన్తీమ్=వచ్చిపడుచున్న, సుమహాఘోరామ్=చాల భయంకరమైన, తాం గదామ్=ఆ గదను,(చూచి), మహాబలః=గొప్ప బలము గల, రోషతామ్రాక్షః=రోషముచేత ఎఱ్ఱనైన నేత్రములు గల, హరీశ్వరః=వానరప్రభువైన, సుగ్రీవః=సుగ్రీవుడు, సముద్యమ్య=పరిఘను ఎత్తి,

**తస్య**=వానియొక్క, గదామ్=గదను, ఆజఘాన=కొట్టెను. గదోద్భిన్నః=గదచేత **విరగ** గొట్టబడినదై, తస్య=వానియొక్క, పరిఘః=పరిషు, భూతలే=నేలమీద, **పపాత**=పడెను.

**తా.** ఆ మహాయుద్ధమునందు వచ్చి మీద పడుచున్న, చాల భయంకరమైన ఆ గదను చూచి, మహాబలవంతుడూ, వానరరాజూ అయిన సుగ్రీవుడు కోపముచేత ఎఱ్ఱనైన నేత్రములతో దానిని ఆ పరిషుతో కొట్టెను. కాని ఆ పరిషు గదచేత విరుగగొట్టబడి నేలమీద పడిపోయెను. 21, 22

**మూ.** **తతో జగ్రాహ తేజస్వీ సుగ్రీవో వసుధాతలాత్,**
**ఆయసం ముసలం ఘోరం సర్వతో హేమభూషితమ్.** 23

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తేజస్వీ=తేజఃశాలియైన, సుగ్రీవః=సుగ్రీవుడు, వసుధాతలాత్=నేలమీదనుండి, సర్వతః=అంతటా, హేమభూషితమ్=బంగారముచేత అలంకరింపబడిన, ఘోరమ్=భయంకరమైన, ఆయసమ్=ఇనుము వికారమైన, ముసలమ్=ముసలమును, జగ్రాహ=గ్రహించెను.

**తా.** పిమ్మట తేజఃశాలియైన సుగ్రీవుడు అంతటా బంగారముచేత అలంకరింపబడిన, భయంకరమైన ఇనుపరోకలిని నేలమీదనుండి గ్రహించెను.

**మూ.** **స తముద్యమ్య చిక్షేప సోఽప్యస్య ప్రాక్షిపద్గదామ్,**
**భిన్నావన్యోన్యమాపాద్య పేతతుస్తౌ మహీతలే.** 24

ప్ర. అ. సః=సుగ్రీవుడు, తమ్=ఆ ముసలమును, ఉద్యమ్య=ఎత్తి, చిక్షేప=విసిరెను. సోఽపి=అతడు కూడా, అస్య=వీనికి (వీనిమీదికి), గదామ్=గదను, ప్రాక్షిపత్=విసరెను. తౌ=ఆ రెండూ, అన్యోన్యమ్=ఒకదాని నొకటి, ఆసాద్య=పొంది, భిన్నౌ=విరిగినవై, మహీతలే=భూమిమీద, పేతతుః=పడినవి.

**తా.** సుగ్రీవుడు దానిని ఎత్తి విసరెను. మహోదరుడు కూడ మరొక గదను విసరెను. ఆ రెండూ ఒకదానికి ఒకటి తగిలినవై నేలమీద పడినవి. 24

**మూ.** **తతో భిన్నప్రహరణౌ ముష్టిభ్యాం తౌ సమీయతుః,**
**తేజోబలసమావిష్టౌ దీప్తావివ హుతాశనౌ.** 25

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తేజోబలసమావిష్టౌ=తేజస్సుతోను బలముతోను కూడిన, తౌ=వారిద్దరూ, భిన్నప్రహరణౌ=విరిగిపోయిన ఆయుధములు కలవారై, దీప్తౌ=మండుచున్న, హుతాశనౌ ఇవ=అగ్నుల వలె, ముష్టిభ్యామ్=పిడికిళ్లతో, **సమీయతుః**=కలిసిరి.

**తా.** ఆయుధములు విరిగిపోయిన పిమ్మట తేజోబలములు గల,

ప్రజ్వలించుచున్న అగ్నుల వలె ఉన్న వారిద్దరూ ముష్టియుద్ధమునకు తలబడిరి.

మూ. జఘ్నతుస్తౌ తదాన్యోన్యం నదన్తౌ చ పునఃపునః,
తలైశ్చాన్యోన్యమాహత్య పేతతుశ్చ మహీతలే. 26

ప్ర. అ. తదా=అప్పుడు, తౌ=వారిద్దరూ, పునఃపునఃమాటిమాటికి, నదన్తౌ=ధ్వనిచేయుచున్నవారై, అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నతుఃకొట్టుకొనిరి. అన్యోన్యమ్=పరస్పరము, తలైఃఅరచేతులచేత, ఆహత్య=కొట్టుకొని, మహీతలే=నేలమీద, పేతతుఃచ=పడిరి.

తా. వాళ్ళిద్దరూ మాటి మాటికి అరచుచు పరస్పరము కొట్టుకొనిరి. అరచేతులతో ఒకరి నొకరు కొట్టుకొని నేలమీద పడిరి. 26

మూ. ఉత్పేతతుస్తదా తూర్ణం జఘ్నతుశ్చ పరస్పరమ్,
భుజైశ్చిక్షిపతుర్వీరావన్యోన్యమపరాజితౌ. 27

ప్ర. అ. తదా=అప్పుడు, తూర్ణమ్=శీఘ్రముగా, ఉత్పేతతుఃపైకి ఎగిరిరి. పరస్పరమ్=పరస్పరము, జఘ్నతుఃచ=కొట్టుకొనిరి. వీరౌ=వీరులైన వారిద్దరూ, అపరాజితౌ=ఓడిపోనివారై, అన్యోన్యమ్=పరస్పరము, భుజైఃభుజములచేత, చిక్షిపతుఃవిసిరి కొట్టిరి.

తా. అప్పుడు వీరులైన వాళ్ళిద్దరూ పరాజయము చెందక శీఘ్రముగా లేచి కొట్టుకొనిరి. భుజముచేత ఒకరి నొకరు గెంటికొనిరి. 27

మూ. జగ్మతుస్తౌ శ్రమం వీరౌ బాహుయుద్ధే పరంతపౌ,
జహార చ తదా ఖడ్గమదూరపరివర్తినమ్, 28
రాక్షసశ్చర్మణా సార్ధం మహావేగో మహోదరః.

ప్ర. అ. పరంతపౌ=శత్రువినాశకులైన, తౌ=ఆ, వీరౌ=వీరులు, బాహుయుద్ధే=బాహుయుద్ధమునందు, శ్రమమ్=శ్రమను, జగ్మతుఃపొందిరి. తదా=అప్పుడు, మహావేగఃగొప్ప వేగము గల, రాక్షసఃరాక్షసుడైన, మహోదరఃమహోదరుడు, అదూరపరివర్తినమ్=సమీపమునందు పడి యున్న, ఖడ్గమ్=ఖడ్గమును, చర్మణా సార్ధమ్=డాలుతో కూడ, జహార=గ్రహించెను.

తా. శత్రుసంహారకులైన ఆ వీరులిద్దరూ బాహుయుద్ధము చేసి అలసిపోయిరి. అప్పుడు మహావేగము గల మహోదరుడు దగ్గరనే పడి ఉన్న కత్తిని డాలును తీసికొనెను. 28

మూ. తథైవ చ మహాఖడ్గం చర్మణా పతితం సహ, 29
జగ్రాహ వానరశ్రేష్ఠఃసుగ్రీవో వేగవత్తరః.

ప్ర. అ. తథైవ=అట్లే, వేగవత్తరః=అధికమైన వేగము గల, వానరశ్రేష్ఠః=వానర శ్రేష్ఠుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, పతితమ్=పడి ఉన్న, మహాఖడ్గమ్=గొప్ప ఖడ్గమును, చర్మణా సహ=చర్మముతో కూడ, జగ్రాహ=గ్రహించెను.

తా. అధికవేగవంతుడు, వానరశ్రేష్ఠుడూ అయిన సుగ్రీవుడు కూడ పడి ఉన్న మహాఖడ్గమును, డాలును గ్రహించెను. 29

మూ. తతో రోషపరీతాఙ్గౌ నదన్తావభ్యధావతామ్, 30
ఉద్యతాసీ రణే హృష్టౌ యుద్ధే శస్త్రవిశారదౌ.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రోషపరీతాఙ్గౌ=రోషముతో నిండిన శరీరములు గలవారు, ఉద్యతాసీ=ఎత్తబడిన ఖడ్గములు గలవారు, యుద్ధే=యుద్ధమునందు, శస్త్రవిశారదౌ=ఆయుధములయందు సమర్థులు అయిన వాళ్ళిద్దరూ, రణే=యుద్ధమునందు, హృష్టౌ=సంతోషించినవారై, నదన్తౌ=ధ్వనిచేయుచున్నవారై, అభ్యధావతామ్=ఎదురెదురుగా వెళ్ళిరి.

తా. పిమ్మట రోషముతో నిండిన శరీరములు గల్గువారు, యుద్ధమునందు ఆయుధ ప్రయోగము చేయు నేర్పు గలవారు అయిన వాళ్ళిద్దరూ యుద్ధమునందు ఉత్సాహవంతులై, ఖడ్గము లెత్తి గర్జించుచు ఒకరిపై ఒకరు దుమికిరి. 30

మూ. దక్షిణం మణ్డలం చోభౌ సుతూర్ణం సంపరీయతుః, 31
అన్యోన్యమభిసంక్రుద్ధౌ జయే ప్రణిహితావుభౌ.

ప్ర. అ. అన్యోన్యమ్=పరస్పరము, అభిసంక్రుద్ధౌ=కోపించిన, జయే=జయమునందు, ప్రణిహితౌ=ఏకాగ్రమనస్సు గల, ఉభౌ=వారిద్దరూ, సుతూర్ణమ్=చాల శీఘ్రముగా, ప్రదక్షిణమ్=ప్రదక్షిణముగా, మణ్డలమ్=మండలభ్రమణమును (గుండ్రముగా తిరుగుటను), సంపరీయతుఃచేసిరి.

తా. జయము సంపాదించవలె ననుు నిశ్చయము గల వారిద్దరూ పరస్పరము కోపించి అతిశీఘ్రముగా, ప్రదక్షిణమండలభ్రమణములు చేసిరి. 31

మూ. స తు శూరో మహావేగో వీర్యశ్లాఘీ మహోదరః, 32
మహాచర్మణి తం ఖడ్గం పాతయామాస దుర్మతిః.

ప్ర. అ. శూరఃశూరుడు,వీర్యశ్లాఘీ=పరాక్రమముచే శ్లాఘించుకొనువాడు, దుర్మతిఃదుష్టబుద్ధి అయిన, సఃమహోదరఃఆ మహోదరుడు, మహావేగఃగొప్ప వేగముగలవాడై, తమ్=ఆ, ఖడ్గమ్=ఖడ్గమును, మహాచర్మణి=గొప్ప చర్మమునందు, పాతయామాస=పడవేసెను.

తా. శూరుడు, తన పరాక్రమమును గూర్చి శ్లాఘించుకొనువాడు,

దుష్టబుద్ధీ అయిన మహోదరుడు మహావేగముతో ఖడ్గమును (సుగ్రీవుని చేతిలోని) డాలుమీద నాటెను. 32

మూ. లగ్నముత్కర్షతః ఖడ్గం ఖడ్గేన కపికుఞ్జరః, 33
జహార సశిరస్త్రాణం కుణ్డలోపగతం శిరః.

ప్ర. అ. కపికుఞ్జరః=సుగ్రీవుడు, లగ్నమ్=లగ్నమైన, ఖడ్గమ్=ఖడ్గమును, ఉత్కర్షతః=పైకి లాగుచున్న వానియొక్క, సశిరస్త్రాణమ్=తల కవచముతో కూడిన, కుణ్డలోపగతమ్=కుండలములతో కూడిన, శిరః=శిరస్సును, ఖడ్గేన=ఖడ్గముచేత, జహార=హరించెను.

తా. డాలుపైన తగుల్కొన్న ఖడ్గమును లాగికొనుచుండగా, శిరస్త్రాణముతో కూడిన, కుండలాలంకృతమైన ఆతని శిరస్సును సుగ్రీవుడు ఖడ్గముచేత ఖండించెను. 33

మూ. నికృత్తశిరసస్తస్య పతితస్య మహీతలే, 34
తద్బలం రాక్షసేన్ద్రస్య దృష్ట్వా తత్ర న దృశ్యతే.

ప్ర. అ. నికృత్తశిరసః=ఖండించబడిన శిరస్సు గల, తస్య=అతడు, మహీతలే=నేలమీద, పతితస్య=పడిపోయినవాడగుచుండగా, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, బలమ్=సైన్యము, తత్=దానిని, దృష్ట్వా=చూచి, తత్ర=అక్కడ, న దృశ్యతే=కనబడలేదు.

తా. మహోదరుడు శిరస్సు ఖండింపబడి నేలమీద పడిపోయిన వెంటనే అది చూచి రావణుని సైన్యము అక్కడ కనబడకుండా పారిపోయిరి. 34

మూ. హత్వా తం వానరైః సార్ధం ననాద ముదితో హరిః, 35
చుక్రోధ చ దశగ్రీవో బభౌ హృష్టశ్చ రాఘవః.

ప్ర. అ. హరిః=సుగ్రీవుడు, తమ్=వానిని, హత్వా=చంపి, వానరైః=సార్ధమ్=వానరులతో కూడ, ముదితః=సంతోషించినవాడై, ననాద=ధ్వనిచేసెను. దశగ్రీవః=రావణుడు, చుక్రోధ చ=కోపించెను. రాఘవశ్చ=రాముడు కూడ, హృష్టః=సంతోషించినవాడై, బభౌ=ప్రకాశించెను.

తా. సుగ్రీవుడు ఆతనిని చంపి సంతోషించి వానరులతో కూడి విజయధ్వానములు చేసెను. రావణునకు కోపము, రామునకు సంతోషము కలిగెను. 35

మూ. విషణ్ణవదనాః సర్వే రాక్షసా దీనచేతసః, 36
విద్రవన్తి తతః సర్వే భయవిత్రస్తచేతసః.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, రాక్షసాఃరాక్షసులు, విషణ్ణవదనాఃదిగులు చెందిన ముఖములు గలవారై, దీనచేతసఃదీనమైన చిత్తములు గలవారు అయిరి. సర్వే=అందరూ, భయవిత్రస్తచేతసఃభయాక్రాంతములైన మనస్సులు కలవారై, తతఃఅక్కడినుండి, విద్రవన్తి=పారిపోయిరి.

తా. ఆ రాక్షసులందరూ దైన్యముతో కూడిన మనస్సులతో, పాలిపోయిన ముఖాలతో భయాక్రాంతచిత్తులై అక్కడినుండి పారిపోయిరి. 36

మూ. మహోదరం తం వినిపాత్య భూమౌ
మహాగిరేః కీర్ణమివైకదేశమ్,
సూర్యాత్మజస్తత్ర రరాజ లక్ష్మ్యా
సూర్యఃస్వతేజోభిరివాప్రధృష్యఃం. 37

ప్ర. అ. సూర్యాత్మజఃసుగ్రీవుడు, మహాగిరేఃమహాపర్వతమునొక్క, కీర్ణమ్=దూరముగా పడవేయబడిన, ఏకదేశమ్ ఇవ=ఒక భాగమువలె ఉన్న, తం మహోదరమ్=ఆ మహోదరుణ్ణి, భూమౌ=నేలమీద, వినిపాత్య=పడవేసి, అప్రధృష్యఃఎదిరింప శక్యము గానివాడై, సూర్యఃసూర్యుడు, స్వతేజోభిరివ=తన తేజస్సులతో వలె, తత్ర=అక్కడ, లక్ష్మ్యా=శోభతో, రరాజ=ప్రకాశించెను.

తా. పర్వత భాగమును ఒక దానిని పడగొట్టినట్లు ఆ మహోదరుని నేలమీద పడగొట్టి ఎదిరింప శక్యముకాని సుగ్రీవుడు సూర్యుడు తన తేజస్సుతో ప్రకాశించి నట్లు జయలక్ష్మితో ప్రకాశించెను. 37

మూ. అథ విజయమవాప్య వానరేన్ద్రఃసమరముఖే సురసిద్ధయక్షసంఘైఃఅవనితలగతైశ్చ భూతసంఘైహ్లరుషసమాకులితైర్నిరీక్ష్యమాణఃం. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
పఞ్చనవతితమఃపర్గఃం.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, వానరేన్ద్రఃసుగ్రీవుడు, సమరముఖే=యుద్ధాగ్రమునందు, విజయమ్=విజయమును, అవాప్య=పొంది, సురసిద్ధయక్షసంఘైఃసుర-సిద్ధ-యక్షుల సముదాయములచేతను, హరుషసమాకులితైఃసంతోషముచేత

వ్యాకులులుగా చేయబడిన, అవనితలగైఃభూమియందున్న, భూతసంఘైఃచ=ప్రాణుల సముదాయములచేతను, నిరీక్ష్యమాణఃచూడబడుచున్నవాడు (ఆయెను).

తా. అప్పుడు యుద్ధరంగమునందు విజయమును పొందిన ఆ సుగ్రీవుణ్ణి దేవతలు, సిద్ధులు, యక్షులు, భూమిమీద నివసించు వారందరూ సంతోషముతో చూచిరి. 38

" బాలానందిని " అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో తొంబదిఏడవ సర్గ సమాప్తము.

# అథ అష్టనవతితమః సర్గః

[అంగదుడు మహాపార్శ్వుణ్ణి చంపుట.]

మూ. మహోదరే తు నిహతే మహాపార్శ్వో మహాబలః,
సుగ్రీవేణ సమీక్ష్యాథ క్రోధాత్సంరక్తలోచనః,
అఙ్గదస్య చమూం భీమాం క్షోభయామాస మార్గణైః. 1

ప్ర. అ. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, మహోదరే=మహోదరుడు, నిహతే=చంపబడినవాడగుచుండగా, మహాబలః=గొప్ప బలము గల, మహాపార్శ్వః=మహాపార్శ్వుడు, సమీక్ష్య=చూచి, అథ=అటుపిమ్మట, క్రోధసంరక్తలోచనః=క్రోధముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, మార్గణైః=బాణములచేత, అఙ్గదస్య=అంగదునియొక్క, భీమామ్=భయంకరమైన,చమూమ్=సేనను, క్షోభయామాస=క్షోభింపచేసెను.

తా. మహోదరుడు సుగ్రీవునిచేత చంపబడుట చూచి మహాబలశాలియైన మహాపార్శ్వుడు కోపముతో నేత్రములు ఎఱ్ఱబడగా, బాణాలచేత అంగదుని భయంకరమైన సైన్యమును క్షోభింపచేసెను. 1

మూ. స వానరాణాం ముఖ్యానాముత్తమాఙ్గాని రాక్షసః, 2
పాతయామాస కాయేభ్యః ఫలం వృన్తాదివానిలః.

ప్ర. అ. సః రాక్షసః=ఆ రాక్షసుడు, ముఖ్యానామ్=ముఖ్యులైన, వానరాణామ్=వానరులయొక్క, ఉత్తమాఙ్గాని=శిరస్సులను, అనిలః=వాయువు, వృన్తాత్=తొడిమనుండి, ఫలమివ=ఫలమును వలె, కాయేభ్యః=శరీరములనుండి, పాతయామాస=పడగొట్టెను.

తా. ఆ రాక్షసుడు ముఖ్యులైన వానరుల శిరస్సులను, వాయువు తొడిమనుండి ఫలములను వలె, శరీరములనుండి పడగొట్టెను. 2

మూ. కేషాం చిదిషుభిర్బాహూంశ్చిచ్ఛేదాథ స రాక్షసః, 3
వానరాణాం సుసంరబ్ధః పార్శ్వం కేషాం చిదాక్షిపత్.

ప్ర. అ. అథ=మరియు, సః రాక్షసః=ఆ రాక్షసుడు, సుసంరబ్ధః- చాల తొందరపడు చున్నవాడై, కేషాం చిత్=కొందరు, వానరాణామ్=వానరులయొక్క, బాహూన్=బాహువులను, ఇషుభిః=బాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను. కేషాం

చిత్=కొందరియొక్క, పార్శ్వమ్=పార్శ్వమును, ఆక్షిపత్=కొట్టివేసెను.

తా. ఆ రాక్షసుడు బాగుగా విజృంభించి బాణాలచేత కొందరు వానరుల బాహువులను ఛేదించెను. కొందరి పార్శ్వభాగములను చెక్కివేసెను. 3

మూ. తే ఽర్దితా బాణవేగేన మహాపార్శ్వేన వానరాః, 4
విషాదవిముఖాః సర్వే బభూవుర్గతచేతసః.

ప్ర. అ. మహాపార్శ్వేన=మహాపార్శ్వునిచేత, బాణవేగేన=బాణముల వేగముచేత, అర్దితాః=పీడింపబడిన, తే వానరాః=ఆ వానరులు, సర్వే=అందరూ, విషాదవిముఖాః=దుఃఖముచేత విముఖులై, గతచేతసః=పోయిన చైతన్యము కలవారు, బభూవుః=అయిరి.

తా. మహాపార్శ్వుని బాణవేగముచే పీడింపబడిన ఆ వానరులందరూ దుఃఖముచేత యుద్ధవిముఖులై చైతన్యము లేనివారు అయిరి. 4

మూ. నిశమ్య బలముద్విగ్నమఙ్గదో రాక్షసార్దితమ్, 5
వేగం చక్రే మహావేగః సముద్ర ఇవ పర్వసు.

ప్ర. అ. అఙ్గదః=అంగదుడు, రాక్షసార్దితమ్=రాక్షసునిచేత పీడింపబడిన, ఉద్విగ్నమ్=దిగులుచెంది ఉన్న, బలమ్=సైన్యమును, నిశమ్య=విని, పర్వసు=పర్వములయందు, సముద్రః ఇవ=సముద్రమువలె, మహావేగః=గొప్ప వేగముగలవాడై, వేగమ్=వేగమును, చక్రే=చేసెను.

తా. అంగదుడు సైన్యము రాక్షసునిచేత పీడింపబడి దిగులుచెంది ఉన్నట్లు విని మహావేగవంతుడై, పర్వకాలములయందు సముద్రమువలె గొప్ప వేగమును చేసెను. 5

మూ. ఆయసం పరిఘం గృహ్య సూర్యరశ్మిసమప్రభమ్, 6
సమరే వానరశ్రేష్ఠో మహాపార్శ్వే న్యపాతయత్.

ప్ర. అ. వానరశ్రేష్ఠః=అంగదుడు, సూర్యరశ్మిసమప్రభమ్=సూర్యకిరణములతో సమానమైన కాంతిగల, ఆయసమ్=ఇనుము వికారమైన, పరిఘమ్=పరిఘను, గృహ్య=గ్రహించి, సమరే=యుద్ధమునందు, మహాపార్శ్వే=మహాపార్శ్వునిమీద, న్యపాతయత్=పడవేసెను.

తా. అంగదుడు సూర్యకిరణములతో సమానమైన కాంతి గల ఇనుప పరిఘను గ్రహించి, యుద్ధమునందు ఆ మహాపార్శ్వునిపై పడవేసెను. 6

మూ. స తు తేన ప్రహారేణ మహాపార్శ్వో విచేతనః, 7
ససూతః స్యన్దనాత్తస్మాద్విసంజ్ఞశ్చాపతద్భువి.

ప్ర. అ. సః మహాపార్శ్వః=ఆ మహాపార్శ్వుడు, తేన ప్రహారేణ=ఆ దెబ్బచేత, విచేతనః=పోయిన చైతన్యము గలవాడై, ససూతః=సారథిసహితుడై, తస్మాత్=ఆ, స్యన్దనాత్=రథమునుండి, విసంజ్ఞః=సంజ్ఞ పోయినవాడై, భువి=నేలమీద, అపతత్=పడెను.

తా. ఆ దెబ్బకు చైతన్యము కోల్పోయిన మహాపార్శ్వుడు మూర్ఛచెంది సారథితో సహా ఆ రథమునుండి క్రింద పడెను. 7

మూ. తస్యర్క్షరాజస్తేజస్వీ నీలాఞ్జనచయోపమః, 8
నిష్పత్య సుమహావీర్యః స్వయూథాన్మేఘసంనిభాత్,
ప్రగృహ్య గిరిశృఙ్గాభాం క్రుద్ధః స విపులాం శిలామ్, 9
అశ్వాన్ జఘాన తరసా బభఞ్జ స్యన్దనం చ తమ్.

ప్ర. అ. తేజస్వీ=తేజస్సు కలవాడు, నీలాఞ్జనచయోపమః=నల్లని కాటుక ప్రోగుతో సమానుడు, సుమహావీర్యః=చాల గొప్ప పరాక్రమము గలవాడు అయిన, ఋక్షరాజః=జాంబవంతుడు, క్రుద్ధః=కోపించినవాడై, మేఘసంనిభాత్=మేఘము వంటి, స్వయూథాత్=తన గుంపునుండి, నిష్పత్య=బైటకు ఎగిరి వచ్చి, గిరిశృఙ్గాభామ్=పర్వతశిఖరము వంటి కాంతి గల, విపులామ్=విశాలమైన, శిలామ్=శిలను, ప్రగృహ్య=గ్రహించి, తరసా=బలముచేత, తస్య=వానియొక్క, అశ్వాన్=గుఱ్ఱములను, జఘాన=చంపెను. తమ్=ఆ, స్యన్దనం చ=రథమును కూడ, బభఞ్జ=విరచెను.

తా. తేజఃశాలి, గొప్ప పరాక్రమము గలవాడు అయిన, నల్లని కాటుక ప్రోగు వంటి జాంబవంతుడు మేఘము వలె ఉన్న తన గుంపునుండి ఎగిరి బైటకు వచ్చి, క్రోధముతో పర్వతశిఖరము వంటి విశాలమైన శిలను గ్రహించి, బలముచేత, ఆతని గుఱ్ఱములను చంపి ఆ రథమును కూడ విరుగగొట్టెను.

మూ. ముహూర్తాల్లబ్ధసంజ్ఞస్తు మహాపార్శ్వో మహాబలః, 10
అఙ్గదం బహుభిర్బాణైర్భూయస్తం ప్రత్యవిధ్యత.

ప్ర. అ. ముహూర్తాత్=ముహూర్తకాలములో, లబ్ధసంజ్ఞః=పొందబడిన సంజ్ఞ గల, మహాబలః=గొప్ప బలము గల, మహాపార్శ్వః=మహాపార్శ్వుడు, బహుభిః=అనేకములైన, బాణైః=బాణములచేత, తమ్=ఆ, అఙ్గదమ్=అంగదుణ్ణి, భూయః=మరల, ప్రత్యవిధ్యత=కొట్టెను.

తా. మహాబలవంతుడైన మహాపార్శ్వుడు ముహూర్తకాలములో మూర్ఛనుండి తేరికొని, అనేకబాణములతో మరల అంగదుని కొట్టెను. 10

మూ. జామ్బవన్తం త్రిభిర్బాణైరాజఘాన స్తనాన్తరే, 11
ఋక్షరాజం గవాక్షం చ జఘాన బహుభిః శరైః.

ప్ర. అ. ఋక్షరాజమ్=భల్లూకరాజైన, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, స్తనాన్తరే=వక్షఃస్థలమునందు, త్రిభిః=మూడు, బాణైఃబాణాలతో, ఆజఘాన=కొట్టెను. గవాక్షం చ=గవాక్షుణ్ణి కూడ, బహుభిఃఅనేకములైన, శరైఃబాణములచేత, జఘాన=కొట్టెను.

తా. భల్లూకరాజైన జాంబవంతుణ్ణి మూడు బాణాలచేత వక్షఃస్థలమునీద కొట్టి గవాక్షుణ్ణి కూడ అనేకబాణములతో కొట్టెను. 11

మూ. గవాక్షం జామ్బవన్తం చ స దృష్ట్వా శరపీడితౌ, 12
జగ్రాహ పరిఘం ఘోరమఙ్గదః క్రోధమూర్ఛితః.

ప్ర. అ. సఃఅఙ్గదఃఆ అంగదుడు, శరపీడితౌ=శరములచేత పీడింపబడిన, గవాక్షమ్=గవాక్షుణ్ణి, జామ్బవన్తం చ=జాంబవంతుణ్ణి, దృష్ట్వా=చూచి, క్రోధమూర్ఛితఃక్రోధముతో నిండినవాడై, ఘోరమ్=భయంకరమైన, పరిఘమ్=పరిఘను, జగ్రాహ=గ్రహించెను.

తా. శరములచేత పీడింపబడిన గవాక్షుణ్ణి, జాంబవంతుణ్ణి చూచి అంగదుడు కోపావేశముతో, భయంకరమైన పరిఘను గ్రహించెను. 12

మూ. తస్యాఙ్గదః సరోషాక్షో రాక్షసస్య తమాయసమ్, 13
దూరస్థితస్య పరిఘం రవిరశ్మిసమప్రభమ్.
ద్వాభ్యాం భుజాభ్యాం సంగృహ్య భ్రామయిత్వా చ వేగవత్, 14
మహాపార్శ్వస్య చిక్షేప వధార్థం వాలినః సుతః.

ప్ర. అ. వాలినఃవాలియొక్క, సుతఃపుత్రుడైన, అఙ్గదఃఅంగదుడు, సరోషాక్షఃరోషముతో కూడిన కన్నులు కలవాడై, రవిరశ్మిసమప్రభమ్=సూర్య కిరణములతో సమానమైన కాంతిగల, ఆయసమ్=ఇనుము వికారమైన, తం పరిఘమ్=ఆ పరిఘను, ద్వాభ్యామ్=రెండు, భుజాభ్యామ్=భుజములతో, సంగృహ్య=పట్టుకొని, వేగవత్=వేగముగా, భ్రామయిత్వాచ=త్రిప్పి, దూరస్థితస్య=దూరమునందున్న, రాక్షసస్య=రాక్షసుడైన, తస్య=ఆ, మహాపార్శ్వస్య=మహాపార్శ్వనియొక్క, వధార్థమ్=వధకొరకు, చిక్షేప=విసిరెను.

తా. వాలిపుత్రుడైన అంగదుడు సూర్యకిరణములవంటి కాంతి గల ఆ ఇనుప పరిఘను రెండు చేతులతో పట్టి, వేగముగా త్రిప్పి, కోపముతో నిండిన నేత్రములు కలవాడై, దూరముగా ఉన్న ఆ మహాపార్శ్వని చంపుటకై విసరెను.

మూ. స తు క్షిప్తో బలవతా పరిఘస్తస్య రక్షసః, 15
ధనుశ్చ సశరం హస్తాచ్ఛిరస్త్రాణం చ పాతయత్.

ప్ర. అ. బలవతా=బలవంతుడైన అంగదునిచేత, క్షిప్తః=విసరబడిన, సః పరిఘుః=ఆ పరిఘు, తస్య రక్షసః=ఆ రాక్షసునియొక్క, హస్తాత్=హస్తమునుండి, సశరమ్=బాణముతో కూడిన, ధనుశ్చ=ధనస్సును, శిరస్త్రాణం చ=శిరస్సును రక్షించే ఆచ్ఛాదనమును, పాతయత్=పడగొట్టెను.

తా. బలవంతుడైన అంగదుడు విసిరిన ఆ పరిఘు ఆ రాక్షసుని హస్తమునుండి శరముతో కూడిన ధనస్సును, శిరస్త్రాణమును పడగొట్టెను.15

మూ. తం సమాపాద్య వేగేన వాలిపుత్రః ప్రతాపవాన్, 16
తలేనాభ్యహనత్క్రుద్ధః కర్ణమూలే సకుణ్డలే.

ప్ర.అ. ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, వాలిపుత్రః=అంగదుడు, క్రుద్ధః=కోపించినవాడై, తమ్=వానిని, వేగేన=వేగముతో, సమాసాద్య=పొంది, సకుణ్డలే=కుండలముతో కూడిన, కర్ణమూలే=కణతయందు, తలేన=అరచేతితో, అభ్యహనత్=కొట్టెను.

తా. ప్రతాపవంతుడైన అంగదుడు వేగముగా ఆతనిని సమీపించి, కోపముతో, కుండలాలంకృతమైన కణతమీద అరచేతితో కొట్టెను. 16

మూ. స తు క్రుద్ధో మహావేగో మహాపార్శ్వో మహాద్యుతిః, 17
కరేణైకేన జగ్రాహ సుమహాన్తం పరశ్వధమ్.

ప్ర.అ. మహావేగః=గొప్ప వేగము గల, మహాద్యుతిః=గొప్ప కాంతి గల, సః మహాపార్శ్వః=ఆ మహాపార్శ్వుడు, క్రుద్ధః=కోపించినవాడై, ఏకేన=ఒక్క, కరేణ=హస్తముచేత, సుమహాన్తమ్=చాల పెద్దదైన, పరశ్వధమ్=గండ్రగొడ్డలిని, జగ్రాహ=గ్రహించెను.

తా. గొప్ప వేగము, గొప్ప కాంతి గల మహాపార్శ్వుడు కోపించి ఒక చేతితో చాల పెద్దదైన గండ్రగొడ్డలి గ్రహించెను. 17

మూ. తం తైలధౌతం విమలం శైలసారమయం దృఢమ్, 18
రాక్షసః పరమక్రుద్ధో వాలిపుత్రే న్యపాతయత్.

ప్ర.అ. పరమక్రుద్ధః=మిక్కిలి కోపించిన, రాక్షసః=రాక్షసుడు, తైలధౌతమ్=తైలముచేత శుభ్రము చేయబడిన, విమలమ్=మాలిన్యములేని, శైలసారమయమ్=ఇనుప వికారమైన, దృఢమ్=దృఢమైన, తమ్=ఆ గండ్రగొడ్డలిని, వాలిపుత్రే=అంగదుని యందు, న్యపాతయత్=పడవేసెను.

**తా.** ఆ రాక్షసుడు చాల కోపించి తైలము పట్టించి శుద్ధము చేయబడి, నిర్మలమైన, ఇనుపవికారమైన, ఆ గండ్రగొడ్డలిని అంగదుని మీదికి విసిరెను.

మూ. తేన వామాంసఫలకే భృశం ప్రత్యవపాతితమ్, 19
అజ్గదో మోక్షయామాస పరోషః స పరశ్వధమ్.

ప్ర.అ. పరోషః=కోపముతో కూడిన, సః అజ్గదః= ఆ అంగదుడు, తేన=వానిచేత, వామాంసఫలకే=ఎడమ భుజఫలకమునందు, భృశమ్=మిక్కిలి, ప్రత్యవ పాతితమ్=పడవేయబడిన, పరశ్వధమ్=గండ్రగొడ్డలిని, మోక్షయామాస=తప్పించుకొనెను.

**తా.** రోషముతో కూడిన ఆ అంగదుడు తన ఎడమ భుడముమీదికి గురిచేసి ఆ రాక్షసుడు విసిరిన ఆ గండ్రగొడ్డలిని తప్పించుకొనెను. 19

మూ. స వీరో వజ్రసంకాశమజ్గదో ముష్టిమాత్మనః, 20
సంవర్తయత్సుసంక్రుద్ధః పితృతుల్యపరాక్రమః.

ప్ర.అ. పితృతుల్యపరాక్రమః=తండ్రితో సమానమైన పరాక్రమము గల, వీరః=వీరుడైన, సుసంక్రుద్ధః=చాల కోపించిన వాడై, ఆత్మనః=తనయొక్క, వజ్రసంకాశమ్=వజ్రమువంటి, ముష్టిమ్=పిడికిలిని, సంవర్తయామాస=బిగించెను.

**తా.** తండ్రితో సమానమైన పరాక్రమము గల వీరుడైన అంగదుడు చాల కోపించి తన వజ్రమువంటి పిడికిలిని గట్టిగా బిగించెను. 20

మూ. రాక్షసస్యాస్తనాభ్యాశే మర్మజ్ఞో హృదయం ప్రతి, 21
ఇన్ద్రాశనిసమస్పర్శం స ముష్టిం విన్యపాతయత్.

ప్ర.అ. మర్మజ్ఞః=మర్మప్రదేశమును ఎరిగిన, సః=అంగదుడు, రాక్షసస్య=రాక్షసునియొక్క, స్తనాభ్యాశే=స్తనము దగ్గర, హృదయం ప్రతి=హృదయమును గూర్చి, ఇన్ద్రాశనిసమస్పర్శమ్=ఇంద్రుని వజ్రముతో సమానమైన స్పర్శ గల, ముష్టిమ్=పిడికిలిని, విన్యపాతయత్=పడవేసెను.

**తా.** మర్మస్థానముల నెరిగిన అంగదుడు ఆ రాక్షసుని స్తనము దగ్గర హృదయమువైపు ఇంద్రుని వజ్రము వంటి స్పర్శ గల పిడికిలిని పడవేసెను.21

మూ. తేన తస్య నిపాతేన రాక్షసస్య మహామృధే, 22
పఫాల హృదయం చాస్య స పపాత హతో భువి.

ప్ర. అ. మహామృధే=ఆ మహాయుద్ధమునందు, తస్య=ఆ పిడికిలియొక్క,

తేన=ఆ, నిపాతేన=పడుటచేత, అస్య రాక్షసస్య=ఈ రాక్షసునియొక్క, హృదయమ్=హృదయము, పఫాల=బ్రద్దలయ్యెను. సః=అతడు, హతః=చంపబడినవాడై, భువి=నేలమీద, పపాత=పడెను.

తా. ఆ మహాయుద్ధములో ఆ పిడికిలి దెబ్బకు ఆ రాక్షసుని గుండె పగిలిపోయెను. అతడు చచ్చి నేలమీద పడెను. 22

మూ. తస్మిన్ వినిహతే భూమౌ తత్సైన్యం సంప్రచుక్షుభే, 23
అభవచ్చ మహాన్ క్రోధః సమరే రావణస్య తు.

ప్ర. అ. తస్మిన్=అతడు, భూమౌ=భూమియందు, వినిహతే=చచ్చి పడిపోగా, తత్=ఆ, సైన్యమ్=సైన్యము, సంప్రచుక్షుభే=క్షోభ చెందెను. సమరే=యుద్ధమునందు, రావణస్య=రావణునకు, మహాన్=గొప్ప, క్రోధః=కోపము, అభవత్ చ=కలిగెను కూడ

తా. ఆతడు చచ్చి భూమి మీద పడిపోగానే ఆ సైన్యము క్షోభ చెందెను. రావణునకు యుద్ధములో గొప్ప కోపము కలిగెను. 23

మూ. వానరాణాం ప్రహృష్టానాం సింహనాదః సుపుష్కలః, 24
స్ఫోటయన్నివ శబ్దేన లఙ్కాం సాట్టాలగోపురామ్,
సహేన్ద్రేణేవ దేవానాం నాదః సమభవన్మహాన్. 25

ప్ర.అ. ప్రహృష్టానామ్=సంతోషించిన, వానరాణామ్=వానరులయొక్క, సుపుష్కలః=చాల అధికమైన, సింహనాదః=సింహనాదము, శబ్దేన=శబ్దముచేత, సాట్టాలగోపురామ్=బురుజులతోను గోపురములతోను కూడిన, లఙ్కామ్=లంకను, శబ్దేన=శబ్దముచేత, స్ఫోటయన్నివ=బ్రద్దలుకొట్టుచున్నది వలె, సహేన్ద్రేణ=మహేంద్రునితో కూడిన, దేవానామ్=దేవతలయొక్క, మహాన్=గొప్ప, నాదః ఇవ=ధ్వని వలె, సమభవత్=ఆయెను.

తా. అప్పుడు సంతోషించిన వానరులు సింహనాదమును చేసిరి. మహేంద్రునితో కూడిన దేవతలు చేసిన మహానాదము వలె ఉన్న ఆ సింహనాదము శబ్దముచేత బురుజులతోను, గోపురములతోను కూడిన లంకను బ్రద్దలుకొట్టుచున్నట్లు ఉండెను. 24, 25

మూ. అథేన్ద్రిశత్రుస్త్రిదశాలయానాం
వనౌకసాం చైవ మహాప్రణాదమ్,
శ్రుత్వా సరోషం యుధి రాక్షసేన్ద్రిః
పువశ్చ యుద్ధాభిముఖోఽవతస్థే. 26

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే అష్టనవతితమః సర్గః.

ప్ర.అ. అథ=అటుపిమ్మట, ఇన్ద్రశత్రుఃఇంద్రుని శత్రువైన, రాక్షసేన్ద్రఃరావణుడు, యుధి=యుద్ధమునందు, త్రిదశాలయానామ్=దేవతలయొక్క, వనౌకసాం చైవ=వానరులయొక్క, మహాప్రణాదమ్=గొప్ప ధ్వనిని, శ్రుత్వా=విని, సరోషమ్=కోపముతో కూడినట్లుగా, పునశ్చ=మరల, యుద్ధాభిముఖఃయుద్ధమునకు అభిముఖుడై, అవతస్థే=నిలచెను.

తా. పిమ్మట ఇంద్రశత్రువైన రావణుడు యుద్ధభూమియందు వానరులు, దేవతలు చేయుచున్న గొప్ప ధ్వనిని విని కోపముతో మరల యుద్ధానికి సంనద్ధుడై నిలచెను. 26

" బాలానందిని " అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో తొంబదిఎనిమిదవ సర్గ సమాప్తము.

# అథ నవనవతితమః సర్గః

*[రామరావణుల యుద్ధము.]*

శ్లో. మహోదరమహాపార్శ్వౌ హతౌ దృష్ట్వా తు రాక్షసౌ,
తస్మింశ్చ నిహతే వీరే విరూపాక్షే మహాబలే, 1
ఆవివేశ మహాన్ క్రోధో రావణం తు మహామృధే,
సూతం సంచోదయామాస వాక్యం చేదమువాచ హ. 2

ప్ర.అ. రాక్షసౌ=రాక్షసులైన, మహోదరమహాపార్శ్వౌ=మహోదరమహాపార్శ్వులను, హతౌ=చంపబడినవారినిగా, దృష్ట్వా=చూచి,వీరే=వీరుడైన, మహాబలే=గొప్ప బలము గల, తస్మిన్=ఆ, విరూపాక్షే=విరూపాక్షుడు, నిహతే=చంపబడినవాడగుచుండగా, మహామృధే=మహాయుద్ధమునందు, రావణమ్=రావణుణ్ణి, మహాన్=గొప్ప, క్రోధః=కోపము, ఆవివేశ=ఆవేశించెను. సూతమ్=సారథిని, సంచోదయామాస=ప్రేరేపించెను. ఇదమ్=ఈ, వాక్యం చ=వాక్యమును కూడ,ఉవాచ హ=పలికెను.

తా. మహోదరమహాపార్శ్వులు, మహాబలశాలియైన విరూపాక్షుడు మరణించుట చూచిన రావణునకు ఆ మహాయుద్ధమునందు గొప్ప క్రోధావేశము కలిగెను. అతడు సారథిని ప్రేరేపించి ఇట్లు పలికెను. 12

మూ. నిహతానామమాత్యానాం రుద్ధస్య నగరస్య చ,
దుఃఖమేవాపనేష్యామి హత్వా తౌ రామలక్ష్మణౌ. 3

ప్ర.అ. తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, హత్వా=చంపి, నిహతానామ్=చంపబడిన, అమాత్యానామ్=మంత్రులయొక్క, రుద్ధస్య=అరికట్టబడిన, నగరస్య చ=నగరముయొక్క, దుఃఖమ్=దుఃఖమును, అపనేష్యామ్యేవ=తప్పక తొలగించెదను.

తా. ఆ రామలక్ష్మణులను సంహరించి, అమాత్యులు మరణించుటచేతను లంకానగరము ముట్టడించబడుటచేతను కలిగిన దుఃఖమును తొలగించెదను.

మూ. రామవృక్షం రణే హన్మి సీతాపుష్పఫలప్రదమ్,
ప్రశాఖా యస్య సుగ్రీవో జామ్బవాన్ కుముదో నలః, 4

ద్వివిదశ్చైవ మైన్దశ్చ అఙ్గదో గన్ధమాదనః,
హనూమాంశ్చ సుషేణశ్చ సర్వే చ హరియూథపాః. 5

ప్ర.అ. యస్య=దేనికి, సుగ్రీవః=సుగ్రీవుడు, జామ్బవాన్=జాంబవంతుడు, కుముదః=కుముదుడు, ద్వివిదశ్చైవ= ద్వివిదుడు, మైన్దశ్చ=మైందుడు, అఙ్గదః=అంగదుడు, గన్ధమాదనః=గంధమాదనుడు, హనుమాంశ్చ= హనుమంతుడు, సుషేణశ్చ=సుషేణుడు, సర్వే=సమస్తమైన, హరియూథపాశ్చ=వానరసేనానాయకులు, ప్రశాఖాః= శాఖలో అట్టి, సీతాపుష్పఫలప్రదమ్=సీత అనే పుష్పఫలములను ఇచ్చు, రామవృక్షమ్=రాము డనే వృక్షమును, రణే= యుద్ధమునందు, హన్మి=చంపెదను.

తా. సుగ్రీవ-జాంబవత్-కుముద-నల-ద్వివిద-మైంద-అంగద-గంధమాదన హనూమాన్-సుషేణాది సర్వవానరు లనే శాఖలు గల, సీత అనే పుష్పఫలముల నిచ్చు రాము డనే వృక్షమును రణములో ఛేదించెదను.

వి. "సీతాపుష్పఫలప్రదమ్" అనే దాని అర్థము సరిగా అన్వయించుటలేదు. ప్రాచ్య ప్రతిలో ఇది లేదు. వానరుల మాట మాత్రమే ఉన్నది. 4, 5

మూ. స దిశో దశ ఘోషేణ రథస్యాతిరథో మహాన్,
నాదయన్ ప్రయయౌ తూర్ణం రాఘవం చాభ్యధావత. 6

ప్ర. అ. మహాన్=గొప్ప, అతిరథః=అతిరథుడైన, సః=రావణుడు, రథస్య=రథముయొక్క, ఘోషేణ=ధ్వనిచేత, దశ=పది, దిశః=దిక్కులను, నాదయన్=ధ్వనింపచేయుచు, తూర్ణమ్=శీఘ్రముగా, ప్రయయౌ=వెళ్లెను. రాఘవమ్=రాముణ్ణి గూర్చి, అభ్యధావత=ఎదురుగా శీఘ్రముగా వెళ్లెను.

తా. మహాతిరథుడైన ఆ రావణుడు రథఘోషముచేత పది దిక్కులను ధ్వనింపచేయుచు శీఘ్రముగా రామునికి అభిముఖముగా వెళ్లెను. 6

మూ. పూరితా తేన శబ్దేన సనదీగిరికాననా,
సంచచాల మహీ సర్వా త్రస్తసింహమృగద్విజా. 7

ప్ర. అ. సనదీగిరికాననా=నదులతోను, పర్వతములతోను, అడవులతోను కూడిన, త్రస్తసింహమృగద్విజా=భయపడిన సింహములు, లేళ్లు, పక్షులు గల, సర్వా=సమస్తమైన, మహీ=భూమి, తేన శబ్దేన=ఆ శబ్దముచేత, పూరితా=నింపబడినదై,సంచచాల=చలించెను.

తా. ఆ శబ్దముచేత నింపబడి నదీ-పర్వత-వనములతో కూడిన భూమి అంతా అదరిపోయెను. సింహములు, లేళ్లు, పక్షులు భయపడినవి. 7

మూ. తామసం సుమహాఘోరం చకారాస్త్రం సుదారుణమ్,
నిర్దదాహ కపీన్ సర్వాంస్తే ప్రపేతుః సమన్తతః. 8

ప్ర.అ. సుమహాఘోరమ్=చాల భయంకరమైన, సుదారుణమ్=చాల క్రూరమైన, తామసమ్=తామస మను పేరుగల, అస్త్రమ్=అస్త్రమును, చకార=ప్రయోగించెను. సర్వాన్=సమస్తమైన, కపీన్=వానరులను, నిర్దదాహ=దహించివేసెను. తే=వాళ్లు, సమన్తతః=అంతటా, ప్రపేతుః=పడిపోయిరి.

తా. రావణుడు చాల భయంకరము, క్రూరము అయిన తామసాస్త్రమును ప్రయోగించగా అది ఆ రాక్షసుల నందరినీ కాల్చివేసెను. వారందరూ పడిపోయిరి. 8

మూ. ఉత్పపాత రజో భూమౌ తైర్భగ్నైః సంప్రధావితైః,
న హి తత్సహితుం శేకుర్బ్రహ్మణా నిర్మితం స్వయమ్. 9

ప్ర.అ. భగ్నైః=ఓడిపోయిన, సంప్రధావితైః=పారిపోవుచున్న, తైః=వాళ్లచేత, భూమౌ=భూమియందు, రజః=పరాగము, ఉత్పపాత=ఎగిరెను. బ్రహ్మణా=బ్రహ్మచేత, స్వయమ్=స్వయముగా, నిర్మితమ్=నిర్మించబడిన, తత్=దానిని, సహితుమ్=సహించుటకు, న శేకుః హి=సమర్థులు కాజాలకపోయిరి కదా.

తా. బ్రహ్మదేవుడు స్వయముగా నిర్మించిన ఆ అస్త్రమును సహించజాలక పరాజితులై ఆ వానరులు పారిపోవునపుడు భూమినుండి పరాగము ఎగసెను. 9

మూ. తాన్యనీకాన్యనేకాని రావణస్య శరోత్తమైః,
దృష్ట్వా భగ్నాని శతశో రాఘవః పర్యవస్థితః. 10

ప్ర.అ. రావణస్య=రావణునియొక్క, శరోత్తమైః=ఉత్తమములైన బాణములచేత, భగ్నాని=పరాభవము పొందింపబడిన, తాని=ఆ, అనేకాని=అనేకములైన, శతశః=వందలకొలది, అనీకాని=సైన్యములను, దృష్ట్వా=చూచి, రాఘవః=రాముడు, పర్యవస్థితః=నిలచినాడు.

తా. రావణుని శ్రేష్ఠములైన బాణాలచేత భగ్నములైన వందల కొలదిగా ఉన్న ఆ అనేక సైన్యములను చూచి రాముడు యుద్ధసన్నద్ధుడై నిలచెను. 10

మూ. తతో రాక్షసశార్దూలో విద్రావ్య హరివాహినీమ్,
స దదర్శ తతో రామం తిష్ఠన్తమపరాజితమ్, 11
లక్ష్మణేన సహ భ్రాత్రా విష్ణునా వాసవం యథా,
ఆలిఖన్తమివాకాశమవష్టభ్య మహద్ధనుః, 12

పద్మపత్రవిశాలాక్షం దీర్ఘబాహుమరిందమమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షసశార్దూలః=రాక్షసశ్రేష్ఠుడైన, సః=రావణుడు, హరివాహినీమ్=వానరసైన్యమును, విద్రావ్య=పారద్రోలి, తతః=అటుపిమ్మట, విష్ణునా=విష్ణువుతో, వాసవం యథా=దేవేంద్రుడువలె, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, మహత్=గొప్ప, ధనుః=ధనస్సును, అవష్టభ్య=ఆనుకొని, తిష్ఠన్తమ్=నిలచి ఉన్న, అపరాజితమ్=ఓడింపబడని, ఆకాశమ్=ఆకాశమును, ఆలిఖన్తమ్=ఒరయుచున్నాడా అన్నట్లున్న, పద్మపత్రవిశాలాక్షమ్=పద్మము రేకులవలె విశాలములైన నేత్రములు గల, దీర్ఘబాహుమ్=దీర్ఘములైన బాహువులు గల, అరిందమమ్=శత్రుసంహారకుడైన, రామమ్=రాముణ్ణి, దదర్శ=చూచెను.

తా. రాక్షసశ్రేష్ఠుడైన రావణుడు వానరసేనను పారద్రోలి, పిమ్మట ఉపేంద్రునితో కూడిన దేవేంద్రుడువలె సోదరుడైన లక్ష్మణునితో కలసి ఉన్న, ఎవ్వరిచేతా ఓడింపబడని రాముణ్ణి చూచెను. పద్మపత్రములవలె విశాలములైన నేత్రములు గల, దీర్ఘబాహువు, శత్రుసంహారకుడూ అయిన ఆ రాముడు ధనస్సుమీద ఆనుకొని నిలచి ఆకాశమును ఒరయుచున్నాడా అన్నట్లు కనబడుచుండెను.

మూ. తతో రామో మహాతేజాః సౌమిత్రిసహితో బలీ, 13
వానరాంశ్చ రణే భగ్నానాపతన్తం చ రావణమ్,
సమీక్ష్య రాఘవో హృష్టో మధ్యే జగ్రాహ కార్ముకమ్. 14

ప్ర.అ. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, బలీ=బలవంతుడైన, రాఘవః=రఘువంశసంజాతుడైన, సౌమిత్రిసహితః=లక్ష్మణునితో కూడిన, రామః=రాముడు, రణే=యుద్ధమునందు, భగ్నాన్=పరాజితులైన, వానరాన్ చ=వానరులను, ఆపతన్తమ్=శీఘ్రముగా వచ్చుచున్న, రావణమ్=రావణుణ్ణి, సమీక్ష్య=చూచి, హృష్టః=సంతోషించినవాడై, కార్ముకమ్=ధనస్సును, మధ్యే=మధ్యయందు, జగ్రాహ=గ్రహించెను.

తా. పిమ్మట గొప్ప తేజస్సూ, బలమూ కల రఘువంశసంజాతుడైన లక్ష్మణసమేతుడైన రాముడు యుద్ధములో ఓడిపోయిన వానరులను, తన మీదికి వచ్చుచున్న రావణునీ చూచి సంతోషముతో, ధనస్సును మధ్య భాగమునందు పట్టుకొనెను. 13, 14

మూ. విస్ఫారయితుమారేభే తతః స ధనురుత్తమమ్,
మహావేగం మహానాదం నిర్భిన్దన్నివ మేదినీమ్. 15

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సః=రాముడు,ఉత్తమమ్=ఉత్తమము, మహావేగమ్=గొప్ప వేగము గలది, మహానాదమ్=గొప్ప ధ్వని కలదీ అయిన,

ధనుఃధనస్సును, మేదినీమ్=భూమిని, నిర్భిన్దన్నివ=బ్రద్దలు కొట్టుచున్నాడా అన్నట్లు, విస్ఫారయితుమ్=చరచుటకు, ఆరేభే=ప్రారంభించెను.

తా. పిమ్మట రాముడు భూమిని బ్రద్దలుకొట్టుచున్నాడా అన్నట్లు గొప్ప వేగము, మహోధ్వనీ గల ఉత్తమమైన ధనస్సును చరచుటకు ప్రారంభించెను.15

మూ. రావణస్య చ బాణౌఘై రామవిస్ఫారితేన చ,
శబ్దేన రాక్షసాస్తేన పేతుశ్చ శతశస్తదా. 16

ప్ర. అ. తదా=అప్పుడు, రావణస్య=రావణునియొక్క, బాణౌఘైుఃబాణసముదాయములచేతను, రామవిస్ఫారితేన=రాముని ధనస్సు చరచుటచేతను కలిగిన, తేన=ఆ, శబ్దేన=శబ్దముచేత, తే=ఆ, రాక్షసాఃరాక్షసులు, శతశఃవందల కొలది, పేతుఃచ=పడిపోయిరి.

తా. రాముని ధనుష్టంకారధ్వనిచేతను, రావణుని బాణధ్వనిచేతను, వందలకొలది రాక్షసులు క్రింద పడిపోయిరి. 16

మూ. తయోఃశరపథం ప్రాప్య రావణో రాజపుత్రయోఃఽ,
ప బభౌ చ యథా రాహుఃసమీపే శశిసూర్యయోఃఽ. 17

ప్ర. అ. సఃఆ, రావణఃరావణుడు, తయోఃఆ, రాజపుత్రయోఃరాజకుమారులయొక్క, శరపథమ్=బాణమార్గమును, ప్రాప్య=పొంది, శశిసూర్యయోఃచంద్రసూర్యులయొక్క, సమీపే=సమీపమునందు, రాహుఃయథా=రాహువు వలె, బభౌ=ప్రకాశించెను.

తా. ఆ రామలక్ష్మణుల బాణమార్గమునం దున్న ఆ రావణుడు చంద్రసూర్యుల సమీపమునం దున్న రాహువు వలె ప్రకాశించెను. 17

మూ. తమిచ్ఛన్ ప్రథమం యోద్ధుం లక్ష్మణో నిశితైఃశరైఃఽ,
ముమోచ ధనురాయమ్య శరానగ్నిశిఖోపమాన్. 18

ప్ర.అ. ప్రథమమ్=ముందుగా, నిశితైఃవాడియైన, శరైఃబాణములచేత, తమ్=వానిని, యోద్ధుమ్=యుద్ధముచేయుటకు, ఇచ్ఛన్=కోరుచున్న, లక్ష్మణఃలక్ష్మణుడు, ధనుఃధనస్సును, ఆయమ్య=వంచి, అగ్నిశిఖోపమాన్=అగ్నిశిఖలతో సమానములైన, శరాన్=బాణములను, ముమోచ=విడిచెను.

తా. ముందుగా తాను వాడియైన బాణములతో వానితో యుద్ధము చేయవలె నను కోరికతో లక్ష్మణుడు ధనస్సు వంచి అగ్నిశిఖలవంటి శరములను విడచెను. 18

మూ. తాన్ముక్తమాత్రానాకాశే లక్ష్మణేన ధనుష్మతా,
బాణాన్ బాణైర్మహాతేజా రావణః ప్రత్యవారయత్. 19

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రావణః=రావణుడు, ధనుష్మతా=ధనస్సు గల, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, ముక్తమాత్రాన్=విడువబడిన, తాన్=ఆ, బాణాన్=బాణములను, బాణైఃబాణములచేత, ఆకాశే=ఆకాశమునందు, ప్రత్యవారయత్=నివారించెను.

తా. గొప్ప తేజస్సు గల రావణుడు ధనుర్ధారియైన లక్ష్మణుడు ప్రయోగించిన వెంటనే ఆ బాణములను బాణములచేత ఆకాశమునందే నివారించెను. 19

మూ. ఏకమేకేన బాణేన త్రిభిస్త్రీన్ దశభిర్దశ,
లక్ష్మణస్య ప్రచిచ్ఛేద దర్శయన్ పాణిలాఘవమ్. 20

ప్ర. అ. పాణిలాఘవమ్=హస్తలాఘవమును, దర్శయన్=చూపుచు, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, ఏకమ్=ఒక బాణమును, ఏకేన బాణేన=ఒక బాణముచేత, త్రిభిఃమూడు బాణములచేత, త్రీన్=మూడు బాణములను, దశభిఃపది బాణములచేత, దశ=పది బాణములను, ప్రచిచ్ఛేద=ఛేదించెను.

తా. రావణుడు హస్తలాఘవమును చూపుచు లక్ష్మణుని ఒక బాణమును ఒక బాణముచేతను, మూడు బాణములను మూడింటిచేతను, పది బాణములను పదింటిచేతను ఛేదించెను. 20

మూ. అభ్యతిక్రమ్య సౌమిత్రిం రావణః సమితింజయః,
ఆససాద రణే రామం స్థితం శైలమివాపరమ్. 21

ప్ర.అ. సమితింజయఃయుద్ధమును జయించు, రావణఃరావణుడు, సౌమిత్రిమ్=లక్ష్మణుణ్ణి, అభ్యతిక్రమ్యదాటి, రణేయుద్ధమునందు, అపరమ్=మరియొక, శైలమివపర్వతము వలె,స్థితమ్=నిలచి ఉన్న, రామమ్=రాముణ్ణి, ఆససాదపొందెను.

తా. యుద్ధములు జయించు రావణుడు లక్ష్మణుణ్ణి దాటి వెళ్లి యుద్ధమునందు పర్వతమువలె అకంప్యుడై నిలచి యున్న రాముణ్ణి సమీపించెను.

మూ. స రాఘవం సమాసాద్య క్రోధసంరక్తలోచనః,
వ్యసృజచ్ఛరవర్షాణి రావణో రాక్షసేశ్వరః. 22

ప్ర. అ. రాక్షసేశ్వరఃరాక్షసరాజైన, సఃరావణఃఆ రావణుడు, రాఘవమ్=రాముణ్ణి, సమాసాద్య= సమీపించి, క్రోధసంరక్తలోచనఃకోపముచేత,

ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, శరవర్షాణి=బాణవర్షములను, వ్యసృజత్=విడచెను.

తా. రాక్షసప్రభువైన ఆ రావణుడు రాముణ్ణి సమీపించి, క్రోధముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై బాణవర్షములు కురిపించెను. 22

మూ. శరధారాస్తతో రామో రావణస్య ధనుశ్చ్యుతాః,
దృష్ట్వైవాపతితాః శీఘ్రం భల్లాన్ జగ్రాహ సత్వరమ్. 23

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, రావణస్య=రావణుని యొక్క, ధనుశ్చ్యుతాః=ధనస్సునుండి బయలుదేరిన, ఆపతితాః=వచ్చిపడిన, శరధారాః=బాణధారలను, దృష్ట్వైవ=చూడగానే, శీఘ్రమ్=శీఘ్రముగా, సత్వరమ్=తొందరగా, భల్లాన్=భల్లబాణములను, జగ్రాహ=గ్రహించెను.

తా. రాముడు రావణుని ధనస్సునుండి వెడలి వచ్చుచున్న బాణధారలను చూడగానే శీఘ్రముగా భల్లబాణములను గ్రహించెను. 23

మూ. తాన్ శరౌఘాంస్తతో భల్లైస్తీక్ష్ణైశ్చిచ్ఛేద రాఘవః,
దీప్యమానాన్ మహాఘోరాన్ క్రుద్ధానాశీవిషానివ. 24

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రాముడు, దీప్యమానాన్=ప్రకాశించుచున్న, మహాఘోరాన్=చాల భయంకరములైన, క్రుద్ధాన్=కోపించిన, ఆశీవిషానివ=సర్పములువలె ఉన్న, తాన్=ఆ, శరౌఘాన్= బాణసముదాయములను, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, భల్లైః=భల్లబాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను.

తా. రాముడు కోపించిన సర్పముల వలె ఉన్న, ప్రకాశించుచున్న, చాల భయంకరములైన ఆ బాణసముదాయములను వాడియైన భల్లబాణములచేత ఛేదించెను. 24

మూ. రాఘవో రావణం తూర్ణం రావణో రాఘవం తథా,
అన్యోన్యం వివిధైస్తీక్ష్ణైః శరవర్షైర్వవర్షతుః. 25

ప్ర. అ. రాఘవః=రాముడు, రావణమ్=రావణునీ, తథా=మరియు, రావణః=రావణుడు, రాఘవమ్=రాముణ్ణీ, తూర్ణమ్=శీఘ్రముగా, అన్యోన్యమ్=పరస్పరము, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, శరవర్షైః=బాణవర్షములచేత, వవర్షతుః=వర్షించిరి.

తా. రాముడు రావణునిమీదా, రావణుడు రాముని మీదా పరస్పరము వాడియైన బాణముల వర్షము వర్షించిరి. 25

మూ. చేరతుశ్చ చిరం చిత్రం మండలం సవ్యదక్షిణమ్,
బాణవేగాత్పరిత్క్షిప్తావన్యోన్యమపరాజితౌ. 26

ప్ర. అ. బాణవేగాత్=బాణముల వేగమువలన, స ముత్క్షిప్తా=దూరము చేయబడిన, అన్యోన్యమ్=పరస్పరము, అపరాజితౌ=పరాజితులు కాని వారిద్దరూ, సవ్యదక్షిణమ్=ఎడమ కుడి వైపులకు, చిత్రమ్=చిత్రమైన, మణ్డలమ్=మండలాకార భ్రమణమును, చిరమ్=చిరకాలము, చక్రతుఃచేసిరి.

తా. బాణముల వేగముచేత ఒకరి కొకరు దూర మగుచు, పరస్పరము పరాజితులు కాని ఆ రామరావణులు చిత్రముగా, కుడి ఎడమల వైపు మండలభ్రమణములు (గుండ్రముగా తిరుగుచు యుద్ధముచేయుట) చేసిరి. 26

మూ. తయోర్భూతాని విత్రేసుర్యుగపత్సంప్రయుధ్యతోః,
రౌద్రయోః సాయకముచోర్యమాన్తకనికాశయోః. 27

ప్ర. అ. రౌద్రయోఃభయంకరులు, సాయకముచోఃబాణములను విడుచు చున్న వారు, యమాన్తకనికాశయోఃయమునితోను మృత్యుదేవతతోను సమానులు అయిన, తయోఃవారిద్దరూ, యుగపత్=ఒక్కమారుగా, సంప్రయుధ్యతోఃయుద్ధము చేయుచుండగా, భూతాని=ప్రాణులు, విత్రేసుఃభయపడినవి.

తా. భయంకరులు, యమునితోను మృత్యుదేవతతోను సమానులు అయిన వారిద్దరూ ఒక్కసారిగా బాణములు విడచుచు యుద్ధము చేయుచుండగా ప్రాణులు భయపడినవి. 27

మూ. సతతం వివిధైర్బాణైర్బభూవ గగనం తదా,
ఘనైరివాతపాపాయే విద్యున్మాలాసమాకులైః. 28

ప్ర. అ. తదా=అప్పుడు, గగనమ్=ఆకాశము, ఆతపాపాయే=గ్రీష్మాం తమునందు, విద్యున్మాలాసమాకులైఃమెరుపుల పంక్తులతో వ్యాకులములైన, ఘనైఃఇవ=మేఘములచేత వలె, వివిధైఃఅనేకవిధములైన, బాణైఃబాణములచేత, సతతమ్=దట్టమైనది, బభూవ=ఆయెను.

తా. అప్పుడు ఆకాశము, గ్రీష్మాంతమునందు మెరుపుల పంక్తులతో వ్యాకులములైన మేఘములచేత వలె, అనేకవిధములైన బాణములచేత దట్టముగా వ్యాప్తమాయెను. 28

మూ. గవాక్షితమివాకాశం బభూవ శరవృష్టిభిః,
మహావేగైః సుతీక్ష్ణాగ్రైర్గృధ్రపత్రైః సువాజితైః. 29

ప్ర. అ. మహావేగైఃగొప్ప వేగము గల, సుతీక్ష్ణాగ్రైఃచాల తీక్ష్ణమైన అగ్రభాగములు గల, గృధ్రపత్రైఃగ్రద్దల రెక్కలచేత, సువాజితైఃబాగా వేగము కలవిగా చేయబడిన, శరవృష్టిభిఃబాణముల వర్షములచేత, ఆకాశమ్=ఆకాశము,

గవాక్షితమివ=కిటికీలు కలదిగా చేయబడినట్లు, బభూవ=ఆయెను.

తా. గొప్ప వేగము, బాగా వాడియైన అగ్రభాగములూ కలవి, గ్రద్దల రెక్కలు కట్టి మంచి వేగము కలుగునట్లు చేయబడినవి అయిన బాణముల వర్షములచేత ఆకాశము కిటికీలతో నింపబడినట్లు ఆయెను. 29

మూ. శరాన్ధకారమాకాశం చక్రతుః ప్రథమం తదా,
గతేఽస్తం తపనే చాపి మహామేఘావివోత్థితౌ. 30

ప్ర. అ. తదా=అప్పుడు, ప్రథమమ్=ముందుగా, ఆకాశమ్=ఆకాశమును, శరాన్ధకారమ్=శరములచేత చీకటిగా, చక్రతుఃచేసిరి. తపనే=సూర్యుడు, అస్తంగతే చాపి=అస్తమించిన పిమ్మటకూడ, ఉత్థితౌ=లేచిన, మహామేఘావివ=పెద్దమేఘములు వలె, (చీకటిగా చేసిరి).

తా. అప్పుడు ముందుగా ఆకాశమును శరములచేత అంధకారమయముగా చేసిరి. సూర్యాస్తమయము తరవాత కూడ పైకి లేచిన మేఘములు వలె అంధకారము చేసిరి. 30

మూ. తయోరభూన్మహద్యుద్ధమన్యోన్యవధకాఙ్క్షిణోః,
అనాసాద్యమచిన్త్యం చ వృత్రవాసవయోరివ. 31

ప్ర. అ. అన్యోన్యవధకాఙ్క్షిణోఃపరస్పరముయొక్క వధను కోరుచున్న, తయోఃవారిద్దరికీ, వృత్రవాసవయోరివ=వృత్రాసురునకు ఇంద్రునకు వలె, అనాసాద్యమ్=దగ్గరగా చేరశక్యముకాని, అచిన్త్యం చ=ఊహింప శక్యము కాని, మహత్=గొప్ప, యుద్ధమ్=యుద్ధము, అభూత్=ఆయెను.

తా. పరస్పరము చంపుకొనగోరుచున్న వారిద్దరకీ, వృత్రాసురదేవేంద్రులకు వలె దగ్గరకు వెళ్లుటకు గాని, ఊహించుటకు కాని శక్యము కాని గొప్ప యుద్ధము జరిగెను. 31

మూ. ఉభౌ హి పరమేష్వాసావుభౌ యుద్ధవిశారదౌ,
ఉభావస్త్రవిదాం ముఖ్యావుభౌ యుద్ధే విచేరతుః. 32

ప్ర. అ. ఉభౌ=ఇద్దరూ కూడ, పరమేష్వాసౌ=గొప్ప ధనస్సులు కలవారు. ఉభౌ=ఇద్దరూ, యుద్ధవిశారదౌ=యుద్ధమునందు నేర్పు గలవారు. ఉభౌ=ఇద్దరూ, అస్త్రవిదామ్=అస్త్రవేత్తలలో, ముఖ్యౌ=ముఖ్యులు. ఉభౌ=ఇద్దరూ, యుద్ధే=యుద్ధమునందు, విచేరతుఃసంచరించిరి.

తా. ఇద్దరూ గొప్ప ధనస్సులు కలవారే. ఇద్దరూ యుద్ధమునందు నేర్పు గలవారే. ఇద్దరూ అస్త్రవేత్తలలో ప్రధానులే. అట్టి వారిద్దరూ యుద్ధములో

సంచరించిరి. 32

మూ. ఉభౌ హి యేన ప్రజతస్తేన తేన శరోర్మయః,
ఊర్మయో వాయునా విద్ధా జగ్ముః సాగరయోరివ. 33

ప్ర. అ. ఉభౌ=వారిద్దరూ, యేన=ఏ మార్గముచేత, ప్రజతుఃవెళ్లిరో, తేన తేన= ఆ యా మార్గముచేత, శరోర్మయఃబాణతరంగములు, సాగరయోఃరెండు సముద్రముల యొక్క, వాయువిద్ధాఃవాయువుచేత కొట్టబడిన, ఊర్మయఃఇవతరంగములు వలె, జగ్ముఃవెళ్లినవి.

తా. వారిద్దరూ ఏ యే వైపునకు వెళ్లిరో ఆ వైపునకు, రెండు సముద్రములందు వాయువుచేత ఎగురగొట్టబడిన తరంగముల వలె బాణతరంగములు వెళ్లినవి. 33

మూ. తతః సంసక్తహస్తస్తు రావణో లోకరావణః,
నారాచమాలాం రామస్య లలాటే ప్రత్యముఞ్చత. 34

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, సంసక్తహస్తఃనేర్పుగల హస్తములు గల, లోకరావణఃలోకములను ఏడ్పించిన, రావణఃరావణుడు, రామస్యరామునియొక్క, లలాటేలలాటమునందు, నారాచమాలామ్నారాచబాణముల పంక్తిని,ప్రత్యముఞ్చతవిడచెను.

తా. పిమ్మట హస్తనైపుణ్యము గల, లోకములను ఏడ్పించిన రావణుడు రాముని లలాటము మీద వరుసగా కొన్ని నారాచబాణములను నాటెను.34

మూ. రౌద్రచాపప్రయుక్తాం తాం నీలోత్పలదలప్రభామ్,
శిరసాధారయద్రామో న వ్యథామభ్యపద్యత. 35

ప్ర. అ. రౌద్రచాపప్రయుక్తామ్భయంకరమైన ధనస్సునుండి ప్రయోగింప బడిన, నీలోత్పలదలప్రభామ్నల్లకలువల దళముల వంటి కాంతి గల, తామ్ఆ నారాచమాలను, రామఃరాముడు, శిరసాశిరస్సుచేత, అధారయత్ధరించెను. వ్యథామ్వ్యథను, న అభ్యపద్యతపొందలేదు.

తా. భయంకరమైన ధనస్సునుండి వెలువడిన, నల్ల కలువల దళముల వంటి కాంతి గల ఆ నారాచబాణమాలను రాముడు శిరస్సుతో ధరించెను. ఏ మాత్రము వ్యథ చెందలేదు. 35

మూ. అథ మన్త్రానభిజపన్ రౌద్రమస్త్రముదీరయన్,
శరాన్ భూయఃసమాదాయ రామఃక్రోధసమన్వితః, 36
ముమోచ చ మహాతేజాశ్చాపమాయమ్య వీర్యవాన్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రామఃరాముడు, క్రోధసమన్వితఃక్రోధముతో కూడినవాడై, మన్త్రాన్=మంత్రములను, అభిజపన్=జపించుచు, రౌద్రమ్ అస్త్రమ్=రౌద్రాస్త్రమును, ఉదీరయన్=పలుకుచు, భూయఃమరల, శరాన్=బాణములను, సమాదాయ=గ్రహించి, చాపమ్=ధనస్సును, ఆయమ్య=వంచి, ముమోచ చ=విడచెను.

తా. పిమ్మట గొప్ప తేజస్సు, పరాక్రమమూ గల రాముడు కోపించి, మంత్రములను జపించుచు, రౌద్రాస్త్రమును ఉచ్చరించుచు మరల బాణములు గ్రహించి ధనస్సు వంచి వాటిని ప్రయోగించెను. 36

మూ. తే మహామేఘసంకాశే కవచే పతితాఃశరాఃా, 37
అవధ్యే రాక్షసేన్ద్రస్య న వ్యథాం జనయంస్తదా.

ప్ర. అ. రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, మహామేఘసంకాశే=మహామేఘముతో సమానమైన, అవధ్యే=ఛేదింప శక్యము కాని, కవచే=కవచమునందు, పతితాఃపడిన, తే శరాఃఆ బాణములు, తదా=అప్పుడు, వ్యథామ్=వ్యథను, న జనయన్=కలిగించలేదు.

తా. రావణుని మహామేఘము వంటి అభేద్యమైన కవచముమీద పడిన ఆ బాణములు ఆతనికి వ్యథను కలిగించలేదు. 37

మూ. పునరేవాథ తం రామో రథస్థం రాక్షసాధిపమ్, 38
లలాటే పరమాస్త్రేణ సర్వాస్త్రకుశలోఽభినత్.

ప్ర. అ. అథ=పిమ్మట, సర్వాస్త్రకుశలఃఅన్ని అస్త్రములందు నేర్పు గల, రామఃరాముడు, రథస్థమ్=రథమునందున్న, తం రాక్షసాధిపమ్=ఆ రావణున్ని, పునరేవ=మరల, పరమాస్త్రేణ=గొప్ప అస్త్రముచేత, లలాటే=లలాటమునందు, అభినత్=భేదించెను.

తా. పిమ్మట సమస్తమైన అస్త్రములందు నేర్పుగల రాముడు ఆ రావణున్ని గొప్ప అస్త్రముచేత లలాటమునందు మరల కొట్టెను. 38

మూ. తే భిత్త్వా బాణరూపాణి పఞ్చశీర్షా ఇవోరగాఃా, 39
శ్వసన్తో వివిశుర్భూమిం రావణప్రతికూలితాఃా.

ప్ర. అ. తే=ఆ బాణములు, పఞ్చశీర్షాఃఐదు శిరస్సులు గల, ఉరగాఃా ఇవ=సర్పములు వలె, బాణరూపాణి=రావణుని బాణముల రూపములను, భిత్త్వా=భేదించి, రావణప్రతికూలితాఃరావణునిచేత ప్రతికూలము చేయబడినవై, శ్వసన్తఃనిట్టూర్చుచు, భూమిమ్=భూమిని, వివిశుఃప్రవేశించినవి.

తా. రాముడు ప్రయోగించిన బాణములు ఐదు శిరస్సులు గల సర్పములు వలె రావణుని బాణముల రూపములను భేదించి రావణునిచేత త్రిప్పి కొట్టబడినవై, చప్పుడు చేయుచు, భూమిలో ప్రవేశించినవి. 39

మూ. నిహత్య రాఘవస్యాస్త్రం రావణః క్రోధమూర్ఛితః, 40
ఆసురం సుమహాఘోరమన్యదస్త్రం చకార సః.

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, రాఘవస్య=రామునియొక్క, అస్త్రమ్=అస్త్రమును, నిహత్య=కొట్టివేసి, క్రోధమూర్ఛితః=క్రోధావిష్టుడై, సుమహాఘోరమ్=చాల భయంకరమైన, అన్యత్=మరియొక్క, ఆసురమ్ అస్త్రమ్=ఆసురాస్త్రమును, చకార=చేసెను.

తా. ఆ రావణుడు రాముని అస్త్రమును కొట్టివేసి క్రోధావేశముతో మరి యొక ఆసురాస్త్రమును ప్రయోగించెను. 40

మూ. సింహవ్యాఘ్రముఖాంశ్చాపి కఙ్కకాకముఖానపి, 41
గృధ్రశ్యేనముఖాంశ్చాపి శృగాలవదనాంస్తథా,
ఈహామృగముఖాంశ్చాపి వ్యాదితాస్యాన్ భయావహాన్, 42
పఞ్చాస్యాన్ లేలిహానాంశ్చ ససర్జ నిశితాన్ శరాన్.

ప్ర. అ. సింహవ్యాఘ్రముఖాన్ చ అపి=సింహముల ముఖములు వ్యాఘ్రముఖములు గల, కఙ్కకాకముఖానపి=కంకపక్షులయొక్క కాకులయొక్క ముఖములు గల, గృధ్రశ్యేనముఖాంశ్చాపి=గ్రద్దలయొక్క డేగలయొక్క ముఖములు గల, తథా=మరియు, శృగాలవదనాన్=నక్కల ముఖములు గల, ఈహామృగ ముఖాంశ్చాపి=తోడేళ్ళ ముఖములు గల, వ్యాదితాస్యాన్=తెరవబడిన ముఖములు గల బాణములను, భయావహాన్=భయమును కలిగించు, పఞ్చాస్యాన్=ఐదు ముఖములు గల, లేలిహానాంశ్చ=సర్పాకారములు ఉన్న, నిశితాన్=వాడియైన, శరాన్=బాణములను, ససర్జ=విడచెను.

తా. నోరు తెరచుకొని ఉన్న సింహములు, పెద్దపులులు, కంకములు, కాకులు, గ్రద్దలు, డేగలు, నక్కలు, తోడేళ్ళు ఈ జంతువుల ముఖములు గల బాణములను, భయంకరములైన ఐదు ముఖాల సర్పాల రూపములో ఉన్న వాడియైన బాణములను ప్రయోగించెను. 41, 42

మూ. శరాన్ ఖరముఖాంశ్చాన్యాన్వరాహముఖసంశ్రితాన్, 43
శ్వానకుక్కుటవక్త్రాంశ్చ మకరాశీవిషాననాన్,
ఏతాంశ్చాన్యాంశ్చ మాయావీ ససర్జ నిశితాన్ శరాన్. 44
రామం ప్రతి మహాతేజాః క్రుద్ధః సర్ప ఇవ శ్వసన్.

ప్ర. అ. మహాతేజాఃగొప్ప తేజస్సు గల, మాయావీ=మాయావంతుడైన ఆ రావణుడు, ఖరముఖాన్=గాడిదల ముఖములు గల, శరాన్=బాణములను, వరాహముఖసంశ్రితాన్=వరాహముఖములు గల, అన్యాన్=ఇతరబాణములను, శ్వాన కుక్కుటవక్త్రాంశ్చ=కుక్కలయొక్క కోళ్లయొక్క ముఖములు గలవాటిని, మక రాశీవిషాననాన్=మొసళ్లయొక్క, సర్పములయొక్క ముఖములు గలవి అయిన బాణములను, ఏతాన్=వీటిని, అన్యాన్=ఇతరములైన, శరాన్ చ=బాణములను, క్రుద్ధఃకోపించిన, సర్పఃఇవ=సర్పము వలె, శ్వసన్=నిట్టూర్చుచు, రామం ప్రతి=రాముణ్ణి గూర్చి, ససర్జ=విడచెను.

తా. మహాతేజఃశాలీ మాయావీ అయిన ఆ రావణుడు కోపించిన సర్పమువలె బుసలు కొట్టుచు, గాడిదల ముఖములు, వరాహముల ముఖములు, కుక్కల ముఖములు, కోళ్ల ముఖములు, మకర-సర్పముల ముఖములు గల బాణములను, ఇంకా మరికొన్ని వాడియైన బాణములను రామునిమీద ప్రయోగించెను. 43, 44

మూ. ఆసురేణ సమావిష్టఃపోఽస్త్రేణ రఘుపుంగవఃపావకోపమఃసఃపావకమ్ అస్త్రమ్ పావకాస్త్రమును, ససర్జ=సృష్టించెను. 45

ససర్జాస్త్రం మహోత్సాహఃపావకం పావకోపమఃపావకాస్త్రమును ప్రయోగించెను. 45

ప్ర. అ. ఆసురేణ అస్త్రేణ=ఆసురాస్త్రముచేత, సమావిష్టఃచుట్టబడిన, మహోత్సాహఃగొప్ప ఉత్సాహము గల, పావకోపమఃఅగ్నితో సమానుడైన, సఃఆ, రఘుపుంగవఃరాముడు, పావకమ్ అస్త్రమ్పావకాస్త్రమును, ససర్జ=సృష్టించెను.

తా. ఆ ఆసురాస్త్రముచేత ఆక్రమింపబడి గొప్ప ఉత్సాహము గల, అగ్నితో సమానుడైన రాముడు పావకాస్త్రమును ప్రయోగించెను. 45

మూ. అగ్నిదీప్తముఖాన్ బాణాంస్తత్ర సూర్యముఖానపి, 46
చన్ద్రార్ధచన్ద్రవక్త్రాంశ్చ ధూమకేతుముఖానపి,
గ్రహనక్షత్రవర్ణాంశ్చ మహోల్కాముఖసంస్థితాన్, 47
విద్యుజ్జిహ్వోపమాంశ్చాపి ససర్జ వివిధాన్ శరాన్.

ప్ర. అ. తత్ర=అక్కడ, అగ్నిదీప్తముఖాన్=అగ్నిచేత మండుచున్న ముఖములు గల, బాణాన్=బాణములను, సూర్యముఖానపి=సూర్యుని వంటి ముఖములు గల బాణములను, చన్ద్రార్ధచన్ద్రవక్త్రాన్ చ=చంద్రుని వంటి అర్ధచంద్రుని వంటి ముఖములు గల బాణములను, ధూమకేతుముఖానపి=తోకచుక్క వంటి ముఖము కల బాణములను, గ్రహనక్షత్రవర్ణాంశ్చ=గ్రహములయొక్క నక్షత్రములయొక్క వర్ణము గల బాణములను, మహోల్కాముఖసంస్థితాన్=పెద్ద ఉల్కల (అగ్నిపిండ ముల) వంటి ముఖములతో ఉన్న బాణములను, విద్యుజ్జిహ్వోపమాన్=మెరుపు

నాలుకల వంటి బాణములను, వివిధాన్=అనేకవిధములైన, శరాన్=బాణములను, ససర్జ=ప్రయోగించెను.

తా. అక్కడ రాముడు అనేకవిధములైన బాణములు ప్రయోగించెను. అగ్నితో మండుచున్న ముఖములు గలవి, సూర్యుని వంటి ముఖములు గలవి, చంద్ర-అర్ధచంద్రాకారములైన ముఖములు గలవి, ధూమకేతువులవంటి ముఖములు గలవి, గ్రహ-నక్షత్రములవంటి రంగులు గలవి, పెద్ద ఉల్కల వంటి ముఖము లున్నవి, మెరపునాలుక ల వంటివి అయిన బాణములు ప్రయోగించెను.

మూ. తే రావణశరా ఘోరా రాఘవాస్త్రసమాహతాః, 48
విలయం జగ్ముర్ఆకాశే జగ్ముశ్చైవ సహస్రశః.

ప్ర. అ. రాఘవాస్త్రసమాహతాః=రాముని అస్త్రముచేత కొట్టబడిన, తే=ఆ,ఘోరాః=భయంకరములైన, రావణశరాః=రావణుని బాణములు, ఆకాశే=ఆ కాశమునందు, విలయమ్=లయమును, జగ్ముఃపొందినవి. సహస్రశః=వేలకొలది ముక్కలుగా, జగ్ముఃవెళ్ళినవి.

తా. భయంకరములైన రావణుని బాణములు రాముని అస్త్రముచేత కొట్టబడినవై ఆకాశమునందు నశించి వేలకొలది ముక్కలుగా అయి పడిపోయినవి.

మూ. తదస్త్రం నిహతం దృష్ట్వా రామేణాక్లిష్టకర్మణా, 49
హృష్టా నేదుస్తతః సర్వే కపయః కామరూపిణః.
సుగ్రీవప్రముఖా వీరాః సంపరిక్ష్వజ్య రాఘవమ్. 50

ప్ర. అ. అక్లిష్టకర్మణా=శ్రమపడకుండగా పనులు చేయు, రామేణ=రాముని చేత, నిహతమ్=కొట్టివేయబడిన, తత్=ఆ, అస్త్రమ్=అస్త్రమును, దృష్ట్వా=చూచి, తతఃఅటుపిమ్మట, కామరూపిణఃస్వేచ్ఛారూపములు గల, సుగ్రీవప్రముఖాఃసు గ్రీవుడుమొదలైన, వీరాఃవీరులైన, సర్వే=అందరు, కపయఃవానరులు, హృష్టాఃసంతోషించిన వారై, రామమ్=రాముణ్ణి, సంపరిక్ష్వజ్య=చుట్టి, నేదుఃధ్వనిచేసిరి.

తా. శ్రమపడకుండగా పనులు చేయు రాముడు ఆ అస్త్రమును భగ్నము చేయుట చూచి, స్వేచ్ఛారూపధారణసమర్థులైన ఆ వీరులైన సుగ్రీవాది వానరులందరు రాముని చుట్టూ చేరి సంతోషముతో అరచిరి. 49,50

మూ. తతస్తదస్త్రం వినిహత్య రాఘవః
ప్రసహ్య తద్రావణబాహునిఃసృతమ్,
ముదాన్వితో దాశరథిర్మహాత్మా
వినేదురుచ్చైర్ముదితాః కపీశ్వరా 51

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకోనశతతమః సర్గః.

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, దాశరథిః=రాముడు, తద్రావణబాహునిఃసృతమ్=ఆ రావణుని బాహువులనుండి బయలుదేరిన, తత్=ఆ, అస్త్రమ్=అస్త్రమును, ప్రసహ్య=బలాత్కారముగా, వినిహత్య=కొట్టివేసి, తతః=అటుపిమ్మట, ముదా=సంతోషముతో, అన్వితః=కూడినవాడు ఆయెను. కపీశ్వరాః=వానరనాయకులు, ముదితైఃసంతోషించినవారై, ఉచ్చైఃగట్టిగా, వినేదుఃధ్వనిచేసిరి.

తా. మహాత్ముడైన రాముడు రావణునిచే ప్రయోగించబడిన అస్త్రమును బలప్రయోగముచేత శాంతింపచేసి సంతోషించెను. వానరులు సంతోషించి బిగ్గరగా ధ్వని చేసిరి. 51

" బాలనందిని " అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో తొంబదితొమ్మిదవ సర్గ సమాప్తము.

# అథ శతతమః సర్గః

[రామరావణుల యుద్ధము. రావణుడు శక్త్యాయుధము ప్రయోగించగా లక్ష్మణుడు మూర్ఛపోవుట. రావణుడు యుద్ధమునుండి పారిపోవుట.]

మూ. తస్మిన్ ప్రతిహతేఽ స్త్రే తు రావణో రాక్షసాధిపః,
క్రోధం చ ద్విగుణం చక్రే క్రోధాచ్చాస్త్రమనన్తరమ్. 1

ప్ర.అ. తస్మిన్=ఆ; అస్త్రే=అస్త్రము, ప్రతిహతే=కొట్టబడినదగుచుండగా, రాక్షసాధిపః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, ద్విగుణమ్=రెండు రెట్లు, క్రోధమ్=క్రోధమును, చక్రే=చేసెను. క్రోధాత్=క్రోధముకంటె, అనన్తరమ్=అనంతరము, అస్త్రమ్=అస్త్రమును (చేసెను).

తా. ఆ అస్త్రము భగ్నముచేయబడగా రాక్షసరాజైన రావణుడు రెట్టింపు కోపముతో అస్త్రమును ప్రయోగించెను. 1

మూ. మయేన విహితం రౌద్రమన్యదస్త్రం మహాద్యుతిః,
ఉత్సృష్టుం రావణో భీమం రాఘవాయ ప్రచక్రమే. 2

ప్ర.అ. మహాద్యుతిః=గొప్ప కాంతి గల, రావణః=రావణుడు, మయేన=మయునిచేత, విహితమ్=నిర్మించబడిన, రౌద్రమ్=క్రూరమైన, భీమమ్=భయంకరమైన, అన్యత్=మరియొక, అస్త్రమ్=అస్త్రమును, రాఘవాయ=రామునకు, ఉత్సృష్టుమ్=విడచుటకు, ప్రచక్రమే=ఉపక్రమించెను.

తా. గొప్ప కాంతి గల రావణుడు మయుడు నిర్మించిన, క్రూరమూ, భయంకరమూ అయిన మరొక అస్త్రమును రామునిపై ప్రయోగించుటకు ఉపక్రమించెను. 2

మూ. తతః శూలాని నిశ్చేరుర్గదాశ్చ ముసలాని చ,
కార్ముకాద్దీప్యమానాని వజ్రసారాణి సర్వశః. 3

ప్ర.అ. తతః=అటుపిమ్మట, కార్ముకాత్=ధనస్సునుండి, సర్వశః=అన్నివైపులా, వజ్రసారాణి=వజ్రమువంటి సారము గల, దీప్యమానాని=ప్రకాశించుచున్న, శూలాని=శూలములు, గదాశ్చ=గదలు, ముసలాని చ=ముసలములు, నిశ్చేరుః=బయలుదేరినవి.

తా. అప్పుడు ధనస్సునుండి వజ్రమువంటి సారము గల ప్రకాశించుచున్న శూలములు, గదలు, ముసలములు అన్ని వైపులా బయలుదేరినవి. 3

మూ. ముద్గరాः కూటపాశాశ్చ దీప్తాశ్చాశనయస్తథా,
నిష్పేతుర్వివిధాస్తీక్ష్ణా వాతా ఇవ యుగక్షయే. 4

ప్ర.అ. వివిధాः=అనేక విధములైన, తీక్ష్ణాः=తీక్ష్ణములైన, ముద్గరాः=ముద్గరములు, కూటపాశాశ్చ=కూటములు, పాశములు, తథా=మరియు, దీప్తాः=ప్రజ్వలించుచున్న, అశనయశ్చ=వజ్రాయుధములు, యుగక్షయే=ప్రళయకాలమునందు, వాతాः ఇవ=వాయువులు వలె, నిష్పేతుः=బయలుదేరినవి.

తా. ప్రళయకాలమునందు వాయువులు బయలుదేరి నట్లు అనేక విధములైన, తీక్ష్ణములైన ముద్గరములు, కూటములు, పాశములు, ప్రజ్వలించుచున్న వజ్రాయుధములు బయలుదేరెను. 4

మూ. తదస్త్రం రాఘవः శ్రీమానుత్తమాస్త్రవిదాం వరः,
జఘాన పరమాస్త్రేణ గాన్ధర్వేణ మహాద్యుతిः. 5

ప్ర.అ. శ్రీమాన్=శ్రీమంతుడు, ఉత్తమాస్త్రవిదామ్=ఉత్తమమైన అస్త్రములు ఎరిగినవారిలో, వరः=శ్రేష్ఠుడు, మహాద్యుతిः=గొప్ప కాంతి కలవాడు అయిన, రాఘవः=రాముడు, తత్=ఆ, అస్త్రమ్=అస్త్రమును, గాన్ధర్వేణ=గాంధర్వమను, పరమాస్త్రేణ=గొప్ప అస్త్రముచేత, జఘాన=కొట్టివేసెను.

తా. శ్రీమంతుడు, ఉత్తమాస్త్రములు తెలిసినవారిలో శ్రేష్ఠుడు,మహా కాంతిమంతుడూ అయిన రాముడు ఆ అస్త్రమును గాంధర్వ మనే గొప్ప అస్త్రముచేత కొట్టివేసెను. 5

మూ. తస్మిన్ ప్రతిహతేఽస్త్రే తు రాఘవేణ మహాత్మనా,
రావణः క్రోధతామ్రాక్షः సౌరమస్త్రముదైరయత్. 6

ప్ర.అ. మహాత్మనా=మహాత్ముడైన, రాఘవేణ=రామునిచేత, తస్మిన్=ఆ, అస్త్రే=అస్త్రము, ప్రతిహతే=కొట్టబడినదగుచుండగా, రావణः=రావణుడు, క్రోధతామ్రాక్షः=క్రోధముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, సౌరమ్ అస్త్రమ్=సౌరాస్త్రమును, ఉదైరయత్=ప్రయోగించెను.

తా. మహాత్ముడైన రామునిచేత ఆ అస్త్రము కొట్టి వేయబడగా, రావణుడు, క్రోధముచేత నేత్రములు ఎఱ్ఱబడగా సౌరాస్త్రమును ప్రయోగించెను.

మూ. తతశ్చక్రాణి నిష్పేతుర్భాస్వరాణి మహాన్తి చ,
కార్ముకాద్భీమవేగస్య దశగ్రీవస్య ధీమతः. 7

ప్ర.అ. తతః=అటుపిమ్మట, భీమవేగస్య=భయంకరమైన వేగము గల, ధీమతః=బుద్ధిమంతుడైన, దశగ్రీవస్య=రావణునియొక్క, కార్ముకాత్=ధనస్సునుండి, భాస్వరాణి=ప్రకాశించుచున్న, మహాన్తి=గొప్పవైన, చక్రాణి=చక్రములు, నిష్పేతుః=బయల్వెడలినవి.

తా. పిమ్మట భయంకరమైన వేగము గల ధీమంతుడైన ఆ రావణుని ధనస్సునుండి ప్రకాశించుచున్న పెద్ద పెద్ద చక్రములు బయలుదేరెను. 7

మూ. తైరాసీద్గగనం దీప్తం సంపతద్భిః సమన్తతః,
పతద్భిశ్చ దిశో దీప్తైశ్చన్ద్రసూర్యగ్రహైరివ. 8

ప్ర.అ. సమన్తతః=అన్ని వైపులనుండి, సంపతద్భిః=వచ్చుచున్న, పతద్భిశ్చ=పడుచున్న, తైః=వాటిచేత, దీప్తైః=ప్రజ్వలించుచున్న, చన్ద్రసూర్యగ్రహైరివ=చంద్రసూర్యులచేతను గ్రహములచేతనో వలె, గగనమ్=ఆకాశము, దీప్తమ్=ప్రజ్వలించుచున్నది, ఆసీత్=ఆయెను. దిశశ్చ=దిక్కులుకూడ, (ప్రజ్వలించినవి).

తా. అన్ని వైపులనుండీ వచ్చి పడుచున్న ఆ చక్రములచేత, ప్రకాశించుచున్న చంద్ర సూర్యగ్రహములచేత వలె ఆకాశము, దిక్కులు ప్రకాశించినవి. 8

మూ. తాని చిచ్ఛేద బాణౌఘైశ్చక్రాణి తు స రాఘవః,
ఆయుధాని చ చిత్రాణి రావణస్య చమూముఖే. 9

ప్ర. అ. సః రాఘవః=ఆ రాముడు, బాణౌఘైః=బాణసముదాయముల చేత, తాని=ఆ, చక్రాణి=చక్రములను, రావణస్య=రావణునియొక్క, ఆయుధాని చ=ఆయుధములను, చమూముఖే=సేనాగ్రమునందు, చిచ్ఛేద=ఛేదించెను.

తా. సేనాగ్రభాగమునందు రాముడు ఆ చక్రములను రావణుని ఆయుధములను బాణములచేత ఖండించెను. 9

మూ. తదస్త్రం తు హతం దృష్ట్వా రావణో రాక్షసాధిపః,
వివ్యాధ దశభిర్బాణైః రామం సర్వేషు మర్మసు. 10

ప్ర.అ. రాక్షసాధిపః=రాక్షసప్రభువైన, రావణః=రావణుడు, తత్=ఆ, అస్త్రమ్=అస్త్రమును, హతమ్=కొట్టబడినదానినిగా, దృష్ట్వా=చూచి, దశభిః=పది, బాణైః=బాణములచేత, రామమ్=రాముణ్ణి, సర్వేషు=సమస్తమైన, మర్మసు=మర్మస్థానములయందు, వివ్యాధ=కొట్టెను.

తా. రాక్షసరాజైన రావణుడు ఆ అస్త్రము కొట్టబడినట్లు చూచి పది బాణములతో రాముణ్ణి అన్ని మర్మస్థానములందు కొట్టెను. 10

మూ. స విద్ధో దశభిర్బాణైర్మహాకార్ముకనిఃస్పృతైః,
రావణేన మహాతేజా న ప్రాకమ్పత రాఘవః. 11

ప్ర.అ. రావణేన=రావణునిచేత, మహాకార్ముకనిఃస్పృతైః=గొప్ప ధనస్సునుండి బయల్వెడలిన, దశభిః=పది, బాణైః=బాణములచేత, విద్ధః=కొట్టబడిన, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సః రాఘవః=ఆ రాముడు, న ప్రాకమ్పత=చలించలేదు.

తా. ఆ రావణుడు మహాధనస్సుతో ప్రయోగించిన ఆ పది బాణములతో కొట్టినను గొప్ప తేజస్సు గల ఆ రాముడు చలించలేదు. 11

మూ. తతో వివ్యాధ గాత్రేషు సర్వేషు సమితింజయః,
రాఘవస్తు సుసంక్రుద్ధో రావణం బహుభిః శరైః. 12

ప్ర.అ. తతః=అటుపిమ్మట, సమితింజయః=యుద్ధమును జయించు, రాఘవస్తు=రాముడు, సుసంక్రుద్ధః=చాల కోపించినవాడై, రావణమ్=రావణుణ్ణి, బహుభిః=అనేకములైన, శరైః=బాణాలచేత, సర్వేషు=సమస్తమైన, గాత్రేషు=అవయవములయందు, వివ్యాధ=కొట్టెను.

తా. అప్పుడు యుద్ధములందు జయించు రాముడు చాల కోపించి అనేకబాణములచేత రావణుణ్ణి అన్ని అవయవములయందు కొట్టెను. 12

మూ. ఏతస్మిన్నన్తరే క్రుద్ధో రాఘవస్యానుజో బలీ,
లక్ష్మణః పాయకాన్ సప్త జగ్రాహ పరవీరహా. 13

ప్ర.అ. ఏతస్మిన్=ఈ, అన్తరే=మధ్యయందు, క్రుద్ధః=కోపించినవాడు, రాఘవస్య=రామునియొక్క, అనుజః=తమ్ముడు, బలీ=బలవంతుడు, పరవీరహా=శత్రువీరులను సంహరించువాడు అయిన, లక్ష్మణః=లక్ష్మణుడు, సప్త=ఏడు, పాయకాన్=బాణములను, జగ్రాహ=గ్రహించెను.

తా. ఇంతలో బలశాలి, రాముని తమ్ముడూ, శత్రుసంహారకుడూ అయిన లక్ష్మణుడు కోపించి ఏడు బాణములను గ్రహించెను. 13

మూ. తైః పాయకైర్మహావేగై రావణస్య మహాద్యుతిః,
ధ్వజం మనుష్యశీర్షం తు తస్య చిచ్ఛేద వైకధా. 14

ప్ర. అ.మహాద్యుతిః=గొప్ప కాంతి గల లక్ష్మణుడు, మహావేగైః=గొప్ప వేగము గల, తైః పాయకైః=ఆ బాణములచేత, తస్య రావణస్య=ఆ రావణుని యొక్క, మనుష్యశీర్షమ్=మనుష్యుని శిరస్సు చిహ్నంగా గల, ధ్వజమ్=ధ్వజమును, వైకధా=అనేకవిధములుగా, చిచ్ఛేద=ఛేదించెను.

తా. గొప్ప కాంతి గల లక్ష్మణుడు మహావేగము గల ఆ బాణాలతో

రావణుని మనుష్యశిరస్సు చిహ్నముగా గల ధ్వజమును ముక్కముక్కలుగా ఛేదించివేసెను. 14

మూ. సారథేశ్చాపి బాణేన శిరో జ్వలితకుణ్డలమ్,
జహార లక్ష్మణః శ్రీమాన్ నైర్ఋతస్య మహాబలః. 15

ప్ర.అ. శ్రీమాన్=శ్రీమంతుడు, మహాబలః=గొప్ప బలము కలవాడు అయిన, లక్ష్మణః=లక్ష్మణుడు, బాణేన=బాణముచేత, నైర్ఋతస్య=రావణునియొక్క, సారథేః=సారథియొక్క, జ్వలితకుణ్డలమ్=ప్రకాశించుచున్న కుండలములు గల, శిరః=శిరస్సును, జహార=హరించెను.

తా. శ్రీమంతుడు మహాబలశాలీ అయిన లక్ష్మణుడు ఒక బాణముతో ఆ రావణుని సారథియొక్క, ప్రకాశించుచున్న కుండలములు గల శిరస్సును హరించెను. 15

మూ. తస్య బాణైశ్చ చిచ్ఛేద ధనుర్గజకరోపమమ్,
లక్ష్మణో రాక్షసేన్ద్రస్య పఞ్చభిర్నిశితైస్తదా. 16

ప్ర. అ.తదా=అప్పుడు, లక్ష్మణః=లక్ష్మణుడు, నిశితైః=వాడియైన, పఞ్చభిః=ఐదు, బాణైః=బాణములచేత, తస్య రాక్షసేన్ద్రస్య=ఆ రావణుని యొక్క, గజకరోపమమ్=ఏనుగ తొండమువంటి, ధనుః=ధనస్సును, చిచ్ఛేద=ఛేదించెను.

తా. లక్ష్మణుడు ఐదు వాడియైన బాణాలతో ఆ రావణుని ఏనుగు తొండమువలె ఉన్న ధనస్సును ఛేదించెను. 16

మూ. నీలమేఘనిభాంశ్చాస్య సదశ్వాన్ పర్వతోపమాన్,
జఘానాప్లుత్య గదయా రావణస్య విభీషణః. 17

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, ఆప్లుత్య=దుమికి, గదయా=గదచేత, అస్య రావణస్య=ఈ రావణునియొక్క, నీలమేఘనిభాన్=నీలమేఘములతో సమానము లైన, పర్వతోపమాన్=పర్వతములతో సమానములైన, సదశ్వాన్=ఉత్తమాశ్వములను, జఘాన=చంపెను.

తా. విభీషణుడు ఎగిరి వెళ్ళి ఆ రావణుని నల్లని మేఘముల వలె ఉన్న పర్వతముల వలె పెద్దవైన ఉత్తమాశ్వములను గదతో చంపెను. 17

మూ. హతాశ్వాత్తు తదా వేగాదవప్లుత్య మహారథాత్,
కోపమాహారత్తీవ్రం భ్రాతరం ప్రతి రావణః. 18

ప్ర. అ. తదా=అప్పుడు, రావణః=రావణుడు, హతాశ్వాత్=చంపబడిన గుఱ్ఱములు గల, మహారథాత్=మహారథమునుండి, వేగాత్=వేగమువలన, అవప్లుత్య=

దిగి, భ్రాతరం ప్రతి=సోదరుని గూర్చి, తీవ్రమ్=తీవ్రమైన, కోపమ్=కోపమును, ఆహారయత్=తెప్పించుకొనెను.

తా. రావణుడు చంపబడిన గుఱ్ఱములు గల ఆ మహారథమునుండి క్రిందికి వేగముగా దుమికి సోదరునిపై తీవ్రమైన కోపమును చూపెను. 18

మూ. తతః శక్తిం మహాశక్తిః ప్రదీప్తామశనీమివ,
విభీషణస్య చిక్షేప రాక్షసేన్ద్రిః ప్రతాపవాన్. 19

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాశక్తిః=గొప్ప శక్తి గల, ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, రాక్షసేన్ద్రిః=రావణుడు, ప్రదీప్తామ్=మండుచున్న, అశనీమివ=వజ్రాయుధమువలె ఉన్న, శక్తిమ్=శక్తిని, విభీషణస్య=విభీషణునకు, చిక్షేప=విసిరెను.

తా. అప్పుడు గొప్ప శక్తీ, ప్రతాపము గల రావణుడు మండుచున్న వజ్రాయుధము వలె ఉన్న శక్తిని విభీషణునిపై ప్రయోగించెను. 19

మూ. అప్రాప్తామేవ తాం బాణైస్త్రిభిశ్చిచ్ఛేద లక్ష్మణః,
అథోదతిష్ఠత్సంనాదో వానరాణాం మహారణే. 20

ప్ర. అ. లక్ష్మణః=లక్ష్మణుడు, అప్రాప్తామేవ=దగ్గరకు రాకుండగానే, తామ్=ఆ శక్తిని, త్రిభిః=మూడు, బాణైః=బాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను. అథ=అటుపిమ్మట, మహారణే=మహాయుద్ధమునందు, వానరాణామ్=వానరులయొక్క, సంనాదః=ధ్వని, ఉదతిష్ఠత్=బయలుదేరెను.

తా. లక్ష్మణుడు ఆ శక్తి విభీషణుణ్ణి చేరకముందే మూడు బాణాలతో ఛేదించెను. అప్పుడు ఆ మహాయుద్ధములో వానరుల హర్షధ్వని బయలుదేరెను.

మూ. సంపపాత త్రిధా ఛిన్నా శక్తిః కాఞ్చనమాలినీ,
సవిస్ఫులిఙ్గా జ్వలితా మహోల్కేవ దివశ్చ్యుతా. 21

ప్ర. అ. త్రిధా=మూడు విధములుగా, ఛిన్నా=ఛేదించబడిన, కాఞ్చన మాలినీ=బంగారు మాలలుగల, శక్తిః=శక్తి, దివః=ఆకాశమునుండి, చ్యుతా=పడిన, మహోల్కేవ=పెద్ద అగ్నిపిండము వలె, సవిస్ఫులిఙ్గా=అగ్నికణములతో కూడినదై, సంపపాత=పడెను.

తా. బంగారు మాలలు గల ఆ శక్తి మూడు ముక్కలుగా ఛేదింపబడి, అగ్నికణములు చిమ్ముచు, ఆకాశమునుండి పడిన పెద్ద ఉల్క వలె పడెను. 21

మూ. తతః సంభావితతరాం కాలేనాపి దురాసదామ్,
జగ్రాహ విపులాం శక్తిం దీప్యమానాం స్వతేజసా. 22

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సంభావితతరామ్=మిక్కిలి గౌరవించబడినది, కాలేనాపి=యమునిచేత కూడ, దురాసదామ్=సమీపింప శక్యము కానిది, స్వతేజసా=తన తేజస్సుతో, దీప్యమానామ్=ప్రజ్వలించుచున్నదీ అయిన, విపులామ్=పెద్దదైన, శక్తిమ్=శక్తిని, జగ్రాహ=గ్రహించెను.

తా. పిమ్మట రావణుడు మిక్కిలి గౌరవింపదగిన మరొక పెద్ద శక్తిని గ్రహించెను. యముడు కూడ ఎదిరించుటకు శక్యము కాని ఆ శక్తి తన తేజస్సుతో ప్రకాశించుచుండెను. 22

మూ. సా వేగితా బలవతా రావణేన దురాత్మనా,
జజ్వాల సుమహాతేజా దీప్తాశనిసమప్రభా. 23

ప్ర. అ. బలవతా=బలవంతుడు, దురాత్మనా=దురాత్ముడు అయిన, రావణేన=రావణుని చేత, వేగితా=వేగముగా ప్రయోగింపబడిన, సుమహాతేజాః=చాల గొప్ప తేజస్సు గల, దీప్తాశనిసమప్రభా=ప్రజ్వలించుచున్న పిడుగుతో సమానమైన కాంతి గల, సా=ఆ శక్తి, జజ్వాల=మండుచుండెను.

తా. మండుచున్న పిడుగు వంటి కాంతి కల ఆ శక్తి గొప్ప తేజస్సుతో మండుచుండెను. బలవంతుడు, దురాత్ముడూ అయిన రావణుడు దానిలో వేగము కలిగించెను. 23

మూ. ఏతస్మిన్నన్తరే వీరో లక్ష్మణస్తం విభీషణమ్,
ప్రాణసంశయమాపన్నం తూర్ణమభ్యవపద్యత. 24

ప్ర. అ. ఏతస్మిన్=ఈ, అన్తరే=మధ్యలో, వీరః=వీరుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, ప్రాణసంశయమ్=ప్రాణాలను గూర్చిన సంశయమును, ఆపన్నమ్=పొందిన, తం విభీషణమ్=ఆ విభీషణుణ్ణి, తూర్ణమ్=శీఘ్రముగా, అభ్యవపద్యత=ఆదుకొనెను.

తా. ఇంతలో వీరుడైన లక్ష్మణుడు ప్రాణసంశయమును పొందిన విభీషణుణ్ణి శీఘ్రముగా వెళ్ళి ఆదుకొనెను. 24

మూ. తం విమోక్షయితుం వీరశ్చాపమాయమ్య లక్ష్మణః,
రావణం శక్తిహస్తం వై శరవర్షైరవాకిరత్. 25

ప్ర. అ. వీరః=వీరుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, తమ్=విభీషణుణ్ణి, విమోచయితుమ్=విడిపించుటకు, చాపమ్=ధనస్సును, ఆయమ్య=వంచి, శక్తిహస్తమ్=శక్తి హస్తమునందు గల, రావణమ్=రావణుణ్ణి, శరవర్షైః=బాణవర్షములచేత, అవాకిరత్=చల్లెను.

తా. వీరుడైన లక్ష్మణుడు ఆ విభీషణుణ్ణి విడిపించుటకు ధనస్సు

వంచి, శక్తి హస్తమునందున్న ఆ రావణునిపై బాణవర్షము కురిపించెను. 25

మూ. కీర్యమాణః శరౌఘేణ విసృష్టేన మహాత్మనా,
న ప్రహర్తుం మనశ్చక్రే విముఖీకృతవిక్రమః. 26

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన లక్ష్మణునిచేత, విసృష్టేన=విడవబడిన, శరౌఘేణ=బాణసముదాయముచేత, కీర్యమాణః=చిమ్మబడుచున్న రావణుడు, విముఖీకృతవిక్రమః=విముఖము చేయబడిన పరాక్రమము గలవాడై, ప్రహర్తుమ్=విభీషణుణ్ణి కొట్టుటకు, మనః=మనస్సును, న చక్రే=చేయలేదు.

తా. మహాత్ముడైన లక్ష్మణుడు విడచిన బాణసముదాయముచేత కప్పివేయబడిన ఆ రావణుడు విభీషణుని విషయమున తన పరాక్రమము విముఖము కాగా, ఆతనిని చంపు సంకల్పమును విడచెను. 26

మూ. మోక్షితం భ్రాతరం దృష్ట్వా లక్ష్మణేన స రావణః,
లక్ష్మణాభిముఖస్తిష్ఠన్నిదం వచనమబ్రవీత్. 27

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, భ్రాతరమ్=తన సోదరుణ్ణి, మోక్షితమ్=విడిపింపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, లక్ష్మణాభిముఖః=లక్ష్మణునకు అభిముఖుడై, తిష్ఠన్=నిలచి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రావణుడు తన సోదరుడైన విభీషణుణ్ణి లక్ష్మణుడు శక్తి ప్రహారమునుండి తప్పించుట చూచి, లక్ష్మణునకు ఎదురుగా నిలచి ఈ వచనమును పలికెను. 27

మూ. మోక్షితస్తే బలశ్లాఘిన్యస్మాదేవం విభీషణః,
విముచ్య రాక్షసం శక్తిస్త్వయ్యాయం వినిపాత్యతే. 28

ప్ర. అ. బలశ్లాఘిన్=బలముచేత శ్లాఘించుకొనుచున్నవాడా ! యస్మాత్=ఏ కారణమువలన, విభీషణః=విభీషణుడు, తే=నీకు(నీచేత), ఏవమ్=ఇట్లు, మోక్షితః=విడిపింపబడినాడో అందువలన, ఇయమ్=ఈ, శక్తిః=శక్తి, రాక్షసమ్=రాక్షసుణ్ణి, విముచ్య=విడచి, త్వయి=నీమీద, వినిపాత్యతే=పడవేయబడుచున్నది.

తా. బలముచేత శ్లాఘించుకొనుచున్న లక్ష్మణా ! నీవు ఈ విధముగా విభీషణుణ్ణి విడిపించినావు గావ ఈ శక్తి విభీషణుణ్ణి విడచి నీమీద ప్రయోగింపబడుచున్నది. 28

మూ. ఏషా తే హృదయం భిత్త్వా శక్తిర్లోహితలక్షణా,
మద్బాహుపరిఘోత్సృష్టా ప్రాణానాదాయ యాస్యతి. 29

ప్ర. అ. లోహితలక్షణా=రక్తము లక్షణము (గుర్తుగా గల), మద్బాహుపరిఘోత్సృష్టా=నా పరిఘులవంటి బాహువులచేత విడవబడిన, ఏషా=ఈ, శక్తిః=శక్తి, తే=నీయొక్క, హృదయమ్=హృదయమును, భిత్త్వా=భేదించి, ప్రాణాన్=ప్రాణములను, ఆదాయ=గ్రహించి, యాస్యతి=వెళ్లగలదు.

తా. శత్రురక్తముచేత పూయబడి ఆ గుర్తులు గల ఈ శక్తి పరిఘులవంటి నా బాహువులచేత ప్రయోగింపబడి, నీ హృదయమును భేదించి, నీ ప్రాణాలు గ్రహించి వెళ్లగలదు. 29

మూ. ఇత్యేవముక్త్వా తాం శక్తిమష్టఘుణ్టాం మహాస్వనామ్,
మయేన మాయావిహితామమోఘాం శత్రుఘాతినీమ్, 30
లక్ష్మణాయ సముద్దిశ్య జ్వలన్తీమివ తేజసా,
రావణః పరమక్రుద్ధశ్చిక్షేప చ ననాద చ. 31

ప్ర. అ. పరమక్రుద్ధః=మిక్కిలి కోపించిన, రావణః=రావణుడు, ఇత్యేవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, అష్టఘుణ్టామ్=ఎనిమిది ఘంటలు కలది, మహాస్వనామ్=గొప్ప ధ్వని గలది, మయేన=మయునిచేత, మాయావిహితామ్=మాయచేత నిర్మింపబడినది, అమోఘామ్=వ్యర్థము కానిది, శత్రువిఘాతినీమ్=శత్రువులను చంపేది, తేజసా=తేజస్సుచేత, జ్వలన్తీమివ=మండుచున్నది వలె ఉన్నది అయిన, తాం శక్తిమ్=ఆ శక్తిని, లక్ష్మణాయ=లక్ష్మణునకు, సముద్దిశ్య=ఉద్దేశించి, చిక్షేప=విసిరెను. ననాద చ=ధ్వని చేసెను కూడ.

తా. గొప్ప ధ్వని చేయుచున్న ఆ శక్తికి ఎనిమిది ఘంటలు కట్టబడి ఉండెను. మయుడు మాయచేత నిర్మించిన ఆ శక్తి తన తేజస్సుతో మండుచున్నట్లు ఉండెను. ఎన్నడూ వ్యర్థము కాని, శత్రువులను చంపే ఆ శక్తిని రావణుడు కోపావిష్టుడై, పై విధముగా పలుకుచు, లక్ష్మణునిమీద ప్రయోగించి బిగ్గరగా అరచెను. 30, 31

మూ. సా క్షిప్తా భీమవేగేన వజ్రాశనిసమస్వనా,
శక్తిరభ్యపతద్వేగాల్లక్ష్మణం రణమూర్ధని. 32

ప్ర. అ. భీమవేగేన=భయంకరమైన వేగముగల రావణునిచేత, క్షిప్తా=విసరబడిన, వజ్రాశనిసమస్వనా=వజ్రాయుధముతోను, పిడుగుతోను సమానమైన ధ్వని గల, సా శక్తిః=ఆ శక్తి, రణమూర్ధని=యుద్ధాగ్రభూమియందు, వేగాత్=వేగమువలన,లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి గూర్చి, అభ్యపతత్=శీఘ్రముగా వెళ్లెను.

తా. భయంకరమైన వేగము గల రావణుడు ప్రయోగించిన, వజ్రాయుధముతోను, పిడుగుతోను సమానమైన ధ్వని గల ఆ శక్తి, యుద్ధాగ్రమునందు

వేగముగా లక్ష్మణునిమీద పడెను. 32

మూ. తామనువ్యాహరచ్ఛక్తిమాపతన్తీం స రాఘవః,
స్వస్త్యస్తు లక్ష్మణాయేతి మోఘా భవ హతోద్యమా. 33

ప్ర. అ. సః రాఘవః=ఆ రాముడు, ఆపతన్తీమ్=వచ్చిపడుచున్న, తాం శక్తిమ్= ఆ శక్తిని గూర్చి, లక్ష్మణాయ=లక్ష్మణునకు, స్వస్తి=క్షేమము, అస్తు=అగుగాక; మోఘా=వ్యర్థమైనదానవు, హతోద్యమా=కొట్టబడిన ప్రయత్నము కలదానవు, భవ=అగుము, ఇతి=అని, అనువ్యాహరత్=పలికెను.

తా. వచ్చి పడుచున్న శక్తిని గూర్చి రాముడు-"లక్ష్మణునకు క్షేమ మగుగాక, నీవు వ్యర్థము అయ్యెదవుగాక ; నీ ప్రయత్నము విఫల మగుగాక" అని పలికెను. 33

మూ. రావణేన రణే శక్తిః క్రుద్ధేనాశీవిషోపమా,
ముక్తాశూరస్యభీతస్య లక్ష్మణస్య మమజ్జ సా. 34

ప్ర. అ. క్రుద్ధేన=కోపించిన, రావణేన=రావణునిచేత, రణే=యుద్ధము నందు, ముక్తా=విడవబడిన, ఆశీవిషోపమా=సర్పముతో సమానమైన, సా శక్తిః=ఆ శక్తి, ఆశు=శీఘ్రముగా, అభీతస్య=భయపడని, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, ఉరసి=వక్షఃస్థలమునందు, మమజ్జ=మునిగెను.

తా. యుద్ధములో రావణుడు ప్రయోగించిన సర్పము వంటి ఆశక్తి వెంటనే, భయపడని లక్ష్మణుని వక్షఃస్థలములో దిగిపోయెను. 34

మూ. న్యపతత్సా మహావేగా లక్ష్మణస్య మహోరసి,
జిహ్వోరగరాజస్య దీప్యమానా మహాద్యుతిః. 35

ప్ర. అ. ఉరగరాజస్య=వాసుకియొక్క, దీప్యమానా=ప్రజ్వరిల్లుచున్న, జిహ్వవ=జిహ్వవలె ఉన్న, మహాద్యుతిః=గొప్ప కాంతి గల, మహావేగా=గొప్ప వేగము గల, సా=ఆ శక్తి, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, మహోరసి=మహావక్షఃస్థలమునందు, న్యపతత్=పడెను.

తా. ప్రజ్వలించుచున్న, వాసుకి నాలుక వలె ఉన్న, గొప్ప కాంతి గల ఆ శక్తి గొప్ప వేగముతో లక్ష్మణుని విశాలవక్షఃస్థలముమీద పడెను. 35

మూ. తతో రావణవేగేన సుదూరమవగాఢయా,
శక్త్యా విభిన్నహృదయః పపాత భువి లక్ష్మణః. 36

ప్ర.అ. తతః=అటుపిమ్మట, రావణవేగేన=రావణుని వేగముచేత, సుదూరమ్=చాల లోపలికి, అవగాఢయా=దిగిన, శక్త్యా=శక్తిచేత, విభిన్నహృదయః=

బ్రద్దలుకొట్టబడిన వక్షఃస్థలముగలవాడై,, లక్ష్మణుఁ=లక్ష్మణుడు, భువి=నేలమీద, పపాత=పడెను.

తా. అప్పుడు రావణుని వేగముచేత చాల లోతుగా దిగిపోయిన ఆ శక్తిచేత వక్షఃస్థలము భేదింపబడిగా లక్ష్మణుడు నేలపై పడెను. 36

మూ. తదవస్థం సమీపస్థో లక్ష్మణం ప్రేక్ష్య రాఘవఃు,
భ్రాతృస్నేహాన్మహాతేజా విషణ్ణహృదయోఽ భవత్. 37

ప్ర.అ. మహాతేజాఃగొప్ప తేజస్సు గల, సమీపస్థఃసమీపమునందున్న, రాఘవఃరాముడు, తదవస్థమ్=అట్టి అవస్థలో ఉన్న, లక్ష్మణమ్=లక్ష్మణుని, ప్రేక్ష్య=చూచి, భ్రాతృస్నేహాత్=సోదరప్రేమవలన, విషణ్ణహృదయఃదుఃఖించిన హృదయము కలవాడు, అభవత్=ఆయెను.

తా. దగ్గరనే ఉన్న మహాతేజఃశాలియైన రాముడు అట్టి అవస్థలో ఉన్న లక్ష్మణుణ్ణి చూచి సోదరస్నేహమువలన దుఃఖాక్రాంతు డయ్యెను. 37

మూ. స ముహూర్తమివ ధ్యాత్వా బాష్పపర్యాకులేక్షణఃు,
బభూవ సంరబ్ధతరో యుగాన్త ఇవ పావకఃు. 38

ప్ర.అ. సఃరాముడు, ముహూర్తమివ=క్షణకాలము, ధ్యాత్వా=ఆలోచించి, బాష్పపర్యాకులేక్షణఃకన్నీటిచేత వ్యాకులమైన నేత్రములు కలవాడై, యుగాన్తే=ప్రళయకాలమునందు, పావకఃు ఇవ=అగ్ని వలె, సంరబ్ధతరఃమిక్కిలి కోపము గలవాడుగా, బభూవ=ఆయెను.

తా. రాముడు కన్నీటితో నిండిన నేత్రములతో క్షణకాలము ఆలోచించి, ప్రళయకాలాగ్ని వలె చాల క్రోధావేశము చెందెను. 38

మూ. న విషాదస్య కాలోఽయమితి సంచిన్త్య రాఘవఃు,
చక్రే సుతుములం యుద్ధం రావణస్య వధే ధృతఃు, 39
సర్వయత్నేన మహతా లక్ష్మణం పరివీక్ష్య చ.

ప్ర.అ. అయమ్=ఇది, విషాదస్య=దుఃఖమునకు, కాలఃకాలము, న=కాదు, ఇతి=అని, సంచిన్త్య=ఆలోచించి, లక్ష్మణమ్=లక్ష్మణుని, పరివీక్ష్య=చూచి, రాఘవఃరాముడు, రావణస్య=రావణుని యొక్క, వధే=వధయందు, ధృతఃనిశ్చితుడై, మహతా=గొప్పదైన, సర్వయత్నేన=పూర్ణప్రయత్నముచేత, సుతుములమ్=చాల వ్యాకులమైన, యుద్ధమ్=యుద్ధమును, చక్రే=చేసెను.

తా. ఇది దుఃఖించుటకు సమయము కాదు అని ఆలోచించి, రాముడు, రావణుని చంపవలె నని దృఢముగా సంకల్పించి గొప్పదైన పూర్తి ప్రయత్నముతో

చాల వ్యాకులమైన యుద్ధమును చేసెను. 39

మూ. స దదర్శ తతో రామః శక్త్యా భిన్నం మహాహవే, 40
లక్ష్మణం రుధిరాదిగ్ధం సపన్నగమివాచలమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సః రామః= ఆ రాముడు, మహాహవే=మహా యుద్ధమునందు, శక్త్యా=శక్తిచేత, భిన్నమ్=కొట్టబడిన, రుధిరాదిగ్ధమ్=రక్తముచేత పూయబడిన, సపన్నగమ్=సర్పములతో కూడిన, అచలమ్ ఇవ=పర్వతమువలె ఉన్న, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, దదర్శ=చూచెను.

తా. మహాయుద్ధములో శక్తిచేత పడగొట్టబడి, రక్తముచేత తడిసి సర్పములతో కూడిన పర్వతము వలె ఉన్న లక్ష్మణుణ్ణి రాముడు చూచెను.

మూ. తామపి ప్రహితాం శక్తిం రావణేన బలీయసా, 41
యత్నతస్తే హరిశ్రేష్ఠా న శేకురవమర్దితుమ్,
అర్దితాశ్చైవ బాణౌఘైస్తే ప్రవేకేణ రక్షసామ్. 42

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులలో, ప్రవేకేణ=శ్రేష్ఠుడైన రావణుని చేత, బాణౌఘైః=బాణసముదాయములచేత, అర్దితాః చైవ=పీడింపబడినవారై, తే=ఆ, హరిశ్రేష్ఠాః=వానరశ్రేష్ఠులు, బలీయసా=బలవంతుడైన, రావణేన=రావణునిచేత, ప్రహితామ్=పంపబడిన, తామ్=ఆ, శక్తిమ్=శక్తిని, యత్నతః అపి=ప్రయత్నముచేత కూడ, అవమర్దితుమ్=పైకి లాగుటకు, న శేకుః=సమర్థులు కాలేదు.

తా. బలవంతుడైన రావణుడు ప్రయోగించిన ఆ శక్తిని పైకి లాగివేయుటకు ప్రయత్నించినను ఆ వానరశ్రేష్ఠులు, రాక్షసరాజైన రావణుడు బాణసముదాయములచేత పీడించుటచే లాగజాలకపోయిరి. 41, 42

మూ. సౌమిత్రేః సా వినిర్భిద్య ప్రవిష్టా ధరణీతలమ్,
తాం కరాభ్యాం పరామృశ్య రామః శక్తిం భయావహామ్, 43
బభఞ్జ సమరే క్రుద్ధో బలవాన్ విచకర్ష చ.

ప్ర. అ. సా=ఆ శక్తి, సౌమిత్రేః=లక్ష్మణునియొక్క వక్షస్థలమును, వినిర్భిద్య=భేదించి, ధరణీతలమ్=భూమిని, ప్రవిష్టా=స్పృశించినది. బలవాన్=బలవంతుడైన, రామః=రాముడు, సమరే=యుద్ధమునందు, క్రుద్ధః=కోపించినవాడై, భయావహామ్=భయంకరమైన, తామ్ శక్తిమ్=ఆ శక్తిని, కరాభ్యామ్=హస్తములచేత, పరామృశ్య=స్పృశించి, విచకర్ష=లాగెను. బభఞ్జ చ=విరిచివేసెను.

తా. ఆ శక్తి లక్ష్మణుని వక్షఃస్థలమును భేదించి నేలను స్పృశించెను. బలవంతుడైన రాముడు కోపించి యుద్ధములో ఆ భయంకరమైన శక్తిని

రెండు చేతులతో పట్టి పైకి లాగి విరిచివేసెను. 43

మూ. తస్య నిష్కర్షతః శక్తిం రావణేన బలీయసా, 44
శరాః సర్వేషు గాత్రేషు పాతితా మర్మభేదినః.

ప్ర. అ. బలీయసా=బలవంతుడైన, రావణేన=రావణునిచేత, శక్తిమ్=శక్తిని, నిష్కర్షతః=లాగుచున్న, తస్య=రామునియొక్క, సర్వేషు=సమస్తమైన, గాత్రేషు=అవయవములయందు, మర్మభేదినః=మర్మస్థానములను భేదించు, శరాః=బాణములు, పాతితాః=పడవేయబడినవి.

తా. రాముడు ఆ శక్తిని పైకి లాగుచుండగా బలశాలియైన రావణుడు ఆతని అన్ని అవయవములయందు, మర్మస్థానములను భేదించు శరములను ప్రయోగించెను. 44

మూ. అచిన్తయిత్వా తాన్ బాణాన్ సమాశ్లిష్య చ లక్ష్మణమ్, 45
అబ్రవీచ్చ హనూమన్తం సుగ్రీవం చ మహాకపిమ్.

ప్ర.అ. తాన్=ఆ, బాణాన్=బాణములను, అచిన్తయిత్వా=లెక్కచేయక, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, సమాశ్లిష్య=కౌగలించుకొని, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, మహాకపిమ్=మహావానరుడైన, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణి గూర్చి, అబ్రవీచ్చ=పలికెను.

తా. రాముడు ఆ బాణాలను లెక్కచేయక, లక్ష్మణుణ్ణి కౌగలించుకొని, హనుమంతుని తోను, వానర రాజైన సుగ్రీవునితోను ఇట్లు పలికెను. 45

మూ. లక్ష్మణం పరివార్యైవ తిష్ఠధ్వం వానరోత్తమాః, 46
పరాక్రమస్య కాలోఽయం సంప్రాప్తో మే చిరేప్సితః.
పాపాత్మాయం దశగ్రీవో వధ్యతాం పాపనిశ్చయః, 47
కాఙ్క్షితం చాతకస్యేవ ఘర్మాన్తే మేఘదర్శనమ్.

ప్ర. అ. వానరోత్తమాః=వానరశ్రేష్ఠులారా ! లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, పరివార్యైవ=చుట్టియే, తిష్ఠధ్వమ్=ఉండుడు. పాపాత్మా=పాపాత్ముడు, పాపనిశ్చయః=పాపనిశ్చయము కలవాడు అయిన, అయం దశగ్రీవః=ఈ రావణుడు, వధ్యతామ్=చంపబడుగాక (వీనిని చంపే సమయము వచ్చినది). ఘర్మాన్తే=గ్రీష్మాంతమునందు, చాతకస్య=చాతకపక్షికి, కాఙ్క్షితమ్=కోరబడిన, మేఘదర్శనమివ=మేఘముయొక్క దర్శనము వలె, మే=నాకు, చిరేప్సితః=చిర కాలమునుండి కోరబడిన, అయమ్=ఈ, పరాక్రమస్య కాలః=పరాక్రమమునకు కాలము, సంప్రాప్తః=వచ్చినది.

తా. వానరవీరులారా ! మీరు ఈ లక్ష్మణుని చుట్టూ నిలచి ఉండుడు.

ఇప్పుడు, పాపాత్ముడు, పాపనిశ్చయము కలవాడు అయిన రావణుని చంపు సమయము వచ్చినది. గ్రీష్మాంతమునందు చాతక పక్షికి అది కోరుకొనే మేఘదర్శనము అయినట్లు నేను చిరకాలమునుండి కోరుచున్న పరాక్రమప్రదర్శన కాలము వచ్చినది. 46, 47

మూ. అస్మిన్ ముహూర్తే నచిరాత్సత్యం ప్రతిశృణోమి వః, 48
అరావణమరామం వా జగద్ద్రక్ష్యథ వానరాః.

ప్ర. అ. వానరాః=వానరులారా ! అస్మిన్=ఈ, ముహూర్తే=ముహూర్తమునందు, వః=మీకు, సత్యమ్=సత్యముగా, ప్రతిశృణోమి=ప్రతిజ్ఞచేయుచున్నాను. జగత్=జగత్తును, అరావణమ్=రావణుడు లేని దానినిగా అయినను, అరామం వా=రాముడు లేనిదానినిగా నైనను, నచిరాత్=కొద్ది కాలములో, ద్రక్ష్యథ=చూడగలరు.

తా. వానరులారా ! ఈ ముహూర్తమునందు మీ ఎదుట సత్యముగా ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను. మీరు అచిరకాలములో ఈ జగత్తునందు రావణుడో లేదా రాముడో లేకపోవుట చూడగలరు. 48

మూ. రాజ్యనాశం వనే వాసం దణ్డకే పరిధావనమ్, 49
వైదేహ్యాశ్చ పరామర్శం రక్షోభిశ్చ సమాగమమ్.

ప్ర. అ. రాజ్యనాశమ్=రాజ్యనాశమును, వనే=వనమునందు, వాసమ్=నివాసమును, దణ్డకే=దండకావనమునందు, పరిధావనమ్=ఇటూ అటూ పరుగులెత్తుటను, రక్షోభిః=రాక్షసులచేత, వైదేహ్యాః=సీతయొక్క, పరామర్శమ్=స్పర్శనమును, సమాగమమ్=పొందితిని.

తా. నాకు రాజ్యనాశము, వనవాసము, దండకావనములో తిరుగుట, రాక్షసులు సీతను అవమానించుట ఇవన్నీ కలిగినవి. 49

మూ. ప్రాప్తం దుఃఖం మహద్ఘోరం క్లేశశ్చ నిరయోపమః, 50
అద్య సర్వమహం త్యక్ష్యే నిహత్వా రావణం రణే.

ప్ర. అ. మహత్=గొప్ప, ఘోరమ్=ఘోరమైన, దుఃఖమ్=దుఃఖము, ప్రాప్తమ్=పొందబడినది. నిరయోపమః=నరకముతో సమానమైన, క్లేశశ్చ=క్లేశము కూడ (పొందబడినది). అద్య=ఇప్పుడు, అహమ్=నేను, రణే=యుద్ధమునందు, రావణమ్=రావణుణ్ణి, నిహత్య=చంపి, సర్వమ్=ఆ క్లేశమునంతనూ, త్యక్ష్యే=విడువగలను.

తా. చాల ఘోరమైన దుఃఖమును పొందినాను. నరకమువంటి క్లేశమును అనుభవించినాను. ఇప్పుడు నేను యుద్ధములో రావణుణ్ణి సంహరించి దీని నంతనూ విడిచిపెట్టెదను. 50

మూ. యదర్థం వానరం సైన్యం సమానీతమిదం మయా, 51
సుగ్రీవశ్చ కృతో రాజ్యే నిహత్వా వాలినం రణే,
సోఽయమద్య రణే పాపశ్చక్షుర్విషయమాగతః 52

ప్ర. అ. యదర్థమ్=ఎవని నిమిత్తము, మయా=నాచేత, ఇదమ్=ఈ, వానరమ్=వానరులకు సంబంధించిన, సైన్యమ్=సైన్యము, సమానీతమ్=తీసికొని రాబడినదో, రణే=యుద్ధమునందు, వాలినమ్=వాలిని, నిహత్వా=చంపి, సుగ్రీవః చ=సుగ్రీవుడు, రాజ్యే=రాజ్యమునందు, కృతః=చేయబడినాడో, యదర్థమ్=ఎవని నిమిత్తమై, సాగరే=సాగరమునందు, సేతుః=సేతువు, బద్ధః=కట్టబడినదో, సాగరః=సముద్రము, క్రాన్తః=దాటబడినదో, సః=ఆ, అయం పాపః=ఈ పాపాత్ముడు, అద్య=ఇప్పుడు, రణే=యుద్ధమునందు, చక్షుర్విషయమ్=నేత్రవిషయమును, ఆగతః=పొందినాడు.

తా. ఎవని నిమిత్తమై నేను ఈ వానరసైన్యమును తీసికొనివచ్చినానో, వాలిని యుద్ధములో చంపి సుగ్రీవుణ్ణి రాజ్యమునందు అభిషిక్తుని చేసినానో, ఎవని నిమిత్తమై సాగరముపై సేతువు కట్టి సముద్రము దాటినానో అట్టి ఈ పాపాత్ముడు ఇప్పుడు నాకంట బడినాడు. 51, 52

మూ. చక్షుర్విషయమాగత్య నాయం జీవితుమర్హతి, 53
దృష్టిం దృష్టివిషస్యేవ సర్పస్య మమ రావణః.
యథా వా వైనతేయస్య దృష్టిం ప్రాప్తో భుజంగమః. 54

ప్ర. అ. అయం రావణః=ఈ రావణుడు, మమ=నాయొక్క, చక్షుర్విషయమ్=నేత్రవిషయమును, ఆగత్య=పొంది, దృష్టివిషస్య=దృష్టియందు విషము గల, సర్పస్య=సర్పము యొక్క, దృష్టిమ్ ఇవ=దృష్టిని పొంది వలె, వైనతేయస్య=గరుత్మంతునియొక్క, దృష్టిమ్=దృష్టిని, ప్రాప్తః=పొందిన, భుజంగమః యథా వా=సర్పము వలె, జీవితుమ్=జీవించుటకు, నార్హతి=తగడు.

తా. నా కంట బడిన ఈ రావణుడు చూపులో విషము ఉండే సర్పము దృష్టిలో పడినవాడు వలె, గరుత్మంతుని దృష్టిలో పడిన సర్పము వలె ఇంక జీవించజాలడు. 53, 54

మూ. స్వస్థాః పశ్యత దుర్ధర్షా యుద్ధం వానరపుంగవాః,
ఆసీనాః పర్వతాగ్రేషు మమేదం రావణస్య చ. 55

ప్ర. అ. దుర్ధర్షాః=ఎదిరింప శక్యము కాని, వానరపుంగవాః=వానరశ్రేష్ఠులారా, స్వస్థాః=స్వస్థులై, పర్వతాగ్రేషు=పర్వతాగ్రములయందు, ఆసీనాః=కూర్చున్నవారై, మమ=నాయొక్క, రావణస్య చ=రావణుని యొక్క, ఇదమ్=ఈ,

యుద్ధమ్=యుద్ధమును, పశ్యత=చూడండి.

తా. ఎదిరింపశక్యము కాని వానరవీరులారా ! మీరు స్వస్థచిత్తులై పర్వతశిఖరములమీద కూర్చుండి నేను రావణుడు చేయు యుద్ధమును చూడండి.

మూ. అద్య రామస్య రామత్వం పశ్యన్తు మమ సంయుగే,
త్రయో లోకాః సగన్ధర్వాః సదేవాః సర్షిచారణాః. 56

ప్ర. అ. అద్య=నేడు, మమ=నాయొక్క, సంయుగే=యుద్ధమునందు, సగన్ధర్వాః=గంధర్వులతో కూడిన, సదేవాః=దేవతలతో కూడిన, సర్షిచారణాః=ఋషులతోను చారణులతోను కూడిన, త్రయః=మూడు, లోకాః=లోకములు, రామస్య=రాముని యొక్క, రామత్వమ్=రామత్వమును, పశ్యన్తు=చూచెదరుగాక.

తా. ఈనాడు నేను చేయు యుద్ధమునందు రాముని రామత్వమును- రాము డెట్టివాడు అను విషయమును - గంధర్వ - దేవ - ఋషి - చారణాదులతో సహా మూడు లోకములవారూ చూచెదరుగాక. 56

మూ. అద్య కర్మ కరిష్యామి యల్లోకాః సచరాచరాః,
సదేవాః కథయిష్యన్తి యావద్భూమిర్ధరిష్యతి. 57
సమాగమ్య సదా లోకే యథా యుద్ధం ప్రవర్తితమ్.

ప్ర. అ. సచరాచరాః=చరాచరములతో కూడిన, సదేవాః=దేవతలతో కూడిన, లోకాః=లోకములు, యత్=దేనిని, భూమిః=భూమి, యావత్=ఎంతవరకు, ధరిష్యతి=నిలవగలదో అంతవరకు, కథయిష్యన్తి=చెప్పగలరో, కర్మ=అట్టి పనిని, అద్య=ఇప్పుడు, కరిష్యామి=చేసెదను. లోకే=లోకమునందు, సమాగమ్య=కలిసి, యుద్ధమ్=యుద్ధము, యథా=ఎట్లు, ప్రవర్తితమ్=చేయబడినదో(చెప్పుకొందురో అట్లు చేసెదను.)

తా. ఈ భూమి నిలచి ఉన్నంతవరకు స్థావరజంగమములతోను,దేవతలతోను సహా ఈ లోకములు దేనిని గూర్చి చెప్పుకొందురో, ఈ లోకములో అందరూ కలసి యుద్ధము ఎట్లు జరిగినదో అని దేనిని గూర్చి చెప్పుకొందురో అట్టి పనిని నేడు చేసెదను. 57

మూ. ఏవముక్త్వా శితైర్బాణైః స్తప్తకాఞ్చనభూషణైః, 58
ఆజఘాన రణే రామో దశగ్రీవం సమాహితః.

ప్ర. అ. రామః=రాముడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, రణే=యుద్ధమువందు, సమాహితః=సావధానచిత్తుడై, తప్తకాఞ్చనభూషణైః=శుద్ధమైన బంగారు అలంకారములు గల, శితైః=వాడియైన, బాణైః=బాణములచేత, దశగ్రీవమ్=రావణుణ్ణి,

ఆజఘాన=కొట్టెను.

తా. రాముడు ఇట్లు పలికి, యుద్ధమునందు, సావధానచిత్తుడై శుద్ధమైన బంగారముచేత అలంకరింపబడిన వాడియైన బాణాలచేత రావణుణ్ణి కొట్టెను.58

మూ. అథ ప్రదీప్తైర్నారాచైర్ముసలైశ్చాపి రావణః, 59
అభ్యవర్షత్తదా రామం ధారాభిరివ తోయదః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రావణః=రావణుడు, ప్రదీప్తైః=ప్రకాశించుచున్న, నారాచైః=నారాచబాణములచేతను, ముసలైశ్చాపి =ముసలములచేతను, తదా=అప్పుడు, రామమ్=రాముణ్ణి,తోయదః=మేఘము, ధారాభిరివ=జలధారలచేత వలె, అభ్యవర్షత్=వర్షించెను.

తా. పిమ్మట రావణుడు ప్రకాశించుచున్న నారాచబాణములను, ముసలములను, మేఘము జలధారలు కురిపించి నట్లు, రామునిమీద కురిపించెను. 59

మూ. రామరావణముక్తానామన్యోన్యమభినిఘ్నతామ్, 60
శరాణాం చ శరాణాం చ బభూవ తుములః స్వనః.

ప్ర. అ. రామరావణముక్తానామ్=రామరావణులచేత విడవబడిన, శరాణాం చ=బాణాలూ, శరాణాం చ=బాణాలూ, అన్యోన్యమ్=పరస్పరము, అభినిఘ్నతామ్=కొట్టుకొనుచుండగా, తుములః=వ్యాకులమైన, స్వనః=ధ్వని, బభూవ=ఆయెను.

తా. రామరావణులు ప్రయోగించిన ఆ బాణాలూ, ఈ బాణాలూ పరస్పరము కొట్టుకొనుచుండగా అధికమైన ధ్వని కలిగెను. 60

మూ. విభిన్నాశ్చ వికీర్ణాశ్చ రామరావణయోః శరాః, 61
అన్తరిక్షాత్ప్రదీప్తాగ్రా నిపేతుర్ధరణీతలే.

ప్ర. అ. రామరావణయోః=రామరావణులయొక్క, శరాః=బాణములు, విభిన్నాశ్చ=విరగగొట్టబడినవై, వికీర్ణాశ్చ= చెల్లాచెదరు చేయబడినవై, ప్రదీప్తాగ్రాః=ప్రకాశించుచున్న అగ్రభాగములు కలవై, అన్తరిక్షాత్=ఆకాశమునుండి, ధరణీతలే=నేలమీద, నిపేతుః=పడినవి.

తా. రామరావణుల బాణములు విరిగిపోయి చెల్లాచెదరై ప్రకాశించుచున్న అగ్రభాగములతో ఆకాశమునుండి నేలమీద పడినవి. 61

మూ. తయోర్జ్యాతలనిర్ఘోషో రామరావణయోర్మహాన్, 62
త్రసనః సర్వభూతానాం బభూవాద్భుతదర్శనః.

ప్ర. అ. తయోః=ఆ, రామరావణయోః=రామరావణులయొక్క, మహాన్=గొప్పదైన, జ్యాతలనిర్ఘోషః=నారియొక్క తలముయొక్క ధ్వని, సర్వభూతానామ్=సకలప్రాణులకు, త్రాసనః=భయము కలిగించేదిగాను, అద్భుతదర్శనః=అద్భుతమైన దర్శనము కలదిగాను,బభూవ=ఉండెను.

తా. ఆ రామరావణుల నారియొక్క, తలము (చేతికి కట్టిన చర్మ) యొక్క గొప్ప ధ్వని సకల ప్రాణులకు భయమును కలిగించుచు, చూచువారికి ఆశ్చర్యకరముగా ఉండెను. 62

మూ. వికీర్యమాణః శరజాలవృష్టిభి
ర్మహాత్మనా దీప్తధనుష్మతార్దితః,
భయాత్ప్రిదుద్రావ సమేత్య రావణో
యథానిలేనాభిహతో బలాహకః. 63

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే శతతమః పర్గః.

ప్ర. అ. దీప్తధనుష్మతా=ప్రకాశించుచున్న ధనస్సు గల, మహాత్మనా=మహాత్ముడైన రామునిచేత, శరజాలవృష్టిభిః= బాణసముదాయవర్షములచేత, వికీర్యమాణః=చల్లబడుచున్న, రావణః=రావణుడు, సమేత్య=కలిసి, భయాత్=భయముచేత, అనిలేన=వాయువుచేత, అభిహతః=కొట్టబడిన, బలాహకః యథా=మేఘము వలె, ప్రదుద్రావ=పారిపోయెను.

తా. ప్రకాశించుచున్న ధనస్సు గల మహాత్ముడైన రాముడు బాణసముదాయవర్షములను కురిపించగా, రావణుడు తనవాళ్లతో కలిసి భయముచేత, గాలిచేత కొట్టబడిన మేఘమువలె, పారిపోయెను. 63

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూరవ సర్గ సమాప్తము.

# అథ ఏకాధికశతతమః సర్గః

[రాముడు విలపించుట, హనుమంతుడు తీసికొనివచ్చిన ఓషధిని సుషేణుడు ఇవ్వగా లక్ష్మణుడు మూర్ఛనుండి తేరికొనుట]

మూ. శక్త్యా నిపాతితం దృష్ట్వా రావణేన బలీయసా,
లక్ష్మణం సమరే శూరం శోణితౌఘపరిప్లుతమ్, 1
స దత్త్వా తుములం యుద్ధం రావణస్య దురాత్మనః,
విసృజన్నేవ బాణౌఘాన్ సుషేణమిదమబ్రవీత్. 2

ప్ర. అ. బలీయసా=బలవంతుడైన, రావణేన=రావణునిచేత, శక్త్యా=శక్తిచేత, నిపాతితమ్=పడగొట్టబడిన, సమరే=యుద్ధమునందు, శూరమ్=శూరుడైన, శోణితౌఘపరిప్లుతమ్=రక్తప్రవాహముచేత తడిసిన, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, దృష్ట్వా=చూచి, సః=రాముడు, దురాత్మనః=దురాత్ముడైన, రావణస్య=రావణునకు, తుములమ్=వ్యాకులమైన, యుద్ధమ్=యుద్ధమును, దత్త్వా=ఇచ్చి, బాణౌఘాన్=బాణాల సముదాయములను, విసృజన్నేవ=విడచుచున్న వాడగుచునే, సుషేణమ్=సుషేణుణ్ణి గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. యుద్ధమునందు శూరుడైన లక్ష్మణుణ్ణి అధికబలవంతుడైన రావణుడు శక్తిచేత పడగొట్టగా రక్తప్రవాహముచేత తడిసిన ఆ లక్ష్మణుని చూచి రాముడు దురాత్ముడైన రావణునితో తీవ్రముగా యుద్ధముచేసి, బాణములను ప్రయోగించుచునే సుషేణునితో ఇట్లు పలికెను. 1, 2

మూ. ఏష రావణవీర్యేణ లక్ష్మణః పతితో భువి,
సర్పవచ్చేష్టతే వీరో భూమౌ శోకముదీరయన్. 3

ప్ర. అ. రావణవీర్యేణ=రావణుని పరాక్రమముచేత, భువి=నేలమీద, పతితః=పడిన, ఏషః=ఈ, వీరః=వీరుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, శోకమ్=దుఃఖమును, ఉదీరయన్=అధికముచేయుచు, సర్పవత్=సర్పమువలె, భూమౌ=నేలమీద, చేష్టతే=కొట్టుకొనుచున్నాడు.

తా. రావణుని పరాక్రమముచేత నేలమీద పడిపోయిన వీరుడైన ఈ లక్ష్మణుడు నా శోకమును వృద్ధి పొందించుచు, సర్పమువలె నేలమీద కొట్టుకొనుచున్నాడు. 3

మూ. శోణితార్ద్రమిమం వీరం ప్రాణైః ప్రియతరం మమ,
పశ్యతో మమ కా శక్తిర్యోద్ధుం పర్యాకులాత్మనః. 4

ప్ర. అ. మమ=నాయొక్క, ప్రాణైఃప్రాణములచేత, ప్రియతరమ్=మిక్కిలి ప్రియుడైన, శోణితార్ద్రమ్=రక్తముచేత తడిసిన, ఇమమ్=ఈ, వీరమ్=వీరుణ్ణి, పశ్యతఃచూచుచున్న, పర్యాకులాత్మనఃవ్యాకులమైన మనస్సు గల, మమ=నాకు, యోద్ధుమ్=యుద్ధముచేయుటకు, శక్తిఃశక్తి, కా=ఏమి ?

తా. నాకు ప్రాణాలతో సమానముగా ఇష్టుడైన ఇతడు రక్తముతో తడిసి ఉండగా చూచుచున్న మనస్సు వ్యాకులముగా ఉన్న నాకు యుద్ధము చేయు శక్తి ఎక్కడిది ? 4

మూ. అయం స సమరశ్లాఘీ భ్రాతా మే శుభలక్షణః,
యది పఞ్చత్వమాపన్నః ప్రాణైర్మే కిం సుఖేన వా. 5

ప్ర. అ. సమరశ్లాఘీ=యుద్ధమునందు శ్లాఘు గల, శుభలక్షణఃశుభములైన లక్షణములు గల, సఃఅట్టి, అయమ్=ఈ, మే=నాయొక్క, భ్రాతాసోదరుడు, పఞ్చత్వమ్=మరణమును, ఆపన్నఃయది=పొందినట్లయితే, మే=నాకు, ప్రాణైఃప్రాణములచేత గాని, సుఖేన వా=సుఖముచేత గాని, కిమ్=ఏమిప్రయోజనము.

తా. యుద్ధములలో శ్లాఘాపాత్రుడు, శుభలక్షణములు గలవాడు అయిన అట్టి ఈ నా సోదరుడు మరణించినచో నాకు ప్రాణము లెందుకు, సుఖమెందుకు? 5

మూ. లజ్జతీవ చ మే వీర్యం భ్రశ్యతీవ కరాద్ధనుః,
పాయకా వ్యవసీదన్తి దృష్టిర్బాష్పవశం గతా. 6

ప్ర. అ. మే=నాయొక్క, వీర్యమ్=పరాక్రమము, లజ్జతీవ=సిగ్గుపడుచున్నట్లు ఉన్నది. ధనుఃధనస్సు, కరాత్=చేతినుండి, భ్రశ్యతీవ=జారిపోవుచున్నట్లున్నది. పాయకాఃబాణములు, వ్యవసీదన్తి=దుర్బలము లగుచున్నవి. దృష్టిఃదృష్టి, బాష్పవశమ్=బాష్పవశమును, గతా=పొందినది.

తా. నా పరాక్రమము సిగ్గుపడుచున్నట్లున్నది. చేతిలోనుండి ధనస్సు జారిపోవుచున్నట్లున్నది. బాణములు దుర్బలము లగుచున్నవి. చూపు కన్నీటికి లొంగిపోవుచున్నది. 6

మూ. అవసీదన్తి గాత్రాణి స్వప్నయానే నృణామివ,
చిన్తా మే వర్తతే తీవ్రా ముమూర్షాపి చ జాయతే. 7

ప్ర. అ. స్వప్నయానేస్వప్నమునందు నడచునపుడు,నృణామివ=మానవుల

అవయవములు వలె, గాత్రాణి=అవయవములు, అవసీదన్తి=దుర్బలము లగుచున్నవి. మే=నాకు, చిన్తా=చింత, తీవ్రా=తీవ్రముగా, వర్తతే=ఉన్నది. ముమూర్షాపి చ=మరణించవలె ననుఇచ్ఛకూడ, జాయతే=పుట్టుచున్నది.

తా. స్వప్నములో నడచేవారి అవయవములు సరిగా పనిచేయ నట్లు నా అవయవములు దుర్బలము లగుచున్నవి. నాకు చింత చాల తీవ్రముగా ఉన్నది. మరణించవలె నను కోరిక గూడ కలుగుచున్నది. 7

మూ. భ్రాతరం నిహతం దృష్ట్వా రావణేన దురాత్మనా,
విష్టనన్తం తు దుఃఖార్తం మర్మణ్యభిహతం భృశమ్. 8

ప్ర. అ. దురాత్మనా=దురాత్ముడైన, రావణేన=రావణునిచేత, నిహతమ్=కొట్టబడిన, విష్టనన్తమ్=మూలుగుచున్న, దుఃఖార్తమ్=దుఃఖపీడితుడైన, భృశమ్=మిక్కిలి, మర్మణి=మర్మప్రదేశమునందు, అభిహతమ్=కొట్టబడిన, భ్రాతరమ్=నా సోదరుణ్ణి, దృష్ట్వా=చూచి (నా అవయవములు దుర్బలము లగుచున్నవి-ఇత్యాది పూర్వశ్లోకార్థముతో అన్వయము).

తా. నా సోదరుడు దురాత్ముడైన రావణునిచేత కొట్టబడి దుఃఖార్తుడై మూలుగు చున్నాడు. ఎక్కువగా మర్మస్థానమునందు కొట్టబడినాడు. 8

మూ. రాఘవో భ్రాతరం దృష్ట్వా ప్రియం ప్రాణం బహిశ్చరమ్,
దుఃఖేన మహతావిష్టో ధ్యానశోకపరాయణః. 9

ప్ర. అ. రాఘవః=రాముడు, బహిశ్చరమ్=బైటసంచరించుచున్న, ప్రియమ్=ప్రియమైన, ప్రాణమ్=ప్రాణమైన, భ్రాతరమ్=సోదరుణ్ణి, దృష్ట్వా=చూచి, మహతా=గొప్ప, దుఃఖేన=దుఃఖముచేత, ఆవిష్టః=ఆవిష్టుడై, ధ్యానశోకపరాయణః=ధ్యానశోకములకు అధీను డాయెను.

తా. బైట సంచరించు ప్రియమైన ప్రాణమైన సోదరుణ్ణి చూచి రాముడు గొప్ప దుఃఖముతో కూడి ధ్యానశోకములకు అధీను డాయెను. 9

మూ. పరం విషాదమాపన్నో విలలాపాకులేన్ద్రియః,
భ్రాతరం నిహతం దృష్ట్వా లక్ష్మణం రణపాంసుషు. 10

ప్ర. అ. నిహతమ్=కొట్టబడిన, భ్రాతరమ్=సోదరుడైన, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, రణపాంసుషు=యుద్ధభూమిపరాగములందు, దృష్ట్వా=చూచి, పరమ్=అధికమైన, విషాదమ్=దుఃఖమును, ఆపన్నః=పొందినవాడై, ఆకులేన్ద్రియః=వ్యాకులములైన ఇంద్రియములు కలవాడై, విలలాప=విలపించెను.

తా. సోదరుడైన లక్ష్మణుడు కొట్టబడి రణభూమియందలి పరాగములో

పడియుండుట చూచి రాముడు చాల దుఃఖించుచు, వ్యాకులములైన ఇంద్రియములతో విలపించెను. 10

మూ. విజయోఽపి హి మే శూర న ప్రియాయోపకల్పతే,
అచక్షుర్విషయశ్చన్ద్రాః కాం ప్రీతిం జనయిష్యతి. 11

ప్ర. అ. శూర=ఓ ! శూరుడా ! విజయోపి=విజయము కూడ, మే=నాకు, ప్రియాయ=ప్రియముకొరకు, న ఉపకల్పతే=ఉపకరించునది కాదు. అచక్షుర్విషయః=కంటికి విషయము కాని, చన్ద్రాః చంద్రుడు, కామ్=ఏ, ప్రీతిమ్=సంతోషమును, జనయిష్యతి=కలిగించును ?

తా. శూరుడా! నాకు విజయము లభించినను సంతోషమును కలిగించజాలదు.కంటికి కలబడని చంద్రుడు ఏమి సంతోషమును కలిగించును? 11

మూ. కిం మే యుద్ధేన కిం ప్రాణైర్యుద్ధకార్యం న విద్యతే,
యత్రాయం నిహతః శేతే రణమూర్ధని లక్ష్మణః. 12

ప్ర. అ. మే=నాకు, యుద్ధేన=యుద్ధముచేత, కిమ్=ఏమి ప్రయోజనము? ప్రాణైః=ప్రాణములచేత, కిమ్=ఏమి ప్రయోజనము? అయం లక్ష్మణః=ఈ లక్ష్మణుడు, రణమూర్ధని=యుద్ధాగ్రమునందు, నిహతః=చంపబడినవాడై, యత్ర=ఏ కారణమువలన, శేతే=శయనించి యున్నాడో, ఆ కారణమువలన, యుద్ధకార్యమ్=యుద్ధముచేత ప్రయోజనము, న విద్యతే=లేదు.

తా. నాకు యుద్ధమెందుకు? ఈ ప్రాణము లెందుకు? లక్ష్మణుడు చంపబడి రణభూమియందు శయనించినప్పుడు ఇంక యుద్ధమువలన ఏమి ప్రయోజనము? 12

మూ. యథైవ మాం వనం యాన్తమనుయాతి మహాద్యుతిః,
అహమప్యుపయాస్యామి తథైవైనం యమక్షయమ్. 13

[ఈ శ్లోకము మొదలు పన్నెండు శ్లోకములు కొన్ని ప్రతులలో లేవు. గోవిందరాజాదుల వ్యాఖ్యలు కూడ లేవు.]

ప్ర. అ. మహాద్యుతిః=గొప్పకాంతిగల లక్ష్మణుడు, వనమ్=వనమునుగూర్చి, యాన్తమ్=వెళ్లుచున్న, మామ్=నన్ను, యథైవ=ఎట్లు, అనుయాతి=అనుసరించి వెళ్లెనో, అహమపి=నేనుకూడ, తథైవ=అట్లే, ఏనమ్=వీనిని, యమక్షయమ్=యమలోకమును గూర్చి, ఉపయాస్యామి=అనుసరించి వెళ్లెదను.

తా. మహాకాంతిమంతుడైన ఈ లక్ష్మణుడు వనమునకు వెళ్లుచున్నప్పుడు

నా వెనుకనే వచ్చినట్లే నేను కూడ ఈతని వెనుక యమలోకమునకు వెళ్లెదను.

మూ. ఇష్టబన్ధుజనో నిత్యం మాం స నిత్యమనువ్రతః,
ఇమామవస్థాం గమితో రాక్షసైః కూటయోధిభిః. 14

ప్ర. అ. ఇష్టబన్ధుజనః=ఇష్టమైన బంధుజనము గల, నిత్యమ్=నిత్యమూ, మామ్=నన్ను, అనువ్రతః=అనుసరించిన వ్రతము గల, సః=లక్ష్మణుడు, కూటయోధిభిః=కపటయుద్ధముచేయు, రాక్షసైః=రాక్షసులచేత, ఇమామ్=ఈ, అవస్థామ్=అవస్థను,గమితః=పొందింపబడినాడు.

తా. బంధుజనులయందు ప్రేమ గలవాడు, ఎల్లప్పుడు నన్ను అనుసరించుటయే నియమముగా గలవాడూ అయిన ఈ లక్ష్మణునకు కపటయుద్ధము చేయు శత్రువులు ఇట్టి అవస్థ కలిగించినారు. 14

మూ. దేశే దేశే కలత్రాణి దేశే దేశే చ బాన్ధవాః,
తం తు దేశం న పశ్యామి యత్ర భ్రాతా సహోదరః. 15

ప్ర. అ. దేశే దేశే=ప్రతిదేశమునందూ, కలత్రాణి=భార్యలు లభింతురు. దేశే దేశే చ=ప్రతిదేశమునందు, బాన్ధవాః=బంధువులు లభింతురు. సహోదరః=సమానోదరము నుండి పుట్టిన, భ్రాతా=భ్రాత, యత్ర=ఏ దేశమునందు లభించునో, తమ్=అట్టి, దేశం తు=దేశము నైతే, న పశ్యామి=చూడను

తా. ప్రతిదేశములోను భార్యలు దొరుకుదురు. ప్రతిదేశములోను బంధువులు దొరుకుదురు. కాని సమానోదరుడైన భ్రాత లభించు దేశ మేదీ కనబడదు. 15

మూ. ఇత్యేవం విలపన్తం తం శోకవిహ్వలితేన్ద్రియమ్,
విషేష్టమానం కరుణముచ్ఛ్వసన్తం పునః పునః. 16

ప్ర. అ. ఇత్యేవమ్=ఇట్లు, విలపన్తమ్=విలపించుచున్న, శోకవిహ్వలితేన్ద్రియమ్=శోకముచేత వ్యాకులములుగా చేయబడిన ఇంద్రియములు కలుగునట్లుగా, విషేష్టమానమ్=చుట్టుకొనిపోవుచున్న, పునః పునఃమాటి మాటికి, కరుణమ్=దీనముగా, ఉచ్ఛ్వసన్తమ్=నిట్టూర్చుచున్న, తమ్=ఆ రాముణ్ణి, (వానరులు చూచిరి).

తా. రాముడీ విధముగా దుఃఖముచేత వ్యాకులములైన ఇంద్రియములతో ఇటూ అటూ తిరిగి పోవుచు మాటిమాటికి దీనముగా నిట్టూర్చుచు విలపించుచుండెను. 16

మూ. కిం ను రాజ్యేన దుర్ధర్షలక్ష్మణేన వినా మమ,
కథం వక్ష్యామ్యహం త్వమ్బాం సుమిత్రాం పుత్రవత్సలామ్. 17

ప్ర. అ. దుర్ధర్షలక్ష్మణేన వినా=ఎదిరింపశక్యము కాని లక్ష్మణుడు లేకుండగా, మమ=నాకు, రాజ్యేన=రాజ్యముచేత, కిం ను=ఏమి ప్రయోజనము? పుత్రవత్సలామ్=పుత్రునియందు ప్రేమ గల, అమ్బామ్=తల్లియైన, సుమిత్రామ్=సుమిత్రను గూర్చి, అహమ్=నేను, కిం ను వక్ష్యామి=ఏమి చెప్పుదును?

తా. ఎదిరింప శక్యము కాని వీరుడైన లక్ష్మణుడు లేకుండగా నాకు రాజ్యము ఎందుకు? పుత్రునియందు ప్రేమ గల తల్లియైన సుమిత్రకు నేను ఏమి చెప్పగలను ? 17

మూ. ఉపాలమ్భం న శక్ష్యామి సోఢుం దత్తం సుమిత్రయా,
కిం ను వక్ష్యామి కౌసల్యాం మాతరం కిం ను కైకయీమ్. 18

ప్ర. అ. సుమిత్రయా=సుమిత్రచేత, దత్తమ్=ఇవ్వబడిన, ఉపాలమ్భమ్=నిందను, సోఢుమ్=సహించుటకు, న శక్ష్యామి=సమర్థుడను కాజాలను. మాతరమ్=తల్లియైన, కౌసల్యామ్=కౌసల్యను గూర్చి, కిం ను వక్ష్యామి=ఏమి చెప్పుదును? కైకయీమ్=కైకేయిని గూర్చి, కిం ను=ఏమి చెప్పుదును?

తా. సుమిత్ర చేయు నిందను ఎట్లు సహించగలను? తల్లులైన కౌసల్యతోను, కైకేయితోను ఏమి చెప్పుదును? 18

మూ. భరతం కిం ను వక్ష్యామి శత్రుఘ్నం చ మహాబలమ్,
సహ తేన వనం యాతో వినా తేనాగతః కథమ్. 19

ప్ర. అ. తేన సహ=వానితో కూడ, వనమ్=వనమును గూర్చి, యాతః=వెళ్లినావు, తేన వినా=ఆతడు లేకుండగా, కథమ్=ఎట్లు, ఆగతః=వచ్చినావు అని ప్రశ్నించు, భరతమ్=భరతుని గూర్చి, మహాబలమ్=గొప్ప బలము గల, శత్రుఘ్నం చ=శత్రుఘ్నుని గూర్చి, కిం ను =ఏమి, వక్ష్యామి=చెప్పుదను?

తా. లక్ష్మణునితో కలిసి వనమునకు వెళ్లిన నీవు ఆతడు లేకుండా ఎట్లు వచ్చినావు? అని ప్రశ్నించు భరతునికీ మహాబలవంతుడైన; శత్రుఘ్నునికీ ఏమి చెప్పగలను? 19

మూ. ఇహైవ మరణం శ్రేయో న తు బన్ధువిగర్హణమ్,
కిం మయా దుష్కృతం కర్మ కృతమన్యత్ర జన్మని, 20
యేన మే ధార్మికో భ్రాతా విహతశ్చాగ్రతః స్థితః.

ప్ర. అ. ఇహైవ=ఇక్కడనే, మరణమ్=మరణము, శ్రేయః= శ్రేయస్కరము,

తు=కాని, బన్ధువిగర్హణమ్=బంధువుల నింద, న=కాదు. యేన=దేనిచేత, ధార్మికః=ధర్మాత్ముడైన, మే=నాయొక్క, భ్రాతా=సోదరుడు, నిహతః=చంపబడినవాడై, అగ్రతః=ఎదుట, స్థితః=ఉన్నాడో, అట్టి, కిమ్=ఏ, దుష్కృతం కర్మ=పాపకర్మ, మయా=నాచేత, అన్యత్ర జన్మని=మరియొక జన్మయందు, కృతమ్=చేయబడినదో.

తా. బంధువులచేత నిందలు పడుటకంటె ఇక్కడనే మరణించుట మేలు. ధర్మాత్ముడైన నా సోదరుడు ఈ విధముగా చంపబడి నా యెదుట పడి ఉండుటకు నేను పూర్వజన్మంలో ఏమి పాపము చేసితినో కదా. 20

మూ. హా భ్రాతర్మనుజశ్రేష్ఠ శూరాణాం ప్రవర ప్రభో, 21
ఏకాకీ కిం ను మాం త్యక్త్వా పరలోకాయ గచ్ఛసి.

ప్ర. అ. హా=అయ్యో !, భ్రాతః=సోదరుడా, మనుజశ్రేష్ఠ=మనుజులలో శ్రేష్ఠుడా! శూరాణామ్=శూరులలో, ప్రవర=శ్రేష్ఠుడా ! ప్రభో=ప్రభూ ! మామ్=నన్ను, త్యక్త్వా=విడచి, ఏకాకీ=ఒంటరివాడవై, కిం ను=ఎందువలన, పరలోకాయ=పరలోకమునకు, గచ్ఛసి=వెళ్లుచున్నావు?

తా. అయ్యో ! మానవులలో శ్రేష్ఠుడవు, శూరులలో గొప్పవాడవు, సమర్థుడవూ అయిన ఓ ! సోదరుడా ! నన్ను విడచి నీవు ఒంటరిగా పరలోకమునకు ఎందుకు వెళ్లుచున్నావు? 21

మూ. విలపన్తం చ మాం భ్రాతః కిమర్థం నావభాషసే, 22
ఉత్తిష్ఠ పశ్య కిం శేషే దీనం మాం పశ్య చక్షుషా.

ప్ర. అ. భ్రాతః=సోదరుడా, విలపన్తమ్=విలపించుచున్న, మామ్=నన్ను గూర్చి, కిమ్=ఎందువలన, నావభాషసే=పలుకుటలేదు? ఉత్తిష్ఠ=లెమ్ము, పశ్య=చూడుము, కిమ్=ఎందువలన, శేషే=శయనించి ఉన్నావు. దీనమ్=దీనుడనైన, మామ్=నన్ను, చక్షుషా=నేత్రముతో, పశ్య=చూడుము.

తా. సోదరుడా! విలపించుచున్న నాతో ఎందుకు మాటలాడవు? లెమ్ము; చూడుము; ఎందుకు శయనించి ఉన్నావు? దీనుడనైన నన్ను కళ్లు విప్పి చూడుము. 22

మూ. శోకార్తస్య ప్రమత్తస్య పర్వతేషు వనేషు చ, 23
విషణ్ణస్య మహాబాహో సమాశ్వాసయితా మమ.

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా, పర్వతేషు=పర్వతములయందు, వనేషు చ=వనములయందు, శోకార్తస్య=శోకముచేత పీడింపబడి, ప్రమత్తస్య=ఏమరిపాటుతో ఉన్న, విషణ్ణస్య=దిగులుచెందిన, మమ=నాకు (నన్ను),

సమాశ్వాసయితా=ఊరడించువాడవుకదా?

తా. ఓ! మహాబాహూ ! నేను పర్వతాలమీదా అరణ్యాలలోను శోకార్తుడనై ఏమరిపాటు చెంది, దిగులు చెంది ఉన్నప్పుడు నీవు ఓదార్చేవాడవు కదా?23

మూ. రామమేవం బ్రువాణం తు శోకవ్యాకులితేన్ద్రియమ్, 24
ఆశ్వాసయన్నువాచేదం సుషేణః పరమం వచః.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, శోకవ్యాకులితేన్ద్రియమ్=శోకముచేత వ్యాకులములుగా చేయబడిన ఇంద్రియములు గల, రామమ్=రాముణ్ణి, ఆశ్వాసయన్=ఓదార్చుచు, సుషేణఃసుషేణుడు, పరమమ్=గొప్ప, ఇదమ్=ఈ, వచఃవచనమును, ఉవాచ=పలికెను.

తా. శోకముచేత ఇంద్రియములు వ్యాకులములు కాగా ఇట్లు పలుకుచున్న రాముణ్ణి ఓదార్చుచు సుషేణుడు ఉత్తమమైన వాక్యమును ఇట్లు పలికెను.

వి. ఈ ఘట్టములోని చాలా శ్లోకాలు కొన్ని ప్రతులలో లేవు. రాముడు సామాన్యమానవుడుగా ప్రవర్తించెనని చెప్పడానికై కొందరు ఈ ఘట్టంలోను, సీతాహరణ ఘట్టంలోను రాముడు అతిగా విలపించి నట్లు వర్ణించుచు చాలా శ్లోకాలు చేర్చి ఉందురు. ఇది రాముని ధీరోదాత్తత్వానికి భంగకరంగా ఉన్నది. ఇట్టి కల్పనలు అనావశ్యకములు. పై శ్లోకములు కొన్ని ప్రతులలో లేవని వెనుక చూచి ఉన్నాము. అందుచేత ఈ శ్లోకం ఉత్తరార్ధములో " రామమాశ్వాసయన్వీరఃసుషేణో వాక్యమబ్రవీత్ " ఆను పాఠమున్నది. పూర్వార్ధం లేని పక్షంలో ఈ పాఠమే గ్రహించవలసి ఉంటుంది. రాబోవు శ్లోకం కూడ కొన్ని ప్రతులలో లేదు. 24

మూ. త్యజేమాం నరశార్దూల బుద్ధిం వైక్లబ్యకారిణీమ్, 25
శోకసంజననీం చిన్తాం తుల్యాం బాణైశ్చమూముఖే.

ప్ర. అ. నరశార్దూల=నరశ్రేష్ఠుడా, వైక్లబ్యకారిణీమ్=మనోవ్యాకులత్వమును కలిగించు, బుద్ధిమ్=బుద్ధిని, శోకసంజననీమ్=శోకమును కలిగించు, చమూముఖే=సేనాగ్రమునందు, బాణైఃబాణములతో, తుల్యామ్=సమానమైన, ఇమాం చిన్తామ్=ఈ చింతను, త్యజ=విడువుము.

తా. నరశ్రేష్ఠుడవైన రామా ! వ్యాకులత్వమును కలిగించు ఈ బుద్ధిని, సేనాగ్రమునందలి బాణముల వంటి, శోకహేతువైన చింతను విడువుము. 25

మూ. నైవ పఞ్చత్వమాపన్నో లక్ష్మణో లక్ష్మివర్ధనః, 26
న హ్యస్య విక్రుతం వక్త్రం న చ శ్యామత్వమాగతమ్.

ప్ర. అ. లక్ష్మీవర్ధనః=లక్ష్మిని వృద్ధి పొందించు, లక్ష్మణః=లక్ష్మణుడు, పఞ్చత్వమ్=మరణమును, నైన ఆపన్నః=పొందలేదు. అస్య=ఈతనియొక్క, వక్త్రమ్=ముఖము, న విక్రుతం హి=వికారము చెందలేదు కదా? శ్యామత్వం చ=నలుపు కూడ, నాగతమ్=రాలేదు.

తా. లక్ష్మీవర్ధకుడైన లక్ష్మణుడు మరణము పొందలేదు. ఎందుచేత ననగా ఈతని ముఖములో వికారము లేదు. శరీరమునందు నలుపు కూడ రాలేదు. 26

మూ. సుప్రభం సుప్రసన్నం చ ముఖమస్య నిరీక్ష్యతామ్, 27
పద్మపత్రతలౌ హస్తౌ సుప్రసన్నే చ లోచనే.

ప్ర. అ. సుప్రభమ్=మంచి కాంతి గల, సుప్రసన్నం చ=బాగా ప్రసన్నమైన, అస్య=ఈతనియొక్క, ముఖమ్=ముఖము, నిరీక్ష్యతామ్=చూడబడుగాక. హస్తౌ=చేతులు, పద్మపత్రతలౌ=పద్మము రేకులవంటి అరచేతులు గలవి. లోచనే చ=నేత్రములు కూడ, సుప్రసన్నే=బాగా ప్రసన్నములుగా ఉన్నవి.

తా. ఈతని ముఖము మంచి కాంతితో చాల ప్రసన్నముగా ఉన్నది. అరచేతులు పద్మముల రేకుల వలె ఉన్నవి. నేత్రములు కూడ చాల ప్రసన్నములుగా ఉన్నవి. 27

మూ. నేదృశం దృశ్యతే రూపం గతాసూనాం విశాం పతే, 28
విషాదం మా కృథా వీర సప్రాణోఽయమరిందమ.

ప్ర. అ. విశాం పతే=రాజా ! గతాసూనామ్=పోయిన ప్రాణములు గలవారియొక్క, రూపమ్=రూపము, ఈదృశమ్=ఈ విధముగా, న దృశ్యతే=చూడబడదు. వీర=వీరుడా ! అరిందమ=శత్రుసంహారకుడా! అయమ్=ఇతడు, సప్రాణః=ప్రాణములతో కూడినవాడు. విషాదమ్=దుఃఖమును, మా కృథాః=చేయకుము.

తా. రాజా ! మరణించినవారి రూపము ఈ విధముగా ఉండదు. ఓ! శత్రుసంహారకుడవైన వీరుడా ! ఇతడు ప్రాణములతో ఉన్నాడు, దిగులు చెందకుము. 28

మూ. ఆఖ్యాతి తు ప్రసుప్తస్య ప్రస్తగాత్రస్య భూతలే, 29
సోచ్ఛ్వాసం హృదయం వీర కమ్పమానం ముహుర్ముహుః.

ప్ర. అ. వీర=వీరుడా ! ప్రసుప్తస్య=నిద్రపోవుచున్న, భూతలే=నేలమీద, ప్రస్తగాత్రస్య=జారవిడవబడిన అవయవములు గల ఇతనియొక్క, సోచ్ఛ్వాసమ్=శ్వాసతో కూడిన, ముహుర్ముహుః=మాటిమాటికి, కమ్పమానమ్=కంపించుచున్న,

హృదయమ్=హృదయము, ఆఖ్యాతి=చెప్పుచున్నది.

తా. అవయవములను నేలమీద జారవిడచి నిద్రపోవుచున్న ఈతని హృదయము శ్వాసతో కూడినదై మాటిమాటికి కదలుచున్నది. అట్టి హృదయమే ఇతడు మరణించలేదని చెప్పుచున్నది. 29

మూ. ఏవముక్త్వా మహాప్రాజ్ఞః సుషేణో రాఘవం వచః, 30
సమీపస్థమువాచేదం హనూమన్తం మహాకపిమ్.

ప్ర. అ. మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధి గల, సుషేణఃసుషేణుడు, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, ఏవమ్=ఇట్లు, వచఃవచనమును, ఉక్త్వా=పలికి, సమీపస్థమ్=సమీపమునందున్న, మహాకపిమ్=మహావానరుడైన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. గొప్ప బుద్ధి గల సుషేణుడు రామునితో ఇట్లు పలికి సమీపమునందే ఉన్న మహావానరుడైన హనుమంతునితో ఇట్లు పలికెను. 30

మూ. సౌమ్య శీఘ్రమితో గత్వా శైలమౌషధిపర్వతమ్, 31
పూర్వం తు కథితో యోఽసౌ వీర జామ్బవతా తవ,
దక్షిణే శిఖరే జాతాం మహౌషధిమిహానయ. 32
విశల్యకరణీం నామ్నా సావర్ణ్యకరణీం తథా,
సంజీవకరణీం వీర సంధానీం చ మహౌషధీమ్, 33
సంజీవనార్థం వీరస్య లక్ష్మణస్య మహాత్మనః.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! వీర=వీరుడా! యఃఅసౌ=ఏ పర్వతము, పూర్వమ్=పూర్వము, జామ్బవతా=జాంబవంతునిచేత, తవ=నీకు, కథితఃచెప్పబడినదో, ఆ, ఔషధిపర్వతమ్=ఔషధిపర్వత మును, శైలమ్=పర్వతమును గూర్చి, ఇతఃఇక్కడి నుండి, శీఘ్రమ్=శీఘ్రముగా, గత్వా=వెళ్లి, దక్షిణే శిఖరే=దక్షిణశిఖరమునందు, జాతామ్=పుట్టిన, నామ్నా=పేరుచేత, విశల్యకరణీమ్=విశల్యకరణి అను (శల్యములు శరీరమునుండి పోవు నట్లు చేయునది), మహౌషధిమ్=మహౌషధిని, తథా=మరియు, సావర్ణ్యకరణీమ్=సావర్ణ్యకరణిని (మామూలు రంగు ఇచ్చునది), సంజీవకరణీమ్=సంజీవకరణిని, సంధానీం చ=సంధాని (అతుకునది) అను, మహౌషధీమ్=మహౌషధిని, మహాత్మనఃమహాత్ముడు, వీరస్య=వీరుడు ఐన, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, సంజీవనార్థమ్=జీవింపచేయుటకొరకు, ఇహఇక్కడికి, ఆనయతీసికొనిరమ్ము.

తా. సౌమ్యుడవైన ఓ వీరుడా ! పూర్వము నీకు జాంబవంతుడు చెప్పిన ఔషధిపర్వత మను పర్వతమునకు శీఘ్రముగా వెళ్లి, దాని దక్షిణశిఖర

మునందు మొలచిన విశల్యకరణి, సావర్ణ్యకరణి, సంజీవకరణి, సంధాని అను మహౌషధులను మహాత్ముడూ వీరుడూ అయిన లక్ష్మణుణ్ణి జీవింపచేయుటకు ఇక్కడికి తీసికొనిరమ్ము. 31-33

మూ. ఇత్యేవముక్తో హనుమాన్గత్వా చౌషధిపర్వతమ్, 34
చిన్తామభ్యగమచ్ఛ్రీమానజానంస్తా మహౌషధీః.

ప్ర. అ. ఇత్యేవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, శ్రీమాన్=శ్రీమంతుడైన, హనుమాన్=హనుమంతుడు, ఔషధిపర్వతమ్=ఔషధిపర్వతమును గూర్చి, గత్వా=వెళ్లి, తాః=ఆ, మహౌషధీః=గొప్ప ఓషధులను, అజానన్=గుర్తుపట్టనివాడై, చిన్తామ్=చింతను, అభ్యగమత్=పొందెను.

తా. శ్రీమంతుడైన హనుమంతుడు ఆ మాట విని, ఔషధి పర్వతమునకు వెళ్లి అక్కడ ఆ గొప్ప ఓషధులను గుర్తుపట్టజాలక చింతించెను. 34

మూ. తస్య బుద్ధిః సముత్పన్నా మారుతేరమితౌజసః, 35
ఇదమేవ గమిష్యామి గృహీత్వా శిఖరం గిరేః.

ప్ర. అ. అమితౌజసః=అపరమితమైన తేజస్సు గల, తస్య మారుతేః=ఆ హనుమంతునకు, బుద్ధిః=బుద్ధి, సముత్పన్నా=పుట్టినది. గిరేః=పర్వతముయొక్క, ఇదమ్=ఈ, శిఖరమేవ=శిఖరమునే, గృహీత్వా=గ్రహించి, గమిష్యామి=వెళ్లగలను.

తా. అమితమైన తేజస్సు గల ఆ హనుమంతునకు " ఈ పర్వతశిఖరమునే తీసికొని వెళ్లెదను " అను ఆలోచన కలిగెను. 35

మూ. అస్మింస్తు శిఖరే జాతామోషధిం తాం సుభావహామ్, 36
ప్రతర్కేణావగచ్ఛామి సుషేణో హ్యేవమబ్రవీత్.

ప్ర. అ. సుభావహామ్=సుఖమును కలిగించు, తామ్=ఆ, ఓషధిమ్=ఓషధిని, అస్మిన్=ఈ, శిఖరే=శిఖరమునందు, జాతామ్=పుట్టినదానినిగా, ప్రతర్కేణ=ఊహచేత, అవగచ్ఛామి=తెలుసుకొనుచున్నాను. సుషేణః=సుషేణుడు, ఏవమ్=ఇట్లు, అబ్రవీత్ హి=చెప్పినాడు కదా?

తా. సుఖకరమైన ఆ ఓషధి ఈ శిఖరమునందే మొలచి ఉండు నని ఊహించుచున్నాను. సుషేణుడు అట్లే చెప్పినాడు కదా? 36

మూ. అగృహ్య యది గచ్ఛామి విశల్యకరణీమహమ్, 37
కాలాత్యయేన దోషః స్యాద్వైక్లబ్యం చ మహద్భవేత్.

ప్ర. అ. అహమ్=నేను, విశల్యకరణీమ్=విశల్యకరణిని, అగృహ్య=గ్రహించ

కుండా, గచ్ఛామి యది=వెళ్లినట్లయితే, కాలాత్యయేన=కాలము గడచిపోవుటచేత, దోషః=దోషము, స్యాత్=అగును. మహత్=గొప్ప, వైక్లబ్యం చ=దుఃఖము కూడ, భవేత్=అగును.

తా. నేను విశల్యకరణిని గ్రహించకుండా వెళ్లినచో కాలము గడచిపోయి ఆలస్య మగుటచేత గొప్ప దోషము కలుగును. అది దుఃఖానికి దారి తీయును.

మూ. ఇతి సంచిన్త్య హనుమాన్ గత్వా క్షిప్రం మహాబలః, 38
ఆసాద్య పర్వతశ్రేష్ఠం త్రిః ప్రక్రమ్య గిరేః శిరః,
ఫుల్లనానాతరుగణం సముత్పాట్య మహాబలః, 39
గృహీత్వా హరిశార్దూలో హస్తాభ్యాం సమతోలయత్.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, హరిశార్దూలః=వానర శ్రేష్ఠుడైన, హనుమాన్=హనుమంతుడు, ఇతి=ఇట్లు,సంచిన్త్య=ఆలోచించి, క్షిప్రమ్=శీఘ్రముగా, గత్వా=వెళ్లి, పర్వతశ్రేష్ఠమ్=ఆ గిరిశ్రేష్ఠమును, ఆసాద్య=సమీపించి, గిరేః=పర్వతము యొక్క, శిఖరం=శిఖరమును, హస్తాభ్యామ్=హస్తములచేత, గృహీత్వా=గ్రహించి, త్రిః=మూడు సార్లు, ప్రకమ్య=ఊపి, ఫుల్లనానాతరుగణమ్=వికసించిన అనేకవిధములైన వృక్షసముదాయములు గల దానిని, సముత్పాట్య=పెకలించి, మహాబలః=మహాబలము గల అతడు, సమతోలయత్=పైకి ఎత్తెను.

తా. గొప్ప బలము గల వానర శ్రేష్ఠుడైన హనుమంతుడు ఈ విధముగా ఆలోచించి, శీఘ్రముగా వెళ్లి, ఆ పర్వతమును సమీపించి, దాని శిఖరమును హస్తములతో పట్టుకొని, మూడు సార్లు ఊపి, పుష్పించిన అనేక విధములైన వృక్షములు గల దానిని పెకిలించి, పైకి ఎత్తెను. 38, 39

మూ. స నీలమివ జీమూతం తోయపూర్ణం నభస్తలాత్, 40
ఉత్పపాత గృహీత్వా తు హనూమాన్ శిఖరం గిరేః.

ప్ర. అ. సః హనూమాన్=ఆ హనుమంతుడు, తోయపూర్ణమ్=నీటితో నిండిన, నీలమ్=నల్లని, జీమూతమ్ ఇవ=మేఘము వలె ఉన్న, గిరేః శిఖరమ్=పర్వతముయొక్క శిఖరమును, గృహీత్వా=గ్రహించి, నభస్తలాత్=ఆకాశమునుండి, ఉత్పపాత=ఎగిరెను.

తా. హనుమంతుడు నీటితో నిండిన నీలమేఘమువలె ఉన్న ఆ పర్వత శిఖరమును గ్రహించి ఆకాశమార్గమునందు ఎగిరెను. 40

మూ. సమాగమ్య మహావేగః సంన్యస్య శిఖరం గిరేః, 41
విశ్రమ్య కించిద్ధనుమాన్ సుషేణమిదమబ్రవీత్.

ప్ర. అ. మహావేగః=గొప్ప వేగము గల, హనుమాన్=హనుమంతుడు, సమాగమ్య=వచ్చి, గిరేః=పర్వతముయొక్క, శిఖరమ్=శిఖరమును, సంన్యస్య=ఉంచి, కించిత్=కొంచెము, విశ్రమ్య=విశ్రమించి, సుషేణమ్=సుషేణుణ్ణి గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. హనుమంతుడు మహావేగముతో తిరిగి వచ్చి పర్వతశిఖరమును క్రింద దింపి కొంచెము విశ్రమించి, సుషేణునితో ఇట్లు పలికెను. 41

మూ. ఓషధీర్నావగచ్ఛామి తా అహం హరిపుఙ్గవ, 42
తదిదం శిఖరం కృత్స్నం గిరేస్తస్యాహృతం మయా.

ప్ర. అ. హరిపుంగవ=వానరశ్రేష్ఠుడా ! అహమ్=నేను, తాః=ఆ, ఓషధీః=ఓషధులను, నావగచ్ఛామి=ఎరుగను. తస్య గిరేః=ఆ పర్వతముయొక్క, తత్=ఆ, ఇదమ్=ఈ, కృత్స్నమ్=సమస్తమైన, శిఖరమ్=శిఖరము, మయా=నాచేత, ఆహృతమ్=తీసికొనిరాబడినది.

తా. ఓ ! వానరశ్రేష్ఠుడా ! నేను ఆ ఓషధులను గుర్తించజాలక ఆ పర్వత శిఖరము నంతను తీసికొని వచ్చినాను.

వి. ఇక్కడ ఉన్న పాఠభేదాలను పట్టి విశల్యకరణి, సావర్ణ్యకరణి, సంజీవకరణి, సంధాని అను నాలుగు వేరు వేరు ఓషధులనీ, శల్యములు తొలగించుట, మామూలు శరీరచ్ఛాయను ఇచ్చుట, జీవింపచేయుట, అతుకుట అను గుణములు గల ఒకే ఓషధి అనీ తెలియుచున్నది. పై శ్లోకాలలో "ఓషధీమ్," "ఓషధీః" ఇత్యాది విధముగా ఏకవచన పాఠము, బహువచనపాఠము ఉన్నవి.గోవిందరాజులు ఏకవచన పాఠమునే గ్రహించి వ్యాఖ్యానించినారు. ఇక్కడ మేము బహువచనపాఠమును గ్రహించి వ్యాఖ్యానించినను ఏకవచనపాఠమే యుక్తమని తోచుచున్నది. 42

మూ. ఏవం కథయమానం తు ప్రశస్య పవనాత్మజమ్, 43
సుషేణో వానరశ్రేష్ఠో జగ్రాహోత్పాట్య చౌషధీః.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, కథయమానమ్=చెప్పుచున్న, పవనాత్మజమ్=హనుమంతుణ్ణి, ప్రశస్య=ప్రశంసించి, వానరశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడైన, సుషేణః=సుషేణుడు, ఓషధీః=ఓషధులను, ఉత్పాట్య=పెకలించి, జగ్రాహ=గ్రహించెను.

తా. వానర శ్రేష్ఠుడైన సుషేణుడు హనుమంతుని మాటలు విని ఆతనిని ప్రశంసించి, ఓషధులను లాగి పైకి తీసెను. 43

మూ. విస్మితాస్తు బభూవుస్తే సర్వే వానరపుంగవాః, 44
దృష్ట్వా హనూమతః కర్మ సురైరపి సుదుష్కరమ్.

ప్ర. అ. సురైరపి=దేవతలచేత కూడ, సుదుష్కరమ్=మిక్కిలి చేయ శక్యముకాని, హనూమతః=హనుమంతునియొక్క, కర్మ= ఆ పనిని, దృష్ట్వా=చూచి, సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరపుంగవాః= వానర శ్రేష్ఠులు,విస్మితాః=ఆశ్చర్యము చెందినవారు, బభూవుః=అయిరి,.

తా. దేవతలకు కూడ చేయ శక్యము కాని హనుమంతుడు చేసిన ఆ పనిని చూచి, ఆ వానర శ్రేష్ఠ లందరూ ఆశ్చర్యపడిరి. 44

మూ. తతః సంక్షోదయిత్వా తామోషధిం వానరోత్తమః, 45
లక్ష్మణస్య దదౌ నస్తః సుషేణః సుమహాద్యుతిః.

ప్ర. అ. తతః= అటుపిమ్మట, వానరోత్తమః=వానరశ్రేష్ఠుడు, సుమహాద్యుతిః=గొప్ప కాంతి గలవాడూ అయిన, సుషేణః=సుషేణుడు, తామ్=ఆ, ఓషధిమ్=ఓషధిని, సంక్షోదయిత్వా=నలగకొట్టి, లక్ష్మణస్య=లక్ష్మణునకు, నస్తః=ముక్కునుండి, దదౌ=ఇచ్చెను.

తా. పిమ్మట, వానరశ్రేష్ఠుడు మహాకాంతిమంతుడు అయిన సుషేణుడు ఆ ఓషధిని నలగగొట్టి లక్ష్మణునకు ముక్కు ద్వారా ఇచ్చెను. 45

మూ. సశల్యః స సమాఘ్రాయ లక్ష్మణః పరవీరహా, 46
విశల్యో విరుజః శీఘ్రముదతిష్ఠన్మహీతలాత్.

ప్ర. అ. సశల్యః=శల్యముతో కూడిన, పరవీరహా=శత్రువీరసంహారకుడైన, సః=ఆ, లక్ష్మణః=లక్ష్మణుడు, సమాఘ్రాయ=వాసన చూచి, విశల్యః=శల్యములు లేనివాడై, విరుజః=పోయిన బాధకలవాడై, మహీతలాత్=నేలమీదనుండి, శీఘ్రమ్=శీఘ్రముగా, ఉదతిష్ఠత్=పైకి లేచెను.

తా. శరీరమునందు శల్యములున్న, శత్రువీరసంహారకు డైన లక్ష్మణుడు దానిని వాసన చూడగానే శల్యము లన్నీ తొలగిపోగా బాధ లేనివాడై వెంటనే నేలమీదనుండి లేచెను. 46

మూ. తముత్థితం తు హరయో భూతలాత్ప్రేక్ష్య లక్ష్మణమ్, 47
సాధు సాధ్వితి సుప్రీతా లక్ష్మణం ప్రత్యపూజయన్.

ప్ర. అ. హరయః=వానరులు, భూతలాత్=నేలమీదనుండి, ఉత్థితమ్=లేచిన, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుణ్ణి, దృష్ట్వా=చూచి, సుప్రీతాః=చాల సంతోషించినవారై, సాధు సాధు ఇతి=బాగు బాగు అని, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, ప్రత్యపూజయన్=పూజించిరి.

తా. వానరులు నేలపైనుండి లేచిన లక్ష్మణుణ్ణి చూచి చాల

సంతోషించుచు " బాగు బాగు " అని ఆతనిని అభినందించిరి. 47

మూ. ఏహ్యేహీత్యబ్రవీద్రామో లక్ష్మణం పరవీరహా, 48
పస్పృశే స్నేహగాఢం చ బాష్పపర్యాకులేక్షణః.

ప్ర. అ. పరవీరహా=శత్రువీరులను సంహరించు, రామః=రాముడు, ఏహి, ఏహి=రమ్ము, రమ్ము, ఇతి=అని, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్=పలికెను. బాష్పపర్యాకులేక్షణః=కన్నీటిచేత వ్యాకులమైన నేత్రములు కలవాడై, స్నేహగాఢం చ=స్నేహముచేత గాఢముగా, పస్పృశే=కౌగలించుకొనెను.

తా. శత్రువీరసంహారకుడైన రాముడు " రమ్ము, రమ్ము " అని లక్ష్మణునితో అనుచు ఆతనిని, కన్నీళ్లతో వ్యాకులములైన నేత్రములతో, స్నేహముచేత గాఢముగా కౌగలించుకొనెను. 48

మూ. అబ్రవీచ్చ పరిష్వజ్య సౌమిత్రిం రాఘవస్తదా, 49
దిష్ట్యా త్వాం వీర పశ్యామి మరణాత్పునరాగతమ్.

ప్ర. అ. తదా=అప్పుడు, రాఘవః=రాముడు, సౌమిత్రిమ్=లక్ష్మణుణ్ణి, పరిష్వజ్య=కౌగలించుకొని, అబ్రవీచ్చ=పలికెను కూడ. వీర=వీరుడా ! దిష్ట్యా=అదృష్టవశముచేత, మరణాత్=మరణమునుండి, పునః=మరల, ఆగతమ్=వచ్చిన, త్వామ్=నిన్ను, పశ్యామి=చూచుచున్నాను.

తా. అప్పుడు రాముడు లక్ష్మణుణ్ణి కౌగలించుకొని - " వీరుడా ! మరణమునుండి తిరిగి వచ్చిన నిన్ను అదృష్టవశముచేత చూచుచున్నాను" అని పలికెను. 49

మూ. న హి మే జీవితేనార్థః సీతయా విజయేన వా, 50
కో హి మే వద తేనార్థస్త్వయి పఞ్చత్వమాగతే.

ప్ర. అ. త్వయి=నీవు, పఞ్చత్వమ్=మరణమును, ఆగతే=పొందినవాడవగుచుండగా, మే=నాకు, జీవితేన=జీవితముచేత గాని, సీతయా=సీతచేత గాని, విజయేన వా=విజయముచేత గాని, అర్థః=ప్రయోజనము, న హి=లేదు కదా? మే=నాకు, తేన=దానిచేత, కః=ఏమి, అర్థః=ప్రయోజనము? వద=చెప్పుము.

తా. నీవు మరణించిన పిదప నాకు జీవితముచేత గాని, సీతచేత గాని, విజయముచేత గాని ఏమి ప్రయోజనము? వీటి అన్నింటివలన నాకేమి ప్రయోజనము? చెప్పుము. 50

మూ. ఇత్యేవం వదతస్తస్య రాఘవస్య మహాత్మనః, 51
ఖిన్నః శిథిలయా వాచా లక్ష్మణో వాక్యమబ్రవీత్.

ప్ర.అ. మహాత్మనః=మహాత్ముడైన, రాఘవస్య=రాముడు, ఇత్యేవమ్=ఇట్లు, వదతః=పలుకుచుండగా, ఖిన్నః=అలసి ఉన్న, లక్ష్మణః=లక్ష్మణుడు, శిథిలయా= శిథిలమైన, వాచా=వాక్కుతో, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. మహాత్ముడైన రాము డిట్లు పలుకుచుండగా అలసి ఉన్న లక్ష్మణుడు శిథిలమైన వాక్కుతో ఇట్లు పలికెను. 51

మూ. తాం ప్రతిజ్ఞాం ప్రతిజ్ఞాయ పురా సత్యపరాక్రమ, 52
లఘుః కశ్చిదివాసత్త్వో నైవం వక్తుమిహార్హసి.

ప్ర. అ. సత్యపరాక్రమ=సత్యమైన పరాక్రమము గలవాడా ! పురా=పూర్వము, తాం ప్రతిజ్ఞామ్= ఆ ప్రతిజ్ఞను, ప్రతిజ్ఞాయ=చేసి, అసత్త్వః=ధైర్యములేని, లఘుః=తేలికయైన, కశ్చిదివ=ఏవడో ఒక వ్యక్తి వలె, ఇహ= ఇప్పుడు, ఏవమ్=ఇట్లు, వక్తుమ్=పలుకుటకు, న అర్హసి=తగవు.

తా. సత్యమైన పరాక్రమము గల అన్నా ! పూర్వము రావణసంహారము చేసెద నని ప్రతిజ్ఞ చేసి, ఇప్పుడు ఎవ్వడో సామాన్య మానవుడు వలె నీవు ఇట్లు పలుకుట యుక్తము కాదు. 52

మూ. న హి ప్రతిజ్ఞాం కుర్వన్తి వితథాం సత్యవాదినః, 53
లక్షణం హి మహత్త్వస్య ప్రతిజ్ఞాపరిపాలనమ్.

ప్ర. అ. సత్యవాదినః=సత్యము పలుకువారు, ప్రతిజ్ఞామ్=ప్రతిజ్ఞను, వితథామ్=వ్యర్థమైన దానినిగా, న కుర్వన్తి హి=చేయరుగదా? ప్రతిజ్ఞాపరిపాలనమ్= ప్రతిజ్ఞను పాలించుట,మహత్త్వస్య=గొప్పతనముయొక్క, లక్షణం హి=లక్షణము కదా?

తా. సత్యము పలుకువారు ప్రతిజ్ఞను వ్యర్థము చేయరు కదా? ప్రతిజ్ఞను పాలించుటయే మహత్త్వమునకు లక్షణము కదా? 53

మూ. నైరాశ్యముపగన్తుం చ నాలం తే మత్కృతేఽనఘ, 54
వధేన రావణస్యాద్య ప్రతిజ్ఞామనుపాలయ.

ప్ర. అ. అనఘ=దోషములు లేనివాడా, మత్కృతే=నా నిమిత్తమై, నైరాశ్యమ్=నైరాశ్యమును, ఉపగన్తుం చ=పొందుట కూడా, తే=నీకు, నాలమ్= తగినది కాదు. అద్య=ఇప్పుడు, రావణస్య=రావణునియొక్క, వధేన=వధచేత, ప్రతిజ్ఞామ్=ప్రతిజ్ఞను, అనుపాలయ=పాలించుము.

తా. దోషరహితుడా ! నా నిమిత్తము నీవు నిరాశుడవు అగుట యుక్తము కాదు. ఇప్పుడు రావణుని వధించుటచే ప్రతిజ్ఞను పాలించుము.54

మూ. న జీవన్యాస్యతే శత్రుస్తవ బాణపథం గతః, 55
నర్దతస్తీక్ష్ణదంష్ట్రస్య సింహస్యేవ మహాగజః.

ప్ర. అ. తవ=నీయొక్క, బాణపథమ్=బాణమార్గమును, గతః=పొందిన, శత్రుః=శత్రువు, నర్దతః=గర్జించుచున్న, తీక్ష్ణదంష్ట్రస్య=తీక్ష్ణములైన కోరలు గల, సింహస్య=సింహముయొక్క దారిని పొందిన, మహాగజః ఇవ=మహాగజము వలె, జీవన్=జీవించుచు, న యాస్యతే=వెళ్లడు.

తా. నీ బాణమార్గమును పొందిన శత్రువు, గర్జించుచున్న, తీక్ష్ణములైన కోరలు గల సింహము బారిన పడిన మహాగజము వలె, ప్రాణములతో తిరిగి వెళ్ళదు కదా? 55

మూ. అహం తు వధమిచ్ఛామి శీఘ్రమస్య దురాత్మనః, 56
యావదస్తం న యాత్యేష కృతకర్మా దివాకరః.

ప్ర. అ. ఏషః=ఈ, దివాకరః=సూర్యుడు, కృతకర్మా=చేయబడిన కర్మ గలవాడై, యావత్=ఎంతలో, అస్తమ్=అస్తాద్రిని, న యాతి=పొందడో, అంతలో, అస్య=ఈ, దురాత్మనః=దురాత్ముని యొక్క, వధమ్=వధను, శీఘ్రమ్=శీఘ్రముగా, అహమ్=నేను, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. సూర్యుడు తన పని పూర్తిచేసికొని అస్తాద్రిని చేరే లోగా ఈ దురాత్ముడు శీఘ్రముగా చంపబడ వలె నని నేను కోరుచున్నాను. 56

మూ. యది వధమిచ్ఛసి రావణస్య సంఖ్యే
యది చ కృతాం హి తవేచ్ఛసి ప్రతిజ్ఞామ్,
యది తవ రాజసుతాభిలాష ఆర్య
కురు చ వచో మమ శీఘ్రమద్య వీర. 57

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకాధికశతతమః పర్గః.

ప్ర. అ. వీర=వీరుడా ! ఆర్య=పూజ్యుడా ! సంఖ్యే=యుద్ధమునందు, రావణస్య=రావణునియొక్క, వధమ్=వధను, ఇచ్ఛసియది=కోరినట్లయితే, తవ=నీయొక్క, ప్రతిజ్ఞామ్=ప్రతిజ్ఞను, కృతామ్=నెరవేర్చబడినదానినిగా, ఇచ్ఛసి యది=ఇచ్ఛయించినట్లయితే, తవ=నీకు, రాజసుతాభిలాషః యది=రాజకుమారియైన సీతయందు అభిలాష ఉన్నచో, శీఘ్రమ్=శీఘ్రముగా, అద్య=ఇప్పుడు, మమ=నా యొక్క, వచః=వచనమును, కురు చ=చేయుము.

తా. పూజ్యుడవైన వీరుడా ! నీకు యుద్ధములో రావణుణ్ణి చంపవలెనను కోరిక ఉన్నచో, నీ ప్రతిజ్ఞను నిలబెట్టుకొనవలె ననుకోరిక ఉన్నచో, సీతను పొందవలె ననుఅభిలాష ఉన్నచో శీఘ్రముగా ఇప్పుడు నేను చెప్పినట్లు చేయుము. 57

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఒకటవ సర్గ సమాప్తము.

# అథ ద్వ్యధికశతతమః సర్గః

[ఇంద్రుడు పంపిన రథము నెక్కి రాముడు రావణునితో యుద్ధము చేయుట.]

మూ. లక్ష్మణేన తు తద్వాక్యముక్తం శ్రుత్వా స రాఘవః,
సందధే పరవీరఘ్నో ధనురాదాయ వీర్యవాన్. 1

ప్ర. అ. పరవీరఘ్నుఃశత్రువీరులను సంహరించు, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సః రాఘవఃఆ రాముడు, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, ఉక్తమ్=పలకబడిన, తత్=ఆ, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, ధనుఃధనస్సును, ఆదాయ=గ్రహించి, సందధే=సంధించెను.

తా. శత్రువీరసంహారకుడు, పరాక్రమవంతుడూ అయిన ఆ రాముడు లక్ష్మణుడు పలికిన మాటలు విని, ధనస్సును గ్రహించి బాణములు సంధించెను.1

మూ. రావణాయ శరాన్ ఘోరాన్విససర్జ చమూముఖే,
అథాన్యం రథమాస్థాయ రావణో రాక్షసాధిపః, 2
అభ్యధావత కాకుత్స్థం స్వర్భానురివ భాస్కరమ్.

ప్ర. అ. చమూముఖే=సేనాముఖమునందు, రావణాయ=రావణునికొరకు, ఘోరాన్=భయంకరములైన, శరాన్=బాణములను, విససర్జ=విడిచెను. అథ=అటు పిమ్మట, రాక్షసాధిపఃరాక్షసరాజైన, రావణఃరావణుడు, అన్యమ్=మరి యొక, రథమ్=రథమును ఆస్థాయ=అధిష్ఠించి, కాకుత్స్థమ్=రాముణ్ణి గూర్చి, స్వర్భానుఃరాహువు, భాస్కరమ్ ఇవసూర్యుణ్ణి కూర్చి వలె, అభ్యధావత=శీఘ్రముగా వెళ్లెను.

తా. సేనాముఖమునందు రాముడు రావణుణ్ణి ఉద్దేశించి భయంకరమైన బాణాలను విడచెను. పిమ్మట రాక్షసరాజైన రావణుడు మరొక రథమును అధిష్ఠించి, రాహువు సూర్యుని మీదకు వెళ్లినట్లు రాముని మీదకు శీఘ్రముగా వెళ్లెను. 2

మూ. దశగ్రీవో రథస్థస్తు రామం వజ్రోపమైఃశరైఃఆజఘాన మహాశైలం ధారాభిరివ తోయదః. 3

ప్ర. అ. రథస్థః=రథము పైనున్న, దశగ్రీవః తు=రావణుడైతే, రామమ్=రాముణ్ణి, వజ్రోపమైః=వజ్రాయుధముతో సమానములైన, శరైః=బాణములచేత, తోయదః=మేఘము, ధారాభిః=జలధారలచేత, మహాశైలమ్ ఇవ=మహాపర్వతమును వలె, ఆజఘాన=కొట్టెను.

తా. రథముమీద నున్న రావణుడు వజ్రాయుధము వంటి బాణములతో, మేఘము జలధారలతో పర్వతమును కొట్టినట్లు రాముణ్ణి కొట్టెను. 3

మూ. దీప్తపావకసంకాశైః శరైః కాఞ్చనభూషణైః, 4
అభ్యవర్షద్రణే రామో దశగ్రీవం సమాహితః.

ప్ర. అ. రామః=రాముడు, సమాహితః=సావధానచిత్తుడై, దీప్తపావకసంకాశైః=ప్రజ్వలించుచున్న అగ్నితో సమానములైన, కాఞ్చనభూషణైః=బంగారము అలంకారముగా గల, శరైః=బాణములచేత, రణే=యుద్ధమునందు, దశగ్రీవమ్=రావణుణ్ణి, అభ్యవర్షత్=వర్షించెను.

తా. రాముడు సావధానచిత్తుడై, యుద్ధమునందు, మండుచున్న అగ్నితో సమానములైన, బంగారముచేత అలంకరింపబడిన బాణములను రావణుని మీద వర్షించెను. 4

మూ. భూమౌ స్థితస్య రామస్య రథస్థస్య చ రక్షసః, 5
న సమం యుద్ధమిత్యాహుర్దేవగన్ధర్వకిన్నరాః.

ప్ర. అ. భూమౌ=నేలమీద, స్థితస్య=ఉన్న, రామస్య=రామునకు, రథస్థస్య=రథముమీద నున్న, రక్షసః=రాక్షసునకు, యుద్ధమ్=యుద్ధము, సమమ్=సమానమైనది, న=కాదు, ఇతి=అని, దేవగన్ధర్వకిన్నరాః=దేవతలు, గంధర్వులు, కిన్నరులు, ఆహుః=పలికిరి.

తా. రాముడు నేలమీదా, రావణుడు రథముమీదా ఉండి యుద్ధము చేయుట సరిగా లేదని దేవ-గంధర్వ-కిన్నరులు అనుకొనిరి. 5

మూ. తతో దేవవరః శ్రీమాన్ శ్రుత్వా తేషాం వచోఽమృతమ్, 6
ఆహూయ మాతలిం శక్రో వచనం చేదమబ్రవీత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దేవవరః=దేవతాశ్రేష్ఠుడు, శ్రీమాన్=శ్రీమంతుడూ అయిన, శక్రః=దేవేంద్రుడు, తేషామ్=వాళ్లయొక్క, వచోమృతమ్=అమృతమువంటి వచనమును, శ్రుత్వా=విని, మాతలిమ్=మాతలిని, ఆహూయ=పిలిచి, ఇదమ్=ఈ, వచనం చ=వచనమును కూడ, అబ్రవీత్=పలికెను.

తా. అప్పుడు దేవతాప్రభువు, శ్రీమంతుడు అయిన ఇంద్రుడు వాళ్ల

అమృతమువంటి మాటలు విని మాతలిని పిలచి ఇట్లు పలికెను. 6

మూ. రథేన మమ భూమిష్ఠం శీఘ్రం యాహి రఘూత్తమమ్, 7
ఆహూయ భూతలం యాతః కురు దేవహితం మహత్.

ప్ర. అ. మమ=నా యొక్క, రథేన=రథముతో, శీఘ్రమ్=శీఘ్రముగా, భూమిష్ఠమ్=భూమిమీదనున్న, రఘూత్తమమ్=రామున్ని గూర్చి, యాహి=వెళ్లుము. ఆహూయ=పిలచి, భూతలమ్=భూమిని, యాతః=పొందిన నీవు, మహత్=గొప్ప, దేవహితమ్=దేవతలకు హితమును, కురు=చేయుము.

తా. నీవు శీఘ్రముగా నా రథమును తీసికొని భూమిమీద ఉన్న రామునివద్దకు వెళ్లుము. భూమికి వెళ్లిన నీవు, రామున్ని పిలచి (రామునకు ఈ విషయము చెప్పి) గొప్ప దేవతాహితమైన కార్యము చేయుము. 7

మూ. ఇత్యుక్తో దేవరాజేన మాతలిర్దేవసారథిః, 8
ప్రణమ్య శిరసా దేవం తతో వచనమబ్రవీత్.

ప్ర. అ. దేవరాజేన=ఇంద్రునిచేత, ఇతి=ఇట్లు, ఉక్తః=పలకబడిన, దేవసారథిః=దేవసారథియైన, మాతలిః=మాతలి, శిరసా=శిరస్సుచేత, దేవమ్=ప్రభువును, ప్రణమ్య=నమస్కరించి, తతః=అటుపిమ్మట, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. దేవసారథియైన మాతలి దేవేంద్రుని మాటలు విని ఆతనికి శిరస్సు వంచి నమస్కరించి ఇట్లు పలికెను. 8

మూ. శీఘ్రం యాస్యామి దేవేన్ద్ర సారథ్యం చ కరోమ్యహమ్, 9
తతో హయైశ్చ సంయోజ్య హరితైః స్యన్దనోత్తమమ్.

ప్ర. అ. దేవేన్ద్ర=దేవేంద్రుడా! అహమ్=నేను, స్యన్దనోత్తమమ్=శ్రేష్ఠమైన రథమును, హరితైః=ఆకుపచ్చని రంగు గల, హయైః=గుఱ్ఱములతో, సంయోజ్య=కట్టి, తతః=అటుపిమ్మట, శీఘ్రమ్-శీఘ్రముగా, యాస్యామి=వెళ్లగలను. సారథ్యం చ=సారథ్యమును కూడ, కరోమి=చేయుదును.

తా. దేవేంద్రా! నేను శ్రేష్ఠమైన రథమునకు ఆకుపచ్చని రంగు గల గుఱ్ఱములు కట్టుకొని శీఘ్రముగా వెళ్లి సారథ్యము చేసెదను. 9

మూ. తతః కాఞ్చనచిత్రాఙ్గః కిఙ్కిణీశతభూషితః, 10
తరుణాదిత్యసంకాశో వైదూర్యమయకూబరః,
పదశ్వైః కాఞ్చనాపీడైర్యుక్తః శ్వేతప్రకీర్ణకైః, 11

హరిభిః సూర్యసంకాశైర్హేమజాలవిభూషితైః,
రుక్మవేణుధ్వజః శ్రీమాన్ దేవరాజరథో వరః, 12
దేవరాజేన సందిష్టో రథమారుహ్య మాతలిః,
అభ్యవర్తత కాకుత్స్థమవతీర్య త్రివిష్టపాత్. 13

ప్ర. అ. తతః=అటు పిమ్మట, దేవరాజేన=దేవేంద్రునిచేత, సందిష్టః=ఆజ్ఞాపింపబడిన, మాతలిః=మాతలి, కాఞ్చనచిత్రాఙ్గః=బంగారముచేత చిత్రములైన చక్రములు కలది, కిఙ్కిణీశతభూషితః=వందల కొలది చిరుగంటలచేత అలంకరింపబడినది, తరుణాదిత్యసంకాశః=లేతసూర్యునితో సమానము, వైదూర్యమయకూబరః=వైదూర్య మాణిక్య వికారమైన నిలువు పోలు గలది, కాఞ్చనాపీడైః=బంగారు శిరోభూషణములు గల, శ్వేతప్రకీర్ణకైః=తెల్లని చామరములు గల, హరిభిః=ఆకుపచ్చని రంగు గల, సూర్యసంకాశైః=సూర్యునితో సమానములైన, హేమజాలవిభూషితైః=బంగారు జరీచేత అలంకరింపబడిన, పదశ్వైః=ఉత్తమములైన గుఱ్ఱములతో, యుక్తః=కట్టబడినది, రుక్మవేణుధ్వజః=బంగారు వేదురుకఱ్ఱ గల ధ్వజము గలది, శ్రీమాన్=శోభాయుక్తము, వరః=శ్రేష్ఠము అయిన, (యః=ఏ), దేవరాజరథః=దేవేంద్రుని రథము గలదో, రథమ్=ఆ రథమును, ఆరుహ్య=ఎక్కి, త్రివిష్టపాత్=స్వర్గముమండి, అవతీర్య=దిగి, కాకుత్స్థమ్=రాముణ్ణి, అభ్యవర్తత=సమీపించెను.

తా. పిమ్మట దేవేంద్రుని ఆజ్ఞ ప్రకారము మాతలి దేవేంద్రుని రథమునెక్కి, స్వర్గమునుండి దిగి వచ్చి రాముని దగ్గరకు వెళ్లెను. ఆ రథము చక్రములు బంగారముచేత చిత్రవర్ణములై ఉండెను. అది వందల కొలది చిరుగంటలచేత అలంకరింపబడి ఉండెను. లేత సూర్యుడు వలె ఉన్న దాని నిలువు దూలము వైదూర్యమణులచేత అలంకరింపబడెను. దానికి బంగారు శిరోభూషణములతోను, తెల్లని చామరములతోను, బంగారు జరీతోను అలంకరించిన, సూర్యునితో సమానములైన, ఆకుపచ్చ రంగు ఉత్తమాశ్వములు కట్టబడెను. దాని ధ్వజము వెదురు ఆకారము గల బంగారు దండముపై ఎగురుచుండెను. 10 - 13

మూ. అబ్రవీచ్చ తదా రామం సప్రతోదో రథే స్థితః,
ప్రాఞ్జలిర్మాతలిర్వాక్యం సహస్రాక్షస్య సారథిః. 14

ప్ర. అ. తదా=అప్పుడు, సహస్రాక్షస్య=దేవేంద్రునియొక్క, సారథిః=సారథియైన, మాతలిః=మాతలి, సప్రతోదః=కొరడాతో కూడినవాడై, రథే=రథమునందు, స్థితః=ఉన్నవాడై, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలికలవాడై, రామమ్=రాముణ్ణి గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్ చ=పలికెను.

తా. అప్పుడు ఇంద్రుని సారథియైన మాతలి కొరడాతో రథమునందే ఉండి నమస్కరించుచు రామునితో ఇట్లు పలికెను. 14

మూ. సహస్రాక్షేణ కాకుత్స్థ రథోఽయం విజయాయ తే,
దత్తస్తవ మహాసత్త్వ శ్రీమన్ శత్రునిబర్హణ. 15

ప్ర. అ. మహాసత్త్వ=గొప్ప బలముగలవాడా !, శ్రీమన్=శోభాయుక్తుడా! శత్రునిబర్హణ=శత్రుసంహారకా ! కాకుత్స్థ=రామా ! అయమ్=ఈ, రథః=రథము, తే=నీయొక్క, విజయాయ=విజయముకొరకు, సహస్రాక్షేణ=దేవేంద్రుని చేత, తవ=నీకు, దత్తః=ఇవ్వబడినది.

తా. గొప్ప బలము గలవాడవు, శోభాయుక్తుడవు, శత్రుసంహారకుడవు అయిన ఓ! రామా! ఈ రథమును నీ విజయముకొరకు దేవేంద్రుడు నీకు పంపినాడు. 15

మూ. ఇదమైన్ద్రం మహచ్చాపం కవచం చాగ్నిసంనిభమ్,
శరాశ్చాదిత్యసంకాశాః శక్తిశ్చ విమలా శివా. 16

ప్ర. అ. ఐన్ద్రమ్=ఇంద్రసంబంధమైన, ఇదమ్=ఈ, మహత్=గొప్పదైన, చాపమ్=ధనస్సు, అగ్నిసంనిభమ్=అగ్నితో సమానమైన, కవచం చ=కవచము, ఆదిత్యసంకాశాః=సూర్యునితో సమానములైన, శరాశ్చ=బాణములు, విమలా=నిర్మలము, శివా=మంగళప్రదమూ అయిన, శక్తిశ్చ=శక్తి(ఇవ్వబడినవి).

తా. ఇంద్రుని ఈ గొప్ప ధనస్సు, అగ్నితో సమానమైన కవచము, సూర్యునివంటి బాణములు, నిర్మలము, మంగళప్రదము అయిన శక్తి కూడ పంపినాడు. 16

మూ. ఆరుహ్యేమం రథం వీర రాక్షసం జహి రావణమ్,
మయా సారథినా రాజన్ మహేన్ద్రో ఇవ దానవాన్. 17

ప్ర. అ. వీర=వీరుడా! రాజన్=రాజా! సారథినా=సారథియైన, మయా=నాతో కూడిన, ఇమమ్=ఈ, రథమ్=రథమును, ఆరుహ్య=ఎక్కి, మహేన్ద్రః=మహేంద్రుడు, దానవాన్ ఇవ=దానవులను వలె, రాక్షసమ్=రాక్షసుడైన, రావణమ్=రావణుణ్ణి, జహి=చంపును.

తా. వీరుడవైన రాజా ! నేను సారథిగా ఉన్న, ఈ రథము నెక్కి, మహేంద్రుడు దానవులను చంపినట్లు రావణుణ్ణి చంపుము. 17

మూ. ఇత్యుక్తః సంపరిక్రమ్య రథం తమభివాద్య చ,
ఆరురోహ తదా రామో లోకాన్ లక్ష్మ్యా విరాజయన్. 18

ప్ర. అ. ఇతి=ఇట్లు, ఉక్తః=పలకబడిన, రామః=రాముడు, సంపరిక్రమ్య=ప్రదక్షిణముచేసి, తమ్=ఆ, రథమ్=రథమును, అభివాద్య చ=నమస్కరించి,

తదా=అప్పుడు, లోకాన్=లోకములను, లక్ష్మ్యా=శోభతో, విరాజయన్=ప్రకాశింపచేయుచు, ఆరురోహ=ఎక్కెను.

తా. అప్పుడు రాముడు ఆ రథమునకు ప్రదక్షిణము చేసి నమస్కరించి, లోకములను శోభతో ప్రకాశింపచేయుచు ఎక్కెను. 18

మూ. బభూవ చ మహాయుద్ధం తుములం రోమహర్షణమ్,
రామస్య చ మహాబాహో రావణస్య చ రక్షసః. 19

ప్ర. అ. మహాబాహోః=గొప్ప బాహువులు గల, రామస్య చ=రామునకు, రక్షసః=రాక్షసుడైన, రావణస్య చ=రావణునకు, తుములమ్=వ్యాకులము, రోమహర్షణమ్=రోమాంచమును కలిగించునది అయిన, మహాయుద్ధమ్=గొప్ప యుద్ధము, బభూవ చ=జరిగెను.

తా. గొప్ప బాహువులు గల రామునకు, రావణునకు వ్యాకులము రోమాంచము పుట్టించునదీ అయిన మహాయుద్ధము జరిగెను. 19

మూ. స గాన్ధర్వేణ గాన్ధర్వం దైవం దైవేన రాఘవః,
అస్త్రం రాక్షసరాజస్య జఘాన పరమాస్త్రవిత్. 20

ప్ర. అ. పరమాస్త్రవిత్=గొప్ప అస్త్రములను ఎరిగిన, సః రాఘవః=ఆ రాముడు, రాక్షసరాజస్య=రావణునియొక్క, గాన్ధర్వమ్=గాంధర్వ మను, అస్త్రమ్=అస్త్రమును, గాన్ధర్వేణ=గాంధర్వాస్త్రముచేతను, దైవమ్=దైవాస్త్రమును, దైవేన=దైవాస్త్రముచేతను, జఘాన=కొట్టెను.

తా. గొప్ప అస్త్రములను ఎరిగిన రాముడు,రావణుడు ప్రయోగించిన గాంధర్వాస్త్రమును గాంధర్వాస్త్రముచేతను, దైవాస్త్రమును దైవాస్త్రముచేతను కొట్టివేసెను. 20

మూ. అస్త్రం తు పరమం ఘోరం రాక్షసం రాక్షసాధిపః,
ససర్జ పరమక్రుద్ధః పునరేవ నిశాచరః. 21

ప్ర. అ. రాక్షసాధిపః=రాక్షసరాజైన, నిశాచరః=రావణుడు, పరమక్రుద్ధః=మిక్కిలి కోపించినవాడై, పరమమ్=మిక్కిలి, ఘోరమ్=ఘోరమైన, రాక్షసమ్ అస్త్రమ్=రాక్షసాస్త్రమును, పునరేవ=మరల, ససర్జ=విడచెను.

తా. రావణుడు చాల కోపించి మరల చాల ఘోరమైన రాక్షసాస్త్రమును ప్రయోగించెను. 21

మూ. తే రావణధనుర్ముక్తాః శరాః కాఞ్చనభూషణాః,
అభ్యవర్తన్త కాకుత్స్థం పర్వా భూత్వా మహావిషాః. 22

ప్ర. అ. రావణధనుర్ముక్తాః=రావణుని ధనస్సునుండి విడువబడిన, కాఞ్చనభూషణాః=బంగారము అలంకారముగా గల, తే శరాః=ఆ బాణములు, మహావిషాః=గొప్ప విషము గల, సర్పాః=సర్పములుగా, భూత్వా=అయి, కాకుత్స్థమ్=రాముణ్ణి గూర్చి, అభ్యవర్తన్త=వచ్చినవి.

తా. రావణుని ధనస్సునుండి బయలుదేరిన, బంగారముచేత అలంకరింపబడిన ఆ బాణములు గొప్ప విషము గల సర్పములుగా అయి రామునిమీదికి వచ్చినవి. 22

మూ. తే దీప్తవదనా దీప్తం వమన్తో జ్వలనం ముఖైః,
రామమేవాభ్యవర్తన్త వ్యాదితాస్యా భయానకాః. 23

ప్ర. అ. దీప్తవదనాః=మండుచున్న ముఖములు గల, తే=ఆ సర్పములు, ముఖైః=ముఖములచేత, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, జ్వలనమ్=అగ్నిని, వమన్తః=కక్కుచున్నవై, వ్యాదితాస్యాః=తెరవబడిన ముఖములు గలవై, భయానకాః=భయంకరములై, రామమేవ=రాముణ్ణి, అభ్యవర్తన్త=సమీపించినవి.

తా. మండుచున్న ముఖములు గల భయంకరములైన ఆ సర్పములు ముఖములతో నిప్పులు కక్కుచు, నోళ్లు తెరచుకొని రాముని మీదకే వెళ్లినవి.23

మూ. తైర్వాసుకిసమస్పర్శైర్దీప్తభోగైర్మహావిషైః,
దిశశ్చ సంతతాః సర్వా విదిశశ్చ సమావృతాః. 24

ప్ర. అ. వాసుకిసమస్పర్శైః=వాసుకితో సమానమైన స్పర్శగల, దీప్తభోగైః=మండుచున్న పడగలు గల, మహావిషైః=అధికమైన విషము గల, తైః=సర్పములచేత, సర్వాః=సమస్తమైన, దిశశ్చ=దిక్కులు, సంతతాః=కప్పబడినవి. విదిశశ్చ=విదిక్కులు కూడ, సమావృతాః=ఆవరింపబడినవి.

తా. వాసుకి స్పర్శ వంటి తీవ్రమైన స్పర్శ గల, ప్రకాశించుచున్న పడగలు గల మహావిషములైన ఆ సర్పములు సమస్తమైన దిక్కులను విదిక్కులను కప్పివేసెను. 24

మూ. తాన్ దృష్ట్వా పన్నగాన్ రామః సమాపతత ఆహవే,
అస్త్రం గారుత్మతం ఘోరం ప్రాదుశ్చక్రే భయావహమ్. 25

ప్ర. అ. రామః=రాముడు, ఆహవే=యుద్ధమునందు, సమాపతతః=వచ్చి మీదపడుచున్న, తాన్ పన్నగాన్=ఆ సర్పములను, దృష్ట్వా=చూచి, ఘోరమ్=ఘోరము, భయావహమ్=భయమును కలిగించునదీ అయిన, గారుత్మతమ్ అస్త్రమ్=గారుత్మతాస్త్రమును, ప్రాదుశ్చక్రే=పృజించెను.

తా. యుద్ధములో వచ్చి మీదపడుచున్న ఆ సర్పములను చూచి రాముడు ఘోరము, భయంకరమూ అయిన గారుత్మతాస్త్రమును ప్రయోగించెను. 25

మూ. తే రాఘవధనుర్ముక్తా రుక్మపుఙ్ఖాః శిఖిప్రభాః,
సుపర్ణాః కాఞ్చనా భూత్వా విచేరుః సర్పశత్రవః. 26

ప్ర. అ. రాఘవధనుర్ముక్తాః=రాముని ధనస్సునుండి విడువబడిన, రుక్మపుఙ్ఖాః=బంగారు పొన్నులు గల, శిఖిప్రభాః=అగ్నివంటి కాంతి గల, తే=ఆ బాణములు, సర్పశత్రవః=సర్పములకు శత్రువులైన, కాఞ్చనాః=బంగారము వికారములైన, సుపర్ణాః=గరుత్మంతులుగా, భూత్వా=అయి, విచేరుః=సంచరించినవి.

తా. రాముని ధనస్సునుండి విడువబడిన, బంగారు పొన్నులు గల, అగ్నివలె ప్రకాశించుచున్న ఆ బాణములు సర్పములకు శత్రువులైన బంగారు గరుత్మంతులుగా అయి సంచరించెను. 26

మూ. తే తాన్ సర్వాన్ శరాన్ జఘ్నుః సర్పరూపాన్ మహాజవాన్,
సుపర్ణరూపా రామస్య విశిఖాః కామరూపిణః. 27

ప్ర. అ. రామస్య=రామునియొక్క, కామరూపిణః=స్వేచ్ఛానుసారము రూపములు గల, సుపర్ణరూపాః=గరుత్మద్రూపములు గల, తే=ఆ, విశిఖాః=బాణములు, మహాజవాన్=గొప్ప వేగము గల, సర్పరూపాన్=సర్పరూపములో ఉన్న, సర్వాన్=సమస్తమైన, తాన్ శరాన్=ఆ బాణములను, జఘ్నుః=కొట్టివేసినవి.

తా. స్వేచ్ఛారూపము గల, గరుత్మత్ పక్షుల ఆకారములతో ఉన్న ఆ రాముని బాణములు, గొప్ప వేగము గల, సర్పరూపములైన ఆ బాణముల నన్నింటిని కొట్టివేసెను. 27

మూ. అస్త్రే ప్రతిహతే క్రుద్ధో రావణో రాక్షసాధిపః,
అభ్యవర్షత్తదా రామం ఘోరాభిః శరవృష్టిభిః. 28

ప్ర. అ. అస్త్రే=అస్త్రము, ప్రతిహతే=కొట్టివేయబడినదగుచుండగా, క్రుద్ధః=కోపించిన, రాక్షసాధిపః=రావణుడు, తదా=అప్పుడు, ఘోరాభిః=భయంకరములైన, శరవృష్టిభిః=బాణవర్షములచేత, రామమ్=రాముణ్ణి, అభ్యవర్షత్=వర్షించెను.

తా. ఆ అస్త్రము కొట్టివేయబడుటచే కోపించిన రాక్షసరాజైన రావణుడు, అప్పుడు రాముని పై ఘోరములైన బాణవర్షములు కురిపించెను. 28

మూ. తతః శరసహస్రేణ రామమక్లిష్టకారిణమ్,
అర్దయిత్వా శరౌఘేణ మాతలిం ప్రత్యవిధ్యత. 29

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శరసహస్రేణ=బాణముల సహస్రము చేత, అక్లిష్టకారిణమ్=శ్రమలేకుండా పనులు చేయు, రామమ్=రామున్ని, అర్దయిత్వా=పీడించి, శరౌఘేణ=బాణసముదాయముచేత, మాతలిమ్=మాతలిని, ప్రత్యవిధ్యత=కొట్టెను.

తా. పిమ్మట వేయి బాణాలచేత, శ్రమపడకుండా కార్యములు చేయు రామున్ని పీడించి, బాణసముదాయముచే మాతలిని కొట్టెను. 29

మూ. చిచ్ఛేద కేతుముద్దిశ్య శరేణైకేన రావణః,
పాతయిత్వా రథోపస్థే రథాత్కేతుం చ కాఞ్చనమ్, 30
ఐన్ద్రానపి జఘానాశ్వాన్ శరజాలేన రావణః.

ప్ర. అ. రావణః=రావణుడు, ఏకేన=ఒక, శరేణ=బాణముచేత, ఉద్దిశ్య=గురిచూచి, కేతుమ్=కేతువును, చిచ్ఛేద=ఛేదించెను. కాఞ్చనమ్=బంగారము వికారమైన, కేతుమ్=ధ్వజమును, రథాత్=రథమునుండి, రథోపస్థే=రథము పైభాగమునందు, పాతయిత్వా=పడగొట్టి, రావణః=రావణుడు, శరజాలేన=బాణసముదాయముచేత, ఐన్ద్రాన్=ఇంద్రుని సంబంధమైన, అశ్వాన్ అపి=గుఱ్ఱములను కూడ, జఘాన=కొట్టెను.

తా. రావణుడు ఒక బాణముతో గురి చూచి కొట్టి ధ్వజమును ఛేదించెను. ఆ బంగారు ధ్వజమును రథశిఖరమునుండి రథముపైభాగమున పడగొట్టి బాణసముదాయముచేత ఇంద్రుని అశ్వములను కొట్టెను. 30

మూ. విషేదుర్దేవగన్ధర్వచారణా దానవైః సహ, 31
రామమార్తం తదా దృష్ట్వా సిద్ధాశ్చ పరమర్షయః,
వ్యథితా వానరేన్ద్రాశ్చ బభూవుః సవిభీషణాః, 32
రామచన్ద్రమసం దృష్ట్వా గ్రస్తం రావణరాహుణా.

ప్ర. అ. తదా=అప్పుడు, ఆర్తమ్=పీడితుడైన, రామమ్=రామున్ని, దృష్ట్వా=చూచి, దేవగన్ధర్వచారణాః=దేవతలు, గంధర్వులు, చారణులు, దానవైః సహ=దానవులతో కూడ, సిద్ధాశ్చ=సిద్ధులు, పరమర్షయః=మహర్షులు, విషేదుః=దిగులు చెందిరి. రావణరాహుణా=రావణు డనే రాహువుచేత, గ్రస్తమ్=క్రమింగబడిన, రామచన్ద్రమసమ్=రాము డనే చంద్రున్ని, దృష్ట్వా=చూచి, సవిభీషణాః=విభీషణునితో కూడిన, వానరేన్ద్రాశ్చ=వానరనాయకులు కూడ, వ్యథితాః=వ్యథ చెందినవారు, బభూవుః=అయిరి.

తా. ఆ విధముగా పీడింపబడిన రామున్ని చూచి దేవ - గంధర్వ - చారణులు, దానవులు, సిద్ధులు, మహర్షులు దిగులు చెందిరి. రావణు డనే

రాహువు రాము డనే చంద్రుణ్ణి మ్రింగివేయుట చూచి వానరనాయకులు, విభీషణుడూ కూడ వ్యథ చెందిరి. 31, 32

మూ. ప్రాజాపత్యం చ నక్షత్రం రోహిణీం శశినః ప్రియామ్, 33
సమాక్రమ్య బుధస్తస్థౌ ప్రజానామశుభావహః.

ప్ర. అ. ప్రాజాపత్యమ్=ప్రజాపతిదేవతాకమైన, నక్షత్రమ్=నక్షత్రమైన, శశినః=చంద్రునకు, ప్రియామ్=ఇష్టురాలైన, రోహిణీమ్=రోహిణిని, బుధః=బుధుడు, ఆక్రమ్య=ఆక్రమించి, ప్రజానామ్=ప్రజలకు, అశుభావహః=అశుభమును సూచించుచు, తస్థౌ=ఉండెను.

తా. బుధుడు ప్రజలకు అశుభమును సూచించుచు, ప్రజాపతి దేవతగా గల నక్షత్రమైన, చంద్రునకు ప్రియురాలైన రోహిణిని ఆక్రమించుకొని ఉండెను.

మూ. సధూమపరివృత్తోర్మిః ప్రజ్వలన్నివ సాగరః, 34
ఉత్పపాత తదా క్రుద్ధః స్పృశన్నివ దివాకరమ్.

ప్ర.అ. సధూమపరివృత్తోర్మిః=ధూమముతో కూడిన, ఎగురుచున్న తరంగములు గల, ప్రజ్వలన్నివ=మండుచున్నది వలె ఉన్న, సాగరః=సముద్రము, తదా=అప్పుడు, క్రుద్ధః=కోపించినదై, దివాకరమ్=సూర్యుణ్ణి, స్పృశన్నివ=స్పృశించుచున్నది వలె, ఉత్పపాత=ఎగిరెను.

తా. అప్పుడు ధూమముతో కూడి ఎగురుచున్న తరంగములతో మండుచున్నదా అన్నట్లు ఉన్న సముద్రము ప్రకోపించి, సూర్యుణ్ణి స్పృశించుచున్నదా అన్నట్లు పైకి లేచెను. 34

మూ. శస్త్రవర్ణః సుపరుషో మన్దరశ్మిర్దివాకరః, 35
అదృశ్యత కబన్ధాఙ్కః సంసక్తో ధూమకేతునా.

ప్ర. అ. శస్త్రవర్ణః=ఖడ్గమువంటి నల్లని కాంతి గల, సుపరుషః=చాల పరుషముగా ఉన్న, మన్దరశ్మిః=మందములైన కిరణములు గల, దివాకరః=సూర్యుడు, కబన్ధాఙ్కః=మొండెము సమీపమునందు కలవాడై, ధూమకేతునా=తోకచుక్కతో, సంసక్తః=కలసినవాడై, అదృశ్యత=కనబడెను.

తా. కిరణములు కాంతివిహీనములు కాగా నల్లగా అయిన, పరుషముగా ఉన్న సూర్యమండలము దగ్గర మొండెము, తోకచుక్క కనబడెను. 35

మూ. కోసలానాం చ నక్షత్రం వ్యక్తమిన్ద్వాగ్నిదైవతమ్, 36
ఆక్రమ్యాఙ్గారకస్తస్థౌ విశాఖామపి చామ్బరే.

ప్ర. అ. అమ్బరే=ఆకాశమునందు, అఙ్గారకః=అంగారకుడు, ఐన్ద్వాగ్నిదై

వతమ్=ఇంద్రాగ్నులు దేవతలుగా గల, కోసలానామ్=కోసలదేశరాజులయొక్క, నక్షత్రమ్=నక్షత్రమైన, విశాఖామ్=విశాఖను, ఆక్రమ్య=ఆక్రమించి, తస్థౌ=ఉండెను.

తా. ఇక్ష్వాకువంశీయుల నక్షత్రము, ఇంద్రాగ్నులు దేవతలుగా గలదీ అయిన విశాఖను ఆకాశమునందు అంగారకుడు ఆక్రమించుకొని ఉండెను.36

మూ. దశాస్యో వింశతిభుజః ప్రగృహీతశరాసనః, 37
అదృశ్యత దశగ్రీవో మైనాక ఇవ పర్వతః.

ప్ర. అ. దశాస్యః=పది ముఖములు గలవాడు, వింశతిభుజః=నూరు భుజములు గలవాడు, ప్రగృహీతశరాసనః=గ్రహింపబడిన ధనస్సు కలవాడు అయిన, దశగ్రీవః=రావణుడు, మైనాకః పర్వతః ఇవ=మైనాక పర్వతము వలె, అదృశ్యత=కనబడెను.

తా. ధనస్సు ధరించి పది ముఖములతో, ఇరవై చేతులలో నిలచి ఉన్న ఆ రావణుడు మైనాకపర్వతమువలె కనబడుచుండెను. 37

మూ. నిరస్యమానో రామస్తు దశగ్రీవేణ రక్షసా, 38
నాశక్నోదభిసంధాతుం సాయకాన్ రణమూర్ధని.

ప్ర. అ. రక్షసా=రాక్షసుడైన, దశగ్రీవేణ=రావణునిచేత, రణమూర్ధని=యుద్ధాగ్రమునందు, నిరస్యమానః= కొట్టబడుచున్న, రామః=రాముడు, సాయకాన్=బాణములను, అభిసంధాతుమ్=సంధించుటకు, నాశక్నోత్= సమర్థుడు కాలేదు.

తా. రాక్షసుడైన రావణుడు యుద్ధాగ్రమునందు ఈవిధముగా ఆక్రమించి కొట్టుచుండగా రాముడు బాణాలను సంధించజాలకపోయెను. 38

మూ. స కృత్వా భ్రుకుటిం క్రుద్ధః కించిత్సంరక్తలోచనః, 39
జగామ సుమహాక్రోధం నిర్దహన్నివ చక్షుషా.

ప్ర. అ. సః= ఆ రాముడు, క్రుద్ధః=కోపించినవాడై, భ్రుకుటిమ్=కనుబొమ్మల విరుపును, కృత్వా=చేసి, కించిత్=కొంచెము, సంరక్తలోచనః=ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, చక్షుషా=నేత్రముతో, నిర్దహన్నివ=కాల్చివేయుచున్నవాడు వలె, సుమహాక్రోధమ్=చాల అధికమైన క్రోధమును, జగామ=పొందెను.

తా. ఆ రాముడు కోపించి, కనుబొమ్మలు విరిచి, కొంచెము ఎఱ్ఱగానున్న నేత్రములు గలవాడై చూపుతో కాల్చివేయుచున్నాడా అన్నట్లు చాల కోపము చెందెను. 39

మూ. తస్య క్రుద్ధస్య వదనం దృష్ట్వా రామస్య ధీమతః, 40
సర్వభూతాని విత్రేసుః ప్రాకమ్పత చ మేదినీ.

ప్ర. అ. క్రుద్ధస్య=కోపించిన, ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య రామస్య=ఆ రామునియొక్క, వదనమ్=ముఖమును, దృష్ట్వా=చూచి, సర్వభూతాని=సకలభూతములు, విత్రేసుః=భయపడినవి. మేదినీ చ=భూమి కూడ, ప్రాకమ్పత=కంపించెను.

తా. కోపించిన బుద్ధిమంతుడైన రాముని ముఖము చూచి సకల ప్రాణులు భయము చెందినవి. భూమి కూడ కంపించెను. 40

మూ. సింహశార్దూలవాన్ శైలః సంచచాల చలద్ద్రిమః,
బభూవ చాపి క్షుభితః సముద్రః సరితాం పతిః. 41

ప్ర. అ. సింహశార్దూలవాన్=సింహశార్దూరములు గల, చలద్ద్రిమః=కదలుచున్న వృక్షములు గల, శైలః=పర్వతము, సంచచాల=చలించెను. సరితాం పతిః=నదుల భర్తయైన, సముద్రః చాపి=సముద్రము కూడ, క్షుభితః=క్షోభ చెందినది, బభూవ=అయెను.

తా. సింహములతోను, పెద్దపులులతోను కూడిన పర్వతము చలించెను. దానిమీద నున్న చెట్లు ఇటు అటు ఆడిపోయెను. నదుల ప్రభువైన సముద్రము క్షోభించెను. 41

మూ. ఖరాశ్చ ఖరనిర్ఘోషా గగనే పరుషా ఘనాః,
ఔత్పాతికాశ్చ నర్దన్తః సమన్తాత్ పరిచక్రముః. 42

ప్ర. అ. ఖరాః=గాడిదల రంగు గల, ఖరనిర్ఘోషాః=కటువైన ఉరుములు గల, పరుషాః=పరుషములైన, ఔత్పాతికాః=ఉపద్రవమును సూచించు, ఘనాః=మేఘములు, గగనే=ఆకాశమునందు, సమన్తాత్=అంతటా, పరిచక్రముః=తిరిగినవి.

తా. గాడిదరంగుతో కటువైన ఉరుములు గల పరుషములైన మేఖములు, రాబోవు ఉపద్రవమును సూచించుచు, ధ్వని చేయుచు, ఆకాశములో అంతటా ఎగిరినవి. 42

మూ. రామం దృష్ట్వా సుసంక్రుద్ధముత్పాతాంశ్చైవ దారుణాన్,
విత్రేసుః సర్వభూతాని రావణస్యాభవద్భయమ్. 43

ప్ర. అ. సుసంక్రుద్ధమ్=మిక్కిలి కోపించిన, రామమ్=రాముణ్ణి, దారుణాన్=దారుణములైన, ఉత్పాతాన్ చ=అపశకునములను, దృష్ట్వా=చూచి, సర్వభూతాని=సకలభూతములు, విత్రేసుః=భయపడినవి. రావణస్య=రావణునకు, భయమ్=భయము, అభవత్=కలిగెను.

తా. చాల కోపించిన రామున్ని, దారుణములైన దుఃశకునములను చూచి ప్రాణు లన్నీ భయపడినవి. రావణునకు భయము కలిగెను. 43

మూ. విమానస్థాస్తదా దేవా గన్ధర్వాశ్చ మహోరగాః,
ఋషిదానవదైత్యాశ్చ గరుత్మన్తశ్చ ఖేచరాః, 44
దదృశుస్తే తదా యుద్ధం లోకసంవర్తసంస్థితమ్,
నానాప్రహరణైర్భీమైః శూరయోః సంప్రయుధ్యతోః. 45

ప్ర. అ. తదా=అప్పుడు, భీమైఃభయంకరములైన, నానాప్రహరణైఃఅనేకవిధములైన ఆయుధములతో, సంప్రయుధ్యతోఃయుద్ధముచేయుచున్న, శూరయోఃఆ ఇద్దరు శూరులయొక్క, లోకసంవర్తసంస్థితమ్ప్రలయకాలమువంటి స్వరూపము గల, యుద్ధమ్యుద్ధమును,తదా=అప్పుడు, విమానస్థాఃవిమానములయందున్న, దేవాఃదేవతలు, గన్ధర్వాశ్చగంధర్వులు, మహోరగాఃమహోరగులు, ఋషిదానవదైత్యాశ్చఋషులు, దానవులు, దైత్యులు, ఖేచరాఃఆకాశమునందు తిరుగుచున్న, తేఆ, గరుత్మన్తశ్చగరుడపక్షులు, దదృశుఃచూచిరి.

తా. అప్పుడు భయంకరములైన అనేకవిధములైన ఆయుధములతో యుద్ధము చేయుచున్న ఆ ఇద్దరు శూరుల, ప్రళయముతో సమానమైన యుద్ధమును, విమానములలో ఉన్న దేవతలు, గంధర్వులు, మహారథులు, ఋషులు, దానవులు, దైత్యులు ఆకాశముమీద సంచరించుచున్న గరుత్మంతులు చూచిరి. 44, 45

మూ. ఊచుః సురాసురాః సర్వే తదా విగ్రహమాగతాః,
ప్రేక్షమాణా మహద్యుద్ధం వాక్యం భక్త్యా ప్రహృష్టవత్. 46

ప్ర. అ. తదా=అప్పుడు, మహత్=గొప్ప, యుద్ధమ్=యుద్ధమును, ప్రేక్షమాణాఃచూచుచున్న, సర్వేసమస్తమైన, సురాసురాఃసురులు అసురులు, విగ్రహమ్=విరోధమును, ఆగతాఃపొందినవారై, ప్రహృష్టవత్=సంతోషించినవారై, భక్త్యాభక్తితో, వాక్యమ్=వాక్యమును, ఊచుఃపలికిరి.

తా. అప్పుడు ఆ మహాయుద్ధమును చూచుచున్న సురులూ, అసురులూ అందరూ ఒకరితో ఒకరు కలహించుకొనుచు, సంతోషించుచు ఆసక్తితో ఇట్లు పలికిరి. 46

మూ. దశగ్రీవం జయేత్యాహురసురాః సమవస్థితాః,
దేవా రామమవోచంస్తే త్వం జయేతి పునః పునః. 47

ప్ర. అ. సమవస్థితాఃఅక్కడ నిలచిన, అసురాఃఅసురులు, దశగ్రీవమ్=రావణుని గూర్చి, జయ ఇతి=జయించుము అని, ఆహుఃపలికిరి.

తే=ఆ, దేవాః=దేవతలు, త్వమ్=నీవు, జయ=జయించుము, ఇతి=అని, పునఃపునఃమాటిమాటికి, రామమ్=రాముణ్ణి గూర్చి, ఆహుఃపలికిరి.

తా.అక్కడ చేరిన అసురులు "నీవు జయించుము" అని రావణునితోను, దేవతలు, "నీవు జయించుము" అని రామునితోను మాటి మాటికి పలికిరి.47

మూ. ఏతస్మిన్నన్తరే క్రోధాద్రాఘవస్య స రావణః,
ప్రహర్తుకామో దుష్టాత్మా స్పృశన్ ప్రహరణం మహత్, 48
వజ్రసారం మహానాదం సర్వశత్రునిబర్హణమ్,
శైలశృఙ్గనిభైః కూటైశ్చిత్తదృష్టిభయావహమ్, 49
సధూమమివ తీక్ష్ణాగ్రం యుగాన్తాగ్నిచయోపమమ్,
అతిరౌద్రమనాసాద్యం కాలేనాపి దురాసదమ్, 50
త్రాసనం సర్వభూతానాం దారణం భేదనం తథా,
ప్రదీప్తమివ రోషేణ శూలం జగ్రాహ రావణః. 51

ప్ర. అ. ఏతస్మిన్=ఈ, అన్తరే=మధ్యయందు, దుష్టాత్మా=దుష్టబుద్ధిగల, రావణఃశత్రువులను ఏడ్పించు, సఃఆ, రావణఃరావణుడు, క్రోధాత్=కోపమువలన, రాఘవస్య=రామునకు, ప్రహర్తుకామఃకొట్టుటకు కోరిక గలవాడై, మహత్=గొప్పదైన, ప్రహరణమ్=ఆయుధమును, స్పృశన్=స్పృశించుచు, వజ్రసారమ్=వజ్రమువంటి సారము గలది, మహానాదమ్=గొప్ప ధ్వని గలది, సర్వశత్రునిబర్హణమ్=సకల శత్రువులను సంహరించునది, శైలశృఙ్గనిభైఃపర్వతశిఖరములతో సమానములైన, కూటైఃఅగ్రభాగములచేత, చిత్తదృష్టిభయావహమ్=చిత్తమునకు దృష్టికీ భయము కలిగించునది, సధూమమివ=ధూమముతో కూడినట్లున్నది, తీక్ష్ణాగ్రమ్=తీక్ష్ణమైన అగ్రభాగము గలది, యుగాన్తాగ్నిచయోపమమ్=ప్రళయకాలమునందలి అగ్నిరాశితో సమానము, అతిరౌద్రమ్=చాల భయంకరము, అనాసాద్యమ్=సమీపింప శక్యము కానిది, కాలేనాపి=యమునిచేత గూడ, దురాసాద్యమ్=ఎదిరింప శక్యము కానిది, సర్వభూతానామ్=సకల ప్రాణులకు, త్రాసనమ్=భయము కలిగించునది, దారణమ్=చీల్చునది, తథా=మరియు, భేదనమ్=బ్రద్దలుకొట్టునది అయిన, ప్రదీప్తమ్ ఇవ=మండుచున్నట్లు ఉన్న, శూలమ్=శూలమును, రోషేణ=రోషముతో, జగ్రాహ=గ్రహించెను.

తా. ఇంతలో దురాత్ముడైన, శత్రువులను ఏడిపించు ఆ రావణుడు కోపముతో, రాముణ్ణి కొట్టుటకై గొప్ప ఆయుధమును స్పృశించుచు వజ్రమువంటి సారము, గొప్ప ధ్వనీ గల, సర్వశత్రువినాశకమైన శూలమును గ్రహించెను. అది పర్వత శిఖరములు వలె ఉన్న అగ్రభాగములతో చూచుటకు, చిత్తమునకు భయము కలిగించుచుండెను. ధూమముతో కూడిన తీక్ష్ణాగ్రములు గల ఆ

శూలము ప్రళయకాలమునందలి అగ్నిరాశి వలె చాల భయంకరమై సమీపింప శక్యము కానిదిగా ఉండెను. యముడు కూడ ఎదిరించ జాలని ఆ శూలము సకల ప్రాణులకు భయంకరమై ఉండెను. అది చీల్చుటకు బ్రద్దలుకొట్టుటకు సమర్థమై మండుచున్నదా అన్నట్లుండెను. 48 - 51

మూ. తచ్ఛూలం పరమక్రుద్ధో మధ్యే జగ్రాహ వీర్యవాన్,
అనీకైః సమరే శూరై రాక్షసైః పరివారితః. 52

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, రాక్షసైఃరాక్షససంబంధమైన, శూరైఃశౌర్యముగల, అనీకైఃసైన్యములచేత, పరివారితఃచుట్టబడిన, వీర్యవాన్=పరాక్రమవంతుడైన రావణుడు, పరమక్రుద్ధఃచాల కోపించినవాడై, తత్=ఆ, శూలమ్=శూలమును, మధ్యే=మధ్యయందు, జగ్రాహ=గ్రహించెను.

తా. యుద్ధమునందు శూరులైన రాక్షససైనికులతో కూడిన పరాక్రమవంతుడైన ఆ రావణుడు మిక్కిలి కోపించి, ఆ శూలమును మధ్య భాగమునందు పట్టుకొనెను. 52

మూ. సముద్యమ్య మహాకాయో ననాద యుధి భైరవమ్,
సంరక్తనయనో రోషాత్ స్వసైన్యమభిహర్షయన్. 53

ప్ర. అ. మహాకాయఃపెద్ద శరీరము గల ఆ రావణుడు, సముద్యమ్య=ఎత్తి, రోషాత్=కోపమువలన, సంరక్తనయనఃఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, స్వసైన్యమ్=తన సైన్యమును, అభిహర్షయన్=సంతోషపెట్టుచు, యుధి=యుద్ధమునందు, భైరవమ్=భయంకరముగా, ననాద=ధ్వని చేసెను.

తా. పెద్ద శరీరము గల ఆ రావణుడు కోపమువలన ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై తన సైన్యమునకు సంతోషము కలిగించుచు, యుద్ధమునందు, భయంకరముగా అరచెను. 53

మూ. పృథివీం చాన్తరిక్షం చ దిశశ్చ ప్రదిశస్తథా,
ప్రాకమ్పయత్తదా శబ్దో రాక్షసేన్ద్రస్య దారుణః. 54

ప్ర. అ. తదా=అప్పుడు, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, దారుణఃభయంకరమైన, శబ్దఃశబ్దము, పృథివీం చ=భూమిని, అన్తరిక్షం చ=ఆకాశమును, దిశశ్చ=దిక్కులను, తథా=మరియు, ప్రదిశశ్చ=విదిక్కులను, ప్రాకమ్పయత్=కంపింపచేసెను.

తా. అప్పుడు రావణుడు చేసిన దారుణమైన శబ్దము భూమిని, ఆకాశమును, దిక్కులను, విదిక్కులను కంపింపచేసెను. 54

మూ. అతికాయస్య నాదేన తేన తస్య దురాత్మనః,
పర్వభూతాని విత్రేసుః సాగరశ్చ ప్రచుక్షుభే. 55

ప్ర. అ. అతికాయస్య=పెద్ద శరీరము గల, దురాత్మనః=దురాత్ముడైన, తస్య=వానియొక్క, తేన నాదేన=ఆ ధ్వనిచేత, సర్వభూతాని=సకలభూతములు, విత్రేసుః=భయపడినవి. సాగరశ్చ=సముద్రము కూడ, ప్రచుక్షుభే=క్షోభించెను.

తా. పెద్ద శరీరము గల ఆ దురాత్ముని ధ్వనిచేత సకలభూతములు భయపడినవి. సముద్రము కూడ క్షోభించెను. 55

మూ. స గృహీత్వా మహావీర్యః శూలం తద్రావణో మహత్,
వినద్య సుమహానాదం రామం పరుషమబ్రవీత్. 56

ప్ర. అ. మహావీర్యః=గొప్ప పరాక్రమము గల, సః=ఆ, రావణః=రావణుడు, మహత్=గొప్పదైన, తత్ శూలమ్=ఆ శూలమును, గృహీత్వా=గ్రహించి, సుమహా నాదమ్=చాల గొప్ప ధ్వని కలుగునట్లుగా, వినద్య=ధ్వనిచేసి, రామమ్=రాముణ్ణి గూర్చి, పరుషమ్=పరుషముగా, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప పరాక్రమము గల ఆ రావణుడు ఆ పెద్ద శూలమును గ్రహించి చాల బిగ్గరగా అరచి రామునితో పరుషముగా ఇట్లు పలికెను. 56

మూ. శూలోఽయం వజ్రసారస్తే రామ రోషాన్మయోద్యతః,
తవ భ్రాతృసహాయస్య సమ్యక్ ప్రాణాన్ హరిష్యతి. 57

ప్ర. అ. రామ=రామా! రోషాత్=కోపమువలన, మయా=నాచేత, ఉద్యతః=ఎత్తబడిన, వజ్రసారః=వజ్రమువంటి సారము గల, అయం శూలః=ఈ శూలము, భ్రాతృసహాయస్య=సోదరుడు సహాయుడుగా గల, తవ=నీయొక్క, ప్రాణాన్=ప్రాణములను, సమ్యక్=బాగుగా,. హరిష్యతి=హరించగలదు.

తా. ఓ రామా! కోపముతో నేను ఎత్తి ప్రయోగించిన, వజ్రమువంటి శక్తి గల ఈ శూలము నీ ప్రాణములను, నీ సోదరుని ప్రాణములను, తప్పక హరించగలదు. 57

మూ. రక్షసామద్య శూరాణాం నిహతానాం చమూముఖే,
త్వాం నిహత్య రణశ్లాఘీ కరోమి తరసా సమమ్. 58

ప్ర. అ. రణశ్లాఘీ=రణమునందు శ్లాఘ గల నేను, అద్య=ఇప్పుడు, తరసా=బలముచేత, త్వామ్=నిన్ను, నిహత్య=చంపి, చమూముఖే=సేనాగ్రము నందు, నిహతానామ్=చంపబడిన, శూరాణామ్=శూరులైన, రక్షసామ్=రాక్షసులకు, సమమ్=సమున్నిగా, కరోమి=చేయుచున్నాను.

తా. రణమునందు శ్లాఘకు పాత్రుడ నైన నేను ఇప్పుడు బలముచేత నిన్ను చంపి, నిన్ను, యుద్ధరంగమునందు నీచేత చంపబడిన రాక్షసులతో సమానునిగా చేసెదను. 58

మూ. తిష్ఠేదానీం నిహన్మి త్వామేష శూలేన రాఘవ,
ఏవముక్త్వా స చిక్షేప తచ్ఛూలం రాక్షసాధిపః. 59

ప్ర. అ. రాఘవ=రామా ! తిష్ఠ=నిలువుము. ఏషః=ఈ నేను, ఇదానీమ్=ఇప్పుడు, శూలేన=శూలముచేత, త్వామ్=నిన్ను, నిహన్మి=చంపుచున్నాను. ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, సః=ఆ, రాక్షసాధిపః=రావణుడు, తత్=ఆ, శూలమ్=శూలమును, చిక్షేప=విసరెను.

తా. "రామా ! నిలబడుము, నిన్ను ఈ శూలముచేత చంపెదను." ఆ రావణుడు ఇట్లు పలికి శూలమును విసరెను. 59

మూ. తద్రావణకరాన్ముక్తం విద్యున్మాలాపమావృతమ్,
అష్టఘణ్టం మహానాదం వియద్గతమశోభత. 60

ప్ర. అ. రావణకరాత్=రావణుని హస్తమునుండి, ముక్తమ్=విడవబడినది, విద్యున్మాలాసమావృతమ్=మెరుపుల పంక్తులచేత కప్పబడినది, అష్టఘణ్టమ్=ఎనిమిది ఘంటలు గలది, మహానాదమ్=గొప్ప ధ్వని గలది అయిన,తత్=ఆ శూలము, వియద్గతమ్=ఆకాశమును పొందినదై, అశోభత=ప్రకాశించెను.

తా. మెరుపుల పంక్తులు చుట్టూ ఉన్న, ఎనిమిది ఘంటలు గల, గొప్ప ధ్వని చేయుచున్న ఆ శూలము రావణుని హస్తమునుండి విడవబడి ఆకాశమునందు ప్రకాశించెను. 60

మూ. తచ్ఛూలం రాఘవో దృష్ట్వా జ్వలన్తం ఘోరదర్శనమ్,
ససర్జ విశిఖాన్ రామశ్చాపమాయమ్య వీర్యవాన్. 61

ప్ర. అ. రాఘవః=రఘువంశసంజాతుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడూ అయిన, రామః=రాముడు, జ్వలన్తమ్=మండుచున్న, ఘోరదర్శనమ్=భయంకరమైన దర్శనము గల, తత్=ఆ, శూలమ్=శూలమును, దృష్ట్వా=చూచి, చాపమ్=ధనస్సును, ఆయమ్య=వంచి, విశిఖాన్=బాణములను, ససర్జ=విడచెను.

తా. రఘువంశసంజాతుడు, పరాక్రమవంతుడూ అయిన రాముడు చూచుటకు భయంకరముగా నున్న, మండుచున్న ఆ శూలమును చూచి, ధనస్సు వంచి బాణములను విడచెను. 61

మూ. ఆపతన్తం శరౌఘేణ వారయామాస రాఘవః,
ఉత్పతన్తం యుగాన్తాగ్నిం జలౌఘైరివ వాసవః. 62

ప్ర. అ. ఆపతన్తమ్=వచ్చుచున్న ఆ శూలమును, రాఘవః=రాముడు, ఉత్పతన్తమ్=పైకి లేచుచున్న, యుగాన్తాగ్నిమ్=ప్రళయకాలాగ్నిని, వాసవః=దేవేంద్రుడు, జలౌఘైః ఇవ=జలసముదాయములచేత వలె, శరౌఘేణ=బాణసముదాయముచేత, వారయామాస=వారించెను.

తా. రాముడు వచ్చి మీద పడుచున్న ఆ శూలమును పైకి లేచుచున్న ప్రళయకాలాగ్నిని దేవేంద్రుడు జలధారలచేత వలె, బాణసముదాయముచేత నివారించెను. 62

మూ. నిర్దదాహ స తాన్ బాణాన్ రామకార్ముకనిఃసృతాన్,
రావణస్య మహాన్ శూలః పతఙ్గానివ పావకః. 63

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, సః=ఆ, మహాన్=గొప్పదైన, శూలః=శూలము, రామకార్ముకనిఃసృతాన్=రాముని ధనస్సునుండి బయలుదేరిన, తాన్ బాణాన్=ఆ బాణములను, పావకః=అగ్ని, పతఙ్గానివ=మిడతలను వలె, నిర్దదాహ=కాల్చివేసెను.

తా. రావణుని ఆ మహాశూలము రాముని ధనస్సునుండి బయలుదేరిన ఆ బాణములను అగ్ని మిడతలను కాల్చివేసినట్లు కాల్చివేసెను. 63

మూ. తాన్ దృష్ట్వా భస్మసాద్భూతాన్ శూలసంస్పర్శచూర్ణితాన్,
సాయకానన్తరిక్షస్థాన్ రాఘవః క్రోధమాహరత్. 64

ప్ర. అ. రాఘవః=రాముడు, శూలసంస్పర్శచూర్ణితాన్=శూలమునొక్క స్పర్శచేత చూర్ణముగా చేయబడిన, అన్తరిక్షస్థాన్=ఆకాశముమీద ఉన్న, భస్మసాద్భూతాన్=భస్మముగా అయిన, తాన్=ఆ, సాయకాన్=బాణములను, దృష్ట్వా=చూచి, క్రోధమ్=క్రోధమును, ఆహరత్=పొందెను.

తా. ఆకాశముమీద ఉండగానే శూలస్పర్శచేత చూర్ణితములై భస్మమైపోయిన ఆ బాణములను చూచి రాముడు కోపించెను. 64

మూ. స తాం మాతలినానీతాం శక్తిం వాసవసంమతామ్,
జగ్రాహ పరమక్రుద్ధో రాఘవో రఘునన్దనః. 65

ప్ర. అ. రఘునన్దనః=రఘువంశమునకు ఆనందకరుడైన, సః=ఆ, రాఘవః=రాముడు, పరమక్రుద్ధః=చాల కోపించినవాడై, మాతలినా=మాతలిచేత, ఆనీతామ్=తీసికొనిరాబడిన, వాసవసంమతామ్=ఇంద్రునిచేత గౌరవింపబడిన, తాం శక్తిమ్=ఆ శక్తిని, జగ్రాహ=గ్రహించెను.

తా. రఘువంశమునకు ఆనందకరుడైన రాముడు చాల కోపించి, మాతలి తీసికొనివచ్చిన, దేవేంద్రుని గౌరవమునకు పాత్రమైన ఆ శక్తిని గ్రహించెను. 65

మూ. సా తోలితా బలవతా శక్తిర్ఘణ్టాకృతస్వనా,
నభః ప్రజ్వాలయామాస యుగాన్తోల్కేవ సప్రభా. 66

ప్ర. అ. బలవతా=బలవంతుడైన రామునిచేత, తోలితా=కదల్చబడిన, ఘణ్టాకృతస్వనా=ఘంటలచేత చేయబడిన ధ్వని గల, సా శక్తిః=ఆ శక్తి, సప్రభా=కాంతితో కూడిన, యుగాన్తోల్కేవ=ప్రళయకాలమునందలి ఉల్క వలె, నభః=ఆకాశమును, ప్రజ్వాలయామాస=ప్రజ్వలింపచేసెను.

తా. బలవంతుడైన రాముడు పైకి ఎత్తిన ఆ శక్తి ఘంటల ధ్వని చేయుచు ప్రళయకాలమునందు పడుచున్న కాంతివంతమైన ఉల్కవలె ఆకాశమునందు మంటలు పుట్టించెను. 66

మూ. సా క్షిప్తా రాక్షసేన్ద్రస్య తస్మిన్ శూలే పపాత హ,
భిన్నః శక్త్యా మహాన్ శూలో నిపపాత హతద్యుతిః. 67

ప్ర. అ. సా=ఆ శక్తి, క్షిప్తా=విసరబడినదై, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, తస్మిన్=ఆ, శూలే=శూలముమీద, నిపపాత హ=పడెను. మహాన్=గొప్పదైన, శూలః=శూలము, శక్త్యా=శక్తిచేత, భిన్నః=విరగగొట్టబడినదై, హతద్యుతిః=నశింపచేయబడిన కాంతి గలదై, నిపపాత=పడెను.

తా. రాముడు విసరిన ఆ శక్తి ఆ రావణుని శూలముమీద పడెను. ఆ మహాశూలము శక్తిచేత విరగగొట్టబడినదై, కాంతిహీనమై నేలమీద పడెను.

మూ. నిర్భిభేద తతో బాణైర్హయానస్య మహాజవాన్,
రామస్తీక్ష్ణైర్మహావేగైర్బాణవద్భిరజిహ్మగైః. 68

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, తీక్ష్ణైః=తీక్ష్ణములు, మహావేగైః=గొప్ప వేగము గలవి, బాణవద్భిః=ధ్వని గలవి, అజిహ్మగైః=తిన్నగా పోవునవి అయిన, బాణైః=బాణములచేత, మహాజవాన్=గొప్ప వేగము గల, అస్య=రావణునియొక్క, హయాన్=గుఱ్ఱములను, నిర్భిభేద=భేదించెను.

తా. పిమ్మట రాముడు తీక్ష్ణములు, గొప్ప వేగము గలవి, తిన్నగా వెళ్లునవి అయిన బాణాలచేత రావణుని మహావేగముగల గుఱ్ఱములను కొట్టెను.

మూ. నిర్భిభేదోరపి తదా రావణం నిశితైః శరైః,
రాఘవః పరమాయత్తో లలాటే పత్త్రిభిస్త్రిభిః. 69

ప్ర. అ. రాఘవః=రాముడు, తదా=అప్పుడు, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, రావణమ్=రావణుణ్ణి, ఉరసి=వక్షఃస్థలముమీద, నిర్భిభేద=భేదించెను. పరమాయత్తః=మిక్కిలి ప్రయత్నము చేయుచున్నవాడై, త్రిభిః=మూడు, పత్త్రిభిః=బాణములచేత, లలాటే=లలాటమునందు, కొట్టెను.

తా. రాముడు అప్పుడు వాడియైన బాణాలచేత రావణుని వక్షస్థలమును భేదించెను. మూడు బాణాలచేత, ప్రయత్న పూర్వకముగా ఆతని లలాటముమీద కొట్టెను. 69

మూ. స శరైర్భిన్నసర్వాఙ్గో గాత్రప్రస్రుతశోణితః,
రాక్షసేన్ద్రిః సమూహస్థః ఫుల్లాశోక ఇవాబభౌ. 70

ప్ర. అ. శరైః=బాణములచేత, భిన్నసర్వాఙ్గః=భేదింపబడిన సకల అవయములు గల, గాత్రప్రస్రుతశోణితః= శరీరమునుండి ప్రవించుచున్న రక్తము గల, సః=ఆ, రాక్షసేన్ద్రిః=రావణుడు, సమూహస్థః= వృక్షసమూహమునందున్న, ఫుల్లాశోకః ఇవ=వికసించిన అశోకవృక్షము వలె, ఆబభౌ=ప్రకాశించెను.

తా. బాణములచేత అవయవము లన్నీ భేదింపబడగా దేహమునుండి రక్తము కారుచున్న ఆ రావణుడు వృక్షముల మధ్య నున్న వికసించిన అశోకవృక్షమువలె ఉండెను. 70

మూ. స రామబాణైరతివిద్ధగాత్రో
నిశాచరేన్ద్రిః క్షతజార్ద్రిగాత్రః,
జగామ ఖేదం చ సమాజమధ్యే
క్రోధం చ చక్రే సుభృశం తదానీమ్. 71

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ద్వ్యధికశతతమః సర్గః.

ప్ర. అ. రామబాణైః=రాముని బాణములచేత, అతివిద్ధగాత్రః=మిక్కిలి కొట్టబడిన అవయవములు గల, క్షతజార్ద్రిగాత్రః=రక్తముచేత తడిసిన శరీరముగల, సః=ఆ, నిశాచరేన్ద్రిః=రావణుడు, సమాజమధ్యే=రాక్షససమూహమందు, ఖేదమ్=శ్రమను, జగామ=పొందెను. తదానీమ్=అప్పుడు, సుభృశమ్=మిక్కిలి, క్రోధం చ=క్రోధమును కూడ, చక్రే=చేసెను.

తా. రామని బాణములచేత ఎక్కువగా కొట్టబడి రక్తముతో తడిసిన శరీరము గల ఆ రావణుడు రాక్షససమూహము మధ్య ఎక్కువ అలసట చెంది చాల కోపించెను. 71

"బాలానందిని " అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో నూటరెండవ సర్గ సమాప్తము.

# అథ త్ర్యధికశతతమః సర్గః

*[రాముడు రావణుని అధిక్షేపించుట. యుద్ధములో అలసిపోయిన రావణుని ఆతని సారథి యుద్ధరంగమునుండి దూరముగా తీసికొనిపోవుట.]*

మూ. స తు తేన తదా క్రోధాత్ కాకుత్స్థేనార్దితో భృశమ్,
రావణః సమరశ్లాఘీ మహాక్రోధముపాగమత్. 1

ప్ర. అ. తదా=అప్పుడు, తేన కాకుత్స్థేన=ఆ రావణునిచేత, క్రోధాత్=కోపమువలన, భృశమ్=మిక్కిలి, అర్దితః=పీడించబడిన, సమరశ్లాఘీ=యుద్ధమునందు శ్లాఘించుకొను, సః రావణః=ఆ రావణుడు, మహాక్రోధమ్=గొప్ప క్రోధమును, ఉపాగమత్=పొందెను.

తా. కోపించిన రామునిచేత ఆ విధముగా పీడించబడిన, రణమునందు శ్లాఘించుకొను ఆ రావణుడు చాల కోపమును పొందెను. 1

మూ స దీప్తనయనోఽమర్షాచ్చాపముద్యమ్య వీర్యవాన్,
అభ్యర్దయత్ సుసంక్రుద్ధో రాఘవం పరమాహవే, 2
బాణధారాసహస్రైస్తు స తోయద ఇవాంబరాత్,
రాఘవం రావణో బాణైస్తటాకమివ పూరయన్. 3

ప్ర. అ. ("బాణైః"కి బదులు "వీరః" అని ప్రాచ్యపాఠము బాగున్నది). వీర్యవాన్=పరాక్రమము గల, వీరః=వీరుడైన, సః=అతడు, అమర్షాత్=కోపమువలన, దీప్తనయనః=ప్రజ్వలించుచున్న నేత్రములు గలవాడై, రాఘవమ్=రామునిగూర్చి, సుసంక్రుద్ధః=చాల కోపించినవాడై, చాపమ్=ధనస్సును, ఉద్యమ్య=ఎత్తి, అంబరాత్=ఆకాశమునుండి, సః=ప్రసిద్ధమైన, తోయదః ఇవ=మేఘము వలె, తటాకమ్ ఇవ=చెరువును వలె, బాణధారాసహస్రైః=బాణధారల సహస్రముచేత, రాఘవమ్=రాముణ్ణి, పూరయన్=నింపుచు, అభ్యర్దయత్=పీడించెను.

తా. పరాక్రమవంతుడు వీరుడూ అయిన ఆ రావణుడు కోపమువలన ప్రజ్వలించుచున్న నేత్రములు కలవాడై ఆ మహాయుద్ధమునందు రాముని పై కోపించి, ఆకాశమునుండి మేఘము చెరువును వలె వేలకొలది బాణధారలచేత

రాముణ్ణి నింపివేసి పీడించెను. 2, 3

మూ. పూరితః శరజాలేన ధనుర్ముక్తేన సంయుగే,
మహాగిరిరివాకమ్ప్యః కాకుత్స్థో న ప్రకమ్పతే. 4

ప్ర. అ. సంయుగే=యుద్ధమునందు, ధనుర్ముక్తేన=ధనస్సునుండి విడువ బడిన, శరజాలేన=బాణసముదాయముచేత, పూరితః=నింపబడిన, కాకుత్స్థః=రా ముడు, అకమ్ప్యః=కంపింప శక్యముకాని, మహాగిరిరివ=మహా పర్వతమువలె, న కమ్పతే=కంపించలేదు.

తా. యుద్ధములో ధనస్సునుండి విడువబడిన బాణసముదాయముచేత నింపబడిన రాముడు, కంపింపచేయ శక్యము కాని మహాపర్వతము వలె కంపింపలేదు. 4

ప శరైః శరజాలాని వారయన్ సమరే స్థితః,
గభస్తీనివ సూర్యస్య ప్రతిజగ్రాహ వీర్యవాన్. 5

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సః=రాముడు, సమరే= యుద్ధమునందు, స్థితః=నిలచినవాడై, శరైః=బాణములచేత, శరజాలాని=బా ణసముదాయములను, వారయన్=నివారించుచు, సూర్యస్య=సూర్యునియొక్క, గభస్తీనివ=కిరణములను వలె, ప్రతిజగ్రాహ=స్వీకరించెను.

తా. పరాక్రమశాలియైన రాముడు యుద్ధములో నిలచి, బాణస ముదాయములను బాణములచేత నివారించుచు, సూర్యకిరణములను వలె స్వీకరించెను. 5

మూ. తతః శరసహస్రాణి క్షిప్రహస్తో నిశాచరః,
నిజఘానోరసి క్రుద్ధో రాఘవస్య మహాత్మనః. 6

ప్ర. అ. తతః=అటుపిమ్మట, క్షిప్రహస్తః=శీఘ్రమైన హస్తము గల, నిశాచరః=రావణుడు, క్రుద్ధః=కోపించినవాడై, మహాత్మనః=మహాత్ముడైన, రాఘ వస్య=రామునియొక్క, ఉరసి=వక్షఃస్థలమునందు, శరసహస్రాణి=వేలకొలది బాణములను, నిజఘాన=కొట్టెను.

తా. పిమ్మట హస్తలాఘవము గల రావణుడు కోపించి మహాత్ముడైన రాముని వక్షఃస్థలముమీద వేలకొలది బాణములను ప్రయోగించెను. 6

మూ. స శోణితసమాదిగ్ధః సమరే లక్ష్మణాగ్రజః,
దృష్టః ఫుల్ల ఇవారణ్యే సుమహాన్ కింశుకద్రుమః. 7

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, శోణితసమాదిగ్ధః=రక్తముచేత పూయబడిన, లక్ష్మణాగ్రజః=రాముడు, అరణ్యే=అరణ్యమునందు, ఫుల్లః=వికసించిన, సుమహాన్=చాల పెద్దదైన, కింశుకద్రుమః ఇవ=మోదుగచెట్టు వలె, దృష్టః=చూడబడెను.

తా. యుద్ధమునందు రక్తముతో తడిసిన రాముడు అరణ్యములో పుష్పించిన పెద్దదైన కింశుకవృక్షమువలె కనబడెను. 7

మూ. శరాభిఘాతసంరబ్ధః సోఽభిజగ్రాహ సాయకాన్,
కాకుత్స్థః సుమహాతేజా యుగాన్తాదిత్యతేజసః. 8

ప్ర. అ. శరాభిఘాతసంరబ్ధః=శరముల దెబ్బచేత తొందరపడుచున్నవాడై, సుమహాతేజాఃగొప్ప తేజస్సు గల, సః కాకుత్స్థః= ఆ రాముడు, యుగాన్తాదిత్యతేజసఃయుగాంతమునందున్న సూర్యునితో సమానమైన తేజస్సు గల, సాయకాన్=బాణములను, అభిజగ్రాహ=గ్రహించెను.

తా. బాణముల దెబ్బ తినుటచే తొందరపడుచు గొప్ప తేజస్సు గల రాముడు ప్రళయకాలాగ్నితో సమానమైన తేజస్సు గల బాణములను గ్రహించెను.

మూ. తతోఽన్యోన్యం సుసంరబ్ధౌ తావుభౌ రామరావణౌ,
శరాన్ధకారే సమరే నోపలక్షయతాం తదా. 9

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, సుసంరబ్ధౌ=బాగా తొందరపడుచున్న, తౌ=ఆ, ఉభౌ=ఇద్దరు, రామరావణౌ=రామరావణులు, తదా=అప్పుడు, శరాన్ధకారే=బాణములచేత అంధకారముతో కూడిన, సమరే=యుద్ధమునందు, అన్యోన్యమ్=పరస్పరమును, నోపలక్షయతామ్=చూడలేదు.

తా. చాల కోపావేశములో ఉన్న ఆ రామరావణు లిద్దరూ అప్పుడు ఆ యుద్ధమునందు బాణములచేత ఏర్పడిన అంధకారములో ఒకరికొకరు కనబడలేదు. 9

మూ. తతః క్రోధసమావిష్టో రామో దశరథాత్మజః,
ఉవాచ రావణం వీరః ప్రహస్య పరుషం వచః. 10

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, దశరథాత్మజఃదశరథపుత్రుడు, వీరఃవీరుడూ అయిన, రామఃరాముడు, క్రోధసమావిష్టఃక్రోధముతో కూడినవాడై, ప్రహస్యనవ్వి, రావణమ్=రావణుని గూర్చి, పరుషమ్=పరుషమైన, వచఃవచనమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట దశరథ కుమారుడు, వీరుడూ అయిన రాముడు,

క్రోధముతో నవ్వి రావణునితో ఇట్లు పరుషముగా పలికెను. 10

మూ. మమ భార్యా జనస్థానాదజ్ఞానాద్రాక్షసాధమ,
హృతా తే వివశా యస్మాత్తస్మాత్త్వం నాసి వీర్యవాన్. 11

ప్ర. అ. రాక్షసాధమ=రాక్షసాధముడా ! వివశా=వివశురాలైన, మమ భార్యా=నా భార్య, యస్మాత్=ఏ కారణమువలన, అజ్ఞానాత్=అజ్ఞానమువలన, తే=నీకు,(నీచే), హృతా=హరింపబడినదో, తస్మాత్=ఆ కారణమువలన, త్వమ్=నీవు, వీర్యవాన్=పరాక్రమవంతుడవు, నాసి=కావు.

తా. ఓ రాక్షసాధమా! అసహాయురాలైన నా భార్యను నీవు నాకు తెలియకుండగా, జనస్థానమునుండి తీసికొనివచ్చినావు. అందుచేత నీవు పరాక్రమవంతుడవు కావు. 11

మూ. మయా విరహితాం దీనాం వర్తమానాం మహావనే,
వైదేహీం ప్రసభం హృత్వా శూరోఽహమితి మన్యసే. 12

ప్ర. అ. మయా=నాతో, విరహితామ్=శూన్యురాలు, దీనామ్=దీనురాలు, మహావనే=మహావనమునందు, వర్తమానామ్=ఉంటున్నదీ అయిన, వైదేహీమ్=సీతను, ప్రసభమ్=బలాత్కారముగా, హృత్వా=హరించి, అహమ్=నేను, శూరః=శూరుడను, ఇతి=అని, మన్యసే=తలచుచున్నావు.

తా. నేను దగ్గర లేని సీత మహావనములో ఉంటూండగా ఆ దీనురాలిని హరించి "నేను మహాశూరుడను " అని అనుకొనుచున్నావు. 12

మూ. స్త్రీషు శూర వినాథాసు పరదారాభిమర్శక,
కృత్వా కాపురుషం కర్మ శూరోఽహమితి మన్యసే. 13

ప్ర. అ. వినాథాసు=రక్షకులు లేని, స్త్రీషు=స్త్రీల విషయమున, శూర=శూరుడా ! పరదారాభిమర్శక= పరభార్యలను స్పృశించువాడా ! కాపురుషమ్=చెడ్డపురుషులు చేయు, కర్మ=పనిని, కృత్వా=చేసి, అహమ్=నేను, శూరః=శూరుడను, ఇతి=అని, మన్యసే=తలచుచున్నావు.

తా. రక్షకులు లేని స్త్రీల విషయమున శూరుడా! పరభార్యాస్పర్శ చేయువాడా! నీచపురుషులు చేయు పని చేని "నేను శూరుడను" అని అనుకొనుచున్నావు. 13

మూ. భిన్నమర్యాద నిర్లజ్జ చారిత్రేష్వనవస్థిత,
దర్పాన్మృత్యుముపాదాయ శూరోఽహమితి మన్యసే. 14

ప్ర. అ. భిన్నమర్యాద=చెడగొట్టబడిన కట్టుబాట్లు కలవాడా! నిర్లజ్జ=సిగ్గు

లేనివాడా! చారిత్రేషు=మంచి చరిత్రలయందు, అనవస్థిత=నిలవనివాడా! దర్పాత్=గర్వమువలన, మృత్యుమ్=మృత్యువును, ఉపాదాయ=గ్రహించి, అహమ్=నేను, శూరః=శూరుడను, ఇతి=అని, మన్యసే=తలచుచున్నావు.

తా. కట్టుబాట్లు చెడగొట్టినవాడా! సిగ్గులేనివాడా! సచ్చరిత్రను అనుసరించనివాడా! గర్వముచేత మృత్యువును దగ్గరకు పిలచుకొన్న నీవు "నేను శూరుడను" అని అనుకొనుచున్నావు. 14

మూ. శూరేణ ధనదభ్రాత్రా బలైః సముదితేన చ,
శ్లాఘనీయం మహత్కర్మ యశస్యం చ కృతం త్వయా. 15

ప్ర. అ. శూరేణ=శూరుడవు, ధనదభ్రాత్రా=కుబేరుని సోదరుడవు, బలైః=సైన్యములతో, సముదితేన చ=కూడినవాడవు అయిన, త్వయా=నీచేత, శ్లాఘనీయమ్=శ్లాఘించదగిన, యశస్యం చ=యశస్కరము కూడ అయిన, మహత్=గొప్పదైన, కర్మ=పని, కృతమ్=చేయబడినది.

తా. కుబేరుని సోదరుడవు, శూరుడవు, సైన్యములు ఉన్నవాడవు అయిన నీవు శ్లాఘింపదగిన, యశస్సును కలిగించే గొప్ప పని చేసినావు! 15

మూ. ఉత్సేకేనాభిపన్నస్య గర్హితస్యాహితస్య చ,
కర్మణః ప్రాప్నుహీదానీం తస్యాద్య సుమహత్ఫలమ్. 16

ప్ర. అ. ఉత్సేకేన=గర్వముచేత, అభిపన్నస్య=చేయబడిన, గర్హితస్య=నింద్యమైన, అహితస్య చ=హితము కాని, తస్య కర్మణః=ఆ కర్మయొక్క, సుమహత్=చాల గొప్పదైన, ఫలమ్=ఫలమును, అద్య=నేడు, ఇదానీమ్=ఇప్పుడు, ప్రాప్నుహి=పొందుము.

తా. గర్వముచేత చేసిన, నింద్యమూ, అహితమూ అయిన ఆ కర్మకు చాల గొప్ప ఫలమును నేడు, ఇప్పుడే పొందుము. 16

మూ. శూరోఽహమితి చాత్మానమవగచ్ఛసి దుర్మతే,
నైవ లజ్జాస్తి తే సీతాం చౌరవద్వ్యపకర్షతః. 17

ప్ర. అ. దుర్మతే=దుష్టబుద్ధి కలవాడా! ఆత్మానమ్=నిన్నుగూర్చి, అహమ్=నేను, శూరః=శూరుడను, ఇతి=అని, అవగచ్ఛసి=అనుకొనుచున్నావు. చౌరవత్=దొంగవలె, సీతామ్=సీతను, వ్యపకర్షతః=అపహరించిన, తే=నీకు, లజ్జా=సిగ్గు, నైవ అస్తి=లేనే లేదు.

తా. దుర్మతీ! "నేను శూరుడను" అని నిన్ను గూర్చి నీవు అనుకొనుచున్నావు. దొంగ వలె సీతను అపహరించిన నీకు ఏమాత్రము సిగ్గే

లేదు. 17

మూ. యది మత్సన్నిధౌ సీతా ధర్షితా స్యాత్త్వయా బలాత్,
భ్రాతరం తు ఖరం పశ్యేస్తదా మత్సాయకైర్హతః. 18

ప్ర. అ. సీతా=సీత, త్వయా=నీచేత, మత్సంనిధౌ=నా సంనిధిలో, బలాత్=బలమువలన, ధర్షితా=అవమానించబడినది, స్యాద్యది=అయి ఉన్నట్లయితే, తదా=అప్పుడు, మత్సాయకైః=నా బాణములచేత, హతః=చంపబడినవాడవై, భ్రాతరమ్=సోదరుడైన, ఖరమ్=ఖరున్ని, పశ్యేః=చూచి ఉందువు.

తా. నీవు నేను దగ్గర ఉండగా బలము చూపి సీతను అవమానించి ఉన్నచో అప్పుడు నా బాణములచేత చంపబడినవాడవై నీ సోదరుడైన ఖరున్ని చూచి ఉండెడివాడవు. 18

మూ. దిష్ట్యాసి మమ మన్దాత్మంశ్చక్షుర్విషయమాగతః,
అద్య త్వాం పాయకైస్తీక్ష్ణైర్నయామి యమసాదనమ్. 19

ప్ర. అ. మన్దాత్మన్=మందబుద్ధిగలవాడా! దిష్ట్యా=దైవవశముచేత, మమ=నాయొక్క, చక్షుర్విషయమ్=నేత్రవిషయమును, ఆగతః అసి=పొందినావు. అద్య=ఇప్పుడు, త్వామ్=నిన్ను, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, సాయకైః=బాణములచేత, యమసాదనమ్=యమలోకమును, నయామి=పొందించెదను.

తా. ఓ! మందబుద్ధి గలవాడా! దైవవశముచే నీవు నాకంట పడినావు; ఇప్పుడు నిన్ను వాడియైన బాణాలచేత యమలోకమునకు పంపెదను. 19

మూ. అద్య తే మచ్ఛరైశ్ఛిన్నం శిరో జ్వలితకుణ్డలమ్,
క్రవ్యాదా వ్యపకర్షన్తు విక్షీర్ణం రణపాంసుషు. 20

ప్ర. అ. అద్య=ఇప్పుడు, మచ్ఛరైః=నా బాణములచేత, ఛిన్నమ్=ఛేదించబడిన, రణపాంసుషు=యుద్ధపరాగములయందు, విక్షీర్ణమ్=పడవేయబడిన, జ్వలితకుణ్డలమ్=ప్రకాశించుచున్న కుండలములు గల, తే శిరః=నీ శిరస్సును, క్రవ్యాదాః=మాంసమును తిను మృగములు, వ్యపకర్షన్తు=లాగుగాక.

తా. ఇప్పుడు నేను బాణములచేత ఛేదించగా యుద్ధభూమి పరాగములలో పడి ఉన్న నీ ప్రకాశించుచున్న కుండలములు గల శిరస్సును మాంసము తిను మృగములు లాగుగాక. 20

మూ. నిపత్యోరసి గృధ్రాస్తే క్షితౌ క్షిప్తస్య రావణ,
పిబన్తు రుధిరం తర్షాద్బాణశల్యాన్తరోత్థితమ్. 21

ప్ర. అ. రావణ=రావణుడా! క్షితౌ=నేలమీద, క్షిప్తస్య=పడవేయబడిన, తే=నీయొక్క, ఉరసి=వక్షఃస్థలముమీద, నిపత్య=వాలి, గృధ్రాః=గ్రద్దలు, బాణశల్యాన్తరోత్థితమ్=బాణముల ములుకుల మధ్య నుండి పైకి వచ్చుచున్న, రుధిరమ్=రక్తమును, పిబన్తు=త్రాగుగాక.

తా. రావణా! నేలమీద పడగొట్టబడిన నీ వక్షస్థలముమీద వాలి గ్రద్దలు బాణాల ములుకుల సందులనుండి కారిన రక్తమును ఆసక్తిలో త్రాగుగాక.21

మూ. అద్య మద్బాణభిన్నస్య గతాసోః పతితస్య తే,
కర్షన్త్వన్త్రాణి పతగా గరుత్మన్త ఇవోరగాన్. 22

ప్ర. అ. అద్య=నేడు, మద్బాణభిన్నస్య=నా బాణములచేత బ్రద్దలు కొట్టబడిన, గతాసోః=పోయిన ప్రాణములు గల, పతితస్య=పడిన, తే=నీయొక్క, అన్త్రాణి=ప్రేగులను, పతగాః=పక్షులు, గరుత్మన్తః=గరుడపక్షులు, ఉరగానివ=సర్పములను వలె, కర్షన్తు=లాగుగాక.

తా. నేడు నా బాణములచేత బ్రద్దలు కొట్టబడి, ప్రాణములు పోయి క్రింద పడి ఉన్న నీ ప్రేగులను పక్షులు, గరుడపక్షులు సర్పములను లాగినట్లు లాగుగాక. 22

మూ. ఇత్యేవం స వదన్వీరో రామః శత్రునిబర్హణః,
రాక్షసేన్ద్రం సమీపస్థం శరవర్షైరవాకిరత్. 23

ప్ర. అ. వీరః=వీరుడు, శత్రునిబర్హణః=శత్రుసంహారకుడూ అయిన, రామః=రాముడు, ఇత్యేవమ్=ఇట్లు, వదన్=పలుకుచు, సమీపస్థమ్=సమీపమునందున్న, రాక్షసేన్ద్రమ్=రావణుణ్ణి, శరవర్షైః=బాణవర్షములచేత, అవాకిరత్=చల్లెను.

తా. వీరుడు, శత్రుసంహారకుడూ అయిన రాముడు ఇట్లు పలుకుచు సమీపమునందున్న రావణునిపై బాణవర్షములు కురిపించెను. 23

మూ. బభూవ ద్విగుణం వీర్యం బలం హర్షశ్చ సంయుగే,
రామస్యాస్త్రబలం చైవ శత్రోర్నిధనకాఙ్క్షిణః. 24

ప్ర. అ. సంయుగే=యుద్ధమునందు, శత్రోః=శత్రువుయొక్క, నిధనకాఙ్క్షిణః=మరణమును కోరుచున్న, రామస్య=రామునియొక్క, వీర్యమ్=పరాక్రమము, బలమ్=బలము, హర్షశ్చ=ఉత్సాహము, అస్త్రబలం చైన=అస్త్రబలము, ద్విగుణమ్=రెండు రెట్లుగా, బభూవ=ఆయెను.

తా. యుద్ధములో శత్రువును చంపవలె నని నిశ్చయించుకొన్న రాముని పరాక్రమము, బలము, ఉత్సాహము, అస్త్రబలమూ కూడ రెండు రెట్లు అయ్యెను.

మూ. ప్రాదుర్బభూవురస్త్రాణి సర్వాణి విదితాత్మనః,
ప్రహర్షాచ్చ మహాతేజాః శీఘ్రహస్తతరోఽభవత్. 25

ప్ర. అ. విదితాత్మనః=ప్రసిద్ధమైన బుద్ధి గల ఆ రామునకు, సర్వాణి=సమస్తమైన, అస్త్రాణి=అస్త్రములు, ప్రాదుర్బభూవుః=స్ఫురించినవి. మహాతేజాః=గొప్ప తేజస్సు గల రాముడు, ప్రహర్షాత్=సంతోషమువలన, శీఘ్రహస్తతరః=అధికముగా శీఘ్రమైన హస్తము కలవాడు, అభూత్=ఆయెను.

తా. ప్రసిద్ధమైన బుద్ధి గల ఆ రామునకు అన్ని అస్త్రములు స్ఫురించెను. మహాతేజఃశాలియైన అతని హస్తలాఘవము ఉత్సాహముచేత చాల అధికమయ్యెను. 25

మూ. శుభాన్యేతాని చిహ్నాని విజ్ఞాయాత్మగతాని సః,
భూయ ఏవార్దయద్రామో రావణం రాక్షసాన్తకృత్. 26

ప్ర. అ. రాక్షసాన్తకృత్=రాక్షససంహారకుడైన, సః రామః= ఆ రాముడు, ఆత్మగతాని=తనలో ఉన్న, శుభాని=శుభకరములైన, ఏతాని=ఈ, చిహ్నాని=చిహ్నములను, విజ్ఞాయ=తెలుసుకొని, రావణమ్=రావణుణ్ణి, భూయఃఏవ=ఇంకనూ, ఆరయత్=పీడించెను.

తా. రాక్షససంహారకుడైన ఆ రాముడు తనలో కనబడుచున్న ఈ శుభచిహ్నములను గుర్తించి రావణుణ్ణి ఇంకా అధికముగా పీడించెను. 26

మూ. హరీణాం చాశ్మనికరైః శరవర్షాచ్చ రాఘవాత్,
హన్యమానో దశగ్రీవో విఘూర్ణహృదయోఽభవత్. 27

ప్ర. అ. హరీణామ్=వానరులయొక్క, అశ్మనికరైః=రాళ్ల సముదాయములచేతను, రాఘవాత్=రామునినుండి, శరవర్షాచ్చ=బాణముల వర్షమువలనను, హన్యమానః=కొట్టబడుచున్న, దశగ్రీవః=రావణుడు, విఘూర్ణహృదయః=తిరిగిపోయిన హృదయము కలవాడు, అభవత్=ఆయెను.

తా. వానరుల రాళ్లచేతను రాముని బాణవర్షముచేతనూ కొట్టబడిన రావణుని హృదయము తిరిగిపోయినట్లు అయ్యెను. 27

మూ. యదా చ శస్త్రం నారేభే న చకర్ష శరాసనమ్,
నాస్య ప్రత్యకరోద్వీర్యం విక్లబేనాన్తరాత్మనా. 28

ప్ర. అ. యదా=ఎప్పుడు, శస్త్రమ్=శస్త్రమును, నారేభే=ఆరంభించలేదో, శరాసనమ్=ధనస్సును, న చకర్ష=లాగలేదో, విక్లబేన=వ్యాకులమైన, అన్తరాత్మనా=అంతరాత్మతో, అస్య=రామునియొక్క, వీర్యమ్=పరాక్రమమును, న

ప్రత్యకరోత్=ఎదిరించలేదో.

తా. ఆ సమయమునందు అతడు శస్త్రప్రయోగము ప్రారంభించలేదు. ధనస్సును లాగలేదు. ఆ రాముని పరాక్రమమునకు ప్రతిక్రియ చేయలేదు. ఆతని అంతరాత్మ వ్యాకులమై ఉండెను. 28

మూ. క్షిప్తాశ్చాశు శరాస్తేన శస్త్రాణి వివిధాని చ,
న రణార్థాయ వర్తన్తే మృత్యుకాలో2భ్యవర్తత. 29

ప్ర. అ. తేన=వానిచేత, ఆశు=శీఘ్రముగా, క్షిప్తాః=విసరబడిన, శరాః=బాణములు, వివిధాని=అనేకవిధములైన, శస్త్రాణి చ=ఆయుధములు, రణార్థాయ=యుద్ధప్రయోజనముకొరకు, న వర్తన్తే=ప్రవర్తించలేదు. మృత్యుకాలః=మృత్యుకాలము, అభ్యవర్తత=సమీపించెను.

తా. ఆతనికి మృత్యుకాలము ఆసన్నమగుటచే ఆతడు శీఘ్రముగా ఉపయోగించిన బాణములు, అనేకవిధములైన ఆయుధములు యుద్ధకార్యమును సాధింపజాలకపోయినవి. 29

మూ. సూతస్తు రథనేతాస్య తదవస్థం నిరీక్ష్య తమ్,
శనైర్యుద్ధాదసంభ్రాన్తో రథం తస్యాపవాహయత్. 30

ప్ర. అ. అస్య=రావణునియొక్క, రథనేతా=రథమును నడిపించు, సూతస్తు=సారథియైతే, తదవస్థమ్=ఆ అవస్థ గల, తమ్=ఆతనిని, నిరీక్ష్య=చూచి, ఆసంభ్రాన్తః=కంగారు పడనివాడై, శనైః=మెల్లగా, తస్య=వానియొక్క, రథమ్=రథమును, యుద్ధాత్=యుద్ధమునుండి, అపవాహయత్=తొలగించెను.

తా. రావణుని రథమును నడుపుచున్న సారథి, అతడు అట్టి పరిస్థితిలో ఉండుట చూచి, కంగారుపడక ఆతని రథమును మెల్లగా యుద్ధభూమినుండి దూరముగా తీసికొనిపోయెను. 30

మూ. రథం చ తస్యాథ జవేన సారథి
ర్నివార్య భీమం జలదస్వనం తదా,
జగామ భీత్యా పమరాన్మహీపతిం
విరప్తవీర్యం పతితం పమీక్ష్య. 31

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే త్ర్యధికశతతమః పర్గః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సారథిః=సారథి, మహీపతిమ్=రాజును, నిరప్త వీర్యమ్=పోయిన పరాక్రమము కలవానినిగాను, పతితమ్=ఓడిపోయినవానినిగాను,

సమీక్ష్య=చూచి, తదా=అప్పుడు, తస్య=వానియొక్క, జలదస్వనమ్=మేఘమువంటి ధ్వని గల, భీమమ్=భయంకరమైన, రథమ్=రథమును, జవేన=వేగముచేత, నివార్య=మరలించి, భీత్యా=భయముచేత, సమరాత్=యుద్ధమునుండి, జగామ=వెళ్ళెను.

తా. అప్పుడు సారథి తన ప్రభువు పరాక్రమము ఉడిగి ఓడిపోయినట్లు చూచి, భయపడి, భయంకరము, మేఘధ్వని వంటి ధ్వని కలదీ అయిన రథమును వెంటనే మరల్చి యుద్ధభూమి విడచి వెళ్ళిపోయెను. 31

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటమూడవసర్గ సమాప్తము.

# అథ చతురధికశతతమః సర్గః

[రావణుడు సారథిని నిందించుట, సారథి రావణునకు తగు కారణము చెప్పి నచ్చచెప్పి రథమును మరల యుద్ధభూమికి తీసికొనివెళ్లుట.]

మూ. స తు మోహాత్సుసంక్రుద్ధః కృతాన్తబలచోదితః,
క్రోధసంరక్తనయనో రావణః సూతమబ్రవీత్. 1

ప్ర. అ. మోహాత్=అజ్ఞానమువలన, సుసంక్రుద్ధః=మిక్కిలి కోపించిన, కృతాన్తబలచోదితః=దైవబలముచేత ప్రేరేపించబడిన, సః రావణః=ఆ రావణుడు, క్రోధసంరక్తనయనః=కోపముచేత ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, సూతమ్=సారథిని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. దైవబలముచేత ప్రేరేపింపబడిన ఆ రావణుడు అజ్ఞానమువలన కోపించి, కోపముచేత ఎఱ్ఱనైన నేత్రములతో సారథితో ఇట్లు పలికెను. 1

మూ. హీనవీర్యమివాశక్తం పౌరుషేణ వివర్జితమ్,
భీరుం లఘుమివాసత్త్వం విహీనమివ తేజసా, 2
విముక్తమివ మాయాభిరస్త్రైరివ బహిష్కృతమ్,
మామవజ్ఞాయ దుర్బుద్ధే స్వయా బుద్ధ్యా విచేష్టసే. 3

ప్ర. అ. దుర్బుద్ధే=ఓ! చెడ్డబుద్ధిగలవాడా! అశక్తమ్=అసమర్థుడైన, పౌరుషేణ=పౌరుషముతో, వివర్జితమ్=శూన్యుడైన, హీనవీర్యమివ=వీర్యము లేనివానిని వలె, భీరుమ్=పిరికివాడైన, అసత్త్వమ్=బలములేని, లఘుమివ=తేలిక అయిన వానిని వలె, తేజసా=తేజస్సుతో, విహీనమివ=విహీనుణ్ణి వలె, మాయాభిః=మాయలచేత, విముక్తమివ=విడవబడినవానిని వలె, అస్త్రైః=అస్త్రములచేత, బహిష్కృతమ్ ఇవ=బహిష్కరింపబడివవానిని వలె, మామ్=నన్ను, అవజ్ఞాయ=అవమానముచేసి, స్వయా=నీసంబంధమైన, బుద్ధ్యా=బుద్ధిచేత, విచేష్టసే=పనిచేయుచున్నావు!

తా. ఓ! చెడ్డబుద్ధి కలవాడా! అసమర్థుడైన, పౌరుషము లేని పరాక్రమహీనుణ్ణి వలె, భయస్వభావము గల, బలము లేని సామాన్యవ్యక్తిని వలె, తేజస్సు లేనివానిని వలె, మాయాశక్తు లన్నీ కోల్పోయినవానిని వలె, అస్త్రములచేత విడువబడిన వానిని వలె నన్ను అవమానముచేసి నీ ఆలోచన ప్రకారము ప్రవర్తించుచున్నావేమి? 2, 3

మూ. కిమర్థం మామవజ్ఞాయ మచ్ఛన్దమనవేక్ష్య చ,
త్వయా శత్రుసమక్షం మే రథోఽయమపవాహితః. 4

ప్ర. అ. శత్రుసమక్షమ్=శత్రువుల ఎదుట, మామ్=నన్ను, అవజ్ఞాయ=అవమానముచేసి, మచ్ఛన్దమ్=నా అభిలాషను, అనవేక్ష్య చ=చూడక, అయమ్=ఈ, మే రథః=నా రథము, కిమర్థమ్=ఎందుకు, అపవాహితః=దూరముగా తొలగించబడినది?

తా. శత్రువుల సమక్షమునందు నాకు అవమానము కలుగునట్లుగా, నా అభిప్రాయమును తెలిసికొనకుండా నీవు నా రథమును ఎందుకు దూరముగా తీసికొనివచ్చినావు. 4

మూ. త్వయాద్య హి మమానార్య చిరకాలసమార్జితమ్,
యశో వీర్యం చ తేజశ్చ ప్రత్యయశ్చ వినాశితః. 5

ప్ర. అ. అనార్య=చెడ్డవాడా! అద్య=ఈనాడు, త్వయా=నీచేత, మమ=నాయొక్క, చిరకాలసమార్జితమ్=చిరకాలమునుండి సంపాదింపబడిన, యశః=కీర్తి, వీర్యమ్=పరాక్రమము, తేజశ్చ=తేజస్సు, ప్రత్యయశ్చ=విశ్వాసము, వినాశితః=నశింపచేయబడినది.

తా. అనార్యుడా! నీ వీనాడు నేను చిరకాలమునుండి సంపాదించిన కీర్తిని, పరాక్రమమును, తేజస్సును, నమ్మకమును (మహాశూరుడ నని నాపై ఇతరుల కున్న నమ్మకమును) నశింపచేసినావు. 5

మూ. శత్రోః ప్రఖ్యాతవీర్యస్య రఞ్జనీయస్య విక్రమైః,
పశ్యతో యుద్ధలుబ్ధోఽహం కృతః కాపురుషస్త్వయా. 6

ప్ర. అ. ప్రఖ్యాతవీర్యస్య=ప్రసిద్ధమైన పరాక్రమము కలవాడు, విక్రమైః=పరాక్రమములచేత, రఞ్జనీయస్య=సంతోషపెట్టదగినవాడు అయిన, శత్రోః=శత్రువు, పశ్యతః=చూచుచుండగా, త్వయా=నీచేత, యుద్ధలుబ్ధః=యుద్ధమునందు ఆసక్తి గల, అహమ్=నేను, కాపురుషః=నీచపురుషుడుగా, కృతః=చేయబడితిని.

తా. ప్రసిద్ధమైన పరాక్రమము గలవాడు, పరాక్రమములచేత సంతోషపెట్టదగినవాడూ అయిన శత్రువు చూచుచుండగా నీవు యుద్ధమునందు అత్యాసక్తి గల నన్ను నీచపురుషుణ్ణిగా చేసివేసినావు! 6

మూ. యస్త్వం రథమిదం మోహాన్న చేద్వహసి దుర్మతే,
సత్యోఽయం ప్రతితర్కో మే పరేణ త్వముపస్కృతః. 7

ప్ర. అ. దుర్మతే=ఓ! దుర్బుద్ధి కలవాడా! యః త్వమ్=ఏ నీవు, ఇదం రథమ్=ఈ రథమును, మోహాత్=అజ్ఞానమువలన, న వహసి చేత్=తోలికొనిపో

వనిచో, అయమ్=ఈ, ప్రతితర్క్కఃనా ఊహ, సత్యఃసత్యమైనది, త్వమ్=నీవు, పరేణ=శత్రువుచేత, ఉపస్కృతఃలంచమిచ్చి సత్కరింపబడితివి.

తా. ఓ! దుర్మతీ! నీవు ఈ రథమును తెలివితక్కువతనమున ఇట్లు తీసికొనిరాకున్నచో నీకు శత్రువు లంచ మిచ్చి యుండును అను నా ఊహ సత్యము. 7

మూ. న హి తద్విద్యతే కర్మ సుహృదో హితకాఙ్క్షిణఃరిపూణాం సదృశం త్వేతద్యత్త్వయైతదనుష్ఠితమ్. 8

ప్ర. అ. త్వయా=నీచేత, యత్=ఏ, ఏతత్=ఇది, అనుష్ఠితమ్=చేయబడినదో, ఏతత్=ఇది, రిపూణామ్=శత్రువులకు, సదృశమ్=తగినది. తత్=అది, హితకాఙ్క్షిణఃహితమును కోరు, సుహృదఃమిత్రునియొక్క, కర్మ=కర్మగా, న విద్యతే హి=లేదు కదా!

తా. నీవు చేసిన ఈ పని శత్రువులు చేయ దగినదే కాని హితమును కోరు మిత్రుడు చేయదగినది కాదు. 8

మూ. నివర్తయ రథం శీఘ్రం యావన్నాపైతి మే రిపుఃయది వాధ్యుషితోఽసి త్వం స్మర్యతే యది మే గుణఃస. 9

ప్ర. అ. త్వమ్=నీవు, అధ్యుషితఃచాలకాలము నాతో కలిసి ఉన్నవాడవు, అసి యది=అయినట్లయితే, మే=నాయొక్క, గుణఃగుణము, యది స్మర్యతే=స్మరింపబడినట్లయితే, మే రిపుఃనాశత్రువు, యావత్=ఎంతలో, నాపైతి=దూరముగా వెళ్లడో అంతలో, శీఘ్రమ్=శీఘ్రముగా, రథమ్=రథమును, నివర్తయ=మరల్చుము.

తా. నీవు నాదగ్గర చాల కాలము నివసించిన విషయము జ్ఞాపకమున్నచో నేను నీకు చేసిన ఉపకారాదులు జ్ఞాపకమున్నచో నా శత్రువు దూరముగా వెళ్లిపోక మునుపే రథమును శీఘ్రముగా మరల్చుము. 9

మూ. ఏవం పరుషముక్తస్తు హితబుద్ధిరబుద్ధినా,
అబ్రవీద్రావణం సూతో హితం సానునయం వచఃస. 10

ప్ర. అ. అబుద్ధినా=బుద్ధివిహీనుడైన రావణునిచేత, ఏవమ్=ఇట్లు, పరుషమ్=పరుషముగా, ఉక్తఃపలకబడిన, హితబుద్ధిఃహితబుద్ధి గల, సూతఃసారథి, రావణమ్=రావణుణ్ణి గూర్చి, సానునయమ్=అనునయముతో కూడిన, వచఃవచనమును, అబ్రవీత్=పలికెను.

తా. బుద్ధివిహీనుడైన రావణుడు పలికిన ఆ పరుషవాక్యములు విని హితబుద్ధియైన ఆ సారథి ఆతనిని బ్రతిమాలుకొనుచు ఇట్లు పలికెను. 10

మూ. న భీతోఽస్మి న మూఢోఽస్మి నోపజప్తోఽస్మి శత్రుభిః,
న ప్రమత్తో న నిఃస్నేహో విస్మృతా న చ సత్క్రియా. 11

ప్ర. అ. భీతః=భయపడినవాడను, నాస్మి=కాను, మూఢః=తెలివితక్కువ వాడను, న అస్మి=కాను, శత్రుభిః=శత్రువులచేత, ఉపజప్తః=లంచము మొదలైన వాటిచేత వశము చేసికొనబడినవాడను, న అస్మి=కాను, ప్రమత్తః=పొరబడిన వాడను, న=కాను, నిఃస్నేహః=స్నేహము లేనివాడను, న=కాను, సత్క్రియా చ=సత్కారము కూడ, న విస్మృతా=మరవబడలేదు.

తా. నేను భయపడలేదు; నా ఆలోచనలు చెడలేదు. శత్రువులచే లంచము మొదలైనవి ఇచ్చి వశముచేసికొనబడలేదు. పొరబడలేదు. స్నేహవిహీను డను కాలేదు. నీవు చేసిన సత్కారము మరువలేదు. 11

మూ. మయా తు హితకామేన యశశ్చ పరిరక్షతా,
స్నేహప్రసన్నమనసా హితమిత్యప్రియం కృతమ్. 12

ప్ర. అ. హితకామేన=నీ హితమును కోరుచున్న, యశశ్చ=కీర్తిని, పరిరక్షతా=రక్షించుచున్న, స్నేహప్రసన్నమనసా=స్నేహముచేత ప్రసన్నమైన మనస్సు గల,మయా=నాచేత, హితమ్ ఇతి=హిత మనే కారణముచే, అప్రియమ్=నీకు ఇష్టము కాని పని, కృతమ్=చేయబడినది.

తా. నీ మంచిని కోరిన, నీ కీర్తిని రక్షించుచున్న, స్నేహముచేత ప్రసన్నమైన మనస్సు గల నేను నీకు ప్రియము కాకున్నను ఈ పని నీకు హితము (శ్రేయస్కరము) అను కారణముచేత చేసితిని. 12

మూ. నాస్మిన్నర్థే మహారాజ త్వం మాం ప్రియహితే రతమ్,
కశ్చిల్లఘురివానార్యో దోషతో గన్తుమర్హసి. 13

ప్ర. అ. మహారాజ=మహారాజా ! ప్రియహితే=నీ ప్రియమునందు హితము నందు, రతమ్=ఆసక్తుడనైన, మామ్=నన్ను, అస్మిన్=ఈ, అర్థే=విషయమునందు, త్వమ్=నీవు, కశ్చిత్=ఎవ్వడో, లఘుః=తేలికబుద్ధి గల, అనార్యః ఇవ=చెడ్డవాడు వలె, దోషతః=దోషమువలన, గన్తుమ్=తెలిసికొనుటకు, న అర్హసి=తగవు.

తా. మహారాజా! నీ ప్రియహితములను కోరు నన్ను ఈ విషయమునందు నీవు,ఎవడో లఘుబుద్ధి గల అనార్యుడు వలె దోషము చేసినట్లు భావించకుము.

మూ. శ్రూయతాం ప్రతిదాస్యామి యన్నిమిత్తం మయా రథః,
నదీవేగ ఇవాభోగే సంయుగే వినివర్తితః. 14

ప్ర. అ. ఆభోగే=ఉన్నతప్రదేశమునందు, నదీవేగః ఇవ=నదీవేగము

వలె, సంయుగే=యుద్ధమునందు, రథః=రథము, యన్నిమిత్తమ్=ఎందు నిమిత్తము, వినివర్తితః=మరల్చబడినదో, ప్రతిదాస్యామి=ప్రత్యుత్తర మిచ్చెదను, శ్రూయతామ్=వినబడుగాక,

తా. ఉన్నత ప్రదేశమునందు నదిని వలె యుద్ధరంగమునుండి నేను రథమును ఏ కారణమువలన మరల్చితినో చెప్పెదను వినుము. 14

మూ. శ్రమం తవావగచ్ఛామి మహతా రణకర్మణా,
న హి తే వీర్యసాముఖ్యం ప్రకర్షం వోపధారయే. 15

ప్ర. అ. మహతా=గొప్పదైన, రణకర్మణా=యుద్ధకర్మచేత, తవ=నీయొక్క, శ్రమమ్=శ్రమను, అవగచ్ఛామి=తెలిసికొనుచున్నాను. తే=నీయొక్క, వీర్యసాముఖ్యమ్=వీర్యము విషయమున సుముఖత్వమును గాని, ప్రకర్షం వా=ఆధిక్యమును గాని, నోపధారయే=నిర్ణయించుటలేదు.

తా. ఎక్కువగా యుద్ధము చేసి ఉండుటచే నీవు శ్రమ చెందినట్లు తెలిసికొన్నాను. పరాక్రమము చూపు విషయమున సుముఖత్వముగాని, శత్రువుకంటె ఆధిక్యము గాని నీలో నాకు కనబడలేదు. 15

మూ. రథోద్వహనభిన్నాశ్చ భగ్నా మే రథవాజినః,
దీనా ఘర్మపరిశ్రాన్తా గావో వర్షహతా ఇవ. 16

ప్ర. అ. మే=నాయొక్క, రథవాజినః=రథముయొక్క గుఱ్ఱములు, రథోద్వహనభిన్నాః=రథమును లాగుటచేత అలసినవై, భగ్నాః=భగ్నములైపోయినవి. వర్షహతాః=వర్షముచేత కొట్టబడిన, గావః ఇవ=గోవులు వలె, ఘర్మపరిశ్రాన్తాః=వేడిచేత అలసినవై, దీనాః=దీనములై ఉండెను.

తా. నా రథము గుఱ్ఱములు రథమును లాగుటచేత అలసి కదలలేకుండ అయినవి. వర్షముచేత కొట్టబడిన గోవులు వలె, వేడిచేత అలసినవై దీనములుగా ఉన్నవి. 16

మూ. నిమిత్తాని చ భూయిష్ఠం యాని ప్రాదుర్భవన్తి నః,
తేషు త్వేష్వభిపన్నేషు లక్షయామ్యప్రదక్షిణమ్. 17

ప్ర. అ. నః=మనకు, యాని=ఏ, నిమిత్తాని=శకునములు, భూయిష్ఠమ్=అధికముగా, ప్రాదుర్భవన్తి=పుట్టుచున్నవో, అభిపన్నేషు=పరీక్షింపబడిన, తేషు తేషు=వాటి అన్నింటి యందు, అప్రదక్షిణమ్=అననుకూలత్వమును, లక్షయామి=చూచుచున్నాను.

తా. మనకు కనబడుచున్న నిమిత్తములు (శకునములు) చాలవరకు

పరీక్షించగా మనకు ప్రతికూలముగానే ఉన్నట్లు నాకు కనబడినవి. 17

మూ. దేశకాలౌ చ విజ్ఞేయౌ లక్షణానీఙ్గితాని చ,
దైన్యం హర్షశ్చ ఖేదశ్చ రథినశ్చ మహాబల. 18

ప్ర. అ. మహాబల=గొప్ప బలము గలవాడా! దేశకాలౌ చ=దేశకాలములు, విజ్ఞేయౌ=తెలియదగినవి. లక్షణాని=లక్షణములు, ఇఙ్గితాని చ=భావమును సూచించు ముఖవికారాదులు, రథినః=రథికునియొక్క, దైన్యమ్=దైన్యము, హర్షశ్చ=సంతోషము, ఖేదశ్చ=అలసట తెలిసికొనదగినవి.

తా. మహాబలవంతుడా! సారథిగా ఉన్నవాడు దేశకాలాలను, రథికుని లక్షణాలను, ముఖవికారములను, దైన్యమును, ఉత్సాహమును, అలసటను చూచుచుండవలెను. 18

మూ. స్థలనిమ్నాని భూమేశ్చ సమాని విషమాణి చ,
యుద్ధకాలశ్చ విజ్ఞేయః పరస్యాన్తరదర్శనమ్. 19

ప్ర. అ. భూమేః=భూమియొక్క, స్థలనిమ్నాని=ఎత్తు పల్లములు, సమాని=సమప్రదేశములు, విషమాణి చ=గతుకులు, యుద్ధకాలశ్చ=యుద్ధమునకు సమయము, విజ్ఞేయః=తెలియదగినది. పరస్య=శత్రువుయొక్క, అన్తరదర్శనమ్=అవకాశముల దర్శనము కూడ చేయదగినది.

తా. సారథి నేలమీద ఎత్తు పల్లములు, సమప్రదేశములు, సమముగా లేని ప్రదేశములు, యుద్ధసమయము వీటి నన్నింటిని తెలిసికొనవలెను. శత్రువులో ఉన్న లోపములను కూడ గుర్తించుచుండవలెను. 19

మూ. ఉపయానాపయానే చ స్థానం ప్రత్యపసర్పణమ్,
సర్వమేతద్రథస్థేన జ్ఞేయం రథకుటుమ్బినా. 20

ప్ర. అ. రథస్థేన=రథమునందున్న, రథకుటుమ్బినా=రథసంరక్షకుడైన సారథిచేత, ఉపయానాపయానే చ=దగ్గరకు వెళ్లుట దూరము వెళ్లుట, స్థానమ్=నిలచుట, ప్రత్యపసర్పణమ్=దూరముగా తొలగుట, ఏతత్=ఇది, సర్వమ్=అంతా, జ్ఞేయమ్=తెలియదగినది.

తా. రథమునందున్న రథసంరక్షకుడైన సారథి దగ్గరగా వెళ్లుట, దూరముగా వెళ్లుట, నిలుచుట, దూరముగా తొలగుట - ఇవన్నీ తెలియవలెను.

మూ. తవ విశ్రామహేతోస్తు తథైషాం రథవాజినామ్,
రౌద్రం వర్జయతా ఖేదం క్షమం కృతమిదం మయా. 21

ప్ర. అ. తవ=నీయొక్క, విశ్రామహేతోఃవిశ్రాంతికొరకు, తథా=మరియు, ఏషామ్=ఈ, రథవాజినామ్=రథాశ్వములయొక్క విశ్రాంతికొరకు, రౌద్రమ్=భయం కరమైన, ఖేదమ్=అలసటను, వర్జయతా=తప్పించుకొనుచున్న, మయా=నాచేత, ఇదమ్=ఇది, క్షమమ్=యుక్తమే, కృతమ్=చేయబడినది.

తా. భయంకరమైన అలసటను తప్పించుటకు, నీకూ, రథాశ్వములకూ విశ్రాతి కొరకూ నేను ఈ పనిని యుక్తముగానే చేసితిని. 21

మూ. స్వేచ్ఛయా న మయా వీర రథోఽయమపవాహితః,
భర్తృస్నేహపరీతేన మయేదం యత్కృతం ప్రభో. 22

ప్ర. అ. వీర=వీరుడా! ప్రభో=ప్రభూ! అయమ్=ఈ, రథఃరథము, మయా=నాచేత, స్వేచ్ఛయా=నా ఇచ్ఛచేత, న అపవాహితఃదూరముగా తొలగిం చబడలేదు. మయా=నాచేత, యత్=ఏది, కృతమ్=చేయబడినదో, ఇదమ్=ఇది, భర్తృస్నేహపరీతేన=ప్రభుభక్తితో కూడిన నాచేత చేయబడినది.

తా. ఓ! వీరుడా! ఓ! ప్రభూ! నేను ఈ రథము కేవలము నా ఇష్టము ప్రకారము తొలగించలేదు. నేను చేసిన ఈ పని ప్రభుభక్తిచేతనే చేయబడినది. 22

మూ. ఆజ్ఞాపయ యథాతత్త్వం వక్ష్యస్యరినిషూదన,
తత్కరిష్యామ్యహం వీర గతాన్వృణ్యేన చేతసా. 23

ప్ర. అ. అరిషూదన=శత్రువినాశకుడా!వీర=వీరుడా!ఆజ్ఞాపయ=ఆజ్ఞాపిం చుము, త్వమ్=నీవు, తత్=ఆకార్యమును, యథా=ఎట్లు, వక్ష్యసి=చెప్పగలవో, తత్=దానిని, అహమ్=నేను, గతాన్వృణ్యేన=పొందబడిన ఋణము లేకపోవుట గల, చేతసా=చిత్తముతో, కరిష్యామి=చేసెదను.

తా. శత్రుసంహారకుడవైన వీరుడా! ఆజ్ఞాపించుము, నీవు ఎట్లు చేయు మని చెప్పెదవో అట్లే, నీ ఋణమును తీర్చుకొనవలెను అను ఆలోచనతో, చేసెదను. 23

మూ. సంతుష్టస్తేన వాక్యేన రావణస్తస్య సారథేః,
ప్రశస్యైనం బహువిధం యుద్ధలుబ్ధోఽబ్రవీదిదమ్. 24

ప్ర. అ. తస్య సారథేః=ఆ సారథి యొక్క, తేన వాక్యేన=ఆ వాక్యముచేత, సంతుష్టఃసంతోషించిన, రావణఃరావణుడు, ఏనమ్=వీనిని, బహువిధమ్=అనేకవి ధములుగా, ప్రశస్య=ప్రశంసించి, యుద్ధలుబ్ధఃయుద్ధమునందు ఆసక్తి గలవాడై, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆ సారథి పలికిన మాటలకు సంతోషించిన రావణుడు ఆతనిని అనేకవిధముల ప్రశంసించి, యుద్ధమునందు ఆసక్తి కలవాడై ఇట్లు పలికెను.24

మూ. రథం శీఘ్రమిమం సూత రాఘవాభిముఖం నయ,
నాహత్వా సమరే శత్రూన్నివర్తిష్యతి రావణః. 25

ప్ర. అ. సూత=సారథీ! ఇమమ్=ఈ, రథమ్=రథమును, శీఘ్రమ్=శీఘ్రముగా, రాఘవాభిముఖమ్=రామునకు అభిముఖముగా, నయ=తీసికొనివెళ్లుము. రావణః=రావణుడు, సమరే=యుద్ధమునందు, శత్రూన్=శత్రువులను, అహత్వా=చంపకుండగా, న నివర్తిష్యతి=మరలడు.

తా. సారథీ! రథమును రామునకు ఎదురుగా తీసికొనివెళ్లుము. రావణుడు యుద్ధములో శత్రువులను చంపకుండగా వెనుకకు తిరిగి వెళ్లడు.25

మూ. ఏవముక్త్వా తతస్తుష్టో రావణో రాక్షసేశ్వరః,
దదౌ తస్య శుభం హ్యేకం హస్తాభరణముత్తమమ్, 26
శ్రుత్వా రావణవాక్యాని సారథిః స న్యవర్తత.

ప్ర. అ. తుష్టః=సంతోషించిన, రాక్షసేశ్వరః=రాక్షస ప్రభువైన, రావణః=రావణుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=అటుపిమ్మట, తస్య=ఆతనికి, శుభమ్=సుందరమైన, ఏకమ్=ఒక, ఉత్తమమ్=శ్రేష్ఠమైన, హస్తాభరణమ్=హస్తాభరణమును, దదౌ=ఇచ్చెను. సః సారథిః=ఆ సారథి, రావణవాక్యాని=రావణుని వాక్యములను, శ్రుత్వా=విని, న్యవర్తత=వెనుకకు మరలెను.

తా. రాక్షసప్రభువైన రావణుడు ఇట్లు పలికి, సంతోషించినవాడై, ఆతనికి ఒక అందమైన శ్రేష్ఠమైన హస్తాభరణమును బహూకరించెను. ఆ సారథి రావణుని మాటలు విని వెనుకకు మరలెను. 26

మూ. తతో ద్రుతం రావణవాక్యచోదితః
ప్రచోదయామాస హయాన్ స సారథిః,
స రాక్షసేన్ద్రస్య తతో మహారథః
క్షణేన రామస్య రథాగ్రతోఽభవత్. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే చతురధికశతతమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రావణవాక్యచోదితః=రావణుని మాటలచేత ప్రేరేపింపబడిన, సః సారథిః=ఆ సారథి, హయాన్=గుఱ్ఱములను, ప్రచోదయామాస=తోలెను. తతః=అటుపిమ్మట, రాక్షసేన్ద్రస్య=రావణుని యొక్క, సః=ఆ,

మహారథః=గొప్ప రథము, క్షణేన=క్షణకాలముచేత, రామస్య=రామునియొక్క, రథాగ్రతః=రథమునకు ఎదుట, అభవత్=ఉండెను.

తా. పిమ్మట, రావణుని వాక్యముచేత ప్రేరితుడై ఆ సారథి శీఘ్రముగా గుఱ్ఱములను తోలెను. పిమ్మట క్షణకాలములో ఆ రావణుని రథము రాముని రథము ఎదుట ఉండెను. 27

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటనాల్గవ సర్గ సమాప్తము.

# అథ పఞ్చాధికశతతమః సర్గః

*[అగస్త్యుడు వచ్చి యుద్ధములో జయము సంపాదించుటకు ఆదిత్యహృదయస్తోత్రమును పఠింపు మని రామునకు ఉపదేశించుట.]*

మూ. తతో యుద్ధపరిశ్రాన్తం సమరే చిన్తయా స్థితమ్,
రావణం చాగ్రతో దృష్ట్వా యుద్ధాయ సముపస్థితమ్. 1
దైవతైశ్చ సమాగమ్య ద్రష్టుమభ్యాగతో రణమ్,
ఉపగమ్యాబ్రవీద్రామమగస్త్యో భగవాన్ ఋషిః. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దైవతైః=దేవతలతో, సమాగమ్య=కలిసి, రణమ్=యుద్ధమును, ద్రష్టుమ్=చూచుటకు, అభ్యాగతః=వచ్చిన, భగవాన్=భగవంతుడైన, అగస్త్యః ఋషిః=అగస్త్యమహర్షి, యుద్ధపరిశ్రాన్తమ్=యుద్ధమునందు అలసిన, యుద్ధాయ=యుద్ధముకొరకు, సముపస్థితమ్=వచ్చి ఉన్న, రావణమ్=రావణుణ్ణి, అగ్రతః=ఎదుట, దృష్ట్వా=చూచి, సమరే=యుద్ధమునందు, చిన్తయా=చింతతో, స్థితమ్=ఉన్న, రామమ్=రాముణ్ణి, ఉపగమ్య=సమీపించి, అబ్రవీత్=పలికెను.

తా. యుద్ధమును చూచుటకై దేవతలతో కలిసి వచ్చిన భగవంతుడైన అగస్త్యమహర్షి, అప్పుడు, యుద్ధముచేసి అలసి, యుద్ధమునకై వచ్చి ఎదుట ఉన్న రావణుని చూచి యుద్ధరంగములో చింతాక్రాంతుడై ఉన్న రాముని దగ్గరకు వెళ్లి ఇట్లు పలికెను. 1, 2

మూ. రామ రామ మహాబాహో శృణు గుహ్యం సనాతనమ్,
యేన సర్వానరీన్వత్స సమరే విజయిష్యసే. 3

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గల, రామ రామ=ఓ! రామా! సనాతనమ్=నిత్యమైన, గుహ్యమ్=రహస్యమును, శృణు=వినుము. వత్స=నాయనా! యేన=దేనిచేత, సమరే=యుద్ధమునందు, సర్వాన్=సమస్తమైన, అరీన్=శత్రువులను, విజయిష్యసే=జయించగలవో.

తా. గొప్ప బాహువులు గల నాయనా! ఓ! రామా! రామా! నిత్యమైన ఒక రహస్యమైన స్తోత్రమును వినుము. దీనిచేత యుద్ధములో సర్వశత్రువులను జయించగలవు. 3

మూ. ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్,
జయావహం జపేన్నిత్యమక్షయ్యం పరమం శివమ్. 4
సర్వమఙ్గలమఙ్గల్యం సర్వపాపప్రణాశనమ్,
చిన్తాశోకప్రశమనమాయుర్వర్ధనముత్తమమ్. 5

ప్ర. అ. పుణ్యమ్=పుణ్యప్రదము, సర్వశత్రువినాశనమ్=సకల శత్రువులను నశింపచేయునది, జయావహమ్=జయమును ఇచ్చునది, అక్షయ్యమ్=క్షయము లేని ఫలమును ఇచ్చేది, పరమం శివమ్=మిక్కిలి పావనము, సర్వమఙ్గలమఙ్గల్యమ్=అన్ని మంగళకరములలోను మంగళకరమైనది, సర్వపాపప్రణాశనమ్=సకల పాపములను నశింపచేసేది, చిన్తాశోకప్రశమనమ్=చింతను శోకమును శాంతింపచేసేది, ఉత్తమమ్=ఉత్తమమైన, ఆయుర్వర్ధనమ్=ఆయుస్సును వృద్ధిపొందించునదీ అయిన, ఆదిత్యహృదయమ్=ఆదిత్యుని హృదయములో (మధ్యయందు) ఉన్న బ్రహ్మను ప్రతిపాదించుటచేత ఆదిత్యహృదయ మను పేరు గల స్తోత్రమును, నిత్యమ్=ఎల్లప్పుడూ, జపేత్=జపించవలెను.

తా. పుణ్యప్రదమైన ఆదిత్యహృదయస్తోత్రమును నిత్యము జపించవలెను. ఇది సకలశత్రువులను నశింపచేయును. జయము నిచ్చును. అక్షయమైన ఫలమును ఇచ్చును. చాల పవిత్రమైనది. మంగళప్రదములైన అన్ని స్తోత్రాదులలోను ఇది అధిక మంగళప్రదము. సకలపాపములను తొలగించును. చింతను, శోకమును శాంతింపచేయును. ఆయుస్సును వృద్ధిపొందించు ఉత్తమసాధనము. 4, 5

మూ. రశ్మిమన్తం సముద్యన్తం దేవాసురనమస్కృతమ్,
పూజయస్వ వివస్వన్తం భాస్కరం భువనేశ్వరమ్. 6

ప్ర. అ. రశ్మిమన్తమ్=ప్రశస్తమైన కిరణములు కలవాడు, సముద్యన్తమ్=ఉదయించుచున్నవాడు, దేవాసురనమస్కృతమ్=దేవతలచేతను అసురులచేతను నమస్కరించబడినవాడు, వివస్వన్తమ్=ఇతరతేజస్సులను కప్పివేయువాడు, భాస్కరమ్=కాంతిని చేయువాడు (ఇచ్చువాడు), భువనేశ్వరమ్=లోకములకు నియామకుడు అయిన సూర్యుణ్ణి, పూజయస్వ=పూజించుము.

తా. సూర్యుడుప్రశస్తములైన కిరణములు గలవాడు, ఉదయపర్వతమునందు ఉదయించువాడు, (లోకులను తమ తమ పనులలో ప్రవర్తింపచేయువాడు అని కొందరు వ్యాఖ్యాతలు); దేవతలచేత అసురుల చేత కూడ నమస్కరింపబడినవాడు. తన తేజస్సుచే ఇతర తేజస్సులను కప్పివేయువాడు. కాంతిని ఇచ్చువాడు. సర్వలోకములను నియమించువాడు. అట్టి సూర్యుణ్ణి ఆరాధింపుము.

వి. ఈ విశేషణములకు "నమః" చేర్చుటచే నమస్కారార్చనమంత్రములు ఏర్పడు నని కొందరు వ్యాఖ్యాతలు వ్రాసిరి.

1. రశ్మిమతే నమః 2. సముద్యతే నమః 3. దేవాసురనమస్కృతాయ నమః 4. వివస్వతే నమః 5. భాస్కరాయ నమః 6. భువనేశ్వరాయ నమః6

మూ. సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః,
ఏష దేవాసురగణాన్ లోకాన్ పాతి గభస్తిభిః. 7

ప్ర. అ. ఏషః=ఇతడు, సర్వదేవాత్మకః=సకల దేవతాస్వరూపుడు, తేజస్వీ=గొప్ప తేజస్సు కలవాడు, రశ్మిభావనః=కిరణములచేత లోకములను అనుభవింపచేయువాడు అనగా రక్షించువాడు, ఏషః=ఇతడు, గభస్తిభిః=కిరణములచేత, దేవాసురగణాన్=దేవాసురగణములను, లోకాన్=జనులను, పాతి=రక్షించును.

తా. ఇతడు సర్వదేవతాస్వరూపుడు; గొప్ప తేజస్సు కలవాడు. కిరణములచేత లోకులను రక్షించువాడు. ఈ సూర్యుడు కిరణములచేత దేవగణములను అసురగణములను, జనులను రక్షించుచున్నాడు.

7. సర్వదేవాత్మకాయ నమః 8. తేజస్వినే నమః 9. రశ్మిభావనాయ నమః 10. దేవాసురగణలోకపాలాయ నమః 7

మూ. ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివః స్కన్దః ప్రజాపతిః,
మహేన్ద్రో ధనదః కాలో యమః సోమో హ్యపాంపతిః. 8

ప్ర. అ. ఏషః=ఇతడు, బ్రహ్మా చ=బ్రహ్మదేవుడు, విష్ణుశ్చ=విష్ణువు, శివః=శివుడు, స్కన్దః=కుమారస్వామి. ప్రజాపతిః=ప్రజాపతి (తొమ్మండుగురు ప్రజాపతులు). మహేన్ద్రిః=మహేంద్రుడు, ధనదః=కుబేరుడు, కాలః=కాలము, యమః=యముడు, సోమః=చంద్రుడు, అపాంపతిః=జలాధిష్ఠానదేవతయైన వరుణుడు.

తా. ఈ సూర్యుడే బ్రహ్మదేవుడు; విష్ణువు; స్కందుడు; నవప్రజాపతులు; కుబేరుడు; కాలపురుషుడు; యముడు; సోముడు; వరుణుడు.

11. బ్రహ్మణే నమః 12. విష్ణవే నమః 13. శివాయ నమః 14. స్కన్దాయ నమః 15. ప్రజాపతయే నమః 16. మహేన్ద్రాయ నమః 17. ధనదాయ నమః 18. కాలాయ నమః 19. యమాయ నమః 20. సోమాయ నమః 21. అపాం పతయే నమః. 8

మూ. పితరో వసవః సాధ్యా అశ్వినౌ మరుతో మనుః,
వాయుర్వహ్నిః ప్రజాః ప్రాణ ఋతుకర్తా ప్రభాకరః. 9

ప్ర. అ. పితరః=పితృదేవతలు, వసవః=అష్టవసువులు, సాధ్యాః=సాధ్యులు, అశ్వినౌ=అశ్వినీదేవతలు, మరుతః=నలభైతొమ్మండుగురు మరుత్తులు, మనుః=మనువు, వాయుః=వాయువు, వహ్నిః=అగ్ని, ప్రజాః=ప్రజలు, ప్రాణః=ప్రాణవాయువు, ఋతుకర్తా=ఋతువులను ఏర్పరచువాడు, ప్రభాకరః=కాంతిని

చేయువాడు (ఇచ్చువాడు).

తా. పితృదేవతలు, వసువులు, సాధ్యులు, అశ్వినీదేవతలు, మరుత్తులు, మనువు, వాయువు, అగ్ని, ప్రజలు, ప్రాణవాయువు - ఇవన్నీ సూర్యుడే. ఇతడు ఋతువులను నిర్మించును. కాంతిని ఇచ్చును.

22. పితృదేవతాయై నమః, 23. వసుమూర్తయే నమః, 24. సాధ్యమూర్తయే నమః, 25. అశ్విమూర్తయే నమః, 26. మరున్మూర్తయే నమః, 27. మనవే నమః, 28. వాయుమూర్తయే నమః, 29. వహ్నయే నమః, 30. ప్రజారూపాయ నమః, 31. ప్రాణాయ నమః, 32. ఋతుకర్త్రే నమః, 33. ప్రభాకరాయ నమః. 9

మూ. ఆదిత్యః సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్,
సువర్ణసదృశో భానుర్హిరణ్యరేతా దివాకరః. 10

ప్ర. అ. ఆదిత్యః=అదితి కుమారుడు లేదా అఖండమైన భూమికి అధిపతి, సవితా=జగత్తును సృష్టించువాడు, సూర్యః=జనులను కర్మలయందు ప్రేరేపించువాడు, ఖగః=ఆకాశమునందు సంచరించువాడు, పూషా=జగత్తును వర్షముచేత పోషించువాడు, గభస్తిమాన్=కిరణములు గలవాడు, సువర్ణసదృశః=బంగారముతో సమానుడు (బంగారువర్ణము గలవాడు), భానుః=ప్రకాశించువాడు, హిరణ్యరేతాః=బంగారము రేతస్సుగా గలవాడు, (బంగారు బ్రహ్మాండమును సృజించినవాడు), దివాకరః=పగలును చేయువాడు.

తా. అదితికుమారుడు. జగత్తు సృష్టించినవాడు. జనులను తమ తమ పనులలో ప్రేరేపించువాడు. ఆకాశమునందు సంచరించువాడు. జగత్తును వర్షాదులచేత పోషించువాడు. కిరణములు గలవాడు. బంగారు రంగు గలవాడు. ప్రకాశించువాడు, బంగారు రేతస్సు గలవాడు, పగలు కల్పించువాడు.

34. ఆదిత్యాయ నమః, 35. సవిత్రే నమః, 36.సూర్యాయ నమః, 37.ఖగాయ నమః, 38.పూష్ణే నమః, 39.గభస్తిమతే నమః, 40. సువర్ణసదృశాయ నమః, 41.భానవే ననుః, 42.హిరణ్యరేతసే నమః, 43.దివాకరాయ నమః, 10

మూ. హరిదశ్వః సహస్రార్చిః సప్తసప్తిర్మరీచిమాన్,
తిమిరోన్మథనః శమ్భుస్త్వష్టా మార్తణ్డకోఽంశుమాన్. 11

ప్ర. అ. హరిదశ్వః=ఆకుపచ్చని గుఱ్ఱములు గలవాడు, సహస్రార్చిః=వెయ్యి కిరణములు గలవాడు, సప్తసప్తిః=సప్త అను పేరు గల గుఱ్ఱము గలవాడు (అని, గోవిందరాజు) ఏడు గుఱ్ఱములు గలవాడు, మరీచిమాన్=కిరణములు గలవాడు, తిమిరోన్మథనః=చీకటిని నశింపచేయువాడు, శమ్భుః=సుఖమునకు ఉత్పత్తి స్థానమైనవాడు, త్వష్టా=అన్ని రూపములను చెక్కి సన్నము చేసేవాడు (సంహారకుడు),

మార్తణ్డకః=బ్రహ్మాండము మరణించిన పిమ్మట మరల దాని సృష్టికై మరల ఆవిర్భవించిన వాడు, అంశుమాన్=కిరణములు గలవాడు.

తా. సూర్యుని అశ్వములు ఆకుపచ్చనివి. వేయి కిరణములు గలవాడు. ఏడు గుఱ్ఱములు, కిరణములు, గలవాడు. చీకటిని నశింపచేయువాడు. సుఖమును ఇచ్చువాడు. ప్రాణులను సంహరించువాడు. బ్రహ్మాండమును ప్రలయానంతరము మరల సృజించువాడు. కిరణములు గలవాడు.

44. హరిదశ్వాయ నమః, 45. సహస్రార్చిషే నమః; 46. సప్తసప్తయే నమః, 47.మరీచిమతే నమః, 48.తిమిరోన్మథనాయ నమః, 49.శంభవే నమః, 50.త్వష్ట్రే నమః, 51.మార్తణ్డకాయ నమః, 52.అంశుమతే నమః, 11

మూ. హిరణ్యగర్భః శిశిరస్తపనోఽహస్కరో రవిః,
అగ్నిగర్భోఽదితేః పుత్రః శఙ్ఖః శిశిరనాశనః. 12

ప్ర. అ. హిరణ్యగర్భః=సకల జగదుత్పత్తి స్థితిలయకర్తయైన బ్రహ్మవిష్ణు రుద్రరూపుడు. ["భగవతే హిరణ్యగర్భాయ నమః" అను ద్వాదశాక్షరి ఆదిత్య హృదయరహస్య మని వ్యాఖ్యాతలు వ్రాసినారు.] శిశిరః= తాపత్రయతప్తుల తాపమును పోగొట్టు చల్లనివాడు, తపనః=వేడి కలిగించువాడు, అహస్కరః=పగటిని చేయువాడు, రవిః=అందరిచేత స్తుతింపబడువాడు, అగ్నిగర్భః=అగ్ని గర్భమునందు గలవాడు. అదితేః=అదితియొక్క, పుత్రః=పుత్రుడు, శఙ్ఖః=సాయంకాలమునందు స్వయముగానే శాంతించువాడు, శిశిరనాశనః=మంచును నశింపచేయువాడు.

తా. సూర్యుడు బ్రహ్మవిష్ణురుద్రరూపుడు, చల్లనివాడు, తపింపచేయు వాడు, పగటిని కల్పించువాడు. స్తుతింపబడువాడు, అగ్ని గర్భమునందు గలవాడు, అతిది పుత్రుడు, శాంతించువాడు, శిశిరమును నశింపచేయువాడు.

53. హిరణ్యగర్భాయ నమః, 54. శిశిరాయ నమః, 55. తపనాయ నమః, 56. అహస్కరాయ నమః, 57. రవయే నమః, 58. అగ్నిగర్భాయ నమః, 59. అదితేః పుత్రాయ నమః, 60. శఙ్ఖాయ నమః, 61. శిశిరనాశనాయ నమః. 12

మూ. వ్యోమనాథస్తమోభేదీ ఋగ్యజుఃసామపారగః,
ఘనవృష్టిరపాం మిత్రో వింధ్యవీథీప్లవంగమః. 13

ప్ర. అ. వ్యోమనాథః=ఆకాశమునకు ప్రభువు, తమోభేదీ=రాహువును భేదించువాడు, ఋగ్యజుఃసామపారగః=ఋగ్యజుః సామవేదముల పారమును పొందినవాడు, ఘనవృష్టిః=అధికమైన వర్షము గలవాడు, అపామ్=జలములకు, మిత్రః=మిత్రుడు, వింధ్యవీథీప్లవంగమః=ఆకాశమార్గమునందు శీఘ్రముగా వెళ్లువాడు.

తా. సూర్యుడు ఆకాశమునకు ప్రభువు. రాహువును భేదించువాడు.

ఋగ్యజుఃసామవేదముల పారమును పొందినవాడు. అధికమైన వర్ష మిచ్చువాడు. ఉదకమునకు మిత్రుడు. ఆకాశమున శీఘ్రముగా సంచరించువాడు.

62. వ్యోమనాథాయ నమః, 63. తమోభేదినే నమః, 64. ఋగ్యజుఃసామపారగాయ నమః, 65. ఘనవృష్టయే నమః, 66. అపాంమిత్రాయ నమః, 67. విన్ధ్యవీథీప్లవంగమాయ నమః. 13

మూ. ఆతపీ మణ్డలీ మృత్యుఃపిఙ్గలఃసర్వతాపనః,
కవిర్విశ్వో మహాతేజా రక్తఃసర్వభవోద్భవః. 14

ప్ర. అ. ఆతపీ=ఎండగలవాడు, మణ్డలీ=మండలము గలవాడు, మృత్యుఃశత్రువులకు మృత్యువు, పిఙ్గలఃఎఱ్ఱని రంగు గలవాడు, సర్వతాపనఃఅన్నింటినీ అందరినీ తపింపచేయువాడు, కవిఃపండితుడు, విశ్వఃప్రపంచమును నడుపువాడు, మహాతేజాఃగొప్ప తేజస్సు గలవాడు, రక్తఃఅందరియందు అనురాగము గలవాడు, సర్వభవోద్భవఃఅందరి సంసారమునకు ఉత్పత్తి స్థానమైనవాడు.

తా. సూర్యుడు ఎండ ఇచ్చువాడు. మండలము గలవాడు. శత్రు సంహారకుడు. ఉదయసమయమున ఎఱ్ఱగా నుండువాడు. అందరికీ తాపము కలిగించువాడు. పండితుడు. ప్రపంచ వ్యవహారము నడుపువాడు. గొప్ప తేజస్సు గలవాడు. అందరియందు ప్రేమ గలవాడు. అందరి సంసారానికీ కారణభూతుడు. 68. ఆతపినే నమః, 69. మణ్డలినే నమః, 70. మృత్యవే నమః, 71. పిఙ్గలాయ నమః, 72. సర్వతాపనాయ నమః, 73. కవయే నమః, 74. విశ్వస్మై నమః, 75. మహాతేజసే నమః, 76. రక్తాయ నమః, 77. సర్వభవోద్భవాయ నమః. 14

మూ. నక్షత్రగ్రహతారాణామధిపో విశ్వభావనః,
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మన్నమోఽస్తు తే. 15

ప్ర. అ. నక్షత్రగ్రహతారాణామ్=అశ్విన్యాదినక్షత్రములకు, గ్రహములకు, తారలకు అధిపతి, విశ్వభావనఃప్రపంచమును స్థాపించినవాడు, తేజసామపి=అగ్న్యాదితేజస్సులలో కూడ, తేజస్వీ=అధికతేజస్సు కలవాడు, అట్టి సూర్యునకు నమస్కారము, ద్వాదశాత్మన్=పన్నెండు రూపములు గలవాడా, తే=నీకు, నమఃనమస్కారము, అస్తు=అగుగాక. సూర్యునకు పన్నెండు మూర్తులు ఉన్నట్లు.

"ఇన్ద్రో ధాతా భగఃపూషా మిత్రోఽథ వరుణోఽర్యమా,
అర్చిర్వివస్వాన్ త్వష్టా చ సవితా విష్ణురేవ చ."

ఇత్యాదిస్మృతివాక్యములు చెప్పుచున్నవి.

తా. సూర్యుడు, అశ్విన్యాది నక్షత్రములకు, చంద్రాది గ్రహములకు,

తారలకు అధిపతి. జగత్తునకు స్థాపకుడు. అగ్న్యాదితేజస్సులమధ్య అధికతేజస్సు గలవాడు. అట్టి సూర్యునకు నమస్కారము. ఓ! ద్వాదశస్వరూపములు గలవాడా! నీకు నమస్కారము.

78. నక్షత్రగ్రహతారాధిపాయ నమః, 79. విశ్వభావనాయ నమః, 80. తేజసామపి తేజస్వినే నమః, 81. ద్వాదశాత్మనే నమః. 15

మూ. నమః పూర్వాయ గిరయే పశ్చిమాయాద్రయే నమః,
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః. 16

ప్ర. అ. పూర్వాయ గిరయే=పూర్వపర్వతస్వరూపునకు, నమః=నమస్కారము, పశ్చిమాయ అద్రయే=పశ్చిమపర్వతరూపునకు, నమః=నమస్కారము, దినాధిపతయే=దినముయొక్క అధిపతికి, నమః=నమస్కారము.

తా. పూర్వ(తూర్పు) పర్వతరూపునకు నమస్కారము. పశ్చిమపర్వతరూపునకు నమస్కారము. జ్యోదిర్గణముల అధిపతికి నమస్కారము. దినాధిపతికి నమస్కారము.

82. పూర్వాయ గిరయే నమః, 83. పశ్చిమాద్రయే నమః, 84. జ్యోతిర్గణానాం పతయే నమః, 85. దినాధిపతయే నమః. 16

మూ. జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః,
నమో నమః సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః. 17

ప్ర. అ. జయాయ=ఉపాసకులకు జయము నిచ్చువానికి, జయభద్రాయ=జయమును (ఉన్నతిని) భద్రమును ఇచ్చువానికి, హర్యశ్వాయ=ఆకుపచ్చని గుఱ్ఱములు గలవానికి, నమః నమః=నమస్కారము, నమస్కారము, ఆదిత్యాయ=ఆదిత్యునకు, నమః నమః=నమస్కారము, నమస్కారము.

తా. ఉపాసకులకు విజయమును, ఉన్నతిని, క్షేమమును (మంగళమును) ఇచ్చువాడు, ఆకుపచ్చని గుఱ్ఱములు గలవాడు అయిన సూర్యునకు నమస్కారము, నమస్కారము. వేయి కిరణములు కలవాడా! నమస్కారము నమస్కారము. ఆదిత్యునకు నమస్కారము.

86. జయాయ నమః, 87. జయభద్రాయ నమః, 88. హర్యశ్వాయ నమః, 89. సహస్రాంశవే నమః, 90. ఆదిత్యాయ నమః. 17

మూ. నమ ఉగ్రాయ వీరాయ సారఙ్గాయ నమో నమః,
నమః పద్మప్రబోధాయ ప్రచణ్డాయ నమోఽస్తు తే. 18

ప్ర. అ. ఉగ్రాయ=శత్రువులకు ఉగ్రుడైన, వీరాయ=ప్రాణులను అనేకవిధముల ప్రేరేపించువానికి, నమః=నమస్కారము, సారఙ్గాయ=శీఘ్రముగా ప్రయాణము

చేయువానికి, నమః నమఃనమస్కారము, నమస్కారము. పద్మప్రబోధాయ=పద్మములను వికసింపచేయువానికి, నమఃనమస్కారము, ప్రచణ్డాయ=తీక్ష్ణుడవైన, తే=నీకు, నమఃనమస్కారము, అస్తు=అగుగాక.

తా. ఉగ్రునకు నమస్కారము. వీరునకు నమస్కారము. శీఘ్రముగా వెళ్లువానికి నమస్కారము, నమస్కారము. పద్మములను వికసింపచేయువానికి నమస్కారము. తీక్ష్ణమైన నీకు నమస్కారము.

91. ఉగ్రాయ నమః, 92. వీరాయ నమః, 93. సారఙ్గాయ నమః, 94. పద్మప్రబోధాయ నమః, 95. ప్రచణ్డాయ నమః. 18

మూ. బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్యవర్చసే,
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః. 19

ప్ర. అ. బ్రహ్మేశానాచ్యుతేశాయ=బ్రహ్మ -- ఈశ్వర - అచ్యుతరూపునకు, సూర్యాయ=సూర్యునకు, ఆదిత్యవర్చసే=ఆదిత్యరూపమైన కాంతిగలవానికి, భాస్వతే=కాంతిగలవానికి, సర్వభక్షాయ=సర్వసంహారకుడైన, రౌద్రాయ వపుషే=రౌద్రదేహము కలవానికి, నమఃనమస్కారము.

తా. బ్రహ్మ - విష్ణు - శివాత్మకునకు, సూర్యునకు, ఆదిత్యరూపమైన తేజస్సు కలవానికి, కాంతి గలవానికి, సర్వసంహారము చేయువానికి, రౌద్ర రూపము గలవానికి నమస్కారము.

96. బ్రహ్మేశానాచ్యుతేశాయ నమః, 97. సూర్యాయ నమః, 98. ఆదిత్యవర్చసే నమః, 99. భాస్వతే నమః, 100. సర్వభక్షాయ నమః, 101. రౌద్రవపుషే నమః, 19

మూ. తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయామితాత్మనే,
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః. 20

ప్ర. అ. తమోఘ్నాయ=చీకటిని నశింపచేయువానికి, హిమఘ్నాయ=మంచును నశింపచేయువానికి, శత్రుఘ్నాయ=శత్రువులను నశింపచేయువానికి, అమితాత్మనే=ఇంత అని ఇట్టి దని కొలిచి చెప్ప శక్యముకాని స్వరూపము కలవానికి, కృతఘ్నఘ్నాయ=కృతఘ్నులను సంహరించువానికి, దేవాయ= ప్రకాశించువానికి, జ్యోతిషామ్=జ్యోతిస్సుల, పతయే=అధిపతికి, నమఃనమస్కారము.

తా. చీకటిని, మంచును, శత్రువులను, కృతఘ్నులను నశింపచేయువానికి, అపరిచ్ఛిన్నమైన స్వరూపము కలవానికి, ప్రకాశించుచున్నవానికి, జ్యోతిస్సుల అధిపతికి నమస్కారము.

102. తమోఘ్నాయ నమః, 103. హిమఘ్నాయ నమః, 104.

శత్రుఘ్నాయ నమః, 105. అమితాత్మనే నమః, 106. కృతఘ్నఘ్నాయ నమః, 107. దేవాయ నమః, 108. జ్యోతిషాం పతయే నమః. 20

మూ. తప్తచామీకరాభాయ హరయే విశ్వకర్మణే,
నమస్తమోభినిఘ్నాయ రుచయే లోకసాక్షిణే. 21

ప్ర. అ. తప్తచామీకరాభాయ=కరిగించిన బంగారము వంటి కాంతి కలవానికి, హరయే=అజ్ఞానమును హరించువానికి, విశ్వకర్మణే=జగత్తును సృష్టించిన వానికి, తమోభినిఘ్నాయ=చీకటిని తొలగించువానికి, రుచయే=ప్రకాశస్వరూపునకు, లోకసాక్షిణే=లోకుల పుణ్యపాపములకు సాక్షియైనవానికి, నమః=నమస్కారము.

తా. కాల్చిన బంగారము వంటి కాంతి కలవానికి, హరికి, విశ్వస్రష్టకు, తమోవినాశకునకు, ప్రకాశస్వరూపునకు, లోకసాక్షికి నమస్కారము.

109. తప్తచామీకరాభాయ నమః, 110. హరయే నమః, 111. విశ్వకర్మణే నమః, 112. తమోభినిఘ్నాయ నమః, 113. రుచయే నమః, 114. లోకసాక్షిణే నమః. 21

మూ. నాశయత్యేష వై భూతం తదేవ సృజతి ప్రభుః,
పాయత్యేష తపత్యేష వర్షత్యేష గభస్తిభిః. 22

ప్ర. అ. ప్రభుః=ప్రభువైన, ఏషః వై=ఈ సూర్యుడే, భూతమ్=జగత్తును, నాశయతి=నశింపచేయును, తదేవ=దానినే, సృజతి=సృష్టించును, ఏషః=ఇతడు, గభస్తిభిః=కిరణములచేత, పాయతి=ఎండింపచేయును, ఏషః=ఇతడు, తపతి=తపింపచేయును, ఏషః=ఇతడు, వర్షతి=వర్షించును.

తా. ప్రభువైన ఇతడే జగత్తును ప్రళయకాలమునందు నశింపచేయును, దానినే సృష్టించును. ఇతడు కిరణములచేత శుష్కింపచేయును; తపింపచేయును; వర్షించును.

115. భూతనాశాయ నమః, 116. భూతస్రష్ట్రే నమః, 117. ప్రభవే నమః, 118. పాయతే నమః, 119. తపతే నమః, 120. వర్షతే నమః. 22

మూ. ఏష సుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః,
ఏష చైవాగ్నిహోత్రం చ ఫలం చైవాగ్నిహోత్రిణామ్. 23

ప్ర. అ. ఏషః=ఇతడు, భూతేషు=ప్రాణులు, సుప్తేషు=నిద్రించుచుండగా, పరినిష్ఠితః=వాటిలో ఉన్నవాడై, జాగర్తి=మెలకువగా ఉండును. ఏషః చైవ=ఇతడే, అగ్నిహోత్రం చ=అగ్నిహోత్రము; అగ్నిహోత్రిణామ్=అగ్నిహోత్రముచేయువారియొక్క, ఫలం చ=ఫలము కూడ.

తా. అన్ని ప్రాణులూ నిద్రించుచుండగా ఇతడు వాటిలో అంతరాత్మ రూపమున ఉండి మేల్కొని ఉండును. ఇతడే అగ్నిహోత్రము, అగ్నిహోత్రము చేయువారికి ఫలము నిచ్చువాడు.

121. సుప్తేషు జాగ్రతే నమః, 122. భూతేషు పరినిష్ఠితాయ నమః, 123. అగ్నిహోత్రాయ నమః, 124. అగ్నిహోత్రఫలప్రదాయ నమః. 23

మూ. దేవాశ్చ క్రతవశ్చైవ క్రతూనాం ఫలమేవ చ,
యాని కృత్యానిలోకేషు సర్వేషు పరమప్రభుః. 24

ప్ర. అ. దేవాః=దేవతలు, క్రతవశ్చైవ=క్రతువులు, క్రతూనామ్=క్రతువుల యొక్క, ఫలమేవ చ=ఫలము, ఇతడే. సర్వేషు=సమస్తమైన, లోకేషు=లోకముల యందు, యాని=ఏ, కృత్యాని=కృత్యములు గలవో, వాటియందు, పరమప్రభుః=చాల సమర్థుడు.

తా. దేవతలు, క్రతువులు, క్రతువుల ఫలమూ కూడ సూర్యుడే. లోకములో ఉన్న సమస్తకృత్యముల (యజ్ఞయాగాదుల) విషయమున మిక్కిలి సమర్థుడు ఇతడే.

125. పరమసమర్థాయ భగవతే బ్రహ్మణే నమః. ఈ నూటఇరవైయ్యెదూ భగవత్పూజారహస్యనామమంత్రము లని ఒక వ్యాఖ్యాత చెప్పినారు. మరొక వ్యాఖ్యాత అభిప్రాయము ప్రకారము "(7) శ్లోకం మొదలు "లోకసాక్షిణే" అను పదము అంతమునందు గల శ్లోకమువరకు (21) ఉన్న శ్లోకములలోని 108 నామములు ఆదిత్యహృదయస్తోత్రనామమంత్రములు. 24

మూ. ఏనమాపత్సు కృచ్ఛ్రేషు కాన్తారేషు భయేషు చ,
కీర్తయన్ పురుషః కశ్చిన్నావసీదతి రాఘవ. 25

ప్ర. అ. రాఘవ=రామా! ఏనమ్=ఈ ఆదిత్యుణ్ణి, ఆపత్సు=ఆపదలయందు, కృచ్ఛ్రేషు=కష్టములలోను, కాన్తారేషు=దుర్గమమార్గములయందు, భయేషు=భయమిత్తములందు, కీర్తయన్=కీర్తించుచున్న, పురుషః=పురుషుడు, కశ్చిత్=ఎవ్వడూ, నావసీదతి=నశించడు.

తా. రామా! ఆపదలలోను, దుర్గమప్రదేశములలోను, భయసమయములలోను ఈ ఆదిత్యుణ్ణి కీర్తించు ఏ మానవుడూ నశించడు. 25

మూ. పూజయస్వైనమేకాగ్రో దేవదేవం జగత్పతిమ్,
ఏతత్త్రిగుణితం జప్త్వా యుద్ధేషు విజయిష్యసి. 26

ప్ర. అ. జగత్పతిమ్=జగత్తుకు ప్రభువు, దేవదేవమ్=దేవతలకు దేవుడూ అయిన, ఏనమ్=ఈ సూర్యుణ్ణి, ఏకాగ్రః=ఏకాగ్రచిత్తముకలవాడవై, పూజయస్వ=పూ

జించుము. ఏతత్=దీనిని, త్రిగుణితమ్=మూడు పర్యాయములు, జప్త్వా=జపించి, యుద్ధేషు=యుద్ధములయందు, విజయిష్యసి=జయించగలవు.

తా. జగత్తునకు ప్రభువైన ఈ దేవదేవుణ్ణి ఏకాగ్రచిత్తముతో పూజించుము. ఈ ఆదిత్య హృదయమును మూడు పర్యాయములు జపించినచో యుద్ధములలో జయము పొందగలవు. 26

మూ. అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి,
ఏవముక్త్వా తతోఽగస్త్యో జగామ చ యథాగతమ్. 27

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా! అస్మిన్=ఈ, క్షణే=క్షణమునందు, త్వమ్=నీవు, రావణమ్=రావణుణ్ణి, వధిష్యసి=చంపగలవు. అగస్త్యః=అగస్త్యుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=పిమ్మట, యథాగతమ్=వచ్చిన విధముగానే, జగామ=వెళ్లిపోయెను.

తా. ఓ! మహాబాహూ! నీవు ఈ క్షణమునందే రావణుణ్ణి చంపగలవు. అగస్త్యు డీ విధముగా పలికి వచ్చిన విధముగానే వెళ్లిపోయెను. 27

మూ. ఏతచ్ఛ్రుత్వా మహాతేజా నష్టశోకోఽభవత్తదా,
ధారయామాస సుప్రీతో రాఘవః ప్రయతాత్మవాన్.. 28

ప్ర. అ. తదా=అప్పుడు, మహాతేజాః=గొప్ప తేజస్సు గల రాముడు, ఏతత్=దీనిని, శ్రుత్వా=విని, నష్టశోకః=నశించిన శోకము గలవాడు, అభవత్=ఆయెను. రాఘవః=రాముడు, సుప్రీతః=చాల సంతోషించినవాడై, ప్రయతాత్మవాన్=నిశ్చలమైన మనస్సు కలవాడై, ధారయామాస=ధరించెను.

తా. గొప్ప తేజస్సు గల రాముడు అప్పుడు అది విని శోకమును విడిచిపెట్టెను. రాముడు చాల సంతోషించి, నిశ్చలమైన మనస్సుతో ఆ మంత్రమును ధరించెను. 28

మూ. ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వా తు పరం హర్షమవాప్తవాన్,
త్రిరాచమ్య శుచిర్భూత్వా ధనురాదాయ వీర్యవాన్, 29
రావణం ప్రేక్ష్య హృష్టాత్మా యుద్ధార్థం సముపాగమత్.
సర్వయత్నేన మహతా వధే తస్య ధృతోఽభవత్. 30

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన రాముడు, ఆదిత్యమ్=సూర్యుణ్ణి, ప్రేక్ష్య=చూచి, త్రిః=మూడుపర్యాయములు, ఆచమ్య=ఆచమనము చేసి, శుచిః=పవిత్రుడు, భూత్వా=అయి, జప్త్వా=జపించి, పరమ్=గొప్ప, హర్షమ్=సంతోషమును, అవాప్తవాన్=పొందెను. ధనుః=ధనస్సును, ఆదాయ=గ్రహించి,

రావణమ్=రావణుణ్ణి, ప్రేక్ష్య=చూచి, హృష్టాత్మా=సంతోషించిన మనస్సు గలవాడై, యుద్ధార్థమ్=యుద్ధముకొరకు, సముపాగమత్=వచ్చెను. మహతా=గొప్పదైన, సర్వయత్నేన=సకల ప్రయత్నముచేత, తస్య=వానియొక్క, వధే=చంపుటయందు, ధృతః=స్థిరచిత్తుడు, అభవత్=ఆయెను.

తా. పరాక్రమవంతుడైన ఆ రాముడు మూడు పర్యాయములు ఆచమనము చేసి పవిత్రుడై సూర్యుణ్ణి చూచి, ఆదిత్యహృదయమును జపించి, గొప్ప సంతోషమును పొందెను. ధనస్సు గ్రహించి రావణుని చూచి సంతోషించిన మనస్సుతో యుద్ధమునకై వచ్చెను. సర్వప్రయత్నములచేత ఆతనిని చంపుటకు నిశ్చయించుకొనెను. 29, 30

మూ. అథ రవిరవదన్నిరీక్ష్య రామం
ముదితమనాః పరమం ప్రహృష్యమాణః,
నిశిచరపతిసంక్షయం విదిత్వా
సురగణమధ్యగతో వచస్త్వరేతి. 31

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే పఞ్చోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ముదితమనాః=సంతోషించిన మనస్సు గల, రవిః=సూర్యుడు, పరమ్=మిక్కిలి, ప్రహృష్యమాణః=రోమాంచవంతుడగుచు, రామమ్=రాముణ్ణి, నిరీక్ష్య=చూచి, నిశిచరపతిసంక్షయమ్=రావణుని మరణమును, విదిత్వా=తెలిసికొని, సురగణమధ్యగతః=దేవతాగణమధ్యమునం దున్నవాడై, త్వర=తొందరపడుము, ఇతి=అని, వచః=వచనమును, అవదత్=పలికెను.

తా. అప్పుడు సంతోషించిన సూర్యుడు రోమాంచము కలిగిన శరీరముతో దేవగణము మధ్య నిలచి, రాముణ్ణి చూచి, రావణుడు మరణింపనున్నా డని తెలిసికొని (లేదా రావణుడు మరణించు నట్లు అనుగ్రహించి) "తొందరపడుము" అని పలికెను. 31

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఐదవ సర్గ సమాప్తము.

# అథ షడుత్తరశతతమః సర్గః

[రావణుని రథమును చూచి రాముడు మాతలికి తగు విధముగా చెప్పుట, రావణుని పరాజయమును, రాముని విజయమును సూచించు శకునములు కనబడుట.]

మూ. సారథిః స రథం హృష్టం పరసైన్యప్రధర్షణమ్,
గన్ధర్వనగరాకారం సముచ్ఛ్రితపాతాకినమ్, 1
యుక్తం పరమసంపన్నైర్వాజిభిర్హేమమాలిభిః,
యుద్ధోపకరణైః పూర్ణం పతాకాధ్వజమాలినమ్, 2
గ్రసన్తమివ చాకాశం నాదయన్తం వసుంధరామ్,
ప్రణాశం పరసైన్యానాం స్వసైన్యస్య ప్రహర్షణమ్, 3
రావణస్య రథం క్షిప్రం చోదయామాస సారథిః.

ప్ర. అ. సః సారథిః=ఆ సారథి, హృష్టః=సంతోషించినవాడై, పరసైన్య ప్రధర్షణమ్=శత్రుసైన్యమును ఎదిరించేది, గన్ధర్వనగరాకారమ్=మాయాకల్పిత మైన (గంధర్వ) నగరమువంటి ఆకారము గలది, సముచ్ఛ్రితపతాకినమ్=ఎత్తబడిన పతాకలు గలది, పరమసంపన్నైః=ఉత్తమగుణములతో కూడిన, హేమమాలిభిః=బంగారు మాలలు గల, వాజిభిః=గుఱ్ఱములచేత, యుక్తమ్=కట్టబడినది, యుద్ధోపకరణైః=యుద్ధసాధనములతో, పూర్ణమ్=నిండినది, పతాకాధ్వజమాలినమ్=పతాకలయొక్క ధ్వజములయొక్క మాలలు కలది, ఆకాశమ్=ఆకాశమును, గ్రసన్తమివ=మ్రింగుచున్నదివలె ఉన్నది, వసుంధరామ్=భూమిని, నాదయన్తమ్=ధ్వనింపచేయుచున్నది, పరసైన్యానామ్=శత్రుసైన్యములకు, ప్రణాశమ్=నాశకరము, స్వసైన్యస్య=తన సైన్యమునకు, ప్రహర్షణమ్=ఆనందింపచేయునది అయిన, రావణస్య రథమ్=రావణుని రథమును, క్షిప్రమ్=శీఘ్రముగా, చోదయామాస=తోలెను.

తా. ఆ సారథి సంతోషించి ఎగురవేయబడిన పతాకలతో గంధర్వనగరము వలె ఉన్న, శత్రుసైన్యమును ఎదిరించు ఆ రావణుని రథమును తోలుకొనివచ్చెను. దానికి వేగము మొదలైన అన్ని మంచి గుణములు గల, బంగారు మాలలు అలంకరించిన గుఱ్ఱములు కట్టబడెను. యుద్ధమునకు కావలసిన ఉపకరణములన్నీ దానిపై అమర్చబడెను. భూమిని ధ్వనింపచేయుచుండెను. అది శత్రుసైన్యములను నశింపచేసి స్వసైన్యములకు ఆనందము కలిగించెను. 1 - 3

మూ. తమాపతన్తం సహసా స్వనవన్తం మహాధ్వజమ్, 4
రథం రాక్షసరాజస్య నరరాజో దదర్శ హ,
కృష్ణవాజిసమాయుక్తం యుక్తం రౌద్రేణ వర్చసా, 5
దీప్యమానమివాకాశే విమానం సూర్యవర్చసం,
తడిత్పతాకాగహనం దర్శితేన్ద్రాయుధప్రభమ్. 6

ప్ర. అ. స్వనవన్తమ్=ధ్వని గలది, మహాధ్వజమ్=గొప్ప ధ్వజము గలది, కృష్ణవాజిసమాయుక్తమ్=నల్లని గుఱ్ఱములతో కూడినది, రౌద్రేణ=భయంకరమైన, వర్చసా=తేజస్సుతో, యుక్తమ్=కూడినది, ఆకాశే=ఆకాశమునందు, దీప్యమానమ్=ప్రకాశించుచున్న, విమానమివ=విమానము వలె ఉన్నది, సూర్య వర్చసమ్=సూర్యుని వంటి కాంతి గలది, తడిత్పతాకాగహనమ్=మెరుపులవంటి పతాకలతో నిండినది, దర్శితేన్ద్రాయుధప్రభమ్=చూపబడిన ఇంద్రధనస్సువంటి కాంతి గలది అయిన, సహసా=శీఘ్రముగా, ఆపతన్తమ్=వచ్చుచున్న, తమ్=ఆ, రాక్షసరాజస్య=రావణునియొక్క, రథమ్=రథమును, నరరాజః=రాముడు, దదర్శ హ=చూచెను.

తా. గొప్ప ధ్వని చేయుచు శీఘ్రముగా వచ్చుచున్న ఆ రావణుని రథమును రాముడు చూచెను. దానిపై పెద్ద ధ్వజము ఎగురుచుంచెను. దానికి నల్లని గుఱ్ఱములు కట్టబడి ఉండెను. దాని కాంతి భయంకరముగా ఉండెను. సూర్యునివంటి కాంతితో అది ఆకాశమునందు ప్రకాశించుచున్న విమానము వలె ఉండెను. మెరుపుల వంటి పతాకలతో నిండి ఇంద్రధనస్సు వంటి కాంతితో కనబడుచుండెను. 4-6

మూ. శరధారా విముఞ్చన్తం ధారాసారమివామ్బుదమ్,
తం దృష్ట్వా మేఘపంకాశమాపతన్తం రథం రిపోః, 7
గిరేర్వజ్రాభిమృష్టస్య దీర్యతః సదృశస్వనమ్,
విస్ఫారయన్వే వేగేవ బాలచన్ద్రానతం ధనుః, 8
ఉవాచ పారథిం రామః సహస్రాక్షస్య మాతలిమ్.

ప్ర. అ. శరధారాః=బాణధారలను, విముఞ్చన్తమ్=విడచుచున్నది, ధారా సారమ్=ధారావర్షము కురియుచున్న, అమ్బుదమివ=మేఘము వలె ఉన్నది, మేఘపంకాశమ్=మేఘముతో సమానము, వజ్రాభిమృష్టస్య=వజ్రముచేత కొట్టబడిన, దీర్యతః=బ్రద్దలగుచున్న, గిరేః=పర్వతమునకు, సదృశస్వనమ్=సమానమైన ధ్వని గలది అయిన, ఆపతన్తమ్=వచ్చుచున్న, తమ్=ఆ, రిపోః రథమ్=శత్రువుయొక్క రథమును, దృష్ట్వా=చూచి, రామః=రాముడు, బాలచన్ద్రానతమ్ =బాలచంద్రుడు వలె వంచబడిన, ధనుః=ధనస్సును, వేగేవ= వేగముచేత, విస్ఫారయన్=చరచుచు,

పహస్రాక్షస్య=దేవేంద్రునియొక్క, సారథిమ్=సారథియైన, మాతలిమ్=మాతలిని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. బాణధారలు విడచుచున్న ఆ రథము జలధారలు విడచుచున్న మేఘము వలె ఉండెను. దాని ధ్వని వజ్రముచేత కొట్టగా బ్రద్దలగుచున్న పర్వతము ధ్వని వలె ఉండెను. అట్టి మేఘము వలె ఉన్న శత్రురథము వచ్చుచుండగా చూచి, రాముడు ధనస్సును బాలచంద్రాకారములో వంకరగా వంగునట్లు చరచుచు ఇంద్రుని సారథియైన మాతలితో ఇట్లనెను. 7, 8

మూ. మాతలే పశ్య సంరబ్ధమాపతన్తం రథం రిపోః, 9
యథాపసవ్యం పతతా వేగేన మహతా పునః,
సమరే హన్తుమాత్మానం తథానేన కృతా మతిః. 10

ప్ర. అ. మాతలే=మాతలీ! సంరబ్ధమ్=తొందరగా, ఆపతన్తమ్=వచ్చుచున్న, రిపోఃశత్రువుయొక్క, రథమ్=రథమును, పశ్య=చూడుము. అపసవ్యమ్=ప్రదక్షిణముగా, మహతా=గొప్ప, వేగేన=వేగముతో, పునఃమరల, పతతా=వచ్చుచున్న, అనేన=వీనిచేత, సమరే=యుద్ధమునందు, ఆత్మానమ్=తనను, హన్తుమ్=చంపుటకు, యథా=ఎట్లో, తథా=అట్లు, మతిఃబుద్ధి, కృతా=చేయబడినది.

తా. మాతలీ! తొందరగా వచ్చుచున్న ఈ శత్రురథమును చూడుము. ఇతడు మరల మహావేగముతో ప్రదక్షిణముగా వచ్చుచున్నాడు. దీనిని పట్టి తాను చచ్చుటకే వచ్చుచున్నా డని తోచుచున్నది! 9, 10

మూ. తదప్రమాదమాతిష్ఠ ప్రత్యుద్గచ్ఛ రథం రిపోః,
విధ్వంసయితుమిచ్ఛామి వాయుర్మేఘమివోత్థితమ్. 11

ప్ర. అ. తత్= ఆ కారణమువలన, అప్రమాదమ్=పొరబాటు లేకుండుటను, ఆతిష్ఠ=అవలంబించుము. రిపోఃశత్రువుయొక్క, రథమ్=రథమును, ప్రత్యుద్గచ్ఛ=ఎదురుగా వెళ్లుము. వాయుఃవాయువు, ఉత్థితమ్=పైకి లేచిన, మేఘమివ=మేఘమును వలె, విధ్వంసయితుమ్=నశింపచేయుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. అందుచేత పొరపాటు చెందక ఈ శత్రువు రథమునకు ఎదురుగా వెళ్లుము. పైకి లేచిన మేఘమును ధ్వంసము చేసినట్లు వీనిని నశింపచేయ గోరుచున్నాను. 11

మూ. అవిక్లబమసంభ్రాన్తమవ్యగ్రహృదయేక్షణమ్,
రశ్మిసంచారనియతం ప్రచోదయ రథం ద్రుతమ్. 12

ప్ర. అ. అవిక్లబమ్=భయము లేకుండగను, అసంభ్రాన్తమ్=తొందర పడకుండగను, అవ్యగ్రహృదయేక్షణమ్=దిగులు చెందని హృదయము, చూపు కలుగునట్లుగాను, రశ్మిసంచారనియతమ్=కళ్ళెము పట్టుటచే నిగ్రహింపబడిన, రథమ్=రథమును, ద్రుతమ్=శీఘ్రముగా, ప్రచోదయ=తోలుము.

తా. గుఱ్ఱముల కళ్ళెములను బాగుగా పట్టి రథమును అదుపులో ఉంచుకొని శీఘ్రముగా తీసికొని వెళ్లుము. భయపడక, తొందరపడక హృదయమునందు, చూపులలోను తొందరబాటు లేక నడుపుము. 12

మూ. కామం న త్వం సమాధేయః పురందరరథోచితః,
యుయుత్సురహమేకాగ్రః స్మారయే త్వాం న శిక్షయే. 13

ప్ర. అ. పురందరరథోచితః=దేవేంద్రుని రథమునకు అలవడిన, త్వమ్=నీవు, కామమ్=వాస్తవముగా, న సమాధేయః=బోధించదగినవాడవు కావు. అహమ్=నేను, ఏకాగ్రః=ఏకాగ్రచిత్తుడనై, యుయుత్సుః=యుద్ధము చేయదలచుచు, త్వామ్=నిన్ను, స్మారయే=గుర్తుచేయుచున్నాను, న శిక్షయే=శిక్షించుటలేదు. (బోధించుటలేదు).

తా. దేవేంద్రుని రథానికి అలవాటు పడిన నీకు వాస్తవములో చెప్పవలసిన పని లేదు. నేను ఏకాగ్రచిత్తముతో యుద్ధము చేయదలచుచున్నాను. అందుచేత నీకు జ్ఞాపకముచేయుచున్నాను కాని బోధించుటలేదు. 13

మూ. పరితుష్టః స రామస్య తేన వాక్యేన మాతలిః,
ప్రచోదయామాస రథం సురసారథిరుత్తమః. 14

ప్ర. అ. ఉత్తమః=ఉత్తముడైన, సురసారథిః=దేవతాసారథియైన, సః=ఆ, మాతలిః=మాతలి, రామస్య=రామునియొక్క, తేన వాక్యేన=ఆ వాక్యముచేత, పరితుష్టః=సంతోషించినవాడై, రథమ్=రథమును, ప్రచోదయామాస=తోలెను.

తా. ఉత్తముడైన దేవతాసారథియైన మాతలి రాముని ఆ మాటలకు సంతోషించి రథమును నడిపెను. 14

మూ. అపసవ్యం తతః కుర్వన్ రావణస్య మహారథమ్,
చక్రసంభూతరజసా రావణం వ్యవధూనయన్. 15

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రావణస్య=రావణునియొక్క, రథమ్=రథమును, అపసవ్యమ్=ప్రదక్షిణముగా ఉండునట్లు, కుర్వన్=చేయుచు, చక్రసంభూతరజసా=చక్రముల నుండి బయలుదేరిన పరాగముచేత, రావణమ్=రావణుని, వ్యవధూనయన్=దుమ్ముతో కప్పుచు, (రథమును నడిపెను).

తా. పిమ్మట అతడు రావణుని రథము ప్రదక్షిణముగా ఉండునట్లు

చేయుచు, చక్రములవలన రేగిన పరాగముచేత రావణుని కప్పుచు రథమును నడిపెను. 15

మూ. తతః క్రుద్ధో దశగ్రీవస్తామ్రవిస్ఫారితేక్షణః,
రథప్రతిముఖం రామం సాయకైరవధూనయత్. 16

ప్ర. అ. తతః=అటుపిమ్మట, క్రుద్ధః=కోపించిన, దశగ్రీవః=రావణుడు, తామ్రవిస్ఫారితేక్షణః=ఎఱ్ఱని, పెద్దవిగా చేయబడిన నేత్రములు కలవాడై, రథప్రతిముఖమ్=రథమునకు ఎదురుగా నున్న, రామమ్=రాముణ్ణి, సాయకైఃబాణములచేత, అవధూనయత్=కంపింపచేసెను.

తా. పిమ్మట కోపించిన రావణుడు ఎఱ్ఱని కళ్ళు పెద్దవి చేసి రథమునకు ఎదురుగా ఉన్న రాముణ్ణి బాణాలచేత కంపింపచేసెను. 16

మూ. ధర్షణామర్షితో రామో ధైర్యం రోషేణ లమ్భయన్,
జగ్రాహ సుమహావేగమైన్ద్రం యుధి శరాసనమ్. 17

ప్ర. అ. ధర్షణామర్షితఃఎదిరించుటచేత కోపింపచేయబడిన, రామఃరాముడు, ధైర్యమ్=ధైర్యమును, రోషేణ=రోషముతో, లమ్భయన్=పొందుచు, యుధి=యుద్ధమునందు, సుమహావేగమ్=చాల గొప్ప వేగము గల, ఐన్ద్రమ్=ఇంద్రదేవతాకమైన, శరాసనమ్=ధనస్సును, జగ్రాహ=గ్రహించెను.

తా. రావణుడు అట్లు ఎదిరించుటచేత కోపింపచేయబడిన రాముడు రోషముతో ధైర్యమును, అనగా యుద్ధమునకు సంబంధించిన తీవ్రత్వమును పొందుచు, యుద్ధమునందు మహావేగము గల ఇంద్రుని ధనస్సును గ్రహించెను.

మూ. శరాంశ్చ సుమహావేగాన్ సూర్యరశ్మిసమప్రభాన్,
తదుపోఢం మహద్యుద్ధమన్యోన్యవధకాఙ్క్షిణోః, 18
పరస్పరాభిముఖయోర్దృప్తయోరివ సింహయోః.

ప్ర. అ. సుమహావేగాన్=చాల గొప్ప వేగము గల, సూర్యరశ్మిసమప్రభాన్=సూర్యకిరణములతో సమానమైన కాంతి గల, శరాన్ చ=బాణములను కూడ గ్రహించెను. అన్యోన్యవధకాఙ్క్షిణోఃపరస్పరముయొక్క వధను కోరుచున్న వారిద్దరికీ, తత్=ఆ, మహత్=గొప్పదైన, యుద్ధమ్=యుద్ధము, పరస్పరాభిముఖయోఃపరస్పరము అభిముఖములైన, దృప్తయోఃగర్వించిన, సింహయోరివ=సింహములకు వలె, ఉపోఢమ్=అధికమైనది.

తా. సూర్యకిరణముల వంటి కాంతి గల బాణములను కూడ గ్రహించెను. పరస్పరసంహారమును కోరుచున్న వారిద్దరికీ మధ్య పరస్పరము ఎదురెదురుగా

ఉన్న గర్వించిన సింహముల మధ్య వలె గొప్ప యుద్ధము పెరిగెను. 18

మూ. తతో దేవాః సగన్ధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః, 19
సమీయుర్ద్వైరథం ద్రష్టుం రావణక్షయకాఙ్క్షిణః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సగన్ధర్వాః=గంధర్వులతో కూడిన, దేవాః=దేవతలు, సిద్ధాశ్చ=సిద్ధులు, పరమర్షయః=మహర్షులు, రావణక్షయకాఙ్క్షిణః=రావణుని వినాశమును కోరుచున్నవారై, ద్వైరథమ్=ఇద్దరు రథికుల యుద్ధమును, ద్రష్టుమ్=చూచుటకు, సమీయుః=వచ్చిరి.

తా. పిమ్మట దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు రావణుని వినాశమును కోరుచు ఆ ఇద్దరు రథికుల యుద్ధమును చూచుటకై వచ్చిరి.19

మూ. సముత్పేతురథోత్పాతా దారుణా రోమహర్షణాః, 20
రావణస్య వినాశాయ రాఘవస్యోదయాయ చ.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రావణస్య=రావణునియొక్క, వినాశాయ=వినాశముకొరకు, రాఘవస్య=రామునియొక్క, ఉదయాయ చ=అభివృద్ధికొరకు, దారుణాః=దారుణములైన, రోమహర్షణాః=రోమాంచమును పుట్టించు, ఉత్పాతాః=శకునములు, సముత్పేతుః=బయలుదేరినవి.

తా. పిమ్మట రావణుని వినాశమును, రాముని విజయమును సూచించుచు దారుణములు, రోమాంచము కలిగించునవి అయిన ఉత్పాతములు బయలుదేరినవి. 20

మూ. ववర्ष రుధిరం దేవో రావణస్య రథోపరి, 21
వాతా మణ్డలినస్తీవ్రా హ్యాపసవ్యం ప్రచక్రముః.

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, రథోపరి=రథముమీద, దేవః=పర్జన్యదేవుడు, రుధిరమ్=రక్తమును, ववర్ష=వర్షించెను. మణ్డలినః=మండలములుగా తిరుగు, తీవ్రాః=తీవ్రములైన, వాతాః=వాయువులు, అపసవ్యమ్=ప్రదక్షిణముగా, ప్రచక్రముః=వీచినవి.

తా. పర్జన్యదేవుడు రావణుని రథము మీది రక్తము కురిపించెను. తీవ్రమైన గాలులు మండలాకారముగా తిరుగుచు ప్రదక్షిణముగా వీచినవి. 21

మూ. మహాద్ గృధ్రకులం చాస్య భ్రమమాణం నభస్తలే, 22
యేన యేన రథో యాతి తేన తేన ప్రధావతి.

ప్ర. అ. నభస్తలే=ఆకాశమునందు, భ్రమమాణమ్=తిరుగుచున్న, మహత్=

గొప్పదైన, గృధ్రకులమ్=గ్రద్దల సముదాయము, అస్య=రావణునియొక్క, రథః=రథము, యేన యేన=ఏ యే మార్గముచేత, యాతి=వెళ్లుచున్నదో, తేన తేన=ఆ యా మార్గముచేత, ప్రధావతి=పరుగెత్తుచున్నది.

తా. ఒక పెద్ద గద్దల గుంపు ఆకాశముమీద తిరుగుచు ఈ రావణుని రథము ఏ యే వైపులకు తిరుగుచుండెనో ఆ వైపులకే ఎగురుచుండెను. 22

మూ. సంధ్యయా చావృతా లఙ్కా జపాపుష్పనికాశయా, 23
దృశ్యతే సంప్రదీప్తేవ దివసేఽపి వసుంధరా.

ప్ర. అ. లఙ్కా=లంక, జపాపుష్పనికాశయా=జపాపుష్పముతో సమానమైన, సంధ్యయా=సంధ్యచేత, ఆవృతా=ఆవరింపబడినది. వసుంధరా=(లంకాప్రాంతము నందలి) భూమి, దివసేఽపి=పగటియందు కూడ, సంప్రదీప్తేవ=మండుచున్నది వలె, దృశ్యతే=కనబడుచున్నది.

తా. లంకమీద జపాపుష్పము వంటి సంధ్య ఆవరించెను. అందుచే ఆ ప్రాంతమునందలి భూమి, పగలుకూడ మండిపోవుచున్నట్లు ఎట్టిగా కనబడెను.

మూ. సనిర్ఘాతా మహోల్కాశ్చ సంప్రపేతుర్మహాస్వనాః, 24
విషాదయంస్తే రక్షాంసి రావణస్య తదాహితాః.

ప్ర. అ. సనిర్ఘాతాః=ఉరుములతో కూడిన, మహాస్వనాః=గొప్ప ధ్వని గల, మహోల్కాశ్చ=పెద్ద ఉల్కలు, సంప్రపేతుః=పడినవి. రావణస్య=రావణునకు, అహితాః=హితములు కాని, తే=అవి, రక్షాంసి=రాక్షసులను, విషాదయన్=దిగులు చెందునట్లు చేసినవి.

తా. అప్పుడు ఉరుములతో కూడిన పెద్ద ఉల్కలు పెద్ద ధ్వనితో పడినవి. రావణునకు చెడ్డవైన అవి రాక్షసులకు విషాదమును కలిగించినవి. 24

మూ. రావణశ్చ యతస్తత్ర ప్రచచాల వసుంధరా, 25
రక్షసాం చ ప్రహరతాం గృహీతా ఇవ బాహవః.

ప్ర. అ. రావణః=రావణుడు, యతః=ఎటువైపున ఉండెనో, తత్ర=అక్కడ, వసుంధరా=భూమి, ప్రచచాల=చలించెను. ప్రహరతామ్=యుద్ధముచేయుచున్న, రక్షసాం చ=రాక్షసులయొక్క, బాహవః=బాహువులు, గృహీతా ఇవ=పట్టుకొనబడినట్లు అయినవి.

తా. రావణుడు ఉన్న చోట భూమి అదిరెను. యుద్ధము చేయుచున్న రాక్షసుల బాహువులను ఎవరో పట్టుకొన్నట్లు ఆయెను. 25

మూ. తామ్రాః పీతాః సితాశ్వేతాః పతితాః సూర్యరశ్మయః, 26
దృశ్యన్తే రావణస్యాగ్రే పర్వతస్యేవ ధాతవః.

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, అగ్రే=ఎదుట, తామ్రాః=ఎఱ్ఱని, పీతాః=పచ్చని, సితాశ్వేతాః=తెల్లనివి, నల్లనివీ అయిన, సూర్యరశ్మయః=సూర్యకిరణములు, పతితాః=పడినవై, పర్వతస్య=పర్వతముయొక్క, ధాతవః ఇవ=ధాతువులవలె, దృశ్యన్తే=కనబడుచున్నవి.

తా. రావణుని ఎదుట ఎఱ్ఱగాను, పచ్చగాను, తెల్లగాను, నీలవర్ణముతోను, ఉన్న సూర్యకిరణములు ప్రసరించి పర్వతముయొక్క ధాతువుల వలె కనబడుచుండెను. 26

మూ. గృధ్రైరనుగతాశ్చాస్య వమన్త్యో జ్వలనం ముఖైః, 27
ప్రణేదుర్ముఖమీక్షన్త్యః సంరబ్ధమశివం శివాః.

ప్ర.అ. గృధ్రైః=గ్రద్దలచేత, అనుగతాః=అనుసరించబడిన, శివాః=ఆడనక్కలు, ముఖైః=ముఖములచేత, జ్వలనమ్=అగ్నిని, వమన్త్యః=కక్కుచున్నవై, అస్య=రావణునియొక్క, ముఖమ్=ముఖమును, ఈక్షన్త్యః=చూచుచు, సంరబ్ధమ్=తొందరగా, అశివమ్=అమంగళముగా, ప్రణేదుః=ధ్వని చేసినవి.

తా. గ్రద్దలు వెనుకనే రాగా ఆడ నక్కలు రావణుని ముఖముపైపు చూచుచు, నోళ్లనుండి అగ్నిని కక్కుచు, తొందరగా, అమంగళకరముగా అరచినవి.

మూ. ప్రతికూలం వవే వాయూ రణే పాంసూన్ సముత్కిరన్, 28
తస్య రాక్షసరాజస్య కుర్వన్ దృష్టివిలోపనమ్.

ప్ర. అ. వాయుః=వాయువు, తస్య రాక్షసరాజస్య=ఆ రాక్షసరాజుయొక్క, దృష్టివిలోపనమ్=దృష్టిలోపమును, కుర్వన్=చేయుచు, రణే=యుద్ధభూమియందు, పాంసూన్=పరాగములను, సముత్కిరన్=చిమ్ముచు, ప్రతికూలమ్=ప్రతికూలముగా, వవౌ=వీచెను.

తా. వాయువు యుద్ధభూమిలో పరాగము ఎగురగొట్టుచు, ఆ రావణుని కళ్లు కప్పివేయుచు ప్రతికూలముగా వీచెను. 28

మూ. నిపేతురిన్ద్రాశనయః సైన్యే చాస్య సమన్తతః, 29
దుర్విషహ్యాస్వనా ఘోరం వినా జలధరోదయమ్.

ప్ర. అ. జలధరోదయం వినా=మేఘముల ఆవిర్భావము లేకుండగనే, ఘోరమ్=భయంకరముగా, దుర్విషహ్యాస్వనాః=సహింప శక్యము కాని ధ్వనిగల, ఇన్ద్రాశనయః=పిడుగులు, అస్య=ఈతనియొక్క, సైన్యే=సైన్యమునందు,

సమన్తతఃఅంతటా, నిపేతుఃపడినవి.

తా. మేఘములు లేకుండగానే ఆ రావణుని సైన్యమునందు అంతటా ఘోరమైన సహింప శక్యముకాని ధ్వనితో పిడుగులు పడినవి. 29

మూ. దిశశ్చ ప్రదిశః సర్వా బభూవుస్తిమిరావృతాః, 30
పాంసువర్షేణ మహతా దుర్దర్శం చ నభోఽభవత్.

ప్ర. అ. సర్వాఃసమస్తమైన, దిశఃచదిక్కులూ, ప్రదిశశ్చవిదిక్కులూ, తిమిరావృతాఃచీకటిచేత కప్పబడినవి, బభూవుఃఅయినవి. నభఃఆకాశము, మహతాగొప్ప, పాంసువర్షేణపరాగముయొక్క వర్షముచేత, దుర్దర్శమ్చూడ శక్యము కానిది. అభవత్ఆయెను.

తా. సమస్తమైన దిక్కులూ, విదిక్కులూ చీకటిచేత కప్పబడెను. ఆకాశము పెద్ద పరాగముచేత కప్పబడి చూచుటకు కష్టముగా ఉండెను. 30

మూ. కుర్వన్త్యాఃకలహం ఘోరం సారికాస్తద్రథం ప్రతి, 31
నిపేతుఃశతశస్తత్ర దారుణా దారుణారుతాఃం.

ప్ర. అ. దారుణారుతాఃదారుణమైన ధ్వని గల, దారుణాఃదారుణములైన, శతశఃవందలకొలది, సారికాఃగోరింకలు, ఘోరమ్ఘోరముగా, కలహమ్కలహమును, కుర్వన్త్యాఃచేయుచు, తత్రఅక్కడ, తద్రథం ప్రతిరావణుని రథమును గూర్చి, నిపేతుఃపడినవి.

తా. దారుణములైన వందలకొలది గోరెంకలు దారుణముగా అరచుచు, భీకరముగా పోరాడుచు ఆతని రథము వైపు ఎగిరినవి. 31

మూ. జఘనేభ్యఃస్ఫులిఙ్గాంశ్చ నేత్రేభ్యోఽశ్రూణి సంతతమ్, 32
ముముచుస్తస్య తురగాస్తుల్యమగ్నిం చ వారి చ.

ప్ర. అ. తస్యవానియొక్క, తురగాఃగుఱ్ఱములు, జఘనేభ్యఃజఘనము లనుండి, స్ఫులిఙ్గాన్ చఅగ్నికణములను, నేత్రేభ్యఃనేత్రములనుండి, అశ్రూణి చకన్నీళ్లను, అగ్నిం చఅగ్నిని, వారి చ =నీటిని, తుల్యమ్సమానముగా, సంతతమ్అవిచ్ఛిన్నముగా, ముముచుఃవిడచినవి.

తా. ఆతని గుఱ్ఱములు జఘనములనుండి అగ్నికణములను, నేత్రముల నుండి కన్నీళ్లను, ఈ విధముగా అగ్నిని నీటిని కూడ సమముగా నిరంతరమూ విడచినవి. 32

మూ. ఏవంప్రకారా బహవఃసముత్పాతా భయావహాఃం, 33
రావణస్య వినాశాయ దారుణాఃసంప్రజజ్ఞిరే.

ప్ర. అ. ఏవంప్రకారాః=ఈవిధములైన, బహవః=అనేకమైన, భయావహాఃభయమును కలిగించు, దారుణాఃదారుణములైన, సముత్పాతాఃఉత్పాతములు, రావణస్యరావణునియొక్క, వినాశాయనాశముకొరకు, సంప్రజజ్ఞిరేపుట్టినవి.

తా. భయము కలిగించే, దారుణములైన ఈ విధములైన అనేక అపశకునములు రావణుని వినాశమును సూచించుచు కనబడినవి. 33

మూ. రామస్యాపి నిమిత్తాని సౌమ్యాని చ శివాని చ, 34
బభూవుర్జయశంసీని ప్రాదుర్భూతాని సర్వశః.

ప్ర. అ. సర్వశఃఅన్నివైపులా, ప్రాదుర్భూతాని=పుట్టిన, సౌమ్యాని=సౌమ్యములు, శివాని=మంగళప్రదములూ అయిన, రామస్యరాముని యొక్క, జయశంసీని=జయమును సూచించు, నిమిత్తాని=నిమిత్తములు, బభూవుఃపుట్టినవి.

తా. ఇట్లే సౌమ్యములు, మంగళప్రదములు అయిన శకునములు రాముని జయమును సూచించుచు అన్ని వైపులా కనబడినవి. 34

మూ. నిమిత్తాని చ సౌమ్యాని రాఘవః స్వజయాయ వై, 35
దృష్ట్వా పరమసంహృష్టో హతం మేనే చ రావణమ్.

ప్ర.అ. రాఘవఃరాముడు, స్వజయాయతన జయముకొరకు, సౌమ్యాని=సౌమ్యములైన, నిమిత్తాని=నిమిత్తములను, దృష్ట్వా=చూచి, పరమసంహృష్టఃమిక్కిలి సంతోషించిన వాడై, రావణమ్=రావణున్ణి, హతమ్=చంపబడినవానినిగా, మేనే=తలచెను.

తా. రాముడు తన జయమును సూచించు సౌమ్యములైన శకునములను చూచి, చాల సంతోషించి రావణుడు చచ్చినట్లే అని తలచెను. 35

మూ. తతో నిరీక్ష్యాత్మగతాని రాఘవో
రణే నిమిత్తాని నిమిత్తకోవిదః,
జగామ హర్షం చ పరాం చ నిర్వృతిం
చకార యుద్ధే హ్యధికం చ విక్రమమ్. 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే షడుత్తరశతతమః సర్గః.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, నిమిత్తకోవిదఃశకునములలో పండితుడైన, రాఘవఃరాముడు, రణేయుద్ధమునందు, ఆత్మగతాని=తనలో ఉన్న, నిమిత్తాని=నిమిత్తములను (శకునములను), నిరీక్ష్యచూచి, హర్షం చ=సంతో

షమును, పరామ్=అధికమైన, నిర్వృతిం చ=సుఖమును, జగామ=పొందెను. యుద్ధే=యుద్ధమునందు, అధికమ్=అధికమైన, విక్రమం చ=పరాక్రమమును కూడ, చకార=చేసెను.

తా. అప్పుడు శకునముల విషయములో మంచి జ్ఞానము గల రాముడు యుద్ధరంగమునందు తనలో కనబడిన శకునములకు సంతోషించెను. సుఖము పొందెను. యుద్ధమునందు అధికపరాక్రమమును చూపెను. 36

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో నూటఆరవ సర్గ సమాప్తము.

# అథ సప్తోత్తర శతతమః సర్గః

*[రామరావణులు భయంకరముగ పోరాడుట.]*

మూ. తతః ప్రవృత్తం సుక్రూరం రామరావణయోస్తదా,
సుమహద్ద్వైరథం యుద్ధం సర్వలోకభయావహమ్. 1

ప్ర. అ. తతః=అటు పిమ్మట, తదా=అప్పుడు, రామరావణయోః=రామరావణులకు, సుక్రూరమ్=చాలక్రూరము, సుమహత్=చాల గొప్పది, సర్వలోకభయావహమ్=సమస్తలోకములకు భయమును కలిగించేది అయిన, ద్వైరథమ్=రెండు రథములకు సంబంధించిన, యుద్ధమ్=యుద్ధము, ప్రవృత్తమ్=ప్రవర్తించినది.

తా. పిమ్మట ఆ సమయమునందు రామరావణుల మధ్య సకలలోకములకు భయమును కలిగించు రెండురథములకు సంబంధించిన (ఇద్దరు రథికుల) చాల క్రూరమైన గొప్ప యుద్ధము జరిగెను.

మూ. తతో రాక్షససైన్యం చ హరీణాం చ మహద్బలమ్,
ప్రగృహీతప్రహరణం నిశ్చేష్టం సమవర్తత. 2

ప్ర. అ. తతః=అటు పిమ్మట, రాక్షససైన్యం చ=రాక్షస సైన్యము, హరీణామ్=వానరులయొక్క, మహత్=గొప్ప, బలం చ=సైన్యమూ, ప్రగృహీతప్రహరణమ్=గ్రహించబడిన ఆయుధములు కలదై, నిశ్చేష్టమ్=నిశ్చేష్టమై, సమవర్తత=ఉండెను.

తా. అప్పుడు రాక్షససైన్యము, వానరసైన్యమూ కూడ ఆయుధములు ధరించి ఆశ్చర్యముతో నిశ్చేష్టమై నిలచి ఉండెను. 2

మూ. సంప్రయుద్ధే తు తౌ దృష్ట్వా బలవన్నరరాక్షసౌ,
వ్యాక్షిప్తహృదయాః సర్వే పరం విస్మయమాగతాః. 3

ప్ర. అ. సంప్రయుద్ధౌ=ప్రవర్తించిన యుద్ధము గల, తౌ=ఆ, బలవన్నరరాక్షసౌ=బలవంతులైన నరరాక్షసులను, దృష్ట్వా=చూచి, సర్వే=అందరూ, వ్యాక్షిప్తహృదయైః=ఆకర్షింపబడిన హృదయములు కలవారై, పరమ్=మిక్కిలి, విస్మయమ్=ఆశ్చర్యమును, ఆగతాః=పొందిరి.

తా. బలశాలులైన ఆ నరరాక్షసు లిద్దరూ యుద్ధమునకు దిగుట చూచి

అక్కడ నున్న రాక్షసవానరు లందరూ ఆ యుద్ధము చూచుటకు ఆకర్షింపబడిన హృదయము గలవారై మిక్కిలి ఆశ్చర్యము చెందిరి.

మూ. నానాప్రహరణైర్వ్యగ్రైర్భుజైర్విస్మితబుద్ధయః,
తస్థుః ప్రేక్ష్య చ సర్వే తే నాభిజగ్ముః పరస్పరమ్. 4

ప్ర. అ. తే=వాళ్లు, సర్వే=అందరూ, నానాప్రహరణైః=అనేకవిధములైన ఆయుధములతో, వ్యగ్రైః=వ్యగ్రములై (పట్టుకొని) ఉన్న, **భుజైః=భుజములతో** కూడినవారై, విస్మితబుద్ధయః=ఆశ్చర్యపడుచున్న బుద్ధులు గలవారై, ప్రేక్ష్య=చూచి, తస్థుః=నిలచిరి. పరస్పరమ్=పరస్పరమును గూర్చి, నాభిజగ్ముః=వెళ్లలేదు.

తా. ఆ సైనికు లందరు హస్తములలో అనేకవిధములైన ఆయుధములు ధరించి, చూచుచు నిలబడి పోయిరి. ఒకరి మీదికి ఒకరు యుద్ధానికి వెళ్లలేదు.4

మూ. రక్షసాం రావణం చాపి వానరాణాం చ రాఘవమ్,
పశ్యతాం విస్మితాక్షాణాం సైన్యం చిత్రమివాబభౌ. 5

ప్ర. అ. రావణమ్=రావణుణ్ణి, పశ్యతామ్=చూచుచున్న, విస్మితాక్షాణామ్=**ఆశ్చర్యము**చెందిన నేత్రములు గల, రక్షసామ్=రాక్షసులయొక్క, రాఘవమ్=రాముణ్ణి చూచుచున్న, వానరాణాం చ=వానరులయొక్క, సైన్యమ్=సైన్యము, చిత్రమివ=చిత్తరువు వలె, ఆబభౌ=ప్రకాశించెను.

తా. రావణుణ్ణి చూచుచున్న రాక్షససైన్యము, రాముణ్ణి చూచుచున్న వానరసైన్యము ఆశ్చర్యముచెందిన కళ్లతో చిత్తరువులో ఉన్నట్లు ఉండిపోయెను.5

మూ. తే తు తత్ర నిమిత్తాని దృష్ట్వా రాఘవరావణౌ,
కృతబుద్ధీ స్థిరామర్షౌ యుయుధాతే హ్యభీతవత్. 6

ప్ర. అ. తౌ=ఆ, రాఘవ రావణౌ=రామరావణులు, తత్ర=అక్కడ, నిమిత్తాని=శకునములను, దృష్ట్వా=చూచి, కృతబుద్ధీ=చేయబడిన బుద్ధి (నిర్ణయము) కలవారై, **స్థిరామర్షౌ=స్థిరమైన** కోపము గలవారై, అభీతవత్=భయపడనివారై, యుయుధాతే=యుద్ధముచేసిరి.

తా. ఆ రామరావణులు అక్కడ కనబడిన శకునములను చూచి, మనస్సులలో స్థిరమైన కోపముతో, భయపడకుండ యుద్ధము చేసిరి. 6

మూ. **జేతవ్యమితి కాకుత్స్థో మర్తవ్యమితి రావణః,**
ధృతౌ స్వవీర్యసర్వస్వం యుద్ధేఽదర్శయతాం తదా. 7

ప్ర. అ. జేతవ్యమ్=జయించవలెను, ఇతి=అని, **కాకుత్స్థః=రాముడు,** మర్తవ్యమ్=మరణించవలెను, ఇతి=అని, రావణః=రావణుడు, ధృతౌ=నిశ్చయిం

చుకొన్నవాడై, తదా=అప్పుడు, యుద్ధే=యుద్ధమునందు, స్వవీర్యసర్వస్వమ్=తమ పరాక్రమముయొక్క సమస్తధనమును, అదర్శయత్తామ్=చూపిరి.

తా. ఆ సమయమున నాకు జయము లభించి తీరు నని రాముడు, నేనెట్లైన మరణించవలసినదే అని రావణుడు నిశ్చయించుకొని యుద్ధములో తమ బలము నంతా చూపిరి. 7

మూ. తతః క్రోధాద్దశగ్రీవః శరాన్ సంధాయ వీర్యవాన్,
ముమోచ ధ్వజముద్దిశ్య రాఘవస్య రథే స్థితమ్. 8

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమముగల, దశగ్రీవః=రావణుడు, క్రోధాత్=కోపమువలన, శరాన్=బాణములను, సంధాయ=సంధించి, రాఘవస్య=రామునియొక్క, ధ్వజే=ధ్వజమునందు, స్థితమ్=ఉన్న, ధ్వజమ్=ధ్వజమును, ఉద్దిశ్య=ఉద్దేశించి, ముమోచ=విడచెను.

తా. పిమ్మట పరాక్రమవంతుడైన రావణుడు కోపముతో బాణములు సంధించి రాముని రథముమీద నున్న ధ్వజముమీద ప్రయోగించెను. 8

మూ. తే శరాస్తమనాసాద్య పురందరరథధ్వజమ్,
రథశక్తిం పరామృశ్య నిపేతుర్ధరణీతలే. 9

ప్ర. అ. తే=ఆ, శరాః=బాణములు, తమ్=ఆ, పురందరరథధ్వజమ్=ఇంద్రుని రథముయొక్క ధ్వజమును, అనాసాద్య=పొందక, రథశక్తిమ్=రథముయొక్క శక్తిని, పరామృశ్య=స్పృశించి, ధరణీతలే=నేలమీద, నిపేతుః=పడినవి.

తా. ఆ బాణములు దేవేంద్రుని ధ్వజమును చేరకుండగానే రథశక్తిని స్పృశించి నేలమీద పడిపోయినవి. (శక్తి అనగా బహుశా ధ్వజము కట్టిన దృఢమైన రథశిఖరమై ఉండును. రథముయొక్క ప్రభావం చేత క్రింద పడిపోయినవి అని వ్యాఖ్యాతలు వ్రాసిరి. ఒక వ్యాఖ్యాత మాత్రం **"రథావయవవిశేషము"** అని అర్థముకూడ కావచ్చును అని వ్రాసినాడు). 9

మూ. తతో రామోఽపి సంక్రుద్ధశ్చాపమాకృష్య వీర్యవాన్,
కృతప్రతికృతం కర్తుం మనసా సంప్రచక్రమే. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రామోఽపి=రాముడు కూడ, సంక్రుద్ధః=కోపించినవాడై, చాపమ్=ధనస్సును, ఆకృష్య=లాగి, కృతప్రతికృతమ్=(ఆతడు) చేసినదానికి ప్రతిక్రియను, కర్తుమ్=చేయుటకు, మనసా=మనస్సుచేత, సంప్రచక్రమే=ప్రారంభించెను.

తా. పిమ్మట పరాక్రమవంతుడైన రాముడు కూడ కోపించి, ధనస్సు

లాగి, ఆతడు చేసినదానికి ప్రతిక్రియ చేయవలె నని మనసా సంకల్పించెను.10

మూ. రావణధ్వజముద్దిశ్య **ముమోచ నిశితం శరమ్,**
మహాసర్పమివాసహ్యం జ్వలన్తం స్వేన తేజసా. 11

ప్ర. అ. రావణధ్వజమ్=రావణునిధ్వజమును, ఉద్దిశ్య=ఉద్దేశించి, మహాసర్ప మివ=మహాసర్పము వలె, **అసహ్యమ్=సహింప శక్యముకాని,** స్వేన=తనసంబంధమైన, తేజసా=తేజస్సుతో, జ్వలన్తమ్ ఇవ=మండుచున్నదా అన్నట్లున్న, నిశితమ్=వాడియైన, శరమ్=బాణమును, ముమోచ=విడచెను.

తా. రాముడు మహాసర్పము వలె సహింప శక్యము గాని, తన తేజస్సుతో ప్రజ్వలించుచున్నదా అన్నట్లున్న వాడియైన బాణమును రావణుని ధ్వజముపై విడచెను. 11

మూ. రామశ్చిక్షేప తేజస్వీ కేతుముద్దిశ్య సాయకమ్,
జగామ స మహీం ఛిత్త్వా దశగ్రీవధ్వజం శరః. 12

ప్ర. అ. **తేజస్వీ=తేజఃశాలియైన,** రామః=రాముడు, కేతుమ్=ధ్వజమును, ఉద్దిశ్య=ఉద్దేశించి, సాయకమ్= బాణమును, చిక్షేప=విడచెను. సః శరః=ఆ బాణము, దశగ్రీవధ్వజమ్=రావణుని ధ్వజమును, ఛిత్త్వా=ఛేదించి, మహీమ్=భూమిని గూర్చి, జగామ=వెళ్లెను.

తా. రాముడు ఆ ధ్వజమును గురిచూచి బాణమును విడువగా ఆ బాణము రావణుని ధ్వజమును ఛేదించి నేలమీద పడెను. 12

మూ. స నికృత్తో ఽపతద్భూమౌ రావణస్యన్దనధ్వజః,
ధ్వజస్యోన్మథనం దృష్ట్వా రావణః స మహాబలః. 13
**సంప్రదీప్తో ఽభవత్క్రోధాదమర్షాత్ప్రహసన్నివ,**
స రోషవశమాపన్నః శరవర్షం ववర్ష హ. 14

ప్ర. అ. సః=ఆ, **రావణస్యన్దనధ్వజః=రావణుని** రథముపై నున్న ధ్వజము, నికృత్తః=ఛేదింపబడినదై, భూమౌ=నేలమీద, అపతత్=పడెను. మహాబలః=గొప్ప బలము గల, సః రావణః=ఆ రావణుడు, ధ్వజస్య=ధ్వజమునియొక్క, **ఉన్మథనమ్=ఖండ**నమును, దృష్ట్వా=చూచి, అమర్షాత్=అసూయవలన, ప్రహసన్నివ=నవ్వుచున్నవాడు వలె, క్రోధాత్=కోపమువలన, సంప్రదీప్తః=మండిపోవుచున్నవాడుగా, అభవత్=ఆయెను. సః=ఆతడు, **రోషవశమ్=కోపవశమును,** ఆపన్నః=పొందినవాడై, శరవర్షమ్=బాణవర్షమును, ववర्ष హ=వర్షించెను.

తా. రావణుని రథముపై నున్న ఆ ధ్వజము ఛేదింపబడి క్రింద

పడెను. మహాబలశాలియైన ఆ రావణుడు ధ్వజము ఛేదింపబడుట చూచి, అమర్షముతో నవ్వుచున్నాడా అన్నట్లు కనబడెను. కోపముతో మండిపడుచు ఆ రోషావేశముతో బాణవర్షమును కురిపించెను. 13, 14

మూ. రామస్య తురగాన్ దీప్తైః **శరైర్వివ్యాధ రావణః,**
తే దివ్యా హరయస్తత్ర నాస్ఖలన్నాపి బభ్రముః, 15
బభూవుః **స్వస్థహృదయాః** పద్మనాలైరివాహతాః.

ప్ర. అ. **రావణః=రావణుడు,** దీప్తైః=ప్రజ్వలించుచున్న, శరైః=బాణములచేత, రామస్య=రామునియొక్క, తురగాన్=గుఱ్ఱములను, విద్యాధ=కొట్టెను. దివ్యాః=దివ్యములైన, తే తురగాః=ఆ గుఱ్ఱములు, తత్ర= అక్కడ, నాస్ఖలన్=తొట్రుపాటుపడలేదు, న బభ్రముః=భ్రాంతి చెందలేదు, **పద్మనాలైః=తామరతూళ్ల** చేత, ఆహతాః ఇవ=కొట్టబడినవి వలె, స్వస్థహృదయాః=స్వస్థమైన హృదయములు గలవై, బభూవుః=ఉండెను.

తా. రావణుడు ప్రజ్వలించుచున్న బాణాలతో రాముని గుఱ్ఱములను కొట్టెను. దేవలోకమునకు సంబంధించిన ఆ గుఱ్ఱములు అక్కడ తొట్రుపాటుపడలేదు, భయము కూడ చెందలేదు. తామరతూడులతో కొట్టినట్లు నిర్భయములై ఉండెను. 15

మూ. **తేషామసంభ్రమం దృష్ట్వా వాజినాం రావణస్తదా,** 16
భూయ ఏవ సుసంక్రుద్ధః శరవర్షం ముమోచ హ.

ప్ర. అ. తదా=అప్పుడు, రావణః=రావణుడు, తేషామ్=ఆ, వాజినామ్=గుఱ్ఱములయొక్క, అసంభ్రమమ్=భయము లేకపోవుటను, దృష్ట్వా=చూచి, భూయః ఏవ=మరల, సుసంక్రుద్ధః=మిక్కిలి కోపించినవాడై, శరవర్షమ్=బాణవర్షమును, ముమోచ హ=విడచెను.

తా. ఆ గుఱ్ఱములు ఏ మాత్రము బెదరకపోవుట చూచిన రావణునకు కోపము అధికమయ్యెను. అతడు మరల బాణవర్షము కురిపించెను. 16

మూ. గదాశ్చ పరిఘాంశ్చైవ చక్రాణి **ముసలాని చ,** 17
గిరిశృఙ్గాణి వృక్షాంశ్చ తథా శూలపరశ్వధాన్.

ప్ర. అ. గదాశ్చ=గదలను, పరిఘాంశ్చ=పరిఘులను, చక్రాణి=చక్రములను, ముసలాని చ=ముసలములను, గిరిశృఙ్గాణి=పర్వతశిఖరములను, **వృక్షాన్** చ=వృక్షములను, తథా=మరియు, శూలపరశ్వధాన్=శూలములను, గండ్రగొడ్డళ్ళను ప్రయోగించెను.

తా. గదలను, పరిఘులను, చక్రములను, ముసలములను, పర్వతశిఖర

ములను, వృక్షములను, శూలములను, గండ్రగొడ్డళ్లను వర్షించెను.

మూ. మాయావిహితమేతత్తు శస్త్రవర్షమపాతయత్, 18
సహస్రశస్తదా బాణానశ్రాన్తహృదయోద్యమః.

ప్ర. అ. తదా=అప్పుడు, అశ్రాన్తహృదయోద్యమః=అలసట చెందని హృదయము, ఉద్యమము కలవాడై, ఏతత్=ఈ, మాయావిహితమ్=మాయచేత సృష్టించబడిన, శస్త్రవర్షమ్=ఆయుధవర్షమును, సహస్రశః=వేలకొలది, బాణాన్=బాణములను, అపాతయత్=ప్రయోగించెను.

తా. హృదయమునందు గాని, ఉద్యమమునందు గాని అలసట చెందక మాయాకల్పితమైన ఈ ఆయుధవర్షమును, వేలకొలది బాణాలను ప్రయోగించెను.

మూ. తుములం త్రాసజననం భీమం భీమప్రతిస్వనమ్, 19
తద్వర్షమభవద్యుద్ధే నైకశస్త్రమయం మహత్.

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, తుములమ్=వ్యాకులము, త్రాసజననమ్=భయమును కలిగించునది, భీమమ్=భయంకరము, భీమప్రతిస్వనమ్=భయంకరమైన ప్రతిధ్వని గలది, తత్=ఆ, నైకశస్త్రమయమ్=అనేకశస్త్రములతో ఏర్పడిన, మహత్=గొప్పదైన, వర్షమ్=వర్షము, అభవత్=ఆయెను.

తా. ఆ యుద్ధమునందు వ్యాకులము, భయమును పుట్టించునది, భయంకరము, భయంకరమైన ప్రతిధ్వని కలదీ అయిన శస్త్రముల గొప్ప వర్షము కురిసెను. 19

మూ. విముచ్య రాఘవరథం సమన్తాద్వానరే బలే, 20
సాయకైరన్తరిక్షం చ చకార సునిరన్తరమ్.

ప్ర. అ. రాఘవరథమ్=రాముని రథమును, విముచ్య=విడచి, సమన్తాత్=చుట్టూ ఉన్న, వానరే=వానరుల సంబంధమైన, బలే=సైన్యమునందు, సాయకైః=బాణములచేత, అన్తరిక్షమ్=ఆకాశమును, సునిరన్తరమ్=చాల దట్టముగా, చకార=చేసెను.

తా. అతడు రాముని రథమును విడిచిపెట్టి చుట్టూ ఉన్న వానరసైన్యముమీద బాణములు ప్రయోగించుచు ఆకాశమును అవకాశము లేకుండ చేసెను. 20

మూ. ముమోచ చ దశగ్రీవో నిఃసంగేనాన్తరాత్మనా,
వ్యాయచ్ఛమానం తం దృష్ట్వా తత్పురం రావణం రణే,
ప్రహసన్నివ కాకుత్స్థః సందధే నిశితాన్ శరాన్. 22

స ముమోచ తతో బాణాన్ శతశోఽథ సహస్రశః.

ప్ర. అ. దశగ్రీవః=రావణుడు, నిఃసఙ్గేన=ప్రాణాశ లేని, అన్తరాత్మనా=మనస్సుతో, ముమోచ చ= ఆయుధములను ప్రయోగించెను. వ్యాయచ్ఛమానమ్=ప్రయత్నము చేయుచున్న, రణే తత్పరమ్=యుద్ధమునందు ఆసక్తిగల, తం రావణమ్=ఆ రావణుణ్ణి, దృష్ట్వా=చూచి, కాకుత్స్థఃరాముడు, ప్రహసన్నివ=నవ్వుచున్నవాడు వలె, నిశితాన్=వాడియైన, శరాన్=బాణములను, సందధే=సంధించెను. తతః=పిమ్మట, సః=రాముడు, శతశః= వందలకొలది, సహస్రశః=వేలకొలది, బాణాన్=బాణములను, ముమోచ=విడచెను.

తా. రావణుడు ప్రాణములమీద ఆశ వదలి ఆయుధములను ప్రయోగించెను. రాముడు ఆ విధముగా యుద్ధములో విజృంభించి యుద్ధమునందు అత్యాసక్తితో ఉన్న రావణుణ్ణి చూచి నవ్వుచున్నవాడు వలె (అనాయాసముగా) వాడియైన బాణాలు సంధించి వందలకొలది, వేలకొలది బాణాలను ప్రయోగించెను.

మూ. తాన్ దృష్ట్వా రావణశ్చక్రే స్వశరైః ఖం నిరన్తరమ్, 23
తాభ్యాం నియుక్తేవ తదా శరవర్షేణ భాస్వతా,
శరబద్ధమివాభాతి ద్వితీయం భాస్వదమ్బరమ్. 24

ప్ర. అ. రావణః=రావణుడు, తాన్=బాణములను, దృష్ట్వా=చూచి, స్వశరైఃతన బాణములచేత, ఖమ్=ఆకాశమును, నిరన్తరమ్=అవకాశము లేనిదానినిగా, చక్రే=చేసెను. తదా=అప్పుడు, తాభ్యామ్=వారిద్దరిచేత, నియుక్తేన=ప్రయోగించబడిన, భాస్వతా=ప్రకాశించుచున్న, శరవర్షేణ=బాణవర్షముచేత, భాస్వత్=కాంతి గల, అమ్బరమ్=ఆకాశము, శరబద్ధమ్=శరములచేత కట్టబడిన, ద్వితీయమ్ ఇవ=రెండవ ఆకాశమువలె, ఆభాతి=ప్రకాశించుచున్నది.

తా. రావణుడు ఆ బాణములు చూచి తన బాణములచేత ఆకాశమును అవకాశము లేని దానినిగా చేసెను. అప్పుడు వారిద్దరూ ప్రయోగించిన ప్రకాశించుచున్న బాణవర్షముచేత, ఆకాశము బాణాలచేత కట్టబడిన కాంతి గల రెండవ ఆకాశము వలె ప్రకాశించుచుండెను. 23, 24

మూ. నానిమిత్తోఽభవద్బాణో నానిర్భేత్తా న నిష్ఫలః,
అన్యోన్య మభిసంహత్య నిపేతుర్ధరణీతలే, 25
తథా విసృజతోర్బాణాన్ రామరావణయోర్మృధే.

ప్ర. అ. మృధే=యుద్ధమునందు, రామరావణయోఃరామరావణులు, తథా=అట్లు, బాణాన్=బాణములను, విసృజతోఃవిడచుచుండగా, అనిమిత్తఃలక్ష్యము లేని, బాణఃబాణము, న అభవత్=లేకుండెను. అనిర్భేత్తా=లక్ష్యమును

భేదించనిది, న=లేదు. నిష్ఫలఃవ్యర్థమైనది, న=లేదు. అన్యోన్యమ్=పరస్పరము, అభిసంహత్య=కొట్టి, ధరణీతలే=నేలమీద, నిపేతుఃపడిపోయినవి.

తా. ఆ రామరావణులు యుద్ధములో ఆ విధముగా బాణాలను ప్రయోగించుచుండగా లక్ష్యము లేనిది కాని, లక్ష్యమును భేదించనిది కాని, వ్యర్థమైనది కాని ఒక్క బాణము కూడ లేకుండెను. అవి పరస్పరము కొట్టుకొని క్రింద పడిపోయినవి. 25

మూ. ప్రాయుధ్యతామవిచ్ఛిన్నమస్యన్తౌ సవ్యదక్షిణమ్, 26
చక్రతుశ్చ శరైర్ఘోరైర్నిరుచ్ఛ్వాసమివామ్బరమ్.

ప్ర. అ. సవ్యదక్షిణమ్=ఎడమవైపు, కుడివైపు, అవిచ్ఛిన్నమ్=ఎడతెగకుండగా, అస్యన్తౌ=బాణములను విడచుచు, ప్రాయుధ్యేతామ్=యుద్ధము చేసిరి. ఘోరైఃభయంకరములైన, శరైఃబాణములచేత, అమ్బరమ్=ఆకాశమును, నిరుచ్ఛ్వాసమివ=ఊపిరిసలపనిదానిని వలె, చక్రతుఃచ=చేసిరి.

తా. వారిద్దరూ ఎడమచేతితోను, కుడి చేతితోను అవిచ్ఛిన్నముగా బాణములు వదలుచు యుద్ధము చేసిరి. భయంకరములైన బాణములచేత ఆకాశమును ఊపిరిసలపకుండా చేసిరి. 26

మూ. రావణస్య హయాన్ రామో హయాన్రామస్య రావణఃఃః

తా. వారిద్దరూ చాల కోపముతో ఈ విధముగా గొప్ప యుద్ధము చేసిరి. ముహూర్తకాలము వ్యాకులము, రోమాంచకరము అయిన యుద్ధము జరిగెను. 28

మూ. ప్రయుధ్యమానౌ సమరే మహాబలౌ
శితైః శరై రావణలక్ష్మణాగ్రజౌ,
ధ్వజావపాతేన స రాక్షసాధిపో
భృశం ప్రచుక్రోధ తదా రఘూత్తమే. 29

ప్ర. అ. మహాబలౌ=గొప్ప బలము గల, రావణలక్ష్మణాగ్రజౌ=రావణరాములు, సమరే=యుద్ధమునందు, శితైః=వాడియైన, శరైః=బాణములచేత, ప్రయుధ్యమానౌ=బాగుగా యుద్ధముచేయుచు ఉండిరి. సః రాక్షసాధిపః=ఆ రావణుడు, ధ్వజావపాతేన=ధ్వజము పడిపోవుటచేత, తదా=అప్పుడు, రఘూత్తమే=రామునియందు, భృశమ్=మిక్కిలి, ప్రచుక్రోధ=కోపించెను.

తా. మహాబలవంతులైన ఆ రామరావణులు యుద్ధరంగమునందు వాడియైన బాణాలతో బాగుగా యుద్ధము చేయుచుండిరి. ధ్వజము పడిపోవుట చేత రావణునకు అప్పుడు రామునిపై చాల కోపము కలిగెను. 29

మూ. తౌ తథా యుధ్యమానౌ తు సమరే రామరావణౌ,
దదృశుః సర్వభూతాని విస్మితేనాన్తరాత్మనా. 30

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, తథా=అట్లు, యుధ్యమానౌ=యుద్ధము చేయుచున్న, రామరావణౌ=రామరావణులను, సర్వభూతాని=సకల భూతములు, విస్మితేన=ఆశ్చర్యపడిన, అన్తరాత్మనా=మనస్సుతో, దదృశుః=చూచిరి.

తా. యుద్ధరంగములో ఆ విధముగా యుద్ధము చేయుచున్న ఆ రామరావణులను సకల భూతములు, ఆశ్చర్యము చెందిన మనస్సుతో చూచిరి. 30

మూ. అర్దయన్తౌ తు సమరే తయోస్తౌ స్యన్దనోత్తమౌ,
పరస్పరమభిక్రుద్ధౌ పరస్పరమభిద్రుతౌ. 31

ప్ర. అ. తయోః=ఆ ఇద్దరియొక్క, స్యన్దనోత్తమౌ=శ్రేష్ఠములైన రథములు, పరస్పరమ్=పరస్పరమును, అర్దయన్తౌ=పీడించుచు, అభిక్రుద్ధౌ=కోపించినవై, పరస్పరమ్=పరస్పరమును, అభిద్రుతౌ=ఎదురుగా వెళ్లినవి.

తా. వారి శ్రేష్ఠములైన రథములు పరస్పరము పీడించుకొనుచు, మహాకోపముతో ఒకదానికి ఎదురుగా ఒకటి వెళ్లినవి. 31

మూ. పరస్పరవధే యుక్తౌ ఘోరరూపౌ బభూవతుః,
మండలాని చ వీథీశ్చ గతప్రత్యాగతాని చ, 32
దర్శయన్తౌ బహువిధాం సూతసామర్థ్యజాం గతిమ్.

ప్ర. అ. పరస్పరవధే=పరస్పరముయొక్క వధయందు, యుక్తౌ=ఆసక్తి గలవై, మండలాని=మండలగతులను, వీథీశ్చ=ప్రసిద్ధమార్గములందు గతులను, గతప్రత్యాగతాని=దూరముగా వెళ్లుటను, తిరిగి వచ్చుటను, సూతసామర్థ్యజామ్=సారథుల సామర్థ్యమువలన కలిగిన, బహువిధామ్=అనేకవిధములైన, గతిమ్=గమనమును, దర్శయన్తౌ=చూపుచు, ఘోరరూపౌ=భయంకరమైన రూపములు గలవి, బభూవతుః=అయినవి.

తా. ఆ రథములు ఒకదానినొకటి నశింపచేయుటకై ప్రయత్నించుచు సారథుల సామర్థ్యముచేత ఏర్పడిన మండలగతులను, ఋజుగతులను, దూరము వెళ్లి వచ్చుచుండుటను, బహువిధములైన ఇతరగతులను చూపుచు భయంకరములుగా ఉండెను. 32

మూ. అర్దయన్ రావణం రామో రాఘవం చాపి రావణః, 33
గతివేగం సమాపన్నౌ ప్రతివేగప్రవర్తనే.

ప్ర. అ. రావణమ్=రావణుణ్ణి, అర్దయన్=పీడించుచున్న, రామః=రాముడు, రాఘవమ్=రాముణ్ణి పీడించుచున్న, రావణః చాపి=రావణుడు, ప్రతివేగప్రవర్తనే=శత్రువునకు ఎదురుగా వేగమును చూపుటయందు, గతివేగమ్=గతివేగమును, సమాపన్నౌ=పొందిరి.

తా. రాముడు రావణుణ్ణి, రావణుడు రాముణ్ణి పీడించుచు ఒకరి గతిని మరొకరు అడ్డుకొనుటకై గతివేగమును చూపుచుండిరి. 33

మూ. క్షిపతోः శరజాలాని తయోస్తౌ స్యన్దనోత్తమౌ, 34
చేరతుः సంయుగమహీం సాసారౌ జలదావివ.

ప్ర. అ. శరజాలాని=బాణసముదాయములను, క్షిపతోः=చిమ్ముచున్న, తయోः=వారిద్దరియొక్క, స్యన్దనోత్తమౌ=ఉత్తమములైన రథములు, సాసారౌ=ధారావర్షముతో కూడిన, జలదౌ ఇవ=రెండు మేఘములు వలె, సంయుగమహీమ్=యుద్ధభూమిని, చేరతుః=సంచరించినవి.

తా. బాణసముదాయములు చిమ్ముచున్న వారి రథశ్రేష్ఠములు జలధారలు వర్షించుచున్న మేఘములు వలె యుద్ధభూమిలో సంచరించినవి. 34

మూ. దర్శయిత్వా తదా తౌ తు గతిం బహువిధాం రణే, 35
పరస్పరస్యాభిముఖౌ పునరేవ చ తస్థతుః.

ప్ర. అ. తదా=అప్పుడు, తౌ=ఆ రథములు, రణే=యుద్ధమునందు, బహువిధామ్=అనేకవిధములైన, గతిమ్=గమనమును, దర్శయిత్వా=చూపి, పునరేవ=మరల, పరస్పరస్య=పరస్పరమునకు, అభిముఖౌ=అభిముఖములై, తస్థతుః=నిలచినవి.

తా. ఆ రథములు యుద్ధములో అనేకవిధములైన గతులు చూపి మరల ఒకదానికొకటి ఎదురుగా నిలచినవి. 35

మూ. ధురం ధురేణ రథయోర్వక్త్రం వక్త్రేణ వాజినామ్, 36
పతాకాశ్చ పతాకాభిః సమీయుః స్థితయోస్తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, స్థితయోః=నిలచిన, రథయోః=రథములయొక్క, ధురమ్=కాడి, ధురేణ=కాడితోను, వాజినామ్=గుఱ్ఱములయొక్క, వక్త్రమ్=ముఖము, వక్త్రేణ=ముఖముతోను, పతాకాః=పతాకలు, పతాకాభిః చ=పతాకలతోను, సమీయుః=కలిసినవి.

తా. అప్పుడు రథములు నిలచినప్పుడు వాటి కాడి కాడితోను, గుఱ్ఱాల ముఖాలు ముఖాలతోను, పతాకలు పతాకలతోను కలిసినవి. 36

మూ. రావణస్య తతో రామో ధనుర్ముక్తైః శితైః శరైః, 37
చతుర్భిశ్చతురో దీప్తాన్ హయాన్ ప్రత్యపసర్పయత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, ధనుర్ముక్తైః=ధనస్సుచేత విడవబడిన, చతుర్భిః=నాలుగు, శితైః=వాడియైన, శరైః=బాణముల చేత, రావణస్య=రావణునియొక్క, దీప్తాన్=ప్రకాశించుచున్న, చతురః=నాలుగు, హయాన్=గుఱ్ఱములను, ప్రత్యపసర్పయత్=వెనుకను మరలునట్లు చేసెను.

తా. అప్పుడు రాముడు ధనస్సునుండి నాలుగు వాడియైన బాణాలు ప్రయోగించి రావణుని ప్రకాశించుచున్న నాలుగు గుఱ్ఱములు వెనుకకు మరలునట్లు చేసెను. 37

మూ. స క్రోధవశమాపన్నో హయానామపసర్పణే, 38
ముమోచ నిశితాన్ బాణాన్ రాఘవాయ దశాననః.

ప్ర. అ. హయానామ్=గుఱ్ఱములయొక్క, అపసర్పణే=వెనుకకు మరల్చుటయందు, క్రోధవశమ్=కోపవశమును, ఆపన్నః=పొందిన, సః దశాననః=ఆ రావణుడు, రాఘవాయ=రామునకు, నిశితాన్=వాడియైన, బాణాన్=బాణములను, ముమోచ=విడచెను.

తా. గుట్టములు వెనుకకు పోవునట్లు చేయుటచేత కోపించిన ఆ రావణుడు రాముని పై వాడియైన బాణాలు ప్రయోగించెను. 38

మూ. సోఽతివిద్ధో బలవతా దశగ్రీవేణ రాఘవః, 39
జగామ న వికారం చ న చాపి వ్యథితోఽభవత్.

ప్ర. అ. బలవతా=బలవంతుడైన, దశగ్రీవేణ=రావణునిచేత, అతి విద్ధః=ఎక్కువగా కొట్టబడిన, రాఘవః=రాముడు, వికారమ్=వికారమును, న జగామ=పొందలేదు. వ్యథితః చ=వ్యథ చెందినవాడు కూడ, న అభవత్=కాలేదు.

తా. బలవంతుడైన రావణుడు అంతగా బాణాలతో కొట్టినా కూడ రాముడు ఏ మాత్రము వికారము పొందలేదు; వ్యథ చెందలేదు. 39

మూ. చిక్షేప చ పునర్బాణాన్ వజ్రపాతసమస్వనాన్, 40
సారథిం వజ్రహస్తస్య సముద్దిశ్య దశాననః.

ప్ర. అ. దశాననః=రావణుడు, వజ్రహస్తస్య=ఇంద్రునియొక్క, సారథిమ్=సారథిని, ఉద్దిశ్య=ఉద్దేశించి, పునః=మరల, వజ్రపాతసమస్వనాన్=పిడుగుపాటుతో సమానమైన ధ్వని గల, బాణాన్=బాణములను, చిక్షేప=విసరెను.

తా. రావణుడు మరల మాతలిపై పిడుగుపాటు వంటి ధ్వని గల బాణములను ప్రయోగించెను. 40

మూ. మాతలేస్తు మహావేగాః శరీరే పతితాః శరాః, 41
న సూక్ష్మమపి సంమోహం వ్యథాం వా ప్రదదుర్యుధి.

ప్ర. అ. మాతలేః=మాతలియొక్క, శరీరే=శరీరముమీద, పతితాః=పడిన, మహావేగాః=గొప్ప వేగము గల, శరాః=బాణములు, సుసూక్ష్మమపి=చాలకొంచెమైనను, సంమోహమ్=సంమోహమును గాని, వ్యథాం వా=వ్యథను కాని, న ప్రదదుః=కలిగించలేదు.

తా. మాతలి శరీరముమీద పడిన మహావేగము గల బాణములు కొంచెమైనను సంమోహమును గాని, వ్యథను కాని కలిగించలేదు. 41

మూ. తయా ధర్షణయా క్రుద్ధో మాతలేర్న తథాత్మనః, 42
చకార శరజాలేన రాఘవో విముఖం రిపుమ్.

ప్ర. అ. రాఘవః=రాముడు, మాతలేః=మాతలియొక్క, తయా ధర్షణయా=ఆ పీడించుటచేత, క్రుద్ధః=కోపించెను. ఆత్మనః=తనయొక్క, ధర్షణముచేత, తథా=అట్లు, న=కోపించలేదు. శరజాలేన=బాణసముదాయముచేత, రిపుమ్=శత్రువును, విముఖమ్=విముఖునిగా, చకార=చేసెను.

తా. రావణుడు మాతలిని పీడించుటచే కలిగినంతగా రామునకు తనను పీడించుటచేత కూడ కోపము కలుగలేదు. అతడు బాణసముదాయమును ప్రయోగించి శత్రువును విముఖుణ్ణిగా చేసెను. 42

మూ. వింశతిం త్రింశతిం షష్టిం శతశోఽథ సహస్రశః, 43
ముమోచ రాఘవో వీరః సాయకాన్ స్యన్దనే రిపోః.

ప్ర. అ. వీరః=వీరుడైన, రాఘవః=రాముడు, రిపోఃశత్రువుయొక్క, స్యన్దనే=రథమునందు, వింశతిమ్=ఇరువది, త్రింశతిమ్=ముప్పది, షష్టిమ్=అరువది, అథ=మరియు, శతశఃవందలకొలది, సహస్రశఃవేలకొలది, సాయకాన్=బాణములను, ముమోచ=విడచెను.

తా. వీరుడైన రాముడు శత్రువు రథముపై ఇరవై, ముప్పై, అరవై, వంద, వెయ్యి - ఈ విధముగా బాణములను విడచెను. 43

మూ. రావణోఽపి తతః క్రుద్ధో రథస్థో రాక్షసేశ్వరః, 44
గదాముసలవర్షేణ రామం ప్రత్యార్దయద్రణే.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, క్రుద్ధఃకోపించిన, రాక్షసేశ్వరఃరాక్షసరాజైన, రావణోఽపిరావణుడు కూడ రణేయుద్ధమునందు, రామమ్రాముణ్ణి, గదాముసలవర్షేణగదలయొక్క ముసలములయొక్క వర్షముచేత, ప్రత్యార్దయత్ = పీడించెను.

తా. అప్పుడు రాక్షసరాజైన రావణుడు కూడ కోపించి రాముని పై గదలను, ముసలములను వర్షించి పీడించెను. 44

మూ. తత్ప్రయుక్తం పునర్యుద్ధం తుములం రోమహర్షణమ్, 45
గదానాం ముసలానాం చ పరిఘాణాం చ నిఃస్వనైః,
శరాణాం పుఙ్ఖవాతైశ్చ క్షుభితాః సప్త సాగరాః. 46

ప్ర. అ. పునఃమరల, తత్ప్రయుక్తమ్=వారిచేత చేయబడిన, యుద్ధమ్=యుద్ధము, తుములమ్=వ్యాకులముగాను, రోమహర్షణమ్=రోమాంచజనకముగాను, గదానామ్=గదలయొక్క, ముసలానాం చ=ముసలములయొక్క, పరిఘాణాం చ=పరిఘలయొక్క, నిఃస్వనైఃధ్వనులచేత, సప్త సాగరాఃఏడు సముద్రములు, క్షుభితాఃక్షోభింపచేయబడినవి.

తా. మరల వారిద్దరూ ప్రారంభించిన యుద్ధము వ్యాకులముగాను రోమాంచజనకముగాను ఉండెను. గదల, ముసముల, పరిఘల ధ్వనులచేతను, బాణముల పొన్నుల గాలులచేతను, ఏడు సముద్రములు క్షోభింపబడెను.

మూ. క్షుబ్ధానాం సాగరాణాం చ పాతాలతలవాసినః,
వ్యథితా దానవాః సర్వే పన్నగాశ్చ సహప్రశః. 47

ప్ర. అ. క్షుబ్ధానామ్=క్షోభ చెందిన, సాగరాణామ్=సముద్రములయొక్క, పాతాలతలవాసినః=పాతాలమునందు నివసించుచున్న, సర్వే=సమస్తమైన, దానవాః=దానవులు, సహప్రశః=వేలకొలది, పన్నగాశ్చ=పన్నగులు (సర్పములు), వ్యథితాః=వ్యథ చెందెను.

తా. సాగరములు క్షోభచెందగా వాటి క్రింద నున్న పాతాళములో నివసించు దానవు లందరు, వేలకొలది పన్నగులు వ్యథ చెందిరి. 47

మూ. చకమ్పే మేదినీ కృత్స్నా సశైలవనకాననా,
భాస్కరో నిష్ప్రిభశ్చాసీన్న వవౌ చాపి మారుతః. 48

ప్ర. అ. సశైలవనకాననా=శైలములతో, వనములతో, అరణ్యములతో కూడిన, కృత్స్నా=సమస్తమైన, మేదినీ=భూమి, చకమ్పే=కంపించెను. భాస్కరశ్చ=సూర్యుడు కూడ, నిష్ప్రిభః=కాంతి లేనివాడు, ఆసీత్=ఆయెను. మారుతశ్చాపి=వాయువు కూడ, న వవౌ=వీచలేదు.

తా. పర్వతములతో, వనములతో, అరణ్యములతో సహా సమస్తభూమి కంపించెను. సూర్యుని కాంతి తగ్గెను. గాలి వీచుట మానివేసెను.

మూ. తతో దేవాః సగన్ధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః,
చిన్తామాపేదిరే సర్వే సకింనరమహోరగాః. 49

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సగన్ధర్వాః=గంధర్వులతో కూడిన, దేవాః=దేవతలు, సిద్ధాశ్చ=సిద్ధులు, పరమర్షయః=మహర్షులు, సకింనరమహోరగాః=కింనరులతోను మహోరగులతోను కూడిన, సర్వే=అందరూ, చిన్తామ్=చింతను, ఆపేదిరే=పొందిరి.

తా. అప్పుడు, దేవతలు,, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు, కింనరులు, మహోదరులు వీరందరూ చింతాక్రాంతులైరి. 49

మూ. స్వస్తి గోబ్రాహ్మణేభ్యోఽస్తు లోకాస్తిష్ఠన్తు శాశ్వతాః,
జయతాం రాఘవః సంఖ్యే రావణం రాక్షసేశ్వరమ్. 50
ఏవం జపన్తోఽపశ్యంస్తే దేవాః సర్షిగణాస్తదా,
రామరావణయోర్యుద్ధం సుఘోరం రోమహర్షణమ్. 51

ప్ర. అ. తదా=అప్పుడు, సర్షిగణాః=ఋషిగణములతో కూడిన, తే=ఆ,

దేవాః=దేవతలు, గోబ్రాహ్మణేభ్యః=గోవులకు, బ్రాహ్మణులకు, స్వస్తి=స్వస్తి, అస్తు=అగుగాక, లోకాః=లోకములు, శాశ్వతాః=శాశ్వతములై, తిష్ఠన్తు=ఉండుగాక, రాఘవః=రాముడు, సంఖ్యే=యుద్ధమునందు, రాక్షసేశ్వరమ్=రాక్షసరాజైన, రావణమ్=రావణుణ్ణి, జయతామ్=జయించుగాక, ఏవమ్=ఇట్లు, జపన్తః=మెల్లగా చెప్పుకొనుచు, ఘోరమ్=చాల ఘోరమైన,రోమహర్షణమ్=రోమాంచజనకమైన, రామరావణయోః=రామరావణులయొక్క, యుద్ధమ్=యుద్ధమును, అపశ్యన్=చూచిరి.

తా. అప్పుడు దేవతలు, ఋషిగణములు --"గోవులకు బ్రాహ్మణులకు స్వస్తి అగుగాక! లోకములు నశించకుండా స్థిరముగా ఉండుగాక! రాముడు యుద్ధములో రాక్షసరాజైన రావణుణ్ణి జయించుగాక" అని మెల్లగా చెప్పుకొనుచు చాల ఘోరము, రోమాంచజనకము అయిన ఆ రామరావణుల యుద్ధమును చూచిరి. 48, 51

మూ. గన్ధర్వాప్సరసాం సంఘా దృష్ట్వా యుద్ధమనూపమమ్,
గగనం గగనాకారం సాగరః సాగరోపమః, 52
రామరావణయోర్యుద్ధం రామరావణయోరివ.
ఏవం బ్రువన్తో దదృశుస్తద్యుద్ధం రామరావణమ్. 53

ప్ర. అ. గన్ధర్వాప్సరసామ్=గంధర్వులయొక్క అప్సరసలయొక్క, సంఘాః=సంఘములు, అనూపమమ్=సాటి లేని, యుద్ధమ్=యుద్ధమును, దృష్ట్వా=చూచి, గగనమ్=ఆకాశము, గగనాకారమ్=ఆకాశముయొక్క ఆకారము వంటి ఆకారము గలది., సాగరః=సముద్రము, సాగరోపమః=సముద్రముతో సమానము, రామరావణయోః=రామరావణులయొక్క, యుద్ధమ్=యుద్ధము, రామరావణయోరివ=రామరావణుల యుద్ధము వలె ఉన్నది, ఏవమ్=ఇట్లు, బ్రువన్తః=పలుకుచు, రామరావణమ్=రామరావణుల సంబంధమైన, తత్=ఆ, యుద్ధమ్=యుద్ధమును, దదృశుః=చూచిరి.

తా. గంధర్వుల సంఘములు, అప్సరసల సంఘములు సాటిలేని ఆ యుద్ధము చూచి "ఆకాశము ఆకాశము వంటిది; సముద్రము సముద్రము వంటిది; రామరావణుల యుద్ధము రామరావణుల యుద్ధము వంటిది" అని ఒకరితో ఒకరు అనుకొనుచు ఆ రామరావణ యుద్ధమును చూచిరి. 52, 53

మూ. తతః క్రోధాన్మహాబాహూ రఘూణాం కీర్తివర్ధనః,
సంధాయ ధనుషా రామః శరమాశీవిషోపమమ్, 54
రావణస్య శిరోఽచ్ఛిన్దచ్ఛిరమజ్వలితకుణ్డలమ్.
తచ్ఛిరః పతితం భూమౌ దృష్టం లోకైస్త్రిభిస్తదా. 55

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబాహుః=గొప్ప బాహువులు గల, రఘూణామ్=రఘువంశ రాజుల, కీర్తివర్ధనః=కీర్తిని వృద్ధి పొందించు, రామః=రాముడు, క్రోధాత్=కోపమువలన, ధనుషా=ధనస్సుచేత, ఆశీవిషోపమమ్=సర్పమువంటి, శరమ్=బాణమును, సంధాయ=సంధించి, శ్రీమత్=శోభాయుక్తమైన, జ్వలితకుండలమ్=ప్రకాశించుచున్న కుండలములు గల, రావణస్య శిరః=రావణుని శిరస్సును, అచ్ఛిన్దత్=ఛేదించెను. తదా=అప్పుడు, భూమౌ=నేలమీద, పతితమ్=పడిన, తత్=ఆ, శిరః=శిరస్సు, త్రిభిః=మూడు, లోకైఃలోకములచేత, దృష్టమ్=చూడబడినది.

తా. పిమ్మట, గొప్ప బాహువులు గలవాడు, రఘువంశరాజుల కీర్తిని వృద్ధి పొందించువాడూ అయిన రాముడు కోపించి, సర్పము వంటి బాణమును ధనస్సుమీద సంధించి, శోభాయుక్తము, ప్రకాశించుచున్న కుండలములు గలదీ అయిన రావణుని శిరస్సును ఛేదించెను. అప్పుడు నేలమీద పడిన ఆ శిరస్సును మూడు లోకములు చూచెను. 54, 55,

మూ. తస్యైవ సదృశం చాన్యద్రావణస్యోత్థితం శిరః,
తత్ క్షిప్తం క్షిప్రహస్తేన రామేణ క్షిప్రకారిణా. 56

ప్ర. అ. తస్యైవ=ఆ శిరస్సుకే, సదృశమ్=సమానమైన, అన్యత్=మరియొక, రావణస్య=రావణునియొక్క, శిరః=శిరస్సు, ఉత్థితమ్=లేచినది, తత్=అది, క్షిప్రహస్తేన=శీఘ్రహస్తము గల, క్షిప్రకారిణా=శీఘ్రముగా పని చేయు, రామేణ=రామునిచేత, క్షిప్తమ్=తెగగొట్టబడినది.

తా. ఆ శిరస్సు వంటిదే మరి యొక శిరస్సు రావణునికి మొలచెను. హస్తలాఘవముతో శీఘ్రముగా పనులు చేయు రాముడు దానిని కూడ ఛేదించెను.

మూ. ద్వితీయం రావణశిరశ్ఛిన్నం సంయతి సాయకైఃః,
చిన్నమాత్రం చ తచ్ఛీర్షం పునరేవ ప్రదృశ్యతే. 57

ప్ర. అ. సంయతి=యుద్ధమునందు, ద్వితీయమ్=రెండవ, రావణశిరః=రావణుని శిరస్సు, సాయకైఃబాణములచేత, ఛిన్నమ్=ఛేదించబడినది. తత్=ఆ, శీర్షమ్=శిరస్సు, ఛిన్నమాత్రమ్=ఛేదించబడిన వెంటనే, పునరేవ=మరల, దృశ్యతే=కనబడెను.

తా. యుద్ధమునందు రావణుని ఆ రెండవ శిరస్సు కూడ బాణముచేత ఛేదించబడెను. ఛేదించబడిన వెంటనే అది మరల కనబడెను. 57

మూ. తదప్యశనిసంకాశైశ్ఛిన్నం రామస్య సాయకైఃః,
ఏవమేవ శతం ఛిన్నం శిరసాం తుల్యవర్చసామ్. 58

ప్ర. అ. తదపి=అదికూడ, అశనిసంకాశైఃవజ్రమువంటి, రామసాయకైఃః=

రాముని బాణములచేత, ఛిన్నమ్=ఛేదించబడినది. ఏవమేవ=ఈవిధముగానే, తుల్యవర్చసామ్=సమానమైన కాంతి గల, శిరసామ్=శిరస్సులయొక్క, శతమ్=శతము, ఛిన్నమ్=ఛేదింపబడినది.

తా. రాముడు వజ్రాయుధము వంటి బాణములచేత దానిని కూడ ఛేదించెను. ఈ విధముగా సమానమైన కాంతి గల నూరు శిరస్సులను ఖండించెను. 58

మూ. న చైవ రావణస్యాన్తో దృశ్యతే జీవితక్షయే,
తతః సర్వాస్త్రవిద్వీరః కౌసల్యానన్దవర్ధనః,
మార్గణైర్బహుభిర్యుక్తశ్చిన్తయామాస రాఘవః. 59

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, జీవితక్షయే=జీవితక్షయము కలుగగా, అన్తః=అంతము, న చైవ దృశ్యతే=కనబడుటలేదు. తతః=అటుపిమ్మట, సర్వాస్త్రవిత్=సకల అస్త్రములను ఎరిగిన, వీరః=వీరుడైన, కౌసల్యానన్దవర్ధనః=కౌసల్యయొక్క ఆనందమును వృద్ధి పొందించు, బహుభిః=అనేకములైన, మార్గణైః=బాణములతో, యుక్తః=కూడిన, రాఘవః=రాముడు, చిన్తయామాస=ఆలోచించెను.

తా. ఇన్ని మార్లు ఛేదించినను రావణుడు ప్రాణములు విడచి అంతమొందుట కనబడలేదు. అప్పుడు, సకలాస్త్రములు ఎరిగినవాడు, వీరుడు, కౌసల్యానందవర్ధనుడు,. అనేక బాణములు గలవాడు అయిన రాముడు ఇట్లు చింతించెను. 59

మూ. మారీచో నిహతో యైస్తు ఖరో యైస్తు సదూషణః,
క్రౌఞ్చావనే విరాధస్తు కబన్ధో దణ్డకే వనే,
యైః సాలా గిరయో భగ్నా వాలీ చ క్షుభితోఽమ్బుధిః, 60
త ఇమే సాయకాః సర్వే యుద్ధే ప్రాత్యయికా మమ,
కిం ను తత్కారణం యేన రావణే మన్దతేజసః. 61

ప్ర. అ. యైః=వేటిచేత, మారీచః=మారీచుడు, నిహతః=చంపబడినాడో, యైః=వేటిచేత, సదూషణః=దూషణునితో కూడిన, ఖరః=ఖరుడు, క్రౌఞ్చావనే=క్రౌంచవనమునందు, కబన్ధః=కబంధుడు, దణ్డకావనే=దండకారణ్యమునందు, విరాధః తు=విరాధుడు చంపబడినాడో, యైః=వేటిచేత, సాలాః=సాలవృక్షములు, గిరయః=పర్వతములు, భగ్నాః=బ్రద్దలుకొట్టబడినవో, వాలీ చ=వాలికూడ చంపబడినాడో, అమ్బుధిః=సముద్రము, క్షుభితః=క్షోభపెట్టబడినదో, తే=అట్టి, ఇమే సాయకాః=ఈ బాణములు, సర్వే=అన్నీ, మమ=నాకు, యుద్ధే=యుద్ధమునందు, ప్రాత్యయికాః=విశ్వాసస్థానములు. యేన=దేనిచేత, రావణే=రావణుని విషయమున, మన్దతేజసః=మందమైన తేజస్సు గలవో, తత్=ఆ, కారణమ్=కారణము, కిం

ను=ఏది?

తా. ఏ బాణములచేత మారీచుడు చంపబడినాడో, వేటిచేత ఖరదూషణులు, క్రౌంచవనములో కబంధుడు, దండకావనములో విరాధుడు చంపబడినారో, ఏ బాణములచేత సాలవృక్షములు, పర్వతమూ ఛేదింపబడినవో, వేటిచే వాలి చంపబడెనో, సముద్రము క్షోభింపచేయబడెనో, యుద్ధములో నాకు విశ్వాసస్థానములైన అట్టి ఈ బాణములు రావణుని విషయమున అల్పవీర్యము లగుటకు కారణము ఏమై ఉండును! 60, 61

మూ. ఇతి చిన్తాపరశ్చాసీ దప్రమత్తశ్చ సంయుగే,
వవర్ష శరవర్షాణి రాఘవో రావణోరసి. 62

ప్ర.అ. రాఘవః=రాముడు, సంయుగే=యుద్ధమునందు, ఇతి=ఇట్లు, చిన్తాపరః=చింతానిమగ్నుడై, అప్రమత్తశ్చ=ఏమరిపాటు లేనివాడుగా, ఆసీత్=ఉండెను. రావణోరసి=రావణునివక్షఃస్థలమునందు, శరవర్షాణి=బాణవర్షములను, వవర్ష=వర్షించెను.

తా. రాముడు యుద్ధరంగములో ఈ విధముగా ఆలోచించుచు, ఏమరిపాటు లేనివాడై, రావణుని వక్షఃస్థలము మీద బాణవర్షములు కురిపించెను. 62

మూ. రావణోఽపి తతః క్రుద్ధో రథస్థో రాక్షసేశ్వరః,
గదాముసలవర్షేణ రామం ప్రత్యర్దయద్రణే. 63

ప్ర. అ. తా.ఈ సర్గలోని 43 వ శ్లోకము చూడుడు.

మూ. తత్ప్రవృత్తం మహాద్యుద్ధం తుములం రోమహర్షణమ్,
అన్తరిక్షే చ భూమౌ చ పునశ్చ గిరిమూర్ధని. 64

ప్ర. అ. తుములమ్=వ్యాకులము, రోమహర్షణమ్=రోమాంచకరము అయిన, మహత్=గొప్పదైన, తత్=ఆ, యుద్ధమ్=యుద్ధము,అన్తరిక్షే చ=ఆకాశమునందు, భూమౌ చ=భూమిమీద, పునశ్చ=మరల, గిరిమూర్ధని=పర్వతము పైన, ప్రవృత్తమ్=జరిగినది.

తా. వ్యాకులము, రోమాంచకరమూ అయిన ఆ మహాయుద్ధము ఆకాశమునందు, నేలమీద, పర్వతముమీద జరిగెను. 64

మూ. దేవదానవయక్షాణాం పిశాచోరగరక్షసామ్,
పశ్యతాం తన్మహాయుద్ధం పప్తరాత్రమవర్తత. 65

ప్ర. అ. దేవదానవయక్షాణామ్=దేవతలు, దానవులు, యక్షులు, పిశాచోరగ

రక్షసామ్=పిశాచములు ఉరగులు, రాక్షసులు, పశ్యతామ్=చూచుచుండగా, తత్=ఆ, మహాయుద్ధమ్=మహాయుద్ధము, సప్తరాత్రమ్=ఏడు రోజులు, అవర్తత=జరిగెను.

తా. దేవ - దానవ - యక్ష - పిశాచ - ఉరగ - రాక్షసులు చూచుచుండగా ఆ మహాయుద్ధము ఏడు రోజులు జరిగెను. 65

మూ. నైవ రాత్రిం న దివసం న ముహూర్తం న చ క్షణమ్,
రామరావణయోర్యుద్ధం విరామముపగచ్ఛతి. 66

ప్ర. అ. రామరావణయోఃరామరావణులయొక్క, యుద్ధమ్=యుద్ధము, రాత్రిమ్=రాత్రిని (రాత్రియందు), విరామమ్=విరామమును, న ఉపగచ్ఛతి=పొందలేదు. దివసమ్=పగలు, న=పొందలేదు. ముహూర్తమ్=ముహూర్తమును, న=పొందలేదు, క్షణం చ=క్షణమును కూడ, న=పొందలేదు.

తా. ఆ రామరావణయుద్ధమునకు రాత్రి గాని, పగలు గాని, ఒక ముహూర్తము గాని, ఒక్క క్షణము గాని విరామము లేకుండెను. 66

మూ. దశరథసుతరాక్షసేన్ద్రియో
ర్జయమనవేక్ష్య రణే స రాఘవస్య,
సురవరరథసారథిర్మహాత్మా
రణరతరామమువాచ వాక్యమాశు. 67

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే సప్తోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. దశరథసుతరాక్షసేన్ద్రియోఃరామరావణులయొక్క, రణే=యుద్ధమునందు, రాఘవస్య=రామునియొక్క, జయమ్=జయమును, అనవేక్ష్య=చూడక, మహాత్మా=మహాత్ముడైన, సఃఆ, సురవరరథసారథిఃమహేంద్రరథసారథి, రణరతరామమ్=యుద్ధమునందు ఆసక్తుడై ఉన్న రాముణ్ణి గూర్చి, ఆశు=శీఘ్రముగా,వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. రామరావణుల మధ్య జరుగుచున్న ఆ యుద్ధములో రాము డింకా జయించకుండుట చూచి మహాత్ముడైన మాతలి, యుద్ధాసక్తుడైన రాముని తో శీఘ్రముగా ఇట్లు పలికెను. 67

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఏడవ సర్గ సమాప్తము.

# అథ అష్టోత్తరశతతమః సర్గః

*[రాముడు రావణుని సంహరించుట.]*

మూ. అథ సంస్మారయామాస మాతలీ రాఘవం తదా,
అజానన్నివ కిం వీర త్వమేనమనువర్తసే. 1

ప్ర. అ.అథ=పిమ్మట, తదా=అప్పుడు, మాతలిః=మాతలి రాఘవమ్=రాముణ్ణి, సంస్మారయామాస= స్మరింపచేసెను. వీర=ఓ! వీరుడా! అజానన్నివ=ఏమీ ఎరుగనివాడు వలె, త్వమ్=నీవు, ఏనమ్=వీనిని, కిమ్=ఎందుకు, అనువర్తసే=అనువర్తించుచున్నావు?

తా. అప్పుడు మాతలి రామునకు జ్ఞాపకము చేసెను. "ఓ! వీరుడా! ఏమీ తెలియనివాడవు వలె ఎందుకు ఈతనితో ఇంతసేపు యుద్ధము చేయుచున్నావు?" 1

మూ. విసృజాస్మై వధాయ త్వమస్త్రం పైతామహం ప్రభో,
వినాశకాలః కథితో యః సురైః సోఽద్య వర్తతే. 2

ప్ర. అ. ప్రభో=ఓ! ప్రభూ! త్వమ్=నీవు, వధాయ=వీని సంహారముకొరకు, అస్మై=వీనికి, పైతామహమ్=బ్రహ్మదేవుని సంబంధమైన, అస్త్రమ్=అస్త్రమును, విసృజ=విడువుము. సురైః=దేవతలచేత, యః=ఏ, వినాశకాలః=వినాశకాలము, కథితః=చెప్పబడినదో, సః=అది, అద్య=ఇప్పుడు, వర్తతే=ఉన్నది.

తా. ఓ! సర్వసమర్థుడా! ఈతనిని చంపుటకు బ్రహ్మాస్త్రమును ప్రయోగించుము. దేవతలు చెప్పిన వీని వినాశకాలము ఇప్పుడు వచ్చి ఉన్నది.2

మూ. తతః సంస్మారితో రామస్తేన వాక్యేన మాతలేః,
జగ్రాహ స శరం దీప్తం నిఃశ్వసన్తమివోరగమ్, 3
యం తస్మై ప్రథమం ప్రాదాదగస్త్యో భగవాన్ఋషిః,
బ్రహ్మదత్తం మహాబాణమమోఘం యుధి వీర్యవాన్. 4

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మాతలేః=మాతలియొక్క, తేన వాక్యేన=ఆ వాక్యముచేత, సంస్మారితః=స్మరింపచేయబడిన, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రామః=ఆ రాముడు, బ్రహ్మదత్తమ్=బ్రహ్మచేత ఇవ్వబడిన, యుధి=యుద్ధము

నందు, అమోఘమ్=వ్యర్థము కాని, యమ్=ఏ, మహాబాణమ్=గొప్ప బాణమును, ప్రథమమ్=పూర్వము, భగవాన్=భగవంతుడైన, అగస్త్యఃఋషిఃఅగస్త్య ఋషి, తస్మై=ఆతనికి, ప్రాదాత్=ఇచ్చెనో, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, నిఃశ్వసన్తమ్=బుసకొట్టుచున్న, ఉరగమ్ ఇవ=సర్పము వలె ఉన్న, శరమ్=బాణమును, జగ్రాహ=గ్రహించెను.

తా. పిమ్మట మాతలి వాక్యముచేత స్మరింపజేయబడిన పరాక్రమశాలియైన ఆ రాముడు, బ్రహ్మచేత ఇవ్వబడిన, యుద్ధములో తిరుగు లేని ఏ బాణమును పూర్వము భగవంతుడైన అగస్త్యుడు తన కిచ్చెనో అట్టి, బుసలు కొట్టుచున్న పాము వలె ఉన్న ప్రకాశించుచున్న బాణమును తీసెను. 3, 4

మూ. బ్రహ్మణా నిర్మితం పూర్వమిన్ద్రార్థమమితౌజసా,
దత్తం సురపతేః పూర్వం త్రిలోకజయకాఙ్క్షిణః. 5

ప్ర. అ. (మూడవ శ్లోకము మొదలు పన్నెండవ శ్లోకము వరకు అన్ని శ్లోకాలకు ఒకటే అన్వయము). పూర్వమ్=పూర్వము, ఇన్ద్రార్థమ్=ఇంద్రుని నిమిత్తము, అమితౌజసా=గొప్ప తేజస్సు గల, బ్రహ్మణా=బ్రహ్మదేవునిచేత, నిర్మితమ్=నిర్మింపబడిన, పూర్వమ్=పూర్వము, త్రిలోకజయకాఙ్క్షిణఃమూడు లోకముల జయమును కోరు, సురపతేఃదేవేంద్రునకు, దత్తమ్=ఇవ్వబడిన (బాణమును గ్రహించెను.)

తా. పూర్వము గొప్ప తేజస్సు గల బ్రహ్మదేవుడు దీనిని ఇంద్రుని కొరకై నిర్మించి మూడు లోకములను జయించుటకై ఆతనికి ఇచ్చెను. 5

మూ. యస్య వాజేషు పవనః ఫలే పావకభాస్కరౌ,
శరీరమాకాశమయం గౌరవే మేరుమన్దరౌ. 6

ప్ర. అ. యస్య=దేనియొక్క, వాజేషు=వేగసాధనములైన రెక్కలయందు, పవనఃవాయువు, ఫలే=ములికియందు, పావకభాస్కరౌ=అగ్నిసూర్యులూ, గౌరవే=బరువునందు, మేరుమన్దరౌ=మేరుమందరపర్వతములూ అధిష్ఠానదేవతలుగా ఉన్నారో, శరీరమ్=శరీరము, ఆకాశమయమ్=ఆకాశస్వరూపమో (బ్రహ్మస్వరూపమో) అట్టి శరమును గ్రహించెను.

తా. దాని వేగసాధనములైన రెక్కలయందు వాయువు, ములికియందు అగ్నిసూర్యులు, బరువునందు మేరుమందరపర్వతములు అధిష్ఠానదేవతలుగా ఉందురు. దాని శరీరము బ్రహ్మమయము. 6

మూ. జాజ్వల్యమానం వపుషా సుపుఙ్ఖం హేమభూషితమ్,
తేజసా సర్వభూతానాం కృతం భాస్కరవర్చసమ్. 7

ప్ర. అ. వపుషా=దేహముచేత, జాజ్వల్యమానమ్=ప్రజ్వలించుచున్నది, సుపుఙ్ఖమ్=మంచి పొన్నుగలది, హేమభూషితమ్=బంగారముచేత అలంకరించబడినది, సర్వభూతానామ్=సమస్తభూతములయొక్క, తేజసా=తేజస్సుచేత, కృతమ్=చేయబడినది, భాస్కరవర్చసమ్=సూర్యునివంటి కాంతి గలదీ (అయిన బాణమును గ్రహించెను.)

తా. దాని శరీరము మంటలతో నిండి ఉండెను. బంగారముచేత అలంకరించిన దాని పొన్ను చక్కగా ఉండెను. అది సకలభూతములలోని తేజస్సును తీసి దానితో నిర్మింపబడెను. సూర్యునివంటి కాంతితో ఉండెను. 7

మూ. సధూమమివ కాలాగ్నిం దీప్తమాశీవిషోపమమ్,
నరనాగాశ్వవృన్దానాం భేదనం క్షిప్రకారిణమ్. 8

ప్ర. అ. సధూమమ్=ధూమముతోకూడిన, కాలాగ్నిమ్ ఇవ=కాలాగ్నివలె, దీప్తమ్=ప్రజ్వలించుచున్నది, ఆశీవిషోపమమ్=సర్పము వలె ఉన్నది, నరనాగాశ్వవృన్దానామ్=నరుల, గజముల, అశ్వముల సముదాయములకు, భేదనమ్=బద్దలుకొట్టునది, క్షిప్రకారిణమ్=శీఘ్రముగా పని చేయునది, (అయిన బాణమును గ్రహించెను.)

తా. సర్పము వంటి ఆ బాణము ధూమముతో కూడిన ప్రళయకాలాగ్ని వలె ప్రజ్వలించుచుండెను. నరుల, గజముల, అశ్వముల సముదాయములను బ్రద్దలుకొట్టినది. శీఘ్రముగా పనిచేయును. 8

మూ. ద్వారాణాం పరిఘాణాం చ గిరీణాం చాపి భేదనమ్,
నానారుధిరదిగ్ధాఙ్గం మేదోదిగ్ధం సుదారుణమ్. 9

ప్ర. అ. ద్వారాణామ్=ద్వారములకు, పరిఘాణామ్=కోటగడియలకు, గిరీణాం చాపి=పర్వతములకు, భేదనమ్=భేదనము చేసినది, నానారుధిరదిగ్ధాఙ్గమ్=అనేకవిధములైన రక్తములచేత పూయబడిన శరీరము గలది, మేదోదిగ్ధమ్=కొవ్వుచేత పూయబడినది, సుదారుణమ్=చాల భయంకరమూ (అయిన బాణమును గ్రహించెను.)

తా. ఆ బాణము ఎన్నో ద్వారములను, కోట గడియలను, పర్వతములను బ్రద్దలుకొట్టెను. దాని శరీరము అనేకవిధములైన రక్తముచేత, కొవ్వుచేత పూయబడి చాల భయంకరముగా ఉండెను. 9

మూ. వజ్రసారం మహానాదం నానాసమితిదారణమ్,
పర్వవిత్రాసనం భీమం శ్వసన్తమివ పన్నగమ్. 10

ప్ర. అ. వజ్రసారమ్=వజ్రమువంటి సారము గలది, మహానాదమ్=గొప్ప ధ్వని గలది, నానాసమితిదారణమ్=అనేకయుద్ధములందు చీల్చివేయునది,

సర్వవిత్రాసనమ్=అందరినీ భయపెట్టునదీ, శ్వసన్తమ్=బుసలుగొట్టుచున్న, పన్నగమ్ ఇవ=సర్పము వలె ఉన్నది. (అయిన బాణమును గ్రహించెను.)

తా. ఆ బాణము వజ్రమువంటి సారము గలది. గొప్ప ధ్వని చేయునది, అనేక యుద్ధములలో శత్రుసైన్యాదులను చీల్చివేసినది. అందరినీ భయపెట్టునది. బుసలు కొట్టుచున్న పామువలె భయంకరముగా ఉన్నది. 10

మూ. కఙ్కగృధ్రబకానాం చ గోమాయుగణరక్షసామ్,
నిత్యం భక్షప్రదం యుద్ధే యమరూపం భయావహమ్. 11

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, కఙ్కగృధ్రబకానాం చ=డేగలకు, గ్రద్దలకు, కొంగలకు, గోమాయుగణరక్షసామ్=నక్కల గుంపులకు రాక్షసులకు, నిత్యమ్=నిత్యము, భక్షప్రదమ్=ఆహారము నిచ్చునది, యమరూపమ్=యమునివంటి రూపము గలది, భయావహమ్=భయమును కలిగించునది అయిన బాణమును గ్రహించెను.

తా. ఆ బాణము నిత్యమూ యుద్ధములో డేగలకు, గ్రద్దలకు, నక్కల గుంపులకు, రాక్షసులకు ఆహారము నిచ్చుచుండును. యముని వంటి రూపముతో భయంకరముగా ఉండును. 11

మూ. నన్దనం వానరేన్ద్రాణాం రక్షసామవసాదనమ్,
వాజితం వివిధైర్వాజైశ్చారుచిత్రైర్గరుత్మతః. 12

ప్ర. అ. వానరేన్ద్రాణామ్=వానరనాయకులకు, నన్దనమ్=ఆనందకరము, రక్షసామ్=రాక్షసులకు, అవసాదనమ్=వినాశకరము, గరుత్మతః=గరుత్మంతునియొక్క, చిత్రైః=చిత్రవర్ణములైన, వివిధైః=అనేకవిధములైన, వాజైః=రెక్కలచేత, వాజితమ్=వేగము కలదిగా చేయబడినదీ (అయిన బాణమును గ్రహించెను.)

తా. ఆ బాణము వానరనాయకులకు ఆనందము కలిగించునది. రాక్షసులను వశింపచేయునది. గరుత్మంతుని విచిత్రవర్ణములు గల అనేకవిధములైన రెక్కలు కట్టి మంచి వేగము ఉండునట్లు చేయబడినది. 12

మూ. తముత్తమేషుం లోకానామిక్ష్వాకుభయనాశనమ్,
ద్విషతాం కీర్తిహరణం ప్రహర్షకరమాత్మనః. 13
అభిమన్త్ర్య తతో రామస్తం మహేషుం మహాబలః,
వేదప్రోక్తేన విధినా సందధే కార్ముకే బలీ. 14

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, బలీ=బాహుబలముగల, రామః=రాముడు, లోకానామ్=లోకములలో, ఉత్తమేషుమ్=ఉత్తమబాణ మైనది,

ఇక్ష్వాకుభయనాశనమ్=ఇక్ష్వాకువంశీయుల భయమును నశింపచేయునది, ద్విషతామ్=శత్రువులయొక్క, కీర్తిహరణమ్=కీర్తిని హరించునది, ఆత్మనఃతనకు, ప్రహర్షణమ్=సంతోషము కలిగించునది అయిన, తమ్=ఆ, మహేషుమ్=మహాబాణమును, వేదప్రోక్తేన=వేదోక్తమైన, విధినా=విధానముచేత, అభిమన్త్ర్య=అభిమంత్రించి, కార్ముకే=ధనస్సునందు, సందధే=సంధించెను.

తా. ఆ బాణము మూడు లోకములలోను ఉత్తమమైనది. ఇక్ష్వాకువంశీయుల భయమును నశింపచేయునది. శత్రువుల కీర్తిని హరించునది. తనకు సంతోషము కలిగించునది. మహాబలశాలియైన రాముడు ఆ మహాబాణమును వేదోక్తప్రకారము అభిమంత్రించి ధనస్సుమీద సంధించెను. 13, 14

మూ. తస్మిన్ సంధీయమానే తు రాఘవేణ శరోత్తమే,
సర్వభూతాని సంత్రేసుశ్చాల చ వసుంధరా. 15

ప్ర. అ. రాఘవేణ=రామునిచేత, తస్మిన్=ఆ, శరోత్తమే=ఉత్తమమైన బాణము,. సంధీయమానే=సంధింపబడుచుండగా, సర్వభూతాని=సకలభూతములు, సంత్రేసుఃభయపడినవి. వసుంధరా=భూమి, చచాల=చలించెను.

తా. రాముడు శ్రేష్ఠమైన ఆ బాణమును సంధించుచున్నప్పుడు సకలభూతములు భయపడినవి. భూమి కంపించెను. 15

మూ. స రావణాయ సంక్రుద్ధో భృశమాయమ్య కార్ముకమ్,
చిక్షేప పరమాయత్తఃశరం మర్మవిదారణమ్. 16

ప్ర. అ. సంక్రుద్ధఃకోపించిన, సఃఆ రాముడు, కార్ముకమ్=ధనస్సును, భృశమ్=మిక్కిలి, ఆయమ్య=వంచి, పరమాయత్తఃమిక్కిలి సావధానచిత్తుడై, మర్మవిదారణమ్=మర్మస్థలమును చీల్చివేయు, శరమ్=ఆ బాణమును,రావణాయ=రావణునికొరకు, చిక్షేప=ప్రయోగించెను.

తా. కోపించిన ఆ రాముడు ధనస్సును బాగా లాగి, సావధానచిత్తుడై మర్మస్థానమును చీల్చివేయు ఆ బాణమును రావణునిపై ప్రయోగించెను. 16

మూ. స వజ్ర ఇవ దుర్ధర్ష వజ్రిబాహువిసర్జితః,
కృతాన్త ఇవ చావార్యో న్యపతద్రావణోరసి. 17

ప్ర. అ. వజ్రిబాహువిసర్జితఃఇంద్రుని బాహువుచేత విడవబడిన, వజ్రఃఇవ=వజ్రము వలె, దుర్ధర్షఃఎదిరింప శక్యము కానిది, కృతాన్తఃఇవ=యముడు వలె, అవార్యఃనివారింప శక్యము కానిదీ అయిన, సఃఆ బాణము, రావణోరసి=రావణుని వక్షఃస్థలమునందు, న్యపతత్=పడెను.

తా. ఇంద్రుని బాహువుచేత ప్రయోగింపబడిన వజ్రాయుధము వలె ఎదిరింప శక్యము కానిది, యముడు వలె నివారింప శక్యము కానిదీ అయిన ఆ బాణము రావణుని వక్షఃస్థలముమీద పడెను. 17

మూ. స విసృష్టో మహావేగః శరీరాన్తకరః శరః,
చిచ్ఛేద హృదయం తస్య రావణస్య దురాత్మనః. 18

ప్ర. అ. విసృష్టఃవిడవబడిన, మహావేగఃగొప్ప వేగము గల, శరీరాన్తకరఃశరీరమును అంత మొందించు, సఃశరఃఆ బాణము, దురాత్మనఃదురాత్ముడైన, తస్యఆ, రావణస్యరావణునియొక్క, హృదయమ్హృదయమును, బిభేదభేదించెను.

తా. శరీరమును అంత మొందించు మహావేగము గల ఆ బాణము ఆ విధముగా విడవబడినదై దురాత్ముడైన ఆ రావణుని హృదయమును బ్రద్దలు కొట్టెను. 18

మూ. రుధిరాక్తః స వేగేన శరీరాన్తకరః శరః,
రావణస్య హరన్ ప్రాణాన్ వివేశ ధరణీతలమ్. 19

ప్ర. అ. శరీరాన్తకరఃశరీరమును అంతమొందించు, సఃశరఃఆ బాణము, వేగేనవేగముతో, రావణస్యరావణునియొక్క, ప్రాణాన్ప్రాణములను, హరన్హరించుచు, రుధిరాక్తఃరక్తముచేత పూయబడినదై, ధరణీతలమ్నేలను, వివేశప్రవేశించెను.

తా. శరీరమును అంత మొందించు ఆ బాణము వేగముగా వెళ్ళి రావణుని ప్రాణములను హరించి, రక్తముచేత పూయబడినదై నేలలో ప్రవేశించెను.

మూ. స శరో రావణం హత్వా రుధిరార్ద్రీకృతచ్ఛవిః,
కృతకర్మా నిభృతవత్స్వతూణీం పునరావిశత్. 20

ప్ర. అ. సఃశరఃఆ బాణము, రావణమ్రావణుణ్ణి, హత్వాచంపి, రుధిరార్ద్రీకృతచ్ఛవిఃరక్తముచేత తడిగా చేయబడిన కాంతిగలదై, కృతకర్మాచేయు బడిన పని గలదై, నిభృతవత్రహస్యముగా వలె, స్వతూణీమ్తన అంబులపొదిని, పునఃమరల, ఆవిశత్ప్రవేశించెను.

తా. ఆ బాణము రావణుణ్ణి సంహరించి, రక్తముచేత తడిసి, తాను చేయవలసిన పని చేసిన పిమ్మట చడీ చప్పుడూ లేకుండ తానుండు అంబులపొదిలోనికి మరల ప్రవేశించెను. 20

మూ. తస్య హస్తాద్ధతస్యాశు కార్ముకం చ ససాయకమ్,
నిపపాత సహ ప్రాణైర్భ్రశ్యమానస్య జీవితాత్. 21

ప్ర. అ. హతస్య=చంపబడిన, జీవితాత్=జీవితమునుండి, భ్రశ్యమానస్య=భ్రష్టుడగుచున్న (దూరమగుచున్న), తస్య=వానియొక్క, హస్తాత్=హస్తమునుండి, ససాయకమ్=బాణముతో కూడిన, కార్ముకమ్=ధనస్సు, ఆశు=శీఘ్రముగా, ప్రాణైః సహ=ప్రాణాలతో కూడ, నిపపాత=పడెను.

తా. ఆ విధముగా చంపబడి జీవితమును కోల్పోవుచున్న ఆ రావణుని హస్తమునుండి బాణముతో కూడిన ధనస్సు క్రింద పడెను. ప్రాణములు పోయెను. 21

మూ. గతాసుర్భీమవేగస్తు నైర్ఋతేన్ద్రో మహాద్యుతిః,
పపాత స్యన్దనాద్భూమౌ వృత్రో వజ్రహతో యథా. 22

ప్ర.అ. భీమవేగః=భయంకరమైన వేగము గలవాడు, మహాద్యుతిః=గొప్ప కాంతి కలవాడూ అయిన, నైర్ఋతేన్ద్రః=ఆ రాక్షసరాజు, గతాసుః=పోయిన ప్రాణములు గలవాడై, వజ్రహతః=వజ్రాయుధముచేత కొట్టబడిన, వృత్రః యథా=వృత్రాసురుడు వలె, స్యన్దనాత్=రథమునుండి, భూమౌ=నేలమీద, పపాత=పడెను.

తా. భయంకరమైన వేగము, గొప్ప తేజస్సు గల ఆ రావణుడు ప్రాణములు విడచి, వజ్రాయుధము చేత కొట్టబడిన వృత్రాసురుడు వలె రథముపైనుండి నేలమీద పడెను. 22

మూ. తం దృష్ట్వా పతితం భూమౌ హతశేషా నిశాచరాః,
హతనాథా భయత్రస్తాః సర్వతః సంప్రదుద్రువుః. 23

ప్ర. అ. భూమౌ=నేలమీద,పతితమ్=పడిన, తమ్=ఆ రావణుణ్ణి, దృష్ట్వా=చూచి, హతశేషాః=చంపబడగా మిగిలిన, నిశాచరాః=రాక్షసులు, హతనాథాః=చంపబడిన ప్రభువు కలవారై, భయత్రస్తాః=అపాయమునుండి భయపడినవారై, సర్వతః=అన్ని వైపులా, సంప్రదుద్రువుః=పారిపోయిరి.

తా. నేలమీద పడిపోయిన ఆ రావణుణ్ణి చూచి చంపగా మిగిలిన రాక్షసు లందరూ ప్రభువు మరణించుటచేత భయాక్రాంతులై అన్ని వైపులకు పారిపోయిరి. 23

మూ. సర్వతశ్చాభిపేతుస్తాన్ వానరా ద్రుమయోధినః,
దశగ్రీవవధం దృష్ట్వా వానరా జితకాశినః. 24

ప్ర. అ. ద్రుమయోధినః=వృక్షములతో యుద్ధము చేయు, వానరాః=

వానరులు, తాన్=వాళ్ళను, సర్వతః=అన్ని వైపులా, అభిపేతుః=ఎదిరించి వెళ్ళిరి. దశగ్రీవవధమ్=రావణుని వధను, దృష్ట్వా=చూచి, వానరాః=వానరులు, జితకాశినః=జయముచేత ప్రకాశించువారు అయిరి.

తా. వృక్షములతో యుద్ధము చేయు వానరులు పారిపోవుచున్న ఆ రాక్షసులను అన్ని వైపులనుండి ఎదిరించిరి. రావణుని వధను చూచి వానరులందరు విజయముచేత ప్రకాశించిరి (ఆనందించిరి). 24

మూ. అర్దితా వానరైర్భ్రిష్టా లఙ్కామభ్యపతన్ భయాత్,
హతాశ్రయత్వాత్కరుణైర్బాష్పప్రస్రవణైర్ముఖైః. 25

ప్ర. అ. వానరైః=వానరులచేత, అర్దితాః=పీడింపబడిన ఆ రాక్షసులు, భ్రిష్టాః=పారిపోయినవారై, భయాత్=భయమువలన, హతాశ్రయత్వాత్=చంపబడిన ఆశ్రయము కలవారగుటవలన, కరుణైః=దీనములైన, బాష్పప్రస్రవణైః=కన్నీళ్లు కార్చుచున్న, ముఖైః=ముఖములతో, లఙ్కామ్=లంకను గూర్చి, అభ్యపతన్=పరుగెత్తి వెళ్లిరి.

తా. వానరులచేత పీడింపబడిన ఆ రాక్షసులు పారిపోయి తమకు ఆశ్రయము నిచ్చు రావణుడు చంపబడుటచే దీనములైన, కన్నీళ్లు కార్చుచున్న ముఖములతో, భయాక్రాంతులై లంకకు పరుగెత్తిరి. 25

మూ. తతో వినేదుః సంహృష్టా వానరా జితకాశినః,
వదన్తో రాఘవజయం రావణస్య చ తద్వధమ్. 26

ప్ర. అ. తతః=అటుపిమ్మట, జితకాశినః=జయముచేత ప్రకాశించుచున్న, వానరాః=వానరులు, సంహృష్టాః=సంతోషించినవారై, రాఘవజయమ్=రాముని జయమును, రావణస్య=రావణునియొక్క, తద్వధం చ=ఆ రామునిచేత వధనూ కూర్చి, వదన్తః=చెప్పుకొనుచున్నవారై, వినేదుః=ధ్వని చేసిరి.

తా. పిమ్మట విజయముతో ప్రకాశించుచున్న వానరులు సంతోషించుచు రాముని విజయమును, రాముడు రావణుని సంహరించుటను గూర్చి చెప్పుకొనుచు హర్షధ్వానములు చేసిరి. 26

మూ. అథాన్తరిక్షే వ్యనదత్సౌమ్యస్త్రిదశదున్దుభిః,
దివ్యగన్ధవహస్తత్ర మారుతః సుసుఖో వవౌ. 27

ప్ర. అ. అథ=అటుపిమ్మట, అన్తరిక్షే=ఆకాశమునందు, సౌమ్యః=సౌమ్యమైన, త్రిదశదున్దుభిః=దేవతల దుందుభి, వ్యనదత్=మ్రోగెను. తత్ర=అక్కడ, దివ్యగన్ధవహః=దివ్యగంధమును మోయుచున్న, సుసుఖః=చాల సుఖకరమైన, మారుతః=వాయువు, వవౌ=వీచెను.

తా. అప్పుడు దేవదుందుభి మధురముగా మ్రోగెను. అక్కడ దివ్యమైన సుగంధమును వహించుచు వాయువు సుఖకరముగా వీచెను. 27

మూ. నిపపాతాన్తరిక్షాచ్చ పుష్పవృష్టిస్తదా భువి,
కిరన్తీ రాఘవరథం దురవాపా మనోహరా. 28

ప్ర. అ. తదా=అప్పుడు, అన్తరిక్షాత్=ఆకాశమునుండి, రాఘవరథమ్=రాముని రథమును, కిరన్తీ=చల్లుచు, దురవాపా=పొందుటకు శక్యముకాని, మనోహరా=మనోహరమైన, పుష్పవృష్టిః=పుష్పవర్షము, భువి=భూమిమీద, నిపపాత=పడెను.

తా. అప్పుడు ఇతరులకు ఎవరికీ లభించని మనోహరమైన పుష్పవర్షము రాముని రథముమీద పుష్పములు వెదజల్లుచు, ఆకాశమునుండి నేలమీద పడెను. 28

మూ. రాఘవస్తవసంయుక్తా గగనే చ విశుశ్రువే,
సాధు సాధ్వితి వాగగ్ర్యా దేవతానాం మహాత్మనామ్. 29

ప్ర. అ. మహాత్మనామ్=మహాత్ములైన, దేవతానామ్=దేవతలయొక్క, సాధు సాధు ఇతి=బాగు బాగు అని, రాఘవస్తవసంయుక్తా=రాముని స్తోత్రముతో కూడిన, అగ్ర్యా=శ్రేష్ఠమైన, వాక్=వాక్కు, గగనే=ఆకాశమునందు, విశుశ్రువే చ=వినబడెను కూడ.

తా. రాముణ్ణి స్తుతించు మహాత్ములైన దేవతలు పలికిన "బాగు బాగు" అను శ్రేష్ఠమైన వాక్కు ఆకాశమునందు వినబడెను. 29

మూ. ఆవివేశ మహాన్ హర్షో దేవానాం చారణైః సహ,
రావణే నిహతే రౌద్రే సర్వలోకభయంకరే. 30

ప్ర. అ. రౌద్రే=క్రూరుడు, సర్వలోకభయంకరే=సర్వలోకములకు భయంకరుడూ అయిన, రావణే=రావణుడు, నిహతే=చంపబడినవాడగుచుండగా, చారణైః=చారణులతో కూడ, దేవానామ్=దేవతలకు (ను), మహాన్=గొప్ప, హర్షః=సంతోషము, ఆవివేశ=ఆవేశించెను.

తా. క్రూరుడు, సర్వలోకభయంకరుడూ అయిన ఆ రావణుడు చంపబడగానే దేవతలు, చారణులు, గొప్ప సంతోషము పొందిరి. 30

మూ. తతః సకామం సుగ్రీవమబ్రవీదం చ విభీషణమ్,
చకార రాఘవః ప్రీతో హత్వా రాక్షసపుంగవమ్. 31

ప్ర. అ. ...గవమ్=రాక్షసశ్రేష్ఠుణ్ణి, హత్వా=

చంపి, ప్రీతఃసంతోషించిన, రాఘవఃరాముడు, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, అఙ్గదం చ=అంగదుణ్ణి, విభీషణం చ=విభీషణుణ్ణి, సకామమ్=తీరిన కోరిక గలవానినిగా, చకార=చేసెను.

తా. రావణుణ్ణి చంపి సంతోషించుచున్న రాముడు రావణసంహారముచేత సుగ్రీవాంగదవిభీషణుల కోరికను తీర్చెను. 31

మూ. తతఃప్రజగ్ముఃప్రశమం మరుద్గణా
దిశఃప్రసేదుర్విమలం నభోఽభవత్,
మహీ చకమ్పే న చ మారుతో వవౌ
స్థిరప్రభశ్చాప్యభవద్దివాకరః. 32

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, మరుద్గణాఃదేవతాగణములు, ప్రశమమ్=శాంతిని, ప్రజగ్ముఃపొందినవి. దిశఃదిక్కులు, ప్రసేదుఃప్రసన్నములైనవి. నభఃఆకాశము, విమలమ్=నిర్మలము, అభవత్=ఆయెను, మహీ=భూమి, న చకమ్పే=కంపించలేదు. మారుతఃవాయువు, వవౌ=వీచెను. దివాకరఃచాపి=సూర్యుడు కూడ, స్థిరప్రభఃస్థిరమైన కాంతి గలవాడు, అభవత్=ఆయెను.

తా. అప్పుడు దేవత లందరు మనఃశాంతి పొందిరి. దిక్కులు ప్రసన్నములైనవి. ఆకాశము నిర్మల మయ్యెను. భూమి కంపించలేదు. వాయువు సుఖకరముగా వీచెను. సూర్యుని కాంతి స్థిరముగా ఉండెను. 32

మూ. తతస్తు సుగ్రీవవిభీషణాఙ్గదాఃసుహృద్విశిష్టాఃసహలక్ష్మణాస్తదా,
సమేత్య హృష్టా విజయేన రాఘవం
రణేఽభిరామం విధినాభ్యపూజయన్. 33

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, సుహృద్విశిష్టాఃస్నేహితులతో కూడిన, సహలక్ష్మణాఃలక్ష్మణునితో కూడిన, సుగ్రీవవిభీషణాఙ్గదాఃసుగ్రీవవిభీషణాంగదులు, రణేయుద్ధమునందు, విజయేనవిజయముచేత, హృష్టాఃసంతోషించినవారై, అభిరామమ్=మనోహరుడైన, రామమ్=రాముణ్ణి, సమేత్య=చేరి, తదా=అప్పుడు, విధినా=నియమానుసారముగా, అభ్యపూజయన్=పూజించిరి.

తా. పిమ్మట సుగ్రీవవిభీషణాంగదులు, లక్ష్మణుడు, ఇతరమిత్రులు యుద్ధములో రాముని విజయముచేత సంతోషించి, ఆతనిని సమీపించి, మనోహరుడైన ఆ రాముణ్ణి యథావిధిగా పూజించిరి. (కొనియాడిరి). 33

మూ. స తు నిహతరిపుః స్థిరప్రతిజ్ఞః
స్వజనబలాభివృతో రణే రరాజ,
రఘుకులనృపనన్దనో మహౌజా
స్త్రిదశగణైరభిసంవృతో యథేన్ద్రిః. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే అష్టోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. నిహతరిపుః=చంపబడిన శత్రువు గల, స్థిరప్రతిజ్ఞః=స్థిరమైన ప్రతిజ్ఞ గల, మహౌజాః=గొప్ప తేజస్సు గల, రఘుకులనృపనన్దనః=రఘువంశరాజులకు ఆనందకరుడైన, సః=ఆ రాముడు, రణే=యుద్ధరంగమునందు, స్వజనబలాభివృతః=స్వజనులచేతను, సైన్యముచేతను చుట్టు వారుకొనబడిన, మహేన్ద్రిః ఇవ=మహేంద్రుడు వలె, రరాజ=ప్రకాశించెను.

తా. రఘువంశరాజులకు ఆనందకరుడైన ఆ రాముడు శత్రువును చంపి, ప్రతిజ్ఞను నిలుపుకొని, యుద్ధరంగములో తన మిత్రాదులతోను సైన్యముతోను కూడినవాడై, దేవతాగణములతో కూడిన ఇంద్రుడు వలె ప్రకాశించెను.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో సూటఎనిమిదవ సర్గ సమాప్తము.

# అథ నవాధిక శతతమః సర్గః

*[విభీషణుడు విలపించుట, రాముడు ఆతనిని ఊరడించి రావణునకు అంత్యసంస్కారము చేయు మని ఆతనిని ఆదేశించుట.]*

మూ. భ్రాతరం నిహతం దృష్ట్వా శయానం నిర్జితం రణే,
శోకవేగపరీతాత్మా విలలాప విభీషణః.

ప్ర. అ. రణే=యుద్ధమునందు, నిర్జితమ్=జయింపబడిన, నిహతమ్=చంపబడిన, శయానమ్=శయనించి యున్న, భ్రాతరమ్=సోదరుణ్ణి, దృష్ట్వా=చూచి, విభీషణః=విభీషణుడు, శోకవేగపరీతాత్మా=శోకవేగముతో కూడిన మనస్సు గలవాడై, విలలాప=విలపించెను.

తా. యుద్ధమునందు జయింపబడి, మృతుడై, శయనించి యున్న సోదరుణ్ణి చూచి, శోకవేగముతో కూడిన మనస్సు కలవాడై విభీషణుడు విలపించెను. 1

మూ. వీర విక్రాన్త విఖ్యాత ప్రవీణ నయకోవిద,
మహార్హశయనోపేత కిం శేషే నిహతో భువి. 2

ప్ర. అ. వీర=వీరుడా! విక్రాన్త=పరాక్రమించువాడా! విఖ్యాత=ప్రసిద్ధుడా! ప్రవీణ=సమర్థుడా! నయకోవిద=నీతియందు పండితుడా, మహార్హశయనోపేత=అమూల్యములైన శయనములు కలవాడా! నిహతః=చంపబడినవాడవై, భువి=నేలమీద, కిమ్=ఎందువలన, శేషే=శయనించి ఉన్నావు?

తా. వీరుడా! పరాక్రమించువాడా! సమర్థుడా! నీతిని ఎరిగినవాడా! అమూల్యమైన శయనములు కలవాడా! నీవు చంపబడి నేలమీద పడియున్నావేమి? 2

మూ. నిక్షిప్య దీర్ఘౌ నిశ్చేష్టౌ భుజావజ్గదభూషితౌ,
ముకుటేనాపవృత్తేన భాస్కరాకారవర్చసా. 3

ప్ర. అ. అజ్గదభూషితౌ=బాహుపురులచేత అలంకరింపబడిన, నిశ్చేష్టౌ=చేష్టలేని, భుజౌ=భుజములను, నిక్షిప్య=పడవేసి, అపవృత్తేన=తిరిగిపోయిన, భాస్కరాకారవర్చసా=సూర్యుని వంటి ఆకారము తేజస్సు గల, ముకుటేన=కిరీటముతో, (ఎందుచేత · శయనించినావు?).

తా. బాహుపురులచేత అలంకరింపబడిన, కదలని భుజాలను నేలమీద పడవేసి, సూర్యునివంటి కాంతి గల కిరీటము తిరిగిపోగా ఎందుకు పడిఉన్నావు?

మూ. తదిదం వీర సంప్రాప్తం యన్మయా పూర్వమీరితమ్,
కామమోహపరీతస్య యత్తన్న రుచితం తవ. 4

ప్ర. అ. వీర=వీరుడా! మయా=నాచేత, యత్=ఏది, పూర్వమ్=పూర్వము నందే, ఈరితమ్=చెప్పబడినదో, యత్=ఏది, కామమోహపరీతస్య=కామమోహములతో కూడిన, తవ=నీకు, న రుచితమ్=ఇష్టము కాలేదో, తత్=ఆ, ఇదమ్=ఇది, ప్రాప్తమ్=వచ్చినది.

తా. నేను నీకు పూర్వమే ఏది చెప్పి ఉన్నానో, కామమోహములతో నిండిన మనస్సుతో ఉన్న నీకు ఏది ఇష్టము కాలేదో అదే వచ్చినది. 4

మూ. యన్న దర్పాత్ ప్రహస్తో వా నేన్ద్రజిన్నాపరే జనాః,
న కుమ్భకర్ణోఽతిరథో నాతికాయో నరాన్తకః, 5
న స్వయం త్వమమన్యేథాస్తస్యోదర్కోఽయమాగతః.

ప్ర. అ. యత్=దేనిని, దర్పాత్=గర్వమువలన, ప్రహస్తో వా=ప్రహస్తుడు, న=అంగీకరించలేదో, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు కాని, అపరే జనాః=ఇతరజనులు గాని, న=అంగీకరించలేదో, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, న=అంగీకరించలేదో, అతిరథః=అతిరథుడు, అతికాయః=అతికాయుడు, నరాన్తకః=నరాంతకుడు, న=అంగీకరించలేదో, స్వయమ్=స్వయముగా, త్వమ్=నీవు, న అమన్యేథాః=అంగీకరించలేదో, తస్య=దానియొక్క, అయమ్=ఈ, ఉదర్కః=ఫలము, ఆగతః=వచ్చినది.

తా. ప్రహస్తుడు కాని, ఇంద్రజిత్తు గాని, ఇతరులు గాని, కుంభకర్ణుడు గాని, అతిరథుడు గాని, అతికాయుడు కాని, నరాంతకుడు గాని, స్వయముగా నేను కాని దేనిని అంగీకరించలేదో దాని ఫలిత మిదిగో వచ్చినది. 5

మూ. గతః సేతుః సునీతీనాం గతో ధర్మస్య విగ్రహః, 6
గతః సత్త్వస్య సంక్షేపః ప్రస్తావానాం గతిర్గతా,
ఆదిత్యః పతితో భూమౌ మగ్నస్తమసి చన్ద్రమాః, 7
చిత్రభానుః ప్రశాన్తార్చిర్వ్యవసాయో నిరుద్యమః,
అస్మిన్నిపతితే వీరే భూమౌ శస్త్రభృతాం వరే. 8

ప్ర. అ. శస్త్రభృతామ్=శస్త్రధారులలో, వరే=శ్రేష్ఠుడైన, అస్మిన్ వీరే=ఈ వీరుడు, భూమౌ=నేలమీద, నిపతితే=పడినవాడగుచుండగా, సునీతీనామ్=మంచి నీతులయొక్క, సేతుః=మర్యాద, గతః=పోయినది. ధర్మస్య=ధర్మముయొక్క,

విగ్రహః=శరీరము, గతః=పోయినది. సత్త్వస్య=బలముయొక్క, సంక్షేపః=ఒక్క చోట కలయిక, గతః=పోయినది. ప్రస్తావానామ్=ఉత్తమస్తుతులయొక్క, గతిః=గతి, గతా=పోయినది. ఆదిత్యః=సూర్యుడు, భూమౌ=నేలమీద, పతితః=పడినాడు. చన్ద్రిమాః=చంద్రుడు, తమసి=అంధకారములో, మగ్నః=మునిగినాడు. చిత్రభానుః=అగ్ని, ప్రశాన్తార్చిః=శాంతించిన జ్వాలలు కలది, వ్యవసాయః=ఉత్సాహము, నిరుద్యమః=ఉద్యమము లేనిది.

తా. శస్త్రధారులలో శ్రేష్ఠుడైన ఈ వీరుడు నేలమీద పడిపోవుటచే మంచి నీతుల మర్యాద పోయినది. ధర్మముయొక్క శరీరము పోయినది. ఒక్కచోట ప్రోగు చేయబడిన బలము పోయినది. మంచి స్తుతుల గతి పోయినది. సూర్యుడు నేలమీద పడిపోయినాడు. చంద్రుడు చీకట్లో మునిగినాడు. అగ్ని జ్వాలలు శాంతించినవి. ఉత్సాహము ఉద్యమము లేని దైనది. 6, 7

మూ. కిం శేషమిహ లోకస్య గతసత్త్వస్య సంప్రతి,
రణే రాక్షసశార్దూలే ప్రసుప్త ఇవ పాంసుషు. 8

ప్ర. అ. రాక్షసశార్దూలే=రాక్షసశ్రేష్ఠుడు, రణే=యుద్ధమునందు, పాంసుషు=పరాగములయందు, ప్రసుప్తే ఇవ=నిద్రించుచున్నట్లు ఉండగా, సంప్రతి=ఇప్పుడు, గతసత్త్వస్య=పోయిన బలము గల, లోకస్య=లోకమునకు, ఇహ=ఇప్పుడు, కిమ్=ఏమి, శేషమ్=మిగిలినది?

తా. రాక్షస శ్రేష్ఠుడైన ఈ రావణుడు రణరంగములో నిద్రించినట్లు పడియుండగా ఇప్పుడు ఈ లోకములో మిగిలినది ఏమున్నది? 8

మూ. ధృతిప్రవాలః ప్రసహాగ్ర్యపుష్ప
స్తపోబలః శౌర్యనిబద్ధమూలః,
రణే మహాన్ రాక్షసరాజవృక్షః
సంమర్దితో రాఘవమారుతేన. 9

ప్ర. అ. ధృతిప్రవాలః=ధైర్య మనే చిగురు కలది, ప్రసహాగ్ర్యపుష్పః=సహనశక్తియే శ్రేష్ఠమైన పుష్పములుగా గలది, తపోబలః=తపస్సు బలము గలది, శౌర్యనిబద్ధమూలః=శౌర్యమే దృఢమైన మొదలు కలది అయిన, మహాన్=గొప్ప, రాక్షసరాజవృక్షః=రావణు డనే వృక్షము, రాఘవమారుతేన=రాము డనే వాయువుచేత, రణే=యుద్ధమునందు, సంమర్దితః=పడగొట్టబడినది.

తా. ధైర్యమనే చిగురు, సహనశక్తి అనే శ్రేష్ఠమైన పుష్పము, తపస్సనే బలము, శౌర్య మనే దృఢమైన మొదలు గల రాక్షసరా జనే వృక్షమును, యుద్ధములో రాము డనే వాయువు పడగొట్టివేసెను. 9

మూ. తేజోవిషాణః కులవంశవంశః
కోపప్రసాదాపరగాత్రహస్తః,
ఇక్ష్వాకుసింహావగృహీతదేహః
సుప్తః క్షితౌ రావణగన్ధహస్తీ. 10

ప్ర. అ. తేజోవిషాణః=తేజస్సు అనే దంతములు గలది, కులవంశవంశః=కులము వంశము అనే వెన్నెముక గలది, కోపప్రసాదాపరగాత్రహస్తః=కోపము అనుగ్రహము అను శరీరము వెనుకభాగము తొండము కలది అయిన, రావణగన్ధహస్తీ=రావణు డనే మదగజము, ఇక్ష్వాకుసింహావగృహీతదేహః=రాము డనే సింహముచేత ఆక్రమింపబడిన దేహము కలదై, క్షితౌ=నేలమీద, సుప్తః=నిద్రించినది.

తా. తేజస్సు అనే దంతాలు, కులవంశము లనే వెన్నెముక, కోపము ప్రసాదము అనే శరీరము వెనుకభాగము, తొండము గల రావణు డనే మదగజము రాము డనే సింహము శరీరమును ఆక్రమింపగా నేలపై నిద్రించినది. 10

మూ. పరాక్రమోత్సాహవిజృమ్భితార్చి
ర్నిఃశ్వాసధూమః స్వబలప్రతాపః,
ప్రతాపవాన్ సంయతి రాక్షసాగ్ని
ర్నిర్వాపితో రామపయోధరేణ. 11

ప్ర. అ. పరాక్రమోత్సాహవిజృమ్భితార్చిః=పరాక్రమము ఉత్సాహము అను విజృంభించిన జ్వాలలు గలది, నిఃశ్వాసధూమః=నిట్టూర్పు లనే ధూమము కలది, స్వబలప్రతాపః=తన బల మనే ప్రతాపము కలది, సంయతి=యుద్ధము నందు, ప్రతాపవాన్=ప్రతాపము కలదీ అగు, రాక్షసాగ్నిః=రావణు డనే అగ్ని, రామపయోధరేణ=రాము డనే మేఘముచేత, నిర్వాపితః=ఆర్పివేయబడినది.

తా. పరాక్రమము ఉత్సాహమూ అనే విజృంభించిన జ్వాలలు కలది, నిట్టూర్పు లనే ధూమము కలది, తన బల మనే ప్రతాపముకలది, యుద్ధమునందు ప్రతాపము కలది అయిన రావణు డనే అగ్నిని రాము డనే మేఘము ఆర్పివేసినది.

మూ. సింహార్క్షలాఙ్గూలకకుద్విషాణః
పరాభిజిద్గన్ధనగన్ధహస్తీ,
రక్షోవృషశ్చాపలకర్ణచక్షుః
క్షితీశ్వరవ్యాఘ్రహతోఽవసన్నః. 12

ప్ర. అ. సింహార్క్షలాఙ్గూలకకుద్విషాణః=రాక్షసులనే తోక, మూపు, కొమ్ములు గలది, పరాభిజిత్=శత్రువులను జయించునది, గన్ధనగన్ధహస్తీ=ఉత్సాహ

మునందు మదగజమూ, **చాపలకర్ణచక్షుఃచపలత్వ** మను కర్ణములు నేత్రములు గలది అయిన, రక్షోవృషఃరాక్షసు డనే వృషభము, క్షితీశ్వరవ్యాఘ్రహతఃరాము డనే వ్యాఘ్రముచేత చంపబడినదై, అవసన్నఃనశించినది.

తా. రాక్షసులనే తోక, మూపు, కొమ్ములు గలది, శత్రువులను ఓడించునది, ఉత్సాహమునందు మదగజము వంటిది, చాపల్యమనే చెవులూ నేత్రములూ గలది అయిన రావణు డనే వృషభము రాము డనే వ్యాఘ్రముచేత చంపబడి నశించినది. 12

మూ. వదన్తం హేతుమద్వాక్యం పరిదృష్టార్థనిశ్చయమ్,
రామఃశోకసమావిష్టమిత్యువాచ విభీషణమ్. 13

ప్ర. అ. రామఃరాముడు, వదన్తమ్ఈ విధముగా పలుకుచున్న, శోకసమావిష్టమ్శోకావిష్టుడైన, విభీషణమ్విభీషణుణ్ణి గూర్చి, హేతుమత్హేతు వులు గలది, పరిదృష్టార్థనిశ్చయమ్చూడబడిన కార్యనిశ్చయము కలదీ అయిన, వాక్యమ్వాక్యమును, ఇతిఈ విధముగా, ఉవాచపలికెను.

తా. శోకముతో కూడి ఈ విధముగా పలుకుచున్న విభీషణునితో రాముడు యుక్తియుక్తము స్పష్టమైన కార్యనిశ్చయము కలదీ అయిన వాక్యమును ఇట్లు పలికెను. 13

మూ. నాయం వినష్టో నిశ్చేష్టఃసమరే చణ్డవిక్రమఃఅత్యున్నతమహోత్సాహఃపతితోఽయమశఙ్కితఃఅ

న శోచ్యన్తే=దుఃఖించబడరు.

తా. వృద్ధిని కోరుచు క్షత్రియధర్మమును అవలంబించి రణభూమియందు పడిపోయి మరణించినవారిని గూర్చి ఈ విధముగా దుఃఖించగూడదు. 15

మూ. యేన సేన్ద్రాస్త్రయో లోకాస్త్రాసితా యుధి ధీమతా,
తస్మిన్ కాలసమాయుక్తే న కాలః పరిశోచితుమ్. 16

ప్ర. అ. ధీమతా=బుద్ధిమంతుడైన, యేన=ఎవనిచేత, యుధి=యుద్ధమునందు, సేన్ద్రాః=ఇంద్రునితో కూడిన, త్రయః=మూడు, లోకాః=లోకములు, త్రాసితాః=భయపెట్టబడినవో, తస్మిన్=అట్టివాడు, కాలసమాయుక్తే=మరణముతో కూడినవాడగుచుండగా, పరిశోచితుమ్=దుఃఖించుటకు, కాలః=కాలము, న=కాదు.

తా. ఏ బుద్ధిమంతుడు యుద్ధములో ఇంద్రునితో కూడిన మూడు లోకాలను భయపెట్టినాడో అట్టివాడు మరణించగా అది విచారించుటకు తగిన సమయము కాదు. 16

మూ. నైకాన్తవిజయో యుద్ధే భూతపూర్వ్యః కదాచన,
పరైర్వా హన్యతే వీరః పరాన్వా హన్తి సంయుగే. 17

ప్ర. అ. కదాచన=ఎన్నడూ, యుద్ధే=యుద్ధమునందు, ఏకాన్తవిజయః=తప్పనిసరిగా విజయమును, న భూతపూర్వ్యః=పూర్వ మెప్పుడూ కలగలేదు. వీరః=వీరుడైనవాడు, సంయుగే=యుద్ధమునందు, పరైః=శత్రువులచేత, హన్యతే వా=చంపబడనైనా చంపబడును, పరాన్=శత్రువులను, హన్తి వా=చంపనైన చంపును.

తా. యుద్ధములో తప్పక విజయమే లభించు ననునది పూర్వము ఎన్నడూ జరగలేదు. వీరుడైనవాడు యుద్ధములో శత్రువులచేత చంపబడనైన చంపబడును లేదా శత్రువులను చంపును. 17

మూ. ఇయం హి పూర్వ్యైః సందిష్టా గతిః క్షత్రియసంమతా,
క్షత్రియో నిహతః సంఖ్యే న శోచ్య ఇతి నిశ్చయః. 18

ప్ర. అ. ఇయమ్=ఇది (చెప్పబోవునది), పూర్వ్యైః=ప్రాచీనులచేత, సందిష్టా=చెప్పబడిన, క్షత్రియసంమతా=క్షత్రియులకు తగిన, గతిః=గతి. సంఖ్యే=యుద్ధమునందు, నిహతః=చంపబడిన, క్షత్రియః=క్షత్రియుడు (శూరుడు), న శోచ్యః=విచారింపదగనివాడు, ఇతి=అని, నిశ్చయః=నిశ్చయము.

తా. యుద్ధములో మరణించిన శూరుణ్ణి గూర్చి విచారించకూడదు అనునది క్షత్రియులకు సంమతమైన పూర్వులు అంగీకరించిన పద్ధతి. 18

మూ. తదేవం నిశ్చయం దృష్ట్వా తత్త్వమాస్థాయ విజ్వరః,
యదిహానన్తరం కార్యం కల్ప్యం తదనుచిన్తయ. 19

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, ఏవమ్=ఇట్లు, నిశ్చయమ్=నిశ్చయమును, దృష్ట్వా=చూచి, తత్త్వమ్=తత్త్వమును, ఆస్థాయ=అవలంబించి, విజ్వరః=శోకములేనివాడవై, ఇహ=ఇక్కడ, అనన్తరమ్=అనంతరము, యత్=ఏ, కార్యమ్=కార్యము, కల్ప్యమ్=చేయదగినదో, తత్=దానిని, అనుచిన్తయ=ఆలోచించుము.

తా. అందుచేత పూర్వుల ఈ నిశ్చయమును చూచి, తత్త్వము తెలిసికొని, శోకము లేనివాడవై ఇప్పుడు తరువాత చేయవలసిన కార్య మేమో ఆలోచించుము. 19

మూ. తముక్తవాక్యం విక్రాన్తం రాజపుత్రం విభీషణః,
ఉవాచ శోకసంతప్తో భ్రాతుర్హితమనన్తరమ్. 20

ప్ర. అ. ఉక్తవాక్యమ్=పలకబడిన వాక్యముగల, విక్రాన్తమ్=విక్రమవంతుడైన, తం రాజపుత్రమ్=రామున్ని గూర్చి, శోకసంతప్తః=శోకముతో బాధపడుచున్న, విభీషణః=విభీషణుడు, అనన్తరమ్=తరువాత చేయదగిన, భ్రాతుః=సోదరునకు, హితమ్=హితమైన కార్యమును గూర్చి, ఉవాచ=పలికెను.

తా. శోకతప్తుడైన విభీషణుడు ఈ విధముగా పలికిన పరాక్రమశాలియైన ఆ రామునితో తరువాత చేయదగిన, తన సోదరునకు హితమైన కార్యమును గూర్చి ఇట్లు పలికెను. 20

మూ. యోఽయం విమర్దేష్వవిభగ్నపూర్వః
సురైః సమస్తైరపి వాసవేన,
భవన్తమాసాద్య రణే విభగ్నో
వేలామివాసాద్య యథా సముద్రః. 21

ప్ర. అ. యః అయమ్=ఏ ఇతడు, విమర్దేషు=యుద్ధములయందు, సమస్తైః=సమస్తమైన, సురైరపి=దేవతలచేతను, వాసవేన=ఇంద్రునిచేతను, అవిభగ్నపూర్వః=పూర్వ మెన్నడూ ఓడింపబడలేదో అట్టి ఇతడు, భవన్తమ్=నిన్ను, ఆసాద్య=పొంది, వేలామ్=తీరమును, ఆసాద్య=పొంది, సముద్రః యథా=సముద్రము వలె, రణే=యుద్ధమునందు, విభగ్నః=ఓడిపోయినాడు.

తా. యుద్ధములలో సమస్తదేవతలచేతను, దేవేంద్రునిచేతను కూడ ఏ రావణుడు పూర్వమెన్నడూ ఓడింపబడలేదో అట్టి ఇతడు నిన్ను ఎదిరించి, తీరము వరకు వచ్చిన సముద్రము భగ్న మైనట్లు యుద్ధములో ఓడిపోయినాడు.

మూ. అనేన దత్తాని వనీపకేషు
భుక్తాశ్చ భోగా నిభృతాశ్చ భృత్యాః,
ధనాని మిత్రేషు సమర్పితాని
వైరాణ్యమిత్రేషు నిపాతితాని. 22

ప్ర. అ. అనేన=వీనిచేత, వనీపకేషు=యాచకులయందు, దత్తాని=దానములు ఇవ్వబడినవి. భోగాశ్చ=భోగములు, భుక్తాః=అనుభవించబడినవి. భృత్యాఃభృత్యులు, నిభృతాఃబాగా పోషించబడినారు. ధనాని=ధనములు, మిత్రేషు=మిత్రులయందు, సమర్పితాని=సమర్పించబడినవి. వైరాణి=వైరములు, అమిత్రేషు=శత్రువులయందు, నిపాతితాని=పడవేయబడినవి.

తా. ఇతడు యాచకులకు దానములు చేసినాడు. భోగాలు అనుభవించినాడు. భృత్యులను బాగుగా పోషించినాడు. మిత్రులకు ధనములు ఇచ్చినాడు. శత్రువుల విషయమున వైరము చూపినాడు. 22

మూ. ఏషోహితాగ్నిశ్చ మహాతపాశ్చ
వేదాన్తగః కర్మసు చాగ్ర్యశూరః,
ప్రేతస్య యత్ప్రేతగతస్య కృత్యం
తత్కర్తుమిచ్ఛామి తవ ప్రసాదాత్. 23

ప్ర. అ. ఏషఃఇతడు, హితాగ్నిఃఆహితాగ్ని, మహాతపాశ్చగొప్ప తపస్సు కలవాడు. వేదాన్తగఃవేదముల అంతమును పొందినవాడు. కర్మసు చకర్మలలో కూడ, అగ్రశూరఃశ్రేష్ఠుడైన శూరుడు. ప్రేతగతస్యమరణించిన, ఏతస్యఇతనికి, యత్ఏది, కృత్యమ్చేయదగినదో దానిని, తవనీ యొక్క, ప్రసాదాత్అనుగ్రహమువలన, కర్తుమ్చేయుటకు, ఇచ్ఛామికోరుచున్నాను.

తా. ఇతడు ఆహితాగ్ని. గొప్ప తపస్సు గలవాడు. పూర్తిగా వేదాధ్యయనము చేసినవాడు. వైదికకర్మలు చేసిన వారిలో ప్రధానుడు. మరణించిన ఈతనికి చేయవలసిన సంస్కారమును నీ అనుమతితో చేయవలె నని కోరుచున్నాను. 23

మూ. స తస్య వాక్యైః కరుణైర్మహాత్మా
సంబోధితః సాధు విభీషణేన,
ఆజ్ఞాపయామాస నరేన్ద్రసూనుః
సౌర్ధీయమాధానమదీనసత్త్వః. 24

ప్ర. అ. విభీషణేనవిభీషణునిచేత, తస్యవానియొక్క, కరుణైఃదీనములైన, వాక్యైఃవాక్యములచేత, సాధుబాగుగా, సంబోధితఃబోధింపబడిన

(ప్రార్థింపబడిన), అదీనసత్త్వః=గొప్ప బలము గల, సః=ఆ, నరేన్ద్రసూనుః=రాముడు, స్వర్గీయమ్=స్వర్గమునకు సాధనమగు, ఆధానమ్=విధానమును, ఆజ్ఞాపయామాస=ఆజ్ఞాపించెను.

తా. విభీషణుడు జాలి గొల్పు మాటలతో ఈ విధముగా ప్రార్థింపగా గొప్ప బలము గల ఆ రాముడు "రావణునకు స్వర్గహేతువైన అంత్యసంస్కారము చేయుము"అని ఆజ్ఞాపించెను. 24

**మూ. మరణాన్తాని వైరాణి నిర్వృత్తం నః ప్రయోజనమ్,**
**క్రియతామస్య సంస్కారో మమాప్యేష యథా తవ. 25**

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే నవాధికశతతమః సర్గః.

ప్ర. అ. వైరాణి=వైరములు, మరణాన్తాని=మరణము అంతముగా గలవి. నః=మాయొక్క, ప్రయోజనమ్=ప్రయోజనము, నిర్వృత్తమ్=పూర్తియైనది. అస్య=వీనియొక్క, సంస్కారః=సంస్కారము, క్రియతామ్=చేయబడుగాక. ఏషః=ఇతడు, మమాపి=నాకు కూడ, తవ=నీకు, యథా=ఎట్లో అట్లే.

తా. వైరములు మరణముతో సమసిపోవును. మేము అనుకొన్న పని పూర్తియైనది. ఇతనికి అంత్యసంస్కారము చేయుము. ఇతడు నీ కెట్లో నాకు కూడ ఇప్పుడు అట్లే (సోదరుడువంటి వాడు).

వి. ఈ సర్గలోని పెద్ద వృత్తంలో ఉన్న శ్లోకాలు (9-12; 21-24), చివరి శ్లోకము ప్రక్షిప్తాలుగా కనబడుచున్నవి. (11, 12 శ్లోకాలు ప్రాచ్యపాఠంలో లేవు). 111వ సర్గలో, 91-101 శ్లోకాలలో "రావణుడు అధర్మములు చేసిన పాపాత్ముడు; ఇతనికి నేను సంస్కారము చెయ్యను"అని విభీషణుడు అనగా "అట్లు కాదు; సంస్కారము చెయ్యవలెను"అని రాముడు ఆజ్ఞాపించి నట్లు ఉన్నది. దానిని పట్టి ఇక్కడ విభీషణుని ఈ మాటలు అసంగతములు. "రావణుని భార్య లందరూ ఒక మూల దీనముగా విలపిస్తూండగా విభీషణుని శోకము తగ్గి ఇతడు మనస్సు మార్చుకొని ఇలా అని ఉంటాడు". ఇత్యాది సమాధానాలు సంతృప్తికరంగా ఉండవు. ఇలాంటి ప్రక్షేపాలు అతి ప్రాచీనమైన రామాయణంలో ఉండడం సహజమే. వాటిని కొంతవరకైనా గుర్తించి చదువుకుంటే చాల వరకు పరస్పరవిరుద్ధవచనాలకు సమాధానం సరిగా కుదురుతుంది. గతానుగతికత్వం అంత మంచిది కాదు. 25

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో **నూటతొమ్మిదవ** సర్గ సమాప్తము.

# అథ దశాధిక శతతమః సర్గః

[రావణుని స్త్రీలు విలపించుట.]

మూ. రావణం నిహతం దృష్ట్వా రాఘవేణ మహాత్మనా,
అన్తఃపురాద్వినిష్పేతూ రాక్షస్యః శోకకర్శితాః 1

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, రాఘవేణ=రామునిచేత, రావణమ్=రావణుణ్ణి, నిహతమ్=చంపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, రాక్షస్యః=రాక్షసస్త్రీలు, శోకకర్శితాః=శోకముచేత పీడింపబడినవారై, అన్తఃపురాత్=అంతఃపురమునుండి, వినిష్పేతుః=బైటకు శీఘ్రముగా వచ్చిరి.

తా. మహాత్ముడైన రామునిచేత రావణుడు చంపబడినట్లు చూచి రాక్షసస్త్రీలు శోకముతో బాధపడుచు శీఘ్రముగా అంతఃపురమునుండి బైటకు వచ్చిరి. 1

మూ. వార్యమాణాః సుబహుశో వేష్టన్త్యః క్షితిపాంసుషు,
విముక్తకేశ్యః శోకార్తా గావో వత్సహతా యథా. 2

ప్ర. అ. సుబహుశః=అనేకవిధములుగా, వార్యమాణాః=నివారింపబడుచున్నను, క్షితిపాంసుషు=భూమిమీద నున్న పరాగముల యందు, వేష్టన్త్యః=దొర్లుచు, విముక్తకేశ్యః=విడిపోయిన కేశములు కలవారై, వత్సహతాః=చంపబడినలేగదూడలు, గల, గావః యథా=గోవులు వలె, శోకార్తాః=శోకముచేత పీడితలై (బైటకు వచ్చిరి).

తా. ఎంత నివారించినను నేలమీద పరాగములో దొర్లుచు, విరబోసికొనిన జుట్టుతో, దూడలు చచ్చిన ఆవులు వలె శోకముచేత పీడితులై బైటకు వచ్చిరి.2

మూ. ఉత్తరేణ వినిష్క్రిమ్య ద్వారేణ సహ రాక్షసైః,
ప్రవిశ్యాయోధనం ఘోరం విచిన్వన్త్యో హతం పతిమ్, 3
ఆర్యపుత్రేతి వాదిన్యో హా నాథేతి చ పర్వశః,
పరిపేతుః కబన్ధాఙ్కాం మహీం శోణితకర్దమామ్. 4

ప్ర. అ. రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, ఉత్తరేణ ద్వారేణ=ఉత్తరద్వారముచేత, వినిష్క్రిమ్య=బయటకు వెడలి, హతమ్=చంపబడిన, పతిమ్=భర్తను, విచిన్వన్త్యః=వెదకుచున్నవారై, ఘోరమ్=ఘోరమైన, ఆయోధనమ్=యుద్ధమును,

ప్రవిశ్య=ప్రవేశించి, ఆర్యపుత్రేతి=ఆర్యపుత్రా అని, హా నాథేతి=అయ్యో నాథా అని, వాదిన్యః=పలుకున్నవారై, కబన్ధాఙ్కామ్=మొండెములు చిహ్నములుగా గల, శోణితకర్దమామ్=రక్తపు బురద గల, మహీమ్=భూమిని గూర్చి, సర్వశః=అన్ని వైపులనుండి, పరిపేతుః=వచ్చిపడిరి.

తా. రాక్షసులతో కూడా ఉత్తరద్వారమునుండి బైటకు వచ్చి, చంపబడిన భర్తను వెదకుకొనుచు, ఘోరమైన యుద్ధరంగమును ప్రవేశించి, "అయ్యో ! ఆర్యపుత్రుడా ! అయ్యో ! నాథా !"అని విలపించుచు మొండెములతో వ్యాప్తమై రక్తపు బురదతో నిండిన నేలమీద అన్ని వైపులనుండి వచ్చిపడిరి. 3, 4

మూ. తా బాష్పపరిపూర్ణాక్ష్యో భర్తృశోకపరాజితాః,
కరేణ్వ ఇవ నర్దన్త్యో వినేదుర్హతయూథపాః. 5

ప్ర. అ. బాష్పపరిపూర్ణాక్ష్యః=కన్నీళ్లతో నిండిన నేత్రములు గల, భర్తృశోకపరాజితాః=భర్తను గూర్చిన శోకముచేత ఓడింపబడిన, తాః=ఆ స్త్రీలు, హతయూథపాః=చంపబడిన యూథనాయకుడు గల, కరేణ్వః ఇవ=ఆడ ఏనుగులు వలె, నర్దన్త్యః=అరచుచు, వినేదుః=ధ్వనిచేసిరి.

తా. భర్తృశోకముచేత పీడింపబడిన ఆ స్త్రీలు కన్నీళ్లతో నిండిన నేత్రములతో, గుంపు నాయకుడు చంపబడినప్పుడు అరచు ఆడ ఏనుగులు వలె ఏడ్చిరి. 5

మూ. దదృశుస్తా మహాకాయం మహావీర్యం మహాద్యుతిమ్,
రావణం నిహతం భూమౌ నీలాఞ్జనచయోపమమ్. 6

ప్ర. అ. తాః=ఆ స్త్రీలు, మహాకాయమ్=గొప్ప శరీరము గలవాడు, మహావీర్యమ్=గొప్ప పరాక్రమము గలవాడు, మహాద్యుతిమ్=గొప్ప కాంతి గలవాడు, నీలాఞ్జనచయోపమమ్=నల్లని కాటుక రాసితో సమానుడూ అయిన, నిహతమ్=చంపబడిన ఆ రావణుణ్ణి, భూమౌ=నేలమీద, దదృశుః=చూచిరి.

తా. పెద్ద శరీరము, గొప్ప పరాక్రమము, కాంతి గల ఆ రావణుడు చంపబడి నల్లని కాటుకరాశివలె నేలమీద పడి యుండెను. అట్టి ఆతనిని ఆ స్త్రీలు చూచిరి. 6

మూ. తాః పతిం సహసా దృష్ట్వా శయానం రణపాంసుషు,
నిపేతుస్తస్య గాత్రేషు ఛిన్నా వనలతా ఇవ. 7

ప్ర. అ. తాః=ఆ స్త్రీలు, రణపాంసుషు=యుద్ధభూమి పరాగముల యందు, శయానమ్=శయనించి ఉన్న, పతిమ్=భర్తను, సహసా=హటాత్తుగా,

దృష్ట్వా=చూచి, ఛిన్నాః=ఛేదించబడిన, వనలతా ఇవ=వనమునందలి లతలు వలె, తస్య=ఆతనియొక్క, గాత్రేషు=అవయవములమీద, నిపేతుః=పడిరి.

తా. ఆ స్త్రీలు యుద్ధభూమిలో పరాగములో పడి యున్న భర్తను హటాత్తుగా చూచి తెగగొట్టిన లతలు వలె ఆతని అన్ని అవయవములమీద పడిరి. 7

మూ. బహుమానాత్పరిష్వజ్య కాచిదేవం రురోద హ,
చరణౌ కాచిదాలమ్బ్య కాచిత్కణ్ఠేఽవలమ్బ్య చ. 8

ప్ర. అ. కాచిత్=ఒక స్త్రీ, బహుమానాత్=గౌరవభావమువలన, ఏనమ్=వీనిని, పరిష్వజ్య=కౌగిలించుకొని, రురోద హ=ఏడ్చెను. కాచిత్=ఒక స్త్రీ, చరణౌ=పాదములను, ఆలమ్బ్య=పట్టుకొని, కాచిత్=మరియొక స్త్రీ, కణ్ఠే=కంఠమునందు, అవలమ్బ్య చ=పట్టుకొని (ఏడ్చెను).

తా. ఒక స్త్రీ ప్రేమతో ఆతనిని కౌగలించుకొని ఏడ్చెను. ఒక స్త్రీ ఆతని పాదములను, మరొక స్త్రీ కంఠమును గ్రహించి ఏడ్చెను. 8

మూ. ఉత్క్షిప్య చ భుజౌ కాచిద్ భూమౌ సుపరివర్తతే,
హతస్య వదనం దృష్ట్వా కాచిన్మోహముపాగమత్. 9

ప్ర. అ. కాచిత్=ఒక స్త్రీ, భుజౌ=భుజములను, ఉత్క్షిప్య=పైకి ఎత్తి, భూమౌ=నేలమీద, సుపరివర్తతే=బాగా దొర్లుచున్నది. కాచిత్=ఒక స్త్రీ, హతస్య=చంపబడిన ఆతని యొక్క, వదనమ్=ముఖమును, దృష్ట్వా=చూచి, మోహమ్=మోహమును, ఉపాగమత్=పొందెను.

తా. ఒక స్త్రీ భుజములు పైకెత్తి బాగా నేలమీద దొర్లెను. ఒక స్త్రీ మరణించిన ఆతని ముఖమును చూచి మూర్ఛచెందెను. 9

మూ. కాచిదజ్కే శిరః కృత్వా రురోద ముఖమీక్షతీ,
స్నాపయన్తీ ముఖం బాష్పైస్తుషారైరివ పజ్కజమ్. 10

ప్ర. అ. కాచిత్=ఒక స్త్రీ, శిరః=రావణుని శిరస్సును, అజ్కే=తన ఒడిలో, కృత్వా=ఉంచి, ముఖమ్=ముఖమును, ఈక్షతీ=చూచుచున్నదై, తుషారైః=మంచు బిందువులచేత, పజ్కజమ్ ఇవ=పద్మమును వలె, ముఖమ్= ఆతని ముఖమును, బాష్పైః=కన్నీళ్లచేత, స్నాపయన్తీ=తడుపుచున్నదై, రురోద=ఏడ్చెను.

తా. ఒక స్త్రీ ఆతని శిరస్సు తన ఒడిలో ఉంచుకొని, ఆతని ముఖమును చూచుచు, మంచు బిందువులచేత పద్మమును తడిపి నట్లు ఆ ముఖమును కన్నీళ్లచేత తడుపుచు ఏడ్చెను. 10

మూ. ఏవమార్తాః పతిం దృష్ట్వా రావణం నిహతం భువి,
చుక్రుశుర్బహుధా శోకాద్భూయస్తాః పర్యదేవయన్. 11

ప్ర. అ. భువి=నేలమీద, నిహతమ్=పడగొట్టబడిన, పతిమ్=భర్తయైన, రావణమ్=రావణుని, దృష్ట్వా=చూచి, ఏవమ్=ఇట్లు, ఆర్తాః=దుఃఖించినవారై, తాః=ఆస్త్రీలు, బహుధా=అనేకవిధములుగా, చుక్రుశుః=ఏడ్చిరి. శోకాత్=శోకమువలన, భూయః=మరల, పర్యదేవయన్=ఇట్లు చెప్పుచు విలపించిరి.

తా. ఆ స్త్రీలు నేలపై పడగొట్టబడిన భర్తయైన రావణుణ్ణి చూచి దుఃఖముతో ఈ విధముగా అనేక రీతులలో ఏడ్చిరి. శోకావేశముతో ఏమేమో అనుచు మరల విలపించిరి. 11

మూ. యేన విత్రాసితః శక్రో యేన విత్రాసితో యమః,
యేన వైశ్రవణో రాజా పుష్పకేణ వియోజితః, 12
గన్ధర్వాణామృషీణాం చ సురాణాం చ మహాత్మనామ్,
భయం యేన రణే దత్తం సోఽయం శేతే రణే హతః. 13

ప్ర. అ. యేన=ఎవనిచేత, శక్రః=ఇంద్రుడు, విత్రాసితః=భయపెట్టబడినాడో, యేన=ఎవనిచేత, యమః=యముడు, విత్రాసితః=భయపెట్టబడినాడో, యేన=ఎవనిచేత, రాజా=రాజైన, వైశ్రవణః=కుబేరుడు, పుష్పకేణ=పుష్పకముతో, వియోజితః=వియోగము కలవాడుగా చేయబడినాడో, యేన=ఎవనిచేత, రణే=యుద్ధమునందు, గన్ధర్వాణామ్=గంధర్వులకు, ఋషీణాం చ=ఋషులకు, మహాత్మనామ్=మహాత్ములైన, సురాణాం చ=దేవతలకు, భయమ్=భయము, దత్తమ్=ఇవ్వబడినదో, సః అయమ్=అట్టి ఈ రావణుడు, రణే=రణమునందు, హతః=చంపబడినవాడై, శేతే=శయనించి ఉన్నాడు.

తా. ఎవ్వడు దేవేంద్రుణ్ణి, యముణ్ణి భయపెట్టినాడో, ఎవ్వడు కుబేరునకు పుష్పకము లేకుండ చేసినాడో, ఎవ్వడు గంధర్వులకు, ఋషులకు, మహాత్ములైన దేవతలకు యుద్ధములో భయము కలిగించినాడో అట్టి రావణుడు యుద్ధములో చంపబడి శయనించి ఉన్నాడు. 12, 13

మూ. అసురేభ్యః సురేభ్యో వా పన్నగేభ్యోఽపి వా తథా,
భయం యో న విజానాతి తస్యేదం మానుషాద్ భయమ్. 14

ప్ర. అ. యః=ఎవ్వడు, అసురేభ్యః=అసురులనుండి గాని, సురేభ్యో వా=దేవతలనుండి గాని, తథా=మరియు, పన్నగేభ్యోఽపి వా=సర్పములనుండి గాని, భయమ్=భయమును, న విజానాతి=ఎరుగడో, తస్య=అట్టివానికి, మానుషాత్=మనుష్యుని నుండి, ఇదమ్=ఈ, భయమ్=భయము ప్రాప్తించినది.

తా. ఏ రావణుడు అసురులనుండి గాని, దేవతలనుండి గాని, సర్పములనుండి గాని భయము ఎరుగడో అట్టి ఈ రావణునికి మానవునివలన ఈ భయము కలిగినది ! 14

మూ. అవధ్యో దేవతానాం యస్తథా దానవరక్షసామ్,
హతః సో2యం రణే శేతే మానుషేణ పదాతినా. 15

ప్ర. అ. యః=ఎవ్వడు, దేవతానామ్=దేవతలకు, తథా=మరియు, దానవరక్షనామ్=దానవులకు రాక్షసులకూ, అవధ్యః=చంప శక్యము కానివాడో, సః అయమ్=అట్టి ఈ రావణుడు, పదాతినా=పాదచారియైన, మానుషేణ=మానవునిచేత, రణే=యుద్ధమునందు, హతః=చంపబడినవాడై, శేతే=శయనించి ఉన్నాడు.

తా. దేవతలచేత, దానవులచేత, రాక్షసులచేత, చంప శక్యముకానివాడు పాదచారియైన మానవునిచేత యుద్ధమునందు చంపబడి శయనించి ఉన్నాడు.15

మూ. యో న శక్యః సురైర్హన్తుం న యక్షైర్నాసురైస్తథా,
సో2యం కశ్చిదివాసత్త్వో మృత్యుం మర్త్యేన లమ్భితః. 16

ప్ర. అ. యః=ఎవ్వడు, సురైః=దేవతలచేత, హన్తుమ్=చంపుటకు, న శక్యః=శక్యమైనవాడు కాడో, యక్షైః=యక్షులచేత, న=కాడో, తథా=మరియు, అసురైః=అసురులచేత, న=కాడో, సః=అట్టి, అయమ్=ఇతడు, అసత్త్వః=బలము లేని, కశ్చిదివ=ఒకనొక సామాన్యవ్యక్తి వలె, మర్త్యేన=మానవునిచేత, మృత్యుమ్=మృత్యువును, లమ్భితః=పొందింపబడినాడు.

తా. దేవతలు గాని, యక్షులు గాని, అసురులు గాని చంపుటకు శక్యము కాని వానిని, బలము లేని ఒక సామాన్యవ్యక్తిని వలె మానవమాత్రుడు చంపివేసినాడు. 16

మూ. ఏవం వదన్త్యో రురుదుస్తస్య తా దుఃఖితాః స్త్రియః,
భూయ ఏవ చ దుఃఖార్తా విలేపుశ్చ పునః పునః. 17

ప్ర. అ. తస్య=రావణునియొక్క, దుఃఖితాః=దుఃఖించిన, తాః స్త్రియః=ఆ స్త్రీలు, ఏవమ్=ఉట్లు, వదన్త్యః=పలుకుచు, రురుదుః=ఏడ్చిరి. భూయః ఏవ చ=మరల, దుఃఖార్తాః=దుఃఖముచేత పీడింపబడినవారై, పునః పునః=మాటి మాటికి, విలేపుః=విలపించిరి.

తా. ఆ రావణుని స్త్రీలు ఈ విధముగా పలుకుచు, దుఃఖముతో ఏడ్చిరి. ఇంకను దుఃఖముచేత పీడింపబడినవారై మాటిమాటికి విలపించిరి.17

మూ. అశృణ్వతా తు సుహృదాం సతతం హితవాదినామ్,
మరణాయాహృతా సీతా రాక్షసాశ్చ నిపాతితాః. 18
ఏతాః సమమిదానీం తే వయమాత్మా చ పాతితః.

ప్ర. అ. సతతమ్=ఎల్లప్పుడూ, హితవాదినామ్=హితమును పలుకు, సుహృదామ్=మిత్రులకు, అశృణ్వతా=విననినీ చేత, మరణాయ=మరణముకొరకే, సీతా=సీత, ఆహృతా=కొనిరాబడినది. రాక్షసాశ్చ=రాక్షసులు, నిపాతితాఃచంప బడినారు. ఆత్మా చ=తాను కూడ, (నీవుకూడ), పాతితః=పడగొట్టబడితివి. సమమ్=నీతో కూడా, తే=నీకు సంబంధించిన, ఏతాః వయమ్=ఈ మేము, ఇదానీమ్=ఇప్పుడు, (పడకొట్టబడితిమి).

తా. ఎల్లప్పుడు హితమునే పలుకు మిత్రుల మాటలు వినక నీవు చావుకొరకే సీతను తీసికొనివచ్చినావు. రాక్షసులను చంపినావు. నీకు, మాకు కూడా సమముగా కీడు తెచ్చిపెట్టినావు. 18

మూ. బ్రువాణోఽపి హితం వాక్యమిష్టో భ్రాతా విభీషణః, 19
ధృష్టం పరుషితో మోహాత్త్వయాత్మవధకాఙ్క్షిణా.

ప్ర. అ. హితమ్=హితమైన, వాక్యమ్=వాక్యమును, బ్రువాణోఽపి=పలుకుచున్నను, ఇష్టః భ్రాతా=ప్రియసోదరుడైన, విభీషణఃవిభీషణుడు, ధృష్టమ్=ధార్ష్ట్యపూర్వకముగా, ఆత్మవధకాఙ్క్షిణా=తన చావును కోరిన, త్వయా=నీచేత, మోహాత్=అజ్ఞానమువలన, పరుషితఃదూషింపబడినాడు.

తా. నీ ప్రియసోదరుడైన విభీషణుడు నీ హితమే చెప్పుచున్నను చావునే కోరి యున్న నీవు అజ్ఞానముచేత అహంకారముతో ఆతనిని దూషించినావు.19

మూ. యది నిర్యాతితా తే స్యాత్సీతా రామాయ మైథిలీ, 20
న నః స్యాద్వ్యసనం ఘోరమిదం మూలహరం మహత్.

ప్ర. అ. మైథిలీ=మిథిలారాజకుమారి యైన, సీతా=సీత, తే=నీకు (నీచేత), రామాయ=రామునికొరకు, నిర్యాతితా=తిరిగి ఇచ్చివేయబడినది, యది స్యాత్=అయి ఉన్నచో, నఃమనకు, మూలహరమ్=మూలమునే హరించు, ఇదమ్=ఈ, మహత్=గొప్ప, ఘోరమ్=ఘోరమైన, వ్యసనమ్=వ్యసనము, న స్యాత్=అయి (వచ్చి) ఉండెడిది కాదు.

తా. నీవు మిథిలారాజకుమారియైన సీతను రామునకు తిరిగి ఇచ్చివేసి ఉన్నచో మనకు మూలమునే నశింపచేయు ఘోరమైన ఈ గొప్ప ఆపద వచ్చి ఉండెడిది కాదు. 20

మూ. వృత్తకామో భవేద్భ్రాతా రామో మిత్రకులం భవేత్, 21
వయం చావిధవాః సర్వాః సకామా న చ శత్రవః.

ప్ర. అ. భ్రాతా=సోదరుడైన విభీషణుడు, వృత్తకామః=సిద్ధించిన కోరిక గలవాడు, భవేత్=అయి ఉండెడివాడు. రామః=రాముడు, మిత్రకులమ్=మిత్రపక్షమువాడు, భవేత్=అయి ఉండెడివాడు. వయమ్=మేము, సర్వాః=అందరము, అవిధవాః=అవిధవలముగా ఉండేవారము. శత్రవః చ=శత్రువులు, సకామాః=తీరిన కోరికగలవారు, న=అయిఉండేవారుకారు.

తా. నీవు సీతను తిరిగి ఇచ్చినచో నీ సోదరుడైన విభీషణుని కోరిక తీరి ఉండెడిది. రాముడు మిత్రుడై ఉండెడివాడు. మాకు వైధవ్యము వచ్చి ఉండెడిది కాదు. నీ శత్రువుల (దేవాదుల) కోరిక తీరి ఉండెడిది కాదు. 21

మూ. త్వయా పునర్నృశంసేన సీతాం సంరున్ధతా బలాత్, 22
రాక్షసా వయమాత్మా చ త్రయం తుల్యం నిపాతితమ్.

ప్ర. అ. నృశంసేన=క్రూరుడవై, సీతామ్=సీతను, బలాత్=బలాత్కారమున, సంరున్ధతా=బందీచేసిన, త్వయా పునః=నీచేత నైతే, రాక్షసాః=రాక్షసులూ, వయమ్=మేము, ఆత్మా చ=తాను, త్రయమ్=ఈ త్రయము, తుల్యమ్=సమానముగా, నిపాతితమ్=పడగొట్టబడినది.

తా. క్రూరుడవై బలాత్కారముగా సీతను బంధించిన నీవు రాక్షసులను, మమ్ములను, తననూ, ఈ త్రయమునూ కూడ ఒక్కమారుగా నశింపచేసినావు. 22

మూ. న కామకారః కామం వా తవ రాక్షసపుంగవ,
దైవం చేష్టయతే సర్వం హతం దైవేన హన్యతే. 23

ప్ర. అ. రాక్షసపుంగవ=రాక్షస శ్రేష్ఠుడా ! కామమ్=సత్యముగా, తవ=నీయొక్క, కామకారః=స్వేచ్ఛాచరణమే, న వా=ఇందుకు కారణము కాక పోవచ్చును. సర్వమ్=సమస్తమును, దైవమ్=దేవమే, చేష్టయతే=నడిపించును, దేవేన=దైవముచేత, హతమ్=కొట్టబడినదై, హన్యతే=నశింపచేయబడును.

తా. లేదా, రాక్షస శ్రేష్ఠుడా ! నీ స్వేచ్ఛాచరణమే వాస్తవమున కారణము కాదు. ప్రతి పనిని దైవమే చేయించును. దైవముచేత కొట్టబడినదై సర్వమూ నశించును. 23

మూ. వానరాణాం వినాశోఽయం రాక్షసానాం చ తే రణే,
తవ చైవ మహాబాహో దైవయోగాదుపాగతః. 24

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా ! రణే=యుద్ధమునందు, వానరాణామ్=వానరులయొక్క, తే రాక్షసానాం చ=నీ రాక్షసులయొక్క, తవ చ=నీ యొక్క, అయమ్=ఈ, వినాశః=వినాశము, దైవయోగాత్=దైవయోగమువలననే, ఉపాగతః=వచ్చినది.

తా. ఓ ! మహాబాహూ ! యుద్ధములో వానరులు, రాక్షసులు, నీవు నశించుట అనేది దైవయోగమువల్లనే వచ్చినది. 24

మూ. నైవార్థేన న కామేన విక్రమేణ న చాజ్ఞయా,
శక్యా దైవగతిర్లోకే నివర్తయితుముద్యతా. 25

ప్ర. అ. ఉద్యతా=ఫలోన్ముఖమైన, దైవగతిః=దైవగతి, లోకే=లోకమునందు, అర్థేన=ధనముచేత, నివర్తయితుమ్=మరల్చుటకు, న శక్యా=శక్యమైనది కాదు. కామేన=కామముచేత, న=శక్యము కాదు. విక్రమేణ=పరాక్రమముచేత, న=శక్యము కాదు. ఆజ్ఞయా చ=ఆజ్ఞచేత కూడ, న=శక్యమైనది కాదు.

తా. ఫలము నిచ్చుటకు సిద్ధమైన దైవగతి ధనముచేత గాని, కామముచేత గాని, పరాక్రమముచేత గాని, ఆజ్ఞచేత గాని మరల్చుటకు శక్యము కాదు.

మూ. విలేపురేవం దీనాస్తా రాక్షసాధిపయోషితః,
కురర్య ఇవ దుఃఖార్తా బాష్పపర్యాకులేక్షణాః. 26

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే దశాధికశతతమః సర్గః.

ప్ర. అ. తాః=ఆ, రాక్షసాధిపయోషితః=రావణుని స్త్రీలు, దీనాః=దీనులై, దుఃఖార్తాః=దుఃఖముచేత పీడింపబడినవారై, బాష్పపర్యాకులేక్షణాః=బాష్పముచేత వ్యాకులములైన నేత్రములు గలవారై, కురర్యః ఇవ=ఆడగోరెంకల వలె, ఏవమ్=ఇట్లు, విలేపుః=విలపించిరి.

తా. ఆ రాక్షసరాజైన రావణుని స్త్రీలు దుఃఖముతో బాధపడుచు కన్నీళ్లచేత వ్యాకులములైన నేత్రములు గలవారై, ఆడ గోరెంకల వలె ఇట్లు దీనముగా ఏడ్చిరి. 26

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపదవ సర్గ సమాప్తము.

# అథ ఏకాదశాధిక శతతమః సర్గః

[మండోదరి విలపించుట, విభీషణుడు రావణునకు అంత్యసంస్కారములు చేయుట.]

మూ. తాసాం విలపమానానాం తదా రాక్షసయోషితామ్,
జ్యేష్ఠపత్నీ ప్రియా దీనా భర్తారం సముదైక్షత. 1

ప్ర. అ. తదా=అప్పుడు, తాసామ్=ఆ, రాక్షసయోషితామ్=రాక్షసస్త్రీలు, విలపమానానామ్=విలపించుచుండగా, ప్రియా=ప్రియురాలైన, జ్యేష్ఠపత్నీ=పెద్ద భార్యయైన మండోదరి, దీనా=దీనురాలై, భర్తారమ్=భర్తను, సముదైక్షత=చూచెను.

తా. అప్పుడు ఆ రాక్షస స్త్రీలు విలపించుచుండగా ప్రియురాలు, జ్యేష్ఠభార్య అయిన మండోదరి దీనురాలై భర్తను చూచెను. 1

మూ. దశగ్రీవం హతం దృష్ట్వా రామేణాచిన్త్యకర్మణా,
పతిం మణ్డోదరీ తత్ర కృపణా పర్యదేవయత్. 2

ప్ర. అ. అచిన్త్యకర్మణా=ఊహింప శక్యము కాని కర్మ గల, రామేణ=రామునిచేత, హతమ్=చంపబడిన, పతిమ్=భర్తయైన, దశగ్రీవమ్=రావణుణ్ణి, దృష్ట్వా=చూచి, మణ్డోదరీ=మండోదరి, తత్ర=అక్కడ, కృపణా=దీనురాలై, పర్యదేవయత్=విలపించెను.

తా. ఊహింప శక్యము కాని కర్మలు చేయగల రామునిచేత చంపబడిన భర్తయైన రావణుణ్ణి చూచి ఆ మండోదరి దీనురాలై విలపించెను. 2

మూ. నను నామ మహాబాహో తవ వైశ్రవణానుజ,
క్రుద్ధస్య ప్రముఖే స్థాతుం త్రస్యత్యపి పురన్దరః. 3

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా ! వైశ్రవణానుజ=కుబేరుని తమ్ముడా ! క్రుద్ధస్య=కోపించిన, తవ=నీయొక్క, ప్రముఖే=ఎదుట, స్థాతుమ్=నిలచుటకు, పురన్దరః అపి=దేవేంద్రుడు కూడ, త్రస్యతి ననునామ=భయపడుచున్నాడు కదా.

తా. ఓ ! గొప్ప బాహువులు గలవాడా ! ఓ ! కుబేరుని తమ్ముడా ! కోపించిన నీ ఎదుట నిలబడుటకు దేవేంద్రుడు కూడ భయపడును కదా !3

మూ. ఋషయశ్చ మహాన్తోఽపి గన్ధర్వాశ్చ యశస్వినః,
నను నామ తవోద్వేగాచ్చారణాశ్చ దిశో గతాః. 4

ప్ర. అ. తవ=నీయొక్క, ఉద్వేగాత్=భయమువలన, మహాన్తః=గొప్ప వారైన, ఋషయః=ఋషీశ్వరులు, యశస్వినః=కీర్తి గల, గన్ధర్వాశ్చ=గంధర్వులు, చారణాః=చారణులు, దిశః=దిక్కులను గూర్చి, గతాః నను నామ=వెళ్లినారు కదా ?

తా. నీకు భయపడి మహర్షులు, కీర్తిమంతులైన గంధర్వులు, చారణులూ కూడ దిక్కులు పట్టి పారిపోయినారు కదా ! 4

మూ. స త్వం మానుషమాత్రేణ రామేణ యుధి నిర్జితః,
న వ్యపత్రపసే రాజన్ కిమిదం రాక్షసేశ్వర. 5

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసప్రభూ ! రాజన్=రాజా ! సః త్వమ్=అట్టి నీవు, మానుషమాత్రేణ=మనుష్యమాత్రుడైన, రామేణ=రామునిచేత, యుధి=యుద్ధమునందు, నిర్జితః=జయింపబడినవాడవై, న వ్యపత్రపసే=సిగ్గుపడుటలేదు. ఇదమ్=ఇది, కిమ్=ఏమి?

తా. రాక్షసాధిపతివైన ఓ! రాజా! అట్టి నీవు మానవమాత్రుడైన రామునిచేత యుద్ధమునందు జయింపబడి సిగ్గుచెందుటలేదా? ఇది ఏమిటి? 5

మూ. కథం త్రైలోక్యమాక్రమ్య శ్రియా వీర్యేణ చాన్వితమ్,
అవిషహ్యం జఘాన త్వాం మానుషో వనగోచరః. 6

ప్ర. అ. త్రైలోక్యమ్=మూడు లోకములను, ఆక్రమ్య=ఆక్రమించి, శ్రియా=ఐశ్వర్యముతోను, వీర్యేణ చ=పరాక్రమముతోను, అన్వితమ్=కూడిన, అవిషహ్యమ్=సహింప శక్యముకాని, త్వామ్=నిన్ను, వనగోచరః=వనమునందు తిరుగు, మానుషః=మానవుడు, కథమ్=ఎట్లు, జఘాన=చంపెను.

తా. మూడు లోకములను ఆక్రమించి ఐశ్వర్య పరాక్రమములతో ప్రకాశించుచు ఎదిరింప శక్యము కాకుండ ఉన్న నిన్ను అడవిలో తిరుగు మానవుడు ఎట్లు చంపినాడు? 6

మూ. మానుషాణామవిషయే చరతః కామరూపిణః,
వినాశస్తవ రామేణ సంయుగే నోపపద్యతే. 7

ప్ర. అ. మానుషాణామ్=మానవులకు, అవిషయే=గోచరముగాని ప్రదేశమునందు, చరతః=సంచరించుచున్న, కామరూపిణః=స్వేచ్ఛారూపము గల,

తవ=నీయొక్క, వినాశః=వినాశము, రామేణ=రామునిచేత, సంయుగే=యుద్ధము నందు, నోపపద్యతే=తగదు.

తా. మనుష్యులు ప్రవేశింప శక్యము కాని ప్రదేశములో సంచరించుచున్న, స్వేచ్ఛారూపములను ధరింప సమర్థుడ వైన నీవు యుద్ధములో రామునిచేతిలో మరణించుట యుక్తముగా లేదు. 7

మూ. న చైతత్కర్మ రామస్య శ్రద్దధామి చమూముఖే,
సర్వతః సముపేతస్య తవ తేనాభిమర్షణమ్. 8

ప్ర. అ. చమూముఖే=సేనాగ్రమునందు, రామస్య=రామునియొక్క, ఏతత్=ఈ, కర్మ=పనిని, న శ్రద్ధధామి=నమ్మను. సర్వతః=అన్ని విధములచేత, సముపేతస్య=యుద్ధసామగ్రితో పూర్ణుడవైన, తవ=నీయొక్క, తేన=ఆతనిచేత, ధర్షణమ్=ఎదిరించుటను (నమ్మను).

తా. సేనాముఖమునందు రాముడు ఈ పనిచేయ గలిగినా డని, సమస్తమైన యుద్ధసామగ్రితో పరిపూర్ణుడ వైన నిన్ను ఆతడు ఎదిరించినా డని నేను నమ్మలేకున్నాను. 8

మూ. యదైవ చ జనస్థానే రాక్షసైర్బహుభిర్వృతః,
ఖరస్తవ హతో భ్రాతా తదైవాసౌ న మానుషః. 9

ప్ర. అ. జనస్థానే=జనస్థానమునందు, బహుభిః=చాలమంది, రాక్షసైః=రాక్షసులతో, వృతః=కూడిన, తవ భ్రాతా=నీ సోదరుడైన, ఖరః=ఖరుడు, హతః=చంపబడినాడో, తదైవ=అప్పుడే, అసౌ=ఈ రాముడు, మానుషః=మానవుడు, న=కాడు.

తా. జనస్థానములో అనేకరాక్షసులతో కూడిన, నీ సోదరుడైన ఖరుడు చంపబడినా డనగా అలా చంపిన రాముడు మానవమాత్రుడు కాజాలడు. 9

మూ. యదైవ నగరీం లఙ్కాం దుష్ప్రవేశాం సురైరపి,
ప్రవిష్టో హనుమాన్వీర్యాత్తదైవ వ్యథితా వయమ్. 10

ప్ర. అ. యదైవ=ఎప్పుడు, హనుమాన్=హనుమంతుడు, సురైరపి=దేవతలచేతకూడ, దుష్ప్రవేశామ్=ప్రవేశింప శక్యము కాని, లఙ్కాం నగరీమ్=లంకానగరమును, వీర్యాత్=పరాక్రమమువలన, ప్రవిష్టః=ప్రవేశించినాడో, తదైవ=అప్పుడే, వయమ్=మేము, వ్యథితాః=వ్యథ చెందినాము.

తా. దేవతలకు కూడా ప్రవేశింప శక్యము కాని లంకాపురములో హనుమంతుడు పరాక్రమముచేత ప్రవేశించిననాడే మేము చాల వ్యథ చెందినాము.

మూ. యదైవ వానరైర్ఘోరైర్బద్ధః సేతుర్మహార్ణవే,
తదైవ హృదయేనాహం శఙ్కే రామమమానుషమ్. 11

ప్ర. అ. ఘోరైః=భయంకరులైన, వానరైః=వానరులచేత, మహార్ణవే=మహాసముద్రమునందు, యదైవ=ఎప్పుడు, సేతుః=సేతువు, బద్ధః=కట్టబడినదో, తదైవ=అప్పుడే, అహమ్=నేను, రామమ్=రాముణ్ణి, అమానుషమ్=మానవుడు కాని వానినిగా, హృదయేన=హృదయముచేత, శఙ్కే=శంకించుచున్నాను.

తా. భయంకరులైన వానరులు మహాసముద్రముమీద ఏనాడు సేతువు కట్టినారో ఆనాడే రాముడు మానవమాత్రుడు కాడని నేను మనస్సులో శంకించితిని. 11

మూ. అథవా రామరూపేణ కృతాన్తః స్వయమాగతః,
మాయాం తవ వినాశాయ విధాయాప్రతితర్క్యతామ్. 12

ప్ర. అ. అథవా=లేదా, స్వయమ్=స్వయముగా, కృతాన్తః=యముడే, తవ=నీయొక్క, వినాశాయ=వినాశముకొరకు, అప్రతితర్క్యతామ్=ఊహింపబడని, మాయామ్=మాయను, విధాయ=ప్రయోగించి, రామరూపేణ=రాముని రూపముచేత, ఆగతః=వచ్చినాడు.

తా. లేదా నిన్ను చంపుటకై ఎవరూ ఊహించని మాయను కల్పించి యముడే స్వయముగా రాముని రూపములో వచ్చి ఉండును. 12

మూ. అథవా వాసవేన త్వం ధర్షితోఽసి మహాబల,
వాసవస్య తు కా శక్తిస్త్వాం ద్రష్టుమపి సంయుగే. 13

ప్ర. అ. అథవా=లేదా, మహాబల=ఓ! మహాబలవంతుడా ! త్వమ్=నీవు, వాసవేన=దేవేంద్రునిచేత, ధర్షితః అసి=ఎదిరించబడితివి, తు=కాని, వాసవస్య=దేవేంద్రునకు, సంయుగే=యుద్ధమునందు, త్వామ్=నిన్ను, ద్రష్టుమపి=చూచుటకు కూడ, కా శక్తిః=ఏమి శక్తి ఉన్నది?

తా. ఓ మహాబలశాలీ ! లేదా దేవేంద్రుడు నిన్ను ఎదిరించి ఉండును. కాని యుద్ధములో నిన్ను చూచుటకు కూడ దేవేంద్రునకు శక్తి ఎక్కడిది? 13

మూ. వ్యక్తమేష మహాయోగీ పరమాత్మా సనాతనః,
అనాదిమధ్యవిధనో మహతః పరమో మహాన్, 14
తమసః పరమో ధాతా శఙ్ఖచక్రగదాధరః,

శ్రీవత్సవక్షా నిత్యశ్రీరజయ్యః శాశ్వతో ధ్రువః, 15
మానుషం రూపమాస్థాయ విష్ణుః సత్యపరాక్రమః,
సర్వైః పరివృతో దేవైర్వానరత్వముపాగతైః, 16
సర్వలోకేశ్వరః శ్రీమాన్ లోకానాం హితకామ్యయా,
సరాక్షసపరీవారం హతవాంస్త్వాం మహాద్యుతిః. 17

ప్ర. అ. వ్యక్తమ్=స్పష్టముగా, ఏషః=ఈ రాముడు, మహాయోగీ=గొప్ప యోగి, సనాతనః=నిత్యుడు, అనాదిమధ్యనిధనః=ఆది, మధ్యము, అంతము లేనివాడు, మహతః=మహత్తుకంటె, పరమః=ఉత్తమమైన, మహాన్=గొప్పవాడు, తమసః=అజ్ఞానముకంటె, పరమః=అతీతుడు, ధాతా=పోషకుడు, **శఙ్ఖచక్రగదా** ధరః=శంఖచక్రగదలను ధరించినవాడు, శ్రీవత్సవక్షాః=శ్రీవత్సము వక్షఃస్థలమునందు కలవాడు, నిత్యశ్రీః=నిత్యమైన లక్ష్మి గలవాడు, అజయ్యః=జయింప శక్యము కానివాడు, శాశ్వతః=ఎల్లప్పుడూ ఉండువాడు, ధ్రువః=స్థిరుడు అయిన, పరమాత్మా=పరమాత్మయే. సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము గలవాడు, సర్వలోకేశ్వరః=సకల లోకములకు ప్రభువు, శ్రీమాన్=శ్రీమంతుడు, **మహాద్యుతిః=గొప్ప** కాంతి గలవాడూ, విష్ణుః=విష్ణువు, లోకానామ్=లోకములయొక్క, హితకామ్యయా=హితమునందు కోరికచేత, మానుషమ్=మనుష్యసంబంధమైన, రూపమ్=రూపమును, ఆస్థాయ=అవలంబించి, వానరత్వమ్=వానరత్వమును, ఉపాగతైః=పొందిన, సర్వైః=సమస్తమైన, దేవైః=దేవతలతో, పరివృతః=కూడినవాడై, సరాక్షసపరీవారమ్=రాక్షసపరివారముతో కూడిన, త్వామ్=నిన్ను, హతవాన్=చంపినాడు.

తా. ఈ రాముడు నిశ్చితముగా, మహాయోగి, నిత్యుడు, ఆది-మధ్య-అంతములు లేనివాడు, బ్రహ్మాది మహాపురుషులందరికంటె **గొప్పవాడు,** అజ్ఞానాతీతుడు, పోషకుడు, శంఖచక్రగదలను ధరించినవాడు, శీవత్స మను పుట్టుమచ్చ వక్షఃస్థలమునం దున్నవాడు, నిత్యము లక్ష్మీసమేతుడు, జయింప శక్యము కానివాడు, శాశ్వతుడు, స్థిరుడు అయిన పరమాత్మయే. **సకలలోకములకు** ప్రభువు, శ్రీమంతుడు, గొప్ప కాంతి గలవాడు అయిన విష్ణువు, లోకముల హితమును కోరి, వానర రూపములు ధరించిన దేవతలతో కూడినవాడై, రాక్షసపరివారసహితుడవైన నిన్ను చంపినాడు. 14 - 17

మూ. ఇన్ద్రియాణి పురా జిత్వా జితం త్రిభువనం త్వయా,
స్మరద్భిరివ తద్వైరమిన్ద్రియైరేవ నిర్జితః. 18

ప్ర. అ. పురా=పూర్వము, త్వయా=నీచేత, ఇన్ద్రియాణి=ఇంద్రియములను, జిత్వా=జయించి, త్రిభువనమ్=ముడు లోకముల సముదాయము, జితమ్=జయించబడినది తత్=ఆ, **వైరమ్=వైరమును,** స్మరద్భిః ఇవ=స్మరించుచున్నవా అన్నట్లున్న,

ఇన్ద్రియైరేవ=ఇంద్రియములచేతనే, త్వమ్=నీవు, నిర్జితః=జయింపబడితివి.

తా. పూర్వము నీవు ఇంద్రియములు జయించి గొప్ప తపస్సుచేసి మూడు లోకాలను జయించినావు. ఆ వైరమును స్మరించుచున్నవా అన్నట్లు ఇప్పుడు ఆ ఇంద్రియములే నిన్ను జయించినవి. 18

మూ. యదైవ హి జనస్థానే రాక్షసైర్బహుభిర్వృతః,
ఖరస్తు నిహతో భ్రాతా తదా రామో న మానుషః. 19
యదైవ నగరీం లఙ్కాం దుష్ప్రవేశాం సురైరపి,
ప్రవిష్టో హనుమాన్వీర్యాత్తదైవ వ్యథితా వయమ్. 20

ప్ర. అ. తా. పైన 9, 10 శ్లోకములను చూడుడు.

మూ. క్రియతామవిరోధశ్చ రాఘవేణేతి యన్మయా,
ఉచ్యమానం న గృహ్ణాసి తస్యేయం వ్యుష్టిరాగతా. 21

ప్ర. అ. రాఘవేణ=రామునితో, అవిరోధః=మైత్రి, క్రియతామ్=చేయబడుగాక, ఇతి=అని, మయా=నాచేత, ఉచ్యమానమ్=చెప్పబడుచున్నదానిని, యత్=ఎందువలన, న గృహ్ణాసి=గ్రహించుటలేదో, తస్య=దానికి, ఇయమ్=ఈ, వ్యుష్టిః=ఫలితము, ఆగతా=వచ్చినది.

తా. "రామునితో మైత్రి చేసికొనుము"అని నేను చెప్పగా విననందుకే ఈ ఫలితము వచ్చినది. 21

మూ. అకస్మాచ్చాభికామోఽసి సీతాం రాక్షసపుంగవ,
ఐశ్వర్యస్య వినాశాయ దేహస్య స్వజనస్య చ. 22

ప్ర. అ. రాక్షసపుంగవ=రాక్షస శ్రేష్ఠుడా ! ఐశ్వర్యస్య=ఐశ్వర్యముయొక్క, దేహస్య=నీ దేహముయొక్క, స్వజనస్య=స్వజనముయొక్క, వినాశాయ=వినాశముకొరకే, సీతామ్=సీతను గూర్చి, అకస్మాత్=హటాత్తుగా, అభికామః=కామముగలవాడవు, అసి=అయితివి.

తా. రాక్షసశ్రేష్ఠుడా! ఐశ్వర్యము, నీ దేహము, బంధుజనము నశించుటకే నీకు హటాత్తుగా సీతయందు కోరిక పుట్టినది. 22

మూ. అరున్ధత్యా విశిష్టాం తాం రోహిణ్యాశ్చాపి దుర్మతే,
సీతాం ధర్షయతా మాన్యాం త్వయా హ్యసదృశం కృతమ్. 23

ప్ర. అ. దుర్మతే=ఓ ! దుర్బుద్ధి కలవాడా ! అరున్ధత్యాః=అరుంధతికంటెను, రోహిణ్యాశ్చాపి=రోహిణికంటెను, విశిష్టామ్=ఉత్తమురాలైన, మాన్యామ్=గౌరవింపద

గిన, సీతామ్=సీతను, ధర్షయతా=అవమానించిన, త్వయా=నీచేత, అసదృశమ్=తగని పని, కృతం హి=చేయబడినది కదా.

తా. ఓ ! దుర్బుద్ధి కలవాడా ! అరుంధతికంటె, రోహిణికంటె కూడ ఉత్తమురాలైన గౌరవింపదగిన సీతను అవమానించి నీవు చెడ్డ పని చేసితివి కదా? 23

మూ. వసుధాయా హి వసుధాం శ్రియః శ్రీం భర్తృవత్సలామ్,
సీతాం సర్వానవద్యాఙ్గీమరణ్యే విజనే శుభామ్, 24
ఆనయిత్వా తు తాం దీనాం ఛద్మనాత్మస్వదూషణ,
అప్రాప్య తం చైవ కామం మైథిలీసంగమే కృతమ్, 25
పతివ్రతాయాస్తపసా నూనం దగ్ధోఽసి మే ప్రభో.

ప్ర. అ. ఆత్మస్వదూషణ=తనను తనవారినీ నశింపచేసినవాడా ! మే=నాయొక్క, ప్రభో=ప్రభూ ! వసుధాయాః=భూమికి, వసుధామ్=భూమి, శ్రియః=లక్ష్మికి, శ్రీమ్=లక్ష్మి అయిన, భర్తృవత్సలామ్=భర్తయందు ప్రేమ గల, సర్వానవద్యాఙ్గీమ్=దోషములు లేని సకలావయవములు గల, విజనే=జనశూన్యమైన, అరణ్యే=అరణ్యమునందు ఉన్న, శుభామ్=మంగళప్రదురాలైన, దీనామ్=దీనురాలు, ఐన, తాం సీతామ్=ఆ సీతను, ఛద్మనా=కపటముచేత, ఆనయిత్వా=తీసికొనివచ్చి, మైథిలీసంగమే=సీతా సంగమవిషయమున, కృతమ్=చేయబడిన, తం కామమ్=ఆ కామమును, అప్రాప్య చైవ=పొందక, పతివ్రతాయాః=ఆ పతివ్రతయొక్క, తపసా=తపస్సుచేత, దగ్ధః అసి=కాల్చబడితివి. నూనమ్=నిశ్చయము.

తా. తనకూ, తనవారికీ కూడ కీడు తెచ్చిపెట్టిన నా ప్రభూ! సీత భూమికి కూడ భూమి (గొప్ప ఓర్పు గలది). లక్ష్మికి లక్ష్మి. భర్తయందు అనురాగము గలది. ఎట్టి దోషములూ లేని సకలావయవములు గలది. మంగళప్రదురాలు. జనశూన్యమైన అరణ్యములో నివసించుచున్న దీనురాలైన అట్టి సీతను కపటముగా తెచ్చితివి. ఆమె సంగమమును గూర్చిన నీ అభిలాష వ్యర్థమైనది. నీవు నిజముగా ఆ పతివ్రత తపస్సుచేతనే కాల్చబడితివి. 24, 25

మూ. తదైవ యన్న దగ్ధస్త్వం ధర్షయంస్తనుమధ్యామ్, 26
దేవా బిభ్యత తే సర్వే సేన్ద్రాః సాగ్నిపురోగమాః.

ప్ర. అ. తనుమధ్యామ్=సన్నని నడుము గల సీతను, ధర్షయన్=అవమానించుచున్న, త్వమ్=నీవు, తదైవ=అప్పుడే, న దగ్ధః ఇతి యత్=కాల్చబడలేదు అనునది ఏది కలదో, దానికి కారణమేమనగా, సేన్ద్రాః=ఇంద్రునితో కూడిన, సాగ్నిపురోగమాః=అగ్ని పురోగముడుగా గల, దేవాః=దేవతలు, తే=నీకు, అబి

భ్యత=భయపడిరి.

తా. సీతను అవమానించునప్పుడే నీవు కాల్చబడకుండుటకు కారణమేమనగా ఆ పాపమునకు ఫలమీయవలసిన ఇంద్రుడు, అగ్ని మొదలైన దేవతలు నీకు భయపడిరి. 24

మూ. అవశ్యమేవ లభతే ఫలం పాపస్య కర్మణః,
ఘోరం పర్యాగతే కాలే కర్తా నాస్త్యత్ర సంశయః. 25

ప్ర. అ. కర్తా=చేసినవాడు, పాపస్య కర్మణః=పాపకర్మయొక్క, ఘోరమ్=ఘోరమైన, ఫలమ్=ఫలమును, కాలే=కాలము, పర్యాగతే=వచ్చినదగుచుండగా, అవశ్యమేవ=తప్పక, లభతే=పొందును. అత్ర=దీనియందు, సంశయః=సంశయము, నాస్తి=లేదు.

తా. పాపకర్మ చేసినవాడు దాని ఘోరమైన ఫలమును, కాలము వచ్చినప్పుడు తప్పక అనుభవించును. సందేహము లేదు. 25

మూ. శుభకృచ్ఛుభమాప్నోతి పాపకృత్పాపమశ్నుతే,
విభీషణః సుఖం ప్రాప్తస్త్వం ప్రాప్తః పాపమీదృశమ్. 26

ప్ర. అ. శుభకృత్=శుభముచేసినవాడు, శుభమ్=శుభమును, ఆప్నోతి=పొందును. పాపకృత్=పాపము చేసినవాడు, పాపమ్=చెడ్డ ఫలమును, అశ్నుతే=పొందును. విభీషణః=విభీషణుడు, శుభమ్=శుభమును, ప్రాప్తః=పొందినాడు. త్వమ్=నీవు, ఈదృశమ్=ఇట్టి, పాపమ్=అశుభమును, ప్రాప్తః=పొందినావు.

తా. పుణ్యము చేసినవాడు మంచి ఫలమును పొందును. పాపము చేసినవాడు చెడ్డ ఫలమును పొందును. విభీషణునకు మంచి ఫలము లభించినది. నీకు ఇట్టి చెడ్డ ఫలము లభించినది. 26

మూ. సన్త్యన్యాః ప్రమదాస్తుభ్యం రూపేణాభ్యధికాస్తతః,
అనఙ్గవశమాపన్నస్త్వం తు మోహాన్న బుధ్యసే. 27

ప్ర. అ. రూపేణ=రూపముచేత, తతః=సీతకంటె, అభ్యధికాః=అధికలైన, అన్యాః ప్రమదాః=ఇతరస్త్రీలు, తుభ్యమ్=నీకొరకు, సన్తి=ఉన్నారు. త్వం తు=నీవైతే, అనఙ్గవశమ్=మన్మథవశమును, ఆపన్నః=పొందినవాడవై, మోహాత్=అజ్ఞానమువలన, న బుధ్యసే=తెలుసుకొనకున్నావు.

తా. సీతకంటె అధికసౌందర్యము గల స్త్రీలు ఎందురో నీ కున్నారు. కాని వీవు మన్మథవశుడవై అజ్ఞానమువలన ఆ విషయమును తెలిసికొనలేదు. 27

మూ. న కులేన న రూపేణ న దాక్షిణ్యేన మైథిలీ,
మయాధికా వా తుల్యా వా తత్త్వం మోహాన్న బుధ్యసే. 28

ప్ర. అ. మైథిలీ=సీత, కులేన=కులముచేత, మయా=నాతో, అధికా వా=అధికురాలు గాని, తుల్యా వా=సమానురాలు గాని, న=కాదు. రూపేణ=రూపముచేత, న=కాదు. దాక్షిణ్యేన=నేర్పుచేత, న=కాదు. త్వమ్=నీవు, మోహాత్=అజ్ఞానమువలన, తత్=దానిని, న బుధ్యసే=తెలిసికొనుటలేదు.

తా. కులముచేత గాని, రూపముచేత గాని, విద్యాదులయందు నేర్పుచేత గాని సీత నాకంటె గొప్పది గాని, సమానురాలు కాని కాదు. కాని అజ్ఞానమువలన నీవు ఈ విషయమును తెలిసికొనలేదు. 28

మూ. సర్వదా సర్వభూతానాం నాస్తి మృత్యురలక్షణః,
తవ తావదయం మృత్యుర్మైథిలీకృతలక్షణః. 29

ప్ర. అ. సర్వభూతానామ్=సమస్తప్రాణులకు, సర్వదా=ఎల్లప్పుడూ, అలక్షణః=కారణములేని, మృత్యుః=మరణము, నాస్తి=లేదు. తవ తావత్=నీకైతే, అయమ్=ఇది, మైథిలీకృతలక్షణః=సీతచేత చేయబడిన కారణము గలది.

తా. ఎన్నడూ, ఏ ప్రాణికీ కూడ ఏదో ఒక నిమిత్తము లేకుండా మరణము రాదు. నీకీ మరణము సీత అను నిమిత్తముచేత వచ్చినది. 29

మూ. సీతానిమిత్తజో మృత్యుస్త్వయా దూరాదుపాహృతః,
మైథిలీ సహ రామేణ విశోకా విహరిష్యతి. 30

ప్ర. అ. త్వయా=నీచేత, సీతానిమిత్తజః=సీత అనే నిమిత్తము వలన కలిగిన, మృత్యుః=మృత్యువు, దూరాత్=దూరమునుండి, ఉపాహృతః=తీసికొనిరాబడినది. మైథిలీ=సీత, విశోకా=పోయిన శోకము గలదై, రామేణ సహ=రామునితో కూడ, విహరిష్యతి=విహరించగలదు.

తా. సీత అనే నిమిత్తమువలన కలిగే మృత్యువు దూరమునుండి తెచ్చుకొన్నావు. సీత ఇటుపై శోకరహితురాలై రామునితో కలిసి విరహించగలదు.

మూ. అల్పపుణ్యా త్వహం ఘోరే పతితా శోకసాగరే,
కైలాసే మన్దరే మేరౌ తథా చైత్రరథే వనే. 31
దేవోద్యానేషు సర్వేషు విహృత్య సహితా త్వయా,
విమానేనానురూపేణ యా యాస్యతులయా శ్రియా, 32
పశ్యన్తీ వివిధాన్ దేశాంస్తాంస్తాంశ్చిత్రప్రగమ్బరా,
భ్రంశితా కామభోగేభ్యః సాస్మి వీర వధాత్తవ. 33

సైవాన్యేవాస్మి సంవృత్తా ధిగ్రాజ్ఞాం చఞ్చలాః శ్రియః.

ప్ర. అ. అల్పపుణ్యా=అల్పమైన పుణ్యము గల, అహం తు=నేనైతే, ఘోరే=ఘోరమైన, శోకసాగరే=శోకసముద్రమునందు, పతితా=పడినాను, యా=ఏ నేను, చిత్రస్రగమ్బరా=చిత్రములైన మాలికలు, వస్త్రములు కలదానై, అనురూపేణ=తగిన, విమానేన=విమానముచేత, కైలాసే=కైలాసమునందు, మన్దరే=మందరపర్వతమునందు, మేరౌ=మేరుపర్వతమునందు, తథా=మరియు, చైత్రరథే=చైత్రరథ మను,, వనే=వనమునందు, సర్వేషు=సమస్తమైన, దేవోద్యానేషు=దేవతల ఉద్యానవనములందు, విహృత్య=విహరించి, తాన్ తాన్=ఆ యా, వివిధాన్=అనేక విధములైన, దేశాన్=దేశములను, పశ్యన్తీ=చూచుచున్నదానినై, అతులయా=సాటిలేని, శ్రియా=శోభతో, యామి=వెళ్లుచున్నానో, సా=అట్టి నేను, వీర=ఓ ! వీరుడా ! తవ=నీయొక్క, వధాత్=వధవలన, కామభోగేభ్యః=కామభోగములనుండి, భ్రంశితా=భ్రష్టము చేయబడిన దానిని, అస్మి=అయి ఉన్నాను. సైవ=ఆ నేనే, అన్యేవ=మరొకదానను వలె, సంవృత్తా అస్మి=అయిపోయినాను. ధిక్=ఛీ ! రాజ్ఞామ్=రాజులయొక్క, శ్రియః=ఐశ్వర్యములు, చఞ్చలాః=చంచలమైనవి కదా.

తా. ఓ ! వీరుడా ! ఏ నేను చిత్రములైన పుష్పమాలలను వస్త్రములనూ ధరించి, నీతో కలిసి, తగిన విమానముపై ఎక్కి కైలాసమునందు, మందరమునందు, మేరుపర్వతమునందు, చైత్రరథ మను ఉద్యానమునందు, సమస్త దేవవనములందు విహరించుచు, అనేకవిధములైన ఆ యా దేశములను చూచుచు సాటిలేని శోభతో సంచరించుచుండెడిదాననో అట్టి నేను నీవు మరణించుటవలన ఆ కామభోగములకు దూరము చేయబడితిని. ఆదే నేను మరొకదానను వలె అయిపోయినాను. ఛీ ! రాజుల సంపదలు ఎంత చంచలమైనవి ! 31 - 33

మూ. హా రాజన్ సుకుమారం తే సుభ్రు సుత్వక్సమున్నసమ్, 34
కాన్తిశ్రీద్యుతిభిస్తుల్యమిన్దుపద్మదివాకరైః,
కిరీటకూటోజ్జ్వలితం తామ్రాస్యం దీప్తకుణ్డలమ్, 35
మదవ్యాకులలోలాక్షం భూత్వా యత్పానభూమిషు,
వివిధస్రగ్ధరం చారు వల్గుస్మితకథం శుభమ్, 36
తదేవాద్య తవైవం హి వక్త్రం న భ్రాజతే ప్రభో,
రామసాయకనిర్భిన్నం రక్తం రుధిరవిస్రవైః, 37
వీశీర్ణమేదోమప్తిష్కం రూక్షం స్యన్దనరేణుభిః.

ప్ర. అ. హా ! రాజన్=అయ్యో ! రాజా ! ప్రభో=ఓ ! ప్రభూ ! తే=నీ

యొక్క, యత్=ఏ, సుకుమారమ్=సుకుమారము, సుభ్రు=మంచి కనుబొమ్మలు కలది, సుత్వక్=మంచి చర్మము గలది, సమున్నసమ్=ఎత్తైన ముక్కు గలది, కాన్తి శ్రీద్యుతిభిః=కాంతిచేత, శోభచేత, తేజస్సుచేత, ఇన్దుపద్మాదివాకరైఃచంద్ర - పద్మ - సూర్యులతో, తుల్యమ్=సమానమూ, కిరీటకూటోజ్జ్వలితమ్=కిరీటాగ్రభాగముచేత ప్రకాశింపచేయబడినది, తామ్రాస్యమ్=ఎఱ్ఱని నోరు గలది, దీప్తకుణ్డలమ్=ప్రకాశించుచున్న కుండలములు గలది, వివిధస్రగ్ధరమ్=అనేకవిధములైన మాలికలను ధరించినది, చారు=సుందరము, పానభూమిషు=మద్యపానప్రదేశములయందు, మద వ్యాకులలోలాక్షమ్=మదముచేత వ్యాకులములు చంచలములు అయిన నేత్రములు కలదిగా, భూత్వా=అయి, వల్గుస్మితకథమ్=సుందరమైన చిరునవ్వు, మాటలు కలది, **శుభమ్=శుభకరము అయిన**, వక్త్రమ్=ముఖము (ప్రకాశించుచుండెడిదో), తవ=నీయొక్క, తదేవ=ఆ ముఖమే, అద్య=ఇప్పుడు, రామసాయకనిర్భిన్నమ్=రాముని బాణములచేత బ్రద్దలుగొట్టబడినదై, రుధిరవిస్రవైఃరక్తస్రావములచేత, రక్తమ్=ఎఱ్ఱనైనదై, విశీర్ణమేదోమస్తిష్కమ్=చెదరగొట్టబడిన కొవ్వు, మెదడూ కలదై, స్యన్దనరేణుభిఃరథపరాగములచేత, రూక్షమ్=కఠినమై, న భ్రాజతే=ప్రకాశించుటలేదు.

తా. అయ్యో ! ఓ ! రాజా ! ఓ ! ప్రభూ ! మంచి కనుబొమ్మలు, మంచి చర్మము, ఎత్తైన ముక్కు గల సుకుమారమైన నీ ముఖము కాంతిచేత చంద్రునితోను, శోభచేత పద్మముతోను, తేజస్సుచేత సూర్యునితోను సమానముగా ఉండెడిది. ఎఱ్ఱని నోరు, ప్రకాశించిన కుండలములు గల ఆ ముఖము కిరీటాగ్రభాగముతో **మెరయుచు** అందముగా ఉండెడిది. అనేక పుష్పమాలలు ధరించిన ఆ ముఖము మద్యపానశాలలో మత్తుచేత వ్యాకులములైన చంచలములైన నేత్రములతో అందమైన చిరునవ్వుతో, మధురసంభాషణలతో ప్రకాశించుచుండెడిది. ఆ ముఖమే ఇప్పుడు రాముని బాణాలచేత ఛేదింపబడి, రక్తస్రావములచేత ఎఱ్ఱనై, కొవ్వు, మెదడు చిమ్మివేయబడగా రథపరాగముచేత సౌకుమార్యవిహీనమై ప్రకాశించుటలేదు. 34 - 37

మూ. హా పశ్చిమా మే సంప్రాప్తా దశా వైధవ్యదాయినీ, 38
యా మయాసీన్న సంబుద్ధా కదాచిదపి మన్దయా.

ప్ర. అ. హా=అయ్యో ! మే=నాకు, వైధవ్యదాయినీ=వైధవ్యమును ఇచ్చు, పశ్చిమా=చివరిదైన, దశా=అవస్థ, సంప్రాప్తా=వచ్చినది, యా=ఏది, మన్దయా=తెలివి తక్కువదాననైన, **మయా=నాచేత**, కదాచిదపి=ఎన్నడూ, సంబుద్ధా=తెలియబడినది (ఊహింపబడినది), నాసీత్=కాదో

తా. అయ్యో ! నాకు వైధవ్యము నిచ్చే చివరి దశ సంప్రాప్తించినది. తెలివి తక్కువదాననైన నేను దీనిని కూర్చి ఎన్నడూ ఊహించి కూడ ఉండలేదు. 38

మూ. పితా దానవరాజో మే భర్తా మే రాక్షసేశ్వరః, 39
పుత్రో మే శక్రనిర్జేతా ఇత్యహం గర్వితా భృశమ్.

ప్ర. అ. మే=నాయొక్క, పితా=తండ్రి, దానవరాజఃదానవుల రాజు. మే=నాయొక్క, భర్తా=భర్త, రాక్షసేశ్వరఃరాక్షసుల ప్రభువు. మే పుత్రఃనా పుత్రుడు, శక్రనిర్జేతా=దేవేంద్రుణ్ణి జయించినవాడు, ఇతి=అని, అహమ్=నేను, భృశమ్=మిక్కిలి, గర్వితా=గర్వించితిని.

తా. నా తండ్రి దానవరాజు, భర్త రాక్షసప్రభువు, కుమారుడు దేవేంద్రుణ్ణి జయించినవాడు అని నాకు గర్వముండెడిది. 39

మూ. దృప్తారిమర్దనాః శూరాః ప్రఖ్యాతబలపౌరుషాః, 40
అకుతశ్చిద్భయా నాథా మమేత్యాసీన్మతిర్దృఢా.

ప్ర. అ. మమ=నాయొక్క, నాథాఃరక్షకులు, దృప్తారిమర్దనాఃగర్వించిన శత్రువులను నశింపచేయువారు, శూరాఃశూరులు, ప్రఖ్యాతబలపౌరుషాఃప్రసిద్ధమైన బలపౌరుషములు గలవారు, అకుతశ్చిద్భయాఃఎవరినుండీ భయము లేనివారు, ఇతి=అని, దృఢా=దృఢమైన, మతిఃబుద్ధి, ఆసీత్=ఉండెడిది.

తా. నా సంరక్షకు లందరూ గర్వించిన శత్రువులను నశింపచేయువారు, శూరులు, ప్రసిద్ధమైన బలము, పౌరుషము కలవారు, ఎవరినుండీ భయములేనివారు అని దృఢమైన అభిప్రాయము ఉండెడిది. 40

మూ. తేషామేవంప్రభావానాం యుష్మాకం రాక్షసర్షభాః, 41
కథం భయమసంబుద్ధం మానుషాదిదమాగతమ్.

ప్ర. అ. రాక్షసర్షభాఃరాక్షసశ్రేష్ఠులారా ! తేషామ్=అట్టి, ఏవంప్రభావానామ్=ఇట్టి ప్రభావము గల, యుష్మాకమ్=మీకు, మానుషాత్=మనుష్యునినుండి, అసంబుద్ధమ్=తెలియబడకుండగా, ఇదం భయమ్=ఈ భయము, కథమ్=ఎట్లు, ఆగతమ్=వచ్చినది?

తా. ఓ ! రాక్షసశ్రేష్ఠులారా ! అట్టి ప్రభావము గల మీకు మానవునినుండి ఇలాంటి భయము, తెలియకుండా ఎట్లు వచ్చినది? 41

మూ. స్నిగ్ధైర్నీలనీలం తు ప్రాంశుశైలోపమం మహత్, 42
కేయూరాఙ్గదవైదూర్యముక్తాహారప్రగుజ్జ్వలమ్,
కాన్తం విహారేష్వధికం దీప్తం సంగ్రామభూమిషు, 43
భాత్యాభరణభాభిర్యద్విద్యుద్భిరివ తోయదః,
తదేవాద్య శరీరం తే తీక్ష్ణైర్నైకశరైశ్చితమ్, 44

పునర్దుర్లభసంస్పర్శం పరిష్వక్తుం న శక్యతే,
శ్వావిధః శలకైర్యద్వద్బాణైర్లగ్నైర్నిరన్తరమ్, 45
స్వర్పితైర్మర్మసు భృశం సంఛిన్నస్నాయుబన్ధనమ్,
క్షితౌ నిపతితం రాజన్ శ్యామం వై రుధిరచ్ఛవి, 46
వజ్రప్రహారాభిహతో విక్షీర్ణ ఇవ పర్వతః.

ప్ర. అ. రాజన్=రాజా !, స్నిగ్ధేన్ద్రనీలనీలమ్=నున్నగా నున్న ఇంద్రనీల మాణిక్యము వలె నీలవర్ణము గలది, ప్రాంశుశైలోపమమ్=ఉన్నతమైన పర్వతముతో సమానము, మహత్=గొప్పది, కేయూరాజ్గదవైదూర్యముక్తాహారప్రగుజ్జ్వలమ్=బాహుపురులతోను వైదూర్యమణులతోను అంగదములతోను ముత్యాలహారముల తోను పుష్పమాలలతోను ప్రకాశించుచున్నది, విహారేషు=విహారసమయములయందు, అధికమ్=అధికముగా, కాన్తమ్=మనోహరము, సంగ్రామభూమిషు=యుద్ధభూముల యందు, దీప్తమ్=ప్రకాశించునది అయిన, యత్=ఏ, తే శరీరమ్=నీ శరీరము, ఆభరణభాభిః=ఆభరణముల కాంతులచేత, విద్యుద్భిః=మెరుపులచేత, తోయదః ఇవ=మేఘము వలె, భాతి=ప్రకాశించుచున్నదో (ప్రకాశించెడిదో), పునః=మరల, దుర్లభసంస్పర్శమ్=దుర్లభమైన స్పర్శ గలదీ, అద్య=ఇప్పుడు, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, నైకశరైః=అనేకబాణములచేత, చితమ్=వ్యాప్తము, శ్వావిధః=ఏదుమమిదిశ్థయొక్క, శలకైః యద్వత్=ములుకులవంటి, లగ్నైః=తగుల్కొని యున్న, నిరన్తరమ్=అవకాశము లేకుండగా, మర్మసు=మర్మస్థానములయందు, స్వర్పితైః=బాగా కొట్టబడిన, బాణైః=బాణములచేత, సంభిన్నస్నాయుబన్ధనమ్=తెగగొట్టబడిన ప్రేగులు గలదీ, క్షితౌ=నేలమీద, నిపతితమ్=పడినది, శ్యామమ్=నల్లనిది, రుధిరచ్ఛవి=రక్తకాంతి గలది, వజ్రప్రహారాభిహతః=వజ్రప్రహారముచేత, కొట్టబడిన, విక్షీర్ణః=క్రింద పడగొట్టబడిన, పర్వతః ఇవ=పర్వతము వలె ఉన్న, తదేవ=ఆ శరీరమే, పరిష్వక్తుమ్=కౌగిలించుకొనుటకు, న శక్యతే=శక్యముకాదు.

తా. రాజా ! నున్నగా నున్న ఇంద్రనీలమణుల వలె నీలవర్ణము గలది, ఉన్నత శైలమువంటిది, గొప్పదీ, కేయూరములతోను, వైదూర్యవికారములైన అంగదములతోను, ముత్యాల హారములతోను, పుష్పమాలలతోను ప్రకాశించునదీ, అయిన ఏ నీ శరీరము మెరుపులతో మేఘము వలె అలంకారముల కాంతులతో ప్రకాశించుచుండెడిదో అదే శరీరము ఇప్పుడు ఏదుమ పంది ముళ్ళ వంటి, అవకాశము లేకుండగా మర్మస్థానములలో గుచ్చబడిన, ఇంకను తగుల్కొని ఉన్న బాణాలచేత తెగగొట్టబడిన ప్రేగుగలదై కౌగలించుకొనుటకు శక్యము కాకుండ ఉన్నది. దీని స్పర్శ ఇంక లభించదు. నల్లనై, రక్తముతో ఎఱ్ఱనై నేలమీద పడియున్న ఈ శరీరము వజ్రముచేత నేలమీద పడగొట్టబడిన పర్వతము వలె ఉన్నది. 42 - 46

మూ. హా స్వప్నః సత్యమేవేదం త్వం రామేణ కథం హతః, 47
త్వం మృత్యోరపి మృత్యుః స్యాః కథం మృత్యువశం గతః.

ప్ర. అ. హా=అయ్యో ! స్వప్నఃస్వప్నమా? ఇదమ్=ఇది, సత్యమేవ=సత్యమేనా? త్వమ్=నీవు, రామేణ=రామునిచేత, కథమ్=ఎట్లు, హతఃచంపబడినావు? త్వమ్=నీవు, మృత్యోరపి=మృత్యువునకు కూడ, మృత్యుఃమృత్యువు, స్యాఃఅగుదువు. కథమ్=ఎట్లు, మృత్యువశమ్=మృత్యువశమును, గతఃపొందినావు?

తా. అయ్యో ! ఇదంతా స్వప్నమా లేక నిజమేనా? నీవు రామునిచేత ఎట్లు చంపబడినావు? మృత్యువుకు కూడ మృత్యువైన నీవు ఎట్లు మృత్యువునకు లొంగిపోయినావు? 47

మూ. త్రైలోక్యవసుభోక్తారం త్రైలోక్యోద్వేగదం మహత్, 48
జేతారం లోకపాలానాం క్షేప్తారం శంకరస్య చ.

ప్ర. అ. (ఈ శ్లోకాలలో ఉన్న ద్వితీయాంతపదాలన్నింటికి 55వ శ్లోకములో ఉన్న "భర్తారమ్" అనుదానితో అన్వయము). త్రైలోక్యవసుభోక్తారమ్=మూడులోకములలోని ధనమును అనుభవించువాడు, మహత్=అధికముగా, త్రైలోక్యోద్వేగదమ్=మూడు లోకములకు భయము కలిగించినవాడు, లోకపాలానామ్=లోకపాలులకు, జేతారమ్=జయించినవాడు, శంకరస్య=శంకరునకు, క్షేప్తారమ్=విసిరిపేసినవాడు (అయిన భర్తను).

తా. నా భర్త మూడు లోకములలోని ఐశ్వర్యమును అనుభవించినవాడు. మూడు లోకాలకు చాల భయము కలిగించినవాడు. లోకపాలులను జయించినవాడు. కైలాసము నెత్తి శంకరుణ్ణి కదిపేసినవాడు. 48

మూ. దృప్తానాం నిగ్రహీతారమావిష్కృతపరాక్రమమ్, 49
లోకక్షోభయితారం చ నాదైర్భూతవిరావిణమ్.

ప్ర. అ. దృప్తానామ్=గర్వించినవారికి, నిగ్రహీతారమ్=నిగ్రహించువాడు, ఆవిష్కృతపరాక్రమమ్=ప్రకటింపబడిన పరాక్రమము గలవాడు, లోకక్షోభయితారమ్=లోకములను క్షోభపెట్టినవాడు, నాదైఃధ్వనులచేత, భూతవిరావిణమ్=భూతములను ఏడ్పించినవాడు, (అయిన భర్తను).

తా. నా భర్త గర్వించినవాళ్ళను నిగ్రహించువాడు. పరాక్రమమును ప్రకటించి లోకములను క్షోభపెట్టినవాడు. ధ్వనులచేత భూతములను ఏడ్పించినవాడు.

మూ. ఓజసా దృప్తవాక్యానాం వక్తారం రిపుసంనిధౌ, 49
స్వయూథభృత్యగోప్తారం హన్తారం భీమకర్మణామ్.

ప్ర. అ. రిపుసంనిధౌ=శత్రువుల సంనిధిలో, ఓజసా=పరాక్రమముచేత, దృప్తవాక్యానామ్=గర్వోక్తులకు, వక్తారమ్=పలుకువాడు, స్వయూథభృత్యగోప్తారమ్=తన సంఘమువారికి, భృత్యులకూ రక్షకుడు, భీమకర్మణామ్=భయంకరమైన కర్మ గలవారికి, హన్తారమ్=చంపువాడు (అయిన భర్తను).

తా. నా భర్త శత్రుసంనిధిలో గర్వోక్తులు పలుకువాడు. తనవారిని తన భృత్యులను రక్షించువాడు. భయంకరమైన పనులు చేయువారిని చంపువాడు.50

మూ. హన్తారం దానవేన్ద్రాణాం యక్షాణాం చ సహస్రశః, 51
నివాతకవచానాం చ సంగ్రహీతారమాహవే.

ప్ర. అ. సహస్రశః=వేలకొలది, దానవేన్ద్రాణామ్=దానవేంద్రులకు, యక్షాణాం చ=యక్షులకు, హన్తారమ్=చంపువాడు, ఆహవే=యుద్ధమునందు, నివాతకవచానామ్=నివాతకవచు లను రాక్షసులకు, సంగ్రహీతారమ్=సంగ్రహము చేయువాడు (అయిన భర్తను).

తా. నా భర్త వేలకొలది దానవవీరులను, యక్షులను సంహరించినవాడు. యుద్ధములో నివాతకవచు లను రాక్షసులను చేరదీయుచుండెడివాడు. 51

మూ. నైకయజ్ఞవిలోప్తారం త్రాతారం స్వజనస్య చ, 52
ధర్మవ్యవస్థాభేత్తారం మాయాస్రష్టారమాహవే.

ప్ర. అ. నైకయజ్ఞవిలోప్తారమ్=అనేకములైన యజ్ఞములను నశింపచేసిన వాడు, స్వజనస్యచ=స్వజనమునకు, త్రాతారమ్=రక్షకుడు, ధర్మవ్యవస్థాభేత్తారమ్=ధర్మవ్యవస్థను భేదించినవాడు, ఆహవే=యుద్ధమునందు, మాయాస్రష్టారమ్=మాయను సృష్టించువాడు (అయిన భర్తను).

తా. నా భర్త అనేకయజ్ఞములను పాడుచేసినవాడు. స్వజనమును రక్షించువాడు. ధర్మవ్యవస్థను చెడగొట్టినవాడు. యుద్ధములో మాయను సృష్టించెడివాడు. 52

మూ. దేవాసురనృకన్యానామాహర్తారం తతస్తతః, 53
శత్రుస్త్రీశోకదాతారం నేతారం స్వజనస్య చ.

ప్ర. అ. తతస్తతః=అక్కడక్కడినుండి, దేవాసురనృకన్యానామ్=దేవాసుర మానవకన్యలకు, ఆహర్తారమ్=తీసికొనివచ్చెడివాడు, శత్రుస్త్రీశోకదాతారమ్=శత్రువుల స్త్రీలకు శోకమును ఇచ్చువాడు, స్వజనస్య=స్వజనమునకు, నేతారమ్=నాయకుడు (అయిన భర్తను).

తా. నా భర్త ఆ యా దేశములనుండి దేవ-అసుర-మానవకన్యలను

తీసికొని వచ్చినవాడు. శత్రువుల స్త్రీలకు శోకము కలిగించువాడు. స్వజనమునకు నాయకుడు. 53

మూ. లఙ్కాద్వీపస్య గోప్తారం కర్తారం భీమకర్మణామ్, 54
అస్మాకం కామభోగానాం దాతారం రథినాం వరమ్.

ప్ర. అ. లఙ్కాద్వీపస్య=లంకాద్వీపమునకు, గోప్తారమ్=రక్షకుడు, భీమ కర్మణామ్=భయంకరములైన కర్మలకు, కర్తారమ్=కర్త, అస్మాకమ్=మాకు, కామభోగానామ్=కామభోగములకు, దాతారమ్=ఇచ్చువాడు, రథినామ్=రథికులలో, వరమ్=శ్రేష్ఠుడూ (అయిన భర్తను).

తా. నా భర్త లంకాద్వీపమునకు రక్షకుడు. భయంకరములైన కర్మలు చేయువాడు. మాకు అన్ని కామభోగములను ఇచ్చువాడు. రథికులలో శ్రేష్ఠుడు.

మూ. ఏవంప్రభావం భర్తారం దృష్ట్వా రామేణ పాతితమ్, 55
స్థిరాస్మి యా దేహమిమం ధారయామి హతప్రియా.

ప్ర. అ. ఏవంప్రభావమ్=ఇట్టి ప్రభావము గల, భర్తారమ్=భర్తను, రామేణ=రామునిచేత, పాతితమ్=పడగొట్టబడినవానినిగా, దృష్ట్వా=చూచి, హత ప్రియా=చంపబడిన భర్త గల, యా=ఏ నేను, ఇమమ్=ఈ, దేహమ్=దేహమును, ధారయామి=ధరించి ఉన్నానో, అట్టి నేను, స్థిరా=స్థిరురాలను, అస్మి=అయి ఉన్నాను.

తా. ఇట్టి భర్తను రాముడు పడగొట్టివేయగా చూచి, చంపబడిన భర్త గల నేను ఇంకను దేహమును ధరించి ఉన్నాననగా నేను చాల మొండిదానను.

మూ. శయనేషు మహార్హేషు శయిత్వా రాక్షసేశ్వర, 56
ఇహ కస్మాత్ప్రసుప్తోఽసి ధరణ్యాం రేణుగుణ్ఠితః

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసరాజా ! మహార్హేషు=అధికమూల్యము గల, శయనేషు=శయనములయందు, శయిత్వా=శయనించి, ఇహ=ఇక్కడ, ధరణ్యామ్=భూమిమీద, రేణుగుణ్ఠితః=పరాగముచేత కప్పబడినవాడవై, కస్మాత్=ఎందువలన, ప్రసుప్తః=నిద్రించినవాడవు, అసి=అయిఉన్నావు?

తా. రాక్షసరాజా ! అమూల్యములైన శయనములమీద శయనించిన నీవు ఇక్కడ నేలమీద పరాగముచేత కప్పబడి ఎందుకు నిద్రించుచున్నావు? 56

మూ. యదా తే తనయః శప్తో లక్ష్మణేనేన్ద్రజిద్యుధి, 57
తదా త్వభిహతా తీవ్రమద్య త్వస్మి నిపాతితా.

ప్ర. అ. తే తనయఃనీ కుమారుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, యుధి=యుద్ధమునందు, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, యదా=ఎప్పుడు, శస్తఃచంపబడినాడో, తదా=అప్పుడు, తీవ్రమ్=తీవ్రముగా, అభిహతా=కొట్టబడితిని. అద్య తు=ఇప్పుడైతే, నిపాతితా అస్మి=పడగొట్టబడితిని.

తా. నీ కుమారుడైన ఇంద్రజిత్తు యుద్ధములో లక్ష్మణునిచేత చంపబడినప్పుడు నాకు పెద్ద దెబ్బ తగిలినది. ఇప్పుడైతే పూర్తిగా పడిపోయితిని.

మూ. సాహం బన్ధుజనైర్హీనా హీనా నాథేన చ త్వయా, 58
విహీనా కామభోగైశ్చ శోచిష్యే శాశ్వతీఃసమాఃసమాఃసమా

తా. నీవు దీనురాలనైన నన్ను ఇక్కడనే విడచి ఎందుకు వెళ్లిపోదల చుచున్నావు? దీనురాలను, విలపింపుచున్న దానను, మందబుద్ధి గలదానను అయిన నాతో ఎందుకు మాటలాడవు? 60

మూ. దృష్ట్వా న ఖల్వభిక్రుద్ధో మామిహానవగుణ్ఠితామ్, 61
నిర్గతాం నగరద్వారాత్పద్భ్యామేవాగతాం ప్రభో.

ప్ర. అ. ప్రభో=ప్రభూ ! నగరద్వారాత్=నగరద్వారమునుండి, నిర్గతామ్=బయటకు వచ్చిన, పద్భ్యామేవ=పాదములచేతనే, ఆగతామ్=వచ్చిన, అనవగుణ్ఠితామ్=ఆచ్ఛాదింపబడని, మామ్=నన్ను, ఇహ=ఇక్కడ, దృష్ట్వా=చూచి, న అభిక్రుద్ధః ఖలు=కోపించలేదుకదా ?

తా. ప్రభూ ! నేను మేలిముసుగు లేకుండా పాదచారిణిని అయి నగరద్వారమునుండి బైటకు వచ్చి ఇక్కడ ఉన్నా నని చూచి నీకు కోపము రాలేదు కదా ? 61

మూ. పశ్యేష్టదార దారాంస్తే భ్రష్టలజ్జావగుణ్ఠనాన్, 62
బహిర్నిష్పతితాన్ సర్వాన్ కథం దృష్ట్వా న కుప్యసి.

ప్ర. అ. ఇష్టదార=ఇష్టమైన భార్యలు కలవాడా ! భ్రష్టలజ్జావగుణ్ఠనాన్=లజ్జ అనే ముసుగు జారిపోయిన, బహిఃబైటకు, నిష్పతితాన్=వచ్చిన, తే=నీయొక్క, సర్వాన్=సమస్తమైన, దారాన్=భార్యలను, పశ్య=చూడుము. దృష్ట్వా=చూచి, కథం న కుప్యసి=ఎందుకు కోపించుట లేదు?

తా. భార్యలయందు ప్రేమగలవాడా ! నీ భార్యలందరు లజ్జ అనే మేలి ముసుగు జారవిడచి బైటకు వచ్చినారు, చూడుము. వాళ్లను చూచి కోపించవేమి ? 62

మూ. అయం క్రీడాసహాయస్తే ఽనాథో లాలప్యతే జనః, 63
న చైనమాశ్వాసయసి కిం వా న బహుమన్యసే.

ప్ర. అ. తే=నీకు, క్రీడాసహాయఃక్రీడయందు సహాయమైన, అయం జనఃఈ జనము, అనాథఃనాథుడు లేనిదై, లాలప్యతే=ఏడ్చుచున్నది. ఏనమ్=ఈ జనమును, న చ ఆశ్వాసయసి=ఊరడించకున్నావు. న బహుమన్యసే కిం వా=గౌరవించవా ?

తా. నీకు క్రీడయందు సహాయులుగా ఉన్న ఈ స్త్రీలందరు నాథుడు లేక ఏడ్చుచున్నారు. వాళ్లను ఎందుచేత ఓదార్చవు? వీళ్లపైన నీకు అభిమానములేదా ? 63

మూ. యాస్త్వయా విధవా రాజన్ కృతా నైకాః కులస్త్రియః, 64
పతివ్రతా ధర్మరతా గురుశుశ్రూషణే రతాః,
తాభిః శోకాభితప్తాభిః శప్తః పరవశం గతః, 65
త్వయా విప్రకృతాభిర్యత్తదా శప్తం తదాగతమ్.

ప్ర. అ. రాజన్=రాజా ! నైకాః=అనేకులైన, పతివ్రతాః=పతివ్రతలు, ధర్మరతాః=ధర్మమునందు ఆసక్తి గలవారు, గురుశుశ్రూషణే=గురువులను సేవించుటయందు, రతాః=ఆసక్తి గలవారు అయిన, యాః=ఏ, కులస్త్రియః=కులస్త్రీలు, త్వయా=నీచేత, విధవాః=విధవలుగా, కృతాః=చేయబడినారో, శోకాభితప్తాభిః=శోకముచేత పీడింపబడిన, తాభిః=వాళ్ళచేత, శప్తః=శపింపబడినవాడవై, పరవశం గతః=పరవశుడవైనావు. తదా=అప్పుడు, త్వయా=నీచేత, విప్రకృతాభిః=వియోగమును పొందించబడిన స్త్రీలచేత, యత్=ఏది, శప్తమ్=చంపించబడినదో, తత్=అది, ఆగతమ్=వచ్చినది.

తా. రాజా ! పతివ్రతలు, ధర్మనిరతలు, పెద్దల సేవయందు ఆసక్తి గలవారు అయిన ఏ అనేకకులస్త్రీలను నీవు భర్తలు లేనివారినిగా చేసినావో, దుఃఖముచే తపింపబడిన వాళ్ళు శపించుటచే నీ విట్లు ఓడిపోయినావు. నీవు భర్తృవియోగము కలిగించిన స్త్రీలు ఇచ్చిన శాపమే ఇప్పుడు తగిలినది.64, 65

మూ. ప్రవాదః సత్య ఏవాయం త్వాం ప్రతి ప్రాయశో నృప, 66
పతివ్రతానాం నాకస్మాత్పతన్త్యశ్రూణి భూతలే.

ప్ర. అ. నృప=రాజా !, పతివ్రతానామ్=పతివ్రతలయొక్క, అశ్రూణి=కన్నీళ్లు, అకస్మాత్=కారణము లేకుండా (ఫలితము నివ్వకుండగా), భూతలే=నేలమీద, న పతన్తి=పడవు అను, అయమ్=ఈ, ప్రవాదః=లోకోక్తి, త్వాం ప్రతి=నిన్ను గూర్చి, ప్రాయశః=బహుశా, సత్య ఏవ=సత్యమే అయినది.

తా. రాజా ! "నేలమీద పడిన పతివ్రతల కన్నీళ్లు ఊరక పోవు"అను ఈ లోకులు చెప్ప మాట బహుశా నీ విషయమున సత్యమే అయినది. 66

మూ. కథం చ నామ తే రాజన్ లోకానాక్రమ్య తేజసా, 67
నారీచౌర్యమిదం క్షుద్రం కృతం శౌణ్డీర్యమానినా.

ప్ర. అ. రాజాన్=రాజా ! తే తేజసా=నీ తేజస్సుచేత, లోకాన్=లోకములను, ఆక్రమ్య=ఆక్రమించి; శౌణ్డీర్యమానినా=శూరుడ నను అభిమానము గల నీచేత, క్షుద్రమ్=నీచమైన, ఇదమ్=ఈ, నారీచౌర్యమ్=స్త్రీచౌర్యము, కథం చ నామ=ఎట్లు, కృతమ్=చేయబడినది.

తా. రాజా ! తేజస్సుచేత మూడు లోకములను ఆక్రమించి శూరుడ నని అనుకొనే నీవు నీచమైన ఈ స్త్రీచౌర్యమును ఎట్లు చేసినావు? 67

మూ. అపనీయాశ్రమాద్రామం యన్మృగచ్ఛద్మనా త్వయా, 68
ఆనీతా రామపత్నీ సా తత్తే కాతర్యలక్షణమ్.

ప్ర. అ. మృగచ్ఛద్మనా=మృగ మను వంకచేత, రామమ్=రాముణ్ణి, ఆశ్రమాత్=ఆశ్రమమునుండి, అపనీయ=దూరముగా తొలగించి, త్వయా=నీచేత, సా=ఆ, రామపత్నీ=రాముని భార్య, యత్ ఆనీతా=తీసికొనిరాబడినది అనునది ఏది కలదో, తత్=అది, తే=నీయొక్క, కాతర్యలక్షణమ్=పిరికితనముయొక్క లక్షణము.

తా. నీవు మృగ మనే మిషచేత రాముణ్ణి ఆశ్రమమునుండి దూరము చేసి ఆతని భార్యను తీసికొనివచ్చితివే - అది నీ పిరికితనము లక్షణము. 68

మూ. కాతర్యం న చ తే యుద్ధే కదాచిత్సంస్మరామ్యహమ్, 69
తత్తు భాగ్యవిపర్యాసాన్నూనం తే పక్వలక్షణమ్.

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, కదాచిత్=ఎన్నడూ, తే=నీయొక్క, కాతర్యమ్=పిరికితనమును, అహమ్=నేను, న సంస్మరామి=స్మరించను. తత్తు=ఆ సీతాపహారమైతే, భాగ్యవిపర్యాసాత్=భాగ్యము చెడిపోవుట వలన జరిగినది. నూనమ్=నిశ్చయముగా, తే=నీయొక్క, పక్వలక్షణమ్=పాపము పండుటకు లక్షణము.

తా. నీవు ఎన్న డైనా యుద్ధములో భయపడి నట్లు నాకు జ్ఞాపకము లేదు. దురదృష్టవశముచేత చేసిన ఆ సీతాపహారము నీ పాపము పండుటకు లక్షణము. 69

మూ. అతీతానాగతార్థజ్ఞో వర్తమానవిచక్షణః, 70
మైథిలీమాహృతాం దృష్ట్వా ధ్యాత్వా నిఃశ్వస్య చాయతమ్,
సత్యవాక్స మహాబాహో దేవరో మే యదబ్రవీత్, 71
అయం రాక్షసముఖ్యానాం వినాశః పర్యుపస్థితః,
కామక్రోధసముత్థేన వ్యసనేన ప్రసజ్జినా. 72

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! అతీతానాగతార్థజ్ఞః=గడచిన విషయములను రాబోవు విషయములను ఎరుగువాడు, వర్తమానవిచక్షణః=వర్తమానకార్యములయందు నేర్పు గలవాడు అయిన, సత్యవాన్=సత్యమైన వాక్కు గల, సః=ఆ, మే=నాయొక్క, దేవరః=మరదియైన విభీషణుడు,

ఆహృతామ్=తీసికొనిరాబడిన, మైథిలీమ్=సీతను, దృష్ట్వా=చూచి, ధ్యాత్వా=ఆలోచించి, ఆయతమ్=దీర్ఘముగా, నిఃశ్వస్య=నిట్టూర్చి, యత్=దేనిని, అబ్రవీత్=చెప్పెనో, అయమ్=ఈ, రాక్షసముఖ్యానామ్=రాక్షసముఖ్యులయొక్క, వినాశః=వినాశము, కామక్రోధసముత్థేన=కామక్రోధములవలన కలిగిన, ప్రసజ్గినా=స్త్రీయందు అత్యాసక్తితో కూడిన, వ్యసనేన=నీ వ్యసనముచేత, పర్యుపస్థితః=వచ్చినది.

తా. గడచిన విషయములను, రాబోవు విషయములను ఎరిగినవాడు, వర్తమానకార్యములందు నేర్పుగలవాడు, సత్యవాక్యము కలవాడు అయిన నా మరది విభీషణుడు తీసికొనిరాబడిన సీతను చూచి, ఆలోచించి, దీర్ఘముగా నిట్టూర్చి చెప్పినట్లుగా కామక్రోధములవలన కలిగిన నీ స్త్రీప్రసంగవ్యసనముచేత ఈ రాక్షసనాయకుల వినాశము వచ్చిపడినది. 70 - 72

మూ. నిర్వృత్తస్త్వత్కృతేఽనర్థః సోఽయం మూలహరో మహాన్,
త్వయా కృతమిదం సర్వమనాథం రాక్షసం కులమ్. 73

ప్ర. అ. త్వత్కృతే=నీ నిమిత్తముగా, సః అయమ్=అట్టి ఈ,మూలహరః=మూలమునే హరించు, మహాన్=గొప్ప, అనర్థః=అనర్థము, నిర్వృత్తః=జరిగినది. సర్వమ్=సమస్తమైన, ఇదమ్=ఈ, రాక్షసం కులమ్=రాక్షసులకు సంబంధించిన కులము, త్వయా=నీచేత, అనాథమ్=రక్షకుడు లేనిదిగా, కృతమ్=చేయబడినది.

తా. మూలమునే హరించిన ఈ గొప్ప అనర్థము నీ వలననే జరిగినది. నీవు ఈ రాక్షస కులము నంతనూ రక్షకుడు లేనిదానినిగా చేసినావు. 73

మూ. న హి త్వం శోచితవ్యో మే ప్రఖ్యాతబలపౌరుషః,
స్త్రీస్వభావాత్తు మే బుద్ధిః కారుణ్యే పరివర్తతే. 74

ప్ర. అ. ప్రఖ్యాతబలపౌరుషః=ప్రసిద్ధములైన బలపౌరుషములు గల, త్వమ్=నీవు, మే=నాకు, శోచితవ్యః=దుఃఖించదగినవాడవు, న హి=కాదు కదా? స్త్రీస్వభావాత్=స్త్రీస్వభావమువలన, మే బుద్ధిః=నాయొక్క బుద్ధి, కారుణ్యే=దైన్యమునందు, పరివర్తతే=ప్రవర్తించుచున్నది.

తా. ప్రసిద్ధములైన బలపౌరుషములు గల నిన్ను గూర్చి నేను విచారించకూడదు. కాని స్త్రీస్వభావము ననుసరించి నా బుద్ధి దైన్యమును పొందుచున్నది. 74

మూ. సుకృతం దుష్కృతం చ త్వం గృహీత్వా స్వాం గతిం గతః,
ఆత్మానమనుశోచామి త్వద్వినాశేన దుఃఖితామ్. 75

ప్ర. అ. త్వమ్=నీవు, సుకృతమ్=పుణ్యమును, దుష్కృతం చ=పాపమును,

గృహీత్వా=గ్రహించి, స్వామ్=నీకు సంబంధించిన, గతిమ్=గతిని, గతః=పొందినావు. త్వద్వినాశేన=నీ మరణముచేత, దుఃఖితామ్=దుఃఖించిన, ఆత్మానమ్=తనను గూర్చి, అనుశోచామి=దుఃఖించుచున్నాను.

తా. నీ పుణ్యపాపములను తీసికొని నీ దారిన నీవు వెళ్లిపోయినావు. నీ మరణముచేత దుఃఖితురాలనైన నన్ను గూర్చియే నేను విచారించుచున్నాను.75

మూ. సుహృదాం హితకామానాం న శ్రుతం వచనం త్వయా,
భ్రాతౄణాం చైవ కార్త్స్న్యేన హితముక్తం దశానన. 76

ప్ర. అ. దశానన=ఓ ! దశాననా ! త్వయా=నీచేత, హితకామానామ్=హితమును కోరుచున్న, సుహృదామ్=మిత్రులయొక్క, వచనమ్=వచనము, న శ్రుతమ్=వినబడలేదు. భ్రాతౄణాం చ=సోదరులయొక్క కూడా, ఉక్తమ్=చెప్పబడిన, హితమ్=హితవచనము, కార్త్స్న్యేన=పూర్తిగా, న=వినబడలేదు.

తా. దశాననా ! నీవు నీ హితమును కోరు మిత్రుల వచనమును గాని, సోదరులు చెప్పిన హితవచనములు గాని ఏ మాత్రమూ వినలేదు. 76

మూ. హేత్వర్థయుక్తం విధివచ్ఛ్రేయస్కరమదారుణమ్,
విభీషణేనాభిహితం న కృతం హేతుమత్త్వయా. 77

ప్ర. అ. త్వయా=నీచేత, హేత్వర్థయుక్తమ్=హేతువులతోను, మంచి అర్థముతోను కూడినది, విధివత్=యథాశాస్త్రముగాఉన్నది, శ్రేయస్కరమ్=శ్రేయస్సును కలిగించేది, అదారుణమ్=దారుణముకానిది, హేతుమత్=యుక్తులు కలది అయిన, విభీషణేన=విభీషణునిచేత, అభిహితమ్=చెప్పబడినది, న కృతమ్=చేయబడలేదు.

తా. విభీషణుడు మంచి హేతువులు అర్థమూ గల, శాస్త్రసంమతమైన, శ్రేయస్కరమైన, క్రూరము కాని, యుక్తియుక్తమైన కార్యమును బోధించగా నీవు అది చేయలేదు. 77

మూ. మారీచకుమ్భకర్ణాభ్యాం వాక్యం మమ పితుస్తథా,
న శ్రుతం వీర్యమత్తేన తస్యేదం ఫలమీదృశమ్. 78

ప్ర. అ. మారీచకుమ్భకర్ణాభ్యామ్=మారీచకుంభకర్ణులచే పలకబడిన వాక్యము, తథా=మరియు, మమ=నా వాక్యము, పితుః=తండ్రియొక్క, వాక్యమ్=వాక్యము, వీర్యమత్తేన=పరాక్రమముచేత మదించిన నీచేత, న శ్రుతమ్=వినబడలేదు. తస్య=దానికి, ఈదృశమ్=ఇట్టి, ఇదమ్=ఈ, ఫలమ్=ఫలము లభించినది.

తా. పరాక్రమముచేత మదించిన నీవు మారీచకుంభకర్ణుల మాట, నా మాట, నా తండ్రిమాట కూడ వినలేదు. ఇది దాని ఫలమే. 78

మూ. నీలజీమూతసంకాశ పీతామ్బర శుభాఙ్గద,
స్వగాత్రాణి వినిక్షిప్య కిం శేషే రుధిరాప్లుతః. 79

ప్ర. అ.నీలజీమూతసంకాశ=నల్లని మేఘముతో సమానుడా, పీతామ్బర=పచ్చని వస్త్రము గలవాడా ! శుభాఙ్గద=సుందరములైన బాహుపురులు గలవాడా ! స్వగాత్రాణి=నీ అవయవములను, వినిక్షిప్య=నేలమీద పడవేసి, రుధిరాప్లుతః=రక్తముచేత పూయబడినవాడవై, కిమ్=ఎందువలన, శేషే=నిద్రించుచున్నావు?

తా. నల్లని మేఘమువంటివాడా ! పీతవస్త్రము ధరించినవాడా ! సుందరములైన బాహుపురులు గలవాడా! నీ అవయవములను నేలపై పడవేసి రక్తముచేత తడిసి ఎందుకు ఇట్లు పండుకొని ఉన్నావు? 79

మూ. ప్రసుప్త ఇవ శోకార్తాం కిం మాం న ప్రతిభాషసే,
మహావీర్యస్య దక్షస్య సంయుగేష్వపలాయినః, 80
యాతుధానస్య దౌహిత్ర కిం మాం న ప్రతిభాషసే.

ప్ర. అ. ప్రసుప్తః ఇవ=నిద్రపోవుచున్నవాడవు వలె, శోకార్తామ్=శోకముచేత పీడితురాలనైన, మామ్=నన్ను గూర్చి, కిమ్=ఎందువలన, న ప్రతిభాషసే=బదులు పలుకుటలేదు. మహావీర్యస్య=గొప్ప పరాక్రమము గలవాడు, దక్షస్య=సమర్థుడు, సంయుగేషు=యుద్ధములయందు, అపలాయినః=పరుగెత్తనివాడు అయిన, యాతుధానస్య =(మాల్యవంతుడను) రాక్షసుని యొక్క, దౌహిత్ర=దౌహిత్రుడా ! మామ్=నన్ను గూర్చి, కిమ్=ఎందువలన, న ప్రతిభాషసే=బదులు చెప్పుటలేదు?

తా. నీవు నిద్రపోవుచున్నవాడవు వలె శోకపీడితురాలనైన నాకు ఎందుకు బదులు చెప్పవు? గొప్ప పరాక్రమము గలవాడు, యుద్ధములలో వెనుకకు తిరగనివాడు అయిన మాల్యవంతుని దౌహిత్రుడా ! నాకు బదులు చెప్పవేమి?

మూ. ఉత్తిష్ఠోత్తిష్ఠ కిం శేషే నవే పరిభవే కృతే, 81
అద్య వై నిర్భయా లఙ్కాం ప్రవిష్టాః సూర్యరశ్మయః.

ప్ర. అ. ఉత్తిష్ఠ, ఉత్తిష్ఠ=లెమ్ము, లెమ్ము. నవే=నూతనమైన, పరిభవే=పరాభవము, కృతే=చేయబడినదగుచుండగా, కిమ్=ఎందుకు, శేషే=శయనించుచున్నావు? అద్య=ఇప్పుడు, సూర్యరశ్మయః=సూర్యకిరణములు, నిర్భయాః=భయము లేనివై, లఙ్కామ్=లంకను, ప్రవిష్టాః=ప్రవేశించినవి.

తా. క్రొత్తగా ఇంత పరాభవము జరిగిన పిమ్మట కూడ ఎందుకు శయనించి ఉన్నావు? లెమ్ము, లెమ్ము. ఇంతకాలము భయపడుచు భయపడుచు లంకలో ప్రవేశించిన సూర్యకిరణములు ఇప్పుడు నిర్భయముగా ప్రవేశించుచున్నవి.

మూ. యేన సూదయసే శత్రూన్ సమరే సూర్యవర్చసా, 82
వజ్రం వజ్రధరస్యేవ సోఽయం తే సతతార్చితః,
రణే బహుప్రహరణో హేమజాలపరిష్కృతః, 83
పరిఘో వ్యవకీర్ణస్తే బాణైశ్ఛిన్నః సహస్రధా.

ప్ర. అ. సూర్యవర్చసా=సూర్యుని వంటి కాంతి గల, యేన=దేని చేత, సమరే=యుద్ధమునందు, శత్రూన్=శత్రువులను, సూదయసే=చంపుదువో, సః=అట్టి, సతతార్చితః=ఎల్లప్పుడూ పూజింపబడినదీ, రణే=యుద్ధమునందు, బహు ప్రహరణః=అనేకులను కొట్టునది, హేమజాలపరిష్కృతః=అధికమైన బంగారముచేత అలంకరింపబడినది, వజ్రధరస్య=ఇంద్రుని, వజ్రమ్ ఇవ=వజ్రము వంటి, తే=నీ యొక్క, అయం పరిఘుః=ఈ పరిఘు, బాణైః=బాణములచేత, సహస్రధా=వేయి ముక్కలుగా, ఛిన్నః=ఛేదింపబడినదై, వ్యవకీర్ణః=పడిఉన్నది.

తా. సూర్యుని వంటి తేజస్సు గల దేనితో నీవు శత్రువులను నశింపచేసెడివాడవో, అట్టి ఎల్లప్పుడూ పూజింపబడినది, యుద్ధములో చాలమందిని సంహరించేదీ, బంగారముచేత అలంకరింపబడినదీ అయిన, దేవేంద్రుని వజ్రాయుధము వంటి నీ ఈ పరిఘ బాణాలచేత వేయి ముక్కలుగా బ్రద్దలుకొట్టబడినదై ముక్కలుగా పడి యున్నది. 82, 83.

మూ. ప్రియామివోపసంగృహ్య కిం శేషే రణమేదినీమ్, 84
అప్రియామివ కస్మాచ్చ మాం నేచ్ఛస్యభిభాషితుమ్.

ప్ర. అ. రణమేదినీమ్=యుద్ధభూమిని, ప్రియామివ=ప్రియురాలిని వలె, ఉపసంగృహ్య=కౌగలించుకొని, కిమ్=ఎందువలన, శేషే=శయనించి ఉన్నావు? మామ్=నన్ను గూర్చి, అప్రియామివ=అప్రియురాలిని వలె, అభిభాషితుమ్=బదులు చెప్పుటకు, కస్మాత్=ఏ కారణమువలన, నేచ్ఛసి=ఇచ్ఛయించుటలేదు?

తా. యుద్ధభూమిని ప్రియురాలిని వలె కౌగలించుకొని ఎందుకు పండుకొని ఉన్నావు? అప్రియురాలిని వలె నన్ను పలుకరించుటకు ఎందుకు ఇచ్ఛయించుటలేదు? 84

మూ. ధిగస్తు హృదయం యస్యా మమేదం న సహస్రధా, 85
త్వయి పఞ్చత్వమాపన్నే ఫలతే శోకపీడితమ్.

ప్ర. అ. త్వయి=నీవు, పఞ్చత్వమ్=మరణమును, ఆపన్నే=పొందినవాడవగుచుండగా, యస్యాః=ఏ, మమ=నాయొక్క, ఇదం హృదయమ్=ఈ హృదయము, శోకపీడితమ్=దుఃఖపీడితమై, సహస్రధా=వెయ్యి ముక్కలుగా, న ఫలతే=బ్రద్దలగుటలేదో, అట్టి నన్ను గూర్చి, ధిక్ అస్తు=నింద అగుగాక.

తా. ఛీ ! ఈ నా హృదయము ఎంత చెడ్డది ! నీవు మరణించిన పిమ్మట కూడ దుఃఖపీడితమై వేయి ముక్కలుగా బ్రద్దలగుటలేదు. 85

మూ. ఇత్యేవం విలపన్తీ సా బాష్పపర్యాకులేక్షణా, 86
స్నేహోపస్కన్నహృదయా తదా మోహముపాగమత్.

ప్ర. అ. సా=ఆ మండోదరి, ఇత్యేవమ్=ఇట్లు, విలపన్తీ=విలపించుచున్నదై, బాష్పపర్యాకులేక్షణా=కన్నీళ్లచేత వ్యాకులమైన చూపు గలదై, స్నేహోప స్కన్నహృదయా=స్నేహముచేత అణగిన హృదయము గలదై, తదా=అప్పుడు, మోహమ్=మోహమును, ఉపాగమత్=పొందెను.

తా. ఆ మండోదరి ఈ విధముగా విలపించుచు, కన్నీటిచేత చూపు వ్యాకులము కాగా, స్నేహముచేత దుర్బలమైన హృదయముతో అప్పుడు మూర్ఛ చెందెను. 86

మూ. కశ్మలాభిహతా సన్నా బభౌ సా రావణోరసి, 87
సంధ్యానురక్తే జలదే దీప్తా విద్యుదివోజ్జ్వలా.

ప్ర. అ. కశ్మలాభిహతా=దుఃఖముచేత కొట్టబడిన, సన్నా=దుర్బలురాలైన, సా=ఆమె, రావణోరసి=రావణుని వక్షఃస్థలముమీద, సంధ్యానురక్తే=సంధ్యచేత ఎఱ్ఱనైన, జలదే=మేఘమునందు, దీప్తా=ప్రజ్వలించుచున్న, ఉజ్జ్వలా=ప్రకాశించుచున్న, విద్యుదివ=మెరుపు వలె, బభౌ=ప్రకాశించెను.

తా. దుఃఖపీడితురాలై కృశించి రావణుని వక్షఃస్థలము మీద వ్రాలిన ఆ మండోదరి సంధ్యారాగముచేత ఎఱ్ఱనైన మేఘముమీద ప్రకాశించు మెరుపు వలె ఉండెను. 87

మూ. తథాగతాం సముత్థాప్య సపత్న్యస్తాం భృశాతురాః, 88
పర్యవస్థాపయామాసూ రుదన్త్యో రుదతీం భృశమ్.

ప్ర. అ. సపత్న్యః=సవతులు, తథాగతామ్=ఆ విధముగా అయిన, తామ్=ఆమెను, సముత్థాప్య=లేవదీసి, భృశాతురాః=మిక్కిలి పీడితలై, రుదన్త్యః=ఏడ్చుచున్నవారై, భృశమ్=మిక్కిలి, రుదన్తీమ్=ఏడ్చుచున్న ఆమెను, పర్యవస్థాప యామాసుః=ఓదార్చిరి.

తా. సవతులు అట్టి స్థితిలో ఉన్న ఆ మండోదరిని లేవదీసి, చాల పీడింపబడినవారై, ఏడ్చుచు, మిక్కిలి ఏడ్చుచున్న ఆమెను ఓదార్చిరి. 88

మూ. కిం తే న విదితా దేవి లోకానాం స్థితిరధ్రువా, 89
దశావిభాగపర్యాయే రాజ్ఞాం వై చఞ్చలాః శ్రియః.

ప్ర. అ. దేవి=ఓ ! దేవీ ! తే=నీకు, న విదితా కిమ్=తెలియదా? లోకానామ్=లోకముల, స్థితిః=స్థితి, అధ్రువా=స్థిరము కానిది. దశావిభాగ ఫర్యాయే=దశయొక్క మార్పు వంతు వచ్చినప్పుడు, రాజ్ఞామ్=రాజులయొక్క, శ్రియః=లక్ష్మలు, చఞ్చలాః=చంచలములు.

తా. దేవీ ! లోకముల స్థితి అస్థిరమైన దను విషయము నీకు తెలియదా ? దశలు మారినప్పుడు రాజుల వైభవములు చంచలములు కదా ?

మూ. ఇత్యేవముచ్యమానా సా సశబ్దం ప్రరురోద హ, 90
స్నాపయన్తీ తదాస్రేణ స్తనౌ వక్త్రం సునిర్మలమ్.

ప్ర. అ. సా=ఆమె, ఇత్యేవమ్=ఇట్లు, ఉచ్యమానా=చెప్పబడుచున్నదై, తదా=అప్పుడు, అస్రేణ=కన్నీటిచేత, స్తనౌ=స్తనములను, సునిర్మలమ్=మిక్కిల నిర్మలమైన, వక్త్రమ్=ముఖమునూ, స్నాపయన్తీ=తడుపుచున్నదై, సశబ్దమ్=శబ్దముతో కూడినట్లుగా, ప్రరురోద హ=ఏడ్చెను.

తా. వాళ్లు ఇట్లు పలుకుచుండగా ఆమె కన్నీళ్లతో నిర్మలమైన ముఖమును, స్తనములను తడుపుచు బిగ్గరగా ఏడ్చెను. 90

మూ. ఏతస్మిన్నన్తరే రామో విభీషణమువాచ హ, 91
సంస్కారః క్రియతాం భ్రాతుః స్త్రీగణః పరిసాన్త్వ్యతామ్.

ప్ర. అ. ఏతస్మిన్=ఈ, అన్తరే=మధ్యసమయమునందు, రామః=రాముడు, విభీషణమ్=విభీషణుణ్ణి గూర్చి, ఉవాచ హ=పలికెను. భ్రాతుః=సోదరునియొక్క, సంస్కారః=సంస్కారము, క్రియతామ్=చేయబడుగాక. స్త్రీగణః=స్త్రీసముదాయము, పరిసాన్త్వ్యతామ్=ఓదార్చబడుగాక.

తా. ఇంతలో రాముడు విభీషణునితో- "నీ సోదరునకు సంస్కారము చేయుము. ఈ స్త్రీల నందరినీ ఓదార్చుము"అని పలికెను. 91

మూ. తమువాచ తతో ధీమాన్ విభీషణ ఇదం వచః, 92
విమృశ్య బుద్ధ్యా ధర్మజ్ఞో ధర్మార్థసహితం హితమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ధీమాన్=బుద్ధిమంతుడు, ధర్మజ్ఞః=ధర్మము తెలిసినవాడు అయిన, విభీషణః=విభీషణుడు, బుద్ధ్యా=బుద్ధితో, విమృశ్య=విమర్శించి, ధర్మార్థసహితమ్=ధర్మార్థములతో కూడిన, హితమ్=హితమైన, ఇదమ్=ఈ, వచః=వచనమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట బుద్ధిమంతుడు, ధర్మములు తెలిసినవాడు అయిన విభీషణుడు బుద్ధిచేత విమర్శించి ధర్మార్థములతో కూడినది, హితమూ అయిన

వాక్యము నిట్లు పలికెను. 92

మూ. త్యక్తధర్మవ్రతం క్రూరం నృశంసమనృతం తథా, 93
నాహమర్హోఽస్మి సంస్కర్తుం పరదారాభిమర్శినమ్.

ప్ర. అ. త్యక్తధర్మవ్రతమ్=విడవబడిన ధర్మము వ్రతము గలవాడు, క్రూరమ్=క్రూరుడు, నృశంసమ్= మానవులను చంపువాడు, తథా=మరియు, అనృతమ్=అసత్యస్వభావుడు, పరదారాభిమర్శినమ్=పరభార్యలను స్పృశించువాడు అయిన వీనిని, సంస్కర్తుమ్=సంస్కరించుటకు, అహమ్=నేను, అర్హఃతగినవాడను, న అస్మి=కాను.

తా. ధర్మమును వ్రతములను త్యజించినవాడు, క్రూరుడు, నర హింసకుడు, అసత్యస్వభావుడు, పరభార్యలను స్పృశించువాడు అయిన వీని సంస్కారముచేయుటకు నేను తగను. 93

మూ. భ్రాతృరూపో హి మే శత్రురేష సర్వాహితే రతః, 94
రావణో నార్హతే పూజాం పూజ్యోఽపి గురుగౌరవాత్.

ప్ర. అ. సర్వాహితే=అందరియొక్క అహితమునందు, రతఃఆసక్తి గల, ఏషఃరావణఃఈ రావణుడు, గురుగౌరవాత్=పెద్దవా డనే గౌరవమువలన, పూజ్యోఽపి=పూజ్యుడే అయినను, భ్రాతృరూపఃసోదరరూపము గల, మే శత్రుఃనా శత్రువు. పూజామ్=పూజను, న అర్హతే=తగడు.

తా. అందరికి అపకారము చేయుటయందు ఆసక్తి గల ఈ రావణుడు పెద్దవాడనే గౌరవమువలన పూజ్యుడే అయినను పూజకు తగడు; ఇతడు నాకు సోదర రూపములో ఉన్న శత్రువు. 94

మూ. నృశంస ఇతి మాం రామ వక్ష్యన్తి మనుజా భువి, 95
శ్రుత్వా తస్యాగుణాన్ సర్వే వక్ష్యన్తి సుకృతం పునఃపునః.

ప్ర. అ. రామ=రామా ! భువి=భూలోకములో, మనుజాఃమానవులు, మామ్=నన్ను, నృశంసఃఇతి=క్రూరుడు అని, వక్ష్యన్తి=పలకగలరు. సర్వే=వా ళ్లందరూ, పునఃపునఃమరల, తస్య=వానియొక్క, అగుణాన్=చెడ్డ గుణములను, శ్రుత్వా=విని, సుకృతమ్=మంచి పనినిగా, వక్ష్యన్తి=చెప్పగలరు.

తా. రామా ! నేను సంస్కారము చేయనిచో భూలోకములోని మానవు లందరూ నన్ను క్రూరు డని నిందించెదరు. కాని వీని చెడ్డగుణములను గూర్చి విని మంచి పని చేసినాడని మరల అందురు. 95

మూ. తచ్ఛ్రుత్వా పరమప్రీతో రామో ధర్మభృతాం వరః, 96
విభీషణమువాచేదం వాక్యజ్ఞం వాక్యకోవిదః.

ప్ర. అ. తత్=ఆ వాక్యమును శ్రుత్వా=విని, పరమప్రీతః=చాల సంతోషించిన, ధర్మభృతామ్=ధర్మపోషకులలో, వరః=శ్రేష్ఠుడైన, వాక్యకోవిదః=వాక్యములను ఎరిగిన, రామః=రాముడు, వాక్యజ్ఞమ్=మాటలను ఎరిగిన, విభీషణమ్=విభీషణుణ్ణిగూర్చి, ఇదమ్=ఈ వాక్యమును ఉవాచ=పలికెను.

తా. ఆ మాటలు విని ధర్మమును పోషించువారిలో శ్రేష్ఠుడూ, మాటలలో నేర్పరీ అయిన రాముడు చాల సంతోషించి మాటలలో నేర్పుగల విభీషణునితో ఇట్లు పలికెను. 96

మూ. తవాపి మే ప్రియం కార్యం త్వత్ప్రభావాన్మయా జితమ్, 97
అవశ్యం తు క్షమం వాచ్యో మయా త్వం రాక్షసేశ్వర.

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసరాజా ! తవ=నీకు, మే అపి=నాకు (నాచేత) కూడ, ప్రియమ్=ప్రియము, కార్యమ్=చేయదగినది. త్వత్ప్రభావాత్=నీ ప్రభావమువలననే, మయా=నాచేత, జితమ్=జయించబడినది. అవశ్యమ్=తప్పకుండగా, మయా=నాచేత, క్షమమ్=యుక్తమైన విషయమును, వాచ్యః=చెప్పదగినావు.

తా. విభీషణా ! నేను కూడ నీకు ప్రియమైన పనిని చేయవలసి ఉన్నది. ఎందుచేత ననగా నీ ప్రభావముచేతనే నేను జయించకలిగితిని. నేను నీకు తప్పక తగిన విషయము చెప్పవలెను. 97

మూ. అధర్మానృతసంయుక్తః కామం త్వేష నిశాచరః, 98
తేజస్వీ బలవాన్ శూరః సంగ్రామేషు చ నిత్యశః.

ప్ర. అ. ఏషః=ఈ, నిశాచరః=రాక్షసుడు, అధర్మానృతసంయుక్తః కామమ్=అధర్మముతోను, అసత్యముతోను కూడినవాడే కావచ్చును. తు=కాని, తేజస్వీ=తేజఃశాలి. బలవాన్=బలవంతుడు. సంగ్రామేషు=యుద్ధములయందు, నిత్యశః=ఎల్లప్పుడూ, శూరః చ=శూరుడు.

తా. ఈ రావణుడు అధర్మముగా ప్రవర్తించినవాడు అసత్యశీలుడు కావచ్చును. కాని ఇతడు తేజఃశాలి, బలవంతుడు, ఎల్లప్పుడు యుద్ధములో శూరుడు. 98

మూ. శతక్రతుముఖైర్వీరైః శ్రూయతే న పరాజితః, 99
మహాత్మా బలసంపన్నో రావణో లోకరావణః.

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడు, బలసంపన్నః=బలముతో కూడినవాడు,

లోకరావణఃలోకములను ఏడ్పించినవాడు అయిన, రావణఃరావణుడు, శత క్రతుముఖైఃదేవేంద్రుడు మొదలైన, వీరైఃవీరులచేత, న పరాజితఃపరాజితుడు కానివాడుగా, శ్రూయతేవినబడుచున్నాడు.

తా. మహాత్ముడు, బలవంతుడు, లోకములను ఏడ్పించినవాడు అయిన ఈ రావణుణ్ణి దేవేంద్రుడు మొదలైన వీరులు కూడ ఓడించజాలకపోయి రని వినుచున్నాము. 99

మూ. మరణాన్తాని వైరాణి నివృత్తం నః ప్రయోజనమ్, 100
క్రియతామస్య సంస్కారో మమాప్యేష యథా తవ.
ప్ర.అ.తా. 109 సర్గలోని 25వ శ్లోకం చూడుడు. 100 100

మూ. త్వత్సకాశాద్దశగ్రీవః సంస్కారం విధిపూర్వకమ్, 101
పాప్తు మర్హతి ధర్మేణ త్వం యశోభాగ్భవిష్యసి.

ప్ర. అ. దశగ్రీవఃరావణుడు, త్వత్సకాశాత్నీనుండి, విధిపూర్వ కమ్శాస్త్రపూర్వకముగా, సంస్కారమ్సంస్కారమును, ప్రాప్తుమ్పొందుటకు, ధర్మేణధర్మముచేత, అర్హతితగి ఉన్నాడు. త్వమ్నీవు, యశోభాక్కీర్తిని పొందేవాడవు, భవిష్యసికాగలవు.

తా. ధర్మానుసారముగా రావణునకు నీనుండి యథాశాస్త్రముగా సంస్కారము పొందుటకు అర్హత ఉన్నది. నీకు కూడ కీర్తి లభించును. 101

మూ. రాఘవస్య వచఃశ్రుత్వా త్వరమాణో విభీషణఃః, 102
సంస్కారయితుమారేభే భ్రాతరం రావణం హతమ్.

ప్ర. అ. విభీషణఃవిభీషణుడు, రాఘవస్యరామునియొక్క, వచఃవచనమును, శ్రుత్వావిని, త్వరమాణఃతొందరపడుచు, హతమ్చంపబడిన, భ్రాతరమ్సోదరుడైన, రావణమ్రావణుణ్ణి, సంస్కారయితుమ్సంస్కరింపచే యుటకు, ఆరేభేప్రారంభించెను.

తా. విభీషణుడు రాముని మాటలు విని తొందరపడుచు, మరణించిన, సోదరుడైన రావణునకు అంత్యసంస్కారము చేయుటకు ప్రారంభించెను. 102

మూ. స ప్రవిశ్య పురీం లఙ్కాం రాక్షసేన్ద్రో విభీషణఃః, 103
రావణస్యాగ్నిహోత్రం తు నిర్వాపయతి సత్వరమ్.

ప్ర. అ. రాక్షసేన్ద్రఃరాక్షసప్రభువైన, సఃవిభీషణఃఆ విభీషణుడు, లఙ్కాం పురీమ్లంకాపట్టణమును, ప్రవిశ్యప్రవేశించి, సత్వరమ్శీఘ్రముగా, రావ ణస్యరావణునియొక్క, అగ్నిహోత్రమ్అగ్నిహోత్రమును, నిర్వాపయతిబైటకు

తెప్పించెను.

తా. రాక్షస ప్రభువైన ఆ విభీషణుడు లంకానగరములో ప్రవేశించి శీఘ్రముగా రావణుని అగ్నిహోత్రమును తెప్పించెను.

(ఈ శ్లోకము మొదలు తొమ్మిదిన్నర శ్లోకములు చాలా ప్రతులలో లేవు. గోవిందరాజాదులు వ్యాఖ్యానించలేదు. ప్రాచ్యప్రతిలో లేవు.) 103

మూ. శకటాన్ దారురూపాణి అగ్నీన్ వై యాజకాంస్తథా, 104
తథా చన్దనకాష్ఠాని కాష్ఠాని వివిధాని చ,
అగరూణి సుగన్ధీని గన్ధాంశ్చ సురభీంస్తథా, 105
మణిముక్తాప్రవాళాని నిర్యాపయతి రాక్షసః.

ప్ర. అ. శకటాన్=బండ్లను, దారురూపాణి=కట్టతో చేసిన సామాన్లను, అగ్నీన్=అగ్నులను, తథా=మరియు, యాజకాన్=ఋత్విక్కులను, తథా=మరియు, చన్దనకాష్ఠాని=మంచిగంధపు కట్టలను, వివిధాని=అనేక విధములైన, కాష్ఠాని=కట్టలను, సుగన్ధీని=మంచి గంధము గల, అగరూణి=అగరువులను, గన్ధాంశ్చ=గంధద్రవ్యములను, తథా=మరియు, సురభీన్=పరిమళించు ద్రవ్యములను, మణిముక్తా ప్రవాళాని=మణులను, ముత్యములను, పగడములను, రాక్షసః=విభీషణుడు, నిర్యాతయతి=బైటకు తెప్పించెను.

తా. విభీషణుడు బండ్లను, కట్టసామానులను, అగ్నులను, ఋత్విక్కులను, చందనకాష్ఠములను, ఇతరములైన కట్టలను, పరిమళించు అగరువులను, గంధద్రవ్యములను, బాగా పరిమళించు వస్తువులను, మణులను, ముత్యములను, పగడములను తెప్పించెను. 104, 105

మూ. ఆ జగామ ముహూర్తేన రాక్షసైః పరివారితః 106
తతో మాల్యవతా సార్ధం క్రియామేవ చకార సః.

ప్ర. అ. రాక్షసైః=రాక్షసులచేత, పరివారితః=చుట్టబడినవాడై, ముహూర్తేన=ముహూర్తకాలముచేత, ఆజగామ=వచ్చెను. తతః=అటుపిమ్మట, మాల్యవతా సార్ధమ్=మాల్యవంతునితో కూడ, క్రియామ్=క్రియను, సః=అతడు, చకార=చేసెను.

తా. అతడు రాక్షసులతో కలిసి శీఘ్రముగా వచ్చి మాల్యవంతునితో కూడ క్రియలు చేసెను. 106

మూ. సౌవర్ణీం శిబికాం దివ్యామారోప్య క్లామవాససమ్, 107
రావణం రాక్షసాధీశమశ్రుపూర్ణముఖా ద్విజాః,
తూర్యఘోషైశ్చ వివిధైః స్తువద్భిశ్చాభినన్దితమ్, 108

పతాకాభిశ్చ చిత్రాభిః సుమనోభిశ్చ చిత్రితామ్,
ఉత్క్షిప్య శిబికాం తాం తు విభీషణపురోగమాః 109
దక్షిణాభిముఖాః సర్వే గృహ్య కాష్ఠాని భేజిరే.

ప్ర. అ. అశ్రుపూర్ణముఖాః=కన్నీళ్ళతో నిండిన ముఖములు గల, సర్వే=సమస్తమైన, ద్విజాః=బ్రాహ్మణులు, క్షౌమవాసనమ్=పట్టుబట్టలు గలవాడు, వివిధైః=అనేకవిధములైన, తూర్యఘోషైః=వాద్యఘోషములచేతను, స్తువద్భిః చ=స్తోత్రపాఠకులచేతను, అభినన్దితమ్=అభినందించబడిన, రాక్షసాధీశమ్=రాక్షసప్రభువైన, రావణమ్=రావణుణ్ణి, సౌవర్ణీమ్=బంగారము వికారమైన, దివ్యామ్=సుందరమైన, శిబికామ్=పల్లకీని, ఆరోప్య=ఎక్కించి, చిత్రాభిః=చిత్రవర్ణములుగల, పతాకాభిశ్చ=పతాకలచేతను, సుమనోభిః=పుష్పములచేతను, చిత్రితామ్=వేరువేరురంగులు కలదిగా చేయబడిన, తాం శిబికామ్= పల్లకీని, ఉత్క్షిప్య=ఎత్తి, విభీషణపురోగమాః=విభీషణుడు ముందు నడచువాడుగా కలవారై,కాష్ఠాని=కట్టలను, గృహ్య=గ్రహించి, దక్షిణాభిముఖాః=దక్షిణాభిముఖులై, భేజిరే=(శ్మశానమార్గమును) పొందిరి.

తా. కన్నీళ్ళతో నిండిన ముఖములతో బ్రాహ్మణులందరూ, పట్టువస్త్రములు ధరించిన, అనేకవిధములైన వాద్యధ్వనులచేతను, స్తోత్రపాఠకులచేతను అభినందింపబడుచున్న, రాక్షస ప్రభువైన ఆ రావణుణ్ణి సుందరమైన బంగరు పల్లకీ ఎక్కించి, చిత్రవర్ణములైన పతాకలతోను, పుష్పములతోను విచిత్రవర్ణముగల ఆ పల్లకీని ఎత్తి, విభీషణుడు ముందు నడచుచుండగా కట్టలను తీసికొని, దక్షిణాభిముఖులై శ్మశానము వైపు వెళ్ళిరి.

మూ. అగ్నయో దీప్యమానాస్తే తదాధ్వర్యుసమీరితాః, 110
శరణాభిగతాః సర్వే పురస్తాత్తస్య తే యయుః.

ప్ర. అ. తదా=అప్పుడు, అధ్వర్యుసమీరితాః=అధ్వర్యునిచేత ప్రేరేపింపబడిన, తే=ఆ, అగ్నయః=అగ్నులు,లు, దీప్యమానాః=ప్రజ్వలించుచున్నవిగా అయినవి. సర్వే=సమస్తమైన, తే=ఆ అగ్నులు, శరణాభిగతాః=తమ స్థానములైన కుండలలో ఉన్నవై, తస్య=ఆ రావణునియొక్క, పురస్తాత్=ముందు, యయుః=వెళ్లినవి.

తా. అప్పుడు అధ్వర్యువు ప్రజ్వలింపచేయగా అగ్నులు మండినవి. కుండలలో ఉంచబడిన ఆ అగ్నులన్నీ ఆ రావణునికి ముందు వెళ్ళినవి. 110

మూ. అన్తఃపురాణి సర్వాణి రుదమానాని సత్వరమ్, 111
పృష్ఠతోఽనుయయుస్తాని ప్లవమానాని సర్వతః.

ప్ర. అ. తాని=ఆ, సర్వాణి=సమస్తమైన, అన్తఃపురాణి=అంతఃపురములు, రుదమానాని=ఏడ్చుచు, సర్వతః=అన్ని వైపులా, సత్వరమ్=తొందరగా,

ప్లవమానాని=ఎగురుచు, పృష్ఠతః=వెనుక, అనుయయుఃఅనుసరించి వెళ్ళినవి.

తా. అంతఃపుర స్త్రీలందరూ ఏడ్చుచు, నడక అలవాటు లేకపోవుటచేత గంతులు వేయుచున్నట్లు నడచుచు, తొందరగా అన్నివైపులనుండీ ఆతని వెనుక వెళ్లిరి. 111

మూ. రావణం ప్రయతే దేశే స్థాప్య తే భృశదుఃఖితాః, 112
చితాం చన్దనకాష్ఠైశ్చ పద్మకోశీరసంవృతామ్.
బ్రాహ్మ్యా సంవర్తయామాసూ రాజ్ఞ్వాస్తరణావృతామ్, 113
వర్తతే వేదవిహితో రాజ్ఞో వై పశ్చిమః క్రతుః.

ప్ర. అ. తే=వాళ్ళు, రావణమ్=రావణుణ్ణి, ప్రయతే=పవిత్రమైన, దేశే=ప్రదేశమునందు, స్థాప్య=ఉంచి, భృశదుఃఖితాఃచాల దుఃఖించుచు, చన్దన కాష్ఠైశ్చ=మంచిగంధపు కట్టలతో, పద్మకోశీరసంవృతామ్=పద్మకము ఉశీరము అనుసుగంధద్రవ్యముచేత తడపబడిన, రాజ్ఞ్వాస్తరణావృతామ్=ఉన్ని బట్టతో కప్పబడిన, చితామ్=చితను, బ్రాహ్మ్యా=వేదవిధానమ్ముచేత, సంవర్తయామాసుఃఏ ర్పరిచిరి. రాజ్ఞఃఆ రాక్షసరాజుయొక్క, పశ్చిమఃక్రతుఃచివరి, సంస్కారము, వేదవిహితఃవేదవిహితమైనది, వర్తతే=జరుగుచున్నది.

తా. చాల దుఃఖించుచున్న వాళ్ళు రావణుణ్ణి ఒక పవిత్ర స్థానమునందు ఉంచి, మంచిగంధపు కట్టలతో పద్మకముచేతను, వట్టివేళ్ళచేతను కప్పబడిన, ఉన్నిబట్ట పైన పరచిన చితను వేదోక్తరీతిలో ఏర్పరిచిరి. ఆ రావణుని అంత్యక్రియలు వేదోక్తవిధానమున జరుపబడినవి. 112, 113

మూ. ప్రచక్రూ రాక్షసేన్ద్రస్య పితృమేధమనుత్తమమ్, 114
వేదిం చ దక్షిణప్రాచ్యాం యథాస్థానం చ పావకమ్.

ప్ర. అ. రాక్షసేన్ద్రస్య=రావణునకు, అనుత్తమమ్=శ్రేష్ఠమైన, పితృ మేధమ్=పితృమేధమును, ప్రచక్రుఃచేసిరి. దక్షిణప్రాచ్యామ్=ఆగ్నేయమునందు, వేదిం చ=వేదిని, యథాస్థానమ్=స్థానానుసారముగా, పావకమ్=అగ్నిని ఉంచిరి.

తా. రాక్షసరాజునకు శ్రేష్ఠమైన పితృమేధోక్తమైన కర్మను చేసిరి. ఆగ్నేయమున వేదిని ఏర్పరచి తగుస్థానములలో అగ్నిని ఉంచిరి. [అనగా ఆగ్నేయమునందు ఆహవనీయాగ్నిని, వాయవ్యమునందు గార్హపత్యాగ్నిని, నైరృ తియందు దక్షిణాగ్నిని ఉంచిరి. ఈ ప్రక్రియ అంతా ఆహితాగ్నికి చేయవలసిన అంత్యేష్టిలో చేయబడును. రావణుడు అనేక యజ్ఞాదులు చేసిన ఆహితాగ్ని.]

మూ. పృషదాజ్యేన సంపూర్ణం స్రువం స్కన్ధే ప్రచిక్షిపుః, 115
పాదయోః శకటం ప్రాదురూర్వోశ్చోలూఖలం తదా.

ప్ర. అ. [ఆహితాగ్ని జీవితకాలములో ఉపయోగించిన యజ్ఞోప యుక్తసాధనాలన్నీ ఆతని చితిలో పడవేయబడును.] పృషదాజ్యేన=పెరుగు కలిపిన నేతితో, సంపూర్ణమ్=నిండిన, స్రువమ్=స్రువమును, స్కన్ధే=భుజము పైన, ప్రచిక్షిపుః=పడవేసిరి. శకటమ్=సోమలతను తీసికొనివచ్చుటకు ఉపయోగించిన బండిని, పాదయోః=పాదములయందు, ప్రాదుః=ఉంచిరి. తదా=అప్పుడు, ఉలూఖలమ్=(హోమము చేయుటకై ధాన్యమును దంచు)రోలును, ఊర్వోః చ=తొడల యందు ఉంచిరి.

తా. పెరుగు కలిపిన నేతితో నింపిన స్రువమును ఆతని భుజము వైపు పడవేసిరి. బండిని పాదాల దగ్గర, రోలును తొడల దగ్గర ఉంచిరి. 115

మూ. దారుపాత్రాణి సర్వాణి అరణిం చోత్తరారణిమ్, 116
దత్త్వా తు ముసలం చాన్యం యథాస్థానం విచక్రముః.

ప్ర. అ. సర్వాణి=సమస్తమైన, దారుపాత్రాణి=కట్టగిన్నెలను, అరణిమ్=అరణిని (యజ్ఞము మొదలైన వైదికకర్మలకు అవసరమైన అగ్నిని పుట్టించుటకు ఒక కట్టకు రంధ్రముచేసి, ఆ రంధ్రములో మరొక కట్ట అగ్రభాగము చొనిపి, పైనుండి ఒకరు గట్టిగా అదిమిపట్టగా మరొకరు మజ్జిగ చిలికినట్లు చిలకగా కొంతసేపటికి అగ్ని పడును. ఆ అగ్ని మాత్రమే నిత్యాగ్నిహోత్రాది వైదికకర్మలకు ఉపయోగించవలెను. ఈ కట్టలకు అరణి అని పేరు.) ఉత్తరారణిమ్=పై అరణిని, ముసలమ్=రోకలిని, అన్యం చ=ఇతర వస్తువులను, యథాస్థానమ్=స్థానానుసారముగా, దత్త్వా=ఉంచి, విచక్రముఃచితచుట్టూ నడచిరి.

తా. కట్టగిన్నెలు, అరణి, ఉత్తరారణి, రోకలి, ఇతర వస్తువులు శాస్త్రోక్తస్థానములలో ఉంచి చిత చుట్టూ తిరిగిరి. 116

మూ. శాస్త్రదృష్టేన విధినా మహర్షివిహితేన చ, 117
తత్ర మేధ్యం పశుం హత్వా రాక్షసేన్ద్రస్య రాక్షసాః,
పరిస్తరణికాం రాజ్ఞో ఘృతాక్తాం సమవేశయన్. 118

ప్ర. అ. తత్ర=అక్కడ, రాక్షసాః=రాక్షసులు, శాస్త్రదృష్టేన=శాస్త్రములలో చూడబడిన, మహర్షివిహితేన చ=మహర్షులచేత విధింపబడిన, విధినా=విధిచేత, మేధ్యమ్=పవిత్రమైన, పశుమ్=పశువును, హత్వా=చంపి, రాక్షసేన్ద్రస్య=రాక్షసప్రభువైన, రాజ్ఞః=రావణునికి, ఘృతాక్తామ్=నేతిలో తడపబడిన, పరిస్తరణికామ్=వసను, సమవేశయన్=ఉంచిరి.

తా. రాక్షసులు అక్కడ శాస్త్రోక్తమైన, మహర్షులచేత విధింపబడిన విధానముచేత పవిత్రమైన పశువును (మేకను) చంపి, దాని వపను [మేక కడుపులో ఉండే ఉల్లిపొర కాగితము వంటి పదార్థము] ఆ రాక్షస రాజు ముఖముపై ఉంచిరి. 117, 118

మూ. గన్ధైర్మాల్యైరలంకృత్య రావణం దీనమానసాః, 119
విభీషణసహాయాస్తే వస్త్రైశ్చ వివిధైరపి,
లాజైరవకిరన్తి స్మ బాష్పపూర్ణముఖాస్తథా. 120

ప్ర. అ. విభీషణసహాయాః=విభీషణునితో కూడిన, తే=ఆ రాక్షసులు, దీనమానసాః=దీనమైన మనస్సు గలవారై, రావణమ్=రావణుణ్ణి, గన్ధైః=గంధములచేత, మాల్యైః=మాలలచేత, వివిధైః=అనేకవిధములైన, వస్త్రైశ్చ=వస్త్రములచేత, అలంకృత్య=అలంకరించి, తథా=మరియు, బాష్పపూర్ణముఖాః=కన్నీళ్ళతో నిండిన ముఖములు గలవారై, లాజైః=పేలాలచేత, అవాకిరన్తి స్మ=చల్లిరి.

తా. విభీషణునితో కూడిన, దీనములైన, మనస్సులు గల ఆ రాక్షసులు రావణుణ్ణి గంధములచేత, పుష్పమాలలచేత, అనేక విధములైన వస్త్రములచేత అలంకరించి, కన్నీళ్ళతో నిండిన ముఖములతో ఆతనిపై పేలాలు చల్లిరి. 120

మూ. స దదౌ పావకం తస్య విధియుక్తం విభీషణః.
స్నాత్వా చైవార్ద్రివస్త్రేణ తిలాన్ దర్భవిమిశ్రితాన్, 121
ఉదకేన చ సంమిశ్రాన్ ప్రదాయ విధిపూర్వకమ్,
ప్రదాయ చోదకం తస్మై మూర్ధ్నా చైనం నమస్య చ. 122
తాః స్త్రియోఽనునయామాస సాన్త్వయిత్వా పునః పునః,
గమ్యతామితి తాః సర్వా వివిశుర్నగరం తతః. 123

ప్ర. అ. సః విభీషణః=ఆ విభీషణుడు, తస్య=వానికి, విధియుక్తమ్=యథాశాస్త్రముగా, పావకమ్=అగ్నిని, దదౌ=ఇచ్చెను. స్నాత్వా=స్నానముచేసి, ఆర్ద్రివస్త్రేణ=తడిబట్టతో, దర్భవిమిశ్రితాన్=దర్భలతో కలపబడిన, ఉదకేన చ=ఉదకముతో కూడ, సంమిశ్రాన్=కలిసిన, తిలాన్=తిలలను, విధిపూర్వకమ్=యథాశాస్త్రముగా, ప్రదాయ=ఇచ్చి, తస్మై=ఆతనికి, ఉదకం చ=ఉదకమును కూడ ప్రదాయ=ఇచ్చి, ఏనమ్=వీనిని, మూర్ధ్నా=శిరస్సుచేత, నమస్య చ=నమస్కరించి, తాః స్త్రియః=ఆ స్త్రీలను, పునః పునః=మాటిమాటికి, సాన్త్వయిత్వా=ఓదార్చి, గమ్యతామ్=వెళ్లెదరుగాక, ఇతి=అని, అనునయామాస=బ్రతిమాలెను. తాః సర్వాః=ఆ స్త్రీలందరూ, తతః=అటుపిమ్మట, నగరమ్=నగరమును, వివిశుః=ప్రవేశించిరి.

తా. విభీషణుడు యథాశాస్త్రముగా రావణుని చితికి నిప్పు ముట్టించి,

స్నానము చేసి, తడి బట్టతో ఉండగానే దర్భలు, ఉదకము కలిపిన తిలలను ఆతనికి యథావిధిగా సమర్పించి, జలతర్పణము కూడ చేసి, తలవంచి ఆతనికి యథావిధిగా నమస్కరించి, పిదప ఆ స్త్రీలను మాటిమాటికి ఓదార్చి ఇంటికి వెళ్లుడని బ్రతిమాలుకొనెను. అప్పుడా స్త్రీలందరూ నగరములో ప్రవేశించిరి.

మూ. ప్రవిష్టాసు పురీం స్త్రీషు రాక్షసేన్ద్రో విభీషణః,
రామపార్శ్వముపాగమ్య తదాతిష్ఠద్వినీతవత్. 124

ప్ర. అ. స్త్రీషు=స్త్రీలు, పురీమ్=పట్టణమును, ప్రవిష్టాసు=ప్రవేశించిన వార గుచుండగా, రాక్షసేన్ద్రః= రాక్షస ప్రభువైన, విభీషణః=విభీషణుడు, తదా=అప్పుడు, రామపార్శ్వమ్=రాముని పార్శ్వమును, ఉపాగమ్య=చేరి, వినీతవత్=వినయవంతుడై, అతిష్ఠత్=నిలచెను.

తా. ఆ స్త్రీలు పట్టణములో ప్రవేశించిన పిమ్మట రాక్షస ప్రభువైన విభీషణుడు, రాముని దగ్గరకు వచ్చి వినయముతో నిలబడెను. 124

మూ. రామోఽపి సహ సైన్యేన ససుగ్రీవః సలక్ష్మణః,
హర్షం లేభే రిపుం హత్వా వృత్రం వజ్రధరో యథా. 125

ప్ర. అ. ససుగ్రీవః=సుగ్రీవునితో కూడిన, సలక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, సైన్యేన సహ=సైన్యముతో కూడ ఉన్న, రామోఽపి=రాముడు కూడ, రిపుమ్=శత్రువును, హత్వా=చంపి, వృత్రమ్=వృత్రాసురుణ్ణి, హత్వా=చంపి, వజ్రధరో యథా=దేవేంద్రుడు వలె, హర్షమ్=సంతోషమును, లేభే=పొందెను.

తా. సైన్యముతోను, లక్ష్మణసుగ్రీవులతోను కూడిన రాముడు శత్రువును చంపి, వృత్రాసురుణ్ణి చంపిన ఇంద్రుడు వలె సంతోషించెను. 125

మూ. తతో విముక్త్వా సశరం శరాసనం
మహేన్ద్రదత్తం కవచం చ తన్మహత్,
విముచ్య రోషం రిపునిగ్రహాత్తతో
రామః సుసౌమ్యత్వముపాగతోఽరిహా.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకాదశాధికశతతమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అరిహా=శత్రుసంహారకుడైన, సః రామః=ఆ రాముడు, సశరమ్=శరములతో కూడిన, శరాసనమ్=ధనస్సును, మహేన్ద్రదత్తమ్=మహేంద్రునిచేత ఇవ్వబడిన, మహత్=గొప్పదైన, తత్=ఆ, కవచమ్=కవచమును, విముచ్య=విడచి, రిపునిగ్రహాత్=శత్రువును నిగ్రహించుటవలన, రోషమ్=కోప

మును, విముక్త్వా=విడచి, తతః=పిమ్మట, సుసౌమ్యత్వమ్=చాల సౌమ్యత్వమును, ఉపాగతః=పొందినాడు.

తా. శత్రుసంహారకుడైన ఆ రాముడు బాణములను, ధనస్సును, దేవేంద్రు డిచ్చిన ఆ గొప్ప కవచమును విడచి, శత్రుసంహారము అయిపోవుటచేత కోపమును విడచి, చాలా సౌమ్యత్వమును పొందెను.

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపదకొండవ సర్గ సమాప్తము.

# అథ ద్వాదశాధికశతతమః సర్గః

*[విభీషణుని రాజ్యాభిషేకము, రాముడు హనుమంతునిద్వారా సీతకు సందేశము పంపుట.]*

మూ. తే రావణవధం దృష్ట్వా దేవగన్ధర్వదానవాః,
జగ్ముః స్వైః స్వైర్విమానైస్తే కథయన్తః శుభాః కథాః. 1

ప్ర. అ. తే=ఆ, దేవగన్ధర్వ దానవాః=దేవతలు, గంధర్వులు, దానవులు, రావణవధమ్=రావణుని వధను, దృష్ట్వా=చూచి, తే=వారు, శుభాః=శుభములైన, కథాః=కథలను, కథయన్తః=చెప్పుకొనుచు, స్వైః స్వైః=తమ తమ, విమానైః=విమానములచేత, జగ్ముః=వెళ్లిపోయిరి.

తా. ఆ దేవ-గంధర్వ-దానవులు రావణసంహారమును చూచి ఆ యా వృత్తాంతములను గూర్చి ముచ్చటించుకొనుచు తమ తమ విమానములమీద వెళ్లిపోయిరి. 1

మూ. రావణస్య వధం ఘోరం రాఘవస్య పరాక్రమమ్,
సుయుద్ధం వానరాణాం చ సుగ్రీవస్య చ మన్త్రితమ్. 2
అనురాగం చ వీర్యం చ సౌమిత్రే ర్లక్ష్మణస్య చ,
పతివ్రతాత్వం సీతాయా హనూమతి పరాక్రమమ్, 3
కథయన్తో మహాభాగా జగ్ముర్హృష్టా యథాగతమ్.

ప్ర. అ. మహాభాగాః=గొప్ప భాగ్యవంతులైన ఆ దేవతాదులు, రావణస్య=రావణునియొక్క, ఘోరమ్=ఘోరమైన, వధమ్=వధను, రాఘవస్య=రామునియొక్క, పరాక్రమమ్=పరాక్రమమును, వానరాణామ్=వానరులయొక్క, సుయుద్ధమ్=మంచి యుద్ధమును, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, మన్త్రితమ్=ఆలోచనను, సౌమిత్రేః=సుమిత్రా కుమారుడైన, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, అనురాగం చ=అనురాగమును, వీర్యం చ=పరాక్రమమును, సీతాయాః=సీతయొక్క, పతివ్రతాత్వమ్=పాతివ్రత్యమును, హనూమతి=హనుమంతునియందు, పరాక్రమమ్=పరాక్రమమును, కథయన్తః=చెప్పుకొనుచు, హృష్టాః=సంతోషించినవారై, యథాగతమ్=వచ్చినట్లుగానే, జగ్ముః=వెళ్లిరి.

తా. మహాభాగ్యవంతులైన ఆ దేవగంధర్వాదులు ఘోరమైన రావణవధ,

రాముని పరాక్రమము, వానరులు చేసిన మంచి యుద్ధము, సుగ్రీవుని ఆలోచనాశక్తి, సుమిత్రాపుత్రుడైన లక్ష్మణుని భ్రాతృస్నేహము, పరాక్రమము, సీత పాతివ్రత్యము, హనుమంతుని పరాక్రమము మొదలైన విషయములు చెప్పుకొనుచు సంతోషముతో వచ్చినట్లుగానే తిరిగి వెళ్లిపోయిరి. 2, 3.

మూ. రాఘవస్తు రథం దివ్యమింద్రదత్తం శిఖిప్రభమ్, 4
అనుజ్ఞాయ మహాబాహుర్మాతలిం ప్రత్యపూజయత్.

ప్ర. అ. మహాబాహుః=గొప్ప బాహువులు గల, రాఘవస్తు=రాముడైతే, ఇన్ద్రదత్తమ్=ఇంద్రునిచేత ఇవ్వబడిన, శిఖిప్రభమ్=అగ్నివంటి కాంతి గల, దివ్యమ్=దివ్యమైన, రథమ్=రథమును, అనుజ్ఞాయ=అనుమతించి, మాతలిమ్=మాతలిని, ప్రత్యపూజయత్=పూజించెను.

తా. గొప్ప బాహువులు గల రాముడు ఇంద్రుడు పంపిన, అగ్నివంటి కాంతి గల ఆ దివ్య రథమును గూర్చి అనుజ్ఞ ఇచ్చి మాతలిని గౌరవించెను. 4

మూ. రాఘవేణాభ్యనుజ్ఞాతో మాతలిః శక్రసారథిః, 5
దివ్యం తం రథమాస్థాయ దివమేవోత్పపాత హ.

ప్ర. అ. రాఘవేణ=రామునిచేత, అభ్యనుజ్ఞాతః=అనుజ్ఞ ఇవ్వబడిన, శక్రసారథిః=ఇంద్రుని సారథియైన, మాతలిః=మాతలి, దివ్యమ్=దివ్యమైన, తం రథమ్=ఆ రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, దివమేవ=స్వర్గమును గూర్చి, ఉత్పపాత=ఎగిరెను.

తా. ఇంద్రుని సారథియైన మాతలి రాముని అనుజ్ఞ పొంది ఆ దివ్యమైన రథమునెక్కి స్వర్గమునకు ఎగిరి వెళ్లెను. 5

మూ. తస్మింస్తు దివమారూఢే సరథే రథినాం వరః, 6
రాఘవః పరమప్రీతః సుగ్రీవం పరిషస్వజే.

ప్ర. అ. తస్మిన్=ఆ మాతలి, సరథే=రథసహితుడై, దివమ్=స్వర్గమును, ఆరూఢే=ఎక్కినవాడగుచుండగా, రథినామ్=రథికులలో, వరః=శ్రేష్ఠుడైన, రాఘవః=రాముడు, పరమప్రీతః=మిక్కిలి సంతోషించినవాడై, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, పరిషస్వజే=కౌగిలించుకొనెను.

తా. మాతలి రథసహితుడై స్వర్గలోకములోనికి వెళ్లిన పిమ్మట రథికులలో శ్రేష్ఠుడైన రాముడు చాల సంతోషించి సుగ్రీవుణ్ణి కౌగలించుకొనెను.

మూ. పరిష్వజ్య చ సుగ్రీవం-లక్ష్మణేనాభివాదితః, 7
పూజ్యమానో హరిగణైరాజగామ బలాలయమ్.

ప్ర. అ. సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, పరిష్వజ్య చ=కౌగలించుకొని, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, అభివాదితః=నమస్కరించబడినవాడై, హరిగణైఃవానరసముదాయములచేత, పూజ్యమానఃపూజించబడుచు, బలాళయమ్=సేనానివాసమును గూర్చి, ఆజగామవచ్చెను.

తా. సుగ్రీవుణ్ణి కౌగలించుకొని, లక్ష్మణునిచేత నమస్కరింపబడినవాడై, వానరసముదాయములచేత పూజింపబడుచు సేనానివాసమునకు వచ్చెను. 7

మూ. అథోవాచ స కాకుత్థ్సఃసమీపపరివర్తినమ్, 8
సౌమిత్రిం సత్త్వసంపన్నం లక్ష్మణం శుభలక్షణమ్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సఃకాకుత్థ్సఃఆ రాముడు, సమీపపరివర్తినమ్=సమీపమునందు ఉన్న, సౌమిత్రిమ్=సుమిత్రాపుత్రుడైన, సత్త్వసంపన్నమ్=బలముతో కూడిన, శుభలక్షణమ్=శుభలక్షణములు గల, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట రాముడు తన సమీపమునందున్న, సుమిత్రాపుత్రుడు, బలసంపన్నుడు, శుభలక్షణములు కలవాడు అయిన లక్ష్మణునితో ఇట్లు పలికెను.

మూ. విభీషణమిమం సౌమ్య లఙ్కాయామభిషేచయ, 9
అనురక్తం చ భక్తం చ తథా పూర్వోపకారిణమ్.

ప్ర. అ. సౌమ్య=ఓ ! సౌమ్యుడా ! అనురక్తమ్=ప్రేమ గలవాడు, భక్తం చ=భక్తుడు, తథా=మరియు, పూర్వోపకారిణమ్=పూర్వము ఉపకారము చేసినవాడు అయిన, ఇమమ్=ఈ, విభీషణమ్=విభీషణుణ్ణి, లఙ్కాయామ్=లంకయందు, అభిషేచయ=అభిషేకించుము.

తా. సౌమ్యుడా ! మనయందు స్నేహ మున్నవాడు, భక్తుడు, ఉపకారము చేసి ఉన్నవాడూ అయిన ఈ విభీషణుణ్ణి లంకారాజ్యమునందు అభిషిక్తుని చేయుము. 9

మూ. ఏష మే పరమఃకామో యదివమం రావణానుజమ్, 10
లఙ్కాయాం సౌమ్య పశ్యేయమభిషిక్తం విభీషణమ్.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! ఏషఃఇది, మే=నాయొక్క, పరమఃగొప్ప, కామఃకోరిక, యత్=ఏమనగా, రావణానుజమ్=రావణుని తమ్ముడైన, ఇమం విభీషణమ్=ఈ విభీషణుణ్ణి, లఙ్కాయామ్=లంకయందు, అభిషిక్తమ్=అభిషేకించబడినవానినిగా, పశ్యేయమ్=చూతును.

తా. రావణుని తమ్ముడైన ఈ విభీషణుడు లంకా రాజ్యమునందు

అభిషిక్తుడై ఉండగా చూడవలె నని నాకు పెద్ద కోరిక ఉన్నది. 10

మూ. ఏవముక్తస్తు సౌమిత్రీ రాఘవేణ మహాత్మనా, 11
తథేత్యుక్త్వా సుసంహృష్టః సౌవర్ణం ఘటమాదదే.

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, రాఘవేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, సౌమిత్రిః=లక్ష్మణుడు, తథేతి=అట్లే అని, సుసంహృష్టః=చాల సంతోషించినవాడై, సౌవర్ణమ్=బంగారము వికారమైన, ఘటమ్=ఘటమును, ఆదదే=గ్రహించెను.

తా. మహాత్ముడైన రాముని మాటలు విని లక్ష్మణుడు అట్లే చేసెదను అని పలికి, చాల సంతోషించుచు, బంగారు ఘటమును తీసికొనెను. 11

మూ. తం ఘటం వానరేన్ద్రాణాం హస్తే దత్త్వా మనోజవాన్, 12
వ్యాదిదేశ మహాసత్త్వః సముద్రసలిలం తదా.

ప్ర. అ. మహాసత్త్వః=గొప్ప బలము గల లక్ష్మణుడు, తదా=అప్పుడు, తమ్=ఆ, ఘటమ్=ఘటమును, వానరేన్ద్రాణామ్=వానరనాయకులయొక్క, హస్తే=హస్తమునందు, దత్త్వా=ఇచ్చి, మనోజవాన్=మనోవేగము గల వాళ్ళను, సముద్రసలిలమ్=సముద్రజలమును గూర్చి, వ్యాదిదేశ=ఆజ్ఞాపించెను.

తా. గొప్ప బలము గల లక్ష్మణుడు అప్పుడు ఆ ఘటమును వానరనాయకుల చేతిలో ఇచ్చి సముద్రజలము తీసికొని రండని మనోవేగము గల ఆ వానరులను ఆజ్ఞాపించెను. 12

మూ. అతిశీఘ్రం తతో గత్వా వానరాస్తే మనోజవాః, 13
ఆగతాస్తు జలం గృహ్య సముద్రాద్వానరోత్తమాః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మనోజవాః=మనోవేగము వంటి వేగము గల, వానరోత్తమాః=వానరశ్రేష్ఠులు, అతి శీఘ్రమ్=చాల శీఘ్రముగా, గత్వా=వెళ్లి, సముద్రాత్=సముద్రమునుండి, జలమ్=జలమును, గృహ్య=గ్రహించి, ఆగతాః=వచ్చిరి.

తా. పిమ్మట మనోవేగము వంటి వేగము గల వానరశ్రేష్ఠులు అతి శీఘ్రముగా వెళ్లి సముద్రమునుండి జలము తీసికొని వచ్చిరి. 13

మూ. తతస్తేనైకం ఘటం గృహ్య సంస్థాప్య పరమాసనే, 14
ఘటేన తేన సౌమిత్రిరభ్యషిఞ్చద్విభీషణమ్,
లఙ్కాయాం రక్షసాం మధ్యే రాజానం రామశాసనాత్. 15
విధినా మన్త్రిదృష్టేన సుహృద్గణసమావృతః.

ప్ర. అ. సౌమిత్రిః=లక్ష్మణుడు, సుహృద్గణసమావృతః=మిత్రగణముతో కూడినవాడై, తతః=అటుపిమ్మట, ఏకమ్=ఒక, ఘటమ్=ఘటమును, గృహ్య=గ్రహించి, విభీషణమ్=విభీషణుణ్ణి, పరమాసనే=సింహాసనముమీద, సంస్థాప్య=కూర్చుండబెట్టి, తేన=ఆ, ఘటేన=ఘటముచేత, రక్షసామ్=రాక్షసులయొక్క, మధ్యే=మధ్యయందు, మన్త్రిదృష్టేన=మంత్రములందు చూడబడిన, విధినా=విధానముచేత, రామశాసనాత్=రాముని ఆజ్ఞవలన, లఙ్కాయామ్=లంకయందు, రాజానమ్=రాజునుగా, అభ్యషిఞ్చత్=అభిషేకించెను.

తా. అప్పుడు మిత్రగణముతో కూడిన లక్ష్మణుడు, ఒక ఘటమును గ్రహించి, విభీషణుణ్ణి సింహాసనముమీద కూర్చుండబెట్టి, వేదోక్త విధిప్రకారము, ఆతనిని, రామాజ్ఞానుసారము రాక్షసులందరూ చూచుచుండగా లంకకు రాజునుగా ఆ ఘటోదకముతో అభిషేకించెను. 14, 15

మూ. అభ్యషిఞ్చంస్తదా సర్వే రాక్షసా వానరాస్తథా, 16
ప్రహర్షమతులం గత్వా తుష్టువూ రామమేవ హ.

ప్ర. అ. తదా=అప్పుడు, సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, తథా=మరియు, వానరాః=వానరులు, అభ్యషిఞ్చన్=అభిషేకించిరి. అతులమ్=అత్యధికమైన, ప్రహర్షమ్=సంతోషమును, గత్వా=పొంది, రామమేవ హి=రాముణ్ణే, తుష్టువుః=స్తుతించిరి.

తా. అప్పుడు అక్కడ నున్న వానరులు, రాక్షసులందరూ కూడ అభిషేకము చేసిరి. వారందరూ చాల సంతోషించుచు రాముణ్ణే స్తుతించిరి.

మూ. తస్యామాత్యా జహృషిరే భక్తా యే చాస్య రాక్షసాః, 17
దృష్ట్వాభిషిక్తం లఙ్కాయాం రాక్షసేన్ద్రం విభీషణమ్.

ప్ర. అ. లఙ్కాయామ్=లంకయందు, అభిషిక్తమ్=అభిషేకింపబడిన, రాక్షసేన్ద్రమ్=రాక్షసప్రభువైన, విభీషణమ్=విభీషణుణ్ణి, దృష్ట్వా=చూచి, తస్య=ఆతనియొక్క, అమాత్యాః=మంత్రులూ, అస్య=ఈతనియొక్క, భక్తాః=భక్తులైన, యే రాక్షసాః=ఏ రాక్షసు లున్నారో వారూ, జహృషిరే=సంతోషించిరి.

తా. రాక్షసప్రభువైన విభీషణుడు లంకలో అభిషిక్తు డగుట చూచి ఆతనితో కూడ ఉండు నలుగురు మంత్రులు, ఆతనియందు భక్తి గల రాక్షసులూ సంతోషించిరి. 17

మూ. రాఘవః పరమాం ప్రీతిం జగామ సహలక్ష్మణః, 18
స తద్రాజ్యం మహత్ప్రాప్య రామదత్తం విభీషణః.

ప్ర. ఏ. సహలక్ష్మణుఁ=లక్ష్మణునితో కూడిన, రాఘవుఁ=రాముడు, పరమామ్=గొప్ప, ప్రీతిమ్=సంతోషమును, జగామ=పొందెను. సుఁ=ఆ, విభీషణుఁ=విభీషణుడు, రామదత్తమ్=రామునిచేత ఇవ్వబడిన, మహత్=గొప్పదైన, తత్ రాజ్యమ్=ఆ రాజ్యమును, ప్రాప్య=పొంది, గొప్ప సంతోషమును పొందెను.

తా. రామలక్ష్మణులు చాల సంతోషించిరి. రాము డిచ్చిన ఆ గొప్ప రాజ్యమును పొంది విభీషణుడు చాల సంతోషించెను. 18

మూ. ప్రకృతీఃసాన్త్వయిత్వా చ తతో రామముపాగమత్, 19
దధ్యక్షతాన్ మోదకాంశ్చ లాజాఃసుమనసస్తథా,
ఆజహ్రురథ సంతుష్టాఃపౌరాస్తస్మై నిశాచరాఃఁ. 20

ప్ర. అ. ప్రకృతీఃఁ=ప్రజలను, సాన్త్వయిత్వా=ఓదార్చి, తతఃఁ=అటుపిమ్మట, రామమ్=రాముణ్ణి, ఉపాగమత్=చేరెను. అథ=అటుపిమ్మట, పౌరాఃఁ=పౌరులైన, నిశాచరాఃఁ=రాక్షసులు, సంతుష్టాఃఁ=సంతోషించినవారై, దధి=పెరుగును, అక్షతాన్=అక్షతలను, మోదకాంశ్చ=మధురభక్ష్యములను, లాజాఃఁ=పేలాలను, తథా=మరియు, సుమనసఃఁ=పుష్పములను, తస్మై=ఆతనికొరకు, ఆజహ్రుఃఁ=తీసికొని వచ్చిరి.

తా. పిమ్మట విభీషణుడు ప్రజలతో మంచి మాటలు చెప్పి వారికి సంతోషము కలిగించి రాముని వద్దకు వచ్చెను. పౌరులైన రాక్షసులు సంతోషించి ఆతనికొరకై పెరుగు, అక్షతలు, మధురఖాద్యములు, పేలాలు, పుష్పములు మొదలైన మంగళ ద్రవ్యములు తీసికొనివచ్చిరి. 19, 20

మూ. స తాన్ గృహీత్వా దుర్ధర్షో రాఘవాయ న్యవేదయత్, 21
మాఙ్గల్యం మఙ్గలం సర్వం లక్ష్మణాయ చ వీర్యవాన్.

ప్ర. అ. దుర్ధర్షఃఁ=ఎదిరింప శక్యముకానివాడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు అయిన, సుఁ=ఆ విభీషణుడు, తాన్=వాటిని, గృహీత్వా=గ్రహించి, సర్వమ్=సమస్తమైన, మాఙ్గల్యమ్=మంగళప్రదమైన ఆ ద్రవ్యమును, మంగలమ్=మంగలకర మగునట్లుగా, రాఘవాయ=రామునకు, లక్ష్మణాయ=లక్ష్మణునకు, న్యవేదయత్=సమర్పించెను.

తా. ఎదిరింప శక్యము కానివాడు, పరాక్రమవంతుడు అయిన ఆ విభీషణుడు వాటిని గ్రహించి, మంగళకరములైన ఆ సమస్తద్రవ్యములను, మంగళ ప్రదమగునట్లుగా రామునకు లక్ష్మణునకు సమర్పించెను. 21

మూ. కృతకార్యం సమృద్ధార్థం దృష్ట్వా రామో విభీషణమ్, 22
ప్రతిజగ్రాహ తత్సర్వం తస్యైవ ప్రియకామ్యయా.

ప్ర. అ. రామః=రాముడు, కృతకార్యమ్=చేయబడిన కార్యము గల, సమృద్ధార్థమ్=సఫలమైన ప్రయోజనము గల, విభీషణమ్=విభీషణుణ్ణి, దృష్ట్వా=చూచి, తస్య=ఆతనియొక్క, ప్రియకామ్యయా ఏవ=ప్రియమునందు కోరికచేత మాత్రమే, తత్=దానిని, సర్వమ్=అంతనూ, ప్రతిజగ్రాహ=గ్రహించెను.

తా. రాముడు కార్యము చేసిన, ప్రయోజనమును సాధించిన ఆ విభీషణుణ్ణి చూచి ఆతనికి ప్రియము చేకూర్చవలె నను కోరిక మాత్రము చేతనే దాని నంతనూ గ్రహించెను. 22

మూ. తతః శైలోపమం వీరం ప్రాఞ్జలిం ప్రణతం స్థితమ్, 23
ఉవాచేదం వచో రామో హనూమన్తం ప్లవఙ్గమమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, శైలోపమమ్=పర్వతముతో సమానుడు, వీరమ్=వీరుడు, ప్రాఞ్జలిమ్=ఎత్తబడిన దోసిలి గలవాడు, ప్రణతమ్=నమ్రుడుగా, స్థితమ్=ఉన్న, ప్లవఙ్గమమ్=వానరుడైన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి గూర్చి, ఇదం వచః=ఈ వచనమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట రాముడు పర్వతముతో సమానుడు, వీరుడు అయిన అంజలి ఘటించి వినయముతో నిలచి ఉన్న హనుమంతునితో ఈ వాక్యము పలికెను. 23

మూ. అనుజ్ఞాప్య మహారాజమిమం సౌమ్య విభీషణమ్, 24
ప్రవిశ్య నగరీం లఙ్కాం కౌశలం బ్రూహి మైథిలీమ్.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! మహారాజమ్=మహారాజైన, ఇమమ్=ఈ, విభీషణమ్=విభీషణుణ్ణి, అనుజ్ఞాప్య=అనుజ్ఞ ఇచ్చునట్లు చేసికొని, లఙ్కాం నగరీమ్=లంకానగరమును, ప్రవిశ్య=ప్రవేశించి, మైథిలీమ్=సీతను గూర్చి, కౌశలమ్=క్షేమమును, బ్రూహి=చెప్పుము.

తా. ఓ ! సౌమ్యుడా ! మహారాజైన ఈ విభీషణుని అనుమతి పొంది లంకా నగరములో ప్రవేశించి, సీతకు మా క్షేమము తెలుపుము. 24

మూ. వైదేహ్యై మాం కుశలినం సుగ్రీవం చ సలక్ష్మణమ్, 25
ఆచక్ష్వ వదతాం శ్రేష్ఠ రావణం చ హతం రణే.

ప్ర. అ. వదతామ్=మాటలాడువారిలో, శ్రేష్ఠ=శ్రేష్ఠుడా ! మామ్=నన్ను, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణి, కుశలినమ్=కుశలముగలవారినిగాను, రావణమ్=రావణుణ్ణి, రణే=యుద్ధమునందు, హతమ్=చంపబడినవానినిగాను, వైదేహ్యై=సీతకు, ఆచక్ష్వ=చెప్పుము.

తా. మాటలలో మంచి నేర్పు గల ఓ హనుమంతుడా! నేను, లక్ష్మణుడు సుగ్రీవుడు కుశలముగా ఉన్నట్లు, రావణుడు యుద్ధములో చంపబడినట్లు సీతకు చెప్పుము. 25

మూ. ప్రియమేతదుదాహృత్య వైదేహ్యాస్త్వం హరీశ్వర, 26
ప్రతిగృహ్య చ సందేశముపావర్తితుమర్హసి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ద్వాదశాధికశతతమః సర్గః.

ప్ర. అ. హరీశ్వర=వానరనాయకుడా ! త్వమ్=నీవు, వైదేహ్యాః=సీతకు, ఏతత్=ఈ, ప్రియమ్=ప్రియమును, ఉదాహృత్య=చెప్పి, సందేశమ్=ఆమె చెప్పు విషయమును, ప్రతిగృహ్య=తీసికొని, ఉపావర్తితుమ్=తిరిగి వచ్చుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. ఓ ! హనుమంతుడా ! సీతకు ఈ ప్రియవృత్తాంతము తెలిసి ఆమె చెప్పు సందేశమును తీసికొని తిరిగి రమ్ము. 26

"బాలానందిని" అను శ్రీ మద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపన్నెండవ సర్గ సమాప్తము.

# అథ త్రయోదశాధికతతమః సర్గః

*[హనుమంతుడు సీతతో మాటలాడి తిరిగి వచ్చి రామునకు ఆమె సందేశము తెలుపుట.]*

మూ. ఇతి ప్రతిసమాదిష్టో హనూమాన్ మారుతాత్మజః,
ప్రవివేశ పురీం లఙ్కాం పూజ్యమానో నిశాచరైః.

ప్ర. అ. ఇతి=ఇట్లు, ప్రతిసమాదిష్టః=ఆజ్ఞాపించబడిన, మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్= హనుమంతుడు, నిశాచరైః=రాక్షసులచేత, పూజ్యమానః=పూజింపబడుచు, లఙ్కాం పురీమ్=లంకానగరమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. ఈ విధముగా రామునిచేత ఆజ్ఞాపించబడినవాడై వాయుపుత్రుడైన హనుమంతుడు రాక్షసులచేత పూజింపబడుచు లంకాపురమును ప్రవేశించెను.1

మూ. ప్రవిశ్య చ పురీం లఙ్కామనుజ్ఞాప్య విభీషణమ్,
తతస్తేనాభ్యనుజ్ఞాతో హనూమాన్ వృక్షవాటికామ్. 2
సంప్రవిశ్య యథాన్యాయం సీతాయా విదితో హరిః,
దదర్శ మృజయా హీనాం సాతఙ్కాం రోహిణీమివ. 3
వృక్షమూలే నిరానన్దాం రాక్షసీభిః పరీవృతామ్,
నిభృతః ప్రణతః ప్రహ్వః సోఽభిగమ్యాభివాద్య చ. 4

ప్ర. అ. సీతాయాః=సీతకు, విదితః=తెలియబడిన, హరిః=వానరుడైన, సః=ఆ, హనూమాన్=హనుమంతుడు, లఙ్కాం పురీమ్=లంకాపురమును, ప్రవిశ్య=ప్రవేశించి, విభీషణమ్=విభీషణుణ్ణి, అనుజ్ఞాప్య=అనుజ్ఞ ఇచ్చునట్లు చేసికొని, తతః=అటుపిమ్మట, తేన=వానిచేత, అభ్యనుజ్ఞాతః=అనుజ్ఞ ఇవ్వబడినవాడై, వృక్షవాటికామ్=వృక్షవాటికను, యథాన్యాయమ్=న్యాయానుసారముగా, సంప్రవిశ్య=ప్రవేశించి, మృజయా=సంస్కారముతో, హీనామ్=హీనురాలు, సాతఙ్కామ్=భయముతో కూడిన, రోహిణీమివ=రోహిణి వలె ఉన్నది, నిరానన్దామ్=ఆనందము లేనిది, రాక్షసీభిః=రాక్షసస్త్రీలచేత, పరీవృతామ్=చుట్టువారుకొనబడినది అయిన సీతను, వృక్షమూలే=చెట్టుమొదట, దదర్శ=చూచెను. సః=అతడు, అభిగమ్య=సమీపించి, అభివాద్య చ=నమస్కరించి, ప్రణతః=వినయవంతుడై, ప్రహ్వః=వంగినవాడై,

నిభృతః=నిశ్చలముగా ఉండెను.

తా. సీతకు తెలిసిన ఆ హనుమంతుడు లంకా నగరములో ప్రవేశించి, విభీషణుని అనుమతి కోరి, ఆతనిచే అనుమతింపబడినవాడై, న్యాయానుసారముగా ఉద్యానవనములో ప్రవేశించి ఒక చెట్టు క్రింద ఉన్న సీతను చూచెను. ఆమె స్నానాదిసంస్కారములు లేక భయపడుచున్న రోహిణి వలె ఆనందశూన్యురాలై ఉండెను. ఆమె చుట్టూ రాక్షసస్త్రీలు ఉండిరి. అతడు అట్టి సీతను సమీపించి, నమస్కరించి వినయవంతుడై, వంగి మౌనముగా నిలబడెను. 2 - 4.

మూ. దృష్ట్వా సమాగతం దేవీ హనూమన్తం మహాబలమ్,
తూష్ణీమాస్త తదా దృష్ట్వా స్మృత్వా హృష్టాభవత్తదా. 5

ప్ర. అ. దేవీ=సీతాదేవి, తదా=అప్పుడు, సమాగతమ్=వచ్చిన, మహాబలమ్=మహాబలవంతుడైన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, దృష్ట్వా=చూచి, తూష్ణీమ్=మౌనముగా, ఆస్త=ఉండిపోయెను. తదా=అప్పుడు, దృష్ట్వా=చూచి, స్మృత్వా=స్మరించి, హృష్టా=సంతోషించినది, అభవత్=ఆయెను.

తా. అప్పుడు సీతాదేవి అక్కడకు వచ్చిన మహాబలవంతుడైన హనుమంతుణ్ణి చూచి కూడ మౌనముగా ఉండి పోయెను. మరల చూచి ఆతనిని గుర్తించి అప్పుడు సంతోషించెను. 5

మూ. సౌమ్యం తస్యా ముఖం దృష్ట్వా హనూమాన్ ప్లవగోత్తమః,
రామస్య వచనం సర్వమాఖ్యాతుముపచక్రమే. 6

ప్ర. అ. ప్లవగోత్తమః=వానరశ్రేష్ఠుడైన, హనూమాన్=హనుమంతుడు, సౌమ్యమ్=ప్రసన్నమైన, తస్యాః=ఆమెయొక్క, ముఖమ్=ముఖమును, దృష్ట్వా=చూచి, రామస్య=రామునియొక్క, సర్వమ్=సమస్తమైన, వచనమ్=వచనమును, ఆఖ్యాతుమ్=చెప్పుటకు, ఉపచక్రమే=ప్రారంభించెను.

తా. వానర శ్రేష్ఠుడైన హనుమంతుడు ప్రసన్నముగా ఉన్న సీత ముఖమును చూచి రాముని సందేశమును పూర్తిగా చెప్పుటకు ప్రారంభించెను.6

మూ. వైదేహి కుశలీ రామః సహసుగ్రీవలక్ష్మణః,
విభీషణసహాయశ్చ హరీణాం సహితో బలైః. 7

ప్ర. అ. వైదేహి=సీతా ! సహసుగ్రీవలక్ష్మణః=సుగ్రీవలక్ష్మణులతో కూడిన, విభీషణ సహాయశ్చ=విభీషణుడు సహాయుడుగా గల, హరీణామ్=వానరులయొక్క, బలైః=సైన్యములతో, సహితః=కూడిన, రామః=రాముడు, కుశలీ=క్షేమము గలవాడు.

తా. సీతా ! సుగ్రీవలక్ష్మణులతోను, విభీషణునితోను, వానరు

సైన్యములతోను కూడిన రాముడు క్షేమముగా ఉన్నాడు. 7

మూ. కుశలం త్వాహ సిద్ధార్థో హతశత్రురమిత్రజిత్,
విభీషణసహాయేన రామేణ హరిభిః సహ, 8
నిహతో రావణో దేవి లక్ష్మణేన చ వీర్యవాన్.

ప్ర. అ. అమిత్రజిత్=శత్రుసంహారకుడైన రాముడు, హతశత్రుః=చంపబడిన శత్రువులు గలవాడై, సిద్ధార్థః=సిద్ధమైన ప్రయోజనముకలవాడై, త్వా=నిన్ను, కుశలమ్=కుశలమును, ఆహ=పలుకుచున్నాడు, దేవి=దేవీ ! విభీషణసహాయేన=విభీషణుడు సహాయుడుగా గల, హరిభిః సహ=వానరులతో కూడిన, రామేణ=రామునిచేత, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రావణః=రావణుడు, నిహతః=చంపబడినాడు.

తా. దేవీ ! శత్రుసంహారకుడైన రాముడు శత్రువును సంహరించి, కార్యసిద్ధిని పొందినాడు. నీకు క్షేమమును తెలుపుచున్నాడు. వానరులతో కూడిన రామలక్ష్మణులు విభీషణుని సాహాయ్యముచేత పరాక్రమవంతుడైన రావణుని సంహరించినారు. 8

మూ. ప్రియమాఖ్యామి తే దేవి భూయశ్చ త్వాం సభాజయే, 9
తవ ప్రభావాద్ధర్మజ్ఞే మహాన్ రామేణ సంయుగే,
లబ్ధోఽయం విజయః సీతే స్వస్థా భవ గతజ్వరా. 10

ప్ర. అ. దేవి=దేవీ ! తే=నీకు, ప్రియమ్=ప్రియమును, ఆఖ్యామి=చెప్పుచున్నాను, భూయః=మరల, త్వామ్=నిన్ను, సభాజయే=సంతోషపరచుచున్నాను. ధర్మజ్ఞే=ధర్మము నెరిగిన, సీతే=సీతా ! తవ=నీయొక్క, ప్రభావాత్=ప్రభావమువలన, సంయుగే=యుద్ధమునందు, రామేణ=రామునిచేత, మహాన్=గొప్పదైన, అయమ్=ఈ, విజయః=విజయము, లబ్ధః=పొందబడినది. గతజ్వరా=పోయిన దుఃఖము గలదానవై, స్వస్థా= స్వస్థురాలవు, భవ=అగుము.

తా. ఓ ! దేవీ ! నీకు ప్రియమైన విషయము చెప్పి నీ కింకను సంతోషము కలిగించుచున్నాను. ధర్మముల నెరిగిన ఓ ! సీతా ! నీ ప్రభావముచేత రాముడు యుద్ధములో గొప్ప విజయము పొందినాడు. నీవు దుఃఖము విడచి స్వస్థురాలవు అగుము. 9, 10

మూ. రావణశ్చ హతః శత్రుర్లఙ్కా చైవ వశీకృతా,
మయా హ్యాలబ్ధనిద్రేణ ధృతేన తవ నిర్జయే. 11
ప్రతిజ్ఞైషా వినిస్తీర్ణా బద్ధ్వా సేతుం మహోదధౌ.

ప్ర. అ. శత్రుఃశత్రువైన, రావణశ్చ=రావణుడు, హతఃచంపబడినాడు. లఙ్కా చైవ=లంక కూడ, వశీకృతా=వశము చేసికొనబడినది. తవ=నీయొక్క, నిర్జయే=జయించుకొనుటయందు, ధృతేన=నిశ్చయము గల, అలబ్ధనిద్రేణ=పొందబడని నిద్ర గల, మయా=నాచేత, మహోదధౌ=మహాసముద్రమునందు, సేతుమ్=సేతువును బద్ధ్వా=కట్టి, ఏషా=ఈ, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞ, వినిస్తీర్ణా=దాటబడినది.

తా. శత్రువైన రావణుడు చంపబడినాడు. లంక వశము చేసికొనబడినది. నిన్ను సంపాదించవలె నను దృఢనిశ్చయముతో నిద్ర కూడ పొందక నేను మహాసముద్రములో సేతువును నిర్మించి ఈ ప్రతిజ్ఞను దాటినాను.

మూ. సంభ్రమశ్చ న కర్తవ్యో వర్తన్త్యా రావణాలయే, 12
విభీషణవిధేయం హి లఙ్కైశ్వర్యమిదం కృతమ్.

ప్ర. అ. రావణాలయే=రావణుని గృహములో, వర్తన్త్యా=ఉంటూన్న నీచేత, సంభ్రమఃచ=భయము, న కర్తవ్యఃచేయదగినది కాదు. ఇదమ్=ఈ, లఙ్కైశ్వర్యమ్=లంకానగరైశ్వర్యము, విభీషణవిధేయమ్=విభీషణుని ఆధీనముగా, కృతం హి=చేయబడినది కదా !

తా. నీవు రావణుని గృహములో ఉన్నందుకు భయపడకుము. ఎందుచేత ననగా ఈ లంకారాజ్యము విభీషణుని అధీనములో ఉంచబడినది. 12

మూ. తదాశ్వసిహి విస్రబ్ధం స్వగృహే పరివర్తసే, 13
అయం చాభ్యేతి సంహృష్టస్త్వద్దర్శనసముత్సుకః.

ప్ర. అ. తత్=ఆకారణమువలన, విస్రబ్ధమ్=విశ్వాసపూర్వకముగా, ఆశ్వసిహి=ఊరడిల్లుము. స్వగృహే=స్వగృహమునందు, పరివర్తసే=ఉన్నావు. అయంచ=ఈ విభీషణుడు కూడ, సంహృష్టఃసంతోషించినవాడై, త్వద్దర్శనసముత్సుకఃనీ దర్శనమునందు వేడుక గలవాడై, అభ్యేతి=వచ్చుచున్నాడు.

తా. అందువల్ల నీవు విశ్వాసముతో ఊరడిల్లుము. నీవు ఇప్పుడు స్వగృహములోనే ఉన్నావు. ఈ విభీషణుడు కూడ సంతోషముతో నీ దర్శనము చేయవలె నని కోరుచు వచ్చుచున్నాడు. 13

మూ. ఏవముక్తా తు సా దేవీ సీతా శశినిభాననా, 14
ప్రహర్షేణావరుద్ధా సా వ్యాహర్తుం న శశాక హ.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తా=పలకబడిన, శశినిభాననా=చంద్రునితో సమానమైన ముఖము గల, దేవీ=దేవియైన, సా సీతా=ఆ సీత, ప్రహర్షేణ=సంతోషముచేత, అవరుద్ధా=అడ్డుకొనబడినదై, వ్యాహర్తుమ్=పలుకుటకు, న శశాక

హ =సమర్థురాలు కాలేదు.

తా. చంద్రుని వంటి ముఖము గల సీత ఆ మాటలు విని, ఆనందాతిశయముచేత ఏమీ చేయజాలని స్థితిలో ఉండి మాటలాడజాలకపోయెను.

మూ. తతోఽబ్రవీద్ధరివరః సీతామప్రతిజల్పతీమ్, 15
కిం త్వం చింతయసే దేవి కిం చ మాం నాభిభాషసే.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హరివరః=హనుమంతుడు, అప్రతిజల్పతీమ్=ప్రత్యుత్తర మీయని, సీతామ్=సీతను గూర్చి, అబ్రవీత్=పలికెను. దేవి=దేవీ! త్వమ్=నీవు, కిమ్=ఏమి, చింతయసే=ఆలోచించుచున్నావు? మామ్=నన్ను గూర్చి, కిమ్=ఎందువలన, నాభిభాషసే=పలుకకున్నావు?

తా. సమాధానము చెప్పని సీతతో అప్పుడు హనుమంతుడు ఇట్లు పలికెను - "ఓ ! దేవీ ! ఏమి ఆలోచించుచున్నావు? నాతో మాటలాడ వేమి?" 15

మూ. ఏవముక్తా హనుమతా సీతా ధర్మపథే స్థితా, 16
అబ్రవీత్పరమప్రీతా బాష్పగద్గదయా గిరా.

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తా=పలకబడిన, ధర్మపథే=ధర్మమార్గమునందు, స్థితా=ఉన్న, సీతా=సీత, పరమప్రీతా=చాల సంతోషించినదై, బాష్పగద్గదయా=కన్నీటిచేత గద్గదమైన, గిరా=వాక్కుతో, అబ్రవీత్=పలికెను.

తా. ధర్మమార్గమునందు స్థిరురాలైన సీత హనుమంతుని మాటలు విని చాల సంతోషించుచు బాష్పముచేత గద్గదమైన స్వరముతో ఇట్లు పలికెను.

మూ. ప్రియమేతదుపశ్రుత్య భర్తుర్విజయసంశ్రయమ్, 17
ప్రహర్షవశమాపన్నా నిర్వాక్యాస్మి క్షణాన్తరమ్.

ప్ర. అ. భర్తుః=భర్తయొక్క, విజయసంశ్రయమ్=విజయమునకు సంబంధించిన, ఏతత్=ఈ, ప్రియమ్=ప్రియమును, ఉపశ్రుత్య=విని, ప్రహర్షవశమ్=ఆనందవశమును, ఆపన్నా=పొందినదాననై, క్షణాన్తరమ్=క్షణకాలసమయమును, నిర్వాక్యా=మాటలు లేనిదానను, అస్మి=అయినాను.

తా. నా భర్తకు లభించిన విజయమును గూర్చిన ప్రియమైన వార్త వినగానే సంతోషావేశముతో ఒక క్షణకాలముపాటు మాట రానిదానను అయితిని.

మూ. న హి పశ్యామి సదృశం చింతయన్తీ ప్లవంగమ, 18
మత్ప్రియాఖ్యానకస్యేహ దాతుం ప్రత్యభినన్దనమ్.

ప్ర.అ.ప్లవంగమ=హనుమంతుడా !, చింతయన్తీ-ఆలోచించుచున్నదానవై, ఇహ=ఇక్కడ,మత్ప్రియాఖ్యానకస్య=నాకుప్రియముచెప్పిన నీకు, దాతుమ్=ఇచ్చుటకు, సదృశమ్=తగిన, ప్రత్యభినన్దనమ్=ప్రతిప్రియవచనమును, న పశ్యామి హి=చూడను కదా?

తా. హనుమంతుడా ! నాకు ప్రియవార్తను చెప్పిన నీకు ఇచ్చుటకు తగిన ప్రియమైనది ఎంత ఆలోచించినను నాకు కనబడుటలేదు. 18

మూ. న చ పశ్యామి సదృశం పృథివ్యామపి కించన, 19
సదృశం యత్ప్రియాఖ్యానే తవ దత్త్వా భవేత్సుఖమ్.

ప్ర. అ. ప్రియాఖ్యానే=ప్రియమును చెప్పుట విషయమునందు, సదృశమ్=తగిన, యత్=దేనిని, తవ=నీకు, దత్త్వా=ఇచ్చి, సుఖమ్=సుఖము, భవేత్=అగునో, అట్టి, సదృశమ్=తగినదానిని, కించన=దేనినీ, పృథివ్యామ్=ఈ భూమియందు, న చ పశ్యామి=చూడను.

తా. నీవు చెప్పిన ప్రియవార్తకు తగిన ఏ వస్తువును నీ కిచ్చినచో నా మనస్సుకు సంతృప్తి కలుగునో అట్టి తగిన వస్తువేదీ నాకు ఈ భూమి మీద కనబడుటలేదు. 19

మూ. హిరణ్యం వా సువర్ణం వా రత్నాని వివిధాని చ, 20
రాజ్యం వా త్రిషు లోకేషు నైతదర్హతి భాషితమ్.

ప్ర. అ. హిరణ్యం వా=వెండి గాని, సువర్ణం వా=బంగారము గాని, వివిధాని=అనేకవిధములైన, రత్నాని=రత్నములు గాని, త్రిషు లోకేషు=మూడు లోకములయందు, రాజ్యం వా=రాజ్యము గాని, ఏతత్=ఈ, భాషితమ్=నీ వాక్యమును, నార్హతి=తగదు.

తా. వెండి గాని, బంగారము గాని, వివిధరత్నములు గాని, త్రిలోకసామ్రాజ్యము గాని నీ మాటలకు సరికావు. 20

మూ. ఏవముక్తస్తు వైదేహ్యా ప్రత్యువాచ ప్లవంగమః, 21
ప్రగృహీతాఞ్జలిర్హర్షాత్సీతాయాః ప్రముఖే స్థితః.

ప్ర. అ. వైదేహ్యా=సీతచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ప్లవంగమః=హనుమంతుడు, ప్రగృహీతాఞ్జలిః=గ్రహింపబడిన దోసిలి కలవాడై, సీతాయాః=సీతయొక్క, ప్రముఖే=ఎదుట, స్థితః=ఉన్నవాడై, హర్షాత్=సంతోషమువలన,

ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. హనుమంతుడు సీత మాటలు విని అంజలి ఘటించి ఆమె ఎదుట నిలచి సంతోషముతో ఇట్లు పలికెను. 21

మూ. భర్తుః ప్రియహితే యుక్తే భర్తుర్విజయకాంక్షిణి, 22
స్నిగ్ధమేవంవిధం వాక్యం త్వమేవార్హస్యనిన్దితే.

ప్ర. అ. భర్తుః=భర్తయొక్క, ప్రియహితే=ప్రియమునందు హితమునందు, యుక్తే=ఆసక్తి గలదానా ! భర్తుః=భర్తయొక్క, విజయకాఙ్క్షిణి=విజయమును కోరుచున్నదానా ! అనిన్దితే=నిందింపబడనిదానా ! స్నిగ్ధమ్=స్నేహముతో కూడిన, ఏవంవిధమ్=ఇట్టి, వాక్యమ్=వాక్యమును, త్వమేవ=నీవే, అర్హసి=తగిఉన్నావు.

తా. భర్తయొక్క ప్రియహితములను కోరుదానవు, భర్త విజయమును కాంక్షించుదానవు అయిన ఎట్టి దోషములు లేని ఓ ! దేవీ ! స్నేహపూర్ణమైన ఇట్టి మాటలు పలుకుటకు నీవే తగినదానవు. 22

మూ. తవైతద్వచనం సౌమ్యే సారవత్ స్నిగ్ధమేవ చ, 23
రత్నౌఘాద్వివిధాచ్చాపి దేవరాజ్యాద్విశిష్యతే.

ప్ర. అ. సౌమ్యే=సౌమ్యురాలా ! తవ=నీయొక్క, సారవత్=సారము గలది, స్నిగ్ధమేవ చ=స్నేహముతో కూడినదీ అయిన, ఏతత్ వచనమ్=ఈ వచనము, వివిధాత్=అనేకవిధములైన, రత్నౌఘాత్=రత్నసమూహముకంటెను, దేవరాజ్యాత్=దేవరాజ్యముకంటెను, విశిష్యతే=విశేషించి ఉన్నది.

తా. ఓ ! సౌమ్యురాలా ! నీవు పలికిన సారగర్భితము, స్నేహభరితమూ అయిన ఈ మాట వివిధరత్నసముదాయముకంటెను, దేవరాజ్యముకంటెను కూడ గొప్పది. 23

మూ. అర్థతశ్చ మయా ప్రాప్తా దేవరాజ్యాదయో గుణాః, 24
హతశత్రుం విజయినం రామం పశ్యామి సుస్థితమ్.

ప్ర. అ. హతశత్రుమ్=చంపబడిన శత్రువులు గల, విజయినమ్=విజయవంతుడైన, సుస్థితమ్=బాగుగా ఉన్న, రామమ్=రాముణ్ణి, పశ్యామి=చూచుచున్నాను, అర్థతః=అర్థమువలన, మయా=నాచేత, దేవరాజ్యాదయః=దేవరాజ్యము మొదలైన, గుణాః=గుణములు, ప్రాప్తాః=పొందబడినవి.

తా. రాముడు శత్రువులను సంహరించి, విజయవంతుడై, స్వస్థుడై ఉండగా చూచుచున్నాను. అందుచేత నాకు దేవరాజ్యముమొదలైన గుణములు లభించిన వనే అర్థము. 24

మూ. తస్య తద్వచనం శ్రుత్వా మైథిలీ జనకాత్మజా, 25
తతః శుభతరం వాక్యమువాచ పవనాత్మజమ్.

ప్ర. అ. జనకాత్మజా=జనకుని పుత్రి యైన, మైథిలీ=సీత, తస్య=వానియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, తతః=అటుపిమ్మట, పవనాత్మజమ్=హనుమంతుణ్ణి గూర్చి, శుభతరమ్=మిక్కిలి శుభకరమైన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. జనకపుత్రియైన సీత ఆ హనుమంతుని మాటలు విని ఆతనితో మిక్కిలి శుభమైన వాక్యము పలికెను. 25

మూ. అతిలక్షణసంపన్నం మాధుర్యగుణభూషితమ్, 26
బుద్ధ్యా హ్యష్టాఙ్గయా యుక్తం త్వమేవార్హసి భాషితుమ్.

ప్ర. అ. అతిలక్షణసంపన్నమ్=అధికముగా మంచి లక్షణములతో కూడినది, మాధుర్యగుణభూషితమ్=మాధుర్యగుణముచేత అలంకరించబడినదీ అయిన వచనమును, అష్టాఙ్గయా=ఎనిమిది అంగములు గల, బుద్ధ్యా=బుద్ధితో, యుక్తమ్=కూడునట్లుగా, భాషితుమ్=పలుకుటకు, త్వమేవ=నీవే, అర్హసి=తగి ఉన్నావు.

తా. అధికముగా మంచి లక్షణములతో కూడినది, మాధుర్యగుణము అలంకారము గలదీ అయిన వచనమును ఎనిమిది అంగములు గల బుద్ధితో యుక్త మగు నట్లుగా పలుకుటకు నీవే తగినవాడవు. 26

వి. "శుశ్రూషా శ్రవణం చైవ గ్రహణం ధారణం తథా,
ఊహాపోహోఽర్థవిజ్ఞానం తత్త్వజ్ఞానం చ ధీగుణాః".

అని ఎనిమిది బుద్ధిగుణములు చెప్పబడినవి. "ఇతరులు చెప్పుదానిని వినవలెనను కోరిక, వినుట, గ్రహించుట, జ్ఞాపకము ఉంచుకొనుట, చెప్పనిదానిని ఊహించుకొనుట, అనావశ్యకమైనదానిని త్యజించుట, అర్థమును తెలిసికొనుట, యథార్థమును నిర్ణయించుట అనేవి బుద్ధిగుణములు."

"గ్రహణం ధారణం చైవ స్మరణం ప్రతిపాదనమ్,
ఊహాపోహోఽర్థవిజ్ఞానం తత్త్వజ్ఞానం చ ధీగుణాః."

అని పాఠాంతరము. స్మరణమ్=విన్నదానిని స్మరించుట, ప్రతిపాదనమ్=యుక్తియుక్తముగా ఒక విషయమును ప్రతిపాదించుట.

మూ. శ్లాఘనీయోఽనిలస్య త్వం సుతః పరమధార్మికః, 27
బలం శౌర్యం శ్రుతం సత్త్వం విక్రమో దాక్ష్యముత్తమమ్.
తేజః క్షమా ధృతిః స్థైర్యం వినీతత్వం న సంశయః. 28

ఏతే చాన్యే చ బహవో గుణాస్త్వయ్యేవ శోభనాః.

ప్ర. అ. అనిలస్య=వాయుదేవునియొక్క, శ్లాఘనీయః=శ్లాఘించదగిన, సుతః=కుమారుడవైన, త్వమ్=నీవు, పరమధార్మికః=మిక్కిలి ధార్మికుడవు. బలమ్=బలము, శౌర్యమ్=శూరత్వము, శ్రుతమ్=శాస్త్రజ్ఞానము, సత్త్వమ్=బుద్ధిబలము, విక్రమః=పరాక్రమము, ఉత్తమమ్=ఉత్తమమైన, తేజః=తేజస్సు, క్షమా=ఓర్పు, ధృతిః=ధైర్యము, స్థైర్యమ్=స్థిరత్వము, వినీతత్వమ్=వినయము, ఏతే=ఇవి, అన్యే=ఇతరములైన, బహవః=అనేకమైన, శోభనాః=మంచి, గుణాః=గుణములు, త్వయ్యేవ=నీయందే ఉన్నవి. సంశయః=సంశయము, న=లేదు.

తా. నీవు ప్రశంసాపాత్రుడవైన వాయుదేవుని పుత్రుడవు. గొప్ప ధార్మికుడవు. బలము, శౌర్యము, శాస్త్రజ్ఞానము, బుద్ధిబలము, పరాక్రమము, ఉత్తమమైన నేర్పు, తేజస్సు, ఓర్పు, ధైర్యము, స్థైర్యము, వినయము - ఈ గుణములు, ఇంకను ఎన్నో ఉత్తమగుణములు నీయందు ఉన్నవి. సందేహము లేదు. 27, 28

మూ. అథోవాచ పునః సీతామసంభ్రాన్తో వినీతవత్, 29
ప్రగృహీతాఞ్జలిర్భూత్వా సీతాయాః ప్రముఖే స్థితః.

ప్ర. అ. అథ=పిమ్మట, ప్రగృహీతాఞ్జలిః=గ్రహింపబడిన దోసిలి గలవాడై, సీతాయాః=సీతయొక్క, పురతః=ఎదుట, స్థితః=నిలిచినవాడై, అసంభ్రాన్తః=కంగారుపడనివాడై, వినీతవత్=వినీతుడై, పునః=మరల, సీతామ్=సీతను గూర్చి, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట హనుమంతుడు అంజలి ఘటించి సీత ఎదుట నిలచి, కంగారు పడక, వినయవంతుడై మరల సీతతో ఇట్లు పలికెను. 29

మూ. ఇమాస్తు ఖలు రాక్షస్యో యది త్వమనుమన్యసే, 30
హన్తుమిచ్ఛామి తాః సర్వా యాభిస్త్వం తర్జితా పురా.

ప్ర. అ. ఇమాః=వీళ్ళు, పురా=పూర్వము, త్వమ్=నీవు, యాభిః=ఎవరిచేత, తర్జితా=భయపెట్టబడితివో, ఆ, రాక్షస్యః ఖలు=రాక్షసస్త్రీలు కదా. త్వమ్=నీవు, అనుమన్యసే యది=అంగీకరించినట్లయితే, తాః సర్వాః=వాళ్ళ నందరినీ, హన్తుమ్=చంపుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. వీళ్ళందరూ పూర్వము నిన్ను భయపెట్టిన రాక్షసస్త్రీలే కదా? నీవు అనుమతించినట్లయితే వీళ్లనందరినీ చంపవలె నని కోరుచున్నాను. 30

మూ. క్లిశ్యన్తీం పతిదేవాం త్వామశోకవనికాం గతామ్, 31
ఘోరరూపసమాచారాః క్రూరాః క్రూరతరేక్షణాః,
ఇహ శ్రుతా మయా దేవి రాక్షస్యో వికృతాననాః, 32
అసకృత్పరుషైర్వాక్యైర్వదన్త్యో రావణాజ్ఞయా.

ప్ర. అ. దేవి=ఓ ! దేవీ ! క్లిశ్యన్తీమ్=దుఃఖించుచున్నదానవు, పతిదేవామ్=భర్తయే దేవుడు గలదానవు, అశోకవనికామ్=అశోకవనమును, గతామ్=పొంది ఉన్న దానవూ అయిన, త్వామ్=నిన్ను, ఘోరరూపసమాచారాఃఘోరమైన రూపమూ ప్రవర్తనలూ గల, క్రూరాఃక్రూరురాండ్రు, క్రూరతరేక్షణాఃమిక్కిలి క్రూరమైన నేత్రములు గలవారు, వికృతాననాఃవికృతములైన ముఖములు గలవారూ అయిన, రాక్షస్యఃరాక్షసస్త్రీలు, రావణాజ్ఞయారావణుని ఆజ్ఞచేత, అసకృత్=మాటిమాటికి, పరుషైఃపరుషములైన, వాక్యైఃవాక్యములచేత, వదన్త్యఃపలుకుచు, ఇహ=ఇక్కడ, మయా=నాచేత, శ్రుతాఃవినబడినారు.

తా. దేవీ ! ఘోరమైన రూపము ప్రవర్తనా గలవారు, క్రూరురాండ్రు, మిక్కిలి క్రూరములైన నేత్రములు గలవారు, వికృతములైన ముఖములు గలవారు అయిన రాక్షసస్త్రీలు, దుఃఖించుచు ఈ అశోకవనములో ఉన్న, పతియే దేవతగా గల నిన్ను రావణుని ఆజ్ఞచేత మాటిమాటికి పరుషవాక్యములతో పీడించుచుండగా నేను ఇక్కడ విని ఉన్నాను. 31, 32

మూ. వికృతా వికృతాకారాః క్రూరాః క్రూరకచేక్షణాః, 33
ఇచ్ఛామి వివిధైర్ఘాతైర్హన్తుమేతాః సుదారుణాః.
రాక్షస్యో దారుణకథా వరమేతత్ప్రియచ్ఛ మే. 34

ప్ర. అ. వికృతాఃవికారము గలవారు, వికృతాకారాఃవికృతములైన ఆకారములు గలవారు, క్రూరాఃక్రూరురాండ్రు, క్రూరకచేక్షణాఃక్రూరములైన జుట్లు, చూపులు గలవారు, సుదారుణాఃచాల దారుణస్వభావము గల వారు, దారుణకథాఃదారుణములైన కథలు కలవారు అయిన, ఏతాఃఈ, రాక్షస్యఃరాక్షసస్త్రీలను, వివిధైఃఅనేకవిధములైన, ఘాతైఃదెబ్బలచేత, హన్తుమ్=చంపుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. మే=నాకు, ఏతత్=ఈ, వరమ్=వరమును, ప్రయచ్ఛ=ఇమ్ము.

తా. వికారముగా ఉన్నవారు, వికృతములైన ఆకారములు గలవారు, క్రూరురాండ్రు, మిక్కిలి క్రూరములైన జుట్లు, చూపులు గలవారు, చాల దారుణస్వభావము గలవారు, దారుణములైన మాటలు మాటలాడువారు అయిన ఈ రాక్షసస్త్రీలను అనేకవిధములైన దెబ్బలచేత చంపెదను; నాకు అనుమతి ఇమ్ము. 33, 34

మూ. ముష్టిభిః పాణిఘాతైశ్చ విశాలైశ్చైవ బాహుభిః,
జఘ్నూజానుప్రహారైశ్చ దన్తానాం చైవ పీడనైః, 35
భక్షణైః కర్ణనాసానాం కేశానాం లుఞ్చనైస్తథా,
భృశం శుష్కముఖైశ్చైవ దారణైర్లఘుహస్తతైః, 36
విభిన్నశఙ్ఖగ్రీవాంశపార్శ్వకైశ్చ కలేవరైః,
నిపాత్య హన్తుమిచ్ఛామి తవ విప్రియకారిణీః. 37

ప్ర. అ. తవ=నీకు, విప్రియకారిణీః=అపకారము చేసిన ఈ రాక్షసస్త్రీలను, ముష్టిభిః=పిడికిళ్లచేతను, పాణిఘాతైశ్చ=చేతి దెబ్బలచేతను, విశాలైః=విశాలములైన, బాహుభిః=బాహువులచేతను, జఘ్నూజానుప్రహారైశ్చ=పిక్కలయొక్క, మోకాళ్లయొక్క, దెబ్బలచేతను, దన్తానామ్=దంతములయొక్క, పీడనైః=పీడించుటచేత, కర్ణనాసానామ్=చెవులయొక్క ముక్కులయొక్క, భక్షణైః=భక్షణములచేత, తథా=మరియు, కేశానామ్=కేశములయొక్క, లుఞ్చనైః=పీకుటచేత, భృశమ్=మిక్కిలి, శుష్కముఖైః చైవ=ఎండిన ముఖములచేతను (అగ్న్యాదుల ద్వారా ముఖములు ఎండిపోవునట్లు చేయుటచేతను), దారణైః=చీల్చుటచేతను, లఘుహస్తతైః=మీదకు లంఘించుటలచేతను, హన్తైః=చంపుటలచేతను, విభిన్నశఙ్ఖగ్రీవాంసపార్శ్వకైః=బ్రద్దలుకొట్టబడిన దౌడలు, మెడలు, భుజములు, పార్శ్వములు గల, కలేవరైః=దేహములతో, నిపాత్య=క్రింద పడవేసి, హన్తుమ్=చంపుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. నీకు అపకారము చేసిన ఈ రాక్షసస్త్రీలను, పిడికిళ్లతోను, అరచేతులతోను, విశాలములైన బాహువులతోను, పిక్కలతోను మోకాళ్లతోను కొట్టి, దంతములతో కరిచి, ముక్కులు, చెవులు కొరికి, జుట్లు పీకి, ముఖాలు ఎండిపోవునట్లుచేసి, చీల్చి, ఎగిరి ఎగిరి మీదపడి కొట్టి, ఎముకలు, మెడలు, భుజములు, పార్శ్వములు విరిగిపోయిన దేహాలు క్రింద పడచేసి చంపవలె నని కోరుచున్నాను. 35 - 37

మూ. ఏవం ప్రహారైర్బహుభిః సంప్రహార్య యశస్విని,
ఘాతయే తీవ్రరూపాభిర్యాభిస్త్వం తర్జితా పురా. 38

ప్ర. అ. యశస్విని=కీర్తి గలదానా ! పురా=పూర్వము, త్వమ్=నీవు, తీవ్రరూపాభిః=భయంకరములైన రూపములు గల, యాభిః=ఏ స్త్రీలచేత, తర్జితా=భయపెట్టబడితివో వాళ్లను, ఏవమ్=ఈ విధముగా, బహుభిః=అనేకములైన, ప్రహారైః=దెబ్బలచేత, సంప్రహార్య=కొట్టి, ఘాతయే=చంపెదను.

తా. కీర్తి గలదానా ! పూర్వము నిన్ను భయపెట్టిన, భయంకరరూపములు గల ఈ స్త్రీలను ఈ విధముగ అనేకములైన దెబ్బలు కొట్టి చంపెదను. 38

మూ. ఇత్యుక్తా సా హనుమతా కృపణా దీనవత్సలా,
హనూమన్తమువాచేదం చిన్తయిత్వా విమృశ్య చ. 39

ప్ర. అ. ఇతి=ఇట్లు, హనుమతా=హనుమంతునిచేత, ఉక్తా=పలకబడిన, దీనవత్సలా=దీనులయందు జాలి గల, కృపణా=దయావంతురాలైన, సా=సీత, చిన్తయిత్వా=ఆలోచించి, విమృశ్య చ=విమర్శించి, హనుమన్తమ్=హనుమంతుణ్ణి గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. దీనులయందు జాలి గల, దయామయురాలైన ఆ సీత హనుమంతుని మాటలు విని, ఆలోచించి, విమర్శించి ఇట్లు పలికెను. 39

మూ. రాజసంశ్రయవశ్యానాం కుర్వతీనాం పరాజ్ఞయా,
విధేయానాం చ దాసీనాం కః కుప్యేద్వానరోత్తమ. 40

ప్ర. అ. వానరోత్తమ=వానరశ్రేష్ఠుడా ! రాజసంశ్రయవశ్యానామ్=రాజును ఆశ్రయించుటచే రాజుకు వశ్యులైన వారు, పరాజ్ఞయా=ఇతరుల ఆజ్ఞచేత, కుర్వతీనామ్=పనిచేయుచున్నవారు, విధేయానామ్=ఇతరులకు విధేయులు అయిన, దాసీనామ్=దాసీలకు, కః=ఎవడు, కుప్యేత్=కోపించును.

తా. వానరోత్తమా ! ఈ రాక్షసస్త్రీలు రాజసేవ చేయువారగుటచేత అస్వతంత్రులు. పరుల ఆజ్ఞ ప్రకారము పని చేయువారు, వాళ్లకు లొంగి ఉండువాళ్లు, అట్టి దాసీల విషయమున ఎవడైనా కోపించునా? 40

మూ. భాగ్యవైషమ్యదోషేణ పురస్తాద్దుష్కృతేన చ,
మయైతత్ప్రాప్యతే సర్వం స్వకృతం హ్యుపభుజ్యతే. 41

ప్ర. అ. భాగ్యవైషమ్యదోషేణ=భాగ్యముయొక్క, వైషమ్య మనే దోషముచేతను, పురస్తాత్=పూర్వము చేయబడిన, దుష్కృతేన చ=పాపముచేతను, మయా=నాచేత, ఏతత్=ఇది, సర్వమ్=అంతా, ప్రాప్యతే=పొందబడుచున్నది. స్వకృతమ్=తనచేత చేయబడినదే, ఉపభుజ్యతే హి=అనుభవించబడును కదా.

తా. నా భాగ్యము ప్రతికూలముగా ఉండుటచేతను, నేను పూర్వము చేసిన పాపముచేతను, నేను ఇదంతా అనుభవించవలసి వచ్చినది. ప్రతివారూ తాము చేసిన కర్మఫలమునే అనుభవింతురు కదా? 41

మూ. మైవం వద మహాబాహో దైవీ హ్యేషా పరా గతిః,
ప్రాప్తవ్యం తు దశాయోగాన్మయైతదితి నిశ్చితమ్. 42
దాసీనాం రావణస్యాహం మర్షయామీహ దుర్బలా.

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! ఏవమ్=ఇట్లు, మా వద=పలకకుము. ఏషా=ఇది, దైవీ=దైవమునకు సంబంధించిన, పరా=గొప్పదైన, గతిః హి=గతి కదా?. మయా=నాచేత, దశాయోగాత్=దశాయోగమువలన, ఇదమ్=ఇది, ప్రాప్తవ్యమ్=పొందదగినది, ఇతి=అని, నిశ్చితమ్=నిశ్చయింపబడినది. దుర్బలా=దుర్బలురాలనైన, అహమ్=నేను, ఇహ=ఇక్కడ, రావణస్య=రావణుని యొక్క, దాసీనామ్=దాసీలకు, మర్షయామి=సహించుచున్నాను.

తా. ఓ ! మహాబాహూ ! ఇట్లు పలుకకుము. ఇది గొప్ప దైవనిర్ణయము. దశాసంబంధమును పట్టి నాకు ఇట్టి దుఃఖమును పొందవలె నని నిశ్చయంపబడినది. దైవవశముచేత ఆ నాడు దుర్బలురాలనైన నేను ఇక్కడ రావణుని దాసీలు పెట్టిన బాధలు క్షమించుచున్నాను. 42

మూ. ఆజ్ఞప్తా రాక్షసేనేహ రాక్షస్యస్తర్జయన్తి మామ్, 43
హతే తస్మిన్న కుర్వన్తి తర్జనం మారుతాత్మజ.

ప్ర. అ. మారుతాత్మజ=హనుమంతుడా ! ఇహ=ఇక్కడ, రాక్షసేన=రాక్షసునిచేత, ఆజ్ఞప్తాః=ఆజ్ఞాపించబడినవారై, రాక్షస్యః=రాక్షసస్త్రీలు, మామ్=నన్ను, తర్జయన్తి=భయపెట్టినారు. తస్మిన్=అతడు, హతే=చంపబడినవాడగుచుండగా, తర్జనమ్=భయపెట్టుటను, న కుర్వన్తి=చేయరు.

తా. హనుమంతుడా ! ఈ రాక్షసస్త్రీలు రావణునిచేత ఆజ్ఞాపింపబడిన వారై నన్ను భయపెట్టిరి. కాని ఇతడు చంపబడిన పిమ్మట ఇటుపైన వీళ్లు అట్లు చేయరు. 43

మూ. అయం వ్యాఘ్రసమీపే తు పురాణో ధర్మసంహితః, 44
ఋక్షేణ గీతః శ్లోకోఽస్తి తం నిబోధ ప్లవంగమ.

ప్ర. అ. ప్లవంగమ=హనుమంతుడా ! వ్యాఘ్రసమీపే=వ్యాఘ్రసమీపమునందు, ఋక్షేణ=భల్లూకముచేత, గీతః=చెప్పబడిన, పురాణః=ప్రాచీనమైన, ధర్మసంహితః=ధర్మసంమతమైన, శ్లోకః=శ్లోకము, అస్తి=ఉన్నది. తమ్=దానిని, నిబోధ=తెలిసికొనుము.

తా. హనుమంతుడా ! వ్యాఘ్రముతో భల్లూకము చెప్పిన ఒక ప్రాచీనము, ధర్మసంమతము అయిన శ్లోక మున్నది. దానిని వినుము. 44

మూ. న పరః పాపమాదత్తే పరేషాం పాపకర్మణామ్, 45
సమయో రక్షితవ్యస్తు సన్తశ్చారిత్రభూషణాః.

ప్ర. అ. పరేషామ్=పరులవిషయమునందు, పాపకర్మణామ్=పాపకర్మ

చేయువారికి, పరః=ఉత్తముడు, పాపమ్=పాపకర్మను, నాదత్తే=ఆచరించదు, సమయః=నియమము, రక్షితవ్యః తు=రక్షించదగినది. సన్తః=సత్పురుషులు, చారిత్రభూషణాః=మంచి చరిత్రమే భూషణముగా గలవారు.

తా. పరుల విషయములో పాపకర్మ ఆచరించువానికి కూడ ఉత్తముడు పాపమును (ప్రత్యపకారమును) చెయ్యడు. అపకారముచేసిన వానికి కూడ ప్రత్యపకారము చేయగూడదు అను నియమమును రక్షించవలెను. సత్పురుషులకు మంచి చరిత్రయే అలంకారము. 45

వి. ఒక వేటగానిని పెద్దపులి తరుముకొని రాగా ఆతడు ఒక చెట్టు ఎక్కెను. దానిపై ఉన్న ఎలుగుబంటితో - "ఈ మానవుడు మన కందరికీ శత్రువు; వీనిని క్రిందికి త్రోసివేయుము" అని పెద్దపులి చెప్పినను ఎలుగుబంటు అందుకు అంగీకరించలేదు. వానికి అభయమిచ్చి తాను నిద్రపోయెను. అప్పుడు పెద్దపులి "దానిని క్రిందికి పడద్రోయుము" అని ఆ వేటగానితో అనగా ఆత డట్లు పడదోసెను. కాని ఆ ఎలుగుబంటు అభ్యాసవశముచేత నేలపైపడే లోగా కొమ్మ గట్టిగా పట్టుకొనెను. అట్లు తనకు అపకారము చేసినను ఆ వేటగానికి ప్రత్యుపకారము చేయుటకు అంగీకరించక పై శ్లోకమును చదివెను, అను పురాణగాథ ఇక్కడ స్మర్తవ్యము.

ఈ శ్లోకమునకు పైన చూపిన వ్యాఖ్యానము ప్రాచీనవ్యాఖ్యాతల వ్యాఖ్యానమును అనుసరించినది. కాని ఇది అంతగా అక్షరానుగుణముగా లేదు. ఈ విధముగా చేసిన బాగుండు నని తోచును.-- "పాపకర్మణామ్= పాపకర్మలుగల, పరేషామ్=ఇతరులయొక్క, పాపమ్=పాపమును, పరః=మరియొ కడు, నాదత్తే=గ్రహించడు" అనగా - "ఎవడైన అపకారము చేయుట వంటి పాపకర్మ చేసినచో దాని ఫలము ఆతడే అనుభవించునుగాని ఇతరు డెవ్వడూ అనుభవించడు. అందుచేత అట్టివానికి ప్రత్యపకారము చేయవలసిన పని లేదు" అని భావము.

మూ. పాపానాం వా శుభానాం వా వధార్హాణామథాపి వా, 46
కార్యం కారుణ్యమార్యేణ న కశ్చిన్నాపరాధ్యతి.

ప్ర. అ. పాపానాం వా=పాపాత్ములవిషయములో నైనా, శుభానాం వా=పుణ్యాత్ముల విషయములోనైనా, అథాపి వా=లేక, వధార్హాణామ్=వధకు తగినవారి విషయములో నైనా, ఆర్యేణ=మంచి పురుషునిచేత, కారుణ్యమ్=దయ, కార్యమ్=చేయదగినది, కశ్చిత్=ఏ ఒక్కడూ, నాపరాధ్యతి ఇతి న=అపరాధము చేయడనునది లేదు కదా?

తా. సత్పురుషుడు పాపాత్ముల విషయములో నైనా, పుణ్యాత్ములవి

షయములో నైనా, చంపదగినవారి విషయములోనైనా దయ చూపవలెను. లోకములో ఏదో ఒక అపరాధము చేయనివాడు ఎవడూ ఉండడు కదా! 46

మూ. లోకహింసావిహారాణాం క్రూరాణాం పాపకర్మణామ్, 47
కుర్వతామపి పాపాని నైవ కార్యమశోభనమ్.

ప్ర. అ. లోకహింసావిహారాణామ్=లోకహింసయే విహారముగా గల వారై, క్రూరాణామ్=క్రూరులు, పాపకర్మణామ్=పాపకర్మలు గలవారై, పాపాని=పాపములను, కుర్వతామపి=చేయుచున్నవారికి కూడ, అశోభనమ్=చెడ్డదైన, కార్యమ్=కార్యము, న కార్యమ్=చేయదగినది కాదు.

తా. లోకాలను హింసించుటయే విహారముగా గలిగి, క్రూరులై, పాపకర్మలు గలవారై, పాపములను చేయుచున్నవారికి కూడ చెడును చేయగూడదు. 47

మూ. ఏవముక్తస్తు హనుమాన్ సీతయా వాక్యకోవిదః, 48
ప్రత్యువాచ తతః సీతాం రామపత్నీమనిన్దితామ్.

ప్ర. అ. సీతయా=సీతచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, వాక్యకోవిధః=మాటలలో నేర్పరియైన, హనుమాన్=హనుమంతుడు, తతః=అటుపిమ్మట, రామపత్నీమ్=రాముని భార్య, అనిన్దితామ్=నిందింపబడనిదీ అయిన, సీతామ్=సీతను గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. మాటలలో నేర్పరియైన హనుమంతుడు సీత మాటలు విని, పిమ్మట రాముని భార్య, దోషరహితురాలూ అయిన ఆ సీతతో ఇట్లు పలికెను.

మూ. యుక్తా రామస్య భవతీ ధర్మపత్నీ గుణాన్వితా, 49
ప్రతిసందిశ మాం దేవి గమిష్యే యత్ర రాఘవః.

ప్ర. అ. దేవి=దేవీ ! గుణాన్వితా=సద్గుణములతో కూడిన, భవతీ=నీవు, రామస్య=రామునకు, యుక్తా=తగిన, ధర్మపత్నీ=ధర్మపత్నివి. మామ్=నన్ను గూర్చి, ప్రతిసందిశ=ప్రతిసందేశము ఇమ్ము. రాఘవః=రాముడు, యత్ర=ఎక్కడ నున్నాడో అక్కడికి, గమిష్యే=వెళ్లగలను.

తా. ఓ ! దేవీ ! సద్గుణవంతురాలవైన నీవు రామునకు తగిన ధర్మపత్నివి. నేను తీసికొని వచ్చిన సందేశమునకు బదులుగా సందేశము ఇమ్ము. రాముడున్నచోటికి వెళ్లెదను. 49

మూ. ఏవముక్తా హనుమతా వైదేహీ జనకాత్మజా, 50
సాబ్రవీద్ధృష్టమిచ్ఛామి భర్తారం వానరోత్తమ.

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తా=పలకబడిన, జనకాత్మజా=జనకుని కుమార్తెయైన, సా=ఆ, వైదేహీ=సీత, అబ్రవీత్=పలికెను. వానరోత్తమ=ఓ ! వానరోత్తమా ! భర్తారమ్=నా భర్తను, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. హనుమంతుని మాటలు విని జనకుని కుమార్తెయైన సీత ఇట్లు పలికెను.-- "హనుమంతుడా ! నేను నా భర్తను చూడవలె నని కోరుచున్నాను"

మూ. తస్యాస్తద్వచనం శ్రుత్వా హనుమాన్ మారుతాత్మజః, 51
హర్షయన్మైథిలీం వాక్యమువాచేదం మహామతిః.

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడు, మహామతిః=గొప్ప బుద్ధి గలవాడూ అయిన, హనుమాన్=హనుమంతుడు, తస్యాః=ఆమెయొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, మైథిలీమ్=సీతను, హర్షయన్=సంతోషింపచేయుచు, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. వాయుపుత్రుడు, గొప్ప బుద్ధి కలవాడు అయిన హనుమంతుడు సీత పలికిన మాట విని, ఆమెకు సంతోషము కలిగించుచు, ఇట్లు పలికెను.51

మూ. పూర్ణచన్ద్రిముఖం రామం ద్రక్ష్యస్యద్య సలక్ష్మణమ్, 52
స్థిరమిత్రం హతామిత్రం శచీవ త్రిదశేశ్వరమ్.

ప్ర. అ. పూర్ణచన్ద్రిముఖమ్=పూర్ణచంద్రుని వంటి ముఖము గలవాడు, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడినవాడు, స్థిరమిత్రమ్=స్థిరులైన మిత్రులు గలవాడు, హతామిత్రమ్=చంపబడిన ఆమిత్రులు గలవాడు అయిన, రామమ్=రాముణ్ణి, శచీ=శచీదేవి, త్రిదశేశ్వరమ్ ఇవ=దేవేంద్రుణ్ణి వలె, అద్య=ఇప్పుడు, ద్రక్ష్యసి=చూడగలవు.

తా. స్థిరులైన మిత్రులు గలవాడు, శత్రువులను సంహరించినవాడు, పూర్ణచంద్రుని వంటి ముఖము కలవాడు అయిన లక్ష్మణసహితుడైన రాముణ్ణి శచీదేవి దేవేంద్రుణ్ణి చూచినట్లు ఇప్పుడే చూడగలవు. 52

మూ. తామేవముక్త్వా రాజన్తీం సీతాం సాక్షాదివ శ్రియమ్, 53
ఆజగామ మహాతేజా హనూమాన్యత్ర రాఘవః.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, హనూమాన్=హనుమంతుడు, సాక్షాత్=సాక్షాత్తు, శ్రియమివ=లక్ష్మి వలె, రాజన్తీమ్=ప్రకాశించుచున్న, తామ్=ఆ సీతను గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, రాఘవః=రాముడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడికి, ఆజగామ=వచ్చెను.

తా. మహాతేజఃశాలియైన హనుమంతుడు సాక్షాత్తు లక్ష్మి వలె ప్రకాశించుచున్న ఆ సీతతో ఇట్లు పలికి రాముడున్న చోటికి వచ్చెను. 53

మూ. సపది హరివరస్తతో హనూమాన్
ప్రతివచనం జనకేశ్వరాత్మజాయాఃI
కథితమకథయద్యథాక్రమేణ
త్రిదశవరప్రతిమాయ రాఘవాయ. 54

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే త్రయోదశాధికశతతమః సర్గఃI

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, హరివరఃవానరశ్రేష్ఠుడైన, హనూమాన్=హనుమంతుడు, సపదివెంటనే, కథితమ్చెప్పబడిన, జనకేశ్వరాత్మజాయాఃసీతయొక్క, ప్రతివచనమ్ప్రత్యుత్తరమును, త్రిదశవరప్రతిమాయఇంద్రునితో సమానుడైన, రాఘవాయరామునకు, యథాక్రమేణక్రమానుసారముగా, అకథయత్చెప్పెను.

తా. పిమ్మట వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు సీత చెప్పిన ప్రత్యుత్తరమును దేవేంద్రునితో సమానుడైన రామునకు క్రమానుసారముగా చెప్పెను.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపదమూడవ సర్గ సమాప్తము.

# అథ చతుర్దశాధికశతతమః సర్గః

*[రాముని ఆజ్ఞ చేత విభీషణుడు సీతను రాముని వద్దకు రప్పించుట; సీత రాముణ్ణి చూచుట.]*

మూ. తమువాచ మహాప్రాజ్ఞః సోఽభివాద్య ప్లవంగమః,
రామం కమలపత్రాక్షం వరం సర్వధనుష్మతామ్. 1

ప్ర. అ. మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధిమంతుడైన, సః ప్లవంగమః=ఆ హనుమంతుడు, కమల పత్రాక్షమ్=తామరపూరేకుల వంటి నేత్రములు గలవాడు, సర్వధనుష్మతామ్=సగకలధనుర్ధరులలో, వరమ్=శ్రేష్ఠుడు అయిన, తం రామమ్=ఆ రాముణ్ణి, అభివాద్య=నమస్కరించి, ఉవాచ=పలికెను.

తా. మహాబుద్ధిశాలియైన ఆ హనుమంతుడు కమలపత్రములవంటి నేత్రములు గలవాడు, సకల ధనుర్ధారులలో శ్రేష్ఠుడూ అయిన రామునకు నమస్కరించి ఇట్లు చెప్పెను. 1

మూ. యన్నిమిత్తోఽయమారమ్భః కర్మణాం యః ఫలోదయః,
తాం దేవీం శోకసంతప్తాం ద్రష్టుమర్హసి మైథిలీమ్. 2

ప్ర. అ. కర్మణామ్=కర్మలయొక్క, అయమ్=ఈ, ఆరమ్భః=ఆరంభము, యన్నిమిత్తః=ఎవతె నిమిత్తముగా కలదో, యః=ఏది, ఫలోదయః=ఫలోదయమో, తామ్=అట్టి, శోకసంతప్తామ్=శోకముచేత పీడితురాలైన, దేవీమ్=దేవియైన, మైథిలీమ్=సీతను, ద్రష్టుమ్=చూచుటకు, అర్హసి=తగి యున్నావు.

తా. ఏ సీతకొరకే ఈ పనులన్నీ ప్రారంభించి చేసినామో, ఏ సీత ఈ పనులకు ఫలమో, అట్టి దుఃఖసంతప్తురాలైన సీతాదేవిని నీవు చూడవలెను.

మూ. సా హి శోకసమావిష్టా బాష్పపర్యాకులేక్షణా
మైథిలీ విజయం శ్రుత్వా ద్రష్టుం త్వామభికాఙ్క్షతి. 3

ప్ర. అ. శోకసమావిష్టా=దుఃఖముతో కూడిన, సా మైథిలీ=ఆ సీత, విజయమ్=విజయమును, శ్రుత్వా=విని, బాష్పపర్యాకులేక్షణా=కన్నీటిచేత వ్యాకులములైన నేత్రములు కలదై, త్వామ్=నిన్ను, ద్రష్టుమ్=చూచుటకు, అభికాఙ్క్షతి=కోరుచున్నది.

తా. శోకాక్రాంతురాలైన ఆ సీత నీ విజయవార్త వినగానే

ఆనందబాష్పములతో నిండిన నేత్రములు గలదై నిన్ను చూడవలె నని కోరుచున్నది. 3

మూ. పూర్వకాత్ప్రిత్యయాచ్చాహముక్తో విశ్వస్తయా తయా,
భర్తారం ద్రష్టుమిచ్ఛామి కృతార్థం సహలక్ష్మణమ్. 4

ప్ర. అ. పూర్వకాత్=పూర్వమునందున్న, । ప్రత్యయాత్=నమ్మకమువలన, విశ్వస్తయా=విశ్వసించిన, తయా=ఆమెచేత, అహమ్=నేను, ఉక్తః=చెప్పబడితిని. కృతార్థమ్=కృతార్థుడైన, సహలక్ష్మణమ్=లక్ష్మణసమేతుడైన, భర్తారమ్=భర్తను, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. వెనుకటి నమ్మకముచేత నా మాటయందు విశ్వాసము గల ఆమె "కార్యమును సాధించిన లక్ష్మణ సహితుడైన భర్తను చూడవలె నని కోరుచున్నాను" అని నాతో పలికినది. 4

మూ. ఏవముక్తో హనుమతా రామో ధర్మభృతాం వరః,
ఆగచ్ఛత్సహసా ధ్యానమీషద్బాష్పపరిప్లుతః. 5

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ధర్మభృతామ్=ధర్మమును పోషించువారిలో, వరః=శ్రేష్ఠుడైన, రామః=రాముడు, ఈషత్=కొంచెము, బాష్పపరిప్లుతః=కన్నీళ్ళతో వ్యాకులుడై, సహసా=వెంటనే, ధ్యానమ్=ఆలోచనను, ఆగచ్ఛత్=పొందెను.

తా. హనుమంతుని మాటలు విని ధర్మాత్ములలో శ్రేష్ఠుడైన రాముడు కొంచెము కన్నీళ్ళతో వ్యాకులుడై వెంటనే కొంత సేపు ఆలోచించెను. 5

మూ. దీర్ఘముష్ణం వినిఃశ్వస్య జగతీమవలోకయన్,
ఉవాచ మేఘసంకాశం విభీషణముపస్థితమ్. 6

ప్ర. అ. దీర్ఘమ్=దీర్ఘముగాను, ఉష్ణమ్=వేడిగాను, వినిఃశ్వస్య=నిట్టూర్చి, జగతీమ్=భూమిని, అవలోకయన్=చూచుచు, ఉపస్థితమ్=సమీపమునందున్న, మేఘసంకాశమ్=మేఘముతో సమానుడైన, విభీషణమ్=విభీషణుణ్ణి గూర్చి, ఉవాచ=పలికెను.

తా. దీర్ఘముగాను, వేడిగాను నిట్టూర్చి, నేలవైపు చూచుచు, దగ్గరనే ఉన్న మేఘముతో సమానుడైన విభీషణునితో ఇట్లు పలికెను. 6

మూ. దివ్యాఙ్గరాగాం వైదేహీం దివ్యాభరణభూషితామ్,
ఇహ సీతాం శిరఃస్నాతాముపస్థాపయ మా చిరమ్. 7

ప్ర. అ. శిరఃస్నాతామ్=శిరఃస్నానము చేసినది, దివ్యాఙ్గరాగామ్=శ్రేష్ఠమైన అంగరాగము గలది, దివ్యాభరణభూషితామ్=శ్రేష్ఠమైన అలంకారములచేత అలంకరింపబడినదీ అయిన, సీతామ్=సీతను, ఇహ=ఇక్కడికి, ఉపస్థాపయ=తీసికొని రమ్ము; చిరమ్=చిరకాలము, మా=చేయవద్దు.

తా. శిరఃస్నానము చేసి, శ్రేష్ఠమైన మైపూత పూసికొని, దివ్యములైన ఆభరణములు అలంకరించుకొన్న సీతను వెంటనే ఇక్కడికి తీసికొని రమ్ము. 7

మూ. ఏవముక్తస్తు రామేణ త్వరమాణో విభీషణః,
ప్రవిశ్యాన్తఃపురం సీతాం స్త్రీభిః స్వాభిరచోదయత్. 8

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, రామేణ=రామునిచేత, ఉక్తః=పలకబడిన, విభీషణః=విభీషణుడు, త్వరమాణః=తొందరపడుచు, అన్తఃపురమ్=అంతఃపురమును, ప్రవిశ్య=ప్రవేశించి, స్వాభిః=తన సంబంధమైన, స్త్రీభిః=స్త్రీలచేత, సీతామ్=సీతను, అచోదయత్=ప్రేరేపించెను.

తా. రాముని మాటలు విని విభీషణుడు తొందరపడుచు అంతఃపురములో ప్రవేశించి, తన స్త్రీలద్వారా సీతకు ఈ విషయము చెప్పించెను.

మూ. తతః సీతాం మహాభాగాం దృష్ట్వోవాచ విభీషణః,
మూర్ధ్నా బద్ధాఞ్జలిః శ్రీమాన్వినీతో రాక్షసేశ్వరః. 9

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శ్రీమాన్=శ్రీమంతుడు, రాక్షసేశ్వరః=రాక్షసప్రభువు అయిన, విభీషణః=విభీషణుడు, మహాభాగామ్=మహాభాగ్యవంతురాలైన, సీతామ్=సీతను,దృష్ట్వా=చూచి, వినీతః=వినయము గలవాడై, మూర్ధ్నా=శిరస్సు పై, బద్ధాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట శ్రీమంతుడు, రాక్షస ప్రభువూ అయిన విభీషణుడు మహాభాగ్యవంతురాలైన సీతను చూచి, వినయవంతుడై, శిరస్సు పై దోసిలి కట్టి ఇట్లు పలికెను. 9

మూ. దివ్యాఙ్గరాగా వైదేహి దివ్యాభరణభూషితా,
యానమారోహ భద్రం తే భర్తా త్వాం ద్రష్టుమిచ్ఛతి. 10

ప్ర. అ. వైదేహి=సీతా, దివ్యాఙ్గరాగా=దివ్యమైన అంగరాగము గలదానవై, దివ్యాభరణభూషితా=దివ్యములైన ఆభరణములచేత అలంకరింపబడినదానవై, యానమ్=వాహనమును, ఆరోహ=ఎక్కుము. తే=నీకు, భద్రమ్=క్షేమ మగుగాక. భర్తా=భర్త, త్వామ్=నిన్ను, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛతి=కోరుచున్నాడు.

తా. ఓ ! సీతా ! దివ్యమైన అంగరాగము పూసికొని, దివ్యములైన ఆభరణములు అలంకరించుకొని వాహనమును ఎక్కుము. నీ భర్త నిన్ను చూడవలె నని కోరుచున్నాడు. నీకు క్షేమ మగుగాక. 10

మూ. ఏవముక్తా తు వైదేహీ ప్రత్యువాచ నిభీషణమ్,
అస్నాత్వా ద్రష్టుమిచ్ఛామి భర్తారం రాక్షసేశ్వర. 11

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తా=పలకబడిన, వైదేహీ=సీత, విభీషణమ్=విభీషణుణ్ణి గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను. రాక్షసేశ్వర=ఓ రాక్షసరాజా, అస్నాత్వా=స్నానము చేయకుండగనే, భర్తారమ్=భర్తను, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. సీత విభీషణుని మాటలు విని ఆతనితో ఇట్లు పలికెను. రాక్షసరాజా ! స్నానము చేయకుండగానే భర్తను చూడవలెనని కోరుచున్నాను.

మూ. తస్యాస్తద్వచనం శ్రుత్వా ప్రత్యువాచ విభీషణః,
యథాహ రామో భర్తా తే తత్తథా కర్తుమర్హసి. 12

ప్ర. అ. తస్యాః=ఆమెయొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, విభీషణః=విభీషణుడు, ప్రత్యువాచ=తిరిగి పలికెను. తే=నీయొక్క, భర్తా=భర్తయైన, రామః=రాముడు, యథా=ఎట్లు, ఆహ=పలికెనో, తత్=దానిని, తథా=అట్లు, కర్తుమ్=చేయుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. ఆమె మాటలు విని విభీషణుడు తిరిగి పలికెను. "నీ భర్తయైన రాముడు చెప్పినట్లు చేయుట మంచిది". 12

మూ. తస్య తద్వచనం శ్రుత్వా మైథిలీ పతిదేవతా,
భర్తృభక్త్యా వృతా సాధ్వీ తథేతి ప్రత్యభాషత. 13

ప్ర. అ. పతిదేవతా=భర్తయే దేవతగా గల, సాధ్వీ=మంచి స్వభావము గల, మైథిలీ=సీత, తస్య=విభీషణునియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, భర్తృభక్త్యా=భర్తయందు భక్తితో, వృతా=కూడినదై, తథేతి=అట్లే అని, ప్రత్యభాషత=పలికెను.

తా. భర్తయే దేవతగా గల, ఉత్తమస్వభావవంతురాలైన సీత విభీషణుని మాటలు విని, భర్తయందు భక్తితో అట్లే చేసెదను అని పలికెను. 13

మూ. తతః సీతాం శిరఃస్నాతాం సంయుక్తాం ప్రతికర్మణా,
మహార్హాభరణోపేతాం మహార్హాంబరధారిణీమ్, 14

ఆరోప్య శిబికాం దీప్తాం పరార్ధ్యామ్బరసంవృతామ్,
రాక్షసైర్బహుభిర్గుప్తామాజహార విభీషణః. 15

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విభీషణుఁడు, శిరఃస్నాతామ్=స్నానము చేసినది, ప్రతికర్మణా=సంస్కారముతో, సంయుక్తామ్=కూడినది, మహార్హాభరణోపేతామ్=చాల వెలగల ఆభరణములతో కూడినది, మహార్హామ్బరధారిణీమ్=చాల మూల్యము గల వస్త్రములను ధరించినది అయిన, సీతామ్=సీతను, దీప్తామ్=ప్రకాశించుచున్నది, పరార్ధ్యామ్బర సంవృతామ్=శ్రేష్ఠములైన వస్త్రములచేత కప్పబడినది, బహుభిఃఅనేకులైన, రాక్షసైఃరాక్షసులచేత, గుప్తామ్=రక్షింపబడినది అయిన, శిబికామ్=పల్లకీని, ఆరోప్య=ఎక్కించి, ఆజహార=తీసికొనివచ్చెను.

తా. పిమ్మట విభీషణుఁడు, తగు శరీరసంస్కారాదులు చేసికొని శిరఃస్నానము చేసిన, అమూల్యములైన ఆభరణములు, శ్రేష్ఠములైన వస్త్రములు ధరించిన సీతను, శ్రేష్ఠములైన వస్త్రములచేత కప్పబడిన, ప్రకాశించుచున్న, అనేక రాక్షసులు రక్షించుచున్న పల్లకీ ఎక్కించి తీసికొని వచ్చెను. 14, 15

మూ. సోఽభిగమ్య మహాత్మానం జ్ఞాత్వాపి ధ్యానమాస్థితమ్,
ప్రణతశ్చ ప్రహృష్టశ్చ ప్రాప్తాం సీతాం న్యవేదయత్. 16

ప్ర. అ. సఃవిభీషణుఁడు, జ్ఞాత్వాపి=తెలిసి కూడ, ధ్యానమ్=ధ్యానమును, ఆస్థితమ్=అవలంబించిన, మహాత్మానమ్=మహాత్ముఁడైన రాముణ్ణి, అభిగమ్య=సమీపించి, ప్రణతఃచ=నమస్కరించుచున్నవాఁడై, ప్రహృష్టశ్చ=సంతోషించుచున్నవాఁడై, సీతామ్=సీతను, ప్రాప్తామ్=వచ్చిన దానినిగా, న్యవేదయత్=తెలిపెను.

తా. సీత వచ్చినట్లు తెలిసికూడ ఏదో ఆలోచించుచున్న మహాత్ముఁడైన ఆ రాముని దగ్గరకు వెళ్లి, విభీషణుఁడు నమస్కరించుచు, సీత వచ్చినది అని సంతోషపూర్వకముగా తెలిపెను. 16

మూ. తామాగతాముపశ్రుత్య రక్షోగృహచిరోషితామ్,
హర్షో దైన్యం చ రోషశ్చ త్రయం రాఘవమావిశత్. 17

ప్ర. అ. రక్షోగృహచిరోషితామ్=రాక్షసుని గృహమునందు చిరకాలమున్న, తామ్=ఆమెను, ఆగతామ్=వచ్చినదానినిగా, ఉపశ్రుత్య=విని, రాఘవమ్=రాముణ్ణి, హర్షఃసంతోషము, దైన్యమ్=దైన్యము, రోషశ్చ=కోపము, త్రయమ్=ఈ త్రయమూ కూడ, ఆవిశత్=ఆవేశించెను.

తా. రాక్షసుని ఇంట్లో చాల కాలము నివసించిన ఆ సీత వచ్చినదని వినగానే రామునకు సంతోషము, దైన్యము, కోపమూ ఈ మూడూ కూడ కలిగెను. 17

మూ. తతః పార్శ్వగతం దృష్ట్వా సవిమర్శం విచారయన్,
విభీషణమిదం వాక్యమహృష్టో రాఘవోఽబ్రవీత్. 18

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రాముడు, అహృష్టః=సంతోషించనివాడై, సవిమర్శమ్=విమర్శపూర్వకముగా, విచారయన్=ఆలోచించుచు, పార్శ్వగతమ్=పార్శ్వమునందున్న, విభీషణమ్=విభీషణుణ్ణి, దృష్ట్వా=చూచి, ఇదమ్=ఈ, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట రాముడు సంతోషము లేనివాడై, విమర్శపూర్వకముగా ఆలోచించుచు, ప్రక్క నున్న విభీషణుని చూచి, ఇట్లు పలికెను. 18

మూ. రాక్షసాధిపతే సౌమ్య నిత్యం మద్విజయే రత,
వైదేహీ సంనికర్షం మే శీఘ్రం సముపగచ్ఛతు. 19

ప్ర. అ. నిత్యమ్=ఎల్లప్పుడూ, మద్విజయే=నా విజయమునందు, రత=ఆసక్తి గలవాడా, సౌమ్య=సౌమ్యుడా, రాక్షసాధిపతే=రాక్షసరాజా, వైదేహీ=సీత, శీఘ్రమ్=శీఘ్రముగా, మే=నాయొక్క, సంనికర్షమ్=సమీపమును, సముపగచ్ఛతు=పొందుగాక.

తా. నిత్యమూ నా విజయము కోరు, సౌమ్యుడవైన ఓ విభీషణా ! సీత శీఘ్రముగా నా దగ్గరకు వచ్చుగాక. 19

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రాఘవస్య విభీషణః,
తూర్ణముత్సారణం తత్ర కారయామాస ధర్మవిత్. 20

ప్ర. అ. తస్య రాఘవస్య=ఆ రామునియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, ధర్మవిత్=ధర్ములు తెరిగిన, విభీషణః=విభీషణుడు, తత్ర=అక్కడ, తూర్ణమ్=శీఘ్రముగా, ఉత్సారణమ్=జనులను తొలగించుటను, కారయామాస=చేయించెను.

తా. ధర్ములు తెలిసిన విభీషణుడు రాముడు పలికిన ఆ మాటలు విని శీఘ్రముగా జనులను దూరముగా తొలగింపచేసెను. 20

మూ. కఞ్చుకోష్ణీషిణస్తత్ర వేత్రజర్జరపాణయః,
ఉత్సారయన్తస్తాన్ యోధాన్ సమన్తాత్ పరిచక్రముః. 21

ప్ర. అ. తత్ర=అక్కడ, కఞ్చుకోష్ణీషిణః=పొడవైన చొక్కాలు తలపాగలు గల, వేత్రజర్జరపాణయః=బెత్తముచేత గరుకుగా ఉన్న చేతులు గల కంచుకులు, తాన్=ఆ, యోధాన్=యోధులను, ఉత్సారయన్తః=దూరముగా తొలగించుచు, సమన్తాత్=అంతటా, పరిచక్రముః=నడచిరి.

తా. అప్పుడు ఎల్లప్పుడూ బెత్తములు పట్టుకొని ఉండుట చేత బిరుసెక్కిన హస్తములు గల, పొడవైన చొక్కాలు తలపాగలు ధరించిన కంచుకులు అక్కడ నున్న యోధులను దూరముగా తొలగుడు అని చెప్పుచు అంతటా సంచరించిరి. 21

మూ. ఋక్షాణాం వానరాణాం చ రాక్షసానాం చ సర్వశః,
వృన్దాన్యుత్సార్యమాణాని దూరముత్తస్థురన్తతః. 22

ప్ర. అ. ఋక్షాణామ్=భల్లూకములయొక్క, వానరాణాం చ=వానరులయొక్క, రాక్షసానాం చ=రాక్షసులయొక్క, సర్వశః=అన్నివైపులా, ఉత్సార్యమాణాని=దూరముగా తొలగించబడుచున్న, వృన్దాని=సముదాయములు, అన్తతః=సమీపమునుండి, దూరమ్=దూరము, ఉత్తస్థుః=ఎగిరినవి.

తా. అన్ని వైపులనుండీ తొలగింపబడుచున్న భల్లూకములు, వానరులు, రాక్షసులు సమీప ప్రదేశమునుండి దూరమునకు ఎగిరి వెళ్లిపోయిరి. 22

మూ. తేషాముత్సార్యమాణానాం నిఃస్వనః సుమహానభూత్,
వాయునోద్ధూయమానస్య సాగరస్యేవ నిఃస్వనః. 23

ప్ర. అ. తేషామ్=వారు, ఉత్సార్యమాణానామ్=తొలగించబడుచుండగా, వాయునా=వాయువుచేత, ఉద్ధూయమానస్య=ఎగరగొట్టబడుచున్న, సాగరస్య=సముద్రముయొక్క, నిఃస్వనః ఇవ=ధ్వని వలె, సుమహాన్=చాల పెద్దదైన, స్వనః=ధ్వని, అభూత్=ఆయెను.

తా. వాళ్లు ఆ విధముగా తొలగింపబడుచున్నప్పుడు, వాయువుచేత ఎగరగొట్టబడుచున్న సముద్రము ధ్వనివంటి గొప్ప ధ్వని కలిగెను. 23

మూ. ఉత్సార్యమాణాన్ దృష్ట్వాథ జగత్యాం జాతసంభ్రమాన్,
దాక్షిణ్యాత్తదమర్షాచ్చ వారయామాస రాఘవః. 24

ప్ర. అ. అథ=పిమ్మట, రాఘవః=రాముడు, ఉత్సార్యమాణాన్=తొలగింపబడుచున్న, జగత్యామ్=భూమిమీద, జాతసంభ్రమాన్=కలిగిన తొందరగల వాళ్లను, దృష్ట్వా=చూచి, దాక్షిణ్యాత్=మంచితనమువలనను, అమర్షాత్=సహించకపోవుటవలనను, తత్=దానిని, వారయామాస=నివారించెను.

తా. అప్పుడు ఆ విధముగా తొలగింపబడుచున్న ఆ వానరాదులు నేలమీద త్రొక్కిసలాటలో చిక్కుకొని ఉండగా చూచి, రాముడు వాళ్లపై నున్న ప్రేమచేతను, దానిని సహించకపోవుటచేతను, ఆ నివారణమును నివారించెను.

మూ. సంరబ్ధశ్చాబ్రవీద్రామశ్చక్షుషా ప్రదహన్నివ,
విభీషణం మహాప్రాజ్ఞం సోపాలమ్భమిదం వచః. 25

ప్ర. అ. రామః=రాముడు, సంరబ్ధః చ=కోపించినవాడై, చక్షుషా=చూపుచేత, ప్రదహన్నివ=కాల్చుచున్నవాడు వలె, మహాప్రాజ్ఞమ్=గొప్ప బుద్ధి గల, విభీషణమ్=విభీషణుణ్ణి గూర్చి, సోపాలమ్భమ్=ఆక్షేపపూర్వకముగా, ఇదం వచః=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రాముడు కోపించి చూపులతో కాల్చివేయుచున్నాడా అన్నట్లు మహాబుద్ధిశాలియైన విభీషణునితో ఇట్లు పలికెను. 25

మూ. కిమర్థం మామనాదృత్య క్లిశ్యతేఽయం త్వయా జనః,
నివర్తయైనముద్యోగం జనోఽయం స్వజనో మమ. 26

ప్ర. అ. మామ్=నన్ను, అనాదృత్య=అనాదరించి, త్వయా=నీచేత, అయం జనః=ఈ జనము, కిమర్థమ్=ఎందువలన, క్లిశ్యతే=క్లేశపెట్టబడుచున్నది? ఉద్యోగమ్=ఈ ప్రయత్నమును, నివర్తయ=నివర్తింపచేయుము. అయమ్=ఈ, జనః=జనము, మమ=నాయొక్క, స్వజనః=స్వజనము.

తా. నా మాట కాదని వీళ్ల నందరినీ ఎందుకు బాధపెట్టుచున్నావు? ఈ ప్రయత్నము ఆపివేయుము. వీళ్లందరూ నావాళ్ళు. 26

మూ. న గృహాణి న వస్త్రాణి న ప్రాకారాస్తిరస్క్రియా,
నేదృశా రాజసత్కారా వృత్తమావరణం స్త్రియాః. 27

ప్ర. అ. స్త్రియాః=స్త్రీకి, గృహాణి=గృహము, ఆవరణమ్=ఆవరణము, న=కాదు. వస్త్రాణి=వస్త్రములు, న=కాదు. ప్రాకారాః=ప్రాకారములు, న=కాదు. తిరస్క్రియా=తెర, న=కాదు. ఈదృశాః=ఇట్టి, రాజసత్కారాః=రాచమర్యాదలు, న=కావు. వృత్తమ్=మంచి నడవడికయే, (ఆవరణమ్=ఆవరణము).

తా. స్త్రీకి ఇల్లు గాని, వస్త్రములు గాని, ప్రాకారములు గాని, తెరలు గాని, ఈ విధములైన రాజసత్కారములు గాని ఆవరణము కాదు. మంచి నడవడికయే ఆవరణము. 27

మూ. వ్యసనేషు న కృచ్ఛ్రేషు న యుద్ధేషు స్వయంవరే,
న క్రతౌ నో వివాహే వా దర్శనం దూష్యతే స్త్రియాః. 28

ప్ర. అ. వ్యసనేషు=ఇష్టజనుల వియోగములయందు, స్త్రియాః=స్త్రీయొక్క, దర్శనమ్=దర్శనము, న దూష్యతే=దూషింపబడదు. కృచ్ఛ్రేషు=రాజ్యక్షోభములయందు, యుద్ధేషు=యుద్ధములందు, స్వయంవరే=స్వయంవరమునందు,

న=దూషింపబడదు. క్రతౌ=యజ్ఞమునందు, న=దూషింపబడదు. వివాహే వా=వివాహమునందు కాని, న=దూషింపబడదు.

తా. ఇష్టజనవియోగము మొదలైన వ్యసనములందు గాని, రాజ్యక్షోభాదులందు గాని, యుద్ధములందు గాని, స్వయంవరమునందు గాని, యజ్ఞమునందు గాని, వివాహమునందు గాని స్త్రీలు ఇతరుల కంటబడుటలో దోషము లేదు.28

మూ. సైషా విపద్గతా చైవ కృచ్ఛ్రే చ మహతి స్థితా,
దర్శనే నాస్తి దోషోఽస్యా మత్సమీపే విశేషతః. 29

ప్ర. అ. సా ఏషా=అట్టి ఈమె, విపద్గతా చైవ=ఆపదలను పొందినది. మహతి=గొప్ప, కృచ్ఛ్రే=కష్టమునందు, స్థితా=ఉన్నది. అస్యాః=ఈమెయొక్క, దర్శనే=దర్శనమునందు, దోషః=దోషము, నాస్తి=లేదు, విశేషతః=విశేషించి, మత్సమీపే=నాదగ్గర దోషము లేదు.

తా. ఈమె ఆపదలలో ఉన్నది. గొప్ప కష్టపరిస్థితిలో ఉన్నది. అందుచేత ఈమెను అందరూ చూచినా దోషము లేదు. విశేషించి నా దగ్గర ఉన్నప్పుడు అసలే లేదు. 29

మూ. విసృజ్య శిబికాం తస్మాత్పద్భ్యామేవోపసర్పతు,
సమీపే మమ వైదేహీం పశ్యన్త్వేతే వనౌకసః. 30

ప్ర. అ. తస్మాత్=ఆ కారణమువలన, శిబికామ్=పల్లకీని, ఉత్సృజ్య=విడచి, పద్భ్యామేవ=పాదములచేతనే, ఉపసర్పతు=వచ్చుగాక. ఏతే=ఈ, వనౌకసః=వానరులు, మమ=నాయొక్క, సమీపే=సమీపమునందు, వైదేహీమ్=సీతను, పశ్యన్తు=చూచెదరు గాక.

తా. అందువలన ఈమె పల్లకీ విడచి కాలినడకనే నా దగ్గరకు వచ్చుగాక. ఈ వానరులందరూ నా దగ్గర నుండగా ఈమెను చూచెదరు గాక. 30

మూ. ఏవముక్తస్తు రామేణ సవిమర్శో విభీషణః,
రామస్యోపానయత్సీతాం సంనికర్షం వినీతవత్. 31

ప్ర. అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలుకబడిన, సవిమర్శః=ఆలోచనతో కూడిన, విభీషణః=విభీషణుడు, సీతామ్=సీతను, వినీతవత్=వినయవంతుడై, రామస్య=రామునకు, ఉపానయత్=సమీపమునకు తీసికొనివచ్చెను.

తా. రాముని మాటలు విని, విభీషణుడు ఆలోచించుచు సీతను

సవినయముగా రాముని దగ్గరకు తీసికొని వచ్చెను. 31

మూ. తతో లక్ష్మణసుగ్రీవౌ హనూమాంశ్చ ప్లవంగమః,
నిశమ్య వాక్యం రామస్య బభూవుర్వ్యథితా భృశమ్. 32

ప్ర. అ. తతః=అటు పిమ్మట, లక్ష్మణసుగ్రీవౌ=లక్ష్మణసుగ్రీవులు, ప్లవంగమః=వానరుడైన, హనూమాంశ్చ=హనుమంతుడు, రామస్య=రామునియొక్క, వాక్యమ్=వాక్యమును, నిశమ్య=విని, భృశమ్=మిక్కిలి, వ్యథితాః=వ్యథ చెందినవారు, బభూవుః=అయిరి.

తా. అప్పుడు లక్ష్మణుడు, సుగ్రీవుడు, హనుమంతుడు రాముని మాటలు విని చాల వ్యథ చెందిరి. 32

మూ. కలత్రనిరపేక్షైశ్చ ఇఙ్గితైరస్య దారుణైః,
అప్రీతమివ సీతాయాం తర్కయన్తి స్మ రాఘవమ్. 33

ప్ర. అ. కలత్రనిరపేక్షైః=భార్యయందు ఆసక్తి లేని, అస్య=ఈ రామునియొక్క, దారుణైః=భయంకరములైన, ఇఙ్గితైః=ముఖవికారాదులచేత, రాఘవమ్=రామున్ని, సీతాయామ్=సీత విషయమున, అప్రీతమ్=ప్రీతిలేనివాడా అన్నట్లు, తర్కయన్తి స్మ=ఊహించిరి.

తా. భార్యయందు ఔదాసీన్యమును సూచించు ఇతని భయంకరములైన ముఖవికారాదులచేత ఈతనికి భార్యయందు ప్రీతి లేదా, అను సంశయము వారికి కలిగెను.

మూ. లజ్జయా త్వవలీయన్తీ స్వేషు గాత్రేషు మైథిలీ,
విభీషణేనానుగతా భర్తారం సాభ్యవర్తత. 34

ప్ర. అ. సా=ఆ, మైథిలీ తు=సీతయైతే, లజ్జయా=సిగ్గుచేత, స్వేషు=తన సంబంధమైన, గాత్రేషు=అవయవములలో, అవలీయన్తీ=అణిగిపోవుచు, విభీషణేన=విభీషణునిచేత, అనుగతా=అనుసరించబడినదై, భర్తారమ్=భర్తను, అభ్యవర్తత=సమీపించెను.

తా. సీతయైతే సిగ్గుచేత తన అవయవాలలో అణగిపోవుచు, విభీషణుడు వెంట రాగా, భర్తను సమీపించెను. 34

మూ. విస్మయాచ్చ ప్రహర్షాచ్చ స్నేహాచ్చ పతిదేవతా,
ఉదైక్షత ముఖం భర్తుః సౌమ్యం సౌమ్యతరాననా. 35

ప్ర. అ. సౌమ్యతరాననా మిక్కిలి సౌమ్యమైన ముఖము గల, పతిదేవతా

పతియే దేవతగా గల సీత, విస్మయాచ్చ=ఆశ్చర్యమువలన, ప్రహర్షాచ్చ=సంతోషమువలన, స్నేహాచ్చ=స్నేహమువలన, భర్తుఃభర్తయొక్క, సౌమ్యమ్=సుందరమైన, ముఖమ్=ముఖమును, సముదైక్షత=చూచెను.

తా. మిక్కిలి సౌమ్యమైన ముఖము గల పతివ్రతయైన ఆ సీత సుందరమైన భర్త ముఖమును ఆశ్చర్యముతోను, ఆనందాతిశయముతోను, స్నేహముతోను, కళ్ళు పైకెత్తి చూచెను. 35

మూ. అథ సమపనుదన్మనఃక్లమం సా
సుచిరమదృష్టముదీక్ష్య వై ప్రియస్య,
వదనముదితచన్ద్రపూర్ణకాన్తం
విమలశశాఙ్కనిభాననా తదానీమ్. 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే చతుర్దశాధికశతతమః సర్గః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, విమలశశాఙ్కనిభాననా=స్వచ్ఛమైన చంద్రుని వంటి ముఖము గల, సా=ఆ సీత, తదానీమ్=అప్పుడు, ప్రియస్య=ప్రియునియొక్క, సుచిరమ్=చాలకాలము, అదృష్టమ్=చూడబడని, ఉదితచన్ద్రపూర్ణకాన్తమ్=ఉదయించిన చంద్రుడు వలె పూర్తిగా మనోహరమైన, వదనమ్=ముఖమును, ఉదీక్ష్య=చూచి, మనఃక్లమమ్=మనస్సులోని క్లేశమును, అపనుదత్=తొలగించుకొనెను.

తా. నిర్మలమైన చంద్రబింబము వంటి ముఖము గల ఆ సీత అప్పుడు చాల కాలము చూడబడని ఉదయించిన చంద్రుని వంటి పరిపూర్ణకాంతి గల భర్త ముఖము చూచి మనస్సులోని ఖేదమును విడచెను. 36

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపదునాల్గవ సర్గ సమాప్తము.

# అథ పఞ్చదశాధికశతతమః సర్గః

*[సీత చరిత్రను శంకించిన రాముడు "నీ వెక్కడికైన వెళ్లవచ్చును"అని ఆమెను ఆదేశించుట.]*

మూ. తాం తు పార్శ్వే స్థితాం ప్రహ్వాం రామః సంప్రేక్ష్య మైథిలీమ్,
హృదయాన్తర్గతం భావం వ్యాహర్తుముపచక్రమే. 1

ప్ర. అ. రామః=రాముడు, పార్శ్వే=పార్శ్వమునందు, స్థితామ్=నిలచిన, ప్రహ్వామ్=వంగి యున్న, తాం మైథిలీమ్=ఆ సీతను, సంప్రేక్ష్య=చూచి, హృదయాన్తర్గతమ్=తన హృదయములో నున్న, భావమ్=భావమును, వ్యాహర్తుమ్=చెప్పుటకు, ఉపచక్రమే=ఉపక్రమించెను.

తా. రాముడు వినయముతో వంగి తన ప్రక్క నిలచిన సీతను చూచి తన మనస్సులోని భావము చెప్పుటకు ప్రారంభించెను. 1

మూ. ఏషాసి నిర్జితా భద్రే శత్రుం జిత్వా రణాజిరే,
పౌరుషాద్యదనుష్ఠేయం మయైతదుపపాదితమ్. 2

ప్ర. అ. భద్రే=మంగళప్రదురాలా ! ఏషా=ఈ నీవు, రణాజిరే=యుద్ధరంగమునందు, శత్రుమ్=శత్రువును, జిత్వా=జయించి, నిర్జితా=జయింపబడినదానవు, అసి=అయి ఉన్నావు. పౌరుషాత్=పౌరుషమువలన, యత్=ఏది, అనుష్ఠేయమ్=చేయదగినదో, తత్=అది, మయా=నాచేత, ఉపపాదితమ్=చేయబడినది.

తా. ఓ ! మంగళప్రదురాలా ! యుద్ధరంగమునందు శత్రువును జయించి నిన్ను జయించుకొన్నాను. పురుషప్రయత్నమువలన చేయదగినదానిని చేసినాను. 2

మూ. గతోఽస్మ్యన్తమమర్షస్య ధర్షణా సంప్రమార్జితా,
అవమానశ్చ శత్రుశ్చ యుగపన్నిహతౌ మయా. 3

ప్ర. అ.అమర్షస్య=కోపముయొక్క, అన్తమ్=అంతమును, గతః అస్మి=పొందితిని. ధర్షణా=అవమానము, సంప్రమార్జితా=తుడిచివేయబడినది. మయా=నాచేత, అవమానశ్చ=అవమానము, శత్రుశ్చ=శత్రువు, యుగపత్=ఒక్కమారుగా, నిహతౌ=తొలగించబడిరి.

తా.కోపమునకు అంతమును పొందితిని. అవమానమును తుడిచివేసితిని నేను అవమానమును శత్రువునూ కూడ ఒక్కమారుగా తొలగించితిని. 3

మూ. అద్య మే పౌరుషం దృష్టమద్య మే సఫలః శ్రమః,
అద్య తీర్ణప్రతిజ్ఞోఽహం ప్రభవామ్యద్య చాత్మనః. 4

ప్ర. అ. అద్య=ఇప్పుడు, మే=నాయొక్క, పౌరుషమ్=పౌరుషము, దృష్టమ్=చూడబడినది. అద్య=నేడు, మే=నాయొక్క, శ్రమః=శ్రమ, సఫలః=సఫల మైనది. అద్య=ఇప్పుడు, అహమ్=నేను, తీర్ణప్రతిజ్ఞః=దాటబడిన ప్రతిజ్ఞ గలవాడను. అద్య=ఇప్పుడు, ఆత్మనః=నాకు, ప్రభవామి=సమర్థుడ నగుచున్నాను.

తా. ఇప్పుడు నా పౌరుషము అందరిచేతను చూడబడినది. ఇప్పుడు నా శ్రమ సఫల మైనది. ఇప్పుడు నా ప్రతిజ్ఞ తీర్చుకొంటిని. ఇప్పుడు నాపై నేను స్వాతంత్ర్యము పొందగలిగితిని. 4

మూ. యా త్వం విరహితా నీతా చలచిత్తేన రక్షసా,
దైవసంపాదితో దోషో మానుషేణ మయా జితః. 5

ప్ర. అ. యా త్వమ్=ఏ నీవు, విరహితా=నానుండి దూరమైనదానవై, చలచిత్తేన=చంచలచిత్తము గల, రక్షసా=రాక్షసునిచేత, నీతా=తీసుకొనిపోబడితివో, దైవసంపాదితః=దైవముచేత చేయబడిన, దోషః=దోషము, మానుషేణ=మనుష్యు డనైన, మయా=నాచేత, జితః=జయించబడినది.

తా. నేను నీ దగ్గరలేని సమయమున చపలచిత్తుడైన రాక్షసుడు నిన్ను అపహరించినాడు. దైవకృతమైన ఈ దోషమును మానవుడ నైన నేను మానవయత్నముచే సరిచేసితిని. 5

మూ. సంప్రాప్తమవమానం యస్తేజసా న ప్రమార్జతి,
కస్తస్య పౌరుషేణార్థో మహతాప్యల్పచేతసః. 6

ప్ర. అ. యః=ఎవడు, సంప్రాప్తమ్=వచ్చిన, అవమానమ్=అవమానమును, తేజసా=తేజస్సుచేత, న ప్రమార్జతి=తుడిచివేయడో, అల్పచేతసః=అల్పమైన చిత్తము గల, తస్య=వానియొక్క, మహతాపి=గొప్పదైనను, పౌరుషేణ=పౌరుషముచేత, కః అర్థః=ఏమి ప్రయోజనము?

తా. జరిగిన అవమానమును ఎవడు తేజస్సుచేత తుడిచివేయడో అట్టి అల్పచిత్తునకు ఎంత గొప్ప పౌరుష మున్నను ఏమి ప్రయోజనము? 6

మూ. లఙ్ఘనం చ సముద్రస్య లఙ్కాయాశ్చాపి మర్దనమ్,
సఫలం తస్య చ శ్లాఘ్యమద్య కర్మ హనూమతః. 7

ప్ర. అ. తస్య హనూమతః=ఆ హనుమంతునియొక్క, సముద్రస్య=సముద్రమునియొక్క, లఙ్ఘనమ్=దాటుట, లఙ్కాయాఃలంకయొక్క, మర్దనం చ=మర్దనము, శ్లాఘ్యమ్=శ్లాఘించదగిన, కర్మ=ఈ పని అంతా, అద్య=ఇప్పుడు, సఫలమ్=సఫలమైనది.

తా. సముద్రమును దాటుట, లంకను మర్దించుట అను హనుమంతుడు చేసిన శ్లాఘించదగిన పని ఇప్పుడు సఫల మైనది. 7

మూ. యుద్ధే విక్రమతశ్చైవ హితం మన్త్రియతస్తథా,
సుగ్రీవస్య ససైన్యస్య సఫలోఽద్య పరిశ్రమః. 8

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, విక్రమతః=పరాక్రమించినవాడు, తథా=మరియు, హితమ్=హితమును, మన్త్రియతఃఆలోచించువాడూ అయిన, ససైన్యస్య=సైన్యముతో కూడిన, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, పరిశ్రమఃపరిశ్రమ, అద్య=ఇప్పుడు, సఫలఃసఫల మైనది.

తా. యుద్ధములో పరాక్రమము చూపుచు హిత మగు ఆలోచనలు చేయు సైన్యసహితుడైన సుగ్రీవుని పరిశ్రమ ఇప్పుడు సఫలమైనది. 8

మూ. విభీషణస్య చ తథా సఫలోఽద్య పరిశ్రమః,
విగుణం భ్రాతరం త్యక్త్వా యో మాం స్వయముపస్థితః. 9

ప్ర. అ. తథా=మరియు, విభీషణస్య=విభీషణునియొక్క, పరిశ్రమశ్చ=పరిశ్రమ కూడ, అద్య=ఇప్పుడు, సఫలఃసఫలమైనది, యఃఏ విభీషణుడు, విగుణమ్=చెడ్డ గుణములు గల, భ్రాతరమ్=సోదరుణ్ణి, త్యక్త్వా=విడచి, స్వయమ్=స్వయముగా, మామ్=నన్ను, ఉపస్థితఃచేరినాడో.

తా. చెడ్డ గుణములు గల సోదరుణ్ణి విడచి స్వయముగా నన్ను చేరిన విభీషణుని పరిశ్రమ కూడ ఇప్పుడు సఫల మైనది. 9

మూ. ఇత్యేవం వదతః శ్రుత్వా సీతా రామస్య తద్వచః,
మృగీవోత్ఫుల్లనయనా బభూవాశ్రుపరిప్లుతా. 10

ప్ర. అ. సీతా=సీత, ఇత్యేవమ్=ఇట్లు, వదతఃపలుకుచున్న, రామస్య=రాముని యొక్క,తత్=ఆ, వచఃవచనమును, శ్రుత్వా=విని, మృగీవ=ఆడలేడి వలె, ఉత్ఫుల్లనయనా=వికసించిన నేత్రములు గలదై, అశ్రుపరిప్లుతా=కన్నీళ్లతో నిండినది, బభూవ=ఆయెను.

తా. సీత ఇట్లు పలుకుచున్న రాముని మాటలు విని ఆడలేడి వలె వికసించిన నేత్రములు గలదై కన్నీళ్లు రాల్చెను. 10

మూ. పశ్యతస్తాం తు రామస్య సమీపే హృదయప్రియామ్,
జనవాదభయాద్రాజ్ఞో బభూవ హృదయం ద్విధా. 11

ప్ర. అ. సమీపే=సమీపమునందు, హృదయప్రియామ్=హృదయప్రియురాలైన, తామ్=ఆమెను, పశ్యతః=చూచుచున్న, రాజ్ఞః=రాజైన, రామస్య=రామునియొక్క, హృదయమ్=హృదయము, జనవాదభయాత్=జనవాదమువలన భయమువలన, ద్విధా=రెండు విధములుగా, బభూవ=ఆయెను.

తా. తన హృదయమునకు ప్రియురాలైన, సమీపమునందే నిలచియున్న సీతను చూచుచున్న ఆ రాజైన రాముని హృదయము జనాపవాదభయముచేత రెండు విధములుగా ఉండెను. 11

మూ. సీతాముత్పలపత్రాక్షీం నీలకుఞ్చితమూర్ధజామ్,
అవదద్వై వరారోహాం మధ్యే వానరరక్షసామ్. 12

ప్ర. అ. ఉత్పలపత్రాక్షీమ్=ఉత్పలపత్రములవంటి నేత్రములు గల, నీలకుఞ్చితమూర్ధజామ్=నల్లని వక్రములైన కేశములు గల, వరారోహామ్=శ్రేష్ఠమైన కటిప్రదేశము గల, సీతామ్=సీతను గూర్చి, వానరరక్షసామ్=వానరులయొక్క, రాక్షసులయొక్క, మధ్యే=మధ్యయందు, అవదత్ వై=పలికెను.

తా. నల్లకలువరేకుల వంటి నేత్రములు, నల్లని వక్రములైన కేశములు, శ్రేష్ఠమైన కటిప్రదేశము గల సీతతో, వానరులయొక్క, రాక్షసులయొక్క మధ్యయందు రాము డిట్లు పలికెను. 12

మూ. యత్కర్తవ్యం మనుష్యేణ ధర్షణాం ప్రతిమార్జతా,
తత్కృతం రావణం హత్వా మయేదం మానకాఙ్క్షిణా. 13

ప్ర. అ. మానకాఙ్క్షిణా=గౌరవమును కోరిన, మయా=నాచేత, రావణమ్=రావణుణ్ణి, హత్వా=చంపి, ధర్షణామ్=అవమానమును, ప్రతిమార్జతా=తుడిచివేయు, మనుష్యేణ=మనుష్యునిచేత, యత్=ఏది, కర్తవ్యమ్=చేయదగినదో, తత్=ఆ, ఇదమ్=ఇది, కృతమ్=చేయబడినది.

తా. గౌరవమును కోరిన నేను రావణుని సంహరించి, అవమానమును తొలగించుకొనకోరు మానవుడు ఏమి చేయునో అది చేసితిని. 13

మూ. నిర్జితా జీవలోకస్య తపసా భావితాత్మనా,
అగస్త్యేన దురాధర్షా మునినా దక్షిణేవ దిక్. 14

ప్ర. అ. తపసా=తపస్సుచేత, భావితాత్మనా=పరిశుద్ధము చేయబడిన మనస్సు గల, అగస్త్యేన=అగస్త్యునిచేత, జీవలోకస్య=జీవసముదాయమునకు,

దురాధర్షా=సంచరింప శక్యము కాని, దక్షిణా దిక్ ఇవ=దక్షిణ దిక్కు వలె, నీవు, నిర్జితా=(శత్రువునుండి) జయించబడితివి.

తా. తపస్సుచేత పరిశుద్ధము చేసికొనబడిన మనస్సు గల అగస్త్యుడు ఇల్వలాదులు ఆక్రమించి ఉండుటచేత లోకులకు సంచరింప శక్యము కాని దక్షిణదిక్కును జయించి నట్లు నేను నిన్ను శత్రువునుండి జయించితిని. 14

మూ. విదితశ్చాస్తు భద్రం తే యోఽయం రణపరిశ్రమః,
సుతీర్ణః సుహృదాం వీర్యాన్న త్వదర్థం మయా కృతః. 15
రక్షతా తు మయా వృత్తమపవాదం చ సర్వతః,
ప్రఖ్యాతస్యాత్మవంశస్య న్యఙ్గం చ పరిమార్జతా. 16

ప్ర. అ. యః=ఏ, రణపరిశ్రమః=యుద్ధపరిశ్రమము, సుహృదామ్=స్నేహితులయొక్క, వీర్యాత్=పరాక్రమమువలన, సుతీర్ణః=బాగుగా దాటబడినదో, అయమ్=ఇది, మయా=నాచేత, త్వదర్థమ్=నీకొరకు, న కృతః=చేయబడలేదు అని, విదితః=తెలియబడినది, అస్తు=అగుగాక. తే=నీకు, భద్రమ్=మంగళము, అస్తు=అగుగాక. వృత్తమ్=చారిత్రమును, సర్వతః=అన్ని వైపులనుండి, అపవాదం చ=అపవాదమును, రక్షతా=రక్షించుచున్న, ప్రఖ్యాతస్య=ప్రసిద్ధమైన, ఆత్మవంశస్య=తన వంశముయొక్క, న్యఙ్గమ్=కళంకమును, పరిమార్జతా=తుడిచివేయుచున్న, మయా=నాచేత (చేయబడినది).

తా. ఏ యుద్ధపరిశ్రమను నేను స్నేహితుల పరాక్రమముచేత దాటగలిగితినో అట్టి ఈ యుద్ధపరిశ్రమను నేను నీ కొరకై చేయలేదను విషయమును గ్రహింపుము. నా చరిత్రను రక్షించుకొనుటకు, అన్ని వైపులనుండి లోకాపవాదము రాకుండ చేసికొనుటకూ, ప్రసిద్ధమైన నా వంశము కళంకమును తుడిచివేయుటకు నేను ఈ పరిశ్రమ చేసితిని. నీకు క్షేమ మగుగాక.15, 16

మూ. ప్రాప్తచారిత్రసందేహా మమ ప్రతిముఖే స్థితా,
దీపో నేత్రాతురస్యేవ ప్రతికూలాసి మే దృఢమ్. 17

ప్ర. అ. ప్రాప్తచారిత్రసందేహా=పొందబడిన చరిత్రసందేహము గలదానవైన, మమ=నాకు, ప్రతిముఖే=ఎదుట, స్థితా=నిలచిన, నీవు, నేత్రాతురస్య=నేత్రరోగము గలవానికి, దీపః ఇవ=దీపము వలె, మే=నాకు, దృఢమ్=అధికముగా, ప్రతికూలా అసి=ప్రతికూలురాలవుగా ఉన్నావు.

తా. చరిత్ర విషయమున సందేహింప దగిన నీవు నా ఎదుట నిలచి, కంటి జబ్బుతో బాధపడుచున్నవానికి దీపము వలె నాకు చాల భరింప శక్యము కానిదానవుగా ఉన్నావు. 17

మూ. తద్గచ్ఛ త్వానుజానేఽద్య యథేష్టం జనకాత్మజే,
ఏతా దశ దిశో భద్రే కార్యమస్తి న మే త్వయా. 18

ప్ర. అ. జనకాత్మజే=ఓ !సీతా ! తత్=ఆ కారణమువలన, అద్య=ఇప్పుడు, త్వా=నిన్ను, అనుజానే=అనుమతించుచున్నాను. యథేష్టమ్=ఇష్టానుసారముగా, ఏతాః=ఈ, దశ=పది, దిశః=దిక్కులను గూర్చి, గచ్ఛ=వెళ్లుము. భద్రే=ఓ ! మంగళప్రదురాలా, మే=నాకు, త్వయా=నీచేత, కార్యమ్=కార్యము, నాస్తి=లేదు.

తా. ఓ ! సీతా ! అందుచేత ఇప్పుడు నీకు అనుజ్ఞ ఇచ్చుచున్నాను; ఈ పది దిక్కులలో నీ కిష్టమువచ్చిన దిక్కునకు వెళ్లవచ్చును. ఓ ! మంగళప్రదురాలా ! నాకు నీతో పని లేదు. 18

మూ. కః పుమాంస్తు కులే జాతః స్త్రియం పరగృహోషితామ్,
తేజస్వీ పునరాదద్యాత్ సుహృల్లేఖ్యేన చేతసా. 19

ప్ర. అ. కులే=సత్కులమందు, జాతః=పుట్టిన, తేజస్వీ=తేజఃశాలియైన, కః పుమాన్=ఏ పురుషుడు, పరగృహోషితామ్=పరగృహమునం దున్న, స్త్రియమ్=స్త్రీని, సుహృల్లేఖ్యేన=ఆసక్తితో కూడిన, చేతసా=చిత్తముతో, పునఃమరల, ఆదత్యాత్=గ్రహించును?

తా. సత్కులమందు పుట్టిన తేజఃశాలియైన ఏ పురుషుడైన పరగృహములో ఉన్న స్త్రీని అత్యాసక్తితో కూడిన మనస్సుతో మరల తీసికొనునా? 19

మూ. రావణాఙ్కపరిక్లిష్టాం దృష్టాం దుష్టేన చక్షుషా,
కథం త్వాం పునరాదద్యాం కులం వ్యపదిశన్ మహత్. 20

ప్ర. అ. మహత్=గొప్పదైన, కులమ్=కులమును, వ్యపదిశన్=చెప్పుకొనుచు, రావణాఙ్కపరిక్లిష్టామ్=రావణుని ఒడిలో నలిగిన దానవు, దుష్టేన=దుష్టమైన, చక్షుషా=నేత్రముచేత, దృష్టామ్=చూడబడినదానవు అయిన, త్వామ్=నిన్ను, పునఃమరల, కథమ్=ఎట్లు, ఆదద్యామ్=గ్రహింతును?

తా. రావణుని ఒడిలో నలిగినదానవు, దుష్టమైన చూపులతో ఆతనిచేత చూడబడినదానవు అయిన నిన్ను, గొప్ప కులములో పుట్టినా నని చెప్పుకొనుచు నే నెట్లు మరల గ్రహించగలను ! 20

మూ. తదర్థం నిర్జితా మే త్వం యశః ప్రత్యాహృతం మయా,
నాస్తి మే త్వయ్యభిష్వఙ్గో యథేష్టం గమ్యతామితః. 21

ప్ర. అ. త్వమ్=నీవు, తదర్థమ్=ఆ కులము నిమిత్తము, మే=నాకు, (నాచేత),

నిర్జితా=జయింపబడితివి. మయా=నాచేత, యశః=కీర్తి, ప్రత్యాహృతమ్=తిరిగి తీసికొనిరాబడినది. మే=నాకు, త్వయి=నీయందు, అభిష్వఙ్గః=ఆసక్తి, నాస్తి=లేదు. ఇతః=ఇక్కడనుండి, యథేష్టమ్=ఇష్టానుసారముగా, గమ్యతామ్=వెళ్లెదవుగాక.

తా. నేను నా కులము గౌరవము కాపాడుటకే నిన్ను జయించితివి. కీర్తిని మరల సంపాదించితిని. నీయందు నాకు ఆసక్తి లేదు. అందుచేత ఇక్కడినుండి నీ కిష్టము వచ్చిన చోటికి వెళ్లవచ్చును. 21

మూ. తదద్య వ్యాహృతం భద్రే మయైతత్ కృతబుద్ధినా,
లక్ష్మణే వాథ భరతే కురు బుద్ధిం యథాసుఖమ్. 22

ప్ర. అ. భద్రే=ఓ !మంగళప్రదురాలా ! తత్=ఆ కారణమువలన, అద్య=ఇప్పుడు, కృతబుద్ధినా=చేయబడిన బుద్ధి గల, మయా=నాచేత, ఏతత్=ఇది, వ్యాహృతమ్=పలకబడినది. యథాసుఖమ్=నీకు సుఖము కలుగు విధముగా, లక్ష్మణే వా=లక్ష్మణునియందు గాని, అథ=లేక, భరతే=భరతుని యందు గావి, బుద్ధిమ్=బుద్ధిని, కురు=చేయుము.

తా. ఓ ! మంగళప్రదురాలా ! అందుచేత నేను నిర్ణయము చేసికొనియే ఈ మాటలు చెప్పచున్నాను. నీ ఇష్టము ప్రకారము లక్ష్మణుని సంరక్షణములో కాని, భరతుని సంరక్షణములో కాని ఉండుటకు నిశ్చయించుకొనుము. 22

మూ. శత్రుఘ్నే వాథ సుగ్రీవే రాక్షసే వా విభీషణే,
నివేశయ మనః సీతే యథా వా సుఖమాత్మనః. 23

ప్ర. అ. సీతే=సీతా! శత్రుఘ్నే వా=శత్రుఘ్నునియందు గావి, అథ=లేక, సుగ్రీవే=సుగ్రీవునియందు గాని, రాక్షసే=రాక్షసుడైన, విభీషణే వా=విభీషణుని యందు గాని, ఆత్మనః=నీకు, యథా=ఎట్లు, సుఖమ్=సుఖముండునో అట్లు గాని, మనః=మనస్సును, నివేశయ=ఉంచుము.

తా. సీతా ! శత్రుఘ్నుని సంరక్షణములో గాని, సుగ్రీవుని సంరక్షణములో గాని, రాక్షసుడైన విభీషణుని సంరక్షణములో గాని ఉండుటకు నిశ్చయించుకొనుము. లేదా నీ కిష్టము వచ్చినట్లు చేయుము. 23

మూ. న హి త్వాం రావణో దృష్ట్వా దివ్యరూపాం మనోరమామ్,
మర్షయేత చిరం సీతే స్వగృహే పర్యవస్థితామ్. 24

ప్ర. అ. సీతే=సీతా ! దివ్యరూపామ్=దివ్యమైనరూపముగల, మనోరమామ్=మనోహరురాలవైన, స్వగృహే=తన గృహములో, చిరమ్=చిరకాలము, పర్యవస్థితామ్=ఉన్న, త్వామ్=నిన్ను, దృష్ట్వా=చూచి, రావణః=రావణుడు, న

మర్షయేత హి=సహింపజాలడు కదా !

తా. సీతా ! దివ్యమైన సౌందర్యము గల, మనోహరురాలవైన, తన ఇంటిలో చాల కాలము ఉన్న నిన్ను చూచి రావణుడు ఊరకుండజాలడు కదా? 24

మూ. తతః ప్రియార్హశ్రవణా తదప్రియం
ప్రియాదుపశ్రుత్య చిరస్య మైథిలీ,
ముమోచ బాష్పం సుభృశం ప్రవేపితా
గజేన్ద్రిహస్తాభిహతేవ వల్లరీ. 25

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే పఞ్చదశాధికశతతమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ప్రియార్హశ్రవణా=ప్రియమైన మాటలు వినుటకు తగిన, మైథిలీ=సీత, ప్రియాత్=ప్రియునినుండి, అప్రియమ్=అప్రియమైన, తత్=దానిని, ఉపశ్రుత్య=విని, గజేన్ద్రిహస్తాభిహతా=ఏనుగు తొండముచేత కొట్టబడిన, వల్లరీవ=లత వలె, చిరస్య=చాలసేపు, సుభృశమ్=మిక్కిలి, ప్రవేపితా=వణకిపోయినదై, బాష్పమ్=కన్నీటిని, ముమోచ=విడచెను.

తా. అప్పుడు ప్రియమైన మాటలు వినుటకు తగిన ఆ సీత ప్రియునినుండి అప్రియమైన ఆ మాట విని, ఏనుగు తొండముచేత కదల్చబడిన లత వలె చాలసేపు మిక్కిలి వణకిపోయి కన్నీరు విడచెను. 25

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపదిహేనవ సర్గ సమాప్తము.

# అథ షోడశాధికశతతమః సర్గః

[సీత అధిక్షేపపూర్వకముగా రామునకు సమాధానము చెప్పి తన పాతివ్రత్యమును పరీక్షించుటకు అగ్నిలో ప్రవేశించుట.]

మూ. ఏవముక్తా తు వైదేహీ పరుషం రోమహర్షణమ్,
రాఘవేణ సరోషేణ శ్రుత్వా ప్రవ్యథితాభవత్. 1

ప్ర. అ. సరోషేణ=రోషముతో కూడిన, రాఘవేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, పరుషమ్=పరుషముగాను, రోమహర్షణమ్=భయము కలుగునట్లుగాను, ఉక్తా=పలకబడిన, వైదేహీ=సీత, శ్రుత్వా=విని, ప్రవ్యథితా=చాల వ్యథ చెందినది, అభవత్=ఆయెను.

తా. రాముడు కోపముతో ఈ విధముగా పరుషముగాను, భయము కలుగునట్లుగాను పలుకగా ఆ మాటలు విని సీత చాల వ్యథ చెందెను. 1

మూ. సా తదాశ్రుతపూర్వం హి జనే మహతి మైథిలీ,
శ్రుత్వా భర్తుర్వచో ఘోరం లజ్జయావనతా భవత్. 2

ప్ర. అ. తదా=అప్పుడు, సా మైథిలీ=ఆ సీత, మహతి=గొప్ప, జనే=జనసమూహమునందు, అశ్రుతపూర్వమ్= పూర్వ మెన్నడూ వినబడని, ఘోరమ్=భయంకరమైన, భర్తుః=భర్తయొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, లజ్జయా=సిగ్గుచేత, అవనతా=వంగినది, అభవత్=ఆయెను.

తా. ఆ సీత ఆ గొప్ప జనసముదాయములో భర్త పలికిన, పూర్వ మెన్నడూ ఎరుగని భయంకరమైన మాటలు విని సిగ్గుతో క్రుంగిపోయెను. 2

మూ. ప్రవిశన్తీవ గాత్రాణి స్వాని సా జనకాత్మజా,
వాక్శరైస్తైః సశల్యేవ భృశమశ్రూణ్యవర్తయత్. 3

ప్ర. అ. సా జనకాత్మజా=ఆ సీత, స్వాని=తన సంబంధమైన, గాత్రాణి=అవయవములను, ప్రవిశన్తీవ=ప్రవేశించుచున్నదివలె, తైః=ఆ, వాక్శరైః=మాటలనే బాణములచేత, సశల్యేవ=ములుకులతో కూడినది వలె, భృశమ్=మిక్కిలి, అశ్రూణి=కన్నీళ్లను, అవర్తయత్=విడచెను.

తా. తన అవయవములలోనికి క్రుంగిపోవుచున్నదా అన్నట్లున్న ఆ సీత

ఆ మాట లనే బాణముల  ములుకులు శరీరములో ఉన్నవా అన్నట్లు మిక్కిలి కన్నీళ్లు విడచెను. 3

మూ. తతో బాష్పపరిక్లిన్నం ప్రమార్జన్తీ స్వమాననమ్,
శనైర్గద్గదయా వాచా భర్తారమిదమబ్రవీత్. 4

ప్ర. అ. తతః=అటుపిమ్మట, బాష్పపరిక్లిన్నమ్=కన్నీటిచేత తడిసిన, స్వమ్=తన సంబంధమైన, ఆననమ్=ముఖమును, ప్రమార్జన్తీ=తుడుచుకొనుచు, న్నదై, భర్తారమ్=భర్తను గూర్చి, గద్గదయా=గద్గదమైన, వాచా=వాక్కుతో, శనైః=మెల్లగా, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట ఆమె కన్నీటితో తడిసిన ముఖమును తుడుచుకొనుచు గద్గదమైన వాక్కుతో మెల్లగా భర్తతో  ఇట్లు పలికెను. 4

మూ. కిం మామసదృశం వాక్యమీదృశం శ్రోత్రదారుణమ్,
రూక్షం శ్రావయసే వీర ప్రాకృతః ప్రాకృతామివ. 5

ప్ర. అ. వీర=వీరుడా ! మామ్=నన్ను గూర్చి, ప్రాకృతః=సామాన్యపురుషుడు, ప్రాకృతామివ=సామాన్య స్త్రీని గూర్చి వలె, మామ్=నన్ను గూర్చి, అసదృశమ్=తగని, ఈదృశమ్=ఇట్టి, శ్రోత్రదారుణమ్=చెవులకు చాల బాధాకరమైన, రూక్షమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, కిమ్=ఎందువలన, శ్రావయసే=వినిపించుచున్నావు?

తా. వీరుడా ! ఒక సామాన్యపురుషుడు సామాన్యస్త్రీతో పలుకుచున్నట్లు నాతో ఇట్టి తగని, చెవులకు దారుణమైన, పరుషమైన మాట పలుకుచున్నావేమి?

మూ. న తథాస్మి మహాబాహో యథా మామవగచ్ఛసి,
ప్రత్యయం గచ్ఛ మే స్వేన చారిత్రేణైవ తే శపే. 6

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! మామ్=నన్ను, యథా=ఎట్లు, అవగచ్ఛసి=తెలుసుకొనుచున్నావో, తథా=అట్లు, న అస్మి=కాను. మే=నా విషయమునందు, ప్రత్యయమ్=నమ్మకమును, గచ్ఛ=పొందుము. స్వేన=నా సంబంధమైన, చారిత్రేణ=సచ్చరిత్రచేత, తే=నీకు, శపే=ఒట్టుపెట్టుచున్నాను.

తా. ఓ ! మహాబాహూ ! నేను నీవు అనుకున్నట్లు ప్రవర్తించినదానను కాను. నన్ను విశ్వసింపుము. నా సచ్చరిత్రపై ఒట్టు పెట్టి చెప్పుచున్నాను. 6

మూ. పృథక్స్త్రీణాం ప్రచారేణ జాతిం త్వం పరిశఙ్కసే,
పరిత్యజైనాం శఙ్కాం తు యది తేఽహం పరీక్షితా. 7

ప్ర. అ. పృథక్‌స్త్రీణామ్=సామాన్యస్త్రీలయొక్క, ప్రచారేణ=ప్రవృత్తిచేత, త్వమ్=నీవు, జాతిమ్=స్త్రీజాతినే, పరిశఙ్కసే=శంకించుచున్నావు. అహమ్=నేను, తే=నీకు, పరీక్షితా యది=పరీక్షింపబడిన ట్లయితే, ఏనామ్=ఈ, శఙ్కామ్=శంకను, పరిత్యజ=విడువుము.

తా. ప్రాకృతస్త్రీల ప్రవృత్తిని పట్టి నీవు స్త్రీజాతినే శంకించుచున్నావు. నీవు ఇంతకు ముందు నన్ను పరీక్షించియే ఉన్నచో, (అనగా నా స్వభావ మెట్టిదో నీకు తెలిసిన విషయమే గాన) ఈ శంకను విడువుము. 7

మూ. యదహం గాత్రసంస్పర్శం గతాస్మి వివశా ప్రభో,
కామకారో న మే తత్ర దైవం తత్రాపరాధ్యతి. 8

ప్ర. అ. ప్రభో=ఓ ! ప్రభూ ! వివశా=వివశురాలనైన, అహమ్=నేను, గాత్రసంస్పర్శమ్=శరీరస్పర్శను, గతా=పొందినదానను, అస్మి=అయితిని, ఇతి యత్=అనునది ఏది గలదో, తత్ర=అక్కడ, మే=నాకు, కామకారః=ఇచ్ఛాపూర్వకముగా చేయుట, న=లేదు. తత్ర=ఆ విషయమునందు, దైవమ్=దైవమే, అపరాధ్యతి=అపరాధము చేయుచున్నది.

తా. ప్రభూ ! నేను నా వశములో లేని స్థితిలో రావణుని శరీరము స్పర్శ కలిగిన దనగా ఆ విషయమునందు దైవముయొక్క అపరాధమే కాని అది నేను మనఃపూర్వకముగా చేసినది కాదు. 8

మూ. మదధీనం తు యత్తన్మే హృదయం త్వయి వర్తతే,
పరాధీనేషు గాత్రేషు కిం కరిష్యామ్యనీశ్వరీ. 9

ప్ర. అ. యత్=ఏది, మదధీనమ్=నా ఆధీనమైనదో, తత్=ఆ, మే=నా యొక్క, హృదయం తు=హృదయమైతే, త్వయి=నీయందు, వర్తతే=ఉన్నది. పరాధీనేషు=పరాధీనములైన, గాత్రేషు=అవయవముల విషయమునందు, అనీశ్వరీ=అసమర్థురాలనైన నేను, కిమ్=ఏమి, కరిష్యామి=చేయుదును?

తా. కాని నా చెప్పుచేతులలో నున్న హృదయము మాత్రము నీయందే నిలచి ఉన్నది. పరాధీనమైన శరీరము విషయమున, అసమర్థురాలనైన నేను ఏమి చేయగలను? 9

మూ. సహసంవృద్ధభావేన సంసర్గేణ చ మానద,
యది తేఽహం న విజ్ఞాతా హతా తేనాస్మి శాశ్వతమ్. 10

ప్ర. అ. మానద=మానమును ఇచ్చువాడా ! సహసంవృద్ధభావేన=కూడా పెరుగుటచేతను, సంసర్గేణ చ=సంబంధముచేతను కూడ, అహమ్=నేను, తే=నీకు,

న విజ్ఞాతా యది=తెలియబడక పోయినచో, తేన=దానిచేత, శాశ్వతమ్=శాశ్వతముగా, హతా అస్మి=కొట్టబడితిని.

తా. మానమును కాపాడువాడా ! ఇంతకాలము కలిసి పెరిగి, కలిసి ఉండీ కూడ నీవు నే నెట్టిదాననో తెలిసికొనకపోయినచో నేను పూర్తిగా నశించినట్లే. 10

మూ. ప్రేషితస్తే మహావీరో హనుమానవలోకకః,
లఙ్కాస్థాహం త్వయా రాజన్ కిం తదా న విసర్జితా. 11

ప్ర. అ. రాజన్=రాజా ! మహావీరః=మహావీరుడైన, హనుమాన్=హనుమంతుడు, అవలోకకః=వెదకేవాడుగా, తే=నీకు (నీచేత), ప్రేషితః=పంపబడినాడు. లఙ్కాస్థా=లంకలో ఉన్న, అహమ్=నేను, త్వయా=నీచేత, తదా=అప్పుడే, కిమ్=ఎందువలన, న విసర్జితా=విడవబడలేదు?

తా. రాజా ! నన్ను వెదకుటకు మహావీరుడైన హనుమంతుణ్ణి పంపినావు. లంకలో ఉన్నట్లు తెలిసిన నన్ను అప్పుడే ఎందుకు త్యజించలేదు.11

మూ. ప్రత్యక్షం వానరస్యాస్య తద్వాక్యసమనన్తరమ్,
త్వయా సంత్యక్తయా వీర త్యక్తం స్యాజ్జీవితం మయా. 12

ప్ర. అ. వీర=వీరుడా ! అస్య=ఈ, వానరస్య=వానరునియొక్క, ప్రత్యక్షమ్=ప్రత్యక్షముగా, తద్వాక్యసమనన్తరమ్=ఆ వాక్యము తరువాత, త్వయా=నీచేత, సంత్యక్తయా=విడవబడిన, మయా=నాచేత, జీవితమ్=జీవితము, త్యక్తమ్=విడవబడినది, స్యాత్=అయి ఉండెడిది.

తా. వీరుడా ! ఈ హనుమంతుడు ప్రత్యక్షముగా చూచి చెప్పిన పిమ్మట నీవు నన్ను త్యజించి ఉన్నచో నేను నా ప్రాణములు విడచి ఉండేదానను. 12

మూ. న వృథా తే శ్రమోఽయం స్యాత్సంశయే న్యస్య జీవితమ్,
సుహృజ్జనపరిక్లేశో న చాయం విఫులస్తవ. 13

ప్ర. అ. జీవితమ్=జీవితమును, సంశయే=సంశయమునందు, న్యస్య=ఉంచి, తే=నీకు, వృథా=వ్యర్థముగా, అయం శ్రమః=ఈ శ్రమ, న స్యాత్=ఉండెడిది కాదు. అయమ్=ఈ, విఫలః=వ్యర్థమైన, తవ=నీయొక్క, సుహృజ్జనపరిక్లేశః=స్నేహితుల క్లేశము, న చ=ఉండెడిది కాదు.

తా. నీవు ఆ విధముగా చేసి ఉన్నచో జీవితమును సంశయములో పెట్టుకొని వ్యర్థముగా నీవు ఇంత శ్రమ పడవలసి ఉండెడిది కాదు. నీ

మిత్రులకు కూడ ఇంత నిష్ఫలమైన క్లేశము కలిగి యుండెడిది కాదు. 13

మూ. త్వయా తు నృపశార్దూల దోషమేవానువర్తతా,
లఘునేవ మనుష్యేణ స్త్రీత్వమేవ పురస్కృతమ్. 14

ప్ర. అ. నృపశార్దూల=రాజశ్రేష్ఠుడా ! రోషమేవ=కోపమునే, అనువర్తతా=అనుసరించుచున్న, త్వయా తు=నీచేతనైతే, లఘునా=తేలిక స్వభావము గల, మనుష్యేణ ఇవ=మనుష్యునిచేత వలె, స్త్రీత్వమేవ=స్త్రీత్వమే, పురస్కృతమ్=ప్రధానముగా చూడబడినది.

తా. ఓ ! రాజశ్రేష్ఠుడా ! నీవైతే కేవలము కోపావేశముతో చిన్న బుద్ధిగల మానవుడు వలె స్త్రీ అనుదానికే ప్రాధాన్య మిచ్చినావు. 14

మూ. అపదేశేన జనకాదుత్పత్తిర్వసుధాతలాత్,
మమ వృత్తం చ వృత్తజ్ఞ బహు తే న పురస్కృతమ్. 15

ప్ర. అ. వృత్తజ్ఞ=సచ్చరిత్రము ఎరిగినవాడా ! అపదేశేవ=లోకప్రసిద్ధి చేత, జనకాత్=జనకునినుండి, వసుధాతలాత్=భూమినుండి, ఉత్పత్తిః=నా ఉత్పత్తి. మమ=నాయొక్క, బహు=అధికమైన, వృత్తం చ=సచ్చరిత్రము, తే=నీకు (నీచేత), న పురస్కృతమ్=గౌరవింపబడలేదు. (వాటిని గూర్చి ఆలోచించలేదు).

తా. సదాచారము నెరిగినవాడా ! లోకప్రసిద్ధిని పట్టి నేను జనకునికి పుట్టినాను, కాని వాస్తమున నా పుట్టుక భూమినుండి జరిగినది. అట్టి నా పుట్టుకకు, నా మంచి నడవడికకు నీవు ఏమాత్రము గౌరవ మివ్వలేదు. 15

మూ. న ప్రమాణీకృతః పాణిర్బాల్యే మమ నిపీడితః,
మమ భక్తిశ్చ శీలం చ సర్వం తే పృష్ఠతః కృతమ్. 16

ప్ర. అ. బాల్యే=బాల్యమునందు, నిపీడితః=గ్రహింపబడిన, మమ పాణిః=నా హస్తము, న ప్రమాణీకృతః=ప్రమాణముగా చేయబడలేదు. మమ=నాయొక్క, భక్తిశ్చ=భక్తి, శీలం చ=శీలము, సర్వమ్=అంతా కూడ, తే=నీకు (నీచేత), పృష్ఠతః కృతమ్=వెనుకకు ఉంచబడినది.

తా. నీవు బాల్యమునందు నా హస్తమును గ్రహించి వివాహ మాడిన విషయమును ప్రమాణముగా గ్రహించలేదు. నా భక్తి, శీలము, అంతా కూడ వెనుకకు నెట్టివేసినావు. 16

మూ. ఇతి బ్రువన్తీ రుదతీ బాష్పగద్గదభాషిణీ,
ఉవాచ లక్ష్మణం సీతా దీనం ధ్యానపరాయణమ్. 17

ప్ర. అ. ఇతి=ఇట్లు, బ్రువన్త్యా=పలుకుచున్న, రుదత్యా=ఏడ్చుచున్న, బాష్పగద్గదభాషిణ్యా=కన్నీటిచేత గద్గదముగా మాటలాడుచున్న, సీతా=సీత, దీనమ్=దీనుడై, ధ్యానపరాయణమ్=ధ్యానమునకు అధీనుడైన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. ఈ విధముగా పలుకుచు, ఏడ్చుచు, కన్నీటిచేత గద్గదముగా మాటలాడుచున్న సీత, దీనుడై ఆలోచనలో మునిగి ఉన్న లక్ష్మణునితో ఇట్లు పలికెను. 17

మూ. చితాం మే కురు సౌమిత్రే వ్యసనస్యాస్య భేషజమ్,
మిథ్యాపవాదోపహతా నాహం జీవితుముత్సహే. 18

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా ! మే=నాకొరకు, అస్య వ్యసనస్య=ఈ ఆపదకు, భేషజమ్=మందైన, చితామ్= చితను, కురు=చేయుము. మిథ్యాపవాదోపహతా=అసత్యమైన ప్రవాదముచేత పీడితురాలనైన, అహమ్=నేను, జీవితుమ్=జీవించుటకు, న ఉత్సహే=ఇచ్ఛయించను.

తా. లక్ష్మణా ! ఈ కష్టాలకు ఔషధమైన చితను నాకొరకు తయారు చేయుము. అసత్యమైన అపవాదుచేత దూషితురాలనైన నేను ఇంక జీవించుటకు ఇచ్ఛయించను. 18

మూ. అప్రీతేన గుణైర్భర్త్రా త్యక్తా యా జనసంసది,
యా క్షమా మే గతిర్గన్తుం ప్రవేక్ష్యే హవ్యవాహనమ్. 19

ప్ర. అ. గుణైః=గుణములచేత, అప్రీతేన=సంతోషించని, భర్త్రా=భర్తచేత, జనసంసది=జనసమూహమునందు, త్యక్తాయాః=విడవబడిన, మే=నాకు, యా=ఏ, గతిః=గతి, గన్తుమ్=పొందుటకు, క్షమా=తగినదో, అట్టి, హవ్యవాహనమ్=అగ్నిని, ప్రవేక్ష్యామి=ప్రవేశించెదను.

తా. నా గుణములకు సంతోషించని భర్తచే జనుల సమక్షమున విడవబడిన నాకు ఏ గతి పొందుట యుక్తమో ఆ గతిని పొందుటకై అగ్నిలో ప్రవేశించెదను. 19

మూ. ఏవముక్తస్తు వైదేహ్యా లక్ష్మణః పరవీరహా,
అమర్షవశమాపన్నో రాఘవం సముదైక్షత. 20

ప్ర. అ. వైదేహ్యా=సీతచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలుకబడిన, పరవీరహా=శత్రువీరసంహారకుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, అమర్షవశమ్=కోపమునకు వశమును, ఆపన్నః=పొందినవాడై, రాఘవమ్=రామున్ని, సముదైక్షత=చూచెను.

తా. శత్రువీరులను సంహరించు లక్ష్మణుడు సీత మాటలు విని, రాముని వైపు కోపావేశముతో చూచెను. 20

మూ. స విజ్ఞాయ మనశ్చిన్తం రామస్యాకారసూచితమ్,
చితాం చకార సౌమిత్రిర్మతే రామస్య వీర్యవాన్. 21

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సః సౌమిత్రిః=ఆ లక్ష్మణుడు, రామస్య=రామునియొక్క, ఆకారసూచితమ్=ఆకారముచేత సూచింపబడిన, మనశ్చిన్తమ్=మనోభిలాషను, విజ్ఞాయ=తెలిసికొని, రామస్య= రామునియొక్క, మతే=మతమునందు, చితామ్=చితను, చకార=చేసెను.

తా. పరాక్రమవంతుడైన ఆ లక్ష్మణుడు రాముని ఆకారముచేత సూచింపబడిన ఆతని అభిలాషను తెలిసికొని, ఆతని అభిమతము ప్రకారము చితను నిర్మించెను. 21

మూ. న హి రామం తదా కశ్చిత్కాలాన్తకయమోపమమ్,
అనునేతుమథో వక్తుం ద్రష్టుం వా ప్యశకత్సుహృత్. 22

ప్ర. అ. తదా=అప్పుడు, కాలాన్తకయమోపమమ్=ప్రళయకాలమునందు సంహారముచేయుచున్న యమునితో సమానుడైన, రామమ్=రాముణ్ణి, కశ్చిత్ సుహృత్=ఏ స్నేహితుడూ కూడా, అనునేతుమ్=బ్రతిమాలుటకు, అథో=లేదా, వక్తుమ్=మాటలాడుటకు, ద్రష్టుం వా పి=లేదా చూచుటకు, న అశకత్ హి=సమర్థుడు కాలేదు కదా.

తా. ఆ సమయమునందు ప్రళయకాలమునందు సంహారముచేయు యముడు వలె ఉన్న రాముణ్ణి బ్రతిమాలుటకు గాని, పలకరించుటకు గాని, చూచుటకు గాని ఏ మిత్రునకూ కూడ ధైర్యము లేక పోయెను. 22

మూ. అధోముఖం స్థితం రామం తతః కృత్వా ప్రదక్షిణమ్,
ఉపావర్తత వైదేహీ దీప్యమానం హుతాశనమ్. 23

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వైదేహీ=సీత,అధోముఖమ్=క్రిందికి ముఖము గలవాడుగా, స్థితమ్=ఉన్న, రామమ్=రాముణ్ణి, ప్రదక్షిణం కృత్వా=ప్రదక్షిణము చేసి, దీప్యమానమ్=ప్రజ్వలించుచున్న, హుతాశనమ్=అగ్నిని గూర్చి, ఉపావర్తత=తిరిగి వచ్చెను.

తా. పిమ్మట సీత తల వంచుకొని నిలచి యున్న రామునకు ప్రదక్షిణము చేసి ప్రజ్వలించుచున్న అగ్ని దగ్గరకు వెళ్లెను. 23

మూ. ప్రణమ్య దైవతేభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ,
బద్ధాఞ్జలిపుటా చేదమువాచాగ్నిసమీపతః. 24

ప్ర. అ. మైథిలీ=సీత, దైవతేభ్యశ్చ=దేవతలకు, బ్రాహ్మణేభ్యశ్చ=బ్రాహ్మణులకును, ప్రణమ్య=నమస్కరించి, అగ్నిసమీపతః=అగ్నియొక్క సమీపమునందు, బద్ధాఞ్జలిపుటా=కట్టబడిన దోసిలి కలదై, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ చ=పలికెను కూడ.

తా. సీత దేవతలకు బ్రాహ్మణులకు నమస్కరించి అగ్ని దగ్గర అంజలి ఘటించి ఇట్లు పలికెను. 24

మూ. యథా మే హృదయం నిత్యం నాపసర్పతి రాఘవాత్,
తథా లోకస్య సాక్షీ మాం సర్వతః పాతు పావకః. 25

ప్ర. అ. మే=నాయొక్క, హృదయమ్=హృదయము, రాఘవాత్=రాముని నుండి, నాపసర్పతి యథా=తొలగనిచో, తథా=అట్లు అయినచో, లోకస్య=లోకమునకు యొక్క, సాక్షీ=సాక్షియైన, పావకః=అగ్ని, మామ్=నన్ను, సర్వతః=అన్నివైపులనుండి, పాతు=రక్షించుగాక.

తా. నా హృదయము ఎన్నడూ రామునినుండి దూరము కానిచో (రామునియందే స్థిరముగా ఉన్నచో) లోకమునకు సాక్షియైన అగ్ని నన్ను అన్ని విధాల రక్షించుగాక. 25

మూ. యథా మాం శుద్ధచరితాం దుష్టాం జానాతి రాఘవః,
తథా లోకస్య సాక్షీ మాం సర్వతః పాతు పావకః. 26

ప్ర. అ. శుద్ధచరితామ్=శుద్ధమైన చరితము గల, మామ్=నన్ను, రాఘవః=రాముడు, దుష్టామ్=దుష్టురాలినిగా, జానాతి=తెలిసికొనుచు, యథా=అనుకొనుచున్నట్లయితే, తథా=అట్లు అయినచో, లోకస్య=లోకమునకు, సాక్షీ=సాక్షియైన, పావకః=అగ్ని, సర్వతః=అన్నివైపుల నుండి, మామ్=నన్ను, పాతు=రక్షించుగాక.

తా. రాముడు శుద్ధమైన చరితముగల నన్ను దుష్టురాలినిగా భావించుచున్నట్లయితే (నేను రాముడనుకొనుచున్నట్లు చరితము కలదానిని కానిచో) లోకమునకు సాక్షియైన అగ్ని నన్ను రక్షించుగాక. 26

మూ. కర్మణా మనసా వాచా యథా నాతిచరామ్యహమ్,
రాఘవం సర్వధర్మజ్ఞం తథా మాం పాతు పావకః. 27

ప్ర. అ. అహమ్=నేను, కర్మణా=కర్మచేతను, మనసా=మనస్సుచేతను, వాచా=వాక్కుచేతను, సర్వధర్మజ్ఞమ్=సకలధర్మములను ఎరిగిన, రాఘవమ్=రా

ముణ్ణి, యథా నాతిచరామి=అతిక్రమించకుండ ఉన్నచో, తథా=అట్లయినచో, మామ్=నన్ను, పావకః=అగ్ని, పాతు=రక్షించుగాక.

తా. నేను మనస్సుచేత గాని, వాక్కుచేత గాని, కర్మచేత గాని, ధర్మము లన్నీ తెలిసిన రాముణ్ణి అతిక్రమించకున్నచో అగ్ని నన్ను రక్షించుగాక. 27

మూ. ఆదిత్యో భగవాన్ వాయుర్దిశశ్చన్ద్రస్తథైవ చ,
అహశ్చాపి తథా సన్ధ్యే రాత్రిశ్చ పృథివీ తథా, 28
యథాన్యేఽపి విజానన్తి తథా చారిత్రసంయుతామ్.

ప్ర. అ. భగవాన్=పూజ్యుడైన, ఆదిత్యః=సూర్యుడు, వాయుః=వాయువు, దిశః=దిక్కులు, తథైవ చ=మరియు, చన్ద్రః=చంద్రుడు, అహశ్చాపి=పగలు, తథా=మరియు, సంధ్యే=సంధ్యలు, రాత్రిశ్చ=రాత్రి, తథా=మరియు, పృథివీ=భూమి, అన్యేఽపి=ఇతరులు, చారిత్రసంయుతామ్=సచ్చరిత్రతో కూడినదానినిగా, విజానన్తి యథా=తెలిసికొన్నచో, తథా=అట్లయినచో, (అగ్ని నన్ను రక్షించుగాక).

తా. పూజ్యుడైన సూర్యుడు, వాయువు, దిక్కులు, చంద్రుడు, పగలు, సంధ్యలు, రాత్రి, భూమి, ఇతరదేవతలు నేను సచ్చరిత్రకలదాని నని ఎరిగి ఉన్నచో అగ్ని నన్ను రక్షించుగాక. 28

మూ. ఏవముక్త్వా తు వైదేహీ పరిక్రమ్య హుతాశనమ్,
వివేశ జ్వలనం దీప్తం నిఃశఙ్కేనాన్తరాత్మనా. 29

ప్ర. అ. వైదేహీ=సీత, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, హుతాశనమ్=అగ్నిని, పరిక్రమ్య=ప్రదక్షిణముచేసి, నిఃశఙ్కేన=శంక లేని, అన్తరాత్మనా=మనస్సుతో, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, జ్వలనమ్=అగ్నిని, వివేశ=ప్రవేశించెను.

తా. సీత ఇట్లు పలికి, అగ్నికి ప్రదక్షిణము చేసి, ఏ మాత్రమూ శంక లేని మనస్సుతో, ప్రజ్వలించుచున్న అగ్నిలో ప్రవేశించెను. 29

మూ. జనశ్చ సుమహాంస్తత్ర బాలవృద్ధసమాకులః, 30
దదర్శ మైథిలీం దీప్తాం ప్రవిశన్తీం హుతాశనమ్.

ప్ర. అ. తత్ర=అక్కడ, బాలవృద్ధసమాకులః=బాలులతోను వృద్ధులతోను వ్యాకులమైన, సుమహాన్=చాల గొప్పదైన, జనశ్చ=జనము కూడ, హుతాశనమ్=అగ్నిని, ప్రవిశన్తీమ్=ప్రవేశించుచున్న, దీప్తామ్=ప్రకాశించుచున్న, మైథిలీమ్=సీతను, దదర్శ=చూచెను.

తా. అక్కడ నున్న బాలులతోను, వృద్ధులతోను వ్యాకులమైన చాల పెద్దదైన జనసముదాయము ప్రకాశించుచున్న సీత అగ్నిలో ప్రవేశించుచుండగా

చూచెను. 30

మూ. సా తప్తనవహేమాభా తప్తకాఞ్చనభూషణా, 31
పపాత జ్వలనం దీప్తం సర్వలోకస్య సంనిధౌ.

ప్ర. అ. తప్తనవహేమాభా=శుద్ధమైన బంగారమువంటి కాంతి గల, తప్తకాఞ్చనభూషణా=శుద్ధమైన బంగారు అలంకారములు గల, సా=ఆ సీత, సర్వలోకస్య=సకలలోకముయొక్క, సంనిధౌ=సంనిధియందు, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, జ్వలనమ్=అగ్నిని గూర్చి, పపాత=పడెను.

తా. శుద్ధమైన బంగారము వంటి కాంతి గల, శుద్ధమైన బంగారు ఆభరణములు ధరించిన ఆ సీత అందరి జనుల సమక్షమున ప్రజ్వలించుచున్న అగ్నిలోనికి దుమికెను. 31

మూ. దదృశుస్తాం విశాలాక్షీం పతన్తీం హవ్యవాహనమ్, 32
సీతాం సర్వాణి రూపాణి రుక్మవేదినిభాం తదా.

ప్ర. అ. విశాలాక్షీమ్=విశాలములైన నేత్రములు గల, హవ్యవాహనమ్=అగ్నిని గూర్చి, పతన్తీమ్=దుముకుచున్న, రుక్మవేదినిభామ్=బంగారు వేదికతో సమానురాలైన, తాం సీతామ్=ఆ సీతను, సర్వాణి=సమస్తమైన, రూపాణి=భూతములు, దదృశుః=చూచినవి.

తా. బంగారు వేదికతో సమానురాలైన విశాలములైన నేత్రములు గల ఆ సీత అగ్నిలోనికి దుముకుచుండగా అప్పుడు సమస్తభూతములు చూచినవి. 32

మూ. దదృశుస్తాం మహాభాగాం ప్రవిశన్తీం హుతాశనమ్, 33
సీతాం కృత్స్నాస్త్రయో లోకాః పుణ్యామాజ్యాహుతీమివ.

ప్ర. అ. హుతాశనమ్=అగ్నిని, ప్రవిశన్తీమ్=ప్రవేశించుచున్న, మహాభాగామ్=మహాభాగ్యవంతురాలైన, తాం సీతామ్=ఆ సీతను, కృత్స్నాః=సమస్తమైన, త్రయః=మూడు, లోకాః=లోకములు, పుణ్యామ్=పవిత్రమైన, ఆజ్యాహుతీమివ=నేతి ఆహుతిని వలె, దదృశుః=చూచిరి.

తా. అగ్నిలో ప్రవేశించుచున్న మహాభాగ్యవంతురాలైన ఆ సీత చూచుచున్న మూడు లోకములవారికిని పవిత్రమైన నేతి ఆహుతి వలె కనబడెను. 33

మూ. ప్రచుక్రుశుః స్త్రియః సర్వాస్తాం దృష్ట్వా హవ్యవాహనే, 34
పతన్తీం సంస్కృతాం మన్త్రైర్వసోర్ధారామివాధ్వరే.

ప్ర. అ. అధ్వరే=యజ్ఞమునందు, మన్త్రైః=మంత్రములచేత, సంస్కృ

తామ్=సంస్కరింపబడిన, వసోఃఆజ్యముయొక్క, ధారామివ=ధార వలె, హవ్య వాహనే=అగ్నియందు, పతన్తీమ్=పడుచున్న, తామ్=ఆమెను, దృష్ట్వా=చూచి, సర్వాఃసమస్తమైన, స్త్రియఃస్త్రీలు, ప్రచుక్రుశుఃఅరచిరి.

తా. యజ్ఞములో మంత్రాలచేత సంస్కరింపబడిన ఆజ్యధార వలె అగ్నిలో పడుచున్న ఆ సీతను చూచి స్త్రీలందరూ బిగ్గరగా ఏడ్చిరి. 34

మూ. దదృశుస్తాం త్రయో లోకా దేవగన్ధర్వదానవాఃఁ, 35
శప్తాం పతన్తీం నిరయే త్రిదివాద్దేవతామివ.

ప్ర. అ. త్రయఃమూడు, లోకాఃలోకములు, దేవగన్ధర్వదానవాఃదేవతలు గంధర్వులు, దానవులు, శప్తామ్=శపింపబడిన, నిరయే=నరకమునందు, త్రిదివాత్=స్వర్గమునుండి, పతన్తీమ్=పడుచున్న, దేవతామివ=దేవతను వలె, తామ్=ఆ సీతను, దదృశుఃచూచిరి.

తా. మూడు లోకములు, దేవగంధర్వదానవులూ కూడ ఆమెను, శపింపబడి స్వర్గలోకమునుండి నరకములో పడుచున్న దేవతను వలె చూచిరి.

మూ. తస్యామగ్నిం విశన్త్యాం తు హా హేతి విపులఃస్వనఃఁ, 36
రక్షసాం వానరాణాం చ సంబభూవాద్భుతోపమఃఁ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే షోడశాధికశతతమఃసర్గఃఁ.

ప్ర. అ. తస్యామ్=ఆమె, అగ్నిమ్=అగ్నిని, విశన్త్యామ్=ప్రవేశించుచుండగా, రక్షసామ్=రాక్షసులయొక్క, వానరాణాం చ=వానరులయొక్క, అద్భుతోపమఃఁ=అద్భుతతుల్యమైన, హా హా ఇతి=అయ్యో అయ్యో అని, విపులఃఁ=అధికమైన, స్వనఃఁధ్వని, సంబభూవ=ఆయెను.

తా. ఆమె అగ్నిలో ప్రవేశించుచుండగా, రాక్షసులూ, వానరులూ కూడ అయ్యో ! అయ్యో ! అని చాల బిగ్గరగా, ఆశ్చర్యముగా అరచిరి. 36

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపరహారవ సర్గ సమాప్తము.

# అథ సప్తదశాధికశతతమః సర్గః

[రాముని వద్దకు దేవతలు వచ్చుట. బ్రహ్మదేవుడు నీవు మహావిష్ణు వని రామునకు చెప్పి రాముని స్తుతించుట.]

మూ. తతో హి దుర్మనా రామః శ్రుత్వైవం వదతాం గిరః,
ధధ్యౌ ముహూర్తం ధర్మాత్మా బాష్పవ్యాకులలోచనః. 1

ప్ర. అ. తతః=అటు పిమ్మట, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, రామః=రాముడు, ఏవమ్=ఇట్లు, వదతామ్=హా హా అని పలుకుచున్నవారియొక్క, గిరః=వాక్కులను, శ్రుత్వా=విని, దుర్మనాః=దుఃఖపూరితమైన మనస్సు గలవాడై, బాష్పపూరితలోచనః=కన్నీటిచేత నింపబడిన నేత్రములు కలవాడై, ముహూర్తమ్=ముహూర్తకాలమును, ధధ్యౌ=ధ్యానము చేసెను.

తా. పిమ్మట ధర్మాత్ముడైన రాముడు ఇట్లు హా హా కారము చేయుచున్న వారి ఆర్తనాదములు విని దుఃఖించుచున్న మనస్సుతో, కన్నీళ్ళతో నిండిన నేత్రములతో ముహూర్తకాలము ఆలోచించుచు నిలబడిపోయెను. 1

మూ. తతో వైశ్రవణో రాజా యమశ్చ పితృభిః సహ,
సహస్రాక్షశ్చ దేవేశో వరుణశ్చ జలేశ్వరః. 2
షడ్ధనయనః శ్రీమాన్ మహాదేవో వృషధ్వజః,
కర్తా సర్వస్య లోకస్య బ్రహ్మా బ్రహ్మవిదాం వరః. 3
ఏతే సర్వే సమాగమ్య విమానైః సూర్యసంనిభైః,
ఆగమ్య నగరీం లఙ్కామభిజగ్ముశ్చ రాఘవమ్. 4

ప్ర. అ. తతః=అటు పిమ్మట, రాజా=యక్షుల రాజైన, వైశ్రవణః=కుబేరుడు, పితృభిః సహ=పితృదేవతలతో కూడ, యమశ్చ=యముడు, దేవేశః=దేవతల ప్రభువైన, సహస్రాక్షశ్చ=ఇంద్రుడు, జలేశ్వరః=జలమునకు ప్రభువైన, వరుణశ్చ=వరుణుడు, షడ్ధనయనః=మూడు నేత్రములు గల, శ్రీమాన్=శ్రీమంతుడైన, వృషధ్వజః=వృషభము ధ్వజమునందు గల, మహాదేవః=మహేశ్వరుడు, సర్వస్య=సమస్తమైన, లోకస్య=లోకమునకు, కర్తా=కర్త అయిన, బ్రహ్మవిదామ్=బ్రహ్మవేత్తలలో, వరః=శ్రేష్ఠుడైన, బ్రహ్మా=బ్రహ్మయు, ఏతే=వీరు, సర్వే=అందరు, సమాగమ్య=కలసి, సూర్యసంనిభైః=సూర్యునితో సమానములైన, విమానైః=విమానములచేత,

లఙ్కాం నగరీమ్=లంకానగరమును గూర్చి, ఆగమ్య=వచ్చి, రాఘవమ్=రాముణ్ణి, అభిజగ్ముఃసమీపించిరి.

తా. ఇంతలో కుబేరుడు, పితృదేవతలతో కూడిన యముడు, దేవతల ప్రభువైన ఇంద్రుడు, జలమునకు ప్రభువైన వరుణుడు, మూడు నేత్రములు గల, శ్రీమంతుడు, వృషభధ్వజుడూ అయిన మహేశ్వరుడు, సకల జగత్తును పృజించు, బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడైన బ్రహ్మదేవుడు-వీరందరూ కలసి, సూర్యుని వంటి విమానములచేత లంకానగరము చేరి రాముని వద్దకు వెళ్లిరి. 2-4.

మూ. తతఃసహస్తాభరణాన్ ప్రగృహ్య విపులాన్ భుజాన్,
అబ్రువంస్త్రిదశశ్రేష్ఠా రాఘవం ప్రాఞ్జలిం స్థితమ్. 5

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, త్రిదశశ్రేష్ఠాఃఆ దేవతాశ్రేష్ఠులు, సహస్తాభరణాన్=హస్తాభరణములతో కూడిన, విపులాన్=దీర్ఘములైన, భుజాన్=భుజములను, ప్రగృహ్య=పైకి ఎత్తి, ప్రాఞ్జలిమ్=కట్టుబడిన దోసిలి కలవాడై, స్థితమ్=నిలచిన, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, అబ్రువన్=పలికిరి.

తా. ఆ దేవతాశ్రేష్ఠులందరూ హస్తాభరణములతో కూడిన దీర్ఘములైన భుజములను ఎత్తి, దోసిలి కట్టి నిలచి ఉన్న రామునితో ఇట్లు పలికిరి. 5

మూ. కర్తా సర్వస్య లోకస్య శ్రేష్ఠో జ్ఞానవతాం ప్రభుఃఉపేక్షసే కథం సీతాం పతన్తీం హవ్యవాహనే, 6
కథం దేవగణశ్రేష్ఠమాత్మానం నావబుధ్యసే.

ప్ర. అ. సర్వస్య=సమస్తమైన, లోకస్య=లోకమునకు, కర్తా=కర్తవు, జ్ఞానవతామ్=జ్ఞానవంతులలో, శ్రేష్ఠఃశ్రేష్ఠుడవు, ప్రభుఃసర్వసమర్థుడవూ అయిన నీవు, హవ్యవాహనే=అగ్నియందు, పతన్తీమ్=పడుచున్న, సీతామ్=సీతను, కథమ్=ఎట్లు, ఉపేక్షసే=ఉపేక్షించుచున్నావు? దేవగణశ్రేష్ఠమ్=దేవతాగణమునందు శ్రేష్ఠుడవైన, ఆత్మానమ్=నిన్ను, కథమ్=ఎట్లు, నావబుధ్యసే=తెలిసికొనుట లేదు?

తా. సకలలోకములకు కర్తవు, జ్ఞానవంతులలో శ్రేష్ఠుడవు, సర్వసమర్థుడవు అయిన నీవు సీత అగ్నిలో పడుచుండగా ఎందుకు ఉపేక్షించుచున్నావు? దేవతాగణములో శ్రేష్ఠుడవైన నిన్ను గూర్చి ఎందుకు తెలిసికొనుటలేదు ?

మూ. ఋతధామా వసుఃపూర్వం వసూనాం చ ప్రజాపతిః, 7
త్రయాణామపి లోకానామాదికర్తా స్వయం ప్రభుఃఽ.

ప్ర. అ. పూర్వమ్=పూర్వకల్పమునందు, వసూనామ్=వసువులలో, ఋతధామా=ఋతధాముడను, వసుఃవసువు, త్రయాణామపి=మూడు, లోకా

నామ్=లోకముల యొక్క, ఆదికర్తా=మొదటి కర్త, స్వయం ప్రభుః=తనకు తానే సర్వసమర్థుడూ అయిన, ప్రజాపతిః=ప్రజాపతివి.

తా. నీవు పూర్వకల్పములో, వసువులలో ఋతధాముడ వను వసువువు. మూడు లోకములను సృష్టించిన, ఇతర ప్రభువు లెవ్వరూ లేని ప్రజాపతివి. 7

మూ. రుద్రాణామష్టమో రుద్రః సాధ్యానామపి పఞ్చమః, 8
అశ్వినౌ చాపి కర్ణౌ తే సూర్యాచన్ద్రమసౌ దృశౌ.

ప్ర. అ. రుద్రాణామ్=రుద్రులలో, అష్టమః=ఎనిమిదవ, రుద్రః=రుద్రుడవు. సాధ్యానామ్ అపి= సాధ్యులలో, పఞ్చమః=ఐదవవాడవు. అశ్వినౌ=అశ్వినీదేవతలు, తే=నీయొక్క, కర్ణౌ=చెవులు. సూర్యాచన్ద్రమసౌ=సూర్యచంద్రులు, దృశౌ=నేత్రములు.

తా. నీవు రుద్రులలో ఎనిమిదవ రుద్రుడవు. సాధ్యులలో ఐదవవాడవు. అశ్వినీ దేవతలు నీ చెవులు, సూర్యచంద్రులు నీ నేత్రములు. 8

మూ. అన్తే చాదౌ చ లోకానాం దృశ్యసే చ పరంతప, 9
ఉపేక్ష్యసే చ వైదేహీం మానుషః ప్రాకృతో యథా.

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడా ! లోకానామ్=లోకములయొక్క, ఆదౌ=ఆదియందు, అన్తే చ=అంతమునందు, దృశ్యసే=చూడబడుచున్నావు. ప్రాకృతః=ప్రాకృతుడైన, మానుషో యథా=మానవుడవు వలె, వైదేహీమ్=సీతను, ఉపేక్ష్యసే చ=ఉపేక్షించుచున్నావు.

తా. ఓ శత్రుసంహారకుడా ! నీవు లోకములకు ముందు, వాటి నాశానంతరము కూడ ఉండువాడవు. అట్టి నీవు సాధారణ మానవుడు వలె సీతను ఉపేక్షించుచున్నావు. 9

మూ. ఇత్యుక్తో లోకపాలైస్తైః స్వామీ లోకస్య రాఘవః, 10
అబ్రవీత్త్రిదశశ్రేష్ఠాన్ రామో ధర్మభృతాం వరః.

ప్ర. అ. తైః లోకపాలైఃఆ లోకపాలకులచేత, ఇతి=ఇట్లు, ఉక్తః=పలకబడిన, లోకస్య=లోకమునకు, స్వామీ=ప్రభువైన, రాఘవః=రఘువంశసంజాతుడైన, ధర్మభృతామ్=ధర్మమును పోషించువారిలో, వరః=శ్రేష్ఠుడైన, రామః=రాముడు, త్రిదశశ్రేష్ఠాన్=ఆ దేవతాశ్రేష్ఠులను గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. లోకమునకు ప్రభువు, రఘువంశమునందు పుట్టినవాడు, ధర్మమును సంరక్షించువారిలో శ్రేష్ఠుడూ అయిన రాముడు ఆ దేవతానాయకులతో

ఇట్లు పలికెను. 10

మూ. ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్, 11
సోఽహం యస్య యతశ్చాహం భగవంస్తద్బ్రవీతు మే.

ప్ర. అ. ఆత్మానమ్=నన్ను, దశరథాత్మజమ్=దశరథుని కుమారుడు, మానుషమ్=మానవుడు అయిన, రామమ్=రాముణ్ణిగా, మన్యే=తలచుచున్నాను. సః అహమ్=అట్టి నేను, యస్య=ఎవనికి సంబంధించినవాడనో, అహమ్=నేను, యశ్చ=ఎవడనో, తత్=దానిని, భగవాన్=భగవంతుడవైన నీవు, మే=నాకు.బవీతు=చెప్పెదవు గాక !

తా. నేను దశరథకుమారుడైన రాము డను పేరు గల మానవుడను అనియే అనుకొనుచున్నాను. నేను ఎవరివాడనో, ఎందువలన ఇట్లున్నానో భగవంతుడ వైన నీవు చెప్పుము. 11

మూ. ఇతి బ్రువాణం కాకుత్థ్సం బ్రహ్మా బ్రహ్మవిదాం వరః, 12
అబ్రవీచ్ఛృణు మే వాక్యం సత్యం సత్యపరాక్రమ.

ప్ర. అ. ఇతి=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, కాకుత్థ్సమ్=రాముణ్ణి గూర్చి, బ్రహ్మవిదామ్=బ్రహ్మవేత్తలలో, వరః=శ్రేష్ఠుడైన, బ్రహ్మా=బ్రహ్మ, అబ్రవీత్=పలికెను. సత్యపరాక్రమ=సత్యమైన పరాక్రమము గలవాడా ! మే=నాయొక్క, సత్యమ్=సత్యమైన, వాక్యమ్=వాక్యమును, శృణు=వినుము.

తా. ఇట్లు అనుచున్న రామునితో వేదవేత్తలలో శ్రేష్ఠుడైన బ్రహ్మదేవుడు ఇట్లు పలికెను. "సత్యమైన పరాక్రమము గల రామా ! నేను చెప్పుచున్న సత్యమైన మాట వినుము." 12

మూ. భవాన్నారాయణో దేవః శ్రీమాంశ్చక్రాయుధః ప్రభుః, 13
ఏకశృఙ్గో వరాహస్త్వం భూతభవ్యసపత్నజిత్.

ప్ర. అ. భవాన్=నీవు, దేవః=స్వయముగా ప్రకాశించువాడవు, శ్రీమాన్=ఎల్లప్పుడూ లక్ష్మితో కూడినవాడవు, చక్రాయుధః=చక్రము ఆయుధముగా కలవాడవు, ప్రభుః=సమర్థుడవు అయిన, నారాయణః=నారాయణుడవు. త్వమ్=నీవు, ఏకశృఙ్గః=ఒక కొమ్ముగల, వరాహః=వరాహమూర్తివి. భూతభవ్యసపత్నజిత్=భూతకాలమునకు, భవిష్యత్కాలమునకు సంబంధించిన శత్రువులను జయించువాడవు.

తా. నీవు స్వప్రకాశస్వరూపుడు, లక్ష్మి సమేతుడు, చక్రము ఆయుధముగా గలవాడు, సర్వసమర్థుడూ అయిన నారాయణుడవు. నీవు ఒక కొమ్ము గల వరాహమూర్తి. భూతకాలములోని శత్రువులను జయించినవాడవు.

భవిష్యత్తుకు సంబంధించిన శత్రువులను జయించగలవాడవు. 13

మూ. అక్షరం బ్రహ్మ సత్యం చ మధ్యే చాన్తే చ రాఘవ, 14
లోకానాం త్వం పరో ధర్మో విష్వక్సేనశ్చతుర్భుజః.

ప్ర. అ. అక్షరమ్=నాశము లేనిది, మధ్యే చ=మధ్యయందు, అన్తే చ=అంతమునందూ కూడ, సత్యం చ=సత్యమైన, బ్రహ్మ=బ్రహ్మ, నీవే. త్వమ్=నీవు, లోకానామ్=లోకములయొక్క, పరః=గొప్ప, ధర్మః=ధర్మము. విష్వక్సేనః=అన్ని వైపులా సేన గలవాడవు. చతుర్భుజః=నాలుగు భుజములు గలవాడవు.

తా. వినాశరహితము, మధ్యయందు, అంతమునందు కూడ సత్యమూ అయిన బ్రహ్మ నీవే. లోకుల అత్యుత్తమధర్మము యజ్ఞము నీవే. నీ సైన్యము అంతటా వ్యాపించి ఉన్నది. నీవు నాల్గు భుజములు కలవాడవు. 14

మూ. శార్ఙ్గధన్వా హృషీకేశః పురుషః పురుషోత్తమః, 15
అజితః ఖడ్గధృగ్విష్ణుః కృష్ణశ్చైవ మహాబలః.

ప్ర. అ. నీవు, శార్ఙ్గధన్వా=శార్ఙ్గ మను ధనస్సు కలవాడవు. హృషీకేశః=ఇంద్రియములకు అధిపతివి. పురుషః=హృదయగుహలో ఉండువాడవు. పురుషోత్తమః=పురుషులలో ఉత్తముడవు. అజితః=జయించబడనివాడవు. ఖడ్గధృత్=నందక మను ఖడ్గమును ధరించినవాడవు. విష్ణుః=అంతటా వ్యాపించినవాడవు. కృష్ణశ్చైవ=భూమికి సుఖము నిచ్చువాడవు. మహాబలః=గొప్ప బలము గలవాడవు.

తా. నీవు శార్ఙ్గమును ధరించువాడవు. ఇంద్రియములను నియమించువాడవు. మానవుల హృదయగుహలో నివసించువాడవు. పురుషులలో ఉత్తముడవు. జయింపబడనివాడవు. ఖడ్గమును ధరించువాడవు. అంతటా వ్యాపించి ఉన్నవాడవు. భూమికి సుఖము ఇచ్చువాడవు. గొప్ప బలము గలవాడవు. 15

మూ. సేనానీర్గ్రామణీశ్చ త్వం త్వం బుద్ధి స్త్వం క్షమా దమః. 16
ప్రభవశ్చాప్యయశ్చ త్వము పేన్ద్రో మధుసూదనః.

ప్ర. అ. త్వమ్=నీవు, సేనానీః=సేనాపతివి. గ్రామణీశ్చ=గ్రామాధిపతివి. త్వమ్=నీవు, బుద్ధిః=బుద్ధివి. త్వమ్=నీవు, క్షమా=ఓర్పు. దమః=ఇంద్రియ నిగ్రహము. త్వమ్=నీవు, ప్రభవః=సృష్టి, అప్యయశ్చ=ప్రలయము కూడ. ఉపేన్ద్రః=ఉపేంద్రుడవు. మధుసూదనః=మధు వను రాక్షసుని చంపినవాడవు.

తా. నీవు సేనానాయకుడవు. గ్రామాధిపతివి. నీవే బుద్ధి,

ఓర్పు, ఇంద్రియ నిగ్రహము, సృష్టిప్రళయములు. నీవే ఉపేంద్రుడవు. నీవే మధుసూదనుడవు. 16

మూ. ఇన్ద్రికర్మా మహేన్ద్రిస్త్వం పద్మనాభో రణాన్తకృత్, 17
శరణ్యం శరణం చ త్వామాహుర్దివ్యా మహర్షయః.

ప్ర. అ. త్వమ్=నీవు, ఇన్ద్రికర్మా=ఇంద్రుని వంటి కర్మలు చేయగలవాడవు. మహేన్ద్రిః=మహేంద్రుడవు. పద్మనాభః=నాభియందు పద్మ మున్నవాడవు. రణాన్తకృత్=రణమునందు వినాశము చేయువాడవు. దివ్యాః=దివ్యులైన, మహర్షయః=మహర్షులు, త్వామ్=నిన్ను, శరణ్యమ్=శరణుజొచ్చినవారిని. రక్షించగలిగిన, శరణమ్=శరణమునుగా, ఆహుః=చెప్పుచున్నారు.

తా. నీవు ఇంద్రుని వంటి పనులు చేయగలవాడవు. నీవే ఇంద్రుడవు. నీ నాభియందు పద్మమున్నది. యుద్ధములో వినాశము చేయువాడవు నీవే. నీవు శరణు జొచ్చిన వారిని రక్షింపగలిగిన శరణమని దేవర్షులు చెప్పుదురు. 17

మూ. సహస్రశృఙ్గో వేదాత్మా శతశీర్ష్ణో మహర్షభః. 18
త్వం త్రయాణాం హి లోకానామాదికర్తా స్వయంప్రభుః.
సిద్ధానామపి సాధ్యానామాశ్రయశ్చాపి పూర్వజః. 19

ప్ర. అ. సహస్రశృఙ్గః=వేయి (శృంగములు) శాఖలు గల, శతశీర్షః=వందలకొలది విధివాక్యము లనే శిరస్సులు గల, మహర్షభః=గొప్ప కర్మలను విమర్శించు, వేదాత్మా=వేదస్వరూపుడవు. త్వమ్=నీవు, త్రయాణామ్= మూడు, లోకానామ్=లోకములకు, ఆదికర్తా=సృష్టికర్తవు. స్వయంప్రభుః=స్వయముగా ప్రభువువు. సిద్ధానామ్=సిద్ధులకు, సాధ్యానామపి=సాధ్యులకు, పూర్వజః=పూర్వమునందే, ఉన్న, ఆశ్రయః చ=ఆశ్రయముగా కూడ, అసి=అయి ఉన్నావు.

తా. నీవు వేలకొలది శాఖలు అనే కొమ్మలు, వందలకొలది విధివాక్యము లనే శిరస్సులు గల, గొప్ప కర్మాలోచనము చేయు వేదములు ఆత్మగా కలవాడవు. మూడు లోకములను సృష్టించినవాడవు. స్వతంత్రుడవు. నీవు సిద్ధులకు .సాధ్యులకు అతి ప్రాచీనమైన ఆశ్రయమైనవాడవు. 18, 19

మూ. త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వమోంకారః పరాత్పరః, 20
ప్రభవం నిధనం వా తే నో విదుః కో భవానితి.

ప్ర. అ. త్వమ్=నీవు, యజ్ఞః=యజ్ఞము. త్వమ్=నీవు, వషట్కారః=వషట్కారము. త్వమ్=నీవు, ఓంకారః=ఓంకారము. పరాత్=పరమైనదానికంటె, పరః=పరుడవు. తే=నీయొక్క, ప్రభవమ్=పుట్టుకను, నిధనం చాపి=నాశమును, నో విదుః=ఎరుగరు. భవాన్=నీవు, కః ఇతి=ఎవరు అని, ఎరుగరు.

తా. నీవే యజ్ఞము, నీవే వషట్కారము, నీవే ఓంకారము, నీవు అందరికంటె ఉత్కృష్టుడవు. నీ పుట్టుకను గాని, నాశమును గాని, నీవు ఎవరవు అను విషయమును గాని ఎవరూ ఎరుగరు. 20

మూ. దృశ్యసే సర్వభూతేషు గోషు చ బ్రాహ్మణేషు చ, 21
దిక్షు సర్వాసు గగనే పర్వతేషు నదీషు చ.

ప్ర. అ. సర్వభూతేషు=సమస్తభూతములయందు, గోషు చ=గోవులయందు, బ్రాహ్మణేషు చ=బ్రాహ్మణులయందు, సర్వాసు=సమస్తమైన, దిక్షు=దిక్కులయందు, గగనే=ఆకాశమునందు, పర్వతేషు=పర్వతములయందు, నదీషు చ=నదులయందు, దృశ్యసే=చూడబడుచున్నావు.

తా. నీవు సకలప్రాణులలోను, గోవులలోను, బ్రాహ్మణులలోను, సమస్త దిక్కులయందు, ఆకాశమునందు, పర్వతములలోను, నదులలోను కనబడుదువు.

మూ. సహస్రచరణః శ్రీమాన్ శతశీర్షః సహస్రదృక్, 22
త్వం ధారయసి భూతాని పృథివీం చ సపర్వతామ్.

ప్ర. అ. సహస్రచరణః=వేలకొలది పాదములు గలవాడవు, శ్రీమాన్=లక్ష్మీ సహితుడవు, శతశీర్షః=వందలకొలది శిరస్సులు గలవాడవు, సహస్రదృక్=వేలకొలది నేత్రములు గలవాడవు, అయిన, త్వమ్=నీవు, భూతాని=భూతములను, సపర్వతామ్=పర్వతములతో కూడిన, పృథివీం చ=భూమిని, ధారయసి=ధరించుచున్నావు.

తా. వేలకొలది పాదములు, వందలకొలది శిరస్సులు, వేలకొలది నేత్రములు గల లక్ష్మీసహితుడవైన నీవు సమస్తప్రాణులను, పర్వతములతో కూడిన భూమిని ధరించుచున్నావు. 22

మూ. అన్తే పృథివ్యాః సలిలే దృశ్యసే త్వం మహోరగః, 23
త్రీన్ లోకాన్ ధారయన్ రామ దేవగన్ధర్వదానవాన్.

ప్ర. అ. రామ=ఓ రామా ! పృథివ్యాః=భూమియొక్క, అన్తే=అంతమునందు, సలిలే=నీటిలో, త్వమ్=నీవు, త్రీన్=మూడు, లోకాన్=లోకములను, దేవగన్ధర్వదానవాన్=దేవతలను, గంధర్వులను దానవులను, ధారయన్=ధరించు, మహోరగః=మహాసర్పమై, దృశ్యసే=కనబడుచున్నావు.

తా. రామా భూమికి అడుగున నీటిలో నీవు ఆదిశేషుని రూపములో మూడు లోకాలను, దేవగంధర్వదానవులను, ధరించుచు కనబడుచున్నావు. 23

మూ. అహం తే హృదయం రామ జిహ్వా దేవీ సరస్వతీ, 24
దేవా రోమాణి గాత్రేషు బ్రహ్మాణా నిర్మితాః ప్రభో.

ప్ర. అ. రామ=ఓ రామా ! అహమ్=నేను, తే=నీయొక్క, హృదయమ్=హృదయము. దేవీ=దేవియైన, సరస్వతీ=సరస్వతి, జిహ్వా=జిహ్వా. ప్రభో=ఓ ప్రభూ, దేవాః=దేవతలు, సర్వగాత్రేషు=సమస్త అవయవములయందు, రోమాణి=రోమములుగా, బ్రహ్మణా=బ్రహ్మచేత, నాచేత, నిర్మితాః=నిర్మింపబడినారు.

తా. రామా నేను నీ హృదయము. సరస్వతీదేవి నీ నాలుక. ఓ ప్రభూ ! నీ సమస్తఅవయవములయందు దేవతలు రోమములుగా నాచేత నిర్మింపబడినారు. 24

మూ. నిమేషస్తే స్మృతా రాత్రిరున్మేషో దివసస్తథా, 25
సంస్కారాస్త్వభవన్వేదా నైతదస్తి త్వయా వినా.

ప్ర. అ. తే=నీయొక్క, నిమేషః=రెప్పపాటు, రాత్రిః=రాత్రిగా, స్మృతా=చెప్పబడినది. తథా=మరియు, ఉన్మేషః=కండ్లు తెరచుట, దివసః=పగలు. సంస్కారాః=విధినిషేధములు, వేదాః=వేదములు. త్వయా వినా=నీవు లేని, ఏతత్=ఇది, నాస్తి=లేదు.

తా. నీ కనురెప్పపాటు రాత్రి , కన్ను తెరచుట పగలు, విధినిషేధములు వేదములు, నీవు లేనిది ఏదీ లేదు. 25

మూ. జగత్సర్వం శరీరం తే స్థైర్యం తే వసుధాతలమ్. 26
అగ్నిః కోపః ప్రసాదస్తే సోమః శ్రీవత్సలక్షణః.

ప్ర. అ. సర్వమ్=సమస్తమైన, జగత్=జగత్తు, తే=నీయొక్క, శరీరమ్=శరీరము. తే=నీయొక్క, స్థైర్యమ్=స్థైర్యము, వసుధాతలమ్=భూమి. కోపః=కోపము, అగ్నిః=అగ్ని. తే=నీయొక్క, ప్రసాదః=అనుగ్రహము, సోమః=చంద్రుడు. శ్రీవత్స లక్షణః=నీవు విష్ణువు.

తా. ఈ జగత్తంతా నీ శరీరమే. నీ స్థిరత్వమే భూమి. నీ కోపము అగ్ని, నీ ప్రసాదము చంద్రుడు, నీవు విష్ణువు. 26

మూ. త్వయా లోకాస్త్రయః క్రాన్తాః పురా స్వైర్విక్రమైస్త్రిభిః. 27
మహేన్ద్రశ్చ కృతో రాజా బలిం బద్ధ్వా సుదారుణమ్.

ప్ర. అ. పురా=పూర్వము, త్వయా=నీచేత, స్వైః=నీ సంబంధమైన, త్రిభిః=మూడు, విక్రమైః=పాదన్యాసములచేత, త్రయః=మూడు, లోకాః=లోకములు, క్రాన్తాః=ఆక్రమించబడినవి. సుదారుణమ్=చాల భయంకరుడైన, బలిమ్=బలిని, బద్ధ్వా=కట్టి, మహేన్ద్రః=మహేంద్రుడు, రాజా=రాజుగా, కృతః=చేయబడినాడు.

తా. పూర్వము నీవు మూడు పాదన్యాసములచేత మూడు లోకములను ఆక్రమించి, భయంకరుడైన బలిని బంధించి దేవేంద్రుని త్రిలోకప్రభువునుగా చేసినావు. 27

మూ. సీతా లక్ష్మీర్భవాన్ విష్ణుర్దేవః కృష్ణః ప్రజాపతిః, 28
వధార్థం రావణస్యేహ ప్రవిష్టో మానుషీం తనుమ్.

ప్ర. అ. సీతా=సీత, లక్ష్మీఃలక్ష్మి. భవాన్=నీవు, దేవఃప్రకాశస్వరూపుడు, కృష్ణఃకృష్ణవర్ణము కలవాడు, ప్రజాపతిఃప్రజాపతిస్వరూపుడూ అయిన, విష్ణుఃవిష్ణువు. రావణస్యరావణునియొక్క, వధార్థమ్=వధకొరకు, ఇహ=ఇక్కడ, మానుషమ్=మనుష్యసంబంధమైన, తనుమ్=శరీరమును, ప్రవిష్టఃప్రవేశించినావు.

తా. సీత లక్ష్మీదేవి. నీవు ప్రకాశస్వభావము గల, కృష్ణవర్ణుడైన, ప్రజాపతి స్వరూపుడైన విష్ణువు. నీవు ఈ లోకమునందు రావణుని వధించుటకై మనుష్య శరీరము దాల్చినావు. 28

మూ. తదిదం నస్త్వయా కార్యం కృతం ధర్మభృతాం వర, 29
నిహతో రావణో రామ ప్రహృష్టో దివమాక్రమ.

ప్ర. అ. ధర్మభృతామ్=ధర్మమును పోషించువారిలో, వర=శ్రేష్ఠుడా, రామ=రామా, తత్=ఆ, ఇదమ్=ఈ, నఃకార్యమ్=మా కార్యము, కృతమ్=చేయబడినది. రావణఃరావణుడు, నిహతఃచంపబడినాడు. ప్రహృష్టఃసంతోషించినవాడవై దివమ్=స్వర్గమును, ఆక్రమ=అధిష్ఠించుము.

తా. ధర్మమును పోషించువారిలో శ్రేష్ఠుడవైన ఓ రామా ! నీవు రావణుణ్ణి చంపి మా కార్యమును పూర్తి చేసితివి. ఇంక సంతోషముతో తిరిగి స్వర్గమును అధిష్ఠించుము. 29

మూ. అమోఘం దేవ వీర్యం తే న తే మోఘాఃపరాక్రమాఃా, 30
అమోఘం దర్శనం రామ అమోఘస్తవ సంస్తవఃా.

ప్ర. అ. దేవ=ఓ ప్రభూ, తే=యొక్క, వీర్యమ్=బలము, అమోఘమ్=వ్యర్థము కానిది. తే=నీయొక్క, పరాక్రమాఃపరాక్రమములు, మోఘాఃవ్యర్థములు, న=కావు. రామ=రామా, దర్శనమ్=నీ దర్శనము, అమోఘమ్=వ్యర్థము కానిది. తవ=నీ యొక్క, సంస్తవఃస్తుతి, అమోఘఃవ్యర్థము కానిది.

తా. ఓ ప్రభూ ! నీ వీర్యము అమోఘము. నీ పరాక్రమములు అమోఘములు. ఓ రామా నీ దర్శనము అమోఘము. నిన్ను స్తుతించుట అమోఘము. 30

మూ. అమోఘాస్తే భవిష్యన్తి భక్తివన్తో నరా భువి, 31
యే త్వాం దేవం ధ్రువం భక్తాః పురాణం పురుషోత్తమమ్,
ప్రాప్నువన్తి సదా కామానిహ లోకే పరత్ర చ. 32

ప్ర. అ. భువి=భూలోకమునందు, తే భక్తిమన్తః=నీ భక్తి గల, నరాః=నరులు, అమోఘాః=వ్యర్థము కానివారు, భవిష్యన్తి=కాగలరు. యే=ఎవరు, దేవమ్=ప్రభువు, ధ్రువమ్=నిత్యుడు, పురాణమ్=ప్రాచీనుడు, పురుషోత్తమమ్=పురుషోత్తముడూ అయిన, త్వామ్=నిన్ను గూర్చి, భక్తాః=భక్తులో, వారు, ఇహ లోకే=ఈ లోకమునందు, పరత్ర చ=పరలోకమునందు, సదా=ఎల్లప్పుడూ, కామాన్=కామములను, ప్రాప్నువన్తి=పొందుదురు.

తా. ఈ భూలోకములో నీయందు భక్తి గలవారు సార్థకమైన జీవితము కలవారు అగుదురు. ప్రభువు, నిత్యుడు, పురాతనుడు, పురుషులలో శ్రేష్ఠుడూ అయిన నీ యందు భక్తి గలవారు ఇహలోకమునందు, పరలోకమునందు కూడ ఎల్లప్పుడూ తమ కోరికలను పొందెదరు. 31, 32

మూ. ఇమమార్షం స్తవం దివ్యమితిహాసం పురాతనమ్, 33
యే నరాః కీర్తయిష్యన్తి నాస్తి తేషాం పరాభవః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే సప్తదశాధికశతతమః సర్గః.

ప్ర. అ. యే నరాః=ఏ మానవులు, దివ్యమ్=దివ్యము, పురాతనమ్=ప్రాచీనమైన, ఇతిహాసమ్=ఇతిహాసము, ఆర్షమ్=వేదసంమతమూ అయిన, ఇమమ్=ఈ, స్తవమ్=స్తోత్రమును, కీర్తయిష్యన్తి=పఠింతురో, తేషామ్=వారికి, పరాభవః=పరాభవము, నాస్తి=లేదు.

తా. పురాతనేతిహాసమునకు సంబంధించిన ఈ దివ్యమైన స్తోత్రమును పఠించు మానవులకు ఎన్నడూ పరాభవము ఉండదు. 33

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపది హేడవ సర్గ సమాప్తము.

# అథ అష్టాదశాధికశతతమః సర్గః

[అగ్నిదేవుడు ప్రత్యక్షమై సీత పవిత్రురా లని చెప్పి రామునకు సమర్పించుట. రాముడు సంతోషపూర్వకముగా ఆమెను స్వీకరించుట.]

మూ. ఏతచ్ఛ్రుత్వా శుభం వాక్యం పితామహసమీరితమ్,
అజ్కేనాదాయ వైదేహీముత్పపాత విభావసుః. 1

ప్ర. అ. విభావసుః=అగ్ని, పితామహసమీరితమ్=బ్రహ్మదేవునిచేత పలకబడిన, శుభమ్=శుభమైన, ఏతత్=ఈ, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, వైదేహీమ్=సీతను, అజ్కేన=అంకముచేత, ఆదాయ=గ్రహించి, ఉత్పపాత=పైకి వచ్చెను.

తా. అగ్నిదేవుడు బ్రహ్మ పలికిన శుభమైన ఈ వాక్యము విని, సీతను అంకముపై కూర్చుండబెట్టుకొని పైకి లేచెను. 1

మూ. విధూయాథ చితాం తాం తు వైదేహీం హవ్యవాహనః,
ఉత్తస్థౌ మూర్తిమానాశు గృహీత్వా జనకాత్మజామ్. 2

ప్ర. అ. అథ=అటుపిమ్మట, హవ్యవాహనః=అగ్ని, మూర్తిమాన్=మూర్తిగలవాడై, ఆశు=శీఘ్రముగా, తామ్=ఆ, చితామ్=చితను, విధూయ=పైకి త్రోసివేసి, జనకాత్మజామ్=జనకుని కుమార్తె యైన, తాం వైదేహీమ్=ఆ సీతను, గృహీత్వా=గ్రహించి, ఉత్తస్థౌ=పైకి లేచెను.

తా. అగ్నిదేవుడు శరీరము ధరించి వెంటనే ఆ చితను పైకి త్రోసివేసి జనకుని కుమార్తె యైన సీతను తీసికొని పైకి లేచెను. 2

మూ. తరుణాదిత్యసంకాశాం తప్తకాఞ్చనభూషణామ్,
రక్తామ్బరధరాం బాలాం నీలకుఞ్చితమూర్ధజామ్. 3
అక్లిష్టమాల్యాభరణాం తథారూపామనిన్దితామ్,
దదౌ రామాయ వైదేహీమజ్కే కృత్వా విభావసుః. 4

ప్ర. అ. విభావసుః=అగ్నిదేవుడు, తరుణాదిత్యసంకాశామ్=లేతసూర్యునితో సమానురాలు, తప్తకాఞ్చనభూషణామ్=శుద్ధమైన, బంగారు అలంకారములు గలది. రక్తామ్బరధరామ్=ఎఱ్ఱని వస్త్రములు ధరించినది, నీలకుఞ్చితమూర్ధజామ్=నల్లని

వంగిన జుట్టు గలది, అక్లిష్టమాల్యాభరణామ్=నలగని మాలికలు ఆభరణములు గలది, తథారూపామ్=పూర్వమెట్టి రూపమో అట్టి రూపమే గలది, అనిన్దితామ్=నిందింపబడనిది అయిన, బాలామ్=బాల అయిన, వైదేహీమ్=సీతను, అఙ్కే=అంకమునందు, కృత్వా=ఉంచుకొని, రామాయ=రామునకు, దదౌ=ఇచ్చెను.

తా. శుద్ధమైన బంగారు అలంకారములు, ఎఱ్ఱని వస్త్రములు ధరించిన సీత లేత సూర్యుడు వలె ఉండెను. ఆమె జుట్టు నల్లగా, వంకరగా ఉండెను. ఆమె శరీరముమీద నున్న పుష్పమాలలు గాని, ఇతరాలంకారములుగాని చెక్కుచెదరలేదు. ఆమె అగ్నిలో ప్రవేశించునపుడు ఎట్లుండెనో అట్లే ఉండెను. ఎట్టి దోషములు లేని బాలయైన ఈ సీతను అగ్నిదేవుడు తన అంకమునందు కూర్చుండబెట్టుకొని తీసికొని వచ్చి రామున కిచ్చెను. 3, 4.

మూ. అబ్రవీత్తు తదా రామం సాక్షీ లోకస్య పావకః,
ఏషా తే రామ వైదేహీ పాపమస్యాం న విద్యతే. 5

ప్ర. అ. తదా=అప్పుడు, లోకస్య=లోకమునొక్క, సాక్షీ=సాక్షియైన, పావకః=అగ్నిదేవుడు, రామమ్=రాముణ్ణి గూర్చి, అబ్రవీత్తు=పలికెను. రామ=రామా ! ఏషా=ఈమె, తే=నీయొక్క, వైదేహీ=సీత. అస్యామ్=ఈమెయందు, పాపమ్=పాపము, న విద్యతే=లేదు.

తా. అప్పుడు లోకసాక్షియైన అగ్నిదేవుడు రామునితో ఇట్లు పలికెను. రామా ! ఇదిగో నీ సీత; ఈమెయందు ఏమాత్రమూ పాపము లేదు. 5

మూ. నైవ వాచా న మనసా నైవ బుద్ధ్యా న చక్షుషా,
సువృత్తా వృత్తశౌణ్డీర్యం న త్వామత్యచరచ్ఛుభా. 6

ప్ర. అ. సువృత్తా=మంచి నడవడిక గల, శుభా=మంగళప్రదురాలైన ఈ సీత, వృత్తశౌణ్డీర్యమ్=మంచి నడవడికయందు పట్టుదల గల, త్వామ్=నిన్ను, వాచా=వాక్కుచేత, న అత్యచరత్=అతిచరించలేదు. మనసా=మనస్సుచేత, న=అతిచరించలేదు. బుద్ధ్యా=బుద్ధిచేత, నైవ=అతిచరించలేదు. చక్షుషా=నేత్రముచేత, న=అతిచరించలేదు.

తా. మంచి చరిత్ర గల, పవిత్రురాలైన ఈ సీత వాక్కుచేత గాని, మనస్సుచేతగాని, బుద్ధిచేత గాని, చూపుచేత గాని, సచ్చరిత్రవిషయమునందు పట్టుదల గల నిన్ను అతిచరించలేదు. 6

మూ. రావణేనాపనీతైషా వీర్యోత్సిక్తేన రక్షసా,
త్వయా విరహితా దీనా వివశా నిర్జనాద్వనాత్. 7

ప్ర. అ. త్వయా=నీతో, విరహితా=శూన్యురాలైన, దీనా=దీనురాలైన, వివశా=వివశురాలుగా ఉన్న, ఏషా=ఈమె, వీర్యోత్సిక్తేన=పరాక్రమముచేత గర్వించిన, రక్షసా=రాక్షసుడైన, రావణేన=రావణునిచేత, నిర్జనాత్=జనశూన్యమైన, వనాత్=వనమునుండి, అపనీతా=అపహరించబడినది.

తా. నీవు దగ్గర లేక దీనురాలైన వివశురాలైన ఈమెను పరాక్రమముచేత గర్వించిన రాక్షసుడైన రావణుడు నిర్జనవనమునుండి అపహరించినాడు. 7

మూ. రుద్ధా చాన్తఃపురే గుప్తా త్వచ్చిత్తా త్వత్పరాయణా,
రక్షితా రాక్షసీభిశ్చ ఘోరాభిర్ఘోరబుద్ధిభిః. 8

ప్ర. అ. త్వచ్చిత్తా=నీయందే చిత్తము గల, త్వత్పరాయణా=నీవే ఉత్తమగతిగా గల ఈ సీత, అన్తఃపురే=అంతఃపురమునందు, రుద్ధా=అరికట్టబడినదై, గుప్తా=దాచివేయబడినది. ఘోరాభిః=భయంకరలైన, ఘోరబుద్ధిభిః=భయంకరమైన బుద్ధిగల, రాక్షసీభిః=రాక్షసస్త్రీలచేత, రక్షితా=రక్షింపబడినది.

తా. నీయందే చిత్తము నిలిపి నీవే ఉత్తమగతి యని తలచుచున్న ఈమెను అంతఃపురములో బంధించి దాచివేసినారు. ఈమెను భయంకరమైన బుద్ధి గల రాక్షసస్త్రీలు రక్షించుచుండిరి. 8

మూ. ప్రలోభ్యమానా వివిధం తర్జ్యమానా చ మైథిలీ,
నాచిన్తయత తద్రక్షస్త్వద్గతేనాన్తరాత్మనా. 9

ప్ర. అ. వివిధమ్=అనేకవిధములుగా, ప్రలోభ్యమానా=లోభపెట్టబడుచున్న, తర్జ్యమానా=భయపెట్టబడుచున్న, మైథిలీ=సీత, త్వద్గతేన=నీయందు ఉన్న, అన్తరాత్మనా=మనస్సుతో, తత్=ఆ, రక్షః=రాక్షసుణ్ణి, నాచిన్తయత=లెక్కచేయలేదు.

తా. నీయందే చిత్తమును నిలిపిన సీత అనేకవిధములుగా లోభపెట్టబడినను, భయపెట్టబడినను ఆ రాక్షసుణ్ణి లెక్కచేయలేదు. 9

మూ. విశుద్ధభావాం నిష్పాపాం ప్రతిగృహ్ణీష్వ మైథిలీమ్,
వ కించిరభిధాతవ్యా అహమాజ్ఞాపయామి తే. 10

ప్ర. అ. విశుద్ధభావామ్=విశుద్ధమైన భావము గల, నిష్పాపామ్=పాపము లేని, మైథిలీమ్=సీతను, ప్రతిగృహ్ణీష్వ=స్వీకరించుము. కించిత్=ఏమీ కూడ, న అభిధాతవ్యా=పలకదగినది కాదు. అహమ్=నేను, తే=నీకు, ఆజ్ఞాపయామి=ఆజ్ఞాపించుచున్నాను.

తా. విశుద్ధమైన భావము గల, పాపము లేని సీతను స్వీకరించుము. నీవు ఆమెను ఏమీ అనకూడదు, నేను ఆజ్ఞాపించుచున్నాను. 10

మూ. తతః ప్రీతమనా రామః శ్రుత్వైవం వదతాం వరః,
దధ్యౌ ముహూర్తం ధర్మాత్మా బాష్పవ్యాకులలోచనః. 11

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వదతామ్=మాటలాడువారిలో, వరః=శ్రేష్ఠుడు, ధర్మాత్మా=ధర్మాత్ముడూ అయిన, రామః=రాముడు, ఏవమ్=ఇట్లు, శ్రుత్వా=విని, ప్రీతమనాః=సంతోషించిన మనస్సు గలవాడై, బాష్పవ్యాకులలోచనః=కన్నీటిచేత వ్యాకులములైన నేత్రములు గలవాడై, ముహూర్తమ్=ముహూర్తకాలము, దధ్యౌ=ఆలోచించెను.

తా. మాటలాడువారిలో శ్రేష్ఠుడు, ధర్మాత్ముడు అయిన రాముడు సంతోషించిన మనస్సు గల వాడై, కన్నీటిచేత నేత్రములు వ్యాకులములు కాగా క్షణకాలముపాటు ఆలోచించెను. 11

మూ. ఏవముక్తో మహాతేజా ధృతిమానురువిక్రమః,
ఉవాచ త్రిదశశ్రేష్ఠం రామో ధర్మభృతాం వరః. 12

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ధృతిమాన్=ధైర్యవంతుడు, ఉరువిక్రమః=గొప్ప పరాక్రమము గలవాడు, ధర్మభృతామ్=ధర్మమును పోషించువారిలో, వరః=శ్రేష్ఠుడూ అయిన, రామః=రాముడు, త్రిదశశ్రేష్ఠమ్=దేవతలలో శ్రేష్ఠుడైన అగ్ని దేవుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. ధైర్యవంతుడు, గొప్ప పరాక్రమము గలవాడు, ధర్మమును పోషించువారిలో శ్రేష్ఠుడు అయిన రాముడు ఆ మాటలు విని, దేవతలలో శ్రేష్ఠుడైన అగ్నిదేవునితో ఇట్లనెను. 12

మూ. అవశ్యం చాపి లోకేషు సీతా పావనమర్హతి,
దీర్ఘకాలోషితా హీయం రావణాన్తఃపురే శుభా. 13

ప్ర. అ. సీతా=సీత, అవశ్యమ్=తప్పక, లోకేషు=లోకములయందు, పావనమ్=శుద్ధిని, అర్హతి=తగి ఉన్నది. శుభా=మంగళప్రదురాలైన, ఇయమ్=ఈమె, రావణాన్తఃపురే=రావణుని అంతఃపురమునందు, దీర్ఘకాలోషితా హి=దీర్ఘకాలము నివసించినది కదా ?

తా. మంగళప్రదురాలైన ఈ సీత రావణుని అంతఃపురములో చాలకాలము ఉండుటచే లోకములో తప్పక శుద్ధిని పొందుటకు నిర్దోషురాలని నిరూపించుకొనుటకు తగి ఉన్నది. 13

మూ. బాలిశో బత కామాత్మా రామో దశరథాత్మజః,
ఇతి వక్ష్యతి మాం లోకో జానకీమవిశోధ్య హి. 14

ప్ర. అ. జానకీమ్=జానకిని, అవిశోధ్య=శోధించకపోయినచో, దశరథాత్మజః=దశరథుని పుత్రుడైన, రామః=రాముడు, బాలిశః=మూర్ఖుడు, కామాత్మా=కామముతో నిండిన చిత్తము కలవాడు, బత=ఎంతకష్టము, ఇతి=అని, లోకః=లోకము, మామ్=నన్నుగూర్చి, వక్ష్యతి=చెప్పగలదు.

తా. సీతను శోధించకుండగా గ్రహించినచో లోకు లందరూ దశరథపుత్రుడైన రాముడు, అయ్యో, ఎంత మూర్ఖుడు. కామమునకు వశమైన మనస్సు కలవాడు అని నన్ను గూర్చి చెప్పికొనగలరు. 14

మూ. అనన్యహృదయాం భక్తాం మచ్చిత్తపరివర్తినీమ్,
అహమప్యవగచ్ఛామి మైథిలీం జనకాత్మజామ్. 15

ప్ర. అ. మచ్చిత్తపరివర్తినీమ్=నా చిత్తమునందు మెదలుచున్న, జనకాత్మజామ్=జనకుని పుత్రికయైన, మైథిలీమ్=సీతను, అనన్యహృదయామ్=ఇతరులమీద హృదయములేనిదానినిగాను, భక్తామ్=భక్తురాలినిగాను, అహమపి=నేను కూడ, అవగచ్ఛామి=ఎరుగుదును.

తా. ఎల్లప్పుడూ నా మనస్సులో మెదలుచుండే జనకరాజపుత్రి యైన సీత ఇతరులయందు హృదయము లేని దనీ, నాయందు భక్తి కల దనీ నాకు కూడ తెలియును. 15

మూ. ఇమామపి విశాలాక్షీం రక్షితాం స్వేన తేజసా,
రావణో నాతివర్తేత వేలా మివ మహోదధిః. 16

ప్ర. అ. స్వేన తేజసా=తన తేజస్సుచేత, రక్షితామ్=రక్షింపబడిన, ఇమామ్=ఈ, విశాలాక్షీమ్=విశాలములైన నేత్రములు గల సీతను, మహోదధిః=మహాసముద్రము, వేలామివ=తీరమును వలె, రావణః=రావణుడు, నాతివర్తేత=అతిక్రమించజాలడు.

తా. మహాసముద్రము తీరమును ఎట్లు దాటజాలదో అట్లే తన తేజస్సుచేత రక్షింపబడుచున్న విశాలాక్షియైన ఈ సీతను రావణుడు అతిక్రమింపజాలడు; ముట్టజాలడు. 16

మూ. ప్రత్యయార్థం తు లోకానాం త్రయాణాం సత్యసంశ్రయః,
ఉపేక్షే చాపి వైదేహీం ప్రవిశన్తీం హుతాశనమ్. 17

ప్ర. అ. సత్యసంశ్రయః=సత్యము ఆశ్రయముగా గల నేను, త్రయాణామ్=మూడు, లోకానామ్=లోకములయొక్క, ప్రత్యయార్థమ్=నమ్మకముకొరకు, హుతాశనమ్=అగ్నిని, ప్రవిశన్తీమ్=ప్రవేశించుచున్న, వైదేహీమ్=సీతను, ఉపేక్షే

చాపి=ఉపేక్షించితిని.

తా. సత్యమును ఆశ్రయించి ఉన్న నేను మూడు లోకములకు నమ్మకము కలుగుటకై సీత అగ్నిలో ప్రవేశించుచుండగా ఉపేక్షించితిని. 17

మూ. న చ శక్తః సుదుష్టాత్మా మనసాపి హి మైథిలీమ్,
ప్రధర్షయితుమప్రాప్యాం దీప్తామగ్నిశిఖామివ. 18

ప్ర. అ. సుదుష్టాత్మా=చాల దుష్టబుద్ధియైన ఆ రావణుడు, అప్రాప్యామ్=పొంద శక్యముకాని, మైథిలీమ్=సీతను, దీప్తామ్=ప్రజ్వలించుచున్న, అగ్నిశిఖామివ=అగ్నిశిఖను వలె, మనసాపి=మనస్సు చేత కూడ, ప్రధర్షయితుమ్=ఎదిరించుటకు, న చ శక్తః=సమర్థుడు కాడు కూడ.

తా. దుష్టబుద్ధి గల ఆ రావణుడు పొంద శక్యము కాని ఈమెను, ప్రజ్వలించుచున్న అగ్ని శిఖను వలె మనసా కూడ ఎదిరించుటకు సమర్థుడు కాడు కూడ. 18

మూ. నేయ మర్హతి చైశ్వర్యం రావణాన్తఃపురే శుభా,
అనన్యా హి మయా సీతా భాస్కరేణ ప్రభా యథా. 19

ప్ర. అ. శుభా=మంగళప్రదురాలైన, ఇయమ్=ఈమె, రావణాన్తఃపురే = రావణుని అంతఃపురమునందు, ఐశ్వర్యమ్=ఐశ్వర్యమునుగూర్చి, నార్హతి=తగదు. సీతా=సీత, భాస్కరేణ=సూర్యునిచేత, ప్రభా యథా=కాంతి వలె, మయా=నా చేత, అనన్యా హి=అన్యుడెవ్వడూ లేనిది కదా ?

తా. మంగళ ప్రదురాలైన ఈ సీతకు రావణుని అంతఃపురములోని ఐశ్వర్యముతో పని లేదు. కాంతి సూర్యుని విడచి మరెక్కడికి వెళ్లనట్లు సీత నన్ను విడచి మరెవ్వరి సంబంధమును పొందదు. 19

మూ. విశుద్ధా త్రిషు లోకేషు మైథిలీ జనకాత్మజా,
న విహాతుం మయా శక్యా కీర్తిరాత్మవతా యథా. 20

ప్ర. అ. జనకాత్మజా=జనకుని పుత్రియైన, మైథిలీ=సీత, త్రిషు లోకేషు= మూడు లోకముల యందు, విశుద్ధా=పరిశుద్ధురాలు. ఆత్మవతా=ఆత్మాభిమానము కలవానిచేత, కీర్తిః యథా=కీర్తివలె, మయా=నాచేత, విహాతుమ్=విడచుటకు, న శక్యా=శక్యమైనది కాదు.

తా. జనకుని పుత్రియైన సీతతో సమానమైన పవిత్రురాలు ఈ మూడు లోకములలోను కూడ లేదు. ఆత్మాభిమానము కలవాడు కీర్తిని ఎట్లు వదలజాలడో అట్లే నేను ఈమెను వదలజాలను. 20

మూ. అవశ్యం చ మయా కార్యం సర్వేషాం వో వచో హితమ్,
స్నిగ్ధానాం లోకనాథానామేవం చ వదతాం హితమ్. 21

ప్ర. అ. స్నిగ్ధానామ్=స్నేహముకలవారు, లోకనాథానామ్=లోకపాలకులు, ఏవమ్=ఇట్లు, హితమ్=హితమును, వదతామ్=పలుకుచున్నవారు అయిన, వః సర్వేషామ్=మీ అందరియొక్క, హితమ్=హితమైన, వచః=వచనము, మయా=నాచేత, అవశ్యమ్=తప్పక, కార్యమ్=చేయదగినది.

తా. నాయందు స్నేహము గల లోకపాలకులైన మీరందరూ ఈ విధముగా హితమును చెప్పుచున్నారు. ఈ హితవచనమును నేను తప్పక ఆచరించవలెను. 21

మూ. ఇత్యేవముక్త్వా విజయీ మహాబలః
ప్రశస్యమానః స్వకృతేన కర్మణా,
సమేత్య రామః ప్రియయా మహాయశాః
సుఖం సుఖార్హోఽనుబభూవ రాఘవః. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే అష్టాదశాధిక శతతమః సర్గః.

ప్ర. అ. విజయీ=విజయమును పొందిన, మహాబలః=గొప్ప బలము గల, మహాయశాః=గొప్ప కీర్తి గల, సుఖార్హః=సుఖమునకు తగిన, రాఘవః=రఘువంశమునందు పుట్టిన, రామః=రాముడు, ఇత్యేవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, స్వకృతేన=తన చేత చేయబడిన, కర్మణా=పనిచేత, ప్రశస్యమానః=ప్రశంసింపబడుచు, ప్రియయా=ప్రియురాలితో, సమేత్య=కలసి, సుఖమ్=సుఖమును, అనుబభూవ=అనుభవించెను.

తా. విజయమును పొందినవాడు, గొప్ప బలము కలవాడు, మహా సుఖమునకు తగినవాడు, రఘువంశసంజాతుడు అయిన రాముడు ఇట్లు పలికి, తాను చేసిన పనికి అందరిచేత ప్రశంసింపబడుచు ప్రియురాలితో కలిసి సుఖమును సంతోషమును పొందెను. 22

*"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు*
*యుద్ధకాండలో నూటపద్దెనిమిదవ సర్గ సమాప్తము.*

# అథ ఏకోనవింశత్యధికశతతమః సర్గః

[మహాదేవుని ఆజ్ఞచే రామలక్ష్మణులు విమానము నెక్కి వచ్చిన దశరథునకు నమస్కరించుట, దశరథుడు పుత్రులకు సీతకు చెప్పవలసిన మాటలు చెప్పి ఇంద్రలోకమునకు వెళ్లిపోవుట.]

మూ. ఏతచ్ఛ్రుత్వా శుభం వాక్యం రాఘవేణానుభాషితమ్,
తతః శుభతరం వాక్యం వ్యాజహార మహేశ్వరః. 1

ప్ర. అ. రాఘవేణ=రామునిచేత, అనుభాషితమ్=పలకబడిన, ఏతత్=ఈ, శుభమ్=శుభమైన, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, మహేశ్వరః=మహేశ్వరుడు, తతః=అటుపిమ్మట, శుభతరమ్=మిక్కిలి శుభమైన, వాక్యమ్=వాక్యమును, వ్యాజహార=పలికెను.

తా. రాముడు పలికిన ఈ శుభకరమైన వాక్యమును విని, పిమ్మట మహేశ్వరుడు మిక్కిలి శుభకరమైన వాక్యమును పలికెను. 1

మూ. పుష్కరాక్ష మహాబాహో మహావక్షః పరంతప,
దిష్ట్యా కృతమిదం కర్మ త్వయా ధర్మభృతాం వర. 2

ప్ర. అ. పుష్కరాక్ష=పద్మములవంటి నేత్రములు గలవాడా ! మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! మహావక్షః=గొప్ప వక్షఃస్థలము గలవాడా! పరంతప=శత్రుసంహారకుడా ! ధర్మభృతామ్=ధర్మమును పోషించువారిలో, వర=శ్రేష్ఠుడా ! దిష్ట్యా=దైవయోగముచేత, ఇదం కర్మ=ఈ పని, త్వయా=నీచేత, కృతమ్=చేయబడినది.

తా. పద్మములవంటి నేత్రములు గలవాడా ! మహాబాహూ ! విశాలమైన వక్షఃస్థలము గలవాడా ! శత్రుసంహారకా ! ధర్మమును పోషించువారిలో శ్రేష్ఠుడా! నీవు ఈ పనిని అదృష్టవశముచేత పూర్తి చేసితివి. 2

మూ. దిష్ట్యా సర్వస్య లోకస్య ప్రవృద్ధం దారుణం తమః,
అపావృత్తం త్వయా సంఖ్యే రామ రావణజం భయమ్. 3

ప్ర. అ. రామ=రామా ! సర్వస్య=సమస్తమైన, లోకస్య=లోకమునొక్క, రావణజమ్=రావణునివలన కలిగిన, భయమ్=భయమనెడు, ప్రవృద్ధమ్=వృద్ధి

పొందిన, దారుణమ్=దారుణమైన, తమః=అంధకారము, దిష్ట్యా=దైవవశముచేత, త్వయా=నీచేత, సంఖ్యే=యుద్ధమునందు, అపావృత్తమ్=తొలగించబడినది.

తా. నీవు అదృష్టవశముచేత లోకమునకు రావణుని వలన కలిగిన భయమనే అత్యధికము, భయంకరమూ అయిన అంధకారమును తొలగించితివి. 3

మూ. ఆశ్వాస్య భరతం దీనం కౌసల్యాం చ యశస్వినీమ్,
కైకేయీం చ సుమిత్రాం చ దృష్ట్వా లక్ష్మణమాతరమ్, 4
ప్రాప్య రాజ్యమయోధ్యాయాం నన్దయిత్వా సుహృజ్జనమ్,
ఇక్ష్వాకూణాం కులే వంశం స్థాపయిత్వా మహాబల, 5
ఇష్ట్వా తురగమేధేన ప్రాప్య చానుత్తమం యశః,
బ్రాహ్మణేభ్యో ధనం దత్త్వా త్రిదివం గన్తుమర్హసి. 6

ప్ర. అ. మహాబల=గొప్ప బలముగలవాడా ! దీనమ్=దీనుడైన, భరతమ్=భరతుణ్ణి, యశస్వినీమ్=కీర్తిమంతురాలైన, కౌసల్యాం చ=కౌసల్యను, ఆశ్వాస్య=ఓదార్చి, కైకేయీం చ=కైకేయిని, లక్ష్మణమాతరమ్=లక్షణుని తల్లియైన, సుమిత్రాం చ=సుమిత్రను, దృష్ట్వా=చూచి, అయోధ్యాయామ్=అయోధ్యయందు, రాజ్యమ్=రాజ్యమును, ప్రాప్య=పొంది, సుహృజ్జనమ్=మిత్రజనమును, నన్దయిత్వా=సంతోషపెట్టి, ఇక్ష్వాకూణామ్=ఇక్ష్వాకువంశీయులయొక్క, కులే=కులమునందు, వంశమ్=వంశమును, స్థాపయిత్వా=స్థాపించి, తురగమేధేన=అశ్వమేధముచేత, ఇష్ట్వా=యాగముచేసి, అనుత్తమమ్=గొప్ప, యశః=కీర్తిని, ప్రాప్య=పొంది, బ్రాహ్మణేభ్యః=బ్రాహ్మణులకు, ధనమ్=ధనమును, దత్త్వా=ఇచ్చి, త్రిదివమ్=స్వర్గమును గూర్చి, గన్తుమ్=వెళ్లుటకు, అర్హసి=తగియున్నావు.

తా. గొప్ప బలము గల ఓ రామా ! దీనుడైన భరతుణ్ణి, కీర్తిమంతురాలైన కౌసల్యను ఓదార్చి, కైకేయిని, లక్ష్మణుని తల్లియైన సుమిత్రను చూచి, అయోధ్యలో రాజ్యము పొంది, మిత్రజనమునకు ఆనందము కలిగించి, (పుత్రులను కనుటచేత) ఇక్ష్వాకుకులమునందు వంశమును నిలిపి, అశ్వమేధయాగము చేసి, గొప్ప యశస్సును పొంది, బ్రాహ్మణులకు దానములు చేసి, పిమ్మట నీవు స్వర్గమునకు చేరవలెను. 4 - 6

మూ. ఏష రాజా దశరథో విమానస్థః పితా తవ,
కాకుత్స్థ మానుషే లోకే గురుస్తవ మహాయశాః. 7

ప్ర. అ. కాకుత్స్థ=రామా ! మానుషే లోకే=మనుష్యలోకమునందు, తవ=నీయొక్క, గురుః=పూజ్యుడు, తవ=నీయొక్క, పితా=తండ్రి, మహాయశాః=గొప్ప కీర్తి గలవాడు అయిన, ఏషః=ఈ, రాజా=రాజైన, దశరథః=దశరథుడు,

విమానస్థః=విమానమునందు ఉన్నాడు.

తా. మనుష్యలోకమునందు నీ తండ్రి, నీకు పూజ్యుడు, గొప్ప కీర్తి గలవాడు అయిన ఈ దశరథ మహారాజు విమానములో ఉన్నాడు. 7

మూ. ఇన్ద్రిలోకం గతః శ్రీమాం స్త్వయా పుత్రేణ తారితః,
లక్ష్మణేన సహ భ్రాత్రా త్వమేనమభివాదయ. 8

ప్ర. అ. పుత్రేణ=పుత్రుడవైన, త్వయా=నీచేత, తారితః=తరింపచేయబడినవాడై, శ్రీమాన్=శ్రీమంతుడైన ఇతడు, ఇన్ద్రిలోకమ్=ఇంద్రలోకమును, గతః=పొందినాడు. భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, త్వమ్=నీవు, ఏనమ్=ఈతనిని, అభివాదయ=నమస్కరించుము.

తా. పుత్రుడైన నీచేత తరింపచేయబడినవాడై శోభాయుక్తుడైన ఈ దశరథుడు ఇంద్రలోకము చేరినాడు. నీవు లక్ష్మణసహితుడవై ఈతనికి అభివాదనము చేయుము. 8

మూ. మహాదేవవచః శ్రుత్వా రాఘవః సహలక్ష్మణః,
లక్ష్మణేన సహ భ్రాత్రా దదర్శ పితరం ప్రభుః. 9

ప్ర. అ. సహలక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, రాఘవః=రాముడు, మహాదేవవచః=మహేశ్వరుని వచనమును, శ్రుత్వా=విని, విమానశిఖరస్థస్య=విమానశిఖరమునందున్న, పితుః=తండ్రియొక్క, ప్రణామమ్=నమస్కారమును, చకార=చేసెను.

తా. లక్ష్మణసహితుడైన రాముడు మహేశ్వరుని మాటలు విని విమానాగ్రమునందు ఉన్న తండ్రికి నమస్కరించెను. 9

మూ. దీప్యమానం స్వయా లక్ష్మ్యా విరజోఽమ్బరధారిణమ్,
లక్ష్మణేన సహ భ్రాత్రా దదర్శ పితరం ప్రభుః. 10

ప్ర. అ. ప్రభుః=ప్రభువైన రాముడు, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన=లక్ష్మణునితో కూడి, స్వయా=తన సంబంధమైన, లక్ష్మ్యా=శోభతో, దీప్యమానమ్=ప్రకాశించుచున్న, విరజోఽమ్బరధారిణమ్=పరాగములేని వస్త్రములను ధరించిన, పితరమ్=తండ్రిని, దదర్శ=చూచెను.

తా. ప్రభువైన రాముడు లక్ష్మణసహితుడై తన తేజస్సుతో ప్రకాశించుచున్న, నిర్మలములైన వస్త్రములు ధరించిన తండ్రిని చూచెను. 10

మూ. హర్షేణ మహతావిష్టో విమానస్థో మహీపతిః,
ప్రాణైః ప్రియతరం దృష్ట్వా పుత్రం దశరథస్తదా. 11

ఆరోప్యాజ్కే మహాబాహుర్వరాసనగతః ప్రభుః,
బాహుభ్యాం సంపరిష్వజ్య తతో వాక్యం సమాదదే. 12

ప్ర. అ. తదా=అప్పుడు, విమానస్థఃవిమానమునందున్న, మహీపతిఃరాజైన, ప్రభుఃసమర్థుడైన, వరాసనగతఃశ్రేష్ఠమైన ఆసనమునం దున్న, దశరథఃదశరథుడు, ప్రాణైఃప్రాణములచేత, ప్రియతరమ్చాల ఇష్టుడైన, పుత్రమ్పుత్రుణ్ణి, దృష్ట్వాచూచి, మహతాగొప్ప, హర్షేణసంతోషముతో, ఆవిష్టఃకూడినవాడై, అజ్కేఒడిలో, ఆరోప్యకూర్చుండబెట్టుకొని, బాహుభ్యామ్బాహువులచేత, సంపరిష్వజ్యకౌగలించుకొని, తతఃఅటుపిమ్మట, వాక్యమ్వాక్యమును, సమాదదేగ్రహించెను.

తా. అప్పుడు విమానములో శ్రేష్ఠమైన ఆసనముమీద కూర్చొని ఉన్న ప్రభువైన దశరథమహారాజు ప్రాణముకంటె కూడ ఎక్కువ ప్రియుడైన పుత్రుణ్ణి చూచి, ఆనందపరవశుడై, ఒడిలో కూర్చుండబెట్టుకొని, బాహువులతో కౌగలించుకొని ఇట్లు పలికెను. 11 - 12

మూ. న మే స్వర్గో బహుమతః సంమానశ్చ సురర్షభైఃః,
త్వయా రామ విహీనస్య సత్యం ప్రతిశృణోమి తే. 13

ప్ర. అ. రామరామా ! త్వయానీతో, విహీనస్యశూన్యుడవైన, మేనాకు, స్వర్గఃస్వర్గము, న బహుమతఃఇష్టము కాదు. సురర్షభైఃదేవతలలో శ్రేష్ఠులైన వారిచేత, సంమానశ్చసంమానము కూడ ఇష్టముకాదు. తేనీకు, సత్యమ్నిజముగా, ప్రతిశృణోమిచెప్పుచున్నాను.

తా. రామా ! నీవు దగ్గర లేని నాకు స్వర్గము గాని, దేవతా శ్రేష్ఠులు చేయు సంమానము గాని ఇష్టము కాదు, నీకు సత్యమును చెప్పుచున్నాను.13

మూ. అద్య త్వాం నిహతామిత్రం దృష్ట్వా సంపూర్ణమానసమ్,
నిష్ఠీర్ణవనవాసం చ ప్రీతిరాసీత్పరా మమ. 14

ప్ర. అ. అద్యఇప్పుడు, నిహతామిత్రమ్చంపబడిన శత్రువులు గల, సంపూర్ణమానసమ్సంపూర్ణమైన మనస్సుగల, నిష్ఠీర్ణవనవాసం చదాటబడిన వనవాసము గల, త్వామ్నిన్ను, దృష్ట్వాచూచి, మమనాకు, పరాఅధికమైన, ప్రీతిఃసంతోషము, ఆసీత్అయినది.

తా. నేడు, శత్రువులను సంహరించి, ఆనందముతో నిండిన మనస్సుతో వనవాసనియమమును పూర్తిచేసికొనిన నిన్ను చూచి ఈ నాడు నాకు చాల సంతోషము కలిగినది. 14

మూ. కైకేయ్యా యాని చోక్తాని వాక్యాని వదతాం వర,
తవ ప్రవ్రాజనార్థాని స్థితాని హృదయే మమ. 15

ప్ర. అ. వదతామ్=మాటలాడువారిలో, వర=శ్రేష్ఠుడా ! తవ=నీయొక్క, ప్రవ్రాజనార్థాని=ప్రవాసమునకు పంపుటకొరకైన, యాని=ఏ, వాక్యాని=వాక్యములు, కైకేయ్యా=కైకేయిచేత, ఉక్తాని=పలకబడినవో, తాని=అవి, మమ=నాయొక్క, హృదయే=హృదయమునందు, స్థితాని=ఉన్నవి.

తా. మాటలలో నేర్పు గలవారిలో శ్రేష్ఠుడవైన రామా ! నిన్ను అరణ్యమునకు పంపుటకై కైకేయి పలికిన మాటలు ఇంకా నా హృదయములో మెదులుచున్నవి. 15

మూ. త్వాం తు దృష్ట్వా కుశలినం పరిష్వజ్య సలక్ష్మణమ్,
అద్య దుఃఖాద్విముక్తోఽస్మి నీహారాదివ భాస్కరః. 16

ప్ర. అ. సలక్ష్మణమ్=లక్ష్మణసహితుడవైన, త్వామ్=నిన్ను, కుశలినమ్=క్షేమముగా ఉన్న వానినిగా, దృష్ట్వా=చూచి, పరిష్వజ్య=కౌగలించుకొని, అద్య=ఈనాడు, భాస్కరః=సూర్యుడు, నీహారాదివ=మంచునుండి వలె, దుఃఖాత్=దుఃఖమునుండి, విముక్తః అస్మి=విడువబడితిని.

తా. నీవు లక్ష్మణుడు కుశలముగా ఉన్నట్లు చూచి, మీ ఇద్దరిని కౌగలించుగొనిన పిమ్మట నేడు సూర్యుడు మంచునుండి దూరమైనట్లు దుఃఖమునుండి దూరమైతిని. 16

మూ. తారితోఽహం త్వయా పుత్ర సుపుత్రేణ మహాత్మనా,
అష్టావక్రేణ ధర్మాత్మా కహోలో బ్రాహ్మణో యథా. 17

ప్ర. అ. పుత్ర=పుత్రుడా ! మహాత్మనా=మహాత్ముడవైన, సుపుత్రేణ=సుపుత్రుడవైన, త్వయా=నీచేత, అష్టావక్రేణ=అష్టావక్రునిచేత, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, కహోలః=కహోలు డను, బ్రాహ్మణో యథా=బ్రాహ్మణుడు వలె, అహమ్=నేను, తారితః=తరింపచేయబడితిని.

తా. పుత్రా ! సుపుత్రుడవైన, మహాత్ముడవైన నీవు అష్టావక్రుడు ధర్మాత్ముడైన కహోలు డను బ్రాహ్మణుణ్ణి తరింపచేసినట్లు నన్ను తరింపచేసినావు.

మూ. ఇదానీం చ విజానామి యథా సౌమ్య సురేశ్వరైః,
వధార్థం రావణస్యేహ విహితం పురుషోత్తమ. 18

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! పురుషోత్తమ=పురుషులలో శ్రేష్ఠుడా ! ఇహ=ఇక్కడ, రావణస్య=రావణునియొక్క, వధార్థమ్=వధకొరకు, సురేశ్వరైః=దే

వప్రముఖులచేత, యథా=ఎట్లు, విహితమ్=చేయబడినదో, ఇదానీం చ=ఇప్పుడే, విజానామి=తెలుసుకొనుచున్నాను.

తా. సౌమ్యుడా ! పురుషోత్తముడా ! రావణుని వధకొరకై దేవతలు ఈ విధము (అభిషేకవిఘ్నాదులు) చేసినట్లు ఇప్పుడే నాకు తెలిసినది. 18

మూ. సిద్ధార్థా ఖలు కౌసల్యా యా త్వాం రామ గృహం గతమ్,
వనాన్నివృత్తం సంహృష్టా ద్రక్ష్యతే శత్రుసూదనమ్. 19

ప్ర. అ. రామ=రామా ! వనాత్=వనమునుండి, నివృత్తమ్=మరలిన, శత్రుసూదనమ్=శత్రుసంహారకుడవైన, గృహమ్=గృహమును, గతమ్=పొందిన, త్వామ్=నిన్ను, యా=ఏ కౌసల్య, సంహృష్టా=సంతోషించినదై, ద్రక్ష్యతే=చూడగలదో, కౌసల్యా=అట్టి కౌసల్య, సిద్ధార్థా ఖలు=సిద్ధించిన ప్రయోజనము కలది కదా?

తా. రామా ! వనవాసమునుండి తిరిగి వచ్చి ఇల్లు చేరిన శత్రుసంహారకుడవైన నిన్ను చూడబోవుచున్న కౌసల్య అదృష్టవంతురాలు గదా?

మూ. సిద్ధార్థాః ఖలు తే రామ నరా యే త్వాం పురీం గతమ్,
రాజ్యే చైవాభిషిక్తం చ ద్రక్ష్యన్తే వసుధాధిపమ్. 20

ప్ర. అ. రామ=రామా ! పురీమ్=పురమును గూర్చి, గతమ్=వెళ్లిన, రాజ్యే=రాజ్యమునందు, అభిషిక్తం చ=అభిషేకించబడిన, త్వామ్=నిన్ను, వసుధాధిపమ్=మహారాజునుగా, యే నరాః=ఏ మానవులు, ద్రక్ష్యన్తే=చూడగలరో, తే=వారు, సిద్ధార్థాః ఖలు=కృతార్థులు కదా ?

తా. రామా ! అయోధ్యకు తిరిగి వెళ్ళిన నీవు రాజ్యాభిషిక్తుడవైన పిమ్మట నిన్ను మహారాజునుగా చూడగలిగిన ఆ జనులు కృతార్థులు కదా ?

మూ. అనురక్తేన బలినా శుచినా ధర్మచారిణా,
ఇచ్ఛేయం త్వామహం ద్రష్టుం భరతేన సమాగతమ్. 21

ప్ర. అ. అనురక్తేన=నీయందు ప్రేమ గలవాడు, బలినా=బలవంతుడు, శుచినా=పరిశుద్ధుడు, ధర్మచారిణా=ధర్మమును ఆచరించువాడు అయిన, భరతేన=భరతునితో, సమాగతమ్=కలిసిన, త్వామ్=నిన్ను, ద్రష్టుమ్=చూచుటకు, అహమ్=నేను, ఇచ్ఛేయమ్=ఇచ్ఛయించుదును.

తా. నీవు అనురాగవంతుడు, బలవంతుడు, పరిశుద్ధుడు, ధర్మము ఆచరించువాడు అయిన భరతునితో కలియగా చూడవలె నని నా కోరిక.21

మూ. చతుర్దశ సమాః సౌమ్య వనే నిర్యాతితాస్త్వయా,
వసతా సీతయా సార్ధం లక్ష్మణేన చ ధీమతా. 22

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! సీతయా సార్ధమ్=సీతతోను, ధీమతా=బుద్ధిమంతుడైన, లక్ష్మణేన చ=లక్ష్మణునితోను, వసతా=నివసించిన త్వయా=నీచేత, చతుర్దశ=పదునాలుగు, సమాః=సంవత్సరములు, వనే=వనమునందు, నిర్యాతితాః=గడపబడినది.

తా. ఓ ! సౌమ్యుడా ! నీవు సీతతోను బుద్ధిమంతుడైన లక్ష్మణునితోను కలిసి అరణ్యములో నివసించి పదునాలుగు సంవత్సరములు గడపినావు. 22

మూ. నివృత్తవనవాసోఽసి ప్రతిజ్ఞా పూరితా త్వయా,
రావణం చ రణే హత్వా దేవతాః పరితోషితాః. 23

ప్ర. అ. నివృత్తవనవాసః=పూర్తియైన వనవాసము కలవాడవు, అసి=అయితివి, త్వయా=నీచేత, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞ, పూరితా=పూరింపబడినది. రణే=యుద్ధమునందు, రావణమ్=రావణుని, హత్వా=చంపి, దేవతాః చ=దేవతలు కూడా, పరితోషితాః=సంతోషపెట్టబడినారు.

తా. వనవాసము పూర్తి చేసితివి. నీ ప్రతిజ్ఞ నిలుపుకొంటివి. యుద్ధములో రావణుని సంహరించి దేవతలకు సంతోషము కూడ కలిగించితివి. 23

మూ. కృతం కర్మ యశః శ్లాఘ్యం ప్రాప్తం తే శత్రుసూదన,
భ్రాతృభిః సహ రాజ్యస్థో దీర్ఘమాయురవాప్నుహి. 24

ప్ర. అ. శత్రుసూదన=శత్రుసంహారకుడా ! కర్మ=గొప్ప పని, కృతమ్=చేయబడినది. తే=నీకు (నీచేత), శ్లాఘ్యమ్=శ్లాఘింపదగిన, యశః=కీర్తి, ప్రాప్తమ్=పొందబడినది. భ్రాతృభిః సహ=సోదరులతో కూడ, రాజ్యస్థః=రాజ్యమునందున్నవాడవై, దీర్ఘమ్=దీర్ఘమైన, ఆయుః=ఆయుర్దాయమును, అవాప్నుహి=పొందుము.

తా. ఓ ! శత్రుసంహారకుడా ! గొప్ప పని చేసి శ్లాఘించతగిన కీర్తి సంపాదించితివి. సోదరులతో కూడ రాజ్యము పాలించుచు దీర్ఘాయుర్దాయవంతుడవు అగుము. 24

మూ. ఇతి బ్రువాణం రాజానం రామః ప్రాఞ్జలిరబ్రవీత్,
కురు ప్రసాదం ధర్మజ్ఞ కైకేయ్యా భరతస్య చ. 25

ప్ర. అ. ఇతి=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, రాజానమ్=రాజును గూర్చి, రామః=రాముడు, ప్రాఞ్జలిః=ఎత్తబడిన దోసిలి కలవాడై, అబ్రవీత్=పలికెను. ధర్మజ్ఞ=ధర్మములు ఎరిగిన వాడా ! కైకేయ్యాః=కైకేయియొక్క, భరతస్య చ=భరతునియొక్క, ప్రసాదమ్ అనుగ్రహమును, కురు చేయుము.

తా. ఇట్లు పలుకుచున్న రాజుతో రాముడు అంజలి ఘటించి ఇట్లనెను -- "ధర్మములు ఎరిగినవాడా ! కైకేయి విషయమునందు, భరతుని విషయమునందు అనుగ్రహము చూపుము." 25

మూ. సపుత్రాం త్వాం త్యజామీతి యదుక్తా కేకయీ త్వయా,
స శాపః కేకయీం ఘోరః సపుత్రాం న స్పృశేత్ ప్రభో. 26

ప్ర. అ. ప్రభో=ఓ ! ప్రభూ ! సపుత్రామ్=పుత్రునితో కూడిన, త్వామ్=నిన్ను, త్యజామీతి=విడచుచున్నాను అని, త్వయా=నీచేత, కేకయీ=కైకేయి, యత్=ఏ వాక్యము, ఉక్తా=చెప్పబడినదో, సః=ఆ, ఘోరః=ఘోరమైన, శాపః=శాపము, సపుత్రామ్=పుత్రునితో కూడిన, కేకయీమ్=కైకేయిని, న స్పృశేత్=స్పృశించకుండుగాక.

తా. "నిన్ను నీ పుత్రుణ్ణీ విడచివేయుచున్నాను" అని నీవు కైకేయితో ఏ మాట పలికితివో, ఆ ఘోరమైన శాపము పుత్రసహితురాలైన ఆమెను స్పృశించకుండుగాక. 26

మూ. తథేతి స మహారాజో రామముక్త్వా కృతాఞ్జలిమ్,
లక్ష్మణం చ పరిష్వజ్య పునర్వాక్యమువాచ హ. 27

ప్ర. అ. సః మహారాజః=ఆ మహారాజు, తథేతి=అట్లే అని, కృతాఞ్జలిమ్=చేయబడిన దోసిలి గల, రామమ్=రాముణ్ణి గూర్చి, ఉక్త్వా=పలికి, లక్ష్మణం చ=లక్ష్మణుని కూడ, పరిష్వజ్య=కౌగలించుకొని, పునః=మరల, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. దశరథమహారాజు అంజలి ఘటించి ఉన్న రామునితో అట్లే జరుగుగాక అని పలికి, లక్ష్మణుణ్ణి కూడ కౌగలించుకొని మరల ఇట్లు పలికెను.

మూ. రామం శుశ్రూషతా భక్త్యా వైదేహ్యా సహ సీతయా,
కృతా మమ మహాప్రీతిః ప్రాప్తం ధర్మఫలం చ తే. 28

ప్ర. అ. వైదేహ్యా=విదేహ రాజపుత్రియైన, సీతయా సహ=సీతతో కూడ, రామమ్=రాముణ్ణి, భక్త్యా=భక్తితో, శుశ్రూషతా=శుశ్రూష చేయుచున్న నీచేత, మమ=నాకు, మహాప్రీతిః=గొప్ప సంతోషము, కృతా=చేయబడినది. తే=నీకు, ధర్మఫలం చ=ధర్మఫలము కూడ, ప్రాప్తమ్=పొందబడినది.

తా. నీవు రాముణ్ణి, విదేహరాజపుత్రియైన సీతను సేవించుట ద్వారా నాకు చాల సంతోషము కలిగించినావు. ధర్మఫలమును పొందినావు. 28

మూ. ధర్మం ప్రాప్స్యసి ధర్మజ్ఞ యశశ్చ విపులం భువి,
రామే ప్రసన్నే స్వర్గం చ మహిమానం తథోత్తమమ్. 29

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మము తెలిసిన లక్ష్మణా ! ధర్మమ్=ధర్మమును, భువి=ఈ భూలోకమునందు, విపులమ్=అధికమైన, యశశ్చ=కీర్తినీ, ప్రాప్స్యసి=పొందగలవు. రామే=రాముడు, ప్రసన్నే=ప్రసన్నుడైనవాడగుచుండగా, స్వర్గం చ=స్వర్గమును, ఉత్తమమ్=ఉత్తమమైన, మహిమానమ్=గొప్పతనమును, పొందగలవు.

తా. ధర్మములు తెలిసిన ఓ ! లక్ష్మణా ! నీవు ధర్మమును, ఈ భూలోకమునందు అధికమైన యశస్సును పొందగలవు. రాముడు ప్రసన్నుడైనచో స్వర్గమును, ఉత్తమమైన గొప్పతనమును కూడ పొందగలవు. 29

మూ. రామం శుశ్రూష భద్రం తే సుమిత్రానన్దవర్ధన,
రామః సర్వస్య లోకస్య హితేష్వభిరతః సదా. 30

ప్ర. అ. సుమిత్రానన్దవర్ధన=సుమిత్రయొక్క ఆనందమును వృద్ధిపొందించువాడా ! తే=నీకు, భద్రమ్=మంగళ మగుగాక. రామమ్=రాముణ్ణి, శుశ్రూష=సేవించుము. రామః=రాముడు, సదా=ఎల్లప్పుడు, సర్వలోకస్య=సమస్త లోకముయొక్క, హితేషు=హితములయందు, అభిరతః=ఆసక్తుడు.

తా. లక్ష్మణా ! నీకు మంగళ మగు గాక. రామునకు సేవ చేయుచుండుము. రాముడు ఎల్లప్పుడు సకలలోకహితమునందు ఆసక్తి గలవాడు.

మూ. ఏతే సేన్ద్రాస్త్రయో లోకాః సిద్ధాశ్చ పరమర్షయః,
అభిగమ్య మహాత్మానమర్చన్తి పురుషోత్తమమ్. 31

ప్ర. అ. సేన్ద్రాః=ఇంద్రునితో కూడిన, ఏతే=ఈ, లోకాః=లోకములు, సిద్ధాశ్చ=సిద్ధులు, పరమర్షయః=మహర్షులు, మహాత్మానమ్=మహాత్ముడైన, పురుషోత్తమమ్=పురుషశ్రేష్ఠుడైన రాముణ్ణి, అభిగమ్య=సమీపించి, అర్చన్తి=పూజించుచున్నారు.

తా. ఇంద్రునితో కూడిన ఈ మూడులోకములు, సిద్ధులు, మహర్షులు, మహాత్ముడూ, ఉత్తమ పురుషుడూ అయిన ఈ రాముని సన్నిధి చేరి పూజించుచున్నారు. 31

మూ. ఏతత్తదుక్తమవ్యక్తమక్షరం బ్రహ్మ నిర్మితమ్,
దేవానాం హృదయం సౌమ్య గుహ్యం రామః పరంతప. 32

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! పరంతప=శత్రుసంహారకుడా !

అవ్యక్తమ్=వ్యక్తము కానిది, అక్షరమ్=నాశరహితము, దేవానామ్=దేవతలయొక్క, హృదయమ్=హృదయము, గుహ్యమ్=రహస్యమూ అయిన, తత్=ప్రసిద్ధమైన, ఏతత్=ఈ, బ్రహ్మ=పరబ్రహ్మయే, రామఃరాముడుగా, నిర్మితమ్=నిర్మింపబడిన దిగా, ఉక్తమ్=చెప్పబడినది.

తా. అవ్యక్తము, నాశరహితము, దేవతల హృదయము, రహస్యమూ అయిన బ్రహ్మయే రాముడుగా అవతరించె నని చెప్పుచున్నారు. 32

మూ. అవాప్తం ధర్మచరణం యశశ్చ విపులం త్వయా,
ఏనం శుశ్రూషతా భక్త్యా వైదేహ్యా సహ సీతయా. 33

ప్ర. అ. వైదేహ్యా=విదేహరాజపుత్రియైన, సీతయా సహ=సీతతో కూడ, ఏనమ్=ఈతనిని, భక్త్యా=భక్తితో, శుశ్రూషతా=శుశ్రూషచేయుచున్న, త్వయా=నీచేత, ధర్మాచరణమ్=ధర్మానుష్ఠానము, అవాప్తమ్=పొందబడినది. విపులమ్=అధికమైన, యశశ్చ=కీర్తి కూడ, పొందబడినది.

తా. సీతాసహితుడైన ఈ రాముణ్ణి భక్తితో సేవించుచున్న నీవు ధర్మానుష్ఠానమును, అధికమైన కీర్తిని పొందినావు. 33

మూ. ఇత్యుక్త్వా లక్ష్మణం రాజా స్నుషాం బద్ధాఞ్జలిం స్థితామ్,
పుత్రీత్యాభాష్య మధురం శనైరేనామువాచ హ. 34

ప్ర. అ. రాజా=రాజు, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, బద్ధాఞ్జలిమ్=కట్టబడిన దోసిలి కలదై, స్థితామ్=నిలచి ఉన్న, స్నుషామ్=కోడలిని, పుత్రి=ఓ ! పుత్రీ, ఇతి=అని, ఆభాష్య=పలకరించి, ఏనామ్=ఈమెను గూర్చి, శనైఃమెల్లగా, మధురమ్=మధురముగా, ఉవాచ=పలికెను.

తా. రాజు లక్ష్మణునితో ఇట్లు పలికి, అంజలి ఘటించి నిలచి ఉన్న కోడలిని "ఓ ! పుత్రీ !" అని పలకరించి, ఈమెతో మెల్లగా మధురముగా ఇట్లు పలికెను. 34

మూ. కర్తవ్యో న తు వైదేహి మన్యుస్త్యాగమిమం ప్రతి,
రామేణేదం విశుద్ధ్యర్థం కృతం వై త్వద్ధితైషిణా. 35

ప్ర. అ. వైదేహి=సీతా ! ఇమమ్=ఈ, త్యాగం ప్రతి=త్యాగమును గూర్చి, మన్యుఃకోపము, న తు కర్తవ్యఃచేయదగినది కాదు. త్వద్ధితైషిణా=నీ హితమును కోరుచున్న, రామేణ=రామునిచేత, ఇదమ్=ఇది, విశుద్ధ్యర్థమ్=విశుద్ధికొరకు, కృతమ్=చేయబడినది.

తా. సీతా ! రాముడు నిన్ను విడిచిపెట్టినందుకు కోపించకుము.

రాముడు నీ హితమునే కోరి విశుద్ధికొరకై ఇట్లు చేసినాడు. 35

మూ. సుదుష్కరమిదం పుత్రి తవ చారిత్రలక్షణమ్,
కృతం యత్తే ఽన్యనారీణాం యశో హ్యభిభవిష్యతి. 36

ప్ర. అ. పుత్రి=ఓ ! పుత్రీ ! తవ=నీయొక్క, చారిత్రలక్షణమ్=చరిత్ర అను స్వరూపము గల, యత్=ఏ, సుదుష్కరమ్=చాల చేయ శక్యము కాని పని, కృతమ్=చేయబడినదో, తే=నీయొక్క, ఇదమ్=ఇది, అన్యనారీణామ్= ఇతరస్త్రీలయొక్క, యశః=కీర్తిని, అభిభవిష్యతి=తిరస్కరించగలదు.

తా. పుత్రీ ! ఇతరు లెవ్వరికీ చేయశక్యము కాని చరిత్రరూపమైన ఏ కార్యమును నీవు చేసినావో ఇది ఇతరస్త్రీల కీర్తిని కప్పివేయును. 36

మూ. న త్వం కామం సమాధేయా భర్తృశుశ్రూషణం ప్రతి,
అవశ్యం తు మయా వాచ్యమేష తే దైవతం పరమ్. 37

ప్ర. అ. త్వమ్=నీవు, భర్తృశుశ్రూషణం ప్రతి=భర్తయొక్క సేవను గూర్చి, న సమాధేయా కామమ్= నిజముగా బోధించ దగిన దానవు కాదు. తు=కాని, మయా=నాచేత, అవశ్యమ్=తప్పక, వాచ్యమ్=చెప్పదగినది. ఏషః= ఈ భర్త, తే=నీకు, పరమ్=గొప్ప, దైవతమ్=దేవత.

తా. నీకు భర్తృశుశ్రూషను గూర్చి చెప్పవలసిన పని లేదనునది నిజమే; అయినను నేను చెప్పవలయును. ఈతడే నీకు పరమదేవత. 37

మూ. ఇతి ప్రతిసమాదిశ్య పుత్రౌ సీతాం చ రాఘవః,
ఇన్ద్రిలోకం విమానేన యయౌ దశరథో నృపః. 38

ప్ర. అ. రాఘవః=రఘువంశసంజాతుడైన, దశరథః నృపః=దశరథ మహారాజు, పుత్రౌ=పుత్రులను, సీతాం చ=సీతను, ఇతి=ఇట్లు, ప్రతిసమాదిశ్య= ఉపదేశించి, విమానేన=విమానముచేత, ఇన్ద్రిలోకమ్=ఇంద్రలోకమును గూర్చి, యయౌ=వెళ్లెను.

తా. రఘువంశసంజాతుడైన దశరథమహారాజు, పుత్రులకు, సీతకు ఇట్లు ఉపదేశించి విమానముపై ఇంద్రలోకమునకు వెళ్ళెను. 38

మూ. విమానమాస్థాయ మహానుభావః
శ్రియా చ సంహృష్టతనుర్నృపోత్తమః,
ఆమన్త్ర్య పుత్రౌ సహ సీతయా చ
జగామ దేవప్రవరస్య లోకమ్. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకోనవింశత్యధికశతతమః సర్గః.

ప్ర. అ. మహానుభావః=గొప్ప ప్రభావము గల, నృపోత్తమః=రాజులలో శ్రేష్ఠుడైన దశరథుడు, శ్రియా=కాంతితో కూడినవాడై, సంహృష్టతనుః=సంతోషించిన దేహము కలవాడై, సీతయా సహ=సీతతో కూడ, పుత్రౌ=పుత్రులను, ఆమన్త్ర్య=ఆమంత్రించి, విమానమ్=విమానమును, ఆస్థాయ=అధిష్ఠించి, దేవప్రవరస్య=ఇంద్రునియొక్క, లోకమ్=లోకమును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. గొప్ప ప్రభావము గలవాడు, శోభతో కూడిన వాడు రాజులలో ఉత్తముడూ అయిన దశరథుడు సంతోషించిన (పులకించిన) దేహము గలవాడై వెళ్లెద నని సీతారామలక్ష్మణులతో చెప్పి, విమాన మధిరోహించి స్వర్గలోకమునకు వెళ్లెను. 39

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటపందొమ్మిదవ సర్గ సమాప్తము.

# అథ వింశత్యధికశతతమః సర్గః

[రాముడు కోరగా ఇంద్రుడు మరణించిన వానరులను జీవింపచేయుట, దేవతలు స్వర్గమునకు వెళ్లిపోవుట, వానరసేన విశ్రమించుట.]

మూ. ప్రతిప్రయాతే కాకుత్థ్సే మహేన్ద్రోఽ పాకశాసనః,
అబ్రవీత్ పరమప్రీతో రాఘవం ప్రాఞ్జలిం స్థితమ్. 1

ప్ర. అ. కాకుత్థ్సే=దశరథుడు, ప్రతిప్రయాతే=తిరిగి వెళ్లినవాడగుచుండగా, పాకశాసనః=పాకాసుర సంహర్తయైన, మహేన్ద్రోఽ=మహేంద్రుడు, పరమప్రీతః=చాల సంతోషించినవాడై, ప్రాఞ్జలిమ్=బంధింపబడిన దోసిలి గల, స్థితమ్=నిలచి ఉన్న, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. దశరథుడు తిరిగి వెళ్లి పోయిన పిమ్మట, పాకాసురసంహారకుడైన దేవేంద్రుడు, చాల సంతోషించుచు, అంజలి ఘటించి నిలచి ఉన్న రామునితో ఇట్లు పలికెను. 1

మూ. అమోఘం దర్శనం రామ తవాస్మాకం నరర్షభ,
ప్రీతియుక్తాఃస్మ తేన త్వం బ్రూహి యన్మనసేప్సితమ్. 2

ప్ర. అ. నరర్షభ=మనుష్యశ్రేష్ఠుడా! రామ=రామా ! తవ=నీకు, అస్మాకమ్=మాయొక్క, దర్శనమ్=దర్శనము, అమోఘమ్=వ్యర్థము కానిది. ప్రీతియుక్తాఃస్మ=సంతోషముతో కూడిన వారము, స్మ=అయి ఉన్నాము. తేన=అందుచేత, మనసా=నీ మనస్సుచేత, యత్=ఏది, ఈప్సితమ్=పొంద కోరబడుచున్నదో దానిని, త్వమ్=నీవు, బ్రూహి=చెప్పుము.

తా. మానవులలో శ్రేష్ఠుడవైన రామా ! నీకు లభించిన మా దర్శనము వ్యర్థము కాకూడదు. నీ విషయమున సంతోషముతో ఉన్నాము. నీ కేమి కావలెనో చెప్పుము. 2

మూ. ఏవముక్తో మహేన్ద్రేణ ప్రసన్నేన మహాత్మనా,
సుప్రసన్నమనా హృష్టో వచనం ప్రాహ రాఘవః. 3

ప్ర. అ. ప్రసన్నేన=ప్రసన్నుడైన, మహాత్మనా=మహాత్ముడైన, మహేన్ద్రేణ=మహేంద్రునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, రాఘవః=రాముడు,

సుప్రసన్నాత్మా=మిక్కిలి ప్రసన్నమైన మనస్సు కలవాడై, హృష్టః=సంతోషించినవాడై, వచనమ్=వచనమును, ప్రాహ=పలికెను.

తా. మహాత్ముడైన మహేంద్రుడు ప్రసన్నుడై ఇట్లు పలుకగా రాముడు చాల ప్రసన్నమైన మనస్సు గలవాడై సంతోషించి ఇట్లు పలికెను. 3

మూ. యది ప్రీతిః సముత్పన్నా మయి తే విబుధేశ్వర,
వక్ష్యామి కురు మే సత్యం వచనం వదతాం వర. 4

ప్ర. అ. వదతాం వర=మాటలాడు వారిలో శ్రేష్ఠుడా ! విబుధేశ్వర=దేవేంద్రుడా ! తే=నీకు, మయి=నాయందు, ప్రీతిః=ప్రేమ, సముత్పన్నా యది=పుట్టినట్లయితే, వక్ష్యామి=చెప్పెదను, మే=నాయొక్క, వచనమ్=వచనమును, సత్యమ్=సత్యమైనదానినిగా, కురు=చేయుము.

తా. మాటలాడువారిలో శ్రేష్ఠుడ వైన దేవేంద్రా ! నీకు నాయందు ప్రేమ కలిగినచో నేను చెప్పబోవు దానిని సత్యము చేయుము. 4

మూ. మమ హేతోః పరాక్రాన్తా యే గతా యమసాదనమ్,
తే సర్వే జీవితం ప్రాప్య సముత్తిష్ఠన్తు వానరాః. 5

ప్ర. అ. మమ హేతోఃనా నిమిత్తమై, పరాక్రాన్తాఃపరాక్రమించిన, యేఏ, వానరాఃవానరులు, యమసాదనమ్=యమలోకమును గూర్చి, గతాఃవెళ్లినారో, తే సర్వే=వాళ్లందరూ, జీవితమ్=జీవితమును, ప్రాప్య=పొంది, సముత్తిష్ఠన్తు=లేచెదరుగాక.

తా. నా నిమిత్తమైన పరాక్రమము చూపి యమలోకమునకు వెళ్లిన వానరు లందరూ మరల జీవితమును పొంది లేచెదరుగాక. 5

మూ. మత్కృతే విప్రయుక్తా యే పుత్రైర్దారైశ్చ వానరాః,
తాన్ ప్రీతమనసః సర్వాన్ ద్రష్టుమిచ్ఛామి మానద. 6

ప్ర. అ. మానద=గౌరవమును ఇచ్చువాడా ! మత్కృతే=నా నిమిత్తమై, యేఏ, వానరాఃవానరులు, పుత్రైఃపుత్రులతోను, దారైశ్చ=భార్యలతోను, విప్రయుక్తాఃవియోగము పొందినారో, తాన్=వారిని, సర్వాన్=అందరినీ, ప్రీతమనసఃసంతోషించుచున్న మనస్సులు కలవారినిగా, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. గౌరవమును ఇచ్చువాడా ! నా నిమిత్తమై పుత్రులకు, భార్యలకూ దూరమైన వానరు లందరు సంతోషించిన మనస్సులతో ఉండగా వాళ్లను చూడవలెనని కోరుచున్నాను. 6

మూ. విక్రాన్తాశ్చాపి శూరాశ్చ న మృత్యుం గణయన్తి చ,
కృతయత్నా విపన్నాశ్చ జీవయైనాన్ పురందర. 7

ప్ర. అ. విక్రాన్తాః చ=విక్రమించినవారు, శూరాశ్చ=శూరులు, మృత్యుమ్=మృత్యువును, న గణయన్తి చ=లెక్కచేయరు. కృతయత్నాః=చేయబడిన ప్రయత్నము కలవారై, విపన్నాః చ=ఆపద చెందినారు. పురందర=దేవేంద్రా !ఏతాన్=వీళ్ళను, జీవయ=జీవింపచేయుము.

తా. ఈ వానరు లందరు శూరులు, పరాక్రమము చూపించినవారు, మరణమును లెక్కచేయరు. అట్టి వారు యుద్ధము చేయుచు మరణించినారు. దేవేంద్రా ! వాళ్ల నందరినీ జీవింపచేయుము. 7

మూ. మత్ప్రియేష్వభిరక్తాశ్చ న మృత్యుం గణయన్తి యే,
త్వత్ప్రిసాదాత్సమేయుస్తే వరమేతమహం వృణే. 8

ప్ర. అ. మత్ప్రియేషు=నా ప్రియములయందు, అభిరక్తాః=ఆసక్తి గల, యే=ఏ వానరులు, మృత్యుమ్=మృత్యువును, న గణయన్తి=లెక్కచేయరో, తే=వాళ్లు, త్వత్ప్రిసాదాత్=నీ అనుగ్రహమువలన, సమేయుః=వచ్చెదరు గాక. అహమ్=నేను, ఏతమ్=ఈ, వరమ్=వరమును, వృణే=కోరుచున్నాను.

తా. నాకు ప్రియము చేయుటకై ఏ వానరులు మృత్యువును కూడ లెక్కచేయలేదో వాళ్ళందరు నీ అనుగ్రహమువలన తిరిగి వచ్చెదరు గాక. నేను ఈ వరమును కోరుచున్నాను. 8

మూ. నీరుజో నిర్వ్రణాంశ్చైవ సంపన్నబలపౌరుషాన్,
గోలాఙ్గూలాంస్తథర్క్షాంశ్చ ద్రష్టుమిచ్ఛామి మానద. 9

ప్ర. అ. మానద=గౌరవమును ఇచ్చువాడా ! గోలాఙ్గూలాన్=కొండముచ్చులను, తథా=మరియు, ఋక్షాంశ్చ=ఎలుగుబంట్లను, నీరుజః=రోగములేనివాటిని గాను, నిర్వ్రణాంశ్చైవ=వ్రణములు లేనివాటిని గాను, సంపన్నబలపౌరుషాన్=సమృద్ధమైన బలపౌరుషములు గలవాటిని గాను, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. వానరులే కాక గోలాంగూలములు, భల్లూకములు కూడ ఏ రోగమూ లేక, గాయములు లేక, బలపౌరుషములతో నిండి ఉండగా చూడగోరుచున్నాను.9

మూ. అకాలే చాపి పుష్పాణి మూలాని చ ఫలాని చ,
నద్యశ్చ విమలాస్తత్ర తిష్ఠేయుర్యత్ర వానరాః. 10

ప్ర. అ. వానరాః=వానరులు, యత్ర=ఎక్కడ, తిష్ఠేయుః=ఉందురో,

తత్ర=అక్కడ, అకాలే చాపి=అకాలమునందు కూడ, పుష్పాణి=పుష్పములు, మూలాని చ=మూలములు, ఫలాని చ=ఫలములు, విమలాః=నిర్మలములైన, నద్యశ్చ=నదులూ, ఉందుగాక.

తా. ఈ వానరులు ఎక్కడెక్కడ నివసించెదరో అక్కడ అకాలమునందు కూడ పుష్పఫలములు, నిర్మలమైన ఉదకము కల నదులు ఉందుగాక. 10

మూ. శ్రుత్వా తు వచనం తస్య రాఘవస్య మహాత్మనః,
మహేన్ద్రిః ప్రత్యువాచేదం వచనం ప్రీతిసంయుతమ్. 11

ప్ర. అ. మహాత్మనః=మహాత్ముడైన, తస్య=ఆ, రాఘవస్య=రామునియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా తు=విని, మహేన్ద్రిః=మహేంద్రుడు, ప్రీతిసంయుతమ్=ప్రేమతో కూడిన, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. మహాత్ముడైన ఆ రాముడు పలికిన మాటలు విని మహేంద్రుడు సంతోషముతో మరల ఇట్లు పలికెను. 11

మూ. మహానయం వరస్తాత యస్త్వయోక్తో రఘూత్తమ,
ద్విర్మయా నోక్తపూర్వం చ తస్మాదేతద్భవిష్యతి. 12

ప్ర. అ. తాత=నాయనా ! రఘూత్తమ=రామా ! యః=ఏది, త్వయా=నీచేత, ఉక్తః=చెప్పబడినదో, అయమ్=ఈ, వరః=వరము, మహాన్=చాల గొప్పది. మయా=నాచేత, ద్విః=రెండుమార్లు, న ఉక్తపూర్వమ్=పూర్వమెన్నడూ చెప్పబడలేదు, తస్మాత్=ఆ కారణమువలన, ఏతత్=ఇది, ఏవమ్=ఇట్లు, భవిష్యతి=కాగలదు.

తా. నాయనా ! రామా ! నీవు అడిగిన ఈ వరము చాల గొప్పది. నేను ఎన్నడూ రెండు మాటలు పలకలేదు. అందువలన నీవు కోరి నట్లు జరుగగలదు. 12

మూ. సముత్తిష్ఠన్తు తే సర్వే హతా యే యుధి రాక్షసైః,
ముక్తాశ్చ సహ గోపుచ్ఛైర్నిక్కృత్తాననబాహవః. 13

ప్ర. అ. యే=ఎవరు, యుధి=యుద్ధమునందు, రాక్షసైః=రాక్షసులచేత, హతాః=చంపబడిరో, తే సర్వే=ఆ వానరులందరు, నిక్కృత్తాననబాహవః=ఛేదింపబడిన ముఖములు బాహువులు గలవారు, గోపుచ్ఛైః=గోపుచ్ఛములతో కూడ, ముక్తాశ్చ=భల్లూకములు, సముత్తిష్ఠన్తు=లేచుదురుగాక.

తా. యుద్ధములో రాక్షసులచేత చంపబడిన వానరు లందరు,

భల్లూకములు, గోపుచ్ఛములు, ముఖములు బాహువులు తెగి పడి ఉన్న వానరాదులు లేచెదరుగాక. 13

మూ. నీరుజో నిర్వ్రణాశ్చైవ సంపన్నబలపౌరుషాః,
సముత్థాస్యన్తి హరయః సుప్తా నిద్రాక్షయే యథా. 14

ప్ర. అ. హరయః=వానరులు, నీరుజఃరోగము లేనివారై, నిర్వ్రణా శ్చైవ=వ్రణములు లేనివారై, సంపన్నబలపౌరుషాఃసమృద్ధమైన బలపౌరుషములు గలవారై, సుప్తాఃనిద్రపోయినవారు, నిద్రాక్షయే యథా=నిద్ర అయిపోయిన తరువాత వలె, సముత్థాస్యన్తి=లేవగలరు.

తా. వానరులు ఏ రోగములూ లేనివారై, గాయములు లేనివారై అధికమైన బలపౌరుషములతో, నిద్రించినవాళ్లు నిద్రానంతరము లేచినట్లు లేచెదరు.

మూ. సుహృద్భిర్బాన్ధవైశ్చైవ జ్ఞాతిభిః స్వజనేన చ,
సర్వ ఏవ సమేష్యన్తి సంయుక్తాః పరయా ముదా. 15

ప్ర. అ. సర్వే ఏవ=అందరూ, పరయా=గొప్ప, ముదా=సంతోషముతో, సంయుక్తాఃకూడినవారై, సుహృద్భిఃమిత్రులతోను, బాన్ధవైశ్చైవ=బంధువులతోను, జ్ఞాతిభిఃజ్ఞాతులతోను, స్వజనేన=తమ కుటుంబమువారితోను, సమేష్యన్తి=కలవ గలరు.

తా. అందరూ గొప్ప సంతోషముతో తమ మిత్రులతోను, బంధువులతోను, జ్ఞాతులతోను, కుటుంబమువారితోను కలసికొనగలరు. 15

మూ. అకాలే పుష్పశబలాః ఫలవన్తశ్చ పాదపాః,
భవిష్యన్తి మహేష్వాస నద్యశ్చ సలిలాయుతాః. 16

ప్ర. అ. మహేష్వాస=గొప్ప ధనస్సు కలవాడా ! పాదపాఃవృక్షములు, అకాలే=అకాలమునందు, పుష్పశబలాఃపుష్పములతో చిత్రవర్ణము కలవిగాను, ఫలవన్తశ్చ=ఫలములు కలవిగాను, భవిష్యన్తి=కాగలవు. నద్యశ్చ=నదులు కూడ, సలిలాయుతాఃనీటితో కూడినవి కాగలవు.

తా. గొప్ప ధనస్సు ధరించిన రామా ! అకాలములో కూడ వృక్షములు పుష్పములచేత విచిత్రవర్ణము కలవిగాను, ఫలములతో నిండినవిగాను కాగలవు. నదులు జలములతో నిండి యుండును. 16

మూ. సవ్రణైః ప్రథమం గాత్రైరిదానీం నిర్వ్రణైః సమైః,
తతః సముత్థితాః సర్వే సుప్త్వేవ హరియూథపాః, 17
బభూవుర్వానరాః సర్వే కిం స్వేతదితి విస్మితాః.

ప్ర. అ. తతః=అటు పిమ్మట, సర్వే=సమస్తమైన, హరియూథపాః=వానరసేనానాయకులు, ప్రథమమ్=పూర్వము, సవ్రణైఃగాయములతో కూడిన, ఇదానీమ్=ఇప్పుడు, నిర్వ్రణైఃగాయములు లేనివై, సమైఃసమములుగా ఉన్న, గాత్రైఃశరీరములతో, సుప్తోవ=నిద్రించి వలె, సముత్థితాఃలేచిరి. సర్వే=సమస్తమైన, వానరాఃఆ వానరులు, ఏతత్=ఇది, కిం ను=ఏమిటి, ఇతి=అని, విస్మితాఃఅశ్చర్యము చెందినవారు, బభూవుఃఅయిరి.

తా. పిమ్మట ఆ వానరప్రముఖు లందరూ పూర్వము గాయములతో నిండి ఉండి ఇప్పుడు గాయములు పోవుటచే సమముగా ఉన్న శరీరములతో నిద్రనుండి లేచినట్లు లేచిరి. ఆ వానరులందరు ఇది ఏమిటని ఆశ్చర్యము చెందిరి. 17

మూ. కాకుత్థ్సం పరిపూర్ణార్థం దృష్ట్వా సర్వే సురోత్తమాః, 18
అబ్రువన్ పరమప్రీతాః స్తుత్వా రామం సలక్ష్మణమ్.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, సురోత్తమాఃదేవతాశ్రేష్ఠులు, పరిపూర్ణార్థమ్=పరిపూర్ణమైన ప్రయోజనము గల, కాకుత్థ్సమ్=రాముణ్ణి, దృష్ట్వా=చూచి, పరమప్రీతాఃచాల సంతోషించినవారై, సలక్ష్మణమ్=లక్ష్మణసహితుడైన, రామమ్=రాముణ్ణి, స్తుత్వా=స్తుతించి, అబ్రువన్=పలికిరి.

తా. ఆ దేవతాప్రముఖు లందరు కార్యమునందు సఫలుడైన రాముణ్ణి చూచి, చాల సంతోషించి, లక్ష్మణసహితుడైన ఆ రాముణ్ణి స్తుతించి ఇట్లు పలికిరి. 18

మూ. గచ్ఛాయోధ్యామితో రాజన్ విసర్జయ చ వానరాన్, 19
మైథిలీం సాన్త్వయస్వైనామనురక్తాం యశస్వినీమ్.

ప్ర. అ. రాజన్=రాజా ! ఇతఃఇక్కడినుండి, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, గచ్ఛ=వెళ్లుము. వానరాన్=వానరులను, విసర్జయ చ=విడువుము. అనురక్తామ్=నీయందు అనురాగము గల, యశస్వినీమ్=కీర్తిమంతురాలైన, ఏనామ్=ఈ, మైథిలీమ్=సీతను, సాన్త్వయస్వ=ఓదార్చుము.

తా. రాజా ! ఇక్కడినుండి అయోధ్యకు వెళ్లుము. వానరులను వారి స్థానములకు పంపివేయుము. నీయందు అనురాగము గల కీర్తిమంతురాలైన ఈ సీతను ఓదార్చుము. 19

మూ. భ్రాతరం భరతం పశ్య త్వచ్ఛోకాద్వ్యథితచారిణమ్, 20
శత్రుఘ్నం చ మహాత్మానం మాతృః సర్వాః పరంతప,
అభిషేచయ చాత్మానం పౌరాన్హత్వా ప్రహర్షయ. 21

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడా ! త్వచ్ఛోకాత్=నిన్ను గూర్చిన శోకమువలన, వ్రతచారిణమ్=వ్రతమును ఆచరించుచున్న, భ్రాతరమ్=సోదరుడైన, భరతమ్=భరతుణ్ణి, మహాత్మానమ్=మహాత్ముడైన, శత్రుఘ్నం చ=శత్రుఘ్నుణ్ణి, సర్వాః=సమస్తమైన, మాతృః=తల్లులను, పశ్య=చూచుము. ఆత్మానమ్=తనను, అభిషేచయ=అభిషిక్తుని చేయించుకొనుము. గత్వా=వెళ్లి, పౌరాన్=పౌరులను, ప్రహర్షయ=సంతోషింపచేయుము.

తా. ఓ ! శత్రుసంహారకుడా ! నిన్ను గూర్చిన శోకములో వ్రతమును (నియమములు) ఆచరించుచున్న నీ సోదరుడైన భరతుణ్ణి, మహాత్ముడైన శత్రుఘ్నుణ్ణి, అందరు తల్లులనూ చూడుము. వెళ్లి పట్టాభిషిక్తుడవై పౌరులకు ఆనందము కలిగించుము. 20, 21

మూ. ఏవముక్త్వా సహస్రాక్షో రామం సౌమిత్రిణా సహ,
విమానైః సూర్యసంకాశైర్యయౌ హృష్టః సురైః సహ. 22

ప్ర. అ. సహస్రాక్షః=దేవేంద్రుడు, సౌమిత్రిణా సహ=లక్ష్మణునితో కూడిన, రామమ్=రాముణ్ణి గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, హృష్టః=సంతోషించినవాడై, సురైః సహ=దేవతలతో కూడ, సూర్యసంకాశైః=సూర్యునితో సమానములైన, విమానైః=విమానములతో, యయౌ=వెళ్లెను.

తా. దేవేంద్రుడు లక్ష్మణసహితుడైన రామునితో ఇట్లు పలికి, సంతోషించుచు, ఇతరదేవత లందరితో కూడ సూర్యునివంటి విమానములపై వెళ్లెను. 22

మూ. అభివాద్య చ కాకుత్స్థః సర్వాంస్తాంస్త్రిదశోత్తమాన్,
లక్ష్మణేన సహ భ్రాత్రా వాసమాజ్ఞాపయత్తదా. 23

ప్ర. అ. తదా=అప్పుడు, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడిన, కాకుత్స్థః=రాముడు, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, త్రిదశోత్తమాన్=దేవతాప్రముఖులను, అభివాద్య=నమస్కరించి, వాసమ్=నివాసమును, ఆజ్ఞాపయత్=ఆజ్ఞాపించెను.

తా. అప్పుడు లక్ష్మణసమేతుడైన రాముడు ఆ దేవత లందరికీ నమస్కరించి వానరు లందరినీ తమ స్థానములందు విశ్రమించుటకై ఆజ్ఞాపించెను.

మూ. తతస్తు సా లక్ష్మణరామపాలితా
మహాచమూర్హృష్టజనా యశస్వినీ,

శ్రియా జ్వలన్తీవిరరాజ సర్వతో
నిశా ప్రణీతేవ హి శీతరశ్మినా. 24

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే వింశత్యధికశతతమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, లక్ష్మణరామపాలితా=రామలక్ష్మణులచేత పాలింపబడిన, హృష్టజనా=సంతోషించిన జనులు గల, యశస్వినీ=కీర్తి గల, సా=ఆ, మహాచమూఃగొప్ప సేన, శ్రియా=శోభతో, జ్వలన్తీ=ప్రజ్వలించుచున్నదై, శీతరశ్మినా=చంద్రునిచేత, ప్రణీతా=ప్రకాశింపచేయబడిన, నిశేవ=రాత్రి వలె, సర్వతః=అన్ని వైపులా, విరరాజ=ప్రకాశించెను.

తా. అప్పుడు రామలక్ష్మణులచే రక్షింపబడుచున్న, సంతోషించిన జనులు గల, కీర్తి గల, ఆ మహాసేన శోభతో ప్రజ్వలించుచున్నదా అన్నట్లు చంద్రునిచే ప్రకాశింపచేయబడిన రాత్రివలె అంతటా ప్రకాశించెను. 24

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరవైయవ సర్గ సమాప్తము.

# అథ ఏకవింశత్యధికశతతమః సర్గః

[రాముడు అయోధ్యకు వెళ్లుటకు ఉద్యుక్తు డగుట. రాముని ఆజ్ఞచేత విభీషణుడు పుష్పకమును తీసికొనివచ్చుట.]

మూ. తాం రాత్రిముషితం రామం సుఖోదితమరిందమమ్,
అబ్రవీత్ ప్రాఞ్జలిర్వాక్యం జయం పృష్ట్వా విభీషణః. 1

ప్ర. అ. తామ్=ఆ, రాత్రిమ్=రాత్రిని, ఉషితమ్=ఉన్న, సుఖోదితమ్=సుఖముగా మేల్కొనిన, అరిందమమ్=శత్రుసంహారకుడైన, రామమ్=రాముణ్ణి, విభీషణః=విభీషణుడు, జయమ్=జయమును, పృష్ట్వా=అడిగి, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆ రాత్రి అక్కడ శయనించి సుఖముగా మేల్కొనిన శత్రు సంహారకుడైన రాముని వద్దకు వెళ్లి విభీషణుడు జయశబ్దము పలుకుచు, దోసిలి కట్టి నమస్కరించి ఇట్లు పలికెను. 1

మూ. స్నానాని చాఙ్గరాగాణి వస్త్రాణ్యాభరణాని చ,
చన్దనాని చ మాల్యాని దివ్యాని వివిధాని చ. 2
అలంకారవిదశ్చైతా నార్యః పద్మనిభేక్షణాః,
ఉపస్థితాస్త్వాం విధివత్ స్నాపయిష్యన్తి రాఘవ. 3

ప్ర. అ. రాఘవ=రామా ! అలంకారవిదః=అలంకరించుటయందు నేర్పు గల, పద్మనిభేక్షణాః=పద్మములతో సమానములైన నేత్రములు గల, ఏతాః=ఈ, నార్యః=స్త్రీలు, స్నానాని=స్నానపు సాధనములైన, అఙ్గరాగాణి=శరీరమునకు పూసుకొను సుగంధ ద్రవ్యములను, వస్త్రాణి=వస్త్రములను, ఆభరణాని చ=ఆభరణములను, చన్దనాని చ=చందనములను, దివ్యాని=దివ్యములైన, వివిధాని=అనేక విధములైన, మాల్యాని చ=పుష్పమాలలను, గ్రహించి, ఉపస్థితాః=వచ్చినారు. త్వామ్=నిన్ను, విధివత్=యథా శాస్త్రముగా, స్నాపయిష్యన్తి=స్నానము చేయించెదరు.

తా. రామా ! అలంకరించుటలో నేర్పు గల, పద్మముల వంటి నేత్రములు గల ఈ స్త్రీలు స్నానసాధనములైన అంగరాగములను, వస్త్రములను, ఆభరణములను, చందనములను, దివ్యములైన అనేకవిధములైన మాలికలను తీసికొని వచ్చి ఉన్నారు. వీళ్ళు యథోచితముగా నీకు స్నానము చేయించెదరు.

మూ. ఏవముక్తస్తు కాకుత్థ్సః ప్రత్యువాచ విభీషణమ్,
హరీన్ సుగ్రీవముఖ్యాంస్త్వం స్నానేనోపనిమన్త్రయ. 4

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, కాకుత్థ్సః=రాముడు, విభీషణమ్=విభీషణుణ్ణి గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను. త్వమ్=నీవు, సుగ్రీవముఖ్యాన్=సుగ్రీవుడు మొదలైన, హరీన్=వానరులను, స్నానేన=స్నానముచేత, ఉపనిమన్త్రయ=ఆహ్వానించుము.

తా. ఆ మాటలు విని రాముడు విభీషణునితో ఇట్లు పలికెను. నీవు సుగ్రీవుడు మొదలైన వానరులను స్నానముకొరకై ఆహ్వానించుము. 4

మూ. స తు తామ్యతి ధర్మాత్మా మమ హేతోః సుఖోచితః,
సుకుమారో మహాబాహుర్భరతః సత్యసంశ్రయః. 5

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడు, సుఖోచితః=సుఖములకు అలవాటుపడినవాడు, సుకుమారః=సుకుమారుడు, మహాబాహుః=గొప్ప బాహువులు గలవాడు, సత్యసంశ్రయః=సత్యమునకు ఆశ్రయము అయిన, సః భరతః=ఆ భరతుడు, మమ హేతోః=నా మూలమున, తామ్యతి=శ్రమపడుచున్నాడు.

తా. ధర్మాత్ముడు, సుఖములకు అలవాటు పడినవాడు, సుకుమారుడు, మహాబాహువు, సత్యమునకు ఆశ్రయభూతుడు అయిన భరతుడు నా నిమిత్తమై శ్రమపడుచున్నాడు. 5

మూ. తం వినా కైకయీపుత్రం భరతం ధర్మచారిణమ్,
న మే స్నానం బహుమతం వస్త్రాణ్యాభరణాని చ. 6

ప్ర. అ. కైకయీపుత్రమ్=కైకేయీపుత్రుడైన, ధర్మచారిణమ్=ధర్మమును ఆచరించుచున్న, తం భరతం వినా=ఆ భరతుడు లేకుండగా, మే=నాకు, స్నానమ్=స్నానము, న బహుమతమ్=ఇష్టముకాదు. స్త్రాణి=వస్త్రములు, ఆభరణాని చ=ఆభరణములు ఇష్టములు కావు.

తా. ధర్మమును ఆచరించుచున్న ఆ కైకేయీపుత్రుడైన భరతుడు లేకుండగా నాకు స్నానము గాని, వస్త్రములు గాని, అలంకారములు గాని ఇష్టములు కావు. 6

మూ. ఏతత్ పశ్య యథా క్షిప్రం ప్రతిగచ్ఛామ తాం పురీమ్,
అయోధ్యాం గచ్ఛతో హ్యేష పన్థాః పరమదుర్గమః. 7

ప్ర. అ. తాం పురీమ్=ఆ పట్టణమును గూర్చి, యథా=ఎట్లు, ప్రతిగచ్ఛామ=తిరిగి వెళ్లెదమో, ఏతత్=దీనిని, పశ్య=చూడుము. అయోధ్యామ్=ఆ

యోధ్యను గూర్చి, గచ్ఛతః=నడచి వెళ్ళువానికి, ఏషః పన్థాఃఈ మార్గము, పరమదుర్గమఃహి=చాల వెళ్ళుటకు కష్టమైనది కదా?

తా. అయోధ్యానగరమునకు శీఘ్రముగా వెళ్ళు ఉపాయమును చూడుము. కాలినడకతో అయోధ్యకు వెళ్లువారికి ఈ మార్గము చాల ప్రయాణమునకు కష్టమైనది కదా? 7

మూ. ఏవముక్తస్తు కాకుత్థ్సం ప్రత్యువాచ విభీషణః,
అహ్నా త్వాం ప్రాపయిష్యామి తాం పురీం పార్థివాత్మజ. 8

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తఃపలకబడిన, విభీషణఃవిభీషణుడు, కాకుత్థ్సమ్=రాముణ్ణి గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను. పార్థివాత్మజ=రాజకుమారా ! త్వామ్=నిన్ను, తాం పురీమ్=ఆ పట్టణమును, అహ్నా=ఒకదినముచేత, ప్రాపయిష్యామి=పొందించెదను.

తా. విభీషణుడు రాముని మాటలు విని ఇట్లు పలికెను. రామా ! ఒక్క దినములో నిన్ను అయోధ్యానగరము చేర్చెదను. 8

మూ. పుష్పకం నామ భద్రం తే విమానం సూర్యసంనిభమ్,
మమ భ్రాతుఃకుబేరస్య రావణేన బలీయసా. 9
మూ. హృతం నిర్జిత్య సంగ్రామే కామగం దివ్యముత్తమమ్,
త్వదర్థం పాలితం చేదం తిష్ఠత్యతులవిక్రమ. 10

ప్ర. అ. అతులవిక్రమ=సాటి లేని పరాక్రమము గలవాడా, సూర్య సంనిభమ్=సూర్యునితో సమానము, కామగమ్=ఇష్టము ప్రకారము వెళ్లునది, దివ్యమ్=దివ్యము, ఉత్తమమ్=ఉత్తమము అయిన, పుష్పకం నామ=పుష్పక మను, మమ=నా యొక్క, భ్రాతుఃసోదరుడైన, కుబేరస్య=కుబేరుని యొక్క, విమానమ్=విమానము,బలీయసా=అధిక బలవంతుడైన, రావణేన=రావణుని చేత, సంగ్రామే=యుద్ధమునందు,యుద్ధములో ంచి, హృతమ్=హరించబడినది. తే=నీకు, భద్రమ్=మంగళ మగుగాక. ఇదమ్=ఇది, త్వదర్థమ్=నీకొరకై, పాలితమ్=పాలించ బడివదై, తిష్ఠతి=ఉన్నది.

తా. సాటిలేని పరాక్రమము గల రామా ! సూర్యునితో సమానము, ఇచ్ఛను అనుసరించి ప్రయాణము చేయునది, ఉత్తమము అయిన పుష్పక మను, నా సోదరుడైన కుబేరుని దివ్యమైన విమానము నధికబలవంతుడైన రావణుడు యుద్ధములో జయించిహరించినాడు. దానిని నీకొరకై రక్షించి ఉంచినాను. నీకు భద్ర మగుగాక. 9, 10.

మూ. తదిదం మేఘసంకాశం విమానమిహ తిష్ఠతి,
యేన యాస్యసి యానేన త్వమయోధ్యాం గతజ్వరః. 11

ప్ర. అ. మేఘసంకాశమ్=మేఘముతో సమానమైన, తత్=ఆ, ఇదమ్=ఈ, విమానమ్=విమానము, ఇహ=ఇక్కడ, తిష్ఠతి=ఉన్నది. యేన యానేన=ఏ విమానముచేత, త్వమ్=నీవు, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, విగతజ్వరః=పోయిన బాధ కలవాడవై, యాస్యసి=వెళ్లగలవో.

తా. అట్టి ఈ మేఘమువంటి విమానము ఇక్కడ ఉన్నది. నీవు ఎట్టి దిగులు లేక ఈ విమానముపై అయోధ్యకు వెళ్లవచ్చును. 11

మూ. అహం తే యద్యనుగ్రాహ్యో యది స్మరసి మే గుణాన్,
వస తావదిహ ప్రాజ్ఞ యద్యస్తి మయి సౌహృదమ్. 12

ప్ర. అ. ప్రాజ్ఞ=బుద్ధిమంతుడా ! తే=నీకు, అహమ్=నేను, అనుగ్రాహ్యః యది=అనుగ్రహింపదగినవాడ నైనచో, మే=నాయొక్క, గుణాన్=గుణములను, స్మరసి యది=స్మరించుచున్నట్లయితే, మయి=నాయందు, సౌహృదమ్=ప్రేమ, అస్తి యది=ఉన్నట్లయితే, ఇహ=ఇక్కడ, వస తావత్=నివసించుము.

తా. ప్రజ్ఞాశాలివైన రామా ! నీకు నామీద అనుగ్రహమున్నచో, నా గుణములను నీవు స్మరించుచున్నచో, నాయందు స్నేహభావ మున్నచో ఇక్కడ ఉండుము. 12

మూ. లక్ష్మణేన సహ భ్రాత్రా వైదేహ్యా భార్యయా సహ,
అర్చితః సర్వకామైస్త్వం తతో రామ గమిష్యసి. 13

ప్ర. అ. రామ=రాముడా ! భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, భార్యయా=భార్యయైన, వైదేహ్యా సహ=సీతతో కూడ, త్వమ్=నీవు, సర్వకామైః =సమస్తకామములచే, అర్చితః=పూజింపబడినవాడవై, తతః=అటు పిమ్మట, గమిష్యసి=వెళ్ళగలవు.

తా. రామా ! సోదరుడైన లక్ష్మణునితోను, భార్యయైన సీతతోను కలిసిన నీవు నాచేత అన్ని భోగ్యవస్తువులు సమర్పించి పూజింపబడినవాడవై అటుపిమ్మట వెళ్లవచ్చును. 13

మూ. ప్రీతియుక్తస్య విహితాం ససైన్యః ససుహృద్గణః,
సత్క్రియాం రామ మే తావద్గృహాణ త్వం మయోద్యతామ్.

ప్ర. అ. రామ=రామా ! ససైన్యః=సైన్యముతోకూడిన, ససుహృద్గణః=మిత్రుల గణముతో కూడిన, త్వమ్=నీవు, మయా=నాచేత, ఉద్యతామ్=ఏర్పరుపబడిన,

విహితామ్=యథాశాస్త్రముగా చేయబడిన, ప్రీతియుక్తస్య=సంతోషముతో కూడిన, మే=నాయొక్క, సత్క్రియామ్=సత్కారమును, గృహాణ తావత్=గ్రహించుము.

తా. రామా ! సైన్యముతోను, మిత్రగణముతోను కూడిన నీవు నేను ఏర్పరచిన, యథాశాస్త్రముగా సమర్పింపబడిన, సంతోషముతో కూడిన నా ఈ సత్కారమును స్వీకరింపుము. 14

మూ. ప్రణయాద్బహుమానాచ్చ సౌహార్దేన చ రాఘవ,
ప్రసాదయామి ప్రేష్యోఽహం న ఖల్వాజ్ఞాపయామి తే. 15

ప్ర. అ. రాఘవ=రామా ! ప్రణయాత్=ప్రేమవలన, బహుమానాచ్చ=గౌరవభావమువలన, సౌహార్దేన చ= స్నేహముచేత, ప్రసాదయామి=బ్రతిమాలుచున్నాను. అహమ్=నేను, ప్రేష్యః=కింకరుడను. తే=నీకు, నాజ్ఞాపయామి ఖలు=ఆజ్ఞాపించుట లేదు.

తా. రామా ! ప్రేమవలన, గౌరవమువలన, స్నేహమువలన నిన్ను బ్రతిమాలుచున్నాను. నేను నీ భృత్యుడను. నీకు ఆజ్ఞాపించుటలేదు. 15

మూ. ఏవముక్తస్తతో రామః ప్రత్యువాచ విభీషణమ్,
రక్షసాం వానరాణాం చ సర్వేషామేవ శృణ్వతామ్. 16

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, రామః=రాముడు, తతః=అటుపిమ్మట, విభీషణమ్=విభీషణుణ్ణి గూర్చి, రక్షసామ్=రాక్షసులు, వానరాణాం చ=వానరులు, సర్వేషామ్=అందరూ, శృణ్వతామ్=వింటూండగా, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. రాముడు ఆ మాటలు విని, రాక్షసులు వానరులు అందరూ వినుచుండగా విభీషణునితో ఇట్లు పలికెను. 16

మూ. పూజితోఽస్మి త్వయా వీర సాచివ్యేన పరంతప,
సర్వాత్మనా చ చేష్టాభిః సౌహార్దేన పరేణ చ. 17

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడవైన, వీర=వీరుడా ! సాచివ్యేన=సాహాయ్యముచేతను, చేష్టాభిః=పనులచేతను, పరేణ=అధికమైన, సౌహార్దేన చ=స్నేహముచేతను, సర్వాత్మనా=అన్ని విధాలచేత, త్వయా=నీచేత, పూజితః అస్మి=పూజింపబడితిని.

తా. శత్రుసంహారకుడవైన ఓ ! వీరుడా ! ఆలోచనలలో సాహాయ్యము చేయుటచేత, పనులచేత, అత్యధికమైన స్నేహముచేత నీవు అన్ని విధాలా నన్ను పూజించితివి. 17

మూ. న ఖల్వేతన్న కుర్యాం తే వచనం రాక్షసేశ్వర,
తం తు మే భ్రాతరం ద్రష్టుం భరతం త్వరతే మనః. 18

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసరాజా ! తే=నీయొక్క, ఏతత్=ఈ, వచనమ్=వచనమును, న కుర్యామితి న ఖలు=చేయ నను మాట లేదు. తు=కాని, భ్రాతరమ్=సోదరుడైన, తమ్=ఆ, భరతమ్=భరతుణ్ణి, ద్రష్టుమ్=చూచుటకు, మనః=మనస్సు, త్వరతే=తొందరపడుచున్నది.

తా. రాక్షసరాజా ! నీవు చెప్పినట్లుగా నేను చేయకపోవుట అనేది లేదు; కాని నా మనస్సు సోదరుడైన ఆ భరతుని చూడవలె నని తొందరపడుచున్నది. 18

మూ. మాం నివర్తయితుం యోఽసౌ చిత్రకూటముపాగతః,
శిరసా యాచతో యస్య వచనం న కృతం మయా. 19
కౌసల్యాం చ సుమిత్రాం చ కైకేయీం చ యశస్వినీమ్,
గుహం చ సుహృదం చైవ పౌరాన్ జనపదైః సహ. 20

ప్ర. అ. యః అసౌ=ఏ ఈ భరతుడు, మామ్=నన్ను, నివర్తయితుమ్=మరల్చుటకు, చిత్రకూటమ్=చిత్రకూటపర్వతమును గూర్చి, ఉపాగతః=వచ్చినాడో, శిరసా=శిరస్సుచేత, యాచతః=యాచించుచున్న, యస్య=ఎవనియొక్క, వచనమ్=వచనము, మయా=నాచేత, న కృతమ్=చేయబడలేదో (అట్టి భరతుణ్ణి), కౌసల్యాం చ=కౌసల్యను, సుమిత్రాం చ=సుమిత్రను, యశస్వినీమ్=కీర్తి గల, కైకేయీం చ=కైకేయిని, సుహృదమ్=మిత్రుడైన, గుహం చ=గుహుణ్ణి, జానపదైః సహ=గ్రామవాసులతో కూడిన, పౌరాన్=పౌరులను, (చూడవలె నని మనస్సు తొందరపడుచున్నది.)

తా. ఏ భరతుడు నన్ను వెనుకకు తీసికొని వెళ్లుటకై చిత్రకూటమునకు వచ్చినాడో, తల వంచి నమస్కరించుచు నన్ను ప్రార్థించిన ఏ భరతుని మాట ప్రకారము నేను చేయలేదో, అట్టి భరతుణ్ణి, కౌసల్యను, సుమిత్రను, కీర్తి గల కైకేయిని, మిత్రుడైన గుహుణ్ణి, పౌరులను, జానపదులను చూచుటకై నా మనస్సు తొందరపడుచున్నది. 19, 20

మూ. అనుజానీహి మాం సౌమ్య పూజితోఽస్మి విభీషణ,
మన్యుర్న ఖలు కర్తవ్యః సఖే త్వాం చానుమానయే. 21

ప్ర. అ. సౌమ్య=ఓ సౌమ్యుడా ! విభీషణ=విభీషణా ! మామ్=నన్ను, అనుజానీహి=అనుమతించుము. పూజితః అస్మి=పూజించబడితిని. సఖే=మిత్రుడా, మన్యుః=కోపము, న కర్తవ్యః ఖలు=చేయదగినది కాదు. త్వామ్=నిన్ను,

అనుమానయే చ=బ్రతిమాలుకొనుచున్నాను.

తా. సౌమ్యుడా ! విభీషణా ! నాకు అనుజ్ఞ ఇమ్ము. వీవు వమ్ను పూజించినట్లే. మిత్రుడా ! కోపింపకుము, నిన్ను బ్రతిమాలుకొనుచువ్నాము. 21

మూ. ఉపస్థాపయ మే శీఘ్రం విమానం రాక్షసేశ్వర,
కృతకార్యస్య మే వాసః కథం స్యాదిహ సంమతః. 22

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసరాజా ! శీఘ్రమ్=శీఘ్రముగా, మే=వాకు, విమానమ్=విమానమును, ఉపస్థాపయ=తెప్పించుము. కృతకార్యస్య=చేయబడిన కార్యము గల, మే=నాకు, ఇహ=ఇక్కడ, వాసః=నివాసము, కథమ్=ఎట్లు, సంమతః=యుక్తము, స్యాత్=అగును?

తా. విభీషణా ! వెంటనే విమానమును తెప్పించుము. పని పూర్తి అయిన తరువాత నేను ఇక్కడ ఉండుట యుక్తము కాదు కదా ? 22

మూ. ఏవముక్తస్తు రామేణ రాక్షసేన్ద్రో విభీషణః,
విమానం సూర్యసంకాశమాజుహావ త్వరాన్వితః. 23
తతః కాఞ్చనచిత్రాఙ్గం వైదూర్యమణివేదికమ్,
కూటాగారైః పరిక్షిప్తం సర్వతో రజతప్రభమ్, 24
పాణ్డురాభిః పతాకాభిర్ధ్వజైశ్చ సమలంకృతమ్,
కాఞ్చనం కాఞ్చనైర్హర్మ్యైర్మహాపద్మవిభూషితైః. 25
ప్రకీర్ణం కిఙ్కిణీజాలైర్ముక్తామణిగవాక్షకమ్,
ఘణ్టాజాలైః పరిక్షిప్తం సర్వతో మధురస్వనమ్. 26
తం మేరుశిఖరాకారం నిర్మితం విశ్వకర్మణా,
బృహద్భిర్భూషితం హర్మ్యైర్ముక్తారజతశోభితైః. 27
తలైః స్ఫటికచిత్రాఙ్గైర్వైదూర్యైశ్చ వరాసనైః,
మహార్హాస్తరణోపేతైరుపపన్నం మహాధనైః. 28

ప్ర. అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలుకబడిన, రాక్షసేన్ద్రో=రాక్షసరాజైన, విభీషణః=విభీషణుడు, త్వరాన్వితః=తొందరతో కూడినవాడై, తతః=అటుపిమ్మట, కాఞ్చనచిత్రాఙ్గమ్=బంగారముచేత చిత్రవర్ణములైన అవయవములు గలది, వైదూర్యమణివేదికమ్=వైదూర్యమాణిక్యముల వికారమైన వేదికలు కలది, కూటాగారైః=మండపములతో, పరిక్షిప్తమ్=వ్యాప్తము, సర్వతః=అంతటా, రజతప్రభమ్=వెండి కాతి గలది, పాణ్డురాభిః=తెల్లనైన, పతాకాభిః=పతాకలచేతను, ధ్వజైశ్చ=ధ్వజములచేతను, సమలంకృతమ్=అలంకరింపబడినది, కాఞ్చనమ్=బంగా

రము వికారము, హేమపద్మవిభూషితైః=బంగారు పద్మములచేత అలంకరించబడిన, కాఞ్చనైః=బంగారము వికారములైన, హర్మ్యైః=మేడలచేత, అలంకరించబడినది, కిఙ్కిణీజాలైః=చిరుగంటల సముదాయములతో, ప్రకీర్ణమ్=వ్యాప్తము, ముక్తామణిగవాక్షకమ్=ముత్యముల మణుల వికారములైన కిటికీలు గలది, ఘణ్టాజాలైః=ఘంటల సముదాయములచేత, పరిక్షిప్తమ్=వ్యాప్తము, సర్వతః=అన్ని వైపులా, మధురస్వనమ్=మధురమైన ధ్వని గలది, మేరు శిఖరాకారమ్=మేరు పర్వతశిఖరమువంటి ఆకారము గలది, విశ్వకర్మణా=విశ్వకర్మచేత,నిర్మితమ్=నిర్మించబడినది, ముక్తారజత శోభితైః=ముత్యములచేతను, వెండిచేతను శోభింపచేయబడిన, బృహద్భిః=పెద్దవైన, హర్మ్యైః=మేడలచేత, శోభితమ్=ప్రకాశింపచేయబడినది, స్ఫటికచిత్రాఙ్గైః=స్ఫటికమాటిక్యములతో విచిత్రములైన భాగములు గల, తలైః=క్రింది ప్రదేశములతోనూ, వైడూర్యైః=వైడూర్యమాణిక్యవికారములైన, మహాధనైః=గొప్ప వెల గల, మహార్హాస్తరణోపేతైః=గొప్ప విలువ గల అస్తరణములతో కూడిన, వరాసనైః=శ్రేష్ఠములైన ఆసనములతో, ఉపేతమ్=కూడినది అయిన, తమ్=ఆ, విమానమ్=విమానమును, ఆజుహావ=పిలచెను.

తా. రాముని మాటలు విని రాక్షసేంద్రుడైన విభీషణుడు తొందరపడుచు సూర్యునితో సమానమైన ఆ విమానమును పిలచెను. దాని భాగములు బంగారముచేత విచిత్రములుగా ఉండెను. అంతటా వెండి కాంతితో కూడిన ఆ విమానమునందు చుట్టు ప్రక్కల వైడూర్యమాణిక్యవికారములైన అరుగులు, మండపములు, తెల్లని పతాకలచేత, ధ్వజములచేత అలంకరింపబడెను. ఆ బంగారు విమానములో బంగారు పద్మాలచేత అలంకరించబడిన బంగారు మేడలు ఉండెను. ముత్యముల, మణుల కిటికీలు గల ఆ విమానము చుట్టూ చిరుగంటలు, గంటలూ కట్టి ఉండుటచే మధురముగా ధ్వని చేయుచుండెను. విశ్వకర్మ నిర్మించిన ఆ విమానము మేరుపర్వతశిఖరము వలె ఉండెను. ముత్యములతోను, వెండితోను ప్రకాశించుచున్న పెద్ద మేడలతో అది అలంకృతమై ఉండెను. దాని క్రింది ప్రదేశమునందలి భాగములు స్ఫటికమాణిక్యములతో విచిత్రములుగా ఉండెను. దానియందు అంతటా మంచి విలువ గల ఆస్తరణములు కప్పిన, అమూల్యములైన, వైడూర్యమణివికారములైన శ్రేష్ఠములైన ఆసనములు అమర్చబడి ఉండెను. 23 - 28

మూ. ఉపస్థితమనాధృష్యం తద్విమానం మనోజవమ్,
నివేదయిత్వా రామాయ తస్థౌ తత్ర విభీషణః. 29

ప్ర. అ. అనాధృష్యమ్=ఎదిరింప శక్యము కానిది, మనోజవమ్=మనోవేగము గలదీ అయిన, తత్=ఆ, విమానమ్=విమానమును, ఉపస్థితమ్=వచ్చినదానినిగా, రామాయ=రామునకు, నివేదయిత్వా=తెలిపి, విభీషణః=విభీషణుడు, తత్ర=అక్కడ,

తస్థౌ=నిలచెను.

తా. మనోవేగము వంటి వేగము గల, ఎదిరింప శక్యము కాని ఆ విమానము వచ్చినట్లు రామునకు తెలిపి విభీషణుడు అక్కడ నిలచెను. 29

మూ. తత్పుష్పకం కామగమం విమాన
ముపస్థితం భూధరసంనికాశమ్,
దృష్ట్వా తదా విస్మయమాజగామ
రామః ససౌమిత్రిరుదారసత్త్వః. . 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ఏకవింశత్యధికశతతమః పర్గః.

ప్ర. అ. తదా=అప్పుడు, ససౌమిత్రిః=లక్ష్మణునితోకూడిన, ఉదార సత్త్వః=అధికమైన బలము గల, రామః=రాముడు, ఉపస్థితమ్=వచ్చిన, కామగ మమ్=ఇచ్ఛానుసారముగా ప్రయాణము చేయు, భూధరసంనికాశమ్=పర్వతముతో సమానమైన, తత్=ఆ, పుష్పకమ్=పుష్పక మను, విమానమ్=విమానమును, దృష్ట్వా=చూచి, విస్మయమ్=ఆశ్చర్యమును, ఆజగామ=పొందెను.

తా. గొప్ప బలము గల లక్ష్మణసమేతుడైన రాముడు అక్కడకు వచ్చిన, ఇచ్ఛానుసారము ప్రయాణము చేయు, పర్వతము వలె ఉన్న ఆ పుష్పకవిమానమును చూచి ఆశ్చర్యము చెందెను. 30

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరువదియొకటవ సర్గ సమాప్తము.

# అథ ద్వావింశత్యధిక శతతమః సర్గః

[రాముని ఆజ్ఞచేత విభీషణుడు వానరులను బాగుగా సత్కరించుట; రాముడు విభీషణుణ్ణి వానరులను కూడా తీసికొని పుష్పకముపై అయోధ్యకు బయలుదేరుట.]

మూ. ఉపస్థితం తు తం కృత్వా పుష్పకం పుష్పభూషితమ్,
అవిదూరే స్థితో రామమిత్యువాచ విభీషణః. 1

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, పుష్పభూషితమ్=పుష్పములచేత అలంకరింపబడిన, తమ్=ఆ, పుష్పకమ్=పుష్పకమును, ఉపస్థితమ్=వచ్చినదానినిగా, కృత్వా=చేసి, అవిదూరే=సమీపమునందు, స్థితః=నిలచినవాడై, రామమ్=రాముణ్ణి గూర్చి, ఇతి=ఇట్లు, ఉవాచ=పలికెను.

తా. విభీషణుడు పుష్పములచేత అలంకరింపబడిన ఆ పుష్పకవిమానము తెప్పించి రాముని దగ్గర నిలచి ఆతనితో ఇట్లు పలికెను. 1

మూ. స తు బద్ధాఞ్జలిపుటో వినీతో రాక్షసేశ్వరః,
అబ్రవీత్త్వరయోపేతః కిం కరోమీతి రాఘవమ్. 2

ప్ర. అ. సః రాక్షసేశ్వరః=ఆ విభీషణుడు, వినీతః=వినయసంపన్నుడై, బద్ధాఞ్జలిపుటః=కట్టబడిన దోసిలి కలవాడై, త్వరయా=తొందరతో, ఉపేతః=కూడినవాడై, కిమ్=ఏమి, కరోమి=చేయుదును, ఇతి=అని, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. ఆ విభీషణుడు చేతులు జోడించి, వినీతుడై, తొందరపడుచు రామునితో "ఇంకా ఏమి చేయుదును?" అని పలికెను. 2

మూ. తమబ్రవీన్మహాతేజా లక్ష్మణస్యోపశృణ్వతః,
విమృశ్య రాఘవో వాచమిదం స్నేహపురస్కృతమ్. 3

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రాఘవః=రాముడు, విమృశ్య=విమర్శించి, లక్ష్మణస్య=లక్ష్మణుడు, ఉపశృణ్వతః=వినుచుండగా, తమ్=ఆతనిని గూర్చి, స్నేహపురస్కృతమ్=స్నేహపూర్వకమైన, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. గొప్ప తేజస్సు గల రాముడు విమర్శించి, లక్ష్మణుడు వినుచుండగా,

ఆ విభీషణునితో స్నేహపూర్వకముగా ఇట్లు పలికెను. 3

మూ. కృతప్రయత్నకర్మాణః సర్వ ఏవ వనేచరాః,
రత్నైరర్థైశ్చ వివిధైః సంపూజ్యన్తాం విభీషణ. 4

ప్ర. అ. విభీషణ=విభీషణుడా ! కృతప్రయత్నకర్మాణః=చేయబడిన ప్రయత్నము కర్మా గల, సర్వే=సమస్తమైన, వనేచరాః=వానరులు, రత్నైః=రత్నములచేతను, వివిధైః=అనేక విధములైన, అర్థైశ్చ=ధనములచేతను, సంపూజ్యన్తామ్=పూజింపబడుదురుగాక.

తా. విభీషణా ! గొప్ప ప్రయత్నము పనులు చేసిన ఈ వానరులందరికీ రత్నములూ, అనేకవిధములైన ధనములూ ఇచ్చి సత్కరించుము. 4

మూ. సహామీభిస్త్వయా లఙ్కా నిర్జితా రాక్షసేశ్వర,
హృష్టైః ప్రాణభయం త్యక్త్వా సంగ్రామేష్వనివర్తిభిః. 5

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసరాజా ! హృష్టైః=సంతోషించినవారు, ప్రాణభయమ్=ప్రాణభయమును, త్యక్త్వా=విడచి, సంగ్రామేషు=యుద్ధములందు, అనివర్తిభిః=వెనుకకు మరలనివారూ అయిన, అమీభిః సహ=వీళ్ళతో కలిసి, త్వయా=నీచేత, లఙ్కా=లంక, నిర్జితా=జయింపబడినది.

తా. విభీషణా ! ఉత్సాహవంతులు, యుద్ధములలో ప్రాణభయము విడచినవారు వెనుకకు మరలనివారు అయిన ఈ వానరులతో కలిసి నీవు లంకను జయించినావు. 5

మూ. త ఇమే కృతకర్మాణః సర్వ ఏవ వనౌకసః,
ధనరత్నప్రదానేన కర్మైషాం సఫలం కురు. 6

ప్ర. అ. తే=అట్టి, ఇమే=ఈ, వనౌకసః=వానరులు, సర్వే ఏవ=అందరూ, కృతకర్మాణః=చేయబడిన కర్మగలవారు. ధనరత్నప్రదానేన=ధనముయొక్క రత్నములయొక్క దానముచేత, ఏషామ్=వీరియొక్క, కర్మ=కర్మను, సఫలమ్=సఫలమైనదానినిగా, కురు=చేయుము.

తా. ఈ వానరు లందరూ పని చేసినవారే. వీరికి ధనములను, శ్రేష్ఠవస్తువులను ఇచ్చి వీరు చేసిన కర్మను సఫలము చేయుము. 6

మూ. ఏవం సంమానితాశ్చైతే నన్ద్యమానా యథా త్వయా,
భవిష్యన్తి కృతజ్ఞేన నిర్వృతా హరియూథపాః. 7

ప్ర. అ. యథా=ఎట్లు, నన్ద్యమానాః=సంతోషపెట్టబడుదురో, ఏవమ్=ఈ

విధముగా, కృతజ్ఞేన=కృతజ్ఞుడవైన, త్వయా=నీచేత, సంమానితాఃగౌరవించబడిన, ఏతే=ఈ, హరియూథపాఃవానరసేనాధిపతులు, నిర్వృతాఃసంతోషించినవారు, భవిష్యన్తి=కాగలరు.

తా. కృతజ్ఞుడవైన నీవు సంతోషము కలుగు విధముగా ఈ వానరవీరులకు సంమానము చేసినచో వీరందరూ ఆనందింతురు. 7

మూ. త్యాగినం సంగ్రహీతారం సానుక్రోశం జితేన్ద్రియమ్,
సర్వే త్వామభిగచ్ఛన్తి తతఃసంబోధయామి తే. 8

ప్ర. అ. త్యాగినమ్=దానగుణము కలవాడవు, సంగ్రహీతారమ్=దగ్గరకు చేర్చువాడవు, సానుక్రోశమ్=జాలి కలవాడవు, జితేన్ద్రియమ్=జయించబడిన ఇంద్రియములు కలవాడవు అయిన, త్వామ్=నిన్ను, సర్వే=అందరూ, అభిగచ్ఛన్తి=చేరుదురు. తతఃఆ కారణమువలన, తే=నీకు, సంబోధయామి=చెప్పుచున్నాను.

తా. నీవు త్యాగశీలుడవు, అందరిని దగ్గరకు చేర్చుకొనువాడవు (లేదా ధనము సంపాదించువాడవు), దయ కలవాడవు, జితేంద్రియుడవు అయినచో అందరూ నీ దగ్గరకు చేరుదురు. అందుచేతనే నేను ఇట్లు చెప్పుచున్నాను. 8

మూ. హీనం రతిగుణైఃసర్వైరభిహన్తారమాహవే,
సేనా త్యజతి సంవిగ్నా నృపతిం తం నరేశ్వర. 9

ప్ర. అ. నరేశ్వర=రాజా ! సర్వైఃసమస్తమైన, రతిగుణైఃప్రేమ కల్గించు గుణములతో, హీనమ్=హీనుడూ, ఆహవే=యుద్ధమునందు, హన్తారమ్=చంపువాడూ అయిన, తం నృపతిమ్=అట్టి రాజును, సేనా=సేన, త్యజతి=విడచివేయును.

తా. రాజా ! ప్రేమించదగిన గుణము లేవీ లేక యుద్ధములకు తీసికొని వెళ్లి చంపించే రాజును సైన్యము విడచివేయును. 9

మూ. ఏవముక్తస్తు రామేణ వానరాంస్తాన్విభీషణః,
రత్నార్థసంవిభాగేన సర్వానేవాభ్యపూజయత్. 10

ప్ర. అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తఃపలకబడిన, విభీషణఃవిభీషణుడు, సర్వానేవ=సమస్తమైన, తాన్ వానరాన్=ఆ వానరులను, రత్నార్థసంవిభాగేన=రత్నముయొక్క, ధనముయొక్క పంచుటచేత, అభ్యపూజయత్=పూజించెను.

తా. విభీషణుడు రాముని మాటలు విని ఆ వానరులందరికీ రత్నములు, ధనము ఇచ్చి పూజించెను. 10

మూ. తతస్తాన్ పూజితాన్ దృష్ట్వా రత్నార్థైర్హరియూథపాన్,
ఆరురోహ తదా రామస్తద్విమానమనుత్తమమ్. 11

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రత్నార్థైః=రత్నములచేత, ధనములచేత, తాన్ హరియూథపాన్=ఆ వానరసేనానాయకులను, పూజితాన్=పూజింపబడినవారినిగా, దృష్ట్వా=చూచి, రామః=రాముడు, తదా=అప్పుడు, అనుత్తమమ్=శ్రేష్ఠమైన, తత్=ఆ, విమానమ్=విమానమును, ఆరురోహ=ఎక్కెను.

తా. పిమ్మట ఆ వానరసేనాయకు లందరూ రత్నములచేత, ధనముచేత పూజింపబడి నట్లు చూచి రాముడు అప్పుడు అత్యుత్తమమైన ఆ విమానమును ఎక్కెను. 11

మూ. అజ్కేనాదాయ వైదేహీం లజ్జమానాం యశస్వినీమ్,
లక్ష్మణేన సహ భ్రాత్రా విక్రాన్తేన ధనుష్మతా. 12

ప్ర. అ. లజ్జమానామ్=సిగ్గుపడుచున్న, యశస్వినీమ్=కీర్తి గల, వైదేహీమ్=సీతను, అజ్కేన=అంకముచేత, ఆదాయ=గ్రహించి, విక్రాన్తేన=పరాక్రమవంతుడు, ధనుష్మతా=ధనస్సు కలవాడూ అయిన, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహా=లక్ష్మణునితో కూడ (విమానము నెక్కెను).

తా. సిగ్గుపడుచున్న కీర్తిమంతురాలైన సీతను సమీపమున కూర్చుండ బెట్టుకొని పరాక్రమవంతుడు, ధనుర్ధనుడు అయిన, సోదరుడైన లక్ష్మణునితో కూడ విమాన మెక్కెను. 12

మూ. అబ్రవీత్స విమానస్థః పూజయన్ సర్వవానరాన్,
సుగ్రీవం చ మహావీర్యం కాకుత్స్థః సవిభీషణమ్. 13

ప్ర. అ. సః కాకుత్స్థః=ఆ రాముడు, విమానస్థః=విమానమునందున్నవాడై, సర్వవానరాన్=సమస్తవానరులను, సవిభీషణమ్=విభీషణునితో కూడిన, మహావీర్యమ్=గొప్ప పరాక్రమము గల, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణి, పూజయన్=పూజించుచు, అబ్రవీత్=పలికెను.

తా. ఆ రాముడు విమానమునందు ఉండి, సకల వానరులను, మహావీర్యవంతుడైన సుగ్రీవుణ్ణి, విభీషణుణ్ణి పూజించుచు(ఆదరించుచు) ఇట్లు పలికెను. 13

మూ. మిత్రకార్యం కృతమిదం భవద్భిర్వానరర్షభాః,
అనుజ్ఞాతా మయా సర్వే యథేష్టం ప్రతిగచ్ఛత. 14

ప్ర. అ. వానరర్షభాః=వానరశ్రేష్ఠులారా ! భవద్భిః=మీచేత, ఇదమ్=ఈ,

మిత్రకార్యమ్=మిత్రుని కార్యము, కృతమ్=చేయబడినది. సర్వే=మీరందరూ, మయా=నాచేత, అనుజ్ఞాతాః=అనుజ్ఞ ఇవ్వబడినారు. యథేష్టమ్=మీ ఇష్టము ప్రకారము, ప్రతిగచ్ఛత=తిరిగి వెళ్లండి.

తా. వానరశ్రేష్ఠులారా ! మీరు మిత్రుని కార్యము సాధించినారు. నేను మీకందరికీ అనుజ్ఞ ఇచ్చుచున్నాను. మీ కిష్టమైన విధముగా తిరిగి వెళ్లుడు.14

మూ. యత్తు కార్యం వయస్యేన స్నిగ్ధేన చ హితేన చ,
కృతం సుగ్రీవ తత్సర్వం భవతా ధర్మభీరుణా. 15
కిష్కింధాం ప్రతియాహ్యాశు స్వసైన్యేనాభిసంవృతః.

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా ! స్నిగ్ధేన=స్నేహము గల, హితేన చ=హితుడైన, వయస్యేన=స్నేహితునిచేత, యత్ తు=ఏది, కార్యమ్=చేయ దగినదో, తత్=అది, సర్వమ్=అంతా, ధర్మభీరుణా=ధర్మముపిషయమునందు భయము గల, భవతా=నీచేత, కృతమ్=చేయబడినది. ఆశు=శీఘ్రముగా, స్వసైన్యేన=నీ సైన్యముతో, అభిసంవృతః=కూడినవాడవై, కిష్కింధామ్=కిష్కింధను గూర్చి, యాహి=వెళ్లుము.

తా. సుగ్రీవా ! స్నేహముగల, హితము కోరు స్నేహితుడు చేయవలసిన దంతా ధర్మము విషయమునందు భయము గల నీవు చేసినావు. నీ సైన్యముతో కూడి శీఘ్రముగా కిష్కింధకు వెళ్లుము. 15

మూ. స్వరాజ్యే వస లఙ్కాయాం మయా దత్తే విభీషణ, 16
న త్వాం ధర్షయితుం శక్తాः సేన్ద్రా అపి దివౌకసः.

ప్ర. అ. విభీషణ=విభీషణుడా ! లఙ్కాయామ్=లంకయందు, మయా=నాచేత, దత్తే=ఇవ్వబడిన, స్వరాజ్యే=స్వరాజ్యమునందు, వస=నివసించుము. సేన్ద్రాః=ఇంద్రునితో కూడిన, దివౌకసః అపి=దేవతలు కూడ, త్వామ్=నిన్ను, ధర్షయితుమ్=ఎదిరించుటకు, న శక్తాః=సమర్థులు కారు.

తా. విభీషణా ! నీవు లంకలో నే నిచ్చిన నీ రాజ్యములో నివసించుము. ఇంద్రునితో కూడ దేవతలు కూడ నిన్ను ఎదిరింపజాలరు. 16

మూ. అయోధ్యాం ప్రతియాస్యామి రాజధానీం పితుర్మమ, 17
అభ్యనుజ్ఞాతుమిచ్ఛామి సర్వానామన్త్రయామి వః.

ప్ర. అ. మమ పితుః=నా తండ్రియొక్క, రాజధానీమ్=రాజధానియైన, అయోధ్యాం ప్రతి=అయోధ్యను గూర్చి, యాస్యామి=వెళ్లెదను, అభ్యనుజ్ఞాతుమ్=అనుజ్ఞ ఇచ్చుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. వః=మిమ్ములను, సర్వాన్=అందరినీ,

ఆమంత్రయామి=ఆమంత్రించుచున్నాను.

తా. నా తండ్రి రాజధానియైన అయోధ్యకు వెళ్లెదను. అనుజ్ఞను కోరుచున్నాను. మీ అందరి దగ్గరా సెలవు తీసికొనుచున్నాను. 17

మూ. ఏవముక్తాస్తు రామేణ హరీన్ద్రా హరయస్తథా, 18
ఊచుః ప్రాఞ్జలయః సర్వే రాక్షసశ్చ విభీషణః.

ప్ర. అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తాః=పలకబడిన, హరీన్ద్రాః=వానరనాయకులు, తథా=మరియు, హరయః=వానరులు, రాక్షసః=రాక్షసుడైన, విభీషణశ్చ=విభీషణుడు, సర్వే=అందరూ, ప్రాఞ్జలయః=కట్టబడిన దోసిళ్లు కలవారై, ఊచుః=పలికిరి.

తా. రాముని మాటలు విని వానరనాయకులు, వానరులు, విభీషణుడు వీరందరూ కూడా చేతులు జోడించి ఇట్లు పలికిరి. 18

మూ. అయోధ్యాం గన్తుమిచ్ఛామః సర్వాన్ నయతు నో భవాన్, 19
ముద్యుక్తా విచరిష్యామో వనాన్యుపవనాని చ.

ప్ర. అ. అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, గన్తుమ్=వెళ్లుటకు, ఇచ్ఛామః=కోరుచున్నాము. భవాన్=నీవు, సర్వాన్=సమస్తమైన, నః=మమ్ములను, నయతు=తీసికొనివెళ్లెదవు గాక. ముద్యుక్తాః=సంతోషముతో కూడిన వారమై, వనాని=వనములను, ఉపవనాని చ=ఉద్యానములను, విచరిష్యామః=సంచరించెదము.

తా. మేము కూడ అయోధ్యకు వెళ్లవలె నని కోరుచున్నాము. మమ్ముల నందరినీ కూడ తీసికొని వెళ్లుము. సంతోషముతో వనాలలోను, ఉద్యానవనాలలోను సంచరించెదము. 19

మూ. దృష్ట్వా త్వామభిషేకార్హం కౌసల్యామభివాద్య చ, 20
అచిరాదాగమిష్యామః స్వగృహాన్నృపసత్తమ.

ప్ర. అ. నృపసత్తమ=రాజశ్రేష్ఠుడా ! అభిషేకార్హమ్=అభిషేకముచేత తడిసిన, త్వామ్=నిన్ను, దృష్ట్వా=చూచి, కౌసల్యామ్=కౌసల్యను, అభివాద్య చ=నమస్కరించి, అచిరాత్=శీఘ్రముగా, స్వగృహాన్=మా గృహములను గూర్చి, ఆగమిష్యామః=వచ్చెదము.

తా. రాజశ్రేష్ఠుడా ! పట్టాభిషిక్తుడ వైన నిన్ను చూచి, కౌసల్యకు నమస్కరించి, శీఘ్రముగా ఇంటికి వెళ్లిపోయెదము. 20

మూ. ఏవముక్తః స ధర్మాత్మా వానరైః సవిభీషణైః, 21
అబ్రవీద్వానరాన్రామః ససుగ్రీవవిభీషణాన్.

ప్ర. అ. సవిభీషణైః=విభీషణునితో కూడిన, వానరైః=వానరులచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః రామః=ఆ రాముడు, ససుగ్రీవవిభీషణాన్=సుగ్రీవవిభీషణులతో కూడిన, వానరాన్=వానరులను గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. వానరులు, విభీషణుడు ఇట్లు పలుకగా ధర్మాత్ముడైన రాముడు సుగ్రీవవిభీషణులతోను, వానరులతోను ఇట్లు పలికెను. 21

మూ. ప్రియాత్ప్రియతరం లబ్ధం యదహం ససుహృజ్జనః, 22
సర్వైర్భవద్భిః సహితః ప్రీతిం లప్స్యే పురీం గతః.

ప్ర. అ. అహమ్=నేను, ససుహృజ్జనః=మిత్రజనముతో కూడినవాడనై, సర్వైః=సమస్తమైన, భవద్భిః=మీతో, సహితః=కూడినవాడనై, పురీమ్=పట్టణమును గూర్చి, గతః=వెళ్లినవాడనై, ప్రీతిమ్=సంతోషమును, యత్=ఎందువలన, లప్స్యే=పొందగలనో, అందువలన, ప్రియాత్=ఒక ప్రియమునుండి, ప్రియతరమ్=ఇంకను ప్రియమైన మరొకటి, లబ్ధమ్=పొందబడినది.

తా. నేను మీ అందరితో కలిసి, మిత్రసహితుడనై అయోధ్య చేరి సంతోషము పొందుట అనునది ఒక ప్రియముకంటె ఇంకను ప్రియమైనది లభించినటే. 22

మూ. క్షిప్రమారోహ సుగ్రీవ విమానం వానరైః సహ, 23
త్వమప్యారోహ సామాత్యో రాక్షసేన్ద్ర విభీషణ.

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా ! వానరైః సహ=వానరులతో కూడ, క్షిప్రమ్=శీఘ్రముగా, విమానమ్=విమానమును, ఆరోహ=ఎక్కుము. రాక్షసేన్ద్ర=రాక్షసరాజైన, విభీషణ=విభీషణా ! సామాత్యః=అమాత్యులతో కూడినవాడవై, త్వమపి=నీవు కూడ, ఆరోహ=ఎక్కుము.

తా. సుగ్రీవుడా ! వానరులతో కూడ శీఘ్రముగా విమానమును ఎక్కుము. రాక్షసరాజా ! విభీషణా ! నీవు కూడ నీ అమాత్యులతో కలిసి ఎక్కుము. 23

మూ. తతః స పుష్పకం దివ్యం సుగ్రీవః సహ వానరైః, 24
ఆరురోహ ముదా యుక్తః సామాత్యశ్చ విభీషణః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సః సుగ్రీవః=ఆ సుగ్రీవుడు, వానరైః సహ=వానరులతో కూడ, ముదా=సంతోషముతో, యుక్తః=కూడినవాడై, దివ్యమ్=దివ్యమైన, పుష్పకమ్=పుష్పకమును, ఆరురోహ=ఎక్కెను. సామాత్యః=అమాత్యులతో

కూడిన, విభీషణశ్చ=విభీషణుడు కూడ, ఎక్కెను.

తా. పిమ్మట సుగ్రీవుడు, వానరులు, అమాత్యులతో కూడిన విభీషణుడు సంతోషించుచు ఆ దివ్యమైన పుష్పక విమానము ఎక్కిరి. 24

మూ. తేష్వారూఢేషు సర్వేషు కౌబేరం పరమాసనమ్, 25
రాఘవేణాభ్యనుజ్ఞాతముత్పపాత విహాయసమ్.

ప్ర. అ. తేషు=వారు, సర్వేషు=అందరూ, ఆరూఢేషు=ఎక్కినవారగు చుండగా, కౌబేరమ్=కుబేరుని సంబంధమైన, పరమాసనమ్=శ్రేష్ఠమైన ఆసనము, రాఘవేణ=రామునిచేత, అభ్యనుజ్ఞాతమ్=అనుజ్ఞ ఇవ్వబడినదై, విహాయసమ్=ఆకాశమును గూర్చి, ఉత్పపాత=ఎగిరెను.

తా. వాళ్లందరూ ఎక్కిన పిమ్మట కుబేరునికి సంబంధించిన ఆ ఉత్తమమైన విమానము రాముని ఆజ్ఞచేత ఆకాశముపైకి ఎగిరెను. 25

మూ. ఖగతేన విమానేన హంసయుక్తేన భాస్వతా, 26
ప్రహ్లష్టశ్చ ప్రతీతశ్చ బభౌ రామః కుబేరవత్.

ప్ర.అ. ప్రహ్లష్టశ్చ=సంతోషించిన, ప్రతీతశ్చ=శ్లాఘించబడిన, రామః=రాముడు, ఖగతేన=ఆకాశమును చేరిన, హంసయుక్తేన=హంసలతో కూడిన, భాస్వతా=ప్రకాశించుచున్న, విమానేన=విమానముచేత, కుబేరవత్=కుబేరుడువలె, బభౌ=ప్రకాశించెను.

తా. రాముడు ఆకాశములో ఎగురుచున్న, హంసల ప్రతిమలతో కూడిన ఆ ప్రకాశించుచున్న విమానమునందు సంతోషించుచు, శ్లాఘింపబడుచు, కుబేరుడు వలె ప్రకాశించెను. 26

మూ. తే సర్వే వానరర్క్షాశ్చ రాక్షసాశ్చ మహాబలాః, 27
యథాసుఖమసంబాధం దివ్యే తస్మిన్నుపావిశన్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే ద్వావింశత్యధికశతతమః సర్గః.

ప్ర.అ. సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరర్క్షాశ్చ=వానరులు భల్లూకములు, మహాబలాః=గొప్ప బలము గల, రాక్షసాశ్చ=రాక్షసులు, దివ్యే=దివ్యమైన, తస్మిన్=ఆ విమానమునందు, యథాసుఖమ్=సుఖముగా, అసంబాధమ్= ఇరుకు లేకుండగా,

ఉపావిశన్=కూర్చుండిరి.

తా. ఆ వానరులు, భల్లూకములు, మహాబలవంతులైన రాక్షసులు, అందరూ కూడ ఆ దివ్యమైన విమానములో సుఖముగా ఇరుకు లేకుండగా కూర్చుండిరి. 27

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరువదియొకటవ సర్గ సమాప్తము.

# అథ త్రయోవింశత్యధికశతతమః సర్గః

*[అయోధ్యకు వెళ్లుచు రాముడు సీతకు మార్గమధ్యమునందు ఉన్న ఆ యా స్థానములను చూపుట.]*

మూ. అనుజ్ఞాతం తు రామేణ తద్విమానమనుత్తమమ్,
హంసయుక్తం మహానాదముత్పపాత విహాయసమ్. 1

ప్ర. అ. అనుత్తమమ్=చాలశ్రేష్ఠము, హంసయుక్తమ్=హంసలతో కూడినది, మహానాదమ్=గొప్ప ధ్వని కలది అయిన, తత్=ఆ, విమానమ్=విమానము, రామేణ=రామునిచేత, అనుజ్ఞాతమ్=అనుజ్ఞ ఇవ్వబడినదై, విహాయసమ్=ఆకాశమును గూర్చి, ఉత్పపాత=ఎగిరెను.

తా. హంసల ప్రతిమలతో కూడిన అత్యుత్తమమైన ఆ విమానము రాముని ఆజ్ఞ ప్రకారము గొప్ప ధ్వని చేయుచు ఆకాశములోనికి ఎగిరెను. 1

మూ. పాతయిత్వా తతశ్చక్షుః సర్వతో రఘునన్దనః,
అబ్రవీన్మైథిలీం సీతాం రామః శశినిభాననామ్. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రఘునన్దనః=రఘువంశమునకు ఆనందకరుడైన, రామః=రాముడు, చక్షుః=నేత్రమును, సర్వతః=అన్ని వైపులా, పాతయిత్వా=ప్రసరింపచేసి, శశినిభాననామ్=చంద్రునితో సమానమైన ముఖము గల, మైథిలీమ్=మిథిలారాజపుత్రియైన, సీతామ్=సీతను గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట రఘువంశమునకు ఆనందజనకుడైన రాముడు అంతటా దృష్టి ప్రసరింపచేయుచు చంద్రుని వంటి ముఖము గల, మిథిలారాజకుమారియైన సీతతో ఇట్లనెను. 2

మూ. కైలాసశిఖరాకారే త్రికూటశిఖరే స్థితామ్,
లఙ్కామీక్షస్వ వైదేహి నిర్మితాం విశ్వకర్మణా. 3

ప్ర. అ. వైదేహి=సీతా ! కైలాసశిఖరాకారే=కైలాసశిఖరము వంటి ఆకారము గల, త్రికూటశిఖరే=త్రికూట పర్వతశిఖరముపైన, స్థితామ్=ఉన్న, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, నిర్మితామ్=నిర్మించబడిన, లఙ్కామ్=లంకను, ఈక్షస్వ=చూడుము.

తా. సీతా ! కైలాసశిఖరమువంటి త్రికూటపర్వతశిఖరముమీద ఉన్న, విశ్వకర్మ నిర్మించిన లంకను చూడుము. 3

మూ. ఏతదాయోధనం పశ్య మాంసశోణితకర్దమమ్,
హరీణాం రాక్షసానాం చ సీతే విశసనం మహత్. 4

ప్ర. అ. సీతే=సీతా ! మాంసశోణితకర్దమమ్=మాసము రక్తము అను బురద గల, హరీణామ్=వానరులయొక్క, రాక్షసానాం చ=రాక్షసులయొక్క, విశసనమ్=మరణ సాధనమైన, మహత్=గొప్పదైన, ఏతత్=ఈ, ఆయోధనమ్=యుద్ధభూమిని, పశ్య=చూడుము.

తా. సీతా ! వానరులు రాక్షసులూ మరణించుటకు కారణమైన, మాంసరక్తముల బురదతో నిండిన ఈ గొప్ప యుద్ధభూమిని చూడుము. 4

మూ. అత్ర దత్తవరః శేతే ప్రమాథీ రాక్షసేశ్వరః,
తవ హేతోర్విశాలాక్షి నిహతో రావణో మయా. 5

ప్ర. అ. విశాలాక్షి=విశాలమైన నేత్రములు గలదానా ! దత్తవరః=ఇవ్వబడిన వరములు గల, ప్రమాథీ=పీడించువాడైన, రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, తవ హేతోః=నీకొరకై, మయా=నాచేత, నిహతః=చంపబడినవాడై, అత్ర=ఇక్కడ,, శేతే=శయనించి ఉన్నాడు.

తా. విశాలములైన నేత్రములు గల ఓ ! సీతా ! బ్రహ్మనుండి వరములు పొంది లోకములను పీడించిన రాక్షసరాజైన రావణుడు నీ నిమిత్తమై నాచేత చంపబడి ఇక్కడ పడిపోయినాడు. 5

మూ. కుమ్భకర్ణోఽత్ర నిహతః ప్రహస్తశ్చ నిశాచరః,
ధూమ్రాక్షశ్చాత్ర నిహతో వానరేణ హనూమతా. 6

ప్ర. అ. అత్ర=ఇక్కడ, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, నిహతః=చంపబడినాడు. నిశాచరః=రాక్షసుడైన, ప్రహస్తశ్చ=ప్రహస్తుడు (చంపబడినాడు). వానరేణ=వానరుడైన, హనూమతా=హనుమంతునిచేత, అత్ర=ఇక్కడ, ధూమ్రాక్షశ్చ=ధూమ్రాక్షుడు, నిహతః=చంపబడినాడు.

తా. ఇక్కడ కుంభకర్ణుడు చంపబడినాడు. ఇక్కడ ప్రహస్తుడు చంపబడినాడు. ఇక్కడ హనుమంతునిచేత ధూమ్రాక్షుడు చంపబడినాడు. 6

మూ. విద్యున్మాలీ హతశ్చాత్ర సుషేణేన మహాత్మనా,
లక్ష్మణేనేన్ద్రజిచ్చాత్ర రావణిర్నిహతో రణే. 7

ప్ర. అ. అత్ర=ఇక్కడ, మహాత్మనా=మహాత్ముడైన, సుషేణేన=సుషేణునిచేత, విద్యున్మాలీ=విద్యున్మాలి, హతః=చంపబడినాడు. అత్ర=ఇక్కడ, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, రావణిః=రావణుని పుత్రుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, రణే=యుద్ధమునందు, నిహతః=చంపబడినాడు.

తా. ఇక్కడ మహాత్ముడైన సుషేణుడు విద్యున్మాలిని చంపినాడు. ఇక్కడ యుద్ధములో రావణుని పుత్రుడైన ఇంద్రజిత్తు లక్ష్మణునిచేత చంపబడినాడు.7

మూ. **అఙ్గదేనాత్ర** నిహతో వికటో నామ రాక్షసః,
విరూపాక్షశ్చ దుష్ప్రేక్షో మహాపార్శ్వమహోదరౌ. 8
అకమ్పనశ్చ నిహతో బలినోఽన్యే చ రాక్షసాః,
త్రిశిరాశ్చాతికాయశ్చ దేవాన్తకనరాన్తకౌ. 9

ప్ర. అ. అత్ర=ఇక్కడ, అఙ్గదేన=అంగదునిచేత, వికటో నామ=వికటు డను పేరు గల, రాక్షసః=రాక్షసుడు, నిహతః=చంపబడినాడు. దుష్ప్రేక్షః=చూడ శక్యము కాని, విరూపాక్షశ్చ=విరూపాక్షుడు, మహాపార్శ్వమహోదరౌ=మహాపార్శ్వమహోదరులు, (చంపబడిరి). అకమ్పనశ్చ=అకంపనుడు కూడ, నిహతః=చంపబడినాడు. బలినః=బలవంతులైన, అన్యే=ఇతరులైన, రాక్షసాః చ=రాక్షసులు, త్రిశిరాః=త్రిశిరస్సు, అతికాయశ్చ=అతికాయుడు, దేవాన్తకనరాన్తకౌ=దేవాంతకనరాంతకులు (చంపబడినారు).

తా. ఇక్కడ అంగదునిచేత వికటు డను రాక్షసుడు చంపబడినాడు. చూచుటకు కూడ శక్యము కాని విరూపాక్షుడు, మహాపార్శ్వుడు, మహోదరుడు, అకంపనుడు, బలవంతులైన మరికొందరు రాక్షసులు, త్రిశిరస్సు అతికాయుడు, దేవాంతకుడు, నరాంతకుడు చంపబడినారు. 8 - 9

మూ. యుద్ధోన్మత్తశ్చ మత్తశ్చ రాక్షసప్రవరావుభౌ,
నికుమ్భశ్చైవ కుమ్భశ్చ కుమ్భకర్ణాత్మజౌ బలీ, 10
వజ్రదంష్ట్రశ్చ దంష్ట్రశ్చ బహవో రాక్షసా హతాః,
మకరాక్షశ్చ దుర్ధర్షో మయా యుధి నిపాతితః. 11

ప్ర. అ. రాక్షసప్రవరౌ=రాక్షసశ్రేష్ఠులైన, యుద్ధోన్మత్తశ్చ=యుద్ధోన్మత్తుడు, మత్తశ్చ=మత్తుడు అను, ఉభౌ=ఇద్దరూ, కుమ్భకర్ణాత్మజౌ=కుంభకర్ణుని కుమారులైన, నికుమ్భశ్చైవ=నికుంభుడు, కుమ్భశ్చ=కుంభుడు, బలీ=బలవంతుడైన, వజ్రదంష్ట్రశ్చ=వజ్రదంష్ట్రుడు, దంష్ట్రశ్చ=దంష్ట్రుడు, బహవః=చాలామంది, రాక్షసాః=రాక్షసులు, హతాః=చంపబడినారు. దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, మకరాక్షశ్చ=మకరాక్షుడు, మయా=నాచేత, యుధి=యుద్ధమునందు, నిపాతితః=పడగొట్టబడినాడు.

తా. యుద్ధోన్మత్తుడు, మత్తుడు అను ఇద్దరు రాక్షసశ్రేష్ఠులు, నికుంభుడు, కుంభుడు అను **కుంభకర్ణుని** పుత్రులు, వజ్రదంష్ట్రుడు, దంష్ట్రుడు, ఇంకను చాలమంది రాక్షసులు చంపబడినారు. ఎదిరింప శక్యము కాని మకరాక్షుణ్ణి నేను యుద్ధములో పడగొట్టితిని. 10 - 11

మూ. అకమ్పనశ్చ నిహతః శోణితాక్షశ్చ వీర్యవాన్,
యూపాక్షశ్చ ప్రజఙ్ఘశ్చ నిహతౌ తు మహాహవే. 12

ప్ర. అ. మహాహవే=మహాయుద్ధమునందు, అకమ్పనశ్చ=అకంపనుడు, నిహతః=చంపబడినాడు. వీర్యవాన్=పరాక్రమము గల, శోణితాక్షశ్చ=శోణితాక్షుడు (చంపబడినాడు). యూపాక్షశ్చ=యూపాక్షుడు, ప్రజఙ్ఘశ్చ=ప్రజంఘుడు, నిహతౌ=చంపబడిరి.

తా. మహాయుద్ధములో అకంపనుడు, పరాక్రమవంతుడైన శోణితాక్షుడు, యూపాక్షుడు, ప్రజంఘుడు చంపబడినారు. 12

మూ. విద్యుజ్జిహ్వోఽత్ర నిహతో రాక్షసో భీమదర్శనః,
యజ్ఞశత్రుశ్చ నిహతః సుప్తఘ్నశ్చ మహాబలః, 13
సూర్యశత్రుశ్చ నిహతో బ్రహ్మశత్రుస్తథాపరః.

ప్ర. అ. అత్ర=ఇక్కడ, భీమదర్శనః=భయంకరమైన దర్శనము గల, రాక్షసః=రాక్షసుడైన, విద్యుజ్జిహ్వః=విద్యుజ్జిహ్వుడు, నిహతః=చంపబడినాడు. యజ్ఞ శత్రుశ్చ=యజ్ఞశత్రువు కూడ, నిహతః=చంపబడినాడు. మహాబలః=గొప్ప బలము గల, సుప్తఘ్నశ్చ=సుప్తఘ్నుడు, నిహతః=చంపబడినాడు. సూర్యశత్రుశ్చ=సూర్యశ త్రువు, నిహతః=చంపబడినాడు. తథా=మరియు, అపరః=మరియొక రాక్షసుడు, బ్రహ్మశత్రుః=బ్రహ్మశత్రువు అనువాడు, నిహతః=చంపబడినాడు.

తా. ఇక్కడ చూచుటకు భయంకరుడైన విద్యుజ్జిహ్వుడు, యజ్ఞశత్రువు, గొప్ప బలముగల సుప్తఘ్నుడు, సూర్యశత్రువు, బ్రహ్మశత్రువు చంపబడినారు.13

మూ. అత్ర మన్దోదరీ నామ భార్యా తం పర్యదేవయత్, 14
సపత్నీనాం సహస్రేణ సాగ్రేణ పరివారితా.

ప్ర. అ. అత్ర=ఇక్కడ, సపత్నీనామ్=సవతులయొక్క, సాగ్రేణ=అగ్రముతో కూడిన, సహస్రేణ=సహస్రముచేత, పరివారితా=చుట్టబడిన, మన్దోదరీ నామ=మం దోదరి అను, భార్యా=భార్య, తమ్=ఆ రావణుని గూర్చి, పర్యదేవయత్=విలపించెను.

తా. ఇక్కడ వెయ్యికి మించిన సవతులతో కూడి రావణుని భార్యయైన మండోదరి ఆతనికొరకై విలపించెను. 14

మూ. ఏతత్తు దృశ్యతే తీర్థం సముద్రస్య వరాననే, 15
యత్ర సాగరముత్తీర్య తాం రాత్రిముషితా వయమ్.

ప్ర. అ. వరాననే=సుందరమైన ముఖము గల సీతా ! సముద్రస్య=సముద్రముయొక్క, ఏతత్=ఈ, తీర్థమ్=తీర్థము (రేవు), దృశ్యతే=చూడబడుచున్నది. సాగరమ్=సముద్రమును, ఉత్తీర్య=దాటి, వయమ్=మేము, తాం రాత్రిమ్=ఆ రాత్రిని (యందు), యత్ర=ఎక్కడ, ఉషితాః=నివసించినామో.

తా. సుందరమైన ముఖము గల ఓ సీతా ! మేము సముద్రమును దాటి రాత్రి విడిసిన సముద్రము రేవు ఇదిగో, ఇటు కనబడుచున్నది. 15

మూ. ఏష సేతుర్మయా బద్ధః సాగరే లవణార్ణవే, 16
తవ హేతోర్విశాలాక్షి నలసేతుః సుదుష్కరః.

ప్ర. అ. విశాలాక్షి=విశాలములైన నేత్రములు కలదానా ! ఏషః=ఇది, సాగరే=సగరచక్రవర్తిచే త్రవ్వించబడిన, లవణార్ణవే=లవణసముద్రమునందు, మయా=నాచేత, బద్ధః=కట్టబడిన, (కట్టించబడిన), సుదుష్కరః=నిర్మించుటకు చాల కష్టమైన, నలసేతుః=నలుడు కట్టిన సేతువు.

తా. ఓ ! విశాలాక్షీ ! ఇది నీకొరకై నేను, సగరచక్రవర్తి త్రవ్వించిన లవణసముద్రముమీద కట్టించిన, నలుడు కట్టిన సేతువు. 16

మూ. పశ్య సాగరమక్షోభ్యం వైదేహి వరుణాలయమ్, 17
అపారమివ గర్జన్తం శఙ్ఖశుక్తిసమాకులమ్.

ప్ర. అ. వైదేహి=ఓ ! సీతా ! అక్షోభ్యమ్=క్షోభింపచేయ శక్యము కానిది, వరుణాలయమ్=వరుణుని నివాసము, అపారమివ=అవతలి ఒడ్డు లేనిది వలె ఉన్నది, గర్జన్తమ్=గర్జించుచున్నది, శఙ్ఖశుక్తిసమాకులమ్=శంఖములతోను ముత్యపు చిప్పలతోను వ్యాకులము అయిన, సాగరమ్=సముద్రమును, పశ్య=చూడుము.

తా. సీతా ! క్షోభింప శక్యము కాని, వరుణుని వాసమైన ఈ సముద్రమును చూడుము. ఇది అవతలి ఒడ్డు లేదా అన్నట్లు చాల విశాలముగా ఉండి గర్జించుచున్నది. శంఖములతోను ముత్యపు చిప్పలతోను వ్యాకులముగా ఉన్నది. 17

మూ. హిరణ్యనాభం శైలేన్ద్రం కాఞ్చనం పశ్య మైథిలి, 18
విశ్రమార్థం హనుమతో భిత్త్వా సాగరముత్థితమ్.

ప్ర. అ. మైథిలి=సీతా ! హనుమతః=హనుమంతునియొక్క, విశ్రమార్థమ్=విశ్రాంతికొరకు, సాగరమ్=సముద్రమును, భిత్త్వా=భేదించుకొని, ఉత్థి

తమ్=లేచిన, కాఞ్చనమ్=బంగారము వికారమైన, హిరణ్యనాభమ్=మైనాకపర్వత మును, పశ్య=చూడుము.

తా. సీతా ! ఈ బంగారు మైనాక పర్వతమును చూడుము. ఇది హనుమంతుని విశ్రాంతికొరకై సముద్రమును భేదించుకొని పైకి లేచినది. 18

మూ. ఏతత్ కుక్షౌ సముద్రస్య స్కన్ధావారనివేశనమ్, 19
అత్ర పూర్వం మహాదేవః ప్రసాదమకరోత్ప్రభుః.

ప్ర. అ. సముద్రస్య=సముద్రముయొక్క, కుక్షౌ=మధ్యభాగమునందు, ఏతత్=ఇది, స్కన్ధావారనివేశనమ్=సేన విడిది చేసిన స్థానము. అత్ర=ఈ స్థానమునందు, పూర్వమ్=పూర్వము, ప్రభుః=ప్రభువైన, మహాదేవః=ఈశ్వరుడు, ప్రసాదమ్=అనుగ్రహమును, అకరోత్=చేసెను.

తా. ఇది సముద్రము మధ్యలో (అనగా సముద్రముమీద కట్టిన సేతువు మధ్యలో) సేన విడిది చేసిన చోటు. ఇక్కడ పూర్వము సర్వసమర్థుడైన శివుడు నన్ను అనుగ్రహించినాడు. 19

వి. సేతునిర్మాణము నిర్విఘ్నముగా జరుగుటకై రాముడు శివలింగమును పూజించి నట్లు దీనినిపట్టి తెలియుచున్న దని కొందరు వ్యాఖ్యాతలు చెప్పిరి. వీరి ప్రకారము 'పూర్వము' అనగా సేతునిర్మాణమునకు ముందు అని అర్థము. కాని ఆ ఘట్టమునందు శివలింగప్రతిష్ఠాపనాదికమును చెప్పలేదు గాన ఇక్కడ "మహాదేవః"అనగా సముద్రుడు అని అర్థము. సముద్రుడు సేతుబంధనానికి అనుమతించినాడని భావము అని గోవిందరాజులు వివరించిరి. కాని 'మహేశ్వర మొదలైన శబ్దాలు శివపరములుగానే ప్రయోగింపబడును గాన మహాదేవశబ్దానికి శివుడు అను అర్థము చెప్పుటయే యుక్తము. గోవిందరాజులు శివుడు అనే అర్థమును గ్రహించుటలో కొన్ని అనుపపత్తులు చూపి ఉన్నారు. రాముణ్ణి శివుడు అనుగ్రహించినాడు అని చెప్పుట విష్ణుభక్తులకు అనిష్టముగాన ఆయన ఆ విధముగా వ్రాసినా రని కొందరి అభిప్రాయము. ఆయన చూపిన ఇతర యుక్తుల మాట ఎలా ఉన్నా ఆ ఘట్టంలో చెప్పని ఇంతటి ప్రధాన విషయాన్ని ఒక్క శ్లోకార్ధంలో అనువదించుట అసంగతము. అందుచేత పురాణాదులలోని కథను పట్టి ఎవరో శివభక్తులే ఈ శ్లోకార్ధమును ఇక్కడ ఇమడ్చి ఉందు రని నా అభిప్రాయము. ఇది ప్రాచ్యపాఠములో లేకపోవుట గమనార్హము. 19

మూ. ఏతత్తు దృశ్యతే తీర్థం సాగరస్య మహాత్మనః, 20
సేతుబన్ధ ఇతి ఖ్యాతం త్రైలోక్యేన చ పూజితమ్,

ఏతత్పవిత్రం పరమం మహాపాతకనాశనమ్, 21
అత్ర రాక్షసరాజోఽయమాజగామ విభీషణః.

ప్ర. అ. మహాత్మనః=మహాత్ముడైన, సాగరస్య=సముద్రునియొక్క, సేతు బన్ధః ఇతి=సేతుబంధ మని, ఖ్యాతమ్=ప్రసిద్ధమైన, త్రైలోక్యేన చ=మూడు లోకములచేత, పూజితమ్=పూజింపబడిన, ఏతత్ తు=ఈ, తీర్థమ్=తీర్థము, దృశ్యతే=చూడబడుచున్నది. ఏతత్=ఇది, పరమమ్=మిక్కిలి, పవిత్రమ్=పవిత్రమైనది. మహాపాతకనాశనమ్=మహాపాతకములను నశింపచేయునది. అత్ర=ఇక్కడ, అయమ్=ఈ, రాక్షసరాజః=రాక్షసరాజైన, విభీషణః=విభీషణుడు, ఆజగామ=వచ్చెను.

తా. ఈ కనబడుచున్నది మహాత్ముడైన సముద్రుని సేతుబంధ మను పేరు గల మూడు లోకములలో పూజించబడిన తీర్థము. ఇది చాల పవిత్రము. మహాపాతకములను నశింపచేయునది. ఈ స్థలమునందు రాక్షసరాజైన విభీషణుడు నావద్దకు వచ్చినాడు. 20 - 21

మూ. ఏషా సా దృశ్యతే సీతే కిష్కిన్ధా చిత్రకాననా, 22
సుగ్రీవస్య పురీ రమ్యా యత్ర వాలీ మయా హతః.

ప్ర. అ. సీతే=సీతా ! సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, పురీ=పట్టణము, రమ్యా=సుందరము, చిత్రకాననా=చిత్రములైన వనములు గల, సా=ఆ, ఏషా=ఈ, కిష్కిన్ధా=కిష్కింధ, దృశ్యతే=కనబడుచున్నది. యత్ర=ఎక్కడ, మయా=నాచేత, వాలీ=వాలి, హతః=చంపబడెనో.

తా. సీతా ! ఇదిగో ఇక్కడ చిత్రములైన వనములు గల అందమైన సుగ్రీవుని నగరమైన కిష్కింధ కనబడుచున్నది. ఇక్కడనే నేను వాలిని చంపితిని. 22

మూ. అథ దృష్ట్వా పురీం సీతా కిష్కిన్ధాం వాలిపాలితామ్, 23
అబ్రవీత్ప్రశ్రితం వాక్యం రామం ప్రణయసాధ్వసా.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సీతా=సీత, వాలిపాలితామ్=వాలిచేత పాలించబడిన, కిష్కిన్ధాం పురీమ్=కిష్కింధను, దృష్ట్వా=చూచి, ప్రణయసాధ్వసా=ప్రేమ,తొందర కలదై, రామమ్=రాముణ్ణి గూర్చి, ప్రశ్రితమ్=వినయపూర్వకమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. అప్పుడు సీత పూర్వము వాలి పాలించిన ఆ కిష్కింధా నగరమును చూచి, ప్రేమసాధ్వసములతో కూడినదై, వినయపూర్వకముగా రామునితో ఇట్లు పలికెను. 23

మూ. సుగ్రీవప్రియభార్యాభిస్తారాప్రముఖతో నృప, 24
అన్యేషాం వానరేన్ద్రాణాం స్త్రీభిః పరివృతా హ్యహమ్,
గన్తుమిచ్ఛే సహాయోధ్యాం రాజధానీం త్వయా సహ. 25

ప్ర. అ. నృప=రాజా ! తారాప్రముఖతః=తార మొదలైన, సుగ్రీవప్రియభార్యాభిః=సుగ్రీవుని ప్రియభార్యలతోను, అన్యేషామ్=ఇతరులైన, వానరేన్ద్రాణామ్=వానరముఖ్యులయొక్క, స్త్రీభిః=స్త్రీలతోను,పరివృతా=కూడినదాననై, అహమ్=నేను, త్వయా సహ=నీతో కూడ, రాజధానీమ్=రాజధానియైన, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, గన్తుమ్=వెళ్లుటకు, ఇచ్ఛే=కోరుచున్నాను.

తా. రాజా ! తార మొదలైన సుగ్రీవుని ప్రియభార్యలతోను, ఇతరవానరనాయకుల స్త్రీలతోను కలిసి నేను నీతో కూడ రాజధానియైన అయోధ్యకు వెళ్ల వలె నని కోరుచున్నాను. 24 - 25.

మూ. ఏవముక్తోఽథ వైదేహ్యా రాఘవః ప్రత్యువాచ తామ్,
ఏవమస్త్వితి కిష్కిన్ధాం ప్రాప్య సంస్థాప్య రాఘవః. 26
విమానం ప్రేక్ష్య సుగ్రీవం వాక్యమేతదువాచ హ.

ప్ర. అ. వైదేహ్యా=సీతచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, రాఘవః=రాముడు, అథ=అటుపిమ్మట, ఏవమ్=ఇట్లు, అస్తు=అగుగాక, ఇతి=అని,తామ్=ఆమెను గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను. రాఘవః=రాముడు, కిష్కిన్ధామ్=కిష్కింధను, ప్రాప్య=పొంది, విమానమ్=విమానమును, సంస్థాప్య=నిలిపి, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ప్రేక్ష్య=చూచి, ఏతత్=ఈ, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. సీత మాట విని, రాముడు "అట్లే అగుగాక"అని పలికి, కిష్కింధ చేరి, విమానమును నిలిపి సుగ్రీవునితో ఇట్లు పలికెను. 26

మూ. బ్రూహి వానరశార్దూల సర్వాన్ వానరపుఙ్గవాన్, 27
స్త్రీభిః పరివృతాః సర్వే హ్యయోధ్యాం యాన్తు సీతయా.

ప్ర. అ. వానరశార్దూల=వానరశ్రేష్ఠుడా ! సర్వాన్=సమస్తమైన, వానరపుంగవాన్=వానరశ్రేష్ఠులను గూర్చి, సర్వే=అందరూ, స్త్రీభిః=స్త్రీలతో, పరివృతాః=కూడినవారై, సీతయా=సీతతో, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, యాన్తు=వెళ్ళెదరు గాక అని, బ్రూహి=చెప్పుము.

తా. వానరరాజా ! వానరనాయకు లందరితోను - "మీరందరు మీ స్త్రీలతో కూడినవారై సీతతో కూడ అయోధ్యకు రండు"అని చెప్పుము. 27

మూ. తథా త్వమపి సర్వాభిః స్త్రీభిః సహ మహాబల, 28
అభిత్వరస్వ సుగ్రీవ గచ్ఛామః ప్లవగాధిప.

ప్ర. అ. మహాబల=గొప్ప బలము గలవాడా ! ప్లవగాధిప=వానరరాజా ! సుగ్రీవ=సుగ్రీవుడా ! తథా=అట్లే, త్వమ్ అపి=నీవుకూడ, సర్వాభిః=సమస్తమైన, స్త్రీభిః సహ=నీ స్త్రీలతోను, అభిత్వరస్వ=తొందరపడుము. గచ్ఛామః=వెళ్లుచున్నాము. (వెళ్ళెదము).

తా. మహాబలవంతుడవు, వానరప్రభువూ అయిన సుగ్రీవా ! నీవు కూడ నీ స్త్రీలతో తొందరపడుము. (తొందరగా రమ్ము), వెళ్లెదము. 28

మూ. ఏవముక్తస్తు సుగ్రీవో రామేణామితతేజసా, 29
వానరాధిపతిః శ్రీమాంస్తైశ్చ సర్వైః సమావృతః,
ప్రవిశ్యాన్తఃపురం శీఘ్రం తారాముద్వీక్ష్య సోఽబ్రవీత్. 30

ప్ర. అ. అమితతేజసా=గొప్ప తేజస్సు గల, రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, వానరాధిపతిః=వానరప్రభువైన, శ్రీమాన్=శోభగల, సః సుగ్రీవః=సుగ్రీవుడు, సర్వైః=సమస్తమైన, తైః=ఆ వానరులతో, సమావృతః=కూడినవాడై, శీఘ్రమ్=శీఘ్రముగా, అన్తఃపురమ్=అంతఃపురమును, ప్రవిశ్య=ప్రవేశించి, తారామ్=తారను, ఉద్వీక్ష్య=చూచి, అబ్రవీత్=పలికెను.

తా. వానరప్రభువు, శ్రీమంతుడు అయిన ఆ సుగ్రీవుడు అమితమైన తేజస్సు గల రాముని మాటలు విని శీఘ్రముగా అంతఃపురములో ప్రవేశించి తారను చూచి, ఇట్లు పలికెను. 29, 30.

మూ. ప్రియే త్వం సహనారీభిర్వానరాణాం మహాత్మనామ్,
రాఘవేణాభ్యనుజ్ఞాతా మైథిలీప్రియకామ్యయా. 31

ప్ర. అ. ప్రియే=ప్రియురాలా ! త్వమ్=నీవు, మహాత్మనామ్=మహాత్ములైన, వానరాణామ్=వానరులయొక్క, నారీభిః సహ=స్త్రీలతో కూడ, రాఘవేణ=రాముచేత, మైథిలీప్రియకామ్యయా=సీతయొక్క ప్రియమునందు కోరికచేత, అభ్యనుజ్ఞాతా=అనుజ్ఞ ఇవ్వబడితివి.

తా. ప్రియురాలా ! మహాత్ములైన వానరుల భార్యలకు నీకు కూడ రాముడు సీతకు ప్రియము చేకూర్చుటకై అనుజ్ఞ ఇచ్చినాడు. 31

మూ. త్వర త్వమభిగచ్ఛామో గృహ్య వానరయోషితః,
అయోధ్యాం దర్శయిష్యామః సర్వా దశరథస్త్రియః. 32

ప్ర. అ. త్వమ్=నీవు, త్వర=తొందరపడుము. వానరయోషితః=వానరుల

భార్యలను, గృహ్య=గ్రహించి, గచ్ఛామః=వెళ్లెదము. అయోధ్యామ్=అయోధ్యను, సర్వాః=సమస్తమైన, దశరథస్త్రియః=దశరథుని భార్యలను, దర్శయిష్యామః=చూపెదము.

తా. నీవు తొందరగా సిద్ధ మగుము. వానరుల భార్యలను తీసికొని వెళ్లెదము. వారికి అయోధ్యను, దశరథుని భార్యలను చూపెదము. 32

మూ. సుగ్రీవస్య వచః శ్రుత్వా తారా సర్వాఙ్గశోభనా,
ఆహూయ చాబ్రవీత్సర్వా వానరాణాం తు యోషితః. 33

ప్ర. అ. సర్వాఙ్గశోభనా=అన్ని అవయవములయందు సౌందర్యము గల, తారా=తార, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, వానరాణామ్=వానరులయొక్క, సర్వాః=సమస్తమైన, స్త్రియః=స్త్రీలను, ఆహూయ చ=పిలచి, అబ్రవీత్=పలికెను.

తా. సుందరములైన సర్వావయవములు గల తార సుగ్రీవుని మాటలు విని వానరస్త్రీల నందరినీ పిలచి ఇట్లు పలికెను. 33

మూ. సుగ్రీవేణాభ్యనుజ్ఞాతా గన్తుం సర్వైశ్చ వానరైః,
మమ చాపి ప్రియం కార్యమయోధ్యాదర్శనేన చ. 34

ప్ర. అ. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, సర్వైః=సమస్తమైన, వానరైశ్చ=వానరులచేతను, గన్తుమ్=వెళ్లుటకు, అనుజ్ఞాతాః=అనుజ్ఞ ఇవ్వబడినారు. అయోధ్యాదర్శనేన=అయోధ్యను చూచుటచేత, మమ చాపి=నాకు కూడ, ప్రియమ్=ప్రియము, కార్యమ్=చేయదగినది.

తా. సుగ్రీవుడు, వానరు లందరూ కూడ మీకు అనుజ్ఞ ఇచ్చినారు. అయోధ్యను చూచుటచేత నాకు కూడ ప్రియము చేయవలసి ఉన్నది. 34

మూ. ప్రవేశం చైవ రామస్య పౌరజానపదైః సహ,
విభూతిం చైవ సర్వాసాం స్త్రీణాం దశరథస్య చ. 35

ప్ర. అ. పౌరజానపదైః సహ=పౌరులతోను జానపదులతోను, రామస్య=రామునియొక్క, ప్రవేశం చైవ=నగరప్రవేశమును, సర్వాసామ్=సమస్తమైన, దశరథస్య=దశరథునియొక్క, స్త్రీణామ్=స్త్రీలయొక్క, విభూతిం చైవ=ఐశ్వర్యమును, (చూచెదము).

తా. పౌరులతోను జానపదులతోను కూడి రాముడు పురములో ప్రవేశించుటను, దశరథుని అందరి స్త్రీల ఐశ్వర్యమును చూచెదము. 35

మూ. తారయా చాభ్యనుజ్ఞాతాః సర్వా వానరయోషితః,
నేపథ్యవిధిపూర్వం తు కృత్వా చాపి ప్రదక్షిణమ్. 36
అధ్యారోహన్విమానం తత్సీతాదర్శనకాఙ్క్షయా.

ప్ర. అ. తారయా చ=తారచేత, అభ్యనుజ్ఞాతాః=అనుజ్ఞ ఇవ్వబడిన, సర్వాః=సమస్తమైన, వానరయోషితః=వానరస్త్రీలు, నేపథ్యవిధిపూర్వకమ్=అలంకారవిధి పూర్వకముగా, ప్రదక్షిణమ్=ప్రదక్షిణము, కృత్వా=చేసి, సీతాదర్శనకాఙ్క్షయా=సీతను చూడవలె ననుకోరికతో, తత్=ఆ, విమానమ్=విమానమును, అధ్యారోహన్=ఎక్కిరి.

తా. తారచేత అనుమతింపబడిన ఆ వానరస్త్రీ లందరూ అలంకారములు ధరించి, ఆ విమానమునకు ప్రదక్షిణము చేసి సీతను చూడవలె ననుఉత్కంఠతో విమానమును ఎక్కిరి. 36

మూ. తాభిః సహోత్థితం శీఘ్రం విమానం ప్రేక్ష్య రాఘవః, 37
ఋష్యమూకసమీపే తు వైదేహీం పునరబ్రవీత్.

ప్ర. అ. తాభిః సహ=వానరస్త్రీలతో కూడ, శీఘ్రమ్=శీఘ్రముగా, ఉత్థితమ్=లేచిన, విమానమ్=విమానమును, ప్రేక్ష్య=చూచి, రాఘవః=రాముడు, ఋష్యమూకసమీపే=ఋష్యమూకసమీపమునందు, వైదేహీమ్=సీతను గూర్చి, పునః=మరల, అబ్రవీత్=పలికెను.

తా. ఆ విమానము వానరస్త్రీలు ఎక్కిన పిమ్మట శీఘ్రముగా పైకి ఎగిరెను. అప్పుడు రాముడు చూచి ఋష్యమూకపర్వతము దగ్గర సీతతో మరల ఇట్లు పలికెను. 37

మూ. దృశ్యతేఽసౌ మహాన్ సీతే సవిద్యుదివ తోయదః, 38
ఋష్యమూకో గిరివరః కాఞ్చనైర్ధాతుభిర్వృతః.

ప్ర. అ. సీతే=సీతా! కాఞ్చనైః=బంగారము వికారమైన, ధాతుభిః=ధాతువులతో, వృతః=కూడిన, సవిద్యుత్=మెరుపులతో కూడిన, తోయదః ఇవ=మేఘము వలె ఉన్న, అసౌ=ఈ, గిరివరః=పర్వతశ్రేష్ఠమైన, ఋష్యమూకః=ఋష్యమూకపర్వతము, దృశ్యతే=చూడబడుచున్నది.

తా. సీతా! ఇదిగో ఇక్కడ ఋష్యమూకపర్వతము కనబడుచున్నది. ఇది బంగారు ధాతువులతో, మెరుపులతో కూడిన మేఘము వలె ఉన్నది. 38

మూ. అత్రాహం వానరేన్ద్రేణ సుగ్రీవేణ సమాగతః, 39
సమయశ్చ కృతః సీతే వధార్థం వాలినో మయా.

ప్ర. అ. సీతే=సీతా ! అత్ర=ఇక్కడ, అహమ్=నేను, వానరేన్ద్రేణ=వానరేంద్రుడైన, సుగ్రీవేణ=సుగ్రీవునితో, సమాగతః=కలిసితిని. మయా=నాచేత, వాలినః=వాలియొక్క, వధార్థమ్=వధకొరకు, సమయశ్చ=ఒడంబడిక కూడ, కృతః=చేయబడినది.

తా. సీతా ! ఇక్కడ నేను వానరప్రభువైన సుగ్రీవునితో కలుసుకున్నాను. వాలిని చంపుటకై నేను ఒడంబడిక కూడ చేసితిని. 39

మూ. ఏషా సా దృశ్యతే పమ్పా నలినీ చిత్రకాననా, 40
త్వయా విహీనో యత్రాహం విలలాప సుదుఃఖితః.

ప్ర. అ. నలినీ=పద్మములు కలది, చిత్రకాననా=చిత్రములైన అడవులు కలది అయిన, ఏషా=ఈ, పమ్పా=పంపానది, దృశ్యతే=చూడబడుచున్నది. యత్ర=ఎక్కడ, అహమ్=నేను, త్వయా=నీతో, విహీనః=విహీనుడనై, సుదుఃఖితః=చాల దుఃఖించినవాడనై, విలలాప=విలపించితినో.

తా. పద్మములు గలది, చుట్టూ విచిత్రములైన వనము లున్నదీ అయిన ఈ పంపానది కనబడుచున్నది. నేను నీ వియోగముచేత చాల దుఃఖితుడనై ఇక్కడనే విలపించితిని. 40

మూ. అస్యాస్తీరే మయా దృష్టా శబరీ ధర్మచారిణీ, 41
అత్ర యోజనబాహుశ్చ కబన్ధో నిహతో మయా.

ప్ర. అ. అస్యాః=దీనియొక్క, తీరే=తీరమునందు, ధర్మచారిణీ=ధర్మమును ఆచరించు, శబరీ=శబరి, మయా=నాచేత, దృష్టా=చూడబడినది. అత్ర=ఇక్కడ, మయా=నాచేత, యోజనబాహుః=యోజన ప్రమాణము బాహువులు గల, కబన్ధః=కబంధుడు, నిహతః=చంపబడినాడు.

తా. ధర్మము నాచరించు శబరిని నేను ఈ పంపాతీరమునందే చూచితిని. ఇక్కడ నేను యోజనబాహువైన కబంధుణ్ణి చంపితిని. 41

మూ. దృశ్యతేఽసౌ జనస్థానే శ్రీమాన్ సీతే వనస్పతిః, 42
జటాయుశ్చ మహాతేజాస్తవ హేతోర్విలాసిని,
రావణేన హతో యత్ర పక్షిణాం ప్రవరో బలీ. 43

ప్ర. అ. సీతే=సీతా ! జనస్థానే=జనస్థానమునందు, శ్రీమాన్=శోభాయుక్తమైన, అసౌ=ఈ, వనస్పతిః=వృక్షము, దృశ్యతే=చూడబడుచున్నది. విలాసిని=ఓ!

విలాసవంతురాలా ! యత్ర=ఎక్కడ, తవ హేతోః=నీ నిమిత్తమై, పక్షిణామ్=పక్షులలో, ప్రవరః=శ్రేష్ఠుడు, బలీ=బలవంతుడూ అయిన, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, జటాయుశ్చ=జటాయువు, రావణేన=రావణునిచేత, నిహతః=చంపబడినాడో.

తా. ఓ ! సీతా ! జనస్థానమునందు ఈ మహావృక్షము కనబడుచున్నది. ఓ ! విలాసవతీ ! ఇక్కడనే రావణుడు, గొప్ప తేజస్సు గలవాడు, బలవంతుడు, పక్షులలో శ్రేష్ఠుడూ అయిన జటాయువును, నీ నిమిత్తమై చంపినాడు.42-43

మూ. ఖరశ్చ నిహతో యత్ర దూషణశ్చ నిపాతితః,
త్రిశిరాశ్చ మహావీర్యో మయా బాణైరజిహ్మగైః, 44
ఏతత్తదాశ్రమపదమస్మాకం వరవర్ణిని,
పర్ణశాలా తథా చిత్రా దృశ్యతే శుభదర్శనే, 45
యత్ర త్వం రాక్షసేన్ద్రేణ రావణేన హృతా బలాత్.

ప్ర. అ. వరవర్ణిని=శ్రేష్ఠమైన వర్ణము కలదానా ! ఏతత్=ఇది, యత్ర=ఎక్కడ, మయా=నాచేత, అజిహ్మగైః=తిన్నగా పోవు, శరైః=బాణాలచేత, ఖరశ్చ=ఖరుడు, నిహతః=చంపబడినాడో, దూషణశ్చ=దూషణుడు, నిపాతితః=పడగొట్టబడినాడో, మహావీర్యః=గొప్ప పరాక్రమము గల, త్రిశిరాశ్చ=త్రిశిరస్సు (పడగొట్టబడినాడో), తత్=ఆ, అస్మాకమ్=మనయొక్క, ఆశ్రమపదమ్=ఆశ్రమ స్థానము. తథా=మరియు, శుభదర్శనే=శుభకరమైన దర్శనము గలదానా ! త్వమ్=నీవు, యత్ర=ఎక్కడ, రాక్షసేన్ద్రేణ=రాక్షసరాజైన, రావణేన=రావణునిచేత, బలాత్=బలాత్కారముగా, హృతా=హరింపబడినావో, అట్టి, పర్ణశాలా=పర్ణశాల, దృశ్యతే=చూడబడుచున్నది.

తా. శ్రేష్ఠమైన శరీరవర్ణము గల సీతా ! వంకర లేకుండా వెళ్లు బాణములతో నేను ఖరుణ్ణి, దూషణుణ్ణి, గొప్ప పరాక్రమము గల త్రిశిరస్సునూ చంపిన మన ఆ ఆశ్రమము ఇదే. చూచువారికి శుభము కూర్చుదానా ! రాక్షసరాజైన రావణుడు నిన్ను బలాత్కారముగా అపహరించి తీసికొనిపోయిన పర్ణశాల ఇక్కడ కనబడుచున్నది. 44 - 45

మూ. ఏషా గోదావరీ రమ్యా ప్రసన్నసలిలా శుభా, 46
అగస్త్యస్యాశ్రమశ్చైవ దృశ్యతే కదలీవృతః.

ప్ర. అ. ఏషా=ఇది, ప్రసన్నసలిలా=నిర్మలమైన ఉదకము గల, శుభా=శుభకరమైన, రమ్యా=సుందరమైన, గోదావరీ=గోదావరి. కదలీవృతః=అరటిచెట్లచేత కప్పబడిన, అగస్త్యస్య=అగస్త్యునియొక్క, ఆశ్రమశ్చైవ=ఆశ్రమము కూడ,దృశ్యతే=చూడబడుచున్నది.

తా. ఇది రమ్యమైన, నిర్మలమైన ఉదకము గల, శుభకరమైన గోదావరీనది. చుట్టూ అరటితోపులు ఉన్న అగస్త్యాశ్రమము కూడ కనబడుచున్నది. 46

మూ. దీప్తశ్చైవాశ్రమో హ్యేష సుతీక్ష్ణస్య మహాత్మనః, 47
దృశ్యతే చైవ వైదేహి శరభఙ్గాశ్రమో మహాన్,
ఉపయాతః సహస్రాక్షో యత్ర శక్రః పురందరః. 48

ప్ర. అ. దీప్తః=ప్రకాశించుచున్న, ఏషః ఆశ్రమః=ఈ ఆశ్రమము, మహాత్మనః=మహాత్ముడైన, సుతీక్ష్ణస్య=సుతీక్ష్ణునిది. వైదేహి=సీతా ! మహాన్=గొప్పదైన, శరభఙ్గాశ్రమః చైవ-=శరభంగాశ్రమము కూడ దృశ్యతే=చూడబడుచున్నది. యత్ర=ఏ ఆశ్రమమునందు, సహస్రాక్షః=వేయి నేత్రములు గల, పురందరః=శత్రుపురములను నశింపచేసిన, శక్రః=దేవేంద్రుడు, ఉపయాతః=వచ్చినాడో.

తా. ఈ ప్రకాశించుచున్న ఆశ్రమము మహాత్ముడైన సుతీక్ష్ణుని ఆశ్రమము. సీతా ! గొప్పదైన శరభంగాశ్రమము కూడ కనబడుచున్నది. ఇక్కడికే ఆనాడు సహస్రాక్షుడు, శత్రుపురవినాశకుడూ అయిన దేవేంద్రుడు వచ్చినాడు.47, 48

మూ. ఏతే తే తాపసా దేవి దృశ్యన్తే తనుమధ్యమే,
అత్రిః కులపతిర్యత్ర సూర్యవైశ్వానరోపమః. 49

ప్ర. అ. తనుమధ్యమే=సన్నని నడుము గల సీతా ! ఏతే=ఈ, తే=ఆ, తాపసాః=మునులు, దృశ్యన్తే=కనబడుచున్నారు, యత్ర=ఎక్కడ, సూర్యవైశ్వానరోపమః=సూర్యునితోను, అగ్నితోను సమానుడైన, అత్రిః=అత్రి, కులపతిః=కులపతియో.

తా. సన్నని నడుము గల సీతా ! ఏ తాపసులకు సూర్యునితోను, అగ్నితోను సమానుడైన అత్రి కులపతియో అట్టి ఈ మునులు కనబడుచున్నారు.

మూ. అస్మిన్ దేశే మహాకాయో విరాధో నిహతో మయా,
అత్ర సీతే త్వయా దృష్టా తాపసీ ధర్మచారిణీ. 50

ప్ర. అ. అస్మిన్ దేశే=ఈ ప్రదేశమునందు, మహాకాయః=గొప్ప శరీరము గల, విరాధః=విరాధుడు, మయా=నాచేత, నిహతః=చంపబడినాడు. సీతే=సీతా! అత్ర=ఇక్కడ, ధర్మచారిణీ=ధర్మమును ఆచరించు, తాపసీ=తాపసియైన అనసూయ, త్వయా=నీచేత, దృష్టా=చూడబడినది.

తా. ఈ ప్రదేశమునందు నేను విరాధుణ్ణి చంపినాను. సీతా ! ఈ ప్రదేశమునందు నీవు ధర్మాత్మురాలైన అనసూయను చూచినావు. 50

మూ. అసౌ సుతను శైలేన్ద్రశ్చిత్రకూటః ప్రకాశతే,
అత్ర మాం కైకయీపుత్రః ప్రసాదయితుమాగతః. 51

ప్ర. అ. సుతను=అందమైన శరీరము గల సీతా ! అసౌ=ఈ, శైలేన్ద్రః=పర్వతశ్రేష్ఠమైన, చిత్రకూటః=చిత్రకూటము, ప్రకాశతే=ప్రకాశించుచున్నది. అత్ర=ఇక్కడ, కైకయీపుత్రః=భరతుడు, మామ్=నన్ను, ప్రసాదయితుమ్=అనుగ్రహింపచేసికొనుటకు, ఆగతః=వచ్చినాడు.

తా. సీతా ! ఇదిగో పర్వతశ్రేష్ఠమైన చిత్రకూటము ఇక్కడ ప్రకాశించుచున్నది. భరతుడు ఇక్కడనే నన్ను బ్రతిమాలుకొనుటకు వచ్చినాడు.

మూ. ఏషా సా యమునా రమ్యా దృశ్యతే చిత్రకాననా,
భరద్వాజాశ్రమః శ్రీమాన్ దృశ్యతే చైష మైథిలి. 52

ప్ర. అ. మైథిలి=సీతా ! ఏషా=ఇదే, చిత్రకాననా=చిత్రమైన అడవులు గల, రమ్యా=సుందరమైన, సా యమునా=ఆ యమున, దృశ్యతే=చూడబడుచున్నది. శ్రీమాన్=శోభాయుక్తమైన, ఏషః=ఈ, భరద్వాజాశ్రమః=భరద్వాజాశ్రమము, దృశ్యతే=చూడబడుచున్నది.

తా. సీతా ! ఇదిగో చిత్రములైన వనములు చుట్టూ ఉన్న ఆ యమునానది కనపడుచున్నది. శోభాయుక్తమైన ఈ భరద్వాజాశ్రమము కూడ కనబడుచున్నది. 52

మూ. ఇయం చ దృశ్యతే గఙ్గా పుణ్యా త్రిపథగా నదీ,
నానాద్విజగణాకీర్ణా సంప్రపుష్పితకాననా. 53

ప్ర. అ. నానాద్విజగణాకీర్ణా=అనేకవిధములైన పక్షిసమూహములతో నిండిన, సంప్రపుష్పితపాదపా=పుష్పించిన వృక్షములు గల, ఇయమ్=ఈ, పుణ్యా=పవిత్రమైన, త్రిపథగా=మూడు మార్గములలో ప్రవహించుచున్న, గఙ్గా నదీ=గంగానది, దృశ్యతే=కనబడుచున్నది.

తా. అనేక విధములైన పక్షులతో వ్యాప్తమైన బాగా పుష్పించిన అడవులు గలది, పవిత్రము, మూడు లోకములలో ప్రవహించునదీ అయిన గంగానది కనబడుచున్నది. 53

మూ. శృఙ్గిబేరపురం చైతద్గుహో యత్ర సఖా మమ,
ఏషా పా దృశ్యతే పీతే సరయూర్యాపమాలినీ, 54
నానాతరుశతాకీర్ణా సంప్రపుష్పితకాననా.

ప్ర. అ. ఏతత్=ఇది, శృఙ్గిబేరపురం చ=శృంగిబేరపురము; యత్ర=ఎక్కడ, మమ=నాయొక్క, సఖా=మిత్రుడైన, గుహ=గుహుడు ఉన్నాడో. సీతే=సీతా ! యూపమాలినీ=యూపస్తంభముల పంక్తులు గలది, నానాతరుశతాకీర్ణా=అనేకవిధములైన వందలకొలది వృక్షములచేత వ్యాప్తము, సంప్రపుష్పితకాననా=పుష్పించిన అడవులు కలదీ అయిన, సా=ఆ, సరయూ:=సరయూనది, ఏషా=ఇదిగో! దృశ్యతే=చూడబడుచున్నది.

తా. ఇది నా మిత్రుడైన గుహుడు నివసించు శృంగిబేరపురము. సీతా! ఇదిగో ! యూపస్తంభముల పంక్తులు గలది, అనేకవిధములైన వందలకొలది వృక్షములతో నిండినది, పుష్పించిన వనములు కలదీ అయిన ఆ సరయూనది కనబడుచున్నది. 54

మూ. ఏషా సా దృశ్యతే సీతే రాజధానీ పితుర్మమ, 55
అయోధ్యాం కురు వైదేహి ప్రణామం పునరాగతా.

ప్ర. అ. సీతే=సీతా ! ఏషా=ఇదిగో ! మమ=నాయొక్క, పితు:=తండ్రి యొక్క, సా రాజధానీ=ఆ రాజధాని, దృశ్యతే=చూడబడుచున్నది. వైదేహి=ఓ! వైదేహీ ! పున:=మరల, ఆగతా=వచ్చిన నీవు, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, ప్రణామమ్=నమస్కారమును, కురు=చేయుము.

తా. సీతా ! మా తండ్రిగారి రాజధాని ఇదిగో; ఇటు కనబడుచున్నది. ఓ ! వైదేహీ ! తిరిగి వచ్చినావు. ఈ అయోధ్యకు నమస్కారము చేయుము.55

మూ. తతస్తే వానరా: సర్వే రాక్షసా: సవిభీషణా:, 56
ఉత్పత్యోత్పత్య సంహృష్టాస్తాం పురీం దదృశుస్తదా.

ప్ర. అ. తత:=అటుపిమ్మట, తే=ఆ, సర్వే=సమస్తమైన, వానరా:=వానరులు, సవిభీణా:=విభీషణునితో కూడిన, రాక్షసా:=రాక్షసులు, సంహృష్టా:=సంతోషించినవారై, తదా=అప్పుడు, ఉత్పత్యోత్పత్య=పైకి లేచి లేచి, తాం పురీమ్=ఆ పట్టణమును, దదృశు:=చూచిరి.

తా. పిమ్మట ఆ సమస్తవానరులు, విభీషణాదిరాక్షసులు సంతోషముతో పైకి లేచీ లేచి అయోధ్యానగరమును చూచిరి. 56

మూ. తతస్తు తాం పాణ్డురహర్మ్యమాలినీం
విశాలకక్ష్యాం గజవాజిభిర్వృతామ్,
పురీమపశ్యన్ ప్లవగా: సరాక్షసా:
పురీం మహేన్ద్రస్య యథామరావతీమ్. 57

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
**యుద్ధకాణ్డే త్రయోవింశత్యధికశతతమః సర్గః.**

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సరాక్షసాః=రాక్షసులతో కూడిన, ప్లవంగమాః=వానరులు, పాణ్డురహర్మ్యమాలినీమ్=తెల్లని మేడల పంక్తులు గలది, విశాలకక్ష్యామ్=విశాలములైన వీథులు కలది, గజవాజభిః=గజములతోను అశ్వములతోను కూడినది, మహేన్ద్రస్య=మహేంద్రునియొక్క, పురీమ్=పట్టణమైన, అమరావతీం యథా=అమరావతి వలె ఉన్న, తాం పురీమ్=ఆ అయోధ్యను, అపశ్యన్=చూచిరి.

**తా.** అప్పుడు వానరులు, రాక్షసులూ కూడ తెల్లని మేడల పంక్తులు, విశాలములైన వీథులూ గల, ఏనుగులతోను గుఱ్ఱములతోను నిండిన, ఇంద్రుని అమరావతి వలె ఉన్న, ఆ అయోధ్యానగరమును చూచిరి. 57

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరువదిమూడవ సర్గ సమాప్తము.

# అథ చతుర్వింశత్యధికశతతమః సర్గః

*[రాముడు భరద్వాజమహర్షి ఆశ్రమములో దిగి ఆయన దర్శనము చేయుట.]*

మూ. పూర్ణే చతుర్దశే వర్షే పఞ్చమ్యాం లక్ష్మణాగ్రజః,
భరద్వాజాశ్రమం ప్రాప్య వవన్దే నియతో మునిమ్. 1

ప్ర. అ. చతుర్దశే=పదునాల్గవ, వర్షే=సంవత్సరము, పూర్ణే=నిండిన దగుచుండగా, పఞ్చమ్యామ్=పంచమియందు, లక్ష్మణాగ్రజః=రాముడు, భరద్వాజాశ్రమమ్=భరద్వాజుని ఆశ్రమమును, ప్రాప్య=పొంది, నియతః=నియమవంతుడై, మునిమ్=మునిని, వవన్దే=నమస్కరించెను.

తా. పదునాల్గవ సంవత్సరము పూర్తియైన పిదప పంచమినాడు రాముడు భరద్వాజాశ్రమము చేరి మనోవాక్కాయనియతుడై మునికి నమస్కరించెను. 1

మూ. సోఽపృచ్ఛదభివాద్యేనం భరద్వాజం తపోధనమ్,
శృణోషి కచ్చిద్భగవన్ సుభిక్షానామయం పురే, 2
కచ్చిత్స యుక్తో భరతో జీవన్త్యపి చ మాతరః.

ప్ర. అ. సః=రాముడు, ఏనమ్=ఈ, తపోధనమ్=తపస్సే ధనముగా గల, భరద్వాజమ్=భరద్వాజుణ్ణి, అభివాద్య=నమస్కరించి, అపృచ్ఛత్=ప్రశ్నించెను. భగవన్=పూజ్యుడా ! పురే=పట్టణమునందు, సుభిక్షానామయమ్=సుభిక్షమును ఆరోగ్యమును, శృణోషి కచ్చిత్=వినుచున్నావా? సః భరతః=ఆ భరతుడు, యుక్తః కచ్చిత్=ప్రజాపాలనమునందు జాగరూకుడుగా ఉన్నాడు కదా ? మాతరః=మా తల్లులు, అపి జీవన్తి=జీవించి ఉన్నారు కదా?

తా. రాముడు తపోధనుడైన భరద్వాజునకు నమస్కరించి ప్రశ్నించెను. పూజ్యుడా ! అయోధ్యానగరములో సుభిక్షముగా ఉన్నట్లు, ఆరోగ్య మున్నట్లు, వినుచున్నావా? భరతుడు పాలనకార్యమునందు సావధానముగా ఉన్నాడు కదా? మా తల్లులు జీవించి ఉన్నారు కదా ? 2

మూ. ఏవముక్తస్తు రామేణ భరద్వాజో మహామునిః, 3
ప్రత్యువాచ రఘుశ్రేష్ఠం స్మితపూర్వం ప్రహృష్టవత్.

ప్ర. అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహామునిః=మహాముని యైన, భరద్వాజః=భరద్వాజుడు, ప్రహృష్టవత్=సంతోషించుచు,

స్మితపూర్వమ్=చిరునవ్వు పూర్వమునందు కలుగునట్లు, రఘుశ్రేష్ఠమ్=రామున్ని గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను.

తా. రాముని మాటలు విని మహాముని యైన భరద్వాజుడు సంతోషించుచు, చిరునవ్వుతో రామునకు ప్రత్యుత్తర మిచ్చెను. 3

మూ. పఙ్కదిగ్ధస్తు భరతో జటిలస్త్వాం ప్రతీక్షతే, 4
పాదుకే తే పురస్కృత్య సర్వం చ కుశలం గృహే.

ప్ర. అ. భరతః=భరతుడు, పఙ్కదిగ్ధః తు=పంకము చేత పూయబడినవాడై, జటిలః=జటాధారియై, తే=నీయొక్క, పాదుకే=పాదుకలను, పురస్కృత్య=ముందు ఉంచుకొని, త్వామ్=నిన్ను, ప్రతీక్షతే=ఎదురుచూచుచున్నాడు. గృహే=గృహమునందు, సర్వం చ=అంతా, కుశలమ్=క్షేమముగా ఉన్నది.

తా. భరతుడు మురికి పట్టిన శరీరముతో జటాధారియై నీ పాదుకలు ముందు ఉంచుకొని నీకోసమై ఎదురుచూచుచున్నాడు. ఇంట్లో అందరూ క్షేమమే. 4 5

మూ. త్వాం పురా చీరవసనం ప్రవిశన్తం మహావనమ్,
స్త్రీతృతీయం చ్యుతం రాజ్యాద్ధర్మకామం చ కేవలమ్, 6
పదాతిం త్యక్తసర్వస్వం పిత్రనిర్దేశకారిణమ్,
సర్వభోగైః పరిత్యక్తం స్వర్గచ్యుతమివామరమ్, 7
దృష్ట్వా తు కరుణా పూర్వం మమాసీత్సమితింజయ.
కైకేయీవచనే యుక్తం వన్యమూలఫలాశినమ్.

ప్ర. అ. సమితింజయ=యుద్ధములందు జయించు రామా ! పురా=పూర్వము, కైకేయీవచనే=కైకేయి మాటయందు, యుక్తమ్=కట్టుబడినవాడవు, స్త్రీతృతీయమ్=భార్య మూడవదిగా గలవాడవు, రాజ్యాత్=రాజ్యమునుండి, చ్యుతమ్=జారిపోయినవాడవు, కేవలమ్=కేవలము, ధర్మకామం చ=ధర్మమునందు కోరిక గలవాడవు, పదాతిమ్=కాలినడకచే వెళ్లుచున్నవాడవు, త్యక్తసర్వస్వమ్=విడువబడిన సర్వస్వము కలవాడవు, పిత్రనిర్దేశకారిణమ్=తండ్రి ఆజ్ఞను చేయుచున్నవాడవు, సర్వభోగైః=సమస్తభోగములచేత, పరిత్యక్తమ్=విడువబడినవాడవు, స్వర్గచ్యుతమ్=స్వర్గమునుండి క్రిందపడిన, అమరమ్ ఇవ=దేవతాపురుషుడు వలె ఉన్నవాడవు, వన్యమూలఫలాశినమ్=వనమునకు సంబంధించిన దుంపలను ఫలములను తినుచున్నవాడవు, చీరవసనమ్=నారచీరలు ధరించినవాడవు, మహావనమ్=మహారణ్యమును, ప్రవిశన్తమ్=ప్రవేశించుచున్న, త్వామ్=నిన్ను, దృష్ట్వా=చూచి, పూర్వమ్=పూర్వము, మమ=నాకు, కరుణా=జాలి, ఆసీత్=కలిగెను.

తా. యుద్ధములో జయమును పొందు ఓ రామా ! పూర్వము నీవు కైకేయి మాటను, తండ్రి ఆజ్ఞను పాలించుచు, రాజ్యభ్రష్టుడవై, కేవలము ధర్మమును ఆచరించుటయందే అభిలాషతో సర్వస్వమును విడచి, అన్ని భోగములు పరిత్యజించి, వనములోని దుంపలను ఫలములను తినుచు, నారచీరలు ధరించి, తమ్మునితోను భార్యతోను కలిసి కాలినడకచేత మహారణ్యములో ప్రవేశించుచుండగా చూచి నాకు అప్పుడు జాలి కలిగెను. 5-7

మూ. సాంప్రతం తు సమృద్ధార్థం సమిత్రగణబాన్ధవమ్,
సమీక్ష్య విజితారిం చ మమాభూత్ప్రీతిరుత్తమా. 8

ప్ర. అ. సాంప్రతం తు=ఇప్పుడైతే, సమృద్ధార్థమ్=సిద్ధించిన ప్రయోజనము గల, సమిత్రగణబాన్ధవమ్=మిత్రగణములతోను బంధువులతోను కూడిన, విజితారిమ్=జయించబడిన శత్రువులు గల నిన్ను, సమీక్ష్య=చూచి, మమ=నాకు, ఉత్తమా=అధికమైన, ప్రీతిః=సంతోషము, అభూత్=అయినది.

తా. ఇప్పుడు కార్యమును సాధించి, శత్రువులను సంహరించి, మిత్రబంధువులతో కలసి వచ్చిన నిన్ను చూచి నాకు చాల ఆనందము కలిగినది. 8

మూ. సర్వం చ సుఖదుఃఖం తే విదితం మమ రాఘవ,
యత్త్వయా విపులం ప్రాప్తం జనస్థాననివాసినా. 9

ప్ర. అ. రాఘవ=రామా, జనస్థాననివాసినా=జనస్థానమునందు నివసించిన, త్వయా=నీచేత, విపులమ్=అధికమైన, యత్=ఏ, సుఖదుఃఖమ్=సుఖమూ, దుఃఖమూ, ప్రాప్తమ్=పొందబడినదో, తే=నీయొక్క, సర్వమ్=అది అంతా, మమ=నాకు, విదితమ్=తెలియబడినది.

తా. రామా!నీవు జనస్థానములో ఉన్నప్పుడు అనుభవించిన, అధికమైన సుఖము దుఃఖముకూడ నాకు పూర్తిగా తెలిసినది. 9

మూ. బ్రాహ్మణార్థే నియుక్తస్య రక్షతః సర్వతాపసాన్,
రావణేన హృతా భార్యా బభూవేయమనిన్దితా. 10

ప్ర. అ. బ్రాహ్మణార్థే=బ్రాహ్మణులకొరకై, నియుక్తస్య=ప్రార్థించబడిన, సర్వతాపసాన్=సమస్తమునులను, రక్షతః=రక్షించుచున్న, నీయొక్క, భార్యా=భార్యయైన, అనిన్దితా=దోషములు లేని, ఇయమ్=ఈ సీత, రావణేన=రావణునిచేత, హృతా=హరించబడినది, బభూవ=అయెను.

తా. బ్రాహ్మణుల తపస్సును రక్షించుట అనే కార్యము చేయుటకై ప్రార్థింపబడి, నీవు ఆ మునులనందరిని రక్షించుచుంటివి. నీ భార్యయైన,

దోషశూన్యురాలైన ఈ సీతను రావణుడు హరించినాడు. 10

మూ. మారీచదర్శనం చైవ సీతోన్మథనమేవ చ,
కబన్ధదర్శనం చైవ పమ్పాభిగమనం తథా. 11
సుగ్రీవేణ చ తే సఖ్యం యథా వాలీ హతస్త్వయా,
మార్గణం చైవ వైదేహ్యాః కర్మ వాతాత్మజస్య చ. 12
విదితాయాం చ సీతాయాం నలసేతుర్యథా కృతః.
యథా చాదీపితా లఙ్కా ప్రహృష్టైర్హరియూథపైః. 13
సపుత్రబాన్ధవామాత్యః సబలః సహవాహనః,
యథా చ నిహతః సంఖ్యే రావణో బలదర్పితః, 14
యథా చ నిహతే తస్మిన్ రావణే దేవకణ్టకే,
సమాగమశ్చ త్రిదశైర్యథా దత్తశ్చ తే వరః. 15
సర్వం మమైతద్విదితం తపసా ధర్మవత్సల,
సంపతన్తి చ మే శిష్యాః ప్రవృత్త్యాఖ్యాః పురీమితః. 16

ప్ర. అ. ధర్మవత్సల=ధర్మమునందు ఆసక్తి గల ఓ రామా, మారీచదర్శనం చైవ=మాయామారీచుని దర్శనము, సీతోన్మథనమేవ చ=సీతాహరణము, కబన్ధదర్శనం చైవ=కబంధుని దర్శనము, తథా=మరియు, పమ్పాభిగమనమ్=పంపను చేరుట, సుగ్రీవేణ=సుగ్రీవునితో, తే=నీయొక్క, సఖ్యమ్=స్నేహము, త్వయా=నీచేత, వాలీ=వాలి, యథా=ఎట్లు, హతః=చంపబడినాడో అదీ, వైదేహ్యాః=సీతయొక్క, మార్గణమ్=వెదకుట, వాతాత్మజస్య=హనుమంతుని యొక్క, కర్మ=కర్మ, వైదేహ్యామ్=సీత, విదితాయామ్=తెలియబడిన దగుచుండగా, నలసేతుః=నలుని సేతువు, యథా=ఎట్లు, కృతః=చేయబడినదో ఆ విషయము, ప్రహృష్టైః=సంతోషించిన, హరియూథపైః=వానరనాయకులచేత, లఙ్కా=లంక, యథా=ఎట్లు, ఆదీపితా=కాల్చబడినదో ఆ విషయము, సపుత్రబాన్ధవామాత్యః=పుత్రులతోను, బంధువులతోను, మంత్రులతోను కూడిన, సబలః=సైన్యముతో కూడిన, సహవాహనః=వాహనములతో కూడిన, బలదర్పితః=బలముచేత గర్వించిన, రావణః=రావణుడు, సంఖ్యే=యుద్ధమునందు, యథా=ఎట్లు, నిహతః=చంపబడినాడో ఆ విషయము, దేవకణ్టకే=దేవతాశత్రువైన, తస్మిన్=ఆ, రావణే=రావణుడు, నిహతే=చంపబడినవాడగుచుండగా, త్రిదశైః=దేవతలతో, సమాగమః=సమాగమము, యథా=ఎట్లు జరిగినదో ఆ విషయము, తే=నీకు, వరః చ=వరము, యథా=ఎట్లు, దత్తశ్చ=ఇవ్వబడినదో ఆ విషయము, ఏతత్=ఇది, సర్వమ్=అంతా, మయా=నాచేత, తపసా=తపస్సుచేత, విదితమ్=తెలియబడినది. ప్రవృత్త్యాఖ్యాః=వార్తలను చెప్పువారైన, మే శిష్యాః=నా శిష్యులు, ఇతః=ఇక్కడినుండి, పురీమ్=అయోధ్యాపురమును

గూర్చి, సంపతన్తి=వెళ్లుచుందురు.

తా. ధర్మరక్షకుడవైన ఓ రామా ! నీవు మాయామారీచుణ్ణి చూచుట, సీతాహరణము, నీవు కబంధుణ్ణి చూచుట, పంపకు వెళ్లుట, సుగ్రీవునితో స్నేహము, వాలిని నీవు వధించుట, సీతను వానరులు వెదకుట, హనుమంతుడు చేసిన మహాకార్యము, సీత వృత్తాంతము తెలిసిన పిమ్మట నలుడు సేతువును నిర్మించుట, సంతోషించిన వానరనాయకులు లంకను కాల్చివేయుట, పుత్ర బంధుమిత్రులతో, సైన్యముతో, వాహనములతో సహా బలముచేత గర్వితుడైన రావణుణ్ణి నీవు రణములో సంహరించుట, దేవతలకు బాధ కలిగించు, శత్రువైన ఆతనిని చంపిన పిమ్మట నీవు దేవతలతో కలియుట, వారు నీకు వరము నిచ్చుట, ఈ విషయము లన్నీ నేను తపోబలముచేత తెలిసికొన్నాను. ఇక్కడినుండి అయోధ్యకు వెళ్లివచ్చే నా శిష్యులు అక్కడి వార్తలు కూడ నాకు చెప్పుచుందురు. 11-16.

మూ. అహమప్యద్య తే దద్మి వరం శస్త్రభృతాం వర,
అర్ఘ్యం ప్రతిగృహాణేదమయోధ్యాం శ్వో గమిష్యసి. 17

ప్ర. అ. శస్త్రభృతామ్=శస్త్రములు ధరించినవారిలో, వర=శ్రేష్ఠుడా! అద్య=ఇప్పుడు, అహమపి=నేను కూడ, తే=నీకు, వరమ్=వరమును, దద్మి=ఇచ్చెదను. ఇదమ్=ఈ, అర్ఘ్యమ్=పూజను, ప్రతిగృహాణ=స్వీకరించుము. శ్వః=రేపు, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి గమిష్యసి=వెళ్ళగలవు.

తా. శస్త్రధారులలో శ్రేష్ఠుడవైన రామా ! నేను కూడ నీకు వరము ఇచ్చెదను. ఈ పూజను స్వీకరించుము. రేపు అయోధ్యకు వెళ్ళవచ్చును. 17

మూ. తస్య తచ్చిరసా వాక్యం ప్రతిగృహ్య నృపాత్మజః,
బాఢమిత్యేవ సంహృష్టః శ్రీమాన్వరమయాచత. 18

ప్ర. అ. శ్రీమాన్=శోభాసంపన్నుడైన, నృపాత్మజః=రాజకుమారుడైన రాముడు, సంహృష్టః=సంతోషించినవాడై, తస్య=భరద్వాజునియొక్క, తత్=ఆ, వాక్యమ్=వాక్యమును, బాఢమ్ ఇత్యేవ=తప్పక అట్లే అని పలికి, శిరసా=శిరస్సు చేత, ప్రతిగృహ్య=స్వీకరించి, వరమ్=వరమును, అయాచత=కోరెను.

తా. శ్రీమంతుడైన రాముడు భరద్వాజుని వాక్యమును తప్పక అట్లే చేసెదను అని శిరస్సు వంచి సంతోషపూర్వకముగా అంగీకరించి, వరమును కోరెను. 18

మూ. అకాలఫలినో వృక్షాః సర్వే చాపి మధుస్రవాః,
ఫలాన్యమృతగన్ధీని బహూని వివిధాని చ. 19
భవన్తు మార్గే భగవన్నయోధ్యాం ప్రతి గచ్ఛతః.

ప్ర. అ. భగవన్=పూజ్యుడా ! సర్వే చాపి=సమస్తమైన, వృక్షాః=వృక్షములు, అకాలఫలినః=అకాలమునందు కూడ ఫలించేవిగాను, మధుస్రవాః=తేనెను స్రవించేవిగను, భవన్తు=అగుగాక. అమృతగన్ధీని=అమృతముయొక్క గంధము గల, బహూని=అనేకమైన, వివిధాని చ=అనేక విధములైన, ఫలాని=ఫలములు, అయోధ్యాం ప్రతి=అయోధ్యను గూర్చి, గచ్ఛతః=వెళ్ళుచున్న నా యొక్క, మార్గే=మార్గమునందు (భవన్తు=ఉండుగాక.)

తా. పూజ్యుడవైన మహామునీ ! నేను అయోధ్యకు వెళ్లుచున్న ప్పుడు మార్గములోని వృక్షములన్నీ అకాలమునందుకూడ, ఫలించుగాక. తేనెను స్రవించుగాక. అమృతమువంటి అనేకవిధములైన, అనేకఫలములు లభించుగాక.

మూ. తథేతి చ ప్రతిజ్ఞాతే వచనాత్సమనన్తరమ్, 20
అభవన్పాదపాస్తత్ర స్వర్గపాదపసంనిభాః.

ప్ర. అ. తథేతి=అట్లే అని, ప్రతిజ్ఞాతే=ప్రతిజ్ఞ చేయబడిన దగుచుండగా, వచనాత్=ఆ వచనముకంటె, సమనన్తరమ్=వెంటనే, తత్ర=అక్కడ, పాదపాః=వృక్షములు, స్వర్గపాదపసంనిభాః=స్వర్గమునందలి వృక్షములతో సమానములుగా, అభవన్=అయినవి.

తా. అట్లే అగుగాక అని ఆ ముని పలికిన వెంటనే అక్కడ నున్న వృక్షము లన్నీ స్వర్గము లోని వృక్షములతో సమానము లయ్యేను. 20

మూ. నిష్ఫలాః ఫలినశ్చాసన్విపుష్పాః పుష్పశాలినః. 21
శుష్కాః సమగ్రపత్రాస్తే నగాశ్చైవ మధుస్రవాః,
సర్వతో యోజనాత్త్రిస్రో గచ్ఛతామభవంస్తదా. 22

ప్ర. అ. తదా=అప్పుడు, గచ్ఛతామ్=వెళ్లుచున్న వారియొక్క, తిస్రః=మూడు, యోజనాః=యోజనములు, సర్వతః=అన్నివైపుల, నగాః=వృక్షములు, నిష్ఫలాః=ఫలములు లేనివిగాను, ఫలినశ్చ=ఫలములు గలవి, విపుష్పాః=పుష్పములు లేనివి, పుష్పశాలినః=పుష్పములతో ప్రకాశించేవిగాను, శుష్కాః=ఎండినవి, సమగ్ర పత్రాశ్చ=పూర్తిగా ఉన్న ఆకులు కలవిగాను, మధుస్రవాః=తేనెను స్రవించునవి గాను, అభవన్=అయినవి.

తా. వారు వెళ్లవలసిన మూడు యోజనముల దూరములో అంతటా కూడ పండ్లు లేని చెట్లు పండ్లతో నిండెను. పూవులు లేనివి పూవులు పూసెను.

ఎండిపోయినవి పూర్తిగా ఆకులతో నిండెను. అన్ని చెట్లూ తేనెను స్రవించెను.

మూ. తతః ప్రహృష్టాః ప్లవగర్షభాస్తే
బహూని దివ్యాని ఫలాని చైవ,
కామాదుపాశ్నన్తి సహస్రశస్తే
ముదాన్వితాః స్వర్గజితో ముదేవ. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే చతుర్వింశత్యధిక శతతమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తే ప్లవగర్షభాః=ఆ వానరశ్రేష్ఠులు, ప్రహృష్టాః=సంతోషించిన వారై, స్వర్గజితః=స్వర్గమును జయించినవారు, ముదేవ=సంతోషముతో కూడినట్లు, ముదా=సంతోషముతో, అన్వితాః=కూడినవారై, బహూని=అనేకమైన, దివ్యాని=దివ్యములైన, ఫలాని=ఫలములను, సహస్రశః=వేలకొలది, కామాత్=ఇష్టానుసారము, ఉపాశ్నన్తి=తినిరి.

తా. పిమ్మట సంతోషించిన ఆ వానరనాయకులు, స్వర్గమును జయించిన వారు వలె ఆనందభరితులై, దివ్యములైన అనేకములైన ఆ ఫలములను ఇష్టానుసారము భుజించిరి. 23

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరువదినాల్గవ సర్గ సమాప్తము.

# అథ పఞ్చవింశత్యధికశతతమః సర్గః

[హనుమంతుడు గుహునకు, భరతునకు రాముని రాకను గూర్చి చెప్పుట. భరతుడు సంతోషించి హనుమంతునకు బహుమతి ఇచ్చుటకు నిశ్చయించుట.]

మూ. అయోధ్యాం తు సమాలోక్య చిన్తయామాస రాఘవః,
ప్రియకామః ప్రియం రామస్తతస్త్వరితవిక్రమః 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రఘువంశసంజాతుడు, త్వరితవిక్రమః=శీఘ్రమైన పరాక్రమము గలవాడు అయిన, రామః=రాముడు, అయోధ్యామ్=అయోధ్యను, సమాలోక్య=చూచి, ప్రియకామః=ప్రియమైన విషయమును చేయ కోరిక గలవాడై, ప్రియమ్=ప్రియవిషయమును గూర్చి, చిన్తయామాస=ఆలోచించెను.

తా. పిమ్మట రఘువంశసంజాతుడు, శీఘ్రపరాక్రమము గలవాడు అయిన రాముడు అయోధ్యను చూచి, ప్రియవిషయము చేయదలచినవాడై, అట్టి ప్రియమును గూర్చి ఆలోచన చేసెను. 1

మూ. చిన్తయిత్వా తతో దృష్టిం వానరేషు న్యపాతయత్,
ఉవాచ ధీమాంస్తేజస్వీ హనూమన్తం ప్లవఙ్గమమ్. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ధీమాన్=బుద్ధిమంతుడు, తేజస్వీ=తేజఃశాలీ అయిన రాముడు, చిన్తయిత్వా= ఆలోచించి, వానరేషు=వానరులయందు, దృష్టిమ్=దృష్టిని, న్యపాతయత్=ప్రసరింపచేసెను. ప్లవఙ్గమమ్=వానరుడైన, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. బుద్ధిమంతుడు, తేజఃశాలీ అయిన రాముడు ఆలోచించి, పిదప వానరులపై దృష్టి ప్రసరింపచేసి, హనుమంతునితో ఇట్లు పలికెను. 2

మూ. అయోధ్యాం త్వరితో గత్వా శీఘ్రం ప్లవగసత్తమ,
జానీహి కచ్చిత్కుశలీ జనో నృపతివేశ్మని. 3

ప్ర. అ. ప్లవగసత్తమ=వానరోత్తమా! త్వరితః=తొందరపడుచున్నవాడవై, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, శీఘ్రమ్=శీఘ్రముగా, గత్వా=వెళ్లి, నృపతివేశ్మని=రాజభవనమునందు, జనః=జనము, కుశలీ కచ్చిత్= కుశలమే కదా అను విషయమును, జానీహి=తెలిసికొనుము.

తా. వానరశ్రేష్ఠా ! నీవు శీఘ్రముగా అయోధ్యకు వెళ్ళి రాజభవనములోని వా రందరూ క్షేమమా అను విషయము తెలిసికొనుము. 3

మూ. శృఙ్గబేరపురం ప్రాప్య గుహం గహనగోచరమ్,
నిషాదాధిపతిం బ్రూహి కుశలం వచనాన్మమ. 4

ప్ర. అ. శృఙ్గబేరపురమ్=శృంగబేరపురమును గూర్చి, గత్వా=వెళ్లి, గహనగోచరమ్=అరణ్యములో నివసించు, నిషాదాధిపతిమ్=నిషాదుల ప్రభువైన, గుహమ్=గుహుణ్ణి గూర్చి, మమ=నాయొక్క, వచనాత్=వచనమువలన, కుశలమ్=కుశలమును, బ్రూహి=చెప్పుము.

తా. శృంగబేరపురమునకు వెళ్లి, అరణ్యములో నివసించు, నిషాదప్రభువైన గుహునితో నా మాటగా కుశలమును చెప్పుము. 4

మూ. శ్రుత్వా తు మాం కుశలినమరోగం విగతజ్వరమ్,
భవిష్యతి గుహః ప్రీతః స మమాత్మసమః సఖా. 5

ప్ర. అ. మామ్=నన్ను, కుశలినమ్=క్షేమముగా ఉన్నవానినిగాను, అరోగమ్=రోగములు లేనివానినిగాను, విగతజ్వరమ్=పోయిన బాధలు కలవానినిగాను, శ్రుత్వా=విని, గుహః=గుహుడు, ప్రీతః=సంతోషించినవాడు, భవిష్యతి=కాగలడు. సః=అతడు, మమ=నాకు, ఆత్మసమః=నాతో సమానుడైన, సఖా=మిత్రుడు.

తా. నేను ఏ రోగము లేక, బాధలు తొలగి సుఖముగా ఉన్నా నని విని గుహుడు సంతోషించగలడు. అతడు నాకు నాతో సమానుడైన స్నేహితుడు.5

మూ. అయోధ్యాయాశ్చ తే మార్గం ప్రవృత్తిం భరతస్య చ,
నివేదయిష్యతి ప్రీతో నిషాదాధిపతిర్గుహః. 6

ప్ర. అ. ప్రీతః=సంతోషించిన, నిషాదాధిపతిః=నిషాదుల అధిపతియైన, గుహః=గుహుడు, తే=నీకు, అయోధ్యాయాః=అయోధ్యకు, మార్గమ్=మార్గమును, భరతస్య=భరతునియొక్క, ప్రవృత్తిం చ=వృత్తాంతమును, నివేదయిష్యతి=చెప్పగలడు.

తా. నిషాదుల ప్రభువైన ఆ గుహుడు సంతోషించి నీకు అయోధ్య వెళ్ళే మార్గమును, భరతుని వృత్తాంతమును చెప్పగలడు. 6

మూ. భరతస్తు త్వయా వాచ్యః కుశలం వచనాన్మమ,
సిద్ధార్థం శంస మాం తస్మై సభార్యం సహలక్ష్మణమ్. 7

ప్ర. అ. భరతః తు=భరతుడు, మమ=నాయొక్క, వచనాత్=వచనమువలన, కుశలమ్=క్షేమమును వాచ్యః= చెప్పదగినవాడు. సభార్యమ్=భార్యతో కూడిన,

సహాలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, మామ్=నన్ను, సిద్ధార్థమ్= పూర్ణమైన కార్యము కలవానినిగా, తస్మై=వానికొరకు, శంస=చెప్పుము.

తా. నీవు నా మాటగా భరతునితో నా కుశలవృత్తాంతమును చెప్పుము. భార్యతోను, లక్ష్మణునితోను కూడిన నేను నా కార్యమును (పితృవాక్యపాలనమును) పరిపూర్ణము కావించితి నని చెప్పుము. 7

మూ. హరణం చాపి వైదేహ్యా రావణేన బలీయసా,
సుగ్రీవేణ చ సంవాదం వాలినశ్చ వధం రణే. 8

ప్ర. అ. బలీయసా=బలవంతుడైన, రావణేన=రావణునిచేత, వైదేహ్యాః=సీతయొక్క, హరణమ్=హరణమును, సుగ్రీవేణ=సుగ్రీవునితో, సంవాదం చ=సంభాషణమును, రణే=యుద్ధమునందు, వాలినః=వాలియొక్క, వధమ్=వధను, (శంస=చెప్పుము.)

తా. బలవంతుడైన రావణుడు సీతను అపహరించుటను, సుగ్రీవునితో నా సంభాషణమును, యుద్ధములో వాలివధను ఆతనికి చెప్పుము. 8

మూ. మైథిల్యన్వేషణం చైవ యథా చాధిగతా త్వయా,
లఙ్ఘయిత్వా మహాతోయమాపగాపతిమవ్యయమ్. 9

ప్ర. అ. మైథిల్యన్వేషణం చైవ=సీతను వెదకుటను, త్వయా=నీచేత, మహాతోయమ్=గొప్ప ఉదకము గల, అవ్యయమ్=అనంతమైన, ఆపగాపతిమ్=సముద్రమును, లఙ్ఘయిత్వా=దాటి, యథా=ఎట్లు, అధిగతా=పొందబడినదో ఆ విషయమును (చెప్పుము).

తా. సీతను అన్వేషించుటను, నీవు అత్యధికమైన జలముగల, అనంతమైన సముద్రమును దాటి ఆమెను కనుగొన్న విధమును చెప్పుము. 9

మూ. ఉపయానం సముద్రస్య పాగరస్య చ దర్శనమ్,
యథా చ కారితః సేతూ రావణశ్చ యథా హతః. 10

ప్ర. అ. సముద్రస్య=సముద్రముయొక్క, ఉపయానమ్=సమీపించుటను, సాగరస్య=సముద్రముయొక్క, దర్శనం చ=దర్శనమును, సేతుః=సేతువు, యథా=ఎట్లు, కారితః=కట్టించబడినదో, రావణశ్చ=రావణుడు, యథా=ఎట్లు, హతః=చంపబడినాడో ఆ విషయములను (చెప్పుము).

తా. నేను సైన్యముతో సముద్రము చేరుటను, సముద్రుడు నాకు దర్శన మిచ్చుటను, సేతువును కట్టించుటను, రావణుని వధను చెప్పుము.10

మూ. వరదానం మహేన్ద్రేణ బ్రహ్మణా వరుణేన చ,
మహాదేవప్రసాదాచ్చ పిత్రా మమ సమాగమమ్. 11

ప్ర. అ. మహేన్ద్రేణ=మహేంద్రునిచేతను, బ్రహ్మణా=బ్రహ్మచేతను, వరుణేన చ=వరుణునిచేతను, వరదానమ్= వరదానమును, మహాదేవప్రసాదేవ=మహేశ్వరుని అనుగ్రహముచేత, పిత్రా=తండ్రితో, మమ=నాయొక్క, సమాగమమ్= సమాగమమును, (చెప్పము).

తా. బ్రహ్మేంద్రవరుణులు నాకు వరము లిచ్చుటను, మహేశ్వరుని అనుగ్రహముచేత నేను తండ్రిగానిని కలియుటను చెప్పము. 11

మూ. ఉపయాతం చ మాం సౌమ్య భరతాయ నివేదయ,
సహ రాక్షసరాజేన హరీణామీశ్వరేణ చ. 12

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! మామ్=నన్ను, రాక్షసరాజేన సహ=విభీషణునితోను, హరీణామ్= వానరులయొక్క, ఈశ్వరేణ=ప్రభువైన, సుగ్రీవునితోను, ఉపయాతమ్=వచ్చినవానినిగా, భరతాయ=భరతునకు, నివేదయ=తెలుపుము.

తా. సౌమ్యుడా ! నేను విభీషణునితోను సుగ్రీవునితోను కలిసి వచ్చినట్లు, భరతునకు తెలుపుము. 12

మూ. జిత్వా శత్రుగణాన్ రామః ప్రాప్య చానుత్తమం యశః,
ఉపాయాతి సమృద్ధార్థః సహ మిత్రైర్మహాబలైః. 13

ప్ర. అ. రామః=రాముడు, శత్రుగణాన్=శత్రుగణములను, జిత్వా=జయించి, అనుత్తమామ్=చాల ఉత్తమమైన, యశః=కీర్తిని, ప్రాప్య చ=పొంది, సమృద్ధార్థః=సఫలమైన కార్యము గలవాడై, మహాబలైః=గొప్ప బలము గల, మిత్రైః సహ=మిత్రులతో కూడ, ఉపాయాతి=వచ్చుచున్నాడు.

తా. రాముడు శత్రువుల నందరినీ జయించి, చాల ఉత్తమమైన కీర్తిని పొంది, కార్యమునందు సఫలుడై, మహాబలవంతులైన మిత్రులతో కలిసి వచ్చుచున్నాడు. అని చెప్పము. 13

మూ. ఏతచ్ఛ్రుత్వా యమాకారం భజతే భరతస్తతః,
స చ తే వేదితవ్యః స్యాత్సర్వం యచ్చాపి మాం ప్రతి. 14

ప్ర. అ. ఏతత్=దీనిని, శ్రుత్వా=విని, తతః=అటుపిమ్మట, భరతః=భరతుడు, యమ్=ఏ, ఆకారమ్= ఆకారమును, భజతే=పొందునో, సః చ=అది కూడ, తే=నీకు, వేదితవ్యః=తెలియదగినది. మాం ప్రతి=నన్ను గూర్చి, యచ్చాపి=ఏదేది, స్యాత్=అగునో, సర్వమ్=అది అంతా కూడ, (తెలియదగినది).

తా. ఈ మాటలు విన్న పిమ్మట భరతుని ఆకారము (ముఖప్రసాదము మొదలగునది) ఎట్లుండునో నీవు గమనింపవలెను. నన్ను గూర్చి మరి యేమైన జరిగినను అది గమనించవలెను. 14

మూ. జ్ఞేయాః సర్వే చ వృత్తాన్తాః భరతస్యేఙ్గితాని చ,
తత్త్వేన ముఖవర్ణేన దృష్ట్యా వ్యాభాషితేన చ. 15

ప్ర. అ. సర్వేచ=సమస్తమైన, వృత్తాన్తాః=వృత్తాంతములు, జ్ఞేయాః=తెలియదగినవి. ముఖవర్ణేన= ముఖము రంగుచేత, దృష్ట్యా=చూపుచేత, వ్యాభాషితేన చ=మాటలచేత, భరతస్య=భరతునియొక్క, ఇఙ్గితాని=చేష్టలు, (లోపలమున్న భావాలు), తత్త్వతః=యథార్థముగా, జ్ఞేయాః=తెలియదగినవి.

తా. అక్కడ జరుగుచున్న వృత్తాంతము లన్నీ తెలుసుకొనుము. ముఖవర్ణముచేత, చూపుచేత, మాటలచేత, భరతుని ముఖభావాలను పరిగా తెలుసుకొనవలెను. 15

మూ. సర్వకామసమృద్ధం హి హస్త్యశ్వరథసంకులమ్,
పిత్ర్యపైతామహం రాజ్యం కస్య నావర్తయేన్మనః.

ప్ర. అ. సర్వకామసమృద్ధమ్=సమస్తకామములతో సమృద్ధమైన, హస్త్యశ్వరథసంకులమ్= ఏనుగులతోను గుఱ్ఱములతోను రథములతోను వ్యాప్తమైన, పిత్ర్యపైతామహమ్ =తండ్రితాతలకు సంబంధించిన, రాజ్యమ్=రాజ్యము, కస్య=ఎవనియొక్క, మనః=మనస్సును, న ఆవర్తయేత్=త్రిప్పివేయకుండా ఉండును?

తా. సమస్తభోగాలతో సమృద్ధమై, ఏనుగులతో, గుఱ్ఱములతో, రథములతో నిండి ఉన్న తండ్రితాతలనుండి వచ్చుచున్న రాజ్యము ఎవరి మనస్సును మార్చివేయదు? 16

మూ. సంగత్యా భరతః శ్రీమాన్ రాజ్యేవార్థీ స్వయం భవేత్,
ప్రశాస్తు వసుధాం సర్వామఖిలాం రఘునన్దనః. 17

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, భరతః=భరతుడు, సంగత్యా=ఇంతకాలము ఏర్పడిన సంబంధముచేత, రాజ్యేన=రాజ్యముచేత, ఆర్థీ=కోరిక గలవాడుగా, స్వయమ్=తానే, భవేత్=అయితే, రఘునన్దనః=ఆ భరతుడే, సర్వామ్=సమస్తమైన, అఖిలామ్=ఖండములు చేయబడని, వసుధామ్=భూమిని, ప్రశాస్తు=పరిపాలించుగాక.

తా. ఇంత కాలము రాజ్యముతో సంబంధ ముండుటచేత శ్రీమంతుడైన భరతునకు తనకే ఈ రాజ్య ముండవలె నను కోరిక ఉన్నచో ఆతడే ఈ సమస్తభూమండలమును పాలించుగాక. 17

మూ. తస్య బుద్ధిం చ విజ్ఞాయ వ్యవసాయం చ వానర,
యావన్న దూరం యాతాః స్మ క్షిప్రమాగన్తుమర్హసి. 18

ప్ర. అ. వానర=హనుమంతుడా ! తస్య=ఆతనియొక్క, బుద్ధిమ్=బుద్ధిని, వ్యవసాయం చ=ఉద్యమమును, విజ్ఞాయ=తెలిసికొని, యావత్=ఎంతలో, దూరమ్=దూరమును, న యాతాః స్మః=వెళ్ళమో అంతలో, క్షిప్రమ్= శీఘ్రముగా, ఆగన్తుమ్=వచ్చుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. హనుమంతుడా ! భరతుని ఆలోచనను, ప్రయత్నాలను తెలిసికొని మేము అయోధ్యకు చాల దూరము వెళ్ళక ముందే శీఘ్రముగా రమ్ము. 18

వి. భరతుని స్వభావము పూర్తిగా తెలిసి ఉండి కూడ రాము డిట్లు ఆతనిని పరీక్షించుటకై ప్రయత్నించుట అసంగతముగా ఉన్నది. అందుచేత గోవిందరాజులు తమ వ్యాఖ్యానములో --"భరతుడు పూర్వము రాజ్యమును నిరాకరించినను, ఇప్పుడు నేను వచ్చి ఈ రాజ్యము నీవే తీసికొమ్ము అని చెప్పినచో తీసికొనే అభిప్రాయములో ఉండునేమో తెలిసికొని రమ్ము" అని రాముని అభిప్రాయమని చెప్పినారు. కాని 16, 17, శ్లోకాల అర్థం ఆ భావాన్ని ఇచ్చేటట్లుగా లేదు. అందుచేతనే ఈ వ్యాఖ్యాత --"రాముడు భరతుని స్వభావము పూర్తిగా తెలిసినవాడైనను లౌకికదృష్టితో రాజనీత్యనుసారము ఈ విధముగా పరీక్షించవలెను గాన అట్లు చేసినాడు అని కొందరి అభిప్రాయము" అని చివర వ్రాసినారు. అయితే ప్రాచ్యపాఠంలో ఈ ఘట్టంలో ఉన్న నాలుగు శ్లోకాలు కొంతవరకు ఈ అశంకకు సమాధానము ఇచ్చేవిగా ఉన్నాయి.--

"న తవ్వేవంవిధం చిత్తం భూతపూర్వం కదాచన,
ప్రకృతిర్నీతిశాస్త్రాణాం యేనైవం క్రియతే మయా,
కామం న స నరవ్యాఘ్రః కృతాం సంస్థామతిక్రమేత్,
న స మార్గాత్తు విచలేద్ధర్మో మానుషవిగ్రహః,
హృదయేవాభిజానామి భరతస్య తు హృద్గతమ్,
మన్నిమిత్తమపి ప్రాణాంస్త్యజేన్నాస్త్యత్ర సంశయః."

"ఆ భరతుని చిత్తము పూర్వ మెన్నడూ ఇట్లు ఆలోచించలేదు. అయినను నేను నీతి శాస్త్రములో విధించినదానిని బట్టి ఇట్లు చేయుచున్నాను. మానవులలో శ్రేష్ఠుడైన ఆ భరతుడు మర్యాదను ఎన్నడూ అతిక్రమించడు. అతడు మనుష్యరూపములో ఉన్న ధర్మము. ఉత్తమమార్గమునుండి చలించడు. భరతుని హృదయము ఎట్టిదో నా హృదయానికి తెలియును. నాకోసమై ఆతడు ప్రాణాలు కూడా పరిత్యజించును. సందేహము లేదు"అని వీటి భావము. 18

మూ. ఇతి ప్రతిసమాదిష్టో హనూమాన్ మారుతాత్మజః,
మానుషం ధారయన్ రూపమయోధ్యాం త్వరితో యయౌ. 19

ప్ర. అ. ఇతి=ఇట్లు, ప్రతిసమాదిష్టః=ఆజ్ఞాపింపబడిన, మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్= హనుమంతుడు, త్వరితః=తొందరపడుచు, మానుషం రూపమ్=మనుష్యరూపమును, ధారయన్=ధరించుచు, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, యయౌ=వెళ్లెను.

తా. ఇట్లు రాముడు ఆజ్ఞాపింపగా వాయుపుత్రుడైన హనుమంతుడు మనుష్యరూపము ధరించి తొందరపడుచు అయోధ్య వైపు వెళ్లెను. 19

మూ. అథోత్పపాత వేగేన హనూమాన్ మారుతాత్మజః,
గరుత్మానివ వేగేన జిఘృక్షన్ పన్నగోత్తమమ్. 20

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనూమాన్=హనుమంతుడు, పన్నగోత్తమమ్=ఉత్తమమైన సర్పమును, వేగేన=వేగముతో, జిఘృక్షన్=గ్రహింపనిచ్ఛయించుచున్న, గరుత్మానివ= గరుత్మంతుడు వలె, వేగేన=వేగముతో, ఉత్పపాత=ఎగిరెను.

తా. పిమ్మట వాయుపుత్రుడైన హనుమంతుడు మహాసర్పమును పట్టదలచిన గరుత్మంతుడు వేగముగా ఎగిరినట్లు పైకి వేగముగా ఎగిరెను.20

మూ. లఙ్ఘయిత్వా పితృపథం విహగేన్ద్రాలయం శుభమ్,
గఙ్గాయమునయోర్భీమం సమతీత్య సమాగమమ్, 21
శృఙ్గబేరపురం ప్రాప్య గుహమాసాద్య వీర్యవాన్.
స వాచా శుభయా హృష్టో హనుమానిదమబ్రవీత్. 22

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమమును గల, సః హనుమాన్=ఆ హనుమంతుడు, విహగేన్ద్రాలయమ్= పక్షులకు స్థానమైన, శుభమ్=శుభకరమైన, పితృపథమ్=తన తండ్రియైన వాయుదేవుని మార్గమును, లఙ్ఘయిత్వా= లంఘించి, గఙ్గాయమునయోః= గంగాయమునలయొక్క, భీమమ్=భయంకరమైన, సమాగమమ్=సమాగమమును, సమతీత్య=దాటి, శృఙ్గబేరపురమ్=శృంగబేరపురమును, ప్రాప్య=పొంది, గుహమ్= గుహుణ్ణి, ఆసాద్య=సమీపించి, హృష్టః=సంతోషించినవాడై, శుభయా=శుభమైన, వాచా=వాక్కుతో, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పరాక్రమవంతుడైన హనుమంతుడు, పక్షుల పంచారస్థానమైన ఆకాశములోనికి ఎగిరి, భయంకరమైన గంగాయమునాసంగమమును దాటి, శృంగబేరపురము చేరి, గుహునివద్దకు వెళ్లి శుభకరమైన వాక్కుతో సంతోషపూ

ర్వకముగా ఇట్లు పలికెను. 21,22

మూ. సఖా తు తవ కాకుత్స్థో రామః సత్యపరాక్రమః,
ససీతః సహసౌమిత్రిః స త్వాం కుశలమబ్రవీత్. 23

ప్ర. అ. తవ=నీయొక్క, సఖా=స్నేహితుడు, కాకుత్స్థః=కకుత్థుని వంశమునందు పుట్టినవాడు, సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము గలవాడు, ససీతః=సీతతో కూడిన వాడు, సహసౌమిత్రిః=లక్ష్మణునితో కూడిన వాడు అయిన, సః రామః=ఆ రాముడు, త్వామ్=నిన్ను, కుశలమ్=కుశలమును, అబ్రవీత్=పలికెను.

తా. నీ మిత్రుడు, కకుత్స్థవంశమునందు పుట్టినవాడు, సత్యమైన పరాక్రమము గలవాడు, సీతాలక్ష్మణసమేతుడు అయిన ఆ రాముడు నీ క్షేమమును అడుగుచున్నాడు. 23

మూ. పఞ్చమీమద్య రజనీముషిత్వా వచనాన్మునేః,
భరద్వాజాభ్యనుజ్ఞాతం ద్రక్ష్యస్యద్యైవ రాఘవమ్. 24

ప్ర. అ. అద్య=నేడు, మునేః=మునియొక్క, వచనాత్=వచనమువలన, పఞ్చమీమ్=పంచమికి సంబంధించిన, రజనీమ్=రాత్రిని, ఉషిత్వా=ఉండి, భరద్వాజాభ్యనుజ్ఞాతమ్=భరద్వాజునిచేత అనుజ్ఞ ఇవ్వబడిన, రాఘవమ్= రాముణ్ణి, అద్యైవ=అచిరకాలమునందే, ద్రక్ష్యసి=చూడగలవు.

తా. రాముడు భరద్వాజమహర్షి మాట ప్రకారము పంచమినాటి రాత్రి ఆ ఆశ్రమములో ఉండి, ఆ ముని అనుమతిచే (రేపు) బయలుదేరి రాగలడు. అట్టి రాముణ్ణి అచిరకాలములో చూడగలవు. 24

మూ. ఏవముక్త్వా మహాతేజాః సంప్రహృష్టతనూరుహః,
ఉత్పపాత మహావేగాద్వేగవానవిచారయన్. 25

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సంప్రహృష్టతనూరుహః=గగుర్పాటు చెందిన రోమములు గల, వేగవాన్=వేగము గల ఆ హనుమంతుడు, అవిచారయన్=ఆలోచించనివాడై, మహావేగాత్=గొప్ప వేగమువలన, ఉత్పపాత=ఎగిరెను.

తా. సంతోషముతో గగుర్పాటు చెందిన శరీరము గల, గొప్ప తేజస్సు, వేగము గల ఆ హనుమంతుడు, మరొక ఆలోచన ఏమీ లేనివాడై వేగముగా ఎగిరెను. 25

మూ. సోఽపశ్యద్రామతీర్థం చ నదీం వాలుకినీం తథా,
వరూథీం గోమతీం చైవ భీమం శాలవనం తథా, 26
ప్రజాశ్చ బహుసాహస్రీః స్ఫీతాన్ జనపదానపి.

ప్ర. అ. సః=ఆ హనుమంతుడు, రామతీర్థం చ=పరశురామతీర్థమును, తథా=మరియు, వాలుకినీం నదీమ్=వాలుకినీనదిని, వరూథీమ్=వరూథిని, గోమతీం చైవ=గోమతిని, తథా=మరియు, భీమమ్=భయంకరమైన, శాలవనమ్=శాలవృక్షముల వనమును, బహుసాహస్రీః=ఎన్నో వేలమంది, ప్రజాశ్చ=ప్రజలను, స్ఫీతాన్=విశాలములైన, జనపదానపి=జనపదములను, అపశ్యత్=చూచెను.

తా. హనుమంతుడు దారిలో పరశురామతీర్థమును, వాలుకినదిని, వరూథినదిని, గోమతీనదిని, భయంకరమైన మద్దిచెట్ల అడవిని, వేలకొలది ప్రజలను, విశాలములైన జనపదములను చూచెను. 26

మూ. స గత్వా దూరమధ్వానం త్వరితః కపికుఞ్జరః, 27
ఆససాద ద్రుమాన్ ఫుల్లాన్నన్దిగ్రామసమీపగాన్, 1
సురాధిపస్యోపవనే యథా చైత్రరథే ద్రుమాన్, 28
స్త్రీభిః సపుత్రైర్వృద్ధైశ్చ రమమాణైః సలంకృతైః

ప్ర. అ. సః=ఆ, కపికుఞ్జరః=వానరశ్రేష్ఠుడు, త్వరితః=తొందరపడుచున్నవాడై, దూరమ్=దూరమైన, అధ్వానమ్=మార్గమును, గత్వా=వెళ్లి, స్త్రీభిః=స్త్రీలతోను, సపుత్రైః=పుత్రులతో కూడిన, సలంకృతైః= బాగుగా అలంకరించబడిన, రమమాణైః=క్రీడించుచున్న, వృద్ధైశ్చ=వృద్ధులచేతను సేవింపబడుచున్న, సురాధిపస్య=దేవేంద్రునియొక్క, ఉపవనే=ఉద్యానమైన నందనమునందు, చైత్రరథే=చైత్రరథమునందు ఉన్న, ద్రుమాన్ యథా= వృక్షముల వలె ఉన్న, నన్దిగ్రామసమీపగాన్=నందిగ్రామసమీపమునం దున్న, ఫుల్లాన్=వికసించిన, ద్రుమాన్= వృక్షములను, ఆససాద=సమీపించెను.

తా. హనుమంతుడు తొందరపడుచు దూరమైన మార్గమును దాటి వెళ్లి, దేవేంద్రుని ఉద్యానమైన నందనవనమునందు చైత్రరథ మను ఉద్యానమునందు ఉన్న వృక్షముల వలె ఉన్న, నందిగ్రామము సమీపమునం దున్న వికసించిన వృక్షములను సమీపించెను. ఆవి స్త్రీలచేతను, పుత్రులతో కూడిన, బాగుగా అలంకరించుకొనియున్న, విహరించుచున్న వృద్ధులచేతను సేవింపబడుచుండెను.

మూ. క్రోశమాత్రే త్వయోధ్యాయాశ్చీరకృష్ణాజినామ్బరమ్, 29
దదర్శ భరతం దీనం కృశమాశ్రమవాసినమ్,

జటిలం మలదిగ్ధాఙ్గం భ్రాతృవ్యసనకర్శితమ్. 30
ఫలమూలాశినం దాన్తం తాపసం ధర్మచారిణమ్,
సమున్నతజటాభారం వల్కలాజినవాససమ్. 31
నియతం భావితాత్మానం బ్రహ్మర్షిసమతేజసమ్,
పాదుకే తే పురస్కృత్య ప్రశాసన్తం వసుంధరామ్, 32
చాతుర్వర్ణ్యస్య లోకస్య త్రాతారం మహతో భయాత్,
ఉపస్థితమమాత్యైశ్చ శుచిభిశ్చ పురోహితైః, 33
బలముఖ్యైశ్చ యుక్తైశ్చ కాషాయామ్బరధారిభిః.

ప్ర. అ. అయోధ్యాయాఃఅయోధ్యనుండి, క్రోశమాత్రే=క్రోశదూరము నందు, చీరకృష్ణాజినామ్బరమ్=నారచీరలు కృష్ణాజినము వస్త్రములుగా గలవాడు, దీనమ్=దీనుడు, కృశమ్=కృశించినవాడు, జటిలమ్=జటాధారి, మలదిగ్ధాఙ్గమ్=ముఱికిచేత పూయబడిన శరీరము గలవాడు, భ్రాతృవ్యసనకర్శితమ్=సోదరుని గూర్చిన దుఃఖముచేత కృశింపచేయబడినవాడు, ఫలమూలాశినమ్=ఫలమూలములను తినుచున్నవాడు, దాన్తమ్=ఇంద్రియ నిగ్రహము గలవాడు, తాపసమ్=తాపసుడు, ధర్మచారిణమ్=ధర్మమును ఆచరించుచున్నవాడు, సమున్నతజటాభారమ్=ఎత్తైన జటాభారము గలవాడు, వల్కలాజినవాససమ్=నారచీరలు, చర్మము వస్త్రముగా గలవాడు, నియతమ్=నియమవంతుడు, భావితాత్మానమ్=పవిత్రము చేయబడిన మనస్సు గలవాడు, బ్రహ్మర్షిసమతేజసమ్= బ్రహ్మర్షులతో సమానమైన తేజస్సు గలవాడు, తే=ఆ, పాదుకే=పాదుకలను, పురస్కృత్య=ఎదుట ఉంచుకొని, వసుంధరామ్=భూమిని, ప్రశాసన్తమ్=శాసించుచున్నవాడు, చాతుర్వర్ణ్యస్య=చతుర్వర్ణాత్మకమైన, లోకస్య=లోకమునకు, సర్వతః=సమస్తమైన, భయాత్=భయమునుండి, త్రాతారమ్=రక్షకుడు, శుచిభిఃపరిశుద్ధులైన, అమాత్యైశ్చ=మంత్రులచేతను, పురోహితైఃపురోహితులచేతను, యుక్తైఃతమ తమ విధులందు సావధానచిత్తులైన, బలముఖ్యైశ్చ=సేనానాయకులచేతను, ఉపస్థితమ్=సమీపించబడినవాడు అయిన, ఆశ్రమవాసినమ్=ఆశ్రమములో నివసించుచున్న, భరతమ్=భరతుణ్ణి, దదర్శ=చూచెను.

తా. హనుమంతుడు అయోధ్యకు క్రోశు దూరములో నారచీరలు, కృష్ణాజినము ధరించి ఆశ్రమములో నివసించుచున్న కృశించి దీనుడుగా ఉన్న భరతుని చూచెను. సోదరుని గూర్చిన దుఃఖముచేత కృశింపచేయబడిన ఆ భరతుడు, జడలు కట్టిన జుట్టుతో ముఱికి పట్టిన దేహముతో ఉండెను. అతడు ఫలమూలములు తినుచు ఇంద్రియములను నిగ్రహించుకొని తాపసుడై ధర్మమును ఆచరించుచుండెను. ఎత్తైన జటాభారముతో నారచీరలు, చర్మము వస్త్రములుగా ధరించి నియమవంతుడై, పరిశుద్ధమైన మనస్సుతో బ్రహ్మర్షితో సమానమైన

తేజస్సుతో ప్రకాశించుచుండెను. రామపాదుకలు ఎదుట ఉంచుకొని రాజ్యమును పాలించుచుండెను. లోకములో ఉన్న నాలుగు వర్ణముల వారిని ఎట్టి భయము లేకుండ రక్షించుచుండెను. శుద్ధమైన చరిత్రగల మంత్రులు, పురోహితులు, పనులలో సావధానచిత్తులైన సేనానాయకులు కాషాయాంబరధారులై ఆతని దగ్గర కూర్చొని ఉండిరి. 29 - 33

మూ. న హి తే రాజపుత్రం తం చీరకృష్ణాజినామ్బరమ్, 34
పరిభోక్తుం వ్యవస్యన్తి పౌరా వై ధర్మవత్సలాఃం.

ప్ర. అ. ధర్మవత్సలాఃధర్మమునందు ఆసక్తి గల, తే పౌరాఃఆ పౌరులు, చీరకృష్ణాజినామ్బరమ్= నారచీరలు, కృష్ణాజినము వస్త్రములుగా గల, రాజపుత్రమ్=రాజపుత్రుడైన, తమ్=ఆ భరతుణ్ణి, పరిభోక్తుమ్= విడచి భోగములు అనుభవించుటకు, న వ్యవస్యన్తి హి=ఇచ్చయించరు కదా ?

తా. ధర్మమునందు ఆసక్తి గల ఆ పౌరులు నారచీరలు కృష్ణాజినము ధరించిన రాజకుమారుడైన భరతుడు ఏ భోగములూ అనుభవించకుండా ఉండగా తాము భోగములు అనుభవించుటకు ఇష్టపడలేదు. 34

మూ. తం ధర్మమివ ధర్మజ్ఞం దేహవన్తమివాపరమ్, 35
ఉవాచ ప్రాఞ్జలిర్వాక్యం హనూమాన్ మారుతాత్మజఃం.

ప్ర. అ. మారుతాత్మజఃవాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, ధర్మజ్ఞమ్=ధర్మములను ఎరిగినవాడు, దేహవన్తమ్=దేహము గల, అపరమ్=మరి యొక, ధర్మమివ=ధర్మమువలె ఉన్న, తమ్=ఆ భరతుణ్ణి గూర్చి, ప్రాఞ్జలిఃకట్టబడిన దోసిలి కలవాడై, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. సకలధర్మములు తెలిసిన దేహము ధరించిన మరొక ధర్మమా అన్నట్లు ఉన్న భరతునితో, వాయుపుత్రుడైన హనుమంతుడు అంజలి ఘటించి ఇట్లు పలికెను. 35

మూ. వసన్తం దణ్డకారణ్యే యం త్వం చీరజటాధరమ్, 36
అనుశోచసి కాకుత్థ్సం స త్వాం కౌశలమబ్రవీత్.

ప్ర. అ. దణ్డకారణ్యే=దండకారణ్యమునందు, వసన్తమ్=నివసించుచున్న, చీరజటాధరమ్=నారచీరలను జటలను ధరించిన, యమ్=ఏ, కాకుత్థ్సమ్=రాముని గూర్చి, అనుశోచసి=దుఃఖించుచున్నావో, సఃఅట్టి రాముడు, త్వామ్=నిన్ను, కౌశలమ్=క్షేమమును, అబ్రవీత్=పలికెను.

తా. నారచీరలు జటలు ధరించి దండకారణ్యములో నివసించుచున్న

ఏ రాముణ్ణి గూర్చి నీవు దుఃఖించుచున్నావో ఆ రాముడు నీ క్షేమమును గూర్చి అడుగుచున్నాడు. 36

మూ. ప్రియమాఖ్యామి తే దేవ శోకం త్యజ సుదారుణమ్, 37
అస్మిన్ ముహూర్తే భ్రాత్రా త్వం రామేణ సహ సంగతః.

ప్ర. అ. దేవ=ప్రభూ ! తే=నీకు, ప్రియమ్=ప్రియమును, ఆఖ్యామి=చెప్పుచున్నాను. సుదారుణమ్=చాల దారుణమైన, శోకమ్=శోకమును, త్యజ=విడువుము. అస్మిన్=ఈ, ముహూర్తే=ముహూర్తమునందు, త్వమ్= నీవు, భ్రాత్రా=సోదరుడైన, రామేణ సహ=రామునితో కూడ, సంగతః=కలిసినావు.

తా. ఓ ! ప్రభూ ! నీకు ప్రియమైన విషయము చెప్పుచున్నాను. చాల దారుణమైన ఈ శోకమును విడిచిపెట్టుము. ఈ ముహూర్తములో నీవు నీ సోదరుడైన రామునితో కలవబోతున్నావు. 37

మూ. నిహత్య రావణం రామః ప్రతిలభ్య చ మైథిలీమ్, 38
ఉపయాతి సమృద్ధార్థః సహ మిత్రైర్మహాబలైః.

ప్ర. అ. రామః=రాముడు, రావణమ్=రావణుణ్ణి, నిహత్య=చంపి, మైథిలీమ్=సీతను, ప్రతిలభ్య=మరల పొంది, సమృద్ధార్థః=సిద్ధించిన కార్యము గలవాడై, మహాబలైః=గొప్ప బలము గల, మిత్రైః సహ=స్నేహితులతో కూడ, ఉపయాతి=వచ్చుచున్నాడు.

తా. రాముడు రావణుణ్ణి చంపి, సీతను మరల పొంది చేయదగిన కార్యమును పూర్తి చేసికొనినవాడై, మహాబలవంతులైన మిత్రులతో కలసి వచ్చుచున్నాడు. 38

మూ. లక్ష్మణశ్చ మహాతేజా వైదేహీ చ యశస్వినీ, 39
సీతా సమగ్రా రామేణ మహేన్ద్రేణ శచీ యథా.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు, (వచ్చుచున్నాడు). యశస్వినీ=కీర్తి గల, రామేణ=రామునితో, సమగ్రా=కూడిన, సీతా=సీత, మహేన్ద్రేణ=మహేంద్రునితో కూడిన, శచీ యథా=శచీదేవి వలె, వచ్చుచున్నది.

తా. గొప్ప తేజస్సు గల లక్ష్మణుడు, మహేంద్రునితో కూడిన శచీదేవి వలె రామునితో కూడిన కీర్తిమంతురాలైన సీతా కూడ వచ్చుచున్నారు. 39

మూ. ఏవముక్తో హనుమతా భరతః కైకయీసుతః, 40
పపాత సహసా హృష్టో హర్షాన్మోహముపాగమత్.

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, కైకయీసుతః=కైకేయి పుత్రుడైన, భరతః=భరతుడు, హృష్టః=సంతోషించినవాడై, సహసా=వెంటనే, భువి=నేలమీద, పపాత=పడిపోయెను. హర్షాత్= సంతోష మువలన, మోహమ్=మూర్ఛను, ఉపాగమత్=పొందెను.

తా. హనుమంతుని మాటలు విని, కైకేయి పుత్రుడైన భరతుడు సంతోషించి వెంటనే నేలమీద పడిపోయెను. సంతోషాతిరేకముచేత మూర్ఛ చెందెను. 40

మూ. తతో ముహూర్తాదుత్థాయ ప్రత్యాశ్వస్య చ రాఘవః, 41
హనూమన్తమువాచేదం భరతః ప్రియవాదినమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రఘువంశమునందు పుట్టిన, భరతః=భరతుడు, ముహూర్తాత్= ముహూర్తకాలములో, ఉత్థాయ=లేచి, ప్రత్యాశ్వస్య చ=పర్దుకొని, ప్రియవాదినమ్=ప్రియమును పలికిన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట భరతుడు ముహూర్తకాలములో లేచి, తెప్పిరిల్లి, ప్రియవార్త చెప్పిన ఆ హనుమంతునితో ఇట్లు పలికెను. 41

మూ. అశోకజైః ప్రీతిమయైః కపిమాలిఙ్గ్య సంభ్రమాత్, 42
పిషేచ భరతః శ్రీమాన్ విపులైరశ్రుబిన్దుభిః.

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, భరతః=భరతుడు, కపిమ్=హనుమంతుణ్ణి, సంభ్రమాత్=తొందరవలన, ఆలిఙ్గ్య=కౌగలించుకొని, అశోకజైః=ఆనందమువలన కలిగిన, ప్రీతిమయైః=సంతోషవికారములైన, విపులైః=అధికమైన, అశ్రుబిన్దుభిః=కన్నీళ్లతో, పిషేచ=తడిపెను.

తా. శ్రీమంతుడైన ఆ భరతుడు వెంటనే హనుమంతుణ్ణి కౌగలించుకొని, మూర్తీభవించిన సంతోషమైన అధికమైన ఆనందాశ్రువులతో ఆతనిని తడిపెను.

మూ. దేవో వా మానుషో వా త్వమనుక్రోశాదిహాగతః, 43
ప్రియాఖ్యానస్య తే సౌమ్య దదామి బ్రువతః ప్రియమ్.
గవాం శతసహస్రం చ గ్రామాణాం చ శతం పరమ్, 44
సకుణ్డలాః శుభాచారా భార్యాః కన్యాస్తు షోడశ,
హేమవర్ణాః సునాసోరూః శశిసౌమ్యాననాః స్త్రియః, 45
సర్వాభరణసంపన్నాః సంపన్నాః కులజాతిభిః.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! అనుక్రోశాత్=జాలివలన, ఇహ= ఇక్కడకు, ఆగతః=వచ్చిన, త్వమ్=నీవు, దేవో వా=దేవతాపురుషుడవా ?

మానుషో వా=మనుష్యుడవా ? ప్రియమ్=ప్రియమును, బ్రువతః= చెప్పుచున్న, తే=నీయొక్క, ప్రియాఖ్యానస్య=ప్రియము చెప్పుటకు, గవామ్=గోవులయొక్క, శతసహస్రం చ=లక్షను, పరమ్=మరియు, గ్రామాణామ్=గ్రామములయొక్క, శతమ్=శతమును, సకుండ్డలాః=కుండలములతో కూడిన, శుభాచారాః=మంచి నడవడిక గల, షోడశ=పదహారుగురు, కన్యాః=కన్యలను, భార్యాః=భార్యలను గాను, హేమ వర్ణాః=బంగారు రంగు గల, సునాసోరూః=అందమైన ముక్కులు ఊరువులూ గల, శశిసౌమ్యాననాః=చంద్రునివలె సుందరములైన ముఖములు గల, సర్వా భరణసంపన్నాః=సమస్తములైన అలంకారములతో కూడిన, కులజాతిభిః=మంచి కులముతోను జాతితోను, సంపన్నాః=కూడిన, స్త్రియః=స్త్రీలను, దదామి=(వాళ్లకు దాసీలనుగా) ఇచ్చుచున్నాను.

తా. సౌమ్యుడా ! నా మీద జాలిగొని వచ్చిన నీవు దేవతాపురుషుడవా లేక మానవుడవేనా ? ప్రియమైన వృత్తాంతమును చెప్పుచున్న నీవు ఇట్టి ప్రియమును చెప్పినందుకు నీకు లక్ష గోవులను, నూరు గ్రామాలను ఇచ్చెదను. కుండలములు ధరించిన, సదాచారవంతులైన, అవివాహితలైన పదహారుగురు కన్యలను భార్యలను గాను, బంగారు శరీరచ్ఛాయ గల, అందమైన ముక్కులూ ఊరువులూ గల, చంద్రునివంటి అందమైన ముఖములు గల, సకలాభరణములు అలంకరించుకొనిన, ఉత్తమ కులజాతులు గల స్త్రీలను వాళ్లకు దాసీలను గాను ఇచ్చెదను. 43 - 45.

మూ. నిశమ్య రామాగమనం నృపాత్మజః
కపిప్రవీరస్య తదాద్భుతోపమమ్,
ప్రహర్షితో రామదిదృక్షయా ఽభవ
త్పునశ్చ హర్షాదిదమబ్రవీద్వచః. 46

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే పఞ్చవింశత్యధికశతతమః పర్గః.

ప్ర. అ. నృపాత్మజః=ఆ రాజకుమారుడు, తదా=అప్పుడు, అద్భుతోపమమ్=ఆశ్చర్యకరమైన, రామాగమనమ్=రాముని రాకను, కపిప్రవీరస్య=హనుమంతునినుండి, నిశమ్య=విని, రామదిదృక్షయా=రాముణ్ణి చూడవలె నను కోరికచేత, ప్రహర్షతః=చాల సంతోషించినవాడు, అభవత్=ఆయెను. పునశ్చ=మరల, హర్షాత్=సంతోషమువలన, ఇదమ్=ఈ, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. భరతుడు అత్యద్భుతవిషయమువంటి రాముని రాకను గూర్చి హనుమంతునినుండి విని, రాముని చూడవలె నను కోరికతో ఆనందభరితుడై మరల సంతోషముతో ఇట్లు పలికెను. 46

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరువదియైదవ సర్గ సమాప్తము.

# అథ షడ్వింశత్యధికశతతమః సర్గః

[హనుమంతుడు సీతారామలక్ష్మణుల వనవాససమయమునందు జరిగిన వృత్తాంతములు చెప్పుట.]

మూ. బహూని నామ వర్షాణి గతస్య సుమహద్వనమ్,
శృణోమ్యహం ప్రీతికరం మమ నాథస్య కీర్తనమ్. 1

ప్ర. అ. బహూని=అనేకములైన, వర్షాణి=సంవత్సరములను, సుమహత్=చాలా పెద్దదైన, వనమ్=వనమును గూర్చి, గతస్య=వెళ్లిన, మమ నాథస్య=నా ప్రభువుయొక్క, ప్రీతికరమ్=ఆనందకరమైన, కీర్తనమ్=కీర్తనమును, అహమ్=నేను, శృణోమి నామ=వినుచున్నాను కదా ?

తా. చాల సంవత్సరములపాటు మహారణ్యమునకు వెళ్లిన నా ప్రభువును గూర్చిన ఆనందకరమైన వర్ణనమును నేను వినుచున్నాను కదా ! 1

మూ. కల్యాణీ బత గాథేయం లౌకికీ ప్రతిభాతి మామ్,
ఏతి జీవన్తమానన్దో నరం వర్షశతాదపి. 2

ప్ర. అ. జీవన్తమ్=జీవించి ఉన్న, నరమ్=మానవుణ్ణి, వర్షశతాదపి=నూరు సంవత్సరములకైనా, ఆనన్దః=ఆనందము, ఏతి=పొందును అను, ఇయమ్=ఈ, లౌకికీ=లోకసంబంధమైన, గాథా=గాథ, మామ్=నన్ను గూర్చి, కల్యాణీ=కల్యాణకరముగా, ప్రతిభాతి=తోచుచున్నది.

తా. మానవుడు బ్రతికి ఉన్నచో నూరు సంవత్సరాలకైనా ఆనందము లభించును అను ఈ లోకోక్తి నా విషయమునందు కల్యాణకరముగా ఉన్నదని తోచుచున్నది. 2

మూ. రాఘవస్య హరీణాం చ కథమాసీత్సమాగమః,
కస్మిన్ దేశే కిమాశ్రిత్య తత్త్వమాఖ్యాహి పృచ్ఛతః. 3

ప్ర. అ. రాఘవస్య చ=రామునకు, కపీనాం చ=వానరులకు, కస్మిన్ దేశే=ఏ దేశమునందు, కిమ్=దేనిని, ఆశ్రిత్య=ఆశ్రయించి, కథమ్=ఎట్లు, సమాగమః=సమాగమము, ఆసీత్=ఆయెను? పృచ్ఛతః=అడుగుచున్న నాకు, తత్త్వమ్=యథార్థమును,ఆఖ్యాహి=చెప్పుము.

తా. రామునకు వానరులకూ ఎట్లు, ఏ దేశమునందు, ఎందు నిమిత్తము సంబంధము ఏర్పడినది? అడుగుచున్న నాకు యథార్థమును తెలుపుము. 3

మూ. స పృష్టో రాజపుత్రేణ బృశ్యాం సముపవేశితః,
ఆచచక్షే తతః సర్వం రామస్య చరితం వనే. 4

ప్ర. అ. బృస్యామ్=మునులు కూర్చొను ఆసనమునందు, సముపవేశితః=కూర్చుండబెట్టబడినవాడై, రాజపుత్రేణ=భరతునిచేత, పృష్టః=అడగబడిన, సః=హనుమంతుడు, తతః=అటుపిమ్మట, వనే=వనమునందు, రామస్య=రాముని యొక్క, సర్వమ్=సమస్తమైన, చరితమ్=చరిత్రను, ఆచచక్షే=చెప్పెను.

తా. బృసిపై కూర్చొనబెట్టి భరతుడు ఈ విధముగా ప్రశ్నించగా హనుమంతుడు వనములో జరిగిన రాముని వృత్తాంతము నంతను చెప్పెను.4

మూ. యథా ప్రవ్రాజితో రామో మాతుర్దత్తౌ వరౌ తవ,
యథా చ పుత్రశోకేన రాజా దశరథో మృతః. 5
యథా దూతైస్త్వమానీతస్త్వరం రాజగృహాత్ప్రభో,
త్వయాయోధ్యాం ప్రవిష్టేన యథా రాజ్యం న చేప్సితమ్. 6
చిత్రకూటగిరిం గత్వా రాజ్యేనామిత్రకర్శనః,
నిమన్త్రితస్త్వయా భ్రాతా ధర్మమాచరతా సతామ్. 7
స్థితేన రాజ్ఞో వచనే యథా రాజ్యం విసర్జితమ్,
ఆర్యస్య పాదుకే గృహ్య యథాసి పునరాగతః. 8
సర్వమేతన్మహాబాహో యథావద్విదితం తవ,
త్వయి ప్రతిప్రయాతే తు యద్వృత్తం తన్నిబోధ మే. 9

ప్ర. అ. ప్రభో=ఓ ! ప్రభూ ! మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా ! తవ=నీయొక్క, మాతుః=తల్లికి, వరౌ=వరములు, యథా=ఎట్లు, దత్తౌ=ఇవ్వబడినవో, రామః=రాముడు ఎట్లు, ప్రవ్రాజితః=అరణ్యమునకు పంపబడినాడో, రాజా=రాజైన, దశరథః=దశరథుడు, పుత్రశోకేన=పుత్రశోకముతో, యథా=ఎట్లు, మృతః=మరణించినాడో, త్వమ్=నీవు, దూతైః=దూతలచేత, రాజగృహాత్=రాజగృహమునుండి, తూర్ణమ్=శీఘ్రముగా, యథా=ఎట్లు, ఆనీతః=తీసికొనిరాబడినావో, అయోధ్యామ్=అయోధ్యను, ప్రవిష్టేన=ప్రవేశించిన, త్వయా=నీచేత, రాజ్యమ్=రాజ్యము, యథా=ఎట్లు, న చ ఈప్సితమ్=అంగీకరింపబడలేదో, సతామ్=సత్పురుషులయొక్క, ధర్మమ్=ధర్మమును, ఆచరతా=ఆచరించుచున్న, త్వయా=నీచేత, చిత్రకూటగిరిమ్=చిత్రకూటపర్వతమును గూర్చి, గత్వా=వెళ్లి, అమిత్రకర్శనః=శత్రువులను పీడించు, భ్రాతా=సోదరుడు, యథా=ఎట్లు, రాజ్యేన=రాజ్యముచేత,

నిమన్త్రితః=ఆహ్వానింపబడినాడో, రాజ్ఞః=రాజుయొక్క, వచనే=వచనమునందు, స్థితేన=ఉన్న రాముని చేత, యథా=ఎట్లు, రాజ్యమ్=రాజ్యము, విసర్జితమ్=విడవబడినదో, ఆర్యస్య=అన్నయొక్క, పాదుకే=పాదుకలను, గృహ్య=గ్రహించి, యథా=ఎట్లు, పునఃమరల, ఆగతః అసి=వచ్చినావో, ఏతత్=ఇది, సర్వమ్=అంతా, తవ=నీకు, యథావత్=ఉన్న దున్నట్లు, విదితమ్=తెలిసినది. త్వయి=నీవు, ప్రతిప్రయాతే=తిరిగి వెళ్లినవాడ వగుచుండగా, యత్=ఏది, వృత్తమ్=జరిగినదో దానిని, మే=నానుండి, నిబోధ=తెలిసికొనుము.

తా. గొప్ప బాహువులు గల ఓ ! ప్రభూ ! నీ తల్లికి రెండు వరములు ఇచ్చుట, రాముడు అరణ్యమునకు పంపబడుట, పుత్రశోకముతో దశరథమహారాజు మరణించుట, నిన్ను దూతలద్వారా రాజగృహమునుండి రప్పించుట, అయోధ్యకు వచ్చిన నీవు రాజ్యమును అంగీకరించకపోవుట, సత్పురుషుల ధర్మమును పాటించుచు నీవు చిత్రకూటమునకు వెళ్లి రాజ్యమును స్వీకరింపు మని పలుకుచు శత్రుసంహారకుడైన సోదరుని కోరుట, రాజు మాటమీద నిలచిన రాముడు రాజ్యమును అంగీకరించకపోవుట, అన్నగారి పాదుకలు తీసికొని నీవు మరల తిరిగి వచ్చుట -- ఈ విషయము లన్నీ నీకు జరిగినవి జరిగినట్లు తెలియును కదా ! నీవు తిరిగి వెళ్ళిపోయిన పిమ్మట ఏమి జరిగెనో చెప్పెదను, వినుము.

మూ. అపయాతే త్వయి తదా సముద్భ్రాన్తమృగద్విజమ్,
పరిద్యూనమివాత్యర్థం తద్వనం సమపద్యత. 10

ప్ర. అ. త్వయి=నీవు, తదా=అప్పుడు, అపయాతే=వెళ్లినవాడవగుచుండగా, సముద్భ్రాన్తమృగద్విజమ్=భయపడిన మృగములు పక్షులు గల, అత్యర్థమ్=మిక్కిలి, పరిద్యూనమ్ ఇవ=పీడింపబడినట్లున్న, తత్=ఆ, వనమ్=వనమును, సమపద్యత=పొందెను.

తా. అప్పుడు నీవు తిరిగి వెళ్లిపోయిన పిమ్మట రాముడు క్రొత్త మనుష్యులను చూచుటచేత భయపడిన మృగపక్ష్యాదులు గల, పీడింపబడినదా అన్నట్లు ఉన్న వనములోనికి ప్రవేశించెను. 10

మూ. తద్ధస్తిమృదితం ఘోరం సింహవ్యాఘ్రమృగాకులమ్,
ప్రవివేశాథ విజనం స మహద్దణ్డకావనమ్. 11

ప్ర. అ. సఃఆ రాముడు, అథ=అటుపిమ్మట, హస్తిమృదితమ్=ఏనుగుల చేత మర్దింపబడిన, సింహవ్యాఘ్రమృగాకులమ్=సింహములతోను, పెద్దపులులతోను, మృగములతోను, వ్యాకులముగా ఉన్న, ఘోరమ్=భయంకరమైన, విజనమ్=జనులు లేని, మహత్=గొప్పదైన, తత్=ఆ, దణ్డకావనమ్=దండకారణ్యమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. పిమ్మట రాముడు ఏనుగులచేత మర్దింపబడిన, సింహవ్యాఘ్రముల గములతో వ్యాకులముగా ఉన్న నిర్జనమై భయంకరముగా ఉన్న ఆ దండకా మహారణ్యములో ప్రవేశించెను. 11

మూ. తేషాం పురస్తాద్బలవాన్ గచ్ఛతాం గహనే వనే,
వినదన్ సుమహానాదం విరాధః ప్రత్యదృశ్యత. 12

ప్ర. అ. గహనే=దట్టమైన, వనే=వనమునందు, గచ్ఛతామ్=వెళ్లుచున్న, తేషామ్=వారియొక్క, పురస్తాత్=ఎదుట, సుమహానాదమ్=చాల గొప్ప ధ్వని కలుగునట్లుగా, వినదన్=అరచుచు, విరాధః=విరాధుడు, ప్రత్యదృశ్యత=చూడబడెను.

తా. సీతారామలక్ష్మణులు దట్టమైన ఆ అరణ్యములో వెళ్ళుచుండగా వారి ఎదుట విరాధుడు బిగ్గరగా అరచుచు కనబడెను. 12

మూ. తముత్క్షిప్య మహానాదమూర్ధ్వబాహుమధోముఖమ్,
నిఖాతే ప్రక్షిపన్తి స్మ నదన్తమివ కుఞ్జరమ్. 13

ప్ర. అ. ఊర్ధ్వబాహుమ్=పైకి బాహువులు గల, మహానాదమ్=గొప్ప ధ్వని గల, తమ్=వానిని, ఉత్క్షిప్య=ఎత్తి, నదన్తమ్=అరచుచున్న, కుఞ్జరమివ=ఏనుగును వలె, అధోముఖమ్=అధోముఖునిగా, నిఖాతే=గోతిలో, ప్రక్షిపన్తి స్మ=పడవేసిరి.

తా. చేతులు పైకెత్తి గొప్ప ధ్వని చేయుచున్న ఆతనిని ఎత్తి అరచుచున్న ఏనుగును వలె, ముఖము క్రిందకు ఉండునట్లు గోతిలో పడవేసిరి. 13

మూ. తత్కృత్వా దుష్కరం కర్మ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
సాయాహ్నే శరభఙ్గస్య రమ్యమాశ్రమమీయతుః. 14

ప్ర. అ. భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, దుష్కరమ్=చేయ శక్యము కాని, తత్=ఆ, కర్మ=పనిని, కృత్వా=చేసి, సాయాహ్నే=సాయంకాలమునందు, శరభఙ్గస్య=శరభంగునియొక్క, రమ్యమ్=రమ్యమైన, ఆశ్రమమ్=ఆశ్రమమును గూర్చి, ఈయతుః=వెళ్ళిరి.

తా. సోదరులైన రామలక్ష్మణులు, ఎవ్వరూ చేయజాలని ఆ పని చేసి, సాయంకాలమునకు శరభంగుని సుందరమైన ఆశ్రమమునకు వెళ్ళిరి. 14

మూ. శరభఙ్గే దివం ప్రాప్తే రామః సత్యపరాక్రమః,
అభివాద్య మునీన్ సర్వాన్ జనస్థానముపాగమత్. 15

ప్ర. అ. శరభఙ్గే=శరభంగుడు, దివమ్=స్వర్గమును, ప్రాప్తే=పొందిన వాడగుచుండగా, సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము గల, రామః=రాముడు, సర్వాన్=సమస్తమైన, మునీన్=మునులను, అభివాద్య=నమస్కరించి,

జనస్థానమ్=జనస్థానమును, ఉపాగమత్=చేరెను.

తా. శరభంగుడు స్వర్గమునకు వెళ్ళిన పిమ్మట సత్యమైన పరాక్రమము గల రాముడు, మును లందరికి సమస్కరించి జనస్థానము చేరెను. 15

మూ. పశ్చాచ్ఛూర్పణఖా నామ రామపార్శ్వముపాగతా,
తతో రామేణ సందిష్టో లక్ష్మణః సహసోత్థితః, 16
ప్రగృహ్య ఖడ్గం చిచ్ఛేద కర్ణనాసే మహాబలః.

ప్ర. అ. పశ్చాత్=అటుపిమ్మట, శూర్పణఖా నామ=శూర్పణఖ అను రాక్షసి, రామపార్శ్వమ్=రాముని పార్శ్వమును, ఉపాగతా=పొందినది. తతః=అటుపిమ్మట, రామేణ=రామునిచేత, సందిష్టః=ఆజ్ఞాపింపబడిన, మహాబలః=గొప్ప బలముగల, లక్ష్మణః=లక్ష్మణుడు, సహసా=శీఘ్రముగా, ఉత్థితః=లేచినవాడై, ఖడ్గమ్=ఖడ్గమును, ప్రగృహ్య=గ్రహించి, కర్ణనాసే=చెవులను ముక్కును, చిచ్ఛేద=ఛేదించెను.

తా. పిమ్మట శూర్పణఖ అను రాక్షసి రామునివద్దకు వచ్చెను. అప్పుడు రాముడు ఆజ్ఞాపింపగా మహాబలశాలియైన లక్ష్మణుడు ఖడ్గము గ్రహించి ఆమె చెవులూ, ముక్కూ ఛేదించెను. 16

మూ. చతుర్దశ సహస్రాణి జనస్థాననివాసినామ్,
హతాని వసతా తత్ర రాఘవేణ మహాత్మనా. 17

ప్ర. అ. తత్ర=అక్కడ, వసతా=నివసించుచున్న, మహాత్మనా=మహాత్ముడైన, రాఘవేణ=రామునిచేత, జనస్థాననివాసినామ్=జనస్థానమువందు నివసించుచున్న రాక్షసులయొక్క, చతుర్దశ=పదునాలుగు, సహస్రాణి=వేలు, హతాని=చంపబడినవి.

తా. అక్కడ నివసించుచున్నప్పుడు మహాత్ముడైన రాముడు జనస్థానములో నివసించుచున్న పదునాలుగు వేలమంది రాక్షసులను చంపెను. 17

మూ. ఏకేన సహ సంగమ్య రామేణ రణమూర్ధని,
అహ్నాశ్చతుర్థభాగేన నిఃశేషా రాక్షసాః కృతాః. 18

ప్ర. అ. ఏకేన=ఒక్క, రామేణ=రామునిచేత, రణమూర్ధని=యుద్ధాగ్రమునందు, సహ సంగమ్య=కూడా కలసివచ్చిన, రాక్షసాః=రాక్షసులు, అహ్నాః=పగటియొక్క, చతుర్థభాగేన=నాల్గవ యామముచేత, (నాల్గవ యామములోని ఒకటిన్నర ముహూర్తముల కాలముచేత), నిఃశేషాః=శేషము లేనివారుగా, కృతాః=చేయబడిరి.

తా. కలసి యుద్ధరంగమునకు వచ్చిన రాక్షసులను ఒక్క రాముడు

సాయంకాలమున (ఒకటిన్నర ముహూర్తముల కాలములో) సంహరించినాడు.18

మూ. మహాబలా మహావీర్యాస్తపసో విఘ్నకారిణః, 19
నిహతా రాఘవేణాజౌ దణ్డకారణ్యవాసినః.

ప్ర. అ. రాఘవేణ=రామునిచేత, ఆజౌ=యుద్ధమునందు, మహాబలాః=గొప్ప బలముకల, మహావీర్యాః=గొప్ప పరాక్రమముగల, తపసః=తపస్సునకు, విఘ్నకారిణః=విఘ్నము చేయుచున్న, దణ్డకారణ్యవాసినః=దండకారణ్యములో నివసించు రాక్షసులు, నిహతాః=చంపబడినారు.

తా. రాముడు యుద్ధములో గొప్ప బలము, పరాక్రమము గల, తపస్సుకు విఘ్నముచేయు దండకారణ్యవాసులైన రాక్షసులను చంపివేసెను.19

మూ. రాక్షసాశ్చ వినిష్పిష్టాః ఖరశ్చ నిహతో రణే, 20
దూషణం చాగ్రతో హత్వా త్రిశిరాస్తదనన్తమ్.

ప్ర. అ. రణే=యుద్ధమునందు, రాక్షసాః చ=రాక్షసులు, వినిష్పిష్టాః=నలగగొట్టబడిరి. ఖరః చ=ఖరుడు కూడ, నిహతః=చంపబడినాడు. అగ్రతః=ముందుగా, దూషణమ్=దూషణుని, హత్వా=చంపి, తదనన్తరమ్=అటుపిమ్మట, త్రిశిరాః=త్రిశిరస్సు చంపబడినాడు.

తా. యుద్ధములో రాముడు ఆ రాక్షసుల నందరినీ చంపివేసెను. ఖరున్ని కూడ చంపెను. ముందుగా దూషణున్ని, పిదప త్రిశిరస్సును చంపెను.

మూ. తతస్తేనార్దితా బాలా రావణం సముపాగతా, 21
రావణానుచరో ఘోరో మారీచో నామ రాక్షసః,
లోభయామాస వైదేహీం భూత్వా రత్నమయో మృగః. 22

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తేన=రాక్షససంహారముచేత, అర్దితా=పీడింపబడిన, బాలా=మూర్ఖులాలు, రావణమ్=రావణుని, సముపాగతా=చేరినది. రావణానుచరః=రావణుని అనుచరుడైన, ఘోరః=భయంకరుడైన, మారీచో నామ=మారీచు డను, రాక్షసః=రాక్షసుడు, రత్నమయః=రత్నవికారమైన, మృగః=మృగముగా, భూత్వా=అయి, వైదేహీమ్=సీతను, లోభయామాన=లోభపెట్టెను.

తా. అప్పుడు రాక్షసులు చచ్చి పోవుటచేత దుఃఖితురాలై మూర్ఖురాలైన శూర్పణఖ రావణునివద్దకు వెళ్లి చెప్పెను. రావణుని అనుచరుడైన మారీచు డనే భయంకరుడైన రాక్షసుడు రత్నవికారమైన మృగముగా అయి సీతను లోభపెట్టెను. 21, 22,

మూ. సా రామమబ్రవీద్దృష్ట్వా వైదేహీ గృహ్యతామితి,
అయం మనోహరః కాన్త ఆశ్రమో నో భవిష్యతి. 23

ప్ర. అ. సా వైదేహీ=ఆ సీత, దృష్ట్వా=చూచి, నః=మనయొక్క, ఆశ్రమః=ఆశ్రమము, మనోహరః=మనోహరము, కాన్తః=సుందరము, భవిష్యతి=కాగలదు, అయమ్=ఈ మృగము, గృహ్యతామ్=గ్రహింపబడుగాక, ఇతి=అని, రామమ్=రాముణ్ణి గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. అప్పు డా సీత రామునితో --"ఈ మృగమును పట్టుకొనుము; ఇది ఉన్నచో మన ఆశ్రమము సుందరముగాను మనోహరముగాను ఉండును"అని పలికెను. 23

మూ. తతో రామో ధనుష్పాణిర్మృగం తమనుధావతి,
స తం జఘాన ధావన్తం శరేణానతపర్వణా. 24

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః=రాముడు, ధనుష్పాణిః=ధనస్సు హస్తమునందు కలవాడై, తం మృగమ్=ఆ మృగమును, అనుధావతి=అనుపరించి పరుగెత్తెను. సః=రాముడు, ధావన్తమ్=పరుగెత్తుచున్న, తమ్=దానిని, ఆనతపర్వణా=వంగిన కణుపులు గల, శరేణ=బాణముతో, జఘాన=చంపెను.

తా. అప్పుడు రాముడు ధనస్సు హస్తమునందు ధరించి ఆ మృగమువెంట పరుగెత్తి, పారిపోవుచున్న దానిని వంగిన కణుపులు గల బాణముచేత చంపెను.

మూ. అథ సౌమ్య దశగ్రీవో మృగం యాతే తు రాఘవే,
లక్ష్మణే చాపి నిష్క్రాన్తే ప్రవివేశాశ్రమం తదా. 25

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! రాఘవే=రాముడు, మృగమ్=మృగమును గూర్చి, యాతే=వెళ్లినవాడగుచుండగా, లక్ష్మణే చాపి=లక్ష్మణుడు కూడ, నిష్క్రాన్తే=బైటకు వెళ్లినవాడగుచుండగా, అథ=అటుపిమ్మట, దశగ్రీవః=రావణుడు, తదా=అప్పుడు, ఆశ్రమమ్=ఆశ్రమమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. ఓ ! సౌమ్యుడా ! అప్పుడు రాముడు మృగమును వెంబడించి వెళ్లగా, లక్ష్మణుడు కూడ బైటకు వెళ్లగా రావణుడు ఆశ్రమములో ప్రవేశించెను.

మూ. జగ్రాహ తరసా సీతాం గ్రహః ఖే రోహిణీమివ,
త్రాతుకామం తతో యుద్ధే హత్వా గృధ్రం జటాయుషమ్, 26
ప్రగృహ్య సహసా సీతాం జగామాశు స రాక్షసః.

ప్ర. అ. ఖే=ఆకాశమునందు, గ్రహః=అంగారకగ్రహము, రోహిణీమివ=

రోహిణిని వలె, తరసా=బలముచేత, సీతామ్=సీతను, జగ్రాహ=గ్రహించెను. తతః=అటుపిమ్మట, త్రాతుకామమ్=ఆమెను రక్షించుటకు కోరిక గల, జటాయుషమ్=జటాయువను, గృధ్రమ్=గ్రద్దను, యుద్ధే=యుద్ధమునందు, హత్వా=చంపి, సః రాక్షసః=ఆ రాక్షసుడు, సీతామ్=సీతను, ప్రగృహ్య=గ్రహించి, సహసా=శీఘ్రముగా, ఆశు=వెంటనే, జగామ=వెళ్లెను.

తా. అంగారకగ్రహము ఆకాశమునందు రోహిణిని గ్రహించినట్లు రావణుడు సీతను బలాత్కారముగా పట్టుకొనెను. ఆమెను రక్షింపదలచిన జటాయువును యుద్ధమునందు చంపి సీతను తీసికొని శీఘ్రముగా వెళ్లిపోయెను.

మూ. తతస్త్వద్భుతసంకాశాః స్థితాః పర్వతమూర్ధని, 27
సీతాం గృహీత్వా గచ్ఛన్తం వానరాః పర్వతోపమాః,
దదృశుర్విస్మితాకారా రావణం రాక్షసాధిపమ్. 28

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అద్భుతసంకాశాః=ఆశ్చర్యకరులు, పర్వతమూర్ధని=పర్వతశిఖరముమీద, స్థితాః=ఉన్నవారు, పర్వతోపమాః=పర్వతముతో సమానులు అయిన, వానరాః=వానరులు, సీతామ్=సీతను, గృహీత్వా=గ్రహించి, గచ్ఛన్తమ్=వెళ్లుచున్న, రాక్షసాధిపమ్=రాక్షసరాజైన, రావణమ్=రావణుని, విస్మితాకారాః=ఆశ్చర్యము చెందిన ఆకారము గలవారై, దదృశుః=చూచిరి.

తా. పిమ్మట ఆశ్చర్యకరులైన పర్వతశిఖరమునందున్న, పర్వతములవంటి వానరులు సీతను తీసికొని పోవుచున్న రాక్షసరాజైన రావణుని ఆశ్చర్యముతో చూచిరి. 27, 28

మూ. తతః శీఘ్రతరం గత్వా తద్విమానం మనోజవమ్,
ఆరుహ్య సహ వైదేహ్యా పుష్పకం స మహాబలః, 29
ప్రవివేశ తదా లఙ్కాం రావణో రాక్షసేశ్వరః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షసేశ్వరః=రాక్షసప్రభువైన, మహాబలః=గొప్ప బలము గల, రావణః=రావణుడు, శీఘ్రతరమ్=ఎక్కువ శీఘ్రముగా, గత్వా=వెళ్లి, మనోజవమ్=మనోవేగము గల, తత్=ఆ, పుష్పకం విమానమ్=పుష్పకవిమానమును, వైదేహ్యా సహ=సీతతో కూడ, ఆరుహ్య=ఎక్కి, తదా=అప్పుడు, లఙ్కామ్=లంకను, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. పిమ్మట మహాబలశాలీ, రాక్షసరాజూ అయిన రావణుడు ఇంకను శీఘ్రముగా వెళ్లి, మనోవేగము వంటి వేగము గల ఆ పుష్పకవిమానమును సీతతో కూడ ఎక్కి లంకలో ప్రవేశించెను. 29

మూ. తాం సువర్ణపరిష్కారే శుభే మహతి వేశ్మని, 30
ప్రవేశ్య మైథిలీం వాక్యైః సాన్త్వయామాన రావణః.

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, తాం మైథిలీమ్=ఆ సీతను, సువర్ణపరిష్కారే=బంగారు అలంకరణము గల, శుభే=శుభమైన, మహతి=గొప్ప, వేశ్మని=గృహమునందు, మైథిలీమ్=సీతను, ప్రవేశ్య=ప్రవేశపెట్టి, వాక్యైః=మాటలతో, సాన్త్వయామాస=బ్రతిమాలెను.

తా. ఆ రావణుడు సీతను బంగారముచేత అలంకరించబడిన సుందరమైన గొప్ప గృహమునందు ఉంచి మాటలతో ఓదార్చి బ్రతిమాలుకొనెను. 30

మూ. తృణవద్భాషితం తస్య తం చ వైదేహీ 31
అచిన్తయన్తీ వైదేహీ హ్యశోకవనికాం గతా.

ప్ర. అ. వైదేహీ=సీత, తస్య=వానియొక్క, భాషితమ్=భాషణమును, తమ్=ఆ, వైదేహీ చ=రాక్షసశ్రేష్ఠుణ్ణీ, తృణవత్=గడ్డిపరకగా కూడ, అచిన్తయన్తీ=ఆలోచించనిదై, అశోకవనికామ్=అశోకవనమును, గతా=పొందినది.

తా. సీత ఆ రావణునకూ ఆతని మాటలకూ గడ్డిపరకంత విలువ కూడ ఇవ్వలేదు. తరువాత ఆమె అశోకవనములో ఉండెను. 31

మూ. న్యవర్తత తదా రామో మృగం హత్వా తదా వనే, 32
నివర్తమానః కాకుత్స్థో దృష్ట్వా గృధ్రం స వివ్యథే,
గృధ్రం హతం తదా దృష్ట్వా రామః ప్రియతరం పితుః. 33

ప్ర. అ. తదా=అప్పుడు, రామః=రాముడు, మృగమ్=మృగమును, హత్వా=చంపి, న్యవర్తత=మరలెను. తదా=అప్పుడు, నివర్తమానః=మరలివచ్చుచున్న, కాకుత్స్థః=రాముడు, వనే=వనమునందు, గృధ్రమ్=జటాయువును, దృష్ట్వా=చూచి, వివ్యథే=వ్యథ చెందెను. తదా=అప్పుడు, రామః=రాముడు, పితుః=తండ్రికంటె, ప్రియతరమ్=ఎక్కువ ఇష్టుడైన, (లేదా తండ్రియొక్క మిత్రుడైన), గృధ్రమ్=జటాయువును, హతమ్=చంపబడినవానినిగా, దృష్ట్వా=చూచి (వ్యథ చెందెను).

తా. అప్పుడు రాముడు ఆ మృగమును చంపి వెనుకకు మరలెను. అప్పుడు తిరిగి వచ్చుచున్న రాముడు వనములో జటాయువును చూచి వ్యథ చెందెను. రాముడు తన తండ్రికంటె కూడ ఎక్కువ ఇష్టుడైన జటాయువు చంపబడుట చూచి వ్యథ చెందెను.

వి. పై శ్లోకం (33) అన్వయం సరిగా కుదరడం లేదు. పునరుక్తి ఉన్నది.

కొందరు వ్యాఖ్యాతలు "అదృష్ట్వా" అని పదచ్ఛేదం చేసి అదృష్ట్వా=సీతను చూడక, గృధ్రమ్=జటాయువును (చూడక) అని వ్యాఖ్యానించినారు. ఉత్తరార్ధంలో క్రియలేదు. ఏమైనా అర్థం సంతృప్తికరంగా కుదురుటలేదు. ప్రాచ్యపాఠం ఇట్లున్నది.---.

మూ. "రావణేన హృతాం సీతాం స శ్రుత్వా రహితాం బలాత్,
నివర్తమానః కాకుత్థ్సో వివ్యథే గృధ్రరాజతః.
గృధ్రరాజం స సత్కృత్య (సంస్కృత్య) పితుః ప్రియసఖం
హతమ్.
మన్వాకినీమన్వతరద్వనోద్దేశాంశ్చ పుష్పితాన్".

"తిరిగి వచ్చుచున్న రాముడు ఒంటరిగా ఉన్న సీతను రావణుడు హరించినట్లు జటాయువు చెప్పగా విని వ్యథ చెందెను. తండ్రి ప్రియమిత్రుడైన, చంపబడిన ఆ జటాయువుకు సంస్కారము చేసి ... ... అని భావము.

మూ. మార్గమాణస్తు వైదేహీం రాఘవః సహలక్ష్మణః,
గోదావరీమన్వచరద్వనోద్దేశాంశ్చ పుష్పితాన్. 34

ప్ర. అ. వైదేహీమ్=సీతను, మార్గమాణః=అన్వేషించుచున్న, సహలక్ష్మణః=లక్ష్మణసహితుడైన, రామః=రాముడు, గోదావరీమ్=గోదావరిని, పుష్పితాన్=పుష్పించిన, వనోద్దేశాంశ్చ=వనప్రదేశములను, అన్వచరత్=అనుసరించి సంచరించెను.

తా. సీతను వెదకుచున్న, లక్ష్మణసమేతుడైన రాముడు గోదావరీనదీ ప్రాంతమునందు, పుష్పించిన వనప్రదేశములందు సంచరించెను. 34

మూ. ఆసేదతుర్మహారణ్యే కబన్ధం నామ రాక్షసమ్,
తతః కబన్ధవచనాద్రామః సత్యపరాక్రమః, 35
ఋష్యమూకగిరిం గత్వా సుగ్రీవేణ సమాగతః.

ప్ర. అ. మహారణ్యే=మహారణ్యమునందు, కబన్ధం నామ=కబంధుడు అను పేరు గల, రాక్షసమ్=రాక్షసుణ్ణి, ఆసేదతుః=సమీపించిరి. తతః=అటుపిమ్మట, సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము గల, రామః=రాముడు, కబన్ధవచనాత్=కబంధుని మాట వలన, ఋష్యమూకగిరిమ్=ఋష్యమూకపర్వతమును గూర్చి, గత్వా=వెళ్లి, సుగ్రీవేణ= సుగ్రీవునితో, సమాగతః=కలిసినాడు.

తా. రామలక్ష్మణులు మహారణ్యములో కబంధు డను రాక్షసుణ్ణి కలిసిరి. పిమ్మట సత్యమైన పరాక్రమము గల రాముడు కబంధుడు చెప్పగా ఋష్యమూకపర్వతమునకు వెళ్లి సుగ్రీవునితో కలిసెను. 35

మూ. తయోః సమాగమః పూర్వం ప్రీత్యా హార్ద్దో వ్యజాయత. 36
భ్రాత్రా నిరస్తః క్రుద్ధేన సుగ్రీవో వాలినా పురా,
ఇతరేతరసంవాదాత్ప్రగాఢః ప్రణయస్తయోః.

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, తయోః=వారిద్దరియొక్క, సమాగమః=సమాగమము, ప్రీత్యా=ప్రేమతో, హార్ద్దః=హృదయపూర్వకమై, వ్యజాయత=ఏర్పడెను. పురా=పూర్వము, సుగ్రీవః=సుగ్రీవుడు, క్రుద్ధేన=కోపించిన, భ్రాత్రా=సోదరుడైన, వాలినా=వాలిచేత, నిరస్తః=దూరముచేయబడినాడు. ఇతరేతరసంవాదాత్=పరస్పరము మాటలాడుకొనుటవలన, తయోః=వారిద్దరియొక్క, ప్రణయః=స్నేహము, ప్రగాఢః=గాఢమైనది.

తా. ప్రారంభమునందే వారిద్దరి సమాగమము ప్రేమతో, హృదయపూర్వకముగా జరిగెను. పూర్వము సుగ్రీవుణ్ణి ఆతని సోదరుడైన వాలి కోపముతో దూరముగా తరిమివేసెను. ఆ రామసుగ్రీవులు పరస్పరము సంభాషించుకొనుటచేత వారి స్నేహము చాల గాఢ మయ్యెను. 37

మూ. రామః స్వబాహువీర్యేణ స్వరాజ్యం ప్రత్యపాదయత్,
వాలినం సమరే హత్వా మహాకాయం మహాబలమ్. 38

ప్ర. అ. రామః=రాముడు, స్వబాహువీర్యేణ=తన బాహుబలముచేత, మహాకాయమ్=గొప్ప శరీరము గల, మహాబలమ్=గొప్ప బలము గల, వాలినమ్=వాలిని, సమరే=యుద్ధమునందు, హత్వా=చంపి, స్వరాజ్యమ్= స్వరాజ్యమును, ప్రత్యపాదయత్=సొందింపచేసెను.

తా. రాముడు గొప్ప శరీరము, బలమూ గల వాలిని యుద్ధములో తన బాహుపరాక్రమముచేత చంపి సుగ్రీవునకు స్వరాజ్యము లభింపచేసెను.38

మూ. సుగ్రీవః స్థాపితో రాజ్యే సహితః సర్వవానరైః,
రామాయ ప్రతిజానీతే రాజపుత్ర్యాస్తు మార్గణమ్. 39

ప్ర. అ. రాజ్యే=రాజ్యమునందు, స్థాపితః=స్థాపింపచేయబడిన, సర్వవానరైః=సమస్తవానరులతో, సహితః=కూడిన, సుగ్రీవః=సుగ్రీవుడు, రామాయ=రామునికొరకు, రాజపుత్ర్యాః=సీతయొక్క, మార్గణమ్=అన్వేషణమును, ప్రతిజానీతే=ప్రతిజ్ఞచేసినాడు.

తా. రాజ్యమునందు స్థాపింపబడిన, సకలవానరసహితుడైన సుగ్రీవుడు "సీతను వెదకించెదను" అని రామునకు ప్రతిజ్ఞచేసి చెప్పెను. 39

మూ. ఆదిష్టా వానరేన్ద్రేణ సుగ్రీవేణ మహాత్మనా,
దశ కోట్యః ప్లవంగానాం సర్వాః ప్రస్థాపితా దిశః. 40

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, వానరేన్ద్రేణ=వానరప్రభువైన, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, ఆదిష్టాః= ఆజ్ఞాపించబడిన, ప్లవంగానామ్=వానరులయొక్క, దశ కోట్యః=పది కోట్లు, సర్వాః=సమస్తమైన, దిశః=దిక్కులను గూర్చి, ప్రస్థాపితాః=పంపబడిరి.

తా. మహాత్ముడైన వానరరాజు సుగ్రీవుడు ఆజ్ఞాపించి పదికోట్లు వానరులను అన్ని దిక్కులకు పంపెను. 40

మూ. తేషాం నో విప్రనష్టానాం విన్ధ్యే పర్వతసత్తమే,
భృశం శోకాభితప్తానాం మహాన్ కాలోఽత్యవర్తత. 41

ప్ర. అ. పర్వతసత్తమే=పర్వతశ్రేష్ఠమైన, విన్ధ్యే=వింధ్యమునందు, విప్రనష్టానామ్=దారితప్పిన, భృశమ్=మిక్కిలి, శోకాభితప్తానామ్=శోకముచేత పీడింపబడిన, తేషాం నః=అట్టి మాకు, మహాన్=గొప్ప, కాలః=కాలము, అత్యవర్తత=గడచెను.

తా. మేము వింధ్య పర్వతమునందు దారి తప్పి చాల దుఃఖముతో బాధపడుచుండగా చాల కాలము గడచిపోయెను. 41

మూ. భ్రాతా తు గృధ్రరాజస్య సంపాతిర్నామ వీర్యవాన్,
సమాఖ్యాతి స్మ వసతీం సీతాం రావణమన్దిరే. 42

ప్ర. అ. గృధ్రరాజస్య=జటాయువుయొక్క, భ్రాతా=సోదరుడైన, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సంపాతిర్నామ=సంపాతి అను నతడు, సీతామ్=సీతను, రావణమన్దిరే=రావణుని ఇంట్లో, వసతీమ్=నివసించుచున్న దానినిగా, సమాఖ్యాతి స్మ=చెప్పెను.

తా. జటాయువు సోదరుడైన, పరాక్రమవంతుడైన సంపాతి సీత రావణుని ఇంటిలో ఉన్నదని చెప్పెను. 42

మూ. సోఽహం దుఃఖపరీతానాం దుఃఖం తద్ జ్ఞాతీనాం నుదన్,
ఆత్మవీర్యం సమాస్థాయ యోజనానాం శతం ప్లుతః. 43

ప్ర. అ. సః అహమ్=అట్టి నేను, దుఃఖపరీతానామ్=దుఃఖముతో కూడిన, జ్ఞాతీనామ్=జ్ఞాతులయొక్క, తత్=ఆ, దుఃఖమ్=దుఃఖమును, నుదన్=తొలగించుచు, ఆత్మవీర్యమ్=నా పరాక్రమమును, సమాస్థాయ=అవలంబించి, యోజనానామ్=యోజనములయొక్క, శతమ్=శతమును, ప్లుతః=దాటినాను.

తా. నేను దుఃఖముతో నిండిన నా మిత్రుల దుఃఖమును తొలగించుచు, నా బలమునే ఊతగా గొని నూరు యోజనములు దాటితిని. 43

మూ. తత్రాహమేకామద్రాక్షమశోకవనికాం గతామ్,
కౌశేయవస్త్రాం మలినాం నిరానన్దాం దృఢవ్రతామ్. 44

ప్ర. అ. తత్ర=అక్కడ, అహమ్=నేను, అశోకవనికామ్=అశోకవనమును, గతామ్=పొందిన, కౌశేయవస్త్రామ్= పట్టు చీర కట్టుకొనిన, మలినామ్=మురికితో ఉన్న, నిరానన్దామ్=ఆనందము లేని, దృఢవ్రతామ్=దృఢమైన నియమములు గల, ఏకామ్=ఒక స్త్రీని, అద్రాక్షమ్=చూచితిని.

తా. అక్కడ నేను అశోకవనములో ఒక స్త్రీని చూచితిని. ఆమె పట్టుచీర కట్టుకొని మాలిన్యములో నిండి ఉండెను. దృఢమైన వ్రతమును పాలించుచున్న ఆమె ఆనందశూన్యురాలై ఉండెను. 44

మూ. తయా సమేత్య విధివత్ పృష్ట్వా సర్వమనిన్దితామ్,
అభిజ్ఞానం మయా దత్తం రామనామాఙ్కులీయకమ్. 45

ప్ర. అ. తయా=ఆమెతో, సమేత్య=కలిసి, అనిన్దితామ్=నిందితురాలు కాని ఆమెను, సర్వమ్=అంతనూ, విధివత్=యథాశాస్త్రముగా, పృష్ట్వా=అడిగి, రామనామాఙ్కులీయకమ్=రామనామ మున్న ఉంగరము, అభిజ్ఞానమ్=ఆనవాలుగా, మయా=నాచేత, దత్తమ్=ఇవ్వబడినది.

తా. నేను ఆమెను సమీపించి, దోషరహితురాలైన ఆమెను అన్ని విషయములు యథాన్యాయముగా అడిగి, ఆమెకు రామనామము గుర్తు గల ఉంగరమును ఆనవాలుగా ఇచ్చితిని. 45

మూ. అభిజ్ఞానం మణిం లబ్ధ్వా చరితార్థోఽహమాగతః,
మయా చ పునరాగమ్య రామస్యాక్లిష్టకర్మణః, 46
అభిజ్ఞానం మయా దత్తమర్చిష్మాన్ స మహామణిః.

ప్ర. అ. అహమ్=నేను, మణిమ్=మణిని, అభిజ్ఞానమ్=ఆనవాలునుగా, లబ్ధ్వా=పొంది, చరితార్థః=చేయబడిన కార్యము గలవాడవై, ఆగతః=వచ్చినాను. మయా=నాచేత, పునః=మరల, ఆగమ్య=వచ్చి, ఆర్చిష్మాన్=కాంతి గల, సః=ఆ, మహామణిః=గొప్ప మణి, అభిజ్ఞానమ్=ఆనవాలుగా, అక్లిష్టకర్మణః=శ్రమపడకుండా పనులు చేయు, రామస్య=రామునకు, మయా=నాచేత, దత్తమ్=ఇవ్వబడినది.

తా. నేను సీతనుండి ఆనవాలుగా మణిని గ్రహించి, చరితార్థుడవై వచ్చితిని. తిరిగి వచ్చిన నేను కాంతి గల ఆ మణి శ్రమలేకుండగా పనులు సాధించు రామునకు, ఆనవాలుగా ఇచ్చితిని. 46

మూ. శ్రుత్వా తాం మైథిలీం రామస్త్వాశశంసే చ జీవితమ్, 47
జీవితాన్తమనుప్రాప్తః పీత్వామృతమివాతురః.

ప్ర. అ. రామస్తు=రాముడైతే, తాం మైథిలీమ్=ఆ సీతను గూర్చి, శ్రుత్వా=విని, జీవితాన్తమ్=జీవితాంతమును, అనుప్రాప్తః=పొందిన, ఆతురః=రోగి, అమృతమ్=అమృతమును, పీత్వేవ=త్రాగి వలె, జీవితమ్=జీవితమును, ఆశశంసే=కోరెను.

తా. సీత వార్త విని రాముడు, మరణించనున్న రోగి అమృతమును త్రాగి వలె, జీవితమునందు ఆశ కలవా డయ్యెను. 47

మూ. ఉద్యోజయిష్యన్నుద్యోగం దధ్రే లఙ్కావధే మనః, 48
జిఘాంసురివ లోకాన్తే సర్వాన్ లోకాన్ విభావసుః.

ప్ర. అ. ఉద్యోగమ్=ఉద్యమమును, ఉద్యోజయిష్యన్=చేయదలచినవాడై, లోకాన్తే=లోకాంతకాలమునందు, సర్వాన్=సమస్తమైన, లోకాన్=లోకములను, జిఘాంసుఃచంపదలచిన, విభావసుఃఇవ=అగ్ని వలె, లఙ్కావధే=లంకను చంపుటయందు, మనఃమనస్సును, దధ్రే=ధరించెను.

తా. ఉద్యమము చేయ నున్న వాడై రాముడు, ప్రళయకాలమునందు సమస్తలోకములను సంహరింప నున్న అగ్ని వలె, లంకను నశింపచేయుటకై నిర్ణయము చేసెను. 48

మూ. తతః సముద్రమాసాద్య నలం సేతుమకారయత్, 49
అతరత్కపివీరాణాం వాహినీ తేన సేతునా.

ప్ర. అ. తతఃఅటు పిమ్మట, సముద్రమ్=సముద్రమును, ఆసాద్య=పొంది, నలమ్=నలుణ్ణి, సేతుమ్=సేతువును, అకారయత్=చేయించెను. కపివీరాణామ్=వానరవీరులయొక్క, వాహినీ=సేన, తేన సేతునా=ఆ సేతువుచేత, అతరత్=దాటెను.

తా. పిమ్మట సముద్రము చేరి నలునిచేత సేతువు నిర్మింపచేసెను. ఆ సేతువు ద్వారా వానరసేన సముద్రమును దాటెను. 49

మూ. ప్రహస్తమవధీన్నీలః కుమ్భకర్ణం తు రాఘవః, 50
లక్ష్మణో రావణసుతం స్వయం రామస్తు రావణమ్.

ప్ర. అ. నీలఃనీలుడు, ప్రహస్తమ్=ప్రహస్తుణ్ణి, అవధీత్=చంపెను. రాఘవఃరఘువంశసంజాతుడైన, రామఃరాముడు, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, రావణమ్=రావణుణ్ణి, స్వయమ్=స్వయముగా చంపెను. లక్ష్మణఃలక్ష్మణుడు, రావణసుతమ్=ఇంద్రజిత్తును చంపెను.

తా. నీలుడు ప్రహస్తుణ్ణి, రాముడు స్వయముగా రావణకుంభకర్ణులను, లక్ష్మణుడు ఇంద్రజిత్తునూ చంపిరి. 50

మూ. స శక్రేణ సమాగమ్య యమేన వరుణేన చ, 51
మహేశ్వరస్వయంభూభ్యాం తథా దశరథేన చ,
తైశ్చ దత్తవరః శ్రీమాన్ఋషిభిశ్చ సమాగతైః, 52
సురర్షిభిశ్చ కాకుత్థ్సో వరాన్ లేభే పరంతపః.

ప్ర. అ. పరంతపః=శత్రుసంహారకుడైన, శ్రీమాన్=శ్రీమంతుడైన, కాకుత్థ్సః=ఆ రాముడు, శక్రేణ=ఇంద్రునితోను, యమేన=యమునితోను, వరుణేన చ=వరుణునితోను, మహేశ్వరస్వయంభూభ్యామ్=మహేశ్వరునితోను బ్రహ్మదేవునితోను,తథా=మరియు, దశరథేన చ=దశరథునితోను, సమాగమ్య=కలిసి, తైః=వారిచేత,దత్తవరః=ఇవ్వబడిన వరములు గలవాడై, సమాగతైః=వచ్చిన, ఋషిభిః=ఋషులచేతను, సురర్షిభిశ్చ=దేవర్షులచేతను, వరాన్=వరములను, లేభే=పొందెను.

తా. శ్రీమంతుడు, శత్రుసంహారకుడు అయిన రాముడు ఇంద్రయమ వరుణులతోను, మహేశ్వర బ్రహ్మదేవులతోను, దశరథునితోను కలిసి వారి వల్ల వరములను పొందెను. అక్కడికి వచ్చిన ఋషులు, దేవర్షులూ కూడ రామునకు వరము లిచ్చిరి. 51, 52

మూ. స తు దత్తవరః ప్రీత్యా వానరైశ్చ సమాగతః, 53
పుష్పకేన విమానేన కిష్కింధామభ్యుపాగమత్.

ప్ర. అ. ప్రీత్యా=ప్రేమచేత, దత్తవరః=ఇవ్వబడిన వరములు గల, సః తు=ఆ రాముడు, వానరైః చ= వానరులతో, సమాగతః=కూడినవాడై, పుష్పకేన విమానేన=పుష్పకవిమానముచేత, కిష్కింధామ్=కిష్కింధను, అభ్యుపాగమత్=చేరెను.

తా. ప్రేమతో వారందరూ ఇచ్చిన వరములు తీసికొని రాముడు వానరులతో కలిసి పుష్పకవిమానముపై కిష్కింధకు వచ్చెను. 53

మూ. తం గఙ్గాం పునరాసాద్య వసన్తం మునిసంనిధౌ, 54
అవిఘ్నం పుష్యయోగేన శ్వో రామం ద్రష్టుమర్హసి.

ప్ర. అ. గఙ్గామ్=గంగను, పునః=మరల, ఆసాద్య=చేరి, మునిసంనిధౌ=మునిసమీపమునందు, వసన్తమ్=నివసించుచున్న, తం రామమ్=ఆ రాముణ్ణి, పుష్యయోగేన=పుష్యమీనక్షత్రసంబంధముచేత, అవిఘ్నమ్=విఘ్నములు లేకుండగా, శ్వః=రేపు, ద్రష్టుమ్=చూచుటకు, అర్హసి=తగిఉన్నావు.

తా. మరల రాముడు గంగాతీరము చేరి భరద్వాజముని ఆశ్రమములో

ఉన్నాడు. రేపు పుష్యయోగము. అందుచే ఎట్టి విఘ్నములూ లేకుండగా రామున్ని రేపు చూడగలవు. 54

మూ. తతః స వాక్యైర్మధురైర్హనూమతో
నిశమ్య హృష్టో భరతః కృతాఞ్జలిః,
ఉవాచ వాణీం మనసః ప్రహర్షిణీం
చిరస్య పూర్ణః ఖలు మే మనోరథః. 55

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే షడ్వింశత్యధికశతతమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భరతః=భరతుడు, హనూమతః=హనుమంతునియొక్క, మధురైః=మధురములైన, వాక్యైః=వాక్యములచేత, నిశమ్య=(రామవృత్తాంతమును) విని, హృష్టః=సంతోషించినవాడై, కృతాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, మనసః=మనస్సుకు, ప్రహర్షిణీమ్=ఆనందమును కలిగించు, వాణీమ్=వాక్కును, ఉవాచ=పలికెను. మే=నాయొక్క, మనోరథః=కోరిక, చిరస్య=చిరకాలమునకు, పూర్ణః ఖలు=నిండినది కదా.

తా. భరతుడు మధురములైన హనుమంతుని మాటలు విని సంతోషించి అంజలి ఘటించి మనస్సుకు సంతోషము కలిగించు విధముగా ---"నా కోరిక చాల కాలానికి తీరినది కదా" అని పలికెను. 55

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరువదియారవ సర్గ సమాప్తము.

# అథ సప్తవింశత్యధికశతతమః సర్గః

[రాముని సత్కారముకొరకై అయోధ్యలో ఏర్పాట్లు. రామునకు ఎదురు వెళ్లుటకై పౌరులందరూ నందిగ్రామములో ఉన్న భరతుని వద్దకు చేరుట. రాముడు నందిగ్రామము చేరుట. భరతాదులతో రాముడు కలియుట. పుష్పక విమానమును కుబేరునివద్దకు పంపివేయుట.]

మూ. శ్రుత్వా తు పరమానన్దం భరతః సత్యవిక్రమః,
హృష్టమాజ్ఞాపయామాస శత్రుఘ్నం పరవీరహా.

ప్ర. అ. సత్యవిక్రమః=సత్యమైన పరాక్రమము గల, పరవీరహా= శత్రువీరసంహారకుడైన, భరతః=భరతుడు, పరమానన్దమ్=అత్యానందకరమైన ఆ వాక్యమును, శ్రుత్వా తు=విని, హృష్టమ్=సంతోషించిన, శత్రుఘ్నమ్= శత్రుఘ్నుణ్ణి, ఆజ్ఞాపయామాస=ఆజ్ఞాపించెను.

తా. సత్యమైన పరాక్రమము గల, శత్రువీరసంహారకుడైన భరతుడు పరమానందకరములైన హనుమంతుని మాటలు విని, సంతోషించుచున్న శత్రుఘ్నుణ్ణి ఇట్లాజ్ఞాపించెను. 1

మూ. దైవతాని చ సర్వాణి చైత్యాని నగరస్య చ,
సుగన్ధమాల్యైర్వాదిత్రైరర్చన్తు శుచయో నరాః. 2

ప్ర. అ. సర్వాణి=సమస్తమైన, దైవతాని=దేవతలను, నగరస్య= నగరముయొక్క, చైత్యాని చ=చతుష్పథ (నాల్గువీథులమొగ) మండపములను, శుచయః=పరిశుద్ధులైన, నరాః=మనుష్యులు, సుగన్ధమాల్యైః= సుగంధములతోను లతోను, వాదిత్రైః=వాద్యములతోను, అర్చన్తు=పూజింతురుగాక.

తా. పరిశుద్ధముగా ఉన్న నరులు దేవత లందరినీ, నగరముల లోని చతుష్పథములందున్న మండపములను, సుగంధములను పుష్పమాలలతోను వాద్యములతోను పూజించెదరుగాక. 2

మూ. సూతాః స్తుతిపురాణజ్ఞాః సర్వే వైతాలికాస్తథా,
సర్వే వాదిత్రకుశలా గణికాశ్చైవ సంఘశః. 3
రాజదారాస్తథామాత్యాః పైన్యాః సేనాజ్ఞనాగణాః,
బ్రాహ్మణాశ్చ సరాజన్యాః శ్రేణిముఖ్యాస్తథా గణాః. 4

అభినిర్యాన్తు రామస్య ద్రష్టుం శశినిభం ముఖమ్.

ప్ర. అ. స్తుతిపురాణజ్ఞాః=స్తుతులను పురాణములను ఎరిగిన, సూతాః=సూతులు, తథా=మరియు, సర్వే=సమస్తమైన, వైతాలికాః=వైతాళికులు (స్తోత్రపాఠకులు), సర్వే=సమస్తమైన, వాదిత్రకుశలాః=వాద్యనిపుణులుసంఘశః=సంఘములుగా, గణికాః=వేశ్యలురాజదారాః=రాజభార్యలు, తథా=మరియు, అమాత్యాః=మంత్రులు, సైన్యాః=జీతము తీసికొనే సైనికులు, సేనాజ్గవాగణాః= అటవీప్రాంతాలనుండి అప్ప డప్పుడు తీసికొనబడే సేనలు, స్త్రీగణములు, సరాజన్యాః=రాజపుత్రులతో కూడిన, బ్రాహ్మణాశ్చ=బ్రాహ్మణులు, శ్రేణీముఖ్యాః=వర్తకులు మొదలగువారి శ్రేణుల ప్రధానులు, తథా=మరియు, గణాః=ఆ యా వృత్తులవారి గణములు, రామస్య=రామునియొక్క, శశినిభమ్=చంద్రునితో సమానమైన, ముఖమ్=ముఖమును, ద్రష్టుమ్=చూచుటకు, అభినిర్యాన్తు=బయలుదేరెదరుగాక.

తా. స్తుతులు పురాణములు తెలిసిన సూతులు, అందరు వైతాళికులు, వాద్యనిపుణులు, వేశ్యలు, కౌసల్యాది రాజభార్యలు, అమాత్యులు, సైన్యములు, సేనలు, స్త్రీగణములు, బ్రాహ్మణులు, రాజకుమారులు, శ్రేణీనాయకులు, గణములు రాముని చంద్రుని వంటి ముఖమును చూచుటకై బయలుదేరెదరుగాక. 3, 4

మూ. భరతస్య వచః శ్రుత్వా శత్రుఘ్నః పరవీరహా, 5
విష్టీరవేకసాహ్రీశ్చోదయామాస భాగశః.

ప్ర. అ. పరవీరహా=శత్రువీరసంహారకుడైన, శత్రుఘ్నః=శత్రుఘ్నుడు, భరతస్య=భరతునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, అనేకసాహ్రీః=చాలా వేలమంది, విష్టీః=కర్మకరులను, భాగశః=వేరువేరుగా, చోదయామాస=ప్రేరేపించెను.

తా. శత్రువీరసంహారకుడైన శత్రుఘ్నుడు భరతుని మాటలు విని, చాల వేలమంది కర్మకరులను, పనివారిని వేరు వేరు పనులు చేయుటకు గుంపులు గుంపులుగా నియమించెను. 5

మూ. సమం కురుత విమ్నాని విషమాణి సమాని చ, 6
స్థానాని తు నిరస్యన్తాం నన్దిగ్రామాదితః పరమ్.

ప్ర. అ. ఇతః=ఈ, నన్దిగ్రామాత్=నందిగ్రామమునుండి, పరమ్=అవతలి వరకు, నిమ్నాని=పల్లములను, సమీకురుత=సమముగా ఉండునట్లు చేయుడు, విషమాణి=విషమములు, సమాని చ=సమములు అయిన, స్థానాని=స్థానములు, నిరస్యన్తామ్=తొలగింపబడుగాక.

తా. ఈ నందిగ్రామమునుండి అయోధ్యవరకు పల్లములను పూడ్చివేయుడు. విషమములుగాను, సమముగాను ఉన్న స్థానాలను ఆ భేదము

లేకుండునట్లు సమము చేయుడు. 6

మూ. సిఞ్చన్తు పృథివీం కృత్స్నాం హిమశీతేన వారిణా, 7
తతోఽభ్యవకిరన్త్వన్యే లాజైః పుష్పైశ్చ సర్వతః.

ప్ర. అ. కృత్స్నామ్=సమస్తమైన, పృథివీమ్=నేలను, హిమశీతేన=మంచువలె చల్లని, వారిణా=ఉదకముచేత, సిఞ్చన్తు=తడుపుదురుగాక. తతః=అటుపిమ్మట, అన్యే=ఇతరులు, సర్వతః=అన్ని వైపుల, లాజైః=పేలాలచేతను, పుష్పైశ్చ=పుష్పములచేతను, అభ్యవకిరన్తు=చల్లెదరు గాక.

తా. నేల నంతను మంచువలె చల్లనైన నీటితో తడపవలెను. మరి కొందరు అన్నివైపులా పేలాలు, పువ్వులు చల్లవలెను. 7

మూ. సముచ్ఛ్రితపతాకాస్తు రథ్యాః పురవరోత్తమే, 8
శోభయన్తు చ వేశ్మాని సూర్యస్యోదయనం ప్రతి.

ప్ర. అ. పురవరోత్తమే=పురములలో శ్రేష్ఠమైన అయోధ్యయందు, రథ్యాః=వీథులు, సముచ్ఛ్రిత పతాకాః=ఎత్తబడిన పతాకలు కలవిగా చేయబడు గాక. సూర్యస్య=సూర్యునియొక్క, ఉదయనం ప్రతి=ఉదయము సమయానికి, వేశ్మాని=గృహములను, శోభయన్తు=అలంకరింతురు గాక.

తా. అయోధ్యానగరములోని వీథులలో పతాకలు ఎగురవేయవలెను. సూర్యోదయము అగుసరికి ఇండ్లను అలంకరించవలెను. 8

మూ. ప్రగ్దామముక్తపుష్పైశ్చ సుగన్ధైః పఞ్చవర్ణకైః, 9
రాజమార్గమసంబాధం కిరన్తు శతశో నరాః.

ప్ర. అ. శతశః=వందలకొలది, నరాః=మనుష్యులు, సుగన్ధైః=మంచి వాసన గల, పఞ్చవర్ణకైః=ఐదు రంగుల చేతను, ప్రగ్దామముక్తపుష్పైశ్చ=పుష్పమాలల పంక్తులచేతను, విడి పూవులచేతను, అసంబాధమ్=ఇరుకు లేని, రాజమార్గమ్=రాజమార్గమును, కిరన్తు=చిమ్మెదరు గాక.

తా. వందలకొలది మనుష్యులు మంచి వాసన గల, ఐదు రంగుల చూర్ణములు, పుష్పమాలాపంక్తులు, విడి పువ్వులు విశాలమైన రాజమార్గమునందు చల్లవలెను. రంగులతో ముగ్గులు పెట్టి, మాలలు కట్టి పువ్వులు చల్లవలెను. 9

మూ. తతస్తచ్ఛాసనం శ్రుత్వా శత్రుఘ్నస్య ముదాన్వితాః. 10
ధృష్టిర్జయన్తో విజయః సిద్ధార్థశ్చార్థసాధకః,
అశోకో మన్త్రిపాలశ్చ సుమన్త్రిశ్చాపి నిర్యయుః. 11

ప్ర. అ. తతః=అటు పిమ్మట, శత్రుఘ్నస్య=శత్రుఘ్నునియొక్క, తత్=ఆ, శాసనమ్=ఆజ్ఞను, శ్రుత్వా= విని, ముదా=సంతోషముతో, అన్వితాః=కూడినవారై, ధృష్టిః=ధృష్టి, జయన్తః=జయంతుడు, విజయః=విజయుడు, సిద్ధార్థశ్చ=సిద్ధార్థుడు, అర్థసాధకః=అర్థసాధకుడు, అశోకః=అశోకుడు, మన్త్రిపాలశ్చ=మంత్రపాలుడు, సుమన్త్రిశ్చాపి=సుమంత్రుడు, నిర్యయుః=బయల్వెడలిరి.

తా. అటు పిమ్మట శత్రుఘ్నుని ఆజ్ఞ విని ధృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, అర్థసాధకుడు, అశోకుడు, మంత్రపాలకుడు, సుమంత్రుడు సంతోషముతో బయలుదేరిరి. 10, 11.

మూ. మత్తైర్నాగసహస్రైశ్చ సధ్వజైః సువిభూషితైః,
అపరే హేమకక్ష్యాభిః సగజాభిః కరేణుభిః, 12
నిర్యయు స్త్వరయా యుక్తా రథైశ్చ సుమహారథాః.

ప్ర. అ. మత్తైః=మదించిన, సధ్వజైః=ధ్వజములతో కూడిన, సువిభూషితైః=బాగా అలంకరించబడిన, నాగసహస్రైః=ఏనుగులఁ సహస్రములచేత (కొందరు), అపరే తు=మరికొందరైతే, హేమకక్ష్యాభిః=బంగారు నడుము త్రాళ్ళు గల, సగజాభిః=గజములతో కూడిన, కరేణుభిః=ఆడ ఏనుగులచేతను, సుమహారథాః=ఉత్తమములైన మహారథులు, రథైశ్చ=రథములచేతను, త్వరయా=తొందరతో, యుక్తాః=కూడినవారై, నిర్యయుః=బయలుదేరిరి.

తా. కొందరు ధ్వజములతో కూడిన, బాగా అలంకరించిన మదగజముల నెక్కి, కొందరు బంగారు నడుము త్రాళ్ళు గల, ఏనుగులతో కూడిన ఆడ ఏనుగులపైనా, గొప్పమహారథులు రథముల మీదా శీఘ్రముగా బయలుదేరిరి. 12

మూ. శక్త్యృష్టిపాశహస్తానాం సధ్వజానాం పతాకినామ్, 13
తురగాణాం సహస్రైశ్చ ముఖ్యైర్ముఖ్యతరాన్వితైః,
పదాతీనాం సహస్రైశ్చ వీరాః పరివృతా యయుః. 14

ప్ర. అ. తురగాణామ్=అశ్వములయొక్క, ముఖ్యైః=ప్రధానమైనవి, ముఖ్యతరాన్వితైః=చాల ప్రధానులైన వారితో కూడినవి అయినే, సహస్రైః=సహస్రములతోను, శక్త్యృష్టిపాశహస్తానామ్=శక్తులు, ఋష్టులు, పాశములు హస్తములందు గల, సధ్వజానామ్=ధ్వజములతో కూడిన, పతాకినామ్=పతాకలు గల, పదాతీనామ్=కాలిబంట్లయొక్క, సహస్రైశ్చ=వేలచేతను, పరివృతాః=చుట్టబడిన వారై, వీరాః=వీరులు, యయుః=వెళ్లిరి.

తా. శక్తులు, ఋష్టులు, పాశములు, చేతులలో ధరించిన ధ్వజములు, పతాకలు గ్రహించిన వేలకొలది కాలిబంట్లు, చాల ముఖ్యమైన యోధులు

ఎక్కిన, ప్రధానములైన వేలకొలది గుఱ్ఱములు వెంట రాగా వీరులు బయలుదేరి వెళ్లిరి. 13, 14

మూ. తతో యానాన్యుపారూఢాః సర్వా దశరథప్రియాః,
కౌసల్యాం ప్రముఖే కృత్వా సుమిత్రాం చాపి నిర్యయుః. 15
కైకేయ్యా సహితాః సర్వా నన్దిగ్రామముపాగమన్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వాః=సమస్తమైన, దశరథప్రియాః=దశరథుని భార్యలు, యానాని=వాహనములను, ఉపారూఢాః=ఎక్కినవారై, కౌసల్యామ్=కౌసల్యను, సుమిత్రాం చాపి=సుమిత్రను, ప్రముఖే కృత్వా=ముందు ఉంచుకొని, నిర్యయుః=బయలుదేరిరి. సర్వాః=అందరూ, కైకేయ్యా=కైకేయితో, సహితాః=కూడినవారై, నన్దిగ్రామమ్=నందిగ్రామమును, ఉపాయయుః=చేరిరి.

తా. పిమ్మట దశరథుని భార్య లందరూ కౌసల్యను, సుమిత్రను ముందు ఉంచుకొని, వాహనము నెక్కి, బయలుదేరిరి. వారందరు కైకేయితో కూడ నందిగ్రామము చేరిరి. 15

మూ. ద్విజాతిముఖ్యైర్ధర్మాత్మా శ్రేణీముఖ్యైః సవైగమైః, 16
మాల్యమోదకహస్తైశ్చ మన్త్రిభిర్బలతో వృతః,
శఙ్ఖభేరీనినాదైశ్చ వన్దిభిశ్చాభివన్దితః, 17
ఆర్యపాదౌ గృహీత్వా తు శిరసా ధర్మకోవిదః
పాణ్డురం ఛత్రమాదాయ శుక్లమాల్యోపశోభితమ్. 18
శుక్లే చ వాలవ్యజనే రాజార్హే హేమభూషితే,
ఉపవాసకృశో దీనశ్చీరకృష్ణాజినామ్బరః. 19
భ్రాతురాగమనం శ్రుత్వా తత్పూర్వం హర్షమాగతః,
ప్రత్యుద్యయౌ తదా రామం మహాత్మా సచివైర్వృతః. 20

ప్ర. అ. ద్విజాతిముఖ్యైః=బ్రాహ్మణశ్రేష్ఠులలోను, సవైగమైః=వర్తకులలో కూడిన, శ్రేణీముఖ్యైశ్చ=శ్రేణులలో ప్రధానులైనవారితోను, మాల్యమోదకహస్తైః=పుష్పమాలలు, మధురపదార్థములు హస్తములందు గల, మన్త్రిభిః=మంత్రులతోను, బలతో వృతః=కూడినవాడు, ధర్మాత్మా=ధర్మాత్ముడు, శఙ్ఖభేరీనినాదైశ్చ=శంఖములయొక్క భేరులయొక్క ధ్వనులచేత, వన్దిభిశ్చ=స్తోత్రపాఠకులచేత, అభివన్దితః=అభినందింపబడినవాడు, ధర్మకోవిదః=ధర్మము తెలిసినవాడు, ఉపవాసకృశః=ఉపవాసముచేత కృశించినవాడు, దీనః=దీనుడు, చీరకృష్ణాజినామ్బరః=వారచీరయు, కృష్ణాజినమును వస్త్రములుగా గలవాడు, భ్రాతుః=సోదరునియొక్క, ఆగమనమ్=ఆగమనమును, శ్రుత్వా=విని, తత్పూర్వమ్=ఆదే తొలిపారిగా, హర్షమ్=సంతోషమును, ఆగతః=

పొందినవాడు, అయిన మహాత్మా=మహాత్ముడూ అయిన, భరతః=భరతుడు, ఆర్యపాదౌ=అన్నగారి పాదుకలను, శిరసా=శిరస్సుచేత, గృహీత్వా=గ్రహించి, శుక్ల మాల్యోపశోభితమ్=తెల్లని పుష్పమాలలచేత ప్రకాశింపచేయబడిన, పాణ్డురమ్=తెల్లని, ఛత్రమ్=ఛత్రమును, రాజార్హే=రాజుకు తగిన, హేమభూషితే=బంగారముచేత అలంకరించబడిన, శుక్లే=తెల్లని, వాలవ్యజనే=వింజామరలను, ఆదాయ=గ్రహించి, సచివైః సహ=మంత్రులతో కూడ, తదా=అప్పుడు, ప్రత్యుద్యయౌ=ఎదురు వెళ్లెను.

తా. అప్పుడు ధర్మాత్ముడు, ధర్మములు తెలిసినవాడు, మహాత్ముడూ అయిన భరతుడు అన్నగారి పదములను శిరస్సుపై ఉంచుకొని ఆయనకు ఎదురుగా వెళ్లెను. ఆతడు ఉపవాసములచేత కృశించి దీనుడై, నారచీరలను కృష్ణాజినమును ధరించి ఉండెను. ఇంత సుదీర్ఘకాలములో ఆతనికి సంతోషము తొలిసారిగా కలిగినది సోదరుని రాకను గూర్చి వినినప్పుడే. తెల్లటి పుష్పమాలలచేత అలంకరించబడిన శ్వేతచ్ఛత్రమును, బంగారముచేత అలంకరించిన, రాజుకు తగిన తెల్లని వింజామరలను కూడ తీసికొనివెళ్లెను. శంఖధ్వనులతోను, భేరీధ్వానములతోను బయలుదేరిన ఆతనిని వందిమాగధులు స్తుతించుచుండిరి. బ్రాహ్మణశ్రేష్ఠులు, శ్రేణుల నాయకులు, వర్తకులు, పుష్పమాలలు మధురపదార్థములు చేతులలో ధరించిన మంత్రులు, సచివులు ఆ భరతుని వెంట ఉండిరి. 16-20

మూ. అశ్వానాం ఖురశబ్దైశ్చ రథనేమిస్వనేన చ,
శఙ్ఖదున్దుభినాదేన సంచచాలేవ మేదినీ. 21

ప్ర. అ. అశ్వానామ్=గుఱ్ఱములయొక్క, ఖురశబ్దేన=డెక్కల చప్పుడుచేతను, రథనేమిస్వనేన చ=రథచక్రాంతముల ధ్వనిచేతను, శఙ్ఖదున్దుభిఘోషేణ=శంఖముల దుందుభుల ధ్వనిచేతను, మేదినీ=భూమి, సంచచాలేవ=అదరిన ట్లయ్యెను.

తా. గుఱ్ఱముల డెక్కల చప్పళ్ళచేతను, రథచక్రాంతముల ధ్వనిచేతను, శంఖదుందుభుల నాదముచేతను భూమి అదరినట్లు అయ్యెను. 21

మూ. కృత్స్నం తు నగరం తత్తు నన్దిగ్రామముపాగమత్,
సమీక్ష్య భరతో వాక్యమువాచ పవనాత్మజమ్. 22

ప్ర. అ. తత్=ఆ, కృత్స్నమ్=సమస్తమైన, నగరమ్=నగరము, నన్దిగ్రామమ్=నందిగ్రామమును, ఉపాగమత్=చేరెను. భరతః=భరతుడు, సమీక్ష్య=పరికించి చూచి, పవనాత్మజమ్=హనుమంతుణ్ణి గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. అయోధ్యానగర మంతా నందిగ్రామము చేరెను. భరతుడు పరిశీలించి చూచి హనుమంతునితో ఇట్లు పలికెను. 22

మూ. కచ్చిన్న ఖలు కాపేయీ సేవ్యతే చలచిత్తతా,
న హి పశ్యామి కాకుత్స్థ రామమార్యం పరంతపమ్. 23

ప్ర. అ. కాపేయీ=కపికి సంబంధించిన, చలచిత్తతా=చంచలచిత్తము కలిగి ఉండుట. న సేవ్యతే ఖలు కచ్చిత్=నీచేత అవలంబించబడుటలేదు కదా ! కాకుత్స్థమ్=కకుత్స్థవంశీయుడు,పరంతపమ్=శత్రుసంహారకుడూ, ఆర్యమ్=అన్నగారు అయిన, రామమ్=రాముణ్ణి, న పశ్యామి హి=చూడను కదా !

తా. నీవు కపికి సహజమైన చపలచిత్తత్వమును చూపలేదు కద ! ఎందుచేతననగా కకుత్స్థవంశీయుడు, శత్రుసంహారకుడు, అన్నగారు అయిన రాముడు కనబడుటలేదు. 23

మూ. అథైవముక్తే వచనే హనూమానిదమబ్రవీత్,
అర్థ్యం విజ్ఞాపయన్నేవ భరతం సత్యవిక్రమమ్. 24

ప్ర. అ. అథ=అటు పిమ్మట, ఏవమ్=ఇట్లు, వచనే=వచనము, ఉక్తే=పలకబడిన దగుచుండగా, హనుమాన్=హనుమంతుడు, సత్యవిక్రమమ్=సత్యమైన పరాక్రమము గల, భరతమ్=భరతుణ్ణి గూర్చి, విజ్ఞాపయన్నేవ=విజ్ఞాపనము చేయుచునే, అర్థ్యమ్=అర్థయుక్తమైన, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. భరతుడు ఆ విధముగా పలుకగా హనుమంతుడు సత్యమైన పరాక్రమము గల ఆతనితో విజ్ఞాపన చేయుచు విషయపూర్వకముగా అర్థయుక్తమైన ఈ వాక్యము పలికెను. 24

మూ. సదాఫలాన్ కుసుమితాన్ వృక్షాన్ ప్రాప్య మధుస్రవాన్,
భరద్వాజప్రసాదేన మత్తభ్రమరనాదితాన్. 25
తస్య చైష వరో దత్తో వాసవేన పరంతప,
పసైన్యస్య తవాతిథ్యం కృతం సర్వగుణాన్వితమ్. 26
నిఃస్వనః శ్రూయతే భీమః ప్రహృష్టానాం వనౌకసామ్,
మన్యే వానరసేనా సా నదీం తరతి గోమతీమ్. 27

ప్ర. అ. [25వ శ్లోకానికి 27వ శ్లోక పూర్వార్ధముతో అన్వయము 26వ శ్లోకము అవాంతరవాక్యము.] భరద్వాజప్రసాదేన=భరద్వాజుని అనుగ్రహముచేత, సదాఫలాన్=ఎల్లప్పుడూ ఫలములు గల, కుసుమితాన్=పుష్పించిన, మధుస్రవాన్=తేనెను స్రవించు, మత్తభ్రమరనాదితాన్=మదించిన తుమ్మెదలచేత ధ్వనింపజేయబడిన, వృక్షాన్=వృక్షములను, ప్రాప్య=పొంది, ప్రహృష్టానామ్=సంతోషించిన, వనౌకసామ్=వానరులయొక్క, భీమఃభయంకరమైన, నిఃస్వనఃధ్వని, శ్రూయతే=వినబడుచున్నది. పరంతప=శత్రుసంహారకుడా, తస్య=భరద్వాజునకు,

ఏషః=ఈ, వరః=వరము, వాసవేన=దేవేంద్రునిచేత, దత్తః=ఇవ్వబడినది. స సైన్యస్య=సైన్యముతో కూడిన, తవ=నీకు, సర్వగుణాన్వితమ్=సమస్తగుణములతో కూడిన, ఆతిథ్యమ్=ఆతిథ్యము, కృతమ్=చేయబడినది. సా=ఆ, వానరసేనా=వానరసేన, గోమతీం నదీమ్=గోమతీ నదిని, తరతి=దాటుచున్నది అని, మన్యే=తలచుచున్నాను.

తా. భరద్వాజముని అనుగ్రహముచే ఎల్లప్పుడు ఫలాలు గలవి, పుష్పించినవి, తేనెను స్రవించుచున్నవి, మదించిన తుమ్మెదలచేత ధ్వనింపచేయబడినవీ అయిన వృక్షములు కనబడుటచేసంతోషించిన వానరుల భయంకరమైన ధ్వని వినబడుచున్నది. ఆ వానరసేన గోమతీనదిని దాటుచున్నదని అనుకొనుచున్నాను. ఓ శత్రుసంహారకుడా ! భరద్వాజునకు దేవేంద్రుడు ఆట్టి వరమును ఇచ్చి ఉన్నాడు. అందుచేతనే నీకు నీ సైన్యమునకు పూర్వము ఆతడు సకలగుణములతో కూడిన ఆతిథ్యమును ఇచ్చినాడు. 25-27

మూ. రజోవర్షం సముద్భూతం పశ్య సాలవనం ప్రతి,
మన్యే సాలవనం రమ్యం లోపయన్తి ప్లవంగమాః. 28

ప్ర. అ. సాలవనం ప్రతి=సాలవనము వైపు, సముద్భూతమ్=పుట్టిన, రజోవర్షమ్=పరాగవర్షమును, పశ్య=చూడుము, ప్లవంగమాః=వానరులు, రమ్యమ్=సుందరమైన, సాలవనమ్=సాలవనమును, లోలయన్తి=కదుపుచున్నారు అని, మన్యే=తలచెదను.

తా. ఆ సాలవనముపైపు పరాగవర్షము బయలుదేరినది. చూడుము. వానరులు సుందరమైన ఆ సాలవనముపైపు కదల్చివేయుచున్నారని తలచెదను.

మూ. తదేతద్దృశ్యతే దూరాద్విమానం చన్ద్రసంనిభమ్, 1
విమానం పుష్పకం దివ్యం మనసా బ్రహ్మనిర్మితమ్. 29

ప్ర. అ. చన్ద్రసంనిభమ్=చంద్రునితో సమానమైన, తత్=ఆ, ఏతత్=ఈ, విమానమ్=విమానము, దూరాత్=దూరమునుండి, దృశ్యతే=చూడబడుచున్నది. దివ్యమ్=దివ్యమైన, పుష్పకం విమానమ్=ఈ పుష్పకవిమానము, బ్రహ్మణా=బ్రహ్మచేత (విశ్వకర్మచేత), మనసా=మనస్సుచేత, నిర్మితమ్=నిర్మించబడినది.

తా. అదుగో ! చంద్రునితో సమానమైన విమానము దూరమునుండి కనబడుచున్నది. దివ్యమైన ఈ పుష్పకవిమానమును విశ్వకర్మ మనస్సుచేత నిర్మించినాడు. 29

మూ. రావణం బాన్ధవైః సార్ధం హత్వా లబ్ధం మహాత్మనా,
తరుణాదిత్యసంకాశం విమానం రామవాహనమ్, 30
ధనదస్య ప్రసాదేన దివ్యమేతన్మనోజవమ్.

ప్ర. అ. రావణమ్=రావణుణ్ణి, బాన్ధవైఃసార్ధమ్=బంధువులంతో కూడ, హత్వా=చంపి, మహాత్మనా=మహాత్ముడైన రామునిచేత, లబ్ధమ్=పొందబడిన, తరుణాదిత్యసంకాశమ్=బాలసూర్యునితో సమానమైన, రామవాహనమ్=రాముని వాహనముగా ఉన్న, ఏతత్=ఈ, దివ్యమ్=దివ్యమైన, మనోజవమ్=మనోవేగము గల, విమానమ్=విమానము, ప్రసాదేన=బ్రహ్మదేవుని అనుగ్రహముచేత, ధనద్య=కుబేరునికి సంబంధించినది.

తా. మహాత్ముడైన రాముడు రావణుణ్ణి అతని బంధువులను చంపి ఈ విమానమును సంపాదించినాడు. ప్రస్తుతము రాముని వాహనముగా ఉన్న, బాలసూర్యునితో సమానమైన, మనోవేగము గల ఈ దివ్యవిమానము బ్రహ్మదేవుని అనుగ్రహముచేత కుబేరునకు లభించినది. 30

మూ. ఏతస్మిన్ భ్రాతరౌ వీరౌ వైదేహ్యా సహ రాఘవౌ, 31
సుగ్రీవశ్చ మహాతేజా రాక్షసశ్చ విభీషణః.

ప్ర. అ. వీరౌ=వీరులైన, భ్రాతరౌ=సోదరులైన, వైదేహ్యా సహ=సీతతో కూడిన, రాఘవౌ=రామలక్ష్మణులు, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సుగ్రీవశ్చ=సుగ్రీవుడు, రాక్షసః=రాక్షసుడైన, విభీషణశ్చ=విభీషణుడు, ఏతస్మిన్=ఈ విమానములో ఉన్నారు.

తా. ఈ విమానములో సోదరులైన వీరులు రామలక్ష్మణులు, సీత, గొప్ప తేజస్సు గల సుగ్రీవుడు, విభీషణుడు ఉన్నారు. 31

మూ. తతో హర్షసముద్భూతో విస్వనో దివమస్పృశత్, 32
స్త్రీబాలయువవృద్ధానాం రామోఽయమితి కీర్తితే.

ప్ర. అ. తతః=అటు పిమ్మట, అయమ్=ఇడిగో, రామః=రాముడు, ఇతి=అని, కీర్తితే=చెప్పబడగా, స్త్రీబాలయువవృద్ధానామ్=స్త్రీలయొక్క, బాలయొక్క, యువకులయొక్క, వృద్ధులయొక్క, హర్షసముద్భూతః=సంతోషమువలన కలిగిన, నిస్వనః=ధ్వని, దివమ్=ఆకాశమును, అస్పృశత్=స్పృశించెను.

తా. ఇంతలో "ఇడిగో రాముడు వచ్చినాడు"అని అనగానే స్త్రీలు, బాలలు, యువకులు, వృద్ధులు సంతోషముతో చేసిన ధ్వని మిన్ను ముట్టెను.

మూ. రథకుఞ్జరవాజిభ్యస్తే ఽవతీర్య మహీం గతాః, 33
తదృశుస్తం విమానస్థం వరాః సోమమివామ్బరే.

ప్ర. అ. రథకుఞ్జరవాజిభ్యః=రథములనుండి, ఏనుగులనుండి, గుఱ్ఱములనుండి, అవతీర్య=దిగి, మహీమ్=భూమిని, గతాః=పొందిన, తే వరాః=ఆ మునులు, తం=

విమానస్థమ్=విమానమునందున్న, తమ్=ఆ రాముణ్ణి, అమ్బరే=ఆకాశమునందున్న, సోమమివ=చంద్రుణ్ణి వలె, దదృశుః=చూచిరి.

తా. రథములనుండి, ఏనుగులనుండి, గుఱ్ఱములనుండి దిగి నేలమీద నిలచిన వాళ్ళందరూ విమానములో ఉన్న ఆ రాముణ్ణి ఆకాశములో ఉన్న చంద్రుణ్ణి చూచినట్లు చూచిరి. 33

మూ. ప్రాఞ్జలిర్భరతో భూత్వా ప్రహృష్టో రాఘవోన్ముఖః, 34
స్వాగతేన యథార్హేణ తతో రామమపూజయత్.

ప్ర. అ. ప్రాఞ్జలిః=ఎత్తబడిన దోసిలి గల, ప్రహృష్టః=సంతోషించిన, భరతః=భరతుడు, రాఘవోన్ముఖః=రామునకు అభిముఖుడుగా, భూత్వా=అయి, యథార్హేణ=తగిన, స్వాగతేన=స్వాగతముచేత, రామమ్=రాముణ్ణి, అపూజయత్=పూజించెను.

తా. భరతుడు దోసిలి కట్టి ఆనందముతో రామునకు ఎదురుగా ముఖము పైకెత్తి నిలచి తగు విధముగా స్వాగతవచనములతో రాముణ్ణి పూజించెను. 34

మూ. మనసా బ్రహ్మణా సృష్టే విమానే భరతాగ్రజః, 35
రరాజ పృథుదీర్ఘాక్షో వజ్రపాణిరివాపరః.

ప్ర. అ. మనసా=మనస్సుతో, బ్రహ్మణా=బ్రహ్మచేత, సృష్టే=సృష్టింపబడిన, విమానే=విమానమునందు, పృథుదీర్ఘాక్షః=పెద్ద, విశాలములైన నేత్రములు గల, భరతాగ్రజః=రాముడు, అపరః=మరియొక, వజ్రపాణిరివ=దేవేంద్రుడు వలె, రరాజ=ప్రకాశించెను.

తా. బ్రహ్మదేవుడు మనసా సృజించిన ఆ విమానములో ఉన్న, పెద్దవైన విశాలములైన నేత్రములు గల రాముడు రెండవ దేవేంద్రుడు వలె ప్రకాశించెను. 35

మూ. తతో విమానాగ్రగతం భరతో భ్రాతరం తదా, 36
ववన्दे प्रणतो रामं मेरुस्थमिव भास्करम्.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భరతః=భరతుడు, విమానాగ్రగతమ్=విమానాగ్రమునందున్న, మేరుస్థమ్=మేరుపర్వతము మీద నున్న, భాస్కరం యథా=సూర్యుడు వలె ఉన్న, రామమ్=రాముణ్ణి, తదా=అప్పుడు, ప్రణతః=వంగినవాడై, ववन्दे=నమస్కరించెను.

తా. పిమ్మట భరతుడు మేరుపర్వతముమీద ఉన్న సూర్యుడు వలె,

విమానాగ్రమునం దున్న రామునకు వంగి నమస్కారము చేసెను. 36

మూ. తతో రామాభ్యనుజ్ఞాతం తద్విమానమనుత్తమమ్, 37
హంసయుక్తం మహావేగం నిపపాత మహీతలే.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అనుత్తమమ్=చాల ఉత్తమము, హంసయుక్తమ్=హంసల ప్రతిమలతో కూడినది, మహావేగమ్=గొప్ప వేగము గలదీ అయిన, తత్ విమానమ్=ఆ విమానము, రామాభ్యనుజ్ఞాతమ్=రామునిచేత అనుజ్ఞ ఇవ్వబడినదై, మహీతలే=నేలమీద, నిపపాత=దిగెను.

తా. పిమ్మట చాల ఉత్తమము, హంసల ప్రతిమలు కలది, గొప్ప వేగము గలది అయిన ఆ విమానము రాముని ఆజ్ఞచేత నేలమీద దిగెను.37

మూ. ఆరోపితో విమానం తద్భరతః సత్యవిక్రమః, 38
రామమాసాద్య ముదితః పునరేవాభ్యవాదయత్.

ప్ర. అ. తత్ విమానమ్=ఆ విమానమును, ఆరోపితః=ఎక్కించబడిన, సత్యవిక్రమః=సత్యమైన పరాక్రమము గల, భరతః=భరతుడు, రామమ్=రాముణ్ణి, ఆసాద్య=సమీపించి, పునరేవ=మరల, అభ్యవాదయత్=నమస్కరించెను.

తా. రాముడు విమానమును ఎక్కించగా సత్యమైన పరాక్రమము గల భరతుడు రాముణ్ణి చేరి మరల అభివాదనము చేసెను. 38

మూ. తం సముత్థాప్య కాకుత్థ్సశ్చిరస్యాక్షిపథం గతమ్, 39
అజ్కే భరతమారోప్య ముదితః పరిషస్వజే.

ప్ర. అ. కాకుత్థ్సః=రాముడు, చిరాయ=చిరకాలమునకు, అక్షిపథమ్=నేత్ర మార్గమును, గతమ్=పొందిన, తమ్=ఆ, భరతమ్=భరతుణ్ణి, సముత్థాప్య=లేవదీసి, అజ్కమ్=తొడను, ఆరోప్య=అధిష్ఠింపజేసి, ముదితః=సంతోషించినవాడై, పరిషస్వజే=కౌగిలించుకొనెను.

తా. రాముడు చిరకాలానికి కనబడిన ఆ భరతుణ్ణి పైకి లేవదీసి తన తొడపై కూర్చుండబెట్టుకొని, ఆనందముతో కౌగలించుకొనెను. 39

మూ. తతో లక్ష్మణమాసాద్య వైదేహీం చ పరంతపః, 40
అథాభ్యవాదయత్ప్రీతో భరతో నామ చాబ్రవీత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పరంతపః=శత్రుసంహారకుడైన, భరతః=భరతుడు, ప్రీతః=సంతోషించినవాడై, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, వైదేహీం చ=సీతను, ఆసాద్య=పొంది, అథ=పిమ్మట, అభ్యవాదయత్=నమస్కరించెను, నామ=పేరును,

అబ్రవీత్ చ=చెప్పెను.

తా. పిమ్మట శత్రుసంహారకుడైన భరతుడు సంతోషముతో లక్ష్మణుని వద్దకు, సీతవద్దకు వెళ్ళి, తన పేరు చెప్పుచు నమస్కరించెను. 40

మూ. సుగ్రీవం కేకయీపుత్రో జాంబవన్తమథాఙ్గదమ్, 41
మైన్దం చ ద్వివిదం నీలమృషభం పరిషస్వజే.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, కేకయీపుత్రః=భరతుడు, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, జాంబవన్తమ్=జాంబవంతుణ్ణి, అఙ్గదమ్=అంగదుణ్ణి, మైన్దమ్=మైందుణ్ణి, ద్వివిదం చైవ=ద్వివిదుణ్ణి, నీలమ్=నీలుణ్ణి, ఋషభమ్ =ఋషభుణ్ణి, పరిషస్వజే=కౌగలించుకొనెను.

తా. పిమ్మట భరతుడు సుగ్రీవుణ్ణి, జాంబవంతుణ్ణి, అంగదుణ్ణి, మైంద-ద్వివిద-నీల-ఋషభులను కౌగలించుకొనెను. 41

మూ. సుషేణం చ నలం చైవ గవాక్షం గన్ధమాదనమ్, 42
శరభం పనసం చైవ పరితః పరిషస్వజే.

ప్ర. అ. సుషేణం చ=సుషేణుణ్ణి, నలం చైవ=నలుణ్ణి, గవాక్షమ్=గవాక్షుణ్ణి, గన్ధమాదనమ్=గంధమాదనుణ్ణి, శరభమ్=శరభుణ్ణి, పనసం చైవ=పనసుణ్ణి, పరితః=అంతటా (గాఢముగా లేదా పరితః=ఆ చుట్టుప్రక్కల ఉన్న, సుషేణాదులను), పరిషస్వజే=కౌగలించుకొనెను.

తా. అక్కడనే ఉన్న సుషేణుణ్ణి, నలుణ్ణి, గవాక్షుణ్ణి, గంధమాదనుణ్ణి, శరభుణ్ణి, పనసుణ్ణి కౌగలించుకొనెను. 42

మూ. తే కృత్వా మానుషం రూపం వానరాః కామరూపిణః, 43
కుశలం పర్యపృచ్ఛన్త ప్రహృష్టా భరతం తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, కామరూపిణః=స్వేచ్ఛారూపములు గల, తే వానరాః=ఆ వానరులు, మానుషం రూపమ్=మనుష్యరూపమును, కృత్వా=చేసి, ప్రహృష్టాః=సంతోషించినవారై, భరతమ్=భరతుణ్ణి, కుశలమ్=కుశలమును, పర్యపృచ్ఛన్=అడిగిరి.

తా. ఇచ్ఛానుసారము రూపములు ధరించగలిగిన ఆ వానరులు మనుష్యరూపములు ధరించి సంతోషించుచు భరతుణ్ణి కుశలప్రశ్న వేసిరి. 43

మూ. అథాబ్రవీద్రాజపుత్రః సుగ్రీవం వానరర్షభమ్, 44
పరిష్వజ్య మహాతేజా భరతో ధర్మిణాం వరః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాఃగొప్ప తేజస్సుగల, ధర్మిణామ్=ధర్మవంతులలో, వరఃశ్రేష్ఠుడైన, రాజపుత్రఃరాజపుత్రుడైన, భరతఃభరతుడు, వానరర్షభమ్=వానర శ్రేష్ఠుడైన, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, పరిష్వజ్య=కౌగలించుకొని, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట దశరథపుత్రుడు, మహాతేజఃశాలి, ధర్మాత్ములలో శ్రేష్ఠుడూ అయిన భరతుడు సుగ్రీవుణ్ణి కౌగలించుకొని ఇట్లు పలికెను. 44

మూ. త్వమస్మాకం చతుర్ణాం వై భ్రాతా సుగ్రీవ పఞ్చమః, 45
సౌహార్దాజ్జాయతే మిత్రమపకారో2రిలక్షణమ్.

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా ! త్వమ్=నీవు, ఆస్మాకమ్=మాకు, చతుర్ణామ్=నలుగురికీ, పఞ్చమఃఐదవ, భ్రాతా=సోదరుడవు. సౌహార్దాత్=ప్రేమవలన, మిత్రమ్=మిత్రుడు, జాయతే=ఏర్పడును. అపకారఃఅపకారము, అరిలక్షణమ్=శత్రువుయొక్క లక్షణము.

తా. సుగ్రీవా ! నీవు మా నలుగురికీ ఐదవ సోదరుడవు. స్నేహమును పట్టి మిత్రుడు ఏర్పడును. అపకారము చేయుట శత్రులక్షణము. 45

మూ. విభీషణం చ భరతఃసాన్త్వవాక్యమథాబ్రవీత్, 46
దిష్ట్యా త్వయా సహాయేన కృతం కర్మ సుదుష్కరమ్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, భరతఃభరతుడు, విభీషణం చ=విభీషణుని గూర్చి, సాన్త్వవాక్యమ్=మంచి మాటను, అబ్రవీత్=పలికెను. దిష్ట్యా=దైవవశము చేత, సహాయేన=సహాయుడవైన, త్వయా=నీచేత, సుదుష్కరమ్=చేయుటకు చాల కష్టమైన, కర్మ=పని, కృతమ్=చేయబడినది.

తా. పిమ్మట భరతుడు విభీషణునితో -- అదృష్టవశముచేత నీవు సహాయుడవుగా ఉండి చేయుటకు చాలా కష్టమైన పని చేసితివి. (లేదా నీవు సహాయుడుగా ఉండుటచేత రాముడు చేయ శక్యము కాని పని చేయగలిగినాడు).

మూ. శత్రుఘ్నశ్చ తదా రామమభివాద్య సలక్ష్మణమ్, 47
సీతాయాశ్చరణౌ వీరో వినయాదభ్యవాదయత్.

ప్ర. అ. తదా=అప్పుడు, వీరఃవీరుడైన, శత్రుఘ్నశ్చ=శత్రుఘ్నుడు, సలక్ష్మణమ్=లక్ష్మణసహితుడైన, రామమ్=రాముణ్ణి, అభివాద్య=నమస్కరించి, సీతాయాఃసీతయొక్క, చరణౌ=పాదములను, వినయాత్=వినయమువలన, అభ్యవాదయత్=నమస్కరించెను.

తా. అప్పుడు వీరుడైన శత్రుఘ్నుడు రామలక్ష్మణులకు నమస్కరించి

వినయముతో సీత పాదములకు నమస్కరించెను. 47

మూ. రామో మాతరమాసాద్య వివర్ణాం శోకకర్శితామ్, 48
జగ్రాహ ప్రణతః పాదౌ మనో మాతుః ప్రహర్షయన్.

ప్ర. అ. రామః=రాముడు, వివర్ణామ్=మారిపోయిన రంగు గల, శోకకర్శితామ్=శోకముచేత కృశింపచేయబడిన, మాతరమ్=తల్లిని, ఆసాద్య=సమీపించి, ప్రణతః=వంగినవాడై, మాతుః=తల్లియొక్క, మనః=మనస్సును, ప్రహర్షయన్=సంతోషపెట్టుచు, పాదౌ=పాదములను, జగ్రాహ=పట్టుకొనెను.

తా. రాముడు, శోకముచేత కృశించినదై శరీరచ్ఛాయ మారిపోయిన తల్లి దగ్గరకు వెళ్లి ఆమె మనస్సుకు సంతోషము కలిగించుచు వినయముతో పాదాభివందనము చేసెను. 48

మూ. అభివాద్య సుమిత్రాం చ కైకేయీం చ యశస్వినీమ్, 49
స మాతౄశ్చ తతః సర్వాః పురోహితముపాగమత్.

ప్ర. అ. సః=రాముడు, సుమిత్రాం చ=సుమిత్రను, యశస్వినీమ్=కీర్తి గల, కైకేయీం చ=కైకేయిని, అభివాద్య=నమస్కరించి, సర్వాః=సమస్తమైన, మాతౄశ్చ=తల్లులను నమస్కరించి, తతః=అటుపిమ్మట, పురోహితమ్=పురోహితుణ్ణి, ఉపాగమత్=సమీపించెను.

తా. రాముడు సుమిత్రకు, కీర్తి గల కైకేయికి, సమస్తమైన తల్లులకు నమస్కారము చేసి పిమ్మట పురోహితుడైన వసిష్ఠుని దగ్గరకు వెళ్లి నమస్కరించెను.

మూ. స్వాగతం తే మహాబాహో కౌసల్యానన్దవర్ధన, 50
ఇతి ప్రాఞ్జలయః సర్వే నాగరా రామమబ్రువన్.

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా! కౌసల్యానన్దవర్ధన=కౌసల్యయొక్క ఆనందమును వృద్ధి పొందించువాడా! తే=నీకు, స్వాగతమ్=స్వాగతము, ఇతి=అని, సర్వే=సమస్తమైన, నాగరాః=నగరజనులు, ప్రాఞ్జలయః=ఎత్తబడిన దోసిళ్లు కలవారై, రామమ్=రాముణ్ణి గూర్చి, అబ్రువన్=పలికిరి.

తా. "ఓ! మహాబాహూ! కౌసల్య ఆనందమును వృద్ధిపొందించు రామా! నీకు స్వాగతము"అని నగరజను లందరు అంజలులు ఘటించి నమస్కరించుచు రామునితో పలికిరి. 50

మూ. తాన్యఞ్జలిసహస్రాణి ప్రగృహీతాని నాగరైః, 51
వ్యాకోశానీవ పద్మాని దదర్శ భరతాగ్రజః.

ప్ర. అ. నాగరైః=నగరజనులచేత, ప్రగృహీతాని=గ్రహింపబడిన, తాని=ఆ, అఞ్జలిసహస్రాణి=వేలకొలది దోసిళ్లను, భరతాగ్రజః=రాముడు, వ్యాకోచాని=వికసించిన, పద్మానీవ=పద్మములను వలె, దదర్శ=చూచెను.

తా. ఆ నాగరకులు నమస్కరించుచు కట్టిన వేలకొలది దోసిళ్లు రామునకు వికసించిన పద్మములు వలె కనబడెను. 51

మూ. పాదుకే తే తు రామస్య గృహీత్వా భరతః స్వయమ్, 52
చరణాభ్యాం వరేన్ద్రస్య యోజయామాస ధర్మవిత్.

ప్ర. అ. ధర్మవిత్=ధర్మములను ఎరిగిన, భరతః=భరతుడు, రామస్య=రామునియొక్క, తే=ఆ, పాదుకే=పాదుకలను, గృహీత్వా=గ్రహించి, స్వయమ్=స్వయముగా, వరేన్ద్రస్య=ప్రభువైన రామునియొక్క, చరణాభ్యామ్=పాదములతో, యోజయామాస=కూర్చెను.

తా. ధర్మములను ఎరిగిన భరతుడు ఆ రాముని పాదుకలు తీసికొని స్వయముగా ఆతని పాదాలకు తొడిగెను. 52

మూ. అబ్రవీచ్చ తదా రామం భరతః స కృతాఞ్జలిః, 53
ఏతత్తే సకలం రాజ్యం న్యాసం నిర్యాతితం మయా.

ప్ర. అ. సః భరతః=ఆ భరతుడు, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలి లవాడై, తదా=అప్పుడు, రామమ్ =రాముణ్ణిగూర్చి, అబ్రవీచ్చ=పలికెను కూడ. న్యాసమ్=న్యాసముగా ఉన్న, (కొంతకాలము దాచ మని చెప్పి ఒకరిదగ్గరి ఉంచిన వస్తువు న్యాసము), తే=నీయొక్క, సకలమ్=సమస్తమైన, ఏతత్=ఈ, రాజ్యమ్=రాజ్యము, మయా=నాచేత, నిర్యాతితమ్=తిరిగి ఇచ్చివేయబడినది.

తా. అప్పుడు భరతుడు అంజలి ఘటించి రామునితో ఇట్లు పలికెను. ---"నీవు నావద్ద న్యాసముగా ఉంచిన ఈ రాజ్యమును అంతనూ నేను తిరిగి అప్పగించుచున్నాను." 53

మూ. అద్య జన్మ కృతార్థం మే సంవృత్తశ్చ మనోరథః, 54
యత్త్వాం పశ్యామి రాజానమయోధ్యాం పునరాగతమ్.

ప్ర. అ. అద్య=నేడు, మే=నాయొక్క, జన్మ=జన్మ, కృతార్థమ్=చరితార్థమైనది. మనోరథః చ=మనోరథము కూడ, సంవృత్తః=సిద్ధించినది. యత్=ఎందువలన, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, పునః=మరల, ఆగతమ్=వచ్చిన, త్వామ్=నిన్ను, రాజానమ్=రాజునుగా, పశ్యామి=చూచుచున్నానో.

తా. నీవు అయోధ్యకు తిరిగి వచ్చి రాజు కాబోవుట చూచుచున్నాను,

అందుచేత నేడు నా జన్మ చరితార్థ మైనది. కోరిక తీరినది. 54

మూ. అవేక్షతాం భవాన్ కోశం కోష్ఠాగారం గృహం బలమ్, 55
భవతస్తేజసా సర్వం కృతం దశగుణం మయా.

ప్ర. అ. భవాన్=నీవు, కోశమ్=ధనాగారమును, కోష్ఠాగారమ్=ధాన్యాదులు నిలువ ఉంచు స్థానమును, గృహమ్=గృహమును, బలమ్=సైన్యమును, అవేక్షతామ్=చూచెదవు గాక. భవతః=నీయొక్క, తేజసా=తేజస్సుచేత, మయా=నాచేత, సర్వమ్=అంతా, దశగుణమ్=పదిరెట్లు, కృతమ్=చేయబడినది.

తా. నీవు కోశమును, కోష్ఠాగారములను, గృహములను, సైన్యమును చూడుము. నీ తేజస్సుచేత నేను అన్నింటినీ పది రెట్లు చేసినాను. 55

మూ. తథా బ్రువాణం భరతం దృష్ట్వా తం భ్రాతృవత్సలమ్, 56
ముముచుర్వానరా బాష్పం రాక్షసశ్చ విభీషణః.

ప్ర. అ. తథా=అట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, భ్రాతృవత్సలమ్=సోదరునియందు ప్రేమ గల, తం భరతమ్= ఆ భరతుణ్ణి, దృష్ట్వా=చూచి, వానరాః=వానరులు, బాష్పమ్=కన్నీటిని, ముముచుః=విడచిరి. రాక్షసః=రాక్షసుడైన, విభీషణః చ=విభీషణుడు కూడ (విడచెను).

తా. సోదరునియందు ప్రేమ గల భరతుడు అట్లు పలుకుచుండగా విని వానరులు, విభీషణుడు కన్నీళ్లు రాల్చిరి. 56

మూ. తతః ప్రహర్షాద్భరతమజ్కమారోప్య రాఘవః, 57
యయౌ తేన విమానేన ససైన్యో భరతాశ్రమమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాఘవః=రాముడు, ప్రహర్షాత్=సంతోషమువలన, భరతమ్=భరతుణ్ణి, అజ్కమ్=తొడను, ఆరోప్య=అధిష్ఠింపచేసి, ససైన్యః=సైన్యముతో కూడినవాడై, భరతాశ్రమమ్=భరతుని ఆశ్రమమును గూర్చి, యయౌ=వెళ్లెను.

తా. పిమ్మట రాముడు సంతోషముతో భరతుణ్ణి తొడపై కూర్చుండబెట్టుకొని, ఆ విమానముమీదనే సైన్యసహితుడై భరతుని ఆశ్రమమునకు వెళ్ళెను. 57

మూ. భరతాశ్రమమాసాద్య ససైన్యో రాఘవస్తదా, 58
అవతీర్య విమానాగ్రాదవతస్థే మహీతలే.

ప్ర. అ. తదా=అప్పుడు, రాఘవః=రాముడు, భరతాశ్రమమ్=భరతుని ఆశ్రమమును, ఆసాద్య=పొంది, ససైన్యః=సైన్యముతో కూడినవాడై, విమా

నాగ్రాత్=విమానాగ్రమునుండి, అవతీర్య=దిగి, మహీతలే=నేలమీద, అవతస్థే=నిలచెను.

తా. అప్పుడు రాముడు భరతుని ఆశ్రమము చేరి, సైన్యముతో ఆ విమానమునుండి దిగి నేలమీద నిలచెను. 58

మూ. అబ్రవీత్తు తదా రామస్తద్విమానమనుత్తమమ్, 59
వహ వైశ్రవణం దేవమనుజానామి గమ్యతామ్.

బి ప్ర. అ. తదా=అప్పుడు, రామః=రాముడు, అనుత్తమమ్=చాల శ్రేష్ఠమైన, తత్=ఆ, విమానమ్= విమానమును గూర్చి, అబ్రవీత్=పలికెను. దేవమ్=ప్రభువైన, వైశ్రవణమ్=కుబేరుణ్ణి, వహ=మోయుము. అనుజానామి=అనుజ్ఞ ఇచ్చుచున్నాను. గమ్యతామ్=వెళ్లెదవు గాక.

తా. అప్పుడు రాముడు అత్యుత్తమమైన ఆ విమానముతో --- "ఇటుపై ప్రభువైన కుబేరుని వాహనముగా ఉండుము. అనుజ్ఞ ఇచ్చుచున్నాను, వెళ్ళుము" అని పలికెను. 59

మూ. తతో రామాభ్యనుజ్ఞాతం తద్విమానమనుత్తమమ్, 60
ఉత్తరాం దిశముద్దిశ్య జగామ ధనదాలయమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామాభ్యనుజ్ఞాతమ్=రామునిచేత అనుజ్ఞ ఇవ్వబడిన, అనుత్తమమ్=చాల శ్రేష్ఠమైన, తత్ విమానమ్=ఆ విమానము, ధనదాలయమ్ ఉద్దిశ్య=కుబేరుని గృహమును ఉద్దేశించి, ఉత్తరాం దిశమ్=ఉత్తరదిక్కును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. పిమ్మట ఆ అత్యుత్తమమైన విమానము రామునిచేత ఆజ్ఞాపింపబడినదై కుబేరుని స్థానము చేరుటకై ఉత్తరము వైపు వెళ్ళిపోయెను.

మూ. విమానం పుష్పకం దివ్యం సంగృహీతం తు రక్షసా, 61
అగమద్ధనదం వేగాద్రామవాక్యప్రచోదితమ్.

ప్ర. అ. రక్షసా=రావణునిచేత, సంగృహీతమ్=గ్రహింపబడిన, దివ్యమ్=దివ్యమైన, పుష్పకం విమానమ్=పుష్పకవిమానము, రామవాక్యప్రచోదితమ్=రాముని వాక్యముచేత, ప్రేరేపింపబడి, వేగాత్=వేగమువలన, ధనదమ్=కుబేరుని గూర్చి, అగమత్=వెళ్ళెను.

తా. రావణుడు అపహరించిన ఆ పుష్పకవిమానము రాముని ఆజ్ఞ ప్రకారము వేగముగా కుబేరుని దగ్గరకు వెళ్ళెను. 61

మూ. పురోహితస్యాత్మసమస్య రాఘవో
బృహస్పతేః శక్ర ఇవామరాధిపః,
నిపీడ్య పాదౌ పృథగాసనే శుభే
సహైవ తేనోపవివేశ వీర్యవాన్. 62

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే షష్టవింశత్యధికశతతమః సర్గః.

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రాఘవః=రాముడు, ఆత్మసమస్య=తనకు తగిన, పురోహితస్య=పురోహితునియొక్క, పాదౌ=పాదములను, అమరాధిపః=దేవతల ప్రభువైన, శక్రః=ఇంద్రుడు, బృహస్పతేః ఇవ=బృహస్పతియొక్క పాదములను వలె, నిపీడ్య=స్పృశించి, తేన సహైవ=ఆతనితో కూడ, శుభే=శుభమైన, పృథగాసనే=వేరు ఆసనమునందు, ఉపవివేశ=కూర్చుండెను.

తా. పరాక్రమవంతుడైన రాముడు తనకు తగిన పురోహితుడైన వసిష్ఠుని పాదములకు, దేవతాప్రభువైన ఇంద్రుడు బృహస్పతి పాదములకు నమస్కరించినట్లు నమస్కరించి ఆతనితో పాటు వేరు ఆసనముమీద కూర్చుండెను. 62

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నూటఇరువదిఏడవ సర్గ సమాప్తము.

# అథ అష్టావింశత్యధికశతతమః సర్గః

[భరతుడు రామునకు రాజ్యమును తిరిగి అప్పగించుట. రాముడు అయోధ్యలో ప్రవేశించుట. రాముడు రాజ్యాభిషిక్తు డగుట. వానరులను వెనుకకు పంపుట. శ్రీమద్రామాయణగ్రంథమాహాత్మ్యము.]

మూ. శిరస్యఞ్జలిమాధాయ కైకేయ్యానన్దవర్ధనః,
బభాషే భరతో జ్యేష్ఠం రామం సత్యపరాక్రమమ్. 1

ప్ర. అ. కైకేయ్యానన్దవర్ధనః=కైకేయియొక్క ఆనందమును వృద్ధి పొందించు, భరతః=భరతుడు, శిరసి=శిరస్సునందు, అఞ్జలిమ్=దోసిలిని, ఆధాయ=ఉంచి, సత్య పరాక్రమమ్=సత్యమైన పరాక్రమము గల, జ్యేష్ఠమ్=పెద్దవాడైన, రామమ్=రాముణ్ణి గూర్చి, బభాషే=పలికెను.

తా. కైకేయికి ఆనందమును వృద్ధిపొందించు భరతుడు శిరస్సుపై అంజలి ఘటించి సత్యమైన పరాక్రమము గల జ్యేష్ఠసోదరుడైన రామునితో ఇట్లు పలికెను. 1

మూ. పూజితా మామికా మాతా దత్తం రాజ్యమిదం మమ,
తద్దదామి పునస్తుభ్యం యథా త్వమదదా మమ. 2

ప్ర. అ. మామికా=నా సంబంధమైన, మాతా=తల్లి, పూజితా=పూజింప బడినది. ఇదం రాజ్యమ్=ఈ రాజ్యము, మమ= నాకు, దత్తమ్=ఇవ్వబడినది. తత్=దానిని, త్వమ్=నీవు, మమ=నాకు, యథా=ఎట్లు, అదదాః=ఇచ్చితివో, అట్లే, పునః=తిరిగి, తుభ్యమ్=నీకొరకు, దదామి=ఇచ్చుచున్నాను.

తా. నీవు మా తల్లి మాట మన్నించి నాకు రాజ్యము ఇచ్చినావు. నీవు నాకు ఇచ్చినట్లే నేను తిరిగి ఆ రాజ్యమును నీకు ఇచ్చుచున్నాను. 2

మూ. ధురమేకాకినా న్యస్తాం వృషభేణ బలీయసా,
కిశోరవద్గురుం భారం న వోఢుమహముత్సహే. 3

ప్ర. అ. బలీయసా=మంచి బలము గల, ఏకాకినా=ఒంటరిదైన, వృషభేణ=వృషభముచేత, న్యస్తామ్=అనాయాసముగా లాగబడిన, ధురమ్=కాడిని (భారమును), కిశోరవత్=లేగదూడవలె, గురుమ్=పెద్దదైన, భారమ్=ఈ భారమును, అహమ్=నేను, వోఢుమ్=మోయుటకు, న ఉత్సహే=సమర్థుడనుకాను.

తా. మంచి బలము గల ఎద్దు ఒంటరిగా అనాయాసముగా లాగగలిగిన భారమును లేగదూడ ఎట్లు లాగజాలదో అట్లే నేను ఈ పెద్ద బరువును మోయజాలను. 3

మూ. వారివేగేన మహతా భిన్నః సేతురివ క్షరన్,
దుర్బన్ధనమిదం మన్యే రాజ్యచ్ఛిద్రమసంవృతమ్. 4

ప్ర. అ. మహతా=గొప్పదైన, వారివేగేన=జలవేగముచేత, భిన్నః=బ్రద్దలుకొట్టబడిన, క్షరన్=స్రవించుచున్న, సేతురివ=సేతువు వలె, ఇదమ్=ఈ, రాజ్యచ్ఛిద్రమ్=రాజ్యమునకు సంబంధించిన ఛిద్రము, అసంవృతమ్=సరిగా ఆచ్ఛాదించబడనిదై, దుర్బన్ధమ్=బంధింప శక్యముకానిది అని, మన్యే=తలచెదను.

తా. గొప్ప జలవేగముచేత బీటలు తీసిన, జలమును స్రవించుచున్న సేతువు వలె ఈ రాజ్యచ్ఛిద్రము, అనగా అనేక ఛిద్రములు గల రాజ్యము, సరిగా కప్పబడనిచో బంధింప శక్యము కాదు అని తలచెదను. 4

మూ. గతిం ఖర ఇవాశ్వస్య హంసస్యేవ చ వాయసః,
నాన్వేతుముత్సహే వీర తవ మార్గమరిందమ. 5

ప్ర. అ. అరిందమ=శత్రుసంహారకుడా ! వీర=వీరుడా ! ఖరః=గాడిద, అశ్వస్య=గుఱ్ఱమయొక్క, గతిమ్ ఇవ=గమనమును వలె, వాయసః=కాకి, హంసస్యేవ=హంసయొక్క గమనమును వలె, తవ=నీయొక్క, మార్గమ్=మార్గమును, అన్వేతుమ్=అనుసరించుటకు, న ఉత్సహే=సమర్థుడను కాను.

తా. శత్రుసంహారకుడవైన ఓ ! వీరుడా ! గాడిద గుఱ్ఱమయొక్క నడకను వలె, కాకి హంసయొక్క నడకను వలె నీ గమనమును నేను అనుసరించజాలను. 5

మూ. యథా చారోపితో వృక్షో జాతశ్చాన్తర్నివేశనే,
మహానపి దురారోహో మహాస్కన్ధః ప్రశాఖవాన్, 6
శీర్యేత పుష్పితో భూత్వా న ఫలాని ప్రదర్శయన్,
తస్య నానుభవేదర్థం యస్య హేతోః స రోపితః, 7
ఏషోపమా మహాబాహో త్వమర్థం వేత్తుమర్హసి,
యద్యస్మాన్మనుజేన్ద్రో త్వాం భర్తా భృత్యాన్న శాధి హి. 8

ప్ర. అ. అన్తర్నివేశనే=ఇంటి వెనుక, ఆరోపితః=నాటబడిన, వృక్షః=వృక్షము, మహాన్=గొప్పదిగాను, దురారోహః=ఎక్కుటకు శక్యము కానిది గాను, మహాస్కన్ధః=పెద్ద మాను కలదిగాను, ప్రశాఖవాన్=విస్తృతములైన శాఖలు కలదిగాను,

జాతః అపి=అయినను, పుష్పితః భూత్వా=పుష్పించినదై, ఫలాని=ఫలములను, న ప్రదర్శయన్=చూపక, యథా=ఎట్లు, శీర్యేత=వ్యర్థ మగునో, సః=అది, యస్య హేతోః=ఏ ఫలము నిమిత్తమై, రోపితః=నాటబడినదో, తస్య=దానియొక్క, అర్థమ్=ప్రయోజనమును (ఫలమును), నానుభవేత్=అనుభవించడో, ఏషా=ఇది, ఉపమా=ఉపమ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా ! మనుజేన్ద్ర=మనుజుల ప్రభువా ! త్వమ్=నీవు, భర్తా=పోషకుడవుగా ఉండి, భృత్యాన్=పోషింపదగిన, నః=మమ్ములను, న శాధి యది హి=పరిపాలింపకపోయినచో, త్వమ్=నీవు, అర్థమ్=అర్థమును, వేత్తుమ్=తెలిసికొనుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. గొప్ప బాహువులు గల మహారాజా ! ఒకడు ఇంటి పెరటిలో ఒక మొక్క నాటినాడు. అది పెద్ద ప్రమానుతో, విశాలములైన కొమ్మలతో, ఎక్కుటకు శక్యము కానంత పెద్దదిగా పెరిగినది. పుష్పించినది. కాని ఫలములను ఇవ్వకుండా వ్యర్థమై పోయినది. పాతినవాడు ఏ ఫలముకొరకై పాతినాడో అది అనుభవించలేకపోయినాడు. నీవు ప్రభువుగా ఉండి భృత్యులమైన మమ్ములను పోషించకపోయినచో ఈ చెట్టు విషయమే ఉపమానము. దీని అర్థము నీవే గ్రహించుము. మన తండ్రిగారైన దశరథుడు ప్రజాపాలకుడైన పుత్రుడు కావలె నని కోరి పుత్రేష్ట్యాదులు చేసి నిన్ను కనినాడు. నీవు ఇంత గొప్ప వాడవైన పిమ్మట ఆయన ఉద్దేశించిన అసలు కార్యము చేయకున్నచో ఆయన ఆశ వ్యర్థమైపోవును అని భావము. 6 - 8

మూ. జగదద్యాభిషిక్తం త్వామనుపశ్యతు రాఘవ,
ప్రతపన్తమివాదిత్యం మధ్యాహ్నే దీప్తతేజసమ్. 9

ప్ర. అ. రాఘవ=రామా ! జగత్=జగత్తు, అద్య=ఇప్పుడు, అభిషిక్తమ్=రాజ్యాభిషిక్తుడవైన, త్వామ్= నిన్ను, మధ్యాహ్నే=మధ్యాహ్న కాలము నందు, ప్రతపన్తమ్=తపించుచున్న, దీప్తతేజసమ్=ప్రజ్వలించుచున్న తేజస్సు గల, ఆదిత్యమివ=సూర్యుణ్ణి వలె, అనుపశ్యతు=చూచుగాక.

తా. రామా ! మధ్యాహ్నమునందు తపించుచున్న, ప్రకాశించుచున్న తేజస్సు గల సూర్యుణ్ణివలె, పట్టాభిషిక్తుడవైన నిన్ను జగత్తు ఇప్పుడు చూచుగాక.9

మూ. తూర్యసంఘాతనిర్ఘోషైః కాఞ్చీనూపురనిఃస్వనైః,
మధురైర్గీతశబ్దైశ్చ ప్రతిబుధ్యస్వ శేష్వ చ. 10

ప్ర. అ. తూర్యసంఘాతనిర్ఘోషైః=తూర్యసముదాయముల ధ్వనులచేత, కాఞ్చీనూపుర నిఃస్వనైః= వడ్డాణములయొక్క నూపురములయొక్క ధ్వనులచేత, మధురైః=మధురములైన, గీతశబ్దైశ్చ=సంగీతధ్వనులచేత, ప్రతిబుధ్యస్వ=మేల్కొనుము, శేష్వ చ=శయనించుము.

తా. మంగళవాద్యములు మ్రోగుచుండగా, వడ్డాణములు, నూపురములు గల గల లాడుచుండగా, మధురములైన సంగీతధ్వనులు వివవచ్చుచుండగా మేల్కొనుము. నిద్ర పొమ్ము. 10

మూ. యావదావర్తతే చక్రం యావతీ చ వసుంధరా,
తావత్త్వమిహ లోకస్య స్వామిత్వమనువర్తయ. 11

ప్ర. అ. చక్రమ్=జ్యోతిశ్చక్రము, యావత్=ఎంతవరకు, ఆవర్తతే=తిరుగునో, వసుంధరా=భూమి, యావత్= ఎంత దూరముండునో, తావత్=అంతవరకు, ఇహ=ఇక్కడ, లోకస్య=లోకమునకు, స్వామిత్వమ్=ప్రభుత్వమును, అనువర్తయ=నడిపింపుము.

తా. జ్యోతిశ్చక్రము ఆకాశమునందు ఎంత కాలము తిరుగునో అంతకాలము, భూమి ఎంతవరకు విస్తరించి యున్నదో అంతవరకు నీవు ఈ లోకమునకు ప్రభుత్వము వహింపుము. 11

వి. 'చక్రమ్ ఆవర్తతే' అనగా జోతిశ్చక్రము అనగా నక్షత్రమండలము తిరుగు నంత కాలము అని వ్యాఖ్యాతలు అర్థం చెప్పినారు. కాని అది అత్యతిశయోక్తి అగునేమో అని సందేహము. అందుచేత రథచక్రము ఎంతవరకు తిరుగునో అంతవరకు అనగా యావద్భూమిపై అని అర్థము చెప్పిన బాగుండునేమో. దాని స్పష్టీకరణమే. "యావతీ చ వసుంధరా"అనునది. అట్టి సమ్రాట్టుకే చక్రవర్తి అని పేరు కదా. హిమవత్సముద్రాలమధ్య ఉన్న క్షేత్రానికి చక్రవర్తిక్షేత్రం అని పేరు అని అర్థశాస్త్రంలో చెప్పబడింది. "దేశః పృథివీ; తస్యాం హిమవత్సముద్రాన్తరముదీచీనం యోజనసహస్రపరిమాణం తిర్యక్ చక్రవర్తిక్షేత్రమ్" (కౌటిల్యుని అర్థశాస్త్రం 9 - 1.) రథచక్రం నడచేవరకూ ఉన్న భూమిని పాలించేవాడు చక్రవర్తి అనే విషయాన్ని అభిజ్ఞానశాకుంతలం సప్తమాంకం చివర కాళిదాసు సూచించి ఉన్నాడు.

మూ. భరతస్య వచః శ్రుత్వా రామః పరపురంజయః,
తథేతి ప్రతిజగ్రాహ నిషసాదాసనే శుభే. 12

ప్ర. అ. పరపురంజయః=శత్రుపురాలను జయించిన, రామః=రాముడు, భరతస్య=భరతునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, తథేతి=అట్లే అని, ప్రతిజగ్రాహ=స్వీకరించెను. శుభే=శుభమైన, ఆసనే= ఆసనమునందు, నిషసాద=కూర్చుండెను.

తా. శత్రుపురసంహారకుడైన రాముడు భరతుని మాటలు విని అట్లే అని అంగీకరించెను. రాముడు అంగీకరించిన పిదప భరతుడు మంగళకరమైన

ఆసనముమీద కూర్చుండెను. 12

మూ. తతః శత్రుఘ్నవచనాన్నిపుణాః శ్మశ్రువర్ధనాః,
సుఖహస్తాః సుశీఘ్రాశ్చ రాఘవం పర్యవారయన్. 13

ప్ర. అ. తతః=అటు పిమ్మట, శత్రుఘ్నవచనాత్=శత్రుఘ్నుని ఆజ్ఞవలన, నిపుణాః=నేర్పు గల, సుఖహస్తాః=సుఖకరమైన హస్తములు గల, సుశీఘ్రాశ్చ=చాల శీఘ్రముగా చేయు, శ్మశ్రువర్ధనాః=మంగళ్లు, రాఘవమ్=రాముణ్ణి, పర్యవారయన్=చుట్టిరి.

తా. పిమ్మట శత్రుఘ్నుడు ఆజ్ఞాపించగా సుఖమైన హస్తములు గల, చాల శీఘ్రముగా పని చేయు, నేర్పు గల మంగళ్లు రాముని వద్దకు వచ్చిరి.13

మూ. పూర్వం తు భరతే స్నాతే లక్ష్మణే చ మహాబలే,
సుగ్రీవే వానరేన్ద్రే చ రాక్షసేన్ద్రే విభీషణే, 14
విశోధితజటః స్నాతశ్చిత్రమాల్యానులేపనః,
మహార్హవసనోపేతస్తస్థౌ తత్ర శ్రియా జ్వలన్. 15

ప్ర. అ. పూర్వమ్=ముందుగా, భరతే=భరతుడు, స్నాతే=స్నానముచేసి నవాడగుచుండగా, మహాబలే=గొప్ప బలము గల, లక్ష్మణే చ=లక్ష్మణుడు, వానరేన్ద్రే=వానరప్రభువైన, సుగ్రీవే=సుగ్రీవుడు, రాక్షసేన్ద్రే=రాక్షసరాజైన, విభీషణే=విభీషణుడు, స్నానముచేసినవారగుచుండగా, విశోధితజటః=విడదీయబడిన జటలు కలవాడై, స్నాతః= స్నానముచేసివాడై, చిత్రమాల్యానులేపనః=చిత్రములైన మాలికలు మైపూతలు గలవాడై, మహార్హవసనోపేతః=చాల వెల గల వస్త్రములతో కూడినవాడై, తత్ర=అక్కడ, శ్రియా=శోభతో, జ్వలన్=ప్రకాశించుచు, తస్థౌ=ఉండెను.

తా. ముందుగా భరతుడు స్నానముచేసిన పిమ్మట గొప్ప బలము గల లక్ష్మణుడు, వానరరాజైన సుగ్రీవుడు, రాక్షసరాజైన విభీషణుడు స్నానము చేసిరి. పిదప రాముడు జటలు విప్పించుకొని, స్నానము చేసి, చిత్రములైన పుష్పమాలలు, ధరించి, చందనాదులు పూసుకొని, శ్రేష్ఠములైన వస్త్రములు ధరించి అక్కడ శోభతో ప్రకాశించుచు ఉండెను. 14, 15,

మూ. ప్రతికర్మ చ రామస్య కారయామాస వీర్యవాన్,
లక్ష్మణస్య చ లక్ష్మీవానిక్ష్వాకుకులవర్ధనః. 16

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడు, లక్ష్మీవాన్=శోభాసంపన్నుడు, ఇక్ష్వాకుకులవర్ధనః= ఇక్ష్వాకువంశమును వృద్ధిపొందించు, శత్రుఘ్నుడు, రామస్య=రామునకు, లక్ష్మణస్య చ=లక్ష్మణునకు, ప్రతికర్మ= అలంకరణమును, కారయామాస=చేయించెను.

తా. పరాక్రమవంతుడు, శోభాసంపన్నుడు అయిన శత్రుఘ్నుడు రామునకు, లక్ష్మణునకు అలంకరణము చేయించెను. 16

మూ. ప్రతికర్మ చ సీతాయాః సర్వా దశరథస్త్రియః,
ఆత్మనైవ తదా చక్రుర్మనస్విన్యో మనోహరమ్. 17

ప్ర. అ. తదా=అప్పుడు, సర్వాః=సమస్తమైన, మనస్విన్యః=ఉత్తమమైన మనస్సులు గల, దశరథస్త్రియః= దశరథుని భార్యలు, సీతాయాః=సీతయొక్క, మనోహరమ్=మనోహరమైన, ప్రతికర్మ=అలంకరణమును, ఆత్మనైవ= స్వయముగానే, చక్రుః=చేసిరి.

తా. అప్పుడు ఉత్తమమైన మనస్సులు గల దశరథభార్య లందరు సీతకు మనోహరముగా అలంకరణమును స్వయముగా చేసిరి. 17

మూ. తతో వానరపత్నీనాం సర్వాసామేవ శోభనమ్,
చకార యత్నాత్ కౌసల్యా ప్రహృష్టా పుత్రవత్సలా. 18

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ప్రహృష్టా=సంతోషించిన, పుత్రవత్సలా= పుత్రునియందు ప్రేమ గల, కౌసల్యా=కౌసల్య, సర్వాసామ్=సమస్తమైన, వాన రపత్నీనామ్=వానరభార్యలకు, యత్నాత్=ప్రయత్నమువలన, శోభనమ్=అందమైన అలంకరణమును, చకార=చేసెను.

తా. పిమ్మట పుత్రవాత్సల్యవంతురాలైన కౌసల్య వానరభార్య లందరికీ, సంతోషముతో, ప్రయత్నపూర్వకముగా అలంకరణమును చేసెను. 18

మూ. తతః శత్రుఘ్నవచనాత్సుమన్త్రో నామ సారథిః,
యోజయిత్వాభిచక్రామ రథం సర్వాఙ్గశోభనమ్. 19

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుమన్త్రో నామ=సుమంత్రుడను పేరు గల, సారథిః=సారథి, శత్రుఘ్నవచనాత్=శత్రుఘ్నుని వచనమువలన, సర్వా ఙ్గశోభనమ్=అన్ని అవయవములయందు ప్రకాశించుచున్న, రథమ్=రథమును, యోజయిత్వా=కూర్చి, అభిచక్రామ=బయలుదేరెను.

తా. పిమ్మట శత్రుఘ్నుని ఆజ్ఞచేత, సుమంత్రు డను సారథి అన్ని అవయవములయందూ అందముగా ఉన్న రథమును గుఱ్ఱములు కట్టి తోలుకొని వచ్చెను. 19

మూ. అర్కమణ్డలసంకాశం దివ్యం దృష్ట్వా రథం స్థితమ్,
ఆరురోహ మహాబాహూ రామః పరపురంజయః. 20

ప్ర. అ. అర్కమణ్డలసంకాశమ్=సూర్యమండలముతో సమానమైన, స్థితమ్=నిలచిఉన్న, దివ్యమ్=దివ్యమైన, రథమ్=రథమును, దృష్ట్వా=చూచి, మహా బాహుః=గొప్ప బాహువులు గల, పరపురంజయః=శత్రుపురములను జయించు, రామః=రాముడు, ఆరురోహ=ఎక్కెను.

తా. గొప్ప బాహువులు గల, శత్రుపురజేతయైన రాముడు సూర్యమండలముతో సమానమైన నిలచి ఉన్న దివ్యమైన రథమును చూచి, దానిని ఎక్కెను. 20

మూ. సుగ్రీవో హనుమాంశ్చైవ మహేన్ద్రసదృశద్యుతీ,
స్నాతౌ దివ్యనిభైర్వస్త్రైర్జగ్మతుః శుభకుణ్డలౌ. 21

ప్ర. అ. మహేన్ద్రసదృశద్యుతీ=మహేంద్రునితో సమానమైన కాంతి గల, సుగ్రీవః=సుగ్రీవుడూ, హనుమాంశ్చైవ=హనుమంతుడు, స్నాతౌ=స్నానము చేసినవారై, శుభకుణ్డలౌ=సుందరములైనకుండలములు కలవారై, దివ్యనిభైః=దివ్యములైన, వస్త్రైః=వస్త్రములతో, జగ్మతుః=వెళ్ళిరి.

తా. మహేంద్రునితో సమానమైన కాంతి గల సుగ్రీవహనుమంతులు స్నానము చేసి దివ్యములైన వస్త్రములు ధరించి, సుందరములైన కుండలములు అలంకరించుకొని వెళ్లిరి. 21

మూ. సర్వాభరణజుష్టాశ్చ యయుస్తాః శుభకుణ్డలాః,
సుగ్రీవపత్న్యః సీతా చ ద్రష్టుం నగరముత్సుకాః. 22

ప్ర. అ. తాః=ఆ, సుగ్రీవపత్న్యః=సుగ్రీవుని భార్యలు, సీతా చ=సీతయు, సర్వాభరణజుష్టాః=సమస్తములైన ఆభరణములతో కూడినవారై, శుభకుణ్డలాః=సుందరములైన కుండలములు కలవారై, నగరమ్=నగరమును, ద్రష్టుమ్=చూచుటకు, ఉత్సుకాః=వేడుకకలవారై, యయుః=వెళ్ళిరి.

తా. ఆ సుగ్రీవభార్యలు, సీతా కూడ సమస్తాభరణములు, కుండలములు అలంకరించుకొని, నగరమును చూడవలె ననుఔత్సుక్యముతో వెళ్ళిరి. 22

మూ. అయోధ్యాయాం తు సచివా రాజ్ఞో దశరథస్య చ,
పురోహితం పురస్కృత్య మన్త్రియామాసురర్థవత్. 23

ప్ర. అ. అయోధ్యాయాం తు=అయోధ్యలో, రాజ్ఞః=రాజైన, దశరథస్య=దశరథునియొక్క, సచివాః=మంత్రులు, పురోహితమ్=పురోహితుణ్ణి, పురస్కృత్య=ముందు ఉంచుకొని, అర్థవత్=అర్థయుక్తముగా, మన్త్రియామాసుః=ఆలోచించిరి.

తా. అయోధ్యలో దశరథుని మంత్రులు పురోహితుడైన వసిష్ఠుణ్ణి

ముందు ఉంచుకొని అభిషేకమును గూర్చి, ప్రయోజనకరములైన ఆలోచనలు చేసిరి. 23

మూ. అశోకో విజయశ్చైవ సిద్ధార్థశ్చ సమాహితాః,
మన్త్రియన్ రామవృద్ధ్యర్థం బుద్ధ్యర్థం నగరస్య చ. 24

ప్ర. అ. అశోకః=అశోకుడు, విజయశ్చైవ=విజయుడు, సిద్ధార్థశ్చ=సిద్ధార్థుడు, సమాహితాః=సావధానచిత్తులై, రామవృద్ధ్యర్థమ్=రాముని అభివృద్ధికొరకు, నగరస్య=నగరముయొక్క, బుద్ధ్యర్థమ్=సమృద్ధికొరకు, మన్త్రియన్=ఆలోచించిరి.

తా. అశోకుడు, విజయుడు, సిద్ధార్థుడు సావధానచిత్తులై రాముని అభివృద్ధికొరకు, నగరసమృద్ధికొరకు ఆలోచనలు సలిపిరి. 24

మూ. సర్వమేవాభిషేకార్థం జయార్హస్య మహాత్మనః,
కర్తుమర్హథ రామస్య యద్యన్మఙ్గలపూర్వకమ్. 25

ప్ర. అ. జయార్హస్య=జయమునకు తగిన, మహాత్మనః=మహాత్ముడైన, రామస్య=రామునియొక్క, అభిషేకార్థమ్=అభిషేకముకొరకు, యద్యత్=ఏదేది చేయవలెనో, సర్వమ్=దాని నంతనూ, మఙ్గలపూర్వకమ్= మంగళపూర్వకముగా, కర్తుమ్=చేయుటకు, అర్హథ=తగియున్నారు.

తా. "విజయమునకు తగిన మహాత్ముడైన రాముని అభిషేకము నిమిత్తము ఏదేది చేయవలెనో దానిని అంతా మంగళపూర్వకముగా చేయుడు."

మూ. ఇతి తే మన్త్రిణః సర్వే సందిశ్య చ పురోహితమ్,
నగరాన్నిర్యయుస్తూర్ణం రామదర్శనబుద్ధయః. 26

ప్ర. అ. తే=ఆ, సర్వే=సమస్తమైన, మన్త్రిణః=మంత్రులు, పురోహితమ్=పురోహితుణ్ణి, ఇతి=ఇట్లు, సందిశ్య=నిర్దేశించి, రామదర్శనబుద్ధయః=రాముని దర్శనమునందు బుద్ధి గలవారై, తూర్ణమ్=శీఘ్రముగా, నగరాత్=నగరమునుండి, నిర్యయుః=బయలుదేరిరి.

తా. ఈ విధముగ మంత్రు లందరూ పురోహితునకు చెప్పి రాముణ్ణి చూడవలె ననుు అభిలాషతో శీఘ్రముగా నగరమునుండి బయలుదేరిరి. 26

మూ. హరియుక్తం సహస్రాక్షో రథమిన్ద్రో ఇవానఘుః,
ప్రయయౌ రథమాస్థాయ రామో నగరముత్తమమ్. 27

ప్ర. అ. సహస్రాక్షః=వేయి నేత్రములు గల, ఇన్ద్రోః=ఇంద్రుడు, హరియుక్తమ్=ఆకుపచ్చని రంగు గల గుఱ్ఱములు కట్టిన, రథమివ=రథమును వలె,

అనఘుఁ=దోషరహితుడైన, రామఁ=రాముడు, ఉత్తమమ్= ఉత్తమమైన, రథమ్=రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, నగరమ్=నగరమును గూర్చి, ప్రయయౌ=వెళ్లెను.

తా. వేయికన్నులు గల దేవేంద్రుడు ఆకుపచ్చ రంగు గుఱ్ఱములు కట్టిన రథమును ఎక్కినట్లు దోషరహితుడైన రాముడు ఉత్తమమైన రథము నెక్కి నగరమునకు బయలుదేరెను. 27

మూ. జగ్రాహ భరతో రశ్మీన్ శత్రుఘ్నశ్ఛత్రమాదదే,
లక్ష్మణో వ్యజనం తస్య మూర్ధ్ని సంపర్యవీజయత్. 28
శ్వేతం చ వాలవ్యజనం జగ్రాహ పరితఃస్థితః,
అపరం చన్ద్రసంకాశం రాక్షసేన్ద్రో విభీషణఃం. 29

ప్ర. అ. భరతఃభరతుడు, రశ్మీన్=కళ్లెములను, జగ్రాహ=పట్టుకొనెను. శత్రుఘ్నఃశత్రుఘ్నుడు, ఛత్రమ్=ఛత్రమును, తస్య=రామునియొక్క, మూర్ధ్ని=శిరస్సుపై, ఆదదే=గ్రహించెను. లక్ష్మణఃలక్ష్మణుడు, వ్యజనమ్=వింజామరను, సంపర్యవీజయత్=వీచెను. పరితఃస్థితఃదగ్గరనే ఉన్న, రాక్షసేన్ద్రోరాక్షసరాజైన, విభీషణఃవిభీషణుడు, చన్ద్రసంకాశమ్=చంద్రునితో సమానమైన, శ్వేతమ్=తెల్లని, అపరమ్=మరియొక, వాలవ్యజనమ్=వింజామరను, జగ్రాహ=గ్రహించెను.

తా. భరతుడు గుఱ్ఱముల కళ్ళెములు పట్టి సారథ్యము చేయుచుండగా శత్రుఘ్నుడు శిరస్సుపై ఛత్రమును పట్టెను. లక్ష్మణుడు వింజామర వీచెను. దగ్గరనే ఉన్న రాక్షసరాజైన విభీషణుడు చంద్రుడు వలె ఉన్న తెల్లని మరియొక వింజామర పట్టెను. 28, 29

మూ. ఋషిసంఘైస్తదాకాశే దేవైశ్చ సమరుద్గణైఃఃం,
స్తూయమానస్య రామస్య శుశ్రువే మధురధ్వనిఃం. 30

ప్ర. అ. తదా=అప్పుడు, రామస్య=రాముడు, ఋషిసంఘైఃఋషిసంఘములచేత, సమరుద్గణైఃమరుద్గణములతోకూడిన, దేవైశ్చ=దేవతలచేతను, ఆకాశే=ఆకాశమునందు, స్తూయమానస్య=స్తుతించబడుచుండగా, మధురధ్వనిఃమధురమైన ధ్వని, శుశ్రువే=వినబడెను.

తా. అప్పుడు ఋషిసంఘములు దేవతలు, మరుద్గణములు ఆకాశమునీద చేరి రామున్ని స్తుతించుచుండగా ఆ మధురధ్వని వినబడెను. 30

మూ. తతఃశత్రుంజయం నామ కుఞ్జరం పర్వతోపమమ్,
ఆరురోహ మహాతేజాఃసుగ్రీవఃప్లవగర్షభఃం. 31

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, ప్లవగర్షభఃవానరశ్రేష్ఠుడైన, మహాతేజాఃమహాతేజస్సుగల, సుగ్రీవఃసుగ్రీవుడు, శత్రుంజయం నామ=శత్రుంజయమనెడి, పర్వతోపమమ్=పర్వతమువంటి, కుఞ్జరమ్=ఏనుగును, ఆరురోహ=ఎక్కెను.

గొప్ప తేజస్సు గల, సుగ్రీవః=సుగ్రీవుడు, శత్రుంజయం నామ=శత్రుంజయ మను పేరు గల, పర్వతోపమమ్=పర్వతముతో సమానమైన, కుఞ్జరమ్=ఏనుగును, ఆరురోహ=ఎక్కెను.

తా. అప్పుడు గొప్ప తేజస్సు గల వానరశ్రేష్ఠుడైన సుగ్రీవుడు, శత్రుంజయ మను పేరు గల పర్వతము వంటి ఏనుగును ఎక్కెను. 31

మూ. నవ నాగసహస్రాణి యయురాస్థాయ వానరాః,
మానుషం విగ్రహం కృత్వా సర్వాభరణభూషితాః. 32

ప్ర. అ. వానరాః=వానరులు, మానుషమ్=మనుష్యసంబంధమైన, విగ్ర హమ్=శరీరమును, కృత్వా=చేసి, సర్వాభరణభూషితాః=సమస్తఆభరణములచేత అలంకరింపబడినవారై, నవనాగసహస్రాణి=తొమ్మిదివేలఏనుగులను, ఆస్థాయ=అధి ష్ఠించి, యయుః=వెళ్ళిరి.

తా. వానరులు మనుష్యరూపములు ధరించి సకల అలంకారములు అలంకరించుకొని తొమ్మిది వేల ఏనుగులను ఎక్కి వెళ్లిరి. 32

మూ. శఙ్ఖశబ్దప్రణాదైశ్చ దున్దుభీనాం చ నిఃస్వనైః,
ప్రయయౌ పురుషవ్యాఘ్రస్తాం పురీం హర్మ్యమాలినీమ్. 33

ప్ర. అ. పురుషవ్యాఘ్రః=పురుషశ్రేష్ఠుడైన రాముడు, శఙ్ఖశబ్దప్రణాదైశ్చ= శంఖధ్వనులతోను, దున్దుభీనామ్=దుందుభులయొక్క, నిఃస్వనైః చ=ధ్వనులతోను, హర్మ్యమాలినీమ్=మేడల పంక్తులు గల, తాం పురీమ్=ఆ అయోధ్యానగరమును గూర్చి, ప్రయయౌ=వెళ్లెను.

తా. పురుషశ్రేష్ఠుడైన రాముడు శంఖధ్వనులతోను, దుందుభిధ్వనులతోను, మేడల పంక్తులు గల ఆ అయోధ్యానగరమునకు వెళ్లెను. 33

మూ. దదృశుస్తే సమాయాన్తం రాఘవం సపురఃసరమ్,
విరాజమానం వపుషా రథేనాతిరథం తదా. 34

ప్ర. అ. తదా=అప్పుడు, తే=వారు, సపురఃసరమ్=ముందునడిచే భటాదు లతో కూడినవాడు, వపుషా= దేహముచేత, విరాజమానమ్=ప్రకాశించుచున్నవాడు అయిన, రథేన=రథముచేత, సమాయాన్తమ్=వచ్చుచున్న, అతిరథమ్=అతిరథుడైన, రాఘవమ్=రాముణ్ణి, దదృశుః=చూచిరి.

తా. అప్పుడు ప్రజలందరూ సుందరమైన ఆకారముతో ప్రకాశించుచున్న అతిరథుడైన ఆ రాముడు, ముందు భటులు నడుచుచుండగా, రథము నెక్కి వచ్చుచుండగా చూచిరి. 34

మూ. తే వర్ధయిత్వా కాకుత్థ్సం రామేణ ప్రతినన్దితాః,
అనుజగ్ముర్మహాత్మానం భ్రాతృభిః పరివారితమ్. 35

ప్ర. అ. తే=వాళ్లు, కాకుత్థ్సమ్=రాముణ్ణి, వర్ధయిత్వా=జయజయధ్వానము లచేత అభినందించి, రామేణ= రామునిచేత, ప్రతినన్దితాః=ప్రత్యభినందింపబడినవారై, భ్రాతృభిః=సోదరులతో, పరివారితమ్=చుట్టువారుకొనబడిన, మహాత్మానమ్=మహాత్ముడైన ఆ రాముణ్ణి, అనుజగ్ముః=అనుసరించి వెళ్లిరి.

తా. ఆ పౌరులందరూ రాముణ్ణి జయజయధ్వానాలతో అభినందించగా రాముడు వారల అభినందనలను స్వీకరించుచు ప్రత్యభినందనము చేసెను. పిదప వాళ్లు చుట్టూ సోదరు లున్న ఆ మహాత్ముణ్ణి అనుసరించి నగరమువైపు వెళ్లిరి. 35

మూ. అమాత్యైర్బ్రాహ్మణైశ్చైవ తథా ప్రకృతిభిర్వృతః,
శ్రియా విరురుచే రామో నక్షత్రైరివ చన్ద్రమాః. 36

ప్ర. అ. అమాత్యైః=అమాత్యులతోను, బ్రాహ్మణైశ్చైవ=బ్రాహ్మణులతోను, తథా=మరియు, ప్రకృతిభిః= ప్రకృతులతోను, వృతః=కూడిన, రామః=రాముడు, నక్షత్రైః=నక్షత్రములతో కూడిన, చన్ద్రమాః ఇవ=చంద్రుడు వలె, శ్రియా=కాంతితో, విరురుచే=ప్రకాశించెను.

తా. అమాత్యులతోను, బ్రాహ్మణులతోను, ప్రకృతులతోను కూడిన రాముడు, నక్షత్రములతో కూడిన చంద్రుడు వలె శోభతో ప్రకాశించెను. 36

మూ. స పురోగామిభిస్తూర్యైస్తాలస్వస్తికపాణిభిః,
ప్రవ్యాహరద్భిర్ముదితైర్మఙ్గలాని వృతో యయౌ. 37

ప్ర. అ. సః=ఆ రాముడు, పురోగామిభిః=ముందు నడుచుచున్న, తూర్యైః=తూర్యములతోను, తాలస్వస్తికపాణిభిః=తాలములు, స్వస్తికవాద్యములూ హస్తములందు గల, మఙ్గలాని=మంగలములను, ప్రవ్యాహరద్భిః=పలుకుచున్న, ముదితైః=సంతోషించిన వందిమాగదాదులతోను. వృతః=కూడినవాడై, యయౌ=వెళ్లెను.

తా. ఆ రాముడు తూర్యములు తాల-స్వస్తికవాద్యములు చేతులలో ధరించిన, మంగళ వచనములు పలుకుచున్న సంతోషించిన వందిమాగధాదులు ముందు నడవగా నగరములోనికి వెళ్లెను. 37

మూ. అక్షతం జాతరూపం చ గావః కన్యాః సహద్విజాః,
నరా మోదకహస్తాశ్చ రామస్య పురతో యయుః. 38

ప్ర. అ. అక్షతమ్=అక్షతలు, జాతరూపం చ=బంగారము, గావః=గోవులు, కన్యాః=కన్యలు, సహద్విజాః=బ్రాహ్మణులతో కూడిన, మోదకహస్తాః=మధురభక్ష్యములు హస్తములందు గల, నరాః=మనుష్యులు, రామస్య=రామునియొక్క, పురతః=ముందు, యయుః=వెళ్లిరి.

తా. అక్షతలు, బంగారము గ్రహించిన కొందరు మనుష్యులు, గోవులు, కన్యలు, బ్రాహ్మణులు, మధురభక్ష్యములు చేతులలో ఉన్న మనుష్యులు రాముని ముందు నడచిరి. ("అక్షతాః"అని ప్రాచ్యపాఠము). 38

మూ. సఖ్యం చ రామః సుగ్రీవే ప్రభావం చానిలాత్మజే,
వానరాణాం చ తత్కర్మ హ్యాచచక్షేఽథ మన్త్రిణామ్. 39

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రామః=రాముడు, సుగ్రీవే=సుగ్రీవుని యందు, సఖ్యం చ=స్నేహమును, అనిలాత్మజే=హనుమంతునియందు, ప్రభావం చ=ప్రభావమును, వానరాణామ్=వానరులయొక్క, తత్=ఆ, కర్మ చ=పనినీ, మన్త్రిణామ్=మంత్రులకు, ఆచచక్షే=చెప్పెను.

తా. రాముడు తనకు సుగ్రీవునితో ఏర్పడిన స్నేహమును, హనుమంతుని ప్రభావమును వానరులు చేసిన ఆ మహాకార్యములను మంత్రులకు చెప్పెను.39

మూ. శ్రుత్వా చ విస్మయం జగ్ముర్అయోధ్యాపురవాసినః,
వానరాణాం చ తత్కర్మ రాక్షసానాం చ తద్బలమ్. 40

ప్ర. అ. అయోధ్యాపురవాసినః=అయోధ్యాపురములో నివసించినవారు, వానరాణామ్=వానరులయొక్క, తత్=ఆ, కర్మ=పనినీ, రాక్షసానామ్=రాక్షసుల యొక్క, తత్=ఆ, బలం చ=బలమును, శ్రుత్వా=విని, విస్మయమ్=ఆశ్చర్యమును, జగ్ముః=పొందిరి.

తా. అయోధ్యాపురములో నివసించువారందరూ వానరులు చేసిన ఆ పనులు, రాక్షసుల ఆ బలమును విని ఆశ్చర్యము చెందిరి. 40

మూ. విభీషణస్య సంయోగమాచచక్షేఽథ మన్త్రిణామ్,
ద్యుతిమానేతదాఖ్యాయ రామో వానరసంయుతః, 41
హృష్టపుష్టజనాకీర్ణామయోధ్యాం ప్రవివేశ సః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మన్త్రిణామ్=మంత్రులకు, విభీషణస్య=విభీషణునియొక్క, సంయోగమ్= కలియుటను, ఆచచక్షే=చెప్పెను. ద్యుతిమాన్=కాంతి గల, సః=ఆ, రామః=రాముడు, ఏతత్=దీనిని, ఆఖ్యాయ=చెప్పి, వానరసంయుతః= వానరులతో కూడినవాడై, హృష్టపుష్టజనాకీర్ణామ్=సంతోషించిన, సుఖముగా ఉన్న

జనాలతో నిండిన, అయోధ్యామ్=అయోధ్యను, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. పిమ్మట మంత్రులకు విభీషణునితో తనకు ఏర్పడిన సంబంధమును గూర్చి కూడ చెప్పెను. ఈ విషయము లన్నీ చెప్పుచు కాంతిమంతుడైన రాముడు వానరసహితుడై సుఖసంతోషములతో ఉన్న జనులతో నిండిన అయోధ్యానగరమును ప్రవేశించెను. 41

మూ. తతో హ్యభ్యుచ్ఛ్రియన్ పౌరాః పతాకాశ్చ గృహే గృహే. 42
ఇక్ష్వాకాధ్యుషితం రమ్యమాససాద పితుర్గృహమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పౌరాః=పౌరులు, గృహే గృహే=ప్రతిఇంటి మీదా, పతాకాః=పతాకలను, అభ్యుచ్ఛ్రియన్=ఎగురవేసిరి. ఇక్ష్వాకాధ్యుషితమ్=ఇక్ష్వాకురాజులచేత అధిష్ఠింపబడిన, పితుః=తండ్రియొక్క, రమ్యమ్= సుందరమైన, గృహమ్=గృహమును, ఆససాద=పొందెను.

తా. అప్పుడు పౌరులు ప్రతిఇంటి మీద పతాకలు ఎగురవేసిరి. రాముడు ఇక్ష్వాకురాజులు నివసించు సుందరమైన తండ్రిగారి గృహము చేరెను. 42

మూ. అథాబ్రవీద్రాజపుత్రో భరతం ధర్మిణాం వరమ్, 43
అర్థోపహితయా వాచా మధురం రఘునన్దనః,
పితుర్భవనమాసాద్య ప్రవిశ్య చ మహాత్మనః, 44
కౌసల్యాం చ సుమిత్రాం చ కైకేయీమభివాద్య చ.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రాజపుత్రః=రాజపుత్రుడైన,రఘునన్దనః=రాముడు, మహాత్మనః=మహాత్ముడైన, పితుః=తండ్రియొక్క, భవనమ్=గృహమును, ఆసాద్య=సమీపించి, కౌసల్యాం చ=కౌసల్యను, సుమిత్రాం చ= సుమిత్రను, కైకేయీం చ=కైకేయిని, అభివాద్య చ=నమస్కరించి, ధర్మిణామ్=ధర్మము కలవారిలో, వరమ్=శ్రేష్ఠుడైన, భరతమ్=భరతుణ్ణి గూర్చి, అర్థోపహితయా=అర్థయుక్తమైన, వాచా=వాక్కుతో, మధురమ్=మధురముగా, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట రాజపుత్రుడైన రాముడు మహాత్ముడైన తండ్రి గృహమును సమీపించి, దానిలో ప్రవేశించి, కౌసల్యకు, సుమిత్రకు, కైకేయికి నమస్కరించి ధార్మికులలో శ్రేష్ఠుడైన భరతునితో మంచి అర్థముతో కూడిన వాక్కుతో మధురముగా ఇట్లు పలికెను. 43, 44

మూ. తచ్చ మద్భవనం శ్రేష్ఠం సాశోకవనికం మహత్,
ముక్తావైదూర్యసంకీర్ణం సుగ్రీవాయ నివేదయ.

ప్ర. అ. శ్రేష్ఠమ్=శ్రేష్ఠమూ, సాశోకవనికమ్=అశోకవనములతో కూడినది,

ముక్తావైదూర్యసంకీర్ణమ్= ముత్యములతో వైదూర్యములతోను వ్యాప్తమూ అయిన, మహత్=గొప్పదైన, తత్=ఆ, మద్భవనమ్=నా గృహమును, సుగ్రీవాయ=సుగ్రీవునకు, నివేదయ=చూపుము.

తా. అశోకవనములతో కూడిన, ముత్యములలోను వైదూర్యమణులతోను వ్యాప్తమైన శ్రేష్ఠమైన నా గొప్ప గృహమును సుగ్రీవునకు నివాసముకొరకు ఇమ్ము. 45

మూ. తస్య తద్వచనం శ్రుత్వా భరతః సత్యవిక్రమః, 46
హస్తే గృహీత్వా సుగ్రీవం ప్రవివేశ తమాలయమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సత్యవిక్రమః=సత్యమైన పరాక్రమము గల, భరతః=భరతుడు, తస్య= రామునియొక్క,తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, హస్తే=హస్తమునందు, గృహీత్వా=గ్రహించి, తమ్ ఆలయమ్=ఆ గృహమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. సత్యమైన పరాక్రమము గల భరతుడు రాముని మాటలు విని సుగ్రీవుణ్ణి చేతియందు పట్టుకొని ఆ గృహములో ప్రవేశపెట్టెను. 46

మూ. తతస్తైలప్రదీపాంశ్చ పర్యఙ్కాస్తరణాని చ, 47
గృహీత్వా వివిశుః క్షిప్రం శత్రుఘ్నేన ప్రచోదితాః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శత్రుఘ్నేన=శత్రుఘ్నునిచేత, ప్రచోదితాః=ప్రేరేపింపబడిన మనుష్యులు, తైలప్రదీపాంశ్చ=తైలదీపములను, పర్యఙ్కాస్తరణాని చ=పరుపులను ఆస్తరణములను, గృహీత్వా=గ్రహించి, క్షిప్రమ్=శీఘ్రముగా, వివిశుః=ప్రవేశించిరి.

తా. పిమ్మట శత్రుఘ్నుడు ఆజ్ఞాపింపగా కొందరు మనుష్యులు తైలదీపములు, పరుపులు ఆస్తరణములను తీసికొని శీఘ్రముగా ఆ ఇంటికి వెళ్ళిరి. 47

మూ. ఉవాచ చ మహాతేజాః సుగ్రీవం రాఘవానుజః, 48
అభిషేకాయ రామస్య దూతానాజ్ఞాపయ ప్రభో.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రాఘవానుజః=భరతుడు, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి గూర్చి, ఉవాచ చ=పలికెను - ప్రభో=ఓ ! సమర్థుడా ! రామస్య=రామునియొక్క, అభిషేకాయ=అభిషేకముకొరకు, దూతాన్=దూతలను, ఆజ్ఞాపయ=ఆజ్ఞాపించుము.

తా. గొప్ప తేజస్సు గల భరతుడు సుగ్రీవునితో -- "సమర్థుడవైన

ఓ! సుగ్రీవా ! రాముని అభిషేకము కొరకై దూతలను ఆజ్ఞాపించుము"అని పలికెను. 48

మూ. సౌవర్ణాన్వానరేన్ద్రాణాం చతుర్ణాం చతురో ఘటాన్, 49
దదౌ క్షిప్రం స సుగ్రీవః సర్వరత్నవిభూషితాన్.

ప్ర. అ. సః=ఆ, సుగ్రీవః=సుగ్రీవుడు, క్షిప్రమ్=శీఘ్రముగా, చతుర్ణామ్=నలుగురు, వానరేన్ద్రాణామ్=-వానరనాయకులకు, సౌవర్ణాన్=బంగారము వికారమైన, సర్వరత్నవిభూషితాన్=సమస్తమైన రత్నములచేత అలంకరింపబడిన, చతురః=నాలుగు, ఘటాన్=ఘటములను, దదౌ=ఇచ్చెను.

తా. సుగ్రీవుడు వెంటనే సమస్తమైన రత్నములచేత అలంకరించబడిన నాలుగు బంగారు కలశలను నలుగురు వానరుల కిచ్చెను. 49

మూ. యథా ప్రత్యూషసమయే చతుర్ణాం సాగరామ్భసామ్, 50
పూర్ణైర్ఘటైః ప్రతీక్షధ్వం తథా కురుత వానరాః.

ప్ర. అ. వానరాః=వానరులారా ! చతుర్ణామ్=నాలుగు, సాగరామ్భసామ్=సముద్రముల ఉదకములయొక్క, పూర్ణైః=నిండిన, ఘటైః=కలశలతో, ప్రత్యూషసమయే=ప్రత్యూషకాలమునందు, యథా=ఏట్లు, ప్రతీక్షధ్వమ్=నిరీక్షించెదరో, తథా=అట్లు, కురుత=చెయ్యండి.

తా. వానరులారా ! తెల్లవారుసరికి నాలుగు సముద్రముల నీళ్లు నింపిన ఈ కలశలతో వచ్చి ఎట్లు వేచిఉండెదరో అట్లు చేయవలెను. 50

మూ. ఏవముక్తా మహాత్మానో వానరా వారణోపమాః, 51
ఉత్పేతుర్గగనం శీఘ్రం గరుడా ఇవ శీఘ్రగాః.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తాః=పలకబడిన, వారణోపమాః=ఏనుగులతో సమానులైన, గరుడాః ఇవ= గరుత్మంతుల వలె, శీఘ్రగాః=శీఘ్రముగా వెళ్లు, మహాత్మానః=మహాత్ములైన, వానరాః=వానరులు, శీఘ్రమ్= శీఘ్రముగా, గగనమ్=ఆకాశమును గూర్చి, ఉత్పేతుః=ఎగిరిరి.

తా. సుగ్రీవునిచేత ఈ విధముగా ఆజ్ఞాపింపబడిన, ఏనుగులవంటి, గరుత్మంతుల వలె శీఘ్రముగా వెళ్లు మహాత్ములైన వానరులు శీఘ్రముగా ఆకాశములోనికి ఎగిరిరి. 51

మూ. జామ్బవాంశ్చ హనూమాంశ్చ వేగదర్శీ చ వానరః, 52
ఋషభశ్చైవ కలశాన్ జలపూర్ణానథానయన్,
నదీశతానాం పఞ్చానాం జలం కుమ్భైరుపాహరన్. 53

ప్ర. అ. అథ=అటుపిమ్మట, జామ్బవాంశ్చ=జాంబవంతుడు, హనూమాంశ్చ=హనుమంతుడు, వేగదర్శీ చ= వేగదర్శి అను, వానరః=వానరుడు, ఋషభశ్చైవ=ఋషభుడు, జలపూర్ణాన్=జలముతో నిండిన, కలశాన్=కలశలను, ఆనయన్=తీసికొనివచ్చిరి. పఞ్చానామ్=అయిదు, నదీశతానామ్=నదీశతములయొక్క, జలమ్=జలమును, కుమ్భైఃకలశలతో, ఉపాహరన్=తీసికొనివచ్చిరి.

తా. జాంబవంతుడు, హనుమంతుడు, వేగదర్శి, ఋషభుడు జలము నింపిన కలశములను తీసికొని వచ్చిరి. వీరు ఐదువందల నదుల జలమును కలశలలో తీసికొనివచ్చిరి. 52, 53,

మూ. పూర్వాత్సముద్రాత్కలశం జలపూర్ణమథానయత్,
సుషేణః సత్త్వసంపన్నః సర్వరత్నవిభూషితమ్. 54

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సత్త్వసంపన్నఃబలసంపన్నుడైన, సుషేణఃసుషేణుడు, పూర్వాత్ సముద్రాత్=పూర్వసముద్రమునుండి, సర్వరత్నవిభూషితమ్=సమస్తరత్నములచేత అలంకరింపబడిన, జలపూర్ణమ్=జలముతో నిండిన, కలశమ్=కలశను, ఆనయత్=తీసికొనివచ్చెను.

తా. బలవంతుడైన సుషేణుడు తూర్పుసముద్రమునుండి జలముతో నిండిన, సకలరత్నములచేత అలంకరించబడిన కలశమును తీసికొనివచ్చెను.54

మూ. ఋషభో దక్షిణాత్పూర్ణం సముద్రాజ్జలమానయత్,
రక్తచన్దనశాఖాభిః సంవృతం కాఞ్చనం ఘటమ్. 55

ప్ర. అ. ఋషభఃఋషభుడు, దక్షిణాత్ సముద్రాత్=దక్షిణసముద్రమునుండి, రక్తచన్దనశాఖాభిఃరక్తచందనవృక్షముల కొమ్మలచేత, సంవృతమ్=కప్పబడిన, కాఞ్చనమ్=బంగారము వికారమైన, ఘటమ్=కలశమును, జలమ్=జలమును, తూర్ణమ్=శీఘ్రముగా, ఆనయత్=తీసికొనివచ్చెను.

తా. ఋషభుడు దక్షిణసముద్రమునుండి జలపూర్ణమైన ఘటమును రక్తచందనవృక్షముల కొమ్మలు కప్పి శీఘ్రముగా తీసికొనివచ్చెను. 55

మూ. గవయఃపశ్చిమాత్తోయమాజహార మహార్ణవాత్,
రత్నకుమ్భేన మహతా శీతం మారుతవిక్రమః. 56

ప్ర. అ. మారుతవిక్రమఃవాయుదేవుని వంటి పరాక్రమము గల, గవయఃగవయుడు, మహతా=గొప్పదైన, రత్నకుమ్భేన=రత్నకలశముతో, పశ్చిమాత్=పశ్చిమమునందున్న, మహార్ణవాత్=మహాసముద్రమునుండి, శీతమ్=చల్లని, తోయమ్=జలమును, ఆజహార=తీసికొనివచ్చెను.

తా. వాయుదేవుని వంటి పరాక్రమము గల గవయుడు పశ్చిమసము ద్రమునుండి చల్లని జలమును రత్నకలశములో తీసికొనివచ్చెను.

మూ. ఉత్తరాచ్చ జలం శీఘ్రం గరుడానిలవిక్రమః,
ఆజహార స ధర్మాత్మా నలః సర్వగుణాన్వితః. 57

ప్ర. అ. గరుడానిలవిక్రమః=గరుత్మంతుని వంటి, వాయుదేవుని వంటి పరాక్రమము గల, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సర్వగుణాన్వితః=అన్నిగుణములతో కూడిన, సః=ఆ, నలః=నలుడు, ఉత్తరాత్=ఉత్తరసముద్రమునుండి, శీఘ్రమ్=శీఘ్రముగా, జలమ్=జలమును, ఆజహార=తీసికొనివచ్చెను.

తా. గరుత్మంతుని వంటి, వాయువువంటి పరాక్రమము గల, సమస్తగుణములతో కూడిన ధర్మాత్ముడైన నలుడు ఉత్తరసముద్రమునుండి శీఘ్రముగా జలము తీసికొనివచ్చెను. 57

వి. కొందరు వ్యాఖ్యాతలు "ధర్మాత్మానిలః=ధర్మాత్మా + ఆనిలః"అను పాఠము గ్రహించి ఆనిలః అనగా హనుమంతుడు అని అర్థము చెప్పినారు. ఇక్కడ ప్రయోగించిన విశేషణాలనుపట్టి అది యుక్త మేమో అనిపించుచున్నది. హనుమంతుడు వెనుక చెప్పినట్లు నదీజలమును, ఈ జలమును కూడ తీసికొనివచ్చినా డని గ్రహించవలెను. కొందరు అనలః = అనలుడు అని అర్థము చెప్పినారు.

మూ. తతస్తైర్వానరశ్రేష్ఠైరానీతం ప్రేక్ష్య తజ్జలమ్,
అభిషేకాయ రామస్య శత్రుఘ్నః సచివైః సహ, 58
పురోహితాయ శ్రేష్ఠాయ సుహృద్భ్యశ్చ న్యవేదయత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సచివైః సహా=మంత్రులతో కూడిన, శత్రుఘ్నః=శత్రుఘ్నుడు, రామస్య= రామునియొక్క, అభిషేకాయ=అభిషేక ముకొరకు, తైః=ఆ, వానరశ్రేష్ఠైః=వానరశ్రేష్ఠులచేత, ఆనీతమ్=తీసికొనిరాబడిన, తత్=ఆ, జలమ్=జలమును, శ్రేష్ఠాయ=శ్రేష్ఠుడైన, పురోహితాయ=పురోహితునకు, సుహృద్భ్యః చ=మిత్రులకు, న్యవేదయత్=తెలిపెను.

తా. అప్పుడు మంత్రులతో కూడిన శత్రుఘ్నుడు రాముని అభిషేక ముకొరకు ఆ వానరశ్రేష్ఠులు తీసికొనివచ్చిన ఆ జలమును పురోహితుడైన వసిష్ఠునకు, మిత్రులకు చూపి సిద్ధముగా ఉన్న దని తెలిపెను. 58

మూ. తతః స ప్రయతో వృద్ధో వసిష్ఠో బ్రాహ్మణైః సహ, 59
రామం రత్నమయే పీఠే ససీతం సంన్యవేశయత్.

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, బ్రాహ్మణైఃసహబ్రాహ్మణులతో కూడిన, వృద్ధఃవృద్ధుడైన, వసిష్ఠఃవసిష్ఠుడు, ప్రయతఃసావధానచిత్తుడై, ససీతమ్సీతతో కూడిన, రామమ్రాముణ్ణి, రత్నమయేరత్నవికారమైన, పీఠేపీఠముమీద, సంన్యవేశయత్కూర్చుండబెట్టెను.

తా. అప్పుడు బ్రాహ్మణులతో కూడిన వృద్ధుడైన వసిష్ఠుడు సావధానచిత్తుడై సీతాసమేతుడైన రాముణ్ణి రత్నపీఠముమీద కూర్చుండబెట్టెను. 58

మూ. వసిష్ఠో వామదేవశ్చ జాబాలిరథ కాశ్యపఃకాత్యాయనో సుయజ్ఞశ్చ గౌతమో విజయస్తథా, 59
అభ్యషిఞ్చన్నరవ్యాఘ్రం ప్రసన్నేన సుగన్ధినా, 60
సలిలేన సహస్రాక్షం వసవో వాసవం యథా.

ప్ర. అ. వసిష్ఠఃవసిష్ఠుడు, వామదేవశ్చవామదేవుడు, జాబాలిఃజాబాలిఃఅథమరియు, కాశ్యపఃకాశ్యపుడు, కాత్యాయనఃకాత్యాయనుడు, సుయజ్ఞఃసుయజ్ఞుడు, గౌతమఃగౌతముడు, తథామరియు, విజయఃవిజయుడు, ప్రసన్నేననిర్మలము, సుగన్ధినామంచి సువాసన గలది అయిన, సలిలేనఉదకముచేత, వసవఃవసువులు, సహస్రాక్షమ్వేయి నేత్రములు గల, వాసవం యథాఇంద్రుణ్ణి వలె, నరవ్యాఘ్రమ్నరశ్రేష్ఠుడైన రాముణ్ణి, అభ్యషించన్అభిషేకించిరి.

తా. వసిష్ఠుడు, వామదేవుడు, జాబాలి, కాశ్యపుడు, కాత్యాయనుడు, సుయజ్ఞుడు, గౌతముడు, విజయుడు అను ఎనమండుగురు మునులు నిర్మలము, సుగంధయుక్తము అయిన జలముతో అష్ట వసువులు సహస్రాక్షుడైన దేవేంద్రునకు అభిషేకము చేసినట్లు రామునకు అభిషేకము చేసిరి. 59, 60.

మూ. ఋత్విగ్భిర్బ్రాహ్మణైఃపూర్వం కన్యాభిర్మన్త్రిభిస్తథా, 61
యోధైశ్చైవాభ్యషిఞ్చంస్తే సంప్రహృష్టాఃసనైగమైఃసర్వౌషధీరసైశ్చాపి దైవతైర్నభసి స్థితైఃచతుర్భిర్లోకపాలైశ్చ సర్వైర్దేవైశ్చ సంగతైఃసలిలేన సహస్రాక్షం వసవో వాసవం యథా. 62

ప్ర. అ. సంప్రహృష్టాఃమిక్కిలి సంతోషించుచున్న, తేఆ వసిష్ఠాదులు, పూర్వమ్ముందుగా, ఋత్విగ్భిఃఋత్విక్కులైన, బ్రాహ్మణైఃబ్రాహ్మణులచేత, కన్యాభిఃకన్యలచేత, తథామరియు, మన్త్రిభిఃమంత్రులచేత, సనైగమైఃవర్తకులు మొదలైనవారి సంఘముల అధిపతులతో కూడిన, యోధైశ్చయోధులచేత, నభసిఆకాశమునందు, స్థితైఃఉన్న, దేవైఃదేవతలచేత, చతుర్భిఃనలుగురు, లోకపాలైశ్చలోకపాలులచేత, సంగతైఃవచ్చిన, సర్వైఃసమస్తమైన, దేవైశ్చదేవతలచేత,

సర్వౌషధిరసైశ్చాపి=సమస్తమైన ఓషధిరసముచేత కూడ, అభ్యషించన్=అభిషేక ముచేయించిరి.

తా. మిక్కిలి సంతోషించుచున్న ఆ వసిష్ఠాదులు ముందుగా ఋత్విక్కులైన బ్రాహ్మణులచేత, కన్యలచేత, మంత్రులచేత, యోధులచేత, నైగములచేత, ఆకాశమునందున్న దేవతలచేత, నలుగురు లోకపాలులచేత, గుమిగూడిన సకలదేవతలచేత అభిషేకము చేయించిరి. వీరందరూ నదీసముద్రాదిజలములతోనే కాక సమస్తమైన ఓషధుల రసములతో కూడ రామునకు అభిషేకము చేసిరి.

మూ. బ్రహ్మణా నిర్మితం పూర్వం కిరీటం రత్నశోభితమ్, 64
అభిషిక్తః పురా యేన మనుస్తం దీప్తతేజసమ్,
తస్యాన్వవాయే రాజానః క్రమాద్యేనాభిషేచితాః, 65
సభాయాం హేమక్లుప్తాయాం శోభితాయాం మహాధనైః,
రత్నైర్నానావిధైశ్చైవ చిత్రితాయాం సుశోభనైః, 66
నానారత్నమయే పీఠే కల్పయిత్వా యథావిధి,
కిరీటేన తతః పశ్చాద్వసిష్ఠేన మహాత్మనా, 67
ఋత్విగ్భిర్భూషణైశ్చైవ సమయోక్ష్యత రాఘవః.

ప్ర. అ. యేన=ఏ కిరీటముతో, పురా=పూర్వము, మనుః=మనుచక్రవర్తి, అభిషిక్తః=అభిషేకింపబడినాడో, తస్య=ఆ మనుచక్రవర్తియొక్క, అన్వవాయే=వంశమునందు, రాజానః=రాజులు, యేన=దేనితో, అభిషేచితాః=అభిషేకింపబడినారో, తమ్=అట్టి, పూర్వమ్=పూర్వమునందు, బ్రహ్మణా=బ్రహ్మచేత, నిర్మితమ్=నిర్మించబడిన, రత్నశోభితమ్=రత్నములచేత అలంకరించబడిన, దీప్తతేజసమ్=ప్రజ్వలించుచున్న తేజస్సు గల, కిరీటమ్=కిరీటమును, హేమక్లుప్తాయామ్=బంగారముచేత అలంకరింపబడిన, మహాధనైః=గొప్ప ధనములచేత, శోభితాయామ్=ప్రకాశింపచేయబడిన, నానావిధైః=అనేకవిధములైన, సుశోభనైః=చాల అందమైన, రత్నైః=రత్నములచేత, చిత్రితాయామ్=చిత్రవర్ణము కలదిగా చేయబడిన, సభాయామ్=సభయందు, నానారత్నమయే=అనేకరత్నముల వికారమైన, పీఠే= పీఠమునందు, యథావిధి=యథాశాస్త్రముగా, కల్పయిత్వా=ఉంచి, తతః పశ్చాత్=అటుపిమ్మట, మహాత్మనా=మహాత్ముడైన, వసిష్ఠేన=వసిష్ఠునిచేత, కిరీటేన=కిరీటముతోను, ఋత్విగ్భిః=ఋత్విక్కులచేత, భూషణైశ్చైవ=భూషణములతోను, రాఘవః=రాముడు, సమయోక్ష్యత=కూర్చబడెను.

తా. పిదప మహాత్ముడైన వసిష్ఠుడు, పూర్వము బ్రహ్మ నిర్మించిన రత్నమయమైన, తేజస్సుతో ప్రకాశించుచున్న కిరీటమును సభామధ్యములో ఉన్న వివిధరత్నములు మాటిన పీఠముపై యథావిధిగా ఉంచెను. పట్టాభిషేక సమయమునందు పూర్వము మనుచక్రవర్తి, పిదప క్రమముగా ఆయన వంశమునకు

చెందిన రాజు లందరు ఆ కిరీటమును ధరించెడివారు. ఆ మహాసభాభవనము బంగారముచేత అలంకరింపబడెను. చాల విలువైన వస్తువులతో శోభించుచుండెను. అనేకవిధములైన చాల అందమైన రత్నములతో అది చిత్రవర్ణమై ఉండెను. పీఠప రత్నపీఠముపై ఉంచిన ఆ కిరీటమును తీసి వసిష్ఠుడు రాముని శిరస్సుపై అలంకరించెను. అనంతరము ఋత్విక్కులు రామునకు ఇతరాలంకారములు అలంకరించిరి. 64 - 67

మూ. ఛత్రం తస్య చ జగ్రాహ శత్రుఘ్నః పాణ్డురం శుభమ్, 68
శ్వేతం చ వాలవ్యజనం సుగ్రీవో వానరేశ్వరః,
అపరం చన్ద్రసంకాశం రాక్షసేన్ద్రో విభీషణః. 69

ప్ర. అ. శత్రుఘ్నుఃశత్రుఘ్నుడు, తస్య=రామునకు, పాణ్డురమ్=తెల్లని, శుభమ్=మంగళకరమైన, ఛత్రమ్=ఛత్రమును, జగ్రాహ=గ్రహించెను. వానరేశ్వరఃవానరరాజైన, సుగ్రీవఃసుగ్రీవుడు, శ్వేతమ్=తెల్లని, వాలవ్యజనమ్=వింజామరను, రాక్షసేన్ద్రఃరాక్షసరాజైన, విభీషణఃవిభీషణుడు, చన్ద్రసంకాశమ్=చంద్రునితో సమానమైన, అపరం చ=మరియొక వింజామరను, గ్రహించెను.

తా. శత్రుఘ్నుడు రామునకు తెల్లని, సుందరమైన ఛత్రము పట్టెను. వానరరాజైన సుగ్రీవుడు తెల్లని వింజామర పట్టెను. రాక్షసరాజైన విభీషణుడు చంద్రుని వంటి మరియొక వింజామర పట్టెను. 68, 69

మూ. మాలాం జ్వలన్తీం వపుషా కాఞ్చనీం శతపుష్కరామ్,
రాఘవాయ దదౌ వాయుర్వాసవేన ప్రచోదితః. 70

ప్ర. అ. వాయుఃవాయువు, వాసవేన=దేవేంద్రునిచేత, ప్రచోదితఃప్రేరేపింపబడినవాడై, వపుషా=శరీరముతో, జ్వలన్తీమ్=ప్రకాశించుచున్న, కాఞ్చనీమ్=బంగారము వికారమైన, శతపుష్కరామ్=నూరు పద్మములు గల, మాలామ్=మాలను, రాఘవాయ=రామునకు, దదౌ=ఇచ్చెను.

తా. వాయువు దేవేంద్రునిచేత ప్రేరేపింపబడినవాడై నూరు పద్మములు గల, ప్రకాశించుచున్న ఆకారము గల బంగారు మాలను రామునకు బహూకరించెను.

మూ. సర్వరత్నసమాయుక్తం మణిభిశ్చ విభూషితమ్,
ముక్తాహారం నరేన్ద్రాయ దదౌ శక్రప్రచోదితః. 71

ప్ర. అ. శక్రప్రచోదితఃఇంద్రునిచేత ప్రేరేపింపబడిన వాయువు, సర్వరత్నసమాయుత్తమ్=సమస్తములైన రత్నములతో కూడిన, మణిభిశ్చ=మణులచేత, విభూషితమ్=అలంకరించబడిన, ముక్తాహారమ్=ముత్యాలహారమును, నరేన్ద్రాయ=రాజునకు, దదౌ=ఇచ్చెను.

తా. వాయువు దేవేంద్రునిచేత ప్రేరేపింపబడినవాడై రాజైన రామునకు సకలరత్నములతో కూడిన, మణులచేత అలంకరింపబడిన ముత్యాలహారమును కూడ ఇచ్చెను. 71

మూ. ప్రజగుర్దేవగన్ధర్వా ననృతుశ్చాప్సరోగణాః,
అభిషేకే తదర్హస్య తదా రామస్య ధీమతః. 72

ప్ర. అ. తదా=అప్పుడు, తదర్హస్య=అభిషేకమునకు తగినవాడైన, రామస్య=రామునియొక్క, అభిషేకే=అభిషేకమునందు, దేవగన్ధర్వాః=దేవతలు గంధర్వులు, ప్రజగుః=గానముచేసిరి. అప్సరోగణాః=అప్సరస్త్రీసముదాయములు, ననృతుః=నాట్యముచేసినవి.

తా. అభిషేకము పొందుటకు అర్హుడైన రామునకు అభిషేకము జరిగిన ఆ సమయమునందు దేవతలు గంధర్వులు గానము చేసిరి. అప్సరఃస్త్రీలు నాట్యము చేసిరి. 72

మూ. భూమిః సస్యవతీ చైవ ఫలవన్తశ్చ పాదపాః,
గన్ధవన్తి చ పుష్పాణి బభూవూ రాఘవోత్సవే. 73

ప్ర. అ. రాఘవోత్సవే=రామునకు ఉత్సవము జరుగగా, భూమిః=భూమి, సస్యవతీ=సస్యములు కలది ఆయెను. పాదపాః=వృక్షములు, ఫలవన్తశ్చ=ఫలములు కలవి గాను, పుష్పాణి=పుష్పములు, గన్ధవన్తి చ=గంధము కలవిగాను, బభూవుః=అయినవి.

తా. రాముని అభిషేకమహోత్సవసమయమునందు భూమి సస్యసమృద్ధ మయ్యెను. వృక్షములు ఫలములతో నిండెను. పుష్పములు సుగంధము కలవయ్యెను. 73

మూ. సహస్రశతమశ్వానాం ధేనూనాం చ గవాం తథా,
దదౌ శతవృషాన్ పూర్వం ద్విజేభ్యో మనుజర్షభః. 74

ప్ర. అ. మనుజర్షభః=మనుష్యులలో శ్రేష్ఠుడైన రాముడు, పూర్వమ్=ముందుగా, అశ్వానామ్=గుఱ్ఱములయొక్క, సహస్రశతమ్=లక్షను, తథా=మరియు, ధేనూనామ్=క్రొత్తగా ప్రసవించిన, గవాం చ=గోవులయొక్క సహస్రశతమును, శతవృషాన్=నూరు ఎద్దులను, ద్విజేభ్యః=ద్విజులకొరకు, దదౌ=ఇచ్చెను.

తా. రాముడు ముందుగా ద్విజులకు లక్ష గుఱ్ఱములను, లక్ష క్రొత్తగా ఈనిన ఆవులను, నూరు ఎద్దులను ఇచ్చెను. 74

మూ. త్రింశత్కోటీర్హిరణ్యస్య బ్రాహ్మణేభ్యో దదౌ పునః,
నానాభరణవస్త్రాణి మహార్హాణి చ రాఘవః. 75

ప్ర. అ. రాఘవః=రాముడు, పునః=మరల, బ్రాహ్మణేభ్యః=బ్రాహ్మణులకొరకు, హిరణ్యస్య=బంగారముయొక్క, త్రింశత్కోటీః=ముప్పై కోట్లను,మహార్హాణి=చాల విలువ గల, నానాభరణవస్త్రాణి=అనేకవిధములైన ఆభరణములను వస్త్రములను, దదౌ=ఇచ్చెను.

తా. రాముడు మరల బ్రాహ్మణులకు ముప్పై కోట్ల బంగారు నాణెములు, చాల విలువ గల అనేకవిధములైన ఆభరణములు, వస్త్రములు ఇచ్చెను. 75

మూ. అర్కరశ్మిప్రతీకాశాం కాఞ్చనీం మణివిగ్రహామ్,
సుగ్రీవాయ ప్రజం దివ్యాం ప్రాయచ్ఛన్మనుజాధిపః. 76

ప్ర. అ. మనుజాధిపః=రాముడు, సుగ్రీవాయ=సుగ్రీవునకు, అర్కరశ్మిప్రతీకాశామ్=సూర్యకిరణముల వలె ఉన్న, మణివిగ్రహామ్=అధికముగా మణులు గల, కాఞ్చనీమ్=బంగారము వికారమైన, దివ్యామ్=దివ్యమైన, స్రజమ్=మాలను, సుగ్రీవాయ=సుగ్రీవునకు, ప్రాయచ్ఛత్=ఇచ్చెను.

తా. రాముడు సూర్యకిరణములతో సమానము, మాణిక్యములతో నిండినదీ అయిన బంగారపు దివ్యమైన మాలను సుగ్రీవునకు బహూకరించెను.76

మూ. వైదూర్యమయచిత్రే చ మణిరత్నవిభూషితే,
వాలిపుత్రాయ ధృతిమానఙ్గదాయాఙ్గదే దదౌ. 77

ప్ర. అ. ధృతిమాన్=ప్రేమగల రాముడు, వైదూర్యమయచిత్రే చ=వైదూర్యములతో నిండి చిత్రముగా ఉన్న, మణిరత్నవిభూషితే=మణులచేతను, రత్నములచేతను అలంకరింపబడిన, అఙ్గదే=బాహుపురులను, వాలిపుత్రాయ=వాలిపుత్రుడైన, అఙ్గదాయ=అంగదునకు, దదౌ=ఇచ్చెను.

తా. ప్రేమభావము గల రాముడు, వైదూర్యమణులతో నిండి చిత్రవర్ణములై ఉన్న, మణులచేత రత్నములచేత అలంకరించబడిన బాహుపురులను వాలిపుత్రుడైన అంగదునకు బహూకరించెను. 77

మూ. మణిప్రవరజుష్టం తం ముక్తాహారమనుత్తమమ్,
సీతాయై ప్రదదౌ రామశ్చన్ద్రరశ్మిసమప్రభమ్, 78
అరజే వాససీ దివ్యే శుభాన్యాభరణాని చ.

ప్ర. అ. రామః=రాముడు, మణిప్రవరజుష్టమ్=శ్రేష్ఠములైన మణులతో కూడిన, అనుత్తమమ్=శ్రేష్ఠమైన, తమ్=ఆ,చన్ద్రరశ్మి సమప్రభమ్=చంద్రకిరణములతో

సమానమైన కాంతి గల, ముక్తాహారమ్=ముత్యాలహారమును, అరజే=పరిశుద్ధము లైన, దివ్యే=దివ్యములైన, వాససీ=రెండు వస్త్రములను, శుభాని=సుందరములైన, ఆభరణాని చ=ఆభరణములను, సీతాయై=సీతకు, ప్రదదౌ=ఇచ్చెను.

తా. రాముడు శ్రేష్ఠములైన మణులతో కూడిన, చంద్రకిరణముల వంటి కాంతి గల శ్రేష్ఠమైన ముత్యాలహారమును, నిర్మలములైన దివ్యములైన రెండు వస్త్రములను, సుందరములైన అలంకారములను సీతకు ఇచ్చెను. 78

మూ. అవేక్షమాణా వైదేహీ ప్రదదౌ వాయుసూనవే 79
అవముచ్యాత్మనః కణ్ఠాద్ధారం జనకనన్దినీ.
అవైక్షత హరీన్ సర్వాన్ భర్తారం చ ముహుర్ముహుః. 80

ప్ర. అ. ("అవేక్షమాణా" ఇత్యాది శ్లోకార్ధానికి బదులు ప్రాచ్యప్రతిలో ఉన్న -

"అవేక్ష్య మైథిలీ చైవ హనుమన్తం ప్లవఙ్గమమ్"
అనుపాఠము బాగున్నది.)

జనకనన్దినీ=జనకుని కుమార్తెయైన, మైథిలీ=సీత, ప్లవఙ్గమమ్=వానరుడైన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, అవేక్ష్య=చూచి, ఆత్మనః=తనయొక్క, కణ్ఠాత్=కంఠమునుండి, హారమ్=హారమును, అవముచ్య=పైకి తీసి, సర్వాన్=సమస్తమైన, హరీన్=వానరులను, భర్తారం చ=భర్తను, ముహుర్ముహుః=మాటిమాటికి, అవైక్షత=చూచెను.

తా. జనకనందిని అయిన సీత హనుమంతుని వైపు చూచి, ఆ హారమును తన కంఠమునుండి తీసి ఆ వానరులందరి వైపూ, భర్త వైపూ మాటిమాటికి చూచెను. 79 - 80

మూ. తామిఙ్గితజ్ఞః సంప్రేక్ష్య బభాషే జనకాత్మజామ్,
ప్రదేహి సుభగే హారం యస్య తుష్టాసి భామిని. 81
తేజో ధృతిర్యశో దాక్ష్యం సామర్థ్యం వినయో నయః,
పౌరుషం విక్రమో బుద్ధిర్యస్మిన్నేతాని సర్వదా. 82

ప్ర. అ. ఇఙ్గితజ్ఞః=అభిప్రాయమును గుర్తించిన రాముడు, తామ్=ఆమెను, సంప్రేక్ష్య=చూచి, తామ్=ఆ, జనకాత్మజామ్=సీతను గూర్చి, బభాషే=పలికెను. సుభగే=సౌభాగ్యము గల, భామిని=ఓ సీతా, యస్య=ఎవనికి, తుష్టా=సంతోషించిన దానవు, అసి=అయి ఉన్నావో, యస్మిన్=ఎవనిలో, తేజః=తేజస్సు, ధృతిః=ధైర్యము, యశః=కీర్తి, దాక్ష్యమ్=నేర్పు, సామర్థ్యమ్=సామర్థ్యము, వినయః=వినయము, నయః=నీతి, పౌరుషమ్=పౌరుషము, విక్రమః=పరాక్రమము, బుద్ధిః=బుద్ధి, ఏతాని=

ఇవి, సర్వదా=ఎల్లప్పుడూ ఉన్నవో అతనికి, హారమ్=హారమును ప్రదేహి=ఇమ్ము.

తా. పరాభిప్రాయమును గుర్తించు సామర్థ్యము గల రాముడు సీతను చూచి ఇట్లనెను- "సౌభాగ్యవతియైన ఓ సీతా ! నీకు ఎవని విషయమునందు సంతోషమున్నదో, తేజస్సు, ధైర్యము, యశస్సు, నేర్పు, సామర్థ్యము, వినయము, నీతి, పౌరుషము, పరాక్రమము, బుద్ధి అను ఈ గుణములు ఎవనిలో ఎల్లప్పుడూ ఉన్నవో ఆతనికి ఈ హారమును ఇమ్ము." 81-82

మూ. దదౌ సా వాయుపుత్రాయ తం హారమసితేక్షణా,
హనూమాంస్తేన హారేణ శుశుభే వానరర్షభః, 83
చన్ద్రాంశుచయగౌరేణ శ్వేతాభ్రేణ యథాచలః.

ప్ర. అ. అసితేక్షణా=నల్లని నేత్రములు గల, సా=సీత, తం హారమ్=ఆ హారమును, వాయుపుత్రాయ=హనుమంతునకు, దదౌ=ఇచ్చెను. వానరర్షభః=వానరశ్రేష్ఠుడైన, హనూమాన్=హనుమంతుడు, చన్ద్రాంశుచయగౌరేణ=చంద్రుని కిరణసముదాయము వలె తెల్లగా ఉన్న, తేన హారేణ=ఆ హారముచేత, శ్వేతాభ్రేణ=తెల్లని మేఘముచేత, అచలః యథా=మేఘము వలె, శుశుభే=ప్రకాశించెను.

తా. నల్లని నేత్రములు గల ఆ సీత ఆ హారమును హనుమంతునకు బహూకరించెను. చంద్రుని కిరణముల సముదాయము వలె తెల్లగా నున్న ఆ హారమును ధరించిన వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు తెల్లని మేఘముతో పర్వతము ప్రకాశించినట్లు ప్రకాశించెను. 83

మూ. సర్వే వానరవృద్ధాశ్చ యే చాన్యే వానరోత్తమాః, 84
వాసోభిర్భూషణైశ్చైవ యథార్హం ప్రతిపూజితాః.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, వానరవృద్ధాశ్చ=వానరవృద్ధులు, యే=ఏ, అన్యే=ఇతరులైన, వానరోత్తమాః=వానర శ్రేష్ఠులున్నారో, వారు, యథార్హమ్=తగు విధముగా, వాసోభిః=వస్త్రములచేతను, భూషణైశ్చైవ=అలంకారములచేతను, ప్రతిపూజితాః=పూజింపబడిరి.

తా. వానరులలోని పెద్దవాళ్ళందరూ, వానరశ్రేష్ఠులూ కూడ వస్త్రములు, భూషణములు బహూకరించి తగు విధముగా సత్కరింపబడిరి.84

మూ. తతో ద్వివిదమైన్దాభ్యాం నీలాయ చ పరంతపః. 85
సర్వాన్ కామగుణాన్వీక్ష్య ప్రదదౌ వసుధాధిపః.

ప్ర. అ. తతః=పిమ్మట, పరంతపః=శత్రుసంహారకుడైన, వసుధాధిపః=రాముడు, వీక్ష్య=ఆలోచించి, మైన్దద్వివిదాభ్యామ్=మైందద్వివిదులకు, నీలాయ

చ=నీలునకు, సర్వాన్=సమస్తమైన, కామగుణాన్=కోరదగిన శ్రేష్ఠ వస్తువులను, ప్రదదౌ=ఇచ్చెను.

తా. పిమ్మట, శత్రు సంహారకుడైన రాముడు ఆలోచించి, మైందద్వివిదులకు, నీలునకు సమస్తమైన కోరదగిన వస్తువులను ఇచ్చెను. 85

మూ. విభీషణోఽథ సుగ్రీవో హనుమాన్ జామ్బవాంస్తథా, 86
సర్వే వానరముఖ్యాశ్చ రామేణాక్లిష్టకర్మణా,
మూ. యథార్హం పూజితాః సర్వే కామై రత్నైశ్చ పుష్కలైః, 87
ప్రహృష్టమనసః సర్వే జగ్ముర్ఏవ యథాగతమ్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, విభీషణః=విభీషణుడు, సుగ్రీవః=సుగ్రీవుడు, హనుమాన్=హనుమంతుడు, తథా=మరియు, జామ్బవాన్=జాంబవంతుడు, సర్వే=సమస్తమైన, వానరముఖ్యాశ్చ=వానర శ్రేష్ఠులు, సర్వే=అందరూ, అక్లిష్ట కర్మణా=శ్రమపడకుండగ పనులుచేయు, రామేణ=రామునిచేత, కామైః=కోరికల చేత, పుష్కలైః=సమృద్ధములైన, రత్నైః=రత్నములచేత, యథార్హమ్=తగు విధముగా, ప్రతిపూజితాః=పూజించబడినవారై, సర్వే=అందరూ, ప్రహృష్టమనసః=సంతోషించిన, మనస్సులు కలవారై, యథాగతమ్=వచ్చినట్లుగా, జగ్ముర్ఏవ=వెళ్లిరి.

తా. శ్రమపడకుండ పనులు చేయు రాముడు విభీషణుణ్ణి, సుగ్రీవుణ్ణి, హనుమంతుణ్ణి, జాంబవంతుణ్ణి, ప్రధానులైన వానరులందరినీ కోరదగిన వస్తువులు, పుష్కలములైన, రత్నములు ఇచ్చి తగు విధముగా సన్మానించెను. వాళ్ళందరూ చాల సంతోషించిన మనస్సులతో వచ్చినట్లు గానే తిరిగి వారి వారి స్థానములకు వెళ్లిరి. 86-87

మూ. నత్వా సర్వే మహాత్మానస్తతస్తే వానరర్షభాః, 88
విసృష్టాః పార్థివేన్ద్రేణ కిష్కిన్ధాం సముపాగమన్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మానః=మహాత్ములైన, తే=ఆ, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, సర్వే=అందరూ, నత్వా=నమస్కరించి, పార్థివేన్ద్రేణ=రాముని చేత, విసృష్టాః=విడవబడినవారై, కిష్కిన్ధామ్=కిష్కింధను, సముపాగమన్=చేరిరి.

తా. మహాత్ములైన ఆ వానర శ్రేష్ఠులందరూ రామునకు నమస్కరించి, ఆతని అనుజ్ఞ పొంది, కిష్కింధకు వెళ్ళిరి. 88

మూ. సుగ్రీవో వానరశ్రేష్ఠో దృష్ట్వా రామాభిషేచనమ్, 89
పూజితశ్చైవ రామేణ కిష్కిన్ధాం ప్రావిశత్పురీమ్.

ప్ర. అ. వానరశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, రామా

భిషేచనమ్=రాముని అభిషేకమును, దృష్ట్వా=చూచి, రామేణ=రామునిచేత, పూజితశ్చైవ=పూజించబడినవాడై, కిష్కిన్ధాం పురీమ్=కిష్కింధాపురమును, ప్రావిశత్=ప్రవేశించెను.

తా. వానర రాజైన సుగ్రీవుడు రామపట్టాభిషేకమహోత్సవము చూచి, రాముని సన్మానము పొంది కిష్కింధాపురమును ప్రవేశించెను. 89

మూ. విభీషణోఽపి ధర్మాత్మా సహ తైర్నైర్ఋతర్షభైః, 90
లబ్ధ్వా కులధనం రాజా లఙ్కాం ప్రాయాన్ మహాయశాః.

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడు, మహాయశాః=గొప్ప కీర్తి గల, రాజా=రాజైన, విభీషణః అపి=విభీషణుడు కూడ, కులధనమ్=కులధనమైన రాక్షసరాజ్యమును, లబ్ధ్వా=పొంది, తైః=ఆ, నైర్ఋతర్షభైః సహ=రాక్షసశ్రేష్ఠులతో కూడ, లఙ్కామ్=లంకను గూర్చి, ప్రాయాత్=వెళ్లెను.

తా. తన కులధనమును పొంది రాక్షసరాజైన ధర్మాత్ముడు గొప్ప కీర్తి గలవాడు అయిన విభీషణుడు కూడ ఆ రాక్షస శ్రేష్ఠులతో కలిసి లంకకు వెళ్లెను. 90

మూ. స రాజ్యమఖిలం శాసన్నిహతారిర్మహాయశాః, 91
రాఘవః పరమోదారః శశాస పరయా ముదా,
ఉవాచ లక్ష్మణం రామో ధర్మజ్ఞం ధర్మవత్సలః. 92

ప్ర. అ. మహాయశాః=గొప్ప కీర్తి గల, పరమోదారః=మిక్కిలి ఉదారస్వభావుడైన, సః రాఘవః=ఆ రాముడు, నిహతారిః=చంపబడిన శత్రువులు గలవాడై, అఖిలమ్=సమస్తమైన, రాజ్యమ్=రాజ్యమును, శాసన్=పరిపాలించుచు, పరయా=గొప్ప, ముదా=సంతోషముతో, శశాస=అనుభవించెను. ధర్మవత్సలః=ధర్మమునందు ప్రేమ గల, రామః=రాముడు, ధర్మజ్ఞమ్=ధర్మమెరిగిన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. గొప్ప కీర్తి గల, మిక్కిలి ఉదారస్వభావుడైన రాముడు శత్రువులను సంహరించి రాజ్యమునంతను పరిపాలించుచు ఆనందముతో అనుభవించెను. ధర్మమునందు అత్యాసక్తి గల ఆ రాము డొకనాడు ధర్మము నెరిగిన లక్ష్మణునితో ఇట్లు పలికెను. 91-92

మూ. ఆతిష్ఠ ధర్మజ్ఞ మయా సహేమాం
గాం పూర్వరాజాధ్యుషితాం బలేన,
తుల్యం మయా త్వం పితృభిర్ధృతా యా
తాం యౌవరాజ్యే ధురముద్వహస్వ. 93

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మములు తెలిసినవాడా! పూర్వరాజాధ్యుషితామ్=పూర్వ కాలపు రాజులచేత అధిష్ఠించబడిన, ఇమామ్=ఈ, గామ్=భూమిని, బలేన=బలముచేత, మయా సహ=నాతో కూడ, ఆతిష్ఠ=అధిష్ఠించుము. యా=ఏది, పితృభిః=మన పూర్వజులచేత, ధృతా=ధరింపబడినదో, తామ్=ఆ, ధురమ్=భారమును, త్వమ్=నీవు, మయా=నాతో, తుల్యమ్=సమానముగా, యౌవరాజ్యే=యౌవరాజ్యమునందు, ఉద్వహస్వ=మోయుము.

తా. ధర్మము నెరిగిన ఓ లక్ష్మణా! మన వంశమునకు చెందిన పూర్వరాజులు అధిష్ఠించిన ఈ భూమిని నీవు కూడ నాతో కలిసి, బలముచేత, పాలింపుము. మన పూర్వికులు ధరించిన ఈ రాజ్యభారమును, నీవు యౌవరాజ్యాభిషిక్తుడవై నాతో కలిసి మోయుము. 93

మూ. సర్వాత్మనా పర్యనునీయమానో
యదా న సౌమిత్రిరుపైతి యోగమ్,
నియుజ్యమానోఽ పి చ యౌవరాజ్యే
తతోఽభ్యషిఞ్చద్భరతం మహాత్మా. 94

ప్ర. అ. యౌవరాజ్యే=యౌవరాజ్యమునందు, నియుజ్యమానోఽపి=నియమించబడుచున్నను, సౌమిత్రిః=లక్ష్మణుడు, పర్యనునీయమానః=బ్రతిమాలుకొనబడినవాడైనను, యదా=ఎప్పుడు, సర్వాత్మనా=అన్ని విధముల, యోగమ్=అంగీకారమును, నోపైతి=పొందలేదో, తతః=అటుపిమ్మట, మహాత్మా=మహాత్ముడైన రాముడు, భరతమ్=భరతుణ్ణి, అభ్యషిఞ్చత్=అభిషేకించెను.

తా. యౌవరాజ్యమును అంగీకరింపుమని ఎంత బ్రతిమాలినను లక్ష్మణుడు ఏ విధముగానూ కూడ అందుకు అంగీకరించకపోవుటతో మహాత్ముడైన రాముడు భరతుణ్ణి యౌవరాజ్యమునందు అభిషేకించెను. 94

మూ. పౌణ్డరీకాశ్వమేధాభ్యాం వాజపేయేన చాసకృత్,
అన్యైశ్చ వివిధైర్యజ్ఞైరయజత్పార్థివాత్మజః. 95

ప్ర. అ. పార్థివాత్మజః=రాముడు, పౌణ్డరీకాశ్వమేధాభ్యామ్=పౌండరీకాశ్వమేధములచేతను, వాజపేయేన=వాజపేయయాగముచేత, వివిధైః=అనేకవిధములైన, అన్యైః=ఇతరములైన, యజ్ఞైః=యజ్ఞములచేత, అసకృత్=అనేకపర్యాయములు, అయజత్=దేవతలను పూజించెను.

తా. రాముడు అనేక పర్యాయములు పౌండరీకము, అశ్వమేధము, వాజపేయము, ఇంకా అనేక విధములైన యజ్ఞములు చేసెను. 95

మూ. రాజ్యం దశ సహస్రాణి ప్రాప్య వర్షాణి రాఘవః,
శతాశ్వమేధానాజహ్రే సదశ్వాన్ భూరిదక్షిణాన్. 96

ప్ర. అ. రాఘవః=రాముడు, దశసహస్రాణి= పదివేలు, వర్షాణి= సంవత్సరములను, రాజ్యమ్= రాజ్యమును, ప్రాప్య=పొంది, సదశ్వాన్=మంచి అశ్వములు గల, భూరిదక్షిణాన్=అధికమైన దక్షిణలు గల, శతాశ్వమేధాన్=నూరు అశ్వమేధములను, ఆజహ్రే=చేసెను.

తా. రాముడు పదివేల సంవత్సరములు రాజ్యము చేసి మంచి గుఱ్ఱములతో, అధికమైన దక్షిణలు ఇచ్చుచు నూరు అశ్వమేధయాగములు చేసెను. 96

మూ. ఆజానులమ్బిబాహుః స మహావక్షాః ప్రతాపవాన్,
లక్ష్మణానుచరో రామః శశాస పృథివీమిమామ్. 97

ప్ర. అ. ఆజానులమ్బిబాహుః=మోకాళ్ళవరకు వ్రేలాడుచున్న బాహువులు గలవాడు, మహావక్షాః=గొప్ప వక్షఃస్థలము గలవాడు, ప్రతాపవాన్=ప్రతాపవంతుడు అయిన, సః=ఆ, రామః=రాముడు, లక్ష్మణానుచరః=లక్ష్మణుడు అనుచరుడుగా కలవాడై, ఇమామ్=ఈ, పృథివీమ్=భూమిని, శశాస=పరిపాలించెను.

తా. ఆజానుబాహువు, విశాలమైన వక్షఃస్థలము కలవాడు, ప్రతాపవంతుడు అయిన ఆ రాముడు, తనకు లక్ష్మణుడు అనుచరుడై ఉండగా ఈ భూమినంతను పాలించెను. 97

మూ. రాఘవశ్చాపి ధర్మాత్మా ప్రాప్య రాజ్యమనుత్తమమ్,
ఈజే బహువిధైర్యజ్ఞైః ససుతభ్రాతృబాన్ధవః. 98

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, రాఘవశ్చాపి=రాముడు, అనుత్తమమ్=చాల ఉత్తమమైన, రాజ్యమ్=రాజ్యమును, ప్రాప్య=పొంది, ససుతభ్రాతృభాన్ధవః=పుత్రులతోను, సోదరులతోను బంధువులతోను కూడినవాడై, బహువిధైః=అనేకవిధములైన, యజ్ఞైః=యజ్ఞములచేత, ఈజే=దేవతలను పూజించెను.

తా. ధర్మాత్ముడైన రాముడు చాల ఉత్తమమైన రాజ్యమును పొంది, పుత్రులతోను, సోదరులతోను, బంధువులతోను కూడి అనేకవిధములైన యజ్ఞములు చేసెను. 98

మూ. న పర్యదేవన్విధవా న చ వ్యాలకృతం భయమ్,
న వ్యాధిజం భయం చాసీద్రామే రాజ్యం ప్రశాసతి. 99

ప్ర. అ. రామే=రాముడు, రాజ్యమ్=రాజ్యమును, ప్రశాసతి=పాలించుచుం

డగా, విధవాఃవిధవలు, న పర్యదేవన్=ఏడ్వలేదు. వ్యాలకృతమ్=క్రూరజంతువులచేత చేయబడిన, భయమ్=భయము, నాసీత్=లేకుండెను. వ్యాధిజమ్=వ్యాధులవలన కలిగిన, భయమ్=భయముకూడ, న=లేకుండెను.

తా. రాముడు రాజ్యమును పాలించిన కాలములో స్త్రీలు వైధవ్య దుఃఖమును పొందలేదు. క్రూరజంతువులవలన భయము కాని, వ్యాధులవలన భయము కాని లేకుండెను. 99

మూ. నిర్దస్యురభవల్లోకో నానర్థం కశ్చిదస్పృశత్,
న చ స్మ వృద్ధా బాలానాం ప్రేతకార్యాణి కుర్వతే. 100

ప్ర. అ. లోకఃలోకము, నిర్దస్యుఃదొంగలు లేనిది, అభవత్=ఆయెను. కశ్చిత్=ఎవ్వడూకూడ, అనర్థమ్=అనర్థమును, న అస్పృశత్=స్పృశించలేదు. వృద్ధాఃవృద్ధులు, బాలానామ్=చిన్నవాళ్ళకు, ప్రేతకార్యాణి=ప్రేతకార్యములను, న చ కుర్వతే స్మ=చేయలేదు.

తా. లోకములో దొంగలు లేకుండిరి. ఎవ్వనికీ కూడ ఏ అనర్థమూ కలగలేదు. పెద్దవాళ్లు చిన్నవాళ్ళకు ప్రేతకార్యము చేయు అవసర మెన్నడూ ఎక్కడా కలగలేదు. 100

మూ. సర్వం ముదితమేవాసీత్ సర్వో ధర్మపరోఽభవత్,
రామమేవానుపశ్యన్తో నాభ్యహింసన్ పరస్పరమ్. 101

ప్ర. అ. సర్వమ్=అంతా కూడ, ముదితమేవ=ఆనందముతో కూడినదిగానే, అసీత్=ఉండెను. సర్వఃప్రతీవాడు, ధర్మపరఃధర్మమునందు ఆసక్తి కలవాడు, అభవత్=ఆయెను. రామమేవ=రాముణ్ణే, అనుపశ్యన్తఃచూచుచు, పరస్పరమ్=పరస్పరమును, నాభ్యహింసన్=హింపించలేదు.

తా. అంతా ఆనందమయముగావే ఉండెను. అందరూ ధర్మపరులై ఉండిరి. రాముణ్ణే చూచుచు అనగా రాముని మనస్సుకు బాధ కలుగుము అను అభిప్రాయముతో లేదా రాము డెక్కడ శిక్షించునో అను భయముతో ప్రజలు ఒకరి నొకరు హింసించుకొనలేదు. 101

మూ. ఆసన్వర్షసహస్రాణి తథా పుత్రసహస్రిణః,
నిరామయా విశోకాశ్చ రామే రాజ్యం ప్రశాసతి. 102

ప్ర. అ. రామే=రాముడు, రాజ్యమ్=రాజ్యమును, ప్రశాసతి=పాలించుచుండగా, వర్షసహస్రాణి=వేలకొలది సంవత్సరములను, తథా=మరియు, పుత్రసహస్రిణఃవేలకొలది పుత్రులు కలవారై, నిరామయాఃరోగములు లేనివారై,

విశోకాశ్చ=శోకము లేనివారై ప్రజలు ఉండిరి.

తా. రాముడు రాజ్యము చేయుచున్న కాలములో ప్రజలు వేలకొలది సంవత్సరములు వేలకొలది పుత్రులతో రోగములు గాని, దుఃఖము కాని లేనివారై ఉండిరి. 102

మూ. రామో రామో రామ ఇతి ప్రజానామభవన్ కథాః,
రామభూతం జగదభూద్రామే రాజ్యం ప్రశాసతి. 103

ప్ర. అ. రామే=రాముడు, రాజ్యమ్=రాజ్యమును, ప్రశాసతి=రక్షించుచుండగా, రామః రామః రామః ఇతి=రాముడు, రాముడు, రాముడు అని, ప్రజానామ్=ప్రజలలో, కథాః=కథలు, అభవన్=అయినవి. జగత్=జగత్తు, రామభూతమ్=రామమయముగా, అభూత్=ఆయెను.

తా. ప్రజలు ఎక్కడ చూచినా రాముడు, రాముడు, రాముడు అని ఎల్లప్పుడూ రామున్ని గూర్చిన కథలు చెప్పుకొనిరి. రాముడు రాజ్యమును పాలించు కాలములో జగత్తు అంతా రామమయము అయిపోయెను. 103

మూ. నిత్యపుష్పా నిత్యఫలాస్తరవస్తత్ర నిర్వ్రణాః,
కామవర్షీ చ పర్జన్యః సుఖస్పర్శశ్చ మారుతః. 104

ప్ర. అ. తత్ర=అక్కడ, తరవః=వృక్షములు, నిత్యపుష్పాః=ఎల్లప్పుడూ పుష్పములు కలవి, నిత్యఫలాః=నిత్యమూ ఫలములు కలవి, నిర్వ్రణాః=వ్రణములు లేనివి అయి ఉండెను. పర్జన్యః=మేఘము, కాలవర్షీ=తగు కాలమునందు వర్షించునదిగాను, మారుతః=వాయువు, సుఖస్పర్శః=సుఖకరమైన స్పర్శ కలదికాను, ఉండెను.

తా. అప్పుడు వృక్షములు ఎట్టి వ్రణములు, అనగా క్రిమికీటాదులవలన గాయములు, లేక నిత్యము పుష్పఫలములతో నిండి ఉండెను. మేఘము తగిన కాలమునందు వర్షించుచుండెను. వాయువు స్పర్శ సుఖకరముగా ఉండెను.

మూ. బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః శూద్రా లోభవివర్జితాః,
స్వకర్మసు ప్రవర్తన్తే తుష్టాః స్వైరేవ కర్మభిః. 105
ఆసన్ ప్రజా ధర్మపరా రామే శాసతి నానృతాః.

ప్ర. అ. బ్రాహ్మణాః=బ్రాహ్మణులు, క్షత్రియాః=క్షత్రియులు, వైశ్యాః=వైశ్యులు, శూద్రాః=శూద్రులు, లోభవివర్జితాః=లోభముతో, దురాశతో, శూన్యులై, స్వైః=తమసంబంధమైన, కర్మభిరేవ=కర్మలచేతనే, తుష్టాః=సంతోషించుచున్నవారై, స్వకర్మసు=తమ తమ కర్మలయందు, ప్రవర్తన్తే=ప్రవర్తించుచుండిరి. రామే=రాముడు, శాసతి=పరిపాలించుచుండగా, ప్రజాః=ప్రజలు, ధర్మపరాః=ధర్మమునందు

ఆసక్తి కలవారుగా, ఆసన్=ఉండిరి. అనృతాఃఅసత్యపరులుగా, న=లేకుండిరి.

తా. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు దురాశ లేక తమ తమ పనులతోనే తృప్తి చెందుచు తన తమ కర్తవ్యములు చేసికొనుచుండిరి. రాముడు రాజ్యము పరిపాలించుచుండగా ప్రజలు ధర్మతత్పరులై, అసత్యమనేది లేక నివసించుచుండిరి. 105

మూ. సర్వే లక్షణసంపన్నాఃసర్వే ధర్మపరాయణాఃస

ప్ర. అ. రామాభిషేచనమ్=రామాభిషేకమువరకు ఉన్న ఈ కావ్యమును, శ్రుత్వా=విని, లోకే=లోకములో, పుత్రకామః=పుత్రులయందు కోరిక గల, మనుజః=మానవుడు, పుత్రాన్=పుత్రులను, ధనకామః=ధనమునందు కోరిక గలవాడు, ధనాని చ=ధనములను, లభతే వై=తప్పక పొందును. రాజా=రాజు, మహీమ్=భూమిని, విజయతే=జయించును. రిపూన్=శత్రువులను, అధితిష్ఠతి చ=అణగద్రొక్కి ఉండును.

తా. రాముని పట్టాభిషేకమువరకు ఉన్న ఈ గ్రంథము ఈ లోకములో వినినచో పుత్రులు కావలెనని కోరువాడు పుత్రులను, ధనము కావలె నని కోరువాడు ధనములను పొందును. రాజు భూమిని జయించి శత్రువులను అణగద్రొక్కివేయును. 109

మూ. రాఘవేణ యథా మాతా సుమిత్రా లక్ష్మణేన చ 110
భరతేన చ కైకేయీ జీవపుత్రాస్తథా స్త్రియః.
భవిష్యన్తి సదానన్దాః పుత్రపౌత్రసమన్వితాః. 111

ప్ర. అ. రాఘవేణ=రామునిచేత, మాతా=తల్లియైన కౌసల్య, యథా=ఎట్లో, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, సుమిత్రా చ=సుమిత్ర ఎట్లో, భరతేన చ=భరతునిచేత, కైకేయీ=కైకేయి ఎట్లో, తథా=అట్లే, స్త్రియః=స్త్రీలు, జీవపుత్రాః=జీవించి ఉన్న పుత్రులు కలవారై, పుత్రపౌత్రసమన్వితాః=పుత్రపౌత్రులతో కూడినవారై, సదానన్దాః=ఎల్లప్పుడూ ఆనందము కలవారు, భవిష్యన్తి=కాగలరు.

తా. కౌసల్య రామునిచేత ఎట్లు జీవపుత్ర (జీవించిన పుత్రుడు కలది) అయినదో, సుమిత్ర లక్ష్మణుని చేత ఎట్లు జీవపుత్ర అయినదో, కైకేయి భరతునిచేత ఎట్లు జీవపుత్ర అయినదో అట్లే ఈ ఆదికావ్యమును చదివిన లేదా వినిన స్త్రీలు జీవపుత్రులై, పుత్రపౌత్రులతో కూడినవారై ఎల్లప్పుడూ ఆనందముతో ఉందురు. 110 - 111.

మూ. శ్రుత్వా రామాయణమిదం దీర్ఘమాయుశ్చ విన్దతి,
రామస్య విజయం చైవ సర్వమక్లిష్టకర్మణః. 112

ప్ర. అ. ఇదమ్=ఈ, రామాయణమ్=రామాయణమును, అక్లిష్టకర్మణః=శ్రమపడకుండా పనులు చేయు, రామస్య=రామునియొక్క, సర్వమ్=సమస్తమైన, విజయం చైవ=విజయమును, శ్రుత్వా=విని, దీర్ఘమ్=దీర్ఘమైన, ఆయుశ్చ=ఆయుర్దాయమును కూడ, విన్దతి=పొందును.

తా. ఈ రామాయణకావ్యమును, అక్లిష్టకర్మయైన రాముని విజయవృత్తాంతమును అంతనూ వినిన మానవుడు దీర్ఘాయుర్దాయము కూడ పొందును. 112

మూ. శృణోతి య ఇదం కావ్యం పురా వాల్మీకినా కృతమ్,
శ్రద్దధానో జితక్రోధో దుర్గాణ్యతితరత్యసౌ. 113

ప్ర. అ. పురా=పూర్వము, వాల్మీకినా=వాల్మీకిచేత, కృతమ్=చేయ బడిన, ఇదం కావ్యమ్=ఈ కావ్యమును, యః=ఎవడు, శ్రద్దధానః=నమ్ముచు, జితక్రోధః=జయించబడిన కోపము గలవాడై, శృణోతి=వినునో, అసౌ=ఇతడు, దుర్గాణి=కష్టములను, అతితరతి=దాటును.

తా. పూర్వము వాల్మీకి రచించిన ఈ మహాకావ్యమును నమ్మకముతో, కోపమును జయించి వినువాడు కష్టములను దాటును. 113

మూ. సమాగమ్య ప్రవాసాన్తే రమన్తే సహ బాన్ధవైః,
శృణ్వన్తి య ఇదం కావ్యం పురా వాల్మీకినా కృతమ్. 114

ప్ర. అ. పురా=పూర్వము, వాల్మీకినా=వాల్మీకిచేత, కృతమ్=రచించబడిన, ఇదమ్=ఈ, కావ్యమ్=కావ్యమును, యే=ఎవరు, శృణ్వన్తి=విందురో, తే=వారు, ప్రవాసాన్తే=ప్రవాసము చివర, బాన్ధవైః సహ=బంధువులతో కూడ,సమాగమ్య=కలిసి, రమన్తే=సంతోషింతురు.

తా. పూర్వము వాల్మీకి రచించిన ఈ కావ్యమును విన్నవారు ప్రవాసాంతమునందు బంధువులతో కూడ కలసి ఆనందముగా ఉందురు. 114

మూ. తే ప్రార్థితాన్ వరాన్ సర్వాన్ ప్రాప్నువన్తీహ రాఘవాత్,
శ్రవణేన సురాః సర్వే ప్రీయన్తే సంప్రశృణ్వతామ్. 115

ప్ర. అ. తే=వాళ్లు, రాఘవాత్=రామునినుండి, ప్రార్థితాన్=కోరబడిన, సర్వాన్=సమస్తమైన, వరాన్=వరములను, ఇహ=ఇక్కడ, ప్రాప్నువన్తి=పొందుదురు. శ్రవణేన=వినుటచేత, సర్వే=సమస్తమైన, సురాః=దేవతలు, సంప్రశృణ్వతామ్=వినువారివిషయమున, ప్రీయన్తే=సంతోషింతురు.

తా. ఈ కావ్యమును విన్నవారు రామునినుండి కోరిన వరములన్నింటినీ పొందెదరు. దీనిని వినుటచేత దేవతలందరూ వినువారి విషయమున సంతోషింతురు. 115

మూ. వినాయకాశ్చ శామ్యన్తి గృహే తిష్ఠన్తి యస్య వై,
విజయేత మహీం రాజా ప్రవాసీ స్వస్తిమాన్ భవేత్. 116

ప్ర. అ. యస్య=ఎవనియొక్క, గృహే=గృహమునందు, వినాయకాః=వినాయకులు, దుష్టభూతాదులు, తిష్ఠన్తి=ఉందురో, వానియింట్లో, శామ్యన్తి=శాంతింతురు. రాజా =రాజు, మహీమ్=భూమిని, విజయేత=జయిం

చును. ప్రవాసీ=ప్రవాసములో ఉన్నవాడు, స్వస్థిమాన్=క్షేమము కలవాడు, భవేత్=అగును.

తా. దీనిని చదివినచో ఇంట్లో ఉన్న దుష్టభూతాదులు శాంతించును. రాజు భూమిని జయించును. ప్రవాసములో ఉన్నవాడు క్షేమముగా ఉండును.

మూ. స్త్రియో రజస్వలాః శ్రుత్వా పుత్రాన్ సూయురనుత్తమాన్,
పూజయంశ్చ పఠంశ్చైనమితిహాసం పురాతనమ్. 117
సర్వపాపైః ప్రముచ్యేత దీర్ఘమాయురవాప్నుయాత్.

ప్ర. అ. రజస్వలాః=రజస్వలలైన, స్త్రియః=స్త్రీలు, శ్రుత్వా=విని, అనుత్తమాన్=చాల ఉత్తములైన, పుత్రాన్=పుత్రులను, సూయుః=కనెదరు. పురాతనమ్=ప్రాచీనమైన, ఏనమ్=ఈ, ఇతిహాసమ్=ఇతిహాసమును, పూజయన్ చ=పూజించువాడు, పఠన్ చ=చదువువాడు, సర్వపాపైః=సమస్తపాపములచేత, ప్రముచ్యేత=విడువబడును. దీర్ఘమ్=దీర్ఘమైన, ఆయుః=ఆయుర్దాయమును, అవాప్నుయాత్=పొందును.

తా. రజస్వలలైన స్త్రీలు ఈ రామాయణమును విన్నచో చాల ఉత్తములైన పుత్రులను కనెదరు. పురాతనమైన ఈ ఇతిహాసము పూజించువాడు, చదువువాడు సమస్తపాపములనుండి విముక్తుడై దీర్ఘాయుర్దాయమును పొందును.

మూ. ప్రణమ్య శిరసా నిత్యం శ్రోతవ్యం క్షత్రియైర్ద్విజాత్. 118
ఐశ్వర్యం పుత్రలాభశ్చ భవిష్యతి న సంశయః.
రామాయణమిదం కృత్స్నం శృణ్వతః పఠతః సదా. 119

ప్ర. అ. క్షత్రియైః=క్షత్రియులచేత, శిరసా=శిరస్సుచేత, ప్రణమ్య=నమస్కరించి, ద్విజాత్=బ్రాహ్మణునినుండి, శ్రోతవ్యమ్=వినదగినది. కృత్స్నమ్=సమస్తమైన, ఇదమ్=ఈ, రామాయణమ్=రామాయణమును, సదా=ఎల్లప్పుడు, శృణ్వతః=వినుచున్నవానికి, పఠతః=చదువుచున్నవానికి, ఐశ్వర్యమ్=ఐశ్వర్యము, పుత్రలాభశ్చ=పుత్రలాభము, భవిష్యతి=కాగలదు, సంశయః=సంశయము, న=లేదు.

తా. క్షత్రియుడు శిరస్సు వంచి నమస్కరించుచు ఎల్లప్పుడూ దీనిని బ్రాహ్మణునినుండి వినవలెను. ఈ రామాయణమునంతనూ ఎల్లప్పుడూ వినువానికి చదువువానికి ఐశ్వర్యము, పుత్రలాభము కలుగును. సంశయము లేదు. 118 - 119

మూ. ప్రీయతే సతతం రామః సహి విష్ణుః సనాతనః,
ఆదిదేవో మహాబాహుర్హరిర్నారాయణః ప్రభుః. 120
సాక్షాద్రామో రఘుశ్రేష్ఠః శేషో లక్ష్మణ ఉచ్యతే.

ప్ర. అ. రామః=రాముడు, సతతమ్=ఎల్లప్పుడూ, ప్రీయతే=సంతోషించును. సః=అతడు, సనాతనః= నిత్యుడైన, విష్ణుః హి=విష్ణువు కదా. రఘుశ్రేష్ఠః=రఘువంశశ్రేష్ఠుడైన, రామః=రాముడు, సాక్షాత్=సాక్షాత్తు, ఆదిదేవః=ఆదిదేవుడు, మహాబాహుః=గొప్ప బాహువులు కలవాడు, హరిః=సర్వపాపహరుడు, ప్రభుః=ప్రభువూ అయిన, నారాయణః=నారాయణుడు. లక్ష్మణః=లక్ష్మణుడు, శేషః=ఆదిశేషుడుగా, ఉచ్యతే=చెప్పబడుచున్నాడు.

తా. దీనిని చదువుటచేత రాముడు ఎల్లప్పుడూ సంతోషించును; అనుగ్రహించును. అతడు నిత్యుడైన విష్ణువు కదా. రఘువంశమునందు శ్రేష్ఠుడైన రాముడు సాక్షాత్తు ఆదిదేవుడు, మహాబాహువు, పాపహారి, ప్రభువు అయిన నారాయణుడే. లక్ష్మణుడు ఆదిశేషుడు. 120

మూ. ఏవమేతత్పురావృత్తమాఖ్యానం భద్రమస్తు వః, 121
ప్రవ్యాహరత విస్రబ్ధం బలం విష్ణోః ప్రవర్ధతామ్.

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, పురా=పూర్వము, వృత్తమ్=జరిగిన, ఏతత్=ఈ, ఆఖ్యానమ్=ఆఖ్యానమును, విస్రబ్ధమ్=నిర్భయముగా, ప్రవ్యాహరత=చెప్పుడు. వః=మీకు, భద్రమ్=క్షేమము, అస్తు=అగుగాక. విష్ణోః=విష్ణువుయొక్క, బలమ్=బలము, ప్రవర్ధతామ్=వృద్ధిపొందుగాక.

తా. ఓ జనులారా ! పూర్వము ఈ విధముగా జరిగిన ఈ ఇతిహాసమును అడిగినవారికి నిర్భయముగా లేదా దృఢవిశ్వాసముతో చెప్పుడు. మీకు క్షేమ మగు గాక. విష్ణువు బలము వృద్ధి చెందుగాక. 121

మూ. దేవాశ్చ సర్వే తుష్యన్తి గ్రహణాచ్ఛ్రవణాత్తథా. 122
రామాయణస్య శ్రవణే తుష్యన్తి పితరః సదా.

ప్ర. అ. గ్రహణాత్=ఈ కావ్యమును గ్రహించుటవల్లను, తథా=మరియు, శ్రవణాత్=వినుట వలనను, సర్వే=సమస్తమైన, దేవాః చ=దేవతలు కూడ, తుష్యన్తి=సంతోషింతురు. రామాయణస్య=రామాయణముయొక్క, శ్రవణే=శ్రవణమునందు, పితరః=పితృదేవతలు, సదా=ఎల్లప్పుడు, తుష్యన్తి=సంతోషింతురు.

తా. ఈ రామాయణమును పఠించినా, వినినా దేవతలు అనుగ్రహింతురు. రామాయణమును వినుటచే పితృదేవతలు సంతోషింతురు.

మూ. భక్త్యా రామస్య యే చేమాం సంహితామృషిణా కృతామ్, 123
యే లిఖన్తీహ చ వరాస్తేషాం వాసస్త్రివిష్టపే.

ప్ర. అ. ఋషిణా=వాల్మీకిమహర్షిచేత, కృతామ్=రచించబడిన,

ఇమామ్=ఈ, రామస్య=రామునియొక్క, సంహితామ్=సంహితను, భక్త్యా=భక్తితో, లిఖన్తి చ=వ్రాస్తారో, తేషామ్=వారికి, త్రివిష్టపే=స్వర్గమునందు, వాసః=నివాసము.

తా. వాల్మీకిమహర్షి రచించిన రామునికి సంబంధించిన ఈ సంహితను భక్తి పూర్వకముగా వ్రాయు నరులకు స్వర్గమునందు నివాసము లభించును.123

మూ. కుటుమ్బవృద్ధిం ధనధాన్యవృద్ధిం
స్త్రియశ్చ ముఖ్యాః సుఖముత్తమం చ,
శ్రుత్వా శుభం కావ్యమిదం మహార్థం
ప్రాప్నోతి సర్వాం భువి చార్థసిద్ధిమ్. 124

ప్ర. అ. మహార్థమ్=గొప్ప అర్థము గల, శుభమ్=శుభమైన, కావ్యమ్=కావ్యమును, శ్రుత్వా=విని, కుటుమ్బవృద్ధిమ్=కుటుబవృద్ధిని, ధనధాన్యవృద్ధిమ్=ధనధాన్యవృద్ధిని, ముఖ్యాః=ముఖ్యులైన, స్త్రియశ్చ=స్త్రీలను, ఉత్తమమ్=ఉత్తమమైన, సుఖం చ=సుఖమును, భువి=భూలోకమునందు, సర్వామ్=సమస్తమైన, అర్థసిద్ధిం చ=కార్యసిద్ధిని, ప్రాప్నోతి=పొందును.

తా. గొప్ప అర్థము గల శుభకరమైన ఈ కావ్యమును చదివినవాడు కుటుంబాభివృద్ధిని, ధనధాన్యసమృద్ధిని, ఉత్తమస్త్రీలను, గొప్ప సుఖమును, ఈ భూలోకములో సకలకార్యసిద్ధిని పొందును. 124

మూ. ఆయుష్యమారోగ్యకరం యశస్యం
సౌభ్రాతృకం బుద్ధికరం శుభం చ,
శ్రోతవ్యమేతన్నియమేన సద్భి
రాఖ్యానమోజస్కరమృద్ధికామైః. 125

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే
యుద్ధకాణ్డే అష్టావింశత్యధిక శతతమః సర్గః.

ప్ర. అ. బుద్ధికామైః=సమృద్ధిని కోరు, సద్భిః=సత్పురుషులచేత, ఆయుష్యమ్=ఆయుర్దాయవర్ధకము, ఆరోగ్యకరమ్=ఆరోగ్యము నిచ్చేది, యశస్యమ్=కీర్తిని ఇచ్చేది, సౌభ్రాతృకమ్=భ్రాతృప్రేమను కలిగించేది, బుద్ధికరమ్=సద్బుద్ధిని ఇచ్చేది, శుభం చ=శుభకరము, ఓజస్కరమ్=కాంతిని కలిగించేది అయిన, ఏతత్=ఈ, ఆఖ్యానమ్=ఆఖ్యానము, నియమేన=నియమముచేత, శ్రోతవ్యమ్=వినదగినది.

తా. ఈ ఆఖ్యానము ఆయుర్దాయమును వృద్ధి పొందించును, ఆరోగ్యమును ఇచ్చును. కీర్తిని కలిగించును. సోదరప్రేమను పెంచును. సద్బుద్ధిని కలిగించును. శుభకరము. గొప్ప తేజస్సును వృద్ధిచేయును. అట్టి ఈ శ్రీమద్రామాయణమును సమృద్ధిని కోరు సత్పురుషులు నియమపూర్వకముగా వినవలెను. 125

పుల్లెల శ్రీరామచంద్రుడు రచించిన
"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానమునందు యుద్ధకాండలో నూట ఇరవై ఎనిమిదవ సర్గ సమాప్తము.

యత్కృపాలేశసంసర్గాద్వ్యాఖ్యేయం రచితా మయా,
తస్యైవ జానకీజానేః పదయోరియమర్ప్యతే.
దేవతానుగ్రహః పిత్రోస్తపశ్చాచార్యసత్కృపా,
కర్తాస్మద్గర్హితజాతస్య కరణం కేవలం వయమ్.

శ్రీః శ్రీః శ్రీః

## వ్యాఖ్యాయాః రచయితుః వంశాదేః పరిచయః

శ్రీమద్గోదావరీస్రోతఃపరిక్షిప్తా తిపృష్వపి,
దిక్ష్వబ్ధినా చ పూర్వస్యాం దిశాయాం సంపరీవృతా. 1

అచ్ఛగోదావరీవారివాహినీభిః సమన్తతః,
కుల్యాభిః పర్వసస్యాఘశ్యామతాముపలమ్భితా. 2

నారికేలామ్రపనసకదలీవనశోభితా,
ఆన్ధ్రేష్వసీమసౌభాగ్యా "కోనసీమా" విరాజతే. 3

విజృమ్భమాణే తౌరుష్కదౌరాత్మ్యే, ధర్మవిప్లవే,
మహత్యుపస్థితే, పూర్వం వేదసంరక్షణేచ్ఛుభిః. 4

రాజభిః శ్రోత్రియా నైకే యస్యాముపనివేశితాః,
పుపుషుర్వైదికం ధర్మం యజనాదిపరాశ్చిరమ్. 5

గోదావర్యుపనద్యాశ్చ కౌశిక్యాః పావనే తటే,
సోమేశ్వరజటాగ్రేన్దుసుధాధారాభిరాప్లుతః. 6

పురా గృహే గృహే వేదపాఠఘోషానునాదితః,
"ఇన్దుపల్లి"రితి ఖ్యాతః గ్రామో ఽస్తీన్దుఫలీ మహాన్. 7

తైత్తిరీయయజుఃశాఖాధ్యేతౄణాం వృత్తశోభినామ్,
శ్రితాపస్తమ్బసూత్రాణాం కుణ్డినానాం చ గోత్రతః. 8

జనుఃకృతిపవిత్రాణాం పాత్రాణాం రాజసత్కృతేః,
వంశో ఽస్తి పుల్లెలోపాహ్వవిదుషాం పాపవిద్విషామ్. 9

తత్రాసీద్రామచన్ద్రాఖ్యో వేదశాస్త్రాబ్ధిపారగః,
లేభే యః పాణ్డితీహృష్టాత్ పెద్దాపురనరేన్ద్రితః. 10

'జమీందారీం' 'మహారాజశ్రీ' త్యాదిబిరుదాఞ్చితామ్,
విశాలాం కౌశికీతీరే భువం సుక్షేత్రమణ్డితామ్. 11

వంశేఽస్య వీరభద్రావధాన్యభూద్ఘనపారగః,
బృన్దాన్ విద్యార్థినామష్టాదశ యోఽధ్యాపయత్సుధీః. 12

వేదం ఘనాన్తమప్యష్టాదశవారం నిజే గృహే,
అశనావాసవసనైః పుత్రవత్పరిపాలయన్. 13

తస్యాసీత్తనయః సూర్యనారాయణసుధీర్యమీ,
అధీతవేదో జనకాత్ స్వధర్మైకపరాయణః. 14

నృసింహశాస్త్రీ తస్యాసీజ్జ్యేష్ఠోఽధీతశ్రుతిః సుతః,
సత్యనారాయణః శాస్త్రీ యవీయాంస్తనయోఽభవత్. 15

యః శబ్దశాస్త్రే వేదాన్తే నిష్ణాతో జ్యోతిషే తథా,
శ్రీరామచన్ద్రపాదాబ్జచఞ్చరీకన్మనా మునిః. 16

ధర్మమార్గైకనిరతః సర్వలోకహితేచ్ఛకః,
సదాచారో యథాలాభపరితుష్టస్తపోధనః. 17

పూతో రామాయణానేకవారపారాయణక్రమైః,
శ్రీరామానుగ్రహసంక్రాన్తిసంరక్షితనిజాశ్రితః. 18

యస్యార్ధాఙ్గీ సత్యమామ్బా వేదసంమితభర్తృవాక్,
గౌరీలోకమగాత్పుణ్యం విశ్రాన్తా యస్య హస్తయోః. 19

శ్రీసత్యనారాయణస్య తస్య సన్తి మనీషిణః,
పుత్రౌ శ్రీరామచన్ద్రశ్చ శ్రీకృష్ణః సద్గుణాకరః. 20

సూర్యకాన్తా చ లక్ష్మీకాన్తాభిధా శేషమామ్బికా,
అన్నపూర్ణేతి పుత్र्యశ్చ చతస్రో ధర్మతత్పరాః. 21

స త్యక్త్వేన్దుఫలీగ్రామం త్రింశేఽబ్దే వయసః సుధీః,
ఐనవల్ల్యాఖ్యసద్గ్రామే న్యవసత్సకుటుమ్బకః. 22

విరాజతే జగత్ఖ్యాతా యత్ర సిద్ధివినాయకః,
స్మృతిమాత్రేణ భక్తేభ్యః కార్యసిద్ధిప్రదాయకః. 23

శ్రీరామచన్ద్రనామాసౌ పితృభ్యాం ప్రేమలాలితః,
బాల్యే పితుస్తతః సుబ్బరాయశాస్త్రిమహాబుధాత్. 24

కొంపెల్లోపాహ్వయాల్లబ్ధ్వా శబ్దశాస్త్రాదికం తతః,
సంస్కృతోచ్చకలాశాలాం ప్రాప్య మద్రపురీగతామ్. 25

మాన్యానాం శ్రీరామచన్ద్రదీక్షితానాం, చ పోలగమ్
రామశాస్త్రిబుధేన్ద్రాణాం, కృష్ణమూర్త్యార్యశాస్త్రిణామ్. 26

శ్రీమల్లక్ష్మణశాస్త్ర్యాఖ్యబుధేన్ద్రాణామనుగ్రహాత్,
గన్ధం కించిదివాఘ్రూసీద్వేదాన్తాదేర్మనోహరమ్. 27

సంస్కృతేఽలభతోపాధిం స "వేదాన్తశిరోమణిమ్",
"విద్వాన్" ఇత్యాన్ధ్రభాషాయాం "యం ఏ" డిగ్రీశ్చ సంస్కృతే,

హిన్ద్యాం, తథాంగ్లభాషాయాం ప్రాప్యాథార్యేన్ద్రశర్మణామ్,
ప్రసాదేనోష్మానియాతః ప్రాప్నోత్ "పీహెచ్డీ"మపి. 29

కాశ్యామధీతశాస్త్రస్య శబ్దశాస్త్రే పితుర్గురోః,
ఉపాయంస్త సుతాం మంగిపూడి వేంకటశాస్త్రిణః. 30

దారాశ్చేమే గుణోదారాః సుబ్బలక్ష్మీర్వినీతధీః,
జ్యాయసీ తనయా సత్యా శారదా చ కనీయసీ. 31

సత్యానారాయణః శాస్త్రీ సుతోఽపత్యేషు మధ్యమః,
పర్వే సౌహార్దభరితాః వర్ధయన్తి సదా ముదమ్. 32

ఆదౌ చ పాఠశాలాయామున్నతాయాం మలిక్‌పురే,
అభూదధ్యాపకో వర్షత్రితయం సంస్కృతస్య సః. 33

తతోఽమలాపురకలాశాలాయాం నవ వత్సరాన్,
తతశ్చోస్మానియావిశ్వవిద్యాలయనియోగగః. 34

పఞ్చ వర్షాణ్యేకశిలాపుర్యామధ్యాపయత్తతః,
హైదరాబాదనగరం ప్రాప్య చాచార్యతాదిభాక్. 35

చిరమున్మానియావిశ్వవిద్యాలయమసేవత,
పాఠవైర్గ్రన్థరచవైర్గ్రన్థసంపాదనాదిభిః. 36

మధ్యే చ పఞ్చషాన్మాసాన్ ప్రాప్నోదాచార్యతాపదమ్,
విశ్వవిద్యాలయే శ్రీమద్వేఙ్కటేశ్వరసంనిధౌ. 37

సేవావృత్తేశ్చ విశ్రాన్తః సోఽద్యాధ్యేతి యథారుచి,
తాంస్తాన్ గ్రన్థాన్ సదా రామపాదాబ్జనివిష్టధీః. 38

"పాణ్డితీం సంస్కృతే శాస్త్రవైశారద్యం"ప్రశంసతా,
సంమానితోఽభవద్రాష్ట్రపతినా భారతస్య సః. 39

"అన్ధ్రప్రదేశసాహిత్యాకాడమ్యా"మానితోఽభవత్,
నైకాలంకారశాస్త్రాన్ధ్రగ్రన్థానాలక్ష్య విర్మితావ్. 40

అమావయచ్చ తెలుగువిశ్వవిద్యాలయోఽపి తమ్,
గైర్వాణవాణీసాహిత్యపాణ్డిత్యాదిప్రశంపకః. 41

"గీతాఞ్జలి"ర్నాటకం చ తత్ "సుసంహతభారతమ్,"
తప్యోత్తరప్రదేశస్తసర్వకారపురస్కృతే. 42

రసగఙ్గాధరామర్శి గ్రన్థోఽప్యాఙ్గ్ల్యాం వినిర్మితః,
భారతప్రాచ్యపరిషత్పురస్కారేణ పత్కృతః. 43

లక్షరూప్యాత్మికాం "విశ్వభారతీ"తి పురస్కృతిమ్,
ప్రాప్నోదుదక్‌ప్రదేశస్థాత్ సంస్థానాత్ సంస్కృతస్య సః. 44

గుర్వనుగ్రహతోఽగ్రథ్నాద్ గ్రన్థానాం పఞ్చసప్తతిమ్,
నిబన్ధాన్ శతశశ్చాపి న్యబధ్నాన్నాద్విద్వదాదృతాన్. 45

సోఽహం శ్రీరామచన్ద్రాఖ్యః శ్రీరామానుగ్రహభాజనమ్,
న్యబధ్నాం రామచన్ద్రాం తం విశ్వవ్యాప్తం ప్రభుం హృది. 46

స ఏవ రామో విశ్వాత్మా విలేఖయతి సర్వదా,
కరణేన మయా సర్వం నాస్తి మే కాపి కర్తృతా. 47

శ్రీమత్పమిడిఘణ్టాన్వవాయక్షీరాబ్ధిచన్ద్రమాః,
అస్తి కోదణ్డరామయ్యసుధీర్ధర్మనివిష్టధీః. 48

భద్రాచలేఽభ్యాసత్రం సంస్థాప్య యత్పూర్వజైర్మహీ,
అనేక 'యూకర్' ప్రమితా రామసేవార్థమర్పితా. 49

యోఽవలమ్బ్య చిరం న్యాయవాదితాం ధర్మసంమతామ్,
న్యాయాధీశపదం ప్రాప్నోదుచ్చన్యాయాలయే శుచిః. 50

రామభక్తాగ్రణీర్నిత్యం సముపాసితసజ్జనః,
కాలం నయతి సద్గ్రన్థపఠనైర్ధర్మచిన్తనైః. 51

శ్రీమత్కోదణ్డరామయ్యసుధియా తేన చోదితః,
రామాయణస్య వ్యదధాం వ్యాఖ్యామాన్ధ్యాం యథామతి. 52

శ్రీమద్రామాయణస్యేయం పాఠమాదృత్య దాక్షిణమ్,
వ్యాఖ్యా వినిర్మితా భూయాద్భూయస్యై సహృదాం ముదే. 53

అహం యదల్పప్రజ్ఞోఽపి నిర్విఘ్నం తామపూరయమ్,
తత్ర కోదణ్డరామయ్యసత్సంకల్పః పరం బలమ్. 54

పుష్టార్థా మధురా దివ్యా శ్రీరామచరితాశ్రితా,
లోకోత్తరమహానన్దభూమిరాదికవేః కృతిః. 55

అవాప్యాద్య యథావత్తామారోప్యార్థాన్ స్వకల్పితాన్,
కేచిత్ప్రఖ్యాపయన్త్యేవాం రహస్యార్థాఘగర్భితామ్. 56

అద్వైతిభిర్ద్వైతిభిశ్చ విశిష్టాద్వైతిభిస్తథా,
శైవైః శాక్తైర్యోగిభిశ్చ కల్ప్యన్తేఽర్థాః స్వసంమతాః. 57

సన్తి ప్రామాణికా గ్రన్థాస్తత్తదాచార్యనిర్మితాః,
పఠన్తు పాఠయన్త్వేతాన్ కిం తదర్థోఽత్ర రోప్యతే. 58

ఈక్షన్తే ప్రతిసాహస్రం గాయత్ర్యక్షరమాదితః,
దర్శయన్తోఽక్షరం వా తత్ఖణ్డం వా తత్ర కేచన. 59

సుస్పష్టమర్థం సంత్యజ్య వ్యాఖ్యాతారశ్చ కేచన,
విపరీతాన్ బహూనర్థాన్ కల్పయన్తి స్వమేధయా. 60

"శ్లోకో విరచితో ఽర్థోఽస్మిన్ నిక్షేప్తవ్య"ఇతీరితమ్,
ప్రసిద్ధం తద్వదేవేదం నానార్థపరికల్పనమ్. 61

వ్యాఖ్యాయామస్మదీయాయామీదృగర్థగవేషిణః,
నిరాశాః సర్వ ఏవ స్యుః క్షన్తవ్యాస్తైర్వయం జనైః. 62

యుద్ధకాణ్డాన్తమేవ స్యాద్రామాయణమియం కృతిః,
వాల్మీకే, రుత్తరం కాణ్డం నేతి నిశ్చినుమో వయమ్. 63

గతాః సర్వేఽభిషేకాన్తే వానరాద్యా గృహానితి,
వర్ణితం యుద్ధకాణ్డాన్తే ఫలశ్రుతిరపీరితా. 64

పునః కుతో వా సంప్రాప్తా వావరా రాక్షసాశ్చ తే,
అయోధ్యాం, పునరేతేషాం కథం ప్రతినివర్తనమ్. 65

అగస్త్యో మునిభిః సార్ధమయోధ్యామగమత్కిల,
కుతో విన్ధ్యాచలో నోదతస్థౌ తం సమయం స్మరన్. 66

"పౌలస్త్యవధ" మిత్యన్యన్నామాస్యాః ప్రథితం కృతేః,
"పౌలస్త్యచరితం" హి స్యాదుత్తరే కాణ్డ ఆదృతే. 67

లోకోత్తరా ష్టా వాల్మీకేర్వర్ణనానైపుణీ పరా,
రీతిశ్చ మధురా రమ్యా మృగ్యే హ్యుత్తరకాణ్డకే, 68

శుశోచ యాం హృతాం రామో వనే సీతాం తథా తదా,
కుతో నాతిశుశోచైనాం త్యక్త్వాప్యనపరాధినీమ్. 69

స్యాన్నామ వృత్తిః శూద్రస్య త్రైవర్ణ్యజనసంశ్రయః,
త్యక్తైవైతాం చేత్తపః కుర్యాత్కో వా దోషోఽత్ర చిన్త్యతామ్. 70

పాపత్వేఽప్యస్య రాజా వా తద్బన్ధుర్వాస్తు దుఃఖభాక్,
పాపేనావ్యకృతేన స్యాత్కథం విప్రసుతక్షయః. 71

నైవ త్రైవర్ణికాసేవా పాపహేతుర్యతో గుహః,
మిత్రం రామస్య రాజాసీన్న తు త్రైవర్ణ్యసేవకః. 72

గృధ్రోలూకయతిశ్వానాద్యుపాఖ్యానాదికం యథా,
భుసుణ్డ్యానన్దరామాయణాదిగాశ్చ యథా కథాః. 73

తథా శమ్బూకవృత్తాన్తః కల్పితో నాత్ర సంశయః,
గుహమిత్రం కథం రామో హన్యాచ్ఛూద్రం నిరాగసమ్. 74

సుతౌ కుశలవౌ జ్ఞాత్వా రామస్తాభ్యాం తతోఽశృణోత్,
భావిస్వదేహత్యాగాదీత్యేతన్నైవోపపద్యతే. 75

మహాభారతగే రామోపాఖ్యానే నైవ దృశ్యతే,
కథోత్తరస్య కాణ్డస్య, పురాణేషు తు కేషుచిత్. 76

విష్ణుధర్మోత్తరాద్యేషు దృశ్యతే చ యథాతథమ్,
పౌలస్త్యచరితాదీతి తతః సంగృహ్య కేనచిత్. 77

దృబ్ధం రామాయణస్యాన్తే బహోః కాలాత్పురైవ తత్,
భాసాదర్వాక్కాలిదాసాత్పూర్వమేవాత ఏవ హి. 78

న కించిన్నిరమాద్భాసో రూపకం తేన వస్తునా,
కథం జహ్యాత్కథామేతాం స శోకేన పరిప్లుతామ్. 79

ఏతైర్హేతుభిరన్యైశ్చ నైవ వాల్మీకికర్తృకమ్,
ఉత్తరం కాణ్డమిత్యేవ దృఢం విశ్వసిమో వయమ్. 80

తథాప్యస్యాపి కాణ్డస్య వ్యాఖ్యాస్మాభిర్వినిర్మితా,
శ్రద్ధాలవోఽత్ర కతిచిద్భవేయురితి చిన్తయా. 81

శ్రీరామానుగ్రహాత్ పిత్రోరాశిషా గుర్వనుగ్రహాత్,
శ్రీమత్కోదణ్డరామయ్యసత్సంకల్పబలాత్తథా. 82

వ్యాఖ్యాం సమాపితామేతాం జగజ్జన్మాదిహేతవే,
సర్వదేవాధిదేవాయ బ్రహ్మవిష్ణుశివాత్మనే. 83

శక్తిసన్దోహరూపాయ సర్వసద్గుణశాలినే,
భక్తరక్షదీక్షాయ శ్రీరామాయార్పయామ్యహమ్. 84

శ్రీమద్రామాయణవ్యాఖ్యాం విరచ్యాఖిలసుగ్రహామ్,
యత్పుణ్యమాప్నవం తేన ప్రీయతాం పరమేశ్వరః. 85

శ్రీః శ్రీః శ్రీః

T. R. కృష్ణాచార్య సంపాదకులుగా, T. R. వెంకోబాచార్య ప్రకాశకులుగా, 1930 లో మద్రాసు హిందీ ప్రచార ప్రెస్సులో ముద్రించబడిన శ్రీమద్రామాయణంలో ఈ శ్లోకం కనిపిస్తున్నది.

మిత్రాణి ధనధాన్యాని ప్రజానాం సమ్మతాని హ,
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.

# మన దేశంలో వివిధభాషల్లో వెలువడిన కొన్ని రామాయణాలు

## తెలుగు భాషలో

1. రంగనాథరామాయణం - గోన బుద్ధారెడ్డి
2. భాస్కరరామాయణం - పులకిక్ల భాస్కరుడు
3. అనర్ఘరాఘవం - మురారి
4. ప్రసన్నరాఘవం - జయదేవుడు
5. మొల్లరామాయణం - మొల్ల
6. అచ్చతెనుగు రామాయణం - కూచిమంచి తిమ్మన
7. వరదరాజ రామాయణం - కట్టా వరదరాజన్
8. కృష్ణరామాయణం - శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
9. ధర్మసారరామాయణం - జనమంచి శేషాద్రిశర్మ
10. ఆంధ్ర శ్రీమద్రామాయణం - జనమంచి శేషాద్రిశర్మ
11. మానికొండ రామాయణం - మానికొండ సత్యనారాయణశాస్త్రి
12. గోపీనాథరామాయణం - గోపీనాథము వేంకటకవి
13. రామాభ్యుదయం - అయ్యలరాజు రామభద్రుడు
14. గోవిందరామాయణం - ఆత్మకూరు గోవిందాచార్యులు
15. జగన్నాథరామాయణం - తంగిరాల జగన్నాధశాస్త్రి
16. ఆనందరామాయణం - గుండు లక్ష్మణకవి (పద్యాలు)
17. ఆనందరామాయణం - నూతలపాటి పేర్రాజు
18. మాలికారామాయణం - ఆకుండి వెంకటశాస్త్రి మొ. ఆర్గురు
19. అధ్యాత్మరామాయణం - కంచర్ల శరభకవి
20. అధ్యాత్మరామాయణం - పురాణపండ రామమూర్తి
21. అధ్యాత్మరామాయణం - మునిపల్లి సుబ్రహ్మణ్యకవి
22. అధ్యాత్మరామాయణం - కాణాదము పెద్దన సోమయాజి
23. అధ్యాత్మరామాయణం - బులుసు వేంకటేశ్వర్లు
24. అధ్యాత్మరామాయణం - శ్రీమతి మామిడమ్మ సుభద్రాంబ
25. నిర్వచనోత్తరరామాయణం - తిక్కన సోమయాజి
26. ఉత్తరరామాయణం - పెన్మత్స సత్యనారాయణరాజు
27. ఉత్తరరామాయణం - కంకంటి పాపరాజు

28. శ్రీమద్రామాయణం - వావిలకొలను సుబ్బారావు (వాసుదాసు)
29. ఉత్తరరామాయణం (విమర్శ) - యం. పాండురంగారావు
30. రఘునాథ రామాయణం (బాలకాండ)
31. సుభద్రారామాయణం - శ్రీమతి సిరము సుభద్రాంబ
32. సరస్వతీరామాయణం - శ్రీమతి చేబ్రోలు సరస్వతి
33. యోగానందరామాయణం - చిల్లరిగె యోగానందయ్య
34. రామకథారసవాహిని - భగవాన్ సత్యసాయిబాబా
35. ఆత్మారామం - భగవాన్ సత్యసాయిబాబా
36. రామాయణకల్పవృక్షం - విశ్వనాథ సత్యనారాయణ
37. యథాశ్లోక తాత్పర్య రామాయణం - గద్వాల సంస్థాన కవులు
38. రామోదయం - రంగయకవి (చిన్నయసూరి సమకాలికుడు)
39. దాశరథీవిలాసం - క్రొత్తపల్లి వేంకటప్పయ్యశాస్త్రి
40. శ్రీరామకథామృతం - తాడేపల్లి వేంకటప్పయ్యశాస్త్రి
41. ఆంజనేయరామాయణం - ధర్మవరం సీతారామాంజనేయులు
42. హనుద్రామాయణం - కొండేపూడి సూర్యనారాయణ
43. ఆత్మరామాయణం - టి. గురుమూర్తి
44. రామాయణపరమార్థం - డా.॥ ఇలపావులూరి పాండురంగారావు
45. అంతరార్థ రామాయణం - వేదుల సూర్యనారాయణశర్మ
46. బౌద్ధరామాయణం - జాతకకథల్లో భాగంగా
47. జైనరామాయణం - పేరు లేదు.
48. శ్రీమద్రాయణవైభవం - డా. మల్లాది గోపాలకృష్ణశర్మ
49. రామాయణసుధాలహరి - కల్లూరి చంద్రమౌళి
50. జనప్రియరామాయణం - పుట్టపర్తి నారాయణాచార్యులు
51. శ్రీమద్రామాయణం - గడియారం వెంకటశాస్త్రి
52. ధనకుధర రామాయణం - ధనకుధరం వేంకటాచార్యులు
53. లత రామాయణం - శ్రీమతి తెన్నేటి హేమలత
54. కంబరామాయణం - పూతలపట్టు శ్రీరాములు రెడ్డి
55. శ్రీమద్రామాయణం - (బాలకాండ) కోపల్లె శివకామేశ్వరరావు
56. రామాయణ గాథ (జైమిని భారతంలో) - పిల్లలమర్రి పినవీరభద్రుడు
57. శ్రీకల్పవల్లికా - సంస్కృతవ్యాఖ్య - బొమ్మకంటి సుబ్రహ్మణ్యశాస్త్రి
58. తులసీరామాయణం - భాగవతుల నరసింహశర్మ (పద్యకావ్యం)
59. తులసీరామాయణం - మైలవరపు సూర్యనారాయణమూర్తి పద్యకావ్యం
60. తులసీరామాయణం - శ్రీనివాసశర్మ (గద్యకావ్యం)
61. తులసీరామాయణం - శ్రీమతి నేలనూతల పార్వతీకృష్ణమూర్తి (గద్యం)

62. తులసీరామాయణం - శ్రీమతి ఏలూరిపాటి సరస్వతి, గద్యకావ్యం
63. తులసీరామాయణం - కేశవతీర్థస్వామి (ద్విపద)
64. తులసీరామాయణం - పాటీలు తిమ్మారెడ్డి (టి.టి.డి. ప్రచురణ)
66. తులసీరామాయణం - (మురారిబాబుగారివి తెలుగులో ప్రసంగాలు)
-- రాగం ఆంజనేయులు
67. తులసీరామాయణం - యథాతథ అనువాదం (ముద్రణలో)
-- చందూరి వేంకట సుబ్రహ్మణ్యం
68. శ్రీమద్రామాయణం - (వచనం) వావిళ్ల రామస్వామిశాస్త్రి
69. శ్రీమద్రామాయణం - (వచనం) ఉషశ్రీ
70. శ్రీమద్రామాయణం - (వచనం) శ్రీనివాస శిరోమణి
71. శ్రీమద్రామాయణం - (వచనం) సరస్వతుల సుబ్బరామశాస్త్రి
72. శ్రీమద్రామాయణం - (వచనం) నోరి గురులింగశాస్త్రి
73. శ్రీమద్రామాయణం - (వచనం) దొడ్డా వెంకటరామిరెడ్డి
74. శ్రీమద్రామాయణం - (వచనం) దేవరాజ సుధీమణి
75. శ్రీమద్రామాయణం - (వచనం) మోడేపర్తి గున్నయ్య
76. శ్రీమదాంధ్ర సద్గురు రామాయణం - (అధ్యాత్మం)
గోనెల సన్యాసిరావు
77. శ్రీమద్రామాయణం - ఎర్రాప్రెగ్గడ
78. శ్రీరామావతారరహస్యం - మర్రిబోయిన రామసుబ్బయ్య
79. శ్రీవాల్మీకి రామాయణం - వ్యాఖ్య బాల, యుద్ధకాండలు
-- చందూరి వేంకట సుబ్రహ్మణ్యం
80. శ్రీమద్రామాయణం - చాడ గోపాలకృష్ణ
81. శ్రీసీతాకల్యాణం - చాడ గోపాలకృష్ణ
82. శ్రీమదక్షరరామాయణం - చాడ గోపాలకృష్ణ
83. సుందరకాండ - దేవరకొండ వీరవెంకటరావు

## జానపద రామాయణాలు

84. ధర్మపురి రామాయణం
85. మోక్షగుండ రామాయణం
86. కూచకొండ రామాయణం
87. గుత్తెనదీవి రామాయణం
88. శారద రామాయణం
89. సంక్షేపరామాయణం
90. రామకథాసుధార్ణవము
92. సూక్ష్మరామాయణం
93. అధ్యాత్మరామాయణం
94. లంకాసారథి
95. చిట్టిరామాయణం
96. శ్రీరామదండములు
97. శ్రీరామజావళీలు
98. రామాయణగొబ్బిపాటలు

99. శాంతగోవిందనామాలు
100. అడవిగోవిందనామాలు
101. సేతుగోవిందనామాలు
102. పెండ్లి గోవిందనామాలు
103. సుందరకాండ పదములు
104. శాంతాకల్యాణం
105. పుత్రకామేష్టి
106. కౌసల్యబైకలు
107. కౌసల్య వేవిళ్లు
108. శ్రీరామజననం
109. శ్రీరామఉగ్గుపాటలు
110. శ్రీరాఘవకల్యాణం
111. శ్రీరాములవారి అలుక
112. ఋష్యాశ్రమాలు
113. సుగ్రీవవిజయం
114. కోవెల రాయబారం
115. అంగదరాయబారం
116. లక్ష్మణమూర్ఛ
117. లంకాయాగము
118. గుహభరతుల అగ్నిప్రవేశం
119. శ్రీరామపట్టాభిషేకము
120. లక్ష్మణదేవరనవ్వు
121. ఊర్మిళనిద్ర
122. కుశలాయకం
123. కుశలవ కుచ్చలచరిత్ర
124. కుచ్చెలకథ
125. కుశలవయుద్ధం
126. పాతాళహోమం
127. శతకంఠ రామాయణం
128. సీతావిజయం

## కేవలం సీతమ్మపైనున్న జానపదాలు

129. సీత పుట్టుక
130. సీతాకల్యాణం
131. సీత నత్తవారింటికి పంపుట
132. సీతసమర్త
133. సీత శుభగోష్ఠి
134. సీతగడియ
135. సీత వామనగుంటలు
136. సీతమ్మ అలుక
137. సీత వసంతము
138. సీత దాగిలిమూతలు
139. సీత సురటి
140. సీత మేలుకొలుపు
141. సీత ముద్రికలు
142. సీత చెర
142ఎ. సీతఆనవాలు
143. సీత అగ్నిప్రవేశం
144. సీత వేవిళ్ళు

144ఎ. రామాయణతత్త్వకథనం
వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి

145. శ్రీమద్రామాయణం (గేయాలు)
సూరంపూడి రాధాకృష్ణమూర్తి

145ఎ. షోడశి రామాయణం
గుంటూరు శేషేంద్రశర్మ

145బి. రామాయణసారోద్ధారం -
ములుకుట్ల నరసింహావధాని పాకయాజి

145సి. అద్భుతరామాయణం
వేదుల వేంకటశాస్త్రి (పద్యకావ్యం)

145డి. శ్రీ సుందరకాండే బ్రహ్మవిద్య
దివాకరుని వెంకట సుబ్బారావు

145ఇ. శ్రీరామచరితామృతం
- శ్రీ ఎక్కిరాల వేదవ్యాస్

## సంస్కృత రామాయణాలు

146. శ్రీమద్రామాయణం
ఆదికవి శ్రీ వాల్మీకి కృతం
147. అధ్యాత్మరామాయణం
(బ్రహ్మాండపురాణాంతర్గతం)
148. రామకథ (ఋగ్వేదాంతర్గతం)
10వ మం.
149. శ్రీరామపూర్వోత్తర
తాపిన్యుపనిషత్
150. శ్రీరామరహస్యోపనిషత్
151. శ్రీ సీతోపనిషత్
152. అనర్ఘరాఘవమ్
153. ఆనందరామాయణం
154. ప్రసన్నరాఘవం
155. భుశుండి రామాయణం
156. యోగవాసిష్ఠం
(వాసిష్ఠరామాయణం)
157. రామాయణ - కథకటీకా
- నాగోజిభట్ట
158. రామాయణ టీకా
శ్రీ గోవిందరాజు
159. కౌశికీ రామాయణం
160. రఘువంశం (కాళిదాసు)
161. రామకథ
(విష్ణుపురాణాంతర్గతం)
162. భృగుసంహిత
163. స్కాందపురాణం
164. ప్రేమరామాయణ్
(తులసీరామాయణం పై
శ్రీరాముద్వివేదిగారు)
సంస్కృతంలో వ్యాఖ్య 16 శతాబ్ది)
165. రామాయణకథ
(విష్ణుపురాణాంతర్గతం)
166. శతకోటి రామాయణ్
167. బౌద్ధరామాయణం
168. గాయత్రీరామాయణం
169. విశిష్ట రామాయణం
170. పూర్వగాథాలహరి
171. హనుమద్రామాయణం
172. అగస్త్యరామాయణం
173. పులస్త్యరామాయణం
174. విశ్వామిత్రరామాయణం
175. జటాయురామాయణం
176. సుతీక్ష్ణరామాయణం
176ఎ. పశ్చిమోత్తరశాఖీయరామాయణం
176బి. వేదధరాతల్ -
పం., శ్రీ గిరీష్‌చంద్ర
177. సుగ్రీవరామాయణం
178. భారద్వాజరామాయణం
179. విభీషణరామాయణం
180. ఆశ్చర్యరామాయణం
181. అఖండరామాయణం
(తెలుగు- లక్కావఝుల
వెంకటకృష్ణశాస్త్రి)

294.592
Acc no 20371